బస్తర్లు కేజీ రూ.250

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పోషక విలువలున్న బస్తర్ల ధర ఆకాశాన్ని అంటుతోంది. శుక్రవారం మార్కెట్‌లో కిలో రూ.250 ధర పలకడం గమనార్హం. ఎటువంటి రసాయన ఎరువులు వినియోగించకుండా పండించే మన్యం బస్తర్లకు మైదాన ప్రాంతంలో డిమాండ్ ఉంది. మంచి ఆరోగ్యకరమైన ఆహారంగా గుర్తింపు పొందడంతోపాటు కార్తిక మాసం, అయప్ప మాలధారుల అంబలం, సన్నిధాన పూజలు విరివిగా జరుగుతుండడంతో కూరగాయలకు ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో వీటికి గిరాకీ ఏర్పడింది.

కొయ్యూరు, న్యూస్‌టుడే: బాలారం పంచాయతీలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. రూ.32 కోట్లతో తరగతి గదులు, బాలికలు, బాలురకు వేర్వేరు వసతిగృహాలు, ప్రిన్సిపల్, వార్డెన్, మేట్రిన్, ఉపాధ్యాయులకు నివాసగృహాలు నిర్మించారు. వీటిని విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు.

చురుకు.. ఇన్నాళ్లకు!

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి మండలం తాజంగిలో స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. నవంబరు నెలాఖరు నాటికే ఈ పనులను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇటీవల మ్యూజియంను సందర్శించిన కలెక్టర్ దినేష్‌కుమార్.. పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఈ నిర్మాణాలను గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు రెండు విభాగాలుగా వేరుచేశారు. ఇద్దరు గుత్తేదారులు వేర్వేరుగా టెండర్లు దక్కించుకుని పనులు చేస్తున్నారు. మ్యూజియం వద్ద హాట్‌బజార్, రెస్టారెంట్, యాంఫీ థియేటర్, నాలుగు బ్లాకులుగా మ్యూజియం భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.

★ మొత్తం రూ. 35 కోట్ల వ్యయంతో ఈ మ్యూజియం నిర్మాణ పనులు మూడేళ్ల కిందట మొదలయ్యాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 20 కోట్లు, కేంద్రం వాటా రూ. 15 కోట్లు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వంటి కారణాలతో నిర్మాణాల్లో తీవ్రజాప్యం ఏర్పడింది.

నిర్మాణంలో స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం

కేంద్రానికి వెళ్లడమే 'పరీక్ష'

రోజూ 150 కి.మీ. ప్రయాణం

అనంతగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు.. ప్రశాంత వాతావరణంలో రాయాలి. విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి, ఆందోళన ఉండకూడదు. కానీ మన్యంలో గిరిజన విద్యార్థులు రోజూ 150 కిలోమీటర్లు ప్రయాణం చేస్తేనే కేంద్రానికి చేరుకుంటారు. సమయానికి చేరుకుంటామా లేదా అనే ఆందోళనతోనే రోజూ బయల్దేరుతారు. బస్సులోనే అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేయాల్సిన పరిస్థితి. అనంతగిరి మండలం జీనబాడు బాలికల పాఠశాల విద్యార్థినుల దీనగాథ ఇది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పరీక్షలకు ప్రస్తుతం అధికారులు కేంద్రాల పరిశీలన చేపడుతున్నారు. ఈ ఏడాదైనా తమ బాధలు తీర్చాలని అక్కడి విద్యార్థినులు కోరుతున్నారు.

జీనబాడు గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థినులు సుమారు 70 కి.మీ.ల దూరంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం, శివలింగపురం బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. ఇక్కడ ఇవే కేంద్రాలు కావడంతో కచ్చితంగా ఇంత దూరం వచ్చి ఏటా పరీక్షలు రాసి వెళ్లాల్సిన పరిస్థితి. గతంలో జీనబాడు

గతేడాది బస్సులో పరీక్ష రాసేందుకు విద్యార్థినులను తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థినుల కోసం కొత్తూరు కస్తూర్బా విద్యాలయంలో వసతి కల్పించి పరీక్షలు రాసే అవకాశం కల్పించారు. గత ఏడాది మాత్రం తమ పిల్లలకే వసతి సరిపోవడం లేదనే కారణంతో కేజీబీవీలో ఉండేందుకు అక్కడ సిబ్బంది సహకరించలేదు. దీంతో చేసేదేమీ లేకపోవడంతో విద్యార్థినులు రోజూ పాఠశాల నుంచి కేంద్రాలకు వెళ్లేలా ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్ను దొర బస్సు ఏర్పాటు చేయించారు. గత ఏడాది మొత్తం పరీక్ష కేంద్రానికి ఈ పాఠశాల నుంచే రోజూ రానూ పోనూ 150 కి.మీ. విద్యార్థినులు రాకపోకలు సాగించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా బస్సులో చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది చెబుతున్నారు.

■ **ఈ ఏడాదైనా బాధలు తప్పేనా?** : జీనబాడు పాఠశాలలో ఈ ఏడాది 43 మంది పదో తరగతి విద్యార్థినులు ఉన్నారు. ఈ ఏడాదైనా గతంలో లాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. పినకోట బాలుర ఆశ్రమ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు ఉండగా.. వారికి శివలింగపురంలో వసతి కల్పిస్తున్నప్పటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జీనబాడు విద్యార్థినులతో కలిపి ఇక్కడ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సమీపంలో పోలీస్ స్టేషన్ లేని కారణంగా పరీక్ష కేంద్రం మంజూరు కావడం లేదని గతంలో పలువురు అధికారులు తెలిపారు. దేవరాపల్లిలో పోలీసు స్టేషన్ ఉన్నప్పటికీ.. జిల్లా, మండలం మారిపోతుండటంతో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వానికి నివేదిస్తాం : జీనబాడులో పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అల్లూరి జిల్లాకు సంబంధించిన పోలీసుస్టేషన్ సమీపంలో లేదు. ప్రత్యేక అనుమతులు తీసుకుని జీనబాడులో కేంద్రం ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించి నివేదికను తయారు చేసి త్వరలో ప్రభుత్వానికి పంపుతాం. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం.
– బ్రహ్మాజీరావు, డీఈఓ, అల్లూరి జిల్లా

విద్యాలయాలకు సెలవు నేడు

పాడేరు: పాడేరులో ఈనెల 16న ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ పర్యటన సందర్భంగా బందోబస్తుకు వచ్చే పోలీసుల వసతి నిమిత్తం పాడేరులోని విద్యాలయాలకు శనివారం సెలవు ప్రకటిస్తున్నట్లు ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ తెలిపారు. సెయింటాన్స్, లోచలిపుట్టు నంబర్-1, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల, శ్రీకృష్ణాపురం, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, నక్కలపుట్టు యూపీ పాఠశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.

LENORA College of Education, Rampachodavaram, ASR Dt.,
Under The Management of Churches of Christ, Rampachodavaram ASR Dt.,
(Affiliated to Adikavi Nannaya University, Approved by NCTE) Recognized by Govt. of A.P.
Admission Notification for B.Ed. Under Category-A&B. Management & Spot Quota 2025-2027
Eligibility - Any Bachelor's Degree with 50% marks for OC, and 40% marks for BC, SC, ST with or without EdCET-2025
Total Intake : 50
College Status : Non Minority
Application are invited from Eligible Students on or before 20-11-2025
Contact :94413 86651, 94913 70237
Secretary & Correspondent
Date: 14-11-2025

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS
(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)
Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162
Ph: 08922-248001, 248002, Cell: 9515127092, 9885766942
AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS
COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS
Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener **APPGECET-2025** (Admissions).
All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. **(Tuition Fees Rs. 50000/- per annum)**
15-11-2025 Principal

బాలలు భళా

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అన్ని పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం సందడిగా నిర్వహించారు. అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మోహనరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ, నృత్యాలతో సందడి చేశారు.

ప్రముఖ పర్యాటక కేంద్రాలు వంజంగి, చెరువులవేనం ప్రాంతాల్లో శుక్రవారం మంచు మేఘాలు కనువిందు చేశాయి. పచ్చని కొండల మధ్యలో ఉదయిస్తున్న సూర్యుడు.. ఆ కిరణాలతో శ్వేత వర్ణంలో కనువిందు చేస్తున్న మంచు అందాలను పలువురు ఆస్వాదించారు. కొద్దిరోజులుగా మన్యంలో చలి తీవ్రత పెరుగుతోంది. చలికి ఏజెన్సీవాసులు గజగజ వణుకుతున్నారు. పాడేరు పరిసరాల కొండల నడుమ ఉదయం మంచు దుప్పటి పరచుకుంది. – న్యూస్‌టుడే, పాడేరు, పాడేరు పట్టణం

బస్సు వెంట బస్సు.. లాభమేంటి సారూ!

పాడేరు నుంచి సీలేరు మీదుగా భద్రాచలం వరకూ నడుపుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసు వేళలు ప్రయాణికులకు అనుకూలంగా మార్చాలని ఈ ప్రాంతీయులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటలకు పాడేరులో బయలుదేరి రాత్రి 8 గంటలకు సీలేరు చేరుకుని.. రాత్రి 12 గంటలకు భద్రాచలం వెళ్తుంది. ఈ బస్సు మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు భద్రాచలంలో బయలుదేరి సీలేరు 11.30 గంటలకు చేరుకుంటుంది. ఇదే సమయంలో భద్రాచలం నుంచి విశాఖపట్నం, సీలేరు నుంచి నర్సీపట్నం బస్సులు ఉన్నాయి. అరగంట వ్యవధిలో మూడు బస్సులు ఉండటం వల్ల బస్సులు ఖాళీగా వెళ్తున్నాయి. ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగం ఉండటం లేదు. అధికారులు స్పందించి భద్రాచలంలో బస్సు ఉదయం 9 గంటలకు బయలుదేరేలా మారిస్తే.. సీలేరు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్యలో వస్తుంది. విశాఖ వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుంది. – సీలేరు, న్యూస్‌టుడే

Estd: 1999 08932-222382, 9866664636
AVANTHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
(NAAC Accredited, with A+,ISO 9001:2015 certified,Permanently Affiliated to JNTU-GV)
Makavarapalem – 531 113, Anakapalle Dist
M.Tech Admissions- 2025
Notification for Admissions under SPOT Category
Few seats in **MTech (VLSI Design / DECS/ CSE/ Power Electronics)** are available in our college under unfilled / dropout / non reporting / cancellation categories.
All the students allotted to these courses by respective CET Convener in earlier phases and not reported to college so far, should report to college by **15th November 2025**, otherwise their admission gets cancelled and the same will be considered for spot category.
Interested can contact the Principal for spot admissions on **Monday, 17th November 2025 at 10 AM**. Seats will be filled as per the Guidelines of the PGECET Convener. For Details visit our website **www.avanthienggcollege.ac.in**.
PRINCIPAL

సదస్సు ప్రాంగణంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, లోకేశ్, భరత్

ఏపీ ప్రత్యేకత తెలిపే ప్రాంగణం

ప్రగతి పర్వం.. కలయిక అపూర్వం!

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శుక్రవారం భాగస్వామ్య సదస్సుకు హాజరైన ముఖ్య అతిథులు, పారిశ్రామికవేత్తలు, దేశ, విదేశీ ప్రతినిధులకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రధానద్వారం వద్ద పలువురు కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో ఆహ్వానం పలికి, సమావేశ మందిరాల వద్దకు తీసుకెళ్లారు.

ప్రవేశ ద్వారం వద్ద సెల్ఫీ సందడి

అల్పాహార విందు: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఏయూలోని ఎంవీఎస్ మూర్తి ఆడిటోరియం రహదారి మీదుగా ప్రధాన వేదిక వద్దకు చేరుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పీయూష్ గోయల్, మంత్రి లోకేశ్‌తో కలిసి సదస్సు ప్రాంగణంలోనే అల్పాహారం తీసుకున్నారు.

వేదికపై 21 మంది

ఉపరాష్ట్రపతి ఉదయం 8.25 గంటలకు సదస్సు ప్రాంగణానికి చేరుకుని, 11.30 గంటలకు తిరుగు పయనమయ్యారు. ప్రధాన వేదికపై ఉపరాష్ట్రపతి, సీఎం, గవర్నర్‌తో సహా 21 మంది ఆసీనులయ్యారు.

సదస్సుకు వస్తున్న విదేశీ ప్రతినిధులు

లోపలికి పంపించే ముందు తనిఖీలు నిర్వహిస్తూ..

ప్రతినిధుల ఉత్సాహం

★ దేశ, విదేశాల పారిశ్రామిక వేత్తలు ఉత్సాహంగా సదస్సులో పాల్గొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఏడు సమావేశ మందిరాల్లో వివిధ అంశాలపై చర్చలు సాగాయి. ఆయా చర్చల్లో మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. అతిథులతో సమావేశ మందిరాలు కిక్కిరిశాయి. కొంతమంది నిలబడి మరీ చర్చలను ఆసక్తిగా ఆలకించారు.

ఒడిశా సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు మండలంలోని చింతలవీధి కూడలిలో ఈనెల 16న స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. పాడేరు వచ్చిపోయే వాహనాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. చింతలవీధిలో బిర్సా ముండా విగ్రహం ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని ఎస్పీ అమిత్ బర్దార్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ పరిసరాలను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. సభ, విగ్రహప్రతిష్ఠ స్థలంలో డ్రోన్స్‌తో నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. సుమారు 500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

తనిఖీ చేస్తున్న పోలీసులు

పెరుగుతున్న చలి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతుండటంతో ప్రజలు గజ గజ వణుకుతున్నారు. శుక్రవారం ముంచంగిపుట్టు, కిలగాడ, కొమమిపుట్టు ప్రాంతాల్లో 8.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముంచంగిపుట్టులో చలి పెరగటంతోపాటు పొగమంచు కమ్ముకుంది. ప్రజలు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు.

ముంచంగిపుట్టులో కురుస్తున్న మంచు

నల్లరాయి క్వారీ తనిఖీ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సింగర్భ పంచాయతీ జి.నిట్టపుట్టులో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీని మైనింగ్ ఏడీ ఆనంద్ శుక్రవారం తనిఖీ చేశారు. రాయి తవ్వకాలకు అనుమతి ఇచ్చిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన భూమిలోనే తవ్వకాలు జరపాలన్నారు. అనుమతి లేని చోట తవ్వకాలు చేయరాదని తెలిపారు. క్వారీ ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు.

క్వారీని పరిశీలిస్తున్న మైనింగ్ ఏడీ ఆనంద్

జలగండాలు.. మృత్యుగుండాలు

ప్రాణాలు తీస్తున్న ఈతకొలనులు

తిమ్మరాజుపేట పాఠశాలలోని ఈతకొలను

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

ఈతకొలనులు చూస్తే ఎవరికైనా కాసేపు సరదాగా అందులో దిగి జలకాలాడాలనిపిస్తుంది. అందుకు తగ్గట్టే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈతకొలనులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ఏర్పాటులో హంగులు.. ఆర్భాటాలకు తప్ప భద్రతకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఫలితంగా ఇవికాస్తా సరదాకు బదులు తీరని విషాదాలకు వేదికలుగా మారుతున్నాయి.

- భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా కొండకర్ల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈతకొలనులో ఇప్పటికి పదిమందికి పైగా యువకులు దుర్మరణం పాలయ్యారు.
- కొన్నాళ్లక్రితం అనకాపల్లి సమీపంలోని శంకరం వద్ద అన్నదమ్ములు నీటమునగ్గా ఒకరు మృతిచెందారు.
- తాజాగా మునగపాక మండలంలోని తిమ్మరాజుపేటలోని ప్రైవేట్ పాఠశాలలోని పూల్‌లో మునిగి విద్యార్థి మృతిచెందాడు.

లోతు ఉండాల్సిందిలా..

పిల్లలకు : 2 అడుగుల వరకు
సాధారణం : 4-5 అడుగులు మాత్రమే
పోటీలకు : 4.4 అడుగులు
★ తిమ్మరాజుపేట పాఠశాల వద్ద ఉన్న ఈతకొలను 5.5 అడుగుల లోతు ఉంది.

తీసుకోవాల్సిన అనుమతులివీ

★ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ/ కార్పొరేషన్, జీవీఎంసీ
★ పర్యాటక శాఖ
★ అగ్నిమాపకశాఖ నుంచి అత్యవసర పరిస్థితుల్లో భద్రతకు
★ ఆరోగ్యశాఖ నుంచి నీటి శుభ్రత, క్లోరిన్ స్థాయి పర్యవేక్షణ
★ లైసెన్స్, రిజిస్ట్రేషన్

జిల్లాలోని పలు ప్రాంతాలు విశాఖ నగరానికి చేరువలో ఉన్నాయి. పర్యాటకులతో పాటు స్థానిక ప్రజలను ఆకట్టుకునేందుకు కొండకర్ల, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి, అనకాపల్లి మండలాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈతకొలనులు ఏర్పాటు చేశారు. అచ్యుతాపురం కొండకర్లలో పర్యాటకులను ఆకర్షించడానికి వీటిని ఏర్పాటు చేయగా, మిగిలిన ప్రాంతాల్లో చిన్నారులకు ఈత నేర్పడానికి, అద్దెకు ఇవ్వడానికి వీటిని ఇష్టానుసారంగా నిర్మించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు కొన్ని ప్రైవేట్ పాఠశాలల వద్దా వీటిని ఏర్పాటుచేశారు. అయితే వీటిలో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా లేకపోవడం గమనార్హం. ఫలితంగా ప్రాణాలకు భరోసా లేకుండా పోయింది. టభద్రతా లోపాలున్నా పోలీసులు, పంచాయతీ, అగ్నిమాపక, ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

ఈ జాగ్రత్తలు ఎక్కడా?

★ అత్యవసర పరిస్థితుల్లో రక్షించడానికి రక్షకుడు
★ చుట్టూ లోతు సూచించే బోర్డులు
★ రక్షణ పరికరాలు లైఫ్ రింగ్, లైఫ్ జాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఉండాలి
★ క్రమం తప్పకుండా క్లోరినేషన్, ఫిల్టర్ చెకప్ చేయించాలి. సీసీ టీవీలతో పర్యవేక్షణ, రాత్రి వేళల్లో చుట్టూ విద్యుత్తు దీపాలు ఉండాలి.
★ జిల్లాలోని ఏ స్విమ్మింగ్ పూల్ వద్దా ఈ జాగ్రత్తలేవీ పాటించడం లేదు.

పనుల్లో నాణ్యత లోపిస్తే సహించం

మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలరాజు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రహదారుల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని ఎంపీపీ ఎస్.అప్పలరాజు హెచ్చరించారు. జి.మాడుగులలో మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మారుమూల గ్రామాల్లో నిర్మిస్తున్న రహదారులు కొద్ది రోజుల్లోనే శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఎంపీపీ తెలిపారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. వర్షాల కారణంగా నిలిచిపోయిన రూ.9 కోట్ల విలువైన రహదారులను ప్రారంభిస్తున్నట్లు ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, శిథిలమైన పాఠశాల భవనాలు తొలగించాలని, వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ సక్రమంగా నడవడం లేదని సభ్యులు లేవనెత్తారు. ఉప ఎంపీపీలు కళ్యాణి, సత్యనారాయణ, ఎంపీడీవో డేవిడ్ రాజు, తహసీల్దారు రాజకుమార్, మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

దేవీపట్నం, న్యూస్‌టుడే: సత్యసాయి తాగునీటి సరఫరా నిలిచిపోయి పది రోజులకు పైగా అవుతున్నా ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో మన్యంతో పాటు మైదాన ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని తాగునీటి పంపు హౌస్‌లో నీటిని శుద్ధిచేసే ఆలమ్ అయిపోవడంతో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ ఏదీ?

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు అన్నారు. జర్రెల ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే శుక్రవారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇటువంటి వాటిపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి నోరుమెదపడంలేదని ఆరోపించారు. ఎంపీపీ బి.కుమారి, వైకాపా మండల అధ్యక్షుడు గిరిప్రసాద్, ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, వైకాపా నేతలు నారాయణ, వరప్రసాద్, చిన్నబ్బాయి, రాజేష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమందించాలి

విద్యార్థులను జీకేవీధి మాజీ చైర్మన్ ఎంపీపీ ప్రసాద్ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఎవరూ భయపడాల్సిన పని లేదని చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, పీఏసీఎస్ ఛైర్మన్ మొట్టడం నూకరాజు, నేతలు బి.సత్యనారాయణ, వి.అశోక్ మురళీ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

సమస్యల పరిష్కారంపై చొరవ

పాడేరు, న్యూస్‌టుడే: మీ కోసంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఇన్‌ఛార్జి ఆర్‌డీఓ లోకేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 121 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. అధికారులు వీటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. 1100 నంబరుకు ఫోన్ చేసి అర్జీ స్థితిగతులు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఎక్కువగా రెవెన్యూ, ఆర్‌ఓఎఫ్‌ఆర్, ఉపాధి, సీసీరోడ్లు, తారు రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయాలని అర్జీలు అందాయి. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణమూర్తినాయక్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి చంద్రశేఖర్, డివిజనల్ అధికారి జయప్రకాశ్, ఈఈ నాగేశ్వరరావు, కొండయ్యపడాల్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, డీఎల్‌పీఓ కుమార్

కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉన్నత స్థానాలకు..

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ విజయభారతి తెలిపారు. చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు శుక్రవారం పీఎం ఉషా సౌజన్యంతో డేటా ఎనాలసిస్ కోర్సుల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిక్షకుడు కృష్ణను సన్మానించారు. కోఆర్డినేటర్ రమణ, అధ్యాపకులు కెజియా, రవీంద్రనాయక్, ఈశ్వరరావు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

భాజపా నేతల విజయోత్సవం

పాడేరులో పాతబస్టాండు అంబేడ్కర్ కూడలిలో భాజపా నాయకుల సంబరాలు

పాడేరు, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయంతో మన్యంలో భాజపా శ్రేణులు విజయోత్సవాలు జరుపుకొన్నాయి. శుక్రవారం సాయంత్రం పాడేరు అంబేడ్కర్ కూడలిలో భాజపా నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ గెలుపు రాహుల్ గాంధీకి చెంపపెట్టు అని నేతలు వ్యాఖ్యానించారు. భాజపా జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి, నేతలు సల్లా కృష్ణారావు, పెనుమాక రవికుమార్, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల వితరణ

అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైకిళ్లతో విద్యార్థులు, ఎస్‌బీఐ అధికారులు, హెచ్ఎం మోహనరావు తదితరులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయలోని కంఠబంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభగల విద్యార్థులకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఆర్‌బీఓ అనకాపల్లి ఆధ్వర్యంలో అధికారులు సైకిళ్లు అందజేశారు. సీఎస్‌ఆర్ కార్యక్రమంలో భాగంగా విద్య, క్రీడలు, వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థినులకు వీటిని అందించారు. ఎస్‌బీఐ అధికారులు శ్యాంకుమార్, ఉదయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీవీటీజీ గ్రామం ముల్లుమెట్ట పాఠశాల విద్యార్థులకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు తన సొంత నిధులతో పుస్తకాలు, భోజనం ప్లేట్లు, గ్లాసులు, ఇతర సామగ్రి అందించారు. పాడేరు మాజీ సర్పంచి వర్తన పిన్నయ్యదొర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సెయింటాన్స్ పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మరియాన ఆధ్వర్యంలో 'ఫ్యాన్సీ ఫిట్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలకు యువత ముందుకురావాలని ఎంపీపీ రమేష్‌బాబు అన్నారు. రేవళ్లలో అక్కడి యువకులంతా కలిసి ఎ.ఎస్.ఆర్ యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం బాలలకు నోట్స్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను ఎంపీపీ పంపిణీ చేశారు. తన వంతుగా రూ.ఐదు వేల ఆర్థికసాయం చేశారు. గ్రామపెద్దలు బి.లవకుశ, నాగేంద్రబాబు, ఎం.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ వెల్ఫేర్ సంస్థ ప్రతినిధి సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బాలల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. క్రీడల్లో రాణిస్తే మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు సువర్ణరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుకింగ్‌కు అవస్థలు

ఎటపాక, న్యూస్‌టుడే: దివ్యాంగులు ధ్రువపత్రం పొందేందుకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు ఆరు నెలల తర్వాత గురువారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. 10 రోజులే సమయం ఇవ్వడంతో శుక్రవారం నుంచి మండలంలోని ఎంపిక చేసిన సచివాలయాల వద్ద లబ్ధిదారులు బారులుతీరారు. అయితే. సర్వర్ సమస్యతో వీరంతా గంటల తరబడి నిరీక్షించారు. తక్కువ స్లాట్‌లు ఉంటాయని, సమయం మించిపోతే నెలల తరబడి ఆలస్యమవుతుందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

త్రిపురపెంటవీడు సచివాలయంలో లబ్ధిదారుల ఎదురుచూపులు

విద్యాభివృద్ధికి కృషి

పాములమామిడి-I పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో ముత్యాలరావు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండలంలోని స్కూల్ కాంప్లెక్స్‌లను జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు శుక్రవారం పరిశీలించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి చెల్లయ్యతో కలసి కంఠబంసుగుడ ప్రభుత్వ ఉన్నత, రవ్వలగుడ క్లస్టర్ కాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. డుంబ్రిగుడ, అరకు, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల ఎంఈఓలు, మండలంలోని వివిధ పాఠశాలల హెచ్ఎంలో సమావేశమయ్యారు. మన్యంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: లోతట్టు గ్రామాల్లోని పాఠశాలల నిర్వహణపై సంబంధిత ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మారేడుమిల్లి ఎంఈవో-2 ముత్యాలరావు హెచ్చరించారు. మండలంలోని లోతట్టు గ్రామాలైన పాములమామిడి-1, 2, పూసివాడ, గుంపెనగండి, ఎగవలస, ఆకుమామిడికోట పాఠశాలలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల దస్త్రాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ఆహార పదార్థాలను రుచి, శుచిగా వండి, వడ్డించాలని ఆదేశించారు. ఆకొన్ని పాఠశాలలకు పక్కా భవనాలు లేకపోవడంతో పూరి గుడిసెల్లోను, ఆరుబయట నిర్వహిస్తుండడంతో పక్కా భవనాల నిర్మాణానికి తగు చర్యలు చేపడతామని వెల్లడించారు.

అరకులోయలో హెచ్ఎంలతో సమావేశమైన డీఈవో

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ● వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 15న), రేపు(ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ● మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

వారోత్సవాల్లోనూ తెరవరా?

ముంచంగిపుట్టులో తెరచుకోని గ్రంథాలయం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో శాఖా గ్రంథాలయం నిర్వహణకు సిబ్బంది లేక ప్రజలకు ఉపయోగపడటం లేదు. గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నా ఇది తెరుచుకోలేదు. శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. మొదటి రోజునే తెరుచుకోకపోవడంతో నిరుద్యోగులు నిరాశకు గురయ్యారు. దీనికి ఇరవై ఏళ్లుగా వసతి లేక ఐటీడీఏ నివాసగృహాల్లో గత ఏడాది వరకు నిర్వహించారు. ఇది శిథిలమై ప్రమాదకరంగా ఉండటంతో మండల పరిషత్తు కార్యాలయం ఎదురుగా ఉన్న భవనానికి మరమ్మతులు చేసి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి నిర్వాహకుల పోస్టు ఖాళీగా ఉండటంతో గ్రంథాలయం తెరుచుకోవడం లేదు. దినపత్రికలు చదివేందుకు వీలుగా స్థానికంగా ఒకరిని ఏర్పాటు చేసి.. పాక్షికంగా గ్రంథాలయాన్ని కొనసాగిస్తున్నారు.

JOBS

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీః అబి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. © 85209 80099,85208 74499.

లక్ష్మీపురం పీహెచ్‌సీలో డీడీఓ బాధ్యతలపై రగడ

ఎటపాక, న్యూస్‌టుడే: లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డీడీఓ బాధ్యతలపై వైద్యాధికారి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ మధ్య వివాదం తలెత్తింది. పీహెచ్‌సీ వైద్యులు మురళీకృష్ణ విలేకరులతో మాట్లాడారు. పీహెచ్‌సీ వైద్యులు ఇటీవల సమ్మెలో ఉండటంతో లక్ష్మీపురం పీహెచ్‌సీ డీడీఓ బాధ్యతల డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్యకు అప్పగించారు. వైద్యులు విధుల్లో చేరడంతో డాక్టర్ మురళీకృష్ణకు డీడీఓ అధికారాలు కల్పిస్తూ డీఎంహెచ్‌ఓ ఉత్తర్వులు జారీచేశారు. అయితే డీడీఓ అధికారాలు తనకు అప్పగించకుండా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అడ్డుకుంటున్నారని డాక్టర్ మురళీకృష్ణ వాపోయారు. ఈ విషయమై డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ పుల్లయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా డాక్టర్ మురళీకృష్ణ రోగులు, సిబ్బంది పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారన్నారు. వైద్యాధికారి తీరును వ్యతిరేకిస్తూ పీహెచ్‌సీలో సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.

గ్రంథాలయాలు.. ఆధునిక దేవాలయాలు

పాడేరు, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని వక్తలు కొనియాడారు. శుక్రవారం నుంచి జిల్లావ్యాప్తంగా గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. పాడేరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి మానస జాతీయ జెండాను ఆవిష్కరించారు. డుంబ్రిగుడ గ్రంథాలయ ఆవరణలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారిణి సునీత, మాజీ ఎంపీపీ దన్నెరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు భాస్కరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కాసులమ్మ పేర్కొన్నారు. హుకుంపేట గ్రంథాలయం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి జెండా ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారిణి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం గ్రంథాలయంలో వారోత్సవాలను సర్పంచి కలుముల అక్కమ్మ ప్రారంభించారు. గ్రంథాలయాధికారిణి గంగాభవాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఉపాధ్యాయినులు ఆర్.వరలక్ష్మి, సీహెచ్.రాజ్యలక్ష్మి, బి.వెంకటలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. స్థానిక లైబ్రరీలో గ్రంథాలయ అధికారిణి కె.ప్రియదర్శిని ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభించారు.

కూనవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు హెచ్ రవి సూచించారు. కూనవరం గ్రంథాలయంలో ఆయన మాట్లాడారు. తన సోదరుడి కుమారుడి జ్ఞాపకార్థం ఆరు కుర్చీలు గ్రంథాలయానికి వితరణగా అందించారు. అధ్యక్షులు వెంకటస్వామి, నరేంద్ర, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుకుంపేటలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

కూనవరంలో కుర్చీలు అందిస్తున్న రవి

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఓ గిరిజన మహిళ కుటుంబ కలహాలతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పాములేరు పంచాయతీ పరిధి కుత్రవాడ గ్రామానికి చెందిన పల్లాల లచ్చిరెడ్డి, చిన్నాలమ్మ భార్యాభర్తలు. శుక్రవారం వీరిద్దరి మధ్య ఏర్పడిన కలహం కారణంగా భార్య **చిన్నాలమ్మ** (30) పురుగు మందు తాగడంతో అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొలాల్లో బోల్తా పడిన జీపు

జీపు బోల్తా పడి డ్రైవర్ మృతి

హుకుంపేట, న్యూస్‌టుడే: జీపు బోల్తాపడి డ్రైవర్ మృతి చెందిన ఘటన హుకుంపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. హుకుంపేట నుంచి గేదెలపాడు వెళ్తున్న జీపు ప్రమాదశాత్తు బ్రేకులు విఫలమై గన్నేరుపుట్టు గ్రామం వద్ద అదుపు తప్పి పొలాల్లో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జీపు డ్రైవర్ శోభ భాస్కర్‌రావు(45) మృతి చెందగా.. మరో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

ఎన్‌టీపీసీ అధికారుల సర్వే అడ్డగింత

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొందిపాకలు పంచాయతీ రాసపనసలో అధికారులు నిర్వహిస్తున్న డ్రోన్ సర్వేను స్థానిక గిరిజనులు అడ్డుకున్నారు. ఈ గ్రామంలో గురువారం రాత్రి ప్రైవేటు వాహనంలో వచ్చిన కొంతమంది ఉద్యోగులు డ్రోన్‌తో సర్వే నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచి సాగిన వరలక్ష్మి, గిరిజనులు అక్కడకు చేరుకుని సర్వే చేస్తున్న అధికారులను నిలదీశారు. డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. తాము జాతీయ థర్మల్ విద్యుత్తు సంస్థకు (ఎన్‌టీపీసీ÷ చెందినవారమని, గిరిజన గ్రామాల్లో సోలార్ ప్లాంట్లు, గాలిమరల ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సర్వే చేస్తున్నామని సర్పంచికి తెలిపారు. ఆదివాసీలు వ్యతిరేకిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వే చేస్తున్నారని అనుమానించి గిరిజనులు ఉద్యోగులను అడ్డుకున్నారు. డ్రోన్ కెమెరాను చింతపల్లి పోలీసులకు వారు అప్పగించారు. ఉద్యోగులు సర్వే నిలిపివేసి వెళ్లిపోయారు.

ఎన్‌టీపీసీ అధికారులతో మాట్లాడుతున్న రాసపనస గ్రామ గిరిజనులు

జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ

టెండర్ నోటీస్

RC.No. 10/DPM/DBCS/ ASR Dt. 07/11/2025

జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా, బడి పిల్లల కంటి అద్దములు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్ దరఖాస్తులు **alluriseetharamaraju.ap.gov.in** వెబ్‌సైట్ నుండి **తేది.14-11-2025 నుండి 17-11-2025** వరకు డౌన్‌లోడ్ చేసుకొనవలెను. టెండర్ దరఖాస్తులు స్వీకరించుకొనుటకు **ఆఖరు తేది.25-11-2025** మరియు ఆఫీసు పనిదినములలో సమయం ఉ.10 గంటలు నుండి సా.4 గంటల వరకు సమర్పించవలెను. మరింత సమాచారం కొరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాలయం, పాడేరు వారిని సంప్రదించవలెను.

జిల్లా ప్రోగ్రాం మేనేజర్,
జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పాడేరు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9441530610 / 7989273496

సచివాలయంలో తనిఖీలు

అడ్డతీగల, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఎంపీడీవో ఏవీవీ కుమార్ సిబ్బందికి సూచించారు. ధాన్యం పాలెం సచివాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సందర్భంగా ధాన్యంపాలెం, జల్లూరు గ్రామాలను ఆయన సందర్శించారు. సచివాలయాల్లో దస్త్రాలు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో అశోక్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాన్ని, ప్రజలకు న్యాయం జరుగుతుందని మండల కో ఆప్షన్ సభ్యుడు షరీఫ్, ముస్లిం సంఘ పెద్ద ఎండీ సర్వరాజ్ అన్నారు. వీఆర్‌పురం మసీద్‌లో శుక్రవారం తెదేపా మండల శాఖ అధ్యక్షుడు బొర్రా నరేశ్‌ని సత్కరించారు. పోలవరం నిర్వాసితుల ఖాతాల్లోకి ఆనాడు తెదేపా, నేడు కూటమి ప్రభుత్వం పరిహారం జమ చేయడం ప్రత్యక్ష నిదర్శనమన్నారు. సిద్దార్థ, సాహెబ్, మజీద్ అనీఫ్, జావీద్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: బి.వెలమలకోట గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వాడపల్లి పీహెచ్‌సీలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ)గా పనిచేస్తున్న అలేఖ్య ద్విచక్ర వాహనంపై అడ్డతీగల వెళ్తుండగా ఎదురుగా వస్తున్న నేలకోట గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి అతివేగంతో ఢీ కొన్నాడు. దీంతో అలేఖ్యకు తలకు గాయం కావడంతోపాటు కాలు విరిగింది. సత్యనారాయణరెడ్డికి కూడా గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సాయంతో ప్రైవేటు వాహనంలో రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆర్థోపెడిక్ వైద్యులు సుధాకర్ ఆధ్వర్యంలో వైద్యసేవలను అందజేశారు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 అరకులోయ: 63034 86346 రంపచోడవరం: 94908 77172

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల సమీపంలో గోడకు ఆనుకుని పాలిథిన్, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దుర్గంధం వ్యాపించి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. – రమణ, చింతపల్లి, ✓: పట్టణ జనాభా అధికంగా ఉండటం, పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉండటంతో అన్ని వీధుల్లో వ్యర్థాలను తొలగించడంలో కొంత జాప్యం నెలకొంటోంది. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ పంచాయతీలోని కోడిమామిడి గ్రామానికి రహదారి నిర్మించక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – భరత్‌కుమార్, స్థానికుడు, ✓: రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. – శివశంకర్, సర్పంచి, కిలగాడ పంచాయతీ

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు భవనం లేక కళాశాల భవనంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. – తల్లిదండ్రులు, ✓: భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. – వెల్లయ్య, డిప్యూటీ డీఈవో

హుకుంపేట, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ద్వారా అందించిన విత్తనాలతో దిగుబడులు సక్రమంగా రావడం లేదు. వ్యవసాయ అధికారులు భూపరీక్షలు చేయించాలి. – వెంకటరమణరాజు, సర్పంచి, బాకూరు, ✓: మన్యంలో భూములు సారవంతమైనవే. రైతులు వ్యవసాయశాఖ ద్వారా అందించిన విత్తనాలు కాకుండా మార్కెట్‌లో తక్కువ ధరకు నాణ్యత లేనివి కొంటున్నారు. దీని మూలంగానే దిగుబడులు తగ్గుతున్నాయి. – సుధాకర్, మండల వ్యవసాయ అధికారి

ప్రార్థనా మందిరంలో పాఠాలు

రేకులు ఎగిరిపోయిన పాఠశాల భవనం

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగాల్సిన విద్యాబోధన మన్యంలోని పలుచోట్ల పరాయిపంచన చేపడుతున్నారు. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ గొప్పిమెట్ట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం రేకులు ఈఏడాది వేసవిలో ఈదురుగాలులకు ఎగిరిపోయాయి. గ్రామంలో ఎటువంటి అవకాశం లేకపోవడంతో ఆనాటి నుంచి పాఠశాలను అక్కడికి అర కిలోమీటరు దూరంలోని చర్చిలో నిర్వహిస్తున్నారు. ఐదుకు తరగతుల్లో 36 మంది విద్యార్థులు చర్చిలోనే ఇద్దరు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. ఉపాధ్యాయులు ముఖ హాజరు వేసుకోవడానికి రోజూ ఉదయం, సాయంత్రం రేకులు ఎగిరిపోయిన పాఠశాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. విద్యార్థులు తాగునీరు, మరుగుదొడ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారు. భవన మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేకపోయిందని అక్కడి గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

చర్చిలో బాలలకు విద్యాబోధన

మరమ్మతులు చేపట్టాలి..: పాఠశాల భవనం రేకులు ఎగిరిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలి. నూతన భవనం మంజూరు చేయాలి. – పాంగి అప్పారావు, విద్యా కమిటీ ఛైర్మన్

రూ.15 లక్షలతో ప్రతిపాదనలు..: గొప్పిమెట్టలో పాఠశాల భవనం రేకులు ఎగిరిపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. నూతన భవన నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదలవగానే పనులు ప్రారంభిస్తాం. – రాంబాబు, ఎంఈవో 1

మూగబోయిన సెల్ సంకేతాలు

అనంతగిరి, న్యూస్‌టుడే: మారుమూల పైనంపాడు పంచాయతీలో బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు మూగబోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పంచాయతీ పరిధిలోని కాంగుపుట్టు, దుర్గం, దొండవలస గ్రామాల్లో టవర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో సంకేతాలు రావడం లేదు. మారుమూల గ్రామాలు కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదు. అత్యవసర వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.

తాజంగిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు 17న

చింతపల్లి, న్యూస్‌టుడే: తాజంగిలోని దొండులమ్మతల్లి కొండపై ఈనెల 17న ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామస్థులు, భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ మాయాపూర్ నుంచి పురుషోత్తమ స్వామీజీ హాజరవుతున్నారని పూజారి గణపతి తెలిపారు. దొండులమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, భక్తిగీతాల ఆలాపన, థింసా నృత్యాలు, కోలాటాలు, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అడుగున అపాయం!

అనంతగిరి మండలంలోని కొండిబలో ఇనుప విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. దాదాపుగా క్రితం ఈ స్తంభాలను పలుచోట్ల ఏర్పాటు చేశారు. వీటి అడుగుభాగంలో ఇనుము తుప్పు పట్టేయటంతో స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వాటిలో కొన్నింటికి వెల్డింగ్ చేయించి నెట్టుకొస్తున్నప్పటికీ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఈ గ్రామంలో జనావాసాల మధ్యలో ఉన్న ఒక స్తంభం అడుగుభాగం పూర్తిగా పాడైపోయింది. అధికారులు స్పందించి కొత్తది ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. – అనంతగిరి, న్యూస్‌టుడే

మంచులో బాలల బాధలు

మన్యంలో మూడురోజులుగా మంచువర్షం కురుస్తోంది. ఏముకలు కొరికే చలిలో గిరిజన విద్యార్థులకు పాట్లు తప్పడం లేదు. పెదబయలులోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలోని బోరు వద్దకు ప్రతిరోజూ తెల్లవారుజామున బకెట్లు చేతపట్టుకొని వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. మంచులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆశ్రమంలో విద్యార్థులకు చన్నీటి కష్టాలు తీర్చేందుకు సోలార్ హీటర్లు అమర్చినా కొన్నేళ్లుగా ఇవి మూలకు చేరాయి. వసతిగృహంలో విద్యార్థులకు సరిపడా నీటిసౌకర్యాలు లేకపోవడంతో ప్రతిరోజూ బాలలకు బాధలు తప్పడం లేదు. – పెదబయలు, న్యూస్‌టుడే

పడిపోయినా పట్టదా?

డుంబ్రిగుడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిరునామా బోర్డు గోడకే పరిమితమైంది. ఆరు నెలల క్రితం కేంద్ర మంత్రిత్వశాఖ అధికారుల పర్యటన నిమిత్తం ఆసుపత్రికి ఎదురుగా ఆకర్షణీయంగా దీన్ని ఏర్పాటు చేశారు. నాణ్యత పాటించకపోవడంతో మూడు నెలలకే ఇదిలా నేలకూలింది. దీంతో ఆసుపత్రి సిబ్బంది ఈ బోర్డును ఇలా గోడకు పరిమితం చేశారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

మలుపుల్లో ముప్పు.. ఎప్పటికి కనువిప్పు!

పాడేరు నుంచి జోలాపుట్టు వరకు ఉన్న రహదారిలో మలుపులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. 70 కి.మీ.ల పొడవున్న రహదారిలో వందకు పైగా ఇవి ఉన్నాయి. ముంచంగిపుట్టు నుంచి జోలాపుట్టు వరకు 16 కి.మీ.ల పొడవున 30కి పైగా మలుపులు ఉన్నాయి. ఇక్కడ రక్షణ గోడలు నిర్మించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. లబ్బూరు, కొత్తపుట్టు ఘాట్‌రోడ్లలో రక్షణగోడలు నిర్మించడం మరిచారు. ఇటీవల కిలగాడ సమీపంలో వ్యాన్ బోల్తాపడింది. గతంలో కుజబంగి సమీపంలో జీపు బోల్తాపడింది. కొత్తపుట్టు మలుపు వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కిలగాడ ఘాట్‌లో మలుపు వద్ద బియ్యం లారీ బోల్తాపడింది. మలుపుల వద్ద రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.
– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అ వి ఇ వీ

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గసబ పంచాయతీ నువ్వగుడలో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచి సునీత శుక్రవారం శంకుస్థాపన చేశారు. కంగారు సోల, గసబ గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు బలరాం, సురేష్‌కుమార్, సద్దు, సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో నేతలు, గ్రామస్థులు

బీటీ రహదారి నిర్మించాలని వినతి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గెమ్మెలి పంచాయతీ పెద్దరాయి నుంచి జి.పెదబయలు వరకు బీటీ రహదారి నిర్మించాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో నాలుగు కిలోమీటర్లకు మెటల్ వేసి వదిలేశారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిందన్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణులు, రోగులను తరలించడానికి అష్టకష్టాలు పడుతున్నట్లు పేర్కొన్నారు. పెసా కమిటీ కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, మస్తానరావు పాల్గొన్నారు.

పడిపూజ నేడు

సీలేరు, న్యూస్‌టుడే: మన్యం శబరిమలైగా పేరుగాంచిన సీలేరు అయ్యప్పఆలయంలో శనివారం పడిపూజ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహిస్తామని, అనంతరం శోభాయాత్ర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం చేయాలి

కూనవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం చేయాలని, వీటిని పాఠశాలల్లో విలీనం చేయడం ఆపాలని సీఐటీయూ మండల కన్వీనర్ పాయం సీతారామయ్య డిమాండ్ చేశారు. కూటూరు సచివాలయం ఎదుట ఆసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫాం తదితరాలు ఇవ్వాలని, అంగన్‌వాడీ కార్యకర్తలపై అదనపు పనిభారం తగ్గించాలన్నారు. అనంతరం వినతిపత్రం సచివాలయ సిబ్బందికి అందించారు. లక్ష్మీ ప్రసన్న, ముత్తమ్మ, కుమారి, రమాదేవి, అర్జమ్మ, శ్రీదేవి, భీమమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎటపాక, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసే ప్రయత్నాన్ని ఆపాలని, అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకుల సంఘం (సీఐటీయు)నాయకులు డిమాండ్ చేశారు. త్రిపురపెంటవీడు సచివాలయంలో కార్యదర్శికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ప్రీస్కూల్ పిల్లలకు సైతం తల్లికి వందనం అమలుచేయాలని, యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని, పిల్లలకు ఇచ్చే మెనూను పెంచాలని కోరారు. సీఐటీయు అధ్యక్షురాలు జి.సుశీల, అంగన్‌వాడీ సిబ్బంది నాగమణి, పార్వతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న కార్యకర్తలు

శ్రీకృష్ణాపురంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎస్‌బీఐ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పాడేరు, కొయ్యూరు, న్యూస్‌టుడే: దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. పాడేరులోని లోచలిపుట్టు ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ పాఠశాలల్లో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాలల్లో విద్యార్థులు నమూనా ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ రాజేష్, డైరెక్టర్ నరసింహమూర్తి పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీకృష్ణాపురం బాలికల పాఠశాలలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. మేనేజర్ సంగ్రామ్ జిత్ సాహూ, ఏటీడబ్ల్యూవో అఖిల, ప్రిన్సిపల్ మంజుల పాల్గొన్నారు. కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో ఎంఈవో రాంబాబు, రేవళ్ల ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ రమేష్‌బాబు.. నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సందడిగా బాలల దినోత్సవం

ముంచంగిపుట్టు: గలగండలో విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో సందడి చేశారు.

రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాలారి వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రంపచోడవరంలో వేడుకలు నిర్వహించారు. మారేడుమిల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యాకమిటీ ఛైర్మన్ త్రిత్వదాసు, హెచ్‌ఎం వీణాదేవి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రాజవొమ్మంగిలోని పలు పాఠశాలల్లో బాలలు సందడి చేశారు.

రాజవొమ్మంగి అంగన్‌వాడీ కేంద్రంలో..

అడ్డతీగల, వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అడ్డతీగల గాంధీ బొమ్మ కూడలిలో వీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఈవో పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. వీఆర్‌పురంలోని అన్ని విద్యాలయాల్లో బాలల దినోత్సవం ఉత్సాహంగా జరిగింది.

మురళిపుట్టులో సంప్రదాయ వేషధారణలో చిన్నారులు

మోతుగూడెం, ఎటపాక, న్యూస్‌టుడే: మోతుగూడెం జెన్‌కో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లెల రఘురాం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఈ చిన కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు. ఎటపాక మండలం సీతాపురం ప్రధానోపాధ్యాయులు బాబూరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. తోటపల్లి శ్రీఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

సీలేరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని సీలేరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. తులసి పత్రితో స్వామివారికి పూజలు, అభిషేకాలు చేశారు. అర్చకుడు రామాచారి పాల్గొన్నారు.

సీలేరులో కుంకుమార్చనలో మహిళలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలోని శ్రీదేవి, భూదేవి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని రామలింగేశ్వర స్వామికి కార్తిక మాసం దశమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించారు. జడ్డంగి మడేరు వాగు చెంతనున్న స్వయంభూ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివస్వాములు, గ్రామస్థుల సహకారంతో మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఉందని చెప్పారు.

శివయ్య

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం మోతుగూడెం లక్ష్మీ గణపతి ఆలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఆరు గంటల నుంచి శనివారం ఉదయం ఆరు గంటల వరకు గణేశుల రాజా బృందం ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి కోల సంబరం నిర్వహించారు. మోతుగూడెం గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గణేశుల రాజా బృందం ఈ సంబరంలో స్వామి మహిమలను వివరించారు.

తెదేపాలోకి అరకు ఎంపీటీసీ సభ్యురాలు

అరకులోయ, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడ మండలంలోని అరకు ఎంపీటీసీ సభ్యురాలు వరహాలమ్మ(వైకాపా) శుక్రవారం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర తన క్యాంపు కార్యాలయంలో వరహాలమ్మ, వైకాపా నాయకులు నాగేశ్వరరావులకు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెదేపాలో చేరామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

వరహాలమ్మకి కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానిస్తున్న ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు

రంపచోడవరం, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ మురళీగంగాధరరావు పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక ఎంపీపీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి మెజిస్ట్రేట్ మురళీగంగాధరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలంతా చదువు, ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. న్యాయవాదులు యాళ్ల శ్రీనివాసరావు, చుక్కా సంతోష్‌కుమార్, లక్ష్మీనారాయణ, కోర్టు సూపరింటెండెంటు నాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి స్వీట్లు పంచుతున్న మేజిస్ట్రేట్ మురళీగంగాధరరావు

క్రీడలతో మానసికోల్లాసం

స్పోర్ట్స్ టీషర్టులను పంపిణీ చేస్తున్న గాయని సబీహా బేగం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని వర్ధమాన గాయని సబీహా బేగం అన్నారు. అరమ పంచాయతీ పూలుగుడలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో గిరిజన చిన్నారులకు స్పోర్ట్స్ కిట్లతోపాటు టీషర్టులు, నోట్ పుస్తకాలు, డ్రాయింగ్ కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. గిరిజనులకు సేవ చేయడంలో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు రమేష్‌కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలతోనే ఉద్యోగాలు భర్తీచేయాలి

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలో ఉద్యోగ నియామక ప్రత్యేక చట్టాన్ని చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ జేఏసీ చేపట్టిన సత్యాగ్రహ యాత్ర శుక్రవారం చింతూరులో ముగిసింది. అనంతరం చింతూరులో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో యాత్ర రథసారధి రామారావు దొర మాట్లాడుతూ మన్యంలోని ఉద్యోగాలను ఆదివాసులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి... ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన జీఓ నం.3కు నేటికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోగా, డీఎస్సీ నిర్వహించి మన్యంలో ఉపాధ్యాయ పోస్టులను గిరిజనేతరులతో భర్తీ చేసిందని ఆరోపించారు. మన్యానికి ప్రత్యేక చట్టాన్ని సాధించే దిశగా చింతూరు డివిజన్ నుంచి సీతంపేట వరకు సత్యాగ్రహ యాత్రను చేపట్టినట్లు చెప్పారు. ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించి పీవో స్మరణ్‌రాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు నరేశ్, రామకృష్ణ, సీతారామయ్య, అర్జున్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవోకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

కార్మిక చట్టాల అమలుకు పోరాటం

రంపచోడవరం, న్యూస్‌టుడే: కార్మికుల చట్టాల అమలుకు భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద శుక్రవారం ఆరో మహాసభ రామలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముందుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యపై నిర్లక్ష్య ధోరణిలో ఉన్నాయన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శాంతిరాజు, నాయకులు చెల్లాయమ్మ, అంగన్‌వాడీ సంఘం నాయకులు సింగారమ్మ, లక్ష్మి, బుల్లియమ్మ, వెలుగు యానిమేటర్స్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మధ్యాహ్న భోజన పథకం, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు

జీకేవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో వసతులు పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్

గూడెంకొత్తవీధి, సీలేరు, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.శశికుమార్ తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం, గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలోని గదులు, ఇతర సదుపాయాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. హెచ్‌ఎం పావని, పాల్గొన్నారు. సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత, బాలికల పాఠశాలల్లో పదోతరగతి పరీక్షాకేంద్రాలను శశికుమార్ పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, నాగశకుంతల, బుచ్చిబాబు పాల్గొన్నారు.

కొత్త మండలాలతోనే అభివృద్ధి

పెదబయలు, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలంలోని మద్దిగరువు, పెదబయలు మండలంలోని గోమంగికి కొత్త మండలాల జాబితాలో చోటుకల్పించాలని అక్కడి నేతలు, ప్రజలు తీర్మానం చేశారు. పెదబయలు తహసీల్దార్ త్రినాథరావుకు ఈ ప్రతిని అందజేశారు. శుక్రవారం లక్ష్మీపేటలో సర్పంచి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ రెండు మండలాలను ఏర్పాటుచేస్తే పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల మండలాల్లోని అనేక మారుమూల గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మండల ఉపాధ్యక్షురాలు పాంగి సోనె, వార్డు సభ్యులు ప్రసాదరావు, బొంజుబాబు, చిన్నమ్మ, దివ్య, బాలన్న, మహేష్, ప్రసాద్, పెసా కమిటీ సభ్యులు ఆనందరావు, గోపాలరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు, న్యూస్‌టుడే: లక్ష్మీపేట పంచాయతీని పెదబయలు మండలంలోనే కొనసాగించాలని మండల ఉపాధ్యక్షురాలు పాంగి సోనే, సర్పంచి అశోక్‌కుమార్, గ్రామస్థులు కోరారు. శుక్రవారం ఈ మేరకు పాడేరు ఐటీడీఏ అధికారులకు విన్నవించారు. గోమంగి మండలంలో దీన్ని కలపవద్దని కోరారు.

తహసీల్దార్ త్రినాథరావుకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యక్షురాలు సోనె, సర్పంచి, వార్డుసభ్యులు

ధారకొండలో బిర్సా ముండా చిత్రపటానికి గిరిజనుల నివాళులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 16న పాడేరులో బిర్సా ముండా విగ్రహ ప్రతిష్ఠ, సభను జయప్రదం చేయాలని కేంద్ర కాఫీబోర్డు సభ్యుడు, భాజపా సీనియర్ నాయకుడు జైతి ప్రభాకర్ పిలుపునిచ్చారు. పెదబరడ, తాజంగి, లంబసింగి, కొమ్మంగి, ఎర్రబొమ్మలు, కిటుముల గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించి.. గోడప్రతులు విడుదల చేశారు. ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణకు బిర్సా ముండా అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బోనంగి బాలయ్యపడాల్, కదుళ్ల శ్రీను, బోనంగి బెన్నలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు బిర్సా ముండా

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు బిర్సా ముండా అని గిరిజన సంఘ నాయకుడు కృష్ణారావు పేర్కొన్నారు. మజ్జివలస గ్రామంలో గిరిజన సంఘ నాయకులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండలో వనవాసీ కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాలను నిర్వహించారు. పాడేరులో బిర్సా ముండా విగ్రహావిష్కరణకు ధారకొండ, దుప్పిలవాడ, గుమ్మిరేవుల, గాలికొండ, అమ్మవారి ధారకొండ పంచాయతీల నుంచి సుమారు రెండు వేల మంది హాజరు కానున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

హుకుంపేట మండలం మజ్జివలసలో..

(c) eenadu

ఈనాడు – అమరావతి

వారెక్కడెక్కడ ఉన్నారు?

వర్క్ఇన్‌స్పెక్టర్ల వ్యవహారంపై కమిషనర్ ఆరా
'ఈనాడు' కథనాలతో కార్పొరేషన్‌లో అలజడి

జీఎంసీ పరిధిలో వర్క్ఇన్‌స్పెక్టర్ల వ్యవహారాలపై డొంక కదులుతోంది. ఏయే ప్రాంతాల్లో ఎవరెవరు ఎంతకాలంగా పని చేస్తున్నారు? వారు బినామీల పేరుతో చేపట్టిన పనులేమిటి? ఇప్పటివరకు వాటికి చేసిన చెల్లింపులు.. క్షేత్రస్థాయిలో ఆ పనులెలా ఉన్నాయో అన్ని కోణాల్లోనూ ఉన్నతాధికారులు కూపీ లాగుతున్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో దాదాపు తొమ్మిదిమంది వర్క్ఇన్‌స్పెక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా బినామీ పేర్లతో అభివృద్ధి పనులు చేస్తున్న విషయాన్ని శుక్రవారం 'చెప్పిందే వేదం..' పేరిట 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. స్పందించిన కమిషనర్ శ్రీనివాసులు సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గతంలో కొంతమంది వర్క్ఇన్‌స్పెక్టర్లపై తీవ్ర ఆరోపణలు రావడంతో వారికి స్థాన చలనం కల్పించి వేరే డివిజన్ల బాధ్యతలు అప్పగించారు. ఇందులో కొందరు రాజకీయ అండతో యథాస్థానాలకు వచ్చేశారు. మరికొందరు వేరే చోట పని చేస్తూనే పాత స్థానాల్లో చక్రం తిప్పుతున్నారు. 'ఈనాడు' కథనంతో ఈ అంశాలన్నీ జీఎంసీలో చర్చనీయాంశమయ్యాయి. కమిషనర్ ఆదేశాలతో ఒకట్రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీని ఆధారంగా కమిషనర్ చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

బిల్లులపైనా.....

జీఎంసీలో కొంతమంది గుత్తేదారులు బోగస్, నకిలీ బిల్లులతో రూ.18 కోట్లు నొక్కేసేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని 'ఈనాడు' వెలుగులోకి తీసుకురావడంతో కమిషనర్ ఆరా తీసినట్లు సమాచారం. గుత్తేదారులు మొత్తం ఎన్ని బిల్లులు పెట్టారు? వాటి విలువ ఎంతన్న దానిపై అంతర్గతంగా క్రోడీకరిస్తున్నారు. ఆధారాలతో నివేదిక సిద్ధమయ్యాక కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని జీఎంసీ వర్గాలు చెబుతున్నాయి.

రూ.19 లక్షలు ఏమయ్యాయి?

తెనాలి ఉపఖజానా కార్యాలయంలో తనిఖీల్లో బహిర్గతం

ఈనాడు – అమరావతి

ఆ రూ.19 లక్షలు ఏమయ్యాయి? ఆ మొత్తం ఎవరికి చేరింది?

ఇదీ తెనాలి ఉప ఖజానా కార్యాలయంలో వ్యవహారం. ఉన్నతస్థాయి అధికారుల క్షేత్ర పరిశీలనలో ఈ వ్యవహారం బయటపడింది. కొన్ని బిల్లుల్లోనూ తేడాలు ఉండడంతో సమగ్రంగా పరిశీలన చేసి నివేదించాలని ఆదేశించడంతో కలకలం రేగుతోంది.

★ నాలుగు రోజుల క్రితం ప్రత్యేక బృందం తెనాలి ఉప ఖజానా కార్యాలయంలో తనిఖీలు చేపట్టినప్పుడు రూ.19 లక్షలకు సంబంధించి అదనంగా చెల్లించినట్లు గుర్తించింది. రికార్డులపరంగా పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, 5,200 రికార్డులకు గాను ఎన్ని ఉన్నాయో..? లేనివెన్నో తెలియని పరిస్థితి ఉందని పేర్కొంది. గడువులోగా ఈ వ్యవహారంపై జిల్లా కార్యాలయానికి నివేదించాలని సూచించింది.

★ బిల్లుల్లో కొంతమాయాజాలం ఉన్నట్లు తేలింది. ట్రెజరీ విభాగంలో కొర్రీలున్నా వాటిని పరిష్కరించి నివేదించాల్సిఉన్నా.. అలా జరగలేదు. ఆ కొర్రీలను ఆన్‌లైన్ ద్వారా తిరిగి పెట్టిన విషయాన్ని ప్రత్యేక బృందం గుర్తించింది. లోటుపాట్లను సరిచేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

★ కొంతమంది ఉద్యోగుల హాజరు విషయంలో లోపాలు ఉండగా.. ఉన్నతస్థాయిలో సైతం పట్టించుకోవడం లేదు.

తెలుస్తారా... తేమ సంగతి?

సీసీఐ ఆదుకోవాలంటున్న పత్తి రైతులు
మరోవైపు ఎండు తెగులు బెడద

ఈనాడు – అమరావతి

తేమ శాతం పత్తి రైతు కొంప ముంచుతోంది. వరుస వర్షాలకు తోడు మొంథా తుపాను దెబ్బకు పత్తి నీటిలో నానిపోయింది. తాజాగా ఎండు తెగులు విస్తరిస్తోంది. ఈ పరిస్థితిలో పల్నాడు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో తీత పూర్తికాగానే పంటను తొలగించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఆరబెడితే 16 నుంచి 20 శాతం వరకు తేమ ఉంటోంది. 12 శాతానికి మించితే తిరస్కరిస్తామని సీసీఐ చెప్పినందున రైతులు.. దళారులకు అమ్ముకుంటున్నారు. వీరు క్వింటాలుకు రూ.5 వేల నుంచి రూ.6,500 వరకు చెల్లిస్తున్నారు. ఒక్కసారిగా దిగుబడులు తగ్గి రైతు కుదేలైపోతుంటే ఇప్పుడేమో కనీస మద్దతు ధర దక్కక నలిగిపోతున్నారు. ఈ నెల 17 నుంచి వర్షాలు ఉంటాయన్న వాతావరణశాఖ హెచ్చరిక వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

తీత ఖర్చు... తడిసి మోపెడు

కూలీల కొరత కారణంగా తీత ఖర్చు పెరుగుతోంది. రోజుకు రూ.900 ఇస్తే ఒక్కొక్కరు 15 నుంచి 20 కిలోలలోపే తీస్తున్నారు. క్వింటా పత్తి తీయడానికి రూ.1,500 చెల్లించాల్సి వస్తోంది. జోరీల కొనుగోలు, పత్తి తొక్కుడు, సీసీఐ కేంద్రానికి రవాణా ఖర్చు కలిపి రూ.300 అవుతోంది.

ఊపందుకోని కొనుగోళ్లు

సీసీఐ ఇవ్వాల్సిన కనీస మద్దతు ధర రూ.8,110. నిబంధనలు కఠినంగా ఉండడంతో రైతులు ఇటువైపు రావడం లేదు. తేమ 18 శాతం వరకు అనుమతించాలని కోరుతున్నా.. సీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. గుంటూరు జిల్లాలో ముగ్గురు రైతులు స్లాట్ బుక్ చేసుకుని రద్దు చేసుకున్నారు. బాపట్లలోనూ బోణీ కాలేదు.

కోలుకోలేని నష్టం

పత్తి 12 ఎకరాల్లో సాగు చేశా. ఎకరాకు 2 క్వింటాళ్లు తీశా. మరో క్వింటా పత్తి తీయాల్సి ఉంది. మొంథా తుపానుకు పంట దెబ్బతినడంతో తేమశాతం 22 వరకు వస్తోంది. ఎండుతెగులు రావడంతో పంట తీసేస్తున్నా. ఈ ఏడాది కోలుకోలేని నష్టం వాటిల్లింది. గ్రామంలో రైతులందరిదీ ఇదే పరిస్థితి. బయట వ్యాపారులు క్వింటా రూ.5 వేలకు అడుగుతున్నారు. ప్రస్తుతం తీస్తున్నది నాణ్యంగా ఉండడంతో సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్తాం.

– రమేష్, రైతు, యడవల్లి, చిలకలూరిపేట మండలం

బిల్లుల పేరుతో పంచాయతీకి చిల్లులు

తాడికొండలో సుమారు రూ.80 లక్షల నిధుల దుర్వినియోగం?
నెలరోజులుగా కొనసాగుతూనే ఉన్న విచారణ

తాడికొండ, న్యూస్‌టుడే

తాడికొండ పంచాయతీ కార్యాలయంలో నకిలీ బిల్లులతో రూ. లక్షల్లో నిధులు దుర్వినియోగం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా 2021-25 వరకు పంచాయతీ రికార్డులను సీజ్ చేశారు. 2021-2025 వరకు పనిచేసిన పంచాయతీ సెక్రటరీలు తాడికొండ సర్పంచి భర్తతో కలిసి పంచాయతీ నిధులు ఇష్టారాజ్యంగా దోచుకున్నారని ఫిర్యాదులు జిల్లా అధికారులకు అందాయి. పంచాయతీకి కేటాయించిన బడ్జెట్‌కు మించి విద్యుత్తు సామగ్రి, బ్లీచింగ్, సున్నం వంటివి అధికంగా కొనుగోలు చేసి బిల్లులు పెట్టారు. ఆ ఉపకరణాలను రికార్డులలోనూ నమోదు చేయలేదు. పంచాయతీలోనూ అవి అందుబాటులో లేవు. ఇక చెత్త సేకరించే రెండు ట్రాక్టర్లకు ఇంధన కొనుగోలు బిల్లులను మాన్యువల్‌గా తెచ్చి.. అధిక మొత్తంలో నిధులు డ్రా చేశారు. నిబంధనల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులలో బ్లీచింగ్, సున్నం వంటివి కొనుగోలు చేసేందుకు అనుమతి లేదు. కానీ ఇందుకు భిన్నంగా ఇక్కడ లెక్కలు ఉన్నాయి. నకిలీ బిల్లులు, ఇంటి పన్నులలో నిధుల దుర్వినియోగంపై గత నెలరోజులుగా విచారణ కొనసాగుతూనే ఉంది. ఇందులో జాప్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా, పలు రికార్డులు మాయమవడంతో ఎంత మేరకు అక్రమాలు జరిగాయనేది తేల్చలేకపోతున్నట్లు సమాచారం.

ఇంటి పన్నుల వసూళ్లలోనూ..

2021-2024 వరకు ఇంటి పన్నుల వసూలులో జరిగిన అక్రమాలపైనా అధికారులు దృష్టిసారించారు. ఆయా సంవత్సరాల్లో పన్ను చెల్లించినవారికీ.. బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు రసీదులు రావడంతో గ్రామస్థులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. పలువురు పంచాయతీకి వెళ్లి ఆరా తీయగా ఆయా బిల్లులపై ఉన్న అసెస్‌మెంట్ నంబర్లు రికార్డులలో లేవని తేలింది. గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేసి ఆ నిధులను పంచాయతీలో ఖాతాలో జమ చేయలేదని తెలుస్తోంది. ఆ నిధులు ఎవరి చేతికి వెళ్లాయనేది ప్రశ్నార్థకంగా మారింది. మొత్తం సుమారు రూ.80 లక్షల నిధులు దుర్వినియోగం జరిగినట్లు సమాచారం. దీనిపై డీఎల్‌పీవో కె.శ్రీనివాసరావును వివరణ కోరగా.. పంచాయతీలో అవకతవకలపై విచారణ చేస్తున్నామని, త్వరలో నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025, డిసెంబరులో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తేనెటీగల పెంపకం, సేంద్రియ వ్యవసాయం కోర్సుల్లో ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు నవంబరు 30 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www.angrau.ac.in వెబ్‌సైట్‌ని చూడాలన్నారు. 90632 19959, 80960 85560 నంబర్లలో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల్లోపు సంప్రదించాలని సూచించారు.

చెబితే వినరు.. అర్జీలకు స్పందించరు

మారని సీఆర్డీఏ అధికారుల తీరు

ఈనాడు – అమరావతి

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులు అనేక అర్జీలు ఇస్తున్నా.. వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్నా.. ఆశించిన ఫలితం కనిపించడం లేదు. కొన్ని సమస్యల పరిష్కారానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా.. మరికొన్నింటిని క్షేత్రస్థాయిలోనే అధికారులు పరిష్కరించాల్సి ఉంది. నిర్మాణాత్మక చర్యలు తీసుకోవడంలో కొందరు అధికారులు చొరవ చూపడం లేదు.

ఈ-5 రోడ్డు నిర్మాణానికి ఇళ్లు, స్థలాలు ఇచ్చిన తుళ్లూరు ప్రజలు సమస్యలపై గత నెలలో సీఆర్డీఏ అధికారులకు అర్జీలిచ్చారు. వాటిని ఉన్నతాధికారులకు పంపించామని, సమస్య పరిష్కారమైనట్టుగా ఫోన్లకు సందేశాలు పంపించారు. దీంతో రైతులు మండిపడుతున్నారు.

★ రాయపూడిలో ఓ రైతుకు 1.20 ఎకరాల భూమి ఉంది. ఎకరం భూసమీకరణ కింద సీఆర్డీఏకు ఇచ్చారు. 24 సెంట్ల స్థలం గ్రామానికి ఆనుకుని ఉండడంతో గ్రామకంఠంగా పరిగణించాలని సీఆర్డీఏకు దరఖాస్తు చేశారు. కానీ.. అధికారులు అందులోని మూడు సెంట్లలో రోడ్డు వేసి.. మిగిలింది ఇతరుల ఇళ్ల నిర్మాణానికి కేటాయించారు. అదేంటని ప్రశ్నించిన రైతుతో... భూసమీకరణ కింద ఇవ్వాలని చెబుతున్నారు. విసిగిపోయిన ఆయన కోర్టుకెళ్లారు.

★ వెంకటపాలెంలో ఎన్-4 రోడ్డు నిర్మాణంలో భాగంగా సారవాగు, మర్రివాగులకు అండర్‌పాస్‌లు, డ్రైనేజీ నీరు వెళ్లడానికి వీలుగా కల్వర్టులు నిర్మించాలని స్థానికులు కోరారు. వరదల సమయంలో ఈ వాగుల నీరు కృష్ణా నదిలోకి వెళ్లేందుకు వీలుగా కరకట్టకు లాకులతో కూడిన షట్టర్లు ఉన్నాయి. కానీ.. అధికారుల నుంచి స్పందన రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సరైన స్పందన ఉండటం లేదని, ఉన్నతాధికారుల పేరుతో క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. భూసమీకరణ కింద భూములిచ్చి 8 ఏళ్లు గడిచినా ఇప్పటికీ గ్రామకంఠం దరఖాస్తులు కొన్ని పరిష్కారానికి నోచుకోలేదు.

మిరప మొక్కలకు డిమాండ్

వారం రోజుల్లో 50పైసలకు పైగా పెరుగుదల

ఈనాడు – అమరావతి

జిల్లావ్యాప్తంగా మిరప మొక్కలకు డిమాండ్ పెరిగింది. మొంథా తుపాను తీవ్రతకు లేత దశలో ఉన్న మిరప బాగా దెబ్బతినడంతో రైతులు నర్సరీలకు వస్తున్నారు. మొక్కల లభ్యత తక్కువగా ఉండడంతో ధరలు పెరుగుతున్నాయి. వారం క్రితం మొక్కను 80 పైసలకు విక్రయించిన నర్సరీ యజమానులు ఇప్పుడు రూ.1.25 నుంచి రూ.1.50లు వసూలు చేస్తున్నారు. బాగా డిమాండ్ ఉన్న రెండు రకాల మిర్చి మొక్కలనైతే రూ.2 చొప్పున విక్రయిస్తున్నారు. తుపానుకు పంట దెబ్బతినడం, ఎండు మిర్చి ధరలు క్రమంగా పెరుగుతుండడం, మొక్కజొన్న, అపరాల ధరలు పతనమవుతుండడం, ప్రధానంగా శనగ ధర నేలచూపు చూస్తుండడంతోపాటు కర్ణాటకలో వర్షాలకు మిర్చి పంట దెబ్బతిందన్న సమాచారంతో కొంతమంది రైతులు మిర్చిసాగు వైపు మళ్లుతున్నారు. తుపానుకు ముందు వరకు నర్సరీల్లోని మిర్చి నారుకు పెద్దగా డిమాండ్ లేదు. ఇప్పుడు ముదిరిన మొక్కలు సైతం తీసుకెళ్తున్నారని యజమాని ఒకరు తెలిపారు.

ఆ చలివేంద్రానికి 110 ఏళ్లు

పట్నంబజారు... గుంటూరు నగరంలో వ్యాపార సముదాయాలకు కేంద్రబిందువు. ఒకప్పుడు మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఎడ్లబండ్లపై ఇక్కడికొచ్చి హోల్‌సేల్ దుకాణాల్లో సరకులు కొనుగోలు చేసేవారు. అప్పట్లో ఇక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. టోకు వ్యాపారులు, గుమస్తాలు, ముఠాకూలీలు గొంతు తడుపుకోవాలంటే యాతన పడాల్సి వచ్చేది. ఈ పరిస్థితికి చలించిపోయిన రాచపూడి సుబ్బారావు, కొత్త వెంకటసుబ్బారావు, పరుచూరు బాపనయ్య, గోనుగుంట్ల వెంకటసత్యనారాయణ, గుడివాడ లక్ష్మీనారాయణ, కె.రాములు అనే వ్యాపారులు శాశ్వత పరిష్కారం చూపాలనుకున్నారు. 1915లో మద్రాసు నుంచి పనివారిని పిలిపించి పట్నంబజారులో బోరుబావి వేయించి, చలివేంద్రం ఏర్పాటు చేశారు. నాటి నుంచి 'పట్నంబజారు ధర్మచలివేంద్ర సంఘం' నడుస్తోంది. ఇక్కడో మహిళను నియమించి ఏడాది పొడవునా ప్రజల దాహార్తి తీర్చేవారు. దీనికోసం ఓ భవనం నిర్మించారు. ఇందులోని దుకాణాల ద్వారా వస్తున్న అద్దెలతో చలివేంద్రం నిర్వహణతోపాటు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పట్లోనే కోనేరురోడ్డు, ఏటుకూరు రోడ్డులోని శ్మశాన వాటికల వద్ద బావులు కూడా తవ్వించారు. రోజుకు దాదాపు రెండువేలమంది దాహార్తి తీరుస్తున్నామని పట్నంబజారు ధర్మ చలివేంద్ర సంఘం అధ్యక్షుడు అవ్వారు వెంకట సుధాకర్ తెలిపారు. సభ్యుల సహకారంతో నిర్విరామంగా సేవలందిస్తున్నామన్నారు. వేసవికాలంలో మజ్జిగ, చల్లని నీరు ఇస్తున్నారు.

చలివేంద్రంలో తాగునీటిని పోస్తున్న సంఘ నిర్వాహకులు

- న్యూస్‌టుడే, పట్నంబజారు

గాంధీ బాటలో..

విజయవాడ వైపు నుంచి గుంటూరు నగరంలోకి ప్రవేశించే వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ దండి మార్చ్ విగ్రహం నగరానికి స్వాగత తోరణంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దండి ఉప్పు సత్యాగ్రహ స్ఫూర్తిని రగిలించేందుకు నగరపాలక సంస్థ అధికారులు ఇక్కడ ఏర్పాటు చేశారు. అన్నివర్గాల ప్రజలు మహాత్ముడితో కలిసి నడుస్తున్నట్టు.. 40 అడుగుల ఎత్తు.. 80 అడుగుల వెడల్పుతో ఇక్కడ తీర్చిదిద్దారు. రాజమహేంద్రవరానికి చెందిన కళాకారులు ఫైబర్ రీయిన్‌ఫోర్స్‌డ్ పాలిమర్ (ఎఫ్ఆర్‌పీ)తో రూపొందించారు. పలువురు స్వీయ చిత్రాలు తీసుకుంటుంటారు.

- ఈనాడు, గుంటూరు

రూ.వంద కోట్ల భవనం.. సేవలకు సన్నద్ధం

కొలిక్కి వస్తున్న జీజీహెచ్ మాతాశిశు సంరక్షణ కేంద్రం

ఈనాడు, అమరావతి

జీజీహెచ్‌లో నిర్మితమవుతోన్న భవనం

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో రూ.వంద కోట్లతో కానూరి-జింకానా మాతాశిశు సంరక్షణ భవన నిర్మాణం (ఎంసీహెచ్) కొలిక్కి వస్తోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే.. వచ్చే జనవరికల్లా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారవర్గాలు కృషి చేస్తున్నాయి. ఇప్పటికే యంత్ర పరికరాలు, ఫర్నిచర్ కొనుగోలుకు ప్రభుత్వం రూ.27 కోట్లు మంజూరు చేసింది. జీజీహెచ్‌లో మాతాశిశు సంరక్షణపరంగా చాలాకాలంగా ఇబ్బందులున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక భవనం నిర్మించాలని నిర్ణయించారు. అలా 2014లో రూ.35 కోట్ల అంచనా వ్యయంతో కసరత్తు మొదలుకాగా... 2018, 2020 నాటికి ఆ లెక్క రూ.80 కోట్లకు చేరింది. తల్లీబిడ్డలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆశయంతో తమవంతు సహకారం అందించేందుకు జింకానా సభ్యులు ముందుకొచ్చారు. వారి దాతృత్వంతో రూ.వంద కోట్లతో ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. వాస్తవానికి నవంబరుకల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నా.. భారీవర్షాలు, వరదల కారణంగా పనులు ముందుకు సాగలేదు.

కీలక అడుగులు...

యంత్ర పరికరాలకు కేటాయించిన మొత్తంలోంచే ఫర్నిచర్ కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించిందని జీజీహెచ్‌వర్గాలు తెలిపాయి. నిర్వహణ బాధ్యతను జీజీహెచ్‌వర్గాలే చూడనున్నాయి. అవసరమైన సిబ్బంది, ఫ్లోర్ మేనేజర్లు, ప్లంబర్లు, ఇతర సాంకేతిక సహాయకులను జింకానా నుంచి కేటాయించేలా ఇటీవల ఒప్పందాలు కుదిరినట్టు తెలుస్తోంది. నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు రెండు రోజుల క్రితం ఏడీఎంఈ సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఎంతో ఉపయోగం

- ★ఎంసీహెచ్ భవనం విస్తీర్ణం 2,69,245 చదరపు అడుగులు.
- ★సెల్లార్‌తోపాటు జీ+5 బహుళ అంతస్తుల్లో నిర్మిస్తున్నారు.
- ★మొత్తం పడకలు 597. ప్రసూతి, స్త్రీ వ్యాధుల చికిత్స విభాగానికి 300 పడకలు, చిన్నపిల్లల విభాగానికి 200, పీఐసీయూకు 27, ఎస్ఐసీయూకు 30, ఎన్ఐసీయూకు 40 పడకలు కేటాయించారు.
- ★బోధనా నిపుణులకు 30 గదులు, ఒకేసారి మూడొందలమంది వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరం ఏర్పాటవుతున్నాయి.

అగస్త్య ప్రసాద.. చారిత్రక సంపద..

కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో గుంటూరు ప్రాంతానికి ఎంతో ప్రాచీన సాంస్కృతిక చరిత్ర ఉంది. నాగరికతపరంగా ఈ ప్రాంతం తొలి నాళ్ల నుంచి ముందడుగులోనే ఉంది. ఇందుకాధారాలు అడుగడుగునా కనిపిస్తాయి. ప్రస్తుతం పాతగుంటూరుగా పిలిచే ప్రాంతమే అసలు గుంటూరు. రైల్వే స్టేషన్‌కు ఆవలి భాగమంతా అనంతరం కాలంలో వృద్ధి చెందినదే. పాత గుంటూరులో చరిత్ర ఆనవాళ్లలో ఒకటి శ్రీగంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం. ఈ ఆలయంలోని శివలింగాన్ని యుగాల కిందటే అగస్త్య మహర్షి స్వయంగా ప్రతిష్ఠించినట్లు స్థల పురాణం వివరిస్తోంది. చారిత్రక శాసనాల ప్రకారం ఆలయాన్ని 12వ శతాబ్దంలో చాళుక్యుల సామంతులైన పరిచ్ఛేద వంశానికి చెందిన పండయరాజు నిర్మించాడంటారు. ఆ శాసనాలు ఇప్పటికీ ఆలయంలో ముఖ మండప స్తంభాలపై కనిపిస్తాయి. చాళుక్యుల కాలం నాటి శిల్పకళా వైభవానికి నిదర్శనంగా ఇక్కడి మండల నిర్మాణం ఉంది. గుంటూరు ఆర్టీసీ బస్‌స్టాండ్‌కు సమీపంలో ఈ ఆలయం ఉంది. ఇది ప్రసిద్ధ శైవ క్షేత్రాల్లో ఒకటి. ఈ దేవాలయంలో నిత్య పూజలతో పాటు కార్తికమాసం, శివరాత్రి తదితర పర్వదినాలు వైభవంగా చేస్తుంటారు.

పాతగంటూరు అగస్త్యేశ్వరాలయం

ఆలయంలో శాసనం

-న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

జడ్పీ సమావేశం ఎప్పుడు?

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జడ్పీ సర్వసభ్య సమావేశం అక్టోబరు 29న ఏర్పాటు చేసినా కోరం కాలేదు. మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురియడంతో బాధిత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, సహాయ కార్యక్రమాలు చేయడంలో మూడు జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు నిమగ్నమయ్యారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఐదుగురు జడ్పీటీసీ సభ్యులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కలిపి మొత్తం ఏడుగురు హాజరయ్యారు. 82 మంది సభ్యుల్లో మూడో వంతు 27 మంది హాజరైతేనే కోరం సరిపోతుంది. ఏడుగురు మాత్రమే హాజరవడంతో కోరం లేనందున సర్వసభ్య సమావేశాన్ని ముగిస్తున్నామని ఛైర్‌పర్సన్ క్రిస్టినా ప్రకటించారు.

వైకాపా సభ్యులు వస్తారా.. ఏపీ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 90 రోజుల వ్యవధిలో సర్వసభ్య సమావేశం, 60 రోజుల వ్యవధిలో స్థాయీ సంఘ సమావేశాలను నిర్వహించాలి. వివిధ కారణాలతో సభ్యులు గైర్హాజరై కోరం లేకున్నా ఆ సమావేశం నిర్వహించినట్లుగానే చట్టం చెబుతోంది. మళ్లీ 90 రోజుల వ్యవధిలో ఎప్పుడైనా సమావేశం నిర్వహించే అవకాశం పాలకవర్గానికి ఉంది.

● డిసెంబరులో 2025-26 వార్షిక జడ్పీ సవరణ బడ్జెట్, 2026-27 అంచనా బడ్జెట్‌ని సర్వసభ్య సమావేశంలో ఆమోదించుకోవాల్సి ఉంటుంది. అప్పుడు సర్వసభ్య సమావేశం నిర్వహించాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం.

● 2025-26 బడ్జెట్‌ని ఆమోదించేందుకు రెండుసార్లు సర్వసభ్య సమావేశాలను ఏర్పాటు చేసినా వైకాపా జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. దాంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినా సూచనతో జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెట్‌ని పంపడంతో ప్రభుత్వం ఆమోదించింది. ఇప్పుడు ఏం చేస్తారనేది వేచి చూడాల్సిందే.

పేదల చేపల ప్రత్యేకతే వేరయా...

సూర్యలంక సముద్రతీరం మతిరకం చేపలకు ప్రసిద్ధి. వీటిని కావలు చేపలు అని కూడా పిలుస్తారు. ఏటా నవంబరు నుంచి మార్చి మధ్య ఐలా వలలకు చిక్కుతుంటాయి. ఒక్కోసారి 30 నుంచి 50 టన్నుల వరకు పడతాయి. మతిరకం చేపల్లో ఒమేగా-3, విటమిన్ బి, ఫాస్ఫరస్, కాల్షియం వంటివి పుష్కలంగా ఉంటాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటకలో వీటికి పేదల చేపలు అని పేరు. కిలో రూ.వందకే లభిస్తాయి. ఎండు చేపలను కంపెనీలకు తరలించి ఆయిల్ తీస్తారు. చేప నూనెను కొన్ని రకాల ఔషధాల తయారీలో వినియోగిస్తున్నారు. అందువల్ల ఈ చేపలకు డిమాండ్ ఎక్కువ. సూర్యలంక తీరం నుంచి కంటైనర్లలో ఆయా రాష్ట్రాలకు రవాణా చేస్తుంటారు. మత్స్యకారులకు వ్యాపారులు కిలోకు రూ.35 నుంచి 40 మాత్రమే చెల్లిస్తారు. గతంలో ఏటా రూ.50 కోట్లపైన వ్యాపారం జరిగేది. మొంథా తుపాను, వాయుగుండాలు, అల్పపీడనాల ప్రభావం వల్ల ఈసారి సముద్రంలో చేపల వేట తగ్గిందని మత్స్యకారులు చెబుతున్నారు. మతి చేపల వేటపై ఆధారపడి సూర్యలంక, ఆదర్శనగర్, రామ్‌నగర్‌లోని 3 వేల మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, బాపట్ల**

పిల్లల మనోవికాసానికి పుస్తక పఠనం దోహదం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిన్న వయసు నుంచే పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానంతో పాటు మనోవికాసానికి దోహదపడుతుందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభ, బాలల దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఆమె ప్రారంభించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పుస్తక పఠనంతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే విద్యకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. అమరావతిలో రూ.150 కోట్లతో సెంట్రల్ లైబ్రరీ నిర్మించడానికి మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలోని 924 గ్రంథాలయాలను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేసి ఇంట్లో ఉండి పుస్తకాలు చదువుకునేలాగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ అంబేడ్కర్, కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకుని గొప్ప వ్యక్తులుగా సమాజానికి ఉపయోగపడాలన్నారు. సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, అయ్యంకి వెంకటరమణయ్య ప్రసంగించారు. నెహ్రూ, సరస్వతీదేవి అమ్మవారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు జరిగాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, పరిషత్తు సభ్యులు మగతాల పద్మజ, ఏపీ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద, కన్నా మాస్టర్, గుళ్లపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

తెనాలిలో ఉద్యోగ మేళా నేడు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెనాలిలోని గవర్నమెంట్ ఇండస్ట్రీస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం ఉద్యోగ మేళా జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువత మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు టోల్ ఫ్రీ: 99888 53335, 87126 55686, 87901 18349, 87901 17279 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

CHALAPATHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(AUTONOMOUS)
Chalapathi Nagar, Lam, GUNTUR-522 034
Ph:0863-2524124, 2524125, 9440101685, www.chalapathipharmacy.in
Category-B & SPOT ADMISSIONS I M.PHARMACY
Eligible candidates who have not taken admission in any other college so far may attend SPOT Admissions in I M.Pharmacy with all original certificates on 16/11/2025. The vacant seats created to unreported candidates, shall be filled-up as per guidelines of APSCHE & Convenor APPGECET-2025.
College Code : CLPT
Principal

(c) eenadu

సహకార వ్యవస్థతోనే స్థిరమైన ఆర్థికాభివృద్ధి

సదస్సు ప్రారంభిస్తున్న ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: సహకార వ్యవస్థ విస్తరణతోనే సమన్యాయం, సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతోందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ చెప్పారు. శుక్రవారం ఏఎన్‌యూ గ్రామీణాభివృద్ధి విభాగం, ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో సహకార సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ.. మానవుల జీవన విధానంలో సహకారం అనేది అంతర్భాగంగా ఉందన్నారు. ఈ సహకార వ్యవస్థను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ది విశాఖ కోపరేటివ్ బ్యాంకు కృషి చేస్తోందన్నారు. బ్యాంకు డైరెక్టర్ ఆచార్య అంజయ్య మాట్లాడుతూ.. 13 ఏళ్ల కిందట ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 సదస్సు నివేదిక కూడా సంఘీభావం, సమానత్వం, సుస్థిరాభివృద్ధి ప్రపంచ లక్ష్యం కావాలని కోరుతోందన్నారు. మరో డైరెక్టర్ కోటేశ్వరరావు, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్ తదితరులు మాట్లాడారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరం లోగోను ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి విభాగాధిపతి ఆచార్య దివ్యతేజోమూర్తి, ఓఎస్‌డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రబీలో ఆరుతడి పంటలకే నీరు

అవసరాలు పరిగణనలోకి తీసుకుని జలవనరుల శాఖ నిర్ణయం

గుంటూరు నగరం, బాపట్ల, న్యూస్‌టుడే

కొమ్మమూరు కాలువ

రబీలో ఆరుతడి పంటలకే సాగునీరు అందిస్తామని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 5.71 లక్షల ఆయకట్టు ఉంది. ఖరీఫ్‌లో అంతా వరి సాగు చేశారు. మొంథా తుపానుకు 40 వేల ఎకరాల్లో వరి దెబ్బతింది. డెల్టాలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు జనవరి మొదటి వారం వరకు సాగునీరు అందించాల్సి ఉంది. రబీ పంటల సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. పులిచింతలలో ఉన్న 42.16 టీఎంసీల నీటిని సాగుతో పాటు తాగునీటి అవసరాలకు జూన్ వరకు వినియోగించుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దాళ్వా వరి సాగు చేయరాదని రైతులకు జలవనరుల శాఖ స్పష్టం చేస్తోంది.

☛ రబీలో మినుము, పెసర, మొక్కజొన్న సాగు చేయటానికి రైతులు సిద్ధమయ్యారు. కొందరు దాళ్వా వరి సాగు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. చీరాల సబ్‌డివిజన్ డెల్టా చివరి ఆయకట్టులో ఉంది. 70 వేల ఎకరాల్లో సాగు చేసిన వరికి మరో రెండు నెలల వరకు సాగునీరు అందించాల్సి ఉంది. మొక్కజొన్నకు మూడు నుంచి నాలుగు తడులు ఇవ్వాల్సి ఉంది. నెలాఖరు నుంచి మొక్కజొన్న, అపరాల విత్తనాలు నాటేలా రైతులు సన్నాహాలు చేస్తున్నారు. తీరప్రాంత మండలాల్లో వేరుసెనగ, మెట్ట భూముల్లో శనగ సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ☛ జనవరి వరకు వరికి సాగునీరు, వేసవి ముగిసే వరకు తాగునీటి అవసరాలను జలవనరుల శాఖ అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. రబీలో వరి సాగుకు నీరిచ్చేది లేదని ప్రకటించారు. అపరాలు, మొక్కజొన్న, జొన్న, వేరుసెనగ వంటి ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరందిస్తామని కృష్ణా డెల్టా చీఫ్ ఇంజినీర్ రాంబాబు శుక్రవారం తెలిపారు.

కృష్ణా పశ్చిమ డెల్టాకు ఇప్పటి వరకు ఇచ్చిన సాగునీరు: 49 టీఎంసీలు	పంటలకు ఇంకా కావాల్సిన నీరు: 26 టీఎంసీలు	తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీరు: 4 టీఎంసీలు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (15 & 16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

జేడీఏగా పద్మావతి బాధ్యతల స్వీకారం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు(జేడీఏ)గా ఎం.పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆమెకు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పద్మావతి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో రైతు సంక్షేమ పథకాల విభాగంలో డీడీఏగా పనిచేస్తూ పదోన్నతిపై గుంటూరు జేడీఏగా నియమితులయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆత్మ విభాగం డీపీడీగానూ పని చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
గుంటూరు మెయిన్-1 బ్రాంచ్ (0605)
హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ఫోన్: 8331015700

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-1 బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్. దేవి టొబాకో ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్లు: శ్రీ సరేష్ అమిరినేని, తండ్రి: చెంచయ్య & శ్రీమతి అమిరినేని లక్ష్మి ప్రియాంక, తండ్రి: [illegible] రూ.11,96,28,610.27/- [illegible]

ఇ-వేలం తేది: 05-12-2025, ఉ॥ 12.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ. 3,92,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 39,20,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-1 బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331015700.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడరను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.
తేది: 14.11.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బ్రాహ్మణ కార్తిక సమారాధన 16న

మాట్లాడుతున్న లలితశాస్త్రి

గోరంట్ల, న్యూస్‌టుడే: ఈ నెల 16న మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులోని గాయత్రీదేవి ఆలయం వద్ద బ్రాహ్మణ కార్తిక సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శంకరమంచి లలితశాస్త్రి తెలిపారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్తిక సమారాధన సందర్భంగా గాయత్రీదేవి అమ్మవారి ఆలయంలో ఉదయం అభిషేకాలు, రుద్రాభిషేకం, దామోదర పూజ నిర్వహించి, అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల్లోని విశిష్ట వ్యక్తులకు, బ్రాహ్మణ సంఘాల ప్రముఖులకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యదర్శి మాచిరాజు మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణులకు అండగా ఉండేందుకు ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య డిసెంబరు 13న గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగ మేళా కోసం దరఖాస్తు చేసుకున్న వారికి క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉందని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాటేటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి మాదిరాజు తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

దేశ ప్రయోజనాలకు పరిశోధనలు ఉపయోగపడాలి

బ్రెయిన్ పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మనోజ్ ముర్హేకర్, వీసీ సతీష్‌కుమార్

మంగళగిరి, న్యూస్‌టుడే: విశ్వ విద్యాలయాల్లో దేశ ప్రయోజనాలకు దోహదపడే పరిశోధనలు కొనసాగాలని చెన్నైకి చెందిన ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ డైరెక్టర్ మనోజ్ ముర్హేకర్ కోరారు. మంగళగిరి మండలం నీరుకొండ వద్ద ఉన్న ఎస్‌ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈసీఈ విభాగం ఏర్పాటు చేసిన బయోమెడికల్ రిసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ (బ్రెయిన్) లేబొరేటరీని ఆయన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సతీష్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పెరుగుతున్న పరిశోధనలకు ఇదొక ఉదాహరణగా తెలిపారు. వివిధ రకాల పరిశోధన వివరాలను ల్యాబ్ కోఆర్డినేటర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కేపీ సునీల్ ఆయనకు వివరించారు. ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ రూ.1.50 కోట్ల నిధులతో ఈ లాబొరేటరీని ఏర్పాటు చేశామని, దీని ద్వారా పరిశోధనలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల పరిశోధన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు యాజమాన్యం సహకారం అందిస్తుందన్నారు. ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త గణేష్‌కుమార్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టమీ, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకోండి.. సమాజానికి ఉపయోగపడండి

మాట్లాడుతున్న సినీ నటుడు, దర్శకుడు నారాయణమూర్తి

తెనాలి టౌన్: ఊరు మనదిరా.. ఈ వాడ మనదిరా అంటూ సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి విద్యార్థులను అలరించారు. వారితో మమేకమయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా వల్లూరు వెంకటేశ్వరరావు స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరి అటు కుటుంబాలు, ఇటు సమాజానికి ఉపయోగపడాలన్నారు. చదువుతో పాటు కళలు, క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ట్రస్టు నిర్వాహకుడు వల్లూరు శివప్రసాదరావు, ప్రధానోపాధ్యాయుడు మాచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ వారు 250 మంది విద్యార్థులకు నీటి సీసాలు అందజేశారు.

గుర్తింపు ఉన్న పశువైద్య కళాశాలల్లోనే చేరండి

మాట్లాడుతున్న డాక్టర్ వెంకట లక్ష్మయ్య, పక్కన ఈశ్వర్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ గుర్తింపు పొందిన పశువైద్య కళాశాలల్లో మాత్రమే విద్యార్థులు చేరాలని అనుమతులేని కళాశాలల్లో చేరితే నష్టపోతారని రాష్ట్ర పశు వైద్యమండలి ఛైర్మన్ డాక్టర్ పాలా వెంకటలక్ష్మయ్య హెచ్చరించారు. కొత్తపేటలోని పశువైద్యశాలలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏపీ పశువైద్య మండలి కార్యాలయాన్ని విజయవాడ నుంచి గుంటూరుకు మార్చినట్లు తెలిపారు. కార్యాలయం ఇక నుంచి ప్రతి శని, ఆదివారాలు కూడా పనిచేస్తుందని ప్రకటించారు. గుంటూరు సెంట్రలైజ్డ్ మార్కెట్టుకు తెలిపారు. రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రైవేట్, అటానమస్ కళాశాలలో డిప్లమో ఒకేషనల్ వెటర్నరీ కోర్సులు ఇక నుంచి ఏపీ రాష్ట్ర పశువైద్యమండలి గుర్తించదని స్పష్టం చేశారు. రెండేళ్ల డిప్లమో కోర్సులను ఇంటరు బోర్డు అనుమతించకూడదని కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ ఒకేషనల్ సర్టిఫికెట్లు కొనుగోలు చేసి ఉద్యోగాల్లో చేరిన అంశంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. అలాంటివారిని తక్షణమే సేవల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. రాష్ట్ర పశువైద్యమండలి రిజిస్ట్రార్ ఈశ్వర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించరూ..!

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గ్రీవెన్స్ రిడ్రెస్సల్ నోడల్ అధికారి పి.జయశ్రీ హాజరై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. అమరావతిలో భూమి వ్యవహారాలు 2, అభివృద్ధి 1, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రా 1, సామాజిక సంక్షేమ విభాగం 1 మొత్తం 5 ఫిర్యాదులను రైతులు, రైతులు కూలీలు అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

HEALTH & CARE

చెన్నై, హైదరాబాద్ నగరముల నుండి గుండె, మెదడు, నరముల, ఎముకలు, కీళ్ల నొప్పులు వ్యాధులకు మరియు మానసిక సమస్యలకు ప్రముఖ వైద్యులు తేది 16-11-2025న ఆర్ డాక్టర్స్ హాస్పిటల్‌కు వచ్చుచున్నారు ముందుగా అపాయింట్మెంట్ తీసుకున్న వారికి మాత్రమే చూడబడును. 79814 50441 గుంటూరు.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

కర్లపాలెం MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్‌కి అతి చేరువలో (A) 242 చ॥గ॥లో డాబా ఇల్లు (తూర్పు) (B) 193 చ॥గ॥ నివేశన స్థలం (ఈశాన్యం) ఒక్కొంటిగా లేదా విడివిడిగా అమ్మకమునకు కలదు. 94915 41758, 94913 35447.

HOUSE FOR SALE

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 99595 44744.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥-40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమియా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

కొలనుకొండ, జయభేరి కన్స్ట్రక్షన్ దగ్గర, KIA షోరూం పక్కన, 918 చ॥గ॥ తూర్పు (హైవే) ఫేస్ త్రికోణాకారంలో ఉన్న స్థలము అమ్మకము. PH: 99662 28370.

TO LET

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

JOBS

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing /Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మద్యూలర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

రాఘవ ఆటో ఫైనాన్షియర్స్ గుంటూరు బ్రాంచికి సేల్స్ మేనేజర్ కావలెను & తెనాలి, మంగళగిరి, పిడుగురాళ్లలో కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వ:21-35. ఆకర్షణీయమైన జీతం, TA+INC. అ: ఇంటర్ ఆపైన. టూవీలర్ మస్ట్. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

చెరుకుపల్లి I.D.P.S.లో మార్కెటింగ్ చేయుటకు జెంట్స్ స్టాఫ్ అర్హత: డిగ్రీ, జీతం: 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: (15Kto20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

VIJAYASREE Multi super speciality Hospital నందు పనిచేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్ కావలెను. 1 సం॥ అనుభవం కావలెను. 95531 20127.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిసెప్షనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. 81251 10304 ఇన్ కృష్ణ, మచిలీపట్నం, గుంటూరు

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం॥ ఆటోమేటెడ్ మెషిన్ నందు అనుభవం. 2) PRO's 3) OT టెక్నీషియన్స్ (Min 2సం॥ అనుభవము) 4) నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99069.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

గుంపుగా చేరి గొలుసుల చోరీ

ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు

నిందితుల వివరాలు తెలుపుతున్న సీఐ అంజిబాబు, ఎస్సైలు దీపిక, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బస్టాండ్, రైల్వేస్టేషన్లలో మహిళల బ్యాగ్‌ల్లోంచి బంగారు గొలుసులు తస్కరిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను గుంటూరు జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను సీఐ అంజిబాబు వివరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం, యాగర్లపల్లికి చెందిన ఎర్రసాని గోవిందరాజు, ఎర్రసాని దుర్గాప్రసాద్, పెదాల రాజు, గీరాక వరలక్ష్మి, మెడ నరసమ్మ, కొడటి అమృత ఒక ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆసుపత్రి వంటి రద్దీ ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న మహిళ కనిపిస్తే.. చుట్టుముడతారు. తొందరగా ముందుకెళ్లమంటూ మాటల్లో పెట్టి వెనక నుంచి బాధిత మహిళ బ్యాగ్ తెరిచి అందులోని గొలుసులు, ఇతర వస్తువులు తస్కరిస్తారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆర్పీ డీఎస్పీ అక్కేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ అంజిబాబు, ఎస్సైలు దీపిక, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ సిబ్బంది గాలింపు చేపట్టారు. శుక్రవారం రైల్వే స్టేషన్‌లో ఓ మహిళ నుంచి వస్తువులు దొంగిలిస్తుండగా పట్టుకున్నారు. ఈ ముఠా మూడుచోట్ల చోరీలు చేసినట్టు గుర్తించారు. వారి నుంచి రూ. 6.50 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు గొలుసులు జప్తు చేశారు.

సైన్స్ పోటీల్లో ప్రతిభ

విద్యార్థులతో రాయపాటి గోపాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు

గుంటూరు రూరల్: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐడియేషన్ ఛాలెంజ్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. అమరావతి విట్ యూనివర్సిటీలో యూకే సంస్థ ఫస్ట్ జెన్ ఈ నెల 12న జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఈసీఈ విభాగానికి చెందిన సాయిసృజన, సాయి ప్రజ్ఞ, ఇందిరా, ప్యారి జాన్‌లు తయారు చేసిన 'ఎయిర్ సొల్యూషన్ కంట్రోల్-స్మార్ట్ సోలార్ పవర్ ప్రాజెక్టు, సివిల్ విభాగానికి చెందిన అప్పాజీ రూపొందించిన 'స్మార్ట్ డ్రైనేజీ వ్యవస్థ' ఆవిష్కరణకు బహుమతులు వచ్చాయన్నారు. ఒక్కో జట్టు రూ.10 వేల నగదు, జ్ఞాపికలు అందుకున్నట్లు తెలిపారు. కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు విజేతలను అభినందించారు.

జూడో సీనియర్ జట్టు ఎంపిక 16న

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా జూడో ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న జిల్లా జూడో సీనియర్ జట్టు ఎంపిక చేయనున్నట్లు కార్యదర్శి కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు కాకినాడలో ఈనెల 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటుందన్నారు. క్రీడాకారులు 16వ తేదీన ఉదయం 10 గంటలకు బీఆర్ స్టేడియంలో ఆధార్ కార్డుతో రిపోర్టు చేయాలని సూచించారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	34,160
అమ్మకాలు:	40,026
నిల్వలు:	7,698

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,300
నంబర్ 5	10,000-15,000
273	10,500-14,000
341	10,000-17,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,000
బాడిగ	11,000-17,500
దేవనూరు డీలక్స్	10,500-16,400
ఆర్మూర్	10,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	10,000-15,200
341	10,500-17,500
4884	11,000-14,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,300
బాడిగ	10,000-17,500
దేవనూరు డీలక్స్	10,500-16,500
తాలు	5,300-8,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

ప్లాస్టిక్ భూతం.. పనిచేయని స్వచ్ఛ మంత్రం

మేడికొండూరు మండల పరిధిలోని వంకాయలపాడు డీమైనర్ కాలువ పేరేచర్ల శివపార్వతి కాలనీ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. దీని వల్ల నీరు కలుషితమై దుర్వాసన వస్తోంది. ఈ కాలువ చిన్నపలకలూరు, మల్లవరం, గొర్లవారిపాలెం, తక్కెళ్లపాడు, ఫణిదరం, దామరపల్లి, లాం, జొన్నలగడ్డ గ్రామాలకు సాగు, తాగు నీరు అందిస్తోంది. నెలలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయినా పట్టించుకునేవారు కరవయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, మేడికొండూరు**

అన్ క్లెయిమ్డ్ ఖాతాలు తగ్గించేందుకు చర్యలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ క్లెయిమ్డ్ ఖాతాలు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని ఎల్‌డీఎం ఎం.మహిపాల్‌రెడ్డి అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ఫండ్‌పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లపై అవగాహన పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. క్లెయిమ్ చేయని డిపాజిట్లు అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, సీఎఫ్‌ఎల్ బృందం, బ్యాంకు మిత్రల సమన్వయంతో జిల్లాలో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్‌డీఓ రోహిత్ అగర్వాల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ సత్యజిత్ కబి, ఎస్‌బీఐ గుంటూరు రీజినల్ మేనేజర్ కిశోర్‌కుమార్, ఎల్ఐసీ ఏడీఎం సుజాత, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

నాటుకోళ్ల పెంపకంతో ఆదాయం

పరికరాన్ని అందజేస్తున్న లాం కేవీకే అధిపతి యుగంధర్‌కుమార్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: నాటుకోళ్ల గుడ్లతో పాటు మాంసానికి డిమాండ్ ఉన్న నేపథ్యంలో నాటు కోళ్ల పెంపకంతో ఉపాధితో పాటు ఆదాయం పొందవచ్చని లాం కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ ఎం.యుగంధర్‌కుమార్ అన్నారు. గుంటూరుకు సమీపంలోని కేవీకేలో తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన ఎస్సీ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు నాటుకోళ్లు పెంచుకునే హేచరీలు, బోన్లను శుక్రవారం అందజేశారు. యుగంధర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద వర్గాల అభివృద్ధికి ఉపకరణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి, డీపీఎంలు అశోక్‌కుమార్, కేశవ్, కేవీకే శాస్త్రవేత్తలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.

నెలాఖరులోగా స్మార్ట్ కార్డులు పొందాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బియ్యం కార్డు స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను నెలాఖరు లోగా లబ్ధిదారులు పొందాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పి.కోమలి పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ రైస్ కార్డులను ప్రభుత్వం ముద్రించి పంపిణీకి ఆదేశించిందన్నారు. సచివాలయాల సిబ్బంది, రేషన్ షాపు డీలర్ల ద్వారా పంపిణీ ప్రారంభించామని, ఇప్పటి వరకు 5,36,406 కార్డుల పంపిణీ పూర్తి కాగా.. 49,209 కార్డులు సచివాలయాల వద్ద ఉన్నాయన్నారు. కొందరు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్లగా.. మరికొందరు వారి కార్డులు ఎక్కడున్నాయో తెలియక పొందలేదన్నారు. ఈ క్రమంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను నెలాఖరు వరకు పొడిగించినట్లు తెలిపారు. లబ్ధిదారులు వారు మ్యాపింగైన ప్రదేశానికి వెళ్లి సంబంధిత సచివాలయంలో స్మార్ట్ రేషన్ కార్డు పొందాలని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అవగాహన ప్రదర్శనలో విద్యార్థులు

గుంటూరు రూరల్, ఫిరంగిపురం, దుగ్గిరాల, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా చిప్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో చౌడవరంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు రక్త పరీక్షలు చేసి మధుమేహ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ◆ దుగ్గిరాలలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అబ్దుల్‌రెహమాన్, ఫిరంగిపురంలో సీహెచ్‌వో లింగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మధుమేహంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు, రత్నాల చెరువు, శ్రీలక్ష్మీనరసింహ కాలనీ హైవే ప్రాంతాలలో చెత్త పేరుకుపోయింది. ఆ వ్యర్థాలు డ్రెయిన్‌లో చేరి మురుగు తిష్ఠ వేసింది. ఈ సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పూడిక తీయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: పొన్నెకల్లు గ్రామ శివారు పెద్ద వాగు కాలువలో వ్యర్థాలు చేరాయి. దీంతో వరద నీరు పొంగి ఇళ్లలోకి నీరు చేరుతోంది. సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి జేసీబీ సహాయంతో వాగులో పూడిక తీయించారు.

వైరు తొలగింపు

తాడికొండ, న్యూస్‌టుడే: రావెల గ్రామం ప్రధాన రహదారి మలుపులో కేబుల్ వైర్ అడ్డుగా పడింది. రోడ్డు దాటే క్రమంలో వాహనాలు ప్రమాదాలకు గురవుతాయని ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్యపై 'దారి కాచిన ప్రమాదం' శీర్షికతో గత నెల 25న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు కేబుల్ వైర్‌ను తొలగించారు.

భాజపా శ్రేణుల సంబరాలు

దుగ్గిరాల, మంగళగిరి, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందు వల్లే ఎన్డీయేకు బిహార్ ప్రజలు ఘన విజయం అందించారని భాజపా మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావు, జిల్లా కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గ్రామంలో భాజపా నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. * మంగళగిరి కుప్పరావుకాలనీలో మిఠాయిలు పంచుకుని బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. భాజపా పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, వీవర్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, ఆత్మనిర్భర భారత్ జిల్లా కోకన్వీనర్ మునగపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఊళ్లోనే కొలువు.. నైపుణ్యంతో గెలువు

సీఆర్డీఏ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్య శిక్షణ సంస్థ, న్యాక్ సహకారంతో ఏపీ సీఆర్డీఏ యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తోంది. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌లు అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. తరచూ జాబ్ మేళాలు నిర్వహించి యువత ఉద్యోగాలు పొందేలా కృషి చేస్తోంది. అల్పాదాయ వర్గాల విద్యార్థులకు భోజనం, రవాణా సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రోత్సహించటం జరుగుతుంది.

ఎంతమంది అంటే..

తుళ్లూరులోని సీఆర్డీఏ నైపుణ్య శిక్షణ కేంద్రంలో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు 300 మంది అభ్యర్థులు నైపుణ్య శిక్షణకు పేర్లు నమోదు చేసుకున్నారు. అందులో 240 మంది విజయవంతంగా శిక్షణ పొందారు. ప్రస్తుతం 36 మందికి శిక్షణ కొనసాగుతోంది.

కోర్సులు ఇవీ..

అసిస్టెంట్ సర్వేయర్, ఎలక్ట్రీషియన్, పెయింటింగ్, డెకరేషన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, ఐ.టి హెల్ప్‌లైన్ డెస్క్, ఏసీ మెకానిజమ్, ప్లంబింగ్ వంటి కోర్సుల్లో ఇప్పటి వరకు శిక్షణ అందించారు. 2025 నవంబరు నుంచి సూర్య మిత్ర సోలార్ టెక్నిషియన్స్, రాడ్ బెండింగ్, జేసీబీ డ్రైవర్స్, (ఛైన్, టైర్లు), టైలరింగ్, డేటా ఎంట్రీ, కంప్యూటర్స్ కోర్సులను ప్రారంభించనున్నారు.

ఏసీ మెకానిజంలో శిక్షణ అందిస్తున్న అధ్యాపకులు

అర్హులు వీరు..

18 నుంచి 35 సంవత్సరాల వారు కోర్సులు నేర్చుకోవడానికి అర్హులు. కొన్ని శిక్షణ కార్యక్రమాలకు అంతకన్న ఎక్కువ వయసు వారినీ అనుమతిస్తున్నారు. శిక్షణ కోర్సులను బట్టి 5వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న వారిని ఎంపిక చేస్తారు. అభ్యర్థులు తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో సంప్రదించవచ్చు. నైపుణ్యం వెబ్‌సైట్‌లో కూడా పేర్లు నమోదు చేసుకొవచ్చు.

గ్రామంలోనే జాబ్ వచ్చింది -కె.లక్ష్మి, తుళ్లూరు

తుళ్లూరులోని ప్రాంతీయ సీఆర్డీఏ కార్యాలయంలో 60 రోజుల పాటు రాష్ట్ర నైపుణ్య శిక్షణ సంస్థ నిర్వహించిన కంప్యూటర్ డేటా ఎంట్రీ కార్యక్రమంలో శిక్షణ పొందా. స్థానికంగా తుళ్లూరులోని హీరో హోండా షోరూంలో రూ.10 వేల జీతంతో కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగం లభించింది.

భరోసా లభించింది.. - మౌనిక, విజయవాడ

తుళ్లూరులో సీఆర్డీఏ నిర్వహించిన ఫ్రంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కోర్సులో 60 రోజుల శిక్షణ తీసుకున్నా. విజయవాడలో ఫోర్ట్ మేనేజ్‌మెంట్ సంస్థలో టెలికాలింగ్, కంప్యూటర్ వర్కులో రూ.15వేలతో ఉద్యోగం లభించింది. కుటుంబానికి భరోసా లభించింది.

సౌకర్యాల కల్పనకు డ్రోన్ సర్వే

మంగళగిరి, న్యూస్‌టుడే: నీరుకొండలో మౌలిక సదుపాయాల కల్పనకు సీఆర్డీఏ అధికారులు గత వారం రోజులుగా డ్రోన్‌తో సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, బీసీ కాలనీలో అంతర్గత రోడ్లు వంటి సదుపాయాల కల్పనకు అవసరమైన సర్వేను ఇప్పటికే చేపట్టి కొనసాగిస్తోందని సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం ప్రకటించారు.

అనధికార లేఔట్‌లు ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలోని చేబ్రోలు మండలం నారాకోడూరులో సర్వే నంబరు 469(పి) లోని ఎకరం 2 సెంట్ల భూమిలో వేసిన ప్లాట్లు, వడ్లమూడిలోని సర్వే నంబరు 307 (పి)లో ఎకరం 60 సెంట్ల భూముల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్‌లు, సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో సర్వే నంబరు 286/3, ఎకరం, కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలోని సర్వే.నం 442లో 6.88 ఎకరాల్లోని అనధికార లేఔట్‌ను సీఆర్డీఏ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని కేకే టవర్, ఎస్ఎల్‌వీ బహుళ అంతస్తుల ప్రాంతం, ఎన్ఎస్ఆర్ విల్లాస్ రోడ్డు, కొండపనేని టౌన్‌షిప్, పెద్ద పెట్రోల్‌బంక్ రోడ్, రత్నాల చెరువు ప్రాంతం, బైపాస్ రోడ్ ఏరియాలో శనివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

16న యాదవ వర్గీయుల వన సమారాధన

తాడేపల్లి, న్యూస్‌టుడే: యాదవుల ఐక్యత కోసం ఈ నెల 16వ తేదీ కార్తిక వన ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ ప్రకటించింది. ఈ మేరకు తాడేపల్లి నెహ్రూకూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దానబోయిన సుందరరావు యాదవ్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తులిమిల్లి రామకృష్ణ సంయుక్తంగా ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద ఉన్న హ్యాపీ రిసార్ట్స్‌లో ఉదయం 8 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. గోపూజ, సత్యనారాయణస్వామి వ్రతం, ఆటల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

కాలనీ దారి.. అధ్వానంగా మారి

బేజాత్‌పురం గ్రామంలో జగనన్న కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా మారింది. ద్విచక్రవాహనాలు బురదలో అదుపుతప్పి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడితే కనీసం కాలినడకకు కూడా వీలు పడడం లేదని, అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ రావడానికి ఇబ్బందులు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, తాడికొండ

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

పెదనందిపాడులో ఎల్‌ఎం పాఠశాల విద్యార్థుల ఊరేగింపు

మంగళగిరిలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ శకుంతల

న్యూస్‌టుడే బృందం: బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గం వ్యాప్తంగా జాతీయ బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో వారోత్సవాలను అదనపు కమిషనర్ కె.శకుంతల ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భారత్ కేర్స్ లైఫ్‌లైన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. భారత్ కేర్ లైఫ్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ◆ తాడేపల్లిలోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. ◆ గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్కూల్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవీంద్రనాయక్‌ను కలిసి ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. తాడికొండ మండలం అనంతవరంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సమతావాణి బాలల హక్కుల వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.

కాకుమానులో...

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

న్యూస్‌టుడే బృందం: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని, పుస్తకాల పఠనానికే సమయాన్ని కేటాయించుకుని గ్రంథాలయాలకు వెళ్లాలని పలువురు వక్తలు సూచించారు. మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రంథాలయాల అధికారులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు ప్రారంభించారు. తొలుత విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ధనలక్ష్మి తదితరులు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మార్కెట్ యార్డు పరిధిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఏటుకూరు రోడ్డులో ఉన్న బ్రహ్మరాణి జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సీసీఐ కొనుగోళ్లు చేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్వింటా పత్తి ధర రూ.8,110గా మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. ఈ-క్రాప్‌లో పంటను నమోదు చేసుకున్న రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. తాడికొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ నీలాల ధనలక్ష్మి మాట్లాడుతూ సీసీఐ కొనుగోళ్లలో రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావు, నాయకులు నీలాల కృష్ణారావు, గడ్డిపాటి సాంబశివరావు, తాటి తులసీరామ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'హరే కృష్ణ గోకులక్షేత్రం'లో కార్తిక దీపోత్సవం

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా కొలనుకొండ 'హరే కృష్ణ గోకులక్షేత్రం'లో శనివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు లక్ష దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అక్షయపాత్ర ప్రెసిడెంట్ వంశీధరదాస తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు అఖండ దీపంతో కార్యక్రమాలు ప్రారంభమై రాధా గోకులానందుల వారికి పల్లకి ఉత్సవం, ప్రవచనాలు, లక్షదీపాల అలంకరణ, దామోదర హారతి, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. లక్షదీప పూజలో పాల్గొనదలచిన భక్తులు 73992 25533 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. సభ్యులు మండల బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రభుత్వ శాఖలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ చిలకా రాజ్యం, ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దారు క్షమారాణి పాల్గొని ప్రసంగించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

మేడికొండూరు, న్యూస్‌టుడే: ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తోందని ఎస్ఐలు ఖాజీబాబు, సుబ్బారావులు పేర్కొన్నారు. మేడికొండూరులో శుక్రవారం సాయంత్రం పల్లె నిద్ర కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎవరైనా ఎలాంటి అల్లర్లకు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

మంగళగిరి, న్యూస్‌టుడే: నవులూరులోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలతో సహా ఇద్దరు పురుషులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామని చెప్పారు.

రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం తుళ్లూరులో ఆ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డిసెంబరు 26న ఖమ్మంలో నిర్వహించే పార్టీ శతాబ్ది ఉత్సవాలకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల వీధి పోట్లు, సమీకరణకు ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్లు, జరీబు భూములను మెట్టగా చూపటం వంటి సమస్యలను సీఆర్డీఏ అధికారులు పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. యూనివర్సిటీల్లో స్థానిక విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇచ్చేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 18న గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం పేరుతో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు మంగళగిరి
ఓ.యస్. నెం. 277/2024
బిట్వీన్:
జగన్నాథం సుధారాణి ...వాది
అండ్
కంపా మణి అలియస్ కందెల నాగమణి, భర్త సాంబయ్య అలియస్ సాంబశివరావు, జి-4, లక్ష్మి నివాస్ హిల్ పారడైస్, తాళ్ళూరునగర్, పోలకంపాడు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా ...ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన నీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు ప్రతివాది. అయిన నీకు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 16-12-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున, సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై తెలిపిన హాజరై ఆక్షేపణలు తెలుసుకొనవలెను. లేనిచో పై నెంబరు దావాలో మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు : కొండూరు వెంకట దుర్గాప్రసాదరావు
అడ్వకేట్, మంగళగిరి
సెల్ నెం. 94403 83427
మంగళగిరి
ది. 14-11-2025

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని మహానాడు వద్ద కృష్ణానదిలో సుమారు 30 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఖాజావలి శుక్రవారం తెలిపారు. మృతదేహం గుర్తుపట్టని విధంగా ఉందన్నారు. గోధుమ రంగు ప్యాంట్, కషాయ రంగు చొక్కా ధరించి ఉన్నాడన్నారు. చెవులకు బంగారు రింగులు ధరించి ఉన్నాడని, వీఆర్‌వో ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని స్వాధీన పర్చుకుని మంగళగిరి ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

దుగ్గిరాల, న్యూస్‌టుడే: అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి వనసమారాధన జరుపుకోవడం అభినందనీయమని జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. శుక్రవారం ఎంపీపీ షేక్ జబీన్ ఆధ్వర్యంలో కంఠంరాజుకొండూరు సపోట తోటల్లో వనసమారాధన నిర్వహించారు. నిత్యం ఎంతో ఒత్తిళ్లతో మధ్య ఉండే అధికారులు, నాయకులు పార్టీలకు అతీతంగా జరుపుకొనే ఇటువంటి ఆత్మీయ కలయికలు ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తాయని క్రిస్టినా అన్నారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీపీవో సాయికుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సునీత, దుగ్గిరాల, మంగళగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఉన్నం ఝాన్సీరాణి, జవ్వాది కిరణ్, తెదేపా, జనసేన మండల అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వనసమారాధనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కుక్కలను తప్పించబోయి.. చెట్టును ఢీకొట్టి..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు-గుంటూరు రహదారిలో వరగాని సమీపంలో గుంటూరు నుంచి చీరాల వెళుతున్న కారు కుక్కలను తప్పించే యత్నంలో చింత చెట్టుకు ఢీకొంది. డ్రైవర్ మధు కు స్వల్పంగా దెబ్బలు తగిలాయి. కారులో ఉన్న ఇద్దరు మహిళలలో ఒకరికి దెబ్బలు తగలడంతో ఆమెను వరగాని గ్రామస్థులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రథమ చికిత్స చేశారు. మరో మహిళ, బాలుడు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

నూతన కార్యవర్గం ఎంపిక

ముకేష్ చక్రవర్తి

నాగేశ్వరరావు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: తెదేపా మండల సాంస్కృతిక విభాగ అధ్యక్షుడిగా పోపూరి నాగేశ్వరరావు (వరగాని), ఐటీడీపీ అధ్యక్షుడిగా వెలినేని ముకేష్ చక్రవర్తి (గోగులమూడి)లు ఎంపికయ్యారు. గోగులమూడి గ్రామ తెదేపా అధ్యక్షుడిగా తేజ్ పవన్, ఉపాధ్యక్షుడిగా కేశవరావు, జనరల్ సెక్రటరీగా ముక్తార్ అహమ్మద్, బూత్ ఇన్‌ఛార్జులుగా నల్లూరి అంకమ్మచౌదరి, జె.రాఘవేంద్రబాబు ఎంపికైనట్లు పార్టీ అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు అందాయి.

జూదరుల అరెస్ట్

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పది మంది జూదరులను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు తక్కెళ్లపాడు పరిధిలో జూదం ఆడుతున్నారని ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దీంతో ఆ స్థావరంపై దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.6 వేలు నగదు, 10 చరవాణులు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్లో శుక్రవారం రాత్రి కేసు నమోదైంది.

'మా భూములు తీసుకుని ప్లాట్లు కేటాయించండి'

తుళ్లూరు, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించి రాజధాని నిర్మాణానికి తమ భూములను కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకోవాలని వెంకటపాలెం గ్రామానికి చెందిన రైతులు సీఆర్డీఏను కోరుతున్నారు. ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోవటం లేదంటూ శుక్రవారం వెంకటపాలెం సమీపంలోని పశ్చిమ బైపాస్ దగ్గర విద్యుత్ టవర్ నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. రైతుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2012లో జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం (గొల్లపూడి నుంచి చినకాకాని వరకు) గ్రామంలోని కొన్ని భూములను భూ సేకరణలో ప్రభుత్వం తీసుకుంది. పరిహారం చాలదంటూ అప్పట్లో కొంత మంది రైతులు వ్యతిరేకించారు. రాజధాని ప్రకటన అనంతరం 2015లో కొంతమంది రైతులు పరిహారాన్ని తీసుకున్నారు. సుమారు 35 మంది రైతులు పరిహారం తీసుకోకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వైకాపా ప్రభుత్వంలో అధికారులు రైతుల భూములను ఖాళీ చేయించారు. ఆ తరువాత జాతీయ రహదారి ఎలైన్‌మెంట్‌ని మార్చి సీఆర్డీఏ భూముల్లో నుంచి జాతీయ రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీంతో రైతులు జాతీయ రహదారికి ఇచ్చిన భూముల్లో ఇటీవల పెనమాక రైతులకు సీఆర్డీఏ ప్లాటు కేటాయించింది. తమ భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం జరగడం లేదని, వాటిని భూసేకరణలో తీసుకుని తమకు ఈ లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించాలని రైతులు కోరుతున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని సీఆర్డీఏ అధికారులు రైతులకు తెలపడంతో ఆందోళన విరమించారు.

పత్తిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన


ప్రత్తిపాడు: డ్రోనుతో పురుగు మందు పిచికారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: కోయవారిపాలెం సమీపంలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని రైతులు విక్రయించుకోవాలని ఏడీఏ మోహన్‌రావు అన్నారు. మండలంలోని తుమ్మలపాలెంలో రైతులతో జరిగిన శిక్షణ తరగతులలో ఆయన పలు సూచనలు చేశారు. పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే దిగుబడులు పెరుగుతాయన్నారు. కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకెళ్లేటప్పుడు 8 నుంచి 12 శాతం మేరకే ఉండాలన్నారు. డ్రోనుతో మందు పిచికారీ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త గంగాదేవి, ఆత్మ జేడీవో వెంకటేశ్వర్లు, ఏఓ సుగుణ బేగం, రైతులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యతో చక్కటి భవిష్యత్తు

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ఫార్మసీ విద్యతో చక్కటి భవిష్యత్తు ఉంటుందని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్‌ఎస్‌వీ రమణ అన్నారు. శుక్రవారం పుల్లడిగుంట మలినేని పెరుమాళ్లు ఫార్మసీ కళాశాల తొలి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాసంస్థల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, కళాశాల సంచాలకులు కె.వెంకటేశ్వరరావు, జి.కిశోర్‌బాబు, ప్రిన్సిపల్ సుధాకర్ రావు, బాబు, విభాగాధిపతి జి.రాజేష్‌లు పాల్గొన్నారు.

SRI MITTAPALLI COLLEGE OF ENGINEERING (AUTONOMOUS)
(Approved by AICTE and affiliated to JNTUK, Kakinada)
Estd-2006 NH-16, Tummalapalem, Guntur - 522 233 : Phone No: 9000447117
www.smce.ac.in

Admissions into APPGECET(M.Tech). for 2025-26 for SPOT & Category 'B' (M.Tech)seats

Applications are invited from eligible candidates online and offline from 16.11.2025 & 17.11.2025, for admissions into I year M.Tech under category "B" & SPOT (Unfilled seats) as per G.O.s issued by the A.P. Government from time to time in respect of admissions in un-aided non-minority self-financing Engineering Colleges. Admission shall be made as per the G.O. issued by A.P. Government and as per the guidelines issued by Competent Authority, APSCHE.

Category "B" : M.Tech :: CSE (5 seats) & VLSI & ES (5 seats)

Registration Fee for Candidate
APPGECET Qualified : 1200/- & APPGECET Not Qualified : 1600/-

Schedule of admissions:

Admission Process	16.11.2025 to 17.11.2025
Preparation of list of selected candidates	18.11.2025 to 19.11.2025
Uploading of admission into the portal	21.11.2025 to 24.11.2025

Date: 14.11.2025 SECRETARY

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు
మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి.వి.ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్ & శ్రీ జి.సి.వి.చౌదరి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్
జననం: 5-8-1951 మరణం: 01-11-2025
భార్య: శివకుమారి
కుమారుడు — కోడలు
శ్రీనివాసరావు (వాసు) - ఇందిర
మనుమడు: చాణక్య మనోజ్
మనుమరాలు: హాసిని చౌదరి
పెద్దకర్మ: 15-11-25 (శనివారం) ఉ 11 గంటలకు గుంటూరు, రింగ్‌రోడ్, శంభాశాల నగర్‌లోని సూర్యదేవర కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

అండగా ఉంటాం.. సమస్యలు పరిష్కరిస్తాం

అర్జీదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, నిర్మాణాలు, ఆక్రమణలు తదితర అంశాలపై అర్జీలతో వచ్చిన 20 మందితో ఆయన మాట్లాడారు. అర్హత ఉన్న అందరికీ న్యాయం చేస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు ఖుద్దూస్, మహేష్, అశోక్‌వర్ధన్, కోగంటి రోహిత్, పాలడుగు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

నమూనా కాలువల పరిశీలన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కొలకలూరులో నిర్మాణంలో ఉన్న మ్యాజిక్ డ్రెయిన్లను శుక్రవారం డ్వామా పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో దీప్తి, డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం: 800
అత్యల్పం: 600
సగటు : 700

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ చెప్పారు. శుక్రవారం ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏఎన్‌యూలో అంతర్జాతీయ వసతులున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెక్టార్ శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రంథాలయంలో దాదాపు 3 వేలకు పైగా పుస్తకాలున్నాయని.. వాటిని చదవాలని చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య రవికుమార్, ప్రిన్సిపల్ దివ్య తేజోమూర్తి, డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో మొదటి సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. రెగ్యులర్‌తో పాటు 2015 నుంచి 2018 వరకు సబ్జెక్టులు మిగిలిన అభ్యర్థులు పరీక్ష రాసే అవకాశం కల్పించారు. పరీక్ష రాసే విద్యార్థులు డిసెంబరు మూడు లోపు ఫీజులు చెల్లించాలని ఏసీఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుంతో డిసెంబరు ఐదు వరకు అవకాశం కల్పించామన్నారు. సప్లిమెంటరీ పరీక్ష రాసే విద్యార్థుల ఫీజుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. డిసెంబరు 29 నుంచి పరీక్షలు నిర్వహిస్తామని ఏసీఈ వెల్లడించారు.

కార్మికులకు.. కొండంత అండ

ఆర్థిక భరోసా కల్పించిన కూటమి ప్రభుత్వం

పొన్నూరు, న్యూస్‌టుడే

ప్రయోజనాలు..
- కార్మికులు సాధారణంగా మరణిస్తే : రూ. 2 లక్షలు
- ప్రమాదంలో : రూ. 20 లక్షలు
- రుణ సౌకర్యం: రూ.4 లక్షలు వరకు

గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, తెనాలి, పొన్నూరు పురపాలక సంఘాల్లో 3,217 మంది అప్కాస్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం బాటలు వేసింది. కార్మికులకు మరింతగా మేలు చేసే విధంగా యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకుంది. కార్మికుల ఖాతాలను గతంలో ఉన్న బ్యాంకు నుంచి యాక్సిస్ బ్యాంకు ఖాతాకు 95 శాతంపైగా బదిలీ చేసినట్లు పురపాలక సంఘ అధికారులు వెల్లడించారు.

★ ఆ బ్యాంకులో ఖాతా ఉన్న కార్మికులకు బీమా సౌకర్యం కల్పించారు. మిగిలిన కొన్ని ఖాతాలు సాంకేతిక లోపాలు, వేలి ముద్రలు, సరి చేసే ప్రక్రియలో కొంత ఆలస్యం చోటు చేసుకుంది. వారం రోజులు లోపు ఆ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

★ గత వైకాపా పాలనలో పొరుగు సేవల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఏ విధంగా ఐనా మరణం పొందిన ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం కార్మికులకు అండగా ఉండేందుకు యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకోవడంతో అవసరమైన సమయంలో మేలు చేస్తుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

★ దీనిపై పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ఎం.రమేష్‌బాబును 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు యాక్సిస్ బ్యాంకులో 98 శాతం ఖాతా తెరిచామని, మిగతా వాటిని రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అర్హులకు గృహాలు మంజూరు చేస్తాం

గృహ నిర్మాణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహాలు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 5వ వార్డులోని అన్నా క్యాంటీన్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 4వ, 5వ, 30వార్డులో రూ.30 లక్షలతో నిర్మించిన సిమెంటు రహదారులను ఆయన ప్రారంభించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేసిన 138 లబ్ధిదారులకు గృహ నిర్మాణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొన్నూరు పట్టణంలో రూ.180 కోట్లతో టిడ్కో గృహాలు నిర్మించామని, లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. గత వైకాపా పాలనలో కొంత మంది లబ్ధిదారుల పేరును తొలగించి, వాటిని మరొక వ్యక్తులకు అమ్ముకున్నారని, దీనిపై క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అర్హులకు గృహాలు అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, వడ్రాణం మార్కండేయ బాబు, కమిషనర్ ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచండి

మున్నంగిలో పర్యటిస్తున్న జిల్లా వైద్యాధికారిణి విజయలక్ష్మి

కొల్లిపర: రోగులకు వైద్య సేవల అందించే విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా వైద్యాధికారిణి కె.విజయలక్ష్మి సూచించారు. కొల్లిపర మండలం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొల్లిపర సీహెచ్‌సీ, మున్నంగి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో శుక్రవారం ఆమె సమావేశమయ్యారు. రెండు ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల వివరాలు పరిశీలించి.. అసంతృప్తి వ్యక్తం చేశారు. కాన్పుల సంఖ్య పెరగాలన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాల వివరాలను పరిశీలించారు. అనంతరం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్నంగి గ్రామంలో పర్యటించారు. ప్రజా ఫిర్యాదులపై వైద్య సిబ్బంది నుంచి వివరణ తీసుకున్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇ.అన్నపూర్ణ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శ్రావణి పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

తెనాలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి సాంబశివుడు

పొన్నూరులో..

పెదరావూరు జడ్పీ పాఠశాలలో పోటీల విజేతలకు బహుమతుల అందజేత

తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల ద్వారా తమలోని సృజన, ప్రతిభను చాటారు, బహుమతులు అందుకున్నారు. -న్యూస్‌టుడే, బృందం

పుస్తక పఠనం దినచర్యలో భాగం కావాలి

తెనాలి: నెహ్రూ చిత్రపటం వద్ద సబ్‌కలెక్టర్ తదితరుల నివాళి

వల్లభాపురంలో..

చరవాణి చదువులు పుస్తకంతో సాటిరావని, పుస్తక పఠనం నిత్య జీవితంలో భాగం కావాలని పలువురు అతిథులు, వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాల పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పుస్తక పఠన ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులతో ప్రదర్శనలు చేయించారు. పలు పోటీలు నిర్వహించారు. -న్యూస్‌టుడే, బృందం

కొలకలూరులో విద్యార్థుల ప్రదర్శన

పెదకాకానిలో..

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

మాట్లాడుతున్న కాపు సేవా సమితి నాయకులు

పొన్నూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని కాపు సామాజిక వర్గంలో పేద, ప్రతిభావంతమైన విద్యార్థుల ఉపకార వేతనాలు కోసం 30 రోజులు లోపు దరఖాస్తు చేసుకోవాలని కాపు సేవా సమితి నిర్వాహకులు చందు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాపు సేవా సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరంలో సాధించిన మార్కుల ఆధారంగా ఉపకార వేతనాలు అందిస్తామని చెప్పారు. వివరాల కోసం చింతల నాగ శ్రీనివాసరావు(6305986905), కొండపల్లి భావన్నారాయణ (9949989918), వడాల శెట్టి నాగమల్లేశ్వరరావు (9849364160), వల్లంశెట్టి శ్రీధర్ (9949935136) సంప్రదించాలని ఆయన కోరారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు దోహదం

కొల్లిపర: భూ సమస్యలుంటే స్వామిత్వ గ్రామ సభల దృష్టికి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ అన్నారు. శుక్రవారం కొల్లిపర మండలం కుంచవరంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రజల ఆస్తుల పరిరక్షణకు స్వామిత్వ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. అధికారులు ప్రకటించిన భూ వివరాల్లో వ్యత్యాసాలుంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్యం, తాగునీరు తదితర మౌలిక వసతులపై గ్రామస్థులు అభిప్రాయాలు తెలుసుకున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఏసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్తు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, ఎన్‌టీఆర్ జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే" వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్మకుకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	శ్రీమతి షేక్ షకీరా బేగం అకౌంట్ నెం.38207199827 బ్రాంచి: లబ్బీపేట (03055)	Hyundai Xcent VTVT E AP39 E 5868 / 2019 / Petrol / ENGINE NO. G4LAJM846673	Rs.3,50,000/- & Rs.35,000/-	11.00 AM to 2.00 PM	9182971727 Ratnam Sai

ఇ-వేలం తేది మరియు సమయం: 24-11-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, SBI, HLC-1 (RACPC-1), విజయవాడ, సెల్: 9424690028 నందు మరియు ఇ-వేలం కొరకు please visit https://baanknet.com నందు సందర్శించగలరు.

గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. బ్యాంక్ వారికి ఎటువంటి సంబంధం లేదు. *షరతులు మరియు నిబంధనలు వర్తిసాయి.

తేది: 14-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, SBI, RACPC-I, విజయవాడ

ప్రజల మదిలో అందెశ్రీ

తెనాలి (కొత్తపేట): కవి అందెశ్రీ తన పాట, పద్యాలు, సాహిత్యంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఇస్కఫ్ కార్యాలయంలో నిర్వహించిన కవి అందెశ్రీ సంతాప సభలో ఆయన మాట్లాడారు.

నోటీసు

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 19/2024 ఇన్ ఓ.యస్.నెం. 25/2021
పిటీషనర్: Vuyyuru Rajendra Prasad (Died) S/o. Late Krishna Murthy and Others, Tenali ...డి.హెచ్.ఆర్స్
ఎదిరి
Yalavarthi Alivelu Mangamma and Others ...జె.డి.ఆర్స్

To: Jdr 1: Yalavarthi Alivelu Mangamma, W/o. Gopichand, Age: 77 Years, C/o. Goli Venkata Babu @ Bobby, Main Road, Kancharlapalem Village, Tenali Mandal, Guntur Dist.
Jdr 2: Yalavarthi Purnakumari, W/o. Late Venkata Krishna Prasad, 52 Years, House Wife.
Jdr 3: Yalavarthi Lakshmi Sudha, D/o. Late Venkata Krishna Prasad, 29 Years, Student, Both are R/o. D.No. 20-5-2/A, Ramalingaiah Street, Near Satyanarayana Park Road, Bose Road, Tenali, Guntur Dist.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సేల్ నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 1-12-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 1-12-2025
G.Ram Babu, T. Syamala Devi
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్స్, తెనాలి
సెల్ నెం: 99496 70174

బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవం

ఏపీ ఇవీ

తెనాలి టౌన్: తెనాలి మండలం కొలకలూరులో తెలుగు బాప్టిస్ట్ చర్చి పదో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దైవ సేవకులు వాక్యోపదేశం చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

తెనాలి టౌన్: సీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు రాత పుస్తకాలుపంపిణీ చేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంఈవో లక్ష్మీనారాయణ, శేషిరెడ్డి పాల్గొన్నారు.

ఔషధ దుకాణదారులకు నకిలీ ఫోన్ కాల్స్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను మాట్లాడుతున్నానని, రెన్యువల్ చేసుకునేందుకు మీ దస్త్రాలు తీసుకురావాలంటూ పలువురు ఔషధ దుకాణాల యజమానులకు నకిలీ ఫోన్‌కాల్స్ వచ్చినట్లు.. తన దృష్టికి తీసుకొచ్చారని తెనాలి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినోద్ తెలిపారు.

అనధికార లేఔట్‌లు ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలోని చేబ్రోలు మండలం నారాకోడూరులో సర్వే నంబరు 469(పి) లోని ఎకరం 2 సెంట్లు భూమిలో వేసిన ప్లాట్లు, వడ్లమూడిలోని సర్వే నంబరు 307 (పి)లోఎకరం 60 సెంట్ల భూముల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్‌లు, సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో సర్వే నంబరు 286/3, ఎకరం, కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలోని సర్వే.నం 442లో 6.88 ఎకరాల్లోని అనధికార లేఔట్‌ను సీఆర్డీఏ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు.

భాజపా నాయకుల సంబరాలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో స్థానిక భాజపా నేతలు చేబ్రోలు ప్రధాన రహదారిలో సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

పొన్నూరు: బిహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో శుక్రవారం రాత్రి పొన్నూరు భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు.

పొన్నూరులో..

సంతకాల సేకరణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా పట్టణ ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేశారు. కార్యక్రమంలో ఏడుకొండలు,పెద్దిరాజు, బ్రహ్మం పాల్గొన్నారు.

ప్రజా రక్షణ చర్యలపై అవగాహన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దిల్లీ పేలుళ్ల ఘటన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు రక్షణ చర్యలపై అవగాహన కల్పించుటలో భాగంగా తెనాలి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం డెమో నిర్వహించారు. ప్రమాదం జరిగింది అనుకున్న సమయంలో ఎలా స్పందించాలి, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించే విధానం, నిర్మాణాల పైభాగాల్లో చిక్కుకున్న వారిని రక్షించే తీరుపై యువత, విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఏడీఆర్ఎం ఎడ్విన్, అధికారులు శివారెడ్డి, దినేష్, సుధీర్, స్టేషన్ మేనేజర్ వెంకటరమణ పర్యవేక్షించారు.

ప్ర క ట న

నా క్లయింటు గుంటూరుజిల్లా,తెనాలి,ఇస్లాంపేట,డోర్ నెం.18-10-1రు కాపురస్తులు మొహమ్మద్ జాఫర్ బేగ్ గారి కుమారుడు మొహమ్మద్ మునీర్ బేగ్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, గుంటూరు జిల్లా,తెనాలి,సాలిపేట,సాల్ట్ బజార్,డోర్ నెం.16-19-9 రు కాపురస్తులు దొడ్డి లేటు సత్యనారాయణ గారి కుమారుడు కృష్ణకిషోర్ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము బయనాగా చెల్లించి అగ్రిమెంట్ పొందియున్నారు.ఈ దిగువ షెడ్యూలు ఆస్తి చిన్నాల రంగారావు గారికి క్రయ దస్తావేజు నెం.724/1963 రుగా సంక్రమించగా తదుపరి వారు జీవించి యుండగానే వారి జీవిత కాలములో ది.26-05-1993 వతేదీన నెం.97/1993 రుగా వీలునామాను రిజిస్టరు చేయించి అదియే ఆఖరు వీలునామాగా ఉంచి మరి ఏ ఇతర వీలునామాను వ్రాయకుండానే ది.24-03-1997 వతేదీన పరమపదించినారనియు వారి మరణానంతరము వీలునామాలోని అంశముల ప్రకారము అయితేజు హక్కుకలిగిన వారి కుమార్తె అయినదొడ్డి వెంకటలక్ష్మి సత్యనారాయణమ్మ అలియాస్ బుజ్జి అలియాస్ సత్యవతి గారు ది.28-02-2019 వతేదీన పరమపదించినారనియు, వారిరువురి మరణానంతరము పూర్తి హక్కులు కలిగిన దొడ్డి కృష్ణకిషోర్ గారు స్వాధీన పరచుకొని విక్రయించదలచి నా క్లయింటుకు విక్రయ అగ్రిమెంటు ఇచ్చియున్నారని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ద తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్ నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి పూర్తి క్రయ ధనమును చెల్లించుటకొరకు ఏదేని బ్యాంకులలో ఋణమును పొంది సదరు ఋణమును పైన తెలిపినవారికి చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయ దస్తావేజును రిజిస్టరు చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నా క్లయింటును ఏవిధముగాను బైండు చేయజాలవు.ఆస్తి షెడ్యూలు: గుంటూరు జిల్లా,తెనాలి,టి.ఎస్.నెం.288 రు మరియు 155/7,వార్డు నెం.5,డోర్ నెం. 16-31-22/1 రు దాఖలా స్థిరాస్తికి హద్దులు.తూర్పు: గుబ్బా అచ్చయ్య గారి ఇంటి గోడ వెంబడి నీటి పారుదల గచ్చు కాలువ హద్దు, దక్షిణము:మునిసిపల్ రోడ్డు,పడమర:కొల్లూరు శోభి భాస్కర్ గారి ఆస్తి, ఉత్తరము:మునిసిపల్ బజారు. పై నాలుగు హద్దుల మధ్య చ.గ 105.3ర్లు లేక చ.మీ 88.04ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.
పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

సహకార రంగంలో ఏపీ ముందంజ

ప్రతిజ్ఞ చేస్తున్న రఘునాథబాబు, ఛైర్మన్ చక్రధర్

తెనాలి(కొత్తపేట): సహకార రంగంలో రాష్ట్రం ముందంజలో ఉందని సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథ బాబు పేర్కొన్నారు. స్థానిక కాకతీయ కోఆపరేటివ్ సొసైటీలో శుక్రవారం నిర్వహించిన సహకార వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సహకార వ్యవస్థలోని 58 రంగాల్లో సహకార భారతికి సమానమైన సంస్థ మరొకటి లేదన్నారు. సొసైటీల్లో అర్బన్ బ్యాంకులతో సమానమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం సొసైటీ ఛైర్మన్ దావులూరి చక్రధర్, మాజీ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు, అడ్డూరి శ్రీనివాసరావుతో కలిసి సహకార ప్రతిజ్ఞ చేశారు. ★ సహకార సంఘాల అభివృద్ధి సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెనాలి డివిజినల్ సహకార అధికారి కేవీ రామారావు పేర్కొన్నారు.స్థానిక డీసీవో కార్యాలయంలో నిర్వహించిన సహకార వారోత్సవాల్లో జెండాను ఆవిష్కరించారు.

వ్యక్తి ఆత్మహత్య

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణ ప్యాడిసన్‌పేటకు చెందిన రాము(34) అనే వ్యక్తి శుక్రవారం తన నివాసంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు వివరించారు.

అమృతమూర్తికి శ్రద్ధాంజలి

జననం 11-04-1949



మరణం 05-11-2025

శ్రీ కొడాలి రామారావు గారు
తెనాలి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహా మనిషి మీరు... కుటుంబ శ్రేయస్సు కొరకు అహర్నిశలు పాటుపడిన మీరు మా నుండి దూరమైననూ, మీ మధుర స్మృతులు సదా మా మదిలో పదిలం... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

అక్క : సుంకర శ్రీలక్ష్మి
శ్రీమతి & శ్రీ సుంకర నాగభూషణరావు
శ్రీమతి & శ్రీ సుంకర వెంకటేశ్వరరావు
శ్రీమతి & శ్రీ సుంకర పాండురంగారావు
శ్రీ & శ్రీమతి గడ్డిపాటి శ్రీకాంతం

చెల్లెలు : మండవ బేబి సరోజిని
శ్రీమతి & శ్రీ మండవ రవిబాబు
శ్రీ & శ్రీమతి ఉప్పలూరి లక్ష్మీపార్వతి

చెల్లెలు : సజ్జా శివరాణి
శ్రీ & శ్రీమతి ఘంటా స్వాతి
శ్రీ & శ్రీమతి ఉయ్యూరు జ్యోతి

చెల్లెలు : కొల్లి సామ్రాజ్యం
శ్రీమతి & శ్రీ కొల్లి శ్రీనివాసరావు
శ్రీమతి & శ్రీ కొల్లి ప్రసాదరావు
శ్రీమతి & శ్రీ కొల్లి విజయభాస్కర్

చెల్లెలు : గుమ్మడి విజయలక్ష్మి
శ్రీమతి & శ్రీ గుమ్మడి శ్రీనివాసకుమార్
శ్రీమతి & శ్రీ గుమ్మడి శ్రీధర్

చెల్లెలు : అత్తలూరి కృష్ణకుమారి - శేషగిరిరావు
అత్తలూరి రామకృష్ణ మానసతేజ
శ్రీ & శ్రీమతి చిగురుపాటి అమూల్య

పెద్దకర్మ: ది.15-11-2025 శనివారం తెనాలి కొత్తపేటలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరుగును.

(c) eenadu

గుంటూరు తూర్పు

16న అవోపా ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన

పట్నంబజారు: సంగడిగుంటలోని శ్రీసత్య సాయి ఆధ్యాత్మిక కేంద్రంలో అవోపా ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు అవోపా నగర అధ్యక్షుడు కేవీ బ్రహ్మం తెలిపారు. శుక్రవారం పట్నంబజారులోని సంస్థ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందమంది జంటలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, మధ్యాహ్నం 12 గంటలకు పిల్లలు, పెద్దలకు ఆటల పోటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మహంకాళి శ్రీనివాసరావు, రాధాకృష్ణయ్య, మద్ది సాయి రమేష్, కల్పన, పావని తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 28, వంగ 47, బెండ 45, పచ్చిమిర్చి 39, కాకర 54, క్యారెట్ 70, క్యాబేజీ 30, బీర 40, దొండ 56, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 64, దోస 27, పొట్ల 40, చామదుంప 25, మునగ 8, గోంగూర 12, తోటకూర 20, చుక్కకూర 20, కొత్తిమీర 30, బీట్‌రూట్ 44, కీర 29, క్యాప్సికం 65, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 65, సొర 32, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు.. పట్నంబజారు, న్యూస్‌టుడే: హిమని సెంటర్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుక్రవారం అధికారులు తొలగించారు. వ్యర్థాల వల్ల పడుతున్న ఇబ్బందులను స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా అధికారులకు వివరించగా వారు స్పందించి చర్యలు తీసుకున్నారు. లాలాపేట, పట్నంబజారు పరిసర ప్రాంతాల్లోని పండ్ల వ్యాపారులు రోజూ వ్యర్థాల్ని ఇక్కడ పడేయడం వల్ల అవి పేరుకుపోతున్నాయని తెలిపారు.

ఎవరికీ పట్టని కష్టాలు

రైల్వే స్టేషన్, జీజీహెచ్ ప్రధాన ద్వారాల దగ్గర ట్రాఫిక్ ఇక్కట్లు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

జీజీహెచ్‌కి వచ్చే రోగులు, వివిధ ప్రాంతాల నుంచి రైల్వే స్టేషన్‌కు వచ్చి వెళ్లే ప్రయాణికులు పడుతున్న అవస్థలు ఎవరికీ పట్టడం లేదు. ఇటు అధికారులుగాని, అటు ట్రాఫిక్ పోలీసులుగాని ఇక్కడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదు. ఆసుపత్రి ప్రధాన ద్వారం, స్టేషన్ లోపలికి వెళ్లే మార్గం ఒకే చోట ఉండటంతో ప్రయాణికులు, రోగులు ఇక్కడ ట్రాఫిక్ రద్దీలో నరకయాతన అనుభవిస్తున్నారు. రైల్వేస్టేషన్, జీజీహెచ్‌ల ఎదుట ట్రాఫిక్ నిత్యం పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఆటోలను అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో నడిచి వెళ్లటానికి కూడా వీల్లేని పరిస్థితి. దూర ప్రాంతాల నుంచి రైలులో వచ్చిన రోగులు రోడ్డు దాటి ఆసుపత్రి లోపలికి వెళ్లాలంటే వీలు కుదరడం లేదు. ప్రవేశ మార్గాలకు అడ్డుగా ఆటోలను నిలిపేస్తున్నారు. చాలా రోజుల నుంచి ఈ సమస్య ఉన్నా.. ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆటో డ్రైవర్ల నుంచి ముడుపులు తీసుకుంటున్నారన్న ఆరోపణలొస్తున్నాయి.

రోడ్డు దాటాలంటే అవస్థలే...

ఆసుపత్రి ప్రధాన గేటు ఎదుట నిలిపిన ఆటోలు

నేర చరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేయండి

● లోన్ రికవరీ ఏజెంట్లకు కౌన్సెలింగ్ ● ఎస్పీ వకుల్ జిందాల్

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, పక్కన ఏఎస్పీలు రవికుమార్, రమణమూర్తి, హనుమంతు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. శుక్రవారం ఎస్పీ తన కార్యాలయంలో జిల్లాస్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్, హిస్టరీ షీట్లు, ఎన్నికల సమయంలో కేసులు ఉన్న వాళ్లను పిలిచి బైండోవర్ చేయాలన్నారు. ఢిల్లీ పేలుళ్ల ఘటనను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. సీఎం, మాజీ సీఎం నివాసాలు, హైకోర్టు, సచివాలయం తదితర సున్నితమైన ప్రాంతాలు, వీవీఐపీలు, వీఐపీలు ప్రయాణించే మార్గాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. రుణాలిచ్చే చిన్న సంస్థల నుంచి వచ్చే రికవరీ ఏజెంట్లు.. ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లు అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అలాంటివారికి కౌన్సెలింగ్ ఇచ్చి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఎన్‌హెచ్ అధికారుల సహకారంతో సర్వీసురోడ్డు నుంచి హైవేలపైకి ప్రవేశించే మార్గాల వద్ద స్పీడ్ బ్రేకర్లు, స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయించాలని చెప్పారు. సమావేశంలో ఏఎస్పీలు రవికుమార్, రమణమూర్తి, హనుమంతు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కరెంటు వినియోగంలో అవకతవకలు నివారించండి

సమావేశంలో మాట్లాడుతున్న పుల్లారెడ్డి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగంలో ఎలాంటి అవకతవకలు లేకుండా మీటర్లు బిగించి లోపాలు సరిదిద్దాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ ఎస్.పుల్లారెడ్డి చెప్పారు. గుంటూరు ఆపరేషన్ సర్కిల్ రివ్యూ మీటింగ్ గుంటూరులోని విద్యుత్తు భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్‌కు సంబంధించిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్తు ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ఎ.మురళీకృష్ణ యాదవ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యాధారాల సేకరణకు ప్రత్యేక వాహనాలు

ప్రత్యేక వాహనాలు, నిపుణులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నేర స్థలంలో సాక్ష్యాధారాల సేకరణకు ఆరు ప్రత్యేక వాహనాలను (క్రైం స్పాట్) ఉన్నతాధికారులు గుంటూరు జిల్లాకు కేటాయించారు. శుక్రవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వాటిని ప్రారంభించారు. సబ్‌డివిజన్లకు ఒక్కోటి చొప్పున కేటాయించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు హనుమంతు, రమణమూర్తి, రవికుమార్, డీఎస్పీలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

ఆవాజ్ జిల్లా మహాసభలు 16న

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న చిష్టి, జిల్లా కార్యదర్శి బాషా, సభ్యులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆవాజ్ జిల్లా మహాసభలు ఈ నెల 16న బీఆర్ స్టేడియం సమీపంలోని కార్యాలయంలో నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి చిష్టి తెలిపారు. శుక్రవారం ఆవాజ్ కార్యాలయంలో మహాసభల గోడప్రతులు ఆవిష్కరించారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ఆర్టీసీ బస్టాండులో నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ కోరారు. ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.మురళీకృష్ణ, గోలి సుబ్బారావు, యు.శ్రీను, ఆర్.శ్రీనివాసరావు, మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు కట్టించి ఇవ్వండి

మాట్లాడుతున్న నళినీకాంత్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు మూడో విడత రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి నళినీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో బాధితులతో సమావేశం నిర్వహించారు. నళినీకాంత్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ సమయంలో బాధితులకు ప్రత్యామ్నాయం మూడు నెలల్లో ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. నాయకులు ఆదినికల్సన్, నరసింహారావు పాల్గొన్నారు.

మధుమేహాన్ని అదుపులో పెట్టొచ్చు

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రామకుమార్, డాక్టర్ కమల

పట్నంబజారు, న్యూస్‌టుడే: క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్య సూత్రాలు పాటించి మధుమేహాన్ని నియంత్రణలో పెట్టొచ్చని డాక్టర్ రామకుమార్ అన్నారు. ఏసీజీహెచ్ ఆవరణలో శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ రామకుమార్ మాట్లాడుతూ సమయానికి మందులు వాడుతూ.. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చన్నారు. డాక్టర్ కమల తదితరులు పాల్గొన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

విధుల్లో అలసత్వమా?

పట్నంబజారు: పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఏటీ అగ్రహారం, ముత్యాలరెడ్డినగర్, రెడ్డిపాలెం, ఉద్యోగనగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎస్‌వీఎన్ కాలనీ మెయిన్‌రోడ్డులో మురుగుకాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడాన్ని గమనించి పారిశుద్ధ్య కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ సుందరరామిరెడ్డి, కార్పొరేటర్లు శ్రీరామ్‌ప్రసాద్, వెంకటరెడ్డి, డీఈఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లు కనిపించవు

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్, మేయర్ రవీంద్ర

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి విప్లవం కొనసాగుతోందని, అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. కరిముల్లానగర్‌లో రూ.1.17 కోట్లతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి ఆయనతోపాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గుంతల రోడ్లు ఎక్కడా కనిపించవన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లెంపూడి శ్రీనివాసరావు, బ్రహ్మానందం శ్రీనివాస్, ఏడుకొండలు, అబ్బాస్ అలీ, సరోజ, శ్రీకాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగండి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు కలలు కనాలని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. పోటీల్లో విజేతలకు పతకాలు అందజేశారు.

4న విశాఖలో ర్యాలీ

మాట్లాడుతున్న ముత్యాలరావు, మస్తాన్‌వలి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని నగర కార్యదర్శి ముత్యాలరావు కోరారు. శుక్రవారం ఆటో కార్మిక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. జనవరి 4న విశాఖలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. నగర గౌరవ అధ్యక్షులు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

బాలల దినోత్సవ సందడి

వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల నృత్యప్రదర్శన

పాత గుంటూరులోని తేజ స్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో చిన్నారులు

వీఎస్ఆర్ స్కూల్‌లో

పుచ్చలపల్లి సుందరయ్య నగర్: ఎంటీఎస్ కోటేశ్వరరావు పాఠశాలలో మాట్లాడుతున్న విద్యావేత్త కొలకలూరి శేషగిరిరావు

చిన్నారులకు మంచినీటి సీసాలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ షేక్ సజీల

బాలల దినోత్సవం సందర్భంగా నగరవ్యాప్తంగా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కింగ్స్‌హోటల్ సెంటర్లో బాలలకు డిప్యూటీ మేయర్ సజీల మంచినీటి సీసాలు, స్వీట్లు అందించారు. పలుచోట్ల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, నెహ్రూనగర్, పట్నంబజారు, గుంటూరు నగరం

రాజీవ్‌గాంధీభవన్: నివాళులు అర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి

సంగడిగుంటలోని జైన్ హైస్కూల్‌లో విజేతకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ జాన్ సైదా, డాక్టర్ యం.డి.మున్ను

అన్న క్యాంటీన్‌లో శుభ్రత పాటించాలి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలోని అన్న క్యాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం అమరావతి రోడ్‌లోని ఐడీ ఆసుపత్రి దగ్గరున్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం చేస్తున్నవారితో మాట్లాడారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నాజ్‌సెంటర్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు శుక్రవారం కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి 45 ఏళ్ల వరకు వయసు ఉండొచ్చని, తెలిసినవారు కొత్తపేట పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని సీఐ వీరయ్యచౌదరి తెలిపారు. .

వ్యక్తి అదృశ్యం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సాయిబాబారోడ్డుకు చెందిన సతీష్‌కుమార్ (45) అదృశ్యమైనట్లు శుక్రవారం నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. అతనికి వివాహం కాలేదు. అనారోగ్యంతో బాధపడుతున్నాడని, సోదరుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బాపట్ల జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారిణి విజయలక్ష్మి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు పతకాల కోసమే కాదని, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని బాపట్ల జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారిణి విజయలక్ష్మి సూచించారు. రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్ స్పోర్ట్స్ మీట్‌ను శుక్రవారం ఆమె క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను ఎదుర్కొనేందుకు క్రీడా స్ఫూర్తి ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రీడలు వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని, నిజాయతీని పెంపొందిస్తాయన్నారు. జీవిత గమనంలో క్రీడా స్ఫూర్తిని అవలంబిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. డాక్టర్ కొమ్మినేని మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప కలలు కంటూ.. వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదువుకొని, క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జడ్ఈవో వరలక్ష్మి, సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్లు నిండిన కార్మికులకు రూ.6 వేల పింఛను ఇవ్వండి

మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య. పక్కన రాధాకృష్ణమూర్తి, చిన ఆంజనేయులు, హనుమంతరావు, రమేష్, అంజిబాబు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: యాభై ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ. 6 వేల పింఛను ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారావు కోరారు. శుక్రవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 40 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్మికుల భద్రత, హక్కులను హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా, నగర కార్యదర్శులు మేడా హనుమంతరావు, రావుల అంజిబాబు, ముఠా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా చిన ఆంజనేయులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బిహారీలు విశ్వసించారు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి భారీ విజయాన్ని కట్టబెట్టి మోదీ నాయకత్వాన్ని బిహారీలు విశ్వసించారని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతి రావు ఆనందం వ్యక్తం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయకేతనం ఎగురవేయడంతో భాజపా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం హిమని సెంటర్ నుంచి హిందూ కళాశాల కూడలి వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. తిరుపతిరావు మాట్లాడుతూ బిహార్ ఎన్నికల్లో అక్కడి ప్రజలు రాహుల్‌గాంధీకి, ఆర్జేడీ అధిపతి తేజస్వీయాదవ్‌కు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, నాయకులు కె.శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్ పక్కాగా ఉండాలి

మ్యాపింగ్ తనిఖీ చేస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: ఓటర్ల మ్యాపింగ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీఎల్వోలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. మ్యాపింగ్ పురోగతిపై ప్రతి రెండు గంటలకు నివేదిక ఇవ్వాలని చెప్పారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఈఆర్వో, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి శ్యామలానగర్ గేటు, రామిరెడ్డితోటలోని సచివాలయాల్లో మ్యాపింగ్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. వెనుకబడిన బీఎల్వోలతో మాట్లాడాలని చెప్పారు. అనంతరం సచివాలయాల్లో హాజరుపట్టీలు పరిశీలించారు. కార్యదర్శుల హాజరు సరిగా లేకపోవడం, మూవ్‌మెంట్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శుల అనధికార సెలవులను అనుమతించొద్దని, డిప్యుటేషన్లు రద్దు చేయాలని ఆదేశించారు.

రోడ్డంతా గుంతలే

నందివెలుగురోడ్డు నుంచి ఆర్టీసీ కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డంతా గుంతలమయమవడంతో పాదచారులు నడవడానికి కష్టంగా మారింది. అధికారులు స్పందించి ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు

రైలుపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాల పక్కనే రోడ్డుపై వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పాత ఇంటిని పగలగొట్టిన రాళ్లు, చెట్టుకొమ్మలు, చెత్త, వ్యర్థాలన్నీ రహదారిపై పేరుకుపోయాయి. - న్యూస్‌టుడే, నెహ్రూనగర్

స్మృత్యాంజలి

కీ॥శే॥ వల్లెపు శివకుమారి గారు
జననం: 15-08-1948 మరణం: 08-11-2020

కీ॥శే॥ వల్లెపు రమణమ్మ గారు
జననం: 12-06-1954 మరణం: 15-11-2020

మంచితనం మమకారం మా అందరికి పంచి, మా అభివృద్ధిలోను, మా ఆలనా పాలనాలో ముఖ్యభూమిక పోషించిన మీరు లేని లోటు ఎన్నటికి తీరనిది.
మీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ పంచమ వర్ధంతి నివాళులు అర్పిస్తున్నాం.

భర్త: వల్లెపు ముసలయ్య
కుమారులు : వల్లెపు వెంకటేశ్వరరావు | వల్లెపు శివనాగేశ్వరరావు | వల్లెపు వెంకటరత్నం
కోడళ్ళు : లక్ష్మీ కుమారి | శోభా రాణి | శైలజ
కుమార్తెలు : యనమల పద్మావతి | బత్తుల జయలక్ష్మి | మనమళ్ళు, మనమరాళ్ళు, మునిమనమరాళ్ళు
అల్లుళ్ళు : పెంచల రాజా | మల్లిఖార్జునరావు | మరియు కుటుంబసభ్యులు
KALYANI ADS

పంచమ వర్ధంతి : ది.15-11-2025 శనివారం, మోక్ష క్షేత్రం, శ్రీ లక్ష్మీ నగర్, 5వ లైను, హోసన్నా మందిర్ దగ్గర, గోరంట్లలో జరుగును. కావున తెలియజేయటమైనది. సెల్: 94402 49714, 94410 10402, 84999 91991.



అమృతమూర్తికి అశ్రునివాళి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి ఇచ్చి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దిన కీర్తిశేషులు కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు
మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి.వి.ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్
& శ్రీ జి.సి.వి.చౌదరి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్
జననం: 5-8-1951 మరణం: 01-11-2025

భార్య: శివకుమారి
కుమారుడు - కోడలు
శ్రీనివాసరావు (వాసు) - ఇందిర
మనుమడు: చాణక్య మనోజ్
మనుమరాలు: హాసిని చౌదరి

పెద్దకర్మ: 15-11-25 (శనివారం) ఉ 11 గంటలకు గుంటూరు, రింగ్‌రోడ్, నవభారత్ నగర్‌లోని సూర్యదేవర కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

గుంటూరు పశ్చిమ

సెంట్రల్‌జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం

మారుతీనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్‌జోన్ అండర్-14 క్రికెట్ పోటీలు శుక్రవారం మొదలయ్యాయి. గుంటూరు-పశ్చిమ గోదావరి జట్ల మధ్య రెండు రోజుల క్రికెట్ మ్యాచ్ ఆర్‌వీఆర్‌జేసీ క్రికెట్ మైదానంలో ప్రారంభమైంది. టాస్ గెలిచిన గుంటూరు జట్టు ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. పశ్చిమగోదావరి 90 ఓవర్లలో 9 వికెట్లకు 315 పరుగులు సాధించింది. ఆ జట్టులో పీవీఎస్ రేవంత్‌వర్మ 85, జి.నాని 56 పరుగులతో రాణించారు. గుంటూరు బౌలర్ తులసీరామ్ 3 వికెట్లు పడగొట్టాడు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 34, వంగ (సన్నాలు) 64, బెండ 44, పచ్చిమిర్చి 37, కాకర 62, బీర 50, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజి 28, క్యారెట్ 65, దొండ 60, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 62, దోస 30, సొర 38, పొట్ల 39, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 124, చామదుంప 25, మునగ 10, బీట్‌రూట్ 29, కీరదోసకాయ 32, బీన్స్ 64, క్యాప్సికమ్ 64, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. - **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

చెత్త, వ్యర్థాల తొలగింపు: నగరంపాలెం జెండా చెట్టు బజారు ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపడంతో చెత్త, వ్యర్థాలు తొలగించారు.

కాలువల్లో పూడికతీత: సాంబశివపేట 1 నుంచి 3 వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించారు. - **న్యూస్‌టుడే, నగరంపాలెం**

ట్యాంకులను శుభ్రపర్చాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని వాటర్ ట్యాంకులను నిరంతరం శుభ్రపర్చాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో శుక్రవారం జాతీయ రహదారిపై వరదనీటి డ్రెయిన్ల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. చినకాకాని నుంచి తాడేపల్లి వరకు జాతీయ రహదారిపై వరద నీరు నిల్వ ఉండకుండా ఎన్‌హెచ్‌ఏఐ, ఎంటీఎంసీ అధికారులు సమన్వయంతో డ్రెయిన్లు నిర్మించాలన్నారు.

కలెక్టరేట్: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల స్థాపనపై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశించారు. జిల్లా స్థాయి పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు అందిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా అనుమతులు జారీ చేయాలన్నారు.

గుంతలు పూడ్చి.. దారులు మెరుగుపర్చి..

రూ.9 లక్షలతో మరమ్మతులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

ఈనాడు కథనాలకు స్పందన

నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే రహదారులవి. వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్ల పాటు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో గుంతలమయంగా తయారయ్యాయి. అసలే అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మరింత అధ్వాన స్థితికి చేరుకున్నాయి. శంకరవిలాస్ వంతెన నిర్మిస్తున్న నేపథ్యంలో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించడంతో ఈ రహదార్లలో ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగింది. దీంతో గుంతలమయమైన రహదారుల్లో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రజలు పడుతున్న అవస్థలపై 'ఈనాడు'లో సెప్టెంబరు 2న 'మరమ్మతులైనా చేయండి మహాప్రభో..!', సెప్టెంబరు 10న 'మరమ్మతులూ.. తూతూ మంత్రమేనా!'.. అనే శీర్షికలతో కథనాలు ప్రచురించాం. దీనికి స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు రూ.9 లక్షలు వెచ్చించి మరమ్మతులు నిర్వహిస్తున్నారు.

గార్డెన్స్ ప్రధాన రహదారిలో మరమ్మతులు ఇలా...

- గార్డెన్స్ సెంటర్ నుంచి స్తంభాలగరువు చేబ్రోలు హనుమయ్య కంపెనీ వరకు ప్రధాన రహదారి గోతులమయమై అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలని రెండు దశాబ్దాలుగా ప్రతిపాదనలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా డ్రెయిన్స్ నిర్మించలేదు. ఉన్న సైడు కాల్వల్ని షాపింగ్ మాల్స్, హోటళ్ల నిర్వాహకులు ఎవరికి వారు ర్యాంపులతో మూసివేశారు. ఫలితంగా వర్షపునీరు పొంగి పొర్లి రహదారి వాగును తలపించడంతో రహదారి పరిస్థితి ఘోరంగా తయారైంది. ప్రయాణికుల వెతలను కథనంలో ప్రస్తావించడంతో స్పందించిన అధికారులు గుంతల్ని పూడ్చి మరమ్మతులు నిర్వహిస్తున్నారు.
- అయ్యప్పస్వామి దేవాలయం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు కుందుల రోడ్డు పరిస్థితి అగమ్యగోచరం. కమ్మజన సేవా సమితి, రైతుబజార్, వైట్ హౌస్ అపార్ట్‌మెంట్ వద్ద భారీ గోతులు పడ్డాయి. ఈ రహదారి కోతకు గురై గుంతలమయమైందని ప్రస్తావించడంతో అధికారులు గుంతల్ని పూడ్చి మరమ్మతులు చేయిస్తున్నారు.
- గార్డెన్స్ పెట్రోల్ బంకు నుంచి రింగ్‌రోడ్డు వెల్కమ్ హోటల్ వైపు వెళ్లే రహదారి పరిస్థితి ఇదేవిధంగా అధ్వానంగా తయారైంది. వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారని, మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేదని కథనంలో పేర్కొన్నాం. దీంతో ఈ రోడ్డును మెరుగుపర్చే పనులు ప్రారంభించారు.
- గత ప్రభుత్వంలో నాణ్యత, ప్రమాణాలను తుంగలో తొక్కి, నాసిరకంగా వేసిన పట్టాభిపురం రాణా రహదారి రోడ్డులో లెక్కలేనన్ని గుంతలు పడ్డాయని కథనంలో చెప్పాం. ప్రస్తుతం ఈ రహదారినీ బాగు చేస్తున్నారు.
- రింగ్‌రోడ్డులో నవభారత్‌నగర్, పట్టాభిపురం రహదారి టీజేపీఎస్ కళాశాల వరకు పడ్డ గుంతల్ని పూడ్చి చక్కదిద్దుతున్నారు.

అందెశ్రీ సంస్మరణ సభ 16న

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రముఖ కవి అందెశ్రీ సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10.30 గంటలకు భారతీయ విద్యాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు సాహితీ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ తెలిపారు. భారతీయ విద్యాభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేదరికంలో పుట్టి, మట్టి పని చేస్తూ.. తెలుగు సాహిత్యంపై ఆసక్తితో ఎదిగిన కవి అందెశ్రీ అన్నారు. ఆయనకు నివాళులర్పించేందుకు పలువురు సాహితీ రంగ ప్రముఖులు సంస్మరణ సభకు వస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో భారతీయ విద్యాభవన్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, కళాపీఠం కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్యపరీక్షలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా లలితా హాస్పిటల్, గుంటూరు సిటీ డయాబెటిక్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రాఘవశర్మ, న్యూరాలజీ విభాగాధిపతి పి.విజయ, సీనియర్ వైద్యులు పద్మావతిదేవి, రామకుమార్, కృష్ణమూర్తి, సుధీర్, విజయబాబు తదితరులు సేవలు అందించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఏటీ అగ్రహారం న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ టౌన్-2 ఎన్.గురవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల పట్టాభిపురం, డీఆర్ఎం కార్యాలయ రోడ్డు, ఎన్‌సీసీ అపార్ట్‌మెంట్స్, ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ నగర్, మారుతీనగర్, స్తంభాలగరువు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

కలెక్టరేట్: బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో శుక్రవారం జిల్లా స్థాయి బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రమీల, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే అంతర్జాతీయ యోగా అథ్లెట్ ధీరజ్ శ్రీకృష్ణ, కిక్ బాక్సింగ్‌లో రాణించిన బాలికలను సన్మానించారు.

మధుమేహంపై అవగాహన తప్పనిసరి

నగరంపాలెం, న్యూస్‌టుడే: జీవన శైలిలో వచ్చిన మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మధుమేహంపై అప్రమత్తంగా ఉండాలని ఎన్‌సీడీ కార్యనిర్వహణాధికారి డాక్టర్ రోహిణి రత్నశ్రీ తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 125 మందికి మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ కన్సల్టెంట్ డాక్టర్ కె.గిరిధర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాభిపురం: శారీరక శ్రమతోనూ మధుమేహాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుందని డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ ల్యాబొరేటరీ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీపురం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ప్రదర్శన నిర్వహించారు. సంఘ రాష్ట్ర, జిల్లా, నగర అధ్యక్షులు శ్రీహరిబాబు, ఆనం సంజీవరెడ్డి, వెంకట లక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు పతకాల కోసమే కాదని, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని బాపట్ల జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారిణి విజయలక్ష్మి సూచించారు. రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్ స్పోర్ట్స్ మీట్‌ను శుక్రవారం ఆమె క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను ఎదుర్కొనేందుకు క్రీడా స్ఫూర్తి ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రీడలు వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని, నిజాయతీని పెంపొందిస్తాయన్నారు. జీవిత గమనంలో క్రీడా స్ఫూర్తిని అవలంబిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. డాక్టర్ కొమ్మినేని మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప కలలు కంటూ.. వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదువుకొని, క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జడ్ఈవో వరలక్ష్మి, సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న విజయలక్ష్మి

చెక్కలపై ప్రయాణం.. తడబడితే ప్రమాదం..

మొంథా తుపాను ప్రభావంతో అక్టోబరులో భారీ వర్షాలు కురవడంతో డ్రెయిన్లు పొంగి నగరంలో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్డు బాలాజీనగర్ వైపు డ్రెయిన్ రోడ్డు కంటే ఎత్తుగా ఉండడంతో బాలాజీనగర్, సరస్వతీకాలనీలు ముంపు బారిన పడ్డాయి. దీంతో నగరపాలకసంస్థ అధికారులు డ్రెయిన్‌ను పగలగొట్టించారు. 20 రోజులైనా నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులు, దుకాణాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాలకు వెళ్లే సిబ్బంది రాకపోకలు సాగించేందుకు కర్రలతో చెక్కబల్లలు ఏర్పాటు చేసుకున్నారు. ద్విచక్ర వాహనాలను రోడ్డు పక్కన నిలిపి వెళ్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రెయిన్‌ను పునర్నిర్మించి రాకపోకలు యథావిధిగా సాగేలా చూడాలని స్థానికులు, దుకాణాల నిర్వాహకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని పలువురు పేర్కొంటున్నారని, కొన్ని ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్‌ల ఆగడాలు, శివారు ప్రాంతాల్లో చోరీలు, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు లేకపోవడం తదితర సమస్యలు వంటివి వస్తున్నాయన్నారు. ప్రజలు ఏ సమస్యలున్నా.. తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

మోదీ నాయకత్వాన్ని బిహారీలు విశ్వసించారు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి భారీ విజయాన్ని కట్టబెట్టి మోదీ నాయకత్వాన్ని బిహారీలు విశ్వసించారని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆనందం వ్యక్తం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయకేతనం ఎగురవేయడంతో భాజపా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం హిమని సెంటర్ నుంచి హిందూ కళాశాల కూడలి వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ బిహార్ ఎన్నికల్లో అక్కడి ప్రజలు రాహుల్‌గాంధీకి, ఆర్జేడీ అధిపతి తేజస్వీయాదవ్‌కు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు భాజపా వైపు మొగ్గు చూపారన్నారు. సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి భాజపాకు అత్యధిక సీట్లు అందించిన బిహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఓటు చోరీ.. అని ప్రతిపక్షం ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టి ఎన్డీయేకు మద్దతుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, నాయకులు కె.శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, తాడువాయి రామకృష్ణ, వైవీ సుబ్బారావు, భజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, శ్రావణకుమారి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

హిమని సెంటర్‌లో మిఠాయిలు పంచుతున్న తిరుపతిరావు

పిల్లలే దేశ భవిష్యత్తు

ఎన్‌జీవో కాలనీ సుమేధ హైస్కూల్‌లో..

కేఎల్‌పీ పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో కార్యదర్శి కృష్ణప్రసాద్

కేకేఆర్ గౌతమ్ పాఠశాలలో బహుమతులు పొందిన విద్యార్థులు

పట్టాభిపురం, ఏటీ అగ్రహారం, ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: పిల్లలే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని నగరంలో ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్, రైలుపేటలోని కన్న హైస్కూల్, బృందావన్ గార్డెన్స్‌లోని ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్కూల్, రాజేంద్రనగర్‌లోని కెనడీస్ నెక్స్ట్‌జెన్ కిడ్స్, కేఎల్‌పీ, ప్రొడిజి, కేకేఆర్ గౌతమ్ తదితర పాఠశాలల్లో నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్కూల్‌లో..

ప్రొడిజి పాఠశాలలో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

చిన్నారులతో పాటిబండ్ల విష్ణువర్ధన్

కెనడీస్ నెక్స్ట్ జెన్ కిడ్స్ స్కూల్‌లో..

విద్యార్థినికి సత్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ నాలుగో సంవత్సరం చదువుతున్న కరణం పావనిని శుక్రవారం సన్మానించారు. ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థిని విజయం సాధించింది. ఈ సందర్భంగా పాలకమండలి కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి ఆమెను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్మృత్యాంజలి

కీ॥శే॥ వల్లెపు శివకుమారి గారు
జననం: 15-08-1948 మరణం: 08-11-2020

కీ॥శే॥ వల్లెపు రమణమ్మ గారు
జననం: 12-06-1954 మరణం: 15-11-2020

మంచితనం మమకారం మా అందరికి పంచి, మా అభివృద్ధిలోను, మా ఆలనా పాలనాలో ముఖ్యభూమిక పోషించిన మీరు లేని లోటు ఎన్నటికి తీరనిది.
మీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ పంచమ వర్ధంతి నివాళులు అర్పిస్తున్నాం.

భర్త: వల్లెపు ముసలయ్య

కుమారులు: వల్లెపు వెంకటేశ్వరరావు కోడళ్ళు: లక్ష్మీ కుమారి	వల్లెపు శివనాగేశ్వరరావు శోభా రాణి	వల్లెపు వెంకటరత్నం శైలజ
కుమార్తెలు: యనమల పద్మావతి అల్లుళ్ళు: పెంచల రాజా	బత్తుల జయలక్ష్మి మల్లిఖార్జునరావు	మనమళ్ళు, మనమరాళ్ళు, మునిమనమరాళ్ళు మరియు కుటుంబసభ్యులు

KALYANI ADS

పంచమ వర్ధంతి: ది.15-11-2025 శనివారం, మోక్ష క్షేత్రం, శ్రీ లక్ష్మి నగర్, 5వ లైను, హోసన్నా మందిర్ దగ్గర, గోరంట్లలో జరుగును. కావున తెలియజేయటమైనది. సెల్: 94402 49714, 94410 10402, 84999 91991.

అలరించిన నృత్యాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై చిల్డ్రన్స్ డ్యాన్స్ ఒలింపియాడ్ శుక్రవారం ప్రారంభమైంది. శ్రీసాయిమంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కాజ సత్యవతీదేవి, నరసింహారావు స్మారక బాల కళావేదిక నిర్వహణలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పోటీలకు అభ్యర్థులు వచ్చారు. సీనియర్స్ విభాగంలో ప్రదర్శించిన కూచిపూడి నాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భూసుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఆలయ ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, పర్చూరు ఎంఈవోలు డాక్టర్ అల్లూరు శివకోటేశ్వరరావు, పండలనేని వెంకటరామయ్య తదితరులు పాల్గొని అక్షిత, అద్వైతరెడ్డి, రుషికా వైష్ణో, అన్విత‌శర్మ, ఉప్పాడ రుహిక, కొల్లి అక్షయ, కొట్టె తన్మయశ్రీలను బాల కళారత్న పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని వెంకటగిరి నాగలక్ష్మి, తాళ్లూరి ధరణి తదితరులు పర్యవేక్షించారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన

గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

ఏటీ అగ్రహారం: గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం అన్నారు. టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో చల్లావారిపాలెంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. వందనం మాట్లాడుతూ వాన నీటిని సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని, యువత నీటి ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి కేవీ బ్రహ్మం, ప్రిన్సిపల్ డాక్టర్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి, సర్పంచి ఆరుదల సాంబశివరావు, టి.శంకర్, కార్యదర్శి సత్యానంద్, లీడర్లు కోటేశ్వరరావు, విన్సీ, మస్తాన్, షారుణ్, ఐశ్వర్య, నిఖిత, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీజేపీఎస్ ఎన్ఎస్ఎస్ బృందంతో సర్పంచి ఆరుదల సాంబశివరావు, కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం

పుస్తకాల బహూకరణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ విశ్రాంత సూపరింటెండెంట్ బి.వి.ప్రసాద్‌లింగం బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినులకు 200 రాత పుస్తకాలతో పాటు పెద్దబాలశిక్ష, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, జనరల్ స్టడీస్ పుస్తకాలు ఇచ్చారు. భారత మహిళల జట్టు ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన సందర్భంగా బాలికలకు పుస్తకాలు అందజేసినట్లు ప్రసాద్ తెలిపారు. ● ఏటీ అగ్రహారం ఎస్‌కేబీఎం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన జీకే పరీక్ష, క్రీడల పోటీల్లో విజేతలకు రాత పుస్తకాలు అందజేశారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో బాలికలకు పుస్తకాలు అందజేశారు.



విద్యార్థినికి పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని అందజేస్తున్న ప్రసాద్

గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు

ఎన్జీవో కాలనీ గ్రంథాలయంలో..

విజేతలతో ప్రిన్సిపల్ గోపీచంద్ తదితరులు

గుంటూరు పశ్చిమ, నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచి ఉన్నతులుగా తీర్చిదిద్దుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎన్జీవో కాలనీలోని పట్టాభిపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయానికి ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ పుస్తకాలు అందజేశారు. బ్యాంకు మేనేజర్లు నయీం, కె.శివరామకృష్ణ, సింగరేణి క్యాలరీస్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు, జె.సుబ్బాయమ్మ, పి.సత్యశిరీష పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేసిన యలమంచిలి శివాజీని సత్కరిస్తున్న రావెల సాంబశివరావు

అమృతమూర్తికి అశ్రునివాళి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి ఇచ్చి కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దిన కీర్తిశేషులు కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు
మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి.వి.ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్ & శ్రీ జి.సి.వి.చౌదరి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్
జననం: 5-8-1951 మరణం: 01-11-2025

భార్య: శివకుమారి
కుమారుడు - కోడలు
శ్రీనివాసరావు (వాసు) - ఇందిర
మనుమడు: చాణక్య మనోజ్
మనుమరాలు: హాసిని చౌదరి

పెద్దకర్మ: 15-11-25 (శనివారం) ఉ 11 గంటలకు గుంటూరు, రింగ్‌రోడ్, నవభారత్ నగర్‌లోని సూర్యదేవర కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 15న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

సమయం: ఈ నెల 15న (శనివారం) సాయంత్రం 5.30 గంటలకు
స్థలం: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గన్నవరం
- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థుల ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, కానూరులో ఈ నెల 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు..
★ 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ★ ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ★ ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ★ పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ★ మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ★ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ★ రిజిస్ట్రేషన్ చివరి తేదీ : నవంబరు 17

నమోదు కొరకు: 91549 91113
సమయం: ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

దివ్యమైన సాయం.. అందుకో నేస్తం..

స్వయంఉపాధి పొందుతున్న దివ్యాంగులతోపాటు వారిలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కూటమి ప్రభుత్వం మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఉచితంగా అందించనుంది. రెండు కాళ్లు సహకరించక అలాంటి వాళ్లు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నెల 25వ తేదీలోగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు

- ఇబ్రహీంపట్నంగ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

అర్హతలు: 70 శాతం వైకల్యం ఉన్నవారు. రెండు చేతులు బలంగా ఉండి 18 నుంచి 45 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారు, తెల్లరేషన్ కార్డు ఉండి ఏడాదికి రూ.3 లక్షలు కుటుంబ ఆదాయం మించని వాళ్లు, రవాణాశాఖ నిబంధనల మేరకు డ్రైవింగు లైసెన్సు పొందిన వారు, గతంలో మూడు చక్రాల మోటారు సైకిళ్లను పొందనివారు.

సమర్పించాల్సిన పత్రాలు: పదో తరగతి మార్కుల జాబిత, ఆధార్‌కార్డు, సదరం, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పింఛను పుస్తకం, స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగానికి సంబంధించిన అనుభవపత్రం, వైకల్యం ఫొటో, వెబ్‌సైట్‌లో పేర్కొన్న స్వీయ ధ్రువీకరణ పత్రాలు.

70%

ఎన్టీఆర్ జిల్లాలో 70 శాతం పైబడిన వైకల్యం కలిగినవారు 35,159 మంది, డిగ్రీ ఆపైన చదువుతున్న వారు: 1680 మంది ఉన్నట్లు సంక్షేమశాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అర్హులైన విభిన్న ప్రతిభావంతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి వి.కామరాజు సూచించారు.

ఉందో వ్యూహం.. కావాలి లౌక్యం!

ట్రాఫిక్ చక్కదిద్దే ప్రత్యామ్నాయ మార్గాలు పుష్కలం ✦ దారుల విస్తరణపై ఉమ్మడిగా కదిలితేనే ఫలితం...

ఈనాడు, అమరావతి

నగర ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ఉపయోగపడే పలు ప్రత్యామ్నాయ రహదారులు ఉన్నా పోలీసులు దృష్టి సారించడం లేదు. దీంతో రద్దీ సమయాల్లో ముఖ్య కూడళ్లు పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై వాహనదారులకు అవగాహన కల్పించ లేకపోతున్నారు. తూతూమంత్రంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో సమస్య అపరిష్కృతంగా ఉండిపోతోంది. నగరపాలిక, సీఆర్డీఏ, ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయ లేమే ఇందుకు కారణం. ఉమ్మడిగా సర్వే చేసి, పరిష్కార మార్గాలు వెతికితేనే ఫలితం ఉంటుంది.

నగరానికి నిత్యం వాహన తాకిడి ఇలా..

హైదరాబాద్	8,500
గుంటూరు	14,000
ఏలూరు	12,000
మచిలీపట్నం	7,500

సహనానికి పరీక్ష.. మహానాడు కూడలి

నోవాటెల్ హోటల్ వద్ద పైవంతెన ముగుస్తోంది. దీంతో పకీరుగూడెం వద్ద వంతెన ఎక్కుతున్న వాహనాలు మహానాడు జంక్షన్ వద్ద బారులు తీరుతున్నాయి. వెరసి నాలుగు వైపులా వాహనాలు పెద్దఎత్తున ఆగిపోతున్నాయి. తద్వారా ఈ కూడలి దాటాలంటే కనీసం 15 నిమిషాలు వేచి చూడాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సహనానికి పరీక్షే. మహానాడు సర్కిల్‌పై ఒత్తిడి తగ్గించే ప్రత్యామ్నాయ దారులున్నాయి. వాటిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించి, అటు వాహనాలను మళ్లిస్తేనే ఉపశమనం. ఇక్కడి నుంచి ఎనికేపాడు వరకు మరో వంతెన ప్రతిపాదన ఉన్నా ఎన్‌హెచ్‌ఏఐ ఉపసంహరించుకుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సిందే.

మహాత్మాగాంధీ రోడ్డులో..

అమ్మ కల్యాణ మండపం నుంచి ఈఎస్‌ఐ మీదుగా గుణదల వరకు సువిశాల దారి ఉంది. దీనిని రెండు వరుసలుగా విస్తరించారు. ఈ మార్గాన్ని వాడేవారు తక్కువే. ఈ రోడ్డులో వస్తే.. నేరుగా గుణదల మీదుగా రామవరప్పాడు కూడలి వద్ద ఫ్రీలెఫ్ట్ తీసుకుని జాతీయ రహదారి ఎక్కే వీలుంది.

నిర్లక్ష్యమేల?

నగర శివారులో రహదారుల విస్తరణను సీఆర్డీఏ ప్రారంభించాలి. అప్పటి వరకుజాతీయ రహదారికి ఇరువైపులా విశాలమైన రోడ్లను గరిష్ఠంగా వినియోగించుకోవాలి. తద్వారా మహానాడు కూడలికి వాహనాలు రాకుండా నేరుగా వెళ్లే వీలుంది. నగరంలో అంతర్గత దారుల నుంచి గన్నవరం వైపు, బెంజి సర్కిల్ వైపు వచ్చి వెళ్లే వారికి ఉపయోగపడతాయి.

అనుసంధానిస్తే ఎంతో మేలు...

పటమట నుంచి వెళ్లేవారు బెంజిసర్కిల్ వచ్చి జాతీయ రహదారిపైకి వెళ్లకుండా.. ప్రత్యామ్నాయంగా హైటెన్షన్ రోడ్డు ఉపయోగపడుతుంది. ఇది పూర్తి విస్తరణకు నోచుకోలేదు. ఇక్కడి నుంచి బల్లెంవారి వీధి వరకు రోడ్డును పూర్తి చేసి అనుసంధానిస్తే మేలు. ఇవి పూర్తయితే బెంజి సర్కిల్ నుంచి రామవరప్పాడు వరకూ ప్రత్యామ్నాయమే.

ఇవ్వమనీ అడిగితే.. గట్టిగా బదులిచ్చేద్దాం..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు, ఉద్యోగులు ప్రతి చిన్న పనికి తమకేంటని చేయి తడపనిదే దస్త్రాలు ముట్టుకోవట్లేదు. చాలా మంది వారి చుట్టూ తిరగలేక విసిగిపోయి ఎంతోకొంత ముట్టజెబుతున్నారు. మరికొందరు బాధ్యతగా అవినీతి నిరోధక శాఖ (అనిశా)ను ఆశ్రయించి అవినీతి అధికారుల పనిపడుతున్నారు. ఇలా ప్రజలంతా అవగాహన పెంచుకొని ముందుకొస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిశా డీఎస్పీ సుబ్బారావు 'ఈనాడు'తో మాట్లాడారు.

టోల్ ఫ్రీ: 1064
డీఎస్పీ 94404 46164, 94404 46167 సీఐ

ఈ శాఖల్లో: రెవెన్యూ, మున్సిపాలిటీ, విద్యుత్తు పంపిణీ, రిజిస్ట్రేషన్, ట్రెజరీ, ఇరిగేషన్ కార్యాలయాల ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి.

7 కేసుల నమోదు..

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ ఏడాది ఇప్పటికే ఏడు కేసులు నమోదవగా.. కొత్తగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సోదాల్లో కొన్ని అవకతవకలు తేలాయి. విచారణ పూర్తయితే మరికొన్ని కేసులు నమోదవుతాయి. మచిలీపట్నంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయంలో సీసీ త్రినాథ్, గుడివాడ డ్రైనేజీ కార్యాయంలో జి.శ్రీనివాస్, కంచికచర్ల తహసీల్దార్, నందిగామలో మున్సిపల్ అధికారి, విజయవాడలో వాణిజ్య పన్నుల శాఖలో అటెండర్, గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ అబ్బవరపు శ్రీనివాస్.. ఇలా ఏడుగురిపై కేసులు నమోదు చేశాం.

మహాసేనా.. ఆయుధాలిక్కడే

మచిలీపట్నం నుంచి పోర్చుగీసు, డచ్, ఫ్రెంచ్, బ్రిటీష్ తదితర దేశాలకు చెందిన పాలనతో పాటు వర్తక వ్యాపారాలు చేశారు. డచ్ దేశస్థుల ఆయుధాగారం.. బందరుకోట ప్రాంగణంలో పిరమిడ్ ఆకారంలో ఉంది. అప్పట్లో ఇలాంటివి చాలా ఉండేవట. ప్రస్తుతం ఒక మందుగుండు కొట్టు ఇప్పటికీ ఆనాటి చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ కనిపిస్తోంది. వీటిలో ఆయుధాలు నిల్వ చేసి సైనికులు కాపలా ఉండేవారు. డచ్, ఫ్రెంచ్ తదితర దేశస్థులు కూడా వీటిల్లోనే వాటిని ఉంచేవారు. ఇక్కడుండే సైనికులు సుదూరంలోని చర్యలను గమనిస్తుండేవారు. ఆయుధాగారం ప్రధాన గేటు వద్ద ఆ దేశపు జెండా ఎగురుతుండేది. దాని పక్కన ఓ లాంతరు వేలాడదీసేవారు. అది సముద్రంలో లంగరు వేసిన ఓడలకు కనిపిస్తూ ఉండేదట. – మచిలీపట్నం కార్పొరేషన్

ఒంపుల వారధి.. సొగసుల తీరిది..

మలుపులు తిరుగుతూ నిర్మించిన కనకదుర్గమ్మ పైవంతెన ఒకవైపు.. మరో వైపు పరవళ్లు తొక్కే కృష్ణమ్మ.. మధ్యలో భవానీద్వీపం, లంక భూముల అందాలతో ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి. వీటితో పాటు కనకదుర్గమ్మ ఆలయం, గాంధీ కొండ, విజయవాడ రైల్వేస్టేషన్, ప్రకాశం బ్యారేజీ, కాంక్రీట్ వనంలా కొండ దిగువన భవనాలు.. ఇవన్నీ నగరానికి మరింత అందాన్ని అద్దినట్లు కనిపిస్తున్నాయి. విజయవాడ నగరానికి చెందిన పలువురు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయన్సర్లకు నగర అందాన్ని చిత్రీకరిస్తూ వందలాది వీడియోలు చేస్తున్నారు. వీటన్నింటినీ చిత్రీకరిస్తూ వారి పేజీల్లో పోస్టు చేస్తున్నారు. వారు పోస్టు చేసే వీడియోలకు వీక్షకుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. డ్రోన్ కెమెరాల సాయంతో కృష్ణానదిని, కొండ ప్రాంతాన్ని, బ్యారేజీ పరిసరాలు, వారధి తదితర ప్రాంతాలు చిత్రీకరిస్తున్నారు. విజయవాడ అంటే కృష్ణమ్మ, ప్రకాశం బ్యారేజీ అన్నట్లుగా వీడియోలు ఉంటున్నాయి. - భవానీపురం, న్యూస్‌టుడే

ఆరుతడితో సరి.. అన్ని నీళ్లు లేవు మరి!

కృష్ణా డెల్టాలో రబీకి నీటి సరఫరా కష్టమే

'కృష్ణా డెల్టాలో ఈ రబీ పంటలకు నీటి సరఫరా అసాధ్యంగా కనిపిస్తోంది. ప్రస్తుత నీటి నిల్వలను ఖరీఫ్.. తాగునీటి అవసరాలకు వాడాల్సిన నేపథ్యంలో రబీలో కేవలం ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని జలవనరుల శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు రబీలో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.'

- ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, గొడుగుపేట(మచిలీపట్నం)

ఖరీఫ్‌కే అంతంత మాత్రం... శ్రీశైలం, నాగార్జునసాగర్, పట్టిసీమ, ప్రకాశం బ్యారేజీ పరిధిలోని కృష్ణా డెల్టాలో ఖరీఫ్ పంటలకు ఇప్పటికి 222 టీఎంసీల నీరిచ్చారు. ఇంకా 208 టీఎంసీలు సరఫరా చేయాలి. ★ దీంతోపాటు అదనంగా 2026 మే నెలాఖరు వరకు తాగునీటి అవసరాలకు 20 టీఎంసీల నీరు అవసరం. ★ తెలంగాణ ప్రభుత్వం.. వరదల వేళ వచ్చిన నీటిని సైతం రాష్ట్ర వాటాగా లెక్కించడం.. వరదల నేపథ్యంలో ఆ నీరు కడలి పాలవగా.. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో రాష్ట్ర వాటా 118 టీఎంసీలే మిగిలింది. పులిచింతలలో 40 టీఎంసీల నీరుంది. మొత్తంగా 158 టీఎంసీలే అందుబాటులో ఉంది. ఇంకా 50 టీఎంసీల లోటుంది. దీన్ని రాబోయే రోజుల్లో నదికి వచ్చే నీటి ప్రవాహం ద్వారా భర్తీ చేసుకోవాలి.

నీటి నిల్వల కొరత... ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లో 13.8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటి వరకు ఉన్న నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, ఖరీఫ్‌కు కావలసిన నీటి అవసరం, కృష్ణా నదిలో నీటి ప్రవాహం తగ్గడం వంటి పరిణామాలతో కృష్ణా డెల్టా పరిధిలో ఈ రబీకి అవసరమైన నీరిచ్చే అవకాశం లేదు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు.

కృష్ణా డెల్టా ఇలా...

జిల్లా	ఆయకట్టు (లక్షల ఎకరాల్లో)
కృష్ణా	6.79
గుంటూరు	4.99
ప్రకాశం	0.72
పశ్చిమగోదావరి	0.58

చైతన్య రథం.. యువతకు సందేశం

హరియాణా రాష్ట్రం పానిపట్‌కి చెందిన ఈ యువకుడి పేరు దీపక్‌శర్మ. సేవాభావం, ఐక్యత, దేశభక్తి, పర్యావరణం, ఆరోగ్యం, సామాజిక అంశాలపై యువతకు అవగాహన కల్పిస్తూ 'ఆపరేషన్ సిందూర్-సంకల్ప వికసిత్ భారత్ చార్‌ధామ్' పేరిట సైకిల్ యాత్ర చేస్తూ విజయవాడకు చేరుకున్నారు. మే 25న ప్రారంభించిన యాత్ర ఇప్పటివరకు 7వేల కి.మీ పూర్తి అయ్యింది. గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాన దేవాలయాల సందర్శనతో పాటు మార్గమధ్యలో విద్యార్థులు, యువతను కలిసి సందేశం ఇస్తూ పూరిలోని జగన్నాథుడి వైపు కదిలారు. ఈ యాత్ర వచ్చే ఏడాది మే 25 వరకు కొనసాగుతుందని దీపక్‌శర్మ తెలిపారు.

-ఈనాడు, అమరావతి

అరెస్టు భయంతోనే అజ్ఞాతంలోకి రంగయ్య

సిట్ కస్టడీలో వెల్లడించిన చెక్కా సతీష్

ఈనాడు - అమరావతి: 'నకిలీ మద్యం కేసులో అరెస్టు భయంతోనే తన బంధువైన తలారి రంగయ్య అలియాస్ రాజు అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎక్కడ ఉన్నాడో నాకు తెలియదని' నిందితుడు చెక్కా సతీష్ (ఏ17) కస్టడీలో చెప్పాడు. రెండో రోజైన శుక్రవారం సిట్, ఎక్సైజ్ అధికారులు నిందితుడిని విజయవాడ జైలు నుంచి అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించి తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ లేబుళ్ల డిజైన్, ప్రింటింగ్‌కు సంబంధించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని కోణార్క్ థియేటర్ ఎదురు దుకాణం అద్దెకు తీసుకుని తలారి రంగయ్య. ఆర్జే డిజైన్స్ అండ్ ప్రింటింగ్ ప్రెస్‌ను నడుపుతున్నాడని, కొన్నేళ్ల కిందట ఈ వ్యాపారంలో భాగస్వామిగా చేరానని చెప్పాడు. ఇక్కడ లేబుళ్లను డిజైన్ చేయించి.. దుర్గానగర్ కాలనీలోని ఐ కార్డ్స్ అనే ప్రెస్‌లో ముద్రించినట్లు విచారణలో చెప్పినట్లు తెలిసింది. మే, 2023లో 'ఆంధ్రగోల్డ్ విస్కీ' పేరుతో 600 లేబుళ్లను ప్రింట్ చేయించామన్నాడు. దీనికిగాను సాధారణ ధరనే చెల్లించామన్నాడు. రంగయ్యను ఈ కేసులో నిందితుడిగా చేర్చారని తెలిసిన తర్వాత షాపు మూసి పారిపోయాడని కస్టడీలో తెలిపాడు. విచారణ అనంతరం వైద్య పరీక్షలు చేయించి విజయవాడ కారాగారంలో అప్పగించారు.

విజయోత్సవం..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా విజయవాడలో భాజపా శ్రేణుల సంబరాలు - ఈనాడు, అమరావతి

క్యూ వద్దు.. క్యూఆర్ కోడ్ ముద్దు

అత్యవసరంగా రైలు ప్రయాణం చేయాల్సి వచ్చి జనరల్ బోగీ టికెట్ తీసుకోవాల్సిన సమయంలో క్యూలో నిలబడితే రైలు వెళ్లిపోయే సందర్భాలు ఉంటాయి. రైల్వేస్టేషన్‌లో జనరల్ టికెట్ ఇచ్చే ప్రదేశంలో క్యూఆర్ కోడ్ ద్వారా టికెట్ పొందేందుకు అవసరమైన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూటీఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే జనరల్ టికెట్‌ను ఎక్కడి నుంచైనా పొందవచ్చు. -ఈనాడు, అమరావతి

అమృతమూర్తికి అశ్రునివాళి

క్రమశిక్షణకు కట్టుబడి, ఉన్నత విలువలతో జీవించి, కల్మషమెరుగని మంచి మనసుతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకుని మా ఉజ్వల భవితకు బంగారు బాట వేసిన మహోన్నత వ్యక్తి. మీరు చూపిన మార్గంలో నడుస్తూ.. మీ ఆశయాల సాధనకు కృషి సాగిస్తూ..

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్
జననం: 10-04-1932, మరణం: 06-11-2025

కుమారుడు - కోడలు: మండవ వెంకటరత్నం - శశి
కుమార్తెలు - అల్లుళ్లు: పుట్టగుంట దమయంతి - గణేశ్వరరావు, మోటూరు రాజేశ్వరి - రాంప్రసాద్

అనవసర వివాదాలు.. అడ్డగోలు కమీషన్లు..

సర్వజనాస్పత్రిలో కొరవడిన పర్యవేక్షణ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

మచిలీపట్నం సర్వజనాస్పత్రి తరచూ వివాదాలకు నిలయంగా మారుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పారిశుద్ధ్య, సెక్యూరిటీ సిబ్బంది మొదలు కొన్ని విభాగాల్లోని ఉన్నతాధికారుల తీరుపై తరచూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు జూనియర్ అసిస్టెంట్ల నుంచి ఇటీవల బదిలీల్లో వచ్చిన ఉన్నతాధికారుల వరకు చేతివాటం ప్రదర్శిస్తుండడం పరిపాటిగా మారింది. వైద్య పరికరాలు, మందులు తదితర వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు చేయాలంటే కమీషన్లు ఇవ్వాల్సిందేనన్న ఆరోపణలు ఉన్నాయి. తమకు అనుకూలమైన వారికి కీలక పోస్టులు కట్టబెట్టారని, ఓ ఉద్యోగికి ఇచ్చిన బాధ్యతలను మరొకరికి అకారణంగా కేటాయించారని పరిపాలన విభాగంలోని ఇద్దరు అధికారులపై పలువురు ఉద్యోగులు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేశారు.

మందలించినా మారని తీరు

ఇటీవల బదిలీపై వచ్చిన ఇద్దరు అధికారులు ఆస్పత్రిలోని ప్రతి పనికి రేటు కట్టి జూనియర్ అసిస్టెంట్లు.. కింది స్థాయి సిబ్బందితో వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కింది స్థాయి సిబ్బందికి సెలవు మంజూరులో సైతం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సమాచారం. వీరిని సూపరింటెండెంట్ పిలిపించి మందలించారు. అయినా వీరి తీరు మారలేదు. ఇటీవల ఆసుపత్రిలో శిక్షణ ముగించుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలంటే డబ్బులు ఇవ్వాలని ఓ జూనియర్ అసిస్టెంట్ డబ్బులు డిమాండ్ చేశాడు. దీనిపై వారు సూరింటెండెంట్‌ను ఆశ్రయించారు. అతడిని మందలించడంతో తన పైఅధికారి అడగమన్నారని చెప్పాడు. అనంతరం గ్యాస్ సిరప్‌లు తాగి చనిపోతున్నట్లు బెదిరించే ప్రయత్నం చేశాడు. ఇప్పటికైనా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా యంత్రాంగం అప్రమత్తమై అక్రమాలకు తెరలేపుతున్న అధికారులకు ముకుతాడు వేయాలని పలువురు ఉద్యోగులు, వైద్యులు కోరుతున్నారు.

పద్ధతి మారాలి..

ఎన్టీఆర్ ఆరోగ్య విభాగంలో సిబ్బందికి.. అధికారులకు మధ్య తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి. తమను అకారణంగా విధుల నుంచి తొలగిస్తున్నారని.. కావాలనే ఎక్కువ డ్యూటీలు వేసి వేధిస్తున్నారని ఫిర్యాదులు చేశారు. కొందరు ఆత్మహత్యాయత్నం చేశారు. ✪ ఆసుపత్రిలో పనిచేసే ఓ ఎంఎన్‌వో తమను ఇబ్బంది పెడుతున్నారని ఇటీవల పారిశుద్ధ్య కార్మికులు ఫిర్యాదు చేశారు. అతని బంధువు తానే సెక్యూరిటీ ఆఫీసర్ అంటూ విధుల నుంచి తొలగించడం.. తనకు కావాల్సిన వారిని నియమించుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఈ వివాదాలపై ఇటీవల ప్రత్యేక అధికారితో విచారణ చేయించినా ఫలితం లేకపోయింది. ● గైనిక్ వార్డు, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, జ్వరాల వార్డుల్లో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు.

కాగిత కళ.. కలిసొచ్చెనిలా..

సాధారణంగా చదివేసిన వార్తా పత్రికలను ఏం చేస్తారు. మహా అయితే తూకానికి అమ్మేస్తారు. విజయవాడలోని ప్రసాదంపాడుకు చెందిన **ముత్యాల వరలక్ష్మి** మాత్రం అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారు. విభిన్న బొమ్మలు చేసి రాష్ట్రం నలుమూలలకు అమ్ముతున్నారు. వీటితో పాటు మట్టి ప్రతిమలు, రాఖీలు తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారు.

మనసుంటే మార్గముంది: వరలక్ష్మికి చిన్నతనం నుంచి హస్తకళలంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు వినాయక చవితికి ఇంట్లో పూజ చేయడానికి మట్టి విగ్రహాలు తయారు చేసుకోవడం.. బంధువులకు చేసి ఇవ్వడంతో వారి నుంచి మన్ననలు వచ్చేవి. వివాహం అయ్యాక వినాయక చవితికి ముందే అడుగు నుంచి 3 అడుగుల విగ్రహాలు తయారు చేసి తెలిసిన వారికి అమ్మడం మొదలు పెట్టారు. ఇప్పుడు ఒక్కో పండగకు 100 నుంచి 200 వరకు మట్టి విగ్రహాలు అమ్ముతున్నారు. ఏటా వందల సంఖ్యలో రాఖీలు విక్రయిస్తున్నారు.

కాగితాలతో అద్భుతాలు.. వరలక్ష్మి ఓ సారి యూట్యూబులో వృథా పేపర్లతో బొమ్మల తయారీ వీడియోలు చూశారు. భర్త ఆనంద్ బాబు ప్రోత్సాహం, డీఆర్‌డీఏ అధికారుల ప్రోద్బలంతో తనే బొమ్మలు చేసి బంధువులకు బహుమతులుగా ఇచ్చేవారు. అవి చూసిన వారంతా తమకూ కావాలనడంతో వ్యాపారంలా మొదలుపెట్టారు. ఆఫ్రికన్ డాల్, వెంకటేశ్వరస్వామి, శ్రీకృష్ణుడు, శివలింగాలు, ఇంట్లో వాడే ట్రేలు, పూజ బుట్టలు తదితర బొమ్మలు చేస్తారు. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల్లా వీటిలో జీవం ఉట్టిపడుతుంది. ఆమెకు రూ.50వేలు, మరో ఆరుగురు మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.10వేల ఆదాయం వచ్చే మార్గం చూపించారు.

– ఈనాడు, అమరావతి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

వైభవం.. కార్తిక దీపోత్సవం

మర్రిపాలెం గ్రామంలో లంక వంశీయుల ఇలవేల్పు మహాలక్ష్మీ అమ్మవారి చెట్టు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు రంగవల్లులపై దీపాలు అలంకరించారు. అవే ఈ దృశ్యాలు.

- న్యూస్‌టుడే, మర్రిపాలెం(నాగాయలంక)

అతుకులు.. గతుకులుగా హనుమాన్ జంక్షన్ వంతెన

వంతెన నిర్మించింది: 2003లో
వ్యయం: రూ.14 కోట్లు
పొడవు: 880 మీటర్లు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

పెదపాడు-విస్సన్నపేట జాతీయ రహదారి(216హెచ్)లో అంతర్గాంగా ఉన్న హనుమాన్‌జంక్షన్ పైవంతెన మీదుగా రాకపోకలు భయానకంగా తయారయ్యాయి. గత వైకాపా ప్రభుత్వం నిర్వహణను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఎక్కడికక్కడ గోతులు పడటం, పలు చోట్ల ఇనుప చువ్వలు బయటకు రావడంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవడంతో రూ.50 లక్షలతో మరమ్మతులు చేశారు. అవి గుత్తేదారుకు మినహా ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదన్న విమర్శలు వచ్చాయి. ఎక్కడికక్కడ అతుకులు, గతుకుల మార్గంగా తయారైన దీన్ని కూటమి ప్రభుత్వమైనా పట్టించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అడుగడుగునా ఇలా అతుకులే

నిత్య నరకం: కనీసం కి.మీ పొడవు కూడా లేని ఈ వంతెన పొడవునా గోతులు పడ్డాయి. వాటిని తప్పించుకునేందుకు వాహనదారులు సాహసకృత్యాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వంతెనకు మొత్తం 36 జాయింట్లు ఉన్నాయి. పిల్లర్ల మధ్య ఇనుప గడ్డర్లు పెట్టి వాటిని నిర్మించారు. నాలుగేళ్ల కిందట 7 జాయింట్లు దారుణంగా దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల ఇనుప చువ్వలు పైకితేలి వాహన రాకపోకలకు ఆటంకంగా మారాయి. బాపులపాడు డంపింగ్ యార్డుకు వెళ్లే దారికి సమీపంలో ఉన్న వంతెన పిల్లర్లు పలు చోట్ల దెబ్బతిన్నాయి. వంతెన పైభాగానికి దన్నుగా చేసిన నిర్మాణాలు బీటలు వారాయి. భారీ వాహనాలు వెళ్లిన సమయంలో వంతెన కంపిస్తోంది. తాత్కాలిక మరమ్మతుల పేరుతో అతుకులు వేయడంతో ఇబ్బందులు మరింత పెరిగాయి.

మూడు నెలలకే..: 2020 జూన్‌లో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ఏకంగా 60 రోజులు వంతెన మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిపివేసి మరమ్మతులు చేశారు. కానీ మూడు నెలలకే అధ్వాన స్థితికి చేరింది. ఈ మార్గం ఆర్‌అండ్‌బీ నుంచి మోర్త్ పరిధిలోకి వెళ్లడం, త్వరలో విస్తరణ జరగనుండటంతో అధికారులు కూడా రెండేళ్ల నుంచి పట్టనట్టే వ్యవహరిస్తున్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (15 & 16 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

బంటుమిల్లి : జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు

బంటుమిల్లి: గత కొన్నేళ్లుగా దాళ్వా లేకపోవడంతో ఇక్కడి భూముల్లో ఉప్పు శాతం పెరిగిపోతోందని, వరి సాగు చేయడానికి అనుమతులు ఇవ్వడంతో పాటు సాగునీరు అందించాలంటూ రైతులు శుక్రవారం నిరసన బాట పట్టారు. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల రైతులు బంటుమిల్లి పరిధిలోని జాతీయ రహదారి 216పై బైఠాయించి ఆందోళన చేశారు. నిరసన విరమించుకోవాలని పోలీసులు కోరడంతో కొంతసేపు వాగ్వాదం జరిగింది. తప్పనిసరిగా దాళ్వా సాగుకు నీరు ఇవ్వాలని, లేకపోతే నిరసనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. చివరికి బంటుమిల్లి ఇన్‌ఛార్జి తహసీల్దార్ కాగిత వన పూర్ణచంద్రరావు రైతులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ప్రస్తుతానికి నిరసన విరమించారు. జాతీయ రహదారిపై నిరసన కారణంగా వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వై.నరసింహారావు, కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజేయ్ ఘోష్, సీఐటీయూ నాయకులు మాజేటి శివశ్రీనివాసరావు, రెండు మండలాల రైతులు పాల్గొన్నారు.

నాగాయలంక శ్రీరామపాద క్షేత్రంలో వివిధ రకాల పండ్ల తొనలతో రామలింగేశ్వరుడికి అభిషేకం -నాగాయలంక, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వంతోనే మైనార్టీల అభ్యున్నతి

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి సాధ్యమని తెదేపా మైనార్టీ సెల్ నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌ఖాజా మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి రూ.90 కోట్లు మంజూరు చేయడంపై హర్షం ప్రకటించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5వేల మసీదులకు సంబంధించి 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఇమామ్, మౌజమ్‌ల గౌరవ వేతనాలు చెల్లించారన్నారు. మైనార్టీ సెల్ నాయకులు ఇలియాస్‌పాషా, అబ్దుల్‌అజీమ్, ఆసిఫ్‌పాషా, షేక్‌బాజానీ తదితరులు మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రభుతం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.

మాట్లాడుతున్న హసీంబేగ్, సయ్యద్‌ఖాజా తదితరులు

కుప్పకూలిన పాములపాడు వంతెన

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని పాములపాడు గ్రామంలో దోసపాడు ఛానల్‌పై ఉన్న వంతెనపై కంకర లారీలు అధిక లోడుతో వెళ్లడంతో శుక్రవారం రాత్రి వంతెన కుప్పకూలిపోయిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పాములపాడు నుంచి దూళ్లవానిగూడెం వెళ్లే రహదారికి మరమ్మతు పనులు జరుగుతున్నాయి. ఈక్రమంలో కంకర లోడుతో ఉన్న లారీ ఎక్కగానే వంతెన కూలిపోయింది. లారీ దోసపాడు ఛానల్‌లో దిగబడిపోయింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ వంతెన సుమారు 120 సంవత్సరాల చరిత్ర గలదని స్థానికులు పేర్కొంటున్నారు. దీని స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఆందోళన చేసినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని పలువురు వాపోయారు. ఈ వంతెన కూలిపోవడంతో పాములపాడు, కొర్నిపాడు, రావులపాడు, వానపాముల, నాగాపురం, దోసపాడు గ్రామాలకి చెందిన వారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అధికలోడు లారీలు, వాహనాలు ఈ వంతెనపై నిషేధం అని చెప్పినా కూడా ఎవరూ పట్టించుకోలేదని, అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన కూలిపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

దోసపాడు ఛానల్‌లో దిగబడిన లారీ

దేశ చరిత్రలో పటేల్‌కు ప్రత్యేక స్థానం

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: దేశ చరిత్రలో వల్లభ్‌భాయ్ పటేల్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఆర్టీసీ ఛైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు తెలిపారు. పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మైభారత్(నెహ్రూ యువకేంద్ర) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమైక్యతా (యూనిటీ) ర్యాలీకి కొనకళ్ల పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఐక్యతను సాధించిన ధీశాలి పటేల్ అంటూ కొనియాడారు. ధైర్యం, దేశభక్తి, ఐక్యతలకు ఆయన నిలువెత్తు స్వరూపంలా నిలిచారన్నారు. మైభారత్ జిల్లా అధికారి సుంకర రాము, ఇతర వక్తలు మాట్లాడుతూ పటేల్ కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం, త్యాగశీలతలను యువత ప్రేరణగా తీసుకోవాలన్నారు. రాష్ట్రీయ ఏక్‌తా దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సెంటరు నుంచి కోనేరుసెంటరు వరకు సమైక్యతా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఉష, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రావణి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్‌కుమార్, భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, పార్టీ నాయకులు పంతం గజేంద్ర, రాము, యువత, వలంటీర్లు పాల్గొన్నారు.

సమైక్యతా ర్యాలీకి పచ్చజెండా ఊపుతున్న కొనకళ్ల నారాయణరావు, సుంకర రాము

అనధికార లోడు వినియోగంపై జరిమానా

కోడూరు (అవనిగడ్డ): మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు జరిపిన తనిఖీలలో లోడ్‌కు మించి విద్యుత్ వినియోగించిన 315 సర్వీసులకు రూ. 8.36 లక్షల జరిమానా విధించినట్లు విద్యుత్ విజిలెన్స్ ఈఈ సీహెచ్.వాసు, ఉయ్యూరు విద్యుత్ ఈఈ బీవీ సుధాకర్ చెప్పారు. శుక్రవారం కోడూరు విద్యుత్ ఏఈ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 29 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించామన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా వ్యాధి నిర్ధారణ శిబిరాలు

గొడుగుపేట: జిల్లాలో మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి యుగంధర్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మచిలీపట్నంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి బీపీ, మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినందున వినియోగించుకోవాలన్నారు. ఈ బస్సు ద్వారా జిల్లా వ్యాప్తంగా 26 గ్రామాల్లో 1670 మందికి పరీక్షలు చేశామన్నారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి హిమబిందు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మచిలీపట్నం పోర్టులో అక్కినేని కళాశాల విద్యార్థులు

క్షేత్ర సందర్శనతో ప్రత్యక్ష జ్ఞానం

గుడివాడ: క్షేత్ర సందర్శన ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం వస్తుందని, దీని ద్వారా విద్యార్థుల విషయ నైపుణ్యం పెంచవచ్చని అక్కినేని నాగేశ్వరరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగ రామారావు పేర్కొన్నారు. స్థానిక ఏఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మచిలీపట్నం పోర్టుకు క్షేత్ర సందర్శనకు శుక్రవారం వెళ్లారు. ఈసందర్భంగా బస్సును కళాశాల కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కె.ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

ఆక్వా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ఆక్వా రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నందివాడలో ఆక్వా చెరువులను పరిశీలించారు. అనంతరం ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి ఎంతెంత సమయం పడుతుందో స్వయంగా పరిశీలించారు. ఆక్వా చెరువులకు విద్యుత్ రాయితీలు రావాలన్నా, ఇతర ప్రయోజనాలు పొందాలన్నా తప్పక రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, సాంకేతిక సమస్యలు ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగరాజా, సర్పంచి సింగాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

లారీ ఢీకొని పాదచారి దుర్మరణం

పెడన, న్యూస్‌టుడే: లారీ ఢీకొని పాదచారి దుర్మరణం చెందిన ఘటన 216 జాతీయ రహదారిపై పెడన బైపాస్‌లో శుక్రవారం ఉదయం జరిగింది. స్థానిక 12వ వార్డుకు చెందిన కేడీసీసీ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి మట్టా శ్రీవెంకట సత్యవరప్రసాద్ ఎలియాస్ బాబూరావు(80) ఉదయం 6.30గంటల ప్రాంతంలో బైపాస్‌లో వాకింగ్ చేస్తుండగా నరసాపురం వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాబూరావు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గంట్ల సత్యనారాయణలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు స్థానికంగా ప్రముఖుడు కావడంతో పుర ప్రముఖులు ఘటనా స్థలానికి తరలివచ్చారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బాబూరావు

లారీతో పరారైన డ్రైవర్: ఈ ఘటన అనంతరం లారీని ఆపకుండా డ్రైవర్ పరారయ్యాడు. సీసీ కెమెరాలు, టోల్ ప్లాజాల వద్ద దృశ్యాల ఆధారంగా రావులపాలెం వైపు లారీ వెళ్తున్నట్లు గుర్తించి అక్కడి పోలీసులను అప్రమత్తం చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పెడన నుంచి వెళ్లిన పోలీసులు డ్రైవర్ని లారీతో పాటు పెడన తీసుకొచ్చారు. జాతీయ రహదారిపై మార్నింగ్ వాకింగ్‌లు చేయవద్దని రూరల్ సీఐ ప్రజలకు సూచించారు. గతంలోనూ ఈ రహదారిపై పలు ప్రమాదాలు జరిగాయని చెప్పారు.



బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడి అరెస్టు

భీమడోలు: ఏలూరు జిల్లా భీమడోలు పోలీసు స్టేషన్ పరిధిలో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేసిన కేసులో ఏడేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడ్ని పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఆటో చోరీ చేశాడన్న దురుద్దేశంతో కృష్ణా జిల్లా గుడివాడవాసి అయిన నిందితుడు గూడవల్లి స్టీవెన్ అలియాస్ శ్రీను మరో ఇద్దరితో కలిసి 2007లో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేశారు. ఏలూరు శివారు సత్రంపాడు ఎమ్మార్పీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పెదపల్లి దుర్గారామప్రసాద్(21)ను కిరాయి కోసమని మాట్లాడుకొని పూళ్ల వద్దకు తీసుకొచ్చి దారుణంగా హతమార్చారు. దీనిపై అప్పట్లో పూళ్ల వీఆర్వో నేతల రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడైన గూడవల్లి స్టీవెన్ అరెస్టు అవగా జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అతడు 2018 నుంచి కోర్టు వాయిదాలకు గైర్హాజరవుతూ పరారీలో ఉన్నాడు. దీనిపై డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ యు.జె.విల్సన్ పర్యవేక్షణలోని ఎస్ఐ మదీనాబాషా, హెడ్‌కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాసు, కానిస్టేబుల్ జె.సురేష్ ప్రత్యేక బృందం గాలింపు చేపట్టగా శుక్రవారం తెల్లవారుజామున పట్టుపడ్డాడు. అతడిపై నాన్‌బెయిలబుల్ వారెంటు అమలు కోసం కోర్టుకు హాజరుపరిచారు.

గూడవల్లి స్టీవెన్

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం ప్రకటన Rc.No. C1/3852/2025, Dt: 12.11.2025

భవాని దీక్షల విరమణ-2025 సందర్భముగా శ్రీ అమ్మవారికి భవాని భక్తులు సమర్పించి వదిలి వెళ్ళిన భవాని మాలలను ది:11-12-2025 నుండి 17-12-2025 వరకు ప్రోగుచేసుకొను లైసెన్స్ హక్కునకు తేది:25-11-2025న మహామండపం 6వ అంతస్థు నందు మధ్యాహ్నం 03.00 గం॥లకు టెండర్-కం-బహిరంగవేలం పాటలు నిర్వహించబడును. బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు ప్రథమ ధరావత్తు క్రింద రూ.20.000/- లు చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ కొరకు మరియు ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ఫోన్ నెంబర్లు: 7901261634, 7893688808.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.
శ్రీ బొర్రా రాధాకృష్ణ
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

విజయ్‌భాస్కర్‌రెడ్డి కస్టడీ పిటిషన్ వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో న్యాయమూర్తులు, కూటమి నేతలు.. మహిళలే లక్ష్యంగా తీవ్ర అసభ్య పోస్టులు పెట్టి అరెస్టయి రిమాండ్‌లో ఉన్న మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి కేసులో మరింత లోతైన విచారణ చేసేందుకు అతడిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై నిందితుడి తరపు న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడి బెయిల్ మంజూరు చేయాలని దాఖలైన పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ శుక్రవారం కౌంటర్ వేసింది. ఈ రెండు పిటిషన్లపై విచారణను ఈ నెల 17కు న్యాయాధికారి వాయిదా వేశారు.

భవిష్యత్తు పరిశోధనలకు ఏఐ దోహదం

మాచవరం: భవిష్యత్తు పరిశోధనలకు ఏఐ, ఎంఎల్ మరింత దోహదపడతాయని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్ ఇన్ లైఫ్ సైన్సెస్) జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, పరిశోధకులు ఏఐ, ఎంఎల్‌ను వినియోగించుకోవాల్సిన దిశలను వివరించారు.

హత్య కేసులో భర్త అరెస్టు

సూర్యారావుపేట: అనుమానం పెనుభూతమై భార్యను కిరాతకంగా నడిరోడ్డుపై పొడిచి హత్య చేసిన కేసులో కిరాతక భర్త దీపాల విజయ్‌ను సూర్యారావుపేట పోలీసులు అరెస్టు చేశారు. భార్య సరస్వతి నడవడికపై అనుమానంతో గురువారం మధ్యాహ్నం ఆమె పనిచేస్తున్న ఆసుపత్రి సమీపంలోనే భర్త విజయ్ నడిరోడ్డుపై కత్తితో పొడిచి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు నమోదైన కేసులో విజయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడికి ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం రాత్రి 9 గంటల సమయంలో న్యాయమూర్తి ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. సరస్వతి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం తల్లి, ఇతర బంధువులకు అప్పగించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

BUSINESS OFFER

పెట్టుబడి లేకుండా HYD కంపెనీలో న్యూప్రొడక్ట్ ద్వారా విజయవాడ చుట్టుప్రక్క ప్రాంతాలలో జిల్లాల & మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ & టీం లీడర్స్ కావలెను. ప్రతిరోజు అన్‌లిమిటెడ్‌గా ఆదాయం తీసుకోవచ్చు. ✆ 9948238050

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ. ✆ 93969 99669.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశంఅంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 7702876445

GENERAL

VJA కొత్త Govt. హాస్పిటల్ దగ్గర, NTR కాలనీలో న్యూ 4 BHK ప్రీమియం ఫ్లాట్ (3200 S.Ft) ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

HOUSE FOR SALE

GENERAL

నిడమానూరు-పోరంకి రోడ్, నిడమానూరులో (మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్టు) 235 చ.గ.లలో నిర్మించిన G+2 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 1BHK+కార్ పార్కింగ్, 2&3 ఫ్లోర్స్ 2BHK హౌసెస్) మొత్తం వెరసి 3300 Sft అమ్మకమునకు కలదు. 98669 11199, 98668 33383.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రక్క రోడ్డులో 200, 400గ. లేఔట్ ప్లాట్లు. గజం: 25000లకే. ✆ 92907 63488

GENERAL

విజయవాడసిటీ రామవరప్పాడులో 350 ఎకరాల మెగాటౌన్‌షిప్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్టార్‌హోటల్ సౌకర్యాలతో CRDA ప్లాట్స్ అమ్మకంనకు కలవు. ✆77888 99999

విజయవాడ సిటీ, బెంజిసర్కిల్ 5మినిట్స్ జర్నీలో ★మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్‌ఫేస్ రెడిటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133గజాలు ప్లాట్లు కేవలం 30లక్షలు ఫైనల్ రేటుతో అమ్మకం. ✆ 77320 51576.

హరివిల్లువారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, గన్నవరం, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్‌లలో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

కొలనుకొండ, జయభేరి కన్‌స్ట్రక్షన్ దగ్గర, KIA షోరూం పక్కన, 918 చ॥గ॥ తూర్పు (హైవే) ఫేస్ త్రికోణకారంలో ఉన్న స్థలము అమ్మకము. PH: 99662 28370.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★బ్యాంక్ లోన్ ★స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

కేసరపల్లి - మేధా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది. ✆ 70366 62888 ✆ 89780 66103

LEASE/ RENT

GENERAL

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

PROPERTY FOR SALE

GENERAL

PRELEASED WAREHOUSE FOR SALE Autonagar, Visakhapatnam
Land 2.63 Acres
A Grade
54,000 Sft
Attractive Price
92125 62223

AGRICULTURE LANDS

GENERAL

విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామ పరిధిలో మంచినీరు సౌకర్యం కలిగి, పామాయిల్ తోటకు అనుకూలంగా ఉన్న 23 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమును కలదు. ✆ 70717 27777.

TO LET

COMMERCIAL

HYD హైవే 1-3/18-49 1stఫ్లోర్ తుళ్ళురువారి వీధి విద్యాధరపురములో 4200 S.Ft గల 4 పోర్షన్స్ బ్యాంకులకు కమర్షియల్స్‌కు అద్దెకు ✆ 99514 98811

గవర్నర్‌పేట గోపాలరెడ్డిరోడ్ 27-11-18, G/Fలో 2500 S.Ft ఆఫీసులకు, బ్యాంకులకు, గోడౌన్స్‌కు, స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు కలవు ✆ 99514 98811.

JOBS

Wanted Female Telecallers qualification any degree age limit: 25 to 45 years. Salary 10,000/- to 12000/- Working Location Master Minds College, Vijayawada. Contact Cell: 89781 80832.

WANTED
❖ TELECALLERS (Work form home and office)
❖ FIELD OFFICERS (Two Wheeler Must)
❖ CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS Vijayawada, Brts road.
✆8233992339

ప్రముఖ నిర్మాణసంస్థకు టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ స్టాఫ్, సైట్ ఇంజినీర్, సూపర్‌వైజర్, అకౌంటెంట్ కావలెను. ✆ 77024 66003, 89777 59919.

కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. 8125110304 ఇన్ కృష్ణ, మచిలీపట్నం, గుంటూరు

VJA, MG రోడ్ ప్రముఖ షాపింగ్‌మాల్స్ నందు అనుభవంగల హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం 16 వేలు, విడిగా రూమ్ కలదు. ✆ 97044 33644.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ఆటోడ్రైవరు(కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్, ఆఫీస్‌బాయ్స్ (35సం॥ల లోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి. ✆ 93900 83900.

ప్రముఖ సుజన ఏజెన్సీ నందు పనిచేయుటకు గూడ్స్ అపీ ఆటో డ్రైవర్లు మరియు సేల్స్‌మెన్స్ కావలెను గిరి స్ట్రీట్, SNపురం, విజయవాడ. ✆ 98483 61888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

ఐఈఆర్టీ సేవలు ప్రశంసనీయం

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ భవిత పాఠశాలను మొవ్వ న్యాయస్థానం న్యాయమూర్తి స్వర్ణలతా ఓల్గామార్క్ శుక్రవారం సందర్శించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమె ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల పాఠశాలలో శిక్షణ ఇస్తున్న ఐఈఆర్‌టి సేవలను ప్రశంసించారు. విద్యార్థులకు తినుబండారాలను పంపిణీ చేశారు. ఐఈఆర్టీలు కె వాణిశ్రీ, పి. సాయిశ్రీ, ప్రధానోపాధ్యాయుడు హుస్సేన్ పాల్గొన్నారు.

జువ్వనపూడిలో స్వామిత్వ సర్వే గ్రామసభ

పెదపారుపూడి, న్యూస్‌టుడే: జువ్వనపూడి గ్రామంలో ఎంపీడీవో విమాదేవి అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, రీసర్వే డిపూటీ తహసీల్దారు సుందరం, చిలకా ఆంజనేయులు, కార్యదర్శులు టి.కిరణ్‌కుమార్, పి. దయామణి, మోచర్ల నాగమణి పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

బహుమతులు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ దొరబాబు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో వరుసగా మూడో నెలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీకి విశేష స్పందన వచ్చింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్‌లో వచ్చే మార్పులు అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులు కృత్రిమ మేధ వలన భవిష్యత్‌లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఈ పోటీలో సీహెచ్.సాయికృష్ణ ప్రథమ, ఎం.ప్రమోద్ ద్వితీయ, బి.వరలక్ష్మి తృతీయ స్థానాలు సాధించి ప్రిన్సిపల్ దొరబాబు నుంచి బహుమతులు అందుకున్నారు.

పర్యాటకుల సందడి

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలోని జలవనరులశాఖ అతిథిగృహ ప్రాంగణం శుక్రవారం కార్తిక వనభోజనాల కోసం వచ్చిన పర్యాటకులతో సందడిగా మారింది. ఉసిరి చెట్ల వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

ఉచిత వైద్య పరీక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవిలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు ప్రారంభించారు. విజయవాడ భాను హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రామ్‌చైతన్య, నిఖిత శ్రీరామనేనిలు 155 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, రావి రత్నగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

అవనిగడ్డ, కోడూరు- న్యూస్‌టుడే: సహకార వారోత్సవాల సందర్భంగా అవనిగడ్డ పీఏసీఎస్ వద్ద ఛైర్మన్ మాదివాడ రత్నారావు సహకార పతాకాన్ని ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, అమ్మారావు, తదితరులు పాల్గొన్నారు. ★ కోడూరు మండలం ఐదేవరపాలెం సొసైటీ వద్ద పతాకాన్ని ఛైర్మన్ మర్రే గంగయ్య ఎగురవేశారు. సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, సీఈవో బడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూకి నివాళి

గాంధీక్షేత్రంలో నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ విగ్రహానికి ఏఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, వేమూరి రత్నగిరిరావు, దేవరకోట గ్రామ రైతులు, నాయకులు నివాళులర్పించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు లోడు క్రమబద్ధీకరణకు మరో అవకాశం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అదనపు లోడు కొనుగోలుపై రాయితీని మరోసారి అందజేస్తోంది. 'సర్వీస్‌కు అధిక లోడు ఉందా.. అందుకోండి ఈ ఆఫర్' అంటూ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెల నుంచి జూన్ 30 వరకు 50 శాతం రాయితీపై అదనపు లోడు కొనుగోలు చేసుకునే అవకాశం ఇచ్చింది. తిరిగి మళ్లీ మరో అవకాశం డిసెంబర్ నెలాఖరు వరకు ఇచ్చింది. మీసేవా కేంద్రాల్లో, విద్యుత్ సరఫరా సంస్థ (ఏపీసీపీడీసీఎల్) వెబ్‌సైట్‌లో కావలసిన కిలోవాట్‌కు తగిన సొమ్ము చెల్లించి అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవచ్చు.

అదనపు లోడు (కిలో వాట్లలో)	పాత ధర రూ.	తగ్గింపు ధర రూ.
1	2250	1250
2	4450	2450
3	6650	3650
4	8850	4850
5	11050	6050

★ అవనిగడ్డ నియోజకవర్గంలోని అవనిగడ్డ, చల్లపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధుల్లో ఈ ఏడాదిలో మొదటిసారి ఇచ్చిన అవకాశాన్ని 3333 మంది గృహ వినియోగదారులు వినియోగించుకోవడం ద్వారా సంస్థకు రూ. 67,45,150 ఆదాయం సమకూరింది.

★ గృహ వినియోగదారులు తమ విద్యుత్ సర్వీసులకు అధిక లోడును రాయితీపై కొనుగోలు చేసుకోవడానికి ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ తుది గడువు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక లోడు వాడకంపై జరిమానాల బారిన పడకుండా చూసుకోండి.
- సత్యనారాయణ, విద్యుత్తు శాఖాధికారి, అవనిగడ్డ మండలం

విద్యార్థులకు పోటీలు

గుడివాడ, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఏఎన్నార్ కళాశాలలో శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్.పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం గుడ్లవల్లేరు, అంగలూరు, డోకిపర్రు శాఖాగ్రంథాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

అంగలూరులో....

ఎన్జీవో దివి యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం

సత్కారం అందుకున్న ఎన్జీవో నూతన కార్యవర్గం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఎన్జీవో హోమ్‌లో శుక్రవారం జరిగిన ఏపీఎన్జీవో సంఘ ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి కె.రమేష్, సహాయ ఎన్నికల అధికారి సుధాకర్ ప్రకటించారు. సంఘం అధ్యక్షుడిగా బి.రాజేంద్రకుమార్, సహ అధ్యక్షులుగా వై.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఏటీ మస్తాన్, మోటుపల్లి మోహన్‌రావు, దాసరి అనిల్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా సనకా సురేష్‌బాబు, జాయింట్ సెక్రటరీలుగా ఆర్.బాల, టి. నాగమణి, వి.ఇంద్రాణి, డి.పద్మ, కోశాధికారిగా ఎస్.వెంకటేశ్వర రావు, ఎన్నికయ్యారు. షరీద్ భాషా పరిశీలకుడిగా వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల విచిత్ర వేషధారణలు

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మొవ్వ గ్రామ సర్పంచి తుమూ పూర్ణచంద్రరావు శుక్రవారం ప్రారంభించారు. చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రాణి కృష్ణకుమారి, మండల బుజ్జికోటేశ్వరరావు, తాతినేని పూర్ణచంద్రరావు, శీలం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే వర్ల కుమారరాజా పామర్రు శాఖ గ్రంథాలయంలో ప్రారంభించారు. గ్రంథాలయాధికారి యూసుఫ్, నాయకులు పాల్గొన్నారు.

భూ పంపిణీ ఘనత కమ్యూనిస్టు పార్టీదే

మాట్లాడుతున్న సీపీఐ నేత కె.వి.వి.ప్రసాద్

చల్లపల్లి, న్యూస్‌టుడే: పేదలకు లక్షల ఎకరాల భూపంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని సీపీఐ గ్రామ కార్యదర్శివర్గ సభ్యుడు కె.వి.వి.ప్రసాద్ తెలిపారు. పాగోలు గ్రామంలో శుక్రవారం పైడిపాముల ఆదిశేషు 15వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నేతలు అద్దాడ ప్రసాద్‌బాబు, సురేంద్రనాథ్‌బెనర్జీ, చిన్నం కోటేశ్వరరావు, ఆర్.పిచ్చియ్య, చంద్ర సుబ్బారావు, కర్రపాటి ముఖర్జీ, పైడిపాముల గురుప్రసాద్, పరిశె వెంకటస్వామి, పైడిపాముల రమేష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారై దంపతుల సేవలు అభినందనీయం

ఎన్నారై దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఘంటసాల, న్యూస్‌టుడే: దేవరకోటకు చెందిన ఎన్నారై దోనేపూడి శాయిజగన్నాథం-రామలక్ష్మి దంపతుల సామాజిక సేవలు అభినందనీయమని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ అన్నారు. ఘంటసాల జలదీశ్వర ఆలయంలో దంపతులను విశేష పూజలు జరిపారు. వారిని స్వామివారి జ్ఞాపికతో సత్కరించారు. మాజీ ఎంపీపీ గొర్రెపాటి మధురమీనాక్షి, ప్రముఖులు దోనేపూడి నాగకృష్ణమురళీ-సుకన్య దంపతులు, దోనేపూడి సునీత, డి.బుజ్జి, వేమూరి కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

పురపాలక సిబ్బందితో సమావేశమైన కమిషనర్ మనోహర్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని టిడ్కో కాలనీ లబ్ధిదారులు తక్షణం వారి ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఈనెల 15న నిర్వహించే స్పెషల్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. స్థానిక పురపాలక కౌన్సిల్ హాలులో శుక్రవారం సమావేశం నిర్వహించారు. 600 మంది ఇంకా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయలేదన్నారు. మరో 1400 మంది రుణ ప్రక్రియను పూర్తి చేయలేదన్నారు. వీరంతా ఈ ప్రత్యేక గ్రీవెన్స్ డేలో పాల్గొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్ల

పామర్రు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే కుమారరాజా అన్నారు. శుక్రవారం పామర్రుకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. వల్లూరిపల్లి గణేష్, పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, చాట్ల రమేష్, నూకారపు ఆంజనేయులు పాల్గొన్నారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా శుక్రవారం కపిలేశ్వరపురం, గురజాడలో సహాయనిధి చెక్కులను అందచేశారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక మాస పూజలు

కొత్తపేటలో కార్తిక మాస ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ కొత్తపేటలోని శ్రీవిజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుడు హేమంత రవికుమార్ శర్మ ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. తెదేపా నేత పంచకర్ల మహేష్, దేవాలయ కమిటీ నాయకులు పెద్ది కిషోర్, రమణ, మచ్చా ఉమా, మొగసాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల వార్షిక కల్యాణం

వ్రతం చేస్తున్న మహిళలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పాత నిమ్మకూరులో శ్రీ సీతారాముల ఆలయంలో శుక్రవారం వార్షిక కల్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: మేడూరులోని శ్రీ దుర్గానాగేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం కోటి దీపారాధన ఘనంగా నిర్వహించారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: వెంట్రప్రగడ సాయిబాబాగుడిలో మహిళలు శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. అన్న సమారాధన జరిగింది. వెలగపూడి సాయివర ప్రసాదిని పాల్గొన్నారు.

నీటి సరఫరాకు అడ్డంకులు

కోడూరు - అవనిగడ్డ ప్రధాన పంట కాలువలో ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు ఒక చెట్టు అడ్డుగా పడినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో నాయుడుపేట సమీపం నుంచి సాగు నీరు ముందుకు వెళ్లకుండా ఈ చెట్టు, చెత్తా, చెదారం అడ్డుపడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. - **కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే**

ప్రమాదకరంగా అంగన్‌వాడీ భవనం

మండలంలోని పెదపాలెం అంగన్‌వాడీ భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. స్లాబు పెచ్చులు ఊడుతూ ఇనుపచువ్వలు కనపడుతూ ప్రమాదకరంగా ఉంది. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకోస్తుందోనని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కేంద్రంలో పది మంది చిన్నారులు ఉన్నారు. భవనం చుట్టూ ప్రహరీ నిర్మించ లేదు. వర్షం పడితే కేంద్రం చుట్టూ నీరు చేరి చిత్తడి చిత్తడిగా ఉంటోంది. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేయించాలని చిన్నారుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. - **పెదపాలెం(నాగాయలంక), న్యూస్‌టుడే**

నాలుగేళ్లుగా నిలిచిపోయిన పనులు

మండలంలోని కొతవరంలో సచివాలయం 2 భవన నిర్మాణ పనులు నిలిచిపోవడంతో అక్కడ పొదలు, తీగలు అల్లుకున్నాయి. వైకాపా హయాంలో రూ.40 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టగా బేస్‌మెంట్ వరకూ పనులు నిర్వహించారు. నిధులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపివేశారు. దీంతో నిర్మాణం మధ్యలో చెట్లు సైతం పెరిగిపోయాయి. పిల్లర్ల ఇనుప బుట్టలకు తీగలు అల్లుకున్నాయి. - **కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే**

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: రాజీ మార్గమే ధ్యేయంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, న్యాయమూర్తి స్వర్ణలత వోల్గామార్క్ తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చునని చెప్పారు. కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

తొమ్మిది మంది జూదరుల అరెస్టు

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని టి.కొత్తపాలెంలో శుక్రవారం జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. నాగాయలంక ఎస్సై కె.రాజేష్ స్పందించి మెరుపు దాడి చేసి, తొమ్మిది మందిని పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొనసాగిన ఆక్రమణల తొలగింపు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో రహదారి ఆక్రమణల తొలగింపు శుక్రవారం కూడా కొనసాగింది. కొద్దిరోజులుగా పంచాయతీ సిబ్బంది ఎంఎన్‌కే రహదారిలో ఫుట్‌పాత్ వెంబడి ఉన్న అప్రోచ్, ర్యాంప్‌లను తొలగిస్తుండగా, శుక్రవారం బడ్డీలను తొలగించి వాటిని ట్రాక్టర్‌పై పంచాయతీ కార్యాలయ ఆవరణకు తరలించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ గౌరీశంకరపురంలోని శ్రీ గౌరీ శంకరస్వామి వారి దేవస్థానంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను దేవాదాయ పర్యవేక్షణ అధికారి సుధాకర్, ఆలయ ధర్మకర్తలు, భక్తుల సమక్షంలో లెక్కించగా రూ.3,92,632 ఆదాయం లభించిందని ఈవో కందుల వేణుగోపాలరావు తెలిపారు. 3 నెలల 20 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలన్నారు.

వేధిస్తున్న భర్తపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: భర్త వేధిస్తున్నాడని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం ఏకలవ్యనగర్ ప్రాంతంలో భార్గవ గాయత్రి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమెకు కృష్ణాజిల్లా కోడూరు మండలం అవనిగడ్డకు చెందిన రామకృష్ణ చైతన్యతో ఏడు నెలల కిందట వివాహమైంది. కొంతకాలం నుంచి భర్త అదనపు కట్నం తీసుకు రావాలని వేధిస్తున్నాడని గాయత్రీ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లింగ నిర్ధారణ చేస్తే శిక్ష తప్పదు

కార్యక్రమంలో ఆర్డీవో, డీఎస్పీ

గుడివాడ, న్యూస్‌టుడే: ఆసుపత్రులలో గర్భస్థ శిశువుకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం హెచ్చరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పూర్వ గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ చట్ట ప్రక్రియకు సంబంధించి డివిజన్ స్థాయి సలహా సంఘ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ధిక్కరించిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏపీపీ జి.రాధ, పీపీ యూనిట్ వైద్యాధికారి డి. సురేష్, ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ జయప్రద, యూపీహెచ్‌సీ సీవో వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

బిహార్ విజయంతో కూటమి సంబరాలు

చల్లపల్లిలో కేక్ కోస్తున్న కూటమి నేతలు

మోపిదేవి, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం అప్రతిహతమని కూటమి నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు చిరువోలు బుచ్చిరాజును ఘనంగా సన్మానించారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరాజును సత్కరిస్తున్న దృశ్యం

గుడివాడ: గుడివాడ నెహ్రూచౌక్ సెంటర్‌లో భాజపా నేతలు శుక్రవారం రాత్రి సంబరాలు చేశారు. కార్యక్రమంలో నేతలు దావులూరి సురేంద్రబాబు, సూరే లక్ష్మీ నారాయణ (గాంధీ), యర్రపోతు అర్జున్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న మినీ వ్యాన్

మురుగు కాల్వలోకి పడిపోయిన కూరగాయల ట్రక్ ఆటో

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరు శివారు కృష్ణాపురం సమీపంలో కూరగాయలతో ఉన్న ట్రక్ ఆటో ఆగి ఉండగా అవనిగడ్డ నుంచి కోడూరు వస్తున్న మరో కూరగాయల మినీ వ్యాన్ దానిని ఢీ కొంది. దీంతో ట్రక్ ఆటో రోడ్డు పక్కన ఉన్న మురుగు కాల్వలోకి పల్టీ కొట్టింది. దీంతో దానిలోని కూరగాయలు చెల్లాచెదురుగా పడిపోయాయి. అయితే వాహనాల్లో ఉన్నవారు స్వల్ప గాయాలతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

గురజాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: గురజాడ, కపిలేశ్వరపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వర్ల కుమారరాజా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ఎలాంటి ఉపేక్ష వహించినా సహించేది లేదని అన్నారు. గురజాడ పీఏసీఎస్ ఛైర్మన్ కొండేటి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కనకవల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారిణి శ్రీదేవి, తహసీల్దార్ ఎం.కుసుమకుమారి ప్రారంభించారు. రైతులు పాల్గొన్నారు.

పెదసింగుకు ఘన నివాళి

నాగాయలంక, న్యూస్‌టుడే: అగ్నికుల క్షత్రియుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసిన మాజీ శాసనసభ్యుడు పెదసింగు లక్ష్మణరావు సేవలను యువత మరువరాదని అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి లకనం నాగాంజనేయులు అన్నారు. శుక్రవారం నాగాయలంక మత్స్యభవనం వద్ద నిర్వహించిన పెదసింగు లక్ష్మణరావు జయంతి సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు సాధించిన ఘనుడన్నారు. నాయకులు కర్రి కృష్ణమూర్తి, నాయుడు రామయ్య, లంకే కుమారస్వామి, కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్ని ఉత్తమంగా తీర్చిదిద్దాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి డి.అరుంధతి

గుడివాడ, న్యూస్‌టుడే: మన దేశ భవిష్యత్ తరగతి గదులలో రూపుదిద్దుకుంటుందని, ఉపాధ్యాయులు ఉత్తమంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఏజేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.అరుంధతి పేర్కొన్నారు. స్థానిక విద్యాలయా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు, వన్‌టౌన్ ఎస్.ఐ పి.గౌతమ్ కుమార్, విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకట విజయ భాస్కర్, ప్యానెల్ అడ్వకేట్లు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

❖ షాగులాబ్ చంద్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఏ.కృష్ణమోహన్, డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్, తెదేపా నేతలు చేకూరు జగన్ మోహన్‌రావు, నిమ్మగడ్డ సత్యసాయి, కీర్తికుమార్ జీవావత్, గ్రంథాలయాధికారి ఎంవీడీటీ నగేష్, తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. రాజేంద్ర నగర్ గ్రంథాలయంలో జరిగిన వేడుకలలో నిర్వాహకురాలు పి.శాంతి, నాయకులు పొట్లూరి వెంకటేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విచిత్ర వేషధారణల్లో చిన్నారులు

బాలల అందాల పోటీలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు అందాల, ఆరోగ్య పోటీలను నిర్వహించారు. వైద్యులు శ్రీనాధ్‌రెడ్డి న్యాయనిర్ణేతగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. వారికి ఎన్నారైలు యలమంచిలి సుష్మ, రాహుల్ కుమార్‌ల ఆర్థిక వితరణతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు వైపీసీ ప్రసాద్, పి.చిట్టిబాబు, పెరుమాళ్లు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన చిన్నారులతో నిర్వాహకులు

నందివాడ, గుడ్లవల్లేరు- న్యూస్‌టుడే: నందివాడ మండలం పోలుకొండ జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తరగతుల వారీగా ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలను ఎంఈవో డేవిడ్‌రత్నరాజు అందజేశారు. గుడ్లవల్లేరు సంతరోడ్డులోని సాయి విద్యానికేతన్‌లో విద్యార్థులకు కార్యదర్శి నరసింహారావు బహుమతులు అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ రోడ్, గుడ్లవల్లేరు
55వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గత 54 సం॥లుగా ఖాతాదారులకు అత్యంత సేవలందిస్తున్న గుడ్లవల్లేరు SBI నేడు 55వ సం॥లోనికి అడుగిడుతున్న సందర్భంగా బ్రాంచి మేనేజర్ BSN సుధీర్ గార్కి, బ్రాంచి సిబ్బందికి ఇవే మా హార్దిక వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..
శ్రీ వెంకట పద్మజ రైస్‌మిల్
ప్రొ॥ తుమ్మలపల్లి వీర వెంకట సుభద్రరావు
పశుభట్లపాలెం, కవుతవరం, గుడ్లవల్లేరు మండలం.
సెల్ : 94409 43425, Mill : 08674 - 274283, 273252

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

పాఠశాల ఖాతాలో రూ.4లక్షల జమ

కడవకొల్లు(ఉయ్యూరు గ్రామీణం): విద్యార్థుల్లో సృజన, నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో కడవకొల్లు గ్రామానికి చెందిన కప్పాల లక్ష్మణ రావు(సాయిబాబు) రూ.4 లక్షలు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు వి.బెనర్జీ తెలిపారు. వాటి ద్వారా వచ్చే వడ్డీతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలకు వచ్చిన దాత లక్ష్మణరావును సత్కరించారు.

దాత లక్ష్మణరావుతో ప్రధానోపాధ్యాయుడు బెనర్జీ, ఉపాధ్యాయులు

చదువుతో పాటు పుస్తక పఠనమూ ముఖ్యమే..

పెనమలూరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

గన్నవరం ప్రథమశ్రేణి గ్రంథాలయంలో..

బాపులపాడు: ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పుస్తక పఠనం కూడా ముఖ్యమేనన్నారు. వ్యాసరచన, ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. తొలుత భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథపాలకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే బృందం

ఆరని చేలు.. ప్రారంభం కాని వరి కోతలు!

కంకిపాడు, న్యూస్‌టుడే:

పంట పక్వ దశకు వచ్చినా పెనమలూరు నియోజకవర్గంలో ఇంకా పూర్తి స్థాయిలో వరి కోత, నూర్పిడి పనులు ప్రారంభం కాలేదు. ఈ ఖరీఫ్‌లో 40వేల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను, భారీ వర్షాలకు పైరు పడిపోవడం, నీరు నిల్వ ఉండటం ఆలస్యానికి కారణంగా రైతులు చెబుతున్నారు. స్వల్పకాలిక రకాలు వేసిన పొలాల్లో ఈ పాటికే కోత కోయాల్సి ఉంది. సాధారణంగా దీపావళి పండగ అనంతరం వారం వ్యవధిలోనే ధాన్యం రైతులకు ఇళ్లకు రావడం మొదలవుతుంది. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గత మూడేళ్లుగా 90శాతం కోత పనులను యంత్రాలతోనే చేస్తున్నారు. భూమి ఎండితే గాని వాటిని ఉపయోగించడం కుదరదు. ధాన్యాన్ని బయటకు చేర్చే ట్రాక్టర్లూ పొలంలో కూరుకుపోయేంత బురద ఇంకా ఉంది. పంట నేలవాలిన చేలల్లో యంత్రాలతో పనులు చేస్తే ధాన్యం నేలపాలవుతుందని చెబుతున్నారు. కూలీలతో కోత, కట్టేత, కుప్పవేత పనులకు ఖర్చులు పెరగడమే కాకుండా పంట చేతికి రావడానికి నెల రోజులు పడుతుంది. దీంతో కర్షకులు ఎటు పాలుపోని పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు రైతు సేవా కేంద్రాల్లో వివరాల నమోదు, ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశారు. వాతావరణం ఇలాగే అనుకూలంగా ఉంటే కోతనూర్పిడి పనులు ఐదారు రోజుల్లో ఊపందుకునే అవకాశం ఉందని ఆశిస్తున్నారు.

పునాదిపాడులో కోతకు వచ్చిన వరి పొలంలో ఇంకా తొలగని నీరు

శ్రీలక్ష్మీతిరుపతమ్మకు గాజుల అలంకరణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాతగన్నవరంలో కొలువైన శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో కార్తిక మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి గాజుల అలంకరణ ఘనంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి పాల పొంగళ్లు నివేదన, ఆలయ ప్రాంగణంలోని మానుకు పూజలు చేశారు. అనంతరం ఎన్నారై మల్లంపాటి బాలాజీ, ప్రశాంతి దంపతుల సౌజన్యంతో శ్రీలక్ష్మీతిరుపతమ్మ, సహా దేవత అంకమ్మలను గాజులతో అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. భక్తులకు గాజులను, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

విశేషాలంకరణలో అమ్మవారు

సామూహిక వ్రతాలు

హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వేంకటేశ్వరస్వామి వ్రతాలు నిర్వహించారు. పలువురు దంపతులు ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త కాకాని బాబు, అరవ దంపతులను ఆశీర్వదించి పూజా సామగ్రిని అందించారు. కార్తిక మాసం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకుల వల్లూరి సీతారామాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాలు

నున్న: నున్న గ్రామంలో పోలవరం కాలువ కరకట్టపై వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో నూతన విమాన శిఖర శిలాధ్వజస్తంభ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం విమాన శిఖర గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

దస్తావేజులు పోయినవి

P.కిరణ్‌కుమార్‌నాయుడు S/o. జవహర్‌లాల్ పేరుతో గల దస్తావేజు నెం. 13433/2024తో గల ఒరిజనల్ దస్తావేజు జిరాక్స్ నిమిత్తం దా. 12-10-2025న కంకిపాడు సెంటర్‌కు వెళ్లగా పోయినవి. దొరికినవారు తెలియచేయగలరు. సెల్: 73777 99999

పేరు సరిదిద్దిన ప్రకటన

నేను శ్రీ కూనపరెడ్డి శ్రీహరి గారి కుమార్తె కూనపరెడ్డి శ్రీహిత (Kunapareddy Srihitha) నా పదవ తరగతి సర్టిఫికెట్ లో నా పేరు తప్పుగా కూనపరెడ్డి శ్రీహిత బదులు కూనపరెడ్డి శ్రీహిత (Kunapareddy Srihitha)గా ముద్రించబడింది. దయచేసి గమనించగలరు. నా సరైన పేరు కూనపరెడ్డి శ్రీహిత (Kunapareddy Srihitha) అని సరిదిద్దుకుంటూ ఈ ప్రకటనను అధికారిక రికార్డుల కొరకు ప్రకటించుచున్నాను. తేది: 30-10-2025, స్థలం: ఉయ్యూరు

ప్రజా సమస్యల పరిష్కారంపై సత్వర స్పందన

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై సత్వరం స్పందిస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పోరంకిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. మొత్తం 24 రాగా వాటిలో ఇళ్ల స్థలాలు, రహదారుల అభివృద్ధి, కాసారం మురళీనగర్‌కు సీసీరోడ్ సౌకర్యం, పింఛన్ల మంజూరు కోరుతూ అర్జీలు ఇచ్చారు.

ఎమ్మెల్యే ప్రసాద్‌కు సమస్యలు వివరిస్తున్న పలు గ్రామాల ప్రజలు

ధాన్యం సొమ్ము త్వరగా అందేలా చర్యలు

పెద ఓగిరాల(ఉయ్యూరు గ్రామీణం): ధాన్యం తోలిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మండలం పెద ఓగిరాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వం ధాన్యం తోలిన రైతులకు డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.1700 కోట్ల బకాయిలు చెల్లించిందని పేర్కొన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, సర్పంచి టి.లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పోలిరెడ్డి, తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్, నిస్సిగేస్ పాల్గొన్నారు.

ఆలకించండి.. పరిష్కరించండి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు చర్యలు తప్పని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి స్థానిక సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. వీటినంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక సమావేశ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి షాహిద్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నున్న(అంబాపురం), న్యూస్‌టుడే: పేదలు పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామ సర్పంచి గండికోట సీతయ్య శుక్రవారం అన్నారు. గ్రామానికి చెందిన కొరిపురి కనకేశ్వరరావు మనమరాలు కారుణ్య(16) అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దృష్టికి తీసుకువెళ్లగా రూ.పదిలక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందజేశారని వెల్లడించారు.

వేలం ప్రకటన

In the Court of the Hon'ble V Additional Civil Judge (Senior Division) at Vijayawada
E.P.No. 39/2018 in O.S.No. 226/2016

Between:
Madhu Venkata Amar Kumar - D.H.R.
And
Janyavula Phani Kumar - J.D.R.

పై నెంబరు దావాలో దిగువ షెడ్యూలు ఆస్తిని తేదీ. 01-12-2025 ఉదయం 10.30 గంటలకు కోర్టులో వేలం వేయబడును. వేలం పాడదలచిన వారు ఆస్తి వివరాలను పరిశీలించుకుని పాల్గొనగలరు. షెడ్యూలు: ఐటమ్ నెం.1: రిజిస్ట్రేషన్ జిల్లా, సబ్ రిజిస్ట్రేషన్ మండలం, ... ఆర్.ఎస్.నెం.5/2లో 260.20 చ.గజములు ... [illegible] ... దక్షిణం: ... ఐటమ్ నెం.2: ... షెడ్యూలు ఆస్తి ... పంచాయతీ ... ఆస్తి, ... కామన్ ... రూ.10,00,000/-, ... రూ.20,00,000/- ... ఎటువంటి తనఖాలు లేవు.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //
ఇట్లు
యం.రామనాథ్, న్యాయవాది
శేషాద్రిశాస్త్రి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్: 9440150556
వేలం వాయిదా తేది: 01-12-2025
Further hearing: 08-12-2025

గ్రామీణ వైద్యుల సేవలు అమూల్యమైనవి

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్‌ఎంపీలు అందిస్తున్న వైద్య సేవలు అమూల్యమైనవని, సమాజంలో వారి పాత్ర ఎంతో కీలకమని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, ఆర్‌ఎంపీల సంఘం ఐకాస రాష్ట్ర గౌరవాధ్యక్షుడు టీడీ జనార్దన్ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హనుమాన్‌జంక్షన్ సమీపంలోని వనమామిడిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు లభించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఆర్‌ఎంపీల ఐకాస ఛైర్మన్ గోవిందరెడ్డి మాట్లాడుతూ.. నేటికీ అనేక గ్రామాల్లో 70 శాతం మంది ప్రజలకు గ్రామీణ వైద్యులే సేవలందిస్తున్నారన్నారు. సంఘ నాయకులు వెంకటరాజు, జీఎస్ ప్రసాద్, రాజా సిద్ధార్థ, సతీష్, తపన ఫౌండేషన్ ఛైర్మన్ గారపాటి చౌదరి, మేడిశెట్టి పాములు, సుగుణేశ్వరి, రాంబాబు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీడీ జనార్దన్

ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ విజయవంతానికి పిలుపు

కంకిపాడు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయవంతమైన సందర్భంగా డిసెంబరు 4న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించే ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్లూరి శేఖర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం కంకిపాడు లాకుల సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద 'విజయోత్సవ సభ' గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. తెదేపా సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెదేపా కంకిపాడు అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్‌లో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆంజనేయులు

బాపులపాడు జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల అందజేత

ఉత్సాహంగా బాలల దినోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. బాపులపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హనుమాన్‌జంక్షన్ ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో దివ్యాంగులకు మిఠాయిలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు.

పోరంకి విజ్ఞాన్‌భారత్ స్కూల్‌లో

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం నిడమానూరులోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డైరెక్టర్ పరిమి పవన్ చంద్ మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డైరెక్టర్ కడియాల ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ భువనేశ్వరన్, వైస్ ప్రిన్సిపల్ సంజయ్ భాటియా పాల్గొన్నారు.

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉయ్యూరు మండల పరిషత్తు కార్యాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో జీవీస్వీ శేషగిరిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీఎం అమరేశ్వరరావు, రత్నం, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పీఎన్‌బీ రిటైల్ రుణ మేళా

పోరంకి, న్యూస్‌టుడే: పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రిటైల్ రుణమేళా నిర్వహించారు. పోరంకి ద్వారకా రెసిడెన్సీలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్రెడాయ్ విజయవాడ సెక్రటరీ రఘురామ్, క్రెడాయ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు టి.వంశీకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం బి.నరేష్ మాట్లాడుతూ నూతన గృహ, వ్యక్తిగత, విద్య, ఆస్తి, తనఖా రుణాలకు సంబంధించి వర్తించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రయోజనాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్‌కపూర్, అధికారులు, డీలర్లు, బిల్డర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ్, వంశీకృష్ణ, డీజీఎం నరేష్, పంకజ్‌కపూర్ తదితరులు

జానకిరామయ్య సేవలు ఎనలేనివి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణామిల్క్ యూనియన్, రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ విజయ డెయిరీ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య విశేష సేవలందించారని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. గన్నవరం మండలం బుద్ధవరం పశుదాణా కర్మాగారంలో జానకిరామయ్య సంతాపసభను శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి యూనియన్ డైరెక్టర్లతో కలిసి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దాసరి బాలవర్ధనరావు, చలసాని చక్రపాణి, పాలుడుగు నాని, పల్లగాని కొండలరావు, మద్దుకూరి వెంకటలక్ష్మి, ఫీడ్ కమిటీ సభ్యులు, మేనేజర్ యశ్వంత్, పాలసంఘాల అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

జానకిరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆంజనేయులు

అనధికార లేఔట్‌ల ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలోని చేబ్రోలు మండలం నారాకోడూరులో సర్వే నంబరు 469(పి) లోని ఎకరం 2 సెంట్లు భూమిలో వేసిన ప్లాట్లు, వడ్లమూడిలోని సర్వే నంబరు 307 (పి)లోఎకరం 60 సెంట్ల భూముల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్‌లు, సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో సర్వే నంబరు 286/3, ఎకరం, కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలోని సర్వే.నం 442లో 6.88 ఎకరాల్లోని అనధికార లేఔట్‌ను సీఆర్డీఏ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు.

తుపాన్ బాధితులకు సాయం

కోలవెన్ను (కంకిపాడు), న్యూస్‌టుడే: ఇటీవల సంభవించిన 'మొంథా' తుపాను, భారీ వర్షాలకు గ్రామ శివారు క్రిస్టియన్‌పేటకు చెందిన రూతు కుమారి, దారా రాజ్యలక్ష్మిలకు చెందిన పూరిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వాటి మరమ్మతుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున సాయాన్ని కంకిపాడు మండలం కోలవెన్నుకు చెందిన యువకుడు తుమ్మల అజయ్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సురేష్‌కుమార్, ఉపసర్పంచి కంచర్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే విజయంపై సంబరాలు

కంకిపాడు, గ్రామీణం, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడంపై కంకిపాడు కూడలిలో కూటమి పార్టీల నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. భాజపా మండల పార్టీ అధ్యక్షుడు గుళ్లపల్లి శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దీవి రోహిణీకుమార్, పువ్వాడ కృష్ణమోహన్, కుమార్, షేక్ చిన్నా, వంకదారు హరి, గుడిపాటి హరికృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, పులి కామేశ్వరరావు పాల్గొన్నారు.

సంచార జాతులను ఆదుకోవాలి

ఉయ్యూరు: అత్యంత దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్న సంచార జాతుల వారిని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఎంతో ఉందని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు అన్నారు. ఉయ్యూరు డంపింగ్ యార్డుల వద్ద జీవనం సాగిస్తున్న సంచార జాతుల వారితో శుక్రవారం ఆయన మాట్లాడారు. వారికి వెంటనే ఆధార్ నమోదుతో పాటు రేషన్‌కార్డులు, ఇతర పథకాలు అందించాలన్నారు.

ఇంటర్ విద్యార్థినికి మానవత..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెరికీడుకు చెందిన ఇంటర్ విద్యార్థిని అబ్బూరి కృపావరం థైరాయిడ్‌తో బాధపడుతుండడంతో హనుమాన్ జంక్షన్ మానవత సంస్థ తరపున రూ.10 వేలు, సభ్యులు మారుబోయిన కోటేశ్వరరావు, బోయిన కోటేశ్వరరావు, బాణాల నరసింహారావు, కూరెళ్ల సుబ్బాచారి తదితరులు కలిపి మరో రూ.3,500 శుక్రవారం సంస్థ కార్యాలయంలో సాయమందించారు.

ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ పేదలు పక్కా ఇంటి నిర్మాణ నిమిత్తం ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రణవి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారుకు రూ.1.59 లక్షలు సాయం విడతల వారీగా అందుతుందన్నారు. అర్హులు గ్రామ సచివాలయాల్లో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైలు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రైలు ఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఉంగుటూరు మండలం పొట్టిపాడు వద్ద చోటుచేసుకుంది. వినికిడి సమస్య ఉన్న మజ్జి శ్రీను(62) స్థానిక రైల్వే గేట్ దగ్గర బహిర్భూమికి వెళ్లగా రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ వివరించారు.

చిన్నారి నాగసాయికి సన్మానం

కానూరు, న్యూస్‌టుడే: ఫ్యాషన్ రంగంలో రాణిస్తూ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన చిన్నారి డోలిక నాగసాయిని.. కానూరు నారాయణ ఈటెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ నేతృత్వంలో శుక్రవారం సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 ఏళ్ల వయసులో నాగసాయి జూనియర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుందన్నారు. ఓ సంస్థకు ప్రచారకర్తగా కూడా ఉండటం అభినందనీయమన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: పెదపులిపాకకు చెందిన ఇడిపిలోళ్ల భీమా(49) ఆకుకూరల వ్యాపారం చేస్తుంటాడు. గత నెల 30న రాత్రి ద్విచక్ర వాహనంపై యనమలకుదురు నుంచి ఇంటికి వెళుతుండగా.. మార్గం మధ్యలో రహదారిపైకి వచ్చిన ఆవును తప్పించబోయి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. భీమా భార్య పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు పయనం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 15 నుంచి మూడు రోజుల పాటు జరిగే 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్- 19 బాల, బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనే కృష్ణా జట్లు శుక్రవారం రాత్రి నగరం నుంచి పయనమయ్యాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి వి.రవికాంత తెలిపారు.

దోమల బెడదతో అవస్థలు

శివాలయం సెంటర్(కానూరు), న్యూస్‌టుడే:

కానూరు శివాలయం సెంటర్ పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిలిచి దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఆలయం పక్క రోడ్డులో డ్రెయినేజీలో నీరు పారుదల లేక మురుగు రోడ్డుపైకి వస్తోంది. పాత పంచాయతీ కార్యాలయం రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు దోమల బెడద ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఫాగింగ్ చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

రామవరప్పాడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2942), డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండపం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521108. E-Mail : 2942retailmart@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రామవరప్పాడు బ్రాంచ్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రామవరప్పాడు బ్రాంచి (బ్రాంచ్ కోడ్ - 2942) యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.05-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీ పడమట శ్రీహరి (ఋణగ్రహీత మరియు తనఖాదారు), తండ్రి : శ్రీ పడమట వెంకట రాంబాబు, డి.నెం.25-75/1, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-4, సాయి లక్ష్మీ నిలయం, పోస్ట్ ఆఫీస్ సెంటర్, (చిన్న వంతెన సెంటర్), యనమలకుదురు, విజయవాడ రూరల్ - 520007. ఇతర హామీదారుల పేరు మరియు చిరునామా : శ్రీ రావి తరుణ్ (హామీదారు), తండ్రి : శ్రీనివాసరావు, కేరాఫ్ : ఫిట్‌నెస్ కార్వింగ్స్, నాగార్జున హాస్పిటల్ రోడ్డు, కానూరు జంక్షన్, విజయవాడ - 520007. వేరొక చిరునామా : డి.నెం.4-328, మాధవపెద్ది వారి వీధి, భారత్ పెట్రోల్ బంక్ దగ్గర, రామవరప్పాడు, విజయవాడ - 521108.

బకాయి మొత్తము : తేది.12.11.2025 నాటికి రూ.1,06,75,224/-, NPA తేది. 01-01-2024, డిమాండ్ నోటీసు తేది : 02-01-2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.01-01-2024 నాటికి రూ.86,27,143/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 13-03-2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.12-03-2024 నాటికి రూ.88,41,005/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, హనుమాన్ జంక్షన్, కానుమోలు సబ్ రిజిస్ట్రీ, బాపులపాడు మండలం & పంచాయితీ ఏరియా, డోర్ నెం.12-67, అసెస్మెంట్ నెం.2267, ఆర్.ఎస్.నెం.159 లోని 405 చ॥గ॥లు లేదా 338.638 చ॥మీ॥ల స్థల విస్తీర్ణం మరియు అన్నీ సదుపాయాలతో నిర్మించిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 6 గజముల వెడల్పు పంచాయితీ బజారు, దక్షిణం : 7 గజముల వెడల్పు పంచాయితీ బజారు, పడమర : మండపాటి లక్ష్మణరాజు గారి ఆస్తి, ఉత్తరం : మంతెన సత్యవతి గారి ఆస్తి. ఈ ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.7661/2022, తేది.03.08.2022 ప్రకారం శ్రీ పడమట శ్రీహరి, తండ్రి : పడమట వెంకట రాంబాబు గారి పేరున కలదు.

రిజర్వుధర: రూ.72,75,000/- ధరావత్తు ధర : రూ.7,27,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.05-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 04-12-2025, సాయంత్రం 4.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.14-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది: 14-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.04-12-2025, సా॥ 4.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : రామవరప్పాడు బ్రాంచ్, డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండలం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521108. ఫోన్ : (866) 2844748 (జనరల్), మొబైల్ నెం.: 8925952942, 9652262758 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 13-11-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన



సినిమాలు

రేవతి: కాంత **మినీరే వతి:** సంతానప్రాప్తిర స్తు **సిరికృష్ణ:** సిమంతం **సిరివెం కట్:** దిగర్ల్‌ఫ్రెండ్

- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

బాధిత రైతుల గుర్తింపులో నిర్లక్ష్యం

మండల పరిషత్తులో ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు

న్యూస్‌టుడే, పెడన, పెడన గ్రామీణ

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏవో సజ్జా జెన్నీ

మొంథా తుపాను బాధిత రైతుల గుర్తింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండల పరిషత్తు సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో పంటకు నష్టం జరగ్గా కొన్ని గ్రామాల్లో మాత్రమే నమోదు చేయడాన్ని సభ్యులు నిరసించారు. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. తుపానుకు వరి పంట ప్రధానంగా ప్రభావితమైందని, ఊరూరా నష్టం జరిగితే నామమాత్రంగా ఎన్యూమరేషన్ పూర్తి చేయడాన్ని సభ్యులు ప్రశ్నించారు. కొంకేపూడిలో పదెకరాలు కౌలు చేస్తున్న ఒక రైతుకు పూర్తి స్థాయిలో నష్టం జరిగితే ఇప్పటివరకు ఒక ఎకరం కూడా నమోదు చేయలేదని ఆ గ్రామ సర్పంచి దావు భైరవలింగం సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇతర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందని తిరిగి రీసర్వే చేయించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. బాధిత రైతుల జాబితాను గ్రామాల వారీగా సచివాలయాల్లో ఏకారణంగా ప్రదర్శించలేదని పెనుమల్లి సర్పంచి గరికపాటి రామానాయుడు ప్రశ్నించారు. సభ్యుల ప్రశ్నలపై మండల ఏవో సజ్జా జెన్నీ బదులిచ్చారు. మండలంలో 2500 హెక్టార్ల వరిని రైతులు నష్టపోయినట్లు ప్రభుత్వానికి నివేదిక అందజేశామన్నారు. 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగిన రైతులను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామన్నారు. జాబితాను త్వరలో సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శిస్తామని బదులిచ్చారు.

చెరువులను నింపండి..

దాళ్వాలో వరి సాగుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన చేయని నేపథ్యంలో ముందస్తుగా ఆర్‌డబ్ల్యూఎస్ చెరువుల్ని పూర్తి స్థాయిలో నీటితో నింపాలని ఎంపీపీ ఆ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ నాగేశ్వరరావును ఆదేశించారు. ఉప్పలకలవగుంట, నందిగామ సామూహిక పథకాల నుంచి 30కు పైగా గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందని, కాలువల్లో నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో వెనువెంటనే నీటితో నింపాలని సూచించారు. అధికారుల దృష్టికి పలు సమస్యలను ప్రజాప్రతినిధులు తీసుకొచ్చారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేశ్, ఎంపీడీవో అరుణకుమారి, ప్రత్యేక ఆహ్వానితుడు అచ్యుతరావు, వైస్ ఎంపీపీలు యాదంరెడ్డి వరప్రసాద్, పరసా వాకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో మధుమేహం దూరం

చినగొల్లపాలెంలో వైద్య బృందం అవగాహన ప్రదర్శన

చినగొల్లపాలెం (కృత్తివెన్ను), బంటుమిల్లి, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పెదతుమ్మిడి, బంటుమిల్లి, కృత్తివెన్ను, లక్ష్మీపురం, చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని లేకపోతే శాఖా పరమైన చర్యలు తప్పవని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ అన్నారు. శుక్రవారం బంటుమిల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. వైద్యులు పవన్, సౌందర్య, సిబ్బంది భగవాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నిందితుడిని అరెస్టు చేయాలంటూ నిరాహార దీక్ష

దీక్ష చేస్తున్న మురాల దేవి తదితరులు

సుల్తానగరం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: తమపై హత్యాయత్నం చేసిన నిందితుడిని 42 రోజులు గడచినా పోలీసులు అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ సుల్తానగరం మాజీ ఎంపీటీసీ మురాల దేవి శుక్రవారం సుల్తానగరంలో నిరాహార దీక్ష చేపట్టారు. అక్టోబరు 2న తనపై, భర్త, కుమారుడిపై నాగ వెంకటదాసు, శివకుమార్ కత్తులతో దాడి చేశారని, వారిలో వెంకటదాసును అరెస్టు చేసిన పోలీసులు ఏ2 శివకుమార్‌ను 42 రోజులు గడచినా అరెస్టు చేయడం లేదని ఆరోపించారు. పోలీసుల నిర్లక్ష్య ధోరణికి నిరసనగా నిరాహార దీక్ష చేపడుతున్నట్లు దేవి తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం మధ్యాహ్నానికి శిబిరాన్ని తొలగించారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

పది టాపర్లతో ఎంపీపీ వాణి, ఎంపీడీవో అరుణ, జడ్పీటీసీ నగేష్

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ, మండలంలో 2024-25 విద్యా సంవత్సరంలో పదిలో పాఠశాల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నగదు పురస్కారాలు అందజేశారు. పల్లవి (పెనుమల్లి జడ్పీ పాఠశాల) సంజన (చేవెంద్ర పాఠశాల), శరణ్య (పెడన జడ్పీ), సంజయ్ వెంకట్ (తోటమూల జడ్పీ), రోహిత్ (నందిగామ జడ్పీ), పి.భువనేశ్వరి (చెన్నూరు జడ్పీ), బల్లిపర్రు గురుకులం నుంచి జె.అభిలాష, నందమూరు దుర్గాభవాని, మాక్ అసెంబ్లీకి ఎంపికైన పరసా చాందినికి ఎంపీపీ రాజులపాటి వాణి, జడ్పీటీసీ అర్జా నగేష్, ఎంపీడీవో అరుణకుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



రాష్ట్ర స్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన బొమ్మిశెట్టి ప్రభు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న క్రీడాకారులకు శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్‌లో బొమ్మిశెట్టి విశేష ప్రతిభ కనబరిచాడు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి జరిగే ఆలిండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి షటిల్ పోటీల్లో ప్రభు పాల్గొంటున్నాడు.

తెదేపాతోనే ముస్లింల సంక్షేమం

గూడూరు, న్యూస్‌టుడే: ముస్లింల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని గూడూరు మండలం తెదేపా ముస్లిం మైనారిటీ నాయకులు మహ్మద్‌రఫీ, ఎన్ఏబేగ్‌లు అన్నారు. ముస్లీం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం రూ.90కోట్లు కేటాయించడంపై హర్షం ప్రకటించారు. నాయకులు ఎండీ హఫీజ్, ఎండీ సలీమ్, గుల్జార్, బాజీ తదితరులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానంతో భార్యను చిత్రహింసలు పెట్టిన భర్త

మేకావానిపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: అనుమానం పెంచుకుని భార్యను చిత్రహింసలకు గురిచేశాడో భర్త. మచిలీపట్నం మండలం మేకావానిపాలెం శివారు శ్రీనివాసనగర్‌కు చెందిన వివాహితపై అనుమానంతో ఆమె భర్త సాంబయ్య కాల్చిన కత్తితో వాతలు పెట్టాడు. ఆమె అరుపులు పొరుగువారికి వినిపించకుండా అత్త మంగమ్మ నోరు మూసివేసింది. అత్త, భర్త చెర నుంచి తప్పించుకున్న భార్య పుట్టింటికి చేరింది. బాధితురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఘటనపై తాలూకా ఎస్ఐ సత్యనారాయణను వివరణ కోరగా ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.





(c) eenadu

మళ్లీ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ అనుబంధం

- కీలక ఒప్పందంపై రెండు దేశాల సంతకాలు
- ప్రభుత్వోద్యోగులు, మానవ వనరులకు సింగపూర్ శిక్షణ

విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రోత్సాహానికి సింగపూర్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుస్థిర పట్టణాభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆర్థిక, రియల్‌టైమ్ ఎకనమిక్ గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి అంశాల్లో ఏపీకి సింగపూర్ ప్రభుత్వం సహకరిస్తుంది. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడిదారుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం సమక్షంలో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి లోకేశ్... సింగపూర్ వాణిజ్యం, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పందపత్రాల్ని శుక్రవారం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సింగపూర్ ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన స్టీరింగ్ కమిటీకి లోకేశ్, గాన్ సో హాంగ్ సారథ్యం వహిస్తారు. చంద్రబాబు, షణ్ముగం సలహాదారులుగా ఉంటారు. 2014-19 మధ్య రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ కన్సార్టియంను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేధించి రాష్ట్రం నుంచి తరిమేసింది. అప్పట్లో సింగపూర్‌కి ఎదురైన చేదు అనుభవాన్ని బట్టి ఆ దేశం మరోసారి ఏపీవైపు చూస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ చంద్రబాబుపై విశ్వాసం, ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సింగపూర్ సిద్ధమైంది. పెట్టుబడిదారుల సదస్సుకు రెండో పెద్ద బృందం సింగపూర్ నుంచే వచ్చింది.

సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న మంత్రి లోకేశ్, సింగపూర్ మంత్రి గాన్ సో హాంగ్

సింగపూర్ వస్తోంది
సీఎం చంద్రబాబు

'సింగపూర్ ప్రభుత్వం మళ్లీ వస్తోంది. వారితో ఎంవోయూ కుదుర్చుకున్నాం. ప్రపంచ బ్యాంకు ద్వారా వారు మళ్లీ వస్తున్నారు. వారు అమరావతికి సాయం చేయడానికే కాదు.. రాష్ట్రం మొత్తానికి మార్గదర్శకంగా ఉంటారు. సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పాలనా విధానాలపై వారు మార్గదర్శనం చేస్తారు' అని జాతీయ పత్రిక ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు చెప్పారు.

జూబ్లీహిల్స్ 'హస్త'గతం

(మొదటి పేజీ తరువాయి)


జూబ్లీహిల్స్‌లో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో భట్టి, పొన్నం తదితరులు

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఆధిక్యంతో భారాస అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారాస నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

తొలిరౌండ్ నుంచి పైచేయి'

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు సరికొత్తగా 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. తుది ఫలితం వెల్లడయ్యేసరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారాస కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారాస ఉప ఎన్నికలో కోల్పోయింది.

పోరాడి ఓడిన భారాస

జూబ్లీహిల్స్‌లో భారాసకు మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరపున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారాసలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో అయిదు భారాస, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారాస సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారాసకు తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేలలోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారాస గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారాస తరపున కేటీఆర్ అన్నీ తానై ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. దీపక్‌రెడ్డి తరపున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. తమ పార్టీ.. భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం రూ.10వేల డిపాజిట్ గల్లంతైంది.

ఈ గెలుపు... బాధ్యతను మరింత పెంచింది: తెలంగాణ సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించడంతో కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే...

మొత్తం ఓట్లు	:	4,01,365	
ఈవీఎంలలో పోలైనవి	:	1,94,631 (48.49శాతం)	
పోస్టల్ ఓట్లు	:	101	
ఇందులో చెల్లనివి		5	
కాంగ్రెస్	:	98,988	(50.83%)
భారాస	:	74,259	38.13%
భాజపా	:	17,061	8.76%
స్వతంత్రులు		1,608	0.83%
నోటా	:	924	0.47%
ప్రజాస్వామ్య పార్టీల కూటమి	:	232	0.12%
ఇతరులు	:	1,655	0.85%

ఎన్డీయే ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం, నేతల మధ్య సమన్వయ లోపంవల్ల విపక్ష కూటమి చతికిలపడింది. లోక్‌సభ ఎన్నికల్లో కొంత వెనుకంజ తర్వాత హరియాణా, మహారాష్ట్ర, దిల్లీల్లో ప్రభంజనం.. తాజాగా బిహార్‌లో ఘన విజయం ఎన్డీయేకు సరికొత్త ఉత్సాహాన్నిచ్చినట్లయింది.

● బిహార్‌లోని 9 రీజియన్లలోనూ ఎన్డీయే కూటమి భారీ విజయాలను నమోదు చేసింది. ముస్లింల ప్రాబల్యమున్న సీమాంచల్‌లాంటి ప్రాంతాల్లోనూ ఆర్జేడీని మట్టికరిపించింది. ముస్లిం-యాదవ్‌ల సమీకరణాన్ని నమ్ముకున్న మహాగఠ్‌బంధన్ ఆ వర్గాలకు పట్టున్న చోట్లా పాగా వేయలేకపోయింది.

● ఈ ఎన్నికల్లో ఎన్డీయే తలకెత్తుకున్న మహిళ-యువత (ఎం-వై) సూపర్‌హిట్‌కాగా.. ఆర్జేడీ ఫార్ములా ముస్లిం-యాదవ్ (ఎం-వై) అట్టర్ ఫ్లాప్ అయింది.

● ఎన్డీయే విజయంతో బిహార్‌లోని పట్నాలో, దేశ రాజధాని దిల్లీలో ఆయా పార్టీల సంబరాలు అంబరాన్నంటాయి. నీతీశ్ నివాసంవద్ద 'టైగర్ అభీ జిందా హై' అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఆయన ఇంకా అలసిపోలేదని, పాలించే సత్తా ఇంకా ఉందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

● 32 సీట్లలో పోటీ చేసిన ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీ ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో ఆర్జేడీని దెబ్బతీసినట్లు తెలుస్తోంది.

ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపుర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 చోట్ల గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ ఘోరంగా 6 చోట్లే గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన లెఫ్ట్ పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుతుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వరీ హజారీ, సంజయ్ సారోగీ, మైథిలీ ఠాకుర్.

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహబ్, సందీప్ సౌరవ్.

పార్టీల వారీగా గెలుపొందిన సీట్లు

భాజపా:	89 (20.08%)
జేడీయూ:	85 (19.25%)
ఆర్జేడీ:	25 (23%)
ఎల్జేపీ:	19 (4.97%)
కాంగ్రెస్:	6 (8.71%)
ఎంఐఎం:	5 ((1.85%)
హెచ్ఏఎం:	5 (--)
ఆర్ఎల్ఎం:	4 (--)
సీపీఐ (ఎంఎల్)(లిబరేషన్):	2 (2.84%)
ఇండియన్ ఇంక్లూసివ్ పార్టీ:	1 (--)
సీపీఎం:	1 (0.60%)
బహుజన్ సమాజ్‌పార్టీ:	1 (1.62%)
నోటా:	(1.81%)

పట్నాలో భాజపా మద్దతుదారుల విజయోత్సాహం ★ పట్నాలో విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

● జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10 శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

● 125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరుతో దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.

● దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని మోదీ ప్రచారం చేయడం కలిసివచ్చింది.

● ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు అసంఘటిత రంగంలో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.

● హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతో పాటు మరికొన్నింటిని అమలు చేస్తామని చెప్పిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ఆయన హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.

● మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది. రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

బిహార్‌లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకం: చంద్రబాబు

ఈనాడు, అమరావతి: బిహార్‌లో ఎన్డీయే ఘనవిజయం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రగతిశీల పాలనా సామర్థ్యంపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని 'ఎక్స్' వేదికగా కొనియాడారు.

మోదీపై ప్రజా విశ్వాసం రుజువైంది: పవన్‌కల్యాణ్

మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని.. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై ప్రజావిశ్వాసం: లోకేశ్

ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న ప్రజా విశ్వాసానికి బిహార్‌లో ఎన్డీయే గెలుపు నిదర్శనమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

నాగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో కొనకళ్ల నారాయణరావు తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. నగరంలోని ఖొజ్జిల్లిపేట నాగేశ్వరస్వామి ఆలయం, గొడుగుపేట శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాల ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా లంకిశెట్టి నీరజ, సభ్యులు గడ్డం చినశివయ్య, పెద్ది వెంకయ్య, పెనుగొండ శ్యామలాదేవి, కొల్లూరి త్రివేణి, సిద్ధాబత్తుల రంగదాసు, స్వర్ణ లక్ష్మీనరసింహ మహదేవ శ్రీనివాసమూర్తి, పేటేటి మౌనిక, చెరుకూరి లక్ష్మీ, తిలకచూరి రాజ్యలక్ష్మిలు ప్రమాణ స్వీకారం చేశారు. వేణుగోపాలస్వామి ఆలయ ఛైర్మన్‌గా ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, సభ్యులు కేసన వీరవెంకట కోటేశ్వరమ్మ, జూపూడి శాంతకుమారి, మజ్జి పాండురంగారావు, తమ్మన హేయకుసుమ, కొమ్ము మధు, క్రొవ్విడి సీతారావమ్మ, లుక్కా నాంచారయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు.

అంధులకు రూ.1.20 లక్షల వితరణ

సంస్థ ప్రతినిధులకు నగదు అందిస్తున్న సాబుజాన్, ఝాన్సీ సాబు

స్నేహా ఫౌండేషన్‌కు రూ.70వేలు అందజేస్తున్న శాంతినికేతన్ కరస్పాండెంట్ ముఖేష్, ఉపాధ్యాయులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు అంధుల కోసం రూ.1.20 లక్షలు వితరణ చేసి మానవతను చాటారు. పాఠశాల డైరెక్టర్ సాబు జాన్, హెచ్ఎం ఝాన్సీరాణి పిలుపు మేరకు అంధుల కోసం విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఆ మొత్తాన్ని శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్నేహా స్కూల్ ఫర్ బ్లైండ్ సంస్థ వారికి అందించారు. సంస్థ ప్రతినిధి ఎన్.కుమార్ పాఠశాల వారికి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీపురం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: స్నేహా బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు రూ.70వేలను శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి ముఖేష్‌కుమార్, విద్యార్థులు శుక్రవారం అందజేశారు.

పోలాటితిప్ప (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఎనిమిదేళ్ల మోకా హర్షకు మైత్రీ ఫౌండేషన్ శుక్రవారం రూ.10వేల సాయం అందించింది. మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుకుమార్, గౌరవాధ్యక్షుడు ఎ.ఆర్.కె.ప్రసాద్, ఫుడ్ కమిటీ ఛైర్మన్ అనిల్ పాల్గొన్నారు.

భరోసా ఇద్దాం.. బాలలను సంరక్షిద్దాం

గూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో ఆకట్టుకున్న చిన్నారులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: బాలలకు భరోసా ఇద్దాం... సంరక్షిద్దాం అంటూ పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పాఠశాలలతో పాటు వివిధ సంస్థల ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాసదన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జడ్జి జి.గోపి ప్రసంగించారు. బాలలకు అండగా అనేక చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆకాంక్షను గుర్తించి అన్నివిధాలుగా ప్రోత్సహించాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. న్యాయమూర్తులు బాబూనాయక్, కేవీఆర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ● సన్‌స్టార్‌స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. స్టార్ విద్యా సంస్థల డైరెక్టర్లు పి.శ్రీరామ్, అయ్యప్పస్వామి తదితరులు పాల్గొన్నారు. కేంద్రియ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ ఆసిఫ్‌హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పోడు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: నేటి బాలబాలికలే రేపటి మార్గదర్శకులని, చిన్నారులంతా చక్కగా చదివి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం నిడమర్రు పంచాయతీ పోడు గ్రామ సమీపంలోని న్యూహారిజన్స్ సేఫ్‌హోమ్‌లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో కాగిత మాట్లాడారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న జిల్లా జడ్జి గోపి

పెడన: విశ్వభారతి పాఠశాలలో చిన్నారులు, ఉపాధ్యాయుల వేడుకలు

పోడు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

● నగరంలోని బస్టాండ్ కూడలి నుంచి జిల్లా కోర్టు సెంటరుకు వెళ్లే దారిలో ప్రధాన రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో రాకపోకలకు ఆటంకంగా మారుతోంది. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ● నగరంలోని సుకర్లాబాదలో రోడ్డు పక్కన డ్రెయిన్‌లో మేట వేసుకుపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. ఆ ప్రాంతవాసులు సమస్యను మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

పెడనగ్రామీణం, న్యూస్‌టుడే: ? గురివిందగుంట గ్రామంలో పారిశుద్ధ్యం సక్రమంగా అమలు కావడం లేదు. క్లాప్ మిత్ర చెత్త సేకరించడం లేదు. **- స్థానికులు** ✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- నాగిరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో**

స్వచ్ఛమైన నీరు అందించండి

బంటుమిల్లి: పెందుర్రులో జలజీవన్ మిషన్‌లో భాగంగా సుమారు రూ.45లక్షలతో పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకరాలేదని సీపీఎం నాయకులు శుక్రవారం సచివాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వీఆర్‌వో సుదర్శన్‌కు వినతి పత్రం అందించారు. వెంటనే జలజీవన్ మిషన్‌లో భాగంగా చేసిన అభివృద్ధి పనులను వాడుకలోకి తీసుకొచ్చి స్వచ్ఛమైన నీరు అందించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థ పాత్ర కీలకం

మచిలీపట్నం (గొడుగుపేట),న్యూస్‌టుడే: రైతులకు సేవలు అందించడంలో సహకార వ్యవస్థ పాత్ర కీలకమైందని కేడీసీసీ బ్యాంకు సీఈవో ఎ.శ్యామ్‌మనోహర్ అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కేడీసీసీ బ్యాంకులో సీఈవో సహకార జెండా ఆవిష్కరించారు. జిల్లా సహకార శాఖ కార్యాలయంలో డీసీవో కె.చంద్రశేఖరరెడ్డి సహకార జెండా ఆవిష్కరించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా గ్రంథాలయంలో నెహ్రూ, అయ్యంకి చిత్రపటాలకు నివాళులర్పిస్తూ..

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థలో చేపట్టిన కార్యక్రమంలో కార్పొరేటర్ మరకాని సమతాకీర్తి, తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, బ్రాహ్మణకార్పొరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, ప్రముఖ కవి చింతలపాటి గోపాలకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత జవహర్‌లాల్‌నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటానికి నివాళులు అర్పించారు.

బిహార్‌లో ఎన్డీఏ విజయంపై సంబరాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీఏ కూటమి మళ్లీ విజయం సాధించడంపై కోనేరుసెంటరులో శుక్రవారం కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణసంచాపేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, భాజపా రాష్ట్ర నాయకులు పంతం వెంకటగజేంద్రరావు, నాయకులు కూనపరెడ్డి శ్రీనివాస్, పుప్పాల రాము, నాగలింగం అయోధ్యరామయ్య, శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న కిషోర్‌కుమార్ తదితరులు

తుపాను బాధితులకు ఎల్ఐసీ ఉద్యోగుల సాయం

మేకావానిపాలెం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా మేకావానిపాలెం, నవీన్‌మిట్టల్ కాలనీల్లో దెబ్బతిన్న నిరుపేద కుటుంబాలకు ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం శుక్రవారం నిత్యావసర సరకులు, గృహోపయోగ వస్తువులు, బియ్యం, దుప్పట్లు, టవల్స్ అందించింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మచిలీపట్నం ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ జి.సుధాకరబాబు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐసీఈయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, యూనియన్ నాయకులు డి.వాసు, వై.స్వామినాథ్, ఎ.మల్లిఖార్జునప్రసాద్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వేము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులతో టాయిలెట్ కాంప్లెక్స్

పెడన, న్యూస్‌టుడే: బల్లిపర్రు డా.అంబేడ్కర్ బాలికల గురుకులంలో రూ.40లక్షల సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన టాయిలెట్ బ్లాక్ పనులను శుక్రవారం ప్రారంభించారు. దాదాపు 600 మంది బాలికలు ఉన్న ఈ గురుకుల అభివృద్ధికి ప్రభుత్వం దశలవారీగా నిధులు విడుదల చేస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద ఒక సంస్థ నిధులు విడుదల చేసింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సిఫార్సుతో మండల ఇంజినీరింగ్ అధికారులు గురుకులంలో టాయిలెట్ బ్లాక్ నిర్మిస్తున్నారు.

సంతకాల సేకరణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వైకాపా పెడన నియోజకవర్గ కన్వీనర్ ఉప్పాల రాము శుక్రవారం బంటుమిల్లితో పాటు పలు గ్రామాల్లో కోటి సంతకాల సేకరణలో భాగంగా పర్యటించారు. ఈ మేరకు స్థానికుల నుంచి సంతకాలు సేకరించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. మండల కన్వీనర్ ముత్యాల నాగేశ్వరరావు, ఎంపీపీ వెలివెల చిన్నబాబు, ఎంపీటీసీ సభ్యుడు కమాల్ బాషా పాల్గొన్నారు.

PUBLIC NOTICE

నా క్లయింట్ అయిన ఎలిగారపు గాన మురళీకృష్ణ, S/o లేటు హనుమంతరావు, R/o భవానీపురం, విజయవాడ, NTR జిల్లా వారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ది. 27-11-2024వ తేదీన ఆస్తి ఆసామి అయిన సాక్షి సాంబశివరావుగారి వద్ద నుంచి కొంత సొమ్ము చెల్లించి విక్రయ అస్వాధీన బయానా అగ్రిమెంటు వ్రాయించుకొనుట జరిగినది. దర్మిలా ఆస్తి యజమాని కురదల సొమ్ము తీసుకుని నా క్లయింటు పేరున రిజిస్ట్రేషన్ చేయుటకు జాగు చేయడంవలన నా క్లయింటు ఆస్తి రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తన న్యాయవాది ద్వారా ది. 4-11-2025వ తేదీన లీగల్ నోటీసు పంపియున్నారు. దర్మిలా దావా దాఖలు చేయటానికి సిద్ధంగాయున్నారు. ఈలోపు ఆస్తి యజమాని సదరు ఆస్తిని ఇతరుల పేరున రిజిస్ట్రేషన్ మార్పు చేసే ప్రయత్నం చేయుచున్నట్లు తెలియవచ్చినది. సదరు రిజిస్ట్రేషను మార్పు జరిగినా లేక క్రయము జరిగినా సదరు ట్రాన్సాక్షన్లు నా క్లయింటు హక్కులను బంధించవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఈడేపల్లి డోర్ నెం. 14/196నందు గల డాబా ఇల్లు మరియు 78 చ॥గ॥ల స్థలమునకు **హద్దులు: తూర్పు:** సూరి దేవుడమ్మ స్థలం, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** కట్టా సుబ్రహ్మణ్యం గారి స్థలం, **ఉత్తరం:** మోలె ధనలక్ష్మి గారి స్థలం.

ఇట్లు **పేర్ని సురేష్‌బాబు,** న్యాయవాది,
మచిలీపట్నం, Cell: 93464 22969
మచిలీపట్నం, తేది: 14-11-2025

ప్రథమ వర్ధంతి

మాకు అత్యంత ఆప్తులు,
మా శ్రేయోభిలాషి, సేవాతత్పరులు,
మనసున్న మంచి మనిషి
కీ॥శే॥ సాధు మాల్యాద్రి గారు
మన నుండి దూరమై నేటికి ఒక సంవత్సర కాలం గడిచిననూ వారితో గడిపిన జ్ఞాపకాలు మరువలేకున్నాం. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

కీ॥శే॥ సాధు మాల్యాద్రి గారు
సుధ గోల్డ్ కవరింగ్ ఇండస్ట్రీస్, మచిలీపట్నం

K. రమేష్‌కుమార్
RRR®
Five Metal Jewellery
Since : 1992
మచిలీపట్నం. సెల్ : 99087 88613

మళ్లీ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ అనుబంధం

- కీలక ఒప్పందంపై రెండు దేశాల సంతకాలు
- ప్రభుత్వోద్యోగులు, మానవ వనరులకు సింగపూర్ శిక్షణ

విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు సింగపూర్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుస్థిర పట్టణాభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆర్టీజీ, రియల్‌టైమ్ ఎకనమిక్ గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి అంశాల్లో ఏపీకి సింగపూర్ ప్రభుత్వం సహకరిస్తుంది. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడిదారుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం సమక్షంలో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి లోకేశ్... సింగపూర్ వాణిజ్యం, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పందపత్రాల్ని శుక్రవారం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సింగపూర్ ప్రభుత్వం శిక్షణ ఇస్తుంది. ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన స్టీరింగ్ కమిటీకి లోకేశ్, గాన్ సో హాంగ్ సారథ్యం వహిస్తారు. చంద్రబాబు, షణ్ముగం సలహాదారులుగా ఉంటారు. 2014-19 మధ్య రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ కన్సార్షియంను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేధించి రాష్ట్రం నుంచి తరిమేసింది. అప్పట్లో సింగపూర్‌కి ఎదురైన చేదు అనుభవాన్ని బట్టి ఆ దేశం మరోసారి ఏపీవైపు చూస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ చంద్రబాబుపై భరోసాతో... ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సింగపూర్ సిద్ధమైంది. పెట్టుబడిదారుల సదస్సుకు రెండో పెద్ద బృందం సింగపూర్ నుంచే వచ్చింది.

సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న మంత్రి లోకేశ్, సింగపూర్ మంత్రి గాన్ సో హాంగ్

సింగపూర్ వస్తోంది
సీఎం చంద్రబాబు

'సింగపూర్ ప్రభుత్వం మళ్లీ వస్తోంది. వారితో ఎంవోయూ కుదుర్చుకుంటున్నాం. ప్రపంచ బ్యాంకు ద్వారా వారు మళ్లీ వస్తున్నారు. వారు అమరావతికి సాయం చేయడానికే కాదు.. రాష్ట్రం మొత్తానికి మార్గదర్శకంగా ఉంటారు. సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పాలనా విధానాలపై వారు మార్గదర్శనం చేస్తారు' అని జాతీయ పత్రికలు ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు చెప్పారు.

జూబ్లీహిల్స్ 'హస్త'గతం

(మొదటి పేజీ తరువాయి)


జూబ్లీహిల్స్‌లో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో భట్టి, పొన్నం తదితరులు

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఆధిక్యంతో భారాస అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారాస నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

తొలిరౌండ్ నుంచి పైచేయి'

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు సరికొత్తగా 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. తుది ఫలితం వెల్లడయ్యే సరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారాస కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారాస ఉప ఎన్నికలో కోల్పోయింది.

పోరాడి ఓడిన భారాస

జూబ్లీహిల్స్‌లో భారాసకు మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరపున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారాసలో చేరారు. తర్వాత 2018, 2023ల్లో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. ఏడు డివిజన్లలో ఐదు భారాస, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారాస సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారాసకు తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేల్లోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారాస గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారాస తరపున కేటీఆర్ అన్నీ తానై ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. దీపక్‌రెడ్డి తరపున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. తమ పార్టీ.. భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం రూ.10వేల డిపాజిట్ గల్లంతైంది.

ఈ గెలుపు... బాధ్యతను మరింత పెంచింది: తెలంగాణ సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించిందని కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే...

మొత్తం ఓట్లు	4,01,365	
ఈవీఎంలలో పోలైనవి	1,94,631	(48.49శాతం)
పోస్టల్ ఓట్లు	101	
ఇందులో చెల్లనివి	5	
కాంగ్రెస్	98,988	(50.83%)
భారాస	74,259	38.13%
భాజపా	17,061	8.76%
స్వతంత్రులు	1,608	0.83%
నోటా	924	0.47%
ప్రజాస్వామ్య పార్టీల కూటమి	232	0.12%
ఇతరులు	1,655	0.85%

ఎన్డీయే ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం, నేతల మధ్య సమన్వయ లోపంవల్ల విపక్ష కూటమి చతికిలపడింది. లోక్‌సభ ఎన్నికల్లో కొంత వెనుకంజ తర్వాత హరియాణా, మహారాష్ట్ర, దిల్లీల్లో ప్రభంజనం.. తాజాగా బిహార్‌లో మన విజయం ఎన్డీయేకు సరికొత్త ఉత్తేజాన్నిచ్చినట్లయింది.

- బిహార్‌లోని 9 రీజియన్లలోనూ ఎన్డీయే కూటమి భారీ విజయాలను నమోదు చేసింది. ముస్లింల ప్రాబల్యమున్న సీమాంచల్‌లాంటి ప్రాంతాల్లోనూ ఎన్డీయే మట్టికరిపించింది. ముస్లిం-యాదవ్‌ల సమీకరణాన్ని నమ్ముకున్న మహాగఠ్‌బంధన్ ఆ వర్గాలకు పట్టున్న చోట్లా పాగా వేయలేకపోయింది.
- ఈ ఎన్నికల్లో ఎన్డీయే తలకెత్తుకున్న మహిళ-యువత (ఎం-వై) సూపర్‌హిట్‌గా నిలిచింది. ఆర్జేడీ పాయ్యలా ముస్లిం-యాదవ్ (ఎం-వై) అట్టర్ ఫ్లాప్ అయింది.
- ఎన్డీయే విజయంతో బిహార్‌లోని పట్నాలో, దేశ రాజధాని దిల్లీలో ఆయా పార్టీల సంబరాలు అంబరాన్నంటాయి. నీతీశ్ నివాసంవద్ద 'టైగర్ అభీ జిందా హై' అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఆయన ఇంకా అలసిపోలేదని, పాలించే సత్తా ఇంకా ఉందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.
- 32 సీట్లలో పోటీ చేసిన ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీ ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో ఆర్జేడీని దెబ్బతీసినట్లు తెలుస్తోంది.

ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపూర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 చోట్ల గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ ఘోరంగా 6 చోట్ల గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన లెఫ్ట్ పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుటుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వరీ హజారీ, సంజయ్ సరావగి, మైథిలి ఠాకూర్

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహబ్, సందీప్ సౌరవ్.

పార్టీల వారీగా గెలుపొందిన సీట్లు

భాజపా:	89 (20.08%)
జేడీయూ:	85 (19.25%)
ఆర్జేడీ:	25 (23%)
ఎల్జేపీ:	19 (4.97%)
కాంగ్రెస్:	6 (8.71%)
ఎంఐఎం:	5 ((1.85%)
హెచ్ఏఎం:	5 (--)
ఆర్ఎల్ఎం:	4 (--)
సీపీఐ (ఎంఎల్)(లిబరేషన్):	2 (2.84%)
ఇండియన్ ఇంక్లూసివ్ పార్టీ:	1 (--)
సీపీఎం:	1 (0.60%)
బహుజన్ సమాజ్‌పార్టీ:	1 (1.62%)
నోటా:	(1.81%)

పట్నాలో భాజపా మద్దతుదారుల విజయోత్సాహం ★ పట్నాలో విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

- జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10 శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

- 125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరిట దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.
- దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని మోదీ ప్రచారం చేయడం కలిసివచ్చింది.
- ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు అసంఘటిత రంగంలో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.
- హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతో పాటు మరికొన్నింటిని అమలు చేస్తామని ప్రకటించిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ఆయన హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.
- మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది. రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

బిహార్‌లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకం: చంద్రబాబు

ఈనాడు, అమరావతి: బిహార్‌లో ఎన్డీయే ఘనవిజయం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రగతిశీల పాలనా సామర్థ్యంపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని 'ఎక్స్' వేదికగా కొనియాడారు.

మోదీపై ప్రజా విశ్వాసం రుజువైంది: పవన్‌కల్యాణ్

మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారు.. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై ప్రజావిశ్వాసం: లోకేశ్

ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న ప్రజా విశ్వాసానికి బిహార్‌లో ఎన్డీయే గెలుపు నిదర్శనమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే డీసీఎం బాధ్యతల స్వీకరణ

కమలాకరబాబు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజనల్ కమర్షియల్ మేనేజరు(డీసీఎం)గా కె.కమలాకరబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరులో డీసీఎంగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో విజయవాడ ఏసీఎంగా పని చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సంజయ్‌కు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: ఐపీఎస్ అధికారి సంజయ్‌కు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో రిమాండ్ ముగియనుండడంతో అనిశా అధికారులు సంజయ్‌ను న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. ఈనెల 24 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు ఆదేశాలు ఇచ్చారు. తర్వాత విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. సీఐడీ, అగ్నిమాపక శాఖలో పనిచేసిన సమయంలో అక్రమాలకు పాల్పడిన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ ఆగస్టు, 26న ఏసీబీ కోర్టులో లొంగిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

బాలాజీ గోవిందప్ప బెయిల్ షరతుల సడలింపు పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో తన బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు బాలాజీ గోవిందప్ప వేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ప్రాసిక్యూషన్ కౌంటర్ వేసేందుకు ఈనెల 19వ తేదీకి వాయిదా పడింది. సిట్ అధికారులు సీజ్ చేసిన కారు తమ సంస్థకు చెందిదనీ.. సత్యం ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ పిటిషన్ వేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ విచారణను 19కి కోర్టు వాయిదా వేసింది.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025, డిసెంబరులో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తేనెటీగల పెంపకం, సేంద్రియ వ్యవసాయం కోర్సుల్లో ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు నవంబరు 30 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www.angrau.ac.in వెబ్‌సైట్‌ని చూడాలన్నారు. 90632 19959, 80960 85560 నంబర్లలో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల్లోపు సంప్రదించాలని సూచించారు.

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

క్యూలైన్లో దర్శనానికి బారులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తికమాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచి భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు కిటకిటలాడాయి. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాల్లో భక్తుల వాహనాలు నిండిపోయాయి. దీంతో భక్తులు కెనాల్ రోడ్డులో వాహనాలు నిలిపి కనకదుర్గానగర్ లిఫ్టు మార్గంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దర్శనానికి 60 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు భావిస్తున్నారు. మధ్యాహ్నం అమ్మవారికి 12.15 గంటలకు నివేదన సమర్పించిన తర్వాత 2.30 గంటల వరకు వీఐపీ టికెట్ల విక్రయాలు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నిలిపివేశారు. భక్తుల రద్దీ తగ్గిన తర్వాత అనుమతించారు.

8వ వేతన సంఘంపై ఉద్యోగుల అసంతృప్తి

ఏఐఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా

సమావేశంలో శివగోపాల్ మిశ్రా. శంకరరావు, శ్రీనివాసరావు, గుప్తా తదితరులు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: 8వ వేతన సంఘం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నిబంధనలపై రైల్వే ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఏఐఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ 55వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాన్ కంట్రిబ్యూటరీ, ఫండెడ్ వంటి పదాలను ఉపయోగించడం ద్వారా పింఛనును ఉద్యోగి హక్కుగా కాకుండా ప్రభుత్వంపై ఏర్పడే భారంగా దృష్టితో చూసే పరిస్థితి ఉందని ఇది ఉద్యోగ విరమణ చేసిన వారిలో ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. 8వ వేతన సంఘాన్ని ఈ ఏడాది 2025 జనవరిలో ఏర్పాటు చేసినప్పటికీ నియమ, నిబంధనలను మాత్రం 11 నెలల తరువాత ప్రకటించడం విచారకరమన్నారు. తుది నివేదికతో సంబంధం లేకుండా వేతనాలు, అలవెన్స్‌లు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి తేవాలని కోరారు. రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రకారం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను మంజూరు చేసినా ఐదేళ్లు ఆలస్యం జరిగిందని క్యాబినెట్ ఆమోదం పొందినప్పటికీ ఇప్పటి వరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టి పెట్టాలని కోరారు. ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని వందేభారత్ చెప్పారు. మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకరరావు మాట్లాడుతూ.. ట్రాక్ మెయింటెనర్, పాయింట్స్‌మెన్ క్యాడర్‌లకు రూ.4200 గ్రేడ్ పే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ కార్యదర్శి లీల, రామగుప్తా, జి.ఎన్.శ్రీనివాసరావు, జి.ఉదయ్‌భాస్కర్, టి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పదోన్నతుల తికమక!

ఖాళీలు చూపకపోవడంపై సంఘాల్లో కినుక

ఈనాడు - అమరావతి

ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి సర్కారు పదోన్నతుల వరమిచ్చింది. అయితే.. క్షేత్రంలో పదోన్నతుల ప్రక్రియ విషయంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. పదోన్నతుల వల్ల కింది స్థాయి కేడర్లలో ఖాళీ అయిన స్థానాల భర్తీపై స్పష్టత కొరవడటంతో సమస్య ఉత్పన్నమైంది. కేంద్ర కార్యాలయం ఖాళీ చూపమని ఆదేశించినా.. జిల్లా అధికారులు తమకు ఆదేశాలు రాలేదని దాటేస్తున్నారని సంఘాల సభ్యులు పెదవి విరుస్తున్నారు.

ప్రమోషన్లకు అనాసక్తి...

ఉమ్మడి జిల్లాలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (టీఐ3) నుంచి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్(టీఐ2)కి పదోన్నతి రావడంతో 12 టీఐ3 పోస్టులు ఖాళీ అవుతున్నాయి. పదోన్నతులతో సంబంధం లేకుండా గతం నుంచి 22 పోస్టులు ఖాళీ ఉన్నాయి. మొత్తంగా 34 పోస్టులు ఖాళీ అవుతున్నాయి. అలాగే టీఐ2 నుంచి ఎస్‌టీఐగా జిల్లాలో 10 మంది పదోన్నతి పొందారు. ఈ స్థానాల భర్తీపై అస్పష్టత ఉంది. పదోన్నతి వచ్చిన ఉద్యోగుల ఖాళీలు చూపక పోవడంతో ఖాళీలపై స్పష్టత లేక.. ఒకవేళ పదోన్నతిపై బదిలీ అయితే ఎంత దూరం వెళ్లాలో తెలియక చాలా మంది ప్రమోషన్లకు సైతం అన్ విల్లింగ్ ఇచ్చారు.

విధులకు ఇబ్బంది...

- జగ్గయ్యపేట డిపోలో ముగ్గురు టీఐ3 ఉద్యోగులు ఉండగా తాజాగా వారిలో ముగ్గురికి టీఐ2గా పదోన్నతులు వచ్చాయి.
- విజయవాడ బస్టాండ్‌లో ఇదే స్థాయి ఉద్యోగులు ఐదుగురు ఉంటే పదోన్నతుల తర్వాత రెండు ఖాళీలు వచ్చాయి.
- టీఐ3లు డిపోల్లో ఎర్నింగ్స్, ఆదాయం బ్యాంకుల్లో జమ, బస్సుల ఆయిల్ నిర్వహణ, ఉద్యోగుల సెలవులను బట్టి డ్యూటీ చార్ట్ తయారీ వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ పోస్టులు ఖాళీ అయినా భర్తీపై స్పష్టత లేక విధులకు ఇబ్బంది కలుగుతుందనేది సంఘాల నాయకుల మాట.
- తాత్కాలిక బాధ్యతలు ఎవరికైనా అప్పగించినా పూర్తిగా ఆ విధులకు న్యాయం జరగదని వాపోతున్నారు.
- ఈ అంశంపై ఆర్టీసీ అధికారులను వివరణ అడిగేందుకు చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పుస్తక ప్రదర్శనలో నారాయణమూర్తి, ఇంతియాజ్, మనోహర్‌నాయుడు తదితరులు

విజయవాడ(గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సినీనటుడు ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను నారాయణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణాజిల్లా పూర్వపు కలెక్టర్ ఎ.ఎం.డి.ఇంతియాజ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ పెద్ద పీట వేస్తోందని, జాతీయ పుస్తక వారోత్సవాల్లో పిల్లలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పుస్తక మహోత్సవ కమిటీ అధ్యక్షుడు మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు, పెద్దలకు కావాల్సిన అన్నిరకాల పుస్తకాలు లభ్యమవుతాయని, ఈ సందర్భంగా అన్ని పుస్తక దుకాణాల్లో 10 శాతం తగ్గింపు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు జె.ప్రసాద్, సహాయ కార్యదర్శి ఎ.బి.ఎస్.సాయిరామ్, కోశాధికారి కె.రవి, సభ్యులు గోళ్ల నారాయణరావు, వి.శ్రీనివాస్, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ ఆంజనేయులు

అఖిలభారత సహకార వారోత్సవాలు ప్రారంభం

చిట్టినగర్: సమష్టి కృషి, పారదర్శకత, పరస్పర నమ్మకం విలువలతోనే సహకార వ్యవస్థ బలపడుతుందని కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయ డెయిరీలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో ఈ వ్యవస్థలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు మాట్లాడుతూ.. నిజమైన సహకార భావాలతో నడిచే సంస్థ విజయ డెయిరీలో ఈ వారోత్సవాలు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎం.డి. కొల్లి ఈశ్వరబాబు, అఖిల భారత సహ సంపర్క్ ప్రముఖ్ అడ్డూరి శ్రీనివాసరావు, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, సమన్వయకర్త నరసయ్య పాల్గొన్నారు.

పేదల ఉసురు తీసిన ప్రహరీ

ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఇంటి ముందున్న సిమెంటు రోడ్డుపై కూర్చున్న నిరుపేదలపై ప్రహరీ పడడంతో ఇద్దరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదురు ఎస్సీ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. ఎస్సీ కాలనీలో డ్రెయిన్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. దీంతో సిమెంటు రోడ్డు పక్కన డ్రెయిన్ నిర్మించేందుకు గుత్తేదారుడు గురువారం జేసీబీతో బారుగా గుంత తవ్వించారు. కాలనీకి చెందిన కోట చంటి హైదరాబాద్‌లో ఉంటారు. ఆయన ఇంటి ప్రహరీ పక్కన కూడా జేసీబీతో తవ్వి మట్టి తొలగించారు. గోడకు భూమిలో పునాది లేకపోవడంతో పట్టు లేదు. గ్రామంలోనే వేరే ప్రాంతంలో ఉంటున్న కలపాల స్వరాజ్యం(65) కుమార్తె మేరీమాత ఇంటికి వచ్చారు. స్వరాజ్యం.. అదే కాలనీకి చెందిన ఆకుల ఏసు (46), పోయల తిరుపతమ్మలతో కలిసి చంటి ఇంటి ఎదురుగా సిమెంటు రోడ్డుపై కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా గోడ కూలి వారిపై పడింది. వెంటనే స్థానికులు గోడ శిథిలాల కింద ఉన్నవారిని బయటికి తీశారు. అప్పటికే స్వరాజ్యం మృతి చెందారు. తీవ్ర గాయాలైన ఏసును గ్రామ సర్పంచి నక్కా మేరీ కమలమ్మ భర్త సుధాకర్ కారులో నందిగామ వైద్యశాలకు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. తిరుపతమ్మకు గాయాలవ్వగా తొలుత నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు.. అనంతరం విజయవాడలో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనా స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అర్జున్, తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను పరిశీలించారు. మృతదేహాలను నందిగామ శవాగారానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన గోడ

మృతుడు ఏసు

స్వరాజ్యం (పాతచిత్రం)

ఎస్సీ కాలనీలో విషాదం : రోజువారీ కూలి పనులతో జీవనం సాగిస్తున్న కుటుంబాల్లో జరిగిన ఈ ప్రమాదంతో కాలనీలో విషాదం అలుముకుంది. స్వరాజ్యం, ఏసులు పనికి వెళ్తేనే ఇల్లు గడుస్తుంది. స్వరాజ్యానికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లలందరికీ వివాహాలయ్యాయి. కుమార్తె, కుమారుడు గుమ్మడిదురులోనే ఉంటున్నారు. వీరిలో కుమార్తె మేరీమాత దివ్యాంగురాలు. మరో ఇద్దరు ఖమ్మంలో ఉంటారు. కుమార్తె ఇంటికి వచ్చిన కాసేపటికే గోడ కూలి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ☛ గ్రామానికి చెందిన ఏసుకు భార్య లక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పిల్లలకు వివాహాలు అయ్యాయి. వీరంతా రోజువారీ కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఏపీ ప్రభుత్వ వైద్యుల నూతన సంఘ ఎన్నిక

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ వైద్యుల నూతన సంఘ ఎన్నిక శుక్రవారం సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో నిర్వహించారు. సంఘ అధ్యక్షురాలిగా డా.ఎస్.జ్యొలిత, తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డా.జగన్మోహన్‌రావు వ్యవహరించారు.

(c) eenadu

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 15న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

సమయం: ఈ నెల 15న (శనివారం) సాయంత్రం 5.30 గంటలకు
స్థలం: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గన్నవరం

– గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, కానూరులో ఈ నెల 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు..

★ 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ★ ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ★ ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ★ పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ★ మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ★ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ★ **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : నవంబరు 17**

సమయం: ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

నమోదు కొరకు: 91549 91113

దివ్యమైన సాయం.. అందుకో నేస్తం..

స్వయంఉపాధి పొందుతున్న దివ్యాంగులతోపాటు వారిలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కూటమి ప్రభుత్వం మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఉచితంగా అందించనుంది. రెండు కాళ్లు సహకరించక అలాంటి వాళ్లు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నెల 25వ తేదీలోగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు

- ఇబ్రహీంపట్నంగ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

అర్హతలు: 70 శాతం వైకల్యం ఉన్నవారు. రెండు చేతులు బలంగా ఉండి 18 నుంచి 45 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారు, తెల్లరేషన్ కార్డు ఉండి ఏడాదికి రూ.3 లక్షలు కుటుంబ ఆదాయం మించని వాళ్లు, రవాణాశాఖ నిబంధనల మేరకు డ్రైవింగు లైసెన్సు పొందిన వారు, గతంలో మూడు చక్రాల మోటారు సైకిళ్లను పొందనివారు.

సమర్పించాల్సిన పత్రాలు: పదో తరగతి మార్కుల జాబిత, ఆధార్‌కార్డు, సదరం, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పింఛను పుస్తకం, స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగానికి సంబంధించిన అనుభవపత్రం, వైకల్యం ఫొటో, వెబ్‌సైట్‌లో పేర్కొన్న స్వీయ ధ్రువీకరణ పత్రాలు.

70%

జిల్లాలో 70 శాతం పైబడిన వైకల్యం కలిగిన వారు 35,159 మంది, డిగ్రీ ఆపైన చదువుతున్న వారు: 1680 మంది ఉన్నట్లు సంక్షేమ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అర్హులైన విభిన్న ప్రతిభావంతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి వి.కామరాజు సూచించారు.

ఉందో వ్యూహం.. కావాలి లౌక్యం!

ట్రాఫిక్ చక్కదిద్దే ప్రత్యామ్నాయ మార్గాలు పుష్కలం ✦ దారుల విస్తరణపై ఉమ్మడిగా కదిలితేనే ఫలితం...

ఈనాడు, అమరావతి

నగర ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ఉపయోగపడే పలు ప్రత్యామ్నాయ రహదారులు ఉన్నా పోలీసులు దృష్టి సారించడం లేదు. దీంతో రద్దీ సమయాల్లో ముఖ్య కూడళ్లు పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై వాహనదారులకు అవగాహన కల్పించ లేకపోతున్నారు. తూతూమంత్రంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో సమస్య అపరిష్కృతంగా ఉండిపోతోంది. నగరపాలిక, పోలీసు, ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయం లేమే ఇందుకు కారణం. ఉమ్మడిగా సర్వే చేసి, పరిష్కార మార్గాలు వెతికితేనే ఫలితం ఉంటుంది.

మహాత్మాగాంధీ రోడ్డులో...

నగరానికి నిత్యం వాహన తాకిడి ఇలా..

హైదరాబాద్	8,500
గుంటూరు	14,000
ఏలూరు	12,000
మచిలీపట్నం	7,500

సహనానికి పరీక్ష.. మహానాడు కూడలి

నోవాటెల్ హోటల్ వద్ద పైవంతెన ముగుస్తోంది. దీంతో పకీరుగూడెం వద్ద వంతెన ఎక్కుతున్న వాహనాలు మహానాడు జంక్షన్ వద్ద బారులు తీరుతున్నాయి. వెరసి నాలుగు వైపుల వాహనాలు పెద్దఎత్తున ఆగిపోతున్నాయి. తద్వారా ఈ కూడలి దాటాలంటే కనీసం 15 నిమిషాలు వేచి చూడాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సహనానికి పరీక్షే. మహానాడు సర్కిల్‌పై ఒత్తిడి తగ్గించే ప్రత్యామ్నాయ దారులున్నాయి. వాటిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించి, అటు వాహనాలను మళ్లిస్తేనే ఉపశమనం. ఇక్కడి నుంచి ఎనికేపాడు వరకు మరో వంతెన ప్రతిపాదన ఉన్నా ఎన్‌హెచ్‌ఏఐ ఉపసంహరించుకుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సిందే.

నిర్లక్ష్యమేల?

నగర శివారులో రహదారుల విస్తరణను సీఆర్‌డీఏ ప్రారంభించింది. అప్పటి వరకు జాతీయ రహదారికి ఇరువైపులా నిలిపేసిన రోడ్లను గుర్తించి వినియోగించుకోవాలి. తద్వారా మహానాడు కూడలికి వాహనాలు రాకుండా నేరుగా వెళ్లే వీలుంది. నగరంలో అంతర్గత దారుల నుంచి గన్నవరం వైపు, బెంజి సర్కిల్ వైపు వచ్చి వెళ్లే వారికి ఉపయోగపడుతుంది.

అమ్మ కల్యాణ మండపం నుంచి ఈఎస్ఐ మీదుగా గుణదల వరకు సువిశాల దారి ఉంది. దీనిని రెండు వరుసలుగా విస్తరించాలి. ఈ మార్గాన్ని వాడేవారు తక్కువే. ఈ రోడ్డులో వస్తే.. నేరుగా గుణదల మీదుగా రామవరప్పాడు కూడలి వద్ద ఫ్లైఓవర్ ఎక్కి జాతీయ రహదారి ఎక్కే వీలుంది.

అనుసంధానిస్తే ఎంతో మేలు..

పటమట నుంచి వెళ్లేవారు బెంజిసర్కిల్ వచ్చి జాతీయ రహదారిపైకి వెళ్తున్నారు. ప్రత్యామ్నాయంగా హైటెన్షన్ రోడ్డు ఉపయోగపడుతుంది. ఇది పూర్తి విస్తరణకు నోచుకోలేదు. ఇక్కడి నుంచి బల్లెంవారి వీధి వరకు రోడ్డును పూర్తి చేసి అనుసంధానిస్తే మేలు. ఇవి పూర్తయితే బెంజి సర్కిల్ నుంచి రామవరప్పాడు వరకూ ప్రత్యామ్నాయమే.

ఇవ్వమనీ అడిగితే.. గట్టిగా బదులిచ్చేద్దాం..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

టోల్ ఫ్రీ: 1064
డీఎస్పీ 94404 46164, సీఐ 94404 46167

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు, ఉద్యోగులు ప్రతి చిన్న పనికి తమకేంటని చేయి తడపనిదే దస్త్రాలు ముట్టుకోవట్లేదు. చాలా మంది వారి చుట్టూ తిరగలేక విసిగిపోయి ఎంతోకొంత ముట్టజెబుతున్నారు. మరికొందరు బాధ్యతగా అవినీతి నిరోధక శాఖ (అనిశా)ను ఆశ్రయించి అవినీతి అధికారుల పనిపడుతున్నారు. ఇలా ప్రజలంతా అవగాహన పెంచుకొని ముందుకొస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిశా డీఎస్పీ సుబ్బారావు 'ఈనాడు'తో మాట్లాడారు.

ఈ శాఖల్లో: రెవెన్యూ, మున్సిపాలిటీ, విద్యుత్తు పంపిణీ, రిజిస్ట్రేషన్, ట్రెజరీ, ఇరిగేషన్ కార్యాలయాల ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి.

7 కేసుల నమోదు..

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ ఏడాది ఇప్పటికే ఏడు కేసులు నమోదవగా.. కొత్తగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సోదాల్లో కొన్ని అవకతవకలు తేలాయి. విచారణ పూర్తయితే మరికొన్ని కేసులు నమోదవుతాయి. మచిలీపట్నంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయంలో సీసీ త్రినాథ్, గుడివాడ డ్రైనేజీ కార్యాయంలో జి.శ్రీనివాస్, కంచికచర్ల తహసీల్దార్, నందిగామలో మున్సిపల్ అధికారి, విజయవాడలో వాణిజ్య పన్నుల శాఖలో అటెండర్, గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ అబ్బవరపు శ్రీనివాస్.. ఇలా ఏడుగురిపై కేసులు నమోదు చేశాం.

మహాసేనా.. ఆయుధాలిక్కడే

మచిలీపట్నం నుంచి పోర్చుగీసు, డచ్, ఫ్రెంచ్, బ్రిటీష్ తదితర దేశాలకు చెందిన పాలనతో పాటు వర్తక వ్యాపారాలు చేశారు. డచ్ దేశస్థుల ఆయుధాగారం.. బందరుకోట ప్రాంగణంలో పిరమిడ్ ఆకారంలో ఉంది. అప్పట్లో ఇలాంటివి చాలా ఉండేవట. ప్రస్తుతం ఒక మందుగుండు కొట్టు ఇప్పటికీ ఆనాటి చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ కనిపిస్తోంది. వీటిలో ఆయుధాలు నిల్వ చేసి సైనికులు కాపలా ఉండేవారు. డచ్, ఫ్రెంచ్ తదితర దేశస్థులు కూడా వీటిల్లోనే వాటిని ఉంచేవారు. ఇక్కడుండే సైనికులు సుదూరంలోని చర్యలను గమనిస్తుండేవారు. ఆయుధాగారం ప్రధాన గేటు వద్ద ఆ దేశపు జెండా ఎగురుతుండేది. దాని పక్కన ఓ లాంతరు వేలాడదీసేవారు. అది సముద్రంలో లంగరు వేసిన ఓడలకు కనిపిస్తూ ఉండేదట.

– మచిలీపట్నం కార్పొరేషన్



ఒంపుల వారధి.. సొగసుల తీరిది..

మలుపులు తిరుగుతూ నిర్మించిన కనకదుర్గమ్మ పైవంతెన ఒకవైపు.. మరో వైపు పరవళ్లు తొక్కే కృష్ణమ్మ.. మధ్యలో భవానీద్వీపం, లంక భూముల అందాలతో ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి. వీటితో పాటు కనకదుర్గమ్మ ఆలయం, గాంధీ కొండ, విజయవాడ రైల్వేస్టేషన్, ప్రకాశం బ్యారేజీ, కాంక్రీట్ వనంలా కొండ దిగువన భవనాలు.. ఇవన్నీ నగరానికి మరింత అందాన్ని అద్దినట్లు కనిపిస్తున్నాయి. విజయవాడ నగరానికి చెందిన పలువురు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయన్సర్లకు నగర అందాన్ని చిత్రీకరిస్తూ వందలాది వీడియోలు చేస్తున్నారు. వీటన్నింటినీ చిత్రీకరిస్తూ వారి పేజీల్లో పోస్టు చేస్తున్నారు. వారు పోస్టు చేసే వీడియోలకు వీక్షకుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. డ్రోన్ కెమెరాల సాయంతో కృష్ణానదిని, కొండ ప్రాంతాన్ని, బ్యారేజీ పరిసరాలు, వారధి తదితర ప్రాంతాలు చిత్రీకరిస్తున్నారు. విజయవాడ అంటే కృష్ణమ్మ, ప్రకాశం బ్యారేజీ అన్నట్లుగా వీడియోలు ఉంటున్నాయి.

- భవానీపురం, న్యూస్‌టుడే

అక్రమం అంతెత్తు.. అడగరు వీసమెత్తు..!

ఆదాయ వనరుగా అనుమతి లేని భవన నిర్మాణాలు ● ఓ ఎమ్మెల్యే పేరు చెప్పి వ్యాపారి వసూళ్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

అక్రమ కట్టడాలను అడ్డు పెట్టుకుని కొందరు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మధ్య నియోజకవర్గంలో ఇటుకల వ్యాపారి ఒకరు.. ఓ శాసనసభ్యుడి పేరుచెప్పి కొంతకాలంగా చెలరేగిపోతున్నాడు. మధ్య నియోజకవర్గంతో పాటు, పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాల యజమానుల నుంచి ఇతను రూ.లక్షల్లో దండుకుంటున్నాడు. ఇతడు అధికారులపై ఒత్తిడి తెచ్చి అనుమతి లేని అదనపు ఫ్లోర్లు ఎడాపెడా వేయిస్తున్నాడు. ఇతనికి తెలియకుండా, చెప్పకుండా ఎవరైనా అక్రమ కట్టడాలను చేపడితే వాటిని కూల్చి వేయించి, ఆపై అతడే కాసులు దండుకుని వాటిని పునర్నిర్మింపజేసేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నాడు. ❖ ఇతడు నియోజకవర్గంతో పాటు, పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ అక్రమ కట్టడం కనిపించినా.. ఇటుక, కంకర, ఇసుక తానే సరఫరా చేస్తానంటూ ఒత్తిడి తెస్తున్నాడు. ఒప్పుకోకపోతే ఆయా నిర్మాణాలను కూల్చి వేయిస్తున్నాడు. ఓ ప్రజాప్రతినిధి పేరిట భవన యజమానుల నుంచి రూ.లక్షల్లో దండుకుంటున్న ఇతడు.. తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఇతనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నా ఆ ప్రజాప్రతినిధి కిమ్మనడం లేదు.

అధికారులను బెదిరించి నిర్మిస్తున్న అక్రమ కట్టడం

❖ నక్కలరోడ్డులో వైకాపాకు చెందిన ఓ కో- ఆప్షన్ సభ్యుడితో ఇతడు జతకట్టి 6 అంతస్తుల భారీ అక్రమ నిర్మాణాన్ని చేపట్టాడు. అక్రమంగా అంతస్తులు వేయించినందున ఇతడు రూ.లక్షల్లో దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ❖ పశ్చిమంలోని భవానీపురానికి చెందిన ఓ వ్యక్తి అనుమతి లేకుండా పెంట్‌హౌస్ నిర్మించేందుకు యత్నించగా, ఇతడిని బెదిరించి రూ.3 లక్షలు దండుకున్నాడు.

అక్రమాలపై నివేదిక పంపుతాం..

నిజమే, ఓ వ్యాపారి మా అధికారులను కూడా బెదిరిస్తున్నాడని చెబుతున్నారు. అక్రమాలు, అక్రమ కట్టడాలపై ప్రభుత్వ ఉన్నతాధికారులు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు ఇప్పటికే పలు ఫిర్యాదులు వెళ్లడంతో పూర్తి వివరాలు పంపాలని కమిషనర్‌ను వారు ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలించి, వివరాలతో ప్రభుత్వ అధికారులు, డైరెక్టర్‌కు కమిషనర్ నివేదిక పంపనున్నారు.

- సంజయ్ రత్నకుమార్, చీఫ్ సిటీ ప్లానర్

చైతన్య రథం.. యువతకు సందేశం

హరియాణా రాష్ట్రం పానిపట్‌కి చెందిన ఈ యువకుడి పేరు దీపక్‌శర్మ. సేవాభావం, ఐక్యత, దేశభక్తి, పర్యావరణం, ఆరోగ్యం, సామాజిక అంశాలపై యువతకు అవగాహన కల్పిస్తూ 'ఆపరేషన్ సిందూర్- సంకల్ప వికసిత్ భారత్ చార్‌ధామ్ పేరిట సైకిల్ యాత్ర' చేస్తూ విజయవాడకు చేరుకున్నారు. మే 25న ప్రారంభించిన యాత్ర ఇప్పటివరకు 7వేల కి.మీ పూర్తి అయ్యింది. గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాన దేవాలయాల సందర్శనతో పాటు మార్గమధ్యలో విద్యార్థులు, యువతను కలిసి సందేశం ఇస్తూ పూరిలోని జగన్నాథుడి వైపు కదిలారు. ఈ యాత్ర వచ్చే ఏడాది మే 25 వరకు కొనసాగుతుందని దీపక్‌శర్మ తెలిపారు.

-ఈనాడు, అమరావతి

కాగిత కళ.. కలిసొచ్చెనిలా..

సాధారణంగా చదివేసిన వార్తా పత్రికలను ఏం చేస్తారు. మహా అయితే తూకానికి అమ్మేస్తారు. విజయవాడలోని ప్రసాదంపాడుకు చెందిన **ముత్యాల వరలక్ష్మి** మాత్రం అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారు. విభిన్న బొమ్మలు చేసి రాష్ట్రం నలుమూలలకు అమ్ముతున్నారు. వీటితో పాటు మట్టి ప్రతిమలు, రాఖీలు తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారు.

మనసుంటే మార్గముంది: వరలక్ష్మికి చిన్నతనం నుంచి హస్తకళలంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు వినాయక చవితికి ఇంట్లో పూజ చేయడానికి మట్టి విగ్రహాలు తయారు చేసుకోవడం..బంధువులకు చేసి ఇవ్వడంతో వారి నుంచి మన్ననలు వచ్చేవి. వివాహం అయ్యాక వినాయక చవితికి ముందే అడుగు నుంచి 3 అడుగుల విగ్రహాలు తయారు చేసి తెలిసిన వారికి అమ్మడం మొదలు పెట్టారు. ఇప్పుడు ఒక్కో పండగకు 100 నుంచి 200 వరకు మట్టి విగ్రహాలు అమ్ముతున్నారు. ఏటా వందల సంఖ్యలో రాఖీలు విక్రయిస్తున్నారు.

కాగితాలతో అద్భుతాలు.. వరలక్ష్మి ఓ సారి యూట్యూబులో వృథా పేపర్లతో బొమ్మల తయారీ వీడియోలు చూశారు. భర్త ఆనంద్‌బాబు ప్రోత్సాహం, డీఆర్‌డీఏ అధికారుల ప్రోద్బలంతో తనే బొమ్మలు చేసి బంధువులకు బహుమతులుగా ఇచ్చేవారు. అవి చూసిన వారంతా తమకూ కావాలనడంతో వ్యాపారంలా మొదలుపెట్టారు. ఆఫ్రికన్ డాల్, వెంకటేశ్వరస్వామి, శ్రీకృష్ణుడు, శివలింగాలు, ఇంట్లో వాడే ట్రేలు, పూజ బుట్టలు తదితర బొమ్మలు చేస్తారు. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల్లా వీటిలో జీవం ఉట్టిపడుతుంది. ఆమెకు రూ.50వేలు, మరో ఆరుగురు మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.10వేల ఆదాయం వచ్చే మార్గం చూపించారు.

– ఈనాడు, అమరావతి

విజయోత్సవం..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా భాజపా శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి ..మిఠాయిలు పంచారు.

– ఈనాడు, అమరావతి

అరెస్టు భయంతోనే అజ్ఞాతంలోకి రంగయ్య

సిట్ కస్టడీలో వెల్లడించిన చెక్కా సతీష్

ఈనాడు - అమరావతి: 'నకిలీ మద్యం కేసులో అరెస్టు భయంతోనే తన బంధువైన తలారి రంగయ్య అలియాస్ రాజు అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎక్కడ ఉన్నాడో నాకు తెలియదని' నిందితుడు చెక్కా సతీష్ (ఏ17) కస్టడీలో చెప్పాడు. రెండో రోజైన శుక్రవారం సిట్, ఎక్సైజ్ అధికారులు నిందితుడిని విజయవాడ జైలు నుంచి అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించి తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ లేబుళ్ల డిజైన్, ప్రింటింగ్‌కు సంబంధించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని కోణార్క్ థియేటర్ ఎదురు దుకాణం అద్దెకు తీసుకుని తలారి రంగయ్య.. ఆర్‌జే డిజైన్స్ అండ్ ప్రింటింగ్ ప్రెస్‌ను నడుపుతున్నాడని, కొన్నేళ్ల కిందట ఈ వ్యాపారంలో భాగస్వామిగా చేరానని చెప్పాడు. ఇక్కడ లేబుళ్లను డిజైన్ చేయించి.. దుర్గానగర్ కాలనీలోని ఐ కార్డ్స్ అనే ప్రెస్‌లో ముద్రించినట్లు విచారణలో చెప్పినట్లు తెలిసింది. మే, 2023లో 'ఆంధ్రగోల్డ్ విస్కీ' పేరుతో 600 లేబుళ్లను ప్రింట్ చేయించామన్నాడు. దీనికిగాను సాధారణ ధరనే చెల్లించామన్నాడు. రంగయ్యను ఈ కేసులో నిందితుడిగా చేర్చారని తెలిసిన తర్వాత షాపు మూసి పారిపోయాడని కస్టడీలో తెలిపాడు. విచారణ అనంతరం వైద్య పరీక్షలు చేయించి విజయవాడ కారాగారంలో అప్పగించారు.

క్యూ వద్దు.. క్యూఆర్ కోడ్ ముద్దు

అత్యవసరంగా రైలు ప్రయాణం చేయాల్సి వచ్చి జనరల్ బోగీ టికెట్ తీసుకోవాల్సిన సమయంలో క్యూలో నిలబడితే రైలు వెళ్లిపోయే సందర్భాలు ఉంటాయి. రైల్వేస్టేషన్‌లో జనరల్ టికెట్ ఇచ్చే ప్రదేశంలో క్యూఆర్ కోడ్ ద్వారా టికెట్ పొందేందుకు అవసరమైన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూటీఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే జనరల్ టికెట్‌ను ఎక్కడి నుంచైనా పొందవచ్చు.

-ఈనాడు, అమరావతి

ఆరుతడితో సరి.. అన్ని నీళ్లు లేవు మరి!

కృష్ణా డెల్టాలో రబీకి నీటి సరఫరా కష్టమే

'కృష్ణా డెల్టాలో ఈ రబీ పంటలకు నీటి సరఫరా అసాధ్యంగా కనిపిస్తోంది. ప్రస్తుత నీటి నిల్వలను ఖరీఫ్.. తాగునీటి అవసరాలకు వాడాల్సిన నేపథ్యంలో రబీలో కేవలం ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని జలవనరుల శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు రబీలో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.' - ఈనాడు, అమరావతి

ఖరీఫ్‌కే అంతంత మాత్రం... శ్రీశైలం, నాగార్జునసాగర్, పట్టిసీమ, ప్రకాశం బ్యారేజీ పరిధిలోని కృష్ణా డెల్టాలో ఖరీఫ్ పంటలకు ఇప్పటికి 222 టీఎంసీల నీరిచ్చారు. ఇంకా 208 టీఎంసీలు సరఫరా చేయాలి. ★ దీంతోపాటు అదనంగా 2026 మే నెలాఖరు వరకు తాగునీటి అవసరాలకు 20 టీఎంసీల నీరు అవసరం. ★ తెలంగాణ ప్రభుత్వం.. వరదల వేళ వచ్చిన నీటిని సైతం రాష్ట్ర వాటాగా లెక్కించడం.. వరదల నేపథ్యంలో ఆ నీరు కడలి పాలవగా.. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో రాష్ట్ర వాటా 118 టీఎంసీలే మిగిలింది. పులిచింతలలో 40 టీఎంసీల నీరుంది. మొత్తంగా 158 టీఎంసీలే అందుబాటులో ఉంది. ఇంకా 50 టీఎంసీల లోటుంది. దీన్ని రాబోయే రోజుల్లో నదికి వచ్చే నీటి ప్రవాహం ద్వారా భర్తీ చేసుకోవాలి.

కృష్ణా డెల్టా ఇలా...

జిల్లా	ఆయకట్టు (లక్షల ఎకరాల్లో)
కృష్ణా	6.79
గుంటూరు	4.99
ప్రకాశం	0.72
పశ్చిమగోదావరి	0.58

నీటి నిల్వల కొరత...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లో 13.8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటి వరకు ఉన్న నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, ఖరీఫ్‌కు కావలసిన నీటి అవసరం, కృష్ణా నదిలో నీటి ప్రవాహం తగ్గడం వంటి పరిణామాలతో కృష్ణా డెల్టా పరిధిలో ఈ రబీకి అవసరమైన నీరిచ్చే అవకాశం లేదు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు.

అడ్డంగా పారేసి.. ఆరోగ్యానికి పాతరేసి..

విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రి సూపర్‌స్పెషాలిటీ విభాగం భవనం వెనుక కుప్పలుగా పేరుకుపోయిన బయో మెడికల్ వ్యర్థాల మూటలివి. శస్త్ర చికిత్సలకు ఉపయోగించిన కాటన్, సిరంజీలు, రక్త పరీక్షల నమూనాలు ఈ మూటల నుంచి బయటకు వచ్చి అందరూ నడిచే దారిలో ఉన్నాయి. కుక్కలు ఈ మూటల్లోకి దూరి చిందరవందర చేస్తున్నాయి. బయో వ్యర్థాలను ఇలాగే పడేస్తే కొత్త రోగాలు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది.

–ఈనాడు అమరావతి

అమృతమూర్తికి అశ్రునివాళి

క్రమశిక్షణకు కట్టుబడి, ఉన్నత విలువలతో జీవించి, కల్మషమెరుగని మంచి మనస్సుతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకుని మా ఉజ్వల భవితకు బంగారు బాట వేసిన మహోన్నత వ్యక్తి, మీరు చూపిన మార్గంలో నడుస్తూ.. మీ ఆశయాల సాధనకు కృషి సాగిస్తూ.. మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు
కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్
జననం: 10-04-1932, మరణం: 06-11-2025

కుమారుడు - కోడలు: మండవ వెంకటరత్నం - శశి

కుమార్తెలు - అల్లుళ్ళు: పుట్టగుంట దమయంతి - గణేశ్వరరావు
మోటూరు రాజేశ్వరి - రాంప్రసాద్

మనుమళ్ళు
మండవ రాఘవప్రసాద్ - సంధ్యారాణి
పుట్టగుంట సుబ్బారావు - నాగమాల
పుట్టగుంట వేణుమాధవ్ - వాణి
మోటూరు రఘురామ్ - స్ఫూర్తి

మనుమరాండ్రు: రావి మాధురి - శ్రీనివాస్
బాగం మాధవి - రవి
మరియు మునిమనుమలు, మునిమనుమరాండ్రు

పెద్దకర్మ : ది. 16-11-2025 ఆదివారం నాడు గన్నవరం రావ్‌ఫిన్ భార్గవినగర్‌లోని S.M. కన్వెన్షన్ నందు జరుపబడును

(c) eenadu

జీఎస్టీ 2.0తో వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఉపయుక్తం

మాట్లాడుతున్న మలినేని రాజయ్య

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): నూతనంగా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ విజయవాడ చైర్మన్ మలినేని రాజయ్య అన్నారు. ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ విజయవాడ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మొగల్రాజపురంలోని చాంబర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలోనే అత్యంత పరివర్తన కలిగించే పన్ను సంస్కరణల్లో ఇది ఒకటని, వ్యాపార, పారిశ్రామిక రంగంలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుందన్నారు. ఈ సంస్కరణలు వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. వ్యాపార, పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేశారు.

పరిశోధనలకు ఏఐ ఊతం

మాచవరం: భవిష్యత్తు పరిశోధనలకు ఏఐ, ఎంఎల్ మరింత దోహదపడతాయని కృష్ణా విశ్వవిద్యాలయ రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ఎంఎల్(మెషీన్ లెర్నింగ్ ఇన్ లైఫ్ సైన్సెస్) జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, పరిశోధకులు ఏఐ, ఎంఎల్‌ను వినియోగించుకోవాల్సిన దిశలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి సదస్సు ప్రాముఖ్యత తెలిపారు. సదస్సులో వక్తలు మాజేటి నరసింహ వరప్రసాద్, ఎస్.సుధీర్ మంగళంపల్లి, నాగప్రసాద్ పృథ్వీ పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111, లేయర్ ధర 108, బకెట్ విత్ స్కిన్ - 200, బకెట్ స్కిన్‌లెస్ - 228. [illegible]

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

హరిహరసుతనే.. శరణం అయ్యప్ప

శోభాయమానం

స్వాముల శరణుఘోష

అభిషేకం

మాచవరం: ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ టి.నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో 36వ అయ్యప్ప పడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గుంటుపల్లి శ్రీనివాసరావు, రాజా గురుస్వాముల సారథ్యంలో సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన పూజ అర్ధరాత్రి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో సాగింది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది స్వాములు తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ యలమంచిలి శ్రీధర్, సుష్మ దంపతులు, బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, సీమాలు హాజరై పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, నగర మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ దంపతులు, మాజీ డిప్యూటీ మేయర్ చెరుకూరి కృష్ణకుమార్, కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, బొప్పన భవకుమార్, బొండా రవితేజ, బొండా సిద్ధార్థ, వల్లభనేని సతీష్, ప్రవాస బాలమురళీకృష్ణ పాల్గొన్నారు. మాలధారులతోపాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (15 & 16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఫిర్యాదుదారుడు ఎవరో నాకు తెలియదు!

ఉద్యోగాలిప్పిస్తానని ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదు

వైకాపాలో తిరిగినందునే కేసుల్లో ఇరికించారు : అరుణ

అరుణను కోర్టుకు తీసుకెళుతున్న పోలీసులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - విజయవాడ నేరవార్తలు: ఫిర్యాదుదారు రమేష్ ఎవరో తనకు తెలియదని, ఎవ్వరి నుంచి ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకోలేదని పోలీస్ కస్టడీలో నెల్లూరుకు చెందిన కిలేడీ నిడిగుంట అరుణ చెప్పింది. తాను గతంలో వైకాపాలో పని చేసిన కారణంగానే ఆమెపై కేసులు పెట్టి బయటకు రాకుండా చేస్తున్నారని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎస్.ఐ, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో అరుణను విజయవాడలోని ఎస్‌ఆర్ పేట పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. శుక్రవారం పూర్తిస్థాయిలో విచారణ సాగింది. ఉద్యోగాలు ఇప్పిస్తానని వృద్ధుడిని రూ.24.50 లక్షలు మోసం చేసిన ఎంత వరకు నిజమో అడిగారు. అరుణతోపాటు మరికొందరిపై ఇటీవల ఎస్‌ఆర్‌పేట స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో తురాలిని సీసీఎస్ స్టేషన్‌లో ఉంచి విచారించారు. న్యాయవాదుల సమక్షంలో కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. తర్వాత న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు.

విచారణలో పోలీసుల ప్రశ్నలు, అరుణ జవాబులు ఇవీ..

పోలీసులు: 2022లో విజయవాడలో రమేష్ నుంచి ఉద్యోగాలిప్పిస్తానని డబ్బులు తీసుకున్నారా?

అరుణ: నేను ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదు. ఆయనెవరో నాకు తెలీదు.

పోలీసులు: హోటల్ వద్దకు రమ్మని పిలిచి.. అక్కడ విడతల వారీగా రూ. 24.50 లక్షలు తీసుకున్నారా?

అరుణ: అవన్నీ అబద్ధాలే.

పోలీసులు: మాట్లాడుకుందామని ఫిర్యాదుదారుడిని నెల్లూరు రమ్మని పిలిచి బెదిరించారా?

అరుణ: నెల్లూరుకు పిలిపించలేదు. ఈ కేసుతో నాకు సంబంధం లేదు.

పోలీసులు: బంగారు ఎవరో మీకు తెలుసా? అతనితో కలిసి మోసాలకు పాల్పడుతున్నారా?

అరుణ: నాకు తెలియదు.

త్వరగా బయటకు తీసుకురండి.. శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకోవాలి: 'శ్రీకాంత్‌ను నేను ప్రేమించా. పెరోల్‌పై తెచ్చి పెళ్లి చేసుకుందామనుకున్నా. నిర్ధారణ కూడా అయింది. ఈ దశలో నన్ను అనవసరంగా కేసుల్లో ఇరికించి బయటకు రాకుండా కుట్రపన్నారు. నాపై నెల్లూరు జిల్లాలో పలు కేసులు నమోదు చేశారు.' విచారణ సందర్భంగా నిడిగుంట అరుణ పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. తాను గతంలో వైకాపాలో తిరిగాననీ, అందుకే కక్షతో కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నట్లు సమాచారం. త్వరగా బెయిల్‌పై బయటకు తీసుకురావాలనీ.. శ్రీకాంత్‌తో పెళ్లి చేసుకోవాలని.. తన లాయర్లతో ఆమె పదే పదే అన్నట్లు సమాచారం.

28 వరకు రిమాండ్ పొడిగింపు...: ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు ఆమెను విచారించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యపరీక్షలు చేయించారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆమెను ఆసుపత్రి వెనుక గేటు నుంచి తరలించారు. న్యాయస్థానం వద్ద కూడా ఇదే హైడ్రామా నడిచింది. సాయంత్రం 1వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ తర్వాత నిడిగుంట అరుణకు ఈనెల 28 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి దేవిక ఆదేశాలిచ్చారు. అనంతరం ఆమెను రైలులో నెల్లూరుకు తరలించారు.

నగరంలో శిక్షణ ఐఏఎస్‌ల బృందం పర్యటన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రస్తుతం ముస్సోరీలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌ల శిక్షణ బృందం నగరంలో స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనడానికి పలు చెత్త చెదారాన్ని తొలగించే క్రమదానం చేసింది. ప్రధానంగా తూర్పు భాగంలోని పటమట రెల్లిస్ కాలనీలోని రహదారులను వారు ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై సింగ్‌నగర్‌లోని వ్యర్థాల నిర్వహణ ప్లాంటు, అజిత్ సింగ్‌నగర్ పార్కును సందర్శించి వ్యర్థాల రీసైక్లింగ్, రీయూజ్, రెడ్యూస్‌పై వివరాలు తెలుసుకున్నారు. నగర పరిశీలనకు వచ్చిన ఐఏఎస్ బృందాన్ని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ సన్మానించి.. జ్ఞాపికలు అందించారు.

అన్న క్యాంటీన్‌లో భోజనం : పటమటలోని అన్న క్యాంటీన్‌ను శిక్షణ ఐఏఎస్‌ల బృందం సందర్శించి భోజనం చేసింది. ప్రభుత్వం రాయితీతో పేదలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం వివరాలు తెలుసుకుని ప్రశంసించారు. ఆహారం చాలా రుచిగా ఉందని మెచ్చుకున్నారు. అధికారులు కె.అర్జునరావు, పి.సత్యకుమారి, ప్రభుదాస్, పి.వెంకటనారాయణ, బి.సోమశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్, గోపాలకృష్ణనాయక్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తూ...

ట్రాక్టర్ ట్రక్కు కింద పడి యువకుడి దుర్మరణం

న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

బైపాస్‌పై పోలీసులతో వాదన

మైలవరం, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న ట్రాక్టర్ ట్రక్కు కింద పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మైలవరంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కె.కొండూరుకు చెందిన మిక్కిలి సమీర్ (20), అదే గ్రామానికి చెందిన పాపారావు అనే యువకుడితో కలిసి పనుల నిమిత్తం శుక్రవారం గణపవరం మీదుగా ద్విచక్ర వాహనంపై ఏలూరు జిల్లా ఆగిరిపల్లికి బయలుదేరారు. గణపవరం దాటాక గణపతి గట్టు సమీపంలో పశువుల ఎరువుల లోడుతో చంద్రాల నుంచి వెళ్తున్న ట్రాక్టర్ ట్రక్కు యువకుల వాహనానికి తగిలింది. ఈ క్రమంలో బైకు వెనుక కూర్చున్న సమీర్ ట్రక్కు చక్రాల కింద పడగా అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. వాహనం నడుపుతున్న పాపారావు మరోవైపు పడడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఎస్సై కె.సుధాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే మృతుడిది పేద కుటుంబం కావడంతో, ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యజమాని నుంచి ఆర్థికంగా సాయం చేయాలని మృతుడి తరపు బంధువులు అడగ్గా.. రెండు గ్రామాల నాయకుల సమక్షంలో ఇరువర్గాలు సర్కిల్ కార్యాలయం వద్ద చర్చించినా రాజీ కుదరలేదు. దీంతో వారంతా ఎల్‌హెచ్‌ఆర్ స్కూల్ సర్కిల్‌లో మూడు వైపులా రహదారులపై కంప ఉంచి ఆందోళన చేశారు. ఉదయం ప్రమాదం జరిగితే అందుకు కారణమైన డ్రైవర్‌ను తీసుకురాలేదని, ఆరోపించారు. ఆందోళన విరమిస్తే వెంటనే తీసుకొస్తామని సీఐ చంద్రశేఖర్ వారికి చెప్పడంతో ధర్నా విరమించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమాలు	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
న్యూస్ నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్ట్రీట్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008003297

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం ప్రకటన Rc.No. C1/3852/2025, Dt: 12.11.2025

భవాని దీక్షల విరమణ-2025 సందర్భముగా శ్రీ అమ్మవారికి భవాని భక్తులు సమర్పించి వదిలి వెళ్ళిన భవాని మాలలను ది:11-12-2025 నుండి 17-12-2025 వరకు ప్రోగుచేసుకొను లైసెన్స్ హక్కునకు తేది:25-11-2025న మహామండపం 6వ అంతస్థు నందు మధ్యాహ్నం 03.00 గం॥లకు టెండర్-కం-బహిరంగవేలం పాటలు నిర్వహించబడును. బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు ప్రథమ ధరావత్తు క్రింద రూ.20,000/- లు చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ కొరకు మరియు ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ఫోన్ నెంబర్లు: 7901261634, 7893688808.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

శ్రీ బొర్రా రాధాకృష్ణ — చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ — స్పెషల్ డిప్యూటీ కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

విజయ్‌భాస్కర్‌రెడ్డి కస్టడీ పిటిషన్ వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో న్యాయమూర్తులు, కూటమి నేతలు.. మహిళలే లక్ష్యంగా తీవ్ర అసభ్య పోస్టులు పెట్టి అరెస్టయి రిమాండ్‌లో ఉన్న మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి కేసులో మరింత లోతైన విచారణ చేసేందుకు అతడిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై నిందితుడి తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడి బెయిల్ మంజూరు చేయాలని దాఖలైన పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ శుక్రవారం కౌంటర్ వేసింది. ఈ రెండు పిటిషన్లపై విచారణను ఈ నెల 17కు న్యాయాధికారి వాయిదా వేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 98856 03986

Appendix – IV – A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) R/w రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత పేరు : (1) ఋణగ్రహీతలు: శ్రీమతి సుగ్గుల జ్యోతిర్మయి, భర్త : సుగ్గుల సందీప్ కుమార్, చిరునామా: డి.నెం.21-116/1, ఫ్లాట్ నెం. 1105, అంజనాద్రి బ్లాక్, శ్రీనివాస గ్రాండ్ సిటీ, జైన్ కాలనీ, గొల్లపూడి, విజయవాడ-520 012, వేరొక చిరునామా: శ్రీమతి సుగ్గుల జ్యోతిర్మయి, భర్త: సుగ్గుల సందీప్ కుమార్, డి.నెం.75-6-44/1-3, నాగార్జున వీధి, విద్యాధరపురం, భవానీపురం, విజయవాడ - 520 012. వేరొక చిరునామా: శ్రీమతి సుగ్గుల జ్యోతిర్మయి, భర్త : సుగ్గుల సందీప్ కుమార్, ఇ.నెం.23-110/3, చెట్ల బజారు, సాయిపురం కాలనీ, గొల్లపూడి, విజయవాడ-521225. వారు డిమాండ్ నోటీసు తేది 24-09-2024 ప్రకారం తేది 21-09-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 93,69,217.41/- (అక్షరాల తొంభై మూడు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల పదిహేడు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) + తేది 22-09-2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది: 06-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

దాక్యుమెంట్ నెం. 1823/2020, తేది.17.06.2020, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి సుగ్గుల జ్యోతిర్మయి గారు తనఖాపెట్టిన స్థిరాస్తి:

ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ, గొల్లపూడి గ్రామ ఆర్.ఎస్.నెం. 521/1, ప్లాట్ నెం. 1 లోని 785.04 చ॥గ॥లు లేదా 656.39 చ॥మీ॥ల విస్తీర్ణంలో నిర్మించిన పార్కింగ్ కొరకు స్టిల్ట్ ఫ్లోర్ మరియు జి+4తో కూడిన అంజనాద్రి బ్లాక్ అను పేరు గల భవనం. హద్దులు: తూర్పు : ఇతరుల ప్లాట్స్ - 35.77 మీ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 3 లోని గరుడాద్రి బ్లాక్-18.00 మీ॥లు, పడమర : ప్లాన్ ప్రకారం గల 30 అ॥ల ఇంటర్నల్ రోడ్డు - 35.81 మీ॥లు, ఉత్తరం : ఇతరుల లే అవుట్ ప్లాట్స్ - 18.68 మీ॥లు.

పైన తెలిపిన నాలుగు హద్దులలోని మొత్తం 785.04 చ॥గ॥లు లేదా 656.39 చ॥మీ॥ల స్థలం మొత్తంలో 157.10 చ॥గ॥లు లేదా 131.35 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల స్థలం మరియు

బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ-షెడ్యూలు హద్దులలోని అంజనాద్రి బ్లాక్ లోని శ్రీనివాస గ్రాండ్ సిటీ అను పేరు గల అపార్ట్‌మెంట్ యొక్క 4వ అంతస్తు సందు గల ఫ్లాట్ నెం. 1105. హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లు, లిఫ్ట్, వరండా మరియు ఓపెన్ టు స్కై.

పైన తెలిపిన హద్దులలోని 2293 చ॥అ॥ల విస్తీర్ణం గల ప్లింత్ ఏరియా, 282.50 చ॥అ॥ల కామన్ ఏరియా, 458.60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, మరియు నిర్మాణంలోని ఉమ్మడి హక్కులు, వుడ్ వర్క్, లెట్రిన్స్, బాత్‌రూమ్స్, లిఫ్ట్, జనరేటర్, కామన్ ఏరియా, నీరు, డ్రైనేజి మొ॥ వాటితో కలదు.

సి-షెడ్యూలు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ, గొల్లపూడిగ్రామ ఆర్.ఎస్.నెం. 521/1, ప్లాట్ నెం. 5 లోని పైన పేర్కొన్న 4 బ్లాకులలోని 20 ఫ్లాట్ యజమానుల కోసం 211.689 చ॥గ॥లు లేదా 177 చ॥మీ॥ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. 5లో నిర్మించిన క్రింది, మొదటి, రెండు అంతస్తులతో గల క్లబ్ హౌస్‌లో ప్రతి యజమానికి 1/20వ వంతు వాటా ఉమ్మడి హక్కులతో కలదు. హద్దులు: తూర్పు : ఇతరుల స్థలం - 10.29 మీ॥లు, దక్షిణం : సిహెచ్. వజ్రమ్మ గారికి చెందిన ఆస్తి కొంతమేర మరియు ఈ కాలనీ యొక్క కామన్ రీక్రియేషన్ (పార్క్) ఏరియా స్థలం - 16.21 మీ॥లు, పడమర: ప్లాన్ ప్రకారం గల 30 అ॥ల ఇంటర్నల్ రోడ్డు - 11.12 మీ॥లు, ఉత్తరం : ఈ కాలనీ యొక్క కామన్ రీక్రియేషన్ (పార్క్) ఏరియా స్థలం - 16.84 మీ॥లు.,

పైన తెలిపిన నాలుగు హద్దులలోని 211.689 చ॥గ॥లు లేదా 177 చ॥మీ॥ల మొత్తంలో 1/20వ వంతు వాటా అనగా 10.58 చ॥గ॥లు లేదా 8.84 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా నివాస స్థలం మరియు క్లబ్ హౌస్ భవనం నందు 111.67 చ॥అ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటాతో కలవు.

మొత్తం 157.10 చ॥గ॥లు అపార్ట్‌మెంట్ స్థలం, 10.58 చ॥గ॥ల క్లబ్ హౌస్, 167.68 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం, 2293 చ॥అ॥ల ప్లింత్ ఏరియా అపార్ట్‌మెంట్, 282.50 చ॥అ॥ల కామన్ ఏరియా, 111.67 చ॥అ॥ల క్లబ్ హౌస్ ప్లింత్ ఏరియా, మొత్తం 2687.17 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 458.60 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా, మొత్తం 3145.77 చ॥అ॥ల అపార్ట్‌మెంట్.

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 1823/2020, తేది.17.06.2020, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి సుగ్గుల జ్యోతిర్మయి, భర్త: సందీప్ కుమార్ గారికి చెందిన ఎ, బి, సి షెడ్యూలు ఆస్తుల మొత్తం అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలవు.

రిజర్వ్ ధర: రూ. 1,23,00,000/- ధరావత్తు : రూ. 12,30,000/- బిడ్ పెంపుదల : రూ. 25,000/-

ఇ-వేలం తేదీ : 06-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 15-11-2025 నుండి 05-12-2025 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం. : 91-8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

3) వేలం ఆన్‌లైన్‌లో మాత్రమే https://www.baanknet.com వెబ్ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్ ఇ-వేలం తేదీకి ముందే బిడ్డర్ రిజిస్ట్రేషన్ చేయాలి, ఎందుకంటే ఈ ప్రక్రియకు కనీసం 2 నుండి 3 పనిదినాలు పడుతుంది.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 14-11-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చివరి మజిలీకి ఈదాల్సిందే..

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : మండలంలోని రోలుపడిలో ఎస్సీలు బంధువుల అంత్యక్రియలకు అవస్థలు పడుతున్నారు. కాలం చేసే వారి అంత్యక్రియల కోసం ఊరికి అనుకుని ప్రవహించే, కట్టలేరు వాగును దాటాల్సి వస్తోంది. గ్రామంలో గురువారం కవ్వాల గాబ్రియేలు కుమారుడు మల్లేశ్వరావు(25) అనారోగ్య కారణాలతో మరణిస్తే వాగవతల ఉన్న శ్మశానవాటికకు నీటి ప్రవాహంలో దిగి, మృతదేహాన్ని తరలించాల్సి వచ్చిందని స్థానికులు వాపోయారు. ప్రతిసారీ, ఇలాగే అవస్థలు పడుతున్న వైనాన్ని పదే పదే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నా ఇబ్బందులు తీర్చడంలేదని చెబుతున్నారు. ఇటీవల వర్షాలకు, వాగులో భారీగా నీరు ప్రవహిస్తుంటే, నడుములోతు నీటిలో కిలోమీటరు దూరం మోసుకుంటూ వెళ్లాల్సిన రావడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

హత్య కేసులో భర్త అరెస్టు

సూర్యారావుపేట: అనుమానం పెనుభూతమై భార్యను కిరాతకంగా నడిరోడ్డుపై పొడిచి హత్య చేసిన కేసులో కిరాతక భర్త దీపాల విజయ్‌ను సూర్యారావుపేట పోలీసులు అరెస్టు చేశారు. భార్య సరస్వతి నడవడికపై అనుమానంతో గురువారం మధ్యాహ్నం ఆమె పనిచేస్తున్న ఆసుపత్రి సమీపంలోనే భర్త విజయ్ నడిరోడ్డుపై కత్తితో పొడిచి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు నమోదైన కేసులో విజయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడికి ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం రాత్రి 9 గంటల సమయంలో న్యాయమూర్తి ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. సరస్వతి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం తల్లి, ఇతర బంధువులకు అప్పగించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

BUSINESS OFFER

పెట్టుబడి లేకుండా HYD కంపెనీలో న్యూప్రొడక్టు ద్వారా విజయవాడ చుట్టుప్రక్క ప్రాంతాలలో జిల్లాల & మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ & టీం లీడర్స్ కావలెను. ప్రతిరోజు అన్‌లిమిటెడ్‌గా ఆదాయం తీసుకోవచ్చు. ✆ 9948238050

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశంఅంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 7702876445

GENERAL

VJA కొత్త Govt. హాస్పిటల్ దగ్గర, NTR కాలనీలో న్యూ 4 BHK ప్రీమియం ఫ్లాట్ (3200 S.Ft) ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

HOUSE FOR SALE

GENERAL

నిడమానూరు-పోరంకి రోడ్, నిడమానూరులో (మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్టు) 235 చ.గ.లలో నిర్మించిన G+2 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 1BHK+కార్ పార్కింగ్, 2&3 ఫ్లోర్స్ 2BHK హౌసెస్) మొత్తం వెరసి 3300 Sft అమ్మకమునకు కలదు. 98669 11199, 98668 33383.

కొలనుకొండ, జయభేరి కన్‌స్ట్రక్షన్ దగ్గర, KIA షోరూం పక్కన, 918 చ॥గ॥ తూర్పు (హైవే) పేస్ త్రికోణాకారంలో ఉన్న స్థలము అమ్మకము. PH: 99662 28370.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★బ్యాంక్ లోన్ ★స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

కేసరపల్లి - మేథా IT పార్క్ సమీపంలో 2100 చ॥గ॥ లేఅవుట్ స్థలం అమ్మకం. 60 అ॥ రోడ్, IT కంపెనీలు, కమర్షియల్‌కు, ఆఫీస్‌లకు అనుకూలమైనది. ✆ 70366 62888 ✆ 89780 66103

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రక్క రోడ్డులో 200, 400గ. లేఔట్ ప్లాట్లు. గజం: 25000లకే. ✆ 92907 63488

GENERAL

విజయవాడసిటీ రామవరప్పాడులో 350 ఎకరాల మెగాటౌన్‌షిప్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్టార్‌హోటల్ సౌకర్యాలతో CRDA ప్లాట్స్ అమ్మకంనకు కలవు. ✆77888 99999

విజయవాడ సిటీ, బెంజిసర్కిల్ 5మినిట్స్ జర్నీలో ★మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్‌ఫేస్ రెడిటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133గజాలు ప్లాట్లు కేవలం 30లక్షలు ఫైనల్ రేటుతో అమ్మకం. ✆ 77320 51576.

హరివిల్లువారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, గన్నవరం, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లలో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

LEASE/ RENT

GENERAL

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ G/F 2BHK CCTV, Wifiతో అద్దె: 9000. ✆ 94412 50042, 98491 67170.

PROPERTY FOR SALE

GENERAL

PRELEASED WAREHOUSE FOR SALE
Autonagar, Visakhapatnam
Land 2.63 Acres
A Grade
54,000 Sft
Attractive Price
92125 62223

AGRICULTURE LANDS

GENERAL

విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామ పరిధిలో మంచినీరు సౌకర్యం కలిగి, పామాయిల్ తోటకు అనుకూలంగా ఉన్న 23 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమును కలదు. ✆ 70717 27777.

TO LET

COMMERCIAL

HYD హైవే 1-3/18-49 1stఫ్లోర్ తుమ్మలవారి వీధి విద్యాధరపురములో 4200 S.Ft గల 4 పోర్షన్స్ బ్యాంకులకు కమర్షియల్స్‌కు అద్దెకు ✆ 99514 98811

గవర్నర్‌పేట గోపాలరెడ్డిరోడ్ 27-11-18, G/Fలో 2500 S.Ft ఆఫీసులకు, బ్యాంకులకు, గోడౌన్స్‌కు, స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు కలవు ✆ 99514 98811.

JOBS

Wanted Female Telecallers qualification any degree age limit: 25 to 45 years. Salary 10,000/- to 12000/- Working Location Master Minds College, Vijayawada. Contact Cell: 89781 80832.

WANTED
❖ TELECALLERS (Work form home and office)
❖ FIELD OFFICERS (Two Wheeler Must)
❖ CAR DRIVER
Fixed salary (15k above)
PROPERTY EXPERTS
Vijayawada, Brts road.
✆8233992339

ప్రముఖ నిర్మాణసంస్థకు టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ స్టాఫ్, సైట్ ఇంజినీర్, సూపర్‌వైజర్, అకౌంటెంట్ కావలెను. ✆ 77024 66003, 89777 59919.

కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. 8125110304 ఇన్ కృష్ణ, మచిలీపట్నం, గుంటూరు

VJA, MG రోడ్ ప్రముఖ షాపింగ్‌మాల్స్ నందు అనుభవంగల హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం 16 వేలు, విడిగా రూమ్ కలదు. ✆ 97044 33644.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ఆటోడ్రైవరు(కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్, ఆఫీస్‌బాయ్స్ (35సం॥ల లోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి. ✆ 93900 83900.

ప్రముఖ సుజన ఏజన్సీ నందు పనిచేయుటకు గూడ్స్ అప్పే ఆటో డ్రైవర్లు మరియు సేల్స్‌మెన్స్ కావలెను గిరి స్ట్రీట్, SNపురం, విజయవాడ. ✆ 98483 61888.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

విద్యుత్తు చౌర్యం నేరం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఈఈ సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని గ్రామాల పరిధిలో విద్యుత్తు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందన్నారు. అనధికారంగా మీటర్లు చెడగొట్టడం, నేరుగా లైన్ల నుంచి కరెంటు వినియోగించడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం 40 బృందాలతో తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో సుమారు 2,571 సర్వీసులను పరిశీలించి రూ.లక్ష అపరాధ రుసుం విధించామని తెలిపారు. 191 అదనపు లోడు వినియోగంపై రూ.5,58,000 జరిమానాలు విధించామన్నారు. ప్రత్యేక విజిలెన్స్ అధికారి పి.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శత దీపాలంకరణ సేవ

సేవలో అర్చకులు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి అష్టోత్తర శత దీపాలంకరణ సేవ అర్చకులు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులకు అద్దాల మండపం వద్ద పవళింపు వేడుక నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? రాఘవాపురం గ్రామంలోని తారురోడ్డు వెంట ఉన్న డ్రెయినేజీలో పిచిమొక్కలు పెరిగి మురుగు సక్రమంగా పారడం లేదు. - **రమేష్, స్థానికుడు**

✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - **ఎస్.రామారావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

? గొల్లపూడి సాయిపురంకాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి సమయంలో ఇంటికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. - **ప్రదీప్, గొల్లపూడి**

✔ కుక్కల సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. - **కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? గొల్లపూడి మౌలానగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. మురుగునీరు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. - **నారాయణ, రామరాజ్యనగర్**

✔ సిబ్బందిని పంపి డ్రెయినేజీ వ్యవస్థ మెరుగు పరుస్తాం. - **స్వరూపారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

స్పందనకు వందనం

◆ గొల్లపూడి రామరాజ్యనగర్ ప్రాంతంలో వీధిదీపాలు వెలగడం లేదని పంచాయతీ అధికారులకు తెలుపగా స్పందించి ఏర్పాటు చేయించారు.

◆ వస్త్రలతకాలనీలో చెత్త తీసుకువెళ్లేందుకు పారిశుద్ధ్య సిబ్బంది రావడం లేదని అధికారులకు తెలుపగా పంపించి వీధులను శుభ్రం చేయించారు.

◆ బైపాస్ రహదారి వెంబడి మందుబాబుల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని భవానీపురం పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి మందుబాబులను స్టేషన్‌కు తీసుకువెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. – న్యూస్‌టుడే, గొల్లపూడి

◆ కొండపల్లి ఎస్టీ కాలనీ రైల్వే తూము వద్ద మురుగు కాలువ స్తంభించిపోయిందని మేమున్నాం..మీకు తోడుగాకు స్థానికులు సమస్యను తెలిపారు. స్పందించిన మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఆ ప్రాంతమంతా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. తూము లోపలికి వెళ్లి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి మురుగు నీటిని దిగువకు తరలించారు. – న్యూస్‌టుడే, కొండపల్లి

దళారులకు ధాన్యం అమ్మాల్సిన అవసరం లేదు..

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మకాలు చేసి లబ్ధి పొందాలని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు రైతులకు సూచించారు. శుక్రవారం రెడ్డిగూడెం రైతు సేవాకేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది గ్రామాల్లో తిరిగి కొనుగోలు కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేయాలని సూచించారు. ధాన్యం అమ్మకాలు జరిగిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తారని పేర్కొన్నారు. ధాన్యం అమ్మకాలపై సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని చెప్పారు. దళారులకు ధాన్యం అమ్ముకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

సదుపాయాలున్నాయ్.. పీహెచ్‌సీకి రండి

కొండపల్లి, న్యూస్‌టుడే

డయల్ యువర్ డాక్టర్ కార్యక్రమంలో వైద్యులు రాథోడ్

వ్యాధులపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉంటే పొంచి ఉన్న వ్యాధులు దరిచేరవని కొండపల్లి పీహెచ్‌సీ వైద్యుడు రాథోడ్ అన్నారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని.. వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. శుక్రవారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డాక్టర్ కార్యక్రమానికి ప్రజలు స్పందించి అడిగిన ప్రశ్నలు, సమస్యలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: కొండపల్లి కొత్తగేటు వద్ద కొన్ని రోజులుగా తాగునీటి కుళాయిల్లో నీళ్లు బూడిద రంగులో వస్తున్నాయి. ఆ సమయంలో వాటర్ ప్లాంట్ల వద్ద కొనుగోలు చేసుకుంటున్నాం. ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అనుకోకుండా బూడిద రంగులో ఉన్న నీటిని తాగేస్తున్నాం. ప్రమాదం ఉందా.. - **సత్యనారాయణ, కొండపల్లి**

సమా: బూడిద అవశేషాలు కలిగిన నీటిని తాగునీరుగా తీసుకొంటే జీర్ణ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతాయి. జీర్ణం కాకుండా నిల్వ ఉండి పేగుల్లో అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. ఇబ్బందిగా ఉంటే పీహెచ్‌సీని సందర్శించండి.

? జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పక్కన కోటయ్యనగర్‌లో తెల్లవారుజామున మంచుతో పాటు బూడిద పడుతుంది. వారం నుంచి మా పిల్లలకు దగ్గు వస్తోంది. గాలి కాలుష్యం ప్రభావమా..? **-విజయ్‌కుమార్, కొండపల్లి**

✔ చలికాలం ప్రారంభమైంది. అన్నిచోట్లా జలుబు, దగ్గు కేసులు ఉన్నాయి. వాతావరణ మార్పు తప్ప, గాలి కాలుష్యం వల్ల జలుబు ఉండదు. వాడుతున్న మందుల కోర్స్ పూర్తయిన తర్వాత తగ్గకపోతే ఆసుపత్రికి తీసుకురండి.

? ఇబ్రహీంపట్నం కొత్తూరులో నడిచి వెళ్తుంటే చేతిలో ఉన్న సంచులు చూసి కోతి కరిచింది. దానికి ఎటువంటి చికిత్స చేయలేదు. ప్రమాదం ఏమైనా ఉందా..? **-పి.శంకరరావు, ఇబ్రహీంపట్నం**

✔ కుక్క, కోతి ఏది కరిచినా ఏఆర్‌బీ (యాంటీ రేబిస్ వ్యాక్సిన్) వేయించుకోవాలి. స్థానిక పీహెచ్‌సీల్లో వీటిని ఉచితంగా ఇస్తున్నారు.

? వికలాంగ పింఛను దరఖాస్తు కోసం వెళ్తే సదరం సర్టిఫికెట్ అడిగారు. ప్రభుత్వ వైద్యులు ఇస్తారని చెప్పారు. మన పీహెచ్‌సీలో ఇస్తారా..? - **ప్రమీలా, కొండపల్లి**

✔ వికలాంగులకు ఇచ్చే సదరం సర్టిఫికెట్‌కు ఒక కమిటీ ఉంటుంది. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కమిటీ నిర్ధారణ చేస్తుంది. 40 శాతం కన్నా అధికంగా అంగవైకల్యం ఉన్న వారికే ఇస్తారు.

ఈనాడు మీతోడు

? మా అమ్మాయి గర్భిణి. ప్రస్తుతం ఏడో నెల. ఏఎన్ఎం ఆధ్వర్యంలోనే సలహాలు తీసుకుంటున్నాం. కొండపల్లి ఆసుపత్రిలో ప్రసవం చేసే వైద్య సదుపాయాలు, మహిళా వైద్యులు అందుబాటులో ఉంటారా..?

✔ ఒక మహిళా వైద్యురాలు ఉన్నారు. ప్రసవానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు ఆసుపత్రిలో ఉన్నాయి. అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నారు. నిస్సందేహంగా ప్రసవం చేయించుకోవచ్చు. ఏడాదికి 30 వరకూ ప్రసవాలు ఇక్కడే జరుగుతున్నాయి.

? నా వయసు 59 ఏళ్లు. మధుమేహం, రక్తపోటులు ఉన్నాయి. రెండు రోజులుగా పెరిగిన చలి వల్ల తీవ్రమైన నిస్సత్తువుగా ఉంది. చలికాలంలో దీర్ఘకాలిక వ్యాధులు అధికమవుతాయా..?

✔ వృద్ధాప్యానికి చేరుకుంటున్న వారికి నిద్రలేమి సమస్యలు సహజం. వాటిని ధ్యానం చేసి తొలగించుకోవాలి. చలి పెరిగిన సందర్భంలో నిద్రలో ఇబ్బంది కలిగి మెలకువ వస్తుంది. దీని వల్ల చెక్కర వ్యాధిలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. చలికాలానికి దీర్ఘకాలిక వ్యాధులకు నేరుగా సంబంధం లేకపోయినా ఇటువంటి సమస్యల పట్ల అవగాహనతో ఉండాలి.

పుస్తక పఠనం ఉత్తమ లక్షణం

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

కొండపల్లి, న్యూస్‌టుడే: పుస్తక పఠనం ఉత్తముల లక్షణమని పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను కొండపల్లి పట్టణ శాఖా గ్రంథాలయంలో ప్రారంభించి మాట్లాడారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీను, గ్రంథాలయాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారిణి విజయకృష్ణ మాట్లాడుతూ.. మండల పాఠశాలల్లోని విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించి విజేతలకు 20వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞాన సముపార్జన చేస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవో-1 వేములకొండ లక్ష్మీ రుపతమ్మ కోరారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.

గంపలగూడెంలో గ్రంథాలయ వారోత్సవంలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని గంపలగూడెం, పెనుగొలనులో గ్రంథాలయ ప్రాధాన్యతను వక్తలు వివరించారు. తొలి రోజు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. సర్పంచి కె.పుల్లమ్మ, గ్రంథాలయ నిర్వాహకులు వి.జ్యోతిర్మయి, టి.వెంకటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో మధుమేహం దూరం

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు మురళీ వెంకటేశ్వరావు

కొండపల్లి, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా అత్యధికమందిని పట్టి పీడిస్తున్నది మధుమేహం వ్యాధేనని నిమ్రా జనరల్ మెడిసన్ హెచ్‌వోడీ మురళీ వెంకటేశ్వరావు అన్నారు. ప్రపంచ చక్కెర వ్యాధి దినం సందర్భంగా వ్యాధి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని కొండపల్లి పీహెచ్‌సీలో నిమ్రా విద్యా సంస్థ శుక్రవారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఈ వ్యాధి ఓ మహమ్మారిగా తయారైందన్నారు. అయితే ప్రస్తుతం వ్యాధి నియంత్రణకు అనేక మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధిగ్రస్తులు మందులతో పాటు ఆరోగ్య నియమాలు పాటించినట్లయితే వ్యాధి ఉన్నా దీర్ఘకాలిక ఇబ్బందులు రావన్నారు. పీహెచ్‌సీ వైద్యులు రాథోడ్ మాట్లాడుతూ జీవనశైలిని క్రమబద్ధంగా ఉంచుకోగలిగితే చక్కెర వ్యాధి దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. డాక్టర్లు వినయ్‌బాబు, కుమార్, నిమ్రా వైద్య విద్యార్థులు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు. ◆ లయన్స్ క్లబ్ ఆఫ్ వీఆర్‌కే నగర మహిళా ఆధ్వర్యంలో కొండపల్లి క్రాంతి పాఠశాలలో డయాబెటిక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విజయవాణి, జయగుణ విద్యార్థులకు మాట్లాడారు. చిన్న వయసులోనే డయాబెటిక్ కేసులు వస్తున్నాయన్నారు. వీటిని నివారించాలంటే విద్యార్థులు ఆహార అలవాట్లు, జీవన శైలిలో నిర్దిష్టమైన విధానాన్ని పాటించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో శుక్రవారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ దినం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రదర్శన చేశారు. టి.రామకోటేశ్వరరావు కశ్యప్, పి.వెంకటేశ్వరరావు, ఎం.కిషోర్‌బాబు, ఎస్సై కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

తిరువూరులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రదర్శన

ఎన్డీఏ విజయంతో సంబరాలు

మిఠాయిలు పంచుకుంటున్న భాజపా నాయకులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల విజయాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం రింగుసెంటర్‌లో భాజపా నాయకులు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బాలకోటేశ్వరరావు, మాధురి, యుగంధర్, భవానీ, కృష్ణకుమారి, పండు తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు..గుంతలు పూడ్చారు..

ఈనాడు స్పందన

పినపాక శివారు విద్యానగరం సమీపంలో జాతీయరహదారి-30పై గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారై స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారనే సమస్యపై ఈ నెల 7వ తేదీన 'జాతీయ రహదారి..చూడకుంటే పడతారు జారి' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన ర.భ అధికారులు సిబ్బందితో మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చించారు. సమస్య పరిష్కారం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – **న్యూస్‌టుడే, జి.కొండూరు,**

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

మాట్లాడుతున్న ప్రియాంక

మైలవరం, న్యూస్‌టుడే: చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి అనేక ప్రోత్సాహకాలు లభిస్తాయని జడ్‌ఈడీ జిల్లా కోఆర్డినేటర్ ప్రియాంక పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ర్యాంప్ జడ్ అవగాహన కార్యశాలను ఏజడ్ క్వాలిటీ డెవలప్‌మెంట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఏపీఓ రవికుమార్ వివరించారు. ఎంఎస్ఎంఈ తయారీ యూనిట్లకు జెడ్ సర్టిఫికెట్‌ల ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేద్దాం..

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే: అధికారులు, కార్మికుల ప్రతిభతో ఎన్నో అవార్డులు రివార్డులు సాధించిన గుంటుపల్లి వ్యాగన్ వర్కుషాపు దేశంలోనే అత్యుత్తమ వర్కుషాపుగా నిలిచిందని ముఖ్య ఇంజినీరు ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. గుంటుపల్లి వ్యాగన్ వర్కుషాపు స్వర్ణోత్సవాలను ఆయన శుక్రవారం గుంటుపల్లి రైల్వే స్టేడియంలో లోగోను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరూ ఇదే స్ఫూర్తి, అంకిత భావంతో విధులు నిర్వహించి ఆదర్శమైన వర్కుషాపుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా వర్కుషాపులో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ, బదిలీ అయిన అధికారులు కార్మికులను కూడా సత్కరించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ హనుమానాయక్, ఉత్పాదక ఇంజినీరు అఖిల్ పల్లివార్, ఉన్నతాధికారులు, వివిధ కార్మికసంఘాలు, అసోసియేషన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు

ఆట పాటల సందడి

గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్లో విద్యార్థుల నృత్యాలు

తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో శుక్రవారం మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారులు, ఉపాధ్యాయులు చాచా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **- న్యూస్‌టుడే బృందం**

కొండపల్లి: క్విజ్ పోటీల్లో విజేతలతో ఉపాధ్యాయులు

తిరువూరు అంబేడ్కర్ బాలుర పాఠశాలలో..

నరసాపురం గురుకులంలో..

కాచవరం పాఠశాలలో కేకు కోస్తూ..

మైలవరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు ఫలాలు అందజేసిన లీలావతి పాఠశాల విద్యార్థులు

చంద్రగూడెం పాఠశాలలో నివాళులర్పిస్తూ..

చెవుటూరులో..

తిరువూరు: చింతలపాడు బడిలో..

బూడిద నీటి నుంచి ప్రజలను కాపాడాలి

సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

కొండపల్లి: బూడిద, బూడిద నీటి నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఎం నాయకులు అన్నారు. తాగునీటి పథకంలో బూడిద కలవడంపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణను కొండపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షిత పథకంలోకి ఎన్టీటీపీఎస్ బూడిద నీరు కలుస్తుందన్నారు. దీనిపై సంస్థ అధికారులు కాదని చెబుతున్నా ఇది వాస్తవమన్నారు. ఈ కలుషితం వల్ల ప్రజలకు రోగాలు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇప్పటికే వాయు కాలుష్యం వల్ల అనేక వ్యాధులతో ఈ ప్రాంత వాసులు అవస్థలు పడుతూనే ఉన్నారన్నారు. నీటి కాలుష్యాన్ని యుద్ధ ప్రాతిపదికన సరిచేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి కొల్లి వెంకటేశ్వరరావు, మహేష్, విఠలరావు, బాషా, కొండలరావు, వెంకటేశ్వరరావు, పార్వతి, బేబీ సరోజని తదితరులు పాల్గొన్నారు.

LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING (Autonomous)
MYLAVARAM-521 230. NTR District, Andhra Pradesh
Ph: 08659-222933, 934 Cell: 73863 49999, 99120 30759 www.lbrce.ac.in

APPGECET-2025 SPOT (CAT-A) ADMISSIONS

AP PGECET-2025 qualified students who have not taken admission in any college are informed to attend **Spot Admissions (CAT-A)** in our college at **9.00 a.m.** on **17-11-2025** with all Original Certificates with 3 sets Xerox copies, 4 Photos along with Tuition Fee of **Rs.71,500/-** + Spot Admission Processing Fee. Selections will be made on the merit basis as per the guidelines laid down by APSCHE.

M.Tech. Programme Wise Vacancies
Data Science: 4, Power Electronics and Electrical Drives: 05
VLSI & Embedded Systems Design: 02, Thermal Power Engineering: 05
Date: 14.11.2025, Place: Mylavaram **Sd/-PRINCIPAL**

LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING (Autonomous)
MYLAVARAM-521 230. NTR District, Andhra Pradesh
Ph: 08659-222933, 934 Cell: 73863 49999, 99120 30759 www.lbrce.ac.in

Applications are invited under Category-B APPGECET admissions for A.Y. 2025-26 (15% Non-NRI quota + 15% NRI quota)

M.Tech.	Data Science	Power Electronics and Electrical Drives	VLSI & Embedded Systems Design	Thermal Power Engineering
Intake	06	06	06	06
Cat 'B'	02	02	02	02

Applications can be obtained from the college office (10.00 A.M. to 5.00 P.M) or can be downloaded from the college website from **16-11-2025 & 17-11-2025.** Merit list will be displayed in the Notice Board and Website of the Institution on 19-11-2025. Filled in applications along with copies of relevant certificates and prescribed application fee shall be submitted to the college on or before 24-11-2025. Admissions will be made as per APSCHE Guidelines.

For Admissions contact: 73863 49999, 99120 30759
Date: 14.11.2025, Place: Mylavaram **Sd/-PRINCIPAL**

చంద్రమౌళీశ్వరుడికి విశేష పూజలు

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా శుక్రవారం తిరువూరు పట్టణంలో చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు శివలింగానికి అభిషేకాలు, అర్చనలు, గవ్వలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఈ పంట నమోదు ముసాయిదా జాబితా విడుదల

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ఖరీఫ్ సీజన్ 2025లో పంటలు వేసి ఈ పంట నమోదు చేయించుకున్న రైతుల ముసాయిదా జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాలలో 14 నుంచి 17వ తేదీ వరకు ప్రదర్శనకు ఉంచుతారని ఏవో షేక్ టిప్పుసుల్తాన్ తెలియజేశారు. శుక్రవారం విస్సన్నపేటలో ఏఈవో ఉషారాణి, స్థానిక రైతులతో కలిసి ఆయన ముసాయిదా జాబితాను విడుదల చేశారు.

ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నియామకం

విస్సన్నపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శిగా స్థానిక చంద్రుపట్ల ప్రాథమిక పాఠశాల(ఎల్.టి) ప్రధానోపాధ్యాయులు గుగులోతు భల్యా నియమితులైనట్లు విస్సన్నపేట మండల అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడిగా వి.ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్‌గా ఎస్.రామ కోటయ్యలు నియమితులయ్యారు. ఇటీవల జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారన్నారు.

పీఏసీఎస్‌లో వారోత్సవాలు ప్రారంభం

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు మండలం లక్ష్మీపురం పీఏసీఎస్‌లో శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సహకార సంఘాలు అత్యుత్తమైన సేవలు అందిస్తున్నట్లు వక్తలు తెలిపారు. పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఎన్.ప్రమీల, సీఈవో బి.రఘురామ్, సభ్యులు ఎం.నరసింహారావు, కె.పుల్లయ్య పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

రైతులకు సూచనలిస్తున్న శ్రీనివాసరావు, సూరిబాబు తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గించాలని మైలవరం ఏడీఏ ఎం శ్రీనివాసరావు రైతులకు సూచించారు. కుంటముక్కలలో వరి పొలాలను పొలంబడిలో భాగంగా శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. పంటలపై ఎరువులు, పురుగుమందులు వాడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండల వ్యవసాయాధికారి సూరిబాబు, వీఏఏలు, తెదేపా నాయకులు సుఖవాసి శ్రీహరి, లంకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

పవిత్రోత్సవాలు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ రామాలయంలో శుక్రవారం రాత్రి పవిత్రోత్సవాలను ప్రారంభించారు. మాగల్లు ముత్యాలమ్మ దేవాలయంలో మహిళలు సంకీర్తనలు ఆలపించారు. ముత్యాలమ్మను నూతన వస్త్రాలతో అలంకరించారు. పల్లగిరిపై త్రిశక్తి దేవాలయంలో శుక్రవారం రాత్రి కార్తిక దీపోత్సవం నిర్వహించారు.

పాఠశాల బస్సులో పొగలు

త్రుటిలో తప్పిన ప్రమాదం

నిలిపిన బస్సు

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : బాలల దినోత్సవం రోజున విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. జగన్నాథపురం సెయింట్ జోసఫ్ పాఠశాలకు చెందిన బస్సులో అకస్మాత్తుగా పొగలు రావడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి విద్యార్థులను దించివేశాడు. శుక్రవారం పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల బస్సులో ఇళ్లకు వెళ్తుండగా జుజ్జూరు బస్టాండ్ కూడలి సమీపానికి వచ్చేసరికి బస్సులో పొగలు రావడంతో డ్రైవరు అప్రమత్తమై బస్సును పక్కకు నిలిపాడు. విద్యార్థులను కిందికి దించారు. వారిని వేరొక బస్సులో ఇళ్లకు పంపారు. అనంతరం పొగలు ఆగేలా చేశారు.

అందరూ ఒక్కటై.. ఆడి పాడారు

ఆర్యవైశ్య మండల సంఘం 35వ కార్తిక మాస వన సమారాధన కార్యక్రమం అల్లూరు శివారు మామిడి తోటలో శుక్రవారం నిర్వహించారు. జుజ్జూరు ఆర్య వైశ్య సంఘం నిర్వహించిన వన సమారాధనలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ల సత్యంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆటపాటలతో సందడి చేశారు.

–అల్లూరు (వీరులపాడు), న్యూస్‌టుడే

అపార కష్టాలు

- విద్యార్థుల పాఠశాల రికార్డు, ఆధార్ కార్డుల్లో వ్యత్యాసం
- వివరాల నమోదుకు జాప్యం

జొన్నలగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

పాఠశాలల్లో విద్యార్థుల అపార్ సంఖ్య నమోదుకు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు లాగే ప్రతి విద్యార్థికి అపార్ సంఖ్య కేటాయిస్తున్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి. పాఠశాల రికార్డుల్లో విద్యార్థుల జన్మదిన తేదీ, ఆధార్ కార్డులో జన్మదిన తేదీకి వ్యత్యాసాలు ఉండటంతో ఇవి నమోదు కావడం లేదు. దీంతో విద్యార్థుల జనన ధ్రువపత్రాలు తెచ్చుకుని దీని ప్రకారం ఆధార్ కార్డుల్లో మార్పులు చేయించుకోవాలి. జనన ధ్రువపత్రాలు, ఆధార్ కేంద్రాల్లో మార్పులకు విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు.

ప్రతి విద్యార్థికి 12 సంఖ్యలతో..

ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీగా (అపార్) ప్రతి విద్యార్థికి 12 సంఖ్యలతో అపార్ ఐడీ నమోదు చేస్తున్నారు. ఒన్ నేషన్. . ఒన్ స్టూడెంట్ ఐడీ పేరుతో దేశవ్యాప్తంగా ఇది చేపట్టారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఈ ఐడీ కీలకంగా మారుతుంది. దీంతో నమోదు తప్పనిసరి చేశారు.

నమోదు తప్పనిసరి

అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అపార్ ఐడీ నమోదు తప్పనిసరిగా చేయాలి. భవిష్యత్తులో వారి ఉన్నత చదువులకు ఇబ్బంది లేకుండా రికార్డు కచ్చితంగా ఉండేందుకు ఇది వీలు పడుతుంది. ఆధార్ కార్డుల్లో తప్పులు సవరించుకుని పాఠశాలల్లో ఐడీ నమోదు చేయించుకోవాలి. ఉపాధ్యాయులు దీనిపై దృష్టి పెట్టాలి.

- యూవీ సుబ్బారావు, డీఈవో

☛ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఇప్పటి వరకు 28,753 మంది విద్యార్థులకు 26,968 మంది అపార్ సంఖ్య నమోదు పూర్తి చేశారు. ఇంకా 1785 మందివి నిలిచాయి. నందిగామ నియోజకవర్గంలో 13,704 మందికి 12,636, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 12,343కి 11652 మందివి నమోదు చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇంకా 1,759 మందివి చేయించాలి. పాఠశాలల్లో నమోదు చేయించిన జన్మదిన తేదీకి, ఆధార్ కార్డుల్లో నమోదైన పుట్టినరోజుకు వ్యత్యాసాలతో ఇవి నమోదు కావడం లేదు. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంకా 80 మంది, మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో 40 మందివి నమోదు చేయాల్సి ఉంది. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ సచివాలయాల నుంచి జనన ధ్రువపత్రాలు తీసుకుని ఆధార్ కేంద్రాలకు వెళ్లి మార్పులు చేయించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డుల్లో పుట్టిన తేదీలు సక్రమంగా ఉంటే అపార్ సంఖ్య నమోదవుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇది నిరంతర ప్రక్రియ అయినా అపార్ సంఖ్య నమోదు తప్పనిసరి చేశారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

16న కమ్మ సంఘం కార్తిక వనసమారాధన

నందిగామ : నందిగామ చిరుమామిళ్ల శేషాద్రి నాయుడు ప్రాంగణంలో ఆదివారం కమ్మ సంఘం కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, పాలేటి సతీష్, వాసిరెడ్డి ప్రసాద్ తెలిపారు. పేద విద్యార్థులకు రూ. 13లక్షల ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు.

16న మునేరు ఒడ్డున ఆర్యవైశ్యుల వేడుక

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామలో 16న ఆర్యవైశ్య బాలభక్త సమాజం ఆధ్వర్యంలో 105వ ఆర్య వైశ్య కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ కుంచం లక్ష్మీనారాయణ, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షుడు పారేపల్లి సాయిబాబు తెలిపారు. స్థానిక మునేరు ఒడ్డునున్న చల్లా సంగమేశ్వరరావు, భద్రయ్య మామిడితోటలో నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

PASSPORT No. G1153444
MISSING

I Ponagandla Srinivasa Reddy S/o Mysor Reddy R/o 6-527/1A, RTC Colony, Jaggayyapet Town & Mandal, NTR Dt, AP, 521 175.
I Have lost my original above Passport while going to Xerox centre in Jaggayyapet on 20-09-2025. Anybody found please inform.
✆ 94938 56386

కారు బాంబు మృతులకు న్యాయవాదుల నివాళి

నందిగామ, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : దిల్లీ బాంబు దాడిలో మృతులకు న్యాయవాదులు నివాళి అర్పించారు. నందిగామ, జగ్గయ్యపేట కోర్టుల ప్రాంగణంలో శుక్రవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బాంబు దాడిని నిరసిస్తూ కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి మృతుల ఆత్మశాంతికి మౌనం పాటించారు. రెండు చోట్ల సంఘాల అధ్యక్షులు నండ్రు బాబు విద్యాసాగర్, అన్నెపోగ సుందరరావు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవతోనే పార్టీకి బలం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: త్రికరణశుద్ధిగా ప్రజాసేవ చేయడం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో కమిటీల డైరెక్టర్లు, పార్టీలో

వేదికపై కమిటీ ప్రతినిధులతో ప్రమాణం చేయిస్తున్న నాయకులు

పదవులు పొందినవారు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన కమిటీలు, వివిధ విభాగాల ప్రతినిధులు, వార్డు స్థాయిలో పనిచేసే శ్రేణులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కనక దుర్గ గుడి పాలకవర్గ డైరెక్టర్‌గా నియమితులైన మన్నె కళావతి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కర్రి శేషగిరిరావు (చిన్నా), వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తాళ్లూరి పార్వతిలను ఎమ్మెల్యే సహా నాయకులు సత్కరించారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొరారు సత్యనారాయణప్రసాద్, నూకల కుమారరాజా, మేకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చందాపురంలో లెమన్ స్పూన్ ఆటలో బాలికలు

ఘనంగా బాలల దినోత్సవం

న్యూస్‌టుడే, బృందం : జిల్లాలో పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల వేషధారణలు అలరించాయి.



లింగాలపాడులో విద్యార్థినుల కోలాటం

చెత్త కుప్పలు.. వాహనదారులకు వెతలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గౌరవరం గ్రామంలో రోడ్డుపై చెత్త కుప్పలు పేరుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటి కారణంగా అక్కడ పందులు, కుక్కలు చేరి.. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులపై దాడి చేస్తున్నాయంటున్నారు. గాలికి చెత్త ఎగిరి వాహనదారుల కళ్లలో పడుతోంది. చెత్తకుప్పలు రోడ్డుపై వేయకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై చెత్త కుప్పలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

గౌరవరంలో రోడ్డుపై వ్యర్థాలు

డ్రెయిన్లు నిండి దుర్గంధం: గ్రామంలో డ్రెయిన్లు నిండి దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల దోమల బెడద ఎక్కువై గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రెయిన్లలో వెంటనే పూడిక తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

22న వైద్య శిబిరం

జగ్గయ్యపేట: ఈనెల 22న జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న వైద్య శిబిరం నిర్వహణకు చిల్లకల్లు జడ్పీ స్కూల్ ఆవరణను ఎంపిక చేసిన అధికారులు శుక్రవారం.. ఆ స్థలాన్ని పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా ఐఈ సమన్వయకర్త నారాయణ స్థలం పరిశీలించి ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ప్రధానోపాధ్యాయులు ఎం.రమణ, సీఎంఆర్‌టీ వెంకటేశ్వర్లు, ఏఈఆర్‌పీలు డి.ఉదయలక్ష్మి, డి.జానకి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని జొన్నలగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలకు శుక్రవారం పాఠశాల 1987- 88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ.14,500 విలువైన మైక్‌సెట్ బహూకరించారు. వారికి ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాజాబీ కృతజ్ఞతలు తెలిపారు. 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 550 మార్కులు పైగా సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5 వేలు అందజేస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. విద్యా కమిటీ ఛైర్మన్ వీరాస్వామి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మాగల్లుకు 24 గంటలు విద్యుత్తు సరఫరా

నందిగామ గ్రామీణం: మండలంలోని మాగల్లు గ్రామానికి శుక్రవారం నుంచి 24 గంటలు విద్యుత్తు సరఫరా ఇస్తున్నారు. రూరల్ విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో విద్యుత్తు లైన్‌మెన్లు గ్రామంలో గృహావసరాలకు తొర్రగుడిపాడు విద్యుత్తు ఉప కేంద్రం నుంచి ఏర్పాటు చేసిన 11 కేవీ లైన్ నుంచి విద్యుత్తు సరఫరా కలిపారు. దీంతో ఇకపై 24 గంటలు గృహావసరాలకు విద్యుత్తు సరఫరా ఉంటుందని ఏఈ తెలిపారు.

సరస్వతి విగ్రహం ఏర్పాటు

వీరులపాడు : వీరులపాడులో వాసిరెడ్డి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని పూర్వ విద్యార్థి పారుపల్లి వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేశారు.

కేంద్రం పథకాలు ప్రజలకు చేర్చాలి

జుజ్జూరు (వీరులపాడు) : ప్రతి గ్రామంలో భాజపా తత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడం, గ్రామస్థాయిలో పార్టీ బలపడే లక్ష్యంగా ప్రవాస యోజన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పేర్కొన్నారు. మండల పరిధి జుజ్జూరులో వీరులపాడు మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన పూల వెంకటేశ్వరరావు (జక్కన్న)ను పలువురు అభినందించారు.

బిహార్‌లో విజయంతో భాజపా సంబరాలు

సంబరాల్లో నాయకులు

నందిగామ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించటంతో నందిగామలో భాజపా ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేశారు. స్థానిక గాంధీ సెంటర్‌లో శుక్రవారం బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ బిహార్‌లో కూటమి భారీ విజయాన్ని సాధించిందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీష్‌కుమార్ పాలనపై పూర్తి విశ్వాసంతో ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చారని తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు, నాయకులు పోరగంటి నరసింహారావు, తొర్లికొండ సీతారామయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణకు ఆదేశం

చందర్లపాడు, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్‌లో భాగంగా చందర్లపాడు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో 2017లో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఏలూరు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథబాబును విచారణాధికారిగా నియమించారు. గతంలో ఎంపీడీవోగా పనిచేసిన ఎన్.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిపై అభియోగాలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టమని ప్రభుత్వం ఆదేశించింది.

చిన్నారులకు ప్లేట్లు పంపిణీ

నందిగామ : స్థానిక ఒకటో వార్డులోని కుమ్మరి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ క్లబ్ అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వరరావు, కోశాధికారి కేతేపల్లి శ్రీనివాసరావు, ప్రతినిధులు నకిరికంటి వెంకటేశ్వరరావు, కొత్త ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం

వినతి స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

చెవిటికల్లు (కంచికచర్ల), న్యూస్‌టుడే : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. చెవిటికల్లులో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో గ్రామాల్లో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని కూటమి ప్రభుత్వం ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తుందని అన్నారు. గ్రామస్థులు ఇచ్చిన పలు ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, వివిధ మండల శాఖ అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక సహకార సంఘంలో అఖిల భారత సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను సంఘ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ సీఈవో శివరాంబొట్ల కొండలుశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ మున్సిపల్ పాలకవర్గ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు పురపాలక సంఘ కమిషనర్ లోవరాజు తెలిపారు. స్థానిక బాబూ జగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన సమావేశం మొదలవుతుందని, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రహదారి ప్రమాదం.. చెయ్యి కోల్పోయిన యువకుడు

నందిగామ, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై నందిగామ వై జంక్షన్ వద్ద లారీ ఢీకొని యువకుడు చెయ్యి కోల్పోయాడు. శుక్రవారం వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సాంశివరావు కంచల వద్ద ఇటుక బట్టీల వద్ద నుంచి నందిగామకు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. వై జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డుపై వస్తుండగా అదే మార్గంలో ఓ లారీ ద్విచక్ర వాహనాన్ని క్రాస్ చేసి ముందుకు వెళ్లి, దాని డ్రైవర్ లారీని ఒక్కసారిగా పక్కకు తిప్పాడు. ఈక్రమంలో సాంబశివరావు కిందపడ్డాడు. లారీ టైర్లు కుడిచెయ్యిపై నుంచి వెళ్లటంతో చెయ్యి నుజ్జునుజ్జు అయింది. స్థానికులు వెంటనే విజయవాడ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి చెయ్యి పూర్తిగా తొలగించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మృతి

కంచికచర్ల, న్యూస్‌టుడే : విద్యుత్తు షాక్‌కు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఎస్సై పి.విశ్వనాథ్ వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరుకు చెందిన పుట్టా నారాయణ (30) గత నెల 10న కంచికచర్ల మండలం కీసరలో నిర్మాణంలో ఉన్న ఇంటికి సెంట్రింగ్ పనులు చేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

విఘ్నేశ్వర స్వామి ఆలయంలో చోరీ

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో విఘ్నేశ్వర స్వామి ఆలయంలో దొంగలు చోరీ చేశారు. గురువారం అర్ధరాత్రి ఆలయ ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి లోపలికి వచ్చారు. అనంతరం హుండీ ధ్వంసం చేసి.. రూ.30 వేల విలువైన కానుకలు ఎత్తుకెళ్లారు. మరో హుండీ పగలగొట్టేందుకు విఫల యత్నం చేశారు. శుక్రవారం ఉదయం పూజారి గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ వైవీవీఎల్ నాయుడు సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేస్తున్నారు. ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలించారు. కేసు నమోదు చేశారు.

భర్త వేధింపులపై కేసు నమోదు

వత్సవాయి, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిక నిత్యసౌజన్యకు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న మైలవరం గ్రామానికి చెందిన తాటికొండ రాజేష్‌తో రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఓ పాప ఉంది. రాజేష్‌కు వివాహానికి ముందు నుంచే వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉంది. మద్యం తాగి చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. దీనిపై అదనపు కట్నం ఇంకా కావాలని వేధిస్తున్నాడు. వివాహ సమయంలో రూ.4 లక్షలు, రూ.2 లక్షల విలువైన బంగారం, ఓ స్కూటీ కూడా ఇచ్చారు. శుక్రవారం వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

17 నుంచి విద్యాసంస్థల్లో ఆధార్ శిబిరాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని విద్యాసంస్థల్లో ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.శ్రీను తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంపిక చేసిన చోట శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

నందిగామ, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని స్థానిక జిల్లా అదనపు కోర్టు జడ్జి శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఏడీజే కోర్టులో శుక్రవారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏడీజే కోర్టు సూపరింటెండెంట్ పి.జీవన్‌జ్యోతి, న్యాయవాదులు మట్టా ప్రసాద్, మన్నెం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేటలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటాలకు నివాళి అర్పించారు.

ఆత్మీయ ఆహ్వానం

కమ్మ సంఘం
నందిగామ

కార్తీక మాస వనభోజన మహోత్సవం

దీ. 16-11-2025 ఆదివారం
అనగా రేపు ఉదయం 9 గం॥ల నుండి
కమ్మ సంఘం - నందిగామ వారి ఆధ్వర్యంలో
కమ్మ కళ్యాణ మండపం
(చిరుమామిళ్ళ శేషాద్రినాయుడు ప్రాంగణం)
నందు జరుగు కార్తీక వన సమారాధనకు ఆత్మీయులైన కమ్మ సోదర, సోదరీమణులు అందరూ పాల్గొన కోరుచున్నాము వన సమారాధన సందర్భంగా **నిరుపేదలైన 130 మంది విద్యార్థినీ విద్యార్థులకు చదువు నిమిత్తం Rs. 13,00,000/- స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడును.**
దీని నిమిత్తం నందిగామ కమ్మ సంఘం
గౌరవ అధ్యక్షులు మరియు మైలవరం శాసనసభ్యులు
శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు గారు
Rs. 5,00,000/-,
ప్రముఖ వ్యాపారస్తులు
శ్రీ సోలా వెంకటేశ్వరరావు గారు
Rs. 1,00,000/- మరియు
నందిగామ కమ్మ సంఘం నుండి
Rs. 7,00,000/- అందించియున్నారు.

కమ్మ సంఘం
నందిగామ

LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING (Autonomous)
MYLAVARAM-521 230. NTR District, Andhra Pradesh
Ph: 08659-222933, 934 Cell: 73863 49999, 99120 30759 www.lbrce.ac.in

APPGECET-2025 SPOT (CAT-A) ADMISSIONS

AP PGECET-2025 qualified students who have not taken admission in any college are informed to attend **Spot Admissions (CAT-A)** in our college at **9.00 a.m.** on **17-11-2025** with all Original Certificates with 3 sets Xerox copies, 4 Photos along with Tuition Fee of **Rs.71,500/-** + Spot Admission Processing Fee. Selections will be made on the merit basis as per the guidelines laid down by APSCHE.

M.Tech. Programme Wise Vacancies
Data Science: 4, Power Electronics and Electrical Drives: 05
VLSI & Embedded Systems Design: 02, Thermal Power Engineering: 05

Date: 14.11.2025, Place: Mylavaram **Sd/-PRINCIPAL**

LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING (Autonomous)
MYLAVARAM-521 230. NTR District, Andhra Pradesh
Ph: 08659-222933, 934 Cell: 73863 49999, 99120 30759 www.lbrce.ac.in

Applications are invited under Category-B APPGECET admissions for A.Y. 2025-26 (15% Non-NRI quota + 15% NRI quota)

M.Tech.	Data Science	Power Electronics and Electrical Drives	VLSI & Embedded Systems Design	Thermal Power Engineering
Intake	06	06	06	06
Cat 'B'	02	02	02	02

Applications can be obtained from the college office (10.00 A.M. to 5.00 P.M) or can be downloaded from the college website from **16-11-2025 & 17-11-2025.** Merit list will be displayed in the Notice Board and Website of the Institution on 19-11-2025. Filled in applications along with copies of relevant certificates and prescribed application fee shall be submitted to the college on or before 24-11-2025. Admissions will be made as per APSCHE Guidelines.

For Admissions contact: 73863 49999, 99120 30759

Date: 14.11.2025, Place: Mylavaram **Sd/-PRINCIPAL**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

పలువురికి అపరాధ రుసుము విధింపు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : పలు ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిపై అధికారులు కేసులు నమోదు చేసి మొబైల్ కోర్టులో హాజరుపర్చగా, విచారించిన జడ్జి వారికి తగిన అపరాధ రుసుము విధించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో పశ్చిమంలోని సర్కిల్- 1 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తున్న 22 మందిని అధికారులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. కార్పొరేషన్ అధికారులు మొబైల్ కోర్టు జడ్జి లెనిన్‌బాబు ముందు హాజరు పరచగా ఆయన వారికి రూ.9,150 అపరాధ రుసుముగా విధించి వసూలు చేయించారు. అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం తొలగించారు. కార్మెల్‌నగర్, అరండల్‌పేట, గుణదల ప్రాంతాల్లోని పలు అక్రమ కట్టడాలను ప్రణాళికాధికారి వసీంబేగ్ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు, ప్రణాళిక విభాగం సిబ్బంది కూల్చివేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

పీఎన్‌బీ రిటైల్ రుణమేళా

కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ్, వంశీకృష్ణ, డీజీఎం నరేష్, పంకజ్‌కపూర్ తదితరులు

పోరంకి, న్యూస్‌టుడే : పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రిటైల్ రుణమేళా నిర్వహించారు. పోరంకి ద్వారకా రెసిడెన్సీలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్రెడాయ్ విజయవాడ సెక్రటరీ రఘురామ్, క్రెడాయ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు టి.వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం బి.నరేష్ మాట్లాడుతూ నూతన గృహ, వ్యక్తిగత, విద్య, ఆస్తి, తనఖా రుణాలకు సంబంధించి వర్తించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రయోజనాలు తెలియజేసేందుకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్‌కపూర్, అధికారులు, డీలర్లు, బిల్డర్లు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు

ఆక్రమణలు తొలగించరు.. అర్హులకు ఇవ్వరు!

శిథిలమవుతున్న జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

జక్కంపూడిలో నిరుపయోగంగా ఇళ్లు

నగర, శివారు ప్రాంతాల్లో జేఎన్‌ఎన్‌యూఆర్ఎం కింద నిర్మించిన వేలాది ఇళ్లు ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. కాలువ గట్లు, బుడమేరు, కొండ ప్రాంతాల్లో ప్రమాదకర స్థితిలో నివసిస్తున్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించి తరలించాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన గృహాలు శిథిలావస్థకు చేరాయి.

18 ఏళ్ల క్రితం ఈ పథకం కింద విజయవాడ నగరానికి కేంద్రం 28,152 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేసింది. మొదటి దశలో జక్కంపూడి, సింగ్‌నగర్, వాంబేకానీ, రాధానగర్, రాజరాజేశ్వరి పేట, గంగిరెద్దులదిబ్బ, కండ్రిక ప్రాంతాల్లో 18,155 ఇళ్లను నిర్మించి కొండ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయంగా కేటాయించారు. రెండోదశలో జక్కంపూడి, వాంబే కాలనీ, విద్యాధరపురం కబేళా ప్రాంతాల్లో 3,136 ఇళ్లను 8 ఏళ్ల కిందట నిర్మించినా అర్హులకు నేటికీ కేటాయించలేదు.

రూ.100 కోట్ల అప్పు..: జక్కంపూడిలో 8,608 నిర్మాణాలు 2010లో చేపట్టేందుకు చర్యలు తీసుకోగా.. మొదటి దశలో 6,752 నిర్మించారు. అందుకు రూ.258.24 కోట్లు ఖర్చు చేశారు. రెండో దశలో 1,856 ఇళ్లను నిర్మించగా కేటాయింపు ప్రక్రియ పూర్తి కాలేదు. కబేళా, ఎక్సెల్ ప్లాంట్ ఇతర ప్రాంతాల్లో జేఎన్‌ఎన్‌యూఆర్ఎం నిర్మాణాలకు రూ.100 కోట్లు అప్పు చేసి నేటికీ కిస్తీలు చెల్లిస్తున్నా అర్హులకు ఇళ్లు కేటాయింపులో పాలకులు అలసత్వం చేస్తున్నారు.

వైకాపా హయాంలో అనర్హులకు కేటాయింపు: వైకాపా అధికారంలోకి వచ్చాక పలు ఇళ్లను తమ పార్టీ మద్దతుదారులు, అనర్హులకు కట్టబెట్టింది. కృష్ణానది రక్షణగోడ నిర్మాణ సమయంలో 864 మందికి కేటాయించగా.. వారిలో అనేకమంది అనర్హులేనన్న ఆరోపణలు వచ్చాయి. ఆ తరువాత పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట 650 మందికి ఇళ్లు కేటాయించగా వారిలోనూ చాలామంది అనర్హులు ఉండటం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఈ గృహాలను అర్హులకు కేటాయించాల్సి ఉంది.

అడ్డుపడుతున్న రాజకీయ నాయకులు : బుడమేరు, కృష్ణానది కట్ట, ఏలూరు, బందరు, రైవస్ కాలువలు, కొండ ప్రాంతాల్లో అనేక ఆక్రమణలు ఉన్నాయి. వాటిలో ఎక్కువ ప్రమాదకర స్థితిలో ఉన్నా రాజకీయ కారణాల వల్ల తొలగించేందుకు ప్రయత్నించడం లేదు. కృష్ణా నది కరకట్ట వెంట దాదాపు 6,500 ఆక్రమణలున్నట్లు గుర్తించి సర్వే ద్వారా అర్హులకు ఇళ్లు కేటాయించేందుకు అధికారులు గతంలో పలుమార్లు యత్నించగా.. రాజకీయ పక్షాలు అడ్డుపడ్డాయి. అనంతరం నగరంలో కొద్దిపాటి ఆక్రమణలు తొలగించి వారితో పాటు, అనర్హులకు కూడా ఇళ్లు కేటాయించారు.

రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి

విద్యార్థులతో కలిసి ర్యాలీలో ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం, అధికారులు

పటమట, న్యూస్‌టుడే : రహదారి భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం అన్నారు. శుక్రవారం బెంజ్ సర్కిల్ సమీపంలోని చైతన్య కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు, శిరస్త్రాణం ఆవశ్యకతపై ఆమె అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్సై రాజేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మురుగు వ్యవస్థ మెరుగుకు రూ.80 కోట్లు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నగరంలోని తూర్పు నియోజకవర్గంలో మురుగు వ్యవస్థ మెరుగుకు సీఆర్‌డీఏ నుంచి రూ.80 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. వచ్చే వర్షాకాలం లోగా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. మూడో డివిజన్ నాగార్జున నగర్‌లో మహానాడు రోడ్డు జెమిని భవన్ వెనక వైపున రూ.17 లక్షలతో రోడ్డు, మురుగు కాలువ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గద్దె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొత్త రోడ్లు, మురుగు వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కరెన్సీనగర్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, మదర్ థెరిస్సా కాలనీ, పాత తూర్పు కార్యాలయం వద్ద మురుగు నీరు, వర్షం నీటిని మళ్లించేందుకు కాలువ నిర్మాణానికి ముందుగా ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో దాడి సుబ్బారావు, యలమంచిలి పండు, గద్దె రమేష్, పృథ్వీచంద్రరావు, మంచిలి నారాయణరావు, పి.సీతారామయ్య, యలమంచిలి రాజేష్, గల్లా రవి, మోహన్‌రావు, బెజవాడ నజీర్, ఈశ్వర సామ్రాజ్యం, డీఈ రామారావు, ఏఈ దీక్షిత్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

అంతా మా ఇష్టం

అయ్యప్పనగర్‌లో మందుబాబుల ఆగడాలు

పటమట, న్యూస్‌టుడే: అయ్యప్పనగర్‌లోని మద్యం దుకాణం మందుబాబులకు అడ్డాగా మారింది. ఇక్కడే బహిరంగంగా మద్యం తాగుతున్నారు. దుకాణం ఎదుట వాహనాలు ఇష్టానుసారం నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులకు వెళ్తున్నారు. అయ్యప్పనగర్, మెగా ఎస్టేట్, యనమలకుదురు వెళ్లే ప్రజలకు ఇదే ప్రధాన మార్గం. సమీపంలో పాఠశాలలు ఉన్నాయి. రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న మహిళలు, విద్యార్థినులతో మందుబాబులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇళ్ల మధ్యలో ఉన్న ఈ మద్యం దుకాణం తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు దృష్టి సారించి మందుబాబుల ఆగడాలు అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తొలగించాలని స్థానికులు పేర్కొంటున్నారు.

రోడ్డు సగభాగం వరకు నిలిపిన వాహనాలు

క్షేత్రస్థాయి సందర్శనలతో విజ్ఞానం

విజయవాడ సిటీ : విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకునే చదువుతో పాటు క్షేత్రస్థాయి సందర్శన వల్ల అవగాహన, విజ్ఞానం పెంపొందించుకోవడానికి దోహద పడతాయని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) విజయవాడ బ్రాంచ్ చైర్మన్ కుచంపూడి నారాయణ అన్నారు. ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో సీఏ విద్యార్థులు శుక్రవారం నగరం నుంచి బయలుదేరి పెదవడ్లపూడిలో ఉన్న కోకోకోలా కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా శీతల పానీయాల తయారీ విధానం, ఉత్పత్తి చేసిన బాటిల్స్ ఎగుమతి విధానం, గోడౌన్, సంస్థలో ఆదాయ, వ్యయాల నిర్వహణ గురించి విద్యార్థులు తెలుసుకున్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ఇంద్రకీలాద్రి : భక్తుల మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ అన్నారు. కార్తిక మాసంలో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అధికారులతో కలిసి దుర్గగుడి ఈవో శీనానాయక్ పలు ప్రాంతాలను పరిశీలించారు. పాదరక్షల స్టాండ్, క్లోక్ రూమ్, అన్న ప్రసాద పంపిణీ, సెల్‌ఫోన్ డిపాజిట్ కౌంటర్లు, పొంగళ్ల షెడ్ వద్ద భక్తులు పడుతున్న ఇబ్బందులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్నప్రసాద నాణ్యతను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలన్నారు.

శరణాలయంలో బాలల దినోత్సవం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో పైన్ ఆనంద శరణాలయంలో బాలల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కోయించారు. మిఠాయిలు పంచారు. వారితో కలిసి విద్యార్థులు నృత్యాలు చేశారు. అనంతరం వారికి చాపలను కళాశాల జాతీయ సేవా పథకం అధికారి వి.వెంకటేశ్వరరావు అందజేశారు. ప్రిన్సిపల్ ఎం.అనూరాధ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మొగల్రాజపురం (విజయవాడ సిటీ) : వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం చదువు, హాజరు, క్రీడలు, సాంస్కృతిక అంశాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య బహుమతులు అందజేశారు.

చిన్నారులతో నృత్యం చేస్తున్న విద్యార్థులు

దుర్గంధం.. రోడ్లలో తిరగలేం

12వ డివిజన్ అయ్యప్పనగర్ శివాజీ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగి పోతోంది. మురుగు బయటకు రావడంతో దుర్వాసన.. దుర్గంధంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పాదచారులు నడవలేని పరిస్థితి. ఇళ్లల్లో ఉండలేక పోతున్నామని, సిబ్బందికి చెప్పినా పూడిక తీయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

-కరెన్సీనగర్, న్యూస్‌టుడే

మురుగు లీకేజీతో దుర్గంధం

మహిళల భాగస్వామ్యంతో సమ్మిళిత వృద్ధి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : ఏదైనా ప్రదేశంలో పని చేస్తున్న మహిళలకు భద్రత కల్పించి.. ఉత్సాహకతతో వారి భాగస్వామ్యాన్ని పెంచుకుంటేనే.. ఆర్థిక సాధికారత, సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుందని వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బి.కీర్తి అన్నారు. దేశంలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్), మహిళలపై లైగింక వేధింపులు, నియమాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఉద్యోగులకు, సిబ్బందికి శుక్రవారం రోజు కార్యశాల నిర్వహించారు.

కార్యశాలలో మాట్లాడుతున్న కీర్తి తదితరులు

కీర్తి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని మహిళలకు పని చేసే చోట సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం -2013 లక్ష్యమన్నారు. మహిళా ఉద్యోగినులకు ప్రాథమిక హక్కులైన స్వేచ్ఛ, సమానత్వం, జీవించే హక్కుల సాధనకు ఈ చట్టం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. మహిళలపై లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి పోష్ చట్టం పదునైన ఆయుధంగా తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, వ్యాపార సంస్థలు, పరిశ్రమల యజమానులు చట్టం నిర్వహణ, పర్యవేక్షణ, కార్యాలయ నియంత్రణ, విధానాల రూపకల్పనకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఏడీసీ జనరల్ మేనేజర్ కె.శ్రీహరి మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీని సమర్థంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యశాలలో ఏడీసీ అకౌంట్స్ అధికారి ఎల్.ఎస్.వి.భవన్నారాయణ, ఐసీసీ కమిటీ ప్రిసైడింగ్ అధికారి వాణి ఫణిశ్రీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారిణికి అభినందనలు

అనూషకు జ్ఞాపిక అందిస్తున్న లక్ష్మణరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారిణి ఎన్.అనూషను శుక్రవారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ అకాడమీలో అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు అభినందించారు. ఈ ఏడాది మార్చిలో గ్రేటర్ నోయిడాలో జరిగిన 2వ ఇండియన్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం, తొలి సౌత్ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో అనూష టీమ్ విభాగంలో పసిడి, మిక్స్‌డ్‌లో కాంస్యం, వ్యక్తిగత విభాగంలో రజత పతకాలు సాధించింది. శుక్రవారం క్రీడాకారిణి అనూష కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్, డైరెక్టర్ వి.బాబూరావుతో కలిసి అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావును మర్యాదపూర్వకంగా కలిసింది. ఆయన ఆమెను అభినందించారు.

క్రీడాకారిణులకు.. ప్రిన్సిపల్

స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో పసిడి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. 11 నుంచి 13 వరకు శ్రీకాకుళంలో జరిగిన పోటీల్లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్.లీలామృత, ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.గీతిక జిల్లా బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోవడానికి కృషి చేశారని పేర్కొన్నారు. వారిని శుక్రవారం అధ్యాపకులు అభినందించారు.

క్రీడాకారిణులతో కళాశాల ప్రిన్సిపల్ పద్మజ

ఆర్చర్ల ప్రతిభపై శాప్ ఛైర్మన్ హర్షం

ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన ఆర్చర్లు వెన్నం జ్యోతి సురేఖ, బొమ్మదేవర ధీరజ్ ఛాంపియన్లుగా నిలవడంపై రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ఆర్చర్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు పయనం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పల్నాడు జిల్లా వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 15 నుంచి మూడు రోజుల పాటు జరిగే 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్- 19 బాల, బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనే కృష్ణా జట్లు శుక్రవారం రాత్రి నగరం నుంచి పయనమయ్యాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి వి.రవికాంత తెలిపారు.

సానుకూల దృక్పథంతోనే విజయాలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే జీవితంలో మరిన్ని విజయాలు సొంతమవుతాయని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బి.రమేశ్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'స్థిరమైన భవిష్యత్తు కోసం సార్వత్రిక మానవ విలువలు' అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేశ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవీయ విలువలను పాటించాలని సూచించారు. మొబైల్ వినియోగం మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని.. నియంత్రించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మనోరంజని, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టీఎస్ రవికిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రమేశ్

ఉత్సాహంగా ముగిసిన 'స్పోర్ట్స్-ఎ-థాన్'

బాస్కెట్ బాల్ విజేత వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టుకు విన్నర్ ట్రోఫీ, చెక్కును అందిస్తున్న జీఎస్‌సీ బోస్, ఎల్‌కే మోహన్‌రావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన 'స్పోర్ట్స్-ఎ-థాన్' 2025 గురువారం ముగిసిందని స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. బాస్కెట్ బాల్ బాలుర విభాగం ఫైనల్స్‌లో ఆతిథ్య వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు 44- 40 స్కోర్ తేడాతో వివా స్కూల్ జట్టుపై విజయం సాధించగా.. బాలికల విభాగం ఫైనల్స్‌లో సెయింట్ జాన్స్ స్కూల్ జట్టు 31- 19 స్కోర్ తేడాతో వీపీ సిద్ధార్థ జట్టుపై గెలుపొందింది. విజేతగా నిలిచిన జట్లకు రూ.10 వేలు, రన్నరప్‌గా నిలిచిన జట్లకు రూ.6 వేలు సొంతం చేసుకున్నాయి. బ్యాడ్మింటన్‌లో పలు వయసు విభాగాల్లో నిర్వహించిన బాల, బాలికల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను వీపీ సిద్ధార్థ బృందం సాధించి.. రూ.20 వేలు గెలుచుకుంది.

✦ కానూరు కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన అంతర్ పాఠశాలల స్విమ్మింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు సాధించి.. రూ.20 వేలు సొంతం చేసుకుంది. ముగింపు కార్యక్రమంలో సిద్ధార్థ సంస్థల అకడమిక్ సలహాదారు ఎల్‌కే మోహన్‌రావు, రాష్ట్ర బాస్కెట్ బాల్ సంఘ ఉపాధ్యక్షుడు గుత్తికొండ సుభాష్ చంద్రబోస్ అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ సీతారామయ్య అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి విజేతలను అభినందించారు.

రోగుల సమస్యలు తీర్చాలి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : మూడు రోజులుగా సిటీ స్కాన్ అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం విజయవాడ తూర్పు కమిటీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఆసుపత్రిలోని సీఎస్ఆర్ఎంఓ డా.పద్మావతిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఎం తూర్పు నగర కమిటీ నాయకులు పి.కృష్ణ, నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పటమట, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో అయ్యప్పనగర్ ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 మధ్య రఘు రోడ్డు, మౌలానా రోడ్డు, పప్పుల మిల్లు రోడ్డు, పండరీపురం ఒకటో లైన్ రోడ్డు నుంచి 9 లైన్ వరకు, కరివేపాకు తోట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజశేఖర్ తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

NTR జిల్లా విజయవాడ గురునానక్‌కాలనీ కాపురస్తులు, వీరమాచనేని రామకృష్ణగారి కుమార్తె వీరమాచనేని యష్‌శ్రీ యొక్క W5822357 నెం. గల పాస్‌పోర్టు పటమటలో జిరాక్స్ కోసం ఆటోలో వెళ్తున్న క్రమంలో పోయినది. దొరికినవారు

సంప్ర: 79811 36586

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade # Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academ of General & Technical Education, Vijayawada -10

ADMISSION NOTIFICATION FOR "B" CATEGORY SEATS IN M.PHARM COURSES

Applications are invited from eligible candidates for admission into M.Pharm Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** under Category-B for the academic year 2025-2026.
Application forms can be obtained from the Principal's office between **10.30 AM and 4.00 PM** on all working days from **17.11.2025 to 18.11.2025.** Tuition Fee and processing fee have to be paid for admission as prescribed by APSCHE. All filled-in application forms shall reach the Principal's office on or before **4.00 PM on 18.11.2025.** The selection and admission will be made as per the guidelines of APSCHE.

Vijayawada,
Dt. 14-11-2025
Sd/- Prof. A. Suneetha
PRINCIPAL

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade # Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academ of General & Technical Education, Vijayawada -10

SPOT ADMISSIONS IN M.PHARM COURSES AT 10.30 A.M. ON 17.11.2025

Vacant seats in M.Pharm. Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** for the academic year 2025-2026 will be filled **"on the spot"** at 10.30 a.m. on 17th November, 2025 in accordance with the guidelines issued by APSCHE. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates, APPGECET Rank Card, Hall Ticket and an amount of Rs.84,600/- towards tuition fee,. In addition, processing fee has to be paid as per norms. The admissions will be made in merit order as prescribed under the rules. For category-wise vacancies, refer college web portal: **www.kvsrsiddharthapharma.edu.in.** the admissions made in the Institution are provisional and subject to ratification by the Chairman, APSCHE. As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement by State Government.

Vijayawada,
Dt. 14-11-2025
Sd/- Prof. A. Suneetha
PRINCIPAL

వైద్య శిబిరంలో సేవలు

పటమట, న్యూస్‌టుడే : ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని శనివారం పటమటలోని అనురాధ పాలీక్లినిక్ కార్డియాక్ డయాబెటిస్ ఆసుపత్రిలో వైద్యులు మురళీకృష్ణ, అనురాధ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా అందజేశారు. అనంతరం మధుమేహ నియంత్రణపై రోగులకు అవగాహన కల్పించారు. నవంబరు 30 వరకు రక్త పరీక్షలు చేయించుకునే వారికి రాయితీ ఇస్తున్నట్లు డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు.

సేవలు అందిస్తున్న డాక్టర్ మురళీకృష్ణ

త్వరలో ప్రతి డివిజన్‌లో ప్రజాదర్బార్

పటమట, న్యూస్‌టుడే : సామాన్యుల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు నేరుగా తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం త్వరలో ప్రతి డివిజన్‌లో ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి వివిధ అంశాలపై ప్రజల నుంచి వచ్చిన 200 అర్జీలను తీసుకుని వారి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు. వీఎంసీ సర్కిల్- 3 అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, తూర్పు మండల తహసీల్దార్ రోహిణి దేవి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

దోమలను నిర్మూలిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమల నివారణ, వాటి వల్ల కలిగే వివిధ వ్యాధులపై నగర ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు తెలిపారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా మూడు నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల్లో శుక్రవారం ప్రజారోగ్య విభాగం అధికారులు దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బయోలజిస్టు కామేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ బలరామ్ సింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 200 మంది ఉద్యోగులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. విజయవాడ సిటీ డయాగ్నోస్టిక్స్ సెంటర్ సారథ్యంలో మొత్తం 16 రకాల రక్త పరీక్షలు నిర్వహించామని జాతీయ హెల్త్ మిషన్ సీఈఓ ప్రకాశరావు తెలిపారు.

పోరాటాల ఫలితంగానే ప్రయోజనాలు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొన్నేళ్ల నుంచి పోరాటాలు చేసిన ఫలితం వల్ల ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు పొందుతున్నామని ఏపీ ఎన్జీవో నగర అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్ అన్నారు. ఏపీఎన్జీవో అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంజీరోడ్డులోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయం వద్ద నిర్వహించారు. నగర కార్యదర్శి ఎస్‌కే నజీరుద్దీన్ మాట్లాడుతూ 74 ఏళ్లుగా ఉద్యోగులకు సేవలందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. జిల్లా సహాధ్యక్షుడు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్‌కుమార్, కె.శివలీల, కె.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ధర్నా జయప్రదం చేయండి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిరక్షణకు 20న నగరంలోని అలంకార్ కూడలిలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం విజయవాడ నగర తూర్పు సిటీ ప్రధాన కార్యదర్శి వి.రాజు అన్నారు. ధర్నాను విజయవంతం చేసే క్రమంలో శుక్రవారం మొగల్రాజపురంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సంఘ గౌరవ అధ్యక్షుడు గురుమూర్తి, మురారి, నగర నాయకులు పి.మురహరి, విజయ్‌కుమార్, దుర్గారావు పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ

పలువురికి అపరాధ రుసుము విధింపు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పలు ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిపై అధికారులు కేసులు నమోదు చేసి మొబైల్ కోర్టుల్లో హాజరుపర్చగా, విచారించిన జడ్జి వారికి తగిన అపరాధ రుసుము విధించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో పశ్చిమలోని సర్కిల్- 1 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తున్న 22 మందిని అధికారులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. కార్పొరేషన్ అధికారులు మొబైల్ కోర్టు జడ్జి లెనిన్ బాబు ముందు హాజరు పరచగా ఆయన వారికి రూ. 9,150 అపరాధ రుసుమును విధించి వసూలు చేయించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: సుజనా ఫౌండేషన్, రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో విద్యాధరపురం గుప్తా సెంటర్ షాదీఖానాలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిపుణులైన వైద్యులు ఉచితంగా సేవలందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ చిట్టినగర్ సొరంగం వద్ద నూకాంబిక ఆలయం వీధిలో మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.

★ కలరా ఆసుపత్రి నుంచి ఏదో వీధిలో మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? బంకాసాహెబ్ వీధిలో మురుగు కాలువల్లో పది రోజులుగా పూడిక తీయడం లేదు. - స్వర్ణలత, స్థానికురాలు.

✔ పూడిక తీయిస్తాం. - వేణుగోపాల్, శానిటరీ అధికారి.

? పాతరాజరాజేశ్వరీపేట మణికంఠ మండలి దుకాణం వద్ద యూజీడీ పొంగిపొర్లుతుంది. - సమియుల్లా, స్థానికుడు.

✔ యూజీడీని శుభ్రం చేయిస్తాం. - రంగారావు, స్థానిక శానిటరీ అధికారి.

? పాఠశాలయాల వీధిలో మురుగు కాలువలు నిండి రోడ్డుపై పొంగిపొర్లుతున్నాయి. - రమ్య, స్థానికురాలు.

✔ పరిశీలిస్తాం. - యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అర్హులకు ఇవ్వరు.. ఆక్రమణలు తొలగించరు!

శిథిలమవుతున్న జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలు

నగరపాలక సంస్థ, వన్‌టౌన్, న్యూస్‌టుడే

నగర శివారు ప్రాంతాల్లో జేఎన్ఎన్‌యూఆర్ఎం కింద నిర్మించిన వేలాది ఇళ్లు ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. కాలువ గట్లు, బుడమేరు, కొండ ప్రాంతాల్లో ప్రమాదకర స్థితిలో నివసిస్తున్న ఆక్రమణదారులను గుర్తించి ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించి తరలించాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన గృహాలు శిథిలావస్థకు చేరాయి. 18 ఏళ్ల క్రితం ఈ పథకం కింద విజయవాడ నగరానికి కేంద్రం 28,152 ఇళ్లను మంజూరు చేసింది. మొదటి దశలో జక్కంపూడి, సింగ్‌నగర్, వాంబేకాలనీ, రాధానగర్, రాజరాజేశ్వరీపేట, గుణదల, కండ్రిక ప్రాంతాల్లో 18,155 ఇళ్లను నిర్మించి ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయంగా కేటాయించారు. రెండో దశలో జక్కంపూడి, వాంబే కాలనీ, విద్యాధరపురం జోజినగర్ ప్రాంతాల్లో 3,136 ఇళ్లను 8 ఏళ్ల కిందట నిర్మించినా అర్హులకు నేటికీ కేటాయించలేదు.

జక్కంపూడిలో నిరుపయోగంగా ఇళ్లు

అడ్డుపడుతున్న రాజకీయ నాయకులు : బుడమేరు, కృష్ణా నది కట్ట, ఏలూరు, బందరు, రైవస్ కాలువలు, కొండ ప్రాంతాల్లో అనేక ఆక్రమణలు ఉన్నాయి. వాటిలో ఎక్కువ ప్రమాదకర స్థితిలో ఉన్నా రాజకీయ కారణాల వల్ల తొలగించేందుకు ప్రయత్నించడం లేదు. కృష్ణా నది కరకట్ట వెంట దాదాపు 6,500 ఆక్రమణలున్నట్లు గుర్తించి సర్వే ద్వారా అర్హులకు ఇళ్లు కేటాయించేందుకు అధికారులు గతంలో పలుమార్లు యత్నించారు. రాజకీయ పక్షాలు అడ్డుపడ్డాయి.

రూ.100 కోట్ల అప్పు..: జక్కంపూడిలో 8,608 ఇళ్లను 2010లో చేపట్టేందుకు చర్యలు తీసుకోగా.. మొదటి దశలో 6,752 గృహాల నిర్మాణం చేశారు. అందుకు రూ.258.24 కోట్లు ఖర్చు చేశారు. రెండో దశలో 1,856 ఇళ్లను నిర్మించినా కేటాయింపు ప్రక్రియ పూర్తి కాలేదు. కబేళా, ఎఫ్‌సీఐ ప్లాటు ఇతర ప్రాంతాల్లో జేఎన్ఎన్‌యూఆర్ఎం నిర్మాణాలకు రూ.100 కోట్లు అప్పు చేసి నేటికీ కిస్తీలు చెల్లిస్తున్నా అర్హులైన ఆక్రమణదారులకు ఇళ్ల కేటాయింపులో పాలకులు రాజకీయాలు చేస్తున్నారు.

వైకాపా హయాంలో అనర్హులకు కేటాయింపు: వైకాపా అధికారంలోకి వచ్చాక పలు ఇళ్లను తమ పార్టీ అనుయాయులు, అనర్హులకు కట్టబెట్టింది. కృష్ణా నది రక్షణ గోడ రెండో దశ నిర్మాణ సమయంలో 864 మందికి కేటాయించగా.. వారిలో అనేకమంది అనర్హులేనన్న ఆరోపణలు వచ్చాయి. పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు పేరిట 650 మందికి ఇళ్లు కేటాయించగా వారిలోనూ చాలా మంది అనర్హులు ఉండడం గమనార్హం.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

బహుమతులు అందజేస్తున్న ఛైర్మన్ ఆంజనేయులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యతోనే బాల, బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాధరపురంలో భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటరులో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ఎదుగుదల లేని పిల్లల్లోను ఓర్పు, సహనంతో విద్యను అందించడం ప్రశంసనీయమన్నారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఊయల ఊగుతున్న విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: బాలలకు విద్యతో పాటుగా క్రీడలు, సాంస్కృతిక అంశాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసాన్ని పొందుతారని కార్పొరేటర్ బి.సత్యబాబు అన్నారు. 50వ డివిజన్‌లోని కస్తూరి సీతారామయ్య నగరపాలక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆట పరికరాలను బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆటలపై ఆసక్తి పెంపొందించేందుకు నగరంలోని 9 పాఠశాలల్లో రూ. 9 లక్షలతో పరికరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని స్వర్ణలత, జైన్ సేవా సమితి ప్రతినిధి జయంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం..

మాట్లాడుతున్న డీహెచ్ఎంఓ సుహాసిని

విజయవాడ పాతబస్తీ, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సిబ్బందికి పలురకాల రక్త పరీక్షలు నిర్వహించారు. పాతబస్తీ ఆవరణలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అధికారిణి డా.ఎం.సుహాసిని సారథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులు అందరూ మంచి ఆరోగ్య అలవాట్లతో పాటు ఆహార నియమాన్ని పాటించాలని సూచించారు. వ్యక్తిగత వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

పాయకాపురం, న్యూస్‌టుడే: 75 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీవో సంఘం ద్వారా అనేకమంది మహామహులు పోరాటాల ఫలితంగా ఉద్యోగులు నేడు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు పొందగలుగుతున్నారని ఏపీ ఎన్జీవో సంఘం నగర అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్ అన్నారు. బందరురోడ్డులోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ఎన్జీవో నగరశాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోందని, సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.

కనుల పండువగా ఊంజల్ సేవ

ప్రత్యేక అలంకారంలో దేవతామూర్తులు

మహాలక్ష్మీదేవిగా భ్రమరాంబ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై సహస్ర దీపాలంకృత స్టాండ్‌లో గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు శుక్రవారం ఊంజల్ సేవ కనుల పండువగా నిర్వహించారు. ఆది దంపతులకు రుత్విక్కులు పూజ చేసిన అనంతరం భక్తులు దీపాలను వెలిగించారు. మల్లేశ్వరాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రలింగార్చన భక్తుల సమక్షంలో అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొన్నారు. ★ వన్‌టౌన్‌లోని శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి కుంకుమార్చన చేశారు. మల్లేశ్వర స్వామికి మహాలింగార్చన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచహారతులను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముఖం, అర్చకులు మురళీధర సంబ్రాజి, సాయికృష్ణ శర్మ, నాగరాజ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 41వ డివిజన్ అంబేడ్కర్ రోడ్డులో గంగానమ్మ ఆలయ అభివృద్ధికి సుజనా ఫౌండేషన్ తరఫున రూ.25 వేలు విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఇటీవల ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సుజనాచౌదరిని కలిసి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా ఆయన స్పందించారు. నగదును భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందించారు.

జగన్నాథ సేవలో దర్శకుడు హరీశ్ శంకర్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను చిత్ర దర్శకుడు హరీశ్ శంకర్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవాలయ ఇన్‌స్పెక్టర్ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

పాదరక్షల స్టాండ్ పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్, ఏఈవో వాసు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ అన్నారు. కార్తిక మాసంలో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అధికారులతో కలిసి దుర్గగుడి ఈవో శీనానాయక్ పరిస్థితి పరిశీలించారు. పాదరక్షల స్టాండ్, క్లోక్ రూమ్, అన్నప్రసాద సముదాయం, సెల్‌ఫోన్ డిపాజిట్ కౌంటర్లు, పొంగళ్ల షెడ్డు వద్ద భక్తుల సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్నప్రసాద నాణ్యతను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలన్నారు. పార్కింగ్ విషయంలో భక్తుల వాహనాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు చంద్రశేఖర్, వాసు, డీఈ అశోక్ పాల్గొన్నారు.

దోమలు నిర్మూలిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: దోమల నివారణ, వాటి వల్ల కలిగే వివిధ వ్యాధులపై నగర ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు తెలిపారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా మూడు నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బయోలజిస్టు కామేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ బలరామ్ సింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, మలేరియా సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లు అధ్వానం.. ప్రయాణం నరకప్రాయం

గతుకులమయంగా ఊర్మిళానగర్-కబేళా మార్గం

విద్యాధరపురం, న్యూస్‌టుడే

కబేళా ప్రాంతంలో అధ్వాన రోడ్లతో వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో కుటీర పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. నగర శివార ప్రాంతం కావడంతో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఇక్కడ అభివృద్ధి గణనీయంగా పెరిగింది. దీంతో పాటు కాలనీలు పెరిగిన మౌలిక వసతుల కల్పనలో గత అయిదేళ్లలో అభివృద్ధిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత ఏడాది బుడమేరు వరద రావడంతో ఈ ప్రాంతంలో రోడ్లు ధ్వంసం కావడంతో పాటు ఆవాసాలు నీట మునిగాయి. ప్రస్తుతం ధ్వంసమైన రోడ్లలో ప్రయాణం చేసేందుకు వాహన చోదకులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

✤ ఊర్మిళానగర్ నుంచి కబేళా మీదుగా చనుమోలు వెంకట్రావ్ పైవంతెన పై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో వేసిన రోడ్లు ఏడాది తిరగకుండానే కంకర రాళ్లు తేలడం, గోతులు పడుతున్నాయి. గోతుల కారణంగా ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వాపోతున్నారు.

✤ ఈ సమస్యలపై సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాస్‌ను సంప్రదించగా.. ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నామని చెప్పారు. ప్రాధాన్యం క్రమంలో సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. త్వరలో సిమెంట్ రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం, హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా పేర్కొన్నారు. సుజనా ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థ ఆధ్వర్యంలో భవానీపురంలోని ఒక కల్యాణ మండపంలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల్‌మీరా మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ చిన్నారులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను బలోపేతమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రుక్సానా సుల్తానా, సూపర్‌వైజర్ దుర్గాభవానీ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనను గుర్తించండి

బాలికకు బహుమతి అందిస్తున్న కార్పొరేటరు రత్నకుమారి, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని 44వ డివిజను కార్పొరేటరు రత్నకుమారి అన్నారు. లేబరుకాలనీలో జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవీ క్లబ్ భవానీపురం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు మైలవరపు దుర్గారావు, క్లబ్ సభ్యులు కిరణ్, బ్రహ్మానందరావు, ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు. ✤ ఆర్టీసీ వర్కు షాపు రోడ్డు సమీపంలోని బెజవాడ రాజారావు హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల కరస్పాండెంట్ రాజారావు శుక్రవారం నివాళులర్పించారు. విద్యార్థినులు వేదశ్రీ, రేణుక, ముజీజ తోలు బొమ్మలాటను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సెక్రటరీ శ్యామ్‌ప్రకాష్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

పీఎన్‌బీ రిటైల్ రుణమేళా

కార్యక్రమంలో రఘురామ్, వంశీకృష్ణ, డీజీఎం నరేష్, పంకజ్‌కపూర్ తదితరులు

పోరంకి, న్యూస్‌టుడే : పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రిటైల్ రుణమేళా నిర్వహించారు. పోరంకి ద్వారకా రెసిడెన్సీలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్రెడాయ్ విజయవాడ సెక్రటరీ రఘురామ్, క్రెడాయ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు టి.వంశీకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం బి.నరేష్ మాట్లాడుతూ.. నూతన గృహ, వ్యక్తిగత, విద్య, ఆస్తి, తనఖా రుణాలకు సంబంధించి వర్తించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రయోజనాలు తెలియజేసేందుకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్‌కపూర్, అధికారులు, డీలర్లు, బిల్డర్లు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

చిట్టినగర్, న్యూస్‌టుడే: భర్త అదృశ్యమయ్యాడని భార్య కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాల ఫ్యాక్టరీ ఎదురుగా కొండ ప్రాంతంలో కొత్తూర్తి భరత్‌బాబు, జమీలున్నీసా ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భర్త ఓ సంస్థలో డెలివరీ బ్యాయ్‌గా పని చేస్తారు. భార్య భర్తల మధ్య చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో భార్యను అనుమానిస్తూ ఉంటున్నాడు. ఈనెల 2న ఇంట్లో నుంచి వెళ్లి, తిరిగి 12న వచ్చాడు. అదే రోజు రాత్రి గొడవపడి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఉదయం భర్త కనిపించక పోవడంతో ఆరా తీసినా ఆచూకీ లేదు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

వేధింపులపై: భవానీపురం, న్యూస్‌టుడే: భర్త వేధిస్తున్నాడని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం ఏకలవ్యనగర్ ప్రాంతంలో భార్గవ గాయత్రి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమెకు కృష్ణాజిల్లా కోడూరు మండలం అవనిగడ్డకు చెందిన రామకృష్ణ చైతన్యతో ఏడు నెలల కిందట వివాహమైంది. కొంతకాలం నుంచి భర్త అదనపు కట్నం తీసుకు రావాలని వేధిస్తున్నాడని గాయత్రి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మాల సామాజిక వర్గానికి ప్రాధాన్యమివ్వాలి'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మాలల సామాజిక వర్గానికి తెదేపాలో ప్రాధాన్యం ఇవ్వాలని కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు నేతృత్వంలో ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌కు వినతిపత్రం శుక్రవారం అందజేశారు. వైకాపా దౌర్జన్య పాలన ఎదుర్కొని కేసులకు భయపడకుండా పోరాడిన మాలల సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కృష్ణ జిల్లాలో తిరువూరు, మైలవరం, నందిగామ ఎస్సీ రిజర్వుడు ఎమ్మెల్యే స్థానాలను మాదిగలకు కేటాయించారని, మాలలకు ఒక్క స్థానం కూడా కేటాయించలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కోటా ప్రకారం మాల సామాజిక వర్గానికి పోస్టులు కేటాయించాలని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు రఘురామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రాంగణ ఎంపికలో ప్రతిభ

విద్యార్థులతో కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రాంగణ ఇంటర్వ్యూలో తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. హెచ్‌సీఎల్ టెక్నాలజీ సంస్థ జి.వైష్ణవి రూ.8 లక్షలతో, ఏషియన్ పెయింట్స్ సంస్థ శ్రీరంగ రాజభట్టర్, చిరంజీవిలను రూ.6.3 లక్షల వేతనంతో ఎంపిక చేసుకున్నారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ఏవో నారాయణరావు, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు.

డిజిటల్ అరెస్టు పేరిట మోసం

కడప నేరవార్తలు: విశ్రాంత ఎంఈవోను డిజిటల్ అరెస్టు పేరిట మోసం చేసి విడతల వారీగా రూ.30 లక్షల నగదు దోచుకున్న 12 మంది అంతర్‌రాష్ట్ర ముఠాను వైఎస్సార్ కడప జిల్లా సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో విజయవాడ భవానీపురానికి చెందిన చిన్నపురెడ్డి బ్రహ్మారెడ్డితో పాటు ఇతర ఏపీలోని పలు జిల్లాలకు చెందిన వారు ఉన్నారని ఎస్పీ విశ్వనాథ్ వెల్లడించారు.

బిహార్‌లో అభివృద్ధికే ప్రజలు పట్టం

భవానీపురంలోని కార్యాలయంలో సంబరాలు

భవానీపురం, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో భవానీపురంలోని పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సారథ్యంలో బిహార్‌లో అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక న్యాయం గెలిచిందన్నారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, దుర్గగుడి పాలక మండలి సభ్యుడు అవ్వారు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న మౌనిక

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆర్థిక, ఆరోగ్య అంశాలపై మహిళలకు అవగాహన పెరగాలని గైనకాలజిస్ట్ మౌనిక అన్నారు. గుప్తా సెంటరు సమీపంలోని షాదీఖానాలో స్వయం సహాయక గ్రూపులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు స్వయం కృషితో ఎదగాలని చెప్పారు. స్వయం సహాయక గ్రూపుల్లో మహిళలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీధర్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ సత్యనారాయణ, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్‌కుమార్, వైద్యులు సత్యప్రశాంత్ పాల్గొన్నారు.

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade #Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academ of General & Technical Education, Vijayawada -10

ADMISSION NOTIFICATION FOR "B" CATEGORY SEATS IN M.PHARM COURSES

Applications are invited from eligible candidates for admission into M.Pharm Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** under Category-B for the academic year 2025-2026.
Application forms can be obtained from the Principal's office between **10.30 AM and 4.00 PM** on all working days from **17.11.2025 to 18.11.2025.** Tuition Fee and processing fee have to be paid for admission as prescribed by APSCHE. All filled-in application forms shall reach the Principal's office on or before **4.00 PM on 18.11.2025.** The selection and admission will be made as per the guidelines of APSCHE.

Vijayawada,
Dt. 14-11-2025
Sd/- Prof. A. Suneetha
PRINCIPAL

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade #Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academ of General & Technical Education, Vijayawada -10

SPOT ADMISSIONS IN M.PHARM COURSES AT 10.30 A.M. ON 17.11.2025

Vacant seats in M.Pharm. Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** for the academic year 2025-2026 will be filled **"on the spot"** at 10.30 a.m. on 17th November, 2025 in accordance with the guidelines issued by APSCHE. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates, APPGECET Rank Card, Hall Ticket and an amount of Rs.84,600/- towards tuition fee,. In addition, processing fee has to be paid as per norms. The admissions will be made in merit order as prescribed under the rules. For category-wise vacancies, refer college web portal: **www.kvsrsiddharthapharma.edu.in.** the admissions made in the Institution are provisional and subject to ratification by the Chairman, APSCHE. As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement by State Government.

Vijayawada,
Dt. 14-11-2025
Sd/- Prof. A. Suneetha
PRINCIPAL

(c) eenadu

విజయవాడ మధ్య

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ కానూరు గంగాధర్ అన్నారు. రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్‌లోని పట్టణ నిరాశ్రయిల వసతిగృహంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మిత ఆహారం, మంచి నిద్ర, ఒత్తిడికి దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యకర జీవనాన్ని అలవరచుకోవచ్చన్నారు. డాక్టర్ పోలవరపు విజయభాస్కర్ మాట్లాడుతూ ధూమపానం, మద్యపానంతో నోరు, గొంతు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో యలమందయ్య, శేఖర్, క్రాంతి, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్కినేని అభిమానుల సందడి

గాంధీనగర్, న్యూస్‌టుడే: 'శివ' చిత్రం విడుదలై 36 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం గాంధీనగర్‌లోని జై థియేటర్ వద్ద అక్కినేని అభిమానులు సందడి చేశారు. ఆలిండియా అక్కినేని అభిమానుల సంఘం అధ్యక్షుడు ఎన్.సర్వేశ్వరరావు కేకు కోసి పంచిపెట్టారు. అలంకార్ థియేటర్‌లో ప్రదర్శించిన ప్రత్యేక షోను పెద్ద సంఖ్యలో అభిమానులు వీక్షించారు. టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బి.శేఖర్, కె.ప్రభాకర్, లక్ష్మణ్, చిన్ని, ప్రదీప్, సన్ని, శ్యామ్, శివమణి, శేషు, హేమంత్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించరు.. అర్హులకు ఇవ్వరు!

శిథిలమవుతున్న జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

జక్కంపూడిలో నిరుపయోగంగా ఇళ్లు

నగర, శివారు ప్రాంతాల్లో జేఎన్ఎన్‌యూఆర్ఎం కింద నిర్మించిన వేలాది ఇళ్లు ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. కాలువ గట్లు, బుడమేరు, కొండ ప్రాంతాల్లో ప్రమాదకర స్థితిలో నివసిస్తున్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించి తరలించాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన గృహాలు శిథిలావస్థకు చేరాయి.

18 ఏళ్ల క్రితం ఈ పథకం కింద విజయవాడ నగరానికి కేంద్రం 28,152 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేసింది. మొదటి దశలో జక్కంపూడి, సింగ్‌నగర్, వాంబేకానీ, రాధానగర్, రాజరాజేశ్వరి పేట, గంగిరెద్దులదిబ్బ, కండ్రిక ప్రాంతాల్లో 18,155 ఇళ్లను నిర్మించి కొండ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయంగా కేటాయించారు. రెండోదశలో జక్కంపూడి, వాంబే కాలనీ, విద్యాధరపురం కబేళా ప్రాంతాల్లో 3,136 ఇళ్లను 8 ఏళ్ల కిందట నిర్మించినా అర్హులకు నేటికీ కేటాయించలేదు.

అడ్డుపడుతున్న రాజకీయ నాయకులు: బుడమేరు, కృష్ణానది కట్ట, ఏలూరు, బందరు, రైవెస్ కాలువలు, కొండ ప్రాంతాల్లో అనేక ఆక్రమణలు ఉన్నాయి. వాటిలో ఎక్కువ ప్రమాదకర స్థితిలో ఉన్నా రాజకీయ కారణాల వల్ల తొలగించేందుకు ప్రయత్నించడం లేదు. కృష్ణా నది కరకట్ట వెంట దాదాపు 6,500 ఆక్రమణలున్నట్లు గుర్తించి సర్వే ద్వారా అర్హులకు ఇళ్లు కేటాయించేందుకు అధికారులు గతంలో పలుమార్లు యత్నించగా.. రాజకీయ పక్షాలు అడ్డుపడ్డాయి. అనంతరం నగరంలో కొద్దిపాటి ఆక్రమణలు తొలగించి వారితో పాటు, అనర్హులకు కూడా ఇళ్లు కేటాయించారు.

రూ.100 కోట్ల అప్పు..: జక్కంపూడిలో 8,608 నిర్మాణాలు 2010లో చేపట్టేందుకు చర్యలు తీసుకోగా.. మొదటి దశలో 6,752 నిర్మించారు. అందుకు రూ.258.24 కోట్లు ఖర్చు చేశారు. రెండో దశలో 1,856 ఇళ్లను నిర్మించినా కేటాయింపు ప్రక్రియ పూర్తి కాలేదు. కబేళా, ఎక్సెల్ ప్లాంటు ఇతర ప్రాంతాల్లో జేఎన్ఎన్‌యూఆర్ఎం నిర్మాణాలకు రూ.100 కోట్లు అప్పు చేసి నేటికీ కిస్తీలు చెల్లిస్తున్నా అర్హులకు ఇళ్ల కేటాయింపులో పాలకులు రాజకీయాలు చేస్తున్నారు.

వైకాపా హయాంలో అనర్హులకు కేటాయింపు: వైకాపా అధికారంలోకి వచ్చాక పలు ఇళ్లను తమ పార్టీ మద్దతుదారులు, అనర్హులకు కట్టబెట్టింది. కృష్ణానది రక్షణ గోడ రెండో దశ నిర్మాణ సమయంలో 864 మందికి కేటాయించగా.. వారిలో అనేకమంది అనర్హులేనన్న ఆరోపణలు వచ్చాయి. ఆ తదుపరి పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట 650 మందికి ఇళ్లు కేటాయించగా వారిలోనూ చాలామంది అనర్హులు ఉండటం గమనార్హం. ఇపటికైనా అధికారులు దృష్టి సారించి ఈ గృహాలను అర్హులకు కేటాయించాల్సి ఉంది.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సీబీఎస్ఈ రీజనల్ అధికారి పి.రమేష్ ఆకాంక్షించారు. ఎడ్యుకార్న్‌వాల్ 2325 పేరుతో స్థానిక చిట్టూరి పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అకడమిక్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవ పూర్వకంగా ప్రయోగాలలో విద్యను నేర్పాలని, ఆటపాటలతో స్నేహపూర్వక వాతావరణంలో నేర్పుతున్న విద్య విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ హరిత మాట్లాడారు. విద్యార్థులు 800 పైగా నమూనాలను ప్రదర్శించారు. కమిటీ కార్యదర్శి డి.సుజాత, ఉపాధ్యక్షుడు యు.వి.పుల్లారావు, ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె.రామకృష్ణ, కేడీఎస్ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాసు, జె.గంగాధర్, ఎ.రామకృష్ణారావు, వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade # Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada-10

ADMISSION NOTIFICATION FOR "B" CATEGORY SEATS IN M.PHARM COURSES

Applications are invited from eligible candidates for admission into M.Pharm Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** under Category-B for the academic year 2025-2026.
Application forms can be obtained from the Principal's office between **10.30 AM and 4.00 PM** on all working days from **17.11.2025 to 18.11.2025**. Tuition Fee and processing fee have to be paid for admission as prescribed by APSCHE. All filled-in application forms shall reach the Principal's office on or before **4.00 PM on 18.11.2025**. The selection and admission will be made as per the guidelines of APSCHE.

Vijayawada, Dt. 14-11-2025 — **Sd/- Prof. A. Suneetha, PRINCIPAL**

KOMMAREDDY VENKATA SADASIVA RAO
SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
Pinnamaneni Polyclinic Road, VIJAYAWADA-10. Tel:0866-2479775, 2493347
E-mail:kvsrsiddharthapharma@gmail.com # Web: www.kvsrsiddharthapharma.edu.in
Approved by AICTE, PCI, New Delhi, Govt. of Andhra Pradesh & Accredited by NAAC with 'A' Grade # Affiliated to Krishna University, Machilipatnam
Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada-10

SPOT ADMISSIONS IN M.PHARM COURSES AT 10.30 A.M. ON 17.11.2025

Vacant seats in M.Pharm. Courses in **Pharmaceutics, Pharmaceutical Analysis & Regulatory Affairs** for the academic year 2025-2026 will be filled **"on the spot"** at 10.30 a.m. on 17th November, 2025 in accordance with the guidelines issued by APSCHE. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates, APPGECET Rank Card, Hall Ticket and an amount of Rs.84,600/- towards tuition fee. In addition, processing fee has to be paid as per norms. The admissions will be made in merit order as prescribed under the rules. For category-wise vacancies, refer college web portal: **www.kvsrsiddharthapharma.edu.in.** the admissions made in the Institution are provisional and subject to ratification by the Chairman, APSCHE. As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement by State Government.

Vijayawada, Dt. 14-11-2025 — **Sd/- Prof. A. Suneetha, PRINCIPAL**

అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

సామాజిక రుగ్మతలపై ఎక్కుపెట్టిన కలం అందెశ్రీ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: అనేకమంది రచయితలు సమాజంలో ఉన్నప్పటికీ..అరుదైన గౌరవం అందెశ్రీకి లభించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి లెనిన్‌కూడలిలో ప్రజా రచయిత అందెశ్రీకి సాహితీ, సాంస్కృతిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో పలువురు సాహితీ అభిమానులు అందెశ్రీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని అనేక రుగ్మతలు, సమస్యలపై తన కలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టిన అందెశ్రీ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. జనసాహితి నాయకులు దివికుమార్ మాట్లాడుతూ అందెశ్రీ ప్రజల పక్షాన అనేక రచనలు చేశారన్నారు. వివిధ సంఘాల ప్రతినిధులు చంద్రనాయక్, అనిల్, నారాయణ, గోళ్ల నారాయణరావు, మనోహర్‌నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభ్యున్నతికి పుస్తక పఠనం దోహదం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: సమాజం, వ్యక్తి అభివృద్ధికి పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గ్రంథాలయాల ఆవశ్యకతను ఆధునిక తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీరోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. తొలుత అయ్యంకి వెంకటరమణయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనంలోనే ఏం చదవాలో నిర్ణయించుకుని..దానికి తగ్గట్టుగా ప్రణాళిక వేసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. కార్పొరేటర్ బాలస్వామి మాట్లాడారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

❖ రామ్మోహన గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ హాజరై జ్యోతి వెలిగించారు. గ్రంథాలయం అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు 100 ఏళ్ల గ్రంథాలయ విశిష్టతను తెలిపారు. కార్యక్రమంలో వేములపల్లి కేశవరావు, చిగురుపాటి నరేష్, మద్దినేని పవన్ పాల్గొన్నారు.

అయ్యంకి వెంకటరమణయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

చట్టాలపై అవగాహన అవసరం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి షేక్ రెహానా సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సూర్యారావుపేటలోని హ్యాపీ హోమ్ వసతిగృహంలో చిన్నారులకు న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉంటే మంచి మార్గంలో నడిచేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది పి.రామ, హాస్టల్ ఇన్‌ఛార్జి రూతు, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దావులూరి సాంబశివరావు, నందిగం రఘునాథం, ఎస్సై గోళ్ల సౌజన్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి షేక్ రెహానా

ఏపీ కృష్ణ కల్చరల్ ఆర్ట్స్ ఏర్పాటు

గాంధీనగర్: సూపర్‌స్టార్ కృష్ణ పేరుతో ఏపీ కృష్ణ కల్చరల్ ఆర్ట్స్ నూతన అకాడమీని ఏర్పాటు చేశారు. గాంధీనగర్‌లో ఇందుకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, సలహాదారుడిగా నవనీతం సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా ప్రభల శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు నియమితులయ్యారు.

జాతీయ బాలల దినోత్సవం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.హుస్సేన్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బీబీఏలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. బాల సదన్ నుంచి చిన్నారులను ఆహ్వానించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

పాయకాపురం, న్యూస్‌టుడే: 75 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీఓ సంఘం ద్వారా అనేకమంది మహామహులు పోరాటాల ఫలితంగా ఉద్యోగులు నేడు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు పొందగలుగుతున్నారని ఏపీ ఎన్జీవో సంఘం నగర అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్ అన్నారు. బందరురోడ్డులోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ఎన్జీవో

సభ్యత్వ పత్రాలు అందజేస్తున్న సంఘం నాయకులు

నగరశాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ...ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోందని, సభ్యత్వం తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే నజీరుద్దీన్, వేమూరి ప్రసాద్, సతీష్‌కుమార్, కె.శివలీల, కె.శివశంకర్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవిప్రబాబు తెలిపారు. ఫలితంగా ఆంధ్రరత్న రోడ్డు, నల్ల వారి వీధి, ఎన్‌టీఆర్ రోడ్డు, గాళ్ల వారి వీధి, హిందీ వీధి, గరికపాటి వారి వీధి, ఖాలీసా రోడ్డు, ఉల్ఫ్ రోడ్డు, అన్నపూర్ణ రోడ్డు, జమిందారు వీధి, సన్యాసిరాజు వీధి, రైల్వేస్టేషన్ రోడ్డు, గాంధీనగర్, సాంబమూర్తి రోడ్డు, సీతన్న పేట ప్రాంతాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

❖ అయోధ్యనగర్ ఒకటో లైను నుంచి 7వరకు, వింతచెట్టు బజార్, మట్టారత్తయ్య వీధి, డొంక రోడ్డు, సాయిబాబా గుడి రోడ్డు, గన్నాబత్తుల బాబురావు వీధి, పసుపులేటి వారి వీధి, రామదాసు ఆదినారాయణ వీధి, సూర్య బాల అపార్ట్‌మెంట్స్ రోడ్డు, బుడమేరు కట్ట, సూరిబాబు కాలనీ, శారదా పాఠశాల, క్షత్రియ భవనం, రామలింగేశ్వరపేట రెండో లైను ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 10 వరకు కరెంటు ఉండదని వెల్లడించారు.

గవర్నర్‌పేట: గవర్నర్‌పేట సెక్షన్ పరిధిలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రవీంద్రబాబు తెలిపారు. రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ పరిసరాలు, ఎంఎస్ హాలు, ప్రకాశంరోడ్డు, శివాలయం వీధి, మసీదు వీధి, కాజా పుల్లయ్యవీధి, అబ్బ రత్తయ్య వీధి, గోపువారి వీధి, తాడేపల్లి వారి వీధి, పోలీస్ కార్యాలయ ప్రాంతం, పాత బస్టాండ్, గోపాలరెడ్డి తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

ప్రకటన

[illegible]

పి. రామమోహనరావు, రామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్, డోర్ నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

సమస్యలు తెలుసుకునేందుకే ప్రజాదర్బార్

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకోవడానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల వద్ద నుంచి 50కి పైగా వినతిపత్రాలు అందుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు కావాలని కోరగా, వెంటనే స్పందించి బ్యాటరీ సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా మాట్లాడుతూ 2019 నుంచి 2024 మధ్య వైకాపా పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని గుర్తుచేశారు. నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.

ట్రైసైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమా

నియోజకవర్గంలో రూ.300 కోట్లతో పనులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో రూ.300 కోట్ల నిధులతో రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, వాటర్ ట్యాంకులు, పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులు చేపట్టామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం న్యూరాజరాజేశ్వరి పేట బుడమేరు కట్ట పక్కన స్టార్మ్ వాటర్ డ్రెయినేజీ నిర్మాణానికి నాగవంశ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ రమణారావుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 57వ డివిజన్‌లో రూ.11 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుతం రూ.2 కోట్లతో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. బుడమేరు ఆనుకొని ఉన్న ఈ డివిజన్‌లో వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నీటి వెంగలేరు నుంచి కృష్ణా నదిలోకి నీటిని మళ్లించడం, గండ్లు పూడ్చడం వంటి చర్యలు చేపట్టామన్నారు.

జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన వి.గురునాథం, నరహరిశెట్టి, నాగరాజు, రాజేశ్వరరావు తదితరులు

దేశ ఔన్నత్యానికి నెహ్రూ అవిరళ కృషి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యోద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు జవహర్‌లాల్ నెహ్రూ అని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రరత్నభవన్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తొలి ప్రధానిగా దేశ ఔన్నత్యానికి నెహ్రూ అవిరళ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వి.గురునాథం, నరహరిశెట్టి నరసింహారావు, నాగరాజు, మీసాల రాజేశ్వరరావు, బేగ్, పీటర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యం కేసుల నమోదు

మధురానగర్, న్యూస్‌టుడే: దుకాణంలో పనిచేసే తన భర్త శ్రీనివాస్ ఈనెల 8 నుంచి కనిపించడం లేదంటూ భార్య చెన్నకేశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. కొత్త రాజరాజేశ్వరిపేటకు చెందిన శ్రీనివాస్ 8వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో పనికి వెళుతున్నానంటూ వెళ్లారు. రాత్రయినా తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా కనిపించలేదు, బీరువాలో ఉన్న రూ.30 వేల నగదు కూడా కనిపించడం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇలాగే వెళ్లి తిరిగి వచ్చేవాడని, ఈసారి ఇంత వరకు రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మధురానగర్: హైదరాబాద్‌లో ఉన్న భార్యకు ఆడియో మెసేజ్ పంపి ఇంట్లో నుంచి భర్త వెళ్లిపోయినట్లు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అయోధ్యనగర్‌కు చెందిన కల్యాణ, ఉమామహేష్ దంపతులు. వారి పిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. కల్యాణ రోడ్డు గురువారం ఉదయం హైదరాబాద్ వెళ్లారు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఉమామహేష్ తన భార్యకు క్షమించమంటూ ఆడియో మెసేజ్ పెట్టారు. ఆ తరువాత నుంచి కనిపించలేదంటూ ఆమె కోసం వెతికి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

పీఎన్‌బీ రిటైల్ రుణ మేళా

పోరంకి, న్యూస్‌టుడే: పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రిటైల్ రుణ మేళా నిర్వహించారు. పోరంకి ద్వారకా రెసిడెన్సీలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్రెడాయ్ విజయవాడ సెక్రటరీ రఘురామ్, క్రెడాయ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంశీకృష్ణ, పీఎన్‌బీ డీజీఎం బి.నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం బి.నరేష్ మాట్లాడుతూ నూతన గృహ, వ్యక్తిగత, విద్య, తనఖా రుణాలకు సంబంధించి ప్రత్యేక వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రయోజనాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్‌కపూర్, అధికారులు, డీలర్లు, బిల్డర్లు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రఘురామ్, వంశీకృష్ణ, డీజీఎం నరేష్, పంకజ్‌కపూర్ తదితరులు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రామవరప్పాడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2942), డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండపం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521108. E-Mail : 2942retailmart@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రామవరప్పాడు బ్రాంచ్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రామవరప్పాడు బ్రాంచి (బ్రాంచ్ కోడ్ - 2942) యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.05-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ అస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

1) ఋణగ్రహీతల పేరు & చిరునామా: 1. శ్రీ సిర్రా రాజు, తండ్రి : సిర్రా డేవిడ్, డోర్ నెం.1-412, ఎర్ర చెరువు దగ్గర, పాతపాడు గ్రామం, కృష్ణాజిల్లా - 521212. 2. శ్రీమతి సిర్రా సోని, భర్త : శ్రీ సిర్రా రాజు, డోర్ నెం.1-412, ఎర్ర చెరువు దగ్గర, పాతపాడు గ్రామం, కృష్ణాజిల్లా - 521212.

బకాయి మొత్తము : తేది.12.11.2025 నాటికి రూ.74,96,668/- , NPA తేది. 12-02-2024, డిమాండ్ నోటీసు తేది : 13-02-2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.12-02-2024 నాటికి రూ.61,28,001.60 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 14-06-2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.14-06-2024 నాటికి రూ.63,73,128.60 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1: సాయి లీలా రెసిడెన్సీ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1: ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ గ్రామ పోర్షన్ ఆర్.ఎస్.నెం.92/1ఎ, సమీప డోర్ నెం.20-4/2-12 లోని విజయవాడ, రాజరాజేశ్వరిపేట, సుబ్బరాజు నగర్ వద్ద 288 చ॥గ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 36 చ॥గ॥ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా విస్తీర్ణంలో "సాయి లీలా రెసిడెన్సీ" మొదటి అంతస్తు నందు 706 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 70 చ॥అ॥ల కామన్ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, అన్నీ ఎమెనిటీస్ మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1 యావత్తు ఆస్తి. అపార్ట్‌మెంట్ నిర్మించిన భూమికి హద్దులు : తూర్పు : ఎమ్. సీతారావమ్మ గారి ఆస్తి, దక్షిణం : వడ్డీ విద్యాసాగరరావు గారు ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : పిన్నమనేని ప్రసాద్‌బాబు గారి ఆస్తి. సాయి లీలా రెసిడెన్సీ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్ 1 హద్దులు: తూర్పు : వరండా, లిఫ్ట్, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఈ ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.13026/2022, తేది.21.10.2022 ప్రకారం శ్రీ సిర్రా రాజు, తండ్రి : సిర్రా డేవిడ్ మరియు శ్రీమతి సిర్రా సోనీ, భర్త : సిర్రా రాజు గార్ల పేరున కలదు. ఆస్తి యొక్క పోస్టల్ చిరునామా : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1, మొదటి అంతస్తు, సాయి లీలా రెసిడెన్సీ, సుబ్బరాజు నగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్.

రిజర్వుధర: రూ.18,30,000/- ధరావత్తు ధర : రూ.1,83,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఆస్తి నెం.2: సాయి లీలా రెసిడెన్సీ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్2: ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ గ్రామ పోర్షన్ ఆర్.ఎస్.నెం.92/1ఎ, సమీప డోర్ నెం.20-4/2-12 లోని విజయవాడ, రాజరాజేశ్వరిపేట, సుబ్బరాజు నగర్ వద్ద 288 చ॥గ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 36 చ॥గ॥ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా విస్తీర్ణంలో "సాయి లీలా రెసిడెన్సీ" మొదటి అంతస్తు నందు 706 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 70 చ॥అ॥ల కామన్ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, అన్నీ ఎమెనిటీస్ మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్2 యావత్తు ఆస్తి. అపార్ట్‌మెంట్ నిర్మించిన భూమికి హద్దులు : తూర్పు : ఎమ్. సీతారావమ్మ గారి ఆస్తి, దక్షిణం : వడ్డీ విద్యాసాగరరావు గారు ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : పిన్నమనేని ప్రసాద్‌బాబు గారి ఆస్తి. సాయి లీలా రెసిడెన్సీ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్ 2 హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : వరండా, లిఫ్ట్, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఈ ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.13040/2022, తేది.21.10.2022 ప్రకారం శ్రీ సిర్రా రాజు, తండ్రి : సిర్రా డేవిడ్ మరియు శ్రీమతి సిర్రా సోనీ, భర్త : సిర్రా రాజు గార్ల పేరున కలదు. ఆస్తి యొక్క పోస్టల్ చిరునామా : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్2, మొదటి అంతస్తు, సాయి లీలా రెసిడెన్సీ, సుబ్బరాజు నగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్.

రిజర్వుధర: రూ.18,30,000/- ధరావత్తు ధర : రూ.1,83,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

2) ఋణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీమతి బేతాళ నిర్మల శాంత (ఋణగ్రహీత మరియు తనఖాదారు), భర్త : శ్రీ బేతాళ ప్రకాష్, డి.నెం.77-87/1-32, ఫ్లాట్ నెం.202, 1వ ఫ్లోర్, శివ సాయి హైట్స్ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, పాయకాపురం, విజయవాడ, కృష్ణాజిల్లా - 520015. హామీదారుల పేరు & చిరునామా: 1. శ్రీ బేతాళ ప్రకాష్, తండ్రి : బేతాళ జేసుదాస్, 2. బేతాళ సునీల్ కుమార్, తండ్రి : బేతాళ ప్రకాష్, ఇరువురి నివాసం : డి.నెం.77-87/1-32, ఫ్లాట్ నెం.202, 1వ ఫ్లోర్, శివ సాయి హైట్స్ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, పాయకాపురం, విజయవాడ, కృష్ణాజిల్లా - 520015.

బకాయి మొత్తము : తేది.12.11.2025 నాటికి రూ.46,55,234/-, NPA తేది. 07-05-2023, డిమాండ్ నోటీసు తేది : 15-06-2023

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.14-06-2023 నాటికి రూ.33,54,239.47 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 04-09-2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.04-09-2023 నాటికి రూ.34,51,408.47 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు:

ఎ- షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, పాయకాపురం, ప్రశాంతి నగర్, ప్లాట్ నెం.లు 32 & 33, ఎల్.పి.నెం.67/82, ఆర్.ఎస్.నెం.66/1ఎ వద్ద 400.27 చ॥గ॥ల మొత్తం స్థలంలో 40.027 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు 22 & 23, దక్షిణం : మద్దంశెట్టి లక్ష్మి గారి ఆస్తి, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.31.
బి- షెడ్యూలు: పైన తెలిపిన "ఎ-షెడ్యూలు" ఆస్తి నందు నిర్మించిన శివ సాయి హైట్స్ అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 885.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 220.00 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 18.00 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్నీ సాధారణ సౌకర్యాలతో గల ఫ్లాట్ నెం.202 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్.
ఈ ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1917/2018, తేది.20.02.2018 ప్రకారం బేతాళ నిర్మల శాంత, భర్త : బేతాళ ప్రకాష్ గారి పేరున కలదు.

రిజర్వుధర: రూ.25,76,000/- ధరావత్తు ధర : రూ.2,57,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

వేలం తేది మరియు సమయం: తేది.05-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 04-12-2025, సాయంత్రం 4.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

అస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.14-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది: 14-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.04-12-2025, సా॥ 4.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : రామవరప్పాడు బ్రాంచ్, డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండలం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521108. ఫోన్ : (866) 2844748 (జనరల్), మొబైల్ నెం.: 8925952942, 9652262758 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 13-11-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మళ్లీ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ అనుబంధం

- కీలక ఒప్పందంపై రెండు దేశాల సంతకాలు
- ప్రభుత్వోద్యోగులు, మానవ వనరులకు సింగపూర్ శిక్షణ

విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు సింగపూర్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుస్థిర పట్టణాభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆర్టీజీ, రియల్‌టైమ్ ఎకనమిక్ గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి అంశాల్లో ఏపీకి సింగపూర్ ప్రభుత్వం సహకరిస్తుంది. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడిదారుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం సమక్షంలో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి లోకేశ్... సింగపూర్ వాణిజ్యం, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పందపత్రాల్ని శుక్రవారం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సింగపూర్ ప్రభుత్వం శిక్షణ ఇస్తుంది. ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన స్టీరింగ్ కమిటీకి లోకేశ్, గాన్ సో హాంగ్ సారథ్యం వహిస్తారు. చంద్రబాబు, షణ్ముగం సలహాదారులుగా ఉంటారు. 2014-19 మధ్య రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ కన్సార్షియంను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేధించి రాష్ట్రం నుంచి తరిమేసింది. అప్పట్లో సింగపూర్‌కి ఎదురైన చేదు అనుభవాన్ని బట్టి ఆ దేశం మరోసారి ఏపీవైపు చూస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ చంద్రబాబుపై భరోసాతో... ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ సిద్ధమైంది. పెట్టుబడిదారుల సదస్సుకు రెండో పెద్ద బృందం సింగపూర్ నుంచే వచ్చింది.

సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న మంత్రి లోకేశ్, సింగపూర్ మంత్రి గాన్ సో హాంగ్

సింగపూర్ వస్తోంది
సీఎం చంద్రబాబు

'సింగపూర్ ప్రభుత్వం మళ్లీ వస్తోంది. వారితో ఎంవోయూ కుదుర్చుకుంటున్నాం. ప్రపంచ బ్యాంకు ద్వారా వారు మళ్లీ వస్తున్నారు. వారు అమరావతికి సాయం చేయడానికే కాదు.. రాష్ట్రం మొత్తానికి మార్గదర్శకంగా ఉంటారు. సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పాలనా విధానాలపై వారు మార్గదర్శనం చేస్తారు' అని జాతీయ పత్రికలు ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు చెప్పారు.

జూబ్లీహిల్స్ 'హస్త'గతం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఆధిక్యంతో భారాస అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారాస నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.


జూబ్లీహిల్స్‌లో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో భట్టి, పొన్నం తదితరులు

తొలిరౌండ్ నుంచి పైచేయి'

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు సరికొత్తగా 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. తుది ఫలితం వెల్లడయ్యే సరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారాస కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారాస ఉప ఎన్నికలో కోల్పోయింది.

పోరాడి ఓడిన భారాస

జూబ్లీహిల్స్‌లో భారాసకు మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరపున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారాసలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో అయిదు భారాస, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారాస సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారాసకు తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేలలోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ భారాస గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారాస తరపున కేటీఆర్ అన్నీ తానై ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. దీపక్‌రెడ్డి తరపున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. తమ పార్టీ.. భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం రూ.10వేల డిపాజిట్ గల్లంతైంది.

ఈ గెలుపు... బాధ్యతను మరింత పెంచింది: తెలంగాణ సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించడంతో కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే...

మొత్తం ఓట్లు	:	4,01,365	
ఈవీఎంలలో పోలైనవి	:	1,94,631	(48.49శాతం)
పోస్టల్ ఓట్లు	:	101	
ఇందులో చెల్లనివి		5	
కాంగ్రెస్	:	98,988	(50.83%)
భారాస	:	74,259	38.13%
భాజపా	:	17,061	8.76%
స్వతంత్రులు		1,608	0.83%
నోటా	:	924	0.47%
ప్రజాస్వామ్య పార్టీల కూటమి	:	232	0.12%
ఇతరులు	:	1,655	0.85%

ఎన్డీయే ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం, నేతల మధ్య సమన్వయ లోపంవల్ల విపక్ష కూటమి చతికిలపడింది. లోక్‌సభ ఎన్నికల్లో కొంత వెనుకంజ తర్వాత హరియాణా, మహారాష్ట్ర, దిల్లీల్లో ప్రభంజనం.. తాజాగా బిహార్‌లో ఘన విజయం ఎన్డీయేకు సరికొత్త ఉత్సాహాన్నిచ్చినట్లయింది.

- బిహార్‌లోని 9 రీజియన్లలోనూ ఎన్డీయే కూటమి భారీ విజయాలను నమోదు చేసింది. ముస్లింల ప్రాబల్యమున్న సీమాంచల్‌లాంటి ప్రాంతాల్లోనూ ఆర్జేడీని మట్టికరిపించింది. ముస్లిం-యాదవ్‌ల సమీకరణాన్ని నమ్ముకున్న మహాగఠ్‌బంధన్ ఆ వర్గాలకు పట్టున్న చోట్లా పాగా వేయలేకపోయింది.
- ఈ ఎన్నికల్లో ఎన్డీయే తలకెత్తుకున్న మహిళ-యువత (ఎం-వై) సూపర్‌హిట్‌కాగా.. ఆర్జేడీ ఫార్ములా ముస్లిం-యాదవ్ (ఎం-వై) అట్టర్ ఫ్లాప్ అయింది.
- ఎన్డీయే విజయంతో బిహార్‌లోని పట్నాలో, దేశ రాజధాని దిల్లీలో ఆయా పార్టీల సంబరాలు అంబరాన్నంటాయి. నీతీశ్ నివాసంవద్ద 'టైగర్ అభీ జిందా హై' అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఆయన ఇంకా అలసిపోలేదని, పాలించే సత్తా ఇంకా ఉందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.
- 32 సీట్లలో పోటీ చేసిన ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీ ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో ఆర్జేడీని దెబ్బతీసినట్లు తెలుస్తోంది.

ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపుర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 చోట్ల గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ ఘోరంగా 6 చోట్లే గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన లెఫ్ట్ పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుతుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వరీ హజారీ, సంజయ్ సారోగీ, మైథిలీ ఠాకుర్.

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహబ్, సందీప్ సౌరవ్.

పార్టీల వారీగా గెలుపొందిన సీట్లు

భాజపా:	89 (20.08%)
జేడీయూ:	85 (19.25%)
ఆర్జేడీ:	25 (23%)
ఎల్జేపీ:	19 (4.97%)
కాంగ్రెస్:	6 (8.71%)
ఎంఐఎం:	5 ((1.85%)
హెచ్ఏఎం:	5 (--)
ఆర్ఎల్ఎం:	4 (--)
సీపీఐ (ఎంఎల్)(లిబరేషన్):	2 (2.84%)
ఇండియన్ ఇంక్లూసివ్ పార్టీ:	1 (--)
సీపీఎం:	1 (0.60%)
బహుజన్ సమాజ్‌పార్టీ:	1 (1.62%)
నోటా:	(1.81%)

పట్నాలో భాజపా మద్దతుదారుల విజయోత్సాహం ★ పట్నాలో విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

- జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10 శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

- 125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరుతో దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.
- దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని మోదీ ప్రచారం చేయడం కలిసివచ్చింది.
- ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు అసంఘటిత రంగంలో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.
- హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతోపాటు మరికొన్నింటిని అమలు చేస్తామని చెప్పిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ఆయన హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.
- మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది. రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

బిహార్‌లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకం: చంద్రబాబు

ఈనాడు, అమరావతి: బిహార్‌లో ఎన్డీయే ఘనవిజయం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రగతిశీల పాలనా సామర్థ్యంపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని 'ఎక్స్' వేదికగా కొనియాడారు.

మోదీపై ప్రజా విశ్వాసం రుజువైంది: పవన్‌కల్యాణ్

మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని.. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై ప్రజావిశ్వాసం: లోకేశ్

ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న ప్రజావిశ్వాసానికి బిహార్‌లో ఎన్డీయే గెలుపు నిదర్శనమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే డీసీఎం బాధ్యతల స్వీకరణ

కమలాకరబాబు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజనల్ కమర్షియల్ మేనేజరు(డీసీఎం)గా కె.కమలాకరబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరులో డీసీఎంగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో విజయవాడ ఏసీఎంగా పని చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సంజయ్‌కు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: ఐపీఎస్ అధికారి సంజయ్‌కు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో రిమాండ్ ముగియనుండడంతో అనిశా అధికారులు సంజయ్‌ను న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. ఈనెల 24 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు ఆదేశాలు ఇచ్చారు. తర్వాత విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. సీఐడీ, అగ్నిమాపక శాఖలో పనిచేసిన సమయంలో అక్రమాలకు పాల్పడిన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ ఆగస్టు, 26న ఏసీబీ కోర్టులో లొంగిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

బాలాజీ గోవిందప్ప బెయిల్ షరతుల సడలింపు పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో తన బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు బాలాజీ గోవిందప్ప వేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటిషన్ శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ప్రాసిక్యూషన్ కౌంటర్ వేసేందుకు ఈనెల 19వ తేదీకి వాయిదా పడింది. సిట్ అధికారులు సీజ్ చేసిన కారు తమ సంస్థకు చెందిందనీ.. సత్యం ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ పిటిషన్ వేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ విచారణను 19కి కోర్టు వాయిదా వేసింది.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025, డిసెంబరులో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తేనెటీగల పెంపకం, సేంద్రియ వ్యవసాయం కోర్సుల్లో ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు నవంబరు 30 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www.angrau.ac.in వెబ్‌సైట్‌ని చూడాలన్నారు. 90632 19959, 80960 85560 నంబర్లలో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల్లోపు సంప్రదించాలని సూచించారు.

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తికమాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచి భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు కిటకిటలాడాయి. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాల్లో భక్తుల వాహనాలు నిండిపోయాయి. దీంతో భక్తులు కెనాల్ రోడ్డులో వాహనాలు నిలిపి కనకదుర్గానగర్ లిఫ్టు మార్గంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దర్శనానికి 60 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు భావిస్తున్నారు. మధ్యాహ్నం అమ్మవారికి 12.15 గంటలకు నివేదన సమర్పించిన తర్వాత 2.30 గంటల వరకు వీఐపీ టికెట్ల విక్రయాలు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నిలిపివేశారు. భక్తుల రద్దీ తగ్గిన తర్వాత అనుమతించారు.

క్యూలైన్లో దర్శనానికి బారులు

8వ వేతన సంఘంపై ఉద్యోగుల అసంతృప్తి

ఏఐఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా

సమావేశంలో శివగోపాల్ మిశ్రా. శంకరరావు, శ్రీనివాసరావు, గుప్తా తదితరులు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: 8వ వేతన సంఘం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నిబంధనలపై రైల్వే ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఏఐఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ 55వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాన్ కంట్రిబ్యూటరీ, ఫండెడ్ వంటి పదాలను ఉపయోగించడం ద్వారా పింఛనును ఉద్యోగి హక్కుగా కాకుండా ప్రభుత్వంపై ఏర్పడే భారంగా దృష్టితో చూసే పరిస్థితి ఉందని ఇది ఉద్యోగ విరమణ చేసిన వారిలో ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. 8వ వేతన సంఘాన్ని ఈ ఏడాది 2025 జనవరిలో ఏర్పాటు చేసినప్పటికీ నియమ, నిబంధనలను మాత్రం 11 నెలల తరువాత ప్రకటించడం విచారకరమన్నారు. తుది నివేదికతో సంబంధం లేకుండా వేతనాలు, అలవెన్స్‌లు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి తేవాలని కోరారు. రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రకారం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను మంజూరు చేసినా ఐదేళ్లు ఆలస్యం జరిగిందని క్యాబినెట్ ఆమోదం పొందినప్పటికీ ఇప్పటి వరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టి పెట్టాలని కోరారు. ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని వందేభారత్ చెప్పారు. మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకరరావు మాట్లాడుతూ.. ట్రాక్ మెయింటెనర్, పాయింట్స్‌మెన్ క్యాడర్‌లకు రూ.4200 గ్రేడ్ పే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ కార్యదర్శి లీల, రామగుప్తా, జి.ఎన్.శ్రీనివాసరావు, జి.ఉదయ్‌భాస్కర్, టి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పదోన్నతుల తికమక!

ఈనాడు – అమరావతి

ఖాళీలు చూపకపోవడంపై సంఘాల్లో కినుక

ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి సర్కారు పదోన్నతుల వరమిచ్చింది. అయితే. .. క్షేత్రంలో పదోన్నతుల ప్రక్రియ విషయంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. పదోన్నతుల వల్ల కింది స్థాయి కేడర్లలో ఖాళీ అయిన స్థానాల భర్తీపై స్పష్టత కొరవడటంతో సమస్య ఉత్పన్నమైంది. కేంద్ర కార్యాలయం ఖాళీ చూపమని ఆదేశించినా.. జిల్లా అధికారులు తమకు ఆదేశాలు రాలేదని దాటేస్తున్నారని సంఘాల సభ్యులు పెదవి విరుస్తున్నారు.

ప్రమోషన్లకు అనాసక్తి...

ఉమ్మడి జిల్లాలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (టీఐ3) నుంచి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్(టీఐ2)కి పదోన్నతి రావడంతో 12 టీఐ3 పోస్టులు ఖాళీ అవుతున్నాయి. పదోన్నతులతో సంబంధం లేకుండా గతం నుంచి 22 పోస్టులు ఖాళీ ఉన్నాయి. మొత్తంగా 34 పోస్టులు ఖాళీ అవుతున్నాయి. అలాగే టీఐ2 నుంచి ఎస్‌టీఐగా జిల్లాలో 10 మంది పదోన్నతి పొందారు. ఈ స్థానాల భర్తీపై అస్పష్టత ఉంది. పదోన్నతి వచ్చిన ఉద్యోగుల ఖాళీలు చూపక పోవడంతో ఖాళీలపై స్పష్టత లేక.. ఒకవేళ పదోన్నతిపై బదిలీ అయితే ఎంత దూరం వెళ్లాలో తెలియక చాలా మంది ప్రమోషన్లకు సైతం అన్ విల్లింగ్ ఇచ్చారు.

విధులకు ఇబ్బంది...

☛ జగ్గయ్యపేట డిపోలో ముగ్గురు టీఐ3 ఉద్యోగులు ఉండగా తాజాగా వారిలో ముగ్గురికి టీఐ2గా పదోన్నతులు వచ్చాయి. ☛ విజయవాడ బస్టాండ్‌లో ఇదే స్థాయి ఉద్యోగులు ఐదుగురు ఉంటే పదోన్నతుల తర్వాత రెండు ఖాళీలు వచ్చాయి. ☛ టీఐ3లు డిపోల్లో ఎర్నింగ్స్, ఆదాయం బ్యాంకుల్లో జమ, బస్సుల ఆయిల్ నిర్వహణ, ఉద్యోగుల సెలవులను బట్టి డ్యూటీ చార్ట్ తయారీ వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ పోస్టులు ఖాళీ అయినా భర్తీపై స్పష్టత లేక విధులకు ఇబ్బంది కలుగుతుందనేది సంఘాల నాయకుల మాట. ☛ తాత్కాలిక బాధ్యతలు ఎవరికైనా అప్పగించినా పూర్తిగా ఆ విధులకు న్యాయం జరగదని వాపోతున్నారు. ☛ ఈ అంశంపై ఆర్టీసీ అధికారులను వివరణ అడిగేందుకు చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పుస్తక ప్రదర్శనలో నారాయణమూర్తి, ఇంతియాజ్, మనోహర్‌నాయుడు తదితరులు

విజయవాడ(గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సినీనటుడు ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను నారాయణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణాజిల్లా పూర్వపు కలెక్టర్ ఎ.ఎం.డి.ఇంతియాజ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ పెద్ద పీట వేస్తోందని, జాతీయ పుస్తక వారోత్సవాల్లో పిల్లలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పుస్తక మహోత్సవ కమిటీ అధ్యక్షుడు మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు, పెద్దలకు కావాల్సిన అన్నిరకాల పుస్తకాలు లభ్యమవుతాయని, ఈ సందర్భంగా అన్ని పుస్తక దుకాణాల్లో 10 శాతం తగ్గింపు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు జె.ప్రసాద్, సహాయ కార్యదర్శి ఎ.బి.ఎస్.సాయిరామ్, కోశాధికారి కె.రవి, సభ్యులు గోళ్ల నారాయణరావు, వి.శ్రీనివాస్, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ ఆంజనేయులు

అఖిలభారత సహకార వారోత్సవాలు ప్రారంభం

చిట్టినగర్: సమష్టి కృషి, పారదర్శకత, పరస్పర నమ్మకం విలువలతోనే సహకార వ్యవస్థ బలపడుతుందని కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయ డెయిరీలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో ఈ వ్యవస్థలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు మాట్లాడుతూ.. నిజమైన సహకార భావాలతో నడిచే సంస్థ విజయ డెయిరీలో ఈ వారోత్సవాలు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎం.డి. కొల్లి ఈశ్వరబాబు, అఖిల భారత సహ సంపర్క్ ప్రముఖ్ అడ్డూరి శ్రీనివాసరావు, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, సమన్వయకర్త నరసయ్య పాల్గొన్నారు.

పేదల ఉసురు తీసిన ప్రహరీ

ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఇంటి ముందున్న సిమెంటు రోడ్డుపై కూర్చున్న నిరుపేదలపై ప్రహరీ పడడంతో ఇద్దరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదురు ఎస్సీ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. ఎస్సీ కాలనీలో డ్రెయిన్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. దీంతో సిమెంటు రోడ్డు పక్కన డ్రెయిన్ నిర్మించేందుకు గుత్తేదారుడు గురువారం జేసీబీతో బారుగా గుంత తవ్వించారు. కాలనీకి చెందిన కోట చంటి హైదరాబాద్‌లో ఉంటారు. ఆయన ఇంటి ప్రహరీ పక్కన కూడా జేసీబీతో తవ్వి మట్టి తొలగించారు. గోడకు భూమిలో పునాది లేకపోవడంతో పట్టు లేదు. గ్రామంలోనే వేరే ప్రాంతంలో ఉంటున్న కలపాల స్వరాజ్యం(65) కుమార్తె మేరీమాత ఇంటికి వచ్చారు. స్వరాజ్యం.. అదే కాలనీకి చెందిన ఆకుల ఏసు (46), పోయల తిరుపతమ్మలతో కలిసి చంటి ఇంటి ఎదురుగా సిమెంటు రోడ్డుపై కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా గోడ కూలి వారిపై పడింది. వెంటనే స్థానికులు గోడ శిథిలాల కింద ఉన్నవారిని బయటికి తీశారు. అప్పటికే స్వరాజ్యం మృతి చెందారు. తీవ్ర గాయాలైన ఏసును గ్రామ సర్పంచి నక్కా మేరీ కమలమ్మ భర్త సుధాకర్ కారులో నంది గామ వైద్యశాలకు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. తిరుపతమ్మకు గాయాలవ్వగా తొలుత నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు.. అనంతరం విజయవాడలో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనా స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అర్జున్, తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను పరిశీలించారు. మృతదేహాలను నందిగామ శవాగారానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన గోడ

మృతుడు ఏసు

స్వరాజ్యం (పాతచిత్రం)

ఎస్సీ కాలనీలో విషాదం : రోజువారీ కూలి పనులతో జీవనం సాగిస్తున్న కుటుంబాల్లో జరిగిన ఈ ప్రమాదంతో కాలనీలో విషాదం అలుముకుంది. స్వరాజ్యం, ఏసులు పనికి వెళ్తేనే ఇల్లు గడుస్తుంది. స్వరాజ్యానికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లలందరికీ వివాహాలయ్యాయి. కుమార్తె, కుమారుడు గుమ్మడిదురులోనే ఉంటున్నారు. వీరిలో కుమార్తె మేరీమాత దివ్యాంగురాలు. మరో ఇద్దరు ఖమ్మంలో ఉంటారు. కుమార్తె ఇంటికి వచ్చిన కాసేపటికే గోడ కూలి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ☛ గ్రామానికి చెందిన ఏసుకు భార్య లక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పిల్లలకు వివాహాలు అయ్యాయి. వీరంతా రోజువారీ కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఏపీ ప్రభుత్వ వైద్యుల నూతన సంఘ ఎన్నిక

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ వైద్యుల నూతన సంఘ ఎన్నిక శుక్రవారం సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో నిర్వహించారు. సంఘ అధ్యక్షురాలిగా డా.ఎస్.జ్వాలిత, తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డా.జగన్మోహన్‌రావు వ్యవహరించారు.

(c) eenadu

వాలాబు రోడ్డు చూస్తే వణుకే!

వాలాబు రోడ్డు ప్రయాణికుల కష్టాలకు పరాకాష్టగా మారింది. అత్యంత ప్రమాదకరంగా తయారైన ఈ రోడ్డు దేవరాపల్లి, అనంతగిరి మండలాలకు చెందిన అనేక గిరిజన గ్రామాలకు ప్రధాన మార్గం. వాలాబు శివారు గ్రామాలకు కొత్తగా రోడ్డు సదుపాయం కల్పించే సమయంలో నిర్మాణ సామగ్రి తరలించేందుకు భారీ వాహనాలు ఈ మార్గంలోనే రాకపోకలు సాగించాయి. దీంతో తారురోడ్డు అనేకచోట్ల గోతులు పడింది. దీనికితోడు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత దారుణంగా ఉంది. జీనబాడు ప్రధాన రహదారి నుంచి వాలాబు వరకు 13 కిలోమీటర్లు. దీంట్లో శంభువానిపాలెం జంక్షన్ ముందు, పెదగంగవరం గ్రామంలోనూ, ఇసకగెడ్డ రిజర్వాయర్ సమీపంలోని కల్లాల వద్ద, బల్లిపురం, పూలగరువు కూడలి వరకు రోడ్డంతా గోతులతో నిండిపోయింది.

– దేవరాపల్లి, న్యూస్‌టుడే

అనకాపల్లి పాఠశాలలో చిన్నారుల డ్యాన్స్

ఆటాపాటా.. ఆనందం మా వెంటే!

జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం సందడిగా నిర్వహించారు. ఆటపాటలు, డ్యాన్స్‌లతో చిన్నారులు అదరగొట్టారు. – నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

పాలన చేరువగా.. మరింత బాధ్యతగా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీఓ) వ్యవస్థ నిర్వీర్యమైంది. కేవలం సర్వేలు, నామమాత్రపు పర్యవేక్షణకు పరిమితమైంది. కూటమి ప్రభుత్వం పల్లె పాలనను ప్రజలకు చేరువగా... మరింత బాధ్యతగా చేపట్టేందుకు దృష్టి సారించింది. దీనిలోభాగంగానే డివిజనల్ అభివృద్ధి అధికారి(డీడీఓ) వ్యవస్థను సరికొత్తగా తీసుకొచ్చింది. పాలనాపరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం, పథకాల అమలు, సచివాలయ వ్యవస్థ సేవలను నిరంతరం పర్యవేక్షించే విధంగా డీడీవోలకు బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతలు ఇలా...

« గ్రామ సచివాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలతోపాటు నెలకు మూడు పంచాయతీల తనిఖీ. ఎంపీడీఓ కార్యాలయాల పనితీరు, పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకాల అమలు పర్యవేక్షణ

« పన్నుల వసూలు, ఆర్థిక వనరుల పెంపునకు ప్రణాళికలు

« పారిశుద్ధ్యం, సంపద తయారీ కేంద్రాల పరిశీలన.

జిల్లాకు రెండు కార్యాలయాలు..

రెవెన్యూ డివిజన్ పరిధిలో జిల్లాకు రెండు డీడీఓ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. కొత్తూరు (అనకాపల్లి), నర్సీపట్నంలో వీటిని అందుబాటులోకి తెచ్చారు. ఉపాధిహామీ, ఐకేపీ కార్యాలయాలూ ఇక్కడే ఉంటాయి. ఒకేచోట మూడు కార్యాలయాలతో పథకాలను సమన్వయం చేస్తారు.

సేవల్లో జవాబుదారీతనం

ప్రజలకు అందించే సేవల్లో మరింత జవాబుదారీతనం పెరుగుతుంది. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ, ఇతర శాఖలను సమన్వయం చేస్తాం. మూడు శాఖల కార్యాలయాలు ఒకేచోట ఉండటం వల్ల సమన్వయంతో పనిచేసే అవకాశముంది. – నాగలక్ష్మి, డీడీఓ, నర్సీపట్నం డివిజన్

జలగండాలు.. మృత్యుగుండాలు

ప్రాణాలు తీస్తున్న ఈతకొలనులు

తిమ్మరాజుపేట పాఠశాలలోని ఈతకొలను

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

ఈతకొలనులు చూస్తే ఎవరికైనా కాసేపు సరదాగా అందులో దిగి జలకాలాడాలనిపిస్తుంది. అందుకు తగ్గట్టే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈతకొలనులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ఏర్పాటులో హంగులు.. ఆర్భాటాలకు తప్ప భద్రతకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఫలితంగా ఇవికాస్తా సరదాకు బదులు తీరని విషాదాలకు వేదికలుగా మారుతున్నాయి.

జిల్లాలోని పలు ప్రాంతాలు విశాఖ నగరానికి చేరువలో ఉన్నాయి. పర్యాటకులతో పాటు స్థానిక ప్రజలను ఆకట్టుకునేందుకు కొండకర్ల, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి, అనకాపల్లి మండలాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈతకొలనులు ఏర్పాటు చేశారు. అచ్యుతాపురం కొండకర్లలో పర్యాటకులను ఆకర్షించడానికి వీటిని ఏర్పాటు చేయగా, మిగిలిన ప్రాంతాల్లో చిన్నారులకు ఈత నేర్పడానికి, అద్దెకు ఇవ్వడానికి వీటిని ఇష్టానుసారంగా నిర్మించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు కొన్ని ప్రైవేట్ పాఠశాలల వద్దా వీటిని ఏర్పాటుచేశారు. అయితే వీటిలో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా లేకపోవడం గమనార్హం. ఫలితంగా ప్రాణాలకు భరోసా లేకుండా పోయింది. టభద్రతా లోపాలున్నా పోలీసులు, పంచాయతీ, అగ్నిమాపక, ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

లోతు ఉండాల్సిందిలా..

పిల్లలకు	: 2 అడుగుల వరకు
సాధారణం	: 4-5 అడుగులు మాత్రమే
పోటీలకు	: 4.4 అడుగులు

★ తిమ్మరాజుపేట పాఠశాల వద్ద ఉన్న ఈతకొలను 5.5 అడుగుల లోతు ఉంది.

తీసుకోవాల్సిన అనుమతులివీ

★ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ/ కార్పొరేషన్, జీవీఎంసీ
★ పర్యాటక శాఖ
★ అగ్నిమాపకశాఖ నుంచి అత్యవసర పరిస్థితుల్లో భద్రతకు
★ ఆరోగ్యశాఖ నుంచి నీటి శుభ్రత, క్లోరిన్ స్థాయి పర్యవేక్షణ
★ లైసెన్స్, రిజిస్ట్రేషన్

● భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా కొండకర్ల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈతకొలనులో ఇప్పటికి పదిమందికి పైగా యువకులు దుర్మరణం పాలయ్యారు.

● కొన్నాళ్లక్రితం అనకాపల్లి సమీపంలోని శంకరం వద్ద అన్నదమ్ములు నీటమునగ్గా ఒకరు మృతిచెందారు.

● తాజాగా మునగపాక మండలంలోని తిమ్మరాజుపేటలోని ప్రైవేట్ పాఠశాలలోని పూల్‌లో మునిగి విద్యార్థి మృతిచెందాడు.

ఈ జాగ్రత్తలు ఎక్కడా?

★ అత్యవసర పరిస్థితుల్లో రక్షించడానికి రక్షకుడు
★ చుట్టూ లోతు సూచించే బోర్డులు
★ రక్షణ పరికరాలు లైఫ్ రింగ్, లైఫ్ జాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఉండాలి
★ క్రమం తప్పకుండా క్లోరినేషన్, ఫిల్టర్ చెకప్ చేయించాలి. సీసీ టీవీలతో పర్యవేక్షణ, రాత్రి వేళల్లో చుట్టూ విద్యుత్తు దీపాలు ఉండాలి.
★ జిల్లాలోని ఏ స్విమ్మింగ్ పూల్ వద్దా ఈ జాగ్రత్తలేవీ పాటించడం లేదు.

అడ్డగోలుగా గ్రావెల్ తవ్వకాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కోడూరు పంచాయతీ శివారు భూపతిపాలెంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. స్థానికంగా ఉన్న కొండను యంత్రాల సహాయంతో తవ్వేసి టిప్పర్ల సహాయంతో సమీపంలోని లేఅవుట్‌కు తరలిస్తున్నారు. గతంలో ఈ కొండను ఆనుకొని ఉన్న గ్రావెల్‌ను తరలించడానికి తూర్పుగోదావరికి చెందిన ఒకరు అనుమతులు తీసుకున్నారు. ప్రస్తుతం అనుమతులు కాలం ముగిసినా తవ్వకాలు మాత్రం ఆపడం లేదు. చెరువు గట్లు వద్ద ఉన్న గ్రావెల్‌ను సైతం వదలకుండా తవ్వేస్తున్నారు. దీంతో భవిష్యత్తులో ఇబ్బందులు పడతామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా తవ్వుతున్న గ్రావెల్ తవ్వకాలను అధికారులు పరిశీలించి పర్యావరణాన్ని ప్రకృతి సంపద పరిరక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

భూపతి పాలెంలో గ్రావెల్ తవ్వకాలు

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS
(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)
Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162
Ph: 08922-248001, 248002, Cell: 9515127092, 9885766942

AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS

COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS

Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener APPGECET-2025 (Admissions).

All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. **(Tuition Fees Rs. 50000/- per annum)**

15-11-2025 Principal

Estd: 1999 08932-222382, 9866664636
AVANTHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
(NAAC Accredited, with A+, ISO 9001:2015 certified, Permanently Affiliated to JNTU-GV)
Makavarapalem – 531 113, Anakapalle Dist

M.Tech Admissions- 2025
Notification for Admissions under SPOT Category

Few seats in **MTech (VLSI Design / DECS/ CSE/ Power Electronics)** are available in our college under unfilled / dropout / non reporting / cancellation categories.

All the students allotted to these courses by respective CET Convener in earlier phases and not reported to college so far, should report to college by **15th November 2025**, otherwise their admission gets cancelled and the same will be considered for spot category.

Interested can contact the Principal for spot admissions on **Monday, 17th November 2025 at 10 AM**. Seats will be filled as per the Guidelines of the PGECET Convener. For Details visit our website **www.avanthienggcollege.ac.in**.

PRINCIPAL

సదస్సు ప్రాంగణంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, లోకేశ్, టీజీ భరత్

ఏపీ ప్రత్యేకత తెలిపే ప్రాంగణం

ప్రగతి పర్వం.. కలయిక అపూర్వం!

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శుక్రవారం భాగస్వామ్య సదస్సుకు హాజరైన ముఖ్య అతిథులు, పారిశ్రామికవేత్తలు, దేశ, విదేశీ ప్రతినిధులకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రధానద్వారం వద్ద పలువురు కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో ఆహ్వానం పలికి, సమావేశ మందిరాల వద్దకు తీసుకెళ్లారు.

ప్రత్యేక స్టాల్స్: సదస్సు ప్రాంగణంలో చేనేత, హస్త కళల స్టాల్స్ ఏర్పాటు చేశారు. వాటిని మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, సవిత ప్రారంభించి, ఉత్పత్తులను పరిశీలించారు. చేనేతలకు 15 శాతం రాయితీతో నూలు అందిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

అల్పాహార విందు

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఏయూలోని ఎంవీఎస్ మూర్తి ఆడిటోరియం రహదారి మీదుగా ప్రధాన వేదిక వద్దకు చేరుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పీయూష్ గోయల్, మంత్రి లోకేశ్‌తో కలిసి సదస్సు ప్రాంగణంలోనే అల్పాహారం తీసుకున్నారు.

వేదికపై 21 మంది

ఉపరాష్ట్రపతి ఉదయం 8.25 గంటలకు సదస్సు ప్రాంగణానికి చేరుకుని, 11.30 గంటలకు తిరుగు పయనమయ్యారు. ప్రధాన వేదికపై ఉపరాష్ట్రపతి, సీఎం, గవర్నర్‌తో సహా 21 మంది ఆసీనులయ్యారు.

లోపలికి పంపించే ముందు తనిఖీలు నిర్వహిస్తూ..

« ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు తప్పెట గుళ్లు, థింసా, గరగ నృత్యం, కొమ్ము నృత్యం, డోలు వాయిద్యం వంటివి ప్రదర్శించారు. నృత్యప్రదర్శనలను ఆసక్తిగా తిలకించిన అతిథులు పలువురు కళాకారులతో కలిసి ఫొటోలు దిగారు. రాష్ట్ర మంత్రులు సవిత, సంధ్యారాణి సదస్సు ప్రాంగణంలో కలియ తిరిగి, కళాకారులతో కలిసి నృత్యాలు చేశారు.

« సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద పూలమొక్కలు, పచ్చదనంతో అలంకరించడంతో పలువురు ప్రతినిధులు సెల్ఫీలు తీసుకున్నారు.

సదస్సు ప్రవేశ ద్వారం వద్ద సెల్ఫీ సందడి

ప్రతినిధుల ఉత్సాహం

★ దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా సదస్సులో పాల్గొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఏడు సమావేశ మందిరాల్లో వివిధ అంశాలపై చర్చలు సాగాయి. ఆయా చర్చల్లో మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అతిథులతో సమావేశ మందిరాలు కిక్కిరిశాయి. కొంతమంది నిలబడి మరీ చర్చలను ఆసక్తిగా ఆలకించారు.

★ సదస్సు ప్రారంభోత్సవం నిర్వహించిన అయిదో నెంబరు సమావేశ మందిరం ఉదయం 8.30 గంటలకే నిండిపోయింది.

★ విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్, జేసీ మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పన, ఇతర అధికారులు తమకు అప్పగించిన బాధ్యతల్లో నిమగ్నమయ్యారు.

వేదికపై నృత్యప్రదర్శన

సదస్సుకు వస్తున్న మహిళా, విదేశీ ప్రతినిధులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

✦ నేడు, రేపు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లి పందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

● వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 15న), రేపు(ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ● మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

మాదకద్రవ్యరహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణంలో పౌరులంతా భాగస్వాములు కావాలని డీఎస్పీ పి.శ్రీనివాసరావు కోరారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల నిర్మూలన, వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం రగిలించేందుకు పోలీసులు చేపట్టిన అభ్యుదయ యాత్ర శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం మండలంలో ప్రవేశించింది. ధర్మసాగరం సమీపంలోని భాష్యం స్కూల్ విద్యార్థులతో కలిసి తమ్మయ్యపాలెం కూడలి వరకు ర్యాలీగా వచ్చారు. ఇక్కడ కెన్విన్ స్కూల్ విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. ఇక్కడ నుంచి డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు గోవిందరావు, రేవతమ్మ తదితరులతో సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్య కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు.

సైకిల్ యాత్రగా వస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు తదితరులు

(c) eenadu

కలిసి నెడితేనే విశాఖ చేరేది!

బస్సును నెడుతున్న కండక్టరు, ప్రయాణికులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సులు ఇటీవల కాలంలో ఎక్కడికక్కడ మొరాయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో చాలా బస్సులు పాతవే కనిపిస్తున్నాయి. కొత్త బస్సులు గత పదేళ్లుగా కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. దీంతో ఈ బస్సులు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. దేవరాపల్లి నుంచి విశాఖకు తిరుగుతున్న మద్దిలపాలెం డిపోకి చెందిన బస్సు బస్టాండులో బయలుదేరి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ దగ్గరకు వచ్చిన తరవాత నిలిచిపోయింది. దీంతో కండక్టరుతో పాటు ప్రయాణికులు బస్సులోంచి దిగి దాన్ని కొంతదూరం నెట్టి స్టార్ట్ చేశారు.

చుక్కలు చూపించిన పిక్కల ధర

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో శుక్రవారం జరిగిన వారపు సంతలో బీన్స్ పిక్కల ధర వినియోగదారులకు చుక్కలు చూపింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా కేజీ ఏకంగా రూ.400 పలికింది. ఏటా శీతాకాలంలో ఇవి లభిస్తుంటాయి. మన్యం నుంచి ఇక్కడకు వ్యాపారులు కొనుగోలు చేసి తెస్తుంటారు. గరిష్ఠంగా కేజీ ధర రూ.120 మాత్రమే ఉంటుంది. అలాంటిది ఇంత భారీ ధర పలకడంతో కొనుగోలుదారులు ఉలిక్కిపడ్డారు. ప్రస్తుతం వీటి దిగుబడి లేకపోవడంతో ఈ పరిస్థితి ఉన్నట్లు వ్యాపారులు పేర్కొన్నారు. మరోవైపు ఇతర కూరగాయల ధరలు భారీగా పలికాయి. మొంథా తుపాను ప్రభావంతో తోటలు దెబ్బతినడంతో ధరలన్నీ కొండెక్కాయి. ఉల్లిపాయలు కేజీ రూ. 25 ఉండగా, వంగ, బెండ, దొండ, క్యారెట్ రూ. 80లు పలికాయి. ఇక్కడ చిక్కుడు, ఆగాకర రూ. 120లకు విక్రయించారు. టమాటా కిలో రూ. 50లకు చేరింది. దీంతో కూరగాయలు కొనడానికి వచ్చినవారు ధరలు విని గగ్గోలు పెట్టారు.

నేడు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ రాక!

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అచ్యుతాపురం బ్రాండిక్స్ కర్మాగారాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం సందర్శించనున్నారు. విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 12 గంటలకు కర్మాగారానికి రానున్నారు. ఇక్కడ తయారు చేసే ఉత్పత్తులను పరిశీలిస్తారు.

ధర్మవరం-అగ్రహారంలో ఎక్స్‌ప్రెస్ బస్సులకు హాల్ట్

సోమిరెడ్డి రాజుకు లేఖ అందజేస్తున్న ఆర్టీసీ సహాయ మేనేజర్ గౌరి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం ధర్మవరం-అగ్రహారం వద్ద జాతీయ రహదారిపై ఎక్స్‌ప్రెస్ బస్సులకు హాల్ట్ ఇస్తామని, నర్సీపట్నం, పాయకరావుపేటకు కర్రివానిపాలెం నుంచి బస్సులు నడుపుతామని ఆర్టీసీ అనకాపల్లి డిపో సహాయ మేనేజర్ గౌరి తెలిపారు. ఎస్. రాయవరానికి చెందిన సోమిరెడ్డి రాజు గత నెలలో తెదేపా కేంద్ర కార్యాలయంలో తమ గ్రామాల్లో బస్సులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిలో భాగంగా సీఐ గౌరి శుక్రవారం ఇక్కడికి వచ్చారు. ప్రభుత్వం కొత్తగా ఎలక్ట్రికల్ వాహనాలు మంజూరు చేయనుందని, వాటిలో రెండు బస్సులు పాయకరావుపేట, నర్సీపట్నం రూట్లలో నడిపిస్తామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

జిల్లా కార్యాలయము: ఆఫీస్ నెం. 7,8,9, కలెక్టరేట్, అనకాపల్లి జిల్లా

టెండరు ప్రకటన

నెం. Mktg/16(11)/Gunnies/KMS 2025-26 14-11-2025

ఖరీఫ్ మార్కెటింగ్ సీజను 2025-26 కాలమునకు అనకాపల్లి జిల్లాలోని రైస్ మిల్లులు, కొత్త గోనె సంచులను రవాణా చేయుటకు టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల వ్యక్తులు లేదా పార్టీలు ఏదేనా జాతీయ బ్యాంకులో District Civil Supplies Manager, APSCSCL, Anakapalli payable at Anakapalli వారి పేరిట రూ.5,900/- (Tender form Rs. 5,000 + Rs. 900 GST) లకు డిమాండు డ్రాఫ్టును చెల్లించి, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారి కార్యాలయము, నెం.7, 8, 9 కలెక్టరేట్, అనకాపల్లి నందు ఈ క్రింద వివరించిన షెడ్యూలు అనుసరించి టెండరు ఫారము మరియు టెండరు నియమ నిబంధనలను పొందవచ్చును.

01	టెండరు ఫారముల అమ్మకము తేది.	తేది. 15.11.2025వ తేదీ నుండి 22.11.2025 (ప్రతి దినము కార్యాలయము పని దినములలో ఉదయము గం. 10-30 ని.ల నుండి సాయంత్రం గం. 5-00 ని.లకు)
02	టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది.	తేది. 24.11.2025 మధ్యాహ్నం గం. 12-00 ని.లకు
03	టెండర్లు తెరచు తేది.	తేది. 24.11.2025 సాయంకాలం గం. 04-00 ని.లకు

MEDIDA JAHNAVI, I.A.S
సంయుక్త కలక్టరు మరియు వృత్తిరీత్యా కార్య నిర్వాహకాధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, అనకాపల్లి జిల్లా.

మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే

నిరంతరం దేశాన్ని రక్షిస్తూనే ఉంటాను. దేశప్రజలంతా క్షేమంగా ఉండాలని రాత్రింబవళ్లు కాపలా కాస్తుంటాను. కానీ నా కన్నబిడ్డకు చదువుకునే పాఠశాలలోనే రక్షణ లేకుండా పోయిందే. **- తన ఎనిమిదేళ్ల బిడ్డ మృతదేహాన్ని పట్టుకుని ఓ ఆర్మీ జవాన్ రోదిస్తూ అన్న మాటలివీ.**

తమ్ముడు, నేను రోజూ కలిసే స్కూలుకు వస్తాం. నాతో రేపటి నుంచి పాఠశాలకు ఎవరు వస్తారు? **- అన్నింటా తోడుండే సోదరుడిని పోగొట్టుకున్న ఓ అన్నయ్య ఆవేదన ఇదీ.**

చదువు చెబుతారని పంపిస్తే చంపేశారు!

తల్లిదండ్రులు, బంధువుల రోదన

తిమ్మరాజుపేట పాఠశాల ఎదుట రెండోరోజు ఆందోళన

పాఠశాల నిర్వాహకుడు కర్రి సుందరయ్యను నిలదీస్తున్న బంధువులు, కుటుంబ సభ్యులు

మునగపాక మండలం తిమ్మరాజుపేటలోని డావెన్సీ ఇంటర్నేషనల్ పాఠశాలలోని ఈతకొలనులో మునిగి ఎలమంచిలి మండలం ధర్మవరానికి చెందిన జనపరెడ్డి మోక్షిత్ సందీప్ గురువారం మృతిచెందిన ఘటన తల్లిదండ్రులు, బంధువులకు తీరని ఆవేదన మిగిల్చింది. పాఠశాల విద్యార్థి ప్రాణాలు కోల్పోయినా కనీస బాధ్యత లేకుండా యాజమాన్యం వ్యవహరిస్తోందంటూ వారు శుక్రవారం స్కూల్ ఎదుట ఉదయం నుంచి ఆందోళనకు దిగారు. పాఠశాల అనుమతులు రద్దు చేయాలని, యాజమాన్యాన్ని తమకు అప్పగించాలని పోలీసులను కోరారు. బాలుడి మృతదేహాన్ని పంచనామాకు తీసుకెళ్లడానికి సైతం అంగీకరించకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులు పాఠశాల నిర్వాహకులు కర్రి సుందరయ్య, రమణాజీలను సంఘటనా స్థలానికి రప్పించి బంధువులతో మాట్లాడించారు. నిర్వాహకుల వివరణతో బంధువులు సంతృప్తి చెందలేదు. చదువు చెబుతారని పంపిస్తే అన్యాయంగా చంపేశారని తల్లిదండ్రులు కన్నీరుపెట్టుకున్నారు. మా మోక్షిత్‌ను మాకు తిరిగి ఇవ్వాలని నిలదీయడంతో నిర్వాహకులను అక్కడ నుంచి పోలీసులు స్టేషన్‌కు తరలించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైకాపా అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ బాధితులకు మద్దతుగా నిలిచి ఓదార్చారు.

అంతా అనుమానాస్పదమే

ధర్మవరానికి చెందిన శ్రీనివాసరావు, నాగశ్రీలత దంపతుల ఇద్దరు కుమారులు డావెన్సీ పాఠశాలలోనే చదువుతున్నారు. వీరిలో మూడో తరగతి చదువుతున్న మోక్షిత్ తరగతులు గురువారం 2.30 గంటలకే ముగిశాయి. తన అన్నయ్య కోసం పాఠశాలలోనే ఉండిపోయాడు. సాయంత్రం ఇంటికి వెళ్లే బస్సులో తమ్ముడు లేకపోవడం గమనించి అన్నయ్య బస్సు ఆపాలని డ్రైవర్‌ను కోరినా పట్టించుకోకపోగా హేళన చేశాడు. ఇద్దరు పిల్లల్లో ఒకరు స్కూల్ నుంచి తిరిగి రాకపోవడంతో ఆందోళనతో పాఠశాలకు వచ్చి ఆరా తీశామని... అప్పుడే తమ బిడ్డ మృతి చెందాడనే విషయం చెప్పకుండా.. మీరే వెతుక్కోండంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడు మోక్షిత్ ఈతకొలను వద్దకు రావడం చూశానని... కానీ ఎప్పుడు అందులో పడిపోయాడో తాను గమనించలేదని పిల్లలకు ఈత నేర్పే శిక్షకుడు పోలీసు సమక్షంలో తెలిపారు. ఈతకొలను వద్ద ఉన్న సీసీ కెమెరాల రాత్రికి రాత్రే ఎందుకు తొలగించారని, బాలుడు చనిపోయిన సమాచారం ఎందుకు ఇవ్వలేదని.. తామే పాఠశాలకు వచ్చినా మృతదేహాన్ని నేరుగా చూపించకుండా తమనే వెతుక్కోమని చెప్పడం ఏమిటంటూ బంధువులు నిలదీశారు.

★ బాధిత కుటుంబానికి రూ. 30 లక్షల పరిహారం ఇవ్వడానికి పాఠశాల యాజమాన్యం ముందు కొచ్చింది. మునగపాకలోని శుక్రవారం పాఠశాల యాజమాన్యానికి చెందిన కర్రి సుందరయ్య, రమణాజీలతో పాటు పెద్దలు, బాలుడి బంధువులు పలు దఫాలుగా జరిపిన చర్చలు కొలిక్కి రావడంతో ఒప్పందం కుదిరింది.

కుమారుడి మృతదేహాన్ని పట్టుకొని రోదిస్తున్న ఆర్మీ జవాన్ శ్రీనివాసరావు

పాఠశాల యాజమాన్యంపై కేసు

ఈతకొలనులో బాలుడు మృతి చెందిన ఘటనపై బాలుని తల్లి జనపరెడ్డి నాగశ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పి.ప్రసాదరావు తెలిపారు. తన కుమారుని మృతి పలు అనుమానాలకు తావిస్తోందని.. ఈ ఘటనకు సంబంధించి పాఠశాలలో ఆధారాలను మాయం చేశారని, ఈతకొలను వద్ద విద్యుత్తు దీపాల వెలుతురు తొలగించారని ఈ ఫిర్యాదులో తల్లి పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, ఈతకొలను ఇన్‌ఛార్జి, బస్సు డ్రైవరు, ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరందరిపైనా కేసు నమోదు చేశామన్నారు. ఎలమంచిలి సీఐ దర్యాప్తు చేస్తున్నారని ఎస్సై తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసేందుకు కమిటీ ఏర్పాటు

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కు సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసేందుకు సుముఖంగా ఉన్నట్లు రాజయ్యపేట మత్స్యకారులు తెలిపారు. వీరు చేపట్టిన ఆందోళన శుక్రవారంతో 62వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో ఉదయం వీరంతా ఉరితాళ్లతో నిరసన తెలిపారు. సాయంత్రం మత్స్యకార నాయకులంతా ఆర్డీఓ వీవీ రమణను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల మంత్రి అనిత తామంతా కమిటీగా ఏర్పాటైతే సీఎం వద్దకు తీసుకెళ్లి మాట్లాడించి తగు పరిష్కారం లభించేలా చూస్తానని వెల్లడించారన్నారు. దీనికి అంతా అంగీకారం తెలుపుతూ 52 మందితో కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఆర్. నరసింహమూర్తి, సీఐలు జె. మురళి, అప్పన్న, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, పిక్కి తాతీలు, గోసల సోమేశ్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ రమణకు వినతిపత్రం అందిస్తున్న మత్స్యకార నాయకులు

'బిహార్‌లో మోదీ ప్రభంజనం'

విశాఖపట్నం, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడంతో నగరంలో భాజపా శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ హాజరయ్యారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ బిహార్ ప్రజలు సుస్థిర పాలనకు ఓటు వేశారన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు భంగపడ్డాయన్నారు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రాల్లో ఒకటైనా బిహార్‌లో మోదీ ప్రభంజనం వీచిందన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ విశ్వశక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తోందని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పాల్గొన్నారు.

సంబరాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, పి.వి.ఎన్.మాధవ్ తదితరులు

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.6 కోట్ల టోకరా

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ. 6 కోట్లు నష్టపోయాడు. మధురవాడ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో ఓ మహిళ పరిచయమైంది. చాటింగ్ ద్వారా ఆమెపై నమ్మకం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని మోసపూరిత యాప్‌ల పేర్లు చెప్పి పెట్టుబడి అవకాశాలు, లాభాల గురించి అతనికి వివరించి ఆసక్తిని కలిగేలా చేసింది. దీంతో ఆన్‌లైన్ ద్వారా కొందరు అతడిని సంప్రదించి పెట్టుబడి సంబంధిత కంపెనీలకు చెందిన బ్యాంకు ఖాతాలంటూ కొన్ని నెంబర్లు పంపించారు. ముందుగా ఈ ఏడాది జులైలో రూ. 50 వేలు, మరోసారి రూ. 5 లక్షలు పంపించాడు. కొద్ది రోజుల తర్వాత సంబంధిత మహిళ తాలూకా మామగా మరో వ్యక్తి అతన్ని సంప్రదించి ట్రేడింగ్ కంపెనీల గురించి చెప్పి పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. దీంతో సుమారు రెండు నెలల వ్యవధిలో వివిధ ఖాతాలకు మొత్తంగా రూ. 6 కోట్లు వారికి పంపించాడు. అప్పటి వరకు పెట్టిన పెట్టుబడికి లాభం తీసుకోవాలంటే ముందుగా రూ. 20 లక్షలు, ప్రోసెసింగ్ ఖర్చులు రూ. కోటి చెల్లించమని వారు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో అతను నగదు ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో బెదిరింపులకు దిగారు. నకిలీ లీగల్ నోటీసులు పంపించి భయపెట్టే ప్రయత్నం చేశారు. దీంతో వారి వ్యవహారంపై అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగరానికి చెందిన మరో మహిళ ఇదే తరహా మోసానికి గురై రూ. 2.5 కోట్లు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ట్రేడింగ్ పేరిట భారీ ఎత్తున జరిగిన నగదు మోసంపై సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, ఈ తరహా వ్యక్తులు ఎవరైనా ఎదురైతే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు పోలీసులు విన్నవిస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ముస్లిం తాటిచెట్లపాలెంలో చోటుచేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్లిం తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన షేక్ బషీర్(30) లైటింగ్ పనులకు వెళ్తుంటాడు. ఇంకా వివాహం కాలేదు. రాత్రుళ్లు ఇంటికి సరిగా వెళ్లేవాడు కాదు. తాటిచెట్లపాలెం జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం తండ్రి షేక్ నాగూర్ మీరాకు కనిపించడంతో ఇంటికి రమ్మని చెప్పి వెళ్లిపోయాడు. జాతీయ రహదారి ఎడమవైపు పాడుబడిన భవనం పక్కనున్న ఖాళీ ప్రదేశంలో శరీరమంతా గాయాలతో బషీర్ శవమై స్థానికులకు కనిపించాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని తాగిన మైకంలో భవనంపై దూకి ఉంటాడని భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బషీర్ మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. దూకేశాడని చెబుతున్న భవనం పాడుబడి ఉండటంతో నిత్యం మందుబాబులకు అడ్డాగా మారిందని రాత్రి సమయాల్లో మద్యం తాగుతుంటారని స్థానికులు చెబుతున్నారు. ముఖంపై గాయాలు బట్టి గొడవ జరిగి ఎవరైనా దాడికి పాల్పడ్డారా అనే అనుమానం కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఎలా చనిపోయాడనేది విచారణలో తేలనుంది.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

క్లాత్, గుడ్డ సంచులు హోల్‌సేల్‌గా చాలా తక్కువ ధరకే అమ్మబడును. మార్కెటింగ్ చేసుకునేవారికి చాలా మంచిలాభాలు కలుగును. (ప్లాస్టిక్ నివారణ వలన) 8121760605.

BUILDING CONSTRUCTION

VIZAG TDR | BPS
Contact for BPS PLAN APPROVALS
PILLA BRAHMAJI RAO
Rtd. BUILDING INSPECTOR
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396 999 669.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సేవ', ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9290635086, 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

1350 Sft Flat 3rd Flr. Flat No: 301 Sitharama Enclave Opp. Ramatalkies Ladies Gate Srinagar, VSP. 9492214689, 9440614634.

MVP COLONY

MADDILAPALEM

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

RLY. NEW COLONY

SALE
2000 Sft. Commercial space, 5th Floor, Opp. Mourya Hotel, Near Gokul Theatre. Suitable for Port related office. Rental income 60K PM.
9849427319 9848027042

SUJATHANAGAR

3 BHK, 6yrs Old E/F 1350 sft. wood work, 100ft Road, 2 BHK, 1060 Sft. Grills 2Y old Sujathanagar ✆ 7997274447, 8639168165.

GENERAL

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

A brand new 2 BHK flat in Endada for sale. Ready to Occupy. Owner Contact: 7893503632.

వైజాగ్ పెందుర్తి BRTS రోడ్ దగ్గర 5th ఫ్లోర్ నందు 2BHK Flat 850-80CP sftలో S/F విత్ కబోర్డ్స్‌తో (6Years Old) ఇప్పటివరకు Use చేయలేదు. 32 లక్షలకు అమ్మకమునకు కలదు ✆ 70755 53377

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

N A D

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

పెందుర్తి సాధుమఠంలో 180 గ॥లో N/F & 180 గ॥లో E/F, G+1, 3BHK హౌస్ రెడీటు ఆక్యుపైతో కలదు. వెంటనే సంప్ర॥ ✆ 9052397455.

LAND FOR SALE

AUTONAGAR

COMMERCIAL SITE FOR SALE
580 Sq.Yds, East Facing & Rent Earning Site, Surrounded by Banks, 100 Meters to National Highway, AUTONAGAR, VIZAG
9652263399

GENERAL

విజయనగరం జిల్లాలో భూమి అమ్మకము కలదు. సంప్రదించవలసిన నెంబర్స్ 9948486127, 9948096199.

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center @ Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

BHOGAPURAM

Rs.13999/- Per Sq.Yard భోగాపురం టోల్‌గేట్‌ని ఆనుకొని హైవే ఫేసింగ్ లేఔట్లో 335 చ॥గ॥లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ఫోన్: 9603434344

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7702923335.

KOTHAVALASA

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలస జం॥కి 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్‌తో వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు 9652635807.

KURMANNAPALEM

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nidigattu Vuda 400, 660, 1000, 1300 Syds. Private Plots for Sale. Contact: ✆ 8822909999.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

GENERAL

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

6 లక్షలకు GVMCపరిధి 107చ॥గ॥ స్టీల్‌ప్లాంట్‌కి 4 కి॥మీ॥లో న్యూలేఅవుట్ ప్రారంభంలో 15 బిట్లు ఆఫర్‌గా EMI సదుపాయం కలదు. 7386414017

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Akkayyapalem Main Road 1800 Sft. E/F Office Space 4th Floor Opp. to More Super Market (Rate: 11,000/- Per Sft.) ✆ 9440304304.

LEASE/ RENT

GENERAL

RENT / LEASE / SALE
GF 1500 Sft Commercial space for Offices @ Satya Apartments Opp Varun Bajaj, Dondaparthi Jn.
9949923818

TO LET

KURMANNAPALEM

To-Let: 3 BHK, Beside Annapurna Theatre, Kurmannapalem & 4 BHK, Greencity Heights @Vpl Greencity, Vadlapudi. 9848771300.

GENERAL

Shop For Rent 750 sft shutters are available at Near Tatichetlapalam signal, 80' road, Rithubazar opposite. mob. num: 6302980110

COMMERCIAL

AKKAYYAPALEM

400, 600, 1800 SqFt. Fully Furnished in B.K. Towers, Akkayyapalem Main Road near NH-5 (Jn.) for Offices, Banks, Real Estate. Contact: 9849166075.

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

VZM Town, Siddartha Nagar, (Opp) CTO (GST), Near RTC complex Road Suitable Banks & Offices 5600sft Total ✆ 9701129889.

JOBS

Receptionist. Age: below 35 @ the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road ✆ 9642544334, 08912564334.

Admin. Manager reqd. for an ISO Cert Co., VSP Office. Age: 30+. Retd/ VRS/ Housewives. ✆ Geeta 7386325192/ 9247356669.

Civil CAD, Excel & Sketchup experienced Female Staff for Naqsha Interiors @ Vizag. Salary + PF. Ph: 8096910470 (Mr. Sheriff).

Design Engg & CAD Engg Req. Vizag Office 2 to 5 Yrs. Exp. (Diploma / B.Tech/ ITI) In Storm / Water / Sewerage Con : 9908175066.

Raja Shekar Enterprises Telecallar, Office Work, Need 18+ Boys & Girls, Sal:16.5to26.5K, Food & Room. ✆ 8367427675, 7569619792

WANTED
Jr. Recruiter / Documentation Work - Female Only
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs.
Qlf: 10th / Inter / Any Degree
Salary : 30k to 50k.
Job Location: Vizag.
Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
83096 55089 / 77803 59852

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 8309738469.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్, 2 వీలర్ మస్ట్. ✆ 70932 67891.

ప్రముఖ ఇంటి ఆహార వాణిజ్యసంస్థ "హోమ్ థాలి", వైజాగ్‌లో మహారాణిపేట, మద్దెలపాలెం, సీతమ్మ ధార, జగదంబ సెంటర్, KGH ఏరియాకు చెందిన వారు మీ ఇంటి నుంచే మీ తీరిక వేళలో పార్ట్/ ఫుల్ టైమ్ వంట చేయుటకు సం: 98885 62228, 93819 82818.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ ఉత్తమ ఉపాధ్యాయులకు స్కూల్లో వర్కింగ్ పార్ట్‌నర్‌షిప్ ఇవ్వబడును. నో ఇన్‌వెస్ట్‌మెంట్, నోరిస్క్, గాజువాక 8096767935

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్: ఆటోనగర్, పెందుర్తి, శొంఠ్యాం ఏరియాల్లో చేయుటకు గార్డ్స్ కావలెను. అర్హత: 10th, 8గం॥ డ్యూటీ. Age:25-45. ✆ 2721672, 9440387815

TOURS AND TRAVELS

కార్తీక మాసం స్పెషల్: ఒక రోజులో పంచారామముల దర్శనం, భోజన సౌకర్యము కలదు. సంప్రదించండి. ✆ 91004 28173.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్క్రీన్2: **ఆటకథరా శివ,** పర్తిసాయి: **కాంత,** షిర్డిసాయి: **గర్ల్‌ఫ్రెండ్,** రామచంద్ర: **జిగ్‌రిస్,** సత్య నారాయణ స్క్రీన్1: **శివ,** వెంకటేశ్వర: **లవ్ ఓటీపీ,** **అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **కాంత,** స్క్రీన్-2: **గర్ల్‌ఫ్రెండ్**

యజమాని పేరుతో హక్కు పత్రం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వే ద్వారా ఇంటి యజమాని పేరుతో హక్కు పత్రం ఇస్తామని డీఎల్‌పీఓ ఎస్ఎస్ఎస్ మూర్తి తెలిపారు. పెనుగొల్లు, చిన గుమ్ములూరు పంచాయతీల్లో శుక్రవారం పర్యటించారు. ఇళ్లను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి, ఇంటికి సంబంధించి పత్రాలను హక్కు రూపంలో అందిస్తామని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సాయిలక్ష్మి, నాగప్రభు తదితరులు పాల్గొన్నారు

భాజపా పాలనలో దేశం సురక్షితం

మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశం సురక్షితంగా ఉంటుందనే విషయం ప్రజలు తెలుసుకొని బిహార్ ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించారని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు అన్నారు. బిహార్‌లో ఎన్డీఏ భారీ విజయాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. కేకును కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కూండ్రపు నాయుడుబాబు, గొంతిన భక్త సాయిరాం, అగ్గాల హనుమంతురావు, జేవీఎస్. రాజు, పల్లి రాజుబాబు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో కేజీ గోధుమ పిండి రూ. 18

కూటమి ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న రేషన్ డిపోల ద్వారా గోధుమ పిండి పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు 2400 మెట్రిక్ టన్నుల గోధుమ పిండిని సిద్ధం చేస్తున్నామని ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. గత వైకాపా ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. బియ్యం, పంచదార మాత్రమే కార్డుదారులకు పంపిణీ చేసేది. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఇస్తున్న బియ్యం, పంచదారతో పాటు జనవరి నుంచి పట్టణ ప్రాంతాల్లోని రేషన్ డిపోల ద్వారా గోధుమ పిండి పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. – న్యూస్‌టుడే, కలెక్టరేట్

సరకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

✦ పట్టణ ప్రాంతాల్లో ఉన్న డిపోల ద్వారా తొలుత గోధుమ పిండిని పంపిణీ చేయనున్నారు. జిల్లాలో అనకాపల్లి జీవీఎంసీతో పాటు నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపల్ ప్రాంతాల్లో 87 డిపోలు ఉన్నాయి. వీటి పరిధిలో 52531 మంది కార్డుదారులకు జనవరి నుంచి కేజీ గోధుమ పిండి ప్యాకెట్‌ను రూ.18కే పంపిణీ చేయనున్నారు.

✦ ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టణ ప్రాంతాల్లో ఉన్న కార్డుదారుల వివరాలను సేకరించి జాబితాను తయారు చేశారు. ప్రభుత్వం నుంచి గోధుమ పిండి సరఫరా రాగా కాగానే రేషన్ డిపోలకు తరలించి అక్కడ నుంచి కార్డుదారులకు అందజేస్తారు. తదుపరి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించనున్నారు.

సరఫరా కాగానే పంపిణీ చేస్తాం

ప్రభుత్వం నుంచి గోధుమ పిండి సరఫరా కాగానే రేషన్ డిపోలకు తరలించి పట్టణ ప్రాంత కార్డుదారులకు అందిస్తాం. దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రస్తుతం బియ్యం, పంచదార కార్డుదారులకు అందిస్తున్నాం.

– మూర్తి, జిల్లా పౌరసరఫరాల అధికారి

అన్ని వర్గాలకు న్యాయం

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు చెల్లించాల్సిన బిల్లుల విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, కశింకోట, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, కర్రి వెంకటరమణ పాల్గొన్నారు.

అనకాపల్లిలో వినతులు స్వీకరిస్తున్న పీలా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. శుక్రవారం ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయాశాఖల అధికారులకు పంపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు గొర్లె నానాజీ, దూళి రంగనాయకులు, కరణం రవికుమార్, ఆడారి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నాయకులు

ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు

మునగపాక, న్యూస్‌టుడే: తోటాడ, గవర్ల అనకాపల్లిలో చేపట్టిన మరిడిమాంబ ఆలయ నిర్మాణానికి శుక్రవారం పలువురు దాతలు భారీగా విరాళాలు అందజేశారు. కొయిలాడ అప్పన్న కుమారులు రూ.30 వేలు, బొడ్డేడ డొంకినాయుడు,ఈశ్వరిదంపతుల కుమారుడు రాజశేఖర్ రూ.10,116లు, మోటూరి వెంకట అప్పారావు, నానాజీ రూ.10,116లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, సర్పంచి దొడ్డి మంగవేణి, ఎంవీఆర్‌నాయుడు పాల్గొన్నారు.

గ్రామసభ ఆమోదంతో ఉపాధి పనులు

మునగపాక: ఉపాధి హామీ పథకంలో చేపట్టే అభివృద్ధి పనులు గ్రామసభ ఆమోదం పొందాలని ఏపీఓ శివ అన్నారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచి దిమ్మల అప్పారావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఉల్లూరి నూకనరసింగరావు, నాయకులు దాడి ముసిలినాయుడు, పెంటకోట సత్యనారాయణ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు బియ్యం, దుప్పట్లు, పండ్లు రైతు స్వరాజ్య వేదిక నాయకులు గాడి బాబు పంపిణీ చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరు యాదవ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఎంఈఓగా సూర్య ప్రకాశరావు

ఎలమంచిలి (గ్రామీణం), న్యూస్‌టుడే: ఎంఈఓగా సుసర్ల సూర్య ప్రకాశరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను కలిసి అభినందించారు. సత్యనారాయణ, రాజుబాబు, రాణి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు పెద్దపీట

పాయకరావుపేట: పారిశుద్ధ్యం మెరుగుకు పెద్దపీట వేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ జయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్ పాల్గొన్నారు.

తెదేపా నేత మృతి

అచ్యుతాపురం: తిమ్మరాజుపేటకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు కర్రి వెంకటరమణ (80) శుక్రవారం మృతిచెందారు. ఉదయం 5 గంటలకు నిద్రలేచి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందంటూ కుప్పకూలిపోయారు. బాధిత కుటుంబ సభ్యులకు రహదార్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, తెదేపా మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, బీసీసెల్ నాయకుడు కర్రి ఆదిబాబు సంతాపం తెలిపారు.

'శివ' విజయోత్సవం

అనకాపల్లి పట్టణం: నాగార్జున నటించిన శివ చిత్రం విడుదలై 36 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రీ రిలీజ్ కావడంతో అనకాపల్లిలో అభిమానులు సందడి చేశారు. థియేటర్ వద్ద అభిమానులు కేక్ కోసి విజయోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అవ్వ, భానుచందర్, రాంబాబు, రమణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యసాయి జయంతి వేడుకలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గవరపాలెంలోని సత్యసాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం స్వామి వారిని గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర దర్శించుకున్నారు. విద్యార్థులకు తల్లి, తండ్రి, గురువు, దైవం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మళ్ల స్వామి, నిర్వాహకులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకుంటున్న సురేంద్ర

ఘటాల ఊరేగింపు

రాంబిల్లి, న్యూస్‌టుడే: దిమిలిలో దల్లమాంబ జాతరలో భాగంగా శుక్రవారం ఘటాలను భక్తిశ్రద్ధలతో పురవీధుల్లో ఊరేగించారు. రానున్న మంగళవారం వరకు ఘటాలను ఊరేగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రహదారిపైనే నిర్మాణ సామగ్రి

అడ్డురోడ్డులోని పాత జాతీయ రహదారిపై నిర్మాణ సామగ్రి పోగులుగా వేయడంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పాత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద రహదారిపైనే పిక్క, ఇసుక పోగులుగా వేశారు. ఈ ప్రాంతంలోనే రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. దీంతో సాయంత్రం అయితే ఇక్కడ రద్దీగా మారుతుంది. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఇసుకలోనే వాహనాలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇసుకలో ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. పెదరామభద్రపురం, తిమ్మాపురం పంచాయతీ అధికారులు ఇక్కడి నిర్మాణ సామగ్రిని తొలగించి, రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎస్.రాయవరం

రోడ్డుపై పోగులుగా పోసిన పిక్క, ఇసుక

ఇళ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్లు

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయక పోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఎస్.నర్సాపురంలో ఇళ్ల మధ్య ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. తక్కువ ఎత్తులోనే వీటిని ఏర్పాటు చేశారు. ఫ్యూజ్ బాక్సుల నుంచి తీగలు వేలాడుతున్నాయి. చిన్నపిల్లలు ఆడుకుంటూ వెళ్తుండటంతో ఏ క్షణంలో ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఒక్కోసారి తీగల నుంచి నిప్పురవ్వలు రాలిపడుతున్నాయని చెబుతున్నారు. జగనన్న కాలనీ ఎదురుగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మరు, గ్రామంలో మధ్యలో ఒకచోట ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఇబ్బందులు వస్తున్నాయి. గతంలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రక్షణగా కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

కార్మికులకు సదుపాయాలు తప్పనిసరి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎలమంచిలి కోర్టు ప్యానల్ న్యాయవాది నూకరాజు తెలిపారు. ధర్మవరం-అగ్రహారం, జేవీ పాలెం గ్రామాల్లోని రొయ్యల పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు తహసీల్దార్ రమేష్‌బాబుతో కలిసి నూకరాజు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయపరంగా తమకు లభించే హక్కులపై కార్మికులందరికీ అవగాహన ఉండాలని తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు చిరంజీవి, దేవర రాజు, కుమారి, ప్రసాద్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

జేవీ పాలెం రొయ్యల పరిశ్రమలో కార్మికులకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాది నూకరాజు

పరిహారానికి దూరం చేస్తారా?

నక్కపల్లి కార్యాలయం ఎదుట మహిళలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల నిమిత్తం ఇళ్లు కోల్పోయిన తమకు కూడా పునరావాస ప్యాకేజీ ఇవ్వాలంటూ పలువురు మహిళలు కోరారు. మూలపర్రు రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ వీవీ రమణను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వీరంతా మాట్లాడుతూ పెళ్లైందన్న కారణంతో తామందరినీ పరిహారానికి దూరం పెట్టడం అన్యాయమన్నారు. దీనిపై మంత్రి అనితతోపాటు, ఉన్నతాధికారులను కలిస్తే సానుకూలంగా స్పందించారన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని, తదుపరి ఆదేశాలకను గుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆర్డీఓ వివరించారు. పునరావాస సమస్యలపై నాయకులు తళ్ల భార్గవ్, గంటా తిరుపతిరావు, గంటా నరసింగరావు తదితరులు ఆర్డీఓను కలిశారు.

అంగన్‌వాడీలకు బడ్జెట్ పెంచాలని ఆందోళన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు బడ్జెట్ పెంచాలని కోరుతూ దిబ్బపాలెం సెజ్ కాలనీలోని సచివాలయం వద్ద శుక్రవారం కార్యకర్తలు నిరసనకు దిగారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ పిల్లలకు తల్లికివందనం అమలు చేయాలన్నారు. కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడాన్ని నిలుపుదల చేయాలని కోరారు. అనంతరం సచివాలయం కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ప్రతినిధులు వరలక్ష్మి, అరుణ, రాము, సోమునాయుడు పాల్గొన్నారు.

దిబ్బపాలెం సచివాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

విద్యాభివృద్ధికి కృషి చేయండి

ఉపాధ్యాయులకు డైరీలు, పుస్తకాలు అందజేస్తున్న నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ఇటీవల చేరిన నూతన ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు పలు పాఠశాలలకు వెళ్లి వారితో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషిచేసి తగిన గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. సంఘం తరపున డైరీలు, సీఎల్ రికార్డులు తదితర వాటిని అందించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పంపన బోయిన వెంకటరావు, మండల నాయకులు డీఆర్‌కే శాస్త్రి, గారా రాజబాబు, కాళింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు మంచి నడవడిక కీలకమే!

కశింకోట జడ్పీ పాఠశాలలో సత్కారం పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులు

మునగపాక, ఎలమంచిలి/ గ్రామీణం, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నేటిబాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకోవాలని డీఈఓ అప్పారావునాయుడు సూచించారు. బాలల దినోత్సవాన్ని వాడవాడలా శుక్రవారం ఘనంగా జరిగాయి. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మునగపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని డీఈఓ ప్రారంభించారు. ఎలమంచిలిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు వాసవీ క్లబ్ ప్రతినిధి నేతి సురేష్ పంపిణీ చేశారు. జంపపాలెంలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అచ్యుతాపురంలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు.

అనకాపల్లి గ్రామీణం, నెహ్రూచౌక్, కొత్తూరు, కశింకోట, న్యూస్‌టుడే: రామాపురం, కొత్తూరు నరసింగరావుపేట, సిరసపల్లి, బవులవాడ పాఠశాలల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తేగాడ కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశుసంక్షేమ సాధికారిత అధికారిణి ఎన్ సూర్య లక్ష్మి, మిషన్ కోఆర్డినేటరు కె.మేరీ సువార్త, జిల్లా బాలల సంరక్షణాధికారి రమేష్, ప్రిన్సిపల్ చంద్రకళ హాజరయ్యారు. కశింకోట జడ్పీ పాఠశాలలో పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

పాయకరావుపేట/ గ్రామీణం, నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పేటలో చిన్నారులు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఝాన్సీలక్ష్మీబాయ్, రైతు తదితర వేషాలతో ఫ్యాన్సీడ్రెస్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. వెంకటనగరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కోలాటాలు, నృత్యాలు, నాటికలను ప్రదర్శించారు. నక్కపల్లి మండలం గొడిచెర్లలో విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ ఛైర్, వాలీబాల్, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ధర్మవరం - అగ్రహారం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించారు.

పాయకరావుపేటలో చిన్నారులు..

గొడిచెర్లలో పోటీలు

అచ్యుతాపురంలో..

పుస్తక పఠనమే ఆయుధం

పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: విజేతలుగా నిలవాలంటే పుస్తక పఠనాన్ని ఆయుధంగా చేసుకోవాలని ఎంఈఓ-2 కె.రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ర్యాలీ నిర్వహించిన ఆవరణలో పతాకావిష్కరణ చేశారు. కోటవురట్ల, నక్కపల్లి, చినదొడ్డిగల్లు గ్రంథాలయాల్లో వారోత్సవాలు ప్రారంభించారు.

చినదొడ్డిగల్లులో పాల్గొన్న విద్యార్థులు

పాయకరావుపేటలో ర్యాలీ

కొత్తూరు (అనకాపల్లి), ఎలమంచిలి, రాంబిల్లి, మునగపాక, అచ్యుతాపురం: గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అనకాపల్లిలో ఈ కార్యక్రమాలను డాక్టర్ అపర్ణ, ఎలమంచిలిలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ప్రారంభించారు. దిమిలిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మునగపాకలో విశ్రాంత ఉపాధ్యాయుడు పెంటకోట తులసీరావు జెండాను ఆవిష్కరించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఆర్యవైశ్య వనసమారాధన ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళలు సందడి చేశారు. పిల్లలకు పోటీలు నిర్వహించారు. ఆట, పాటలతో ఆద్యంతం సందడి నెలకొంది. దాసరి బాబు, పచ్చిగోళ్ల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న మహిళలు

నెరవేరుతున్న సొంతింటి కల

అనకాపల్లి, న్యూస్‌టుడే: పేదల సొంత ఇంటి కల నెరవేర్చుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైకాపా ప్రభుత్వం హయాంలో కేవలం సెంటు స్థలంలో ఇల్లు నిర్మించారని, స్థలాల కొనుగోలులో వేలాది కోట్ల రూపాయలు వైకాపా నాయకులు స్వాహా చేశారని ఆరోపించారు. జగనన్న కాలనీలలో కనీస సౌకర్యాలు లేవన్నారు.

గంజాయిని నిర్మూలించాలి

కోటవురట్ల, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ గంజాయిని నిర్మూలించడానికి సహకరించాలని ఎస్సై రమేష్ కోరారు. పోలీసులు చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్రను మూడో రోజు శుక్రవారం కోటవురట్లలో తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. జల్లూరు ఉన్నత పాఠశాలలో గంజాయి వాడటం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు. గ్రామంలో గంజాయి వద్దు, చదువే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.

కోటవురట్లలో సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి రఘురాం కాలనీలో పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. – కాండ్రేగుల పరమేశ్, అనకాపల్లి, ✓: పందులు తిరగకుండా చర్యలు తీసుకుంటాం. – రవి కుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: శారదానగర్ 13వ వీధిలో వీధిలైట్లు వెలగడం లేదు. – ఎస్.కృష్ణ, శారదానగర్, ✓: అన్ని ప్రాంతాల్లో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – సుభాష్, పంచాయతీ కార్యదర్శి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: కట్టుపాలెంలో రోడ్డు అంచున పశువులను కడుతున్నారు. దారి పొడవునా పశువులను కట్టినా మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. – వి.రామునాయుడు, ఎలమంచిలి, ✓: పశువులను కట్టకుండా గ్రామస్థులకు అవగాహన కల్పిస్తాం. – బాకూరి ప్రసాదరాజు, కమిషనర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: అచ్యుతాపురం కూడలిలో పైవంతెన పనులు జరగకపోయినా అడ్డంగా సిమెంటు దిమ్మలను ఉంచుతున్నారు. ద్విచక్ర వాహనాలను రానివ్వడంలేదు. – శేషగిరిరావు, అచ్యుతాపురం, ✓: ప్రజలకు ఇబ్బందిలేకుండా పనులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటాం. – పద్మిని, ఏఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని భూమి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. నీటి ప్రవాహానికి ఆటంకాలు వస్తున్నాయి. వీటిని తొలగించాలి. – పి.రాజబాబు, స్థానికుడు, ✓: కాలువలో వ్యర్థాలు, చెత్త తొలగించేందుకు చర్యలు చేపడతాం. నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – వినయ్, ఏఈ, జలవనరులశాఖ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. షెడ్లలో కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయాలి. – డి.విజయ్, స్థానికుడు, ✓: మార్కెట్‌లో దుకాణాల ఏర్పాటుకు దృష్టి సారిస్తాం. దీని వినియోగంలోకి తీసుకువస్తాం. – కె.డేవిడ్, ఈవో

స్పందనకు వందనం

అనకాపల్లి పట్టణం: తుమ్మపాల పంచాయతీ విద్యుత్‌నగర్‌లో వీధిలైట్ల సమస్యను పంచాయతీ అధికారులు పరిష్కరించారు. ఈనెల12న ఈ సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు దృష్టికి తీసుకురాగా మరమ్మతులు చేపట్టి లైట్లు వెలిగించారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

మునగపాక: విశ్రాంత ఉపాధ్యాయుడు వెలగా వీరునాయుడు సంస్మరణ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం మునగపాకలో గుంటూరు అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'ఇది అతని సంతకం' నాటిక ఆకట్టుకొంది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన కొణతాల సోమశేఖర్‌ను సత్కరించారు. ఆర్ఈసీఎస్ మాజీ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాదు, సర్పంచి దిమ్మల అప్పారావు, నాయకులు సూర్యనారాయణ, సూరిశెట్టి రాము, ఎ.మంజు, ఎం.వై.రాము పాల్గొన్నారు.

సోమశేఖర్‌ను సత్కరిస్తున్న నాయకులు

విద్యార్థి మృతిపై విచారణకు డిమాండ్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తిమ్మరాజుపేట డావెన్సీ పాఠశాలలో విద్యార్థి మృతిపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, పీడీఎస్‌ఓ జిల్లా అధ్యక్షుడు నందారపు భాస్కర్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబ్జీ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈతకొలనులో పడి విద్యార్థి మృతిచెందితే కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా పాఠశాల యాజమాన్యం గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. జిల్లా కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి జగదీష్, అజయ్, రాజు పాల్గొన్నారు.

పెదఉప్పలంలో ఉచిత వైద్యశిబిరం

ఎస్.రాయవరం: పెదఉప్పలంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. తునికి చెందిన మమత ఆసుపత్రి సౌజన్యంతో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో వైద్యులు విహారి, మంగాలక్ష్మి సుమారు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పెనుగొల్లు పీఏసీఎస్ డైరెక్టర్ చల్లపల్లి దత్తుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి

మాతృమూర్తిగా మా అందరి భవిష్యత్‌కు బాట వేశావు. నీవు లేని లోటు తీరనది. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

కరణం దేముడమ్మ గారు

1994 తెలుగుదేశంపార్టీ మాజీ 1వ వార్డు మెంబర్

మామిడిపాలెం, అనకాపల్లి మండలం

కరణం నర్సింగరావు & ఫ్యామిలి

కరణం ఈశ్వరరావు & ఫ్యామిలి

కరణం శ్రీనివాసరావు (చెక్కల శ్రీను)

Cell: 8465939999 & ఫ్యామిలి

కరణం చిన్నారావు & ఫ్యామిలి

(c) eenadu

మళ్లీ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ అనుబంధం

- కీలక ఒప్పందంపై రెండు దేశాల సంతకాలు
- ప్రభుత్వోద్యోగులు, మానవ వనరులకు సింగపూర్ శిక్షణ

విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు సింగపూర్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుస్థిర పట్టణాభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆర్టీజీ, రియల్‌టైమ్ ఎకనమిక్ గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి అంశాల్లో ఏపీకి సింగపూర్ ప్రభుత్వం సహకరిస్తుంది. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడిదారుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం సమక్షంలో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి లోకేశ్... సింగపూర్ వాణిజ్యం, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పందపత్రాల్ని శుక్రవారం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సింగపూర్ ప్రభుత్వం శిక్షణ ఇస్తుంది. ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన స్టీరింగ్ కమిటీకి లోకేశ్, గాన్ సో హాంగ్ సారథ్యం వహిస్తారు. చంద్రబాబు, షణ్ముగం సలహాదారులుగా ఉంటారు. 2014-19 మధ్య రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ కన్సార్షియంను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేధించి రాష్ట్రం నుంచి తరిమేసింది. అప్పట్లో సింగపూర్‌కి ఎదురైన చేదు అనుభవాన్ని బట్టి ఆ దేశం మరోసారి ఏపీవైపు చూస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ చంద్రబాబుపై భరోసాతో... ఏపీ ప్రభుత్వంతో కలసి పని చేసేందుకు సింగపూర్ సిద్ధమైంది. పెట్టుబడిదారుల సదస్సుకు రెండో పెద్ద బృందం సింగపూర్ నుంచే వచ్చింది.

సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న మంత్రి లోకేశ్, సింగపూర్ మంత్రి గాన్ సో హాంగ్

సింగపూర్ వస్తోంది
సీఎం చంద్రబాబు

'సింగపూర్ ప్రభుత్వం మళ్లీ వస్తోంది. వారితో ఎంవోయూ కుదుర్చుకుంటున్నాం. ప్రపంచ బ్యాంకు ద్వారా వారు మళ్లీ వస్తున్నారు. వారు అమరావతికి సాయం చేయడానికే కాదు.. రాష్ట్రం మొత్తానికి మార్గదర్శకంగా ఉంటారు. సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పాలనా విధానాలపై వారు మార్గదర్శనం చేస్తారు' అని జాతీయ పత్రికలు ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు చెప్పారు.

జూబ్లీహిల్స్ 'హస్త'గతం


జూబ్లీహిల్స్‌లో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో భట్టి, పొన్నం తదితరులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఆధిక్యంతో భారాస అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారాస నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

తొలిరౌండ్ నుంచి పైచేయి'

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు సరికొత్తగా 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. తుది ఫలితం వెల్లడయ్యే సరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిట్టింగ్ స్థానాన్ని భారాస కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారాస ఉప ఎన్నికలో కోల్పోయింది.

పోరాడి ఓడిన భారాస

జూబ్లీహిల్స్‌లో భారాసకు మంచి పట్టు ఉంది. ఇది సిట్టింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరఫున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారాసలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో ఐదుగురు భారాస, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికల్లో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, భారాస సంప్రదాయ ఓట్లు, మైనార్టీ ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారాసకు తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారాస గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. భారాస తరఫున కేటీఆర్ అన్నీ తానై ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. దీపక్‌రెడ్డి తరఫున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. తమ పార్టీ.. భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం రూ.10వేల డిపాజిట్ గల్లంతైంది.

ఈ గెలుపు... బాధ్యతను మరింత పెంచింది: తెలంగాణ సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించడంతో కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే...

మొత్తం ఓట్లు	4,01,365	
ఈవీఎంలలో పోలైనవి	1,94,631 (48.49శాతం)	
పోస్టల్ ఓట్లు	101	
ఇందులో చెల్లనివి	5	
కాంగ్రెస్	98,988	(50.83%)
భారాస	74,259	38.13%
భాజపా	17,061	8.76%
స్వతంత్రులు	1,608	0.83%
నోటా	924	0.47%
ప్రజాస్వామ్య పార్టీల కూటమి	232	0.12%
ఇతరులు	1,655	0.85%

ఎన్డీయే ప్రభంజనం

పట్నాలో భాజపా మద్దతుదారుల విజయోత్సాహం ★ పట్నాలో విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం, నేతల మధ్య సమన్వయ లోపంవల్ల విపక్ష కూటమి చతికిలపడింది. లోక్‌సభ ఎన్నికల్లో కొంత వెనుకంజ తర్వాత హరియాణా, మహారాష్ట్ర, దిల్లీల్లో ప్రభంజనం.. తాజాగా బిహార్‌లో మహా విజయం ఎన్డీయే సరికొత్త ఉత్సాహాన్నిస్తున్నాయి.

- బిహార్‌లోని 9 రీజియన్లలోనూ ఎన్డీయే కూటమి భారీ విజయాలను నమోదు చేసింది. ముస్లింల ప్రాబల్యమున్న సీమాంచల్‌లాంటి ప్రాంతాల్లోనూ ఆర్జేడీని మట్టికరిపించింది. ముస్లిం-యాదవ్ సమీకరణాన్ని నమ్ముకున్న మహాగఠ్‌బంధన్ ఆ వర్గాలకు పట్టున్న చోట్ల పాగా వేయలేకపోయింది.
- ఈ ఎన్నికల్లో ఎన్డీయే తలకెత్తుకున్న మహిళ-యువత (ఎం-వై) సూపర్‌హిట్టాగా.. ఆర్జేడీ ప్రాధాన్యం ముస్లిం-యాదవ్ (ఎం-వై) అట్టర్ ఫ్లాప్ అయింది.
- ఎన్డీయే విజయంతో బిహార్‌లోని పట్నాలో, దేశ రాజధాని దిల్లీలో ఆయా పార్టీల సంబరాలు అంబరాన్నంటాయి. నీతీశ్ నివాసంవద్ద 'టైగర్ అభీ జిందా హై' అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఆయన ఇంకా అలసిపోలేదని, పాలించే సత్తా ఇంకా ఉందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.
- 32 సీట్లలో పోటీ చేసిన ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీ ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో ఆర్జేడీని దెబ్బతీసినట్లు తెలుస్తోంది.

ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపుర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 సీట్లే గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ ఘోరంగా 6 చోట్ల గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన లెఫ్ట్ పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుటుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వర్ హజారీ, సంజయ్ సరోగీ, మైథిలీ ఠాకుర్.

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహబ్, సందీప్ సౌరవ్.

పార్టీల వారీగా గెలుపొందిన సీట్లు

భాజపా:	89	(20.08%)
జేడీయూ:	85	(19.25%)
ఆర్జేడీ:	25	(23%)
ఎల్జేపీ:	19	(4.97%)
కాంగ్రెస్:	6	(8.71%)
ఎంఐఎం:	5	(1.85%)
హెచ్ఏఎం:	5	(--)
ఆర్ఎల్ఎం:	4	(--)
సీపీఐ (ఎంఎల్)(లిబరేషన్):	2	(2.84%)
ఇండియన్ ఇంక్లూసివ్ పార్టీ:	1	(--)
సీపీఎం:	1	(0.60%)
బహుజన్ సమాజ్‌పార్టీ:	1	(1.62%)
నోటా:		(1.81%)

- జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10 శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

- 125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరుతో దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.
- దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని మోదీ ప్రచారం చేయడం కలిసొచ్చింది.
- ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు వివిధ రంగాల్లో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.
- హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతో పాటు మరికొన్నింటిని అమలు చేస్తామని చెప్పిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ఆయన హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.
- మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది. రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

బిహార్‌లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకం: చంద్రబాబు

ఈనాడు, అమరావతి: బిహార్‌లో ఎన్డీయే ఘనవిజయం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రగతిశీల పాలన సామర్థ్యంపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని 'ఎక్స్' వేదికగా కొనియాడారు.

మోదీపై ప్రజా విశ్వాసం రుజువైంది: పవన్‌కల్యాణ్

మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని.. ఈ విజయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై ప్రజావిశ్వాసం: లోకేశ్

ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న ప్రజావిశ్వాసానికి బిహార్‌లో ఎన్డీయే గెలుపు నిదర్శనమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

సహకార వారోత్సవాల్లో భాగంగా పతాకావిష్కరణ చేస్తున్న ఛైర్మన్ కోన తాతారావు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మద్దిపాలెం వుడాలేఅవుట్‌లో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు సహకార పతాకావిష్కరణ చేశారు. 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. రైతులకు బ్యాంకు ద్వారా అన్నిరకాల సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి బి.నగేష్, డీజీఎంలు అప్పలరాజు, శ్రీనివాసరావు, ఏజీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏయూతో సైయంట్ సంస్థ ఎంవోయూ

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో సైయంట్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో శుక్రవారం ఒప్పంద పత్రాలపై రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సైయంట్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఎన్.ఎస్.వి.నరసింహం సంతకాలు చేశారు. విశాఖపట్నం కేంద్రంలో సైయంట్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ ల్యాబ్‌ని ఏర్పాటు చేయనుంది. ఏయూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, జియో ఇంజినీరింగ్ విభాగాలతో వివిధ అంశాల్లో కలిసి పనిచేయనుంది.

బీసీ గురుకుల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ఎంసెట్, నీట్, ఐఐటీల్లో ప్రవేశాలకు కార్యాచరణ
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పులే ఏపీ బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటీల్లో ప్రవేశాల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణకు సన్నాహాలు చేసినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం సింహాచలంలోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆమె వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఐటీ, ఇంజినీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయిలో గురుకుల విద్యార్థులు సత్తాచాటాలన్న లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక ఎంపిక పరీక్ష నిర్వహించి 120 మంది చొప్పున బాలికలు, బాలురను ఎంపిక చేస్తామన్నారు. బాలురకు సింహాచలం గురుకులం, బాలికలకు సత్యసాయి జిల్లాలోని టేకులోడు గురుకులంలో నిపుణులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సొంత నిర్ణయాలు తీసుకుని జీవితాలను పాడు చేసుకోవద్దని పేర్కొన్నారు. అత్యవసరమైతే తనను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. సింహాచలం గురుకులంలో అసంపూర్తిగా నిలిచిన భవనాల నిర్మాణాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వందలాది మంది విద్యార్థులతో కలిసి కేకు కోసి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక విద్యార్థి మంత్రి చిత్రపటాన్ని గీసి బహూకరించాడు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ప్రిన్సిపల్ రమామోహిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాచలం గురుకులంలో విద్యార్థులకు కేకు తినిపిస్తున్న మంత్రి సవిత

రాష్ట్రంలో స్థిరాస్తి రంగానికి మంచి రోజులు

శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు ❑ ఘనంగా నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ ప్రారంభం

జ్యోతి వెలిగిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, శిరీష తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) రంగానికి మంచిరోజులు వచ్చాయని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్‌లో శుక్రవారం నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వరకు స్థిరాస్తి వ్యాపార రంగం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టంతా ఆంధ్రప్రదేశ్, అందులో విశాఖపై ఉందన్నారు. రిజిస్ట్రేషన్ల ఛార్జీలు తగ్గిస్తే స్థిరాస్తి రంగం మరింత పెరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు రావాలని కోరారు. స్థిరాస్తి రంగం అభివృద్ధిలో నరెడ్కో పాత్ర అద్భుతమన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను గ్లోబల్‌సిటీగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు కొనసాగుతున్న సమయంలో నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 2019-24 వైకాపా హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. పారిశ్రామికవేత్తలు భయపడి వెళ్లిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారంతా మళ్లీ వస్తున్నారన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా నరెడ్కో గృహ నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

■ నరెడ్కో జాతీయ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ ప్రాపర్టీ ఫెస్ట్‌లో ఆస్తులు కొనుగోలు చేస్తే భద్రతకు భరోసా ఉంటుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ మాట్లాడుతూ ప్రాపర్టీ ఫెస్ట్‌ను విశాఖవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రదర్శనలో మొత్తం 65స్టాల్స్ ఏర్పాటు చేశారు. మార్గదర్శి స్టాల్‌ను శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సందర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, నరెడ్కో ఉత్తరాంధ్ర అధ్యక్షుడు రమేష్‌బాబు, విశాఖ అధ్యక్షుడు రాజశేఖర్, నరెడ్కో ప్రతినిధులు పాపారావు, వెంకన్నచౌదరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

మార్గదర్శి స్టాల్‌ను తిలకిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

భోగాపురం విమానాశ్రయం స్టాల్‌ను పరిశీలిస్తున్న సందర్శకులు

కేంద్రానికి వెళ్లడమే 'పరీక్ష'

రోజూ 150 కి.మీ. ప్రయాణం

గతేడాది బస్సులో పరీక్ష రాసేందుకు విద్యార్థినులను తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు

అనంతగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు.. ప్రశాంత వాతావరణంలో రాయాలి. విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి, ఆందోళన ఉండకూడదు. కానీ మన్యంలో గిరిజన విద్యార్థులు రోజూ 150 కిలోమీటర్లు ప్రయాణం చేస్తేనే కేంద్రానికి చేరుకుంటారు. సమయానికి చేరుకుంటామా లేదా అనే ఆందోళనతోనే రోజూ బయల్దేరుతారు. బస్సులోనే అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేయాల్సిన పరిస్థితి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం జీనబాడు బాలికల పాఠశాల విద్యార్థినుల దీనగాథ ఇది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పరీక్షలకు ప్రస్తుతం అధికారులు కేంద్రాల పరిశీలన చేపడుతున్నారు. ఈ ఏడాదైనా తమ బాధలు తీర్చాలని అక్కడి విద్యార్థినులు కోరుతున్నారు.

జీనబాడులో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థినులు సుమారు 70 కి.మీ.ల దూరంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం, శివలింగపురం బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. ఇక్కడ ఇవే కేంద్రాలు కావడంతో కచ్చితంగా ఇంత దూరం వచ్చి ఏటా పరీక్షలు రాసి వెళ్లాల్సిన పరిస్థితి. గతంలో జీనబాడు విద్యార్థినుల కోసం కొత్తూరు కస్తూర్బా విద్యాలయంలో వసతి కల్పించి పరీక్షలు రాసే అవకాశం కల్పించారు. గత ఏడాది మాత్రం తమ పిల్లలకే వసతి సరిపోవడం లేదనే కారణంతో కేజీబీవీలో ఉండేందుకు అక్కడ సిబ్బంది సహకరించలేదు. దీంతో చేసేదేమీ లేకపోవడంతో విద్యార్థినులు రోజూ పాఠశాల నుంచి కేంద్రాలకు వెళ్లేలా ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర బస్సు ఏర్పాటు చేయించారు. గత ఏడాది మొత్తం పరీక్ష కేంద్రానికి ఈ పాఠశాల నుంచే రోజూ రానూపోనూ 150 కి.మీ. విద్యార్థినులు రాకపోకలు సాగించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా బస్సులో చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది చెబుతున్నారు. ఒక్కో రోజు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకుంటామో లేదో అనే ఆందోళన చెందినట్లు అప్పటి విద్యార్థులు చెబుతున్నారు.

■ **ఈ ఏడాదైనా బాధలు తప్పేనా? :** జీనబాడు పాఠశాలలో ఈ ఏడాది 43 మంది పదో తరగతి విద్యార్థినులు ఉన్నారు. ఈ ఏడాదైనా గతంలో లాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. పినకోట బాలుర ఆశ్రమ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు ఉండగా.. వారికి శివలింగపురంలో వసతి కల్పిస్తున్నప్పటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జీనబాడు విద్యార్థినులతో కలిపి ఇక్కడ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సమీపంలో పోలీస్ స్టేషన్ లేని కారణంగా పరీక్ష కేంద్రం మంజూరు కావడం లేదని గతంలో పలువురు అధికారులు తెలిపారు. దేవరాపల్లిలో పోలీసు స్టేషన్ ఉన్నప్పటికీ.. జిల్లా, మండలం మారిపోతుండటంతో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వానికి నివేదిస్తాం : జీనబాడులో పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అల్లూరి జిల్లాకు సంబంధించిన పోలీసు స్టేషన్ సమీపంలో లేదు. ప్రత్యేక అనుమతులు తీసుకుని జీనబాడులో కేంద్రం ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించి నివేదికను తయారు చేసి త్వరలో ప్రభుత్వానికి పంపుతాం. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం.
– బ్రహ్మాజీరావు, డీఈఓ, అల్లూరి జిల్లా

ముగిసిన త్రిశూల్ విన్యాసాలు

విన్యాసాల్లో పాల్గొన్న నేవీ, ఆర్మీ, వాయుసేన దళాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : భారత త్రివిధ రక్షణ దళాలు సంయుక్తంగా చేపట్టిన 'త్రిశూల్' (టీఎస్ఈ-25) ట్రైసర్వీసు సముద్ర విన్యాసాలు విజయవంతంగా ముగిశాయని శుక్రవారం నేవీ వర్గాలు తెలిపాయి. పశ్చిమ నౌకాదళ కమాండ్ నాయకత్వాన కొనసాగిన విన్యాసాల్లో భారత నేవీ, భారత ఆర్మీకి చెందిన దక్షిణ కమాండ్, భారత వాయు సేనకు చెందిన నైరుతి కమాండ్ దళాలు చురుగ్గా పాల్గొన్నాయన్నారు. ఈ విన్యాసాలు ఉత్తర అరేబియా సముద్ర ప్రాంతం, రాజస్థాన్, గుజరాత్ ఎడారి ప్రాంతాల్లో కొనసాగాయన్నారు.

వీఎంఆర్డీఏ కమిషనర్‌గా తేజ్‌భరత్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కమిషనర్‌గా ఎన్.తేజ్‌భరత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, వివిధ విభాగాధిపతులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీఎంఆర్డీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఛైర్మన్, కమిషనర్ చర్చించారు. గత కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అక్టోబర్‌లో సమాచార, ప్రజాసంబంధాల విభాగ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. నెల రోజుల అనంతరం ఆయన స్థానంలో కొత్త కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది.

తేజ్‌భరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

మెగా ఉద్యోగ మేళాలో 150 మంది ఎంపిక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలోని మోడల్ కెరీర్ సెంటర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఐటీఐ, డిగ్రీ, డిప్లొమో చదివిన నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల ప్రతినిధులు ముఖాముఖి నిర్వహించారు. కొన్ని ప్రముఖ కంపెనీలు 150 మందిని ఎంపిక చేశాయి. వారందరికీ నియామక పత్రాలను ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ బ్రాంచ్ హెడ్ విద్యాసాగర్, రమేశ్, అరుణ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, తదితరులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

71వేల దీపాలతో.. కార్తిక వెలుగులు

చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయంలో శివలింగాకారంలో దీపాలను వెలిగిస్తున్న భక్తజనం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయంలో శుక్రవారం కార్తిక బహుళదశమి సందర్భంగా 71వేల ప్రమిదలతో దీపోత్సవం కనులపండువగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. అర్చకుడు కోడమంచిలి చలపతి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, ఛైర్మన్ గూనూరు సురేష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హరిహర పుత్రా... అయ్యప్పా..!

కె.కోటపాడు, న్యూస్‌టుడే: గవరపేటలో అయ్యప్ప అంబలంపూజ శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఇక్కడి వీరభద్రరావు గురుస్వామి పాడిన గీతాలు ఆకట్టుకున్నాయి. అయ్యప్పకు అభిషేకం, హారతితో 18 మెట్లపడిపూజ పూజలను చేయించారు. అనకాపల్లి, విజయనగరం జిల్లాలోని పలు మండలాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. గురుస్వాములు శరగడం బాలాకినాయుడు, బోరోగం పైడరావు, కుంచా సత్యారావు పాల్గొన్నారు.

అంబలంపూజలో స్వాములు

స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తాచాటండి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపాను చిరునామా లేకుండా తెదేపా సత్తాచాటాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ పదవులు పొందిన వారితో ఆయన శుక్రవారం మేడివర్తిలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన వారంతా ఇప్పటి నుంచి కష్టపడితే విజయం దక్కుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు వాసిరెడ్డి ఏసుదాసు, మండల తెదేపా అధ్యక్షుడు రొంగలి మహేష్, కొరెడ్డి అప్పలనాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: జెండర్ రిసోర్సు సెంటర్లను డ్వాక్రామహిళలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కె.కోటపాడు వెలుగు కార్యాలయంలో సెంటరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం రత్నప్రభ, ఎంపీడీఓ సాంబశివరావు, ఏపీఎం చినబాబులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే బండారు

అందుబాటులోకి డిజి లక్ష్మి సేవలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రత్యేక కేంద్రాలతో డిజిలక్ష్మి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) సభ్యుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబాల్లో డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి నిమిత్తం కియోస్క్ పేరిట ఉచితంగానే కామన్ సర్వీసు సెంటర్లను మంజూరు చేస్తోంది. మీసేవ తరహాలోనే వీటిల్లోనూ వివిధ సేవలు అందించడం ద్వారా లబ్ధి పొందనున్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి ముందుగా ఒకటి కేటాయించారు. దీని ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నారు.

★ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో డిజి లక్ష్మి (నిర్వాహకులు)లను గుర్తించి కేంద్రాలు కేటాయిస్తున్నారు. నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలికల పరిధిలో ఇప్పటికే వీరిని ఎంపిక చేశారు. సెంటర్లకోసం చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. ఇవి ఇప్పుడు ఒక్కొక్కటి సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం పెదబొడ్డేపల్లి నిమిత్తం జోగినాథునిపాలెం రామాలయం వద్ద పైలా వెంకటలక్ష్మి అనే లబ్ధిదారుకు ఒక సెంటర్‌ను క్రేన్‌సాయంతో తీసుకొచ్చారు.

డిజిలక్ష్మి కోసం పెదబొడ్డేపల్లికి చేరిన కామన్ సర్వీస్ సెంటర్

★ నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల్లో మొత్తం 98 మందిని వీటికోసం గుర్తించి సేవలపై ప్రత్యేకశిక్షణ ఇచ్చారు. వీరిలో 90 మందికి లాగిన్లు పూర్తయి ఐడీలు జారీ అయ్యాయి. దీంతో వీరంతా సెంటర్ల ద్వారా సేవలు అందించడానికి వీలుగా ప్రభుత్వం ఆమోదానికి అర్హులయ్యారు. ఈ నేపథ్యంలో మంజూరైన సెంటర్‌ను కొద్దిరోజుల్లోనే అట్టహాసంగా ప్రారంభించనున్నారు. దీనికోసం లబ్ధిదారులకు రూ.2.97 లక్షల రుణం మంజూరుకానుంది.

★ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్లో ధ్రువపత్రాలు, చెల్లింపులు, వివిధరకాల రిజిస్ట్రేషన్ల తదితర మొత్తం 250రకాల సేవలు పొందవచ్చు. ప్రతినెల రూ.30వేల వరకు వీటి నుంచి లబ్ధిదారులకు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని మెప్మా పీడీ సరోజిని తెలిపారు. మున్సిపాలిటీలో మిగిలిన అందరితో యూనిట్లు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కియోస్క్‌లు ఒక్కొక్కటిగా అందరికి సమకూరతాయని తెలిపారు.

300 క్యూసెక్కుల నీటి విడుదల

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దేరు జలాశయం నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరిందని జలాశయం పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు స్పిల్‌వే గేటు ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 203 క్యూసెక్కులు ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో జలాశయం నీటిమట్టం 136.80 మీటర్లు ఉందన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: గోపికల గోదా ప్రిన్స్, ఆట్టా కాదరా శివ, సీత ప్రయాణం కృష్ణతో, లవ్ ఓటీపీ, మా ఊరి వెంకన్న ఆడి 2: ది గర్ల్ ఫ్రెండ్, సంతాన ప్రాప్తిరస్తు ఆడి 3: కాంత, ఆడి 4: శివ, రోలుగుంట సూరి, జగదీశ్ బంగార్రాజు: శ్రీ వెడ్డింగ్‌షో రాజా: జింగిరి చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కాంత పాయలక్ష్మి: కేస్, పూర్ణ: జటాధర

సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సాహం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పిల్లల సామర్థ్యాలు తెలుసుకుని తదనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి ఎం.వినోద్‌బాబు అన్నారు. పోటీ పరీక్షల్లో ఏడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టార్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జవేలా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి రూ.25వేల వరకు నగదు, 250 మందికి సాధారణ పరిజ్ఞాన పుస్తకాలను శుక్రవారం రాత్రి ఇక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన వినోద్ బాబు మాట్లాడుతూ పిల్లలకు మంచి-చెడు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. తల్లిదండ్రుల ప్రమేయంతో ఆదర్శంగా ఉన్నప్పుడే పిల్లలు ఆ మార్గాన పయనిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బీవీఎస్ ఆర్ శర్మ, నాగిరెడ్డి, ఇతర రామ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి వినోద్‌బాబు

అంతిమ యాత్రకు.. అంతులేని కష్టాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో శ్మశానవాటికలకు వెళ్లడానికి సరైన దారిలేక అక్కడి ప్రజల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు.. రైవాడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతిచెందగా గురువారం అంత్యక్రియల నిమిత్తం తరలించారు. ఈ క్రమంలో దారి మధ్యలోని గుట్టలు, పొలాల గట్లు, తుప్పలు దాటుకుంటూ వెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. దారి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అ వీ ఇ వీ

గ్రామచిత్ర స్వరూపంతో పనుల గుర్తింపు

నాతవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో వచ్చే ఏడాది చేపట్టనున్న ఉపాధి పనుల కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీఓ దాసరి కొండాజీ తెలిపారు. చెర్లోపాలెంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిచోట గ్రామ స్వరూప చిత్రం ఊరి మధ్యలో వేసి ఎక్కడెక్కడ ఎలాంటి పని అవసరమో గుర్తించి పని విలువను అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇలా మండల నివేదిక అంచనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కుల్లయ్యనాయుడు చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

మాకవరపాలెం: మాకవరపాలెం గ్రంథాలయంలో వారోత్సవాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సుందరరావు ప్రారంభించారు. గౌతమి లలితకళా శిక్షణ కేంద్రం వ్యవస్థాపకులు రంగరాజు, శేషగిరిరావు, ఆదినారాయణ, జమీల్ పాల్గొన్నారు.

రోలుగుంట, మాడుగుల గ్రామీణం: గ్రంథాలయ వారోత్సవాలను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు ఘనంగా ప్రారంభించారు. సీఆర్పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు. కేజేపురం గ్రామాల్లోనూ గ్రంథాలయ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అటెండర్ శృతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి రమణబాబు హాజరయ్యారు.

రావికమతం, బుచ్చెయ్యపేట: కొత్తకోట, రావికమతంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. సర్పంచి లోవరాజు, ఉపసర్పంచి దేవా, గ్రంథపాలకురాలు ఆర్.వరహామణి పాల్గొన్నారు. వడ్డాది, బుచ్చెయ్యపేటలో స్థానికశాఖ గ్రంథాలయాల వద్ద పతాకావిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా వదిలేశారు..

ఎ ఒమ్మలిలో నిలిచిపోయిన రైతుసేవా కేంద్రం పనులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నదాతలకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకు ఏర్పాటైన రైతు సేవా కేంద్రాలకు నేటికీ భవనాలు లేని దుస్థితి నెలకొంది. గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా ఈ నిర్మాణాలు ప్రారంభించినా సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జిల్లాలో 435 కేంద్రాలు మంజూరు కాగా సుమారుగా 300 ప్రారంభమయ్యాయని పంచాయతీ రాజ్ అధికారులు చెబుతున్నారు. ఇందులో మాడుగుల మండలానికి 23 మంజూరు కాగా వివిధ దశల్లో దర్శనమిస్తున్నాయి. రెండు భవనాలు పూర్తయినా ప్రారంభం కాలేదు. గత ప్రభుత్వం ఒక్కో భవనానికి రూ. 21.80 లక్షలు చొప్పున కేటాయించింది. కొన్ని చోట్ల ఆ పార్టీ కార్యకర్తలే గుత్తేదారులుగా అవతారమెత్తారు. కొన్నింటిని పూర్తిచేసి బిల్లులు కాకపోవడంతో పనులు నిలిపివేశారు. బకాయిలు చెల్లించక ఇంకొన్ని కొన్ని భవనాలు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం ఈ భవనాలన్నీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.

ఏళ్లుగా పునాది దశలోనే..

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని కందిపూడి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం పనులు పునాదులకే పరిమితమైంది. కాంక్రీటు పిల్లర్లు నిర్మించి వదిలేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యకేంద్ర నిర్మాణాలకు నిధులు మంజూరు కావడంతో హడావుడిగా పనులు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారు. ప్రస్తుతం తుప్పల మధ్యలో దారుణంగా కనిపిస్తున్నాయి. నాలుగేళ్ల నుంచి పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. దీంతో వైద్యసేవల కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

కందిపూడిలో అసంపూర్తిగా ఆరోగ్యకేంద్రం

తాజంగిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు 17న

చింతపల్లి, న్యూస్‌టుడే: తాజంగిలోని దొంతులమ్మతల్లి కొండపై ఈనెల 17న ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామస్థులు, భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ మాయాపూర్ నుంచి పురుషోత్తమ స్వామీజీ హాజరవుతున్నారని పూజారి గణపతి తెలిపారు. దొంతులమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, భక్తిగీతాల ఆలాపన తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు తప్పని పాట్లు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: సదరం శిబిరాల్లో శుక్రవారం నుంచి స్లాట్ బుక్ చేసుకోవాలంటూ ముందుగా ప్రచారం చేశారు. దీంతో ఉదయం నుంచి సచివాలయాలు, మీసేవా కేంద్రాల వద్ద స్లాట్ బుక్ చేసుకునేందుకు దివ్యాంగులు పడిగాపులు కాశారు. సాయంత్రం వరకు ఒక్కరికి కూడా స్లాట్ బుకింగ్ కాకపోవడంతో నిరాశ వ్యక్తం చేశారు. దీనికి తోడు కొన్ని గ్రామ సచివాలయాల్లో విద్యుత్తు సమస్య తోడయింది. గతంలో కూడా వారం రోజులపాటు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు కళాశాలలకు వెళ్లకుండా పడిగాపులు కాశామని, ఇప్పుడు అదే పరిస్థితి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సదరన్ స్లాట్ కోసం వేచి ఉన్న దివ్యాంగులు

పుస్తక పఠనంతో విజ్ఞానం

నర్సీపట్నం అర్బన్: పుస్తక పఠనాన్ని అందరు అలవాటుగా మార్చుకోవాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సూచించారు. గ్రంథాలయ వారోత్సవానికి పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దాతలు సమకూర్చిన సీసీ కెమెరాల యూనిట్‌ను కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రారంభించారు.

గ్రంథాలయంలో సీసీ కెమెరాల యూనిట్ ప్రారంభిస్తున్న పద్మావతి

ఈ కేవైసీకి 4099 మంది దూరం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో వేతనదారులకు సక్రమంగా పనులు కల్పించాలన్నా, బిల్లులు చెల్లించాలన్నా ఈకేవైసీ తప్పనిసరి చేశారు. మండలంలోని గ్రామాల వ్యాప్తంగా కొన్నిరోజులుగా ఈప్రక్రియ సాగుతుండగా చాలా మంది ఆసక్తి చూపడం లేదు. మాడుగుల మండలంలోని 4099 మందికి ఈకేవైసీ జరగలేదు.

అక్రమాల నియంత్రణ...

గతంలో కొందరు పనులకు రాకుండానే మస్తర్లు వేయించుకొని వేతనాలు పొందేవారు. ఆ డబ్బులో సిబ్బందికి ఎంతోకొంత ముట్టజెప్పేవారు. దీంతో అవసరమైనవారు ఎందరో ఉపాధికిపనికి దూరమయ్యేవారు. ఇలాంటి అక్రమాలకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం ఈకేవైసీ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి అందరికి పనులు కల్పించేందుకు ప్రభుత్వం ఈకేవైసీ విధానాన్ని తీసుకొచ్చింది. దీనికి చాలామంది దూరంగా ఉన్నారు. ఇళ్లకు వెళ్లినా, గ్రామాల్లో మైక్‌లు ద్వారా ప్రచారం చేసినా పెద్దగా ప్రయోజనం ఉండటంలేదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పించినా చాలామంది అనాసక్తి చూపిస్తున్నారు. దీంతో వారి ఇళ్లకు వెళ్లి మరీ ప్రక్రియ పూర్తిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. మొత్తం ఈకేవైసీ చేయాల్సినవి 22,037 ఉండగా ఇంకా 4099 మంది చేయించుకోలేదు.

ఉపాధిహామీ పనులు చేస్తున్న వేతనదారులు

చోడవరం పట్టణం: గ్రంథాలయాలు విద్యార్థులకు వారధులు లాంటివని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందర్ప రమణమూర్తి, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, సర్పంచి నూకాలమ్మ, జనసేన మండలపార్టీ అధ్యక్షుడు సిరిపురపు రమేష్, కార్యదర్శి నానుబిల్లి శ్రీను, వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, మాల్యాద్రి, పిచ్చమ్మ పాల్గొన్నారు.

వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు తదితరులు

రావికమతంలో ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీ

రావికమతం: మండల కేంద్రంలో శుక్రవారం వాట్సాప్ గవర్నెన్స్‌పై అధికారులు, ఉద్యోగులు అవగాహన ర్యాలీ చేపట్టారు. కూటమి ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని ఎంపీడీవో మహేష్ చెప్పారు. వాట్సాప్ ద్వారా చరవాణిలోనే ధ్రువపత్రాలు పొందొచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామి, కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శత జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని సత్యసాయి మందిరంలో భక్తుల సౌజన్యంతో 120 మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే వేచలపు శ్రీరామమూర్తి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సత్యసాయి సేవా సంఘాల జిల్లా అధ్యక్షుడు అప్పలనాయుడు, మందిర కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేచలపు శ్రీరామమూర్తి

అకేషియా కలప స్వాధీనం

నర్సీపట్నం అర్బన్: అక్రమంగా లారీలో తరలిస్తున్న అకేషియా కలపని అటవీస్క్వాడ్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం బలిఘట్టంలో స్వాధీనం చేసుకున్నారు. కలప యజమానికి రూ.40వేలు అపరాధ రుసుంని విధించారు. అటవీశాఖ అనుమతులు లేకుండా ఎవరైనా అకేషియాని తరలిస్తే కేసు తప్పదని హెచ్చరించారు.

నాతవరం ఎస్సై సేవలకు ప్రశంస

నాతవరం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపుతున్న నాతవరం ఎస్సై తారకేశ్వరరావును ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఎస్సై తారక్ మండలంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఎస్పీ ప్రశంసించారు. అక్టోబరులో శాంతి భద్రతల పరిరక్షణ, మొంథా తుఫాన్ సమయంలో చొరవను గుర్తించి ప్రశంసాపత్రం అందించారు.

ఎస్సై తారకేశ్వరరావుకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఎస్పీ

బాలల కళ భళా!

అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే బృందం: కూచిపూడితో సంస్కృతి విలువ చాటిచెప్పారు. జానపద నృత్యాలతో సందడి చేశారు. సందేశాత్మక ఏకపాత్రాభినయాలతో అబ్బురపరిచారు. వందలమంది బాలలు పూలవనంలో సీతాకోకచిలుకల్లా సిటీక్లబ్ వేదికపై సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకులకు కనువిందు చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఆర్‌టీయూ నిర్వహించిన బాలల ప్రతిభాపాటవ పోటీల్లో ప్రతిభ చూపిన వారంతా ఈ వేదికపై శుక్రవారం రాత్రి ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్నారు. ఈటీవీ పాడుతా తీయగా గాయని బి.హర్షిణి తన గానంతో అలరించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.జి.నాథ్, పలువురు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

వివిధ వేషధారణల్లో చిన్నారులు

గవరవరంలో వ్యాసరచన పోటీలు

చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోనూ బాలదినోత్సం విశేషంగా జరిగింది. చిన్నారులలకు క్రీడాపోటీలు నిర్వహించారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవలను అంతా కొనియాడారు.

మాడుగుల డిగ్రీ కళాశాలలో..

చినపాచిల హైస్కూల్లో ఆటల పోటీలు

కె.కోటపాడులో బాలల సందడి

గంగవరంలో...

ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుల ఆధ్వర్యంలో పెన్నుల పంపిణీ

16న బ్రాహ్మణ కార్తిక వనసమారాధన

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 16తేదీన ఆదివారం బ్రాహ్మణ కార్తీక వనసమారాధన చీడికాడ రోడ్డులో కూరెళ్ల వారి మామిడి తోటలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ కందర్ప కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ వేదుల సూర్యప్రభ పాల్గొంటారన్నారు. ఆరోజు ఉదయం 10గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అనంతరం బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు. పూర్ణాథియేటర్ నుంచి కార్తిక వనసమారాధనలో పాల్గొనేందుకు ఆటో సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటాం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ, మండల పార్టీ కమిటీలు, అనుబంధ ప్రజా సంఘాల కమిటీల ప్రమాణ స్వీకారం శుక్రవారం ధర్మసాగరం సమీపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ హాజరయ్యారు. చింతకాయల విజయ్ ప్రసంగిస్తూ.. కూటమిలోని జనసేన, భాజపా నాయకులతో తరచూ సమావేశమవ్వాలని సూచించారు. హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా చింతకాయల రాజేష్, మాకవరపాలెం అధ్యక్షుడిగా రుత్తల యర్రాపాత్రుడు, నాతవరం అధ్యక్షుడిగా నందిపల్లి వెంకటరమణ, గొలుగొండ అధ్యక్షుడిగా తారక వేణుగోపాల్, నర్సీపట్నం గ్రామీణ మండల అధ్యక్షుడిగా సుకల అప్పలనాయుడుతోపాటు 1800 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. తాండవ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, బోళెం రామప్రసాద్ పాల్గొన్నారు.

టౌన్ అధ్యక్షుడు చింతకాయల రాజేష్‌ను సత్కరిస్తున్న నవీన్, విజయ్ తదితరులు

బహుమతులు అందజేస్తున్న న్యాయమూర్తి రోహిత్

బాలికల రక్షణ అందరి బాధ్యత

నర్సీపట్నం: బాలికల రక్షణకు సమాజంలో అందరూ బాధ్యత తీసుకోవాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఎన్.రోహిత్ సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ సందర్భంగా నైపుణ్య పోటీల్లో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు పాఠశాల తరఫున న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయిని కె.మాధవి బహుమతులు అందజేశారు.

రామునాయుడికి నివాళి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దివంగత సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మృతి సీపీఐకి తీరని లోటని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ అన్నారు. శుక్రవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో రామునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, పాలపర్తి తాతబ్బాయి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

అమృతతుల్యమైన మనస్సు, అందరితో కలిసిపోయే స్వభావం. మీ ఆభరణాలు అందరి హృదయాలలో మంచిపేరు సంపాదించుకున్న మీ అకాలమరణం మాకు తీరనిలోటు. ఆ భగవంతుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ..

భార్య: పద్మావతి

కుమారులు: సురేష్ నాయుడు, రవితేజ | కుమార్తె - అల్లుడు: శిరీష - కిరీటి

అన్నయ్యలు: పైడినాయుడు (లేటు) - వరాలమ్మ (లేటు), అప్పలనాయుడు (లేటు) - దేవుడమ్మ, సూర్యనారాయణ (లేటు) - చిన్నతల్లి

అక్కలు: ఎర్రయ్యమ్మ (లేటు), కంతల్లి (లేటు)

అన్నయ్య కుమారులు: కృష్ణంనాయుడు (లేటు), సింహాద్రినాయుడు, ధనుంజేయనాయుడు, రమేష్, శ్రీను (భైరాగి)

అన్నయ్య కుమార్తెలు: జ్యోతి, సత్యవతి, భవాని, అరుణ, చంటి

మేనల్లుళ్లు: రాము, బాపునాయుడు, సత్తిబాబు, అప్పలనాయుడు, రఘు, చిట్టి (లేటు)

మేనకోడళ్లు: పార్వతి, కంతల్లి, వరలక్ష్మి

మనవళ్లు-మనవరాళ్లు: అభిసారిక, కౌషల్, కిరణ్ సౌమ్య, ప్రత్యూష, చరిష్మా, తరుణ్, శరణ్

అత్త- మామ: అప్పలస్వామినాయుడు - నారాయణమ్మ

బావమరుదులు: ప్రసాద్ - దేవి, లక్ష్మణరావు - పద్మావతి, పరమేశ్వరరావు - శ్రీదేవి

మరదలు: లక్ష్మి - శంకరరావు

మరియు తోటకూరపాలెం గ్రామ ప్రజలు

పెద్దకర్మ: 15-11-2025 శనివారం తోటకూరపాలెంలో మా స్వగృహమందు జరుగును.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత
స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

పీవీజీ రాజు సేవలు ఎనలేనివి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు వర్ధంతి శుక్రవారం జరిగింది. కృష్ణాపురంలోని దేవస్థానానికి చెందిన గోశాల వనంలో ఉన్న పీవీజీ విగ్రహానికి అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ రంగాల్లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఏఈవో తిరుమలేశ్వరరావు, ఈఈ సీహెచ్.రమణ, డీఈఈ రామరాజు, పర్యవేక్షకులు సునీల్‌కుమార్, జీవీఎస్‌కే ప్రసాద్, మాజీ ట్రస్టీ నరసింహానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

పెందుర్తి, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో జరుగుతున్న సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రముఖులను ఎమ్మెల్యే కలుసుకున్నారు.


ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చిత్రంలో పల్లా, గణబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 సమయం: ఉ. 10 నుంచి
74978 మ. ఒంటి గంట వరకు

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం శివారు పెదయాతపాలెం సమీప ఊరేటి రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. -వి. రామునాయుడు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం జరువాడ కుమ్మర్ల కాలనీలోని మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. - స్థానికులు. ✓: వెంటనే కాలువ శుభ్రం చేయిస్తాం. -వై.రాజేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: అప్పలనర్సయ్య కాలనీ సామాజిక భవన సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. -మహాలక్ష్మి. ✓: మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -హరి బహదూర్, వీధి దీపాల నిర్వహణాధికారి, జోన్-8

రహదారి నిర్మాణం శిలాఫలకానికే పరిమితమా!

వేపగుంట-పినగాడి రోడ్డుకు మంచిరోజులు ఎప్పుడు?

వేపగుంట, న్యూస్‌టుడే: ఎంతో కీలకమైన వేపగుంట-పినగాడి రహదారి విస్తరించి కొత్తగా రోడ్డు నిర్మిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు గత కొంత కాలంగా అదిగో, ఇదిగో అంటూ ప్రకటనలు గుప్పించడం తప్పా.. కార్యరూపం దాల్చడం లేదు. ఏడు కిలోమీటర్ల పొడవున నిర్మించాల్సిన ఈ రోడ్డును 60 అడుగులకు విస్తరించాలని నిర్ణయించారు. ఆ మేరకు పనులు చేపట్టేందుకు ఈ ఏడాది ఆగస్టు 4వ తేదీన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఆ తర్వాత ఈ రోడ్డు విషయంలో ఎలాంటి కదలిక లేకపోవడంతో ఇదంతా ఆరంభ శూరత్వమేనా అంటూ స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

లక్ష్మీపురం కూడలిలో గుంతలు

ఈ రోడ్డు నిర్మాణ బాధ్యత మూడు విభాగాల మధ్య నలుగుతోంది. రోడ్డు, భవనాల శాఖ పరిధిలో ఈ రహదారి ఉన్నందున ఆ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని కొందరు భావిస్తుండగా.. జీవీఎంసీ లేదా వీఎంఆర్డీఏ చేపట్టవచ్చని మరికొందరు అంటున్నారు. ఈ పని విషయంలో ఆయా విభాగాల మధ్య సమన్వయం లేకపోవడంతో జాప్యం జరుగుతోందని ఇంకొందరు అంటున్నారు.

★ ఈ పనులు ఇంకా చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతమున్న రహదారి మరమ్మతులకు నోచుకోక, కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడంతో వాహనదారులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై ఎక్కడికక్కడ గోతులు పడినందున రాత్రి వేళ ప్రయాణానికి భయపడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. కొత్త రోడ్డు పని మొదలయ్యే వరకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

★ ఇదిలా ఉండగా ఇటీవల ఈ రోడ్డు కోసం సర్వే చేపట్టి 60 అడుగుల మేర విస్తరించేందుకు రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ కూడా చేశారు. ఆ మేరకు ఆస్తులు కోల్పోయే వారికి నష్టపరిహారం అందించిన తర్వాతే పనులు జరగాల్సి ఉంది. అయితే ముఖ్యమైన ఈ పని విషయంలో కూడా తాత్సారం చేస్తున్నారు.

★ ఈ మార్గంలో ప్రభుత్వ స్థలాలు, ఆస్తులు ఎన్ని? ప్రయివేటు స్థలాలు, ఆస్తులు ఎన్ని? అనేది కూడా తేల్చలేదు. ఈ విషయంపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రెవెన్యూ శాఖ లేఖలు రాసినా సంబంధిత అధికారుల నుంచి నేటికీ స్పందన లేదు. తొలగించాల్సిన ఆస్తులు, వాటికి సంబంధించిన వివరాలు ముందుగా తేలిస్తే..తర్వాత నష్టపరిహారం ఓ కొలిక్కి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఈ రోడ్డు పని వీలైనంత తొందరగా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాల బాలికల రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా మొదలయ్యాయి. పరవాడ ఐకాన్ స్పోర్ట్స్ హబ్‌లో శుక్రవారం జరిగిన ఈ పోటీలను డీఈవో ఉమారాణి, బి.శంకర్, అరవింద్, పి.మురళీధర్, మహిళా కమిషన్ సభ్యులు గెడ్డం ఉమ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మొదటి రోజు జరిగిన పోటీలో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.వి.పుష్పలత తెలిపారు.

జ్యోతి వెలిగిస్తున్న డీఈవో ఉమారాణి

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలపల్లిలో గోపాలపట్నం ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.మురళీమోహనరావు మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ టి. గణపతిరావు సారథ్యంలో గ్రామంలో వైద్య శిబిరం, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, తదితర విషయాలపై విద్యార్థులు స్థానికులకు అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు అయిత ఎర్నిబాబు, రాపర్తి కిశోర్, ప్రకాశ్, సంతోష్, మిండి నాగరాజు, అయిత ఎర్రయ్య, శ్రీను, సింహాచలం, పరదేశినాయుడు తదితరుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం అయినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మురళీమోహన్

మంచినీటి పైపులైనుకు లీకులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారిలోని మసీదు సమీపంలో పైపులైను లీకై మంచి నీరు వృథాగా పోతోంది. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే లీకులను అరికట్టి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అభిమానుల సందడి

సబ్బవరం, న్యూస్‌టుడే: తపస్వి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించిన రోలుగుంట సూరి చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా సబ్బవరం పంచాయతీలోని అభిమానులు, యువకులు సందడి చేశారు. ఈ చిత్రాన్ని విశాఖ ఉమ్మడి జిల్లా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఇందులో అధిక సంఖ్యలో నటీ నటులు సబ్బవరం పంచాయతీకి చెందిన వారు కావడంతో స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్లకార్డులు, బ్యానర్లతో వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ట్రాక్టర్‌పై జోడుగుళ్ల నుంచి ఎస్టీబీఎల్ సినిమా హాలు వరకు ఈ ప్రదర్శన కొనసాగింది.

'రోలుగుంట సూరి' ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మధుమేహంపై అవగాహన

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మధుమేహంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యులు కనక అప్పారావు, ఫాతిమా మాట్లాడుతూ మధుమేహంతో బాధపడే వారు నిత్యం వ్యాయామం చేయాలని, ధూమపానానికి, మద్యానికి దూరంగా ఉండాలంటూ పలు జాగ్రత్తలు సూచించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

గ్రామాల్లో అభివృద్ధి పనులు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: వేర్వేరు పథకాల కింద మంజూరైన నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కలపాలకలో చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం సర్పంచి బొండా కనకారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ సీఎస్ఆర్, మండల గ్రాంటు నిధులతో శివాలయం రోడ్డు, స్వయంభూవరంలో డ్రైనేజీ, శ్మశాన వాటిక ప్రహరీ తదితర నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

కలపాకలో సీసీ రోడ్డు నిర్మాణం

నిబంధనల ప్రకారమే బాలల దత్తత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నిబంధనల ప్రకారమే బాలల దత్తత ప్రక్రియ నిర్వహించాలని కేజీహెచ్ వైద్యాధికారులు సూచించారు. సులభ పద్ధతిలో ఆరు దశల్లో నిర్వహించే దత్తత ప్రక్రియకు సంబంధించి ఛైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కేజీహెచ్‌లో ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ... అనధికార దత్తతతో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ చంద్రశేఖర్‌నాయుడు, డాక్టర్ బి.బంగారయ్య, ఫోరం ప్రతినిధులు సుబ్బలక్ష్మి, ఎల్లయ్య, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజనం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. వేదమంత్రాల నడుమ కలియుగ దైవానికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు. విశేష నివేదనలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు.

పూజలందుకుంటున్న స్వామివారు

ఘనంగా బాలల దినోత్సవం

రవీంద్ర భారతి పాఠశాలలో నృత్యం చేస్తున్న బాలురు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల నిర్వాహకులు

పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో ఆకట్టుకున్న బాలికల ప్రదర్శన

పెందుర్తి, సబ్బవరం, పరవాడ,న్యూస్‌టుడే : చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. పలు పాఠశాలల్లో పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంఈవో రవీంద్రబాబు

★ ఆరిపాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 రవీంద్రబాబు, తదితరులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసీడీఎస్ సీడీపీవో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

★ సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.శిరీషారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

★ సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జీఎం కె.రమ్య, ప్రిన్సిపల్ సాయిబిందు ఆధ్వర్యంలో బాల బాలికలు సినిమా పాటలకు నృత్యాలు చేశారు. ★ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో బాల బాలికలకు వివిధ పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. డీన్ ఎన్.రమాదేవి, ప్రధానోపాధ్యాయిని కవిత తదితరులు పాల్గొన్నారు. ★ పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో చిన్నారులు నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ తారకేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో..

★ గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొండా సత్యారావు కేక్ కోసి పిల్లలకు తినిపించారు. ఉపసర్పంచి దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

గంగిరెడ్ల కాలనీ పాఠశాలలో..

వేపగుంట, న్యూస్‌టుడే: గంగిరెడ్ల కాలనీ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయులు ఇంటూరి భూషణం మాస్టారు విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పీఏఎస్ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ ఎస్వీఎల్ఎన్ పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్, పాఠశాల డైరెక్టర్లు హర్షలత, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీఎల్ఎన్ పాఠశాలలో..

ఇస్లాంపేట ఉన్నత పాఠశాలలో..

★ పరవాడ మండల పరిధి ఇస్లాంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ప్రమీల నెహ్రూ గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు పతకాలు, బహుమతులు అందజేశారు.

ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట వేయవచ్చని కేజీహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు పేర్కొన్నారు. జాతీయ మూర్ఛ నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేజీహెచ్‌లో మూర్ఛ నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడితే సమస్య నియంత్రణ సాధ్యమన్నారు. న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, వైద్యాధికారులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ సుష్మ, డాక్టర్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి జ్ఞాపికలు అందించారు.

నూతన నియామకం

పెందుర్తి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ స్థానిక కమిటీల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. పెందుర్తి మండల తెదేపా అధ్యక్షుడిగా కునిగంటి కనకరాజు (దువ్వపాలెం), ఉపాధ్యక్షుడిగా గొలగాని సత్యనారాయణ (ముదపాక), ప్రధాన కార్యదర్శిగా గనిశెట్టి కనకారావు (చింతగట్ల) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కనకరాజు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కనకరాజు

సత్యనారాయణ

సహకార వారోత్సవాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం పీఏసీఎస్‌లో శుక్రవారం సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గండి దేముడు సహకార జెండా ఆవిష్కరించి సహకార సంఘం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. డైరెక్టర్లు బొబ్బరి కన్నారావు, పల్లా తాతారావు, పౌల్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ సాయినాథరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్ గండి దేముడు, తదితరులు

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.6 కోట్లకు టోకరా

ఎండాడ, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ.6 కోట్లు నష్టపోయాడు. విశాఖలోని మధురవాడ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో ఓ మహిళ పరిచయమైంది. చాటింగ్ ద్వారా ఆమెపై నమ్మకం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని మోసపూరిత యాప్‌ల పేర్లు చెప్పి పెట్టుబడి అవకాశాలు, లాభాల గురించి అతనికి వివరించి ఆసక్తిని కలిగేలా చేసింది. దీంతో ఆన్‌లైన్ ద్వారా కొందరు అతడిని సంప్రదించి పెట్టుబడి సంబంధిత కంపెనీలకు చెందిన బ్యాంకు ఖాతాలంటూ కొన్ని నెంబర్లు పంపించారు. ముందుగా ఈ ఏడాది జులైలో రూ.50 వేలు, మరోసారి రూ.5 లక్షలు పంపించాడు. కొద్ది రోజుల తర్వాత సంబంధిత మహిళ తాలూకా మామగా మరో వ్యక్తి అతన్ని సంప్రదించి ట్రేడింగ్ కంపెనీల గురించి చెప్పి పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. దీంతో సుమారు రెండు నెలల వ్యవధిలో వివిధ ఖాతాలకు మొత్తం రూ.6 కోట్లు వారికి పంపించాడు. అప్పటి వరకు పెట్టిన పెట్టుబడికి లాభం తీసుకోవాలంటే ముందుగా రూ.20 లక్షలు, ప్రాసెసింగ్ ఖర్చులు రూ.కోటి చెల్లించమని వారు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో అతను నగదు ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో బెదిరింపులకు దిగారు. నకిలీ లీగల్ నోటీసులు పంపించి భయపెట్టే ప్రయత్నం చేశారు. దీంతో వారి వ్యవహారంపై అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగరానికి చెందిన మరో మహిళ ఇదే తరహా మోసానికి గురై రూ.2.5 కోట్లు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ట్రేడింగ్ పేరిట భారీ ఎత్తున జరిగిన నగదు మోసంపై సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, ఈ తరహా వ్యక్తులు ఎవరైనా ఎదురైతే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు పోలీసులు విన్నవిస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు

ప్రహ్లాదపురం (వేపగుంట), న్యూస్‌టుడే : ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం సింహాచలం డిపో ఎదుట నిరసన తెలిపారు. పని గంటల పెంపు తగదని, స్త్రీశక్తి పథకం అమలులో సమస్యలు పరిష్కరించాలని, సిబ్బందిపై దాడులు అరికట్టాలని, నియామకాలు చేపట్టాలని, డీజిల్ బస్సులు కొనుగోలు చేయాలని, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు కె.ఆర్.కుమార్, సంయుక్త కార్యదర్శి ఎస్‌సీహెచ్ రావు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల ప్రతిభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఇటీవల ఒడిశాలోని పూరీ వేదికగా జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జరీ (ఐఏపీఎస్) వార్షిక సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల పీజీలు పాల్గొన్నారు. సదస్సులో పలు అంశాలపై పరిశోధక పత్రాలు సమర్పించి, అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన డాక్టర్ సుస్మిత, డాక్టర్ వంశీసూర్య, డాక్టర్ అనూషను శుక్రవారం ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కల్యాణ్, చైతన్య, శ్రీనివాస్ అభినందించారు.

అరకొర నిర్మాణాలు.. అసాంఘిక శక్తులకు స్థావరాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలోని పేద ప్రజల కోసం సబ్బవరం మండలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం మండలంలోని అసకపల్లి, ఎరుకునాయుడుపాలెం, పైడివాడ అగ్రహారం, గొల్లలపాలెం, గాలిభీమవరం, నంగినారపాడు, వెదుళ్లనరవ, గంగవరం గ్రామాల్లో వేలాది ఇళ్ల కోసం సుమారు 700 ఎకరాల్లో ఒక సెంటు ప్లాట్లతో కూడిన లేఅవుట్లు వేశారు. సంబంధిత నిర్మాణ పనులను గుత్తేదారులు ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉండగా 10శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదు. కొన్ని ఇళ్లు స్లాబ్ వరకు వచ్చినా ప్లాస్టరింగ్ తదితర పనులు చేపట్టలేదు. ఏ లేఅవుట్‌లోనూ పూర్తి స్థాయిలో రోడ్లు, విద్యుత్ స్తంభాలు వేయలేదు. నిర్మాణంలో నాణ్యత లోపించడంతో పూర్తయిన అరకొర ఇళ్లలోనూ నివసించేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. నగర వాసులకు గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు మంజూరు చేయడం వల్ల నగరంలో పనిచేస్తూ నిత్యం ఇక్కడికి రాకపోకలు చేయాలంటే వ్యయప్రయాసలకు గురి కావాల్సి ఉంటుందని కొందరు సతమతం అవుతున్నారు. మరోవైపు అరకొర నిర్మాణాలు.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వీటిని పూర్తి చేసి ఇళ్లు లేని నిరుపేదలకు అందించాలని పలువురు కోరుతున్నారు.

గొల్లలపాలెం లేఅవుట్‌లో అసంపూర్తి ఇళ్లు

ఘనంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై ఘనంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

సింహగిరిపై అమ్మవారి తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వైభవోపేతంగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను ఆలయ బేడామండపంలో ఊరేగించారు. అనంతరం విశేష కుంకుమార్చన జరిపారు.

గ్రంథాలయాలు.. సామాజిక విజ్ఞాన కేంద్రాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: విస్తృతమవుతున్న సాంకేతిక ప్రపంచంలో గ్రంథాలయాలు సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు అన్నారు. పెందుర్తి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పరమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. వారం రోజుల పాటు వివిధ పోటీలు, కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారిణి బి.చంద్రకళ తెలిపారు. ప్రారంభ వేడుకల్లో డీఆర్‌సీ ట్రస్టు అధ్యక్షుడు దాడి రమణ చిట్టి, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ శరగడం నరసింహమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వేగి దివాకర్, గ్రంథాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.భూలోకరావు, ఎ.రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పి.గణేశ్, పాఠకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

పెందుర్తి గ్రంథాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అతిథులు, పాఠకులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం శాఖా గ్రంథాలయంలో ఈ వేడుకలను సర్పంచి ప్రసాదరావు ప్రారంభించారు. ఎంఈవో-2 రవీంద్రబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొనాలని గ్రంథాలయ అధికారిణి వి.శిరీషారాణి కోరారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచి ప్రసాదరావు, తదితరులు

(c) eenadu

అలరించిన సంగీత కచేరీ

సంగీత కచేరీ నిర్వహిస్తున్న రూపా పనేసర్ బృందం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సాయికుల్వంత్ మందిరంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు రూపా పనేపర్ బృందం సంగీత విభావరి నిర్వహించారు. సితార వాయిద్యంతో ఆలపించిన సంగీత కచేరీ భక్తులను అలరించింది. సత్యసాయి, సర్వదేవతామూర్తులను కీర్తిస్తూ నిర్వహించిన కచేరీ భక్తులను పరవశింపజేసింది. సంగీత బృందాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ఘనంగా సత్కరించారు. వేలాది మంది భక్తులు బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

నేడు ప్రశాంతి నిలయంలో..

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం ప్రశాంతి నిలయంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి.
- ఉదయం 8 గంటలకు వేదం
- 9 గంటలకు సత్యసాయి భక్తిగీతాలాపాలన
- 9.30కు మంగళహారతి
- 9.30 నుంచి మహాసమాధి దర్శనం
- సాయంత్రం 4.30కు వేద పఠనం
- 5 గంటలకు దానాగిలాక్షీ బృందం సంగీత విభావరి
- 6 గంటలకు మహా మంగళహారతి
- 6 నుంచి మహా సమాధి దర్శనం.



"జీవితం ఒక క్రీడ.. ఆడు.. సవాలు ఎదుర్కో.. అందులో ఉన్నదంతా ప్రేమమయం.. అనుభవించు"

17 నుంచి శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈనెల17 నుంచి 23వ తేదీ వరకు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. రోజూ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు సంగీత నృత్య కళాకారుల ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. 17న శ్రీదేవి బృందం(అనంతపురం), 18న శ్రీసాయి విద్యాలయం బృందం (పుట్టపర్తి), 19న శాంతి(గ్రూప్) కళాబృందం (అనంతపురం), 20న కల్యాణచక్రవర్తి బృందం(అనంతపురం), 21న శ్వేతా ప్రసన్న డాన్స్ అకాడమీ భరతనాట్యం బెంగళూరు బృందం, 22న శ్రీలలిత నాట్యకళా నికేతన్ బృందం(ధర్మవరం),23న బెంగళూరుకు చెందిన రాగిణి అయ్యార్ బృందం ప్రదర్శన ఉంటుందన్నారు.

పిలవకనే పలికే ఆప్తులు

■ ప్రపంచానికే ఆదర్శం.. సత్యసాయి సేవాదళ్

రోగికి చేయూత అందిస్తున్న సభ్యులు

ఈనాడు, పుట్టపర్తి: నిరుపేద మొదలుకొని కోటీశ్వరుల వరకు.. పదవులు, హోదాలు, విలాసవంతమైన జీవితాలను పక్కనపెట్టి అక్కడ భక్తుల సేవలో తరిస్తారు. ఖ్యాతి కోసం కాదు.. ప్రచార ఆర్భాటం మచ్చుకైనా కనిపించదు. ఆత్మీయత, ఆరాధనాభావంతో నిండు మనస్సు, త్రికరణ శుద్ధితో విధులు నిర్వహిస్తారు సత్యసాయి సేవాదళ్ సభ్యులు. ఎవరూ పిలువకనే.. ఏదీ ఆశించకనే.. చెత్త ఊడ్వటం మొదలుకొని.. ఆసుపత్రుల్లో రోగులకు సహాయపడటం వరకు అన్ని పనులు వారే చేస్తారు.

2.25 లక్షల సేవాదళ్ కార్యకర్తలు

సత్యసాయిబాబా పేరుతో ప్రపంచవ్యాప్తంగా సేవాదళ్ సభ్యులు ఉన్నారు. సుమారు 512 జిల్లాల్లో ఈ వ్యవస్థ ఉంది. ప్రతి జిల్లాలోని తాలూకా, మండల కేంద్రాల్లో సమితులున్నాయి. మొత్తం 7,800 శాఖలు సత్యసాయి సేవా సంస్థలుగా విరాజిల్లుతున్నాయి. 2.25 లక్షల సేవాదళ్ సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో 1,500 మందికి తక్కువ కాకుండా.. అంటే 700 నుంచి 750 మంది పురుషులు, అంతే సంఖ్యలో మహిళలు సేవలందిస్తుంటారు. వారికి వారం నుంచి 10 రోజులకు ఒక షెడ్యూల్ ఇస్తారు. మొత్తం 36 నుంచి 37 షెడ్యూళ్లలో అన్ని రాష్ట్రాల నుంచి కార్యకర్తలు వచ్చి పని చేస్తుంటారు. సెక్యూరిటీ గార్డు మొదలుకొని ఆసుపత్రుల వరకు అన్ని కార్యక్రమాలు, సేవల్లో వీరుంటారు.

> ప్రపంచ వ్యాప్తంగా 1955లో సత్యసాయి సేవాదళ్ వ్యవస్థను సత్యసాయి స్థాపించారు. 20 మంది మహిళలు, 15 మంది పురుషులతో ప్రశాంతి నిలయం వేదికగా ప్రారంభమైంది. ఆ తర్వాత సత్యసాయి సేవా సంస్థలకు ఆయన నాంది పలికారు. 1963 నుంచి పుట్టపర్తిలోనే మొదటి భజన మండలి, ఆ తర్వాత ముంబయిలో సత్యసాయి సేవా సమితి ఏర్పడింది. అలా ప్రపంచవ్యాప్తంగా 156 దేశాల్లో సత్యసాయి సేవా సంస్థలు విరాజిల్లుతున్నాయి.

సొంత ఖర్చులతో..

➡ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు వారికి ఇస్తున్నదేంటంటే భోజనం, వసతి మాత్రమే. ట్రస్టు మొదలుకొని విభాగాధిపతుల వరకు సేవాదళ్‌పై ఎనలేని ఆదరణ, ప్రేమ, అభిమానం చూపిస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి సేవలు అందించి తిరిగి వెళుతుంటారు.

➡ సేవాదళ్ విధానాన్ని తిరుమలలో అమలు చేసేందుకు ప్రత్యేక బృందం ప్రశాంతి నిలయం చేరుకుని అధ్యాయనం చేసింది. దశలవారీగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

➡ దేశంలో ఎక్కడైనా ఎలాంటి విపత్తులు సంభవించినా నిస్వార్థంతో ముందుండి సహాయక చర్యలు చేస్తారు. ఎవరూ పిలవకుండానే వెంటనే చేరుకుని పనిచేస్తారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ట్రస్టీ రత్నాకర్ సారథ్యంలో అఖిలభారత సేవాసంస్థల అధ్యక్షుడు నిమిశ్‌పాండే ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

విచారణకు వెళ్తూ.. విగతజీవిగా

సీఐ సతీష్‌కుమార్ మృతితో ఉలిక్కిపడిన అనంత

ఈనాడు, అనంతపురం, అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: తిరిడే పరకామణి కేసులో కీలక వ్యక్తిగా ఉన్న సీఐ సతీష్‌కుమార్ మరణంతో అనంత ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అదే కేసులో సీఐడీ విచారణకు హాజరయ్యేందుకు రైలెక్కిన సతీష్‌కుమార్ గంట వ్యవధిలోనే పట్టాల పక్కన విగతజీవిగా మారిపోయారు. వృత్తిలో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన్ను గత పాలకులు పావుగా వాడుకుని అక్రమాలకు పాల్పడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సతీష్‌కుమార్ నోరు విప్పి నిజాలు చెబితే తమ బండారం బయటపడిపోతుందనే భయంతోనే ఆయన్ను అంతమొందించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు సైతం ఇది హత్యేనని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆధారాల సేకరణలో నిమగ్నమయ్యారు.

సర్వజన వైద్యశాల మార్చురీ వద్ద సతీష్ కుమార్ భార్య మమత, కుటుంబ సభ్యులు

కుటుంబసభ్యుల కన్నీటి పర్యంతం

సతీష్‌కుమార్ మూడు నెలల కిందట గుంతకల్లుకు బదిలీపై వచ్చారు. పరకామణి కేసులో విచారణకు ఇక్కడి నుంచే వెళ్లి వచ్చేవారు. గురువారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులకు చెప్పి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి బయలుదేరారు. తెల్లవారుజామున సతీష్‌కుమారకు ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు. వదంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. కొన్ని గంటల్లోనే ఇంతటి విషాద వార్త వినాల్సి వస్తుందని వారు ఊహించలేదు. రైల్వే పోలీసుల నుంచి సమాచారం అందుకున్న భార్య, తల్లి, సోదరుల రోదన మిన్నంటింది. కొడుకు మరణవార్త వినగానే పత్తికొండలో ఉన్న తల్లి హృదయం తల్లడిల్లింది. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం జీజీహెచ్ తీసుకొచ్చిన సతీష్‌కుమార్ మృతదేహాన్ని చూసి భార్య, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

రూ.1247 కోట్లు... 1100 ఉద్యోగాలు!

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే : తాడిపత్రి మండలం బోగసముద్రం వద్ద ఉన్న 'సుగ్నా' పరిశ్రమ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేసింది. రూ. 1,247కోట్ల పెట్టుబడితో రెండో దశ పరిశ్రమ విస్తరించనుంది. ఇందుకు 1100 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. సదరు పరిశ్రమకు అన్ని రకాల అనుమతులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి ఏపీఐఐసీ జెడ్‌ఎం నాగకుమార్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. సుగ్నా స్పాంజ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో పరిశ్రమ కొనసాగుతోంది. విస్తరించడంలో భాగంగా 'ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్'ను స్థాపించనుంది. స్పాంజ్ ఐరన్, స్టీల్ బిల్లెట్స్, టీఎంటీ బార్స్, విద్యుత్తు ఉత్పత్తి చేయనున్నారు.

రెండు దశల్లో..: 2026, అక్టోబరు నాటికి తొలి దశ ఉత్పత్తి మొదలు కానుంది. రూ.591 కోట్లు పెట్టుబడి పెడతారు. 550 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఇందుకు 175 ఎకరాల భూమి అవసరం. రెండో దశ కింద 2028, అక్టోబరు నాటికి పూర్తి చేస్తారు. రూ.656 కోట్లు పెట్టుబడి, 550 మందికి ఉపాధి కల్పిస్తారు. ఇందుకు 133 ఎకరాలు భూమి అవసరమని తెల్చారు. ప్రత్యేక రైల్వే లైన్, నీటి పైపులైన్.. తదితరాలకు భూమి ప్రభుత్వమే సమకూర్చాల్సి ఉంది. మూలధన పెట్టుబడిలో ప్రభుత్వం పలు రూపాల్లో రాయితీలు కల్పించనుంది. పెట్టుబడి, ఉద్యోగాల సృష్టి, ఎస్‌జీఎస్‌టీ, స్టాంప్, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ.. వంటి రూపాల్లో రాయితీలు ఇవ్వనున్నారు.

గుట్టకాయ స్వాహా

చామలూరులో భూకబ్జా

గుట్టను ధ్వంసం చేశారిలా..

నార్పల, న్యూస్‌టుడే : నార్పల మండల పరిధిలోని చామలూరు రెవెన్యూ గ్రామంలో 15 ఎకరాల ప్రభుత్వ భూములను ఓ స్థిరాస్తి వ్యాపారి దర్జాగా ఆక్రమించి తన ఆధీనంలో ఉంచుకున్నాడు. ఆయన అక్రమాలపై గ్రామస్థులు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నించారు. దీంతో కొందరు రెవెన్యూ అధికారుల సాయంతో ఆక్రమించిన భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెడతానని.. ఆ భూములు తనకే కేటాయించాలంటూ కలెక్టరుకు దరఖాస్తు చేయడం గమనార్హం.

ఆక్రమణ ఎక్కడంటే..

కేశేపల్లి నుంచి నాయనపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన కాశిరెడ్డినాయన ఆశ్రమం వెనుక చామలూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని 219, 215, 214, 213 సర్వే నంబర్ల పరిధిలో దాదాపు 20 ఎకరాలకు పైగా ప్రభుత్వ రాళ్లగుట్ట భూములు ఉన్నాయి. అనంతపురానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి గుట్ట చుట్టూ ఉన్న 100 ఎకరాలకు పైగా పట్టా, అసైన్డ్ భూములను స్థానిక రైతుల నుంచి కొనుగోలు చేశాడు. మధ్యలో ఉన్న గుట్ట భూములను సైతం జేసీబీతో చదును చేసేశాడు. తొలగించిన రాళ్లను మరొక ప్రదేశంలో కుప్పగా పోసి.. తన భూముల్లో కలిపేసుకున్నాడు. ప్రస్తుతం ఎకరా భూమి రూ.40 లక్షలు పలుకుతోంది. ఈ లెక్కన ఆక్రమించిన 15 ఎకరాల భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.6 కోట్లకు పైగానే ఉండటంతో స్థిరాస్తి వ్యాపారి కన్ను పడింది.

సర్వే చేసి హెచ్చరిక బోర్డు పెట్టినా..

ఆక్రమణను ప్రజా సంఘాల నాయకులు, స్థానిక రైతులు అడ్డుకున్నారు. దీంతో ఆరు నెలలు క్రితం రెవెన్యూ అధికారులు పరిశీలించి సర్వే చేసి.. 15 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేల్చి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. స్థిరాస్తి వ్యాపారిలో చేతులు కలిపిన కొందరు రెవెన్యూ అధికారులు..సదరు భూములు మీకే దక్కేలా చేస్తామని హామీ ఇవ్వడంతో రాత్రికిరాత్రే హెచ్చరిక బోర్డు మాయం అయింది.

తహసీల్దారు ఏమన్నారంటే..

భూ ఆక్రమణపై తహసీల్దారు అరుణకుమారిని వివరణ కోరగా 5.5 ఎకరాల భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం ఓ వ్యాపారి దరఖాస్తు చేసుకున్నారని, సదరు దస్త్రం ప్రస్తుతం కలెక్టరు పరిధిలో ఉందన్నారు. మిగిలిన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

నీటి ప్రవాహం గగనమే!

అధ్వానంగా పీఏబీఆర్ కుడి కాలువ

కాలువలో పెరిగిన జమ్ము గడ్డి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లా నీటి ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కీలకమైన కాలువల్లో పీఏబీఆర్ కుడి కాలువ ఒకటి. ఇంతటి ప్రాధాన్యం కల్గిన కాలువ నిర్వహణ, మరమ్మతులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో పైసా కూడా ఇవ్వలేదు. ఫలితంగా కాలువ దయనీయ దుస్థితికి చేరింది. ఎక్కడ చూసినా కంపచెట్లు, జమ్ము గడ్డి పెరిగాయి. గట్లు బలహీనంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది జూన్‌లో నిర్వహణ, మరమ్మతుల కోసం 23 పనులకుగాను రూ.2.12 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో నిర్దేశిత పనులు తుది దశకు చేరాయి. కానీ హెచ్చెల్సీ డివిజన్ అధికారుల బాధ్యతారాహిత్యం మూలంగా 0-40 కి.మీ. దాకా కాలువ నిర్వహణ, మరమ్మతుల కోసం సకాలంలో తగిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించలేదు. దీంతో నిధులు రావడానికి అవకాశం లేకుండా పోయింది. ఈనెల 25న నీటిని విడుదల చేయనున్నారు. మొదట 40 కి.మీ. నీటి ప్రవాహం గగనంగా మారనుంది.

పర్యవేక్షణ కష్టమే..

డ్యాం నుంచి మొదలయ్యే 0-40 కి.మీ. కాలువే అసలు సమస్య. 25 కి.మీ. దాకా అనంత డివిజన్ పరిధిలోకి వస్తుంది. ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతిపాదనల తయారీలో వైఫల్యం చెందారు. 25-40 కి.మీ. కాలువ డీసీ డివిజన్ పరిధిలోకి వస్తుంది. ఇక్కడి 15 కి.మీ. నిర్వహణ, మరమ్మతులకు రూ.40 లక్షలు అవుతుందని అంచనాలు పంపారు. తొలి 25 కి.మీ. గురించి ప్రస్తావనే లేదు. కాలువలో విపరీతంగా గడ్డి మొక్కలు పెరిగాయి. ఇసుక మూటలు ఎక్కడపడితే అక్కడ వేశారు. పర్యవేక్షణ చేయడం కష్టమే. ముళ్లకంపలు పెరిగి దారి రూపు కోల్పోయింది. కనీసం నీటి విడుదల లోపు అడ్డంగా ఉన్న కంపలు, గడ్డిని తొలగించాల్సి ఉంది.

కుడి కాలువ పరిధిలో ఇలా..

కాలువ	దూరం (కి.మీ.)	ఆయకట్టు (ఎకరాలు)
ప్రధాన కాలువ	112	38,600
ధర్మవరం.	38.98	6400
బి.పప్పూరు.	8.75	5000

160 కి.మీ.. 50వేల ఎకరాలు

పీఏబీఆర్ కుడి కాలువ కింద ఏకంగా 40 పైగా చెరువులు ఉన్నాయి. ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో కాలువ వెళ్తుంది. మొత్తంగా 50 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. స్థిరీకరణ కాకపోయినా కాలువల్లో నీటి ప్రవాహం కొనసాగితే బోర్లు, చెరువుల కింద ఆయకట్టు సాగు చేస్తారు.

ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్నాం

- సుధాకర్‌రావు, ఎస్ఈ, హెచ్చెల్సీ

నిర్వహణకుగాను ప్రభుత్వం కొద్ది మేర నిధులు ఇచ్చింది. దాదాపు కాలువలన్నీ శుభ్రం చేస్తున్నాం. కాలువ తొలి 40 కి.మీ. పరిస్థితి బాగు లేదు. దీనికి నిధులు తెచ్చుకోడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తున్నాం. నీటి ప్రవాహానికి ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

అర్ధనారీశ్వరుడిగా బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రి పట్టణంలోని పెన్నానది ఒడ్డున వెలసిన బుగ్గరామలింగేశ్వరుడి ఆలయంలో కార్తిక మాసోత్సవం ఘనంగా జరుగుతోంది. శుక్రవారం స్వామిని అర్ధనారీశ్వరుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

-న్యూస్‌టుడే, తాడిపత్రి

1200 ఓటర్లకు ఒక బూత్

అదనంగా 330 కేంద్రాలు పెంపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అనంత జిల్లా వ్యాప్తంగా అదనంగా 330 పోలింగు కేంద్రాలు(పీఎస్) పెరిగాయి. ఇప్పుడున్న 2,226 కేంద్రాలను 2,556కు పెంచుతూ భారత ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. ఇది వరకు 1500 దాకా గరిష్ఠ ఓటర్ల సంఖ్య ఉండేది. దీన్ని 1200కు తగ్గించారు. 1200 దాటితే అదనపు కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 330 పీఎస్‌లు పెరిగాయి. అత్యధికంగా గుంతకల్లు నియోజకవర్గంలో 71, అనంత అర్బన్ నియోజకవర్గంలో 70, రాయదుర్గం, తాడిపత్రిలో 47 చొప్పున, రాప్తాడు 27, ఉరవకొండ 26, శింగనమల, కళ్యాణదుర్గంలో 21 కేంద్రాల చొప్పున పెరిగాయి. మొత్తంగా అనంత అర్బన్‌లో 355 పీఎస్‌లు.. తరువాత గుంతకల్లులో 347, అతి తక్కువగా కళ్యాణదుర్గంలో 282 కేంద్రాలు ఉంటాయి.

48 కేంద్రాల మార్పు

జిల్లా వ్యాప్తంగా 48 పోలింగ్ కేంద్రాలను మరొక చోటుకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనంతలో 30, శింగనమలలో పది, రాయదుర్గం, రాప్తాడులో మూడు చొప్పున.. కళ్యాణదుర్గం, ఉరవకొండలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. మరోవైపు... ఏడు కేంద్రాల పేర్లను మార్చారు.

'టింబక్టు కలెక్టివ్ కార్యక్రమాలు విస్తృతం చేస్తాం'

కోలాటం ఆడుతున్న చిన్నారులు, మహిళలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: టింబక్టు కలెక్టివ్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని సంస్థ వ్యవస్థాపకులు మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలీ పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి సమీపాన శ్రీకృష్ణ మందిరం వద్ద సంస్థ 35వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు. వారితో కలిసి సేంద్రియ వ్యవసాయ, ఉత్పత్తుల, దివ్యాంగ ఉపకరణాలు, కల్పవల్లి అటవీ ఉత్పత్తులు, పురాతన ఆయుధాలు, దేశీయ పశువులు, సంప్రదాయ సేద్య పరికరాలు తదితర స్టాళ్లను ప్రారంభించారు. బహిరంగ సమావేశంలో వారు మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం సంస్థ స్థాపించినప్పటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులు వేరన్నారు. చిన్నారుల ప్రతిభ వికసించేందుకు, యువత హక్కులు సాధించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉమ్మడి భూములను కాపాడి భూమిలేని పేదలు, రైతు కూలీల అభ్యున్నతి దిశగా సంస్థ సాగుతుందన్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాడకం పెరుగుతోందని అది ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రజలు వీటి వినియోగం తగ్గించాలని కోరారు. మూడున్నర దశాబ్దాల కాలంలో వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం 45 వేల కుటుంబాలతో కలసి పనిచేయడానికి ప్రజలే ముఖ్య కారణమన్నారు. సంస్థ ఈడీ సుకన్య మాట్లాడుతూ.. టింబక్టు సంస్థ అన్నివర్గాల ప్రజల కోసం పనిచేయడం ఆదర్శనీయమన్నారు. బాలల సంఘాల చిన్నారులు, జానపద కళాకారులు, ప్రకృతి బడి విద్యార్థులు ప్రదర్శించిన కళలు, రాత్రి పౌరాణిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులు, పరికరాలను సభకు వచ్చిన వారు ఆసక్తిగా తిలకించారు.

చిరుధాన్యాలు, దేశీయ విత్తనాలతో రూపొందించిన ముగ్గు

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శనివారం) ఉదయం ఆరుగంటలకు స్వామివారి సాధారణ దర్శనం ఉంటుంది. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య శ్రీవారికి, అమృతవల్లి అమ్మవారికి స్వర్ణకవచ సేవలు, అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 2.30 తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

గుంతకల్లు పట్టణం: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపురాలకు కలశాలు ప్రతిష్ఠించి 16వ రోజు సందర్భంగా శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రతిష్ఠ యాగశాల ఉద్వాసన పూజ, హోమాలుంటాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

తొలిరోజు సదరం సర్వర్ మొరాయింపు

కిరికెర గ్రామ సచివాలయంలో నిరీక్షిస్తున్న దివ్యాంగులు

హిందూపురం న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం శుక్రవారం నుంచి సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులోకి తీసుకొచ్చినా సర్వర్ మొరాయించటంతో నమోదుకు వచ్చినవారు గంటల తరబడి నిరీక్షించారు. వైకల్య ధ్రువ పత్రాల జారీకి నిర్దేశించిన ఈ ప్రకియ కిరికెర గ్రామ సచివాలయంలో ఉదయం ప్రారంభమైనా మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేయలేదు. దీంతో దివ్యాంగులు మీసేవా, గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరిగారు. ఎక్కడ సర్వర్ పనిచేయక పోవటంతో వారు నిరాశకు గురై ఇళ్లకు వెళ్లిపోయారు. గతంలో స్లాట్ బుకింగ్‌కు రూ.40 చెల్లించేవారు. కూటమి ప్రభుత్వం ఈ మొత్తం దివ్యాంగులకు భారమని ఉచితంగా శుక్రవారం నుంచి డిసెంబరు చివరి వరకు అవకాశం కల్పించింది.

కాసులియ్యి.. కనెక్షన్ తీసుకో!

న్యూస్‌టుడే, రాయదుర్గం, కళ్యాణదుర్గం

- కుళాయిల అనుమతుల్లో అడ్డగోలు వసూళ్లు
- రూ. లక్షల్లో పురపాలికలకు నష్టం

జిల్లాలోని కరవు ప్రాంతాలైన కళ్యాణదుర్గం, రాయదుర్గం పురపాలక సంఘాల్లో అక్రమ కుళాయి కనెక్షన్లు నానాటికీ అధికమవుతుండటంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోంది. ఇళ్లకు కొత్త కనెక్షన్ల నిమిత్తం కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు, దళారులు, పలు పార్టీల నాయకులు, నీటి నిర్వహణ విభాగంలోని సిబ్బందిని సంప్రదిస్తుండటంతో వారు ఎంతో కొంత పుచ్చుకుని నల్లా కనెక్షన్ ఇచ్చేస్తుండటం గమనార్హం. కొత్త నల్లా అనుమతి పేరుతో వసూళ్ల దందా ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. చేయి తడిపితే చాలు కుళాయి ఇచ్చేస్తున్నారు. గతంలో తనిఖీలు నిర్వహించి మొక్కుబడిగా జీరో నల్లాల సంఖ్య లెక్క కట్టినా.. నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఒకటి అధికారికం.. మరొకటి అదనం

కళ్యాణదుర్గం, రాయదుర్గం పురపాలికల్లో గతంలో పలు గ్రామాలు, కాలనీలు విలీనం అయిన సమయంలో ఇష్టారాజ్యంగా మధ్య దళారుల అక్రమ కుళాయి కనెక్షన్లకు తెరలేపారు. పట్టణం, శివారులోని ప్రాంతాల్లో అక్రమ కుళాయిలు ఎక్కువగా ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో ఒక కుళాయికి అనుమతి తీసుకుని మరొకటి అదనంగా కనెక్షన్ ఇప్పించుకోవడం గమనార్హం. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లోని వాణిజ్య భవనాలు, ఎక్కువ అంతస్తులు, అపార్ట్‌మెంట్లకు డొమెస్టిక్ కనెక్షన్లు ఉండటం విశేషం. నీటి సరఫరా విభాగంలోని కొందరు అమ్యామ్యాలు తీసుకునిన హోటళ్లకు సైతం సాధారణ కనెక్షన్లు ఇచ్చినట్లు విచారణతో తేలింది. అక్రమ కనెక్షన్ల వల్ల శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదనే ఆరోపణలున్నాయి.

దుర్గాల్లో 2,400 అక్రమ కనెక్షన్లు

దుర్గంలో ఇటీవల గుర్తించిన అక్రమ నల్లా

రాయదుర్గం పట్టణంలో 11237, కళ్యాణదుర్గంలో 4855 కుళాయి కనెక్షన్లు అధికారికంగా ఉన్నాయి. ఒక కుళాయికి నీటి పన్ను రూ.125లు వసూలు చేస్తున్నారు. కళ్యాణదుర్గంలో 2 వేలు, రాయదుర్గంలో 400లకు పైగా అక్రమ కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్ల కళ్యాణదుర్గం మున్సిపాల్టీకి ఏటా సుమరు రూ.36 లక్షలు, రాయదుర్గంకు రూ.6 లక్షల ఆదాయానికి గండి పడుతోంది. అక్రమ కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయడానికి సగటున రూ.8 వేల చొప్పున డిపాజిట్లు స్వీకరిస్తే రాయదుర్గం పురపాలికకు రూ.30 లక్షలు, కళ్యాణదుర్గంకు రూ.50 లక్షలకు పైగా ఆదాయం సమకూరనుంది.

తాఖీదులు సిద్ధం చేస్తున్నాం

కళ్యాణదుర్గంలో ఇప్పటికే 2 వేలు, రాయదుర్గంలో 500 వరకు అక్రమ కుళాయి కనెక్షన్లు గుర్తించాం. క్షేత్రస్థాయిలో వాటి యజమానులకు నోటీసులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. జీరో నల్లాలు రెగ్యులరైజ్ చేసుకోకపోతే వెంటనే కనెక్షన్లు తొలగించడంతోపాటు జరిమానా విధిస్తాం.

- వంశీకృష్ణభార్గవ, కమిషనర్, కళ్యాణదుర్గం, సురేష్ డీఈ, రాయదుర్గం

19 నుంచి వారసత్వ వారోత్సవాలు

ప్రచార పోస్టరును ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈనెల 19 నుంచి 25 దాకా ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఘనంగా జరపాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో ప్రత్యేక సమావేశం జరిగింది. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ సంబరాల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. తొలి రోజున అనంత కలెక్టర్ కార్యాలయం నుంచి పీవీకే మ్యూజియం దాకా వారసత్వం నడక నిర్వహించాలి. 20న కాయిన్స్ అండ్ స్టాంప్స్ ప్రదర్శన, 21న పద్య పఠన పోటీలు, 22న వ్యాస రచన, పోస్టర్ తయారీ, 23న మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్ 24న జిల్లా సంప్రదాయ వంటకాల పోటీలను జరపాలి. 25న కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ముగింపు ఉత్సవాలను నిర్వహించేలా ప్రణాళిక ఉండాలన్నారు. పురావస్తు శాఖ ఏడీ స్వామినాయక్, డీఈఓ ప్రసాద్‌బాబు, నగర కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, పర్యాటక అధికారి జయకుమార్, మహిళా క్లబ్ కార్యదర్శి పద్మనాభరెడ్డి, డీఐపీఆర్ఓ బాలకొండయ్య, ఇంటాక్ సభ్యులు జూటూరు షరీఫ్, రియాజుద్దీన్, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్ నాయక్, డిప్యూటీ అనిల్ పాల్గొన్నారు.

22ఏ దస్త్రాల పరిశీలన

రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న నిషేధిత భూములకు చెందిన 22ఏ దస్త్రాల పరిశీలన ప్రక్రియను చేపట్టారు. రెండు రోజులపాటు జరిగే ఈ దస్త్రాల పరిశీలన కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో కొనసాగింది. ఇప్పటికే రెండు విడతల్లో 487 దస్త్రాలను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు ఈ దస్త్రాల పరిశీలనలో పాల్గొన్నారు.

సహకార రంగానికి పూర్వవైభవం తేవాలి

ప్రతిజ్ఞ చేస్తున్న కేశవరెడ్డి, సీఈఓ సురేఖరాణి, డీజీఎంలు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా అనేక విజయాలు సాధించిన సహకార రంగానికి పూర్వవైభవం రావాలంటే సమూల మార్పులు అవసరమని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎ.కేశవరెడ్డి అభిప్రాయపడ్డారు. అనేక రుగ్మతలతో కునారిల్లుతున్న సహకార రంగం ప్రగతి బాటలో పయనించాలంటే సమష్టి కృషి, అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జాతీయ సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బ్యాంకు అధ్యక్షుడు కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సహకార జెండాను ఎగురవేశారు. అనంతరం సహకార ప్రతిజ్ఞ చేయించారు. బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీజీఎంలు రాంప్రసాద్, విజయ చంద్రారెడ్డి, సుఖదేవబాబు, సహకార విద్యాధికారి మునిమోహన్, పలువురు మేనేజర్లు, సహాయ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కేశవరెడ్డి మాట్లాడుతూ.. సహకార రంగాన్ని గట్టెక్కించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలు చేపట్టాలని కోరారు. అనంతపురం సహకార అర్బన్ బ్యాంకులో కూడా అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించారు. బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళీధర్ హాజరై సహకార సూత్రాలు, విలువలపై మాట్లాడారు. బ్యాంకు ఉపాధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, డైరెక్టర్లు కృష్ణకుమార్, భాస్కర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

భూమన అరెస్టుకు డిమాండ్

ఈనాడు, అనంతపురం: సీఐ సతీశ్ కుమార్ మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్నారని అనంతపురం జిల్లా కుమ్మర సంఘం నేతలు ఓబులపతి, రామాంజనేయులు విమర్శించారు. సతీశ్ కుమార్‌ది ఆత్మహత్యేనని తిరుపతి కొండ శ్రీవెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేయగలరా? అని భూమనను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో తిరుపతిలో పాలకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. పరకామణి కేసులో సతీశ్ నిజాలు వెలికితీస్తున్న నేపథ్యంలో తాను జైలుకు వెళ్లాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ఆయనను హత్య చేశారని ఆరోపించారు. భూమన కరుణాకర్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సతీశ్‌కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ను కోరారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు భరత్

బెళుగుప్ప, న్యూస్‌టుడే: బెళుగుప్ప ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న భరత్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సరిత, పీఈటీ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రం లోని ఆర్డీటీ స్టేడియంలో జరిగిన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా తరఫున అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా కోవ్వూరులో ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించే క్రీడల్లో భరత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్లు రుద్ర, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

క్రీడా సమాచారం

జాతీయస్థాయికి కేజీబీవీ విద్యార్థినులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు కేజీబీవీలో చదువుతున్న 8 మంది విద్యార్థినులు జాతీయస్థాయి కురాష్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఉమాదేవి, పీఈటీ అంజనాబాయి శుక్రవారం పేర్కొన్నారు. ఈనెల 8, 9 అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అక్షిత, కీర్తన, మనీశ, లావణ్య, వరలక్ష్మి, లోకేశ్వరి, పూజిత, గోపిక మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. వారి ప్రతిభను గుర్తించిన అధికారులు జాతీయ పోటీలకు ఎంపిక చేశారన్నారు. డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారు. అలాగే అండర్-14 విభాగంలో ఈనెల 22 నుంచి 24 వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు భానుశ్రీ, అక్షిత, కర్నూలు జిల్లాలో జరిగే అండర్-17 కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రియ, నవ్యశ్రీ అనే విద్యార్థినులు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపల్ తదితరులు

బి-గ్రూప్ క్రీడాపోటీల్లో ఆర్ట్స్ కళాశాల, ఎస్ఎస్‌బీఎన్ జట్ల హవా

బాస్కెట్‌బాల్‌లో అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల గ్రూప్-బి క్రీడా పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల, ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాలల జట్లు ఆధిపత్యం ప్రదర్శించాయి. శుక్రవారం జరిగిన బాస్కెట్‌బాల్ ఫైనల్ పోటీలో చిరకాల ప్రత్యర్థులైన ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్ఎస్‌బీఎన్ జట్టు 16 సార్లకు పైగా ఛాంపియన్‌గా నిలవడం గమనార్హం. అనేకసార్లు ఈ రెండు జట్లు తలపడుతున్నా..ఎస్ఎస్‌బీఎన్ జట్టే ఎక్కువసార్లు విజయ బావుటా ఎగురవేసింది. షటిల్ బ్యాడ్మింటన్‌లో కూడా ఎస్ఎస్‌బీఎన్ జట్టు రెండోస్థానం సాధించింది. కబడ్డీ ఛాంపియన్‌గా ఈసారి ఆర్ట్స్ కళాశాల జట్టు నిలిచింది. బ్యాడ్మింటన్‌లో కూడా సత్తాచాటి ప్రథమ స్థానం సాధించింది. బాస్కెట్‌బాల్ పోటీల్లో రన్నరప్ ట్రోఫీ అందుకుంది. విజేత జట్లను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, పీడీ శ్రీరామ్ తదితరులు అభినందించారు.

బాబా శత జయంతి వేడుకలకు

విద్యుత్తు అంతరాయాలు ఉండవు

- రూ.7.20 కోట్లు మంజూరు ● వేగంగా పనులు పూర్తి

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: నవంబరు 23న నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో విద్యుత్తు అంతరాయాలు కలగకుండా ఎస్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు సీఎండీ రూ.7.20 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ తెలిపారు.

ఏర్పాట్ల వివరాలు..

- వేడుకల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటున్న నేపథ్యంలో విద్యుత్తు సమస్యలను గుర్తించి వాటిలో కొన్నింటికీ మరమ్మతులు చేపట్టటం, మరికొన్నింటిని నూతనంగా ఏర్పాటు, పవర్ బ్యాకప్ కోసం ప్రత్యేక వ్యవస్థ నిర్మాణం.
- 10 మెగావాట్ల వినియోగం జరుగుతుండగా, పెరిగే లోడుకు అనుగుణంగా విద్యుత్తు వ్యవస్థను బలోపేతం
- మందిరం ప్రాంగణంలో రూ.1.28 కోట్ల వ్యయంతో ఐదు కిలోమీటర్ల మేర కండక్టరు సామర్థ్యం పెంపు. దెబ్బతిన్న 40ఏబీ స్విచ్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటు
- జర్మన్ హ్యాంగర్ వంటి తాత్కాలిక షెడ్ల కోసం 100 కేవీఏ, 160 కేవీఏ సామర్థ్యంగల నియంత్రికలు.
- రథయాత్ర సురక్షితంగా సాగేందుకు రహదారి క్రాసింగ్‌ల వద్ద తక్కువ ఎత్తులో ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 11 మీటర్ల ఎత్తైన స్తంభాలను ఏర్పాటు
- పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా రూ.13.60 లక్షల వ్యయంతో విద్యుత్తు సౌకర్యాలు మెరుగు.
- ఉపకేంద్రాలు, లైన్లు, నియంత్రికలను పర్యవేక్షించేందుకు 150 మంది డీఈఈ, ఏఈఈలను, 60 మంది ఒప్పంద సిబ్బంది కేటాయింపు..

EENADU Classifieds

JOBS

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (Male) అభ్యర్థులు కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి యాక్టివ్‌గా ఉండవలెను. Exp: 3 Years above, Qly: డిగ్రీ / పీజీ. ✆ 8985717076, 9703402722

సత్య ఇన్‌స్టిట్యూషన్ (కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్) ATP నందు జిల్లా వ్యాప్తంగా PROలు కావలెను. శ్యాలరీ 18K to 25K PM ✆ 9063995989, 9052482559.

కావలెను: M.G.B Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటో మొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును. సంప్ర: 8333929186.

LPG గ్యాస్ కంపెనీల యందు అనంతపురం టౌన్‌లో డోర్ టు డోర్ సర్వే చేయుటకు యువతీ, యువకులు కావలెను. జీతం: 17వేలు. 5G మొబైల్+బైక్ తప్పనిసరి. ✆ 83176 59949.

అనంతపురంలో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర|| Cell: 84668 87348.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సవరణ
13.11.2025వ తేది ఈనాడు దినపత్రికలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారి అమ్మకపు ప్రకటనలో ఇ-వేలం తేది 14.12.2025గా ప్రచురితమైనది. కానీ ఇ-వేలం తేది. 16.12.2025న జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. తదుపరి మిగతా అంశములన్నీ యధావిధిగా ఆచరించబడునని తెలియజేయడమైనది.
సం/- బ్రాంచి మేనేజర్, A.P.S.F.C, అనంతపురము.

PVKK INSTITUTE OF TECHNOLOGY
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapur)
(Accredited by NBA & NAAC with "A" grade)
(Autonomous)
Sanapa road, Rudrampeta, Ananthapuramu
(A Non Minority Institution)

APPGECET-2025 SPOT & CATEGORY-B ADMISSIONS (2025 - 26)

AP PGECET Spot admissions for left over vacanciesalong with EWS & Category - B in M.Tech Coursewill be held from 16-11-2025 to 17-11-2025 at the college office from 9.00 AM to 5.00 PM. The interested students may attend with all original certificates along with necessary fee. The admissions will be made as per the APSCHE guidelines.

Branch in Engineering	CIVIL	EEE	MECH	ECE	CSE
Available M.Tech Specialization	Str. Engg.	EPS	CAD/CAM	DECS	CSE

Eligibility:
1) The candidates who have not taken admission at any college.
2) GATE/APPGECET-2025 qualified or candidates who secured 50% or above (OC) and 45% or above (BC/SC/ST) in B.Tech or its equivalent.

Contact: 9949379691,8886630031,8688810055,9550616861
Sd/-Principal

"40 Years of Trust...Because of You." Hero
సి. తిప్పయ్య హీరో షోరూం వారి 40 వార్షికోత్సవ శుభాకాంక్షలు
సి. తిప్పయ్య హీరో అనంతపురం 40 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ ప్రత్యేక సందర్భంలో, మా మీద నమ్మకం ఉంచిన ప్రతి కస్టమర్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

ప్రతి బైక్ కొనుగోలుపై చిరుకానుక
ఈ ఆఫర్ 16-11-2025 నుండి 26-11-2025 వరకు
C. THIPPAIAH MOTORS
ANANTAPUR: Door No. 13, 3/314, Railway Feeder Rd, Near Sri Kantam Circle, ANANTAPUR.
ANANTAPUR SURE: Bellary Road, ANANTAPUR
DHARMAVARAM: Bangalore Road, Opp. Devi Nursing Home Near AR Convention Hall, DHARMAVARAM
టోల్ ఫ్రీ నెం.: అనంతపురము: 9289922764, ధర్మవరం: 9182174069, ఫోన్: 9701406282

విద్యుత్తు తీగల కత్తిరింపు కేసులో నిందితుడి అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐదు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏఎంసీ వార్డులో విద్యుత్తు తీగలు కత్తిరించి, చోరీ చేసిన కేసులో నిందితున్ని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 10న రాత్రి 10 గంటల సమయంలో సర్వజన ఆసుపత్రిలోని ఏఎంసీ వార్డులో విద్యుత్తు వైర్లు కత్తిరించగా సరఫరా ఆగిపోయిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం టూటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు చోరీకి పాల్పడింది నగరంలోని స్టాలిన్ నగర్‌కు చెందిన పేరపాగు అనిల్‌జోషిగా గుర్తించారు. ఇతడు గతంలో చిన్నపాటి చోరీలకు పాల్పడ్డాడు. విద్యుత్తు తీగలను కత్తిరించి వాటిలోని రాగి, అల్యూమినియం తీగలను విక్రయించి వ్యసనాలు తీర్చుకునేవాడు. ఆసుపత్రిలో సైతం ఇప్పటికే రెండు దఫాలుగా ఇలాంటి చోరీలకు పాల్పడ్డాడు. మూడో దఫా చోరీకి వచ్చి దొరికిపోయాడు. పోలీసులు శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి జిల్లా కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

నేరస్తుడిని చూపుతున్న సీఐ శ్రీకాంత్, సిబ్బంది

భారత మహిళా క్రికెట్ జట్టు సహాయ శిక్షకుడికి సన్మానం

సత్కారం అందుకున్న క్రాంతితో పవన్‌గౌడ్ తదితరులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: భారత మహిళా క్రికెట్ జట్టుకు బౌలింగ్, త్రోయింగ్, ఫిట్‌నెస్‌పై శిక్షణ ఇస్తున్న సహాయ శిక్షకుడు క్రాంతి గుంతకల్లుకు పట్టణవాసి కావడం గర్వకారణమని క్రికెట్ క్రీడాకారుడు, తెదేపా బీసీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌గౌడ్, రంజీ క్రీడాకారుడు గులాం ఖాదిర్ అన్నారు. వారు శుక్రవారం క్రాంతిని ఇండియన్ పాఠశాలలో ఘనంగా సత్కరించి మాట్లాడారు. జట్టు సభ్యులకు ఇచ్చిన శిక్షణలో క్రాంతి తనవంతు పాత్ర పోషించారని, ఆసియా, ప్రపంచ కప్‌లు కైవసమవడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాన శిక్షకులకు ఆయన సహాయకారిగా ఉన్నట్లు తమకు ఇప్పుడే తెలిసిందన్నారు. రైల్వే క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించిన సమయంలో క్రాంతి తన జట్టులో ఆడినందుకు నేడు ఎంతో గర్వంగా ఉందని పవన్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పులువురు క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

భార్యను నరికి చంపిన కేసులో..

ముగ్గురిపై కేసు నమోదు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: రెండు రోజుల కిందట బెళుగుప్పలో భార్యను కొడవలితో దారుణంగా హత్యచేసిన ఘటన కేసుతో సంబంధం ఉన్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. మృతురాలి శాంతిని అదే గ్రామానికి చెందిన బోయ తిప్పేస్వామి(వైకాపా నేత, అలియాస్ పాల తిప్పేస్వామి) కొంత కాలంగా వేధించేవాడు. గురువారం ఆయన శాంతి ఇంటికెళ్లి బలత్కారానికి యత్నించగా ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న తిప్పేస్వామి కుమారుడు జయసింహ మృతురాలు శాంతి భర్త ఆంజనేయులకు ఫోన్‌చేసి 'నీ భార్యను హద్దుల్లో పెట్టుకోవాలని, సంసారాలు చెడిపోతున్నాయని, ఆమెను మమ్మల్ని చంపమంటావా? లేక నువ్వు చంపుతావా?' అంటూ రెచ్చగొట్టాడు. ఈ క్రమంలో విచక్షణ కోల్పోయిన ఆంజనేయులు ఇంటికి వెళ్లి భార్య శాంతితో గొడవపడి వేటకొడవలితో నరికి చంపాడు. ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న తిప్పేస్వామి, ఆయన కుమారుడు జయసింహతోపాటు ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు సీఐతోపాటు ఎస్సై శివ వివరించారు.

భార్య గొంతు కోసిన భర్తకు రిమాండ్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి గ్రామంలో అనుమానంతో భార్య రత్నమ్మ గొంతు కోసిన భర్త ఎర్రిస్వామిని 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి సీఐ హరినాథ్ తెలిపారు. ఈనెల 12న దంపతుల మధ్య గొడవ జరగడంతో ఆవేశానికి గురైన భర్త కత్తితో భార్య రత్నమ్మ గొంతు కోశాడు. తదుపరి భయంతో పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. శుక్రవారం శీబాయి బస్టాండ్ వద్ద నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి రాయదుర్గం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రమ్య 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించారని సీఐ పేర్కొన్నారు.

పోలీసుస్టేషన్ ఆవరణలో మహిళ ఆత్మహత్యాయత్నం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని మనస్తాపానికి గురైన ఓ మహిళ పురుగుమందు తాగి స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేసింది. బాధితురాలి కుటుంబసభ్యుల వివరాల మేరకు.. కదిరికి చెందిన మహిళా తమ బంధువైన సురేశ్ అనే వ్యక్తికి ఫోన్ చేసింది. ఈ విషయం నచ్చని అతని భార్య ఫోన్ చేసిన మహిళతో గొడవకు దిగింది. ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్‌కు చేరడంతో ఇద్దరికి సర్దిచెప్పి పంపించేశారు. అయితే సురేశ్ భార్య తన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి కాపురాన్ని నాశనం చేస్తోందంటూ బాధిత మహిళ శుక్రవారం సాయంత్రం కదిరిఅర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఫిర్యాదు తీసుకోవడం జాప్యం కావడంతో మనస్తాపానికి గురైన ఆమె స్టేషన్ ఆవరణలో పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ నారాయణరెడ్డి బాధితురాలిని పరామర్శించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేస్తామన్నారు.

పేలుడు పదార్థాల నిల్వపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన శివసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీ నిర్వాహకులపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచి పేలుడు జరిపేందుకు ప్రయత్నిస్తున్న వారి నుంచి కంప్రెషర్ ట్రాక్టర్, కేబుల్‌వైర్, డ్రిల్లింగ్ మిషన్‌తో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుని సాయిప్రణీత్‌రెడ్డి, శివగోవింద్‌రెడ్డి, చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సు.. 9 మందికి గాయాలు

దెబ్బతిన్న బస్సు

పెనుకొండ, న్యూస్‌టుడే: అనంతపురం నుంచి హిందూపురం వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు పెనుకొండ మండలంలోని కియా ఇండియా పరిశ్రమ సమీపంలో ముందు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొంది. ప్రమాదంలో బస్సులోని తొమ్మిది మంది గాయపడ్డారు. హిందూపురం పరిధిలోని చౌళూరు గ్రామసచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న వాణి, సోమందేపల్లి మండలంలోని చాలకూరు సచివాలయ సర్వేయర్ మహిత, పెనుకొండ మండల వనరుల కేంద్రంలో అకౌంటెంట్ ప్రసన్నకుమార్, కండక్టర్ మూర్తి సహా 9మంది గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను వెనుకనే వచ్చిన మరో బస్సులో పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. కియాస్టేషన్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించి, ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ప్రమాదసమయంలో 19మంది మహిళలు, 35మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు కండక్టర్ మూర్తి వివరించారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. విద్యార్థి దుర్మరణం

మరో ఇద్దరికి గాయాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి బాహ్యవలయ రహదారిపై సున్నపుగుట్టతండా సమీపంలో శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి షఫి(17) మృతిచెందాడు. మరో ఇద్దరు బాలురకు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు తెలిపిన మేరకు వివరాలిలా.. షఫి ఎంపీడీఓ కార్యాలయం వైపు నుంచి బేరిపల్లి వైపు వస్తున్న సమయంలో సున్నపుగుట్టతండా వద్ద ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొంది. ప్రమాదంలో షఫి తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వాహనంలో ఉన్న డానిష్ అలీఖాన్, మెహరున్ గాయపడ్డారు. స్థానికులు బాధితులను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన అలీఖాన్‌ను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు.

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

బీటీ రోడ్డు పనులకు భూమిపూజ

భూమి పూజ చేస్తున్న పాటిల్ మోహన్‌రెడ్డి, నాయకులు

డి.హీరేహాళ్: నాగలాపురం నుంచి తిమ్మలాపురం గ్రామాల మధ్య వంతెన, బీటీ రోడ్డు పనులకు శుక్రవారం తెదేపా మండల కన్వీనరు పాటిల్ మోహన్‌రెడ్డి, ఎంపీడీవో దాసనా యక్ భూమి పూజ చేశారు. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తమ్ముడు పాటిల్ సదాశివరెడ్డి, మండల తెదేపా తెలుగు యువత అధ్యక్షులు గోవిందు, కాంట్రాక్టర్ హనుమం తరెడ్డి, మాజీ సర్పంచులు తిమ్మయ్య, నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, హనుమంత పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం

సభ్యత్వాలు స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

శెట్టూరు, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం విష యంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. సభ్యత్వాల నమోదులో ఖైరేవు, చెర్లోపల్లి, యరబోరేపల్లి, లక్ష్మంపల్లి, కంబాలపల్లి, మాకొడికి పాఠశాలల ఉపాధ్యాయులను శుక్రవారం కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్టీయూ మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు మల్లికార్జునగౌడ, రామ్‌శేఖర్, మంజునాథ్, రాజశేర్ పాల్గొన్నారు. ● ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను వెంటనే పరిష్కారం చేసి పదోన్నతులు కల్పించాలని ఎస్టీయూ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, నాయకులు బాబ్జినాయక్, వెంకటేశ్, కాళిదాసు రాజు, సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

ద్వితీయ శ్రేణిగా అప్‌గ్రేడ్ చేస్తే పుష్కలంగా నిధులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రస్తుతం తృతీయ శ్రేణి మున్సిపాలిటీగా ఉన్న కళ్యాణ దుర్గంను ద్వితీయ శ్రేణిగా అప్‌గ్రేడ్ చేస్తే నిధులు ఎక్కువగా వస్తాయని, తద్వారా మరింత అభివృద్ధి చేసుకోవచ్చని మున్సిపల్ ఛైర్మన్ తిమ్మప్ప పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషనర్ వంశీకృష్ణభార్గవ అజెండాలోని అంశాలు చదివి వినిపించడంతో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ తిమ్మప్ప

నీటి పంపింగులో నిర్లక్ష్యం!

ఒక మోటార్‌తోనే కొనసాగుతున్న నీటి పంపింగు

న్యూస్‌టుడే, ఉరవకొండ

ఉరవకొండ మండలం నింబగల్లు వద్ద ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఎస్ ట్యాంకుల్లోకి నీటి పంపింగు చేయడంలో గత కొన్ని రోజు లుగా సంబంధిత అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపి స్తోంది. ఇక్కడ మూడు ట్యాంకులు ఉండగా పెద్ద ట్యాంకు సామర్థ్యం 15 అడుగులు కాగా, ప్రస్తుతం 12 అడుగులు ఉన్నాయి. బండల ట్యాంకులో 6 మీటర్లకు గాను 3 మీటర్లు, చిన్న ట్యాంకులో 4 మీటర్లకు 2 మీటర్ల మాత్రమే నిల్వ ఉంది. మిగతా నిల్వను నింపడంలో అధికారులు సరైన దృష్టి పెట్టడం లేదు. ఇక్కడికి హెచ్చెల్సీ నుంచి ఏడు మోటార్లతో పంపింగు జరుగాలి. కాని కొన్నాళ్లుగా ఒక మోటార్‌తోనే ఆ ప్రక్రియ

● ఏడింటికిగాను పనిచేసేది ఒకటే మోటారు

సాగుతోంది. మిగతా మోటార్లలో చిన్న చిన్న సాంకేతిక సమ స్యలు రాగా, వాటికి సకాలంలో తగిన మరమ్మతులు చేయిం చక పోవడంతోనే ఈ సమస్య తలెత్తినట్లు తెలిసింది.

అధికారుల్లో సమన్వయ లోపం

హెచ్చెల్సీకి నీటి సరఫరా పైనుంచి బంద్ అయితే పంపిం గుకు అవకాశం ఉండదు. ఇది ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలిసినా.. ఎందుకు చొరవ చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. నిర్లక్ష్యం అలాగే కొనసాగితే వేసవిలో నీటి ఎదుర్కో వాల్సి ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల మధ్య సమన్వయం లేక పోవడం తోనే నీటి పంపింగు సాఫీగా సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మోటార్లలో సమస్యలు వచ్చాక మరమ్మతు చేయిం చకపోవడానికి ఇదే కారణమని తెలుస్తోంది. ప్రజా ప్రయోజ నాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి పంపింగు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఎనిమిది గ్రామాలకు ఇక్కట్లు

ఉరవకొండ పట్టణంతో పాటు రాయంపల్లి, నింబగల్లు, నెరమెట్ల, వెలిగొండ, బూదగవి, వ్యాసా పురం, రేణుమాకులపల్లి గ్రామాలకు ఈ ఎస్ఎస్ ట్యాంకుల్లోని నీరే దిక్కు. పట్టణానికి పీఏబీఆర్ నుంచి నీరు వచ్చినా, గ్రామాలకు అలాంటి ప్రత్యా మ్నాయ సదుపాయం లేదు. ఇక్కడి నుంచి రోజుకు కనీసం 18లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తే ఆయా గ్రామాల్లో నీటి లభ్యత ఉంటుంది. పంపింగు ఉన్నా, లేకున్నా గ్రామాలకు నీటి సర ఫరా మాత్రం రోజూ ఉండాల్సిందే. ఎస్ఎస్ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపకపోతే వేస విలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేశ్‌బాబును 'న్యూస్‌టుడే' చరవాణిలో వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

కుంగిన దారి... ప్రమాదకర ప్రయాణం

కణేకల్లు మండలంలోని బెణికల్లు వంక వద్ద దారి కుంగిపోయి ప్రమాదకరంగా రంధ్రం ఏర్పడింది. దీంతో వాహనాలు బెణి కల్లు, సీతారామనగర్ క్యాంపు, గోనేహాళ గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదానికి సూచికగా స్థానికులు ముళ్ల కంపలు పాతి రాళ్లు అడ్డుగా పెట్టారు. దీనిపై ర.భ డీఈఈ రవిశంకరరెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లా డుతూ పరిశీలించి రాకపోకలకు ఇబ్బందులే కుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కణేకల్లు

స్తంభం వేశారు.. తీగలు మరిచారు!

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పలు నివాసాల ఎదుట ఉన్న ఇనుప విద్యుత్తు స్తంభాల స్థానంలో సిమెం టువి ఏర్పాటు చేసినా.. వాటికి తీగలు లాగడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తు న్నారు. కొన్ని నెలలుగా ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో స్తంభాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకో వాలని కాలనీవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

దుర్గంలో రెపరెపలాడిన పసుపు జెండాలు

ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, నాయకులు

రాయదుర్గం (గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివా సులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం 74ఉడేగోళం గ్రామంలోని మద్దనేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నియోజక వర్గ పార్టీ పట్టణ, మండల అధ్య క్షులు, క్లస్టర్, కోయూనిట్ ఇన్‌ఛా ర్జిల, బీఎల్ఏలు, గ్రామ, వార్డు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ద్విచక్ర వాహనాల్లో తెదేపా శ్రేణులు పసుపు పచ్చని జెండాలతో శాంతినగర్, వినాయక సర్కిల్, బస్టాండు, లక్ష్మీ బజార్ మీదుగా ర్యాలీగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన తెదేపా కార్యవర్గ సభ్యులతో కాలవ ప్రమాణ స్వీకారం చేయించారు. రాయదుర్గం పట్టణ తెదేపా నూతన అధ్యక్షుడిగా బండి క్రిష్ణ మూర్తి(దిన్న), కణేకల్లు మండల కన్వీనర్‌గా వన్నారెడ్డి(యర్రగుంట), డి.హీరేహాళ్ మండల కన్వీనర్‌గా కాదలూరు మోహన్‌రెడ్డి, గుమ్మఘట్ట మండల కన్వీనర్‌గా కలుగోడు నన్నన్న ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకుడు కాలవ భరత్, రాయదుర్గం ఆర్ఎంసీ ఛైర్మన్ హనుమంతరెడ్డి, పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు రాజు, నాయకులు హనుమంతు, గిరి మల్లప్ప, లాలుస్వామి, బలరామిరెడ్డి, రాజు, పురుషోత్తం, వెంకటేశులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

బ్యాడ్మింటన్‌లో అవార్డుతో ఆర్ట్స్ కళాశాల జట్టు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: విద్యా ర్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకో వాలని 'ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు' అధ్యక్షుడు బద్దెనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం కరణం చిక్కప్ప పాఠశాల ప్రాంగణంలో నిర్వ హించిన క్రీడాపోటీల ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లా డారు. విజేతలకు అతిథులు బహు మతులు అందజేశారు. బ్యాడ్మింటన్‌లో విజేతగా అనంతపురం డిగ్రీ కళాశాల, ధర్మవరం ఎస్ఎస్‌బీఎన్ జట్టు నిలిచాయి. బాస్కెట్ బాల్ పోటీల్లో ఎస్ఎస్‌బీఎన్ జట్టు విజేత, ద్వితీయ అనంతపురం డిగ్రీ కళాశాల నిలిచాయి. కబడ్డీలో ఆర్ట్స్ అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళా శాల విజేతగా, శ్రీవాణి డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్ర మంలో పిన్సిపల్ హర్షలత, బద్దెనా యక్, జెస్సీ, పీడీలు జయరామప్ప, శ్రీరాములు, ప్రశాంత్‌కుమార్, ప్రసాద్, అంజి, సురేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు శ్రీధర్, రవికుమార్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా ట్యాంకు

విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామం సాయి కాలనీలో కొన్ని నెలలుగా తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ట్యాంకు నుంచి నీరు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి మినీ ట్యాంకును వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజ లకు తాగునీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, విడపనకల్లు

చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు

ఉరవకొండ: రేణుమాకులపల్లిలో ఉపాధ్యాయుడు ముద్దలాపురం నాగరాజు పంపిణీ చేసిన స్టీల్ వాటర్ బాటిల్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పిల్లలను తల్లిదండ్రులు ఉన్న తంగా చదివించడం తోనే వారికి ఉత్తమ భవిష్యత్తు సాధ్యం అవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఉరవ కొండ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. ఎంపీడీవో రవిప్రసాద్ కేకు కోసి పంపిణీ చేశారు. రేణుమాకులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ముద్దలా పురం నాగరాజు పాఠశాలలోని 163 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు.

సన్మానం పొందిన అధికారితో సిబ్బంది

పదోన్నతి అధికారికి.. సన్మానం

కుందుర్పి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల ఎంపీడీఓగా పదోన్నతిపై వెళ్తున్న కుందుర్పి డిప్యూటీ ఎంపీ డీఓను హరికృష్ణ బాలాజీని శుక్రవారం ఇన్‌ఛార్జి ఎంపీడీఓ లక్ష్మీశం కర్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు.

లక్ష్యం కోసం శ్రమించాలి

మాట్లాడుతున్న జడ్జి రమ్య

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదు వుకునే వయసు నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కోసం నిత్యం శ్రమించాలని జడ్జి రమ్య అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాధాకృష్ణ మున్సి పల్ ఉన్నత పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్నారులు చెడు స్నేహాలు చేయరాదని, తల్లిదండ్రులకు గుర్తింపు తీసు కురావాలని తెలిపారు. బాలల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని సూచిం చారు. అనంతరం బాలల చట్టా లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు తిమ్మరాజు, న్యాయ వాది రవిచంద్ర, ఎంఈవో-2 వెంకటరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి అధినాయకులు

✤ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్ టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్రా నికి పెట్టుబడులు తీసుకొచ్చి అభి వృద్ధికి కృషి చేస్తోందని, పార్టీకి కార్యకర్తలే అధినాయకులని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజావేది కలో మున్సిపాలిటీ, మండల, గ్రామ, వార్డు కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు, క్లస్టర్లు, యూనిట్ ఇన్‌ఛార్జుల ప్రమాణ స్వీకారంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తున్నారని, వారికి నామి నేటెడ్, పార్టీలు సముచిత పదవులు త్వరలో ఇవ్వబోతున్నారని చెప్పారు. ప్రజావేదికలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జా తీయ బాలల హక్కుల వారోత్స వాల గోడప్రతులు విడుదల చేశారు. 43 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. కార్య క్రమంలో పార్టీ పరి శీలకులు నాగేశ్వర యాదవ్, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొ న్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అల్లుకున్న నిర్లక్ష్యం

డి.హీరేహాళ్ ఎస్సీ కాలనీ నుంచి హిర్దెహాళ్ వెళ్లే దారిలో రోడ్డు సమీ పంలోని నియంత్రికకు పచ్చని తీగ అల్లుకుని ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతం నుంచే నిత్యం రాకపోకలు సాగిస్తున్న విద్యుత్తు అధికారులు దీనిని మాత్రం పట్టించుకోవడం లేదు. దీని వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందో ళన చెందుతున్నారు. అంతేకాకుండా నియంత్రిక చేతికి అందే ఎత్తు లోనే ఉంది. చిన్నారులు ఆడుకొంటూ అటుగా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

మధుమేహంపై అవగాహన అవసరం

ఉరవకొండ: మానసిక సమస్యలు, ఒత్తిడుల కారణంగా మధుమేహం బారిన పడే వారి సంఖ్య పెరుగుతోం దని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వేదమూర్తి, రీజియన్ ఛైర్మన్ గణేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్ర వారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన రక్తపరీక్షల శిబిరంలో వారు మాట్లా డారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యుడు విశ్వనాథ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎంసీ నాగభూషణ, సత్యన్న, నాగేశ్వర రావు, జాబీర్, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

అంగన్‌వాడీల విలీనం రద్దు చేయాలి

కుందుర్పి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో విలీన నిర్ణయాన్ని రద్దు చేయాలని కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం గ్రామ సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. తద్వారా చిన్నారులు, బాలిం తలు, గర్భినులు అవస్థలు పడతారన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్య కర్తలు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

ఇద్దరు మట్కా నిర్వాహకుల అరెస్టు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం కొనకొండ్ల శివారులో మట్కా నిర్వహిస్తున్న దూదేకుల హుశేన్‌పీరా, ఆనంద్‌లను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.11,200 వేలు స్వాధీనం చేసు కున్నట్లు ఎస్సై నాగస్వామి పేర్కొన్నారు.

'ఆధారాల్లేని ఆరోపణలు తగవు'

ఉరవకొండ, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ జరి గిందని కూటమి ప్రభుత్వం ఆధారాల్లేని ఆరోపణలు చేస్తోందని వైకాపా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆరోపిం చారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఓ ప్రకటన విడు దల చేశారు. వైకాపా నాయకులపై కక్షసాధింపునకు కుట్ర చేస్తున్నారని వాపోయారు.

మూడు చక్రాల సైకిల్ అందజేత

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నడవలేని స్థితిలో ఉన్నా.. ఇతరుల సాయంతో పాలవాయి పాఠ శాలకు వస్తున్న 9వ తరగతి విద్యార్థిని వనజ స్థితిని గుర్తించిన 'ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు' ఛైర్మన్ బద్దే నాయక్ ఆమెకు శుక్రవారం మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. హెచ్ఎం వెంకటేశులు, ట్రస్టు వైస్ ఛైర్మన్ సురేష్‌కుమార్, సభ్యులు తిప్పేస్వామి, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిహార్‌లో ఎన్డీఏ గెలుపుపై సంబరాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: బిహార్ శాసనసభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ విజయం సాధించిన సంద ర్భంగా రాయదుర్గం పట్టణంలోని వినాయక కూడ లిలో భాజపా కౌన్సిలర్లు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మున్సిపల్ కౌన్సిలర్లు డిష్ గోవిందు, వన్నూరప్ప, షబ్బీర్, ఆపార్టీ నాయకుడు ఏటూరి మహేష్ పాల్గొన్నారు.

శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ శుభ్ర తపై శ్రద్ధ పెట్టాలని జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు పేర్కొన్నారు. శుక్రవారం గుమ్మఘట్ట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి, భూపస ముద్రం, కేజీబీవీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఏఎంఓ గిరి ధర్‌రెడ్డి, వైద్యాధికారి రామ్‌కిషోర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్, కస్తూర్బా ఎస్ఓ షభానా బేగం, హెల్త్ సూపర్‌వైజర్ శాంత కుమారి పాల్గొన్నారు.

మఠం ఆస్తులను పరిరక్షించండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: కరిబసవస్వామి మఠానికి తుంకూరు శాఖ మఠం పరిధిలోని ఆస్తులను పరిరక్షిం చాలని నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘం కార్య దర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్, అధ్యక్షుడు నాగనగౌడ్ శుక్ర వారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

విడపనకల్లు ఎంపీడీఓగా రాధాకృష్ణ

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు ఎంపీడీఓగా చల్లా రాధాకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కూడేరు డిప్యూటి ఎంపీడీఓగా పనిచేస్తూ ప్రమోషన్‌పై విడపనకల్లు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు.

విద్యార్థినులకు బహుమతుల అందజేత

కంబదూరు, న్యూస్‌టుడే: 'చదవాలి.. ఆడపిల్లలు ఎద గాలి' అనే వ్యాసరచన పరీక్షలో ప్రతిభ కనపరిచిన కంబ దూరుకు చెందిన నలుగురు విద్యార్థినులు అనూరాధ, దీప్తి, బేబి, నేహాలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు శుక్రవారం ప్రజావేదికలో బహుమతులు అందించారు. సీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్లు పద్మజ, సుశీలమ్మ పాల్గొన్నారు.

నేడు ఏఎంసీకి సీసీఓఎఫ్ యశోదాబాయి

రాయదుర్గం గ్రామీణం: ఓబుళాపురం ఓఎంసీ గనుల ప్రాంతంలో శనివారం అనంతపురం అటవీ శాఖ సర్కిల్ కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు(ఐఎఫ్ఎస్) అధికారిణి యశోదాబాయి పర్యటించనున్నారు.

'అభ్యంతరాలుంటే తెలియజేయాలి'

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం పాత కడలకుంటలో ఎంపీడీఓ శివాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం గ్రామసభ కొనసాగింది. ప్రతి ఒక్కరు ఆస్తులకు సంబంధిచి అభ్యంతరాలు తెలియజేయాలని అధికారులు పేర్కొన్నారు. పలువురికి నోటీసులు, ఆస్తి మ్యాపులను సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో గుంతకల్ డివిజన్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఉప ఎంపీడీఓ దామోదర్ రెడ్డి, సర్వేటీం సభ్యులు, సర్పంచి సందీప్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బాలల దినోత్సవం వేడుకగా జరుపుకొ న్నారు. పలు పాఠశాలలో విద్యార్థులు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళి అర్పించారు. నెహ్రూ గొప్పతనం, ఔన్నత్యం గురించి దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచే శారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు, మిటాయిలు పంచిపె ట్టారు. **- న్యూస్‌టుడే బృందం**

కళ్యాణదుర్గం 'చిల్డ్రన్స్ డే' అంగ్ల అక్షరాల్లో..

రాయదుర్గంలో ఉత్సవాలను ప్రారంభిస్తూ...

ఉరవకొండలో విద్యార్థుల విన్యాసం

పంట వివరాలు సక్రమంగా ఉండాలి: జేడీఏ

మాట్లాడుతున్న జేడీఏ ఉమామహేశ్వరమ్మ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటల వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్ర వారం ఏడీఏ యల్లప్ప, ఏవో శ్రావణ్‌కుమార్‌తో కలిసి మండలంలోని బోరంపల్లి రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సంద ర్భంగా ఆమె మాట్లాడారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రభుత్వ రాయితీలు, పంట సాగులో డ్రిప్ పరికరాలు వాడకంతో అధిక దిగుబడులు సాధించొచ్చని రైతులకు తెలి యజేయాల్సిన బాధ్యత మీదేనని వ్యవసాయ శాఖ జేడీఏ ఉమామహే శ్వరమ్మ, ఏపీఎంఐపీ ప్రాజెక్టు అసిస్టెంట్ డైరెక్టర్ ధనుంజయ శుక్ర వారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఏడీఏ యల్లప్ప, ఉద్యానవన అధికారులు కృష్ణ తేజ, గౌసియా, ఎంఐఏవో ఏరియా అధికారి మల్లేష్, ఏవోలు, కంపెనీ ప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: పాల వెంకటాపురంలో నిర్మాణం చేపట్టిన శ్రీకొల్లాపురమ్మ ఆలయంలో శుక్రవారం దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆల యంపై గోపుర కలశస్థాపన, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు దేవి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి రూ.50 వేలు అందజేశారు.

బ్రహ్మసముద్రం: కోనాపురంలోని శ్రీవీ రబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఎదుట ధ్వజస్తంభ, గోపుర కలశ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆరూఢ చన్నమల్లప్ప స్వామి మఠాధిపతి స్వామి వారు శాస్త్రోతకంగా పూజలు చేశారు.

కుందుర్పి: మండ్లి సాగనీటి చెరువు కట్టపై మల్లప్ప ఆలయ సమీపంలో శుక్ర వారం నాగుల విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. కుందుర్పి ఆలయాల దర్మకర్త సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు.

రాయదుర్గం పట్టణం: కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2006-09, 2009-11 పూర్వ విద్యార్థులు శుక్రవారం సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ కార్యదర్శి బసవ రాజు, విశ్రాంత ప్రిన్సిపల్ రఘురామ మూర్తి, పూర్వ విద్యార్థులు సుమంగళి, రమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

రాయదుర్గం: శ్రీకల్కి భగవాన్ ఆల యంలో శ్రీప్రమోద దాసాజీ ఆధ్వర్యంలో పరంజ్యోతి విగ్రహ ప్రతిష్ఠ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సతీ మణి కాలవ విజయలక్ష్మి పాల్గొన్నారు.

వంతెన శిథిలం... నిలిచిన రాకపోకలు

వంతెన కుంగిపోయింది ఇలా..

ఉరవకొండ, విడపనకల్లు, న్యూస్‌టుడే: ఉరవ కొండ- బొమ్మనహాల్ రహదారిలో విడపనకల్లు మండలం పాల్తూరు వద్ద పెద్ద వంకపై వంతెన శిథిల దశకు చేరుకుంది. అధికారులు అప్పుడ ప్పుడు వంతెనపై ఎర్ర మట్టిని వేసి, మమ అని పించారు. శిథిల వంతెనపై ఎదురుగా వాహనం ఎదురైతే పెద్ద ప్రమాదాన్ని చవి చూడాల్సి వస్తుం దని ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను శుక్రవారం నుంచి నిలిపివేశారు. దీంతో పలు గ్రామాల ప్రజలు, విద్యార్థులకు తీవ్ర ఇక్కట్లు ఎదురవనున్నాయి. విద్యార్థులు విద్యాలయాలకు, ప్రజలకు ఏ చిన్న అవసరం ఉన్నా ఉరవకొండకు వస్తుంటారు. అధికారులు ప్రత్యామ్నాయంగా బస్సులను మల్లాపురం మీదుగా తిప్పినా వారికి అనుకూలంగా లేని పరిస్థితి. ఇక ఇతర ప్రైవేటు ఆ వాహనాలు వంతెన మీదుగా వస్తున్నా.. వాటిలోని జనం వంతెన వద్ద దిగి తరువాత తిరిగి వాహనాల్లో ఎక్కుతున్నారు. జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి శిథిల వంతెనకు పటిష్ఠంగా మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ డీఈఈ బాలకాటమయ్య 'న్యూస్‌టుడే'తో మాట్లా డుతూ కొత్త వంతెన నిర్మాణానికి రూ.1.6 కోట్లు మంజూరయ్యాని, నీటి ప్రవాహం తగ్గగానే పనులు చేపడతామన్నారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

కొత్త భవనాన్ని సద్వినియోగం చేసుకోండి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: కొత్త భవనాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తహసీల్దారు ఉషారాణి సూచించారు. పెద్దవడుగూరు వీఆర్వోల ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంతో కష్టపడి కట్టుకున్న భవనంలో ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగించేలా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు రామేశ్వరరెడ్డి, లక్ష్మీపతి, అనిల్, రాజేష్, సుంకన్న, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, మండల సంఘం నాయకుడు నారాయణస్వామి, సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, రంగన్న, రాముడు, కిరణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఈ-పంట వివరాలు

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: ఈ నెల 16 వరకు రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు వ్యవసాయ అధికారి అనీష్ తెలిపారు. ఆయన శుక్రవారం ఇక్కడ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఆ వివరాలను రైతులు సరిచూసుకుని, ఏవైనా తప్పులుంటే తమ దృష్టికి తెస్తే సరిదిద్దుతామన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి అన్ని సర్వే నంబర్లను ఈ-పంట నమోదులోకి తేవడం జరిందని ఏఓ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ జాబితా రైతు సేవా కేంద్రాల్లో ఉందని, రైతులు వివరాలు సరిచూసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లు-కసాపురం రోడ్డుపై గుంతలు పడ్డాయి. -యల్లప్ప, ప్రయాణికుడు
సమాధానం: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. -సత్యనారాయణ, డీఈ, గుంతకల్లు పురపాలక సంఘం
సమస్య: పురపాలిక కూరగాయల మార్కెట్ మెయిన్ రోడ్డు, నగల దుకాణాలు వెళ్లే దారిలో కల్వర్టు దగ్గర సిమెంటు పెచ్చులూడాయి. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. -చంద్ర, వాహనచోదకుడు
సమాధానం: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. -హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమకూరిన కొత్త అద్దాలు

పుట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కడవకల్లు గ్రామ సచివాలయ కార్యాలయ అద్దాలు పగిలిపోయాయి. దీనిపై ఈనాడులో 4న 'పగిలిన గ్రామ సచివాలయం అద్దాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన గ్రామ సర్పంచి రామాంజనేయులు వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించడంతో సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పేదల సొమ్ము నాయకుల పరం

◆ రూ.7కోట్లు స్వాహా చేసిన వైనం ◆ ఇళ్లు, స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇళ్లను తొలగించి కొత్తగా వేసిన పునాదులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పురపాలిక పరిధిలో నిరుపేదల సొంతింటి కల కొందరు నాయకుల అవినీతితో నెరవేరకుండా పోయింది. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులను పెద్దఎత్తున స్వాహా చేసి పేదలకు తీరని అన్యాయం చేశారు. ఈ సొమ్ముతో అవినీతిపరుల్లో కొందరు భవనాలు నిర్మించుకోగా మరికొందరు వాహనాలను కొనుగోలు చేసి కులాసాగా తిరుగుతున్నారు. మరోవైపు పేదలు తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటూ గృహ నిర్మాణ సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు అందజేయగా, అధికారులు కంప్యూటర్లలో వారి వివరాలు పరిశీలించి మీ పేరిట ఇల్లు ఉందని చెబుతున్నారు. తిరిగి ఇల్లు మంజూరు చేయలేమని చెబుతుంటే లబ్ధిదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

ఇదీ సంగతి: ఇందిరమ్మ పథకం కింద గుంతకల్లు పట్టణానికి సమీపంలోని దోనిముక్కల గ్రామం వద్ద అప్పటి ప్రభుత్వం 2007లో 5వేలమందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది. ఆవాసాల నిర్మాణానికి ఒక్కింటికి రూ.40వేలు కేటాయించింది. ఇళ్ల నిర్మాణాలకు కొందరు నాయకులు, బినామీ గుత్తేదారులు జోరుగా బిల్లులు పెట్టి రూ.7కోట్ల వరకు స్వాహా చేశారు. దాదాపు 2వేల ఇళ్లకు కేటాయించిన సొమ్ము దుర్వినియోగమైంది. నాయకులు, గుత్తేదారులు ఇళ్లను నిర్మించకుండానే కొంత, నాసిరకం పునాదులు, గోడలతో మిగిలింది దిగమింగారు. తర్వాత కబ్జాదారులు రంగంలోకి దిగి ఇళ్ల పునాదులు, గోడలను పడగొట్టి చదునుచేసి, స్థలాలను ఆక్రమించుకున్నారు. కొందరు విక్రయించగా, మరికొందరు అట్టిపెట్టుకున్నారు. ఈ తతంగం ఇప్పటికీ కొనసాగుతోంది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరిగిన అవినీతి, ఆన్‌లైన్‌లో పొందుపర్చిన అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళతాం. రికార్డుల్లో నమోదవడంతో కొత్తగా ఇళ్లను మంజూరు చేయడం కుదరదు. ఆన్‌లైన్‌లో ఆ వివరాలు తొలగించి, బాధితులకు తిరిగి స్థలాలు కేటాయించి ఇళ్లను నిర్మించాలి. దీనిపై రాష్ట్ర అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. **-నయీం అహమ్మద్, మున్సిపల్ కమిషనర్**

పట్టాల రూపంలో కైవసం: అనంతరం జగనన్న ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి వైకాపా ప్రభుత్వ హయాంలో అధికారులు ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలను ఆక్రమించిన వారికే పట్టాలిచ్చారు. నిజానికి మొదట్లో పేదలకిచ్చిన ఇందిరమ్మ ఇళ్లను 3వేల మంది మాత్రమే నిర్మించుకోగా, 2వేల ఇళ్ల ఆధారాలు లేకుండా పోయాయి. కొంతమంది ఇందిరమ్మ లబ్ధిదారులు తమ ఇళ్లను ఆక్రమిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆన్‌లైన్‌లో ఇళ్లను నిర్మించినట్లు నమోదు కావడంతో మరి కొందరు ఏ పథకం కింద పక్కా ఇళ్లు పొందలేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ గతంలో మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆమోదించినా ఉపయోగం లేకుండాపోయింది. ఇదే అదనుగా అక్రమార్కులు ఆయా స్థలాల్లో పునాదులు వేయడం గమనార్హం.

చేతకాకపోతే సెలవుల్లో వెళ్లిపోండి

అధికారులపై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆగ్రహం

వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

నార్పల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడం చేతకాకుంటే అధికారులు సెలవులు పెట్టి వెళ్లిపోవాలని, వారి స్థానంలో కొత్త వారు వస్తారని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆర్డీవో కేశవనాయుడితో కలిసి హాజరైన ఎమ్మెల్యే ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. నార్పల మేజర్ పంచాయతీ వాసులు గ్రామాల్లో వీధిదీపాలు లేవని, మురుగు కాలవల నిర్వహణ అధ్వానంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శి శ్యామలతో మాట్లాడి ఎందుకు పరిష్కరించలేదని నిలదీశారు. పద్ధతి మార్చుకోవాలని, ప్రతి వారం పారిశుద్ధ్య పనులు చేయించాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దివ్యాంగులు మండల సమాఖ్య కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం ఇచ్చారు. మొత్తం 106 అర్జీలు వచ్చాయని, వాటిలో ఎక్కువగా ఇంటి స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఉన్నట్లు ఎంపీడీవో మమత తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు అరుణకుమారి, తెదేపా నాయకులు వెంకటనరసానాయుడు, ఎర్రినాగప్ప తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్య పరికరాలపై అవగాహన

పుట్లూరు (యల్లనూరు), న్యూస్‌టుడే: మండలంలో సాగవుతున్న ఉద్యానవన పంటలకు రైతులు బిందు సేద్య పరికరాలు అమర్చుకునేలా అవగాహన కల్పించాలని ఏపీడీ ధనుంజయ సూచించారు. ఆయన శుక్రవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. పది ఎకరాల్లోపు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ కర్షకులకు వంద శాతం రాయితీతో పరికరాలు లభిస్తాయన్నారు. అవసరమైన అన్నదాతలు ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తులు చేసుకునేలా చూడాలన్నారు. సమావేశానికి యల్లనూరు హెచ్ఓ నెట్టికంటయ్య, ఉద్యాన విస్తరణాధికారి రామాంజనేయులు, బిందు సేద్య కంపెనీలు, ఎఫ్‌సీఓలు, సిబ్బంది హాజరయ్యారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపల్లి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గమనించి తమకు సమాచారం ఇచ్చారన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి ఆరా తీయగా, ఆ ప్రాంతంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తి మృతి చెందినట్లు తేలిందన్నారు. మృతుడికి దాదాపు 40 ఏళ్లు ఉంటాయని, వివరాలు తెలియరాలేదని, విచారిస్తున్నట్లు చెప్పారు.

వీఆర్వోపై ఆగంతుకుల దాడి

తాడిపత్రి: తాడపత్రి మండలం భోగసముద్రం వీఆర్వో రామాంజనేయులుపై ఆగంతుకులు దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సజ్జలదిన్నె-ఆలూరు రోడ్డులో వెళుతున్న రామాంజనేయులను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి గుత్తికి ఎలా వెళ్లాలని అడిగి, హఠాత్తుగా దాడిచేసి పరారైనట్లు చెప్పారు. బాధితుడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివగంగాధర్‌రెడ్డి వెల్లడించారు.

మహిళ మెడలో తాళిబొట్టు చోరీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఓ మహిళ మెడ నుంచి మూడు తులాల బంగారు తాళిబొట్టును దుండగుడు లాక్కెళిన ఘటన శుక్రవారం రాత్రి కసాపురంలో జరిగింది. నెట్టికంటి ఆలయం దగ్గర వాసవీ సత్రం వద్ద కావలి నాగమ్మ అనే మహిళ కిరాణా దుకాణం నిర్వహిస్తుంది. రాత్రి 7గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వాటర్ ప్యాకెట్లు కావాలని ఆమెను అడిగాడు. ఇవ్వడానికి ఆమె వెనుకకు తిరగ్గా మెడలోని తాళిబొట్టు గొలుసు లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జయరాం అన్నారు. ఆయన శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం'లో పాల్గొని మాట్లాడారు. ప్రజలు సామూహిక, వ్యక్తిగత సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి వీలైతే అక్కడే పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ, మున్సిపల్, గృహనిర్మాణ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువ వస్తున్నాయన్నారు. పలువురు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని, గృహాలను నిర్మించి ఇవ్వాలని, స్థలాలకు పట్టాలు మంజూరు చేయించాలని కోరారన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు మస్తానప్ప, నాయకులు సద్దాం, ఫజులు, వీరేశ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుడితో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జయరాం

రైతుల శ్రేయస్సుకు పాటుపడతాం

బాధ్యతలు స్వీకరిస్తున్న మహేష్‌నాయకుడు, రామకృష్ణ

నార్పల, న్యూస్‌టుడే: నార్పల సహకార సొసైటీ పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు మహేష్‌నాయుడు, డైరెక్టర్లు రామకృష్ణ, కుళ్లాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో వారు బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. అన్నదాతలకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించడానికి పాటుపడతామన్నారు. తమకు పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, తెదేపా నాయకులు నరసానాయుడు, కేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సోలార్ ఏర్పాటుతో విద్యుత్తు ఆదా

మాట్లాడుతున్న తలారి అరుణ

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలో ఎక్కడా లేనివిధంగా పురపాలిక నిర్మాణాలపై సోలార్ ఏర్పాటు చేసి విద్యుత్తు ఆదా చేస్తామని మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ తలారి అరుణ అన్నారు. పురపాలిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి భావితరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం సోలార్ పలకలు ఏర్పాటు చేసి పురపాలిక ఆదాయాన్ని ఆదా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్‌లో 16 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎస్టీపీ-2లో శుద్ధి చేసిన మురుగునీటిని అర్జాస్ ఉక్కుపరిశ్రమకు విక్రయించేందుకు 20 ఏళ్ల వరకు ఎంఓయూ, గాంధీకట్ట నుంచి నంద్యాల రోడ్డు వరకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, భూగర్భ మురుగునీటి కాలువల శుభ్రతకు ఆధునిక యంత్రాలు అద్దెకు తీసుకోవడం తదితర అంశాలు తీర్మానం చేసిన వాటిలో ఉన్నాయి. అనంతరం జేసీ ప్రభాకర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్సులో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, డీఈ రాంప్రసాద్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మధుమేహం ప్రమాదకరం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఆరోగ్యానికి ప్రమాదకారిగా మారుతున్న చక్కెర వ్యాధిని తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని బుక్కరాయసముద్రం ప్రభుత్వ వైద్యాధికారి స్వాతిలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాయామం చేయాలని, ఆహార నియంత్రణ పాటించాలని కోరారు.

గార్లదిన్నె గ్రామీణం: ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి దిలీప్‌కుమార్ మధుమేహం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామం తదితరాలపై గ్రామీణులకు అవగాహన కల్పించారు. ర్యాలీలో ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య, సూపర్‌వైజర్ విశ్వనాథ్, వైద్య సిబ్బంది అరుణ, శివమ్మ, గంగమ్మ, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: సమతుల ఆహారపు అలవాట్లతోనే చక్కెర వ్యాధి దూరమవుతుందని వైద్యాధికారి సజీవ్ అన్నారు. ప్రపంచ మధుమేహం దినోత్సవం పురస్కరించుకొని సత్యనారాయణపేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్ఆర్‌కే ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని పలు సూచనలు చేశారు. మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే చిన్న వయసు నుంచే మంచి ఆహారపు అలవాట్లు పాటించాలని విద్యార్థులకు సూచించారు.

వాడవాడలా ఘనంగా బాలల దినోత్సవం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చాచా నెహ్రూ మార్గంలో నడిచి గొప్పవారు కావాలని జిల్లా ఉప విద్యాధికారి మల్లారెడ్డి అన్నారు. వీరన్నపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి చాచా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాడిపత్రి, యాడికి, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణ పురపాలిక, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. యాడికిలోని పాఠశాలల్లో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

గుంతకల్లు: పట్టణంలోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైల్వే మహిళా సంక్షేమ సంస్థ నిర్వహిస్తున్న చందమామ స్కూల్‌లో చిన్నారులకు క్రీడా పోటీలు జరిపారు. విజేతలకు సంస్థ అధ్యక్షురాలు మమతాగుప్త బహుమతులు అందజేశారు. రోటరీ స్కూల్‌లో చిన్నారులకు కుర్చీలాట పోటీలు నిర్వహించారు.

గుత్తి: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని గుత్తి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్వేత అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆమె పాల్గొని నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

పుట్లూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు.

బుక్కరాయసముద్రం: స్థానిక కస్తూరిబా విద్యాలయంలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ సునీత హాజరై చాచా చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.

గార్లదిన్నె (గ్రామీణం), గార్లదిన్నె: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, గ్రంథాలయాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

గుంతకల్లు పట్టణం: పట్టణంలోని శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో బీకాం (కంప్యూటర్) చదువుతున్న విద్యార్థులు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమృతవర్షిణి అనాథాశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు.

తాడిపత్రి: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గుంతకల్లు: పిల్లలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మమతా గుప్తా తదితరులు

గుత్తి: మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్వేత

శిథిలావస్థలో దుకాణ సముదాయం

గుత్తి ఆర్ఎస్‌లోని పురపాలిక దుకాణ సముదాయం దుస్థితికి చేరింది. మెయిన్‌బజార్, పాత చెట్నేపల్లి పంచాయతీ కార్యాలయం వద్దనున్న దుకాణాల పైకప్పుల పెచ్చులూడి పడుతున్నాయి. కర్నూలు రోడ్డు, ప్రధాన వీధి, పత్తికొండ రోడ్డులో సుమారు 25 దుకాణాలు ఉన్నాయి. వర్షం వస్తే కారుతున్నాయి. ఇందులో కిరాణా, సెలూన్, హోటళ్లు, టీ కొట్టులు నిర్వహిస్తున్నారు. పురపాలిక అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని వ్యాపారులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుత్తి**

ఒరిగిన విద్యుత్తు స్తంభం

గుంతకల్లు పురపాలిక పరిధి సంతోషనగర్‌లో ఓ విద్యుత్తు స్తంభం ఒకవైపునకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఏ క్షణంలో పడుతుందోనని కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. దీనిపై పలుమార్లు విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాన్ని వెంటనే సరిచేయాలని లేదా కొత్తది వేయాలని కోరుతున్నారు. అదే కాలనీలో మరో విద్యుత్తు స్తంభం సీసీరోడ్డు మధ్యలో ఉంది. దాన్ని పక్కగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

రోడ్డుపై మురుగు పరుగు

గుత్తిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పత్తికొండ రోడ్డుపైకి మురుగు చేరుతోంది. కొత్తూరులోని కొన్ని ఇళ్ల నుంచి ఈ మురుగు నీరు వస్తోంది. రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వాహనాలు వెళ్లేటప్పుడు పాదచారులపై మురుగు నీరు చిందుతోంది. భరించలేని దుర్వాసకు తోడు దోమలు పెరిగిపోతున్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి రావాలంటే ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. పురపాలిక అధికారులు స్పందించి రోడ్డు పక్కగా మురుగు కాలువ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుత్తి**

పోలీస్‌స్టేషన్ నుంచి అంతర్రాష్ట్ర ఖైదీ పరారీ

కల్వకుర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర రిమాండ్ ఖైదీ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. నంద్యాల జిల్లాకు చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డిపై కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి. విచారణ నిమిత్తం 11న అనంతపురం జిల్లా జైలు నుంచి కల్వకుర్తి పోలీసులు కస్టడీకి తీసుకొని ఠాణాకు తెచ్చారు. 13న రాత్రి 10 గంటల ప్రాంతంలో ఖైదీ ఠాణాలోని మరుగుదొడ్డికి వెళ్లాడు. లోపల వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలు పగిలిపోయి ఉండటంతో పారిపోయాడు. ఖైదీ పరారీ విషయాన్ని పోలీసులు పైఅధికారుల దృష్టికి తెచ్చి, పట్టుకునేందుకు ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేశారు. నాగిరెడ్డిపై పరారీ కేసును శుక్రవారం నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

కట్టలు బలహీనం.. పట్టని వైనం

☛ ఏళ్లుగా మరమ్మతులు కరవు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు తాగు, సాగునీరు అందించే చెరువులు అధ్వానంగా తయారయ్యాయి. కట్టలపై ముళ్లపొదలు పెరిగి బలహీనంగా మారాయి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో కొన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పదేళ్ల క్రితం గుత్తి మండలంలో ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులు చేశారు. తర్వాత పట్టించుకోలేదు. గుత్తి జలవనరుల శాఖ పరిధిలో గుత్తి, పామిడి, గుంతకల్లు మండలాలు ఉన్నాయి. డివిజన్ పరిధిలో దాదాపు 65పైగా చెరువుల్లో వర్షాలకు 50 నుంచి 80శాతం నీరు చేరింది. వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవడంతో నేడు రైతులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయకట్టు అన్నదాతలకు చుక్కనీరు అందే పరిస్థితి లేదు.

బ్రాహ్మణపల్లి చెరువు కట్టపై ఏపుగా పెరిగిన ముళ్లపొదలు

ప్రస్తుతం పరిస్థితి ఇదీ..

- గుంతకల్లు మండలంలోని వైటీ, పాత కొత్తచెరువుల కింద వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కట్ట చుట్టూ ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. వీటి కింద ఏటా కర్షకులు రెండు విడతలుగా వరి సాగు చేస్తున్నారు.
- గుత్తి మండలంలోని చిన్నాపెద్ద దాదాపు 22 చెరువులు ఉన్నాయి. అబ్బేదొడ్డి, పి.ఎర్రగుడి, బ్రాహ్మణపల్లి, కొత్తపేట, తొండపాడు, బాచుపల్లి, ఊబిచెర్ల, మామిడూరు కాసారాలు అడవుల్లా తయారయ్యాయి. గుత్తి చెరువు కట్టపై రెండు కిలోమీటర్ల మేర కంపచెట్లు పెరిగినా పట్టించుకోవడం లేదు. 17 ఏళ్లుగా దీనికింద ఆయకట్టు సాగులో లేదు.
- పామిడి మండలంలో 15 చెరువులకు పైగా ఉన్నాయి. అక్కడా ఇదే పరిస్థితి. మట్టి కట్టలు కావడంతో గండ్లు పడే ప్రమాదం ఉంది.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

చెరువుకట్టల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తెచ్చాం. మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. ఇప్పటివరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. వచ్చిన వెంటనే పనులు చేపడుతాం. ముళ్లపొదలు, చెరువు కట్టలు, తూములను బాగుచేయిస్తాం. **-విజయ్‌కుమార్, జలనవరులశాఖ, ఏఈ, గుత్తి**

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

తాడిపత్రి, పెద్దవడుగూరు, యాడికి, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో నాగరాజు అన్నారు. ఆయన శుక్రవారం గ్రంథాలయం వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి రవికుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్దవడుగూరు, యాడికిలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి.

పామిడి, గార్లదిన్నె గ్రామీణం: పుస్తక పఠనం జ్ఞానసముపార్జనకు దోహదపడుతుందని ఎంఈఓ జయనాయక్ అన్నారు. ఆయన ఇక్కడి గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాధికారి వెంకటలక్ష్మీ, టీసీ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గార్లదిన్నెలో గ్రంథాలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గ్రంథాలయాధికారి శిరీషా మాట్లాడుతూ 14 నుంచి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.

గ్రామ సచివాలయాల తనిఖీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సాల్మన్‌రాజు సూచించారు. ఆయన శుక్రవారం గోవిందపల్లి, బుక్కరాయసముద్రం-1 సచివాలయాలను డిప్యూటీ ఎంపీడీవో సదాశివతో కలిసి తనిఖీ చేశారు. కార్యాలయాల్లో కొందరు సిబ్బంది కనిపించకపోవడంతో ఆరా తీశారు. విధుల నిర్వహణలో భాగంగా బయటకు వెళ్లాల్సి వస్తే మూమెంట్ రికార్డులో తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలని సూచించారు.

VAAGDEVI COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Affiliated to S.K.University, Anantapuramu A.P)
Gooty Road, Yadiki (V) & Mandal, Anantapuramu (Dist), A.P.
Ph: 9441325026, mail: vaagdevidedydk@gmail.com

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B' SEATS

Applications are invited from the eligible candidates for the academic year 2025-26 under Spot admissions & Category 'B' Seats into the First year B.P.Ed Course. Applications issue on wards 14-11-2025. **Last Date:** 16-11-2025.

Course	Intake	Vacant seats		
		SPOT	CATEGORY 'B' SEATS	EWS
B.Ed	100+10 (EWS)	75	25	10

Eligibility: As per the guidelines issued by APSCHE. - Principal

NARAYANA B.P.Ed COLLEGE
(Approved by NCTE, Affiliated to S.K.University, Anantapuramu, A.P)
Pedda Polamada (V), Tadipatri (M), Anantapuramu (Dist), A.P.
Ph: 9492583827, email: naratdp2015@gmail.com

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B' SEATS

Applications are invited from the eligible candidates for the academic year 2025-26 under Spot admissions & Category 'B' Seats into the First year B.P.Ed Course. Applications issue on wards 14-11-2025. **Last Date:** 16-11-2025.

Course	Intake	Vacant seats		
		SPOT	CATEGORY 'B' SEATS	EWS
B.P.Ed	100+10 (EWS)	44	25	10

Eligibility: As per the guidelines issued by APSCHE. - Principal

(c) eenadu

అనంతపురం
•అనంతపురం •రాప్తాడు

8వ వేతన సంఘంలో జీడీఎస్ ఉద్యోగులను చేర్చండి..

అనంతనగరం: తపాలాశాఖలో గ్రామీణ తపాలా ఉద్యోగులను 8వ కేంద్ర వేతన సంఘం పరిధిలోకి తీసుకుని రావాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణాల్లో తపాలా సేవలను అందిస్తున్న తపాలా ఉద్యోగుల లక్ష సమానంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్తంగా 2.75 లక్షల మంది గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. జీడీఎస్ ఉద్యోగులను రాష్ట్రం కింద సివిల్ పోస్టు హోల్డర్లుగా గుర్తించి, వారి న్యాయంగా, సమానంగా వ్యవహరించాలని అర్జున సుప్రీంకోర్టు 1977లో తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ, పనిగంటలు మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలను కేంద్రం నియమించిన కమలేశ్ కమిటీ, సంఘాలు కేంద్రానికి విన్నవించాయన్నారు.

భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) ద్వారా భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నగరంలోని భవన నిర్మాణదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బాలస్వామి సూచించారు. 1 జనవరి 1985 నుంచి 31 ఆగస్టు 2025 మధ్యకాలంలో అనుమతి లేకుండా, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఒకసారి మాత్రమే చట్టబద్ధం చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. ప్రకటన విడుదల చేసిన తేదీ నుంచి 120 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు. నిర్దేశ సమయానికి దరఖాస్తు చేయకుండా ఉంటే అలాంటి భవనాలను కూల్చివేత, సీలింగ్, క్రిమినల్ చేపడతామని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్: 8008573000
ముసోలోదు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: బుద్ధప్పనగర్ నుంచి హౌసింగ్ బోర్డుకు వెళ్లే దారిలో చెత్త ఎక్కువగా పడేశారు. **-ఈశ్వరయ్య**
సమాధానం: వెంటనే చెత్తను తరలిస్తాం.
సమస్య: వేణుగోపాల్‌నగర్ శివారు వాటర్ ట్యాంకు ఎదురుగా డ్రైనేజీ లేక మురుగు నిలబడిపోతోంది. **-ఖాసీం పీరా**
సమాధానం: మురుగు నిలబడకుండా శుభ్రం చేయిస్తాం.
సమస్య: పాతూరు మార్కెట్ సమీపంలో [illegible] వద్ద రోడ్డు మీద ఆవులు పడుకొని ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఉంది. **-నాగశ్రీనివాస్**
సమాధానం: ఆవులు అక్కడ ఆగకుండా తగు చర్యలు తీసుకుంటాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలిచ్చారు.)
– న్యూస్‌టుడే, అశోక్‌నగర్

ఆగకుండా సాగేనా.. గండం తప్పేనా?

కుక్కల కు.ని. ఆపరేషన్లకు సర్వం సిద్ధం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కుక్కల సంఖ్య తగ్గించే క్రమంలో చేపట్టిన ఆపరేషన్ల ప్రక్రియ ఈసారైనా బాలరిష్టాలను లేకుండా దాటించే ప్రక్రియ నగర కమిషనరుకు సవాల్‌గా మారింది. ఇప్పటికే ఇది అనేకసార్లు ఆరంభ శూరత్వంగా మారింది. పలుసార్లు ప్రారంభించడం, విమర్శలతో ఆగిపోవడం పరిపాటిగా మారింది.

● నగరంలో కుక్కల బెడదపై ఈనాడులో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. పలుసార్లు కుక్కల వల్ల ప్రజలు పడుతున్న పాట్లు గురించి కథనాలు ఇవ్వడంతోపాటు తాజాగా సుప్రీంకోర్టు కుక్కల సంఖ్యను పెరగకుండా చూడాలని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో ఉన్న సంస్థ టెండరు రద్దు చేసి హరియాణాకు చెందిన స్నేహ్ సంస్థ ద్వారా చేపట్టనున్నారు. శనివారం నుంచి ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

డివిజన్ల వారీగా..

నగరంలో 50 డివిజన్లు ఉన్నాయి. గతంలో ఎవరు ఒత్తిడి తెస్తే ఆ ప్రాంతానికి వెళ్లి కుక్కలను పట్టి తరలించారు. తాజాగా ఒకటో డివిజన్‌తో ప్రారంభిస్తే 50వ డివిజన్ వరకు చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.

● ఆపరేషన్ కేంద్రంలో గతంలో ఉన్న కెన్నెల్స్‌తోపాటు అదనంగా సౌకర్యాలు కల్పించారు. ఆపరేషన్లకు టేబుల్స్, ఆటోక్లేవ్, లైట్లు, ఫ్రిజ్, బీరువా, ఓటీ టేబుల్ తదితరాలను ఏర్పాటు చేశారు.

● ఆపరేషన్లు చేసిన తర్వాత మూడు రోజుల అనంతరం అదే ప్రాంతంలో వదిలేస్తారు. ఆర్గాన్స్ పక్కాగా లెక్క కట్టి సొమ్ము ఇస్తారు. సంబంధిత కార్పొరేటర్, సచివాలయం కార్యదర్శి సమక్షంలోనే తరలింపుతోపాటు మళ్లీ అదే ప్రాంతంలో వదిలేస్తారు.

కుక్కల ఆపరేషన్లకు సిద్ధం చేస్తున్న పరికరాలు

నగరంలో డివిజన్లు: 50
గతంలో గుర్తించిన కుక్కల సంఖ్య: 4,979
ఒక్కోదానికి ఇచ్చే సొమ్ము: రూ.1,650
ప్రక్రియ ప్రారంభం ఎప్పుడంటే: 15.11.2025

పక్కాగా చేపడుతాం

కుక్కలకు ఆపరేషన్ల ప్రక్రియ పక్కాగా చేపడతాం. కొత్తగా కొన్ని పరికరాలు సమకూర్చాం. గతంలో లెక్క కట్టిన ప్రకారం ప్రారంభిస్తాం. ఏవిధమైన అవాంతరాలు లేకుండా అన్ని డివిజన్లలో పూర్తి చేస్తాం.
- బాలస్వామి, నగర కమిషనర్

వక్తృత్వ పోటీలో వివరిస్తున్న విద్యార్థిని

వక్తృత్వ పోటీలతో భావవ్యక్తీకరణ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గుడ్‌చిల్డ్రన్ పాఠశాల ఉపాధ్యాయులు హరిణి, ఫర్హాన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీలతో విద్యార్థులకు చక్కటి భావ వ్యక్తీకరణ నైపుణ్యం అలవడుతుందని గుడ్ చిల్డ్రన్ పాఠశాల ఉపాధ్యాయులు హరిణి, ఫర్హాన పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో మారుతి నగర్‌లోని గుడ్‌చిల్డ్రన్ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థుల 'జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి ప్రాణమ్య శ్రీనిధి ప్రథమ, 7వ తరగతి విద్యార్థి భానుప్రకాష్ రెడ్డి ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని దీప్తి తృతీయ బహుమతులు అందుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

మైనార్టీ నాయకుడికి కేకు తినిపిస్తున్న చిరంజీవిరెడ్డి

బిహార్‌లో కూటమి గెలుపుపై సంబరాలు

తపోవనం (అనంత గ్రామీణం): బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో మరోసారి కూటమి ప్రభుత్వం విజయదుందుభి మోగించడం పట్ల జిల్లా భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. గడియార స్తంభం వద్ద పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కేకు కోసి, మిఠాయిలు తినిపించుకున్నారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, భాజపా అనుబంధ విభాగాల రాష్ట్ర కన్వీనర్ కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, అశోక్‌రెడ్డి, భాజపా మైనార్టీ మోర్చ రాష్ట్ర నాయకుడు జి.మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు మారుతీ గోవింద ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, శ్రీదేవి, రత్నమయ్య, వసుంధర తదితరులు పాల్గొన్నారు. బిహార్ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ కూటమి ఎన్ని కుయుక్తులు చేసినా ఓటమి తప్పలేదని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై విశ్వాసం పెరగడంతోనే ఎన్‌డీఏ కూటమి ప్రతి ఎన్నికల్లో విజయం సాధిస్తోందన్నారు.

ప్రజావినతులకు పరిష్కారం చూపుతాం: సునీత

చెన్నేకొత్తపల్లి: ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రజలు అందించిన వినతులు స్వీకరించి వారి సమస్యలను విన్నారు. సునీత మాట్లాడుతూ.. వివాదాల్లేని భూ సమస్యలు, అర్హులైన వారికి పింఛన్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. భూ యాజమానికి తెలియకుండా ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లు ఎలా వస్తాయని రెవెన్యూ అధికారులను నిలదీశారు. త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ప్రసన్నాయపేటకు చెందిన, కనుముక్కల బ్యాంకులో బీసీగా పని చేస్తున్న కృష్ణారెడ్డి తమ గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల రికవరీ నగదు రూ.33 లక్షలు కాజేశారని న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు సంఘాల మహిళలు విన్నవించారు. కాజేసిన వ్యక్తి నుంచి నగదు రికవరీ చేయాలని అధికారులకు సూచించారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

విద్యుత్తు సమస్యలకు పరిష్కారం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎక్కడా విద్యుత్తు సమస్యలు రాకుండా పరిష్కారాన్ని చూపుతామని డీఈఈ రమేష్ పేర్కొన్నారు. మండలంలోని పి.సిద్దరాంపురం గ్రామంలో ఎంఎం హళ్లి ఫీడర్‌ని శుక్రవారం విద్యుత్తు శాఖ అధికారులు ప్రారంభించారు. పి.సిద్దరాంపురం విద్యుత్తు ఉపకేంద్రానికి అనుసంధానంగా గతంలో కూడేరు మండలం ఎంఎం.హళ్లి, పి.సిద్దరాంపురం, పి.యాలేరు గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేసేవారన్నారు. ఫలితంగా వ్యవసాయ కనెక్షన్లకు సరిపడా విద్యుత్తు అందక రైతులు ఇబ్బంది పడ్డారని వివరించారు. ప్రభుత్వం స్పందించి ప్రత్యేకంగా ఎంఎం.హళ్లి గ్రామానికి ఫీడర్ ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయానికి సరిపడ లోడ్ అందుతుందని వివరించారు.

అయ్యప్ప ఆలయ వివాదానికి తెర

కమలానగర్, న్యూస్‌టుడే: అనంతపురం చెరువు కట్టపై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ కమిటీపై కొన్ని నెలలుగా కొనసాగుతున్న వివాదానికి తెర పడిందని, ఆలయంలో పూజలు యథావిధిగా కొనసాగించాలని కోర్టు నుంచి ఆదేశాలు అందాయని సాయి అయ్యప్ప సేవా సమాజం సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఆనాడు అధ్యక్ష పదవిలో ఉన్న మణికంఠ రికార్డులు సక్రమమైనవని స్పష్టం అయిందన్నారు. కోర్టు నుంచి స్టేటస్ అండ్ కో తీర్పు వచ్చింది. గతంలో కొందరు చేసిన ఆరోపణల నేపథ్యంలో రికార్డులన్నీ పరిశీలించామని, ఎక్కడా అక్రమాలు జరిగినట్లు నిరూపితం కాలేదని సేవా సమాజం కార్యదర్శి నాగలింగారెడ్డి పేర్కొన్నారు. గతంలో అవిశ్వాస తీర్మానం పెడితే కేవలం నలుగురు సభ్యులు మాత్రమే ఆమోదించారన్నారు. ఆ అవిశ్వాస తీర్మానం రద్దు చేస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రకటించారన్నారు. అయ్యప్ప స్వామి ఆలయం వివాదం ముగిసిందన్నారు. అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ.. ఈనెల 17 నుంచి అయ్యప్ప స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పోలీసుల సమక్షంలో లాకరు తెరిచి బంగారు ఆభరణాలను స్వామికి అలంకరిస్తామన్నారు. మలయాళ సమాజ్ అధ్యక్షుడు నందకుమార్, శ్రీసాయి అయ్యప్ప సేవా సమాజం కార్యదర్శి నాగలింగారెడ్డి, పూజలు నిర్వహిస్తారన్నారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాల్సిందే'

తపోవనం: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణలో ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనను విరమించే ప్రశ్నే లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ అంశాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తపోవనం కూడలిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... 10 కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలీస్‌స్టేషన్ నుంచి అంతర్రాష్ట్ర ఖైదీ పరారీ

కల్వకుర్తి న్యూటౌన్: అంతర్రాష్ట్ర రిమాండ్ ఖైదీ పోలీసుల కళ్లు గప్పి తప్పించుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో చోటు చేసుకుంది. నంద్యాల జిల్లాకు చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డిపై కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి. 11న అనంతపురం జిల్లా జైలు నుంచి కల్వకుర్తి పోలీసులు కస్టడీకి తీసుకొని ఠాణాకు తెచ్చారు. 13న రాత్రి ఖైదీ ఠాణాలోని మరుగుదొడ్డికి వెళ్లాడు. లోపల వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలు పగిలిపోయి ఉండటంతో పారిపోయాడు. కేసును శుక్రవారం నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

అన్నాభిషేకం నిర్వహిస్తున్న అర్చక బృందం

శివకోటిలో ఆధ్యాత్మిక శోభ

అనంత సాంస్కృతికం: శివకోటి శ్రీపీఠంలో శుక్రవారం పలు ధార్మిక కార్యక్రమాలు జరిగి భక్తజనం పులకించారు. ఆలయ వ్యవస్థాపకులు, సద్గురువులు అప్పాస్వామి ఆధ్వర్యంలో ఉదయం పూర్వక శ్రీశివలింగ చర ప్రతిష్ఠతో నాలుగు రోజుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. కలశ పూజ అనంతరం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం జరుగుతుండగా 208 మంది సువాసినులచే దశ లక్ష లలితా సహస్ర నామపారాయణం చేశారు. రోజుకు మూడు దశలలో కొనసాగే ఈ పారాయణం పది లక్షల నామ ధ్యేయంగా ప్రారంభించారు. మూలమూర్తులకు సైతం పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం కలశారాధనలు, మహాగౌరీ పూజ, లలితా సహస్రనామం, రుద్రక్రమార్చనలు, వేద స్వస్తి మంగళ నీరాజనాలు జరిపారు.

నేడు లక్ష బిల్వార్చన : శివకోటి శ్రీపీఠంలో శనివారం 7 గంటలకు శివకామేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన, మంగళ నీరాజనాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు లక్ష బిల్వార్చనలు, వేద స్వస్తి మంగళ నీరాజనాలు జరుగుతాయన్నారు. రుగ్వేద సలక్షణ ఘనపాఠి ఇంద్రగంటి సత్యకిషోర్ శాస్త్రి శివతత్వ ప్రవచనం ఉంటుందన్నారు.

లలితా సహస్ర నామ పారాయణం చేస్తున్న మహిళలు

పుస్తకానికి వన్నె తగ్గదు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఎన్ని సామాజిక మాధ్యమాలు ఉన్నా పుస్తకం వన్నె తగ్గదని జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. అనంతపురం కేంద్ర గ్రంథాలయంలో జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థి దశలోనే పుస్తకం చదవడం అలవాటు నేర్పించాలన్నారు. చరవాణి, ఇతర సాధనాలు ఎన్ని ఉన్నా పుస్తకం చూసి చదివితే బాగా గుర్తుంటాయన్నారు. సమాజానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పొందాలన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ, డిప్యూటి డీఈఓ మల్లారెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీలో జేసీ శివనారాయణశర్మ

పొంచి ఉంది ప్రమాదం

కోర్టు రోడ్డు పూర్‌నగర్ మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి బంగ్లాకు వెళ్లే ప్రధాన దారిలో చెట్టు ఆకులు రాలి పూర్తిగా ఎండిపోయింది. చెట్టు కొమ్మలు ఇళ్ల మీద, రహదారిపై కూలి పడే ప్రమాదం ఉంది. నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి ఎండిన చెట్టు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రుద్రంపేట

ఆరబోత.. దారి మూత

అనంత నగరంలో శిల్పారామం లోపలికి వెళ్లే ద్వారం ముందు ధాన్యాన్ని ఎండబెట్టుకోవడానికి పెద్ద ఎత్తున ఇలా పరిచారు. ఇలా పోయడం వచ్చిపోయే వారికి ఇబ్బందికరంగా ఉంది. సంవత్సరం వర్షాలు బాగా కురిసి.. జలాశయాల్లో నీరు చేరడంతో రైతులందరూ కష్టపడి పని చేసి తమ పంటలను పండించుకుని ఇక్కడ ఆరబోశారు. - ఈనాడు అనంతపురం

జాబితాను రైతులూ పరిశీలించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ-పంటలో నమోదు చేసిన జాబితాని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని వాటిని రైతులు పరిశీలించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని ఉమా మహేశ్వరమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు ఆమె మాట్లాడుతూ.. ఖరీఫ్ 2025కు సంబంధించి ఈ-పంట పూర్తి చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితాను రైతులు పరిశీలించుకొని ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 16 లోపు రాతపూర్వకంగా రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలన్నారు.

జాబితాను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉమా మహేశ్వరమ్మ

అవీ.. ఇవీ.. అన్నీ..

పాటల పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంత సాంస్కృతికం: స్థానిక హౌసింగ్‌బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కు పాత పాటల ప్రేమికుల సమూహం ఆధ్వర్యంలో పాటల పోటీలు జరుగనున్నవి. సంస్థ నిర్వాహకులు మాయకుంట్ల ఓబుళదాసు ఆధ్వర్యంలో ఉమ్మడి అనంత జిల్లాలోని 6నుంచి పదో తరగతి చిన్నారులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ఘంటసాల వైభవ వేదిక స్ఫూర్తితో పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా 'ఘంటసాల పాట- చిన్నారుల నోట' శీర్షికతో పోటీలు జరుగనున్నవి. 83097 74227, 95508 42521, 97033 18363 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

నేడు పాండురంగడి పాదస్పర్శ

అనంత సాంస్కృతికం: నగరంలోని రాంనగర్ రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయంలో శనివారం ఉదయం 8 గంటలకు భక్తులు మూలమూర్తుల పాదస్పర్శ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు భావసార క్షత్రియ సమాజ్ కార్యదర్శి ఆనందరావు తెలిపారు.

వనభోజనాలకు తరలి రావాలని పిలుపు

తపోవనం: ఉమ్మడి జిల్లా భట్రాజుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న శిల్పారామంలో జరగనున్న కార్తిక వనమహోత్సవాలకు తరలిరావాలని ఆ సంఘం సభ్యులు బి.మనోహర్ కుమార్, కోశాధికారి మారుతీరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు నిర్వహించి ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.బాలాజీ మాట్లాడుతూ. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని భట్రాజుల కుటుంబాలన్నీ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాప్తాడు: రాప్తాడు మండల కేంద్రంలోని పడమేటి రాయుడు ఆలయం సమీపాన ఉద్యానవనం పార్కులో శనివారం కార్తిక వన భోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అధునాతన పరికరాలతోనే ఆదరణ

అనంత సంక్షేమం: ప్రస్తుతం వాడుతున్న పాత పనిముట్ల స్థానంలో నూతన సాంకేతికతను మేళవించి అధునాతన పనిముట్లను ఆదరణ పథకం ద్వారా అందివ్వాలని నిర్ణయించినట్లు బీసీ కులాలకు సంబంధించిన డైరెక్టర్లు పేర్కొన్నారు. శుక్రవారం బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఈడీ రామసుబ్బారెడ్డి అధ్యక్షతన ఎంపికైన డైరెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

నేడు కథలు, కవిత్వం సంకలనాల ఆవిష్కరణ

ఆర్కేనగర్: ఐద్వా 16వ రాష్ట్ర మహాసభల సందర్భంగా కథలు, కవితలు సంకలనాల ఆవిష్కరణ ఈనెల 15న ఎన్జీవో హోంలో జరుగుతుందని జిల్లా ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, చంద్రిక ప్రకటనలో తెలిపారు. ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి హాజరుకానున్నారు. కవులుపాల్గొంటారని వారు తెలిపారు.

గ్రంథాలయాలతో విజ్ఞాన వికాసం

ఎస్కేయూ: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొంటేనే విజ్ఞానం పెంపొందించుకుంటారని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాలలోని కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. కళాశాల గ్రంథాలయంలో ఒక లక్షా 18 వేల పుస్తకాలున్నాయన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లైంగిక వేధింపుల కేసు.. నిందితులకు రిమాండ్

రాప్తాడు: చిన్మయ్‌నగర్‌లో ఓ బాలుడిపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులు కుపేంద్ర, మల్లికార్జునలను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపారు. పరారీలో ఉన్న గంగాధర్‌ను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

లింగనిర్ధారణ నిషేధిత చట్టం పటిష్ఠంగా అమలు

అనంతపురం (వైద్యం): గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధిత చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. లింగ నిర్ధారణ నివారణ చట్టంపై ఆరోగ్య విద్యాబోధన సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

బాలుడి ఆచూకీ గుర్తింపు

అనంత నేరవార్తలు: నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద తప్పిపోయిన మతి స్థిమితం లేని బాలుడు విక్రమ్ ఆదిత్యని రెండో పట్టణ పోలీసులు గాలించి ఆచూకీ కనుగొన్నారు. తప్పిపోయిన బాలుడి విజువల్స్, ఫొటోలు సోషల్ మీడియాలో కొందరు పెట్టడంతో తల్లిదండ్రులు గుర్తించి టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. సీఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి గాలించగా ఆచూకీ కనిపెట్టి స్టేషన్‌కు తరలించారు. అబ్బాయి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా! **నా క్లయింట్ అనగా అనంతపురం జిల్లా మరియు టౌన్, రామ్‌నగర్, డోర్ నెం.6-3-362లో కాపురం ఉండు లేట్ వై.పి.నాగిరెడ్డి గారి కుమారుడు అయిన వై.అజయ్ రెడ్డి** అను వారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించదలచినారు. అయితే సదరి వై.అజయ్ రెడ్డి గారు షెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు పత్రము **(అనగా తేది: 1-5-1997, డాక్యుమెంట్ నెం.7476/2000 గా గల జి.యస్.రహంతుల్లా గారి భార్య అయిన శ్రీమతి జి.నూర్జహాన్ గారి పేర ఉన్న రిజిష్టర్ విక్రయం పత్రము)** తన వద్ద లేదని సదరి పత్రమును తాను అనంతపురం టౌన్ నుండి కక్కలపల్లి టమోట మార్కెట్‌కు వెళ్ళుచున్నప్పుడు పోగొట్టుకొన్నానని, తాను ఎంత వెతికినను ఆ పత్రము కనపడలేదని సదరి విషయమై తాను 5-11-2025 తేదీన అనంతపురం రూరల్ పోలీస్ వారికి మీ సేవా ద్వారా ఫిర్యాదు చేసి వారి నుండి 12-11-2025 తేదీన సర్టిఫికెట్ కూడా పొంది ఉన్నానని కావున ప్రస్తుతం తన వద్ద సదరి ఒరిజినల్ లింకు పత్రము యొక్క నకలు పత్రము మాత్రమే వున్నదని తెలిపి వున్నారు.
కావున ఎవరికైనా క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని గురించి ఏలాంటి విక్రయాలు గాని, ఆయకములు గాని, లీజులు గాని లేదా తకరార్లు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపు నాకు గాని లేదా నా క్లయింట్ అయిన వై.అజయ్ రెడ్డి గారికి గాని తెలియజేయవలెనని, లేని యెడల నా క్లయింట్ వై.అజయ్ రెడ్డి గారు పై తెలిపిన లింకు పత్రము యొక్క నకలు పత్రము మరియు ఇతర ఒరిజినల్ పత్రమును షెడ్యూల్ ఆస్తి కొనగోలుదారులకు స్వాధీనం చేసి సదరి ఆస్తిని వారి పేర రిజిష్టర్ చేయుదురని తెలపడమైనది.

షెడ్యూల్

అనంతపురం ఆర్.డి. మరియు సబ్.ఆర్.డి.కి చెందిన అనంతపురం గ్రామ పొలం మరియు మునిసిపల్ ఏరియాలో సర్వే నెం.338, **ఎ.సి.0.10 ప్లాట్ నెం.8 పైకి ఎ.సి.0.05** గా గల ఇంటి స్థలము.
కొలతలు: తూర్పు-పడమర : 33 అడుగులు
ఉత్తరం-దక్షిణం : 66 అడుగులు
(242 చదరపు గజములు)
చెక్కుబంది: తూర్పు : పి.నారాయణ రెడ్డి అను వారు జి.యస్.మహబూబ్ సాబ్ గారి నుండి కొనుగోలు చేసిన ఇదే ప్లాట్ నెం.లోని మిగతా స్థలము, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : జి.లింగప్ప ప్లాటు.

టి.విశ్వనాథ్, అడ్వకేట్, అనంతపురం
మొబైల్ నెం. 9440285641

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

కళ్యాణదుర్గం: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని 'ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు' అధ్యక్షుడు బద్దెనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం కరణం చిక్కప్ప పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడాపోటీల ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. బ్యాడ్మింటన్‌లో విజేతగా అనంతపురం డిగ్రీ కళాశాల, రన్నర్‌గా ఎస్ఎస్‌బీఎన్ జట్టు నిలిచాయి. బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్ఎస్‌బీఎన్ జట్టు విజేత, ద్వితీయ అనంతపురం డిగ్రీ కళాశాల నిలిచాయి. కబడ్డీలో అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజేతగా, శ్రీవాణి డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షలత, బద్దెనాయక్, జెస్సీ, పీడీలు జయరామప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో అవార్డుతో ఆర్ట్స్ కళాశాల జట్టు

బాస్కెట్‌బాల్ విజేతలుగా నిలిచిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు

పాతూరులో బాలల దినోత్సవ సంబరాల్లో చిన్నారులు, అతిథులు

ఆంగ్లం, తెలుగు నిఘంటువులను ప్రదానం చేస్తున్న పీడీ అరుణకుమారి

క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న అనంతరాముడు

మాంటిస్సోరి పాఠశాలలో వివిధ వేషధారణల్లో చిన్నారులు

పిల్లల మోమున నవ్వులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం శుక్రవారం నగరంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. అశోక్‌నగర్‌లోని మినర్వా పాఠశాల, సంగమేష్‌నగర్‌లోని మాంటిస్సోరీ, మూడోరోడ్డులోని విజ్ఞాన్, రెండోరోడ్డులోని ట్రినిటీ, డ్రైవర్స్ కాలనీలోని శ్రీసాయి విద్యానికేతన్, లక్ష్మీనగర్‌లోని క్రీసెంట్ రైన్‌బ చిల్డ్రన్‌హోం, రాజీవ్‌కాలనీలోని రైన్‌బో కమ్యూనిటీ కేర్ అండ్ లెర్నింగ్ సెంటర్ బాలల దినోత్సవాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో సందడి చేశారు.

● **జేఎన్‌టీయూ:** వర్సిటీ ఆవరణంలోని నెహ్రూ విగ్రహానికి వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.

శ్రీనివాస్‌నగర్: అనంత నగర పాతూరు బర్మప్పవీధి అంగన్‌వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. అనంత అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ అనురాధ, చిన్నపిల్లల శస్త్రచికిత్స నిపుణుడు హరిప్రసాద్, తెదేపా నాయకులు ఫిరోజ్, జనం బలంబాబా చిన్నారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

తపోవనం : అనంతలక్ష్మి అంతర్జాతీయ పాఠశాలలో అథ్లెటిక్స్, తైక్వాండో, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ ఎం.అనంతరాముడు, ఉప ఛైర్మన్ రమేష్‌నాయుడు, ప్రిన్సిపల్ కేవీ శాలిని, సీఏఓ నరసింహారావులు హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు. కురుగుంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి హాజరై మాట్లాడారు.

(c) eenadu

ఈనాడు అన్నమయ్య

భద్రకాళీ.. నిత్య సుమంగళి

అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. జగన్మాత భద్రకాళీ దేవి కార్తిక శుక్రవారం లక్ష గాజులతో దేదీప్యంగా వెలుగొందారు.. మహిళలంతా సుమంగళీ పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి హారతి పట్టారు. సర్వాంగ సుందర శోభితగా అమ్మవారిని అలంకరించారు. రాయచోటిలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల్లో భక్తులు పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే అఘోర లింగేశ్వరుని ఆలయం ఎదుట భక్తులు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించిన రాహుకాల పూజకు మహిళలు పూజా సామగ్రితో తరలి వచ్చారు. ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి

సామూహిక రాహుకాల పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

వెలిగల్లుకు జలకళ

గాలివీడు, న్యూస్‌టుడే : వెలిగల్లు జలాశయ నీటి మట్టం 4.13 టీఎంసీలకు చేరింది. జలాశయం గరిష్ఠ నీటి సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా రాయచోటి, గాలివీడు రక్షిత మంచినీటి పథకాలకు ఆరు క్యూసెక్కులు, కుడి కాలువకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నది ఎగువ నుంచి 130 క్యూసెక్కులు జలాశయంలోకి చేరుతోంది. నీటి నిల్వలు పెరగడంతో జలకళ ఏర్పడింది. ఇటీవల సందర్శకుల తాకిడి పెరిగింది.

ఆబాల గోపాలం ఆనంద తాండవం

రాజంపేటలో ర్యాంప్‌ వాక్‌

'భరత మాత ముద్దు బిడ్డలం.. భావి పౌరులం.. మేమంతా మీ పిల్లలం.. చాచా నెహ్రూ వారసులం.. జవహర్‌.. నీకు జోహార్‌' అంటూ చిన్నారులు ఆట పాటలతో సందడి చేశారు. స్వతంత్ర భారతావని మొదటి ప్రధాని జవహర్‌ లాల్‌ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులు చాచాజీ వేషధారణతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలతో సందడి చేశారు. ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని ఏపీ ఎండీసీ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఉన్న బుల్లి చాచాజీలను చిత్రంలో చూడవచ్చు. - న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

35 నియోజకవర్గాల్లో రైతుబజార్లు

పీలేరు రైతు బజారు స్థలాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్‌ రామ్మూర్తి, డిప్యూటీ డైరెక్టర్‌ లావణ్య

పీలేరు, న్యూస్‌టుడే: రాయలసీమ పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో 55 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా 35 చోట్ల కొత్తగా రైతుబజార్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెటింగ్‌ శాఖ కడప జోన్‌ డిప్యూటీ డైరెక్టర్‌ పసుపులేటి లావణ్య తెలిపారు. శుక్రవారం ఆమె పీలేరులో రూ.27 లక్షలతో నిర్మించనున్న రైతుబజారు స్థలాన్ని కమిటీ ఛైర్మన్‌ పురం రామ్మూర్తితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా 85 నియోజకవర్గాల్లో రైతుబజార్లు ఏర్పాటు చేయాల్సి ఉందని స్థల ఎంపికలు పూర్తి చేసిన తరువాత నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తారన్నారు. సీమలోని ఎనిమిది జిల్లాల్లో ఈ ఏడాది మార్కెట్‌ కమిటీల ద్వారా రూ.145 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.69 కోట్లు వసూలు చేసి 47 శాతం సాధించామని చెప్పారు. జిల్లాకు రూ.తొమ్మిది కోట్ల లక్ష్యం విధించగా రూ.6.5 కోట్లు వసూలు చేసి ఆదాయంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. పీలేరులో రైతుబజారుకు ఎంపిక చేసిన స్థలం ఆర్టీసీ బస్టాండుకు, వారపు సంతకు దగ్గరలో అనువుగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీఎం త్యాగరాజు, పీలేరు కమిటీ కార్యదర్శి హరినాథ్‌ ఉన్నారు.

చన్నీళ్లు.. స్నానానికి కన్నీళ్లు

సమస్యల్లో సంక్షేమ వసతి గృహాలు

ఓబులవారిపల్లె, వీరబల్లి, రాయచోటి గ్రామీణ, సుండుపల్లి, న్యూస్‌టుడే

రాయచోటిలో నేలపైనే విద్యార్థుల పడక

జిల్లాలో పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. చాలాచోట్ల పాత భవనాల్లో శిథిలావస్థకు చేరుకున్న వర్షాలకు ఉరుస్తున్నాయి. కిటికీలు, తలుపులు విరిగిపోయాయి. విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, కార్పెట్లను ప్రారంభంలోనే అందించినా.. కొన్నిచోట్ల నేటికీ పంపిణీ చేయలేదు. చన్నీళ్లతో స్నానం కన్నీళ్లు తెప్పిస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. చలి పులి వణికిస్తున్నా.. దోమలు విజృంభిస్తున్నా తగిన చర్యలు చేపట్టడం లేదు. జిల్లాలోని పలు వసతి గృహాలను 'న్యూస్‌టుడే' శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించింది. ఆ వివరాలు ఇవీ..

● ఓబులవారిపల్లె మండలంలోని సంక్షేమ వసతి గృహాల్లో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో బోలెడు సమస్యలున్నాయి. కనీస వసతి కరవైంది. కిటికీలకు మెష్‌ లేకపోవడంతో దోమల బెడదతో జ్వరాల బారిన పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు.

● గదులను శుభ్రం చేసే వారే లేకపోగా పరుపులు చిరిగిపోయినా పట్టించుకోవడం లేదు. ఇక్కడి విద్యార్థులు చలికి నానా ఇబ్బందులు పడుతున్నారు. మరుగు వసతి లేకపోవడంతో ఆరుబయటకు వెళ్తున్నారు. ఈ వసతి గృహంలో శుభ్రం చేయని ట్యాంకు నీరే తాగుతున్నారు. దీంతో వ్యాధుల బారిన పడుతున్నారు.

● రాజంపేట పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు శిథిల భవనంలో నిర్వహిస్తున్నారు. వర్షం పడితే ఉరుస్తోందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. చలితో రాత్రి వేళ నిద్ర లేమి తప్పడం లేదని విద్యార్థులు చెబుతున్నారు.

రాయచోటి బాలుర వసతి గృహంలో పగిలిన కిటికీ అద్దాలు

● సుండుపల్లె మండలం జీకే రాచపల్లిలోని వసతి గృహంలో నీటి శుద్ధి యంత్రం పని చేయడం లేదు. భవనం పైకప్పు పెచ్చులూడుతుంది. నిధులు మంజూరైనా టెండర్లు [illegible] కాకపోవడంతో మరమ్మతుల పనులు చేపట్టడం లేదు.

● రాయచోటిలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో 200 మంది విద్యార్థులున్నారు. ఇది ప్రైవేటు భవనంలో కొనసాగుతోంది. ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. మరుగుదొడ్ల తలుపులు పగిలిపోయాయి. మరుగుకు ఆరుబయటకు వెళ్లాల్సిందే. విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు.

● వీరబల్లి మండల పరిధిలోని బాలుర వసతి గృహంలో కార్పెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 30 మంది విద్యార్థులు ఉన్నారు. చలి కాలం కావడంతో విద్యార్థులు రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు	సాంఘిక సంక్షేమ	షెడ్యూల్‌ తెగలు	వెనుకబడిన తరగతులకు
109	52	12	45 వసతిగృహాలు ఉన్నాయి

రాజంపేటకు పరిశ్రమల యోగం

బయో గ్యాస్‌ ప్లాంట్‌ నమూనా చిత్రం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- రాజంపేట గ్రామీణ: రాజంపేటలో రిలయన్స్‌ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కంప్రెస్డ్‌ బయోగ్యాస్‌ (సీబీజీ) ఉత్పత్తి యూనిట్‌ను ఆ కంపెనీ స్థాపించనుంది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలోని దివాకరపురం వద్ద సీబీజీ ప్లాంటును రిలయన్స్‌ నిర్మిస్తోంది. రెండోది రాజంపేటలో ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. మండలంలోని గుండ్లూరు, పులపత్తూరు రెవెన్యూ గ్రామాల పరిధిలోని 150 ఎకరాల భూములను తాజాగా కేటాయించింది. చెత్త, గడ్డి నుంచి వెలువడే వాయువుల నుంచి బయో గ్యాస్‌ ఉత్పత్తి చేసే ప్లాంటు ఏర్పాటు కానుంది. వాయువులను నింపడానికి పెద్ద బెలూన్లను ఏర్పాటు చేస్తారు. బెలూన్లలోకి మీథేన్‌, కార్బన్‌ డయాక్సైడ్‌ వాయువులు చేరిన తర్వాత వాటిని శుద్ధి చేసి కేవలం మీథేన్‌ మాత్రమే మరో బెలూన్‌లోకి చేరే ఏర్పాట్లు చేస్తారు. దీన్ని కంప్రెస్డ్‌ బయోగ్యాస్‌గా మార్చి బూస్టర్‌ కంప్రెషర్‌ ద్వారా పైపులైన్ల నుంచి సిలిండర్లలోకి నింపుతామని రిలయన్స్‌ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. స్థాపించబోయే ఈ కేంద్రం నుంచి రోజుకు రెండు టన్నుల సీబీజీ ఉత్పత్తి కానుంది. ఈ ప్లాంటు కింద 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించనున్నాయి. ప్రత్యేక గడ్డిని పెంచడానికి ఒప్పందాల ద్వారా రైతులు మెరుగైన ఆదాయాన్ని పొందుతారు.

ఆ ఊళ్లు.. పూల లోగిళ్లు

ప్రకృతి పలకరించి పువ్వుల్లా నవ్వుతోందా.. అన్నట్లుంది కదూ ఈ చిత్రం.. జిల్లాలోని రామసముద్రం మండలంలో అడుగు పెడితే ఎటు చూసినా హరివిల్లులా విరిజల్లు కళ్లకు కనువిందు చేస్తుంది. రహదారి పొడవునా రంగురంగుల చామంతులు నవ్వుతూ పలకరిస్తుంటే స్పందించని హృదయం, పరవశించని మది ఉండదు. మండలంలోని వివిధ గ్రామాల్లో 500 ఎకరాల్లో పేపరు వైట్‌ చామంతి, బటన్‌ రోజా, చిట్టి గులాబి వంటి రకాలు సాగవుతున్నాయి. వీటిని బెంగళూరు, హైదరాబాదు, రాజమండ్రి, విజయవాడ, చెన్నై మార్కెట్లకు తరలిస్తున్నారు. - న్యూస్‌టుడే, రామసముద్రం

మంచు దుప్పటి.. పగలే చీకటి!

భారీ వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఊటీని తలపిస్తున్నాయి. సాయంత్రం 4 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు మంచుతో కప్పేస్తోంది.. కొండపై నుంచి సుదూరంగా కనిపించే కొండలను మేఘాలు ముంచెత్తుతున్నాయి.. పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.. 10 అడుగుల దూరంలో ఉన్న వ్యక్తులు కూడా కనిపించనంతగా మంచు కురుస్తుండటంతో ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక నుంచి అనేక మంది ప్రకృతి ప్రేమికులు ఇక్కడికి వచ్చి ఆనందంగా గడిపేస్తున్నారు. కొండపై వాహన చోదకులు లైట్లు వేసుకుని తిరగాల్సిన పరిస్థితి.. ఊటిని తలదన్నేలా ఇక్కడి మంచు పర్యాటకులను ఆకర్షిస్తోంది. - ఈనాడు, చిత్తూరు న్యూస్‌టుడే, మదనపల్లె

జిల్లాలో చిన్నారుల వివరాలు	మెయిన్‌ అంగన్‌వాడీలు	మినీ కేంద్రాలు	
	1,858	417	7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలు : 51,842
			3 నుంచి 6 సంవత్సరాల లోపు వారు : 44,211
			మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు 2,275, చిన్నారులు : 96,053 మంది

చిన్నారికి ఊపిరి భారం కానీయకు

చిన్నారులను పరీక్షిస్తున్న వైద్యులు

మదనపల్లె వైద్యం, గ్రామీణ, చిన్నమండెం, న్యూస్‌టుడే : చలికాలం ప్రారంభమైంది.. పలు ప్రాంతాల్లో మంచు విపరీతంగా కురుస్తోంది. ఈ కాలం వచ్చిందంటే చిన్నారులు జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత జబ్బులతో ఇబ్బంది పడుతూ న్యుమోనియా బారిన పడుతున్నారు. మొదట్లోనే దీన్ని గుర్తించి కట్టడి చేయకుంటే ఈ జబ్బు ప్రాణాంతకం అయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సర్వే చేపట్టాలని వైద్య సిబ్బందికి ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో ఈ సర్వే ప్రారంభించారు.

చలికాలం అప్రమత్తత అవసరం : నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి చంటిబిడ్డలు న్యుమోనియా బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. పిల్లలను వెచ్చటి ప్రాంతంలో ఉంచడంతో పాటు వారి చెవుల్లోకి గాలి వెళ్లకుండా చూసుకోవాలి. తలుపులు, కిటికీలు తెరిచి పెట్టడం, బయట వాతావరణంలో తిప్పడం వల్ల న్యుమోనియా బారిన పడే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు దగ్గు, ఆయాసం ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. చిన్నారులను గుర్తించి న్యుమోనియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేస్తున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



చిన్నారుల్లో శ్వాస సంబంధిత సమస్యలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకూడదు. అలాంటి చిన్నారులను గుర్తిస్తే వెంటనే వారికి వైద్య సేవలు అందివ్వాలి. జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పిల్లలను గుర్తించాలని సూచించాం. ఈ ప్రక్రియ ప్రారంభమైంది. వైద్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చిన సమయంలో చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలి.

- డాక్టర్‌ లక్ష్మీనరసయ్య, డీఎంహెచ్‌వో

అన్నమయ్యకు తీపెక్కువ

● పెరుగుతున్న మధుమేహం.. రక్తపోటు

సర్వే నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

రాయచోటి, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో ఆహార అలవాట్లు, శారీరక ఒత్తిడి.. వ్యాయామం లేకపోవడంతో ఎక్కువ మంది రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్నారు. క్యాన్సర్‌ బాధితులు క్రమంగా పెరుగుతున్నారు. అసంక్రమిత రోగాల (ఎన్‌సీడీ) వ్యాప్తిని తెలుసుకొనేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్‌సీడీసీడీ 3.0 సర్వే ముగిసింది. రక్తపోటు (బీపీ), మధుమేహం, క్యాన్సర్‌ వ్యాధుల బారిన ఎక్కువ మంది పడినట్లు గుర్తించారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు నాలుగో విడత సర్వే ఇటీవల ప్రారంభించారు. జిల్లాలో 18 ఏళ్లు పైబడిన ప్రజలు ఆరోగ్య స్థితిగతులు అసంక్రమిక వ్యాధులపై సమగ్ర వివరాలు సేకరించారు. వైద్య పరీక్షలతో ధ్రువీకరించాక దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను గుర్తించారు. వైద్య పరీక్షలు చేసే వరకు చాలా మందికి ఒంట్లో రోగం ఉన్నట్లు తెలియలేదని చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలు తెలియజేసి వారి జీవన శైలి, ఆహార అలవాట్లలో మార్పులు తీసుకురావడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకొంటున్నామని డీఎంహెచ్‌వో డాక్టరు లక్ష్మీనరసయ్య, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం సమన్వయ అధికారి శివప్రతాప్‌ తెలియజేశారు.

ఎన్‌సీడీడీసీ సర్వేలో వెల్లడైన వ్యాధులు, బాధితుల వివరాలివి

వైద్య పరీక్షల లక్ష్యం	13,99,330
ఇప్పటి వరకు చేసింది	12,55,401
రక్తపోటు	95,275 (10.03 శాతం)
మధుమేహం	78,633
క్యాన్సర్‌ బాధితులు	489 (నోటి: 146 రొమ్ము: 176 గర్భాశయ: 167)

ఈ-నారీమనీ

కంభంవారిపల్లి, రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వ్యవస్థల్లో పలుమార్పులు చేపట్టింది. మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించింది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ-నారీ వ్యవస్థను అమలులోకి తీసుకొచ్చింది. గ్రామాల్లో నివసించే యువతులకు జీవనోపాధి కలిగేలా ఈ-నారీ వ్యవస్థ దోహదపడుతోంది. ప్రస్తుతం గ్రామాల్లో వెలుగు సిబ్బంది సంఘాల సభ్యురాళ్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ-నారీలను ఎంపిక చేయడంలో నిమగ్నమయ్యారు. ఎంపికైన మహిళలకు బ్యాంకింగ్‌, రికార్డుల నిర్వహణ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం, సహకరించడం వంటి పనులు చేపట్టాల్సి ఉంటుంది.

● **అతివల ఆర్థికాభివృద్ధికి :** ● గ్రామాల్లో వెలుగు గ్రూపులను ఇప్పటి వరకు సీఏలు పర్యవేక్షించేవారు. ఇకపై ఈ-నారీగా ఒకరిని ఎంపిక చేసి, ఈ బాధ్యతలను పర్యవేక్షిస్తారు. పది సంఘాలకు ఒక మహిళను ఎంపిక చేసి, వారికి గౌరవ వేతనం ఇవ్వనున్నారు. ఎంపికైన మహిళ తమ పరిధిలో ఉన్న పది సంఘాల బాధ్యతలు చూడాల్సి ఉంటుంది. ● సభ్యురాళ్లు పొదుపు చేసేలా, రుణంగా తీసుకున్న నగదును సకాలంలో చెల్లించడం, సంఘాల రికార్డులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేస్తారు. ఈ-నారీగా ఎంపిక కావాలంటే కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

● **సమర్థంగా సంఘాల నిర్వహణ :** వెలుగు సంఘాలను సమర్థంగా నిర్వహించడానికే ఈ-నారీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ఈ-నారీలను ఎంపిక చేయడంలో సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి దోహదపడుతుంది. సంఘాలను సక్రమంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం.

- నాగేశ్వరరావు వెలుగు పీడీ, అన్నమయ్య జిల్లా

జిల్లాలో ఎంపిక ఇలా..

మండలాలు	30
మండల సమాఖ్యలు	30
గ్రామ సంఘాలు	1056
మహిళా సంఘాలు	29,667
సభ్యులు	2,87,269 మంది
ఈ-నారీల లక్ష్యం	2,960 మంది

ప్లాటుకో బోరు.. అక్రమం జోరు

గాలివీడులో ఎలాంటి అనుమతి లేకుండా వెలుస్తున్న అక్రమ లేఅవుట్లలో ఇష్టారీతిలో బోర్లు వేస్తున్నారు. రియల్టర్లే నిర్మాణాలు చేపట్టి అందులో బోర్లు వేయించి విక్రయిస్తున్నారు. బోరు తవ్వించుకోవాలంటే వాల్టా చట్టం ప్రకారం రెవెన్యూశాఖ అనుమతి తీసుకునేవారు. పాత బోరు బావికి కనీసం 200 అడుగుల దూరంలో నూతన బోరు వేయించేవారు. ప్రస్తుతం ఎవరి అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ నాలుగైదు గంటల్లో బోరు బావి తవ్వేస్తున్నారు. ఇలా రాత్రికి రాత్రే బోర్ల తవ్వకాలు చేస్తున్నా సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం. కదిరి రోడ్డు గుర్రాలమిట్ట దిగువ ప్రాంతాల్లో బోర్లు వేశారు. బోరు బావులు అధికమై భూగర్భ జలాలు అడుగంటి నీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

డ్రోన్‌ టేక్‌ వర్రీ బ్రో

సాగుకు సాంకేతిక దన్ను

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై కూటమి ప్రభుత్వం రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. రైతులు కూడా మూస సాగు విధానాలకు స్వస్తి పలుకుతూ ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వరి నాట్లు, పంట ఒబ్బిడి, కలుపు తొలగింపు పనులకు యంత్రాల వినియోగం బాగా పెరిగింది. కూలీల సమస్యను అధిగమించారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలతో డ్రోన్ల వినియోగం కూడా ఊపందుకుంటోంది. ఎరువులు, పురుగు మందుల పిచికారీకి వాటిని వినియోగించేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ముందుకొస్తున్న రైతులకు 80 శాతం రాయితీపై డ్రోన్‌ పరికరాన్ని అందజేస్తున్నారు. సంఘాలుగా ఏర్పడిన రైతులకు ఈ పరికరాన్ని రాయితీపై అందజేసి దాని వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్న యువ రైతులను ఎంపిక చేసి ఈ పరికరాన్ని అందజేస్తున్నారు.

● సాగు భూమి	8,88,810 ఎకరాలు
● రైతుల సంఖ్య	3,18,198
● జిల్లాలో మొత్తం సాగు	56 వేల ఎకరాలు
● ఏర్పాటు చేసిన కర్షకుల బృందాలు	25
● ఇప్పటి వరకు పంపిణీ చేసిన డ్రోన్లు	25
● ఒక్కో యూనిట్‌ ధర	రూ.9.80 లక్షలు
● అన్నదాత వాటా	రూ.1.95 లక్షలు
● బ్యాంకు అందించే రుణం	రూ.7.80 లక్షలు

ఉపయోగాలివి...

● పంటకు పురుగుల మందు, ఎరువుల పిచికారీని పాత విధానంలో చేస్తే ఎకరాకు సగటున 200 లీటర్ల నీరు అవసరం ఏర్పడుతుంది. అదే డ్రోన్‌ పరికరంతో అయితే 10 లీటర్ల నీరు సరిపోతాయి. ● ఈ పరికరంతో నానో యూరియాను వినియోగిస్తే మొక్కకు 90 శాతం చేరుతుంది. అదే యూరియాను నేరుగా చేత్తో చల్లితే పంటకు 40 నుంచి 50 శాతం వరకు మాత్రమే చేరుతుంది. ఈ పరికరం వినియోగంతో కూలీల అధిగమించడంతో పాటు తక్కువ సమయంలో పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుంది.

రైతులు ముందుకు రావాలి

రైతుల ఆలోచనల్లో మార్పు రావాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికత ద్వారా సాగు చేపట్టాలి. యాంత్రీకరణ ద్వారా ఖర్చు, సమయం ఆదా అవుతుంది. డ్రోన్‌ పరికరాలను 80 శాతం రాయితీపై అందజేస్తున్నాం.

- శివనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్‌ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్‌
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్‌ ద్వారా తెలియజేయండి
జి.ఎస్‌.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626 మదనపల్లి : 80080 01768

(c) eenadu

వైకాపా ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండల పరిషత్తు అధ్యక్షురాలు (ఎంపీపీ) లక్ష్మీనరసమ్మపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అవిశ్వాస తీర్మానానికి 10 మంది చేతులు ఎత్తి మద్దతు ప్రకటించారు. దీంతో ఒంటరిగా మిగిలిన ఎంపీపీ తన పదవిని కోల్పోయారు. మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎంపీపీని పదవి నుంచి తొలగించారు. వైకాపా బెదిరింపు రాజకీయాల కారణంగా 2021 సంవత్సరంలో అన్ని 11 ఎంపీటీసీ స్థానాలను వైకాపా ఏకగ్రీవంగా దక్కించుకుంది. ఎంపీపీ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు చేయడంతో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి ఇదే సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీనరసమ్మకు అవకాశం కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గ సమీకరణలు మారిపోయాయి. ఎంపీపీకి వ్యతిరేకంగా సొంత పార్టీ ఎంపీటీసీ సభ్యులు విమర్శలకు దిగారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ గైర్హాజరయ్యారు. వైస్ ఎంపీపీలు రాధమ్మ, ఖాదర్‌వలీలతో పాటు ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ సంతకాలు చేశారు. అనంతరం చేతులను ఎత్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మదనపల్లె డీఎల్‌డీఓ అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నెగ్గిన విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. కొత్త ఎంపీపీ నియామకంపై కలెక్టర్ నుంచి అందే ఆదేశాలను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బి.కొత్తకోట మండల పరిషత్తు చరిత్రలో తొలిసారిగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం.. నెగ్గడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ షుకూర్, జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు పుస్తకంలో రాస్తున్న మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

మూత్ర గండం.. గట్టెక్కని జనం

-న్యూస్‌టుడే, బద్వేలు

యంత్రాల కొరతతో వినియోగంలోకి రాని పడకలు

● డయాలసిస్ కేంద్రాల్లో పెరుగుతున్న రోగుల సంఖ్య
● సిబ్బంది, పరికరాలు తక్కువతో ఇబ్బందులు

పనులు పూర్తిస్థాయిలో కాకముందే ఉమ్మడి కడప జిల్లాలో గత వైకాపా ప్రభుత్వం హడావుడిగా డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించారు. ఆశించిన మేర ఇక్కడ వైద్య సేవలు అందకపోవడంతో కిడ్నీ బాధితుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. మరోవైపు ఏటా రోగుల సంఖ్య పెరుగుతున్నా సేవలందించాల్సిన సిబ్బంది, వ్యాధి తీవ్రత నిర్ధారించాల్సిన పరికరాలు కొరతగా ఉన్నాయి. దీంతో బాధితులు తీరా ఆ కేంద్రాలకు వచ్చాక వైద్యం సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, రాజంపేట, వైఎస్సార్ జిల్లాలో కడప, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు పట్టణాల్లో ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. ప్రతి రోజూ మూడు నుంచి నాలుగు షిఫ్టుల వంతున పరీక్షలు చేస్తున్నారు. బద్వేలు ప్రభుత్వ వైద్యశాలలో 2023లో రాహే కంపెనీ ప్రతినిధులు రూ.2 కోట్లతో కేంద్రాన్ని నిర్మించింది. 25 పడకలు, ఎనిమిది యంత్ర పరికరాలను సమకూర్చారు. డాక్టర్, మేనేజర్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ చెరొకరు, కంటింజెంట్ వర్కర్లు ఇద్దరిని నియమించారు. ఇక్కడికి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల నుంచి 60 మంది పైచిలుకు నిత్యం వస్తున్నారు. వీరి సంఖ్యకు తగ్గట్టు యంత్రాలు, సిబ్బంది లేకపోవడం గమనార్హం. బద్వేలు కేంద్రానికి ప్రత్యేకంగా జనరేటర్, మోటారు బోరు ఏర్పాటు చేయలేదు. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాసుపత్రికి చెందినవాటిని వినియోగిస్తున్నారు.

ఈ సమస్యలపై బద్వేలు డయాలసిస్ కేంద్రం వైద్యాధికారి రామ్‌ప్రసాద్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఇక్కడి సమస్యలను తమపై అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు.

రవాణా సౌకర్యంలేక ఇక్కట్లు

డయాలసిస్ చేయించుకునేందుకు వచ్చే రోగులకు రవాణా సౌకర్యం లేదు. ఆటోలు, బస్సుల్లో రాకపోకలు చేస్తూ వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఒక్కొక్కరు వారానికి మూడు సార్లు సెంటర్‌కు రావాల్సి ఉంది. క్రమం తప్పితే ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. చాలీచాలని వచ్చే రూ.10 వేల పింఛనుతో మందులు, ఆహారం, రవాణా ఖర్చులను భరించాల్సి వస్తోంది. రూ.15 వేలకు పెంచాలని చాలా ఏళ్లుగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాలు (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాలు (All Caste) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాల అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీలు నేడు (శనివారం, నవంబర్ 15న), రేపు (ఆదివారం, నవంబర్ 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **9154366099 & 9154772006** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

హార్సిలీహిల్స్‌లో శిక్షణ ఐఏఎస్‌లకు వీడ్కోలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో 20 మంది శిక్షణ ఐఏఎస్‌ల బృందం సందర్శించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన ఈ బృందం శుక్రవారం తిరుగు ప్రయాణమైంది. హార్సిలీహిల్స్ సందర్శనను పురస్కరించుకుని వీరికి వీడ్కోలు పలుకుతూ కొండపై ఉన్న ప్రైవేటు అతిథి గృహంలో జిల్లా అధికార యంత్రాంగం విందు ఏర్పాటు చేసింది. కలెక్టర్ నిశాంత్ కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, స్థానిక తహసీల్దారు బావాజాన్, మండల అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కింద పడి బాలుడి మృతి

సంబేపల్లి, న్యూస్‌టుడే: ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గాండ్లపల్లెకు చెందిన వెంకటరమణ, భారతి దంపతులకు ముగ్గురు పిల్లలున్నారు. వీరిలో పెద్ద కుమారుడైన షణ్ముఖ వెంకట సాయి(12), తమ్ముడితో కలిసి పొలానికి వెళ్లారు. అక్కడ పొలం దున్నుతున్న ట్రాక్టర్ కింద ప్రమాదవశాత్తు పడి మరణించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

గుర్తు తెలియని వ్యక్తి..

రైల్వేకోడూరు: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి(56) మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని బంధువులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎర్రచందనం దుంగల పట్టివేత

సుండుపల్లి, వీరబల్లి, న్యూస్‌టుడే: వీరబల్లి మండలం తాటిగుంటపల్లి సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో రూ. 10 లక్షల విలువైన 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం సానిపాయి రేంజి అధికారి వై.చంద్రారెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి అందిన సమాచారంతో గురువారం రాత్రి సానిపాయి అటవీరేంజ్ పరిధిలోని వీరబల్లి మండలం తాటిగుంటపల్లి సమీపంలో తనిఖీ చేస్తుండగా ఓ వాహనం అనుమానంగా వెళ్లి పోవడంతో తమ సిబ్బందితో వెంబడించామన్నారు. ఈ క్రమంలో దుండగులు సిద్ధారెడ్డిగారిపల్లె సమీపంలో కారును వదిలి పారిపోయారన్నారు. కేఏ09ఎం5813 నంబరు గల కారుతో పాటు దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఫొటో కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ టుడేలో 'న్యూస్‌టుడే' ఫొటో కంట్రిబ్యూటర్లుగా ఫొటోలు అందించేందుకు ఔత్సాహికులైన యువతకు ఆహ్వానం.

అర్హత : ఇంటర్మీడియట్ / ఏదైనా డిగ్రీ.

వయసు : 30 సంవత్సరాల లోపు.

అభిరుచి : ఫొటో రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికంగా పట్టు, పరిసర ప్రాంతాలపై అవగాహన, కలిసివెంచు కలిగి ఉండాలి.

ఫొటో కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు :

● రాయచోటి ● మదనపల్లె

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన, సొంతం డిజిటల్ కెమెరా (మీడియం/మెరుగైన రకం), స్మార్ట్‌ఫోన్, ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు **15-11-2025 & 16-11-2025** తేదీలలో (శని & ఆదివారం) **ఉదయం 9.30 గం॥ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9154991003** ఫోన్ నంబరులో సంప్రదించగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం
అలంఖాన్‌పల్లె, కడప. Cell: 8008551774.

అన్యాక్రాంతమైన ఆలయ భూమి స్వాధీనం

రామసముద్రం, న్యూస్‌టుడే : రామసముద్రం మండలం కురిజల గ్రామంలో అన్యాక్రాంతమైన చెన్నరాయస్వామి ఆలయ భూమిని శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు మదనపల్లె దేవాదాయశాఖ ఈవో రమణారెడ్డి తెలిపారు. గ్రామంలోని ఓ కుటుంబం ఈ భూములు తమ వంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఎండోమెంట్ శాఖకు అనుకూలంగా తీర్పు వెల్లడించడంతో పోలీసు శాఖ రక్షణ కోరినట్లు తెలిపారు. దీంతో రెవెన్యూ అధికారులు భూమిని సర్వే చేపట్టి ఎస్సై రమేశ్‌బాబు సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. సాంప్రదాయిక లీజుకు పాడిన పాటదారుకు భూమిని స్వాధీనపరిచినట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మునివెంకటస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలయ భూసర్వేను పరిశీలిస్తున్న ఈవో రమణారెడ్డి, ఎస్సై రమేశ్‌బాబు

వంకలో ఆక్రమణల అడ్డగింత

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : వంక పోరంబోకు స్థలంలో ఆక్రమణలను శుక్రవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం కథనం మేరకు.. పట్టణంలోని బీకేపల్లె రెవెన్యూ గ్రామం రెడ్డీస్‌కాలనీ విస్తరణ ప్రాంతంలో వర్షాధారంగా కోళ్లబైలు, పొన్నూటిపాళ్యం పంచాయతీల మీదుగా మదనపల్లెలోని వడవకర వరకు దాదాపు మూడు కిలో మీటర్ల పొడవున కొండవంక ఉంది. పట్టణ సరిహద్దు ప్రాంతంలోని వంకను ఇటీవల కొంత మంది తమకు పట్టాలున్నాయంటూ ఇళ్ల నిర్మాణాలకు చదును చేస్తుండటంతో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. కొన్ని రోజులపాటు ఎటువంటి పనులు చేపట్టని వీరు తిరిగి శుక్రవారం వంక పోరంబోకు స్థలంలో గుడారాలు ఏర్పాటు చేస్తున్నారని ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యంకు పిర్యాదు రావడంతో బీకేపల్లె సచివాలయ వీఆర్వోలు ప్రవీణ్, సుమలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. గుడారాల ఏర్పాటును అడ్డుకుని సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్థల విషయం న్యాయస్థానంలో వివాదం నడుస్తుందని ఆర్ఐ చెప్పారు. అప్పటి వరకు సంబంధిత స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిర్మాణదారులను హెచ్చరించారు.

గుడారాలు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు, గ్రామ సిబ్బంది

డైట్‌లో ఘనంగా బాలల దినోత్సవం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని డైట్ కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి డీఈవో సుబ్రహ్మణ్యం పూల మాల వేసి నివాళులర్పించారు. నాణ్యమైన చదువు ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నరసింహారెడ్డి, అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొని నెహ్రూ సేవలను కొనియాడారు.

నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం

మూడు బృందాలతో కిడ్నీ రాకెట్ కేసు విచారణ

● బెంగళూరు వైద్యుడి కోసం ముమ్మర గాలింపు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లెలో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ వ్యవహారంపై మూడు బృందాలతో విచారణ ప్రారంభించినట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర 'న్యూస్‌టుడే'కు తెలిపారు. విశాఖపట్నం జిల్లా బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమున (29)కు శస్త్రచికిత్స చేసి కిడ్నీ తీయడంతో మృతి చెందిన విషయం విదితమే. దీనిపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల్లో ఒకరైన బెంగళూరుకు చెందిన వైద్యుడు పరారీలో ఉండటంతో అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. గ్లోబల్ ఆసుపత్రిలో ఉన్న సీసీ కెమెరాలను సాంకేతిక బృందం పరిశీలిస్తోందన్నారు. మరో రెండు రోజుల్లో ఈ కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని నిందితులను అరెస్టు చేస్తామన్నారు.

తండ్రి కుమారులిద్దరూ ప్రభుత్వ సేవలో..

కిడ్నీ కేసులో కేసు నమోదైన ఆంజనేయులు ప్రభుత్వ వైద్యుడు.. డీసీహెచ్‌ఎస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కుమారుడు డాక్టర్ అవినాష్ కలికిరి మండలం మహల్ సీహెచ్‌సీలో కాంట్రాక్ట్ ప్రాతిపదిక వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఈ ఏడాది జనవరి నుంచి సెలవులో ఉన్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. జిల్లాలోని ప్రాంతీయ, కమ్యూనిటీ వైద్యశాలలను జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారే (డీసీహెచ్‌ఎస్) పర్యవేక్షించాల్సి ఉంది. డీసీహెచ్‌ఎస్ ఆంజనేయులు తన కుమారుడు 11 నెలలుగా విధులకు హాజరు కాకపోవడంపై ఎలాంటి చర్యలు తీసుకున్నాడన్న వివరాలు బయటికి తెలియడంలేదు. ఎస్‌బీఐ కాలనీలో నూతన భవనంలో గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభమైన రోజు నుంచి డాక్టర్ అవినాష్ విధులకు రావడం లేదని మహల్ వైద్య సిబ్బంది చెబుతున్నారు. కిడ్నీ వ్యవహారం బయట పడిన రోజే డీసీహెచ్‌ఎస్ ఆంజనేయులు తాను సెలవుపై వెళ్తున్నట్లు లేఖరాసి రాయచోటిలోని తన కార్యాలయానికి పంపారని తెలిసింది. బెంగళూరు వైద్యుడికి ఇక్కడి గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు కేసుకు సంబంధించిన సమాచారం ఇవ్వడంతో ఆయన కనిపించకుండా మాయమైనట్లు తెలిసింది. ఆసుపత్రి వైద్యుల ఫోన్ కాల్స్ డేటాను పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. కిడ్నీ వ్యవహారం కేసులో ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

ములకలచెరువులో టమాట కిలో రూ.50

ములకలచెరువు: ములకలచెరువు మార్కెట్ యార్డులో టమాట ధరలు పుంజుకున్నాయి. గత నాలుగు రోజులు క్రితం కిలో టమాట రూ.25లు పలికింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సాగు చేసిన ఆ పంట పూర్తిగా దెబ్బతింది. తోటలు ఊజీ బారిన పూర్తిగా నాశనమయ్యాయి. ఈ నేపథ్యంలో గత నాలుగు రోజుల నుంచి రోజురోజుకూ ధరలు పుంజుకుంటున్నాయి. గురువారం మొదటి రకం 22 కిలోల బాక్సు ధర రూ.900లు పలకగా.. శుక్రవారం రూ.1100లు పలికింది. దీంతో టమాటా రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. ములకలచెరువు నుంచి కాయలు ఎగుమతి పెరగడంతో ధరలు పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

పట్టణాల అభివృద్ధికి ప్రాధాన్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పట్టణాల అభివృద్ధికి పుంగనూరు, కుప్పం, మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (పీకేఎం ఉడా) తగిన ప్రాధాన్యం ఇస్తుందని ఛైర్మన్ సురేశ్‌బాబు తెలిపారు. శుక్రవారం పీకేఎం ఉడా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ విచ్చేశారు. సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. అజెండాలోని 12 అంశాలు సమావేశంలో ఆమోదం పొందాయి. 4 పురపాలక సంఘాల్లో రూ.3 కోట్లతో పట్టణాభివృద్ధి చేపట్టాలని నిర్ణయించారు. మదనపల్లె పురపాలక సంఘానికి రూ.80 లక్షలు, పుంగనూరు రూ.70 లక్షలు, బి.కొత్తకోట రూ.80 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి ముందుగా చేయవలసిన పనులకు సమావేశంలో ఆమోదించారు. అలాగే పీకేఎం ఉడా కార్యాలయానికి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్ కొనుగోలు చేయడానికి ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ మహేశ్ పాల్గొన్నారు. అనంతరం డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో పురపాలక సంఘం కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. జేసీ ఆదర్శరాజేంద్రన్ భూములు అభివృద్ధి, బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అంశాలపై అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాయలసీమ జిల్లాలోని గ్రామాలు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందాలని ట్రైనీ ఐఏఎస్‌లు తరుణ్ యాదవ్, హర్షవర్ధన్, తన్మయ్, వినీత్ యాదవ్, సౌరబ్‌కుమార్, డి.ఆనంద్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో రెడ్డెయ్యతో పాటూ సిబ్బంది వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్‌లు మాట్లాడుతూ... మూడురోజులుగా మండలంలోని బి.యర్రగుడి, కోనంపేట, లక్కిరెడ్డిపల్లె గ్రామాలను పర్యటించి జీవన విధానము, జీవనోపాధి కల్పన, భూసమస్యలపై ఆరాదీశారన్నారు. రాయలసీమ జిల్లాల్లో చాలా గ్రామాలు వెనుకబడి ఉన్నాయని ఆర్థికంగా అవి అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి గ్రామాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్య, ఈవోపీఆర్డీ ఉషారాణి, అధికారులు పాల్గొన్నారు.


ఐఏఎస్ తరుణ్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, కడప , డి.నెం.72/272-5-18, 1వ అంతస్తు, కర్నూలు- చిత్తూరు ఎన్‌హెచ్-40 రోడ్డు, వినాయకనగర్ సర్కిల్ దగ్గర , కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003,ఫోన్: 08562-244594, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

LiFE Lifestyle for Environment

ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యాపరణము, అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి ఇ.ఐ.ఎ. ప్రకటన ఎస్.ఒ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్ ప్రకారం, "**మెస్సర్స్ గ్లోబల్ మైన్స్ & మినరల్స్ వారు సర్వేనెం.2850/1పార్ట్ (6.61హెక్టార్లు), 2850/2పార్ట్ (0.21హెక్టార్లు), 2850/3పార్ట్ (1.26హెక్టార్లు), 3079/1పార్ట్ (0.36హెక్టార్లు), 3079/2పార్ట్ (0.48హెక్టార్లు), 3078/1పార్ట్ (0.21హెక్టార్లు), 3078/2పార్ట్ (0.18హెక్టార్లు) నూలివీడు(గ్రా), గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.80 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో 9.31 హెక్టార్ల విస్తీర్ణంలో 52,583 టీపిఏల సామర్థ్యం గల క్వార్ట్జ్ మైనింగ్ చేయుటకు** ప్రతిపాదించిన ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప జిల్లా వారు జారీ చేయు ప్రకటన.

ప్రతిపాదకుడు ఇచ్చిన ప్రాజెక్ట్ వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్ గ్లోబల్ మైన్స్ & మినరల్స్ (9.31హెక్టార్ల క్వార్ట్జ్ మైను), సర్వేనెం. 2850/1పార్ట్ (6.61హెక్టార్లు), 2850/2పార్ట్(0.21హెక్టార్లు), 2850/3పార్ట్(1.26 హెక్టార్లు), 3079/1పార్ట్ (0.36హెక్టార్లు)), 3079/2పార్ట్(0.48హెక్టార్లు), 3078/1పార్ట్ (0.21హెక్టార్లు), 3078/2పార్ట్ (0.18హెక్టార్లు) నూలివీడు(గ్రా), గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 80743 61365
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వేనెం.2850/1పార్ట్(6.61హెక్టార్లు), 2850/2పార్ట్(0.21హెక్టార్లు),2850/3పార్ట్(1.26 హెక్టార్లు), 3079/1పార్ట్ (0.36హెక్టార్లు), 3079/2పార్ట్(0.48హెక్టార్లు), 3078/1పార్ట్ (0.21హెక్టార్లు), 3078/2పార్ట్ (0.18హెక్టార్లు) నూలివీడు(గ్రా), గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా, మొత్తం మైను లీజు ఏరియా విస్తీర్ణం:9.31హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబరు	శ్రీ పి.మహదేవరెడ్డి, డి.నెం.7/68, సర్వేనెం.సి26, పృథ్వీ ఆదిత్య ద్వారక విల్లాస్, కళ్యాణదుర్గం రోడ్డు, పిల్లగుడ్ల కాలనీ దగ్గర, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 80743 61365
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.80 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	క్వార్ట్జ్ మైనింగ్ కొరకు
6.ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 17.12.2025 సమయం : ఉ.10.30 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం దగ్గర, నూలివీడు (గ్రా) గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచబడునది.
 - i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, రాయచోటి, అన్నమయ్య జిల్లా
 - ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్. జిల్లా .
 - iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయచోటి, అన్నమయ్య జిల్లా
 - iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
 - v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, ఎ.ఆర్.కాలనీ, కర్నూలు.
 - vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.జిల్లా.
 - vii. తహసీల్దార్ వారి కార్యాలయము, గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా.
 - viii. గ్రామ పంచాయతీ కార్యాలయం, నూలివీడు (గ్రా), గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా

పైన తెలిపిన ప్రాజెక్ట్‌కు సంబంధించి పరిసర ప్రభావిత ప్రజలు ఏమైనా సూచనలు సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప, వైయస్.ఆర్. జిల్లా యొక్క సంతకం చేసిన అధికారి వారికి లిఖిత పూర్వకముగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు పంపించవలెను మరియు పైన సూచించిన తేది మరియు ప్రదేశము వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొని కూడా తెలియజేయవచ్చును.

సం/-
పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

ప్రదేశం : కడప
తేది : **14.11.2025**

కత్తితో దాడి.. పరిస్థితి విషమం

రామసముద్రం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటన రామసముద్రం మండలం పెద్దకురప్పల్లెలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు అశోక్‌కుమార్ తల్లి దుస్తులు శుభ్రం చేసి ఇంటి ముందు ఆరేస్తోంది. దుస్తులు ఆరేసే క్రమంలో పెద్దనాన్న కుమారుడు హరీశ్, అశోక్‌తో గొడవపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న హరీశ్ కత్తితో అశోక్ కడుపుపై పొడవడంతో పేగులు సైతం బయటకు వచ్చేశాయి. బాధితుడిని రామసముద్రం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యసేవల కోసం 108 వాహనంలో మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేశ్‌బాబు తెలిపారు.

హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు బాలబాలికల ఎంపిక

పుల్లంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఉమ్మడి కడప బాలబాలికల జట్లను ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్-19 జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కడప వైఎస్సార్ క్రీడా పాఠశాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి కడప జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన బాలికల జట్టుతో అధికారులు

రాజంపేట ఎన్జీవో కార్యవర్గం ఎన్నిక

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట తాలూకా ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్షుడిగా రాజంపేట పశు సంవర్ధక శాఖలో జూనియర్ వెటర్నరీ అధికారిగా పనిచేస్తున్న ఎం.వరదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం సంఘ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా నాగేశ్వర్, సహాయ అధికారిగా నరసింహులు, పరిశీలకునిగా వాసన్ వ్యవహరించారు. సంఘంలోని 12 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో సంఘం ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సంఘ కార్యదర్శిగా టి.విజయకృష్ణ, సహాయ అధ్యక్షుడుగా హరిప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులుగా కె.కిరణ్, చంద్రమౌళి, విజయకుమారి, పి.వెంకటేష్, కేవీటీవీ నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా నరసింహులు, ఎం.హరిప్రసాద్, సరళ, హర్షవర్ధన్, వెంకటసుబ్బయ్య, బి.మణి, కోశాధికారిగా బి.శ్రీనివాసరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘ కడప జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అడహాక్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన ఎన్జీవో తాలూకా సంఘం కార్యవర్గం

EENADU eClassifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Rampati Hare Kondaiah S/o Kondaiah (Old Name) Employed as School Assistant, Eguvapeta, Sidhout, Sidhout Mandal, YSR Kadapa District-516237 (AP), Residence of H.No.2/224, Chalamareddy Kottalu Village, Ponnavolu (Grama Panchayat), P.Kothapalli Post, Sidhout Mandal, YSR Kadapa District-516237. I have changed my name as Rampati Hari Kondaiah S/o Kondaiah. Hereafater my Name is Known as Rampati Hari Kondaiah S/o Kondaiah (New Name)

REAL ESTATE

LEASE/ RENT

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

COMMERCIAL

కడప పాలెంపాపయ్యవీధిలో మద్రాసు రోడ్డు నుండి 4వ బిల్డింగ్ కార్ పార్కింగ్, 24 గం॥లు నీటి సౌకర్యం కల్గిన G+1+2 ఫ్లోర్స్ (ఒక్కో ఫ్లోర్ 2100 Sqft) గల బిల్డింగ్, హాస్పిటల్స్, బ్యాంక్స్, ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్& కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును. ✆ 9133232320

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగ్‌ను బాడుగకు గాని లేక అమ్మబడును. Cell :7702936190.

JOBS

కడప మరియు చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు Sales Person (Male) కావలెను. జీతం: 25-30K+TA, DA. సంప్ర: 83286 75684.

ప్రొద్దుటూరులోని శ్రీ సంగమేశ్వర హైస్కూల్ వారి చక్కటి వసతి కలిగిన హాస్టల్‌కు వార్డెన్స్ కావలెను. Cell : 94407 29641, 90595 85727.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

‘పెద్దిరెడ్డి కుటుంబ బాధితులకు అండగా నిలుస్తాం’

మదనపల్లె పట్టణం : భూకబ్జాలు చేయడం, దౌర్జన్యాలు, రిగ్గింగులు చేసి ఎన్నికల్లో అడ్డదారిలో గెలవడం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ డాక్టర్ మైఫోర్స్ మహేశ్ విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దిరెడ్డి భూకబ్జాను తమ పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బట్టబయలు చేశారన్నారు. మంగళంపేట వద్ద అటవీ భూముల్లో 32.63 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు తేలడంతో కేసు నమోదైనట్లు తెలిపారు. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి పేర్లు ఉన్నాయన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం బాధితులు ఎవరైతే ఉన్నారో వారందరూ ముందుకు వస్తే జనసేన పార్టీ అండగా నిలిచి వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతుందన్నారు.

భాజపా నాయకుల సంబరాలు

బీహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డీఏ ఘన విజయం సాధించడంతో శుక్రవారం మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో భాజపా నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. బాణ సంచా పేల్చి కేకు కోసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సుపరిపాలన అందివ్వడంతో బీహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ విజయం సాధించిందన్నారు.

\- న్యూస్‌టుడే బృందం

ములకలచెరువులో సంబరాలు చేసుకుంటున్న భాజపా నాయకులు

ఎంత కష్టం.. ఎంత నష్టం

● వంతెనల నిర్మాణంలో జాప్యం
● ప్రయాణికులకు శాపం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : భారీ వర్షాలు కురిసినప్పుడు వాగులు, వంకలు జోరుగా ప్రవహిస్తుండటంతో ప్రయాణికులు కష్టనష్టాలకు గురవుతున్నారు. రహదారులపై వర్షపు నీటి ప్రవాహం వల్ల వివిధ మార్గాల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోతున్నాయి. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని వివిధ వాగులపై వంతెనలు నిర్మించలేదు. గత నెలలో కురిసిన వర్షాలకు రవాణా సంబంధాలు తెగిపోవడంతో కొత్త సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది.

బి.కొత్తకోట మండలం కంబాలపల్లె వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న ఆలేరు వాగు

● బి.కొత్తకోట మండలం కంబాలపల్లె వద్ద ఆలేరువాగు జోరుగా ప్రవహిస్తుండటంతో ఆంధ్ర - కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలకు ఆటంకం కలిగింది. పాత కాలంలో ఇక్కడ నిర్మించిన కాజ్‌వే గుంతలమయం కావడంతో వాహనాల రాకపోకలు ఆపివేయాల్సి వస్తోంది. ఈ కారణంగా ఇరు రాష్ట్రాల మధ్య బస్సులతో పాటు ఇతర వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల గుండా మళ్లించాల్సి వచ్చింది. కంబాలపల్లె వద్ద రూ.10 కోట్లతో వంతెనను నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలను పంపారు. గతంలో వంతెన నిర్మాణానికి టెండర్లను ఖరారు చేసినా పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఈ వ్యవహారం మరుగనపడింది.

● బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం చెరువు మరువ నీటి ప్రవాహం వల్ల మదనపల్లె మార్గంలో రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ప్రధాన రహదారి పైకి మరువ నీరు వస్తుండటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇదే మండలంలోని డేగానిపల్లె వద్ద వాగుపై కట్టిన కాజ్‌వే దెబ్బతింది. ఏ క్షణమైనా కాజ్‌వే తెగిపోయే ప్రమాదం పొంచి ఉంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు చలిమామిడి, సూరప్పవారిపల్లె గ్రామాలకు మూడు రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి.

బి.కొత్తకోట మండలం డేగానిపల్లె వద్ద దెబ్బతిన్న కాజ్‌వే

● పెద్దమండ్యం మండలం ఎల్లంవారిపల్లె వద్ద కుషావతినదిపై వంతెన నిర్మాణంలో జాప్యం వల్ల గాలివీడుకు రాకపోకలు స్తంభించిపోతున్నాయి. పెద్దమండ్యం శివారులో నదీ ప్రవాహానికి తగినట్లుగా వంతెన కట్టాలని స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన కొరవడింది. ములకలచెరువు మండలం కాలువపల్లె వద్ద పాపాఘ్నినదిపై వంతెనను నిర్మిస్తే అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు దగ్గరదారులు ఏర్పడుతాయి. గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేయాల్సిన అవసరం ఉంది. బి.కొత్తకోట - పెద్దపాళెం మార్గంలోని రాపూరివారిపల్లె, రామానాయునికోటల వద్ద దెబ్బతిన్న కాజ్‌వేను మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

కొత్తగా వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే 16వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి. బి.కొత్తకోట మండలం కంబాలపల్లె వంతెన నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలని తాజాగా మళ్లీ ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి నివేదించాం. భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులపై గుంతలను పూడ్చివేసే పనులను త్వరలోనే చేపడతాం. **- సూర్యనారాయణరెడ్డి, డీఈ, రహదారులశాఖ, మదనపల్లె.**

సందడిగా బాలల దినోత్సవం

పీలేరు (గ్రామీణ) : జంగంపల్లెలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మదనపల్లె పట్టణం : రోడ్డుపై ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థులు

దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలు నిర్వహించారు. నెహ్రూ దేశానికి అందించిన సేవలను అధికారులు వివరించారు. విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. - న్యూస్‌టుడే బృందం

పేద, మధ్య తరగతి ప్రజలకు..
మూర్ఛ, ఫిట్స్, వాయిలు వైద్య శిబిరం
స్థలం: వెలుగు స్కూల్, అమ్మ చెరువు మిట్ట, కదిరి రోడ్, మదనపల్లె
శ్రీ ఉదయ మోహన్‌రెడ్డి గారు ✆ 77999 96609
16-11-2025 ఆదివారం ఉదయం
10 గం॥ల నుండి 12 గం॥ల వరకు
♦ నెలకు 100/- రూ.లు మందుల కొరకు
♦ పాతరిపోర్టు, డా॥ గారి Case Sheet, వాడుతున్న మందులను తీసుకొనిరండి
డా॥ గోపాలం శివన్నారాయణ, M.D.D.M.(Neuro)
న్యూరాలజిస్ట్, విజయవాడ. Regd No. 15995
GBR ఫౌండేషన్, బాపట్ల వారిచే
తరువాత క్యాంపు 18-01-2026 ఆదివారం
(రెండు నెలలకొకసారి) ✆ 96181 12948

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే తెదేపా లక్ష్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శుక్రవారం పట్టణంలోని చిత్తూరు బస్టాండు సమీపంలో ఉన్న టౌన్ హాల్‌లో నిర్వహించిన మదనపల్లె నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. గ్రామీణ, మండల స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఏపీని తాకట్టుపెట్టి అప్పులు చేసి ప్రజలపై మోయలేని భారం మోపిందని విమర్శించారు. అలాంటి పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు గురుమూర్తిగౌడ్, సురేశ్, ఆర్.జె.వెంకటేశ్, మల్లికార్జునరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మల్లయ్య, ఆర్.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో సైనికుల త్యాగాలు మరువలేనివి

● ఆపరేషన్ సిందూర్ విజయ సూచిక ఆవిష్కరణ

ఆపరేషన్ సిందూర్ విజయ జ్ఞాపికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మదనపల్లె మాజీ సైనికుల సంఘం నాయకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : దేశ రక్షణలో సైనికుల త్యాగాలు మరువలేనివని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శుక్రవారం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయ జ్ఞాపికలో భాగంగా సైనికులు, రాకెట్ లాంచర్, యుద్ధ విమాన విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికులు దేశ సరిహద్దుల్లో ప్రాణాలను తెగించి రక్షణ కల్పిస్తుండటం వల్లే దేశంలో మనం సంతోషంగా ఉన్నామన్నారు. మాజీ సైనికులంతా కలసి ఆపరేషన్ సిందూర్ విజయ సూచిక ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ మదనపల్లెలో మాజీ సైనికులకంటూ ప్రత్యేక భవనం లేదని ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనిపై పరిశీలిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మదనపల్లెలో జవాన్ విగ్రహం ఏర్పాటుకు సహకారం అందిస్తానన్నారు. అందుకు ఖర్చుకూడా తనే భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మాజీ సైనికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మాజీ సైనికుల సంఘం నాయకులు కంచర్ల శ్రీనివాసులునాయుడు, వెంకటరమణారెడ్డి, లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, వెంకటస్వామి, యూసఫ్‌అలీఖాన్, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, భీమారెడ్డి, దిలీప్‌కుమార్‌లతో పాటు సభ్యులు, పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

నేడు వికలత్వ నిర్ధారణ పరీక్షలు

పీలేరు, న్యూస్‌టుడే : దివ్యాంగులకు ఉపకరణాలు ఇచ్చేందుకు అర్హులను ఎంపిక చేసేందుకు శనివారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా సహిత విద్య సమన్వయకర్త జనార్దన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో పీలేరు నియోజకవర్గంలోని భవిత కేంద్రాల్లోని 18 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు తప్పనిసరిగా సదరం ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్‌పోర్టు ఫొటోలు కూడా తీసుకురావాలని చెప్పారు. శిబిరంలో జరిగే నిర్ధారణ పరీక్షల తర్వాత ఎంపికైన పిల్లలకు అవసరమైన బ్యాటరీ సైకిల్, వీల్‌ఛైర్, ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు రోలేటర్స్, చంక కర్రలు లాంటి ఉపకరణాలు పంపిణీ చేస్తామన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : నిమ్మనపల్లె నూతన ఎంపీడీవోగా **ఫకృద్దీన్ సాహెబ్** శనివారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా డోన్ మండల డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి ఇస్తూ.. నిమ్మనపల్లెకు నియమించారు. కొత్తగా విధుల్లో ఎంపీడీవోకు ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపీడీవో రమేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు.

ఆందోళనలో బస్సు ప్రయాణికులు

పీలేరు, న్యూస్‌టుడే : మదనపల్లె నుంచి తిరుపతికి బయలుదేరిన మదనపల్లె డిపో ఆర్టీసీ బస్సు అర్ధాంతరంగా పీలేరులోని నడిరోడ్డుపై శుక్రవారం రాత్రి ఆగిపోయింది. ఉన్నఫళంగా బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. చక చకా బస్సు దిగేశారు. బస్సు మరమ్మతులకు గురైందని సిబ్బంది చెప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మరో బస్సు త్వరగా రాకపోవడంతో ప్రయాణికులు చాలా సేపు రోడ్డుపైన వేచిచుడాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

దాడులు, అత్యాచారాలపై పాలకుల నిర్లక్ష్యం తగదు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా దళిత బహుజనులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మాలమహానాడు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు యమలా సుదర్శన్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పుంగనూరు రోడ్డులోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు కపటప్రేమకు గురైన దళితులు నిలువుగా చీలిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో 2011 జనాభా లెక్కల ఆధారంగా అశాస్త్రీయంగా కుట్రపూరితంగా వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 16వ తేదీ మదనపల్లెలో నిర్వహిస్తున్న మాలమహానాడు రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో మాలలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మనోహర్, మోహన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మొబైల్ బ్యాంకింగ్ సేవలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం సేవలందించడానికి రిజర్వు బ్యాంకు అనుమతి ఇచ్చిందని మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం 72వ అఖిల భారత సహకారం వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆ బ్యాంకులో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఆర్ రోషన్‌జమీర్ విచ్చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ మదనపల్లె కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఖాతాదారులకు డిజిటల్ సేవలందించడం జరుగుతుందన్నారు. తద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయిన తర్వాత ఇతర వాణిజ్య బ్యాంకుల వలె టౌన్‌బ్యాంకు ఖాతాదారులకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు అవుతుందన్నారు. బ్యాంకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెలాఖరులో శత వసంతాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఛైర్మన్ తెలిపారు. డీఆర్ రోషన్ జమీర్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భాస్కర్‌కుమార్, డైరెక్టర్లు రవీంద్రనాథ్, రవికాంత్, ముక్తియార్, సోమశేఖర్, శివ, కృష్ణమూర్తి, సహకార శాఖ అధికారులు ప్రవీణ్, రెడ్డెప్ప, మురళి, బ్యాంకు సీఈవో పి.వి.ప్రసాద్, మేనేజరు రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టౌన్‌బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్

సి.బర్నేపల్లెలో పశువైద్య శిబిరం

కలికిరి : మండలంలోని సి.బర్నేపల్లెలో శుక్రవారం పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు, సాధారణ చికిత్సలు, నట్టల నివారణ మందు తాపడం, పిడుదుల మందులను పశుసంవర్థక శాఖ సిబ్బంది పిచికారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్థక శాఖాధికారి గుణశేఖర్ పిళ్లై, మదనపల్లె డీడీ శ్రీనివాసులునాయుడు, కలికిరి ఏడీ కేవీ నాయుడు, గర్భకోశ వ్యాధుల నిపుణులు కల్యాణ్, తిరుపతి పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ సుబ్బారావు, వైద్యులు జగన్మోహన్‌రెడ్డి, కీర్తి, అనంత తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే : గుర్రంకొండ బస్టాండులో అడ్డదిడ్డంగా ఆటోలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చోదకులపై కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం సాయంత్రం ఎస్ఐ బాలకృష్ణ హెచ్చరించారు. చోదకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. చోదకులు విధిగా యూనిఫాం ధరించాలన్నారు. అధిక ధరలు వసూలు చేసినా, ఓవర్‌లోడ్ వేసినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రతి వాహనానికి విధిగా బీమా చేయాలని సూచించారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటించాలని సూచించారు.

అవగాహనే సైబర్ ముప్పు నివారణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : సైబర్ ముప్పును నివారించడంలో విద్యార్థులు నైపుణ్యం సాధించాలని అబుదాబి ఆల్ఫా డేటా ఎల్ఎల్‌సీ సీనియర్ నెట్‌వర్క్ సెక్యూరిటీ లీడ్ సప్తగిరి ఏలుమలై అన్నారు. శుక్రవారం స్థానిక మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో డీప్ లెర్నింగ్ మెడల్స్ ఫర్ ప్రిడిక్టివ్ సైబర్ థ్రెట్ ఇంటిలిజెన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ రంగంలో పెరుగుతున్న ముప్పులను ముందస్తుగా గుర్తించడంలో డీప్ లెర్నింగ్ మోడల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. ఆధునిక సైబర్ దాడులు క్రమంగా సమస్యాత్మకంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న భద్రతా ప్రమాణాలు మాత్రమే సరిపోవని, సమస్యను ముందుగా గ్రహించగలిగే మేధస్సు కలిగి ఉండాలన్నారు. కంప్యూటర్లు, మొబైల్స్ అప్లికేషన్లల్లో హ్యాకర్లు దాడి చేయకుండా యాంటి వైరస్, ఫైర్వాల్ సాఫ్ట్‌వేర్‌లను, పాస్వర్డులను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ, సమన్వయకర్తలు శివరామన్, గీతాంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

RUKMINIDEVI ARUNDALE COLLEGE OF EDUCATION
Madanapalle - 517325, Annamayya Dist., Andhra Pradesh.
(A Unit of Besant Centenary Trust)
(Affiliated to Sri Venkateswara University, Tirupati & Recognised by NCTE)
B.Ed Spot/CATEGORY-B Admissions
Applications are invited from eligible candidates to fill **Category-B**/Left over seats in convener quota under **Spot Admissions** in 2 year B.Ed Course for the Year 2025-2026 from 14-11-2025 to 15-11-2025 Admissions will be made as per rules of APEDCET 2025 & APSCHE norms.
Dated : 13-11-2025
Contact : 08571-227052
Principal

CHIRSTIAN COLLEGE OF EDUCATION
Madanapalle - 517325, Annamayya Dist., Andhra Pradesh.
(Affiliated to Sri Venkateswara University, Tirupati & Recognised by NCTE)
B.Ed Spot/CATEGORY-B Admissions
Applications are invited from eligible candidates to fill **Category-B**/Left over seats in convener quota under **Spot Admissions** in 2 year B.Ed Course for the Year 2025-2026 from 14-11-2025 to 15-11-2025. Admissions will be made as per rules of APEDCET 2025 & APSCHE norms.
Dated : 13-11-2025
Contact : 08571-225549
Principal

ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రేమ జంట వేడుకోలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కుటుంబ సభ్యుల నుంచి ప్రాణ హాని ఉందని తమకు రక్షణ కల్పించాలని ఓ ప్రేమ జంట శుక్రవారం సాయంత్రం మదనపల్లె రూరల్ పోలీసులను ఆశ్రయించింది. మదనపల్లె మండలం యనమలవారిపల్లెకు చెందిన జ్ఞానప్రకాశ్ (19), తమిళనాడు రాష్ట్రం చెందిన రూపిక (19) రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. గత నెల 29న ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వీరు రాయలపేట సమీపంలోనే ఉన్న ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. అమ్మాయి కుటుంబ సభ్యులు గాలిస్తుండటంతో తమకు రక్షణ కల్పించాలని కోరుతూ మదనపల్లె పోలీసులను ఆశ్రయించారు. ఇరువర్గాలను పిలిపించి మాట్లాడుతామని పోలీసులు తెలిపారు.

జ్ఞానప్రకాశ్, రూపిక

చికిత్స పొందుతూ కార్పెంటర్ మృతి

జాకీర్‌హుస్సేన్ (పాత చిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్పెంటర్ మృతి చెందిన ఘటన మదనపల్లెలో జరిగింది. పట్టణంలోని సైదాపేటకు చెందిన జాకీర్‌హుస్సేన్ (38) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 11వ తేదీన పనిలో భాగంగా బీకేపల్లె కాలనీకి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బైపాస్ రోడ్డులో కారు ఢీకొంది. మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. జాకీర్‌హుస్సేన్‌కు భార్య షాహీరా, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మద్యం తాగిన ఇద్దరు డ్రైవర్లపై కేసు

గుర్రంకొండ, న్యూస్‌టుడే : మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు చోదకులపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ బాలకృష్ణ చెప్పారు. కడప వైపు వెళ్తున్న లారీ డ్రైవర్, బొలెరో డ్రైవర్ మద్యం తాగి వాహనం నడపడంతో కేసు నమోదు చేసి, చోదక పత్రాలు రద్దు చేయడానికి రవాణా శాఖాధికారులకు పంపినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

వాల్మీకిపురం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం మండలంలోని గంగాదొడ్డిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గంగాదొడ్డికి చెందిన శ్రీరాములు (58) సొంత పనులపై పొరుగున వాల్మీకిపురానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీరాములకు కాలు విరిగిపోవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. 108 స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కన్నవారి చెంతకు చేరిన బాలిక

మదనపల్లె నేరవార్తలు : పాఠశాలకు వెళ్లిన చిన్నారి అదృశ్యం కావడం ఘటనపై మదనపల్లెలో కలకలం రేపింది. పట్టణంలోని రంగారెడ్డికాలనీకి చెందిన శశికుమార్ కుమార్తె అంజలిగ్రేస్ (7) స్థానిక ఓ పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు బాలికను పాఠశాలలో వదిలారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పాఠశాలకు వెళ్లిన చిన్నారి తల్లి శైలజకు తమ కుమార్తె పాఠశాలలో లేదని తెలియడంతో కంగారుపడింది. చిన్నారి పెద్దమ్మ కిరణ్మయి వచ్చి పాపకు అనారోగ్యంగా ఉందని, ఇంటికి పంపాలని కోరడంతో పంపినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. కిరణ్మయి మానసిక స్థితి సరిగ్గా లేదని బిడ్డను ఎక్కడికో తీసుకెళ్లిందని ఆందోళన చెందిన శైలజ ఒకటోపట్టణ పోలీసులను ఆశ్రయించింది. ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐలు అన్సర్‌బాషా, శివకుమార్‌లు వేర్వేరు బృందాలుగా ఏర్పడి గాలించారు. పాఠశాల సమీపంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించి చిన్నారిని ఆమె పెద్దమ్మ కిరణ్మయి ఆర్టీసీ బస్టాండు వరకు వెళ్లి రాజంపేట బస్సు ఎక్కినట్లు గుర్తించారు. హుటాహుటిన వెళ్లిన పోలీసులు చిన్నారిని, పెద్దమ్మ కిరణ్మయిని రాజంపేటలో గుర్తించారు. వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజంపేట స్టేషన్‌లో చిన్నారిని, ఆమె పెద్దమ్మ కిరణ్మయిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

ప్రజల్లో ఉంటాం.. సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజల సమస్యలు వింటున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే: నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి పలు అర్జీలను స్వీకరించి సమస్యలను విన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత మండలాల అధికారులకు పంపిం త్వరగా పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

ఎరువుల దుకాణాల తనిఖీ

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడులో ఎరువుల దుకాణాలను శుక్రవారం ఏడీఏ అహ్మద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఎరువులు, క్రిమి సంహారక మందులు నిర్ణయించిన ధర కంటే అధికంగా అమ్మకం చేయకూడదన్నారు. అనుమతి లేని ఎరువులు దుకాణాల్లో ఉండకూడదన్నారు. దుకాణాల ముందు ఎరువుల నిల్వలు, ధరలు పట్టిక ఉంచాలన్నారు. రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. నిబంధనల పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏవో గౌతమి పాల్గొన్నారు.

ఎరువుల గోదాంను పరిశీలిస్తున్న ఏడీఏ అహ్మద్, ఏవో గౌతమి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

స్పందనకు వందనం

గుంతలకు మరమ్మతులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కడప - చెన్నై జాతీయ రహదారిపై ఉన్న రైల్వేకోడూరు పట్టణంలో అనేక చోట్ల రహదారి దెబ్బతింది. ఈనాడులో రహదారి అధ్వాన స్థితిపై ఇటీవల ప్రచురించిన పలు కథనాలకు అధికారులు స్పందించారు. వర్షాలకు గుంతలు పెద్దవి కాగా అధికారులు గురువారం మరమ్మతులు చేపట్టారు. తారు, కంకర కలిపిన మిశ్రమంతో గుంతలను పూడ్చారు. ఒక్కో ప్రాంతం ప్రాధాన్యతనుబట్టి మరమ్మతులు చేపడుతున్నట్లు సిబ్బంది వివరించారు.

గ్యాస్ పొయ్యిపై వంటకు ఆదేశం

గాలివీడు: గాలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్యాస్‌పై భోజనాన్ని వండాలని ఎంఈవో-2 శ్రీనివాసులు సూచించారు. గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. 'ఈనాడు'లో 'కట్టెలతో వంట.. కళ్లు మంట' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎంఈవో పాఠశాలను తనిఖీ చేశారు. కట్టెలపై వంట చేయడం తగదన్నారు. గ్యాస్‌పై వంట చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని హెచ్‌ఎం జాఫర్‌తో చర్చించారు. నిబంధనల మేరకు గ్యాస్‌పై వంట చేయకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

?: పట్టణంలోని ఎన్జీవో కాలనీకి వెళ్లే మార్గంలో నాగిరెడ్డి వీధిలో కొన్ని నెలలుగా మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. కొద్దిపాటి వర్షానికే మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. **- గోవిందు, స్థానికుడు**

✓: వెంటనే సిబ్బందిని పంపి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగింపజేస్తాము. **- రవి, కమిషనర్, రాయచోటి పురపాలక సంఘం**

?: రాజంపేట మండలం మందపల్లి గ్రామంలో పగలు, రేయి విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. **- గ్రామస్థులు**

✓: వెంటనే సిబ్బందిని పంపి విద్యుత్ దీపాలు రాత్రి సమయంలోనే పని చేసేలా చర్యలు తీసుకుంటాం. **- సురేష్‌బాబు, మందపల్లి పంచాయతీ కార్యదర్శి**

?: వెలిగల్లు నుంచే వచ్చే నీటిని పట్టణంలోని వీధులకు సక్రమంగా సరఫరా చేయడం లేదు. దీంతో ట్యాంకుల ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. అధికారులు స్పందించి నీటి సరఫరాను మెరుగుపరచాలి? **- కావ్యశ్రీ, స్థానికురాలు**

✓: నీటి సరఫరాను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటాం. స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- విశ్వ కిరీటి, ఏఈ, రాయచోటి పురపాలక సంఘం**

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

?: రాజంపేట మండలం బోయనపల్లి ప్రధాన రహదారిపైకి మురుగును వదిలేస్తున్నారు. దీంతో దోమలకు నిలయంగా మారుతోంది. **- మురళి, బోయనపల్లి**

✓: బోయనపల్లి గ్రామాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. రోడ్లపై ఉన్న మురుగును తొలగిస్తాం. **- వరప్రసాద్, ఎంపీడీవో రాజంపేట**

పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

రామాపురం, న్యూస్‌టుడే: కమ్మరపల్లె ఉన్నత పాఠశాలకు-3, సూరకవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలకు- 2 కంప్యూటర్లను తెదేపా మండల నాయకుడు నందలూరు కోటిరెడ్డి శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణనాయక్, నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను అందజేస్తున్న కోటిరెడ్డి

విద్యుత్తు పొదుపు ఎంతో అవసరం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపు చేయడం ఎంతో అవసరమని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌటపల్లెలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో కలిసి విద్యుత్తు శక్తి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వర్ల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్నవాసం సమస్యలతో సతమతం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి... పేరుకు మాత్రమే జిల్లా కేంద్రం. కనీస వసతులు కూడ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో 34 వార్డులకు గాను సుమారు 1.20 లక్షల వరకు జనాభ ఉన్నారు. అయితే మౌలిక వసతులు మాత్రం అరకొరగానే ఉన్నాయి. గత వైకాపా నాయకులు వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పట్టణంలో తాగునీటి సమస్య, అపారిశుద్ధ్యం, ట్రాఫిక్ వంటి సమస్యలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత అధికారులు, నాయకులు స్పందించి పురపాలకలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎన్జీవో కాలనీలో పేరుకున్న చెత్త నిల్వలు

తాగునీటి ఎద్దడితో విలవిల..

జిల్లా కేంద్రమైన రాయచోటికి ప్రధాన నీటి వనరు వెలిగల్లు జలాశయమే. పట్టణ ప్రజల అవసరాలకు ప్రతిరోజు సుమారు 2 కోట్ల లీటర్ల తాగునీరు అవసరం. అయితే ప్రస్తుతం వెలిగల్లు నుంచి 90 లక్షల లీటర్ల నీరు మాత్రమే పట్టణానికి సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరాలో సుమారు 30 శాతం మేర నీరు వృథాగా పోతోంది. లీకేజీలను సిబ్బంది సకాలంలో మరమ్మత్తులు చేయడం లేదు.

మురుగు కాలువలు లేక..

పురపాలక పరిధిలో పూర్తి స్థాయిలో మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం, ఉన్నవి దెబ్బతినడంతో ఎక్కడ చూసినా మురుగు నిల్వలే దర్శనమిస్తాయి. వాహనాల కొరతతో పురపాలకలో ఉత్పత్తి అయ్యే చెత్తలో సగ భాగం కూడా డంప్‌యార్డులకు తరలించలేక పోతున్నారు. పురపాలక పరిధిలో ఇప్పటి వరకు సుమారు 197 కి.మీ మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. ఇంకా 26 కి.మీ మేర కాలువల నిర్మాణం చేపట్టవలసి ఉంది.

గాంధీ బజారులో నిత్యం ట్రాఫిక్ కష్టాలు తప్పవు

ట్రాఫిక్‌తో బెంబేలు..

జిల్లా కేంద్రమైన రాయచోటిలో ట్రాఫిక్‌తో ఇబ్బందులతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులే కాకుండా కూడళ్లు, వాణిజ్య సముదాయ వీధుల్లో నిత్యం వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. రహదారులు విస్తరణ చేపట్టకపోవడం, ఫుట్‌పాత్‌లను చిరు వ్యాపారులు ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.

రహదారులు లేక...

జిల్లా కేంద్రలో చాలా వీధులు సీసీ రోడ్లకు నోచుకోలేదు. మట్టిదారులే దిక్కు. పురపాలక పరిధిలో 146 కి.మీ మేర సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 106 కి.మీ మాత్రమే నిర్మించారు. వర్షాకాలంలో ఈ రోడ్లు బురదమయంగా మారుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

పుస్తక పఠనంతో మనో వికాసం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే మంచి పుస్తకాలు చదివి జ్ఞాన సంపద పెంచుకోవాలని ఎంఈవో రెడ్డయ్య అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల పునస్కరించుకొని ఓబులవారిపల్లె, వైకోట గ్రంథాలయంలో శుక్రవారం విద్యార్థులతో పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషపై పట్టు సాధించేలా విద్యార్థులు పుస్తక పఠనం చేయాలన్నారు.

ఒంటిమిట్ట: నేటితరం విద్యార్థులు పుస్తక పఠనం చేస్తే మనో వికాసం పొందవచ్చని కొత్తమాధవరం గ్రంథాలయం అధికారి జయప్రకాష్ తెలిపారు. శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు.

ఓబనపల్లెలో గ్రామస్థుల ఆందోళన

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తమకు కనీస అవసరాలు కల్పించడంలో నాయకులు, అధికారులు తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ మండల పరిధిలోని ఓబనపల్లె గ్రామస్థులు ధర్నాకు దిగారు. స్థానిక సచివాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కస్తూరి మహేశ్వరనాయుడు, వార్డు సభ్యుడు హరినాథ్, జయపాల్, లావణ్య, శివప్రియ తదితరులు మాట్లాడుతూ... గ్రామంలో తాగునీటి మోటారు ఇరవై రోజుల క్రితం చెడిపోయిందన్నారు. ఇప్పటివరకు దాన్ని బాగు చేయించడంలేదని చెప్పారు. వీధి దీపాలు నాసిరకం అమర్చుతుండడంతో నెలకోసారి కాలిపోతున్నాయని చెప్పారు. ఈ సమస్యలను పలుమార్లు సర్పంచి, ఎంపీడీవో, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాపై మరో వర్గంవారు ఆగ్రహించడంతో కొంత ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఎలాంటి ఘర్షణలు జరగకుండా గ్రామస్థులకు సర్దిచెప్పారు. సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని అధికారులు చెప్పడంతో వారు శాంతించారు.

గ్రామ సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

INDIRA COLLEGE OF EDUCATION (B.Ed.,)
Y.V.Nagar, Madanapalle Road, Rayachoty, Annamayya (Dt).

B.Ed. Spot & Management Quota Admissions EdCET CODE : IDRC

B.Ed. Applications are invited from eligible candidates for the Academic Year 2025-26 under Management and Spot Admissions (Category A & B left over & not reported student seats). Application forms can collect from the College from **14.11.2025**. Last date for submission of applications is **15.11.2025**. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 52 + EWS - 09	Category B Seats = 25

Eligibility : Candidates shall have obtained an aggregate of 50% of marks at Degree / PG level Examination for OC and 40 % of marks in respect of BC and SC / ST. PRINCIPAL, 9490800055

బడిలో.. ఆనందాల జడిలో

✦ పల్లె పల్లెనా ఘనంగా బాలల దినోత్సవం

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం నెహ్రూ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కేకు కోసి పంచుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, బృందం**

పుల్లంపేట: నృత్యం చేస్తున్న చిన్నారులు

పెనగలూరు: చక్రంపేటలో కోలాటం చేస్తూ...

రాజంపేట: బహుమతులు చూపుతున్న విద్యార్థులు

లక్కిరెడ్డిపల్లె: ఆదర్శ పాఠశాల విద్యార్థినులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

ప్రథమ వర్ధంతి



జననం : 09.07.1962 మరణం: 15.11.2024

కీ॥శే॥ మన్నూరు శ్రీహరిప్రసాద్ గారు

మంచికి మారుపేరుగా నిలిచి, అనురాగం, ఆప్యాయతలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొన్న మీరు మాకు దూరమై ఏడాది గడిచిననూ మీ తీయని జ్ఞాపకాలు మా మదిలో నేటికీ మెదులుతూనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : శ్రీమతి మన్నూరు మహేశ్వరి

కుమార్తెలు / అల్లుళ్ళు
దేవినేని హరిత / ధృవకుమార్
మందల తేజశ్విని / దిలీప్‌కుమార్
మనుమరాలు : దేవినేని శ్లోక

అన్న : మన్నూరు చలపతి వదిన : శ్రీవల్లి
అక్క : ఈశ్వరమ్మ బావ : కట్టా కృష్ణయ్య నాయుడు
చెల్లెలు : వెంకటసుబ్బమ్మ బావ : కట్టా నరసింహులు నాయుడు

బాల్య వివాహాలపై సమాచారం ఇవ్వాలి

రాచపల్లె(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే ప్రజలు వెంటనే స్పందించి అధికారులకు సమాచారం ఇవ్వాలని కడప పట్టణ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో శ్రీవాణి పేర్కొన్నారు. మండలంలోని రాచపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ పెళ్లీడు రాకమునుపే బాలికలకు వివాహం చేస్తే అనేక అనర్థాలు కలుగుతాయని తెలిపారు. ఆరోగ్యపరంగా రుగ్మతలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇటీవల కాలంలో 16 ఏళ్ల లోపు చాలామంది అమ్మాయిలకు బలవంతంగా పెళ్లి చేస్తున్నారని, ఇలా చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. హెచ్‌ఎం లెక్కల జమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న సీడీపీవో శ్రీవాణి

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల కట్టడి

రాచపల్లె(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా కట్టడి చేయవచ్చునని సిద్దవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు అన్నారు. మండలంలో రాచపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కాలానుగుణ వ్యాధుల వ్యాప్తిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి ఇంట్లో దోమతెరలను వినియోగిస్తే దోమల కాటు నుంచి రక్షించుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జమాల్‌రెడ్డి, పర్యవేక్షకులు భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనరసమ్మ, సీహెచ్‌వో అక్ష, ఆరోగ్య కార్యకర్తలు నాగరాణి, శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిద్దవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు

ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: చిట్వేలి మండలం నక్కలపల్లెలో వెలసిన భవానిశంకరుని ఆలయంలో శుక్రవారం కార్తిక మాసోత్సవాల్లో భాగంగా స్వామివారిని సెనగకాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

భాజపా శ్రేణుల సంబరాలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో రైల్వేకోడూరులో శుక్రవారం ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయం శ్రీధర్, సీనియర్ నాయకులు తోట శ్రీనివాసులు, సుబ్బరాయుడు, సుబ్బారావు తదితరుల ఆధ్వర్యంలో స్థానిక టోల్‌గేట్ వద్ద బాణసంచా కాల్చారు. దేశ ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వంపై తిరుగులేని నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నారని చెప్పడానికి ఈ ఎన్నికలే తార్కాణమని వివరించారు. **రాజంపేట:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో శుక్రవాం పట్టణంలో ఆపార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు.

మిఠాయిలు పంచుకుంటున్న నాయకులు

రాజంపేటలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

స్టాక్ మార్కెట్‌పై విద్యార్థులకు అవగాహన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎంబీఏ విద్యార్థులకు ఆర్థిక మార్కెట్లపై సెక్యూరిటీలు, స్టాక్స్, మ్యూచువల్ ఫండ్ అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్సిస్ సెక్యూరిటీ క్లస్టర్ మేనేజర్ సి.శివ మాట్లాడుతూ సెక్యూరిటీ మార్కెట్ల నిర్మాణం, స్టాక్ మార్కెట్లు పని విధానం, డీమాట్ అకౌంట్ ప్రాసెస్, బ్రోకర్ పాత్ర వంటివి విద్యార్థులకు వివరించారు. డైవర్సిఫికేషన్, ఆర్థిక క్రమశిక్షణపై పలు కీలక సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు

5వ వర్ధంతి

మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం... నడిచిన ప్రతిదారి సదాశయం...
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం... మీరే మాకు మార్గదర్శి...
మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ... మీ 5వ వర్ధంతి సందర్భంగా
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం...

భార్య : శ్రీమతి మద్దిపట్ల ఇందిర

కుమారులు: సంకీర్త్ నాయుడు మద్దిపట్ల, Software Engineer, USA; డా॥ సుకీర్త్ నాయుడు మద్దిపట్ల, M.B.B.S.,
కోడళ్లు: శ్రీమతి సుమతి మద్దిపట్ల; శ్రీమతి సుప్రియ మద్దిపట్ల

స్వర్గీయ మద్దిపట్ల వెంకటరమణ గారు (M.V.రమణ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాకతీయ సేవాసమాఖ్య ఉపాధ్యక్షులు
కడప జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, రాజంపేట.
జననం : 01-07-1956 మరణం : 15-11-2020

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి-రాజంపేట మార్గంలోని చెన్నముక్కపల్లి సమీపంలోని రింగ్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్కిరెడ్డిపల్లె మండలం రెడ్డివారిపల్లెకు చెందిన నాగేంద్ర అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. సుండుపల్లి వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న నాగేంద్రను చెన్నముక్కపల్లి రింగ్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో నాగేంద్ర తీవ్రంగా గాయపడడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని వారు తెలియజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

వారపు సంత.. ప్రమాదాల చింత

సంబేపల్లె, న్యూస్‌టుడే : సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యం కోసం వారపు సంతలు జరుగుతాయి. ఈ సంతలలో ప్రజలు వారి ఇంటి అవసరాలకు కావాల్సిన సరకులు, కూరగాయలు వంటివి కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ వారపు సంత జరిగే ప్రాంతం ప్రమాదం జరిగేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే సంబేపల్లె మండల పరిధిలోని దేవపట్ల గ్రామ కేంద్రంలో ప్రతి గురువారం కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై వారపు సంత జరుగుతుంది. సంత పూర్తిగా రహదారికి ఇరువైపులా నిర్వహిస్తుంటారు. సంత జరిగే రోజున దేవపట్ల చుట్టుపక్కల పల్లెల నుంచే కాక రౌతుకుంట, బిడికి, నాగిరెడ్డిగారిపల్లి, రెడ్డివారిపల్లి, గుట్టపల్లె గ్రామాల నుంచి ఎక్కువ మంది ప్రజలు సంతకు వచ్చి కొనుగోళ్లు చేస్తుంటారు. అయితే సంత జరిగే ప్రాంతమైన జాతీయ రహదారి రాయచోటి, పీలేరుల వైపు నుంచి చూస్తే పల్లంగా ఉంటుంది. జనసమర్థం అధికంగా ఉండే సంత రోజు ఏదైనా వాహనం అదుపు తప్పితే పెను ప్రమాదం సంభవిస్తే ప్రాణ నష్టం జరుగుతుంది. అంతే కాకుండా దేవపట్ల-చిన్నమండెం, దేవపట్ల-చిన్నబిడికి మార్గాల కూడలి ఇక్కడే దేవపట్లలో జాతీయ రహదారితో అనుసంధానం అవుతాయి. దీంతో జాతీయ రహదారిపై వాహనాల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ చోటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కెనరా బ్యాంకు, అంగళ్లు జనాలతో రద్దీగా ఉంటుంది. దీంతో ప్రమాదం ఎటు వైపు నుంచైనా జరిగే అవకాశాలున్నాయి.

దేవపట్లలో జాతీయ రహదారిపైనే సంత

దేవపట్లతో అనుసంధానమైన చిన్నమండెం రోడ్డు

అంత్యక్రియలు

మా తండ్రి గారైన
శ్రీ రాయవరం వెంకట్రామిరెడ్డి
గారు 14-11-2025వ తేదీ శుక్రవారం స్వర్గస్తులైనారు. తదుపరి 15-11-2025వ తేదీ శనివారం ఉ॥ 10.30 గం॥లకు రాయచోటి పట్టణం, మా స్వగ్రామం చెన్నముక్కపల్లె నందు వీరి అంత్యక్రియలు జరుగును. కావున మా బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలపడమైనది.

ఇట్లు.. కుమారుడు :
రాయవరం రెడ్డిప్రశాంత్‌రెడ్డి
మరియు కుటుంబసభ్యులు
Cell : 7780247292

కీ॥శే॥ రాయవరం వెంకట్రామిరెడ్డి గారు
జననం : 01.01.1972 మరణం : 14.11.2025

(c) eenadu

పోషక విలువలు చూస్తే మతిపోతుంది!

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని సూర్యలంక సముద్రతీరం మతి రకం చేపలకు ప్రసిద్ధి. వీటిని కావలు చేపలు అని కూడా పిలుస్తారు. ఏటా నవంబరు నుంచి మార్చి వరకు ఐలా వలలతో మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తుంటారు. వేట బాగా సాగితే ఒక్కోసారి 30 నుంచి 50 టన్నుల వరకు పడతాయి. మతి రకం చేపల్లో ఒమేగా-3, విటమిన్ బి, ఫాస్పరస్, కాల్షియం వంటివి పుష్కలంగా ఉంటాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో వీటికి పేదల చేపలు అని పేరు. కిలో రూ.వందకే లభిస్తాయి. ఎండు చేపలను కంపెనీలకు తరలించి ఆయిల్ తీస్తారు. చేప నూనెను కొన్ని రకాల ఔషధాల తయారీలో వినియోగిస్తారు. అందుకే వీటికి డిమాండ్ ఎక్కువ. సూర్యలంక తీరం నుంచి చేపలను వ్యాపారులు ఆయా రాష్ట్రాలకు రవాణా చేసి విక్రయిస్తున్నారు. మత్స్యకారులకు వ్యాపారులు కిలోకు రూ.35 నుంచి 40 మాత్రమే చెల్లిస్తున్నారు.

కూత కొచ్చా... పాయింటు పట్టేస్తా!

బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో శుక్రవారం బాలలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికలు బల్లికురవ జడ్పీ పాఠశాలలో కబడ్డీ ఆడి సందడి చేశారు. బాలల దినోత్సవం విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు. - న్యూస్‌టుడే, బల్లికురవ

రూ.వంద కోట్ల భవనం.. సేవలకు సన్నద్ధం

కొలిక్కి వస్తున్న జీజీహెచ్ మాతాశిశు సంరక్షణ కేంద్రం

ఈనాడు - అమరావతి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో రూ.వంద కోట్లతో కాసాని-జింకానా మాతాశిశు సంరక్షణ భవన నిర్మాణం (ఎంసీహెచ్) కొలిక్కి వస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే.. వచ్చే జనవరిలోగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారవర్గాలు కృషి చేస్తున్నాయి. ఇప్పటికే యంత్ర పరికరాలు, ఫర్నిచర్ కొనుగోళ్లకు ప్రభుత్వం రూ.27 కోట్లు మంజూరు చేసింది. జీజీహెచ్‌లో మాతాశిశు సంరక్షణపరంగా చాలా కాలంగా ఇబ్బందులున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక భవనం నిర్మించాలని నిర్ణయించారు. అలా 2014లో రూ.35 కోట్ల అంచనా వ్యయంతో కసరత్తు మొదలుకాగా... 2018, 2020 నాటికి ఆ లెక్క రూ.80 కోట్లకు చేరింది. తల్లీబిడ్డలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆశయంతో తమవంతు సహకారం అందించేందుకు జింకానా సభ్యులు ముందుకొచ్చారు. వారి దాతృత్వంతో రూ.వంద కోట్లతో ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. వాస్తవానికి నవంబరు నెలలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నా.. భారీవర్షాలు, వరదల కారణంగా పనులు మందగమనంలో సాగాయి.

ఎంతో ఉపయోగం

- ఎంసీహెచ్ భవనం విస్తీర్ణం 2,69,245 చదరపు అడుగులు. సెల్లార్ తోపాటు జీ+5 బహుళ అంతస్తుల్లో నిర్మిస్తున్నారు.
- మొత్తం పడకలు 597. ప్రసూతి, శిశు వ్యాధుల చికిత్స విభాగానికి 300 పడకలు, చిన్నపిల్లల విభాగానికి 200, ఓపీసీయూకు 27, ఎస్ఎన్‌సీయూకు 40 పడకలు కేటాయించారు.
- బోధనా నిపుణులకు 30 గదులు, ఒకేసారి మూడొందలమంది వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరం ఏర్పాటవుతున్నాయి.

కీలక అడుగులు పూర్తి

యంత్ర పరికరాలకు కేటాయించిన మొత్తంలోంచి ఫర్నిచర్ కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జీజీహెచ్ వర్గాలు టెండర్లు పిలిచి నిర్వహణ బాధ్యతను జీజీహెచ్ వర్గాలే చూడనున్నాయి. అవసరమైన సిబ్బంది, ఫ్లోర్ మేనేజర్లు, ప్లంబర్లు, ఇతర సాంకేతిక సహాయకులను జింకానా నుంచి కేటాయించేలా ఇటీవల ఒప్పందాలు కుదిరినట్టు తెలుస్తోంది. నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు రెండు రోజుల క్రితం ఏడీఎంఈ సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు కష్టాలే

- నియంత్రికలు దెబ్బతింటే కొత్తవి అమర్చడంలో తీవ్రజాప్యం
- చేయి తడపనిదే పనిచేయని విద్యుత్తు సిబ్బంది

న్యూస్‌టుడే, బాపట్ల

- బల్లికురవ మండలంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని సరఫరా నిలిచిపోవటంతో దాని పరిధిలో పంటలకు సాగు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారు. మూడు నెలల పాటు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చకుండా ఇబ్బంది పెట్టారు. కొత్తది తీసుకురావటానికి సాగుదారుల నుంచి సిబ్బంది రూ.వేలు డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యను ఉన్నతాధికారులకు మొరపెట్టుకోవడంతో వారు స్పందించి కొత్తదాన్ని ఏర్పాటు చేయించారు.
- జిల్లాలో వ్యవసాయ, ఆక్వా సాగు ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే కొత్తవి అమర్చడంలో తీవ్ర జాప్యమవుతోంది. చిన్న, సన్నకారు రైతులు కొత్తవాటి కోసం విద్యుత్తు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. కొందరు విద్యుత్తు అధికారులు, సిబ్బంది చేయి తడపనిదే పని చేయడం లేదు.
- అద్దంకి, పర్చూరు, వేమూరు నియోజకవర్గాల్లో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఎక్కువ. రేపల్లె, బాపట్ల, చీరాల నియోజకవర్గాల్లో ఆక్వా కనెక్షన్లు అధికం. భట్టిప్రోలు, నిజాంపట్నం మండలంలోని తీర గ్రామాల్లో ఆక్వా కనెక్షన్లు ఉన్నాయి. లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 132 జూనియర్ లైన్‌మెన్, 141 సహాయ లైన్‌మెన్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. జేఎల్ఎం గ్రేడ్ పోస్టులు సైతం 22 ఖాళీగా ఉన్నాయి. వర్షం కురిసినా, గాలి వీచినా రొయ్యల చెరువులకు కరెంటు సరఫరా నిలిచిపోతోంది. రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో ప్రైవేటు వారితో పని చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఫ్యూజులు పోయినా, కరెంటు సరఫరాలో అంతరాయం కలిగినా చెరువుల వద్దకు వచ్చి పని చేసే ప్రైవేటు సిబ్బందికి రైతులు నగదు చెల్లించాల్సి వస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతింటే కొత్తది అమర్చటానికి 20 నుంచి 30 రోజుల సమయం పడుతోంది. చెరువుల వద్ద ఉన్న పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్తు ఉపకేంద్రం వద్దకు చేర్చి, అక్కడి నుంచి కొత్తది చెరువు వద్దకు తరలించటానికి రూ.4 నుంచి రూ.5 వేల వరకు రైతే భరించాల్సి వస్తోంది.

జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు 43,240 | ఆక్వావి.. 2,700

జాప్యం లేకుండా అందజేస్తాం: ఎస్ఈ

వ్యవసాయ, ఆక్వా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే వాటి స్థానంలో సత్వరమే కొత్తవాటిని అమర్చేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆంజనేయులు తెలిపారు. ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో లేని సమయంలో కొంత జాప్యం జరుగుతోందని, దీనిని నివారిస్తామన్నారు. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025, డిసెంబరులో ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తేనెటీగల పెంపకం, సేంద్రియ వ్యవసాయం కోర్సుల్లో ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు నవంబరు 30 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www.angrau.ac.in వెబ్‌సైట్‌ని చూడాలన్నారు. 90632 19959, 80960 85560 నంబర్లలో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల్లోపు సంప్రదించాలని సూచించారు.

ఆ చలివేంద్రానికి 110 ఏళ్లు

పట్నంబజారు... గుంటూరు నగరంలో వ్యాపార సముదాయాలకు కేంద్రబిందువు. ఒకప్పుడు మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఎడ్లబండ్లపై ఇక్కడికొచ్చి హోల్‌సేల్ దుకాణాల్లో సరకులు కొనుగోలు చేసేవారు. అప్పట్లో ఇక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. టోకు వ్యాపారులు, గుమస్తాలు, ముఠాకూలీలు గొంతు తడుపుకోవాలంటే యాతన పడాల్సి వచ్చేది. ఈ పరిస్థితికి చలించిపోయిన రాచపూడి సుబ్బారావు, కొత్త వెంకటసుబ్బారావు, పరుచూరు బాపనయ్య, గోనుగుంట్ల వెంకటసత్యనారాయణ, గుడివాడ లక్ష్మీనారాయణ, కె.రాములు అనే వ్యాపారులు శాశ్వత పరిష్కారం చూపాలనుకున్నారు. 1915లో మద్రాసు నుంచి పనివారిని పిలిపించి పట్నంబజారులో బోరుబావి వేయించి, చలివేంద్రం ఏర్పాటు చేశారు. నాటి నుంచి 'పట్నంబజారు ధర్మ చలివేంద్ర సంఘం' నడుస్తోంది. ఇక్కడో మహిళను నియమించి ఏడాది పొడవునా ప్రజల దాహార్తి తీర్చేవారు. దీని కోసం ఓ భవనం నిర్మించారు. ఇందులోని దుకాణాల ద్వారా వస్తున్న అద్దెలతో చలివేంద్రం నిర్వహణతోపాటు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పట్లోనే కోనేరురోడ్డు, ఏటుకూరు రోడ్డులోని శ్మశాన వాటికల వద్ద బావులు కూడా తవ్వించారు. రోజుకు దాదాపు మూడువేలమంది దాహార్తి తీరుస్తున్నామని పట్నంబజారు ధర్మ చలివేంద్ర సంఘం అధ్యక్షుడు అవ్వారు వెంకట సుధాకర్ తెలిపారు. సభ్యుల సహకారంతో నిర్విరామంగా సేవలందిస్తున్నామన్నారు. వేసవికాలంలో మజ్జిగ, చల్లని నీరు ఇస్తున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు

తాగునీరు పోస్తున్న సంఘ నిర్వాహకుడు

పట్నంబజారు ధర్మచలివేంద్ర భవనం

అనుమతులుంటేనే ఇసుక రవాణా

కొల్లూరు, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాను అనుమతించే ప్రసక్తే లేదని, నిబంధనలను మేరకు మాత్రమే ఇసుక తరలించాలని, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా మైనింగ్ అధికారి బాబు చెప్పారు. అనుమతులు లేకుండా కృష్ణానది నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను అధికారులు అడ్డుకోవడంతో తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ల యజమానులతో ఆయన మాట్లాడారు. నది సమీపంలోని గ్రామాలకు చెందిన వారు తమ సొంత అవసరాలకు సంబంధిత సచివాలయంలో ముందస్తు అనుమతులు పొందిన తర్వాతే ఇసుక తరలించేందుకు అనుమతిస్తామని తెలిపారు. దూర ప్రాంతాల్లోని వినియోగదారులు సంబంధిత యాప్ ద్వారా నిర్ణీత రుసుం చెల్లించి మండలంలోని గాజుల్లంక వద్దనున్న డంప్ నుంచి ఇసుకను రవాణా చేసేందుకు వీలుంటుందని చెప్పారు. గాజుల్లంక వద్దనున్న డంప్ నిర్వాహకులు టాక్టర్లలో ఇసుక నింపడం లేదని లారీల్లో నింపే ఇసుకకు నిర్ణీత రుసుం కన్నా ఎక్కువ వసూలు చేస్తున్నారని ట్రాక్టర్ల యజమానులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డంప్ నిర్వాహకులు వ్యవహరిస్తే ఫిర్యాదు చేయాలని చెప్పారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సై అమర్‌వర్ధన్ పాల్గొన్నారు.

జిల్లాకు నాలుగు ఆటిజం కేంద్రాలు

బాపట్ల: జిల్లాకు నాలుగు ఆటిజం కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోని భవిత కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎంశ్రీ కేంద్రాల్లో ఆటిజం కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మంగళగిరి మండలంలోని చినకాకాని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించారు.

ఆ ఊరి దేవుడిని అందరూ చూడాలని..

పూర్వం పెద్దలు ఏం చేసినా దానికి అర్థం.. పరమార్థం ఉంటుంది. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల వాసులు ఇదే తీరున ఆలోచించారు. తమ ఊరి ఆలయం కనీసం పది గ్రామాలకైనా కనిపించాలని భావించారు. అనుకున్నదే తడవుగా ఎద్దువాగు ఒడ్డున 105 ఏళ్ల కిందట శివాలయం, 70 అడుగుల గాలి గోపురం నిర్మించారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ.. పరిసర గ్రామాలకు కనిపిస్తుంది. కొన్నేళ్లు పుష్పగిరి పీఠం పర్యవేక్షణలో ఆలయం ఉండగా.. నేడు భక్తుల కానుకలతో నిర్వహణ జరుగుతోంది. గ్రామస్థులు విరాళాలు పోగేసి ఎప్పటికప్పుడు ఆలయం, గోపురానికి మరమ్మతులు చేయిస్తున్నారు.

– న్యూస్‌టుడే, రెంటపాళ్ల (సత్తెనపల్లి గ్రామీణ)

రబీలో ఆరుతడి పంటలకే నీరు

అవసరాలు పరిగణనలోకి తీసుకుని జలవనరుల శాఖ నిర్ణయం

కొమ్మమూరు కాలువ

బాపట్ల, న్యూస్‌టుడే: రబీలో ఆరుతడి పంటలకే సాగునీరు అందిస్తామని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 5.71 లక్షల ఆయకట్టు ఉంది. ఖరీఫ్‌లో అంతా వరి సాగు చేశారు. మొంథా తుపానుకు 40 వేల ఎకరాల్లో వరి దెబ్బతింది. డెల్టాలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు జనవరి మొదటి వారం వరకు సాగునీరు అందించాల్సి ఉంది. రబీ పంటల సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. పులిచింతలలో ఉన్న 42.16 టీఎంసీల నీటిని సాగుతో పాటు తాగునీటి అవసరాలకు జూన్ వరకు వినియోగించుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దాళ్వా వరి సాగు చేయరాదని రైతులకు జలవనరుల శాఖ స్పష్టం చేస్తోంది.

- రబీలో మినుము, పెసర, మొక్కజొన్న సాగు చేయటానికి రైతులు సిద్ధమయ్యారు. కొందరు దాళ్వా వరి సాగు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. చీరాల సబ్‌డివిజన్ డెల్టా చివరి ఆయకట్టులో ఉంది. 70 వేల ఎకరాల్లో సాగు చేసిన వరికి మరో రెండు నెలల వరకు సాగునీరు అందించాల్సి ఉంది. మొక్కజొన్నకు మూడు నుంచి నాలుగు తడులు ఇవ్వాల్సి ఉంది. నెలాఖరు నుంచి మొక్కజొన్న, అపరాల విత్తనాలు నాటేలా రైతులు సన్నాహాలు చేస్తున్నారు. తీరప్రాంత మండలాల్లో వేరుసెనగ, మెట్ట భూముల్లో శనగ సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
- జనవరి వరకు వరికి సాగునీరు, వేసవి ముగిసే వరకు తాగునీటి అవసరాలను జలవనరుల శాఖ అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. రబీలో వరి సాగుకు నీరిచ్చేది లేదని ప్రకటించారు. అపరాలు, మొక్కజొన్న, జొన్న, వేరుసెనగ వంటి ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరందిస్తామని కృష్ణా డెల్టా చీఫ్ ఇంజినీర్ రాంబాబు శుక్రవారం తెలిపారు.

కృష్ణా పశ్చిమ డెల్టాకు ఇప్పటి వరకు ఇచ్చిన సాగునీరు: 49 టీఎంసీలు
పంటలకు ఇంకా కావాల్సిన నీరు: 26 ,,
తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీరు: 4 ,,

కనువిందు రూపం.. పరవశించిన భక్తజనం

బాపట్లలోని కోన కళాక్షేత్రంలో లలితా త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు ముత్తేవి శశికాంత్ వేడుక జరిపించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. **- న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్**

సులువుగా జీవన పత్రం పొందుదాం

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు ద్వారా జీవన ధ్రువపత్రాన్ని పింఛనుదారులు వారి సంస్థలకు ఆన్‌లైన్లో సమర్పించే సదుపాయం భారతీయ తపాలా శాఖ కల్పించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ చేసిన వారందరూ తమ పింఛన్లు పునరుద్ధరించుకోవాల్సి ఉంది. తాము విధులు నిర్వహించిన కార్యాలయాల్లో ఏటా నవంబరులో జీవన ధ్రువపత్రం (లైఫ్ సర్టిఫికెట్) ఇవ్వాల్సి ఉంది. వయోభారం ఉన్న వారు ఆయా కార్యాలయాలకు వచ్చి ఈ పత్రం సమర్పించడంలో ఇబ్బందులు పడే పరిస్థితి. ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరు అనుసంధానించి లైఫ్ సర్టిఫికెట్ అందించనుంది.

ఎలా చేయాలంటే.. గూగుల్ ప్లే స్టోర్ నుంచి పోస్ట్ ఇన్ఫో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో చరవాణి నంబరు, పిన్ కోడ్, పేరు, చిరునామా నమోదు చేసి పింఛనుదారులు సంబంధిత సంస్థకు సమర్పించాలి. ఓటీపీ వచ్చిన తర్వాత నిర్ధారించుకుని తపాలా కార్యాలయానికి పంపుతారు. అనంతరం వారి సమీప తపాలా కార్యాలయానికి చెందిన ఉద్యోగి ఇంటికి వచ్చి అతని వద్ద ఉన్న మొబైల్ కిట్ ద్వారా వేలి ముద్రలు స్వీకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అందజేస్తారు. బయోమెట్రిక్ విధానంలో ఆధార్‌తో అనుసంధానమై ఉంటుంది. పింఛనుదారుల సంస్థ నుంచి సర్టిఫికెట్ అందినట్లు వారి చరవాణికి సమాచారం వస్తుంది. ఇంటి వద్దనే సులువైన సురక్షితమైన సేవలను పెన్షనర్లు వినియోగించుకోవాలని తపాలాశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇందుకు కేవలం రూ.70 చెల్లించాల్సి ఉంది.

తీరనున్న పింఛనుదారుల అవస్థలు

లేదంటే ఇలా చేసుకోవచ్చు

పింఛనుదారులు ఇంటి వద్దనే జీవన ప్రమాణ పత్రం పొందే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి జీవన ప్రమాణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేసి సబ్మిట్ చేయాలి. చరవాణికి వచ్చిన ఓటీపీ నమోదు చేసిన తర్వాత ముఖ ఆధారిత గుర్తింపు నిర్ధారణ జరుగుతుంది. చరవాణిలో వృత్తాకారం కనిపిస్తుంది. అందులో ముఖం కనిపించేలా ఉంచితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం యాప్‌ను మూసేసి మళ్లీ ఓపెన్ చేయాలి. తరువాత ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ అడుగుతుంది. ఆ వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేసిన వెంటనే పింఛనుదారుని వివరాలు వస్తాయి.

మితాహారం.. వ్యాయామంతో మధుమేహానికి దూరం



అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్ తదితరులు

బాపట్ల, న్యూస్‌టుడే: మితాహారం.. తగిన శారీరక వ్యాయామం ద్వారా మధుమేహం బారినపడకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ చెప్పారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక ఆహార అలవాట్లు, ఒత్తిడి వల్ల సమాజంలో మధుమేహం వేగంగా విస్తరిస్తోందన్నారు. గ్రామాల్లోనూ దీని బారినపడుతుండటం ఆందోళనకరమన్నారు. యోగా, ధ్యానం సాధన చేయటం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. రోగం బారినపడిన వారు తగిన జాగ్రత్తలు పాటి ఔషధాలు తీసుకోవటం ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మ మాట్లాడుతూ ప్రజలు ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం ద్వారా సకాలంలో గుర్తించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డీఈవో పురుషోత్తం, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివప్రసాద్, డీఎస్‌డబ్ల్యూవో రాజ దిబోరా, వైద్యాధికారులు పాల్గొన్నారు.

విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సుతో భారీగా పెట్టుబడులు

సదస్సులో కొరియా ప్రతినిధితో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, న్యూస్‌టుడే: విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. సదస్సులో విదేశాల ప్రతినిధులతో ఆయన శుక్రవారం సమావేశమై బాపట్ల జిల్లాలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు వివరించారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాకు 74 కి.మీ. పొడవైన తీర ప్రాంతం ఉందన్నారు. సీఎం చంద్రబాబు కృషితో బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టు రావటం ఆనందంగా ఉందన్నారు. అన్ని రకాల పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి జిల్లాలో అనువైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆగ్రో, ఆక్వా ప్రాసెసింగ్ పరిశ్రమలు, సౌర విద్యుత్ ప్లాంట్లు, దుస్తుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరు- నిజాంపట్నం మధ్య ప్రత్యేక రహదారి నిర్మిస్తున్నామని, జిల్లా నుంచి విజయవాడ- చెన్నై రైల్వే లైన్, ఎన్‌హెచ్ 16, 216ఏ, 167ఏ వెళ్తున్నాయని, రవాణా అనుసంధానత బాగా ఉందని తెలిపారు.

జాతీయ పోలీసు క్రీడల్లో కానిస్టేబుల్ ప్రతిభ

కానిస్టేబుల్ వీరంకి నరేంద్ర మెడలో బంగారు పతకం వేస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ పోలీసు క్రీడల్లో జూడో క్లస్టర్ పెన్‌కాక్ సిలాట్ విభాగంలో కర్లపాలెం పీఎస్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ వీరంకి నరేంద్ర ప్రతిభ చూపి పసిడి పతకం సాధించాడని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేంద్రను ఎస్పీ అభినందించారు. ఆయన మాట్లాడుతూ 2018, 2024, 2025 జాతీయ పోలీసు క్రీడల్లో పతకాలు గెలిచి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠ ఇనుమడింపజేశారన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేంద్రను కలెక్టర్ వినోద్‌కుమార్ అభినందించారు.

స్పర్శలేని మచ్చలా.. నిర్లక్ష్యం చేయొద్దు

కుష్ఠు అనుమానితుల గుర్తింపునకు 17 నుంచి సర్వే

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో కుష్ఠు అనుమానితుల్ని గుర్తించేందుకు ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపట్టనున్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలను సర్వే సిబ్బందికి చూపించాలి. అపోహలు, భయాలు వీడి లక్షణాల్ని ముందుగానే గుర్తించి ఉచిత చికిత్సతో కుష్ఠును నయం చేసుకునేందుకు ఇదే సరైన తరుణం.

❖ జిల్లాలో ఆశా కార్యకర్తలు 1,466, వాలంటీర్లు 1,466 కలిపి మొత్తం 2,932 మంది ఇంటింటికి వెళ్లి రెండేళ్లకు పైబడిన వారిని సర్వే చేయనున్నారు. వీరిని 592 మంది పర్యవేక్షించనున్నారు.

ఇవీ అనుమానిత లక్షణాలు

❖ చర్మంపై స్పర్శ లేని మచ్చలు. అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం.
❖ కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం. కాళ్లు, చేతుల తిమ్మిర్లు. కనురెప్పలు మూతపడకపోవడం.
❖ చెవులు, వీపు, మెడపై నొప్పిలేని బొడిపెలు. ❖ చేతి, కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం.
❖ చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం. ❖ ముక్కు దిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం.

సంవత్సరం	2022-23	2023-24	2024-25
అనుమానితులు	1,459	9,258	8,044
నిర్ధారణ అయినవారు	58	78	98

❖ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు 34 కొత్త కేసుల్ని గుర్తించారు. గతంలో వ్యాధి బారిన పడిన మరో 57 మంది చికిత్స పొందుతున్నారు.

సర్వేపై సిబ్బందికి శిక్షణ

బాధితులకు ఉచిత సేవలు.. 'తొలి దశలోనే కుష్ఠు వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స పొందితే సులువుగా నయమవుతుంది. చికిత్స కాలం 6 నుంచి 12 నెలలు. చికిత్స పొందని రోగుల నుంచి తుంపర్ల ద్వారా ఇతరులకు సోకుతుంది. బాధితులకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత సేవలు అందిస్తున్నాం. ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి కుష్ఠు అనుమానితులు, వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తాం' అని జిల్లా కుష్టు నివారణ అధికారి మాధవిలత తెలిపారు.

తృణధాన్యాల ప్రాసెసింగ్‌తో ఉపాధి కల్పన

బాపట్ల: తృణధాన్యాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి లభిస్తుందని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఏడీ డీడీ స్మిత్ అన్నారు. కళాశాలలో పేరలిపాడు రైతులు, యువతకు శుక్రవారం నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చిన్నస్థాయి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. వ్యవసాయ ఇంజినీరింగ్ నిపుణులు విష్ణువర్దన్ మాట్లాడుతూ ప్రాసెసింగ్ చేసి అదనపు పోషక విలువలు జోడించి విక్రయించటం ద్వారా రైతులు అధిక ఆదాయం సాధించవచ్చన్నారు.

CHALAPATHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(AUTONOMOUS)
Chalapathi Nagar, Lam, GUNTUR-522 034
Ph:0863-2524124, 2524125, 9440101685, www.chalapathipharmacy.in
Category-B & SPOT ADMISSIONS I M.PHARMACY
Eligible candidates who have not taken admission in any other college so far may attend SPOT Admissions in I M.Pharmacy with all original certificates on 16/11/2025. The vacant seats created to unreported candidates, shall be filled-up as per guidelines of APSCHE & Convenor APPGECET-2025.
College Code : CLPT
Principal

(c) eenadu

బాలల సంరక్షణ దేశ సేవ

బాలల సంరక్షణ కేంద్రం నిర్వాహకుడికి లైసెన్స్ పత్రం అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు దేశానికి సేవలు అందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. నిర్వాహకులకు లైసెన్స్ పత్రాలను కలెక్టర్ అందజేశారు. జిల్లాలో 23 బాలల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 20కి లైసెన్సులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు అనుసంధానం చేయాలని ఎప్పటికప్పుడు పరిశీలిస్తామన్నారు. డీసీపీవో పురుషోత్తం, సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంతోనే నవ సమాజ నిర్మాణం

బాపట్ల, నగరం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్లు, వ్యక్తిగత సామాజిక శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఋతువులు మారే సమయంలో ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం శనివారం నగరం మండలం ఎస్‌వీఆర్ కళాశాలలో జరుగుతుందని, అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు. సీపీవో షాలేంరాజు, అధికారులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల పరిశ్రమలో అగ్ని ప్రమాదం

ఎగిసిపడుతున్న మంటలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పువ్వాడ వారి వీధిలో ఉన్న కొవ్వొత్తుల పరిశ్రమలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. కొవ్వొత్తుల తయారీకి ఉపయోగించే పనికి రాని దారం ముక్కలను గోడ పక్కన గుట్టగా పోశారు. ప్రమాదవశాత్తు దానికి మంటలు అంటుకున్నాయి. పక్కనే ఉన్న పాత మూడు ద్విచక్ర వాహనాలు కూడా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న యజమాని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

బిహార్‌లో ఎన్డీయే విజయంపై సంబరాలు

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న భాజపా నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీయే ఘన విజయం ప్రధాని నరేంద్ర మోదీ-సీఎం నీతీష్‌కుమార్ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతును తెలియజేస్తోందని భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలుపుపై భాజపా ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహ కూడలిలో సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భాజపా నేతలు రామకృష్ణ, మోహన్ గౌడ్, కరీముల్లా, రమేష్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి.. మహిళల పెన్నిధి

పావలా వడ్డీకే రూ.లక్ష రుణం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

ప్రతిజ్ఞ చేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలు

- స్త్రీనిధి రుణం లక్ష్యం: 268.94 కోట్లు
- లబ్ధి పొందే సభ్యులు: 26,906
- ఇప్పటి వరకు ఇచ్చిన రుణం 96.22 కోట్లు
- లబ్ధి పొందిన సభ్యులు: 12,834

కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు మరింత ఆర్థిక తోడ్పాటు అందించేందుకు శ్రీకారం చుట్టింది. దీనికోసం ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలు తీసుకొచ్చింది. వీటి ద్వారా జిల్లాలో ఉన్నత చదువులు చదివించే, వివాహాల సమయంలో మహిళా సంఘాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించనుంది. జిల్లా వ్యాప్తంగా 34 వేల సంఘాలు ఉండగా అందులో సుమారు 3.40 లక్షల మంది వరకు సభ్యులు ఉన్నారు.

ఇప్పటి వరకు బ్యాంకు రుణాలకు సాధారణ వడ్డీ వసూలు చేసినా పావలా, సున్నా వడ్డీలను వర్తింపజేసి ఆ మొత్తానికి రాయితీపై ప్రభుత్వం భరించేది. ఇప్పుడు రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు పావలా వడ్డీ కింద పేద కుటుంబాలకు ఇవ్వనున్నారు.

దీనివల్ల వారికి ఎంతో ఊరట లభించనుంది. దీనిపై 'న్యూస్‌టుడే' స్త్రీనిధి ఏజీఎం బి.సతీష్‌ను సంప్రదించగా ఈ రుణాల సంబంధించి ఇటీవల నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. ఇప్పటి వరకు స్త్రీనిధి నుంచి రూ.8 లక్షల వరకు రుణం అందిస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పథకం ఈ మొత్తంలోనే ఉండాలా... దీనికి అదనమా అనేది తెలియాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వస్తే దాని ప్రకారం ముందుకెళ్తాం. ఇది మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పటి వరకు పైన పేర్కొన్న కార్యక్రమాలకు బయట నుంచి రుణాలు తీసుకునే వారు. ఇక ఆ సమస్య ఉండదని పేర్కొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (15 & 16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

బాల కార్మిక వ్యవస్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

బాపట్ల, న్యూస్‌టుడే: బాలకార్మిక వ్యవస్థ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి బయట పిల్లలను క్షేత్రస్థాయిలో గుర్తించాలన్నారు. 14 ఏళ్ల లోపు బాలలతో దుకాణాలు, బంకుల్లో పని చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ పనితీరుపై సమగ్ర నివేదిక లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గైర్హాజరైన కమిటీ సభ్యులు, నివేదిక లేకుండా సమావేశానికి వచ్చిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈశ్రమ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు కేవలం 1.83 లక్షల మంది నమోదు కావటంపై ఆరా తీశారు. అన్ని విభాగాల్లోని కార్మికులందరితో సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివప్రసాద్, అదనపు ఎస్పీ జగదీష్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కోలలపూడి(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన జంపని సురేష్ గురువారం అర్ధరాత్రి జాతీయ రహదారి నుంచి కోలలపూడికి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ప్రమాదానికి గురై, తీవ్ర గాయాలపాలైనట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడ్ని మార్టూరు తరలించినట్లు వెల్లడించారు. ప్రమాదానికి గురైన స్థలం వద్ద రోడ్డును పగలకొట్టి పైపులు వేసి, దానిపై ఎత్తుగా మట్టి పోయడంతో ఇది జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇతనితోపాటు ఇదే ప్రాంతంలో మరో ఇద్దరు యువకులు బైక్ అదుపుతప్పి, పడి గాయాలపాలైనట్లు చెప్పారు. అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్నదాత అగచాట్లు

మళ్లీ వరి నాట్లు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే

మొంథా తుపాను వరదలు తెచ్చిన తంటాతో రైతన్నలు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్లెదుటే నీటిలో కుళ్లిపోగా.. మళ్లీ పెట్టుబడికి అదనపు వ్యయం చేయాల్సి తప్పడంలేదు. మరోవైపు నీటి కొరత వేధిస్తోంది. పర్చూరు మండలంలోని చెరుకూరు, కొమర్నేనివారిపాలెం, రమణాయపాలెం, పోతుకట్ల ప్రాంతాల్లో 2150 ఎకరాల్లో, కారంచేడు మండలంలోని కారంచేడు, కుంకలమర్రు, స్వర్ణ, ఆదిపూడి, కేశవరప్పాడు ప్రాంతాల్లో 11,916 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు తేల్చారు. గడిచిన పది రోజులుగా పొలంబాట పట్టిన రైతులు కుళ్లిన వరి పైరును తొలగించి కొత్తగా వరి నాట్లు ప్రారంభించారు.

కొనుగోలు చేసిన నారును తరలిస్తున్న రైతులు

ఇప్పటికే వరి సాగుకు ఎకరానికి రూ.20 వేలు పెట్టుబడి పెట్టగా కుళ్లిపోతున్న పంటను కాపాడుకునేందుకు అదనంగా మరో రూ.10 వేల అదనపు వ్యయం చేయాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నీటమునిగిన పంటలపై యూరియా, డీఏపీలు చల్లి దేవుడిపై భారం వేస్తున్నట్లు చెబుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో పంట కుళ్లిన పొలాల్లో కొత్తగా వరి నాట్లకు సిద్ధమయ్యారు. దీంతో సెంటు వరి రూ.1600, బాపట్ల, కర్లపాలెం, ఈపూరుపాలెం తదితర చోట్ల నుంచి కొనుగోలు చేసి తీసుకొస్తున్నారు. ఎకరానికి నాలుగు సెంట్ల మేర నారు అవసరమని, నాట్లు వేసేందుకు కూలీలకు రూ.4 వేల చొప్పున అదనంగా ట్రాక్టర్ బాడుగ, ఎరువులు కలుపుకొని రూ.10 వేలు ఖర్చు అవుతోందని రైతులు తెలుపుతున్నారు.

గండ్లకు మరమ్మతులు ఎప్పుడో?

పైపులతో కుంటల నుంచి నీటిని పొలాలకు తరలించుకుంటున్న రైతులు

కొమ్మమూరు కాలువకు గండ్లు పడటంతో మరమ్మతులకు ఇంకా నిధులు మంజూరు కాక జలవనరుల శాఖ అధికారులు నీటిని విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో వరి నాట్లు వేస్తున్న రైతులు సాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నట్లుగా ఉంది. నీటి కోసం కాలువలు, కుంటల నుంచి సుమారు 200 నుంచి 300 మీటర్ల మేర పైపులు ఏర్పాటు చేసుకుని, పొలాలకు నీటిని తరలించుకుంటున్నారు. తాము 10 ఎకరాల్లో సాగు చేశామని, వరదల కారణంగా పూర్తిగా నష్టపోయినట్లు కొమర్నేనివారిపాలెం, రమణాయపాలెం రైతులు ఎన్.జాన్, ఆదాంలు తెలిపారు. పైరు కుళ్లిన ప్రాంతంలో నాట్లు వేస్తున్నాం. నీరు లేక పైపులు ఏర్పాటు చేసుకుని తరలిస్తున్నట్లు చెప్పారు. 50 ఎకరాల మాగాణి కౌలుకు తీసుకొని ఎకరానికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి పెట్టాను. పంట కొంతమేర దెబ్బతినడంతో మళ్లీ సెంటు నారు రూ.1600 పెట్టి కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు కుంకలమర్రు గ్రామానికి చెందిన రైతు పుల్లయ్య తెలిపారు.

ట్రెండ్ మారింది.. కలకాలం గుర్తుంటుంది

అతిథులకు మొక్కే బహుమతి ● ప్లాస్టిక్‌కు స్వస్తి పలుకుతుండటంతో పర్యావరణానికి మేలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ట్రెండ్ మారింది.. పర్యావరణ పరిరక్షణపై స్పృహ పెరుగుతోంది. శుభాకాంక్షలు.. శుభకార్యాలు.. మర్యాదపూర్వక పలకరింపు ఏదైనా పుష్పగుచ్ఛాలు, శాలువాలు, మిఠాయిల స్థానంలో పచ్చని మొక్కలు బహుమతిగా అందజేస్తున్నారు. దీంతో నర్సరీల్లో మొక్కల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు జిల్లాలో మొత్తం భూమి విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండాలి. జిల్లాలో ప్రస్తుతం 20.6 శాతమే ఉంది. పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. ప్రజల్లోనూ పర్యావరణ పరిరక్షణపై, మానవాళి మనుగడకు సవాలు విసురుతున్న ప్లాస్టిక్‌ను తరిమికొట్టడంపై అవగాహన పెరుగుతోంది. ప్లాస్టిక్‌కు చెల్లుచీటి పాడి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అన్నివర్గాల ప్రజలు కదులుతున్నారు.

పల్నాడు జేసీ ఛాంబర్‌లో మొక్కలు

పెరిగిన నర్సరీలు

జిల్లాలో భౌగోళిక విస్తీర్ణం 7,30,123 హెక్టార్లు కాగా, అటవీ విస్తీర్ణం 1,50,759 హెక్టార్లు ఉంది. సామాజిక అటవీ విభాగం జిల్లాలోని ఎనిమిది నర్సరీల్లో 23.30 లక్షలు నాటించి ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ చేసింది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో కలిపి 50 లక్షలు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంది. పట్టణాలు, గ్రామాల్లో అన్నిచోట్లా వేడుకల్లో అందమైన పూల మొక్కలతోపాటు ఇంట్లో పెంచుకునే మొక్కలు కానుకగా ఇస్తున్నారు. పుట్టినరోజు, వివాహ వేడుకల్లో మొక్కలునాటే సంస్కృతి పెరుగుతోంది. పల్నాడు, బాపట్ల జిల్లాలో పదుల సంఖ్యలో పూల మొక్కల నర్సరీలు ఉన్నాయి. రూ.లక్షల్లో మొక్కల విక్రయం వ్యాపారం జరుగుతోంది. వివిధ నర్సరీలు ప్రత్యేకంగా అలంకరణ మొక్కలను కడియం, బెంగళూరు, పుణె తదితర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నాయి.

పాఠశాలలో నాటేందుకు తెచ్చిన మొక్కలతో సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

ఔషధ మొక్కలకు డిమాండ్

ఇంట్లో పెంచుకునే(ఇండోర్) మొక్కలతోపాటు ఔషధ, పూల మొక్కలు, అలంకరణ మొక్కలను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు నర్సరీల నిర్వాహకులు చెబుతున్నారు. క్రోటన్స్, అరెకా ఫాం, స్నేక్ ప్లాంట్, జడేప్లాంట్, అంథోరియం, అగ్లోనెమా, స్పైడర్ ప్లాంట్, లక్కీ బాంబో, పీస్‌లిల్లీ, కలబంద, చామంతి, మనీ ప్లాంట్, తులసి, గులాబీతోపాటు రబ్బర్ మొక్కలను బహుమతిగా ఇచ్చేందుకు కొనుగోలు చేస్తున్నారు. కొందరు పండ్ల మొక్కలైన మామిడి, నేరేడు, జామ, నిమ్మ, ఉసిరిని కూడా అందిస్తూ కలకాలం గుర్తుండేలా చూసుకుంటున్నారు. మొక్కలు బహుమానంగా ఇచ్చే సంస్కృతి పెరగడం మంచి పరిణామంగా ఉందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు.

సంస్థ పేరు మార్పుపై కేసు నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే: తమ ప్రమేయం లేకుండా సంస్థ పేరు మార్పుచేసిన సంఘటనపై అద్దంకి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి కేసు నమోదైంది. ఏఎస్సై సైదయ్య అందించిన సమాచారం మేరకు.. అద్దంకి పట్టణానికి చెందిన బి.శ్రీనివాసులు, మరికొందరు భాగస్తులతో కలిసి అద్దంకిలో 2015లో వెంకట గురుసాయి ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ విద్యా సంస్థను నమోదు చేశారు. సంస్థ గుర్తింపు కాలపరిమితి 2020తో ముగియడంతో పునరుద్ధరణ కోసం సంబంధిత దస్త్రాన్ని ఒంగోలుకు చెందిన మీసేవ నిర్వాహకులు ఎన్.మురళికి నాడు అప్పగించారు. రెన్యువల్ జరిగే సమయంలో యజమానులకు తెలియకుండా మురళి, ఆయన కుటుంబ సభ్యుల పేరుతో నమోదు చేయించారు. ఇటీవల విషయం బయటపడటంతో బాధితుడు శ్రీనివాసులు అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

నేటి నుంచి నిర్వహణ

సిద్ధం చేసిన ఆట స్థలం

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ఆట స్థలంలో శనివారం నుంచి మూడ్రోజుల పాటు సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు ఆధ్వర్యంలో ఆటస్థలాన్ని చదును చేసి మట్టి పోసి రోలింగ్ చేశారు. చుట్టూ ప్రేక్షకుల కోసం గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొంటున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఆటస్థలాన్ని వినుకొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు బాజు, కార్యదర్శి వీరాంజనేయులు, డివిజన్ కోఆర్డినేటర్ వైవీ చిరంజీవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాధాకృష్ణ మూర్తి తదితరులు శుక్రవారం పరిశీలించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వేటపాలెం ఉపాధ్యాయులు

పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని సరోజిని

వేటపాలెం, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం బాపట్లలో ప్రభుత్వ ఉద్యోగులకు సివిల్ సర్వీసెస్ గేమ్స్ నిర్వహించారు. వీటిల్లో బాలికోన్నత పాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అత్తులూరి వెంకట సుబ్బారావు చదరంగంలో, వ్యాయామోపాధ్యాయిని జరుబుల శ్రావణి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయిని సరోజిని, తోటి ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

నవ్వడమే తప్పయింది

ఆంగ్ల ఉపాధ్యాయుడిపై తెలుగు ఉపాధ్యాయుడి దాడి

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ): ఆంగ్ల ఉపాధ్యాయుడిపై తెలుగు ఉపాధ్యాయుడు దాడి చేసిన సంఘటన నాదెండ్ల మండలం చిరుమామిళ్ల ఏపీ ఆదర్శ పాఠశాలలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా... పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఓ గదిలో ప్రిన్సిపల్ లేని సమయంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు ప్రసన్నకుమార్ ఇన్‌ఛార్జిగా ఇన్విజిలేటర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన మరో ఉపాధ్యాయుడితో ఆయన మాట్లాడుతూ ఇద్దరూ నవ్వుకున్నారు. ఇది చూసిన తెలుగు ఉపాధ్యాయుడు కిషోర్ తనను చూసి నవ్వుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆంగ్ల ఉపాధ్యాయుడిపై పరీక్షల అట్టతో దాడి చేయడంతో చేతికి గాయమైంది. గాయపడిన ప్రసన్నకుమార్ చికిత్స కోసం నరసరావుపేట ఆసుపత్రికి వెళ్లారు. దీనిపై ప్రిన్సిపల్ ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. బాధిత ఉపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తెలుగు ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు.

కుక్కలను తప్పించబోయి.. చెట్టును ఢీకొట్టి..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు-గుంటూరు రహదారిలో వరగాని సమీపంలో గుంటూరు నుంచి చీరాల వెళుతున్న కారు కుక్కలను తప్పించే యత్నంలో చింత చెట్టుకు ఢీకొంది. డ్రైవర్ మధు కు స్వల్పంగా దెబ్బలు తగిలాయి. కారులో ఉన్న ఇద్దరు మహిళలలో ఒకరికి దెబ్బలు తగలడంతో ఆమెను వరగాని గ్రామస్థులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రథమ చికిత్స చేశారు. మరో మహిళ, బాలుడు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

HEALTH & CARE

చెన్నై, హైదరాబాద్ నగరముల నుండి గుండె, మెదడు, నరముల, ఎముకలు, కీళ్ల నొప్పులు వ్యాధులకు మరియు మానసిక సమస్యలకు ప్రముఖ వైద్యులు తేది 16-11-2025న ఆర్ డాక్టర్స్ హాస్పిటల్‌కు వచ్చుచున్నారు ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకున్న వారికి మాత్రమే చూడబడును. 79814 50441 గుంటూరు.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూప్, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

కర్లపాలెం MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్‌కి అతి చేరువలో (A) 242 చ||గ||లో డాబా ఇల్లు (తూర్పు) (B) 193 చ||గ|| నివేశన స్థలం (ఈశాన్యం) ఒక్కొటిగా లేదా విడివిడిగా అమ్మకమునకు కలవు. 94915 41758, 94913 35447.

HOUSE FOR SALE

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 99595 44744.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో పామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం|| -40 సం||వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమీయా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

కొలనుకొండ, జయభేరి కన్‌స్ట్రక్షన్ దగ్గర, KIA షోరూం పక్కన, 918 చ||గ|| తూర్పు (ఫైవ్) ఫేస్ త్రికోణాకారంలో ఉన్న స్థలము అమ్మకము. PH: 99662 28370.

TO LET

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

JOBS

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing /Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మాడ్యూలర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు బ్రాంచికి సేల్స్ మేనేజర్ కావలెను & తెనాలి, మంగళగిరి, పిడుగురాళ్లలో కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వ:21-35. ఆకర్షణీయమైన జీతం, TA+INC. అ: ఇంటర్ ఆపైన. టూవీలర్ మస్ట్. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

చెరుకుపల్లి I.D.P.S.లో మార్కెటింగ్ చేయుటకు జంట్స్ స్టాఫ్ అర్హత: డిగ్రీ, జీతం: 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: (15Kto20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

VIJAYASREE Multi super speciality Hospital నందు పనిచేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్ కావలెను. 1 సం|| అనుభవం కావలెను. 95531 20127.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిసెప్షనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. 81251 10304 ఇన్ కృష్ణ, మచిలీపట్నం, గుంటూరు

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం|| ఆటోమేటెడ్ మెషిన్ నందు అనుభవం. 2) PRO's 3) OT టెక్నీషియన్స్ (Min 2సం|| అనుభవము) 4) నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99069.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చేసే క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

నగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆయా సచివాలయాల్లో శుక్రవారం వినతి పత్రాలు అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య తగ్గిపోతుందని రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రత్నకుమారి, కోశాధికారి కృష్ణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో చిన్నారులు లేరన్న కారణంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసే ప్రయత్నాలను ప్రభుత్వాలు మానుకోవాలన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతం

పూజలు చేస్తున్న భక్తులు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకుని సత్యనారాయణ స్వామి వ్రతం కనులపండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. నిర్వాహకులు, దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె అంకమ్మ చెట్టు నుంచి రైల్వేస్టేషన్ వరకు ప్రధాన రహదారి మధ్య ఏర్పాటు చేసిన ఎల్ఈడీ దీపాలు పలు చోట్ల వెలగడం లేదు. **-రాఘవయ్య, స్థానికుడు**

✔ వెంటనే వెలగని దీపాలను గుర్తించి ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తాం. **-శామ్యూల్, మున్సిపల్ ఏఈ, రేపల్లె -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

చేతిపంపులకు మరమ్మతులు

స్పందనకు వందనం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె నుంచి ఉప్పూడి వెళ్లే ప్రధాన రహదారి పక్కన రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. సమస్యను మేమున్నాం..మీకు తోడుగా శీర్షికన ఈనెల 14న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ శుక్రవారం కార్మికులను పంపి రెండు చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.

తాగునీటి వృథా అరికట్టేందుకు అడుగులు

రూ.కోటితో కొత్త పైపులైను ఏర్పాటు

ఈనాడు కథనాలకు స్పందన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

రేపల్లె పట్టణంలో తాగునీరు వృథా కాకుండా మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. 15వ ఆర్థిక సంఘం, బీపీఎస్(భవనాల క్రమబద్ధీకరణ పథకం) నిధులు రూ. కోటితో 2 కిలో మీటర్ల పొడవు కొత్త పైపు లైను ఏర్పాటు చేయిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పైపులైను పనులకు శంకుస్థాపన చేశారు. వరుస తుపానులు, వర్షాల కారణంగా కొద్ది రోజులు ఆలస్యమైనా ఎట్టకేలకు పురపాలిక అధికారులు పనులు చేపట్టారు. పెద మసీదు సెంటర్ నుంచి చంద్రమౌళీ పార్కు వరకు 14 అంగుళాలు, పెద్ద మసీదు నుంచి 28 వార్డు వరకు 6 అంగుళాల సైజు పైపులైను ఏర్పాటు చేయిస్తున్నారు.

పైపులైను పనులు

లక్షల లీటర్ల నీరు వృథా : ఏళ్ల నాడు ఏర్పాటు చేసిన ప్రధాన పైపు లైనుకు తరచూ లీకులు పడి లక్షల లీటర్ల నీరు వృథాగా మురుగు పాలయ్యేది. పద్మశాలీయ కల్యాణ మండపం ఎదుట, రింగురోడ్డు సెంటర్ సమీపం, జీడీసీసీ బ్యాంకు, మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రధాన పైపులైనుకు లీకులు పడేవి. నీరు వృథా అవడంతో పాటు రంగుమారి సరఫరా అవుతోందని ఈనాడులో తరచూ కథనాలు ప్రచురితమయ్యాయి. గత వైకాపా పాలకులు ఇంజినీరింగ్ సిబ్బందితో తూతూమంత్రంగా మరమ్మతులు చేయించి చేతులు దులుపుకొనే వారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని ప్రజా సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పైపులైన్ల లీకులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంది.

పలు వార్డులకు పూర్తిస్థాయిలో నీరు : వేసవి వచ్చిందంటే 1, 28 వార్డు ప్రజలకు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస్తారు. ట్యాంకరు రాగానే డ్రమ్ముల్లో నీరు నింపుకొని రెండ్రోజులు వాడుకోవాల్సిన దుస్థితి నెలకొనేది. దీంతోపాటు ప్రధాన పైపులైనుకు లీకులు పడడంతో ఆయా వార్డులకు నీరు పూర్తిస్థాయిలో అందక అవస్థలు పడేవారు. పెద్ద మసీదు సెంటరు నుంచి 28వ వార్డు వరకు ప్రత్యేకంగా పైపులైను ఏర్పాటుతో నీటి సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. దీంతో ఇప్పటి వరకు ఎదుర్కొన్న తాగునీటి సమస్య పరిష్కారం కానుండడంతో ఆయా వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ శామ్యూల్ మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఈనెలాఖరులోగా పైపులైను ఏర్పాటు పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ధర్నాలో పాల్గొన్న యూనియన్ నేతలు

రేపల్లె అర్బన్: ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపల్లె ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు. స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ స్థానిక కార్యదర్శి ఎన్వీ సాగర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకానికి అనుగుణంగా బస్సులు లేక అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. బస్సులు పాడైతే ఉద్యోగులను బాధ్యులను చేస్తూ అక్రమంగా సస్పెండ్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం 11 వేల మంది సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.

13న జాతీయ లోక్‌అదాలత్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల

రేపల్లె అర్బన్: రేపల్లె కోర్టు హాల్లో డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను ఎక్కువ మంది కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అందరూ కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల అన్నారు. స్థానిక కోర్టు హాల్లో శుక్రవారం పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇరుపక్షాల అంగీకారంతో సివిల్, క్రిమినల్, ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరిస్తామన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవిసాయిశ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గీతాభార్గవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట గిరిధర్, పట్టణ సీఐ మల్లికార్జునరావు, ఎస్సైలు జ్యోతి, రాజశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఖాజీపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భట్టిప్రోలు, వేమూరు, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), రేపల్లె అర్బన్, బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. భట్టిప్రోలు టీఎం రావు పాఠశాల విద్యార్థులు వేసిన నెహ్రూ వేషధారణలు ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవం సందర్భంగా జంపనిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి తల్లులకు, కిశోర బాలికలకు బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఖాజీపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు భూపతిరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపల్లె మండలం పెనుమూడి పంచాయతీ కార్యాలయంలో క్లాప్ సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. బాపట్ల పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో శుక్రవారం దొప్పలపూడి మల్లికార్జునరావు విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఆదివారం బహుమతులు అందజేస్తారని విజ్ఞానకేంద్రం కన్వీనర్ కె.నాగేశ్వరరావు తెలిపారు.

తెలుగు సాహిత్యంతో వికాసం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా సాహిత్యం సామాజిక విలువలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీనివాసులు తెలుగు భాషా సాహిత్యం వల్ల వ్యక్తిగత వికాసం, ఆధునిక సమాజ జీవన విధానం, కుటుంబ సంబంధాలు, విలువలు పెంపొందుతాయని తెలిపారు. తెలుగు అధ్యాపకుడు భీమయ్య, నరసయ్య, బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం.. విజ్ఞానాభివృద్ధికి నిలయం

రేపల్లె: చిత్రలేఖనం పోటీల్లో బొమ్మలు వేస్తున్న విద్యార్థులు

బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని శాఖా గ్రంథాలయాల్లో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి మంచి పుస్తకాలు చదువుకోవాలని సూచించారు. రేపల్లె గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. నగరం మండలం మంత్రిపాలెంలో ప్రదర్శన నిర్వహించారు. **-న్యూస్‌టుడే బృందం**

మంత్రిపాలెంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న కృష్ణ

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా బాలల పరిరక్షణ అధికారి జి.కృష్ణ అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టం, పోక్సో చట్టం, చట్టబద్ధమైన దత్తత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బాలబాలికలు పాఠశాలల్లో చదువుకోవటం వారి హక్కు అని తెలిపారు.

పెండింగ్ కేసులు లేకుండా చర్యలు తీసుకోండి

కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఉన్నతాధికారి విజయ

నగరం, న్యూస్‌టుడే: స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ అన్నారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు. స్టేషన్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి వివరాలతో పాటు, రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో ఇప్పటి వరకు ఉన్న కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సీఐ శ్రీరామ్‌ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా కేసులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ను ఆదేశించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

మాట్లాడుతున్న మోజెస్

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ప్రయోజకులు కావాలని జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి బి.మోజెస్ అన్నారు. దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని దగ్గుమల్లివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తనతో పాటు ఎంతో మంది చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. ట్రస్ట్ ఆర్థిక సహకారంతో పాఠశాలకు రెండు కుర్చీలు, విద్యార్థులకు రాత పుస్తకాలు, పరీక్ష రాసే అట్టలు, అంగన్‌వాడీ కేంద్రానికి స్టీల్ ర్యాక్ అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ జోసెఫ్ కెన్నడీ తదితరులు పాల్గొన్నారు.

మురుగులో తరగతి గదులు

చందోలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల చుట్టూ మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. వర్షం కురిసి వారం రోజులైనా నీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో తరగతి గదుల చుట్టూ మురుగు నీరు నిలిచాయి. దుర్వాసనతో పాటు దోమలు, విషపురుగులకు నిలయంగా మారాయని, వ్యాధులు ప్రబలుతాయని విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారు. తరగతి గదుల్లో ఉండలేక పోతున్నామని, అధికారులు స్పందించి మురుగు పోయేలా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులు, విద్యార్థినులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)**

రహదారే డంపింగ్ యార్డు..!

మండలంలోని సంగుపాలెం నుంచి కోమలి వెళ్లే ప్రధాన రహదారిలో చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. పొలాలకు వెళ్లే రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముక్కు మూసుకుని రాకపోకలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. చెత్త కుప్పలను డంపింగ్ యార్డుకు తరలించి అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కార్యదర్శి సుజాత మాట్లాడుతూ సిబ్బందిని పంపి చెత్తను తొలగిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

వ్యవసాయం.. కోళ్ల పరిశ్రమలకు రుణాలు

వేమూరు, న్యూస్‌టుడే: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రైతులకు వ్యవసాయ, కోళ్ల పరిశ్రమ రుణాలు, మహిళలకు డ్వాక్రా రుణాలు ఇస్తామని ఆ బ్యాంక్ ప్రధాన మేనేజర్ ప్రసాద్ తెలిపారు. వేమూరు ఎంపీడీవో సమావేశ మందిరంలో రైతులకు, డ్వాక్రా మహిళలకు వివిధ రుణాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా అందించే సేవలను వివరించారు. అనంతరం బ్యాంక్ పరిధిలోని ఆరు డ్వాక్రా గ్రూపులు ఒక్కొక్క గ్రూపునకు రూ. 10 లక్షల చొప్పున, రూ. 60 లక్షలు అందజేశారు. పీఎం జేజేబీవై పథకం ద్వారా మృతి చెందిన కుటుంబానికి రూ. 2 లక్షల బీమా అందించారు. కడప రీజనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రవి, ఏపీఎం శోభన్ బాబు, వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన మేనేజర్ ప్రసాద్

గ్యాస్ ఏజెన్సీలో చోరీ

పిట్టలవానిపాలెం : మండలంలోని జి.ఎన్.పాలెం పంచాయతీ పరిధిలోని అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. చందోలు ఎస్సై శివకుమార్ వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి జి.ఎన్.పాలెంలోని గ్యాస్ కార్యాలయం తలుపులు పగులగొట్టి సరుగులోని రూ.10 వేలు నగదు అపహరించినట్లు తెలిపారు. మేనేజర్ సంజీవరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

22 నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం బేతపూడి గ్రామంలో ఈనెల 22 నుంచి 28 వరకు స్థానిక ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం జరుగుతుందని ప్రోగ్రాం అధికారి దాసు తెలిపారు. విద్యార్థులు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు.

మధుమేహంపై అవగాహన

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి శివచెన్నయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, భానుమతి పాల్గొన్నారు.

వరద గాయం.. ప్రత్యామ్నాయ పంటలే మార్గం

లంక గ్రామాల్లో పరిహారం కోసం రైతుల ఎదురుచూపు

సాగులో ఉన్న క్యాలీఫ్లవర్

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : కృష్ణానది పరివాహక లంక గ్రామాలైన పెసర్లంక, పెదలంక, చింతమోటు గ్రామాల్లో వరదలు వచ్చి వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సుమారు రెండు వేల ఎకరాల పంటలకు నష్టం వాటిల్లింది. కొన్నేళ్లుగా వరదలు వస్తుండటంతో సాగుచేసిన పసుపు, కంద, అరటి, బొప్పాయి, కూరగాయలు వంటి పంటలు దెబ్బతిన్నాయి. పెట్టుబడులు రాక రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. నెల రోజుల క్రితం వచ్చిన వరదకు, మొంథా తుపాను ప్రభావానికి పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం పంటలు సాగు చేయటానికి పెట్టుబడులు లేక తక్కువ ఖర్చుతో సాగుచేసే పంటల వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంతమంది రైతులు మినుము, కూరగాయలు, క్యాలీఫ్లవర్ వంటి పంటలను సాగుచేశారు.

ప్రభుత్వం ఆదుకోవాలని..

లంక గ్రామాల్లో పంటలు సాగు చేయటానికి రైతులు పెట్టుబడులు లేక పొలాలను దుక్కి దున్ని ఖాళీగా ఉంచారు. ఇటీవల అధికారులు పంటల నష్టం సర్వే చేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి పరిహారం అందకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు పంటలను సాగు చేయాలంటే అప్పులు తేలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటికీ పల్లపు ప్రాంతాల్లోని కొన్ని పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. వరద దెబ్బకి కొంత కోలుకున్న పైరు తుపాను ధాటికి కుళ్లి ఎండిపోయింది. ఈ సీజన్లో పంటలను సాగు చేయాలంటే రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

సహకార సంఘాలతోనే వ్యవసాయరంగాభివృద్ధి

జెండాకు వందనం చేస్తున్న తాతాజీ, శివకుమార్ తదితరులు

కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: సహకార సంఘాలు బలోపేతంగా ఉంటేనే వ్యవసాయరంగం అభివృద్ధి సాధ్యమని మండలంలోని కావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ మండవ తాతాజీ అన్నారు. శుక్రవారం సహకార సంఘ కార్యాలయం వద్ద ఆయన జెండాను ఎగురవేశారు. అనంతరం సభ్యులు సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. యూరియా కొరత ఉన్నా, ఈ ఏడాది సొసైటీ పరిధిలోని ప్రతి రైతుకు అందించామన్నారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతో ప్రమాదాల నుంచి రక్షణ

బాపట్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులంతా శిరస్త్రాణం తప్పక ధరించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సూర్యలంక రోడ్డులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రహదారి భద్రతా అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిరస్త్రాణం ధరించిన వాహనదారులను డీఎస్పీ రామాంజనేయులతో కలిసి ఎమ్మెల్యే అభినందించారు. డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే చనిపోతున్నారని పేర్కొన్నారు. శిరస్త్రాణం ధరించటం ద్వారా తలకు తీవ్ర గాయం కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. సీఐలు రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశం

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని డీఎస్పీ రామాంజనేయులు అన్నారు. బాపట్ల గ్రామీణ పోలీస్‌స్టేషన్లో ఆయన శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ పీఎస్ పరిధిలో కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మూలించాలన్నారు. మహిళలపై నేరాలు, చిన్నారులపై పోక్సో కేసుల దర్యాప్తు సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం

సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించటానికి అంకితభావంతో కృషి చేస్తానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రెవెన్యూ సేవల్లో జాప్యం ఉండరాదని తహసీల్దారు సలీమాకు చెప్పారు. పట్టణ పరిధిలో ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డిని ఆదేశించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

కంకటపాలెం గ్రామంలో సాధారణ రైతు కుటుంబములో జన్మించి, అంచలంచెలుగా ఎదిగి, బంధుమిత్రులకు ఆదర్శంగా నిలబడి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్‌గా ఎదిగి, అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలబడిన ఆదర్శమూర్తికి బాధాతప్త హృదయాలతో అశ్రునివాళి...

కీ॥శే॥ రావిపూడి చెంచునాగయ్య గారు

మరణం: 05-11-2025

భార్య: రావిపూడి చిట్టమ్మ (లేటు)

కుమారులు: రావిపూడి చెన్నకేశవరావు, రావిపూడి హరిబాబు మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: ది: 15.11.2025 శనివారం బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

స్వాగతం – సుస్వాగతం

కాకతీయ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె – వేమూరు

బాపట్ల జిల్లా, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల కమ్మ వారి ఆత్మీయ సమావేశం మరియు కార్తీక వన సమారాధన మహోత్సవ ఆహ్వానము

రేపల్లె గరువు రోడ్డు కిసాన్ నగర్‌లోని మాగంటి వారి తోట నందు నేడు ది.15-11-2025 శనివారం ఉదయం 10 గం॥ల నుండి

కాకతీయ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం జరుగును.

కావున కమ్మ సోదరీ, సోదరీమణులు, ఆత్మబంధువులందరు కుటుంబ సమేతంగా తప్పక విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదం చేయ కోరుచున్నాము.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? పర్చూరు ఇందిరా కాలనీలోని సైడు కాలువల్లో మురుగుపారుదల లేక దుర్వాసన వెదజల్లుతోంది. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి. **స్థానికుడు, ఇందిరా కాలనీ, పర్చూరు** ✔ రెండ్రోజుల్లో ఇందిరా కాలనీలోని సైడు కాలువలను శుభ్రపరిచి, బ్లీచింగ్ చల్లిస్తాం. **వి.ప్రద్యుమ్నకుమార్, ఎంపీడీవో, పర్చూరు - న్యూస్‌టుడే, పర్చూరు**

వీధి దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 11న 'ఈనాడు'లో మేమున్నాం-మీకుతోడుగాలో కొండమూరు బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని ఇచ్చిన సమస్యకు సర్పంచి బండి శివకుమారి, పంచాయతీ కార్యదర్శి కాట్రగడ్డ వెంకట అనిల్‌కుమార్ స్పందించారు. వాటితోపాటు గ్రామంలో వెలగని వీధిదీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొండాయపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదని సమస్యను ఇటీవల స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా ప్రచురితమైంది. దీనికి స్పందించిన సర్పంచి అంజిబాబు, పంచాయతీ కార్యదర్శి సుబ్రాహ్మణ్యం శుక్రవారం కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

అద్దంకి తొలి గురువు రామయ్య పంతులు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణ తొలి గురువు లక్కరాజు రామయ్య పంతులు అని ఎంఈవో-2 కేవీ.శ్రీనివాసరావు అన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 62 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ఉపకార వేతనాలను శుక్రవారం పంపిణీ చేశారు. దేవాదాయ శాఖ బృంద కార్యనిర్వహణాధికారి పి.శైలేంద్రకుమార్ ఆధ్వర్యంలో భవానీ కూడలిలోని ఎల్.ఆర్.ఎయిడెడ్ పాఠశాలలో ఇది నిర్వహించారు. నిర్వాహకురాలు లక్కరాజు లక్ష్మీకుమారి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సింగు సుబ్బాయమ్మ, నాగులపాడు సహకార సంఘం అధ్యక్షుడు యేనుగంటి వెంకట్రామయ్య, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కాకాని అశోక్, ప్రధానోపాధ్యాయిని దుర్గాభవానీ పాల్గొన్నారు.

శక్తి యాప్ మహిళలకు రక్షణ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: మహిళలకు శక్తి యాప్ ఎంతో రక్షణగా నిలుస్తోందని, బాల్యవివాహాలు అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతోందని శక్తి సబ్ డివిజన్ ఎస్సై హరిబాబు పేర్కొన్నారు. పట్టణంలోని జెమ్స్ పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలు, మంచి చెడు స్పర్శలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్వీ రమణ, శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు పాల్గొన్నారు.

ఎక్కడ నీరు అక్కడే..

❖ చిట్టివాద ఆయకట్టును వదలని వరద
❖ పట్టించుకోని అధికారులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

తుపాను వెళ్లి 20 రోజులు కావస్తున్నా.. చీరాల చిట్టివాద రైతులకు మాత్రం వరద నీటి బెడద తగ్గడం లేదు. దాదాపు రెండు వేల ఎకరాల్లో నీరు నిలిచిపోయి ఉండటంతో అన్నదాతలు అయోమయంలో పడ్డారు. మిగతా చోట్ల కోలుకొని మళ్లీ నాట్లు దిశగా సాగుతుండగా.. చిట్టివాదలో ఈ పరిస్థితి లేదు. పొలాలకు చెందిన మురుగు, వరద నీటిని వేటపాలెం స్ట్రయిట్‌కట్‌కు చేర్చడానికి ఏర్పాటు చేసిన (రొంపేరు కుడి కాలువ పరిధిలో ఉన్న) డ్రెయిన్-2 నిరుపయోగంగా మారడంతో ఈ దుస్థితి నెలకొంది. రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా.. జలవనరుల శాఖ పెడచెవిన పెడుతోంది. దీంతో వీరు ఉన్నతాధికారులకు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు.

❖ డ్రెయిన్-2 దాదాపు 10 కి.మీ వరకు ప్రవహించి వేటపాలెం స్ట్రయిట్‌కట్‌లో కలిసి, అక్కడ నుంచి సముద్రానికి మురుగు చేరుతుంది. కానీ ఆద్యంతం కాలువ రూపుమారింది. కట్టలకు గండ్లు పడటంతో పాటు లోపల పూడిపోయింది. జమ్ము, గుర్రపు డెక్క పెరుగుతోంది. చివర్లో పూర్తిగా మూసుకుపోయి నీరు ప్రవహించడం లేదు. దీంతో చిట్టివాద పొలాల్లో వరద నీరు కదలడం లేదు. అధికారులు చిన్నపాటి పనులు చేపట్టకుండా తాత్సారం చేయడం రైతులకు శాపంగా మారింది. ❖ డ్రెయిన్-2 కాలువను స్వర్ణ రహదారి వద్ద రొంపేరుకు అనుసంధానం చేయడానికి ఒక కొత్త కాలువ తవ్వితే సమస్య నుంచి బయటపడొచ్చని ఈ ప్రాంత రైతులు చెబుతున్నారు. ఈ మేరకు అధికారులు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కోరుతున్నారు.

చిట్టివాద పొలాల్లో నేటికి నిలిచి ఉన్న నీరు

10 ఎకరాలు నష్టపోయా..

నేను చిట్టివాదలో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాను. తుపాను కారణంగా అంతా పోయింది. మళ్లీ వేద్దామంటే.. పొలాల్లో వరద నీరు కదలడం లేదు. అధికారులు రైతులు వెతలు తీర్చాలి. - దయారత్నం, రైతు

గౌరవ వేతనం బకాయిలు విడుదలపై హర్షం

మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే: ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనం బకాయిల విడుదలపై మణికేశ్వరం పెద్ద మసీదు వద్ద ముస్లింలు హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.90 కోట్లు విడుదల చేయడంపై సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీడీపీ అధ్యక్షుడు కరీముల్లా, బడావలి, అజ్మతుల్లా, ముస్తాఫా, రహీం, బాజీ, మస్తాన్‌వలి, జుట్టు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

వేటపాలెం, న్యూస్‌టుడే: చీరాలలోని గంజిపాలెం 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో 11 కేవీ భావనారుషిపేట ఫీడర్‌లో విద్యుత్తు లైన్లలో కండక్టర్ మార్పిడి కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు గ్రామీణ ఏఈ భాస్కర్ తెలిపారు. దీనివల్ల కొత్తపేటలోని మూడు రోడ్ల కూడలి, రామాపురం రోడ్డు, పాపాయిపాలెం, లక్ష్మీ శ్రీనివాస కాలనీల్లో విద్యుత్తు ఉండదన్నారు.

చీరాల: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం జాండ్రపేట, పాతచీరాల, రామకృష్ణాపురం, సాల్మన్‌సెంటర్, గాంధీనగర్, దండుబాట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి గంట పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ-2 బి.శంకర్ తెలిపారు.

మార్టూరు: మండలంలో కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు దృష్ట్యా శనివారం కోనంకి సబ్‌స్టేషన్ పరిధిలోని ఇసుకదర్శి, జొన్నతాళి, రాజుగారిపాలెం, చిమ్మిరిబండ గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జీవీ.ఆంజనేయులు తెలిపారు. రాజుపాలెం టౌన్ ఫీడర్‌కింద ఉదయం9 నుంచి సాయంత్రం 4గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

రామలింగేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన

రామకూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: రామకూరు కొండపై గల రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మహారుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించనున్నట్లు అర్చకుడు నూతలపాటి వెంకటేష్ శర్మ తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

అంబడిపూడిలో వన భోజనాలు

బల్లికురవ: మండలంలోని అంబడిపూడిలో శనివారం పార్వతీ మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక వన భోజనాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

30న జిల్లా స్థాయి బైబిల్ పరీక్ష

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం అంబేడ్కర్‌నగర్ పెద్ద చర్చిలో ఈ నెల 30న మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా స్థాయిలో బైబిల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు బ్రదర్ ఎం.మేషక్‌బాబు తెలిపారు.

వృత్తిని ప్రేమిస్తే విజయం సాధిస్తాం

చీరాల, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరు తమ వృత్తిలో ఉండే ఒత్తిడికి భయపడకుండా దానిని ఆస్వాదిస్తూ వృత్తిని ప్రేమిస్తే వారు కచ్చితంగా విజయం సాధిస్తారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన న్యాయవాదుల సంఘం భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ న్యాయవాద వృత్తి అత్యంత గౌరవ ప్రదమైనదన్నారు. వారి సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.రమేష్‌బాబు, రవికుమార్, మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, కమిషనర్ రషీద్, డీఈ రఘురాం, వైస్‌ఛైర్మన్ సుబ్బయ్య, కౌన్సిలర్లు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

★ గవినివారిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంకు శాఖను ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. బ్యాంకు జనరల్ మేనేజర్ భాస్కర రావు, డీజీఎం ఒంగోలు రవికుమార్, రీజనల్ హెడ్ రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. ★ రామాపురం, కఠారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్‌లలో సందర్శకుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్లకు ఎమ్మెల్యే కొండయ్య శంకుస్థాపన చేశారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బారులో అర్జీలు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, పురుషోత్తం, పిక్కినారాయణ, జంగిలిరాముడు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, న్యాయవాదులు

అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరిక

ఇసుక దర్శి(మార్టూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతిని కాంక్షించి చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై తెదేపా వైపు మరలుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని కోలలపూడికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరారు. కీలక నేతలు తాతా శ్రీనివాసరావు, సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు, కంచపు నరేష్, వీరాంజనేయులు ఉన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు నాగార్జున, సర్పంచి సతీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరిన కోలలపూడి నాయకులు

మౌలిక వసతులు కల్పించాలి

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కార్యదర్శులకు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ శాంతిబాయి అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల తుపాను తాకిడికి దెబ్బతిన్న పంటల నష్టపరిహారం, రాయితీ విత్తనాల వంటి అంశాలపై వ్యవసాయాధికారులు వివరించారు. గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛ జలాలు సరఫరా చేసేలా తాగునీటి చెరువులు శుభ్ర పరచాలన్నారు. రెవెన్యూ, విద్యుత్తు వంటి అంశాలపై చర్చించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం బయటే వ్యర్థాలు

ఆదిపూడి(కారంచేడు): కారంచేడు నుంచి ఆదిపూడి వచ్చే మార్గంలో గ్రామ మొదట్లో రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం పడేస్తున్నారు. ఊరిలో చెత్తసంపద కేంద్రానికి తాళాలు వేయడం, బయటే వ్యర్థాలు పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని వాహన చోదకులు, ప్రజలు తెలుపుతున్నారు. వీటిని కుక్కలు రోడ్డుపైకి ఈడ్చుకుని రావడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చెత్తసంపద కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయరూ

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు-గుంటూరు మార్గంలోని పర్చూరు వాగు నుంచి పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారి వరకు విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలోని పెట్రోలు బంకు సమీపంలో లోలెవల్ వంతెన ఉండటంతో సూచికలు, దీపాలు లేక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు. రాకపోకలకు ఒకే మార్గం కావడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాల వెలుతురులో రోడ్డు అంచులు సరిగా కనపడటం లేదని చెబుతున్నారు. గతంలో పర్చూరు వాగు వరకు మాత్రమే దీపాలు ఉండేవని, ప్రస్తుతం జాతీయ రహదారి వద్ద వై.జంక్షన్ నుంచి మండల కేంద్రం వరకు దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలతో పాటు వాహనదారులు కోరుతున్నారు.

దీపాలు లేని పర్చూరు-గుంటూరు మార్గం

రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం రాతి ముఖమండపం నిర్మాణానికి ఉత్తర అద్దంకి కాకానిపాలేనికి చెందిన దాత మానికొండ నాగరాజు-శారద దంపతులు రూ.1,01,116లు విరాళం శుక్రవారం అందించారు. నగదు మొత్తాన్ని సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడుకు అందించగా రసీదు అందించారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్, సభ్యురాలు పద్మజ, దాత కుటుంబీకులు నాగేశ్వరరావు-ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందిస్తున్న అధికారులు

పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీకి ప్రజలకు వారధిగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు పఠాన్ షమీమ్‌ఖాన్ అన్నారు. ముప్పవరంలోని మండల పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా రావూరి రమేష్, తెలుగు యువత అధ్యక్షుడిగా జొన్నలగడ్డ బంగారురాజు, తెలుగు రైతు అధ్యక్షుడిగా గుదిబండ్ల చిన ఆదిరెడ్డి, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా గుంటుపల్లి రాధారాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అద్దేపల్లి యోహాన్, బీసీ సెల్ అధ్యక్షుడిగా సుబ్బయ్యతో పరిశీలకుడు ప్రమాణం చేయించారు. చింతల సహదేవుడు, బాలిన రామసుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేఖర్, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, రావుల శింగరకొండ, గొల్లపూడి ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న షమీమ్‌ఖాన్

మార్టూరులో...

సంతమాగులూరులో..

చినగంజాంలో..

బాలలే భావి భారత పౌరులు

చీరాల అర్బన్, వేటపాలెం, పర్చూరు, కారంచేడు, మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, చినగంజాం, ఇంకొల్లు, న్యూస్‌టుడే: బాలలే భావి భారత పౌరులు అని, బాలల వికాసానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ పాటు పడాలని వక్తలు పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని శుక్రవారం చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని చాచా నెహ్రూ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వివిధ వేషధారణలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంకొల్లు డీఎన్‌టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు ఎన్నారై కరి సుబ్బారావు సమకూర్చిన రూ.75 వేల విలువచేసే రాతబల్లలను ఎస్సై సురేష్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మస్తాన్‌వలి గుర్తింపుకార్డులు, టైలు అందించారు.

రాజీపడదగిన కేసులు గుర్తించండి

పర్చూరు, న్యూస్‌టుడే: రాజీపడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా చూడాలని జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి సూచించారు. శుక్రవారం స్థానిక కోర్టు భవన సముదాయంలో డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై పోలీస్ శాఖాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి పోలీస్‌స్టేషన్ల పరిధిలో రాజీపడదగిన కేసులను గుర్తించి, పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి శాంతి

అనధికార నిర్మాణాల తొలగింపు

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలపై అధికారులు కొరఢా ఝుళిపిస్తున్నారు. పట్టణంలోని నాలుగో సచివాలయం పరిధిలో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు ప్రణాళికా విభాగం అధికారిణి లక్ష్మి ఆధ్వర్యంలో ముందస్తు తాకీదులు ఇచ్చారు. లబ్ధిదారులు ఖాతరు చేయని పక్షంలో సిబ్బందితో వచ్చి కట్టడాలను శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. పురపాలక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో సచివాలయం పరిధిలో తొలగిస్తున్న పరికరాలు

గ్రంథాలయ సేవలు సద్వినియోగం చేసుకోండి

చినగంజాం, కారంచేడు, అద్దంకి, న్యూస్‌టుడే: గ్రంథాలయాల సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-1 బి.అజయ్‌బాబు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం స్థానికంగా ఎంఈవో ప్రారంభించారు. దేశ మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. గ్రంథపాలకుడు ఆచార్యులు పాల్గొన్నారు. * కారంచేడులోని గ్రంథాలయంలో వారోత్సవాలను ఎంఈవో-2 ఎం.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వైఎన్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సామ్రాజ్యం, ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. * అద్దంకి బంగ్లా రోడ్డులో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథపాలకురాలు సీహెచ్.వి.ఎల్.వసుంధరాదేవి అధ్యక్షతన జెండా వందనం చేశారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. సాహితీవేత్త గాడేపల్లి దివాకర్ దత్తు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సుగుణారావు, బుజ్జిబాబు, ఆనంద్, సాయి, అనిల్‌కుమారసూరి పాల్గొన్నారు.

బిహార్‌లో ఎన్డీఏ గెలుపుపై భాజపా సంబరాలు

బంగ్లా రోడ్డు వద్ద పార్టీ శ్రేణులు

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించడంపై అద్దంకిలో భాజపా నేతలు సంబరాలు చేసుకున్నారు. బంగ్లా రోడ్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద మిఠాయిలు పంచారు. బాణసంచా కాల్చారు. నేతలు జాగర్లమూడి యల్లమందరావు, పరుచూరి శ్రీనివాసరావు, కాలేషావలి, సుబ్రహ్మణ్యం, నాగమల్లేశ్వరరావు, మంగమూరి సురేష్, కొండ్రగుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు. జె.పంగులూరు మండలం బైటమంజులూరులో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సరికొండ నరసరాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

కార్యాలయ ఆవరణ పరిశుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

అద్దంకి, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయం చుట్టూ పెరిగిన చెట్లను శుక్రవారం తొలగించారు. ఈనెల 4న ఈనాడులో ప్రచురితమైన 'మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ఇలాగేనా' కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో బి.వరూధిని ఆధ్వర్యంలో రూ.రెండు వేలు ఖర్చు చేశారు. నలుగురు కూలీలతో చెట్లను తొలగించి, కార్యాలయం వెనుక భాగంలో శుభ్రం చేశారు.

కారంచేడు వాసికి అరుదైన అవకాశం

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు గ్రామ వాసి, ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న దగ్గుబాటి లేఖాజ్ జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీ డైరెక్టర్‌గా నియమితులైనట్లు తెలిసింది. ఆయన కుటుంబం పూర్తిగా అమెరికాలోనే స్థిరపడినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. వైద్యవృత్తిలో స్థిరపడిన లేఖాజ్ జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీలో న్యూరోసర్జన్‌గా కొనసాగుతూ డైరెక్టర్‌గా నియమితులైనట్లు సమాచారం.

అవీ ఇవీ

పందిళ్లపల్లిలో 'స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ భారత్'

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చీరాల 23(ఏ) బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరు కల్నల్ గోపాల్ త్రిపాఠి ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ భారత్' నిర్వహించారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రత-ఆరోగ్యంపై పీహెచ్‌సీ వైద్యుడు ఆదిత్య అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని తలమల దీప్తి, ఎన్‌సీసీ అధికారి తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి శివచెన్నయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, భానుమతి పాల్గొన్నారు.

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: ఉప్పుటూరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. హోమియో వైద్యుడు డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పదో తరగతి పరీక్షలను పటిష్ఠంగా నిర్వహించేందుకు శ్రద్ధ చూపుతోందని ఆ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కె.శివకుమార్ తెలిపారు. శుక్రవారం మార్టూరులోని వివిధ పరీక్ష కేంద్రాలను పరిశీలించి, వసతుల కల్పనపై సూచనలు చేశారు. ఎంఈవో వస్రామ్‌నాయక్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగండి

పర్చూరు, న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.జాన్‌బాబు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. న్యాయవాది కె.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి: మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సును బీసీ బాలికల వసతి గృహంలో నిర్వహించారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు మార్తా శ్రీను, షేక్ మహమ్మద్ రఫీ, ఎం.ప్రకాష్, వసతి గృహం సంక్షేమాధికారిణి పద్మావతి పాల్గొన్నారు.

ఎంపీడీవో ప్రసూన బాధ్యతల స్వీకరణ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల కొత్త ఎంపీడీవోగా ప్రసూన శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈమె ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో ఏవోగా పనిచేస్తూ పదోన్నతిపై చీరాల వచ్చారు. ప్రస్తుతం దోర్నాల ఎంపీడీవో విజయ డిప్యూటేషన్‌పై చీరాలలో పనిచేస్తున్నారు.

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

కొడవలివారిపాలెం(కారంచేడు), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామీణ యోజన కింద ఎంపిక చేసిన మండలంలోని కొడవలివారిపాలెం, జరుబులవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం సీసీ కాలువల నిర్మాణాలకు ఎంపీడీవో కె.నేతాజీ శంకుస్థాపన చేశారు. ఏఈ కార్తీక్ పాల్గొన్నారు.

వేడుకగా వన భోజనాలు

చందలూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: మండలంలోని చందలూరులో కార్తిక వన భోజనాలు సందర్భంగా చిట్టాబత్తిన వారి వంశదేవర శ్రీ రేణుకమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంగులూరుకు చెందిన అవధూతేంద్ర భక్త బృందం లలితా సహస్రనామాలు పఠించింది. అనంతరం అన్నదానం నిర్వహించారు.

దస్త్రాలు ఉన్నతాధికారులకు నివేదించాలి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: భూ సమస్యలకు సంబంధించిన దస్త్రాలు ఉన్నతాధికారులకు నివేదించి, వాటికి త్వరితగతిన పరిష్కారం దిశగా చొరవ చూపాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు తహసీల్దార్‌లను ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు, ఇంకొల్లు మండలాల పరిధిలో వివిధ సమస్యలపై పీజీఆర్‌ఎస్‌లో అందజేసిన వినతులపై శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 33 అర్జీలకు 28 పరిష్కరించారు. తహసీల్దార్లు గోపికృష్ణ, గీతారాణి, ప్రభాకరరావు, శ్రీనివాస్, నాగరాజు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొండమూరులో శుక్రవారం పల్లెనిద్రలో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సై వినోద్‌బాబు పాల్గొన్నారు. సైబర్ నేరాలు, చోరీలు, ర్యాష్ డ్రైవింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు బిగించుకోవాలని సూచించారు. కాటా అంజయ్య, గోరంట్ల వీరయ్య పాల్గొన్నారు.

లలిత కళాసమితి సేవలు మరువలేం

వేటపాలెం, న్యూస్‌టుడే: కళలు అంతరించిపోతున్న ఈ రోజుల్లో వాటి అభివృద్ధికి లలిత కళాసమితి చేస్తున్న సేవలు మరువలేమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు పద్యలిఖిత, క్విజ్, విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. శుక్రవారం రాత్రి సారస్వత నికేతన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సభకు కోడూరి ఏకాంబరేశ్వరబాబు అధ్యక్షత వహించారు. గ్రంథాలయ కార్యదర్శి పల్లపోతు వెంకట్ జ్యోతిప్రజ్వలన చేశారు. నెల్లూరు కృష్ణపట్నం ఇమామి అగ్రిటెక్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మొదలి వెంకటనారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఇటీవల మృతిచెందిన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు లొల్లా శ్రీరామమూర్తికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. గొల్లపూడి సీతారాం, ఆవుల పున్నయ్య, డాక్టరు సత్రం మల్లేశ్వరరావు, డాక్టరు గౌరాబత్తుని రవిబాబు, కొసనం నాగమాంబ, స్వర్ణ ప్రయాగరావు, రామిశెట్టి నరసింహారావు, అందె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలలకు ఉపకార వేతనాలు

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చాటుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న గ్రామీణ బాలలకు ఉల్లాస్ ట్రస్ట్ ఉపకార వేతనాలు అందజేసింది. శుక్రవారం కోనంకి, ఇసుకదర్శి, మార్టూరు పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులు 30 మందికి రూ.1000 చొప్పున నగదు అందజేశారు. కోనంకిలో 60 మంది, దర్శిలో 60, మార్టూరులో 310 మంది విద్యార్థులకు ప్లానర్, డైరీలు అందించారు. ట్రస్ట్ ప్రతినిధి, కొమ్మి ఫౌండేషన్ ఛైర్మన్ కొమ్మి మహేష్, తెదేపా నేతలు కోటపాటి సురేష్, పాలేపు రాంబాబు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు వితరణ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాడరేవు జడ్పీ ఉన్నత పాఠశాలకు వాటర్ ట్యాంకును అందజేశారు. జాతీయ బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇది చేపట్టినట్లు ప్రతినిధులు తెలిపారు. తొలుత చీరాల కూరగాయల మార్కెట్ వద్ద డాక్టర్ బాబూరావు ఆధ్వర్యంలో 190 మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కృష్ణమూర్తి, లక్ష్మీప్రతాప్, రామకృష్ణ, హేమంత్‌కుమార్, శంకరరెడ్డి, సురేష్, ప్రసాద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
బాపట్ల
శనివారం నవంబరు 15, 2025 I

Congratulations
To The Newlyweds!
Wishing you a lifetime filled with love, joy, and togetherness.

Best Wishes from:
ROYALE MARINE
IMPEX PRIVATE LIMITED
QUALITY | SAFETY | COMPLIANCE

(c) eenadu

ఈనాడు ప్రతిభ
గుంటూరు, శనివారం, నవంబరు 15, 2025
II
https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

■ 2025 ఫీడే (FIDE) గ్రాండ్ స్విస్ టైటిల్ విజేతగా ఎవరు నిలిచారు? (మహిళల టైటిల్‌ను భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్ బాబు గెలుచుకుంది. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ఈ పోటీలను నిర్వహించారు.)
జ: అనిష్ కుమార్ గిరి (నెదర్లాండ్స్)

■ దేశంలోనే అతిపెద్ద, అత్యంత

మాదిరి ప్రశ్నలు

ఆధునాతన క్రీడా సముదాయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ఏ నగరంలోని నరన్‌పురాలో ప్రారంభించారు? (రూ.825 కోట్లతో నిర్మించారు.)
జ: అహ్మదాబాద్

■ ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం (డబ్ల్యూపీఎస్‌డీ వరల్డ్ పేషెంట్ సేఫ్టీ డే)ను ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించే ఈ దినోత్సవాన్ని 2025లో 'సేఫ్ కేర్ ఫర్ ఎవ్రీ న్యూబోర్న్ అండ్ ఎవ్రీ చైల్డ్' అనే థీమ్‌తో నిర్వహించారు.)
జ: సెప్టెంబరు 17

■ 2025–2028 కాలానికి భారత క్రికెట్ జట్టు ప్రధాన స్పాన్సర్‌షిప్‌ను రూ.579 కోట్లతో ఏ సంస్థ గెలుచుకుంది?
జ: అపోలో టైర్స్

మరింత సమాచారం

రాణించేవారి రూటే వేరు! — లైఫ్‌స్కిల్స్

చురుకుదనం, తెలివితేటలతో చదువుల్లో రాణించే విద్యార్థులను గమనిస్తే వారిలో నిర్దిష్ట లక్షణాలు కనిపిస్తాయి. అనుకున్నది సాధించాలనే తపన, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం ఉంటాయి. పెద్దలు, ఉపాధ్యాయులు చెప్పేది జాగ్రత్తగా వింటారు. సందేహాలను అడగడానికి మొహమాటం పడరు. చదివిన పాఠాన్ని, విన్న విషయాన్ని విశ్లేషించుకుని అవగాహన పెంచుకుంటారు. వాటితో పాటు జరిగిన పొరపాటు గురించి అతిగా ఆలోచించకుండా వర్తమానంలో ఉంటారు. ఈ విధమైన అలవాట్లు వారిని ప్రత్యేకంగా నిలబెడతాయి. వాటిని ఎలా అలవరచుకోవాలో తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

రేఖా చిత్రాలు

(దత్తాంశ విశ్లేషణ)

దత్తాంశ విశ్లేషణలో భాగంగా 'రేఖాచిత్రాలు' అధ్యాయం నుంచి తరచూ ప్రశ్నలు వస్తూ ఉంటాయి. X- అక్షంపై ఒక రాశి, Y- అక్షంపైన మరొక రాశి ఇస్తూ రేఖాచిత్రాన్ని నిర్మిస్తారు. దత్తాంశంలోని రాశుల పైన, వివిధ రకాల ప్రాథమిక గణితపరిక్రియలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రశ్నలకు సమాధాలను గుర్తించవచ్చు.

విలువల్లో మార్పులను వివరించే పటాలు!

నెలవారీ పరీక్షల్లో విద్యార్థి ప్రదర్శించే ప్రతిభ తీరును, వాతావరణంలో ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులను, షేర్ మార్కెట్‌లో నిర్దిష్ట స్టాక్‌ల ధరల్లో తేడాలను చూడగానే తెలుసుకోడానికి రేఖాచిత్రాలు ఉపయోగపడతాయి. అంటే ఒక శ్రేణిలోని విలువలో వచ్చే మార్పులను ఆ చిత్రాలు సూచిస్తాయి. ఇవి రెండు అక్షాలతో డేటా పాయింట్లు, సరళరేఖల రూపంలో ఉంటాయి. దత్తాంశ విశ్లేషణలో విలువ ధోరణిని సులభంగా గుర్తించడానికి దోహదపడతాయి. ఉత్పత్తుల మధ్య పోలికలకు, భవిష్యత్తు విలువల అంచనాలకు సాయపడతాయి. రీజనింగ్‌లో భాగంగా వీటిపై తరచూ పరీక్షల్లో ప్రశ్నలు వస్తున్నాయి. వాటికి సమాధానాలను వేగంగా కనుక్కోవాలంటే శాతాల పెరుగుదల, తగ్గుదలను లెక్కించడం; సగటును గణించడం నేర్చుకుని ప్రాక్టీస్ చేయాలి. గరిష్ఠ, కనిష్ఠ విలువలను గ్రహించి అర్థం చేసుకోవాలి.

మాదిరి ప్రశ్నలు

I. (1 - 3): కింది పటం A, B, C, D, E అనే అయిదు పట్టణాలకు సహజ వాయువును సరఫరా చేసే పైపులైన్లను సూచిస్తుంది. పైపుల్లో వాయువు ఏకరీతిని ప్రవహించడంతోపాటు డిమాండ్‌కు సరిపడా సప్లై జరుగుతుందని భావించి ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి.



1. పట్టణం B లో ఉన్న సహజవాయువు డిమాండ్ ఎన్ని యూనిట్లు?

1) 350 2) 400 3) 450 4) 500

వివరణ: పట్టణం Bనకు సరఫరా అయ్యే సహజ వాయువు = 1200 యూనిట్లు

B నుంచి C, E నకు సరఫరా అయ్యే సహజ వాయువు = 550 + 250 = 800

పట్టణం B డిమాండ్ = 1200 - 800

= 400 యూనిట్లు **జ: 2**

2. ఒకవేళ C అనే పట్టణం డిమాండ్ 225 యూనిట్లు అయితే M విలువ ఎంత?

1) 1075 2) 875 3) 775 4) 850

వివరణ: పట్టణం C నుంచి సరఫరా అయ్యే మొత్తం.

వాయువు = 300 + 800 = 1100 యూనిట్లు

C డిమాండ్ 225 యూనిట్లు కాబట్టి C నకు సరఫరా కావాల్సిన వాయువు = 1100 + 225

= 1325 యూనిట్లు

∴ కావాల్సిన M విలువ = 1075 యూనిట్లు **జ:1**

3. పట్టణం E డిమాండ్, పట్టణం A డిమాండ్‌లో 80% అయితే A డిమాండ్ యూనిట్లలో?

1) 4500 2) 2400 3) 5000 4) 2500

వివరణ: పట్టణం E డిమాండ్

= 550 + 800 + 650 = 2000 యూనిట్లు

ఇది A డిమాండ్‌లో 80% కాబట్టి

80% —— 2000

100% —— ?

$2000 \times \frac{100}{800}$ = 2500 యూనిట్లు **జ: 4**

II. (4 - 5): ఇచ్చిన రేఖా చిత్రంలో A అనే కంపెనీ 2006 నుంచి 2011 వరకు చేసిన ఉత్పత్తి, అమ్మకాలు టన్నుల్లో ఇచ్చారు. అంతే కాకుండా పట్టికలో ఆ కాలానికి A, B అనే రెండు కంపెనీలు చేసిన ఉత్పత్తి, అమ్మకాలను నిష్పత్తుల్లో ఇవ్వడమైంది. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.

2006	5 : 4	2 : 3
2007	8 : 7	11 : 12
2008	3 : 4	9 : 14
2009	11 : 12	4 : 5
2010	14 : 13	10 : 9
2011	13 : 14	1 : 1



4. 2006లో కంపెనీ B ఉత్పత్తి 2008లో కంపెనీ B ఉత్పత్తుల మధ్య నిష్పత్తి ఎంత?

1) 2 : 5 2) 4 : 5
3) 3 : 4 4) 3 : 5

వివరణ: 2006 లో కంపెనీ B ఉత్పత్తి

$= \frac{4}{5} \times 750$ టన్నులు = 600 టన్నులు

2008 లో కంపెనీ B ఉత్పత్తి $= \frac{4}{3} \times 600$ ట.

= 800 టన్నులు

కావాల్సిన నిష్పత్తి = 600 : 800

= 3 : 4 **జ: 3**

5. ఇచ్చిన అన్ని సంవత్సరాల్లో కంపెనీ B సగటు ఉత్పత్తి టన్నుల్లో ఎంత?

1) 574 2) 649
3) 675 4) 420

వివరణ: కంపెనీ B యొక్క ఉత్పత్తి

2006 లో $\rightarrow \frac{4}{5} \times 750 = 600$

2007 లో $\rightarrow \frac{7}{8} \times 800 = 700$

2008 లో $\rightarrow \frac{4}{3} \times 600 = 800$

2009 లో $\rightarrow \frac{12}{11} \times 550 = 600$

2010 లో $\rightarrow \frac{13}{14} \times 700 = 650$

2011 లో $\rightarrow \frac{14}{13} \times 650 = 700$

సగటు $= \frac{600+700+800+600+650+700}{6}$

$= \frac{4050}{6} = 675$ టన్నులు **జ: 3**

III. (6 - 8): A, B, C అనే మూడు కంపెనీలు 5 సంవత్సరాల్లో జరిపిన వ్యయాలను (రూ.లక్షల్లో) కింది రేఖాచిత్రం చూపుతుంది. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి.



6. 2006, 2008 సంవత్సరాల్లో కంపెనీ B జరిపిన వ్యయం, 2007, 2009ల్లో కంపెనీ C జరిపిన వ్యయాల మధ్య భేదం ఎంత?

1) రూ. 1,00,000 2) రూ. 10,000
3) రూ. 10,00,000
4) రూ. 1,00,00,000

వివరణ: కావాల్సిన భేదం = (190 + 170) – (210 + 140)

= 360 – 350 = రూ. 10 లక్షలు **జ: 3**

7. 2006లో మూడు కంపెనీల వ్యయం అనేది ఇచ్చిన అన్ని సంవత్సరాల్లో కంపెనీ A యొక్క వ్యయంలో ఎంత శాతం?

1) 75% 2) 72% 3) 83% 4) 76%

వివరణ: 2006లో A, B, C ల మొత్తం వ్యయం = 100 + 190 + 250 = 540

A యొక్క మొత్తం వ్యయం = 80 + 100 + 130 + 200 + 210 = 720

కావాల్సిన శాతం $= \frac{540}{720} \times 100$

$= \frac{3}{4} \times 100 = 75\%$ **జ: 1**

8. 2005లో కంపెనీ B వ్యయం, 2008 లో కంపెనీ C వ్యయంలో ఎంత శాతం?

1) 100% 2) 125%
3) 110% 4) 25%

వివరణ: 2005 లో కంపెనీ B వ్యయం = రూ.125 లక్షలు

2008 లో కంపెనీ C వ్యయం = రూ.100 లక్షలు

$= \frac{B \text{ వ్యయం}}{C \text{ వ్యయం}} \times 100$

$= \frac{125}{100} \times 100 = 125\%$ **జ: 2**

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

దరఖాస్తు చేశారా?

☛ ఇంటలిజెన్స్ బ్యూరోలో ఏసీఐఓ గ్రేడ్ II/టెక్ ఉద్యోగాలు (258)
చివరి తేదీ: 16.11.202

☛ ఎన్‌ఎస్ఐసీలో మేనేజిరియల్ ఖాళీలు (70)
చివరి తేదీ: 16.11.2025



అవరోధాలను తాకి.. అక్కడే వెనుదిరిగి!

శక్తి ప్రసారం, బదిలీ ప్రక్రియల్లో ప్రధానమైంది తరంగ చలనం. నీటిలో కనిపించే అలలు, అందరికీ వినిపించే ధ్వనులు, కంటికి కనిపించే కాంతి తదితరాలన్నీ తరంగాల రూపంలోనే ప్రసారమవుతాయి. అంటే యానకంలో పుట్టిన అలజడి ఒక చోట నుంచి మరో చోటికి రవాణా అవుతుంది. ఈ తరంగ చలనాల లక్షణాలు, రకాలు, వాటి స్వభావాలు, ఉపయోగాల గురించి పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. యాంత్రిక తరంగాలు, విద్యుదయస్కాంత తరంగాలకు ఉన్న భేదాలు, పౌనఃపున్యం, తరంగదైర్ఘ్యాల భౌతిక నియమాలు, సూత్రాలపై ప్రాథమిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి.

తరంగ చలనం

జనరల్ స్టడీస్ - భౌతిక శాస్త్రం

1. కింది వాటిలో సరైనవి?
   ఎ) యానకంలో సృష్టించే అలజడిని తరంగం అంటారు.
   బి) తరంగం ఎల్లప్పుడూ ఒకే దిశలో ప్రయాణిస్తుంది.
   సి) తరంగంలో శక్తి మాత్రమే ప్రసారం అవుతుంది, కణాలు ప్రసరించవు.
   1) ఎ, బి, సి 2) ఎ, బి
   3) బి, సి 4) ఎ, సి

2. తరంగాల్లో ఈ రకమైనవి కణాల కంపన దిశకు తరంగ చలన దిశ సమాంతరంగా కదులుతూ ఉండే యానకపు అణువులు దగ్గరగానూ, దూరంగానూ చలిస్తూ ప్రయాణిస్తాయి?
   1) తిర్యక్ తరంగాలు 2) అనుదైర్ఘ్య రంగాలు
   3) తిరోగామి తరంగాలు 4) స్థిర తరంగాలు

3. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
   ఎ) పురోగామి తరంగాలు ఎల్లప్పుడూ ముందుకు ప్రయాణిస్తాయి.
   బి) యాంత్రిక తరంగాలు యానకంలో, శూన్యంలో రెండింటిలో ప్రయాణిస్తాయి.
   సి) కాంతి తరంగాలు యానకంలో, శూన్యంలో రెండింటిలో ప్రయాణిస్తాయి.
   1) ఎ, సి 2) బి 3) బి, సి 4) ఎ, బి, సి

4. కింది వాటిలో సరికానిది గుర్తించండి.



   ఎ) తిర్యక్ తరంగాల్లో శృంగాలు, ద్రోణులు ఏర్పడతాయి.
   బి) అనుదైర్ఘ్య తరంగాల్లో సంపీడనాలు, విరళీకరణాలు ఏర్పడతాయి.
   సి) విద్యుదయస్కాంత తరంగాల్లో అస్పందనాలు, ప్రస్పందనాలు ఏర్పడతాయి.
   1) ఎ, బి, సి 2) ఎ, బి 3) సి 4) బి, సి

5. కింది వాటిలో స్థిర తరంగాలకు సంబంధించి సరికానిది?



   ఎ) ఇవి ఒకే కంపన పరిమితి పౌనఃపున్యం ఉన్న రెండు తరంగాలు కలిసిపోయినప్పుడు ఏర్పడతాయి.
   బి) వీటిలో శక్తి ప్రసారం జరుగుతుంది.
   సి) వీటిలో అస్పందనాలు, ప్రస్పందనాలు ఏర్పడతాయి.
   డి) సన్నాయి గొట్టంలో ఈ తరంగాలు ఏర్పడి శబ్దం వస్తుంది.
   1) ఎ, బి 2) బి, డి 3) ఎ, సి, డి 4) బి

6. కింది వాటిని జతపరచండి.
   1) తిర్యక్ తరంగాలు ఎ) ప్రతిధ్వని
   2) అనుదైర్ఘ్య తరంగాలు బి) ధ్వని తరంగాలు
   3) స్థిర తరంగాలు సి) కాంతి తరంగాలు
   4) పరావర్తన తరంగం డి) గొట్టాల్లో తరంగాలు
   1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 2) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
   3) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ 4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

7. విద్యుదయస్కాంత తరంగాలకు సంబంధించి సరికానిది?



   ఎ) ఇవి విద్యుత్తు, అయస్కాంత క్షేత్రాలు ఒకదాంతో ఒకటి లంబంగా ఉన్నప్పుడు విడుదలవుతాయి.
   బి) ఇవి తిర్యక్ తరంగాల రూపంలో ప్రయాణిస్తాయి.
   సి) ఇవి శూన్యంలో మాత్రమే ప్రయాణిస్తాయి.
   డి) ఇవి ఒక రకం రేడియో తరంగాలు.
   1) ఎ, సి, డి 2) సి, డి 3) సి 4) బి, సి, డి

8. కింది వాక్యాల్లో సరైనవి?
   ఎ) యానకంలో ప్రయాణించి అవరోధాలను తాకి, వెనుదిరిగి ప్రయాణించే తరంగాలను 'తిరోగామి తరంగాలు' అంటారు.
   బి) విద్యుదయస్కాంత తరంగాలు కాంతి వేగానికి సమాన వేగంతో ప్రయాణిస్తాయి.
   1) ఎ, బి సరైనవి. 2) ఎ సరైంది, బి సరికాదు.
   3) ఎ సరికాదు, బి సరైంది. 4) ఎ, బి సరికావు.

9. కింది వాక్యాల్లో సరైనవి?
   ఎ) విద్యుదయస్కాంత తరంగాలను కనుక్కున్నవారు మాక్స్ వెల్.
   బి) విద్యుదయస్కాంత తరంగాలు సమాచార ప్రసార తరంగాలు.
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

10. కింది వాటిలో సరికానిది?
   ఎ) తిర్యక్ తరంగాల్లో లోతైన ప్రదేశాలు - శృంగాలు
   బి) అనుదైర్ఘ్య తరంగాల్లో అణువులు దగ్గర ఉన్న ప్రదేశాలు - సంపీడనాలు
   సి) స్థిర తరంగాల్లో గరిష్ఠ స్థానభ్రంశం ఉన్న ప్రదేశాలు - అస్పందనాలు
   1) ఎ, బి, సి 2) ఎ, బి 3) ఎ, సి 4) బి, సి

11. స్థిర తరంగాల్లో తరంగం ఫేజ్ భేదం దేనికి సమానం?
   1) 90° 2) 180° 3) 360° 4) 60°

12. కింది వాటిలో సరికానిది?
   ఎ) తిర్యక్ తరంగాలు - ధ్వని తరంగాలు
   బి) అనుదైర్ఘ్య తరంగాలు - స్ప్రింగ్‌లో ఏర్పడే తరంగాలు
   సి) స్థిర తరంగాలు - తీగల్లో ఏర్పడే తరంగాలు
   1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ

13. కిందివాటిలో విద్యుదయస్కాంత తరంగాలు కానివి?
   ఎ) అతినీల లోహిత కిరణాలు.
   బి) పరారుణ కిరణాలు సి) కాంతి కిరణాలు
   డి) X కిరణాలు ఇ) ధ్వని తరంగాలు
   1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, బి, డి
   3) సి, ఇ 4) సి, డి, ఇ

14. కింది వాటిలో కంపన పరిమితి(A)కు సంబంధించి సరికానిది?



   ఎ) వస్తువు/కణం విరామ స్థానం నుంచి గరిష్ఠంగా కంపించే దూరం.
   బి) దీనికి ప్రమాణం - మీటర్
   సి) ఘన పదార్థాల్లో కణాల మధ్య పీడనాన్ని కంపన పరిమితి అంటారు.
   1) ఎ, బి, సి 2) బి, సి 3) సి 4) ఎ, సి

15. కింది వాటిలో పౌనఃపున్యం (n)కు సంబంధించి సరైంది?
   ఎ) వస్తువు సెకను కాలంలో చేసే కంపనాలు/తరంగాల సంఖ్య.
   బి) దీనికి ప్రమాణాలు - కంపనాలు/సెకను.
   సి) వస్తువు పౌనఃపున్యం ఆ వస్తువు పొడవుకు విలోమానుపాతంలో ఉంటుంది.
   1) ఎ, బి, సి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ

16. ఒక వస్తువు 5 నిమిషాల్లో 1800 కంపనాలు చేసింది. అయితే ఆ వస్తువు పౌనఃపున్యం?
   1) 60 Hz 2) 10 Hz 3) 18 Hz 4) 6 Hz

17. ఒక సామాన్య లోలకం చేసే పౌనఃపున్యం దేనిపై ఆధారపడదు?
   1) లోలకం పొడవు 2) లోలకం బరువు
   3) లోలకం డోలనావర్తన కాలం
   4) కంపన పరిమితి

18. ఒక సామాన్య లోలకం పొడవు 2 రెట్లు పెరిగితే దాని పౌనఃపున్యం..



   1) 2 రెట్లు పెరుగుతుంది
   2) 2 రెట్లు తగ్గుతుంది
   3) 4 రెట్లు పెరుగుతుంది 4) 4 రెట్లు తగ్గుతుంది

19. 200Hzల పౌనఃపున్యం ఉన్న వస్తువు డోలనావర్తన కాలం (సెకన్లలో)?
   1) 0.2 2) 0.005
   3) 0.05 4) 0.002

20. ఒక వస్తువు ఒక సెకనుకు 40 కంపనాలు చేసింది. అయితే దాని పౌనఃపున్యం?
   1) 40 Hz 2) 80 Hz 3) 160 Hz 4) 20 Hz

21. కింది వాటిలో తరంగదైర్ఘ్యం/ తరంగ దూరానికి సంబంధించి సరికానిది?
   ఎ) ఇది ఏదైనా తరంగంలో రెండు వరుస కణాల మధ్య దూరం
   బి) దీనికి ప్రమాణం - ఆంగ్‌స్ట్రామ్, మి.మీ., సెం.మీ., మీటర్.
   సి) తిర్యక్ తరంగాల్లో రెండు వరుస ద్రోణుల మధ్య దూరం - $\lambda/2$ (తరంగ దైర్ఘ్యంలో సగం)
   1) ఎ, బి 2) ఎ, బి, సి 3) సి 4) బి, సి

22. కింది వాటిని పరిగణించండి.
   ఎ) ఒక సెకను కాలంలో తరంగం ప్రయాణించే దూరం తరంగ వేగం.
   బి) తరంగ వేగానికి ప్రమాణాలు - సెం.మీ./సె. లేదా మీ./సె.
   1) ఎ, బి సరైనవి 2) ఎ సరైంది, బి సరికాదు
   3) ఎ సరికాదు, బి సరైంది 4) ఎ, బి సరికావు

23. 2 KHzల పౌనఃపున్యం ఉన్న తరంగం వేగం 400 మీ./సె. గా ఉంది. అయితే ఆ తరంగానికి ఉన్న తరంగదైర్ఘ్యం?
   1) 6 మీ. 2) 2 మీ. 3) 0.2 మీ. 4) 0.02 మీ.

24. 120 Hz ల పౌనఃపున్యం గల తరంగానికి ఉన్న తరంగదైర్ఘ్యం 15 సెం.మీ. అయితే ఆ తరంగ వేగం?
   1) 1800 సెం.మీ./సె. 2) 18 సెం.మీ/సె.
   3) 18 మీ./సె. 4) 180 మీ./సె.

25. ఒక వస్తువు చేసే కంపనాలకు దాని డోలనావర్తన కాలం 0.25 సెకన్లు అయితే ఆ వస్తువు పౌనఃపున్యం?
   1) 25 Hz 2) 4 Hz 3) 250 Hz 4) 8 Hz

26. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
   ఎ) అనుదైర్ఘ్య తరంగాల్లో అణువులు దూరంగా ఉండే ప్రదేశాలు విరళీకరణాలు.
   బి) విరళీకరణాలు ఏర్పడిన ప్రదేశంలో పీడనం, సాంద్రత అధికం.
   సి) రెండు వరుస సంపీడనాల మధ్య దూరం తరంగ దైర్ఘ్యం.
   1) ఎ, బి, సి 2) ఎ, సి 3) సి 4) బి

27. స్థిర తరంగాలు ఏర్పడినప్పుడు దానిలో ప్రధానంగా అస్పందన, ప్రస్పందనాలు ఏర్పడతాయి. రెండు వరుస అస్పందనాల మధ్య దూరం?
   1) తరంగదైర్ఘ్యం (λ)
   2) తరంగదైర్ఘ్యంలో సగం $\left(\frac{\lambda}{2}\right)$
   3) తరంగదైర్ఘ్యంలో 3వ వంతు $\left(\frac{\lambda}{3}\right)$
   4) తరంగదైర్ఘ్యంలో 4వ వంతు $\left(\frac{\lambda}{4}\right)$

28. ఒక స్థిరతరంగం ఏర్పడినప్పుడు దానిలో ఒక అస్పందనం మరొక ప్రస్పందనాల మధ్య దూరం 80 సెం.మీ. అయితే తరంగదైర్ఘ్యం?
   1) 20 సెం.మీ 2) 40 సెం.మీ
   3) 160 సెం.మీ 4) 320 సెం.మీ.

29. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ) ఒక తిర్యక్ తరంగంలో ఒక శృంగం, ఒక ద్రోణి మధ్య దూరం $= \frac{\lambda}{2}$
   బి) ఒక అనుదైర్ఘ్య తరంగంలో ఒక సంపీడనం, ఒక విరళీకరణం మధ్య దూరం $= \frac{\lambda}{2}$
   సి) ఒక స్థిరతరంగంలో రెండు వరుస అస్పందనాలు, ప్రస్పందనాల మధ్య దూరం $= \frac{\lambda}{2}$
   1) ఎ, బి, సి 2) ఎ, బి 3) బి, సి 4) ఎ, సి

30. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ) గొట్టాల్లో స్థిరతరంగాలు ఏర్పడినప్పుడు వీటిలో గాలి పంపిస్తే శబ్దం విడుదలవుతుంది.
   బి) ఈ గొట్టాలను అనునాద వాయుస్తంభాలు అంటారు.
   సి) వీటిలో స్థిర తరంగం ఏర్పడి శబ్దం విడుదలవడం అనునాదం వల్ల జరుగుతుంది.
   డి) వీటి నుంచి వచ్చే శబ్దం గాలిస్తంభం పొడవుపై ఆధారపడుతుంది.
   1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
   3) ఎ, సి, డి 4) బి, సి

31. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
   ఎ) స్థిర తరంగాలను మొదట కనుక్కున్నవారు - మైకేల్ ఫారడే
   బి) స్థిర తరంగాల్లో తక్కువ స్థానభ్రంశం ఉన్న ప్రదేశాలు ప్రస్పందనాలు, ఎక్కువ స్థానభ్రంశం ఉన్నవి - అస్పందనాలు
   సి) విద్యుదయస్కాంత తరంగం శక్తి ఉన్న ఫోటాన్‌లను కలిగి ఉంటుంది.
   1) ఎ, బి, సి 2) బి, సి
   3) బి 4) సి

సమాధానాలు

1-4; 2-2; 3-2; 4-3; 5-4; 6-3; 7-3; 8-1; 9-3; 10-3; 11-2; 12-4; 13-3; 14-3; 15-1; 16-4; 17-2; 18-2; 19-2; 20-1; 21-3; 22-1; 23-3; 24-3; 25-2; 26-4; 27-2; 28-4; 29-1; 30-1; 31-3.

(c) eenadu

ఈనాడు
చిత్తూరు
శనివారం నవంబరు 15, 2025

ఏకశిలా వైభవం..

దక్షిణ భారత దేశంలోనే అరుదైన ఏకశిలా ధ్వజ స్తంభం వెంకటగిరి కాశీ విశ్వనాథ ఆలయంలో ఉందని తెలుసా మీకు. 1790 ప్రాంతంలో పల్లం గ్రామంలో అప్పటి వెంకటగిరి రాజా తయారు చేయించారని ప్రతీతి. అప్పట్లో కాశీ నుంచి బ్రాహ్మణుడు తీసుకొచ్చిన శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించారు. ఆలయ ధ్వజ స్తంభాన్ని తొలుత 84 అడుగుల ఏకశిలతో తయారు చేశారు. పది మైళ్ల దూరం నుంచి ఆలయానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవడంతో 20 అడుగల భాగాన్ని విడదీసి 64 అడుగులకు పరిమితం చేశారు. స్తంభంపై బ్రహ్మ, విష్ణు, శివశక్తి, ఉత్తరాన నంది విగ్రహాలు, ఉపరితలంలో కమలం ఉంటాయి. ప్రాంగణంలో ద్రవిడుల కాలం నాటి ప్రాచీన శిల్ప కళా వైభవం ఉట్టిపడుతోంది.
– న్యూస్‌టుడే, వెంకటగిరి

బ్రహ్మోత్సవ కళ.. నగరమంతా ధగధగ

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుపతి నగరం విద్యుదీపాలతో మెరిసిపోతోంది. సెంట్రల్ బస్టాండ్ వద్ద ఉన్న పూర్ణకుంభం కూడలి నుంచి తిరుచానూరు ఆలయ పరిసరాల వరకు అలంకరించారు. గరుడవారధి.. రామానుజ కూడలి.. జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి, ఆలయ మాఢవీధులు, పద్మ సరోవరం పుష్కరిణి, గాలిగోపురం, ఉద్యానవనం పరిసరాలు కనువిందు చేస్తున్నాయి. – ఈనాడు, తిరుపతి

రామానుజ కూడలి..

కాసుక్కూర్చుంటారు..

చిత్తూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పనిచేసే ఓ సబ్ రిజిస్ట్రార్.. ఈ స్థాయిలో కాకున్నా బాగానే వెనకేసుకున్నారు. ప్రతి పనికీ ధర నిర్ణయించారు. దస్తావేజు లేఖరులే మధ్యవర్తులుగా వ్యవహరించి సాయంత్రానికి ఆయన వాటా ముడితేనే తూర్పు ప్రాంతంలోని ఇంటికి చేరుకుంటారు.

రేణిగుంటలో దస్తావేజు లేఖరుల దుకాణాలు

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మితిమీరిన అవినీతి
- దస్తావేజు లేఖరులే మధ్యవర్తులు

ఈనాడు– తిరుపతి, న్యూస్‌టుడే, రేణిగుంట: జిల్లాలోని ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చూసినా అవినీతి రాజ్యమేలుతోంది. దస్తావేజు లేఖరులు ఈ దందాకు మధ్యవర్తులు. మీరు కేవలం బయోమెట్రిక్ వేయడానికి కార్యాలయానికి వస్తే చాలని.. మిగతా పని అంతా మేమే చూసుకుంటామని క్రయవిక్రయదారులకు స్పష్టం చేస్తున్నారు. కాసులిస్తే కానీ పని కాదనేది బహిరంగ రహస్యమే.

అక్రమ లేఅవుట్లు పండగే..: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కలిపి 23 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఏటా ప్రభుత్వానికి దాదాపు రూ.380 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బందికి ఇవ్వాల్సిన మొత్తం సపరేటుగా ఉంటోంది. ఆస్తుల క్రయవిక్రయాలకు వెళ్లిన వారు ఎవరైనా ఎంతోకొంత సమర్పించుకోకుంటే అనేక ఆటంకాలు కలిగిస్తారు. దస్తావేజు లేఖరులే ఈ వ్యవహారంలో చక్రం తిప్పుతున్నారు. ప్రధానంగా అక్రమ లేఅవుట్లు సబ్ రిజిస్ట్రార్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇటీవల సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఓ సబ్ రిజిస్ట్రార్ అనధికారిక లే అవుట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాటుకు రూ.40వేలు వసూలు చేశారు.

నిషేధిత భూమి అయితే రూ.10 లక్షలు- రూ.15 లక్షలు

నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదు. అయినా కొందరు సబ్ రిజిస్ట్రార్లు తీరు మార్చుకోవడంలేదు. తిరుపతి జిల్లాలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో వారికి లాభదాయకంగా ఉంది. పక్క సర్వే నంబరు వేసి భూములు కట్టబెడుతున్నారు. తిరుపతి, చుట్టుపక్కల ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇలాంటి పనులు చేయడానికి రూ.10 లక్షలు- రూ.15 లక్షల వరకు తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. చిత్తూరు జిల్లాలో గ్రామ కంఠాలకు రూ.5వేలు- రూ.10 వేలు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ భూములైతే ఎకరాకు విలువను బట్టి కనీసం రూ.5వేలు- రూ.25వేలు వసూలు చేస్తున్నారు.

ఎక్కువ ఖర్చు చేసి వచ్చామంటూ

సబ్ రిజిస్ట్రార్లను ఎవరినైనా ప్రశ్నిస్తే తాము ఎక్కువ ఖర్చు చేసి వచ్చామని.. అలాంటప్పుడు తిరిగి వసూలు చేసుకోవాలి కదా? అని ప్రశ్నిస్తున్నారు. తిరుపతి నగరానికి దగ్గర్లో ఉన్న ఓ సబ్ రిజిస్ట్రార్ రూ.50 లక్షలు ప్రజాప్రతినిధికి లంచం ఇస్తేనే తనకు ఇక్కడ పోస్టింగ్ వచ్చిందని అంటున్నారు. మరొకరు రూ.20 లక్షలు సమర్పించానని కుండబద్దలు కొడుతున్నారు. దస్తావేజు లేఖరులను పరిసరాల్లోకి రానివ్వకుండా, క్రయవిక్రయదారులతోనే డాక్యుమెంట్లు రూపొందిస్తే ప్రభుత్వం ఆశించిన అవినీతి రహిత సేవలు అందుతాయి.

పూర్తయితే.. రయ్ రయ్

కృష్ణగిరి-పలమనేరు రోడ్డుకు మహర్దశ

పలమనేరు, న్యూస్‌టుడే: కృష్ణగిరి- పలమనేరు రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఈ రహదారి విస్తరణకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

పలమనేరు నుంచి బైరెడ్డిపల్లె, వి.కోట మీదుగా తమిళనాడులోని కృష్ణగిరి వరకు ఇప్పుడున్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు.

పలమనేరు నుంచి కృష్ణగిరి వరకు 82 కి.మీ

అంచనా వ్యయం: రూ.800 కోట్లు

ఈ పనులు పూర్తయితే మన రాష్ట్రం నుంచి తమిళనాడుకు రాకపోకలు సులభతరమవుతుంది. దీన్ని జాతీయ రహదారుల శాఖ అభివృద్ధి చేయనుంది.

ఇప్పటికే ఎక్స్‌ప్రెస్ హైవే పనులు దాదాపు పూర్తికావస్తున్నాయి. ఈ పనులు కూడా పూర్తయితే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు అనుకూలంగా ఉంటుంది. పలమనేరు నుంచి కుప్పం వరకు భూసేకరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పుడు ఏ దశలో ఉంది

ఈ ప్రతిపాదన ప్రస్తుతం డీపీఆర్ దశలో ఉంది. ఇందుకోసం అధికారులు టెండర్లు పిలువనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక భూసేకరణ మొదలు పెడతారు.

దారి పొడవునా కల్వర్టులు, వంతెనలు ఎన్ని అవసరమో తరువాత నిర్ణయిస్తారు. నెల రోజుల్లో ప్రక్రియ మొదలవుతుందని ఎన్‌హెచ్ డీఈఈ సరిత తెలిపారు.

౹౨న సువర్ణముఖి నదీ హారతి

భారీ షెడ్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సువర్ణముఖీ నదీ హారతుల దృష్ట్యా అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఏటా కార్తిక అమావాస్యను పురస్కరించుకుని ఈ విశేషోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సందర్భంగా 19వ తేదీ ఉదయం శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి అష్టోత్తర కలశాభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం కోటి బిల్వార్చన, కుంకుమార్చనల సందర్భంగా పోగైన బిల్వ, కుంకుమ నిల్వలను సువర్ణముఖి నదిలో నిమజ్జనం చేయనున్నారు. రాత్రి సువర్ణముఖి నదికి ప్రత్యేక హారతులు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో కరకట్ట పొడవునా విద్యుదీపాలతో దేవతామూర్తులను ఏర్పాటు చేయనున్నారు.

విదేశీ అతిథులు... ఎన్నెన్నో వింతలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం విదేశీ పక్షులతో కళకళలాడుతోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి. ఆహారం, సంతానోత్పత్తి కోసం వచ్చిన ఈ అతిథులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వీటి నేపథ్యమూ వింతే.

గూడబాతులు (పెలికాన్స్)

ఎక్కడి నుంచి వస్తాయి: సైబీరియా, బర్మా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా వంటి శీతల ప్రాంతాల నుంచి వలస వస్తాయి.
బరువు: 3 అడుగుల ఎత్తు, 5-6 కిలోల బరువు. వీటి రెక్కల పొడవుగా ఉంటాయి.
ప్రత్యేకత: వీటికి ముక్కు కింది భాగంలో గూడలాంటి సంచి ఉంటుంది. వేటాడిన చేపలను 2 కిలోల వరకు ఈ సంచిలో దాచుకుని ఎగురుతాయి. ఇవి జతకట్టే సమయంలో ఆడ పక్షి మగ పక్షికి ఎండిన పుల్లను ఇచ్చి తన ప్రేమను వ్యక్తం చేస్తుంది.
సంతానం: 2 నుంచి 3 గుడ్లు పెట్టి 30 రోజుల పాటు పొదిగి పిల్లలను చేస్తుంది.

నత్తగుల్ల కొంగలు (ఓపెన్‌బిల్డ్ స్టోర్క్స్)

- భారత దేశంలోని తూర్పు, పశ్చిమ ఆసియా ప్రాంతాలు.
- 3 కిలోల వరకు బరువు ఉండి బూడిద, నలుపు రంగులో ఉంటాయి.
- ముక్కు పట్టకర్ర ఆకారంలో ఉంటుంది. నత్తల పైభాగంలో ఉన్న పెంకును ముక్కు సాయంతో పగలకొట్టి మాంసాన్ని తింటుంది. ఇది నీటిలో దిగి ఈదలేదు. గుంతలు, చిత్తడి నేలల్లో తిరుగుతూ ఆహారాన్ని సంపాదించుకుంటుంది.

తెల్లకంకణాయిలు (వైట్ఐబీస్)

- శ్రీలంక, బర్మా, బంగ్లాదేశ్, కంబోడియా, మంగోలియా
- రెండు కిలోల వరకు ఉంటుంది. నల్లని వంపు తిరిగిన ముక్కు తెల్లని శరీరంతో కోడి పెట్టలా కనిపిస్తుంది.
- వంపు తిరిగిన ముక్కుతో కలుగుల్లో ఉన్న పీతలు, నీటి పాములను చాకచక్యంగా పట్టుకొని తింటుంది.
- 3 నుంచి 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలు చేస్తుంది.

చిన్న నీటికాకులు (లిటిల్ కార్మోరెంట్స్)

- ఏపీతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాలు.
- 2 కిలోలు
- నీటిలో మునిగి చేపలను వేటాడుతాయి. కాకి ఆకారంలో నల్లగా ఉంటుంది. సుమారు 5 నిమిషాల పాటు నీటిలోనే మునిగి ఉండగలవు.
- 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలను చేస్తుంది.

తెడ్డుముక్కు కొంగలు (స్పూన్‌బిల్స్)

- ఆస్ట్రేలియాతో పాటు గుజరాత్ ప్రాంతం
- 2.5 కిలోలు
- పడవ నడిపే తెడ్డులాంటి ముక్కు ఉంటుంది. తలపై నెమలి పింఛంలా ఈకలు ఉంటాయి. చెట్ల అడుగుభాగంలో గూడు కడతాయి.
- 3 నుంచి 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలను చేస్తుంది.

రాయితీ ధర ఖరారయ్యేదెన్నడో..?

వేరుసెనగ విత్తుకు ఎదురుచూపులు

న్యూస్‌టుడే, పుత్తూరు: చిత్తూరు, తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో రబీలో వేరుసెనగ విత్తనాలు రైతులు విత్తుతారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా రైతులకు రాయితీ వేరుసెనగ విత్తనాలు అందిస్తోంది.. పెద్ద రైతులు అనంతపురం, కడపకు వెళ్లి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్కో రైతుకు 30 కేజీల బస్తాలు రెండు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు.. ఈ ఏడాది విత్తన ధర ఖరారు కాక రైతులు అసలు పంపిణీ ఎప్పుడు మొదలు పెడతారోనని ఆందోళన చెందుతున్నారు.

- ఉమ్మడి జిల్లాలో వేరుసెనగ సాగు: 56 వేల హెక్టార్లు
- ఒక్క పుత్తూరు, నగరి వ్యవసాయ డివిజన్ పరిధిలోనే 10వేల హెక్టార్లు సాగవుతుంది..

నవంబరు 14 వచ్చినా..

రబీలో వేరుసెనగ విత్తనాలు డిసెంబరు 15 లోగా విత్తాలి. రైతులు సైతం నవంబరులోనే దుక్కులు సిద్ధం చేసుకుంటారు. వాతావరణశాఖ సూచనలు, వర్షాల ఆగమనాలను బట్టి విత్తనాలు వేస్తుంటారు. ఈ నేపథ్యంలో నవంబరు మొదటి వారంలోనే విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేసేది. ఈ ఏడాది ఇప్పటివరకు ఆ ఊసే లేదు. ధర ఖరారు కాలేదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం బహిరంగ విపణిలో 40 కిలోల బస్తా రూ.3,600 నుంచి రూ.4వేలు పలుకుతోంది. వేరుసెనగ ఒబ్బిడి సమయంలో అమ్మాలంటే అంత ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.

ధర నిర్ణయించిన వెంటనే అందిస్తాం

వేరుసెనగ విత్తనాలు రాయితీ ధర ఖరారు అయిన వెంటనే పంపిణీ చేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. గతంలో కంటే 10 రోజులు ఆలస్యమవుతుంది.
– విజయ్‌కుమార్, ఇన్‌ఛార్జి ఏడీఏ, పుత్తూరు

మేక.. కేక

ఈ మేకలను చూడండి.. ఒక రకం పొట్టిగా.. మరో రకం పొడవైన చెవులు, ఎత్తుగా ఎలా ఉన్నాయో. ఇవి అరుదైన (జమునాపారీ) జింగ్, బెంటమ్ జాతి మేకలు. పుంగనూరుకు చెందిన మణి వీటిని పెంచుతున్నారు. బెంగుళూరు నుంచి తీసుకొచ్చారు. చిన్న వయసులో వీటి విలువ బరువును బట్టి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుంది. జింగ్ జాతి మేకలను మాత్రం ఇళ్లలో పెంచుకోవడానికి కొనుగోలు చేస్తుంటారు. బెంటమ్ రకం కశ్మీర్ మేకలు రెండున్నర నుంచి నాలుగున్నర అడుగుల ఎత్తు, చెవులు 20 నుంచి 24 అంగుళాల పొడవుతో ఉంటాయి. ఇవి రెండేళ్లకే 60 నుంచి 70 కిలోల బరువు వస్తాయని, మాంసంగా ఉపయోగిస్తారని, విలువ సుమారు రూ.లక్ష వరకు పలుకుతాయని యజమాని మణి తెలిపారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

జింగ్ జాతి మేకలు

బెంటమ్ జాతి మేక

కాణిపాకం హుండీ ఆదాయం రూ.1.77 కోట్లు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,76,77,666 వచ్చినట్లు ఆలయ ఈవో పెంచల కిశోర్ తెలిపారు. ఆలయ హుండీ ఆదాయాన్ని 28 రోజులకు శుక్రవారం లెక్కించగా బంగారం 53 గ్రాములు, వెండి 790 గ్రాములు, గోసంరక్షణ హుండీ ద్వారా రూ.15,103, నిత్యాన్నదాన హుండీ ద్వారా రూ.21,673 వచ్చాయని ఈవో పేర్కొన్నారు.

స్వయం ఉపాధికి తరుణం

35 శాతం రాయితీతో మహిళలకు చేయూత

ఆహార పదార్థాల తయారీలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు

ఎవరికి: గ్రామీణ మహిళలకు
పథకం: ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ)
రుణం: తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షలు
సర్వీసు యూనిట్లకు: రూ.20 లక్షలు **స్వయం ఉపాధికి:** రూ.3 లక్షలు **రాయితీ:** 35 శాతం

తిరుపతి జిల్లాలో
సంఘాలు: 33,050
సభ్యులు: 3,17,066

- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 6 వేల మంది మహిళలు వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు గుర్తించారు.

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడానికి యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేశాయి. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు ఆన్‌లైన్‌లో మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు స్వయం ఉపాధికి రాయితీపై రుణాలిస్తున్నారు.

దేనిదేనికి..: ఊరగాయ పచ్చళ్లు, కారం, మల్టీగ్రెయిన్ పిండి, తేనె, గానుగ నూనె, ఫినాయిల్, చీపుర్లు, బేకరీ ఉత్పత్తులు, నూడుల్స్ ప్యాకెట్లు, సహజ సిద్ధమైన ఉత్పత్తులతో పాటు సర్వీసు విభాగం నుంచి వ్యాపార అవసరాల నిమిత్తం సెంట్రింగ్, కారు ట్రావెల్స్, టెంట్ హౌస్‌లు, డీజే సౌండ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేసుకోవచ్చు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం స్వామిని 62,129 మంది భక్తులు దర్శించుకున్నారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్‌ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

గోమాత.. సకల శుభదాత

పంచగవ్య జాతీయ వైద్య మహా సమ్మేళనాన్ని శుక్రవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామీజీలు, గో ప్రేమికులు హాజరయ్యారు. చిత్రంలో గోమాతకు పూజలు చేస్తున్న పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద్ సరస్వతి, బలరామ్ దేవాచార్య, పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి నిరంజన్ వర్మ, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ. – ఈనాడు, తిరుపతి

సంస్కృతుల సమ్మేళనం.. నృత్య సమ్మోహనం

నృత్యవాహిని కల్చరల్ ఎక్స్ఛేంజ్ ఫెస్టివల్‌లో భాగంగా రెండో రోజు శ్రీపద్మావతీ మహిళా వర్సిటీలో జరిగిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం థాయ్‌లాండ్ దేశానికి చెందిన కళాకారులు ఖోన్ నృత్యం గురించి అవగాహన కల్పించారు. ఇతర కళాకారులకు తమ దేశ నృత్యాలపై థాయ్‌లాండ్ డ్రామాటిక్ ఆర్ట్స్, చియాంగ్ మై రాజభట్ యూనివర్సిటీ సిబ్బంది డాక్టర్ విపడా పెచ్చాట్ శిక్షణ ఇచ్చారు. మహారాష్ట్ర లే అండ్ నృత్యాంగణ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌కి చెందిన శుభమ్ బిర్కురే బృందం గర్బా నృత్యాన్ని ప్రదర్శించారు.
– న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ).

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

గోమాతతో ఆరోగ్య భారత్

- పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ
- తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన 13వ పంచగవ్య వైద్య మహాసమ్మేళనం

గాంధీభవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద ప్రజలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: గోమాత సంరక్షణ, గోసేవ, గోవైద్యం, గోమాత వేదం, శాస్త్రీయ ప్రయోగాలతోనే ఆరోగ్య భారత్ సాధ్యపడుతుందని పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ తెలిపారు. దేశవ్యాప్తంగా గోమాత రక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంచగవ్య విద్యాపీఠం, పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 13వ పంచగవ్య జాతీయ వైద్య మహాసమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పంచగవ్య వైద్యశాస్త్రంపై పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, గవ్య ఉత్పత్తి, గోశాల నిర్వాహకులు, గో రక్షకులు సుమారు 200 మంది పాల్గొన్నారు. అలాగే గో విజ్ఞానానికి సంబంధించిన కొత్త విషయాలపై పరిశోధన జరిపిన విద్యార్థులు వారి పత్రాలు అందజేశారు. 'గోమాత సే నిరోగి భారత్' అనే నినాదంతో సదస్సును ప్రారంభించారు. గవ్యసిద్ధ అంఖ పత్రికను విడుదల చేశారు. మొదటి రోజు 'గోసేవ శ్రీవేంకటేశ్వర స్వామి, నాలుగు వర్ణాల గృహస్థ పాలకుడు' అనే అంశంపై చర్చించారు. హేమంత్ శేటే శాకాహార ప్రాముఖ్యాన్ని వివరించారు. డాక్టర్ సత్య పాల్ ప్రకాష్ వర్మ పంచగవ్యలో నానోటెక్నాలజీ, ఆధునిక శాస్త్రంలో దాని అద్భుతమైన అనువర్తనాలపై చర్చించారు. ఐఐసీటీ ఎమెరిటస్ సైంటిస్ట్, ఏసీఎస్ఐ ప్రొఫెసర్ డాక్టర్ వి.జయతీర్థరావు పంచగవ్య ఉప ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను పంచుకున్నారు. పంచగవ్య నుంచి తయారైన ఎరువుల వినియోగం, రైతులకు లబ్ధి తదితర వివరాలను శ్రీవిజయ్ రామ్ జీ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా గో-శాస్త్రీయ జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంతో పాటు గో ఉత్పత్తులను ప్రోత్సహించాలని అంతర్జాతీయ జర్నలిస్ట్, పంచగవ్య విద్యాపీఠం ప్రొ-వైస్ ఛాన్సలర్ డాక్టర్ కుమార్ రాకేష్ పిలుపునిచ్చారు. భారతీయ గో ఉత్పత్తి రంగంలో పెరుగుతున్న వ్యాపార అవకాశాలను మాజీ ఎంపీ ప్రదీప్ గాంధీ ప్రస్తావించారు. ఈ సదస్సులో పంచగవ్య విద్యాపీఠం ఉప-గురుకులపతి డా. కమల్ తావోరి, బృందావన్, పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద్ సరస్వతి స్వామి, శ్రీధరాచార్య మహరాజ్, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, హిందూ మునాని వైఎస్ ప్రెసిడెంట్ బ్రహ్మచారి తిరు పరమేశ్వరన్, విజయ్ శేఖర్, మోహన్‌లాల్ బజాజ్ పాల్గొన్నారు.

గోవుల టాటూతో నేపాల్ దేశస్థుడు

రాగి పిండితో తయారు చేసిన అల్పాహారం తింటూ..

దేశవాళీ గోవులతో శాల

విదేశాల్లో ఉన్న నేను కరోనా సమయంలో దేశానికి వచ్చాను. హైదరాబాద్‌లో 30 దేశవాళీ గోవులతో గోశాల ఏర్పాటు చేసుకుని పిడకలు, నెయ్యి తయారీతో ప్రశాంత, ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగిస్తున్నా.
- గొంది ఝాన్సీలక్ష్మీ, జాతీయ సమ్మేళనం సంయుక్త కార్యదర్శి

పంచగవ్య నిపుణులు సిద్ధమవుతున్నారు

పంచగవ్య వైద్యం 2000 నుంచి అందుబాటులోకి వచ్చింది. 13 ఏళ్లుగా శిక్షణ ఇస్తున్నాం. దేశవ్యాప్తంగా 23 శిక్షణ కేంద్రాల ద్వారా 500 మంది నిపుణులు తయారయ్యారు. కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఏటా ఒక్కో రాష్ట్రంలో సమ్మేళనం నిర్వహిస్తున్నాం.
-నిరంజన్‌వర్మ, పంచగవ్య విద్యాపీఠం వ్యవస్థాపకులు

డిసెంబర్ 15 నుంచి శిక్షణ ఇస్తాం

డిసెంబరు 15 నుంచి జనవరి 15 వరకు తెలుగురాష్ట్రాల్లో 3 వేల మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశాం. ఇలాంటి వేదికలు భూమి, మనిషి ఆరోగ్యం పెంపునకు తోడ్పాటునిస్తాయి. వైద్యరంగంలో పశువు ఆవశ్యకత పెరిగింది.
- విజయరామ్, ప్రకృతి వ్యవసాయ సలహాదారు

28 వేల కి.మీ. పాదయాత్ర చేశా

గోసంరక్షణ కోసం దేశంలో 28 వేల కి.మీ. పాదయాత్ర చేశా. దేశవ్యాప్తంగా గోవు విశిష్టతలు తెలిసొచ్చేలా వందల సంఖ్యలో గోశాలలు వెలిశాయి. అనారోగ్య లక్షణాలను బట్టి పశు ఉత్పత్తుల ద్వారా పంచగవ్య చికిత్సలు అందిస్తున్నారు.
- బాలకృష్ణగురుస్వామి, అఖిల భారత గోసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు

అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ తుషార్‌డూడి పరిశీలించారు. కేంద్ర పనితీరు చూసి అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోన్ చేసిన వారికి సరైన సమాధానం ఇవ్వడం ద్వారా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. డయల్ 112పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ కేంద్ర సీఐ వేణుగోపాల్, ఎస్సైలు సురేంద్ర, మౌబీకాశ్ పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

డీసీసీబీలో సహకార వారోత్సవాలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్యాంకు ప్రాంగణంలో సహకార పతాకాన్ని సీఈవో శంకరబాబు ఆవిష్కరించారు. సహకార వ్యవస్థ పటిష్టతకు తీసుకోవలసిన అంశాలపై ప్రసంగించారు. అధికారులు లిల్లీ క్యాథరిన్, గంగిరెడ్డి, వెంకట్రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

224 చెరువులకు గండ్లు

తాత్కాలిక పనులకు ప్రతిపాదనలు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు 224 చెరువులకు స్వల్పంగా గండ్లు పడ్డాయని జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరాజు తెలిపారు. వీటి తాత్కాలిక మరమ్మతులకు.. రూ.6.36 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గండ్లు చెరువులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.

సౌత్‌జోన్ అంతర్ జిల్లాల ఛాంపియన్‌గా చిత్తూరు

కడప (క్రీడలు), న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అంతర్ జిల్లాల టోర్నీ ఛాంపియన్‌గా చిత్తూరు జట్టు (12 పాయింట్లు) నిలిచింది. కడప 8, నెల్లూరు 8, అనంతపురం 8, కర్నూలు 4 పాయింట్లు సాధించాయి. ఈ నెల 1న ప్రారంభమైన ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో 3 వికెట్ల నష్టానికి 11 పరుగులు ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను ఆరంభించిన చిత్తూరు జట్టు మ్యాచ్ ముగిసే సమయానికి 90 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 347 పరుగులు చేసింది. జట్టులో మణిదీప్ అజేయంగా 127 పరుగులు, రక్షణ్ సాయి అజేయంగా 92 పరుగులు చేశారు. మరో బ్యాటర్ ప్రణవ్ గోవర్ధన్ 59 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

మణిదీప్ (127 పరుగులు, నాటౌట్) చరణ్‌తేజ (108 పరుగులు) రక్షణ్ సాయి (92 పరుగులు, నాటౌట్)

అండర్-15 క్రికెట్ జోనల్ జట్టుకు ఎంపిక

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: అండర్-15 బాలికల క్రికెట్ రాయలసీమ జోనల్ స్థాయి జట్టులో చిత్తూరుకు చెందిన కుందనశ్రీని చోటు దక్కించుకుందని డీఎస్‌డీవో బాలాజీ అభినందించారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా గిరింపేటలోని మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధించాలన్నారు. ... ప్రశంసా పత్రాలు, పతకాలు ప్రదానం చేశారు. బాలల రక్షణకు అందరూ కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. హెచ్ఎం మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రొబేషన్ అధికారి లక్ష్మీపతి, బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, సీడీపీవో శ్యామ సుగుణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సఖి కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వరి

సతీష్‌కుమార్‌ది వైకాపా హత్యే

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నాడు బాబాయిని చంపి బాత్‌రూమ్‌లో పడేసినట్టే నేడు తిరుమల పరకామణి కేసులో కీలక సాక్షి, రిటైర్డ్ పోలీసు అధికారి సతీష్‌కుమార్‌ను చంపి రైలు పట్టాలపై పడేశారని తెదేపా నాయకులు ఆరోపించారు. ...

విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు

ఎస్పీడీసీఎల్‌లో 55 మందికి ఉద్యోగోన్నతులు

చిత్తూరు(మిట్టూరు), తిరుపతి నగరం, న్యూస్‌టుడే: ఎస్పీడీసీఎల్ డిస్కంలో వివిధ కేటగిరీలలో 55 మంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పిస్తూ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈఈ సోమశేఖర్‌రెడ్డికి.. ఎస్ఈగా ఉద్యోగోన్నతి కల్పించారు. డీఈఈ నుంచి ఈఈగా చంద్రానాయక్, అకౌంట్స్ అధికారులు శ్రీధర్, నరేంద్రనాయుడికి సీనియర్ అకౌంట్స్ అధికారులుగా ఉద్యోగోన్నతి లభించింది. ఏఈల నుంచి డీఈఈలుగా 25 మందికి, సహాయ అకౌంట్స్ అధికారుల నుంచి అకౌంట్స్ అధికారులుగా ఏడుగురికి, జూనియర్ అకౌంట్స్ అధికారి స్థాయి నుంచి అసిస్టెంట్ అకౌంట్స్ అధికారిగా 19 మందికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు.

సమాజహితం..
విజ్ఞాన పురోగతే లక్ష్యం

- ఐసర్ విద్యార్థుల మనోగతం

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వార్షిక సమావేశాలకు తిరుపతి ఐసర్ వేదికైంది. 2001లో ఎస్వీ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమాలు పాతికేళ్ల తర్వాత ఐసర్ నేతృత్వంలో 91వ వార్షిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపన్యాసకులు, విద్యార్థులతో ఐసర్‌లో సందడి వాతావరణం నెలకొంది. శాస్త్రీయ విజ్ఞానంపై దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ స్థాయి విద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు తమ అనుభవాలు పంచుకోనున్నారు. పరిశోధనల్లో వారు సాధించిన విజయాలను విశదీకరించనున్నారు. ఇవి తమకెంతో ఉపకరిస్తాయని ఇక్కడి విద్యార్థులు చెబుతున్నారు.

ఇదో చక్కటి అవకాశం

పరిశోధనలు చేపట్టే విద్యార్థులకు ఇదో చక్కటి అవకాశం. దేశంలోని గుర్తింపు కలిగిన విద్యాసంస్థల నుంచి వచ్చే ఉపన్యాసకులు ఇచ్చే సూచనలు, సలహాలు మా వ్యక్తిగత పరిశోధనలకు ఎంతో ఉపకరిస్తాయి. లోతైన పరిశోధనతో మరింత గుర్తింపు తెచ్చుకునేందుకు వీలుంటుంది. - మరియాజోషి, ఐసర్ విద్యార్థిని

పరిశోధనల్లో భాగస్వామ్యం

మేం ఎంచుకున్న అంశానికి సంబంధించి పరిశోధన.. ఇతర జాతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులూ చేసే అవకాశముంది. ఇలాంటి కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యంతో మరింత కొత్తదనంతో, ఆచరణ యోగ్యమైన పరిశోధనలు చేపట్టేందుకు వీలుంటుంది.
- శివకామాక్షి, ఐసర్ విద్యార్థిని

ఫెలోషిప్‌లకు ఉపయుక్తం

మేం చేసే పరిశోధనల్లో అకాడమీ ఫెలోషిప్‌ల ద్వారా గుర్తింపు పొందేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయి. శాస్త్రీయ పరిశోధనకు గుర్తింపు లభించే అవకాశం ఉంటుంది. - భగీరథ, ఐసర్ విద్యార్థి

సత్సంబంధాలు బలపడతాయి

ఎక్కడో ఉన్న విద్యార్థులతో స్నేహం అన్నది సాధ్యం కాదు. ఈ సదస్సుల కారణంగా పరిశోధకుల మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయి. పరిశోధనల్లోనూ మెలకువలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.
- నవదీప్, ఐసర్ విద్యార్థి

అధిక ధర వసూలు చేస్తే కేసులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గృహ వినియోగదారుల నుంచి గ్యాస్ సిలిండర్లు అధిక ధర వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని, నిర్దిష్ట ధరకే అందజేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ గ్యాస్ కంపెనీలను హెచ్చరించారు. శుక్రవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ కంపెనీల మార్కెటింగ్ అధికారులు, గ్యాస్ సరఫరా ఏజెన్సీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు సిలిండర్ల సరఫరాపై అధిక ధర వసూలు చేస్తున్నారా..? సకాలంలో అందజేస్తున్నారా..? సమస్యలు సకాలంలో పరిష్కరిస్తున్నారా..? తదితర అంశాలపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించామన్నారు. సిలిండర్ల సరఫరాపై ప్రజల సంతృప్తి శాతం 25 నుంచి 70శాతం నమోదైందని చెప్పారు. సిలిండర్ల సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమించే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్వోలను ఆదేశించారు. జిల్లా నుంచి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025, శనివారం), రేపు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

EENADU e Classifieds

MARRIAGE SERVICES

ప్రముఖ వివాహ సంస్థ నందు బలిజ/ కమ్మ/ రెడ్డి/ BC సామాజిక వర్గానికి చెందిన వధూవరులకు పెళ్లి సంబంధాలు చూడబడును. ✆ 98666 98833.

REAL ESTATE

LEASE/ RENT

GENERAL

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

JOBS

Wanted Showroom incharge for Car Accessories Deportment in Harsha Toyata in Tirupati, more then 4years Experience in managing team send resume to harshaaccessorieshr@gmail.com, WhatsApp: 7330775454

తిరుపతినందు ఆఫీసులో పనిచేయుటకు Female Tele callers కావలెను (పార్ట్/ఫుల్ టైం) Age: 22-30 yrs. అర్హత: ఏదైనా డిగ్రీ ✆ 8977615691

తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్ B ఫార్మసీ (Female) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత సం॥ 92469 99901.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (Male) అభ్యర్థులు కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి యాక్టివ్‌గా ఉండవలెను. Exp: 3 Years above, Qly: డిగ్రీ / పీజీ. ✆ 89857 17076, 97034 02722

తిరుపతి, అబ్బన్నకాలనీ నందు ప్రముఖ సర్వీస్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన Front Office Receptionist కావలెను. M/F Q: Inter/Any Degree ✆ 8686994389

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఎర్రచందనం తరలిస్తున్న వాహనం స్వాధీనం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని గ్రామస్థుల సహకారంతో అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే.. భాకరాపేట-రొంపిచెర్ల మార్గంలో శుక్రవారం ఎర్రచందనం తీసుకెళ్తున్న వాహనాన్ని అటవీ శాఖ అధికారులు వెంబడించారు. దుండగులు వాహనాన్ని చెన్నై-ముంబయి మార్గంలో మదనపల్లె వైపు మళ్లించారు. అటవీ శాఖ అధికారులు పలమనేరు సీఐ మురళీమోహన్‌కు సమాచారం అందించారు. పోలీసులు అప్పినపల్లె వైపు మార్గంలోని స్థానికులకు సమాచారం అందించారు. అప్పినపల్లె మాజీ సర్పంచి రామకృష్ణ స్పందించి తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా ఉంచారు. ఎర్రదుంగలను రవాణా చేస్తున్న వాహనం వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. కొందరు యువకులు శంకర్రాయలపేట చెరువు కట్టపై వాహనానికి ఎదురుగా నిల్చోవడంతో వాహనంలోని దుండగులు ఆరుగురు వాహనాన్ని వదిలి పారిపోయారు. అటవీశాఖ అధికారులు వాహనంలోని పది ఎర్ర దుంగలను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

గజారామంలో..
ఆహ్లాదం.. విజ్ఞానం

గజారామం చిత్రం

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రజలు, విద్యార్థులకు ఆహ్లాదం, ఆనందం, విజ్ఞానం అందించేందుకు అటవీశాఖ సిద్ధమవుతోంది. పలమనేరు పరిధిలో గజారామం వద్ద నగరవనాన్ని తీర్చిదిద్దనున్నారు. దీనికి ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అటవీ సంపదను భావితరాలకు చూపించేందుకు వనాలు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు ఉపయుక్తం

వనంలో ఏర్పాటు చేసిన వాతావరణ విద్యా కేంద్రంతో విద్యార్థులకు మేలు జరగనుందని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం ప్రొజెక్టర్, స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రతి మొక్కకు సంబంధించిన వివరాలు తెలియజేసే సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ఎటు చూసినా సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

రూ.24 లక్షలతో అంచనాలు

ప్రస్తుతం ఉన్న సౌకర్యాలతో పాటు మరిన్ని వసతులు కల్పించనున్నారు. ఇక్కడ బటర్ ఫ్లై గార్డెన్ ఏర్పాటు చేస్తారు. కాక్టస్ మొక్కలు పెంచనున్నారు. లోటస్ పాండ్ల ఏర్పాటుకు రూ.24 లక్షలతో అంచనాలు సిద్ధం చేశారు.

చిన్న పిల్లల ఆటస్థలం

- ప్రాజెక్టు: గజారామం
- విస్తీర్ణం: 50 హెక్టార్లు
- సౌకర్యాలు: సిట్టింగ్ హట్, చిన్నారుల ఆటస్థలం, వాతావరణ విద్యా కేంద్రం, గ్రంథాలయం

4.50 లక్షల మొక్కలు..

ఈ ప్రాంతంలో పవిత్ర, రాశి, ఉసిరి, నక్షత్ర వనాలు ఉన్నాయి. ఇక్కడ వివిధ రకాలకు చెందిన 4.5 లక్షల మొక్కలు పెరుగుతున్నాయి. ఫుట్‌పాత్‌లు, కుంటలతో ఆహ్లాదకరంగా ఉండటంతో అడవిలో సంచరించే అనుభూతి కలుగుతుంది.

నూతన సంవత్సరంలో ప్రజలకు సేవలు

నగరవనం 2026 జనవరి 31 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ప్రవేశానికి టికెట్ ధరను ఉన్నతాధికారులు నిర్ణయించాల్సి ఉంది. పిల్లలు, పెద్దలు అందరికీ ఆహ్లాదం పంచేలా నిర్మాణం రూపుదిద్దుకుంటోంది.
- నారాయణ ఎఫ్ఆర్వో

ఫిర్యాదుదారుడు ఎవరో నాకు తెలియదు!

- ఉద్యోగాలిప్పిస్తానని ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదు
- పోలీసు కస్టడీలో వెల్లడించిన నిడిగుంట అరుణ

ఈనాడు - అమరావతి: ఫిర్యాదుదారు రమేష్ ఎవరో తనకు తెలియదనీ.. ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకోలేదని పోలీసు కస్టడీలో నెల్లూరుకు చెందిన కిలేడీ నిడిగుంట అరుణ చెప్పింది. తాను గతంలో వైకాపాకు పనిచేసిన కారణంగానే అక్రమ కేసులు పెట్టి బయటకు రాకుండా చేస్తున్నారని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎస్ఐ, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో అరుణను విజయవాడలోని ఎస్ఆర్ పేట పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. నిందితురాలిని సీసీఎస్ స్టేషన్‌లో ఉంచి విచారించారు. న్యాయవాదుల సమక్షంలో కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. తర్వాత న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు.

అరుణను కోర్టుకు తీసుకెళ్తున్న మహిళా పోలీసు

పోలీసుల ప్రశ్నలు, అరుణ జవాబులివీ..

పోలీసులు: రమేష్ నుంచి ఉద్యోగాలిప్పిస్తానని డబ్బులు తీసుకున్నారా?

అరుణ: డబ్బులు తీసుకోలేదు. ఆయనెవరో తెలీదు.

పోలీసులు: హోటల్ వద్దకు రమ్మని పిలిచి.. అక్కడ విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారా?

అరుణ: అవన్నీ అబద్ధాలే.

పోలీసులు: మాట్లాడుకుందామని ఫిర్యాదుదారుడిని నెల్లూరు రమ్మని పిలిచి బెదిరించారా?

అరుణ: నెల్లూరుకు పిలిపించలేదు. ఈ కేసుతో నాకు సంబంధం లేదు.

పోలీసులు: బంగారి ఎవరో మీకు తెలుసా? అతనితో కలసి మోసాలకు పాల్పడుతున్నారా?

అరుణ: నాకు తెలియదు.

త్వరగా బయటకు తీసుకురండి.. శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకోవాలి

'శ్రీకాంత్‌ను నేను ప్రేమించా. పెరోల్‌పై తెచ్చి పెళ్లి చేసుకుందామనుకున్నా. నిశ్చితార్థం కూడా అయింది. ఈ దశలో నన్ను అనవసరంగా కేసుల్లో ఇరికించి బయటకు రాకుండా కుట్రపన్నారు. నాపై నెల్లూరు జిల్లాలో పలు కేసులు నమోదు చేశారు.' విచారణ సందర్భంగా నిడిగుంట అరుణ పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. తాను గతంలో వైకాపాలో తిరిగాననీ, అందుకే కక్షతో కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నట్లు సమాచారం. త్వరగా బెయిల్‌పై బయటకు తీసుకురావాలనీ.. శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకోవాలని.. తన లాయర్లతో ఆమె పదే పదే అన్నట్లు సమాచారం.

28 వరకు రిమాండ్ పొడిగింపు..

ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు ఆమెను విచారించారు. అనంతరం ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యపరీక్షలు చేయించారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆమెను ఆసుపత్రి వెనుక గేటు నుంచి తరలించారు. న్యాయస్థానం వద్ద కూడా ఇదే హైడ్రామా నడిచింది. సాయంత్రం 1వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ తర్వాత నిడిగుంట అరుణకు ఈనెల 28 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి దేవిక ఆదేశాలిచ్చారు. అనంతరం ఆమెను రైలులో నెల్లూరుకు తరలించారు.

కూలి పనులకు బయల్దేరి కానరాని లోకాలకు..

- ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని మహిళ మృతి

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: చిత్తూరు-పుత్తూరు రోడ్డులో శుక్రవారం ఠాణా సమీప హెరిటేజ్ కర్మాగారం వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో మీరమ్మ(52) అనే మహిళ మృతి చెందగా, ద్విచక్ర వాహన చోదకుడైన రఘుకు తీవ్రగాయాలయ్యాయి. చిత్తూరు గ్రామీణ మండలం 190.రామాపురానికి చెందిన రఘు తన ద్విచక్ర వాహనంపై అదే గ్రామానికి చెందిన మీరమ్మను ఎక్కించుకుని శుక్రవారం ఉదయం చిత్తూరు నగరానికి కూలి పనుల కోసం బయలుదేరాడు. మార్గమధ్యలో హెరిటేజ్ కర్మాగారం వద్ద అదుపు తప్పిన కారు డివైడర్‌ను దాటి వ్యతిరేక మార్గంలో వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. మీరమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రగాయాలైన రఘును చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జీడీనెల్లూరు సీఐ శ్రీనివాసంతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మీరమ్మ (పాతచిత్రం)

యువతి మృతి కేసులో నిందితుడి అరెస్టు

వసంత్ కుమార్

యాదమరి: యువతి ఆత్మహత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు వసంత్‌కుమార్‌ను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. పాచిగుంట గ్రామానికి చెందిన కీర్తన(17)కు ఆర్నెల్ల క్రితం వివాహమైంది. మైనర్ కావడంతో ఆమె తల్లిదండ్రులతో కలిసి ఉండేది. చదువుకుంటున్నప్పటి నుంచి అదే గ్రామానికి చెందిన వసంత్‌కుమార్.. తనను ప్రేమించాలని ఆ బాలికను వేధించేవాడు. దీనిపై పలు మార్లు గ్రామస్థులు అతడిని మందలించారు. వివాహమైన తర్వాత కూడా వసంత్‌కుమార్ మాయ మాటలు చెప్పి ఆమె నుంచి 16 గ్రాముల బంగారు, కాళ్ల పట్టీలు తీసుకుని తిరిగి ఇవ్వలేదు. వాటిని ఇవ్వాలని అడిగితే తనను వివాహం చేసుకుంటే ఇస్తానని వేధించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై గతేడాది డిసెంబరు 11న అదే గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న వసంత్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని ఎస్సై ఈశ్వర్ తెలిపారు.

(c) eenadu

వినతులు స్వీకరిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే జగన్మోహన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ డీఈఈ రమణ, హౌసింగ్ డీఈఈ శ్రీధర్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్ అర్జీలు తీసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కమిషనర్ నాగేశ్వరరావును అభినందిస్తున్న తెదేపా పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం, ప్రధాన కార్యదర్శి ధనపాల్ తదితరులు

పురపాలిక అభివృద్ధికి కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్‌గా డీవీ నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కావలి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై పుత్తూరుకు బదిలీపై వచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పురపాలిక అభివృద్ధికి కృషి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పట్టణ తెదేపా అధ్యక్షప్రధాన కార్యదర్శి గాలి జీవరత్నం, ధనపాల్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యుగంధర్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆనంద్, తెదేపా మాజీ కౌన్సిలర్ బాబునాయుడు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

గణనాథుడి సేవలో డిప్యూటీ సీఎం ఓఎస్డీ

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామిని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్డీ మధుసూదన్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను ఆయనకు.. ఆలయ అధికారులు అందజేశారు. ఈవో పెంచల కిశోర్, ఏఈవో రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర వెలుగులు

- త్వరలో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా
- శరవేగంగా ఆర్‌డీఎస్‌ఎస్ పనులు
- గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి.. గ్రామాల్లోనూ 24 గంటలపాటు నిరంతర వెలుగులకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 60 శాతం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం డిస్కంల నిధులతో ఆర్డీఎస్ఎస్(రీవ్యాప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు రూ.1,400 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పథకాన్ని 2023 జూన్‌లో ప్రారంభించగా గత వైకాపా ప్రభుత్వం ఆటంకాలు సృష్టించడంతో పనులు ముందుకు సాగలేదు.. కూటమి ప్రభుత్వ రాకతో దీనిపై ప్రత్యేక దృష్టి సారించడంతో చిత్తూరు, గంగాధర నెల్లూరు, పూతలపట్టు, నగరి నియోజకవర్గాల్లో శరవేగంగా పనులు సాగుతున్నాయి.. నాలుగు నియోజకవర్గాల్లో ఆర్‌డీఎస్ఎస్ పనుల పురోగతిపై ప్రత్యేక కథనం.

చిన్నతరహా పరిశ్రమలకు ప్రయోజనం..

ప్రస్తుతం పట్టణాలకు త్రీఫేజ్ సౌకర్యం ఉంది. వీలైనంత త్వరగా ఆయా పనులు పూర్తికానున్నాయి. ఈ పథకం ద్వారా గ్రామాల్లోని గృహ, వ్యవసాయ, పరిశ్రమలు ఇలా అన్ని కేటగిరీలకు 24 గంటలు త్రీఫేజ్ సౌకర్యం రానుంది. ప్రస్తుతం గ్రామాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. పిండి మిషన్లు, ధాన్యం మిల్లింగ్, ఉద్యాన పంట ఉత్పత్తుల ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. త్వరలో ఆర్‌డీఎస్ఎస్‌తో 24 గంటలూ పరిశ్రమలు పరుగెత్తనున్నాయి.

గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో శరవేగంగా ఆర్‌డీఎస్‌ఎస్ పనులు

చురుగ్గా పనులు..

నాలుగు నియోజకవర్గాల్లో ఆర్‌డీఎస్ఎస్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను వైకాపా ప్రభుత్వం ప్రభుత్వం గతంలో గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం ఈ పథకానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ శరవేగంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టింది. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముమ్మరంగా పనులు చేపడుతున్నారు. ఆయా పనులన్నీ ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చాయి.

ప్రతి వారం సమీక్ష..

ప్రతి వారం పనుల పురోగతిపై ఇంజినీర్లు, గుత్తేదారులతో సమీక్షిస్తున్నాం. ఎక్కడైనా పనుల్లో ఆశించిన ప్రగతి లేకపోతే తక్షణమే పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నాం. 2026 మార్చి నెలాఖరులోగా ఈ పథకాన్ని పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాం. ఇది కుటీర పరిశ్రమలకు ఎంతో ఉపయుక్తం.

- ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ

నియోజకవర్గం	ఫీడర్లు	పనులు పూర్తయినవి	అమర్చిన నియంత్రికలు
చిత్తూరు	32	18	72
గంగాధరనెల్లూరు	93	55	274
పూతలపట్టు	55	40	171
నగరి	73	51	263

19న కార్వేటినగరంలో ఉద్యోగ మేళా

కార్వేటినగరం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ ధనంజయులు రెడ్డి తెలిపారు. 11 కంపెనీలు పాల్గొంటాయని, ఇంటర్, డిగ్రీ చదివి 18నుంచి 35 సంవత్సరాల లోపు వయసున్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తొలగిన మురుగు

స్పందనకు వందనం

నారగళ్లు ప్రాథమిక పాఠశాల వద్ద నెల కొన్న మురుగునీటి సమస్యపై ఎంపీడీవో శిరీష స్పందించారు. జేసీబీ సాయంతో మురుగు తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, గుడిపాల**

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పుత్తూరు: పుత్తూరు పట్టణంలో శనివారం విద్యుత్తు సబ్‌స్టేషన్లు, విద్యుత్తు లైన్ల మరమ్మతులు కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు కోత విధిస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య తెలిపారు. **నగరి, న్యూస్‌టుడే:** నగరి విద్యుత్తు సబ్‌డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏడీఈ ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకృతి సేద్యంతోనే అధిక ఉత్పాదకత

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుతో అధిక దిగుబడి, సామాజిక ఆరోగ్యం సాధ్యమని జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ అన్నారు. పచ్చనపల్లె పంచాయతీ కృష్ణపురంలో ప్రకృతి సేద్యంపై అవగాహన, రబీ డ్రై సోయింగ్ కిట్ల పంపిణీ శుక్రవారం జరిగింది. ప్రకృతి వ్యవసాయం పథక మేనేజరు వాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

3,143 హెక్టార్లకు సూక్ష్మసేద్యం మంజూరు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటివరకు 3,256 మంది రైతులకు సంబంధించి 3,143 హెక్టార్లకు సూక్ష్మసేద్యం రాయితీలను మంజూరు చేశామని జిల్లా సూక్ష్మనీటి సాగు పథకం పీడీ రమణ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు ఈ ఏడాది 12 వేల హెక్టార్లు సూక్ష్మసేద్యం విస్తరణ లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. లబ్ధిదారులకు సకాలంలో పరికరాల సరఫరా, అమర్చడం పూర్తి చేస్తున్నామని చెప్పారు. అర్హులైన రైతులందరూ సూక్ష్మసేద్యం రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చిత్తూరు: మిఠాయి తినిపించుకుంటున్న భాజపా నాయకులు

భాజపా సంబరాలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ విగ్రహ కూడలి వద్ద భాజపా శ్రేణులు బాణసంచా పేల్చి, తీపి మిఠాయిల్ని పంచారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు, నాయకులు శ్రీనివాసులు, షణ్ముగం, రవికుమార్, రామభద్ర పాల్గొన్నారు. **పుత్తూరు:** స్థానిక భాజపా కార్యాలయంలో శుక్రవారం బీహార్‌లో ఎన్డీఏ గెలుపు సాధించడంతో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. నగరి అసెంబ్లీ కన్వీనర్ హరిబాబు మాట్లాడుతూ దేశంలో ఎన్డీయే హవా కొనసాగుతోందన్నారు. **నగరి:** స్థానిక టవర్ క్లాక్ వద్ద భాజపా శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. భాజపా జిల్లా కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేలాయుధం, మండల అధ్యక్షుడు హరి, ముని కృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB
I, **K. PADMA** mother of **KAVILOLLA HEMACHANDRA** residing at Vil-Nagamvandlapalli, Po-Govinda reddypalli, Teh - Irala, Dist-Chittoor (A.P) Pin-517130 have changed my name from **K. PADHMA** to **K. PADMA** and DOB from **01/07/1976** to **01/01/1971** for all future Purpose vide affidavit No.GG 0025026640, Dt. 14 NOV 2025.

విజేతలతో ఆర్‌కే విద్యాలయ హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు

శ్రీచైతన్య పాఠశాల హెచ్‌ఎం సాగరిక, ఉపాధ్యాయులతో విజేతలు

ప్రతిభ చూపి.. సత్తా చాటి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభ వెలికితీసి బహుమతులు సాధించాలని ఆర్‌కే విద్యాలయ హెచ్‌ఎం హేమలత తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని ఆర్‌కే విద్యాలయలో శుక్రవారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. టీఎన్‌ధాత్రి, వీఎస్‌మైత్రి, ఎస్. తన్వీర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి హెచ్‌ఎం ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. * నగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన ఉపన్యాసం పోటీలో ఓ.ఎం. సంతోష్, బి. అమృతవల్లి, వి. మౌనిక తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్‌ఎం సాగరిక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 'కృతిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కావ్య, చారు, హేమలత నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు ఏకాంబరాచారి, అమ్ముదేవి, నిరంజన్, మధు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

స్టోరీ టెల్లింగ్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి

ఉజ్వల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విజయపురం, న్యూస్‌టుడే: ఉజ్వల పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కిరణ్ కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంజు బాలాజీ, ఎంపీడీవో రాజేంద్ర అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

విరాళం అందజేత

పాలసముద్రం: బలిజకండ్రిగ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు దాతలు రూ.2.10 లక్షల విలువ చేసే నగదు, ఇతర విద్యా సామగ్రి ఉచితంగా అందించారు. ఎంఈవో గిరిజ ఉపాధ్యాయులు కుమార్, రమేష్, మోహన్, నరేష్. సీఆర్పీలు పాల్గొన్నారు.

కుప్పం తెదేపా నాయకులపై కేసు కొట్టివేత

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం 2022లో కుప్పం తెదేపా నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులను శుక్రవారం జిల్లా ప్రధాన సెషన్స్ కోర్టు కొట్టి వేసింది. ప్రస్తుత సీఎం చంద్రబాబు 2022 ఆగస్టు 28న మాజీ సీఎం, ప్రతిపక్ష నేత హోదాలో రామకుప్పం మండలం కొంగనపల్లి పంచాయతీలో పర్యటించారు. ఈ పర్యటనలో కొల్లుపల్లి వద్ద జరిగిన ఘటనపై రామకుప్పం పోలీసులు కుప్పం తెదేపా నాయకులు 32 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఎనిమిది మంది 29 రోజులు జైలులో ఉన్నారు. సాక్ష్యాధారాలు లేనందున ఈ కేసును కొట్టి వేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టుకు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీఎం మాజీ పీఏ మనోహర్, తితిదే బోర్డు సభ్యులు శాంతారామ్, రామకుప్పం జడ్పీటీసీ మాజీ సభ్యుడు మునస్వామి, తెదేపా నాయకులు రాజ్‌కుమార్, విశ్వనాధ నాయుడు, సత్యాంద్రశేఖర్ హాజరయ్యారు.

గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల రక్తదానం

రక్తదానం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏపీజీబీ ప్రాంతీయ అధికారి విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్తదానం చేస్తే ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తుల్ని కాపాడుకోవచ్చన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి సహదేవ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మధుమేహాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.. చిత్తూరు (వైద్యవిభాగం): వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు మధుమేహాన్ని నిర్లక్ష్యం చేయొద్దని డీఎంహెచ్‌వో సుధారాణి కోరారు. ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం అవగాహన కార్యక్రమం, రక్త పరీక్షలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. కార్యాలయంలో ఉద్యోగులకు రక్తపరీక్షలు చేయించారు.

గ్రానైట్ లారీల సీజ్.. బంగారుపాళ్యం : పలమనేరు నుంచి ఒంగోలుకు అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. మహాసముద్రం టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రికార్డులు సక్రమంగా లేకుండా తరలిస్తున్న వాటిని గుర్తించామన్నారు. లారీలను గనులశాఖ అధికారులకు అప్పగించామని పేర్కొన్నారు.

'కేసులు తారుమారు చేయడం వైకాపా నైజం'

చిత్తూరు(జిల్లా పంచాయతీ): కేసులు తారుమారు చేయడం వైకాపా నైజమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. తితిదే పరకామణి కేసు సాక్ష్యాలు చెరిపేసేందుకు విజిలెన్స్ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్‌ను వైకాపా నాయకులే హత్య చేయించారన్నారు. ఇటీవల తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డిని సైతం చంపేస్తామని బెదిరించడాన్ని చూస్తే తితిదే పరకామణి కేసులో వైకాపా పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానం కలుగుతోందన్నారు.

గోసంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి గోసంరక్షణ ట్రస్టుకి తిరుపతికి చెందిన వెంకట్‌కుమార్ రూ.1,01,116 చెక్కును విరాళంగా కుటుంబ సమేతంగా అందజేశారు. వారికి స్వామివారి దర్శనం చేయించి శేషవస్త్రాలు, స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అధికారులు అందించారు. ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్ పాల్గొన్నారు.

చిత్తూరు: ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

చిత్తూరు(సంతపేట) : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు అభివర్ణించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు చిత్తూరులో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాత గ్రంథాలయ భవనం వద్ద ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రంథాలయాల ఆవశ్యకత వివరిస్తూ నగరంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ, ఉప గ్రంథాలయ అధికారి గజేంద్రబాబు, విశ్రాంత అధికారులు లలిత, మధుబాబు, సరస్వతి, పూర్ణిమ, దేవీప్రియ తదితరులు పాల్గొన్నారు. **పుత్తూరు :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పుత్తూరు ఎంఈవో-2 బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రంథాలయాల్లో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. గ్రంథాయాధికారిణి మీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. **బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈవో నాగేశ్వరరావు, రమేష్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతమే లక్ష్యం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: తెదేపాను బలోపేతమే లక్ష్యమని మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ధరణీప్రసాద్ నాయుడు తెలిపారు. బంగారుపాళ్యంలోని ఓ ప్రైవేటు కల్యాణమండపంలో నూతన మండల అధ్యక్ష, కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం శుక్రవారం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా జనార్దన్ గౌడ్, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. గౌరవాధ్యక్షులు జయప్రకాష్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, జిల్లా కల్లుగీత సంక్షేమ సమితి అధ్యక్షులు నాగరాజుగౌడ్, నాయకులు కమల్‌నాథ్ రెడ్డి, రమేష్, హరిప్రసాద్, గిరిబాబు, పాల్గొన్నారు.

ఎస్టీయూ అధ్యక్షుడిగా కోటి

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా కోటి, ప్రధాన కార్యదర్శిగా పెద్దబ్బరెడ్డి, కోశాధికారిగా పరందామ నాయుడు, మహిళా కన్వీనర్‌గా చంద్రికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు స్థానిక హైస్కూలు ఆవరణలో సమావేశమై ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం పీఆర్‌సీ మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. దేవరాజులరెడ్డి, కమలాపతి, ఢిల్లీప్రకాష్, విజయ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీలో పారదర్శకత అవసరం

పెనుమూరు, న్యూస్‌టుడే: ఓటరు జాబితా సమగ్ర నివేదిక తయారీలో పారదర్శకత పాటించాలని తహసీల్దారు శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఓటరు జాబితా తయారీపై బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఓటరు సమగ్ర జాబితా తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నగరి, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. నగరి మండలం వేలావడికి చెందిన జె.హరిష్‌కు రూ.31,310, గొల్లకండ్రిగ చెంగల్‌రాయులకు రూ.32,500, చిన్నతాంగల్ పవిత్రకు రూ.75,000, తడుకుపేట పి.మురళీకు రూ.81,000, విజయపురం మండలం పి.ఆర్.కండ్రిగ శశికళ రూ.29,544, చెక్కులు అందించినట్లు తెలిపారు. **పుత్తూరు:** ట్రాక్టర్ ఢీకొని దుర్మరణం పాలైన తడుకు పంచాయతీ టీఆర్ కండ్రిగకు చెందిన నిఖిల్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళుర్పించారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, తడుకు సింగిల్ విండో అధ్యక్షుడు కరుణ పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన అమాస సోదరులు

వడమాలపేట, న్యూస్‌టుడే: బాలినాయుడు కండ్రిగ పంచాయతీకి చెందిన వైకాపా సీనియర్ నేత రాజారెడ్డి, మాజీ సర్పంచి అమాస పరంధామరెడ్డి.. తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఆయన.. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అమాస సోదరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే భానుప్రకాష్ నియోజకవర్గ అభివృద్ధికి అహ్నరిశలు కృషి చేస్తున్నందున, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి, నాయకులు ధనంజేయులునాయుడు, హేమావతి పాల్గొన్నారు.


వడమాలపేట: పిల్లలకు విద్యా సామగ్రి అందజేస్తున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విజయబాబు

క్రీడలతో మానసిక ఆరోగ్యం

చిత్తూరు(క్రీడలు), పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం సమతుల్యంగా ఉంటుందని హార్వర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా రామ్‌నగర్‌కాలనీలో పాఠశాల మైదానంలో విద్యార్థులకు శుక్రవారం కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం, లాంగ్‌జంప్ ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల నిర్వాహకురాలు త్రివేణి, ఏవో లక్ష్మీపతినాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గుడిపాల:** జీజేఎం ట్రస్టు వ్యవస్థాపకులు గురజాల చెన్నకేశవులు నాయుడు.. నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీల విజేతలకు తమ సంస్థ తరఫున క్రీడా పరికరాలు అందజేశారు. హెచ్‌ఎం దూర్వాసులు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ధనసింగ్, పాఠశాల **పుత్తూరు:** పరమేశ్వర మంగళంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించి రూ.5 వేల విలువ చేసే బహుమతులు అందజేశారు. నగరిలో సీఐ విక్రమ్, వడమాలపేట రామసముద్రంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు విద్యా సామగ్రి అందజేశారు. **పెనుమూరు, తవణంపల్లె:** జీడీనెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** జిల్లా విద్యుత్తు శాఖ కార్యాలయంలో శుక్రవారం తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొంథా.. మొగిలప్పకు చింత

మొంథా తుపాను ముగిసినా జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో పంట చేతికి వచ్చిన రైతులు వాటిని రక్షించుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. బంగారుపాళ్యం మండలం మొగిలి పరిసర పరిసర ప్రాంత గ్రామాల్లో వరి అధికంగా సాగు చేశారు. అందులో మొగిలి గ్రామానికి చెందిన రైతు మొగిలప్ప తనకున్న ఎకరం పొలంలో వరి సాగుచేయగా పంట బాగా వచ్చిందని కోసి జాతీయ రహదారిపై వడ్లు ఆరబోశారు. రాత్రికి రాత్రి ఒక్కసారిగా వచ్చిన మొంథా తుపానుతో మూడు మూటల వడ్లు కొట్టుకుపోయాయి. తరవాత ఉన్న ధాన్యాన్ని ఎత్తిపెట్టి అప్పుడప్పుడు పడుతున్న వర్షంతో ఇబ్బంది పడుతూ బాగా ఎండ కాసిన సమయంలో ఆరబెట్టుకుంటూ.. ఉన్న పంట కాపాడుకుంటున్నారు.

-ఈనాడు, చిత్తూరు

(c) eenadu

పలమనేరు

• పలమనేరు • కుప్పం • పుంగనూరు

విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పెంపొందించాలి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజంలో విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మికత పెంపొందించాలని శ్రీశ్రీశ్రీ హిమాలయ మహాత్మాసంత్ దత్త పాదానంద స్వామి పేర్కొన్నారు. కుప్పం మండలం కంగుందిలో శుక్రవారం పర్యటించిన ఆయన విరూపాక్షేశ్వరస్వామి, రాముల గుడి, వాల్మీకి ఆలయాలను సందర్శించారు. అనంతరం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పలమనేరు: విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని సబ్ డివిజన్ అధికారి జీవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

16న పుస్తకావిష్కరణ సభ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కళా మందిరంలో ఈ నెల 16న డాక్టర్ ఉమ్మడిశెట్టి రాధేయ రచించిన పావుకోళ్లు పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు రచయిత పలమనేరు బాలాజీ శుక్రవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: కుప్పం-పలమనేరు జాతీయ రహదారిలో కొందరు యువకులు వాహనాలను వేగంగా నడపడమే కాకుండా, విన్యాసాలు చేస్తున్నారు. – షణ్ముగం, కుప్పం

సమాధానం: నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. – పార్థసారథి, డీఎస్పీ, కుప్పం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని మద్దనపల్లెలో కాలువలు శుభ్రం చేయాలి. – రమణ

సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తాం.
– ముజీర్‌బాష, కార్యదర్శి

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని షిర్డీ సాయి నగర్‌లో రోడ్డు పక్కన చెట్లు ఏపుగా పెరిగాయి. వాటిని తొలగించాలి. – నరసంహులు

సమాధానం: చెట్ల కొమ్మలు తొలగిస్తాం.
– మునివెంకటప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని విద్యనగర్‌లోని కాలువలు శుభ్రం చేయాలి. – సుందరయ్య

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

అధికారుల చొరవతో పరిష్కారం

స్పందనకు వందనం

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి పరిష్కరిస్తారు. ఈ నెల 4న కొత్తఇండ్లులో, 9న హిదాయత్‌నగర్, మంగళంకాలనీ, మదనపల్లెరోడ్డు, 10న నక్కబండ, 11న వినాయక నగర్, సూర్యానగర్ ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదని వార్తలు ప్రచురితమయ్యాయి. కమిషనరు మధుసూదనరెడ్డి ఆదేశాలతో డీఈఈ మహేష్ మరమ్మతు చేయించారు. అలాగే 9న రహ్మత్‌నగర్, చంగళాపురం, గోకుల్‌వీధిలో పారిశుద్ధ్యం లోపించడంతో శానిటరీ ఇన్‌స్పెక్టరు మునివెంకటప్ప పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. **పలమనేరు:** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

పారిశ్రామికవాడ అభివృద్ధికి బాటలు

✦ వసతుల కల్పనకు చర్యలు

గండ్రాజుపల్లె పారిశ్రామిక వాడ

పలమనేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామికవాడ అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించింది. కనీస వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అప్పట్లో కొత్తగా పారిశ్రామిక వేత్తలు దరఖాస్తులు చేసుకున్నా పరిశ్రమల స్థాపనకు సహకరించలేదు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే పరిశ్రమలు స్థాపించిన వారికి సహకరించడంతో పాటు పారిశ్రామికవాడ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. కొత్తగా పరిశ్రమల స్థాపనకు వచ్చే దరఖాస్తులను పరిశీలించి వారికి అనుకూలంగా స్పందిస్తోంది.

సమస్య ఏంటంటే..

పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గండ్రాజుపల్లె పారిశ్రామికవాడలో విద్యుత్తు సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పలమనేరు నుంచి ప్రత్యేక లైను ద్వారా సరఫరా తీసుకోవడంతో తరచూ అంతరాయం ఉంటోంది. ఇక్కడ ప్రత్యేక సబ్‌స్టేషన్ అవసరమని గత ప్రభుత్వంలో అభ్యర్థనలు చేసినా ప్రయోజనం లేకపోయింది. కనీస వసతులు కూడా కరవే.

గండ్రాజుపల్లె పారిశ్రామికవాడ వివరాలిలా..

ప్రస్తుత యూనిట్లు: 120

ఖాళీలు: 100

ఉద్యోగాలు చేస్తున్నవారు: 2 వేల మంది

అవసరమైన వసతులు: రోడ్లు, కాలువలు, కల్వర్టులు, కొత్త విద్యుత్తు లైన్లు, నీటి వసతి

ప్రతిపాదనలు: మౌలిక వసతుల కోసం కూటమి ప్రభుత్వం రూ.2 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

సమస్యలు ఇవే..

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు పట్టణం, గ్రామాలకు వెళ్లడానికి బస్సు వసతి లేదు. అధికారులు పారిశ్రామిక వాడ నుంచి పట్టణానికి సర్వీసులు నడపాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తులను తరలించడానికి పార్సిల్ సర్వీసు కార్యాలయాలు కూడా రావాల్సి ఉంది.

రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం

పారిశ్రామిక వాడలో మొదట రోడ్ల నిర్మాణాలను పూర్తి చేస్తాం. అసంపూర్తిగా ఉన్న రోడ్లకు రూ.22 లక్షలతో పనులు చేపట్టడానికి చర్యలు తీసుకున్నాం. సబ్‌స్టేషన్ కోసం ఐదెకరాల స్థలాన్ని కేటాయించాం. త్వరలో స్థాపించే ఏర్పాట్లు చేస్తాం.

– సుబ్బారావు, జడ్‌ఎం, ఏపీఐఐసీ, చిత్తూరు

కిశోర్‌గౌడుకు అభినందనలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తెదేపా మండలాధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన కిశోర్‌గౌడును నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సత్కరించారు. మండల పరిధిలోని పలు గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి అభినందించారు. జడ్పీటీసీ మాజీ సభ్యురాలు రాధమ్మ, నాయకులు అరుణ్, రామచంద్ర పాల్గొన్నారు.

ఒంటరి ఏనుగులపై నిఘా

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: నడుమూరు అటవీ ప్రాంతంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో మకాం వేసిన రెండు ఒంటరి ఏనుగులు సరిహద్దు గ్రామాల్లో సంచరిస్తూ జనాన్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా.. బేటరాయస్వామికొండ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఒంటరి ఏనుగు కుర్మానిపల్లె సమీప పొలంలో ఓ రైతును తొక్కి చంపిన విషయం విదితమే. స్పందించిన అటవీశాఖ ఉన్నతాధికారులు మూడు ప్రత్యేక బృందాలతో ఒంటరిగా సంచరిస్తున్న రెండు ఏనుగుల కదలికలపై నిఘా ఉంచారు. ఇందులో భాగంగా శుక్రవారం బేటరాయస్వామికొండ వద్ద డ్రోన్‌తో ఒంటరి ఏనుగు ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.

పంటలపై ఆగని దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కమ్మపల్లె పంచాయతీ పంట పొలాలపై గురువారం రాత్రి ఏనుగుల గుంపు బాలిరెడ్డిగారిపల్లె, దేశిరెడ్డిగారిపల్లెలో పంటలపై బీభత్సం సృష్టించాయి. గ్రామాలకు చెందిన రైతులకు పంట నష్టం కలిగించాయి.

తెదేపా నాయకుల సంబరాలు

న్యాయవాదిని సత్కరిస్తున్న నాయకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో రామకుప్పం మండలం కొల్లుపల్లె ఘటనలో 36 మంది తెదేపా నాయకులపై అప్పట్లో పెట్టిన కేసుల్లో రెండు కేసులను జిల్లా న్యాయస్థానం కొట్టివేయడంతో నాయకులు సంబరాలు చేసుకున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో కుప్పం పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తే, అప్పట్లో వైకాపా కుట్ర పూరితంగా అడ్డుకొని ఘర్షణ చేయడమే కాకుండా తెదేపా నాయకులపై అక్రమ కేసులు బనాయించిందని సీఎం పీఏ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు అన్నారు. ఆ కేసులను కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు వారు తెలిపారు.

చెత్త తొలగించడయ్యా..!

మండలంలోని ఎల్లంకివారిపల్లెలోని ప్రధాన బస్టాండు ప్రాంతం, గ్రామం నుంచి మంగళంపేటకు వెళ్లే మార్గం ప్రధాన మలుపు వద్ద చెత్త పేరుకుపోయింది. సమీప నివాస గృహాల ప్రజలు వ్యర్థాలను రోడ్డు పక్కనే పడేయడంతో ఈ పరిస్థితి ఉంటోంది. వర్షాలకు చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, కల్లూరు

కంచె ఏర్పాటు చేయరూ..?

పట్టణ పరిధిలోని శ్రీవారి కోనేరు మార్గంలో ప్రధాన రహదారి పక్కనే విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. విద్యార్థులు, ఆలయాలకు వెళ్లే భక్తులతో పాటు వాహనాల రాకపోకలు ఈ మార్గంలో అధికంగా ఉంటాయి. తక్కువ ఎత్తులో నియంత్రిక ఉండటంతో ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. నియంత్రిక చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

పరుగు తీయాల్సిందేనా..!

శాంతిపురం మండలం అనికెర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు నిధులతో చేపట్టిన మరుగుదొడ్లు, మూత్రశాల నిర్మాణాలు అర్ధంతరంగా మారాయి. ముగింపు దశ పనుల్ని పూర్తి చేయకపోవడంతో.. వినియోగానికి నోచుకోలేక.. మూతపడ్డాయి. ఐదు తరగతుల్లోని 48 మంది విద్యార్థులు మరుగు కోసం పొలాల్లోకి పరుగులు తీయాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శాంతిపురం

రోడ్లపైనే మురుగు పారుతోంది...

పట్టణ పరిధిలోని ఇస్లాంనగర్‌లో మురుగునీరు రోడ్లపై పారుతోంది. రూ.లక్షలు వెచ్చించి సిమెంటు రోడ్లు వేశారు. కానీ కాలువలు నిర్మించకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే వృథా నీరు రోడ్లపై పారుతోంది. రోడ్లతో పాటు కాలువలు, కల్వర్టులు నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, పుంగనూరు

వామ్మో.. కొండ చిలువ..!

రామకుప్పం మండలంలో అటవీ ప్రాంతం నుంచి పొలంలోకి వచ్చిన కొండ చిలువ రైతులను హడలెత్తించింది. రెడ్డివానిపోడు గ్రామ సమీపంలో శుక్రవారం వరి చేను కోస్తుండగా.. పొలంలో కొండ చిలువను రైతులు గుర్తించారు. దాదాపు ఏడు అడుగుల పొడవైన కొండచిలువ చాకచక్యంగా బంధించి సమీప అడవిలో వదిలిపెట్టారు.

– న్యూస్‌టుడే, కుప్పం, రామకుప్పం

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ ప్రభాకర్, సీఐ పరశురాముడు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా పరిశ్రమించాలని పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ పేర్కొన్నారు. లక్కనపల్లెలోని ఓ పాఠశాలలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ఉపాధ్యాయురాలికి జ్ఞాపిక అందిస్తున్న వీసీ ఆచార్య దొరస్వామి

కుప్పం గ్రామీణ: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందని ద్రవిడ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. కుప్పంలోని అంతర్జాతీయ దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ బి.ఎం. దయానిధి, డైరెక్టర్ లోహిత కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

పుంగనూరు: స్థానిక కృష్ణారెడ్డి చైతన్య చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించినట్లు ప్రధానోపాధ్యాయురాలు హరితరెడ్డి తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు.

కుప్పం మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా గుణశేఖర్

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా కుప్పం మండలం కొటాలూరుకు చెందిన గుణశేఖర్ నియమితులయ్యారు.

మాటకు కట్టుబడి ఉన్నారు: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని సత్కరిస్తున్న కార్యకర్తలు

పలమనేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా ప్రమోట్ చేయడంతో వారు ఎమ్మెల్యేని శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో సీడీపీవోలు ఉమారాణి, అరుణశ్రీ, సంఘ నాయకులు జ్యోతి, శాంతి, మధులత, గీతమ్మ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థికి సత్కారం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మేకలచిన్నేపల్లె ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సదాశివారెడ్డి రూ.లక్షకు పైగా ఖర్చు చేసి పాఠశాల ఆవరణలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయనను ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, గ్రామపెద్ద నారాయణ రాజు, ఉపాధ్యాయులు సత్కరించారు.

గ్రంథాలయాల్లో విజ్ఞానాన్ని పొందాలి

విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. విద్యార్థులు పుస్తకాల ద్వారా విలువైన విజ్ఞానాన్ని పొందాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పుర ఛైర్మన్ సెల్వరాజ్, నాయకులు దాము, సుబ్రహ్మణ్యం, కన్నన్, ఆర్ముగం పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: ఆలయాల పునర్నిర్మాణంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కొలమడుగు పంచాయతీ జీడిమానిపల్లెలో నూతనంగా నిర్మించిన ప్రసన్న గంగమాంబ ఆలయంలో శుక్రవారం నిర్వహించిన మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠ పూజలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

రామకుప్పం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్ర ఇన్‌ఛార్జులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయాలని కుప్పం ఏఎంసీ ఛైర్మన్ జి.ఎం.రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి తెలిపారు. శుక్రవారం రామకుప్పం 2 రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు సామాజిక తనిఖీ గ్రామసభ సమావేశం నిర్వహించారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రజలు ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో పి.ఆర్.కుమార్ శుక్రవారం తెలిపారు.

CHANGE OF NAME

I, Humera Athifa, W/o G R Rizwanulla Khan, residing at 12-147, Radhakrishna Road, Kuppam Post, Kuppam Mandal, Chittoor District, Andhra Pradesh. My name was wrongly mentioned in the Passport bearing No.H5163047 as Humara Athifa (old name) instead of Humera Athifa (new name).

VEHICLE FOR SALE

LEYLAND DOST
MODEL: 2024
REG No: AP-39-WA-5602

LEYLAND BADA DOST i4
MODEL: 2023
REG No: AP-39-UQ-6118

LEYLAND ECOMET 1615
MODEL: 2022
REG No: AP-39-UF-6791

SUNDARAM FINANCE LIMITED
D.No:17-94, 2nd Floor
TEXMO Building
Opp:RTC Bus Stand
Palamaner-517408
Cell : 94409 09748
79016 79186
As is where is Condition

అవీ.. ఇవీ.. అన్నీ..

దెళవాయిచెరువు పరిశీలన

సోమల: నంజంపేట-సూరయ్యగారిపల్లె మార్గంలో తుగడంవారిపల్లె వద్దనున్న దెళవాయిచెరువు కట్ట ఏడాది కిందట తెగిపోయింది. దీంతో తాత్కాలిక దారి ఏర్పాటు చేశారు. అది కూడా ఇటీవల వర్షాలకు తెగిపోవడంతో నీటిపారుదలశాఖ ఎస్ఈ వెంకటరాజు, ఈఈ నాగార్జునరెడ్డి, డీఈ బాబురాజేంద్రప్రసాద్, జేఈ రూప్లీలతో శుక్రవారం దెళవాయిచెరువును పరిశీలించారు.

ఓవర్‌లోడ్ నివారణకు చర్యలు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రాయలపేట పంచాయతీ కేంద్రంలో ఓవర్‌లోడ్ నివారణకు చర్యలు తీసుకున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ శ్రీనివాసమూర్తి అన్నారు. శుక్రవారం రాయలపేట కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు.

పవన్ అభినందన

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని అడ్డుకుని అటవీశాఖాధికారులకు అప్పగించిన అప్పినపల్లె ప్రజలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

నిర్లక్ష్యం చేయొద్దు

సోమల, న్యూస్‌టుడే: స్పర్శలేని మచ్చలను నిర్లక్ష్యం చేయవద్దని వైద్యాధికారి బాలాజీ, విస్తరణాధికారి ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు. కుష్టువ్యాధి నిర్మూలనలో భాగంగా అవగాహన కల్పించారు.

చదవడం అలవర్చుకోవాలి

పుంగనూరు: ప్రతి విద్యార్థి పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని సింగిల్ విండో ఛైర్మన్ రమణ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఎస్సై రమణ, న్యాయవాది గిరిధర్, లైబ్రేరియన్ తులసీనాయక్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

కేంద్రాలకు మహర్దశ

కల్లూరు: మినీ అంగన్‌వాడీ కేంద్రాలన్నింటినీ ప్రధాన కేంద్రాలుగా ఉన్నతీకరించడంతో ఆయా కేంద్రాలకు మహర్దశ వచ్చిందని మండల సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు తెలిపారు. శుక్రవారం పులిచెర్లలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కమనీయం శ్రీవారి కల్యాణం

సోమల, న్యూస్‌టుడే: బురుజుపల్లెలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివార్లను ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీవారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకీలో పురవీధుల్లో ఊరేగించారు.

పాడి రైతులకు ప్రయోజనం

రొంపిచెర్ల: పశుపోషణ శిబిరంతో పాడి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పశు వైద్యాధికారి ఉష పేర్కొన్నారు. శుక్రవారం మట్లోళ్లపల్లె వద్ద రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు చికిత్స అందించారు. వైద్యులు చందనప్రియ, చిరంజీవి, శ్రీహరి, తబ్రీజ్‌బాషా పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లి., పుంగనూరు బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యులు దాఖల స్థిరాస్తి చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, ముగ్గిమాకుల పల్లి పోస్టు, ఏటూరు గ్రామం, D.No. 1-43 నందు కాపురముండు శ్రీ O.లోకనాథరెడ్డి, S/o O.శివారెడ్డి గారికి చెందిన ఆస్తి అని, సదరు ఆస్తిని రిజిస్టరు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ కనిన షెడ్యూలు దాఖల ఆస్తిపై ఎటువంటి ఆప్పులు, ఛార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింది కనిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

"A" SCHEDULE OF PROPERTY

Chittoor District, Punganur Sub District and Punganur Mandal, Punganur Survey group, Punganur Municipality and Punganur Town, 12th Block, Near B.R. Picture Palace Road, Wet, Survey No. 261/1A. Pura Ac.1-30 cents Paiki Ac. 0-67½ cents Paiki Vacant site.
Measuring: East-West: 29.7 feet, **North-South:** 82½ feet (09.058 Mtrs X 25.162) or Total 2450.25 Sq.ft or 272.25 Sq. Yrds.
Within the following boundaries: East: Land of A.Lakshmamma & others (Exe). **West:** Land of Sardar, **North:** River, **South:** Vacant site of M.Hemalatha.

"B" SCHEDULE OF PROPERTY

Chittoor District, Punganur Sub District and Punganur Mandal, Punganur Survey group, Punganur Municipality and Punganur Town, 12th Block, Near B.R. Picture Palace Road, Wet, Survey No. 261/1A. Pura Ac.1-30 cents Paiki Ac. 0-67½ cents Paiki Vacant site.
Measuring: East-West: 30 feet, **North-South:** 82½ feet (09.150 Mtrs X 25.162) or Total 2475 Sq.ft or 275 Sq. Yrds.
Within the following boundaries: East: Vacant site of Vijayalakshmi & Reddemma, **West:** Vacant site of Lokanatha Reddy, **North** : River, **South:** Vacant site of Hemalatha.

C.V.Sreenivasulu, B.A., LL.B., Advocate, Punganur, Cell : 9182189360

ఎందుకిచ్చారో.. ఎక్కడున్నాయో..?

కల్లూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో విద్యార్థులను డిజిటల్ తెరకు అతుక్కుపోయేలా చేసింది. రూ.కోట్లు ఖర్చు చేసి విద్యార్థులకు బైజూస్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందించిన ట్యాబ్‌లు చదువుకు ఆటంకం కలిగించాయి. ప్రస్తుతం అవి కనిపించే దాఖలాలు లేవు.

గత ప్రభుత్వంలో పంపిణీ ఇలా..

ప్రాంతం	ట్యాబులు
కల్లూరు	302
పులిచెర్ల	153
ఎల్లంకివారిపల్లె	31
మంగళంపేట	42
కావేటిగారిపల్లె	16

అరకొర పాఠ్యాంశాలతో..

2022-2023, 2023-2024 విద్యా సంవత్సరాల్లో పులిచెర్ల మండలంలోని పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకుని అరకొర పాఠ్యాంశాలను అప్‌లోడ్ చేశారు. అన్ని సబ్జెక్టులను ట్యాబ్‌లో పూర్తి స్థాయిలో అప్‌లోడ్ చేయకపోవడంతో బోధన కుంటుపడింది. పైగా కొన్నాళ్లకు ట్యాబులు సరిగా పని చేయకపోవడంతో కార్యక్రమం అటకెక్కింది. పాఠశాల నుంచి వచ్చాక విద్యార్థులు పుస్తకాలు పక్కన పెట్టి ట్యాబులతో సమయాన్ని వృథా చేసుకున్నారు. వైకాపా ప్రభుత్వం అందించిన ట్యాబులు నేడు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి. కొందరు విద్యార్థులు మూలకు పడేయడం మరికొందరు గేమ్స్ ఆడుకోవడం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రెక్కమాను సర్కిల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మొగిలిప్ప(60) అనే వృద్ధుడు మృతి చెందారు. గురువారం అర్ధరాత్రి నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం బోల్తా

పలమనేరు, న్యూస్‌టుడే: కర్ణాటకలోని ఒడ్డిపల్లె మార్కెట్ నుంచి చిత్తూరు వస్తున్న వ్యాన్ శుక్రవారం పలమనేరు బైపాస్ దండపల్లెసర్కిల్ వద్ద బోల్తా పడింది. టమాటా రవాణా చేస్తున్న వ్యాన్ టైర్ పంక్చర్ కావడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు.

మధుమేహంపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి పద్మావతి

మంచి అలవాట్లతో మధుమేహం నియంత్రణ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకుంటే మధుమేహం బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారిణి పద్మావతి పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా తీర్థం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో శుక్రవారం గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. హెచ్ఈ కాంతమ్మ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు చేశారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని వైద్యసేవలు పొందారని ఐఎంఏ పలమనేరు అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ తెలిపారు.

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఆలపించెద.. మన మహాత్ముని గాథ

మలికిపురం మండలం మేడిచర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకుని ఓ వినూత్న ప్రయత్నం చేశారు. జాతిపిత మహాత్మగాంధీ అందించిన సేవలతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎంతో ఘనంగా నిర్వహించే సంక్రాంతి పండగ విశిష్టతపై బుర్రకథ రూపంలో సహచర విద్యార్థులకు వివరించారు. -న్యూస్‌టుడే, మలికిపురం

గాంధీ, చాచాల భేటీ

బాలల దినోత్సవ వేళ శుక్రవారం కనిపించిన చిన్నారులు వీరు. ఒకరేమో జవహర్‌లాల్ నెహ్రూ, మరొకరు గాంధీ వేషధారణలతో సందడి చేశారు. ఆత్రేయపురం మండలం ర్యాలీలోని మండల ప్రజాపరిషత్ ప్రధాన పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరి చేతులమీదుగా విద్యా బ్యాంకును సైతం ప్రారంభింపచేశారు. -న్యూస్‌టుడే, ఆత్రేయపురం

హరాయ.. లింగేశ్వరాయ

కార్తిక మాసం పురస్కరించుకుని అవిడిలో ఉమాలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. - న్యూస్‌టుడే, కొత్తపేట

గ్రామం.. వనసమారాధనతో ఏకం

వాడపల్లి గ్రామస్థులంతా కలసి శుక్రవారం నిర్వహించిన వన సమారాధన ఐక్యతను చాటి ఆకట్టుకుంది. సర్పంచి పోచిరాజు సూర్యకుమారి గ్రామంలోని కోకో తోటలో ఉసిరిచెట్టు వద్ద తులసిధాత్రి పూజలు నిర్వహించారు. పచ్చదనం నిండిన తోటలో ఆటపాటలతో స్థానికులు సందడి చేశారు. వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ ఎన్.సూర్యచక్రధరరావు, కాలుష్య నియంత్రణ మండలి విశ్రాంత ఇంజినీర్ అయ్యగారి సుబ్బారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఈనాడు పరిశీలన

ఆక్రమించేయ్.. ఆక్వా చెరువులు తవ్వేసేయ్!

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనుమతులతో పనిలేదు. నిబంధనల ఊసే లేదు. ఆక్రమించడం.. ఆక్వా చెరువులు తవ్వేయడం జిల్లాలో పరిపాటైంది. కోనసీమ సముద్ర తీరం వెంబడి వేలాది ఎకరాల చిత్తడి నేలలు, మడ అడవులను యథేచ్ఛగా ధ్వంసం చేసి ఆక్వా సాగు చేపడుతున్నా యంత్రాంగం దృష్టి పెట్టడంలేదు.

✦ కోనసీమలో తీరం వెంబడి దుస్థితి

ముంపు దిగక..

మామిడికుదురు మండలం కరవాక నుంచి ఐ.పోలవరం భైరవపాలెం వరకు తీరం వెంబడి 6 వేల ఎకరాల చిత్తడి నేలలు ఉండేవి. అధిక వర్షాలు, వరదలకు పొలాలు ముంపు బారిన పడినప్పుడు ఆ నీరు కాలువల ద్వారా వచ్చి ఈ భూముల్లో చేరి ఆటుపోట్లకు తగ్గట్టుగా నెమ్మదిగా సముద్రంలోకి దిగేది. ఎంతటి భారీ వర్షాలు వచ్చినా పొలాల్లో ముంపు నీరు కేవలం రెండు మూడు రోజుల్లోనే పూర్తిగా దిగువకు వెళ్లిపోయే పరిస్థితి ఉండేది. అనధికారిక ఆక్వా సాగుతో సమస్య తిరిగి ఉత్పన్నమవుతోంది.

ఉప్పలగుప్తం మండలం వాసాలతిప్ప పరిధిలో చిత్తడి నేలల్లో అనధికారక ఆక్వా సాగు

తొక్కిపెట్టిన మత్స్యశాఖ..

గత ప్రభుత్వ హయాంలో 2022లో కొంతమంది రైతు నాయకులు చిత్తడి నేలల ఆక్రమణల విషయాన్ని సీఎంవో కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లారు. అనధికారిక సాగు చేస్తున్న వారిలో ఎక్కువ శాతం మంది వైకాపా నాయకులే ఉండటంతో వారు ఆక్రమణల గుర్తింపు సర్వేను అడ్డుకున్నారు. వీరికి అప్పటి మత్స్యశాఖ అధికారులు సంపూర్ణ సహకారం అందించారు.

కబ్జాల తీరు ఇలా..

- మామిడికుదురు మండలం కరవాకలో సుమారు 500 ఎకరాల చిత్తడి నేలల్లో 370 వరకు అనధికారక చెరువులు తవ్వేశారు.
- వాసాలతిప్పలోని 760 ఎకరాల చిత్తడి నేలల్లో 450కు పైగా అనధికారిక చెరువుల్లో సాగు చేస్తున్నారు.
- అల్లవరం మండలం నక్కారామేశ్వరంలో 2వేల ఎకరాల్లో 1500కు పైగా చెరువులను తవ్వేశారు. వీటిలో 1000 ఎకరాల వరకు నకిలీ పట్టాలను సంఘాల పేరుమీద సృష్టించారు.
- చిర్రాయానం సమీపంలో 400 ఎకరాల పర్రభూముల్లో అనధికారిక చెరువులు ఉన్నట్లు సమాచారం.

చర్యలు తీసుకుంటాం..

కోనసీమ తీరం వెంబడి ఉన్న చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రజా ప్రతినిధుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై త్వరలోనే సమగ్ర సర్వేకు చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు తొలగించి రైతులకు ముంపు సమస్య లేకుండా చూస్తాం. - కె.మాధవి, డీఆర్వో

దాత అందజేసిన బ్యాటరీ కారును నడుపుతున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

వెంకన్న ఆలయ అభివృద్ధికి 'ప్రసాద్'

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరసామి ఆలయ అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.96 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బి.సత్యానందరావు తెలిపారు. దాత విక్టరీ వెంకటరెడ్డి రూ.20 లక్షలతో సమకూర్చిన రెండు బ్యాటరీ కార్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. త్వరలో రూ.12 కోట్లతో 'శ్రీనివాసం' పేరుతో వసతి గదులు, డార్మిటరీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులకు ఈ నెలాఖరులోగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో శంకుస్థాపన చేయించనున్నట్లు తెలిపారు.

వాడపల్లి-జొన్నాడ వంతెనకు రోడ్డు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంజూరు చేసిన రూ.6 కోట్లతో వాడపల్లి నుంచి జొన్నాడ వంతెన వరకు ఏటిగట్టు మీదుగా తారురోడ్డు నిర్మించనున్నట్లు బండారు చెప్పారు. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో చక్రధరరావు, నాయకులు కె.జగన్నాథం, ఎం.భాస్కరరావు, పి.సత్యానందం, టి.రజని, ఏపుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక పరిజ్ఞానమే గీటురాయి

యువత సాంకేతికతపై పట్టు సాధించాలి

-'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు మృత్యుంజయశాస్త్రి



ముఖాముఖి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: 'నేటి యువత కేవలం సిద్ధాంతపరమైన జ్ఞానం(థియరిటికల్ నాలెడ్జ్)కు పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానం (ప్రాక్టికల్ నాలెడ్జ్) పెంచుకోవాలి. కంప్యూటర్ గురించి ఉపాధ్యాయుడు పాఠాన్ని బోధిస్తారు. దాని గురించి చదివితే సరిపోదు. ఏవిధంగా పనిచేస్తుందో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలి. అప్పుడే పోటీ ప్రపంచంలో ముందుకెళ్లగలం' అంటున్నారు హ్యూమనాయిడ్ రోబోల రంగంపై పరిశోధనలు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు నడిమింటి మృత్యుంజయశాస్త్రి. ఆయన స్వస్థలం ముమ్మిడివరం మండలం కొత్తలంక. శుక్రవారం పి.గన్నవరం మండలం ముంగండ వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు. ఆ వివరాలివీ..

- నాలుగో తరగతి నుంచే ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అలవాటు చేయాలి. అప్పుడే చిట్టిబుర్ర వేగంగా పరుగు తీస్తుంది. బట్టీలకు కాలం చెల్లింది.

- బీటెక్ చదువుతున్న యువత మారుతున్న సాంకేతికతపై అప్‌డేట్ కావాలి. వేసవి సెలవుల్లో హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయాలి. ఆయా కంపెనీలు ధ్రువీకరణపత్రాలు ఇస్తాయి. బీటెక్ పూర్తయ్యేసరికి చక్కటి ఉద్యోగానికి దోహదపడుతుంది. నా తండ్రి సూర్యభాస్కరం వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల వద్దకు ఎంతదూరమైనా ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లేవారు. పిల్లల చదువులో తల్లిదండ్రులు క్రియాశీలపాత్ర పోషించాలి.

పరాజయం తాత్కాలికం

ఇటీవల యువత కొందరు ఒత్తిడికి గురై పరాజయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సరైన పద్ధతికాదు. పరాజయం తాత్కాలికం. అదే విజయానికి పునాది. ఎక్కడ వైఫల్యం చెందామో గ్రహించి, పాఠంగా మలచుకొని విజయానికి శ్రమించాలి.

చరవాణి ఆధీనంలోకి వెళ్లొద్దు

చరవాణి ఆధీనంలోకి మనం వెళ్లకూడదు. అది మన ఆధీనంలో ఉండాలి. మంచిని మాత్రమే స్వీకరించి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి.

విప్లవాత్మక మార్పులు

- సాఫ్ట్‌వేర్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ప్రస్తుతం పైథాన్, ఏఐకు సంబంధించిన కోడింగ్ నడుస్తోంది. ముున్ముందు రోబోటిక్ పరిజ్ఞానం మానవ జీవితంలో అంతర్భాగమవుతుంది.
- హైదరాబాద్‌లో మాతోపాటు కొంతమంది ప్రొఫెసర్లు, ఔత్సాహికులు సైన్స్ క్లబ్ ఏర్పాటుచేసి ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రయోగాత్మకంగా ఉచిత శిక్షణ ఇస్తున్నాం. భవిష్యత్తులో ముమ్మిడివరం మండలం కొత్తలంక, పి.గన్నవరం మండలం ముంగండలో సైన్స్ క్లబ్‌లు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉచిత తర్ఫీదు ఇస్తాము.

చలన చిత్రోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఫ్రాన్స్ రాయబారి థియెరీ మ్యాథ్యూ, అలయెన్స్ ఫ్రాన్సెస్ అధ్యక్షుడు సతీష్

ఫ్రెంచి సంస్కృతి అవగాహనకు చిత్రోత్సవం దోహదం

యానాం: భారత్, ఫ్రాన్సు దేశాల మధ్య సత్సంబంధాల విస్తృతికి, ఫ్రెంచి సంస్కృతి అవగాహనకు చలన చిత్రోత్సవం దోహదం చేస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం యానాంలోని ద్రాక్షారామ రోడ్డులోగల డా.అంబేడ్కర్ పాలిటెక్నిక్‌లో పుదుచ్చేరి అలయెన్స్ ఫ్రాన్సెస్, యానాం భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న మూడు రోజుల ఫ్రెంచి చలన చిత్రోత్సవం ప్రారంభమైంది. చలన చిత్రాలు ఆయా దేశాల, ప్రాంతాల సంస్కృతి అధ్యయనానికి ద్వారాల వంటివని యానాం పరిపాలనాధికారి అంకిత్ కుమార్ అన్నారు. ఫ్రాన్సు రాయబారి థియెరీ మ్యాథ్యూ, పుదుచ్చేరి ఫ్రెంచ్ కౌన్సిల్ జనరల్ ఎటెన్నీ రోలాండ్ పీగే, అలయన్స్ ఫ్రాన్సెస్ డైరెక్టర్ లారెంట్ జాలికస్, అలయెన్స్ ఫ్రాన్సెస్ అధ్యక్షుడు డా. సతీష్ నల్లం దశావతారాలు, గోపికలు, శ్రీకృష్ణుడు చిత్రాలు ముద్రించిన భారతీయ కళంకారీ వస్త్రాలను ఆవిష్కరించారు.

235 మందికి ఇంటికే జీవనపత్రం

అల్లవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన వారంతా పింఛను పునరుద్ధరించుకోవడానికి నవంబరు నెలాఖరులోగా జీవన ధ్రువీకరణ పత్రం అందించాలి.. పింఛను దారులు కార్యాలయాల చుట్టూ తిరగలేక పోతున్నారు. వారికి తపాలా శాఖ, కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నాయి.

ఇలా మంజూరు..

సమీపంలోని ఏదైనా తపాలా కార్యాలయాలానికి వెళ్తే బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరును అనుసంధానించి జీవన ప్రమాణ పత్రం అందిస్తారు. వెళ్లలేనివారు పోస్ట్ ఇన్ఫో యాప్‌లో అభ్యర్థన సమర్పిస్తే తపాలా సిబ్బంది ఇంటికి వచ్చి సేవలందిస్తారు. ● పెన్షన్ పేమెంట్ ఆర్డర్, బ్యాంకు, చరవాణి ఆధార్ వివరాలు నమోదు చేయాలి. దీంతో పత్రం అందిస్తారు.

జిల్లాలో ఇలా..

అమలాపురం, కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల పరిధిలో రెండు ప్రధాన తపాలా కార్యాలయాలు..వీటి పరిధిలో 34 ఉప, 197 గ్రామీణ కార్యాలయాలున్నాయి. 235 మందికి ఇంటికి వెళ్లి అందించాం. ప్రధాన కార్యాలయాల్లో డిజిటల్ కౌంటర్లు పెట్టాం.
- నవీన్‌కుమార్, తపాలా శాఖ సూపరింటెండెంట్ అమలాపురం

విశాఖలో సదస్సు.. ఇక్కడ విమానాల సందడి

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో అదనపు విమానాల రాకపోకలతో సందడి వాతావరణం నెలకొంది. విశాఖలో భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పలు మినీ విమానాలు ఇక్కడికి వచ్చి వెళ్తున్నాయి. విశాఖ విమానాశ్రయంలో సర్వీసుల రద్దీ దృష్ట్యా అక్కడ నిలుపుదలకు ప్రత్యామ్నాయంగా రాజమహేంద్రవరాన్ని ఎన్నుకున్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రముఖులకు చెందిన ఆరు మినీ విమాన సర్వీసులు ఇక్కడ నిలిపేందుకు అనుమతి ఇచ్చారు. గురువారం ఇక్కడికి చేరుకున్న రెండు సర్వీసుల్లో ఒకటి అదే రోజు రాత్రి తిరిగి వెళ్లగా, ఇంకొకటి శుక్రవారం ఉదయం వెళ్లింది. శుక్రవారం రాత్రికి మరో విమాన సర్వీసు వస్తుందని వెల్లడించినా చివరి నిమిషంలో రద్దయింది.

విమానాశ్రయం డైరెక్టరుగా మూర్తి

రాజమహేంద్రవరం విమానాశ్రయం తాత్కాలిక డైరెక్టరుగా ఆర్ఎస్ఎన్ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డైరెక్టరుగా పనిచేసిన శ్రీకాంత్ వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లారు. నెలరోజుల పాటు ఈయన ఇన్‌ఛార్జి డైరెక్టరుగా విధులు నిర్వహించనున్నారు.

ఆలయాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోలీసు, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి భక్తుల రక్షణ చర్యలపై సమీక్ష జరిపారు. ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం చివరి సోమవారం శైవక్షేత్రాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 26న సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా కడలిలో బందోబస్తు, క్యూలైన్లకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ఆలయాల వద్ద బందోబస్తు పెంచాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితులను నిరంతరం సమీక్షించాలన్నారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల వద్ద అంబులెన్సులు, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో కె.మాధవి, ఏఎస్పీ ప్రసాద్, ఆర్డీవోలు శ్రీకర్, అఖిల ప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

కోనసీమ ప్రత్యేకం.. ఎర్ర చక్రకేళి

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం, గ్రామీణం

కోనసీమ ప్రాంతంలో పండించే ఎర్రచక్రకేళికి మన దేశంతోపాటు విదేశాల్లోనూ ఆదరణ ఉంది. ఇందులో పోషకాలు ఉండటం వల్ల తినేందుకే కాకుండా రెస్టారెంట్లలో వంటకాల్లోనూ ఉపయోగిస్తుంటారు. రావులపాలెం మండలం కొమరాజులంక, రావులపాడు, లక్ష్మీపోలవరం, ఆత్రేయపురం మండలం ర్యాలి, కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎర్ర చక్రకేళిని పండిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, పశ్చిమబంగ, చెన్నై, ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

ధర రూ. 600 వరకు..

సాధారణంగా ఈ పంట సాగు 12 నుంచి 15 నెలలు ఉంటుంది. ఎకరా విస్తీర్ణంలో 800 చెట్లు మాత్రమే పెంచడానికి వీలవుతుంది. ఒక్కో గెలకు 100 నుంచి 130 కాయల వరకూ ఉంటాయి. ఒక్కో గెల రూ.400 నుంచి రూ. 600 వరకు ధర పలుకుతుంది.

చాలా పేర్లు ఉన్నాయి..

ఎర్రచక్రకేళి అరటి పండ్లకు వివిధ ప్రాంతాల్లో రెడ్ స్పానిష్, రెడ్ క్యూబా, కొలరాడో, లాల్‌కేలా వంటి పేర్లు ఉన్నాయి.

వంటకాల్లో..

సాధారణంగా కూర అరటిని మాత్రమే వంటకాల్లో ఉపయోగిస్తుంటారు. ఎర్ర చక్రకేళిని ఉత్తరాది రాష్ట్రాలు, మలేషియా వంటి ఇతర దేశాల్లోని రెస్టారెంట్లలో వంటల్లో సైతం వినియోగిస్తుంటారు. చాక్లెట్ చిప్, కొబ్బరి పిండి, ఎర్ర అరటితో బ్రెడ్, పైనాపిల్‌తో కలిపి బ్రెడ్, కూరలతో పాటు జామ్‌లు, జ్యూస్‌లు తయారుచేస్తుంటారు.

సముద్రపు నాచుతో ఆర్థికాభివృద్ధి

అమలాపురం కలెక్టరేట్: సముద్రపు నాచు పెంచడం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మత్స్యశాఖ, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21న మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా పల్లం, ఎస్.యానాం గ్రామాల్లో సముద్రపు నాచు పెంపకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. డీఆర్వో కె.మాధవి, జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

సందేశం.. ఆచరిద్దాం..

యానాంలోని రీజెన్సీ పబ్లిక్‌స్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవంలో పలువురు చిన్నారులు 'చెట్లను నరకవద్దు.. వాటిని కాపాడుదాం' 'పర్యావరణాన్ని రక్షిద్దాం' అంటూ సందేశాత్మక వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఇవి అక్కడికి వచ్చిన తల్లిదండ్రులను, విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆలోచింపజేసేలా ఉన్నాయి. - న్యూస్‌టుడే, యానాం

క్రీడా స్ఫూర్తి

బాలల దినోత్సవం సందర్భంగా అమలాపురం పట్టణంలోని తులిప్స్ పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతితో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

బాలల నేస్తానికి జేజేలు..

బాలలు, గులాబీలు అంటే ఎంతో ఇష్టపడే భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని స్థానిక చిత్రకారుడు నల్లి సంగీత్ గీసిన చిత్రం అందరినీ ఆకర్షిస్తుంది. నెహ్రూకి బాలలు గులాబీలు ఇస్తున్నట్లు చిత్రంలో చూపించారు. - న్యూస్‌టుడే, మలికిపురం



విందు ఆరగిద్దామా..

అయినవిల్లి మండలం నేదునూరు పెదపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లారు. అక్కడ అందరితో కలిసి వనభోజన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలంతా బాలల దినోత్సవం రోజున అలా బయటకు వెళ్లి సరదాగా విందు భోజనాన్ని స్వీకరించారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

పెళ్లి ఊరేగింపు.. సంప్రదాయ మేళవింపు

కార్లు, గుర్రాల రథాలు, అధునాతన వాహనాలపై ఊరేగింపులతో వివాహాలు సందడిగా చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో మామిడికుదురు మండలం బి.దొడ్డవరంలో ఓ వరుడు రెండెడ్ల బండిపై సంప్రదాయబద్ధంగా ఊరేగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గురువారం రాత్రి వరుడు, కుటుంబ సభ్యులు, బంధువులు రెండెడ్ల బళ్లపై ఊరేగింపుగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. వివాహానంతరం తిరిగి ఇంటికి చేరుకోవడం గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

వాడపల్లి క్షేత్రంలో నేడు..

● కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ, అనంతరం 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ● మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహానివేదన అనంతరం యథావిధిగా దర్శనాలు. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ● రాత్రి 9 గంటలకు పవళింపు సేవ. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

సంఖ్యలే అబలకు శస్త్రాలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: మహిళల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగినా వెంటనే బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతో పాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను సమన్వయం చేసుకొని బాధితులకు చేయూతనిస్తారు.

మీ కోసం

100 మహిళలకు

మహిళలు, విద్యార్థినులు, యువతులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

1098 బాలల కోసం

బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే.. వారిని రక్షించేందుకు హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

181 మహిళా సహాయ కేంద్రం

మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు.

1930 సైబర్ నేరాలు

కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈక్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

15100 జాతీయ న్యాయ సహాయ కేంద్రం

న్యాయస్థానంలో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

16న అమలాపురంలో శెట్టిబలిజ వన సమారాధన

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 16న అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల రోడ్డులోని కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం వద్ద మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో జరగనున్న ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ కార్తిక వన సమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏపీఎంఐడీసీ మాజీ ఛైర్మన్ యనమదల రవి పిలుపునిచ్చారు. స్థానిక భానుగుడి సెంటర్ సంఘ కార్యాలయంలో ఆయన శుక్రవారం సంఘీయులతో కలిసి మాట్లాడారు. జిల్లా నుంచి పెద్దఎత్తున తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పెంకే రాజు, అనసూరి సతీష్, గుత్తుల సత్యనారాయణ, పాలిక భద్రం తదితరులు పాల్గొన్నారు.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబర్ 2025, శనివారం), రేపు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పల్లం నుంచి అన్నవరానికి పాదయాత్ర

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండలం పల్లం గ్రామం నుంచి అన్నవరానికి భక్తులు మహా పాదయాత్ర శుక్రవారం ఉదయం ప్రారంభించారు. పల్లం గ్రామంలోని పలువురు భక్తులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఏటా అన్నవరం పాదయాత్రగా వెళ్తారు. ఈ ఏడాది 10వ వార్షిక పాదయాత్రలో సుమారు 1000 మంది పైనే భక్తులు పాల్గొన్నారు. సత్యనారాయణస్వామి, గోవింద, శ్రీరామనామ నామస్మరణలతో ముందుకు సాగారు. రాత్రివేళ ఏదైనా ఆలయంలో ఉండి తెల్లవారుజామునే మళ్లీ పాదయాత్ర కొనసాగిస్తామని వారు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నాటికి అన్నవరం చేరుకుంటామన్నారు. ఎంపీపీ కోలాటి సత్యవతి, సత్యం తదితరులు భక్తులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు.

పాదయాత్రకు బయలుదేరిన భక్తులు

మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గత ఆగస్టులో ఓఎన్జీసీ పైపులైనుకు సంబంధించి అగ్ని ప్రమాదంతో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది కలిగిందని, వారికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ప్రమాదంపై సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి, వాటి వివరాలను శుక్రవారం కలెక్టరేట్‌లో డాక్టర్ జోయ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జరిగిన భేటీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యసంపద దొరక్క మత్స్యకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ఓఎన్జీసీ పైపులైను అగ్ని ప్రమాదంతో అందరూ ఆందోళన చెందుతున్నారని, ఇటువంటి విపత్తులు జరగకుండా వారిలో నమ్మకాన్ని కలిగించాలన్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అగ్నిప్రమాదంతో ఏర్పడిన కాలుష్యం కాకినాడ తీరానికి చేరిందన్నారు. తాళ్లరేవు ప్రాంతంలో మాదిరిగానే ఇక్కడా ఓఎన్జీసీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓఎన్జీసీ ఈడీ ప్రబల్ మాట్లాడుతూ పైపులైనుకు మరమ్మతులు చేపట్టనున్నామని, సహకరించాలని కోరారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రతిపాదనలను సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి, మత్స్యకారులకు న్యాయం చేస్తామని చెప్పారు. యానాం పరిపాలనాధికారి అంకిత్, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

'ఉన్నతి' రుణాల అవకతవకలపై విచారణ

'ఈనాడు కథనం'తో కదిలిన యంత్రాంగం

రాయవరం, న్యూస్‌టుడే: ఉన్నతి రుణాల చెల్లింపుల్లో అవకతవకలపై విచారణకు అధికారులు చర్యలు చేపట్టారు. 'ఉన్నతి రుణాల చెల్లింపులో అవకతవకలు' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురించిన కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. రాయవరంలోని డ్వాక్రా సమాఖ్య కార్యాలయంలో స్త్రీనిధి జిల్లా మేనేజర్ సురేంద్ర, ఏజీఎం హేమలత, డీఆర్‌డీఏ ఏపీడీ ఆదియ్య బృందం విచారణ చేపట్టారు. మాచవరం గ్రామ సంఘం-5 పరిధిలో స్వయం శక్తి సంఘాల లావాదేవీలు, వైదేహి సంఘం సభ్యులు చెల్లించిన రుణ దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిధుల చేతివాటంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యానిమేటర్, సీసీ నాజర్, ఫిర్యాదుచేసిన సభ్యులను వేర్వేరుగా అధికారులు విచారణ చేశారు. మాచవరంలోని పలు మహిళా స్వయంశక్తి సంఘాల చెల్లింపులపై ఆరాతీశారు. తనిఖీల్లో వెలుగు ఏపీఎం కె.నాగేశ్వరరావు, ఉన్నతి ఏపీఎం రవికిరణ్, ఎల్‌సీ రవిరాజా, మండల మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

స్త్రీనిధి కార్యాలయంలో విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

OFFICE OF THE DISTRICT BLINDNESS CONTROL SOCIETY
Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT
R.c.No.SPL.2025-26/School Children/DBCS/KNS Dated:15-11-2025

SHORT TENDER NOTIFICATION

The sealed tenders are invited from the standard agencies manufactures and registered suppliers for supply of School Children Spectacles.
The Tender application forms will be issued from Dt: 17-11-2025 to Dt: 22-11-2025 at DISTRICT BLINDNESS CONTROL SOCIETY (DBCS), O/o The District Medical & Health Officer, MUMMIDIVARAM, Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT. Opening of Tenders Dt: 25-11-2025, at 12:30 PM at Collector Office, Amalapuram, Dr. B.R.Ambedkar Konaseema District. Cost of Tenders application is Rs.500/-(Five Hundred Rupees) each by CASH. EMD amount will be Rs.6,000/- (Six Thousand Rupees Only) (NON-REFUNDABLE) per Bidder to be paid through Demand Draft in Favour of The **District Medical & Health Officer**, Dr. B.R.Ambedkar Konaseema District, For Spectacles Quality & Further details O/o DBCS. Contact: 63034 59494, 79895 56185.

District Programme Manager, DBCS	District Medical and Health Officer Vice Chairman, DBCS,	District Collector, Chairman, DBCS

Dr. B.R.Ambedkar Konaseema District

అత్యాచార కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

అయినవిల్లి: మండలంలోని ఒక గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన ముత్తాబత్తుల సతీష్‌కు 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె.శ్రీదేవి శుక్రవారం తీర్పునిచ్చినట్లు ఎస్సై హరికోటి శాస్త్రి తెలిపారు. 2018 ఆగస్టులో ఇంట్లో ఎవరూలేని సమయంలో అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై జె.సత్యనారాయణ పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ఏ.వి.ఎల్.ప్రసన్నకుమార్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులను ఎస్పీ రాహుల్‌మీనా అభినందించారు.

వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

అయినవిల్లి, న్యూస్‌టుడే: యువత గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం అయినవిల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎస్సై హరికోటి శాస్త్రి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బరువు తగ్గింది.. చదువు సులభమైంది

సెమిస్టర్ విధానంతో విద్యార్థులకు ఉపశమనం

న్యూస్‌టుడే, కొత్తపేట

పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పుస్తకాల సంచి బరువు తగ్గించాలనే యోచనతో కూటమి ప్రభుత్వం కొత్తగా సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడాదికి రెండు సెమిస్టర్ల విధానానికి శ్రీకారం చుట్టింది. తద్వారా బండెడు పుస్తకాల మోత తప్పింది.

ముందుగా చెప్పినట్టే పాఠశాలల ప్రారంభం రోజున సెమిస్టర్ 1 పుస్తకాలు అందించారు. ఇప్పుడు రెండో విడత పాఠ్య పుస్తకాలు అందజేస్తున్నారు.

జిల్లాలో ఇలా..

మొత్తం పాఠశాలలు	1,548
విద్యార్థులు	1,96,520
ఉన్నత పాఠశాలలు	245
పదో తరగతి విద్యార్థులు	19,600

పుస్తకాల రూపకల్పన ఇలా..

1, 2 తరగతుల సెమిస్టర్‌కు తెలుగు, ఆంగ్లం, గణితం కలిపి ఒకటి, వర్క్‌బుక్ మరొకటి చొప్పున రెండు పుస్తకాలు మాత్రమే ఉంటాయి. 3 నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం కలిపి ఒకటి, గణితం, పరిసరాల విజ్ఞానం కలిపి మరొక పుస్తకంగా ముద్రించారు. 6 నుంచి 9వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ కలిపి ఒకటి, జీవ, భౌతిక, రసాయనశాస్త్రాలు కలిపి మరొకటి, సాంఘిక శాస్త్రంలో చరిత్ర, భూగోళం, అర్థ, పౌరశాస్త్రాలు కలిపి ఇంకో పుస్తకంగా సరఫరా చేస్తున్నారు. పదో తరగతి వారికి కూడా సెమిస్టర్ విధానాన్నే కొనసాగిస్తున్నారు.

8, 9 తరగతుల సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాలు

భారం తగ్గించడమే లక్ష్యం

సిలబస్‌లను రెండు భాగాలుగా విడదీయడం వల్ల సెమిస్టరు 1 బోధన పూర్తయిన తరువాత ఆ పుస్తకాలను విద్యార్థులు సంవత్సరమంతా మోయనవసరం లేదు. సెమిస్టర్ విధానంతో విద్యార్థులపై ఒత్తిడి తగ్గి సులభంగా చదువుకుంటారు. నేడు పాఠశాల స్థాయి నుంచే వృత్తివిద్య కోర్సులను అందుబాటులోకి తీసుకురావడం వల్ల నైపుణ్యాలను అలవరచుకుని భవిష్యత్తులో స్వశక్తితో ఎదుగుతారు.
- సలీంబాషా, జిల్లా విద్యాశాఖాధికారి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీళ్ల కాయ (వెయ్యింటికి) పాత	20,000-21,000
కొత్త	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

బ్రాయిలర్ చికెన్ ధర

ఫారంకోడి	111.00
బ్రాయిలర్ లైవ్	138.00
స్కిన్	200.00
స్కిన్‌లెస్	228.00

భార్యాబిడ్డలను చంపిన వ్యక్తికి.. 23 ఏళ్ల తర్వాత జైలుశిక్ష సస్పెన్షన్

● సుప్రీంకోర్టు ఉత్తర్వులు

ఈనాడు, దిల్లీ: వివాహేతర సంబంధం అనుమానంతో భార్యాబిడ్డలను హత్య చేసిన ఓ వ్యక్తికి 23 ఏళ్ల జైలు జీవితం తర్వాత మిగిలిన శిక్షా కాలాన్ని సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ మూడు హత్యల కేసులో మూడు జీవితకాల శిక్షలు పడి జైల్లో ఉన్న గుడే శేషబాబు మిగిలిన జైలు జీవితకాలాన్ని సస్పెండ్ చేస్తూ జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పిచ్చింది. జైలు శిక్షను సవాల్ చేస్తూ అతను దాఖలు చేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వెలువరించే వరకూ ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొంది. ట్రయల్‌కోర్టు షరతులకు అనుగుణంగా ఆ వ్యక్తిని జైలు నుంచి విడుదల చేయాలని నిర్దేశించింది. విడుదలైన తర్వాత ఏదైనా నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తేలితే శిక్షకాల సస్పెన్షన్ రద్దు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించొచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఇదీ కేసు నేపథ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు పీహెచ్‌సీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కోపంతో శేషబాబు 2000 జులై 29న తమ ఇంటిలోనే ప్లాస్టిక్ తాడు మెడకు బిగించి హత్య చేశాడు. తాను జైలుకెళ్తే ఇద్దరు పిల్లలు (3, 5 ఏళ్ల పిల్లలు) అనాథలవుతారన్న కారణంతో వారినీ చంపేశాడు. విచారణ జరిపిన కాకినాడ అదనపు సెషన్స్ జడ్జి 2002 మే 8న అతనికి మూడు యావజ్జీవ శిక్షలు విధించి, ఏకకాలంలో అమలుచేయాలని తీర్పిచ్చారు. హైకోర్టు దానిని ఖరారు చేసింది. దీనిని సవాల్ చేస్తూ నిందితుడు ఈ ఏడాది జులై 4న సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందా అని కోర్టు అడగ్గా.. చిన్నారులను చంపిన కేసులో నిబంధనలు అనుమతించవని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కోర్టు శేషబాబుకు శుక్రవారం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అతను 23 ఏళ్ల జైలు జీవితం గడిపినప్పటికీ రెమిషన్‌తో కలిపి చూస్తే 30 ఏళ్లకు పైగానే జైల్లో గడిపినట్లవుతుందని పేర్కొంది.

భార్యపై అనుమానంతో అత్తవారింటికి నిప్పు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కట్టుకున్న భార్యపై అనుమానంతో భర్త, అత్త ఇంటికి నిప్పు పెట్టిన సంఘటన మండలంలోని ఈదరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం పట్టణం నల్లావీధికి చెందిన జంగా శివ, దుర్గా భవాని భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యభర్తల మధ్య విభేదాల కారణంగా దుర్గాభవాని ఈదరపల్లి గ్రామంలో పోలేరమ్మ గుడి వీధిలో తన తల్లితో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి దుర్గా భవాని, ఇద్దరు పిల్లలు ఇంట్లో నిద్రిస్తున్నారు. ఆమెపై అనుమానంతో శివ అత్త ఇంటికి నిప్పు పెట్టాడు. భవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై కిషోర్‌బాబు శుక్రవారం తెలిపారు. ఘటనలో ఇంట్లో కొన్ని వస్తువులు కాలిపోయాయి.

ఇంటిలో కాలిపోయిన వస్తువులు

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
EFM సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

రెక్కీ నిర్వహించి.. చోరీలు చేసి

● నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు ● రూ.12.32 లక్షల విలువైన బంగారం స్వాధీనం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ద్రాక్షారామ, కాకినాడ ప్రాంతాలలో బంగారు గొలుసుల చోరీ కేసులో నిందితుడు సాధనాల వెంకటేష్ (35)ను అరెస్టు చేసి, రూ. 12.32 లక్షల విలువైన 112.784 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. వివరాలను అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఆయన శుక్రవారం వెల్లడించారు. నిందితుడు వెంకటేష్ గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నిందితుడు మాస్క్, టోపీ ధరించి, తన ద్విచక్రవాహనం నంబరు ప్లేటు మార్చి, స్కూటీపై వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకునేవాడు. తన చరవాణిని ఆఫ్ చేసి, అక్కడ రెక్కీ నిర్వహించేవాడు. మహిళల మెడలో గొలుసును లాక్కొని కొంత దూరం వెళ్లాక దుస్తులు మార్చేసేవాడు. ఈ సొత్తును తన అమ్మమ్మ ఇంటిలో దాస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో వెంకటాయపాలెం వంతెన వద్ద ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి నిందితుడి వద్ద నుంచి ఒక ద్విచక్రవాహనం, 5 బంగారు గొలుసులు, 10 గ్రాముల బంగారం ముక్కను స్వాధీనం చేసుకున్నారు. వెంకటేష్‌ది ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి గ్రామం కాగా, ప్రస్తుతం కాకినాడ పోర్టు రైల్వేస్టేషన్ దగ్గర వెంకటేశ్వరకాలనీ పార్కు వద్ద నివసిస్తున్నాడు. అతనిపై గతంలో ఆరు కేసులు ఉన్నాయి. 250 సీసీటీవీ కెమెరాలను పరిశీలించి, అయిదు ప్రత్యేక బృందాలతో గాలించి నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. రామచంద్రపురం సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు లక్ష్మణ్, నాగేశ్వరరావు, క్రైమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు బహుమతులను అందజేశారు.

స్వాధీనం చేసుకున్న బంగారు వస్తువులతో ఎస్పీ రాహుల్‌మీనా, పోలీస్ అధికారులు

EENADU Classifieds

BUSINESS SERVICES
HEALTH & CARE
RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
MD, DM (Rheumatology, NIMS, HYD)
ఫోన్: 94929 41177
ఫోన్: 0884 2383366
REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.
HOUSE FOR SALE
ANAKAPALLI
ఉచిత నిర్మాణం
Cont.: 9912201199

LAND FOR SALE
GENERAL
PLOT FOR SALE
KAKINADA RURAL
560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.
RAJAMAHENDRAVARAM CITY
JOBS
EENADU for Advertisement Contact: 8008597607
గమనిక

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

వన సమారాధనలతో స్నేహ సంబంధాలు

మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వనసమారాధనలతో సామాజిక స్నేహ సంబంధాలు పరిఢవిల్లుతాయని విధానమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. నాగుల్లంకలో శ్రీవీరేశ్వర శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తిక వనసమారాధన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, రాష్ట్రశెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకు నివారణకు అష్టకష్టాలు

రాత్రి సమయంలో మరమ్మతు చేస్తున్న సిబ్బంది

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముంగండ సమగ్ర రక్షిత తాగునీటి పథకానికి సంబంధించి శుద్ధజలాల గ్రావిటీ పైపులైను పోతవరం వద్ద శుక్రవారం ఉదయం లీకు ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు సిబ్బంది ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు పనిచేస్తున్నా వీలుపడలేదు. ముంగండ పథకం పరిధిలోని 11 పంచాయతీల్లో 30 ఆవాస ప్రాంతాలకు చెందిన సుమారు 35 వేల మంది జనాభాకు శనివారం తాగునీరు సరఫరా అయ్యేందుకు వీలుపడని పరిస్థితి ఏర్పడింది.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఇందిరా కాలనీలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాడులో ప్రధాన రహదారి చెంతన వైన్‌షాపు సమీపంలో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతం దుర్గంధంగా మారింది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి వ్యర్థాలను తరలించారు.

కోట్లు కేటాయించినా.. కార్యాచరణకు తాత్సారం

• శిథిలమైన స్లూయిస్‌లతో పంటలకు నష్టం

న్యూస్‌టుడే, మామిడికుదురు

రాజోలు ఉప డివిజన్ పరిధిలోని దాదాపు 6,800 ఎకరాల్లో వరి చేలు, 18,500 ఎకరాల్లో కొబ్బరి తోటల నుంచి మురుగు, ముంపునీటిని నదిలోకి పారుదల చేసే మీడియం డ్రెయిన్లు శిథిల స్లూయిస్‌ల కారణంగా అస్తవ్యస్తంగా మారాయి. ఏడున్నర దశాబ్దాల కాలం నాటి వాడబోడి, బల్లకుంట, కడలి, రాళ్ల కాలువ కట్టడాలు పూర్తిగా శిథిలస్థితికి చేరి 12 ఏళ్లవుతున్నా కొత్త నిర్మాణాలు సాకారం కావడం లేదు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వం వీటికి రూ.13.40 కోట్లు కేటాయించినా కార్యాచరణకు కదలికలు కనిపించడం లేదు.

● ఆదుర్రులోని వాడబోడి మీడియం డ్రెయిన్ స్లూయిస్ స్లాబ్ కొంత భాగం 2023 నవంబరు 10న కూలిపోయింది. రక్షణ వర్గాలు లేకపోవడంతో ఏ క్షణంలో పూర్తిగా కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా నిర్మాణానికి రూ.4.54 కోట్లు మంజూరైంది. పనులు చేపట్టేలోగా తాత్కాలిక రక్షణ కవచం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

● ఆదుర్రు, మాకనపాలెం, కొమరాడ తదితర గ్రామాల్లోని చేలు, తోటల నుంచి మురుగును తరలించే బల్లకుంట డ్రెయిన్ స్లూయిస్ కమ్మీలు తుప్పుపట్టగా, స్లాబ్ పెచ్చులు రాలుతోంది. దీని నిర్మాణానికి రూ.2.31 కోట్లు మంజూరు చేశారు. కరకట్టకు సమాంతరంగా విస్తరించేలా నిర్మాణం చేపట్టాలి.

● రాజోలు మండలం ములికిపల్లి, పొన్నమండ నుంచి పొన్నమండ మీదుగా గోగన్నమఠం వరకు ఉన్న కడలి మీడియం డ్రెయిన్ స్లూయిస్ గోడలు పూర్తిగా నెర్రెలు తీశాయి. సిమెంటు దిమ్మలు విరిగిపడి దుస్థితికి చేరాయి. పోటు సమయంలో ఆందోళన కలిగిస్తోంది. దీని నిర్మాణానికి రూ.3.60 కోట్లు మంజూరయ్యాయి. సత్వరమే పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విన్నవిస్తున్నారు.

● సఖినేటిపల్లి మండలం అంతర్వేది సమీపంలోని రాళ్ల కాలువ డ్రెయిన్ ద్వారా మురుగు పారకపోవడంతో ముంపునీటి సమస్య తీవ్రమైంది. మంజూరైన రూ.2.95 కోట్ల వ్యయంతో సత్వరమే పనులు చేపట్టాల్సి ఉంది.

రక్షణ కరవై శిథిలస్థితిలో ఉన్న వాడబోడి అవుట్‌ఫాల్ స్లూయిస్

పనులు చేపట్టేందుకు కృషి..

పూర్తిగా శిథిల స్థితికి చేరిన నాలుగు అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల స్థానే రూ.13.40 కోట్ల వ్యయంతో త్వరలోనే కొత్త కట్టడాలకు కార్యాచరణ చేపడతాం. ఆధునాతన నిర్మాణాలతో రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుంది. శిథిల స్లూయిస్‌ల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం. - టీవీఎస్ మూర్తి, ఏఈఈ, హెడ్‌వర్క్స్, రాజోలు ఉప డివిజన్

గౌరవవేతన బకాయిల విడుదల

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాలుగా గత ఏడాదికి సంబంధించి రూ.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ముకరమ్‌హుస్సేన్ అన్నారు. మండలంలోని నగరంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎం.కె.అబ్బాస్, అబ్దుల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత

అంబాజీపేట: తొండవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 30 మంది క్రీడాకారులకు శుక్రవారం రూ.30 వేలు విలువైన ఏకరూప క్రీడా దుస్తులను శ్రీలక్ష్మి దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ బి.వి.ఎన్.వి.ప్రసాద్, కాకి మంది సత్యవతి, ఎమ్మెల్సీ హెచ్.సత్యనారాయణ అందజేశారు. హెచ్‌ఎం పి.వి.కేశవాచార్యులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ పేరాబత్తుల వెంకటసుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పి.గన్నవరం పీఏసీఎస్ వద్ద పశుపోషకులకు రాయితీపై సమీకృత దాణా బస్తాలు అందించారు. సంఘ అధ్యక్షుడు సాధనాల శ్రీనివాస సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సహకార వారోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచి బొండాడ నాగమణి, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఎల్.విజయరెడ్డి పాల్గొన్నారు.

మలికిపురం: రామరాజులంక పీఏసీఎస్ వద్ద అధ్యక్షుడు ఉంగరాల బాలాజీ అధ్యక్షతన శుక్రవారం రైతులకు రాయితీపై పశువుల దాణా అందజేశారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి, సొసైటీ డైరెక్టర్లు నున్నుబోయిన ఏసు, మేడిచర్ల బాస్కరరావు, రైతులు పాల్గొన్నారు.

అంబాజీపేట: సహకార సంఘాలతో అన్నదాతలకు మేలు జరుగుతుందని అంబాజీపేట సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ఆరిగెల నానిబాబు అన్నారు. సహకార వారోత్సవాలను స్థానిక సహకార సంఘం, డీసీసీ బ్యాంకు వద్ద శుక్రవారం ప్రారంభించి పతాకాన్ని ఎగురవేశారు. డీసీసీబీ మేనేజర్ నాగేశ్వరరావు, అంబాజీపేట, గంగలకుర్రు, చిరుతపూడి సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

రైతులు పత్రాలు అందజేయండి

మలికిపురం: దిండి-నరసాపురం మధ్య 216 జాతీయ రహదారి (బైపాస్ రోడ్డు) నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించనుందని, అందువల్ల సంబంధిత భూమి పత్రాలను వెంటనే ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని అమలాపురం ఆర్డీవో కె.మాధవి విజ్ఞప్తి చేశారు. గుడిమెళ్లంక పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దిండి చెక్‌పోస్టు నుంచి దిండి, గుడిమెళ్లంక, రామరాజులంక, మలికిపురం మీదుగా టేకిశెట్టిపాలెం, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి, గుడిమూల మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణం కానుంది. తహసీల్దారు బి.శ్రీనివాసరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాజోలు, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందని రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాక జీఎస్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన కేడర్ విత్ లీడర్ కార్యక్రమంలో ఆమె పాల్గొని కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముదునూరి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్యాలయాలతో స్వర్ణాంధ్ర సాకారం

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఛైర్మన్, ఆర్డీవో

కొత్తపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం అవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలో శుక్రవారం ఉపాధి నిధులు రూ.43.60 లక్షలు, సీఎస్ఆర్ నిధులు 10 లక్షలు, ఎంపీపీ నిధులు 4.5 లక్షలతో నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని, ఇప్పుడు ఆ లోటు తీరిందన్నారు. కొత్త 'సేవా కేంద్రాన్ని', వ్యవసాయోత్పత్తుల గోదామును, కొత్తపేట బాలికోన్నత పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్, కోర్టులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, సర్పంచి బూసి జయలక్ష్మి, ఉపసర్పంచి విల్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం: స్థానిక తెదేపా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బండారు 274 మంది అర్జీలు అందించారు.

పి.గన్నవరంలో వినతులు స్వీకరిస్తున్న ఆనందసాగర్

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

పి.గన్నవరం: నియోజకవర్గస్థాయిలో పి.గన్నవరంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మోకా ఆనందసాగర్, మరో కో-ఆర్డినేటర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంబాజీపేట ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సహకార సంఘం ఛైర్మన్ మట్టపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్ కౌంటర్ల వితరణ

లడ్డు, టిక్కెట్ కౌంటర్లతో దాతలు, ఆలయ అధికారులు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి రూ.లక్ష విలువ చేసే టిక్కెట్, లడ్డు కౌంటర్లను పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన వారాల అర్జునరావు దంపతులు వితరణ చేశారు.

ఆలయాలకు విరాళాలు

దాతకు చిత్రపటం అందిస్తున్న అర్చకుడు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధి వినాయకస్వామి ఆలయంలో అన్నదాన ట్రస్టుకు రామచంద్రపురం మండలం ద్రాక్షారామకు చెందిన పెద్దాడ వెంకటసత్యనారాయణమూర్తి రూ.1,00,116 విరాళాన్ని శుక్రవారం అందజేశారు.

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వెంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన పసుపులేటి హరినారాయణప్రసాద్ కుటుంబ సభ్యులు రూ.43 వేల విరాళాన్ని శుక్రవారం సమర్పించారు.

అంతర్వేదిలో కార్పొరేషన్ ఛైర్మన్ పూజలు

అంతర్వేది: లక్ష్మీనరసింహస్వామిని శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారి చిత్రపటాన్ని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ అందజేశారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రాజోలు, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. పాలగుమ్మిలో రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పొదలాడలో ఉపాధి నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన రహదారిని తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్యతో కలిసి ఆయన ప్రారంభించారు. పాలగుమ్మి, పొదలాడ సర్పంచులు అప్పారి లక్ష్మి, కడలి సత్యనారాయణ, తెదేపా పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు, ఎంపీపీ శ్రీదుర్గ, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, నాయకులు పాల్గొన్నారు.

పొదలాడలో రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్, అమూల్య

ఆలమూరులో జాతీయ నాయకుల వేషధారణలో..

మామిడికుదురులో బాలలు..

ముంగండ పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బలక్ష్మి అభినయం చేస్తూ విద్యార్థులతో ప్రదర్శన

వైవిధ్య వేషధారణలు.. ఆకట్టుకున్న చిన్నారులు

బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. జాతీయ పతాకాలు చేతపట్టి దేశభక్తి గీతాలను ఆలపించారు. నెహ్రూ చిత్రపటం వద్ద కేకు కోసి ఆనందోత్సాహాలు పంచుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పలు పాఠశాలల్లో బాలలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మామిడికుదురు, మలికిపురం, రావులపాలెం గ్రామీణం, సఖినేటిపల్లి, అయినవిల్లి, పి.గన్నవరం, రాజోలు పాఠశాలల్లో బాలలు సందడి చేశారు, -న్యూస్‌టుడే, బృందం

అంతర్వేది దేవస్థానం పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

మేడిచర్లపాలెంలో కాగిత పావురంతో నెహ్రూ వేషధారణలో విద్యార్థి

పుస్తక పఠనంతో మేధాశక్తి పెంపు

పేరవరం గ్రంథాలయంలో బాలలు, మాజీ ఎంపీపీ వెంకటకృష్ణారావు తదితరులు

పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం కొత్తపేటలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు తదితరులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరిలూది సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. మామిడికుదురు, ఆత్రేయపురం, మలికిపురం, సఖినేటిపల్లి, అంజిపేటలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఎంపీపీలు, గ్రంథపాలకులు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే బృందం

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రావులపాలెం గ్రామీణం: గోపాలపురంలో సచివాలయం-2 వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. సర్పంచి సబ్బితి మోహన్‌రావు, అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయాధికారిణి లావణ్య పాల్గొన్నారు.

ఆత్రేయపురం: ఆత్రేయపురం పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షుడు ముదునూరి రాంభద్రిరాజు శుక్రవారం ప్రారంభించారు. సేకరించిన ధాన్యాన్ని లారీలో మిల్లుకు తరలించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 5/2025 in O.S.No. 72/2018

Between:
పెరుమళ్ళ సత్యనారాయణ, S/o సూర్యనారాయణ,
Hindu, Age: 57 Years, వ్యాపారం,
D.No. 30-2-52, సైదులపేట, R/o మండపేట టౌన్,
మండపేట మున్సిపాల్టీ, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, A.P. ... DHR/ వాది
And
యలమర్తి శ్రీనువాసు, S/o గౌతమ్,
Hindu, Age: 42 Years, D.No. 8-9,
మెయిన్‌రోడ్డు, ఆలమూరు గ్రామము,
ఆలమూరు మండలం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, A.P. ... JDR/ ప్రతివాది

పై నెంబరు E.P. దావా గ్రంథమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఎదుట ది. 3-12-2025 ఉదయం గం. 10-30 ని॥ల నుండి బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున ఆసక్తిగల కొనుగోలుదార్లు సదరు పై కోర్టు వారి ఎదుట పైన చెప్పిన సమయంనకు హాజరై వేలం పాటలో పాడుకొనగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు సబ్-రిజిస్ట్రీ, ఆలమూరు మండలం, ఆలమూరు గ్రామం R.S.No. 202/4, పూరా య. 2-16 ట్లులో దక్షిణం వైపు య. 0-94 ట్లులో ప్లాట్లుగా విభజించబడిన దానిలో ప్లాటు నెం.23రు 210-5 చ॥గ॥లు స్థలంలో ఉత్తరం వైపు 126 చ॥గ॥లు సిమెంట్ రూఫ్ షీట్స్ షెడ్డుకు హద్దులు, కొలతలు.
తూర్పు: 30-3 అడుగులు రోడ్డు, **పడమర:** 30-3 అడుగులు రావాడ సత్యనారాయణ గారి స్థలం, **ఉత్తరం:** 37-9 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 37-3 అడుగుల చొప్పెర్ల కుమారి గారి స్థలం.
ఈ హద్దులు మధ్యస్థమైన 126 చ॥గ॥ల స్థలమున్ను, ఇందలి సిమెంట్ రూఫ్ షీట్స్ షెడ్డు సహా.

DHR విలువ: రూ. 4,00,000/-
అమీనా విలువ: రూ. 12,00,000/-
SRO విలువ: రూ. 3,78,000/-
JDR విలువ: రూ. Nil.
వేలం తేది: 03-12-2025
Further Hearing తేది: 10-12-2025
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

టి.విజయ్‌కుమార్, B.Com., B.L.
DHR తరపు అడ్వకేట్
మండపేట, Cell No. 99491 35866
రామచంద్రపురం,
ది. 14-11-2025.

పి.గన్నవరం: విజయోత్సవంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమా

మోదీ పాలనపై ప్రగాఢ విశ్వాసం

పి.గన్నవరం, రాజోలు, మలికిపురం, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్‌డీఏ విజయం సాధించటం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా, జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పి.గన్నవరం, రాజోలు, మలికిపురం కూడళ్లలో పార్టీ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: కొత్తపేటలో యువమోర్చా నాయకుడు కోటిపల్లి దామోదర్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వెలిచేరు గ్రామానికి చెందిన పల్లికొండ కుమారి(40)ని పాము కరవగా భర్త అన్నవరం చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో ఎల్.జీవరత్నరాజు తెలిపారు.

అదృశ్యమైన బాలిక తిరుపతిలో సురక్షితం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ర్యాలి గ్రామంలో గురువారం అదృశ్యమైన 17 సంవత్సరాల బాలికను పోలీసులు 24 గంటల వ్యవధిలో తిరుపతిలో సురక్షితంగా ఉన్నట్లు గుర్తించి శుక్రవారం ఆమె బంధువులకు అప్పగించారు. తన కుమార్తె ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదంటూ గురువారం ఆమె తల్లి ఆత్రేయపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గాయపరిచిన నిందితుడికి రిమాండ్

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సెప్టెంబరులో ఆత్రేయపురంలో బంధువులైన వేగేశ్న ప్రసాద్‌రాజు, వేగేశ్న గోపిరాజు బాకీ విషయంలో ఘర్షణపడుతుండగా గ్రామస్థుడు గోపిరాజు జోక్యం చేసుకుని ప్రసాదరాజును కొట్టి గాయపర్చారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు గోపిరాజును అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా కొత్తపేట కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

నైతిక విలువలు పెంపొందించాలి

సఖినేటిపల్లి: విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని డీఈవో సలీం బాషా అన్నారు. సఖినేటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంపీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంఈవో కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మలికిపురం: పంచాయతీ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి తక్కువ వేతనాలకే పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న రూర్బన్, గ్రేడ్‌ల వ్యవస్థలో ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు స్థానిక శాఖ నాయకులు విశ్వేశ్వరాయపురంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఎన్.వి.సతీశ్‌కుమార్, ఎం.వి.నాయుడు, కె.శ్రీనివాసరావు, అడ్డాల పెద్దిరాజు, వై.రాజేంద్ర, జి.బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

శిరిగినీడి సేవలు అభినందనీయం

కేకు కోస్తున్న ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసు, నాయకులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు పార్టీకి అందించిన సేవలు అభినందనీయమని ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసు అన్నారు. శిరిగినీడి పుట్టినరోజు వేడుకను శుక్రవారం స్థానిక చౌరస్తాలో నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు, నాయకులు కొర్లపాటి గోపి, దాసరి వీరవెంకటసత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ, సుంకర బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు, చిత్రంలో ఎమ్మెల్యే గిడ్డి తదితరులు

ఆర్థిక క్రమశిక్షణతోనే కాపుల అభివృద్ధి

అంబాజీపేట, న్యూస్‌టుడే: విద్యతో పాటు ఆర్థిక క్రమశిక్షణతోనే కాపులు అన్నిరంగాల్లోనూ అభివృద్ధివైపు అడుగులు వేయవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, నాయకులు నామన రాంబాబు, ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ అన్నారు. అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అంబాజీపేట కాపు యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాపు సామాజికవర్గ కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. వ్యాఖ్యాతగా రవణం రాము వ్యవహరించారు. సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సామాజికవర్గీయులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కాపు నాయకులు, యువజన సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లెక్కలు తేలాయి.. సాయం రావాలి

న్యూస్‌టుడే, పి.గన్నవరం: మొంథా తుపాను కారణంగా పి.గన్నవరం నియోజకవర్గంలో ఖరీఫ్ వరిచేలకు తీవ్రనష్టం వాటిల్లింది. 33 శాతం మించి నష్టపోయిన పంటను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయాధికారులు వివరాలు నమోదు చేశారు. పి.గన్నవరం, అంబాజీపేట, అయినవల్లి, మామిడికుదురు మండలాల్లో 20,054 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. 4,394.14 ఎకరాల్లో పంట దెబ్బతినగా 3,915 మంది రైతులు నష్టపోయారు. ఎకరాకు ప్రభుత్వం రూ.10 వేలు చొప్పున పెట్టుబడి రాయితీ చెల్లిస్తుంది.

వివరాలు ఇలా.. (ఎకరాల్లో..)

మండలం	ఆయకట్టు	పాడైంది	నష్టపోయిన రైతులు	పెట్టుబడి రాయితీ (రూ.లలో)
పి.గన్నవరం	6,190	1,235	1,131	1,23,56,470
అంబాజీపేట	3,063	309.80	346	30,98,039
మామిడికుదురు	2,707	487.54	351	48,75,354
అయినవిల్లి	8,093	2361.80	2,087	2,36,18,000

పి.గన్నవరంలో నేలనంటిన వరిచేను

పెట్టుబడి రాయితీ వర్తింపు

నష్టపోయిన వరిపంట వివరాలను రైతువారీగా నమోదు చేసి ప్రభుత్వానికి పంపాం. నియోజకవర్గం మొత్తం మీద రూ.4.39 కోట్ల మేర పెట్టుబడి రాయితీ వస్తుంది.

- సీహెచ్‌డీ విజయకుమార్, ఏడీఏ

శ్రీ కోనసీమ క్షత్రియ సేవా సమితి
అమలాపురం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆహ్వానం
ది.16-11-2025 ఆదివారం ఉదయం
మన క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో...
కార్తీక సమారాధన
శ్రీ భూపతిరాజు సుబ్బరాజు కళ్యాణ మండపం, NH-216,
కాలేజ్ రోడ్, అమలాపురం నందు నిర్వహించబడుచున్నది.
కావున క్షత్రియ సోదర, సోదరీమణులు విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.
ఇట్లు...
శ్రీ కోనసీమ క్షత్రియ సేవా సమితి, అమలాపురం
అధ్యక్షులు, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు
ఫోన్: 08856-235444, Cell: 98495 33040

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

శబరిమల యాత్రకు స్వాములు

పల్లవారిపాలెం నుంచి శబరిమలకు బయలుదేరిన స్వాములు

ముమ్మిడివరం, కాట్రేనికోన: అయ్యప్ప స్వామి మాలధారులు శుక్రవారం శబరిమల యాత్రకు బయలుదేరారు. మండలంలోని పలు శివాలయాల వద్ద స్వాముల ఇరుముళ్లు కట్టే క్రతువు నిర్వహించారు. ● నడవపల్లిలోని ఉమారామలింగేశ్వరాలయంలో 41 రోజుల మండల కాలం దీక్ష పూర్తిచేసిన 80 మంది అయ్యప్పస్వామి మాలధారులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 32, వంకాయలు నలుపు - 70, వంకాయలు తెలుపు - 50, బెండకాయలు - 54, పచ్చిమిర్చి - 38, కాకరకాయ - 42, బీరకాయలు - 58, క్యాబేజీ - 34, క్యారెట్ - 60, దొండకాయలు - 58, బంగాళదుంపలు - 25, ఉల్లిపాయలు - 26, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 35, చిక్కుడుకాయలు -100, చేమదుంపలు - 43, కంద - 55, బీట్రూట్ - 52, కీరదోసకాయలు - 39, అల్లం - 82, క్యాప్సికం -90, చిలకడదుంపలు - 50, గుమ్మడి -30, ముల్లంగి -45, ఉసిరి -80, నిమ్మకాయలు -30. ● ఒక్కొక్కటి చొప్పున: అనబకాయ -30, పొట్లకాయ -25, అరటికాయ -6, ఆకుకూరలు కట్ట -10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25.

మేమున్నాం.. మీకు తోడుగా

తీగలు సరిచేశారు

సమస్య: కందికుప్పలోని గరువుపేటలో రోడ్డుపక్కన విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా తీగలను సరిచేయాలి. **- గెద్దాడ సునీల్, స్థానికుడు**

పరిష్కారం: ఈ సమస్యను తహసీల్దార్ రవికిరణ్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి, తీగలను సరిచేయించారు.

బ్లీచింగ్ చల్లించారు

సమస్య: కాట్రేనికోనలోని రామస్వామితోటలో ఇటీవల వర్షాల కారణంగా దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. బ్లీచింగ్ చల్లించేలా చర్యలు తీసుకోవాలి. **- స్థానికులు**

పరిష్కారం: సమస్యను సర్పంచి గంటి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందితో గ్రామంలో బ్లీచింగ్ చల్లించారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సర్వీసులు పెంచక.. ఇక్కట్లు తప్పక

అమలాపురం ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల పాట్లు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం స్త్రీశక్తి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చినప్పటి నుంచి ఆర్టీసీ బస్టాండ్లు కళకళలాడుతున్నాయి. దూర ప్రాంతాలతోపాటు గ్రామీణ సర్వీసుల్లోనూ మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. అందుకు తగ్గట్టు బస్సు సర్వీసులను పెంచకపోవడంతో మహిళలతోపాటు సాధారణ ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. జిల్లా కేంద్రమైన అమలాపురం ఆర్టీసీ బస్టాండులో ఎటుచూసినా ప్రయాణికుల పడిగాపులు కనిపిస్తున్నాయి.

బస్టాండులో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

గంటల తరబడి నిరీక్షణ..

అమలాపురం ఆర్టీసీ బస్టాండుకు గతంలో కూడా రద్దీ ఎక్కువగానే ఉండేది. స్త్రీ శక్తి పథకం అమల్లోకి రాగానే అది మరింత పెరిగింది. ప్రధానంగా అమలాపురం నుంచి కాకినాడ, రాజమహేంద్రవరం, నరసాపురం, భీమవరం సర్వీసుల్లో ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయ్యింది. గతంలో ఉండే రెగ్యులర్ సర్వీసుల్లోనే స్త్రీ శక్తికి బస్సులను కేటాయించడం, కొత్తగా బస్సులు కేటాయించకపోవడంతో సమస్యలు తప్పడం లేదు. కార్తిక మాసం కావడంతో ఆలయాలకు వెళ్లే మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా అధికంగానే ఉంది.

సమన్వయంతో సాగాలి..

ప్రస్తుతం బస్టాండులో రద్దీ ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులు సంఖ్య పెరుగుతోంది. ప్రయాణికులు సమన్వయంతో ముందుకు సాగితే ఇబ్బందులు లేకుండా ప్రయాణాలు సాగించవచ్చు. అమలాపురం డిపో గతం కంటే ఓఆర్ పెరిగింది. ఇప్పుడు 80 శాతం అక్యూపెన్సీ రేటు ఉంది.

- వై.కుమార్, ఇన్‌ఛార్జి డిపో మేనేజర్

అమలాపురం ఆర్టీసీ బస్టాండులో మొత్తం బస్సులు : 130	స్త్రీ శక్తి పథకానికి కేటాయించినవి: 61	రోజువారీ ప్రయాణికులు: 43 వేలు	స్త్రీ శక్తి పథకంలో రోజువారీ ప్రయాణించే వారి సంఖ్య: 27 వేలు	ఆగస్టు 15 నుంచి ఇప్పటి వరకు మహిళా ప్రయాణికుల సంఖ్య: 18 లక్షలు	ప్రభుత్వం నుంచి డిపోనకు రావాల్సిన ఆదాయం : రూ.6.88 కోట్లు

కమిషనర్‌గా మల్లికార్జునరావు

యానాం, న్యూస్‌టుడే: యానాం పురపాలకసంఘం నూతన కమిషనర్‌గా ప్రభుత్వ ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ అద్దంకి మల్లికార్జునరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ అరుల్‌ప్రకాశం అవినీతి ఆరోపణలతో గతేడాది జనవరిలో సస్పెండ్ కావడంతో కార్యాలయం సూపరింటెండెంట్ ఖండవిల్లి రామకృష్ణ కమిషనర్‌గా వ్యవహరించారు. ఆయనకు పుదుచ్చేరి బదిలీ కాగా గత కొంతకాలం నుంచి పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎస్ఐఆర్ ఇతర ఎన్నికల విధుల్లో తీరిక లేకుండా ఉంటున్నందున పుదుచ్చేరి ఉన్నతాధికారులు మల్లికార్జునరావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయనకు మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ పెందెం సూర్యప్రకాష్, ఆరోగ్యశాఖ డీడీ రవిశంకర్ తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

మహిళల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి 133 ఫిర్యాదులు, అర్జీలను శుక్రవారం స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అధికారులు జవాబుదారిగా ఉండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

అభాగ్యులకు అండగా 'మనోబంధు'

అమలాపురం కలెక్టరేట్, అమలాపురం పట్టణం: అభాగ్యులకు అండగా మనోబంధు, రెడ్‌క్రాస్ సంస్థల ఆధ్యర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా రహదారుల వెంట మతిస్థిమితం లేని అనాథలను గుర్తించి ఈ సంస్థల వారు అండగా నిలుస్తారన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు. ● మతిస్థిమితంలేని వ్యక్తులను విశాఖపట్నంలోని మానసిక రోగుల ఆసుపత్రికి తరలిస్తామని మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు ఎల్.బాలసురేష్, ఎన్.ఫణిశ్రీ, నారాయణరావులు తెలిపారు. అమలాపురంలో ఎస్పీ రాహుల్‌మీనా దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

గోడపత్రికను అవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

అల్లవరం, ముమ్మిడివరం, అమలాపురం పట్టణం, ఐ.పోలవరం, ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. అల్లవరం శాఖా గ్రంథాలయంలో ఎంపీపీ శేషారావు, తహసీల్దార్ నరసింహారావు మాట్లాడుతూ అందరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ● ముమ్మిడివరంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వీరాస్వామినాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ● అమలాపురం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో, ఐ.పోలవరంలో ప్రజ్ఞాసాహితికి చెందిన మానవవాద గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు.

అల్లవరం: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ శేషారావు

అమలాపురం గ్రంథాలయంలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ సత్యనాగేంద్రమణి, వర్మ

భక్తిశ్రద్ధలతో దీపోత్సవం

చినగాడవిల్లి సీతారామ స్వామి ఆలయంలో శుక్రవారం దీపోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పెద్దింటి వెంకట రామకృష్ణాచార్యులు, కాశీ విశ్వనాథశర్మల ఆధ్వర్యంలో గ్రామస్థులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. శివలింగం, స్వస్తిక్ ఆకారాల్లో అలంకరించిన దీపాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

న్యాయ విజ్ఞాన సదస్సు

ముమ్మిడివరం: రాజ్యాంగంలో పొందుపర్చిన బాలల హక్కుల పరిరక్షణకు అంతా కృషి చేయాలని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. మండలంలోని అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. 14 ఏళ్లలోపు చిన్నారులకు విద్యా హక్కు చట్టం ప్రకారం నిర్బంధ విద్య అమలుచేయాలని, ప్రతి చిన్నారీ పాఠశాలలోనే ఉండాలని అన్నారు. పరిశ్రమలు, ఇతర ప్రదేశాల్లో పని చేస్తే బాల కార్మిక చట్టం ప్రకారం యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం

న్యూస్‌టుడే, బృందం: భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ● అమలాపురం పట్టణంలోని నెహ్రూ వీధిలో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక మహాత్మాగాంధీ పాఠశాలలో బాల్యవివాహాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ● సాకుర్రుగరువు మండలపరిషత్తు ప్రాథమిక పాఠశాలలో వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ● ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు నివాళులర్పించారు. ● యానాంలోని ఓల్డేజ్ హోంలో చిన్నారుల ఆనంద నిలయంలో బాలలకు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మిఠాయిలు పంపిణీ చేశారు. పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ బృందం 216 జాతీయ రహదారి, ఫెర్రీరోడ్డులోని నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వాగ్దేవి పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు

రీజెన్సీ పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు..

ముమ్మిడివరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో..

అమలాపురం ప్రభుత్వ పాఠశాలలో నివాళి అర్పిస్తూ..

తూడు తొలగదు.. మురుగు పారదు

కూనవరం, గోపవరం తదితర గ్రామాల్లోని పొలాల ముంపునీటిని మోసుకునిపోయే కుంది కోడు డ్రెయిన్ పూడికలతో నిండిపోయింది. తూడు, గుర్రపుడెక్క, పిచ్చిగడ్డి పెరిగి కాలువ పూడుకుపోయింది. దీంతో సమీప పొలాల రైతులు తొలకరి పంటకు దూరమయ్యారు. అధికారులు స్పందించి డ్రెయిన్‌ను ఆధునికీకరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

వైద్యాలయానికి రక్షణ కరవు

గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు రక్షణ కరవవుతోంది. మొల్లేటిమొగలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనం తలుపులు, కిటికీలను కొందరు ఆకతాయిలు పగులకొట్టారు. కొన్ని తలుపులు చెదపట్టి పాడవుతున్నాయి. ఈ పరిసరాల్లో మద్యం సీసాలను పగులగొట్టారు. దీనిపై డా.నీలిమను వివరణ కోరగా ఆకతాయిలపై పోలీసులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

తీగలకు అల్లుకున్న ప్రమాదం

అమలాపురం-చల్లపల్లి రహదారిలో పలుచోట్ల విద్యుత్తు స్తంభాలకు పిచ్చి పాదులు అల్లుకున్నాయి. గోపవరం గ్రామ వద్ద రహదారి చెంతన తీగలకు ఇలా అల్లుకుని ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మంచు, వర్షాలు పడుతుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై శాఖ ఏఈ శ్రీహరిని అడుగగా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

మధ్యలో గుంత.. ప్రమాదాలతో చింత

మహిపాలచెరువు-పల్లంకుర్రు ఆర్‌అండ్‌బీ మండల ప్రధాన రోడ్డు పరిధిలో సావరం-కాట్రేనికోన మధ్యలో రహదారి గుంతలమయంగా మారింది. దీంతో ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తెదేపా హయాంలో నిర్మించిన ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయంపై హర్షం

గడియార స్తంభం కూడలిలో నినాదాలు చేస్తున్న నాయకులు

అమలాపురం పట్టణం: దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రధాని నరేంద్రమోదీ పాలన చేస్తున్నారని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.పవన్‌కుమార్ అన్నారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయంపై పట్టణంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు శుక్రవారం నిర్వహించారు. అయ్యల భాష, బొంతు శివాజీ, అరిగెల నాని, మోకా ఆదిలక్ష్మి, తేజ పాల్గొన్నారు.

ELIM COLLEGE OF EDUCATION, JANAKIPETA, AMALAPURAM 533201, AMALAPURAM (M), Dr BR Ambedkar Konaseema Dt.

Admission Notification for B.Ed Spot and Management 2025-26

Eligibility : Any Bachelor's Degree with 50% Marks for OC and 40% Marks for BC, SC, and ST in Aggregate, with or without EDCET- 2025.

Total intake : 50 + 5 (EWS).

CAT A Vacancy Seats : 17+3 EWS CAT B Vacancy Seats : 12

Registration Fee : 200/- College Status : Non-Minority.

Applications are invited and attend along with originals on or before 16-11-2025.

Contact : 9396753334,9963718899

Date :14-11-2025 Secretary & Correspondent

సేవా కార్యక్రమాలు అభినందనీయం

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ పుట్టినరోజు సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అమలాపురంలోని శ్రీనిధి ఆసుపత్రి, కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో ... అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పదార్థాల పంపిణీ, 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు, బాలికలకు సైకిళ్లు, చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు పాల్గొన్నారు. తెదేపా, జనసేన పార్టీ, భాజపా నాయకులు పాల్గొన్నారు.

సైకిళ్లు అందిస్తున్న తెదేపా రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి సాయిరామ్, రమణబాబు

ఘనంగా సహకార వారోత్సవాలు

కాట్రేనికోన: అఖిల భారత 72వ సహకార వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కందికుప్ప, కాట్రేనికోన సహా వివిధ పీఏసీఎస్‌లలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాట్రేనికోనలో సొసైటీ ఛైర్మన్ పెసింగి రంగారావు వర్మ, కందికుప్పలో నూకల వీవీఎస్ ప్రసాద్ సహకార పతాకం ఆవిష్కరించారు. వీరబాబు, శివకుమార్, రామచంద్రరావు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కందికుప్పలో సహకార పతాకం ఆవిష్కరణ

17 నుంచి మత్స్యకారులకు ఆటల పోటీలు

యానాం, న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబరు 21న జరుపనున్న నేపథ్యంలో సోమవారం నుంచి యానాంలో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మత్స్యశాఖ ఏడీ దడాల గొంతెయ్య తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, ఈత పోటీలు, 19న ముగ్గులు, మ్యూజికల్ ఛైర్ పోటీలను బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు.

బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీని ఉపయోగించుకోవాలి

అమలాపురం పట్టణం: బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ద్వారా అందిస్తున్న పథకాలను ఆ సామాజికవర్గం వారు సద్వినియోగం చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎ.నారాయణమూర్తి అన్నారు. పట్టణంలో సంస్థ మేనేజర్ సూర్యభాస్కర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ... నారాయణమూర్తిని మాచిరాజు రవికుమార్, కొత్తూరు శ్రీను, గొర్తి పవన్ తదితరులు సత్కరించారు.

ఆలయానికి లాకరు బహూకరణ

ఐ.పోలవరం: ఐ.పోలవరం మండలంలోని మురమళ్ల, పశువుల్లంక గ్రామాల గ్రామదేవత అమ్మవారి ఆలయానికి మురమళ్లకు చెందిన భక్తులు దంగేటి వెంకటకృష్ణ శుక్రవారం లాకరును బహూకరించారు. అమ్మవారికి చెందిన విలువైన ఆభరణాలు భద్రత పర్చుకోవడానికి వెసులుబాటు కోసం ఈ లాకరును తయారు చేయించానన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధి డి.బాబి, వీరేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ జె.భీమరాజు, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు తోడ్పాటు

అల్లవరం: జిల్లాలో పాడిపరిశ్రమకు తోడ్పాటు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. పాడి రైతులకు రాయితీపై పశుదాణా అందించేందుకు కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ఉన్న 54 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పశు దాణాను రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.1250 ఉన్న 50 కిలోల బస్తాను పీఏసీఎస్‌లలో రూ.1020లకే అందిస్తారని తెలిపారు.

ఫ్రెంచి భాషపై శిక్షణ తరగతులు

యానాం, న్యూస్‌టుడే: ఫ్రెంచి భాష, సంస్కృతి పట్ల ఆసక్తి పెంచడం కోసం శిక్షణ తరగతుల్ని యానాంలోని రీజెన్సీ పబ్లిక్ స్కూల్, రాజీవ్‌గాంధీ హైస్కూళ్లలో ప్రారంభించామని డాక్టర్ సతీష్ నల్లం, పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. యానాంలో ప్రారంభించిన ఫ్రెంచి చలన చిత్రోత్సవంలో వారు మాట్లాడుతూ ఫ్రెంచి సంస్కృతిలోని విలువలు తెలుసుకోవడానికి ఈ ఉత్సవం ఉపకరిస్తుందన్నారు. 20 నిముషాల నిడివి గల 'క్రిబి ఇమాంజ్ సలాడ్' చిత్రాన్ని తొలిరోజు ప్రదర్శించారు. ఎస్పీ వరదరాజన్, షెవలియర్ అవార్డు గ్రహీత డా.ఎన్. వెంకటరామయ్య, సాధనాల బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఫ్రాన్సు రాయబారి థియెరీ మేథూ స్థానిక రోమన్ కేథలిక్ చర్చిని, మెట్టకూరు మార్గంలోని ఫ్రెంచి సమాధులను సందర్శించారు. యానాం తదితర ప్రాంతాలలో నివశిస్తున్న ఫ్రెంచి పౌరులతో జీవీఎస్ రెసిడెన్సీలో సమవేశమయ్యారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మొక్కలు నాటారు.

విద్యుత్తు కనెక్షన్ల జారీలో పారదర్శకత

అమలాపురం గ్రామీణం: విద్యుత్తు కనెక్షన్ల జారీకి ఏపీఈపీడీసీఎల్ కొత్త విధానాలను తీసుకురావడంతోపాటు పాదర్శకతకు పెద్దపీట వేస్తోందని ఎస్ఈ బి.రాజేశ్వరి తెలిపారు. అమలాపురంలోని విద్యుత్తు శాఖ ఎస్ఈ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వేగవంతంగా విద్యుత్తు సేవలను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈజ్ ఆఫ్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా కనెక్షన్ల ప్రక్రియ సులభతరం చేయనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యకర జీవనశైలితో మధుమేహ నియంత్రణ

ముమ్మిడివరం, అమలాపురం గ్రామీణం, యానాం, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యకర జీవనశైలితో మధుమేహ వ్యాప్తిని అరికట్టవచ్చుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర సూచించారు. ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరం ఎయిమ్స్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2025 సంవత్సరానికి 'డయాబెటిస్ అండ్ వెల్-బీయింగ్' థీమ్‌ను నిర్ధారించారన్నారు. బరువు నియంత్రణ, రోజువారీ వ్యాయామం, మందుల వాడకంలో సమయపాలన మధుమేహ నియంత్రణలో కీలక భూమిక పోషిస్తాయన్నారు. 200 మందికి చక్కెర, రక్తపోటు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. డా.సుమలత, పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు. ● నిత్యం వ్యాయామం చేయడంతో ఆరోగ్యాన్ని పొందవచ్చని, మధుమేహం రాకుండా కాపాడుకోవచ్చని జిప్మర్ ప్రధాన వైద్యాధికారి ఆనందరాజు, వైద్యులు గాయత్రి, వి.తేజస్వి శుభశ్రీ, ప్రజాన్, మాధురి, మహాలక్ష్మి వైద్య బృందం వివరించింది. జిప్మర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ● మధుమేహ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య సూచించారు. కామనగరువు కిమ్స్ వైద్య కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డీఎంహెచ్‌వో దుర్గారావు దొర

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమలాపురం బ్రాంచ్

డో.నెం. 3-2-6, బ్యాంక్‌స్ట్రీట్, కె.అగ్రహారం, అమలాపురం

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారు తమ బంగారు వస్తువులు హామీపై తీసుకొని అప్పును తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినసూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం తేది: 05-12-2025 శుక్రవారం మధ్యాహ్నం 3 గం.లకు బ్యాంక్ ఆవరణలో వేలం వేయబడును.

క్ర. నెం.	అకౌంట్ నెంబర్	ఖాతాదారుని పేరు చిరునామా	లోన్ అమౌంట్	బంగారం స్థూల బరువు
1	562277610010388	సుంకర SVV సత్యనారాయణ, S/o సుంకర వెంకటేశ్వరరావు 10-1-99, రామాలయం దగ్గర, కల్వకోలను వీధి, అమలాపురం	4,72,000/-	89.700 గ్రా॥
2	562277610010376	మద్దిపర్తి వీరవెంకట సత్యనారాయణ, S/o సత్యనారాయణ, 5-4-60/A, సూర్యనగర్, దొమ్మేటివారి వీధి, అమలాపురం	94,000/-	16.400 గ్రా॥

షరతులు : (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5000/- ధరావతు సొమ్ము డి.డి. ద్వారా గాని, బ్యాంకర్ చెక్కు ద్వారా గాని చెల్లించి వేలంలో పాల్గొనవలెను. (2) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంక్ పంపిన నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల వారికి మరియు ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖంగా చివరిగా తెలియజేయడమైనదిగా భావించవలెను. (3) ఏ విధమైన కారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారము కలదు. (4) అధిక మొత్తంలో పాడిన పాటదారుడు వెంటనే డబ్బు చెల్లించి వస్తువులను పొందవలెను (5) ఆభరణముల బరువునకు, నాణ్యతకు బ్యాంక్ వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

ప్రదేశం: అమలాపురం, తేది: 14-11-2025 సం/- సీనియర్ బ్రాంచి మేనేజర్

శ్రీ కోనసీమ క్షత్రియ సేవా సమితి

అమలాపురం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆహ్వానం

ది.16-11-2025 ఆదివారం ఉదయం

మన క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో...

కార్తీక సమారాధన

శ్రీ భూపతిరాజు సుబ్బరాజు కళ్యాణ మండపం, NH-216, కాలేజ్ రోడ్, అమలాపురం నందు నిర్వహించబడుచున్నది.

కావున క్షత్రియ సోదర, సోదరీమణులు విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు...

శ్రీ కోనసీమ క్షత్రియ సేవా సమితి, అమలాపురం

అధ్యక్షులు, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు

ఫోన్: 08856-235444, Cell: 98495 33040

మండపేట
• మండపేట • రామచంద్రపురం

బైపాస్‌కు భూములిచ్చిన రైతులు పత్రాలు అందజేయండి

మలికిపురం, న్యూస్‌టుడే: దిండి-నరసాపురం మధ్య నిర్మించనున్న 216 జాతీయ రహదారి(బైపాస్ రోడ్డు) నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించనుందని, అందువల్ల సంబంధిత భూమి పత్రాలను వెంటనే ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని అమలాపురం ఆర్డీవో కె.మాధవి విజ్ఞప్తి చేశారు. గుడిమెళ్లంక పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దిండి చెక్‌పోస్టు నుంచి దిండి, గుడిమెళ్లంక, రామరాజులంక, మలికిపురం మీదుగా టేకిశెట్టిపాలెం, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి, గుడిమూల మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణం కానుంది. తహసీల్దారు టి.శ్రీనివాసరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధివినాయకస్వామి ఆలయంలో అన్నదాన ట్రస్ట్‌కు రామచంద్రపురం మండలం ద్రాక్షారామకు చెందిన పెండ్యాల వెంకటసత్యరమణమూర్తి రూ.1,00,116 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆయనకు ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని ఆలయ అర్చకుడు బహూకరించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న అర్చకుడు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228

దీపాలు వెలిగాయి..

స్పందనకు వందనం

సమస్య: ద్వారపూడి ఇందిరమ్మకాలనీలో వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి వేళల్లో చీకటిలో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – కె.కృష్ణమోహన్, ద్వారపూడి

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి దీపాలకు మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, ద్వారపూడి

రాయవరం మఠంవీధిలో దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి పి.వెంకటరత్నం దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై కార్యదర్శి స్పందించి సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, రాయవరం

పార్టీ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలి

మండపేట, న్యూస్‌టుడే: కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. రాయవరం, కపిలేశ్వరపురం మండలాల గ్రామ కమిటీలు, క్లస్టర్ యూనిట్లు, బూత్ ఇన్‌ఛార్జుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేయగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అవినీతికి పాల్పడకుండా, అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేస్తామంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

ఆర్థిక క్రమశిక్షణతోనే కాపుల అభివృద్ధి

అంబాజీపేట: విద్యతో పాటు ఆర్థిక క్రమశిక్షణతోనే కాపులు అన్నిరంగాల్లోనూ అభివృద్ధివైపు అడుగులు వేయవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, నాయకులు నామన రాంబాబు, ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ అన్నారు. అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అంబాజీపేట కాపు యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాపు సామాజికవర్గ కార్తిక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. వ్యాఖ్యాతగా రవణం రాము వ్యవహరించారు. సినీ సంగీతవిభావరి ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సామాజికవర్గీయులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, కాపు నాయకులు వంటెద్దు వెంకన్ననాయుడు, ఆర్‌డీఎక్స్ ప్రసాద్, అరిగెల సూరిబాబు, మహిపాల తాతాజీ, సుంకర బాలాజీ, నల్లా పవన్, మౌళి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కాపు యువజన సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలమా.. అయితే కొట్టేద్దాం!

ఆక్రమణల్లో విలువైన భూములు ● స్వాధీనానికి నోటీసులు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణాల్లోని పలు విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి. గతంలో వృథాగా వదిలేసిన ఖాళీ స్థలాల విలువ ప్రస్తుతం రూ.కోట్లకు చేరుకున్నాయి. దీంతో వాటిని చేజిక్కించుకోవాలని అక్రమార్కులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తెదేపా సభ్యుడు కొన్ని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలో ఉన్నాయని, వాటిని ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. కొన్ని స్థలాల లీజు గడువు ముగిసినా కొనసాగుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చినా అధికారుల నుంచి స్పందన కరవైంది. ధర్మగుండం చెరువుగట్టు, రావుల చెరువుగట్టు ఆక్రమణల్లో చిక్కుకున్నాయని కొందరు అధికారులకు వివరించారు. పురపాలక సంఘం పరంగా గుర్తించిన ప్రభుత్వ ఖాళీ స్థలాలు 67 ఉండగా వీటిలో చాలా వరకు ప్రహరీ లేనివే ఉన్నాయి.

మండపేటలో.. పట్టణంలోని కమ్మసంఘం ఎదురుగా రెవెన్యూ శాఖకు చెందిన 10 సెంట్ల స్థలం దశాబ్దాల క్రితమే ఆక్రమణకు గురయింది. అప్పట్లో బస్‌షెల్టర్ నిర్మించాలనుకున్నా రాజకీయ ఒత్తిడి కారణంగా సాధ్యంకాలేదు. ఇటీవలే కొందరు దాతల సహకారంతో ఆక్రమిత స్థలం పక్కనే బస్టాప్ నిర్మాణం చేపట్టారు. స్థలాభావంతో పంటకాలువపై నిర్మించాల్సి వస్తోంది. రాజరత్న కూడలిలో ఆంజనేయస్వామి ఆలయం వెనుక స్థలం కూడా ఆక్రమణకు గురైందని స్థానికులు చెబుతున్నారు. కొన్ని స్థలాలకు నకిలీ పట్టాలు సృష్టించినట్లు తెలుస్తోంది.

మండపేటలో ఆక్రమిత స్థలంలో నిర్మించిన కట్టడం

రామచంద్రపురంలో 227 మందికి నోటీసులు..

రామచంద్రపురం: పట్టణంలో భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకుని, మరింత స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మించుకోవడంతో పాటు అనుమతుల్లేకుండా భవనాలు నిర్మించినట్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అధికారులు గుర్తించారు. ఈ మేరకు మొత్తం 227 మందికి నోటీసులు జారీ చేశారు. వీటిలో 21 మంది యజమానులు పురపాలక సంఘం నుంచి ప్లాన్‌లు లేకుండానే కట్టడాలు నిర్మించారు. వారందరికీ నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవలే కాకినాడ రోడ్డులో ఏర్పాటుచేసిన ఓ అక్రమ లేఔట్‌లో హద్దురాళ్లను తొలగించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారి శేషగిరిని వివరణ కోరగా బీపీఎస్ కొత్త నిబంధనల ప్రకారం ఆక్రమణలు, అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు జారీచేసిన తర్వాత ఆయా నిర్మాణాలను కూలదోయవచ్చని వివరించారు. భవనాన్ని నిర్మించి బీపీఎస్ చేయించకపోతే ఎగువ అంతస్తుల నిర్మాణానికి అనుమతులిచ్చేది లేదన్నారు.

వెంటనే పరిశీలిస్తాం.. మండపేటలో ఆక్రమణలకు గురైన స్థలాలపై దృష్టి సారిస్తాం. వాటి రికార్డులు పరిశీలించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటాం.

– టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ

నేడు

మండపేట, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేస్తామన్నారు.

వెదురుపాకలో సత్య వ్రతాలు

రాయవరం: వెదురుపాక గీతాజ్ఞాన మందిరంలో శనివారం సత్యదేవుని సామూహిక వ్రతాలకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు సత్తి రామకృష్ణారెడ్డి తెలిపారు. కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక రమా సహిత వీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో వ్రతాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం వన సమారాధన జరుగుతుందన్నారు.

రేపు శివపంచాక్షరీ అక్షర గ్రంథ ప్రతిష్ఠ

అంగర: శివుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఒకే గర్భాలయంలో కొలువై ఉన్న క్షేత్రంగా గుర్తింపు పొందిన ఉమారామలింగేశ్వర, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా ఈనెల 16న శివ పంచాక్షరీ అక్షర గ్రంథ ప్రతిష్ఠ నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ అర్చకులు కొమాళ్లపల్లి సత్యసుబ్రహ్మణ్యం, శ్రీకంఠం మల్లేశ్వరపు శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, సువాసినులతో కుంకుమార్చన, రుద్రహోమం, జ్యోతిర్లింగార్చన, గ్రంథ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిపిస్తామన్నారు. అనంతరం ఈనెల 18న ఆలయంలోని ఉసిరిచెట్టు వద్ద వనసమారాధన ఏర్పాటుచేసినట్లు వివరించారు.

అభాగ్యులకు అండగా మనోబంధు

అమలాపురం కలెక్టరేట్, అమలాపురం పట్టణం: అభాగ్యులకు అండగా మనోబంధు, రెడ్‌క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా రహదారుల వెంట మతిస్థిమితం లేని అనాథలను గుర్తించి ఆ సంస్థ వారు అండగా నిలుస్తున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు. ● మతిస్థిమితంలేని వ్యక్తులను విశాఖపట్నంలోని మానసిక రోగుల ఆసుపత్రికి తరలిస్తామని మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు ఎల్.బాలసురేష్, ఎస్.వజ్రక్షి, నారాయణరావులు తెలిపారు. అమలాపురంలో ఎస్పీ రాహుల్‌మీనా దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

గురజాడ కవితా పురస్కారానికి అయిదుగురి ఎంపిక

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కవితల పోటీలో ఉత్తమ కవితా పురస్కారానికి అయిదుగురు కవులను ఎంపికచేసినట్లు గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాశ్ తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన సుమారు 190 కవితలలో సీతారామరాజు(కాకినాడ), గంగవరపు సునీత(చిలకలూరిపేట), మహమ్మద్ అఫ్సర వలీషా(కోనసీమ, ద్వారపూడి), ఇనపకుర్తి చినసత్యనారాయణ(విజయనగరం), చల్లపిళ్ల శ్యామల(విజయనగరం) ఎంపికయ్యారన్నారు. ఈ నెల 30న జరిగే గురజాడ విశిష్ట పురస్కార మహోత్సవంలో వీరిని సత్కరిస్తామన్నారు.

చాచా నెహ్రూకు ఘన నివాళి

వల్లూరు మండల పరిషత్ పాఠశాలలో నెహ్రూ చిత్రాలతో విద్యార్థుల సందడి

రామచంద్రపురం, మండపేట, మండపేట గ్రామీణం, ద్రాక్షారామ, పామర్రు, అంగర, న్యూస్‌టుడే: చాచానెహ్రూ జయంతి సందర్భంగా మండపేట, రామచంద్రపురం పట్టణాలతో పాటు నియోజకవర్గాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పండిత్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కపిలేశ్వరపురం సర్వారాయ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థులు తాము తినే తినుబండారాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఆంగ్ల అక్షరాల ఆకారంలో బిస్కెట్లు, చాక్లెట్లు, ఇతర చిరుతిళ్లను పేర్చి ఆకట్టుకున్నారు. రామచంద్రపురం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పిస్తూ పోక్సో, బాలల హక్కులు, చట్టాలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణను చింతపల్లి సూరన్ననగర్ ఉన్నత పాఠశాలలో సత్కరించారు.

● జడ్.మేడపాడు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో చిన్నారులతో కేకు కోయించారు. చిల్డ్రన్స్ డే అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. తాపేశ్వరం చైతన్య పాఠశాలలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో నరేష్, కాళీకృష్ణ, ఉమ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

జడ్.మేడపాడులో బాలలతో అంగన్‌వాడీ కార్యకర్తలు

రైతులకు అండగా డీసీసీబీ పథకాలు

పామర్రు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి, ఆర్థికసాయానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పలు పథకాలను అమలు చేస్తోందని కుందూరు సొసైటీ అధ్యక్షుడు జగతా వెంకటరమణ అన్నారు. డీసీసీబీ పథకాల ప్రచారరథం శుక్రవారం కుందూరులో తిరిగింది. బ్యాంకు అందించే పథకాలను కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, డాక్యుమెంటరీల ద్వారా రైతులకు వివరించారు. బుర్రకథ కళాకారులు డీసీసీబీ ప్రగతిపై హాస్య, చతురోక్తులతో ఆకట్టుకున్నారు.

విద్యుత్తు కనెక్షన్ల జారీలో పారదర్శకత

అమలాపురం గ్రామీణం: విద్యుత్తు కనెక్షన్ల జారీకి ఏపీఈపీడీసీఎల్ కొత్త విధానాలను తీసుకురావడంతో పాటు పారదర్శకతకు పెద్దపీట వేస్తోందని ఎస్ఈ బి.రాజేశ్వరి తెలిపారు. అమలాపురంలోని విద్యుత్తుశాఖ ఎస్ఈ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వేగవంతంగా విద్యుత్తు సేవలను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈజ్ ఆఫ్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా కనెక్షన్ల ప్రక్రియ సులభతరం చేయనున్నట్లు తెలిపారు.

గౌరవవేతన బకాయిలు విడుదల

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాలుగా గత ఏడాదికి సంబంధించి రూ.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ముకరమ్‌హుస్సేన్ అన్నారు. మండలంలోని నగరంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎం.కె.అబ్బాస్, అబ్రార్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారి.. అడుగెలా వేయాలి..?

మండపేట మండలం ద్వారపూడి ఇందిరమ్మకాలనీ అయిదో వీధిలో రహదారుల పరిస్థితి దారుణంగా మారింది. ఎర్ర గ్రావెల్‌తో ఏర్పాటుచేసిన రోడ్లు గుంతలు పడి వర్షపునీరు నిలిచి ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. రహదారి బురదగా మారడంతో వాహన చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ దృష్టికి తీసుకువెళ్లగా రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

పూడిక.. తీసే తీరికలేక..!

రామచంద్రపురం పట్టణంలోని ప్రధాన కాలువల్లో పూడిక పేరుకుపోయింది. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించని కారణంగా మురుగు ప్రవాహానికి ఆటంకాలేర్పడి వార్డుల్లోని చిన్న కాలువల నుంచి పెద్దకాలువలకు వెళ్లే మురుగు స్తంభించి వీధులను ముంచెత్తుతోంది. దీంతో పారిశుద్ధ్య సమస్యలతో పాటు దోమల బెడద తీవ్రంగా మారుతోంది. దీనిపై శానిటరీ తనిఖీదారు డేవిడ్‌రాజును వివరణ కోరగా ప్రధాన కాలువల్లో పూడిక తొలగించే చర్యలు వెంటనే చేపడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, రామచంద్రపురం

భాజపా విజయోత్సవ ర్యాలీ

రామచంద్రపురం, రాయవరం, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో భాజపా ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి ఘన విజయంపై భాజపా నాయకులు శుక్రవారం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ద్రాక్షారామలో రామచంద్రపురం మండల భాజపా అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్, హసనబాద సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకట్రావు, పీపీసీఎస్ సభ్యుడు అల్లం రామకృష్ణ ర్యాలీగా వచ్చి బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. రామచంద్రపురం పట్టణంలో పార్టీ నాయకులు ఇళ్ల వెంకటేశ్వరరావు స్థానికులకు మిఠాయిలు పంచారు. బాణసంచా కాల్చి సంబరాలు చేశారు.

ద్రాక్షారామ: ర్యాలీలో భాజపా నాయకులు, స్థానికులు

రాయవరంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, లొల్ల సర్పంచి చాట్రాతి జానకీరాంబాబు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. ఎస్ఆర్ రహదారిలో జెండా ఎగురవేసి స్థానికులకు మిఠాయి పంచిపెట్టారు. కార్యక్రమంలో చిరట్ల సుబ్బారావు, అంగర జనార్దనస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం

అంగర: మధుమేహంపై కనీస అవగాహనతో మెలగాలని వైద్యాధికారి డా.రత్నకుమారి అన్నారు. శుక్రవారం అంగర పీహెచ్‌సీలో వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధుమేహం లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స, జాగ్రత్తల గురించి వివరించారు. పలు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్ఈవో మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్ఈవో రామారావు, హెల్త్ విజిటర్ మేరీమణి, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగరలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు: ఎంపీ బోస్

పామర్రు: వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయం దారుణమని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ వ్యాఖ్యానించారు. పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానికుల నుంచి సంతకాలు సేకరించారు. కె.గంగవరం మండలం దంగేరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం మాజీ ఎంపీ చింతా అనూరాధ, పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షుడు కె.త్రినాథరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, ఎంపీపీ పంపన నాగమణి, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్, న్యాయవాది రామ్మోహనకుమార్ మృతి

మండపేట, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, న్యాయవాది వేగుళ్ల రామ్మోహన్ కుమార్ (60) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన 1995లో 27వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఆయనకు భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ తదితరులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

ద్విచక్ర వాహనాల దొంగకు 18 నెలల జైలు

రామచంద్రపురం: రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో 2023లో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన పిల్లి సింహాచలం(నాని)కి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నాగేశ్వరరావు నాయక్ తీర్పునిచ్చారని ఎస్ఐ నాగేశ్వరరావు శుక్రవారం చెప్పారు. పలు కేసుల్లో నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి ఆదేశాలతో అతన్ని జైలుకు తరలించామన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

రామచంద్రపురం, మండపేట, ద్రాక్షారామ అంగర: న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎస్ఎస్ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.పూర్ణమ్మ, ఉపాధ్యాయుడు ఎల్.శ్రీనివాస్, ఐఎస్ఎస్‌వీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతికి ఎదగాలని రామచంద్రపురం ఎంఈవో టి.వీరరాఘవరెడ్డి అన్నారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి జి.త్రినాథ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠకులు, పాల్గొన్నారు.

● వీఎస్ఎం కళాశాల ఉపాధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆలీ అన్సారి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి చిట్టూరి రామకృష్ణ, కె.వి.ఎస్.చౌదరి, ఏఎస్.చంద్రావతి, ఎం.నాగజ్యోతి, ఎ.వెంకటలక్ష్మి, ప్రకాష్, విజయలక్ష్మి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● ద్రాక్షారామ శాఖలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామని గ్రంథపాలకుడు ఎం.వి.సూరిబాబు తెలిపారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత అధ్యాపకుడు శివరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం: వీఎస్ఎం కళాశాలలో..

● కపిలేశ్వరపురం మండలం అంగరలో ఎంపీడీవో భానోజీరావు వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం పుస్తక ప్రదర్శన తిలకించారు. కార్యక్రమంలో సర్పంచి సాకా శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, సర్వారాయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్, నెక్కంటి రాంజీ, గ్రంథాలయాధికారి డి.శివకుమారి, చిట్టూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గొంతెండుతోంది.. ఎలా గుటకలేసేది..?

పామర్రు, న్యూస్‌టుడే: దంగేరు శివారు వాసాలరేవు ప్రాంతం గోదావరికి పక్కనే ఉంటుంది. దంగేరు సమగ్ర రక్షితనీటి పథకం నుంచి ఓవర్‌హెడ్ ట్యాంకుకు తాగునీటిని ఎక్కించి ఇంటింటా సరఫరా చేస్తున్నా కుళాయిల నుంచి ధార సరిగా రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. వాసాలరేవు శివారు గ్రామం కావడంతో నీటి ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ట్యాంకు పూర్తిగా నిండదని, నీరు సరిగా రాదని గ్రామస్థులు దోమ ఆదినారాయణ, బలసాడి లక్ష్మణరావు, విశ్వనాథపల్లి రాంబాబు తదితరులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేస్తే నేరుగా వచ్చి ఫిర్యాదుచేస్తే పరిశీలిస్తామని అధికారులు చెప్పారని పేర్కొన్నారు. దీంతో విషయాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. దీనిపై ఎంపీడీవో ఎన్.శ్రీనివాస్‌ను వివరణ కోరగా సమస్యను పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

వాసాలరేవులో అలంకార ప్రాయంగా ట్యాంకు

పదవీ ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు



మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషి అయిన శ్రీ మత్సా నాగబాబు గారు మండపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పదవీ ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ మత్సా నాగబాబు గారు
పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
మండపేట

శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు గారు
MLA, మండపేట
రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్

రవితేజ శానిటరీ & ఎలక్ట్రికల్స్, మండపేట, సెల్: 96188 80444

విద్యా వికాస్ విద్యాసంస్థలు
మండపేట

శ్రీ వైష్ణవి విద్యాసంస్థలు
Ln. కోనే వీర్రాజు, సెల్: 99492 33577
కోనే హనుమంతరావు (చిన్నబాబు), సెల్: 81211 97258, మండపేట

సురేఖ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
P.శ్రీనివాస్, కరస్పాండెంట్ & సెక్రటరి
మండపేట, సెల్: 98669 59172

రవీంద్ర హైస్కూల్
కొత్తపల్లి చిన రామారావు, కరస్పాండెంట్ & H.M.
మడికి, సెల్: 99088 52634

M S రామలక్ష్మి కేటరింగ్
మత్సా శ్రీనివాసు
రావులపేట, మండపేట
సెల్: 96182 00999, 94925 86567

ఆకుల సత్తిబాబు & బ్రదర్స్
మండపేట, సెల్: 97054 89577

నూని సత్తిబాబు (సాయి జిరాక్స్)
మండపేట, సెల్: 94403 33979

మద్దింశెట్టి శ్రీను
మండపేట, సెల్: 81849 03333

యాలి తాతాజి
మండపేట, సెల్: 96524 18668

సాధనాల చక్రపాణి
మాజీ పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు
మండపేట, సెల్: 99088 22444

శ్రీ వాసవి సప్లయిర్స్ (S.V.S)
అద్దేపల్లి రాము, మండపేట, సెల్: 98851 70184

దూలం నాగేశ్వరరావు (కేబుల్ నాగు)
రథం సెంటర్, మండపేట, సెల్: 98493 48182

దొంతంశెట్టి సురేష్
18వ వార్డు TDP ప్రెసిడెంట్
మండపేట, సెల్: 99485 96926

దొంగా శ్రీనివాస్
కోరా V.K.V.భాస్కర్ చౌదరి,
మండపేట

కంకిపాటి చినబాబు
యార్లగడ్డ రాధాకృష్ణ, మండపేట

Ln. అధికారి శ్రీనివాస్
మండపేట, సెల్: 99492 50555

అల్లాడ శ్రీనివాస్
మండపేట, సెల్: 98669 13538

మండా శ్రీనివాస్
మండపేట, సెల్: 99595 69575

గురిమెళ్ళ ఈశ్వరరావు
మాజీ ప్రెసిడెంట్, తాపీమేస్త్రిల సంఘం
మండపేట, సెల్: 99597 10999

నార్కెడిమిల్లి గోవింద్
మండపేట, సెల్: 91600 42222

రెడ్డి దుర్గాప్రసాద్
రావులపేట, మండపేట, సెల్: 75696 66798

దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు, చిత్రంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మనోజ్‌రెడ్డి, తదితరులు

ప్రవచనం చేస్తున్న డాక్టర్ బులుసు అపర్ణ

దీప ప్రభ.. భక్త శోభ

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

అనపర్తి గ్రామీణం, పెదపూడి, న్యూస్‌టుడే: శివకేశవులకు కార్తిక మాసం ఎంతో ప్రీతికరమైనది. ఈ కాలంలో భగవన్నామ స్మరణ చేస్తూ దీపారాధన చేస్తే సమస్త పాపాలు నశించి, అపార పుణ్యఫలం దక్కుతుందని పురాణ వచనం. 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో శుక్రవారం అనపర్తిలోని శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవం కనుల పండువగా సాగింది. దేదీప్య దీపాల వెలుగులో వేద మంత్రాలు, ఓంకార నాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు, తెదేపా యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, సుమేష రెడ్డి దంపతులు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, దివంగత మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి సతీమణి నల్లమిల్లి సత్యవతి, డా.నల్లమిల్లి సనాతనీ, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి ఐ.వి.శ్రీనివాస సుబ్రహ్మణ్యం తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. శంభోశంకర.. హరహర మహదేవ.. అంటూ భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. వేలమంది భక్తులతో ఆ ప్రాంగణం దేదీప్యమానంగా మెరిసిపోయింది.

జ్ఞాపికలు అందుకున్న వారితో ఎమ్మెల్యే నల్లమిల్లి, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి, తెదేపా నాయకుడు మనోజ్‌రెడ్డి, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి ఐవీ శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దీపంతో సర్వ సంపదలు..

శివారాధనతో పొందే ఫలితాలను ప్రముఖ మహిళ ప్రవచన కర్త డా.బులుసు అపర్ణ వివరించారు. భగవంతుని గుణాలను స్మరించడంతో పాటు ఆచరణలో పెట్టాలన్నారు. దీపం పరబ్రహ్మ స్వరూపమని, అజ్ఞానాన్ని దూరం చేస్తుందన్నారు. దీపారాధనతో అన్ని పనులు సుసాధ్యం అవుతాయన్నారు. జ్ఞానానికి, అభివృద్ధికి, ఆనందానికి, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అన్నారు.

జ్ఞాపికల అందజేత..

దీపోత్సవానికి సహకారం అందించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యే నల్లమిల్లి, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి, తెదేపా యువ నాయకుడు మనోజ్‌రెడ్డి జ్ఞాపికలు అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటరెడ్డి, నెక్ జిల్లా ఛైర్మన్ పడాల సుబ్బారెడ్డి, రమాదేవి మల్టీ హాస్పటల్స్ అధినేత్రి డా.రమాదేవి, ఆదిత్యా బిర్లా గ్రాసిం పరిశ్రమ ప్రతినిధి శ్రీనివాస నటరాజన్ జ్ఞాపికలు అందుకున్నారు. అనపర్తి ప్రాంతీయ కోళ్ల రైతుల సంక్షేమ సంఘం, నల్లమిల్లి మూలారెడ్డి కళా పరిషత్, ఆదిత్యా యూనివర్సిటీ, ఆదిత్య విద్యాసంస్థలు, పూజా నువ్వుల నూనె, అమ్మిరెడ్డి ఆయిల్స్, స్వాతీ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సహకరించాయి.

వైదిక నిర్వహణ చేస్తున్న వెంకట ఫణి కుమార్ శర్మ, అర్చక బృందం

గణపతి పూజతో శ్రీకారం..

వైదిక నిర్వాహకులు పులుపుల వెంకట ఫణికుమార శర్మ బృందం ఆధ్వర్యంలో గణపతి పూజతో శ్రీకారం చుట్టారు. అనంతరం అన్నపూర్ణ అష్టోత్తరాన్ని పఠించారు. దీపలక్ష్మి పూజా సంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు వేదపండితులు బ్రహ్మశ్రీ కోట మర్తి హర్షకుమారశర్మ అవధాని బృందం వేదపఠనం చేసింది. ముఖ్య అతిథులకు పండితులు ఆశీర్వచనం అందించారు. వ్యాఖ్యాతగా సుజిత వ్యవహరించారు. పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. ఆరోగ్యశాఖ, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ● జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక పరిజ్ఞానమే గీటురాయి

యువత సాంకేతికతపై పట్టు సాధించాలి

'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు మృత్యుంజయ శాస్త్రి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: 'నేటి యువత కేవలం సిద్ధాంతపరమైన జ్ఞానం(థియరిటికల్ నాలెడ్జ్)కు పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానం (ప్రాక్టికల్ నాలెడ్జ్) పెంచుకోవాలి. కంప్యూటర్ గురించి ఉపాధ్యాయుడు పాఠాన్ని బోధిస్తారు. దాని గురించి చదివితే సరిపోదు. ఏవిధంగా పనిచేస్తుందో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలి. అప్పుడే పోటీ ప్రపంచంలో ముందుకెళ్లగలం' అంటున్నారు హ్యూమనాయిడ్ రోబోల రంగంపై పరిశోధనలు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు నడిమింటి మృత్యుంజయశాస్త్రి. పి.గన్నవరం మండలం ముంగండకు శుక్రవారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు. ఆ వివరాలివీ..

● నాలుగో తరగతి నుంచే ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అలవాటు చేయాలి. అప్పుడే చిట్టిబుర్ర వేగంగా పరుగు తీస్తుంది. బట్టీలకు కాలం చెల్లింది.

● బీటెక్ చదువుతున్న యువత మారుతున్న సాంకేతికతపై అప్‌డేట్ కావాలి. వేసవి సెలవుల్లో హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయాలి. ఆయా కంపెనీలు ధ్రువీకరణపత్రాలు ఇస్తాయి. బీటెక్ పూర్తయ్యేసరికి చక్కటి ఉద్యోగానికి దోహదపడుతుంది. పిల్లల చదువులో తల్లిదండ్రులు క్రియాశీలపాత్ర పోషించాలి.

చరవాణి ఆధీనంలోకి వెళ్లొద్దు

చరవాణి ఆధీనంలోకి మనం వెళ్లకూడదు. అది మన ఆధీనంలో ఉండాలి. మంచిని మాత్రమే స్వీకరించి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి.

విప్లవాత్మక మార్పులు

● సాఫ్ట్‌వేర్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ప్రస్తుతం పైథాన్, ఏఐకు సంబంధించిన కోడింగ్ నడుస్తోంది. మున్ముందు రోబోటిక్ పరిజ్ఞానం మానవ జీవితంలో అంతర్భాగమవుతుంది. ● హైదరాబాద్‌లో మాతోపాటు కొంతమంది ప్రొఫెసర్లు, ఔత్సాహికులు సైన్స్ క్లబ్ ఏర్పాటుచేసి ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రయోగాత్మకంగా ఉచిత శిక్షణ ఇస్తున్నాం.

పరాజయం తాత్కాలికం

ఇటీవల యువత కొందరు ఒత్తిడికి గురై పరాజయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరాజయం తాత్కాలికం. ఎక్కడ వైఫల్యం చెందామో గ్రహించి విజయానికి శ్రమించాలి.

గ్రామం.. వనసమారాధనతో ఏకం

వాడపల్లి గ్రామస్థులంతా కలిసి శుక్రవారం నిర్వహించిన వన సమారాధన ఐక్యతను చాటి ఆకట్టుకుంది. సర్పంచి పోచిరాజు సూర్యకుమారి గ్రామంలోని కోకో తోటలో ఉసిరిచెట్టు వద్ద తులసిధాత్రి పూజలు నిర్వహించారు. పచ్చదనం నిండిన తోటలో ఆటపాటలతో స్థానికులు సందడి చేశారు. వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ ఎన్.సూర్యచక్రధరరావు, కాలుష్య నియంత్రణ మండలి విశ్రాంత ఇంజినీర్ అయ్యగారి సుబ్బారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే

రూ.56.84 కోట్లు జమ

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న పారదర్శక చర్యల వల్ల ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 3,191 మంది రైతుల ఖాతాలకు రూ.56.84 కోట్ల జమ చేసినట్లు జేసీ మేఘస్వరూప్ తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం 4 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించగా శుక్రవారానికి 5,890 కూపన్లు జనరేట్ చేసి 122 కొనుగోలు కేంద్రాల ద్వారా 27,616 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ వరి రకానికి రూ.2,389, గ్రేడ్-ఏ రకానికి రూ.2,369 చొప్పున చెల్లింపులు చేస్తామని పేర్కొన్నారు. గోనెసంచుల వినియోగానికి రూ.4.74, హమాలీ ఛార్జీల కింద ప్రతి క్వింటాకు రూ.22 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ధాన్యాన్ని 17 శాతం తేమస్థాయి వరకు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దీనికి సంబంధించి సందేహాలు, ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ నంబరు 83094 87151కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు.

గాంధీ, చాచాల భేటీ

బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కనిపించిన చిన్నారులు వీరు. ఒకరేమో జవహర్‌లాల్ నెహ్రూ, మరొకరు గాంధీ వేషధారణలతో సందడి చేశారు. ఆత్రేయపురం మండలం ర్యాలీలోని మండల ప్రజాపరిషత్ ప్రధాన పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరి చేతులమీదుగా విద్యా బ్యాంకును సైతం ప్రారంభింపచేశారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

11,401 క్యూసెక్కుల నీటి విడుదల

నిడదవోలు: ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట విజ్జేశ్వరం పశ్చిమ డెల్టా స్కవర్ స్లూయిస్ ఆపరేషన్‌ను గోదావరి హెడ్‌వర్క్స్ అధికారులు శుక్రవారం చేపట్టారు. ఉదయం 8 గంటలకు గోదావరి హెడ్‌వర్క్స్ ఈఈ గంగాముళ్ల శ్రీనివాసురావు గేట్ల స్విచ్ ఆన్ చేసి దిగువకు నీరు విడుదల చేశారు. సుమారుగా 4 మీటర్ల మేర గేట్లు ఎత్తి 11,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి సర్‌ప్లస్ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ కె.ఆనంద్‌బాబు, ఏఈలు ఆర్.సునీల్‌బాబు, డి.రాధాకృష్ణ, లాక్ సూపరింటెండెంట్ జి.జయ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

విజ్జేశ్వరం వద్ద స్కవర్ స్లూయిస్ నుంచి నీరు విడుదల చేస్తున్న ఈఈ శ్రీనివాసురావు

ఏమండీ.. బాధ్యత మరవద్దండి..!

పెరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ఈనాడు, రాజమహేంద్రవరం : జిల్లాలో రహదారి ప్రమాదాలకు పెరగడానికి మద్యం మత్తులో వాహనాలు నడపడం, మితిమీరిన వేగమే ప్రధాన కారణమని పోలీసు, రవాణాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. తాగి వాహనం నడుపుతున్నవారిలో ఎక్కువ శాతం 40 ఏళ్ల పైబడినవారే ఉంటుండటం గమనార్హం. ఇంటి బాధ్యతలు మోసే వయసులో మద్యం మత్తు ప్రమాదానికి దారి తీస్తే ఆ కుటుంబం పరిస్థితి ఏమిటో ఆలోచించాలని పోలీసులు ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ చేస్తూనే ఉన్నారు. గత మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది డ్రంక్ డ్రైవ్ కేసులు రెండింతలు, జరిమానాలు మూడింతలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

సంవత్సరం	కేసులు	జరిమానా (రూ.లక్షల్లో)
2023	432	15.04
2024	742	22.55
2025 (సెప్టెంబరు వరకు)	1029	53.48

ఇక్కడ తనిఖీలు నామమాత్రమే

అత్యధిక ప్రమాదాలు జరిగే దేవరపల్లి పోలీస్టేషన్, తాళ్లపూడి, చాగల్లులో ఒక్క కేసు కూడా ఈ ఏడాది నమోదవ్వలేదంటే అక్కడ తనిఖీలు సరిగ్గా లేవని స్పష్టమవుతోంది. నల్లజర్ల పీఎస్ పరిధిలోనూ నామమాత్ర తనిఖీలే నిర్వహిస్తున్నారు. 2023లో రూ.10వేలు, గతేడాది రూ.11 వేలు, ఇప్పటికి కేవలం రెండు కేసులు నమోదు చేసి రూ.2 వేలు జరిమానా విధించారు. కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాల్సిన పరిస్థితి ఉంది. నిడదవోలు, సమిశ్రగూడెం మినహా అన్ని చోట్ల రూ.50 వేల కంటే తక్కువ జరిమానా మాత్రమే విధించారు.

9 నెలల్లో 1,029 కేసులు..

జిల్లాలోని 26 పోలీస్‌స్టేషన్ల పరిధిలో తనిఖీలు చేయగా తొమ్మిది నెలల్లో 1029 డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రూ.53,47,800 అపరాధ రుసుం విధించారు. 2023లో (సెప్టెంబరు వరకు) పోల్చితే రెండు రెట్లు కేసులు పెరిగాయి. జరిమానా మూడు రెట్లు పెరిగింది. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడం గమనార్హం.

అత్యధికంగా రాజమహేంద్రవరం పరిధిలోనే..

● మద్యం మత్తులో వాహనాలు నడిపే కేసులు అత్యధికంగా రాజమహేంద్రవరం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదవుతున్నాయి. గత రెండేళ్లలో సుమారు రూ.లక్ష వరకు మాత్రమే జరిమానా విధిస్తే, ఈ తొమ్మిది నెలల్లో 80 కేసులు నమోదవగా గరిష్ఠంగా రూ.5 లక్షల జరిమానా విధించారు.

● ధవళేశ్వరం పీఎస్ పరిధిలోనూ అదేస్థాయిలో నమోదవుతున్నాయి. 2023లో కేవలం 12 కేసులకు రూ.60,000 జరిమానా విధిస్తే, ఈ ఏడాది 61 కేసులకు గాను రూ.5 లక్షల జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఆదేశించింది.

● గోకవరంలో 2023లో 8 కేసులకు రూ.80000 విధిస్తే.. ఇప్పుడు 43 కేసులకు రూ.3.80 లక్షలు వసూలు చేశారు.

"జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ వాహన తనిఖీలు ముమ్మరం చేశాం. మితిమీరిన వేగం, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నాం. వీటిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం." అని ఎస్పీ నరసింహకిశోర్ అన్నారు.

విశాఖలో సదస్సు.. ఇక్కడ విమానాల సందడి

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో అదనపు విమానాల రాకపోకలతో సందడి వాతావరణం నెలకొంది. విశాఖలో భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పలు మినీ విమానాలు ఇక్కడికి వచ్చి వెళ్తున్నాయి. విశాఖ విమానాశ్రయంలో సర్వీసుల రద్దీ దృష్ట్యా అక్కడ నిలుపుదలకు ప్రత్యామ్నాయంగా రాజమహేంద్రవరాన్ని ఎన్నుకున్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రముఖులకు చెందిన ఆరు మినీ విమాన సర్వీసులు ఇక్కడ నిలిపేందుకు అనుమతి ఇచ్చారు. గురువారం ఇక్కడికి చేరుకున్న రెండు సర్వీసుల్లో ఒకటి అదే రోజు రాత్రి తిరిగి వెళ్లగా, ఇంకొకటి శుక్రవారం ఉదయం వెళ్లింది. శుక్రవారం రాత్రికి మరో విమాన సర్వీసు వస్తుందని వెల్లడించినా చివరి నిమిషంలో రద్దయింది.

విమానాశ్రయం డైరెక్టరుగా మూర్తి... రాజమహేంద్రవరం విమానాశ్రయం తాత్కాలిక డైరెక్టరుగా ఆర్ఎస్ఎన్ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డైరెక్టరుగా పనిచేసిన శ్రీకాంత్ వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లారు. నెలరోజుల పాటు ఈయన ఇన్‌ఛార్జి డైరెక్టరుగా విధులు నిర్వహించనున్నారు.

చేప గుడ్లు ఎలా భద్రం..?

గుడ్ల ఉత్పత్తిపై అవగాహన పొందుతున్న మత్స్యశాఖ సిబ్బంది

బిక్కవోలు, న్యూస్‌టుడే: కేంద్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బలభద్రపురంలోని చేపల కేంద్రంలో మత్స్యశాఖ సిబ్బంది శిక్షణ పొందుతున్నారు. ప్రేరేపిత ఉత్పత్తి ద్వారా గుడ్ల ఉత్పత్తి ఎలా చేయవచ్చు అనే అంశంపై శుక్రవారం వీరికి అవగాహన కల్పించారు. ఇందులో సచివాలయ సిబ్బంది నుంచి ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి వరకు పాల్గొన్నట్లు రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ ఏడీ కిరణ్ కుమార్ తెలిపారు. ఉత్పత్తి అయిన గుడ్లను హేచరీల్లో ఎలా ఉంచుతున్నారు, ఎలా నిర్వహిస్తున్నారు తదితర అంశాలను పరిశీలించారు.

వెంకన్న ఆలయ అభివృద్ధికి ప్రసాద్

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరసామి ఆలయ అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.96 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బి.సత్యానందరావు తెలిపారు. దాత విక్టరీ వెంకటరెడ్డి రూ.20 లక్షలతో సమకూర్చిన రెండు బ్యాటరీ కార్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. త్వరలో రూ.12 కోట్లతో 'శ్రీనివాసం' పేరుతో వసతి గదులు, డార్మిటరీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులకు ఈ నెలాఖరులోగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో శంకుస్థాపన చేయించనున్నట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

భవనాలు పరిశీలిస్తున్న సీఎంఓ కార్యాలయ ప్రతినిధులు, వీసీ, రుడా ఛైర్మన్

నన్నయలో సిద్ధమైన నూతన భవనాలు

● త్వరలో మంత్రి లోకేశ్ చేతులమీదుగా ప్రారంభించే అవకాశం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన పలు భవనాలను వీసీ ప్రసన్నశ్రీ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, సీఎంఓ కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. నూతనంగా నిర్మించిన ఇంజినీరింగ్ కళాశాల భవనం, పరీక్షల, కార్యాలయ కాంప్లెక్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు వీసీ వారికి వివరించారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆటానమస్ ఆర్ట్స్ కళాశాలలో నూతనంగా నిర్మాణాలు ప్రారంభించేందుకు మంత్రి నారా లోకేశ్ రానున్నట్లు సమాచారం. అదే సమయంలో నన్నయలో నూతనంగా నిర్మించిన భవనాలను సైతం ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఆనందాల ఆటా పాటా

కొంతమూరు, బాలల దినోత్సవం సందర్భంగా దివాన్‌చెరువు పరిధిలోని పుష్పవనంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు శుక్రవారం సందడి చేశారు. రోజంతా స్నేహితులతో ఆడిపాడారు. చిల్డ్రన్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన సాహస క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని బడులు కలిపి సుమారు 2,000 మంది పిల్లలు వచ్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, రాజానగరం

పిల్లలు.. పర్యావరణానికి వారధులు

కడియపులంక పరిధి వెంకాయమ్మపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అయిదో తరగతి విద్యార్థులు పూలరూపం, చక్కని వేషధారణతో వివరించారు. - న్యూస్‌టుడే, కడియం

వెంకన్న ఆలయంలో కార్తిక దీపోత్సవం

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక దీపోత్సవం జరిగింది. గోదావరి ఒడ్డున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాళ్లపూడిలోని నవదుర్గాదేవికి అన్నాభిషేకం అనంతరం అన్నదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబర్ 2025, శనివారం), రేపు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు

ఛైర్మన్ యశ్వంత్‌కుమార్

గోపాలపురం, దేవరపల్లి, న్యూస్‌టుడే: ఈ ఏడాది పొగాకు ధర చూసి రైతులు అత్యాశకు పోవద్దని, బోర్డు అనుమతించిన మేరకే సాగు చేయాలని బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్ రైతులకు సూచించారు. దేవరపల్లి, గోపాలపురం మండలాల పరిధిలో ఆయన శుక్రవారం పర్యటించారు. దేవరపల్లి వేలం కేంద్రం ఎన్ఎల్ఎస్, ఎస్ఎల్ఎస్ రైతులతో సమావేశమై క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బ్యారన్ల రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. బ్యాంకు రుణాల విషయంలోనూ ఇబ్బందులున్నాయని, పరిష్కరించాలని కోరారు. తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం పలువుర్ల సమీపంలోని పొగాకు నారుమళ్లను ఓఎస్‌డీ మేనేజర్ జి.ఎల్.కె.ప్రసాద్, వేలం నిర్వహణాధికారి హేమస్మిత, సిబ్బందితో కలిసి పరిశీలించారు.

రైతులతో మాట్లాడుతున్న ఛైర్మన్ యశ్వంత్‌కుమార్

2024-25 సీజన్‌లో 80.73 మిలియన్ కిలోల కొనుగోలు..

2024-25 సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16 వేలం కేంద్రాల్లో 167 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు బోర్డు అనుమతి ఇవ్వగా రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడంతో సుమారు 240 మిలియన్ కిలోల పొగాకు పండినట్లు అంచనా వేశామన్నారు. ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో ఎన్ఎల్ఎస్, ఎస్ఎల్ఎస్ పండించే ఐదు వేలం కేంద్రాల్లో 61.73 మిలియన్ కిలోలకు అనుమతి ఇవ్వగా రైతులు 83.73 మిలియన్ కిలోలు పండించినట్లు అధికారులు అంచనా వేశారన్నారు. ఐదు వేలం కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు 80.73 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేయగా సరాసరి ధర రూ.301.77 పలికిందన్నారు. దేవరపల్లి, గోపాలపురం వేలం కేంద్రాల్లో కొనుగోలు ముగిశాయని కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం-1, 2 కేంద్రాల్లో ఇంకా కొనుగోలు జరుగుతున్నాయన్నారు. 2025-26 సీజన్‌కు సంబంధించి బోర్డు అధికారులు ఎన్ఎల్ఎస్, ఎస్ఎల్ఎస్‌కు 52 మిలియన్ కిలోలకు మాత్రమే అనుమతి ఇచ్చారని, దానికి అనుగుణంగా మాత్రమే సాగు చేయాలని తెలిపారు.

సంఖ్యలే అబలకు శస్త్రాలు

మీ కోసం

100 మహిళలకు

మహిళలు, విద్యార్థినులు, యువతులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

పెద్దాపురం, దేవీచౌక్ న్యూస్‌టుడే: మహిళల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహహింస గురైనా, దాడులు జరిగినా వెంటనే బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయం చేసుకొని బాధితులకు చేయూతనిస్తారు.

181 మహిళా సహాయ కేంద్రం

మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు.

1098 బాలల కోసం

బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే.. వారిని రక్షించేందుకు హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

1930 సైబర్ నేరాలు

కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈక్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

15100 జాతీయ న్యాయ సహాయ కేంద్రం

న్యాయస్థానంలో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే సునామీ

చాగల్లు: బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే భారీ మెజార్టీ సాధించడంతో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. బిహార్‌లో గత ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలు గుర్తించి ఎన్డీయేకు పట్టం కట్టారన్నారు. ఈ పరిణామం దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ప్రతి ఓటరు ఆలోచించి అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వాడపల్లి క్షేత్రంలో నేడు..

● కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ, అనంతరం 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ● మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహర్నివేదన అనంతరం యథావిధిగా దర్శనాలు. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ● రాత్రి 9 గంటలకు పవళింపు సేవ.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

సేవా దీక్ష.. అయ్యప్ప భిక్ష

కోరుకొండ, రాజానగరం, న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని భక్తులు అన్నదాన ప్రభువుగా కీర్తిస్తారు. అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు వివిధ కారణాలతో ఇళ్ల వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉంటుంది. అలాంటి వారికి వడి, భిక్ష పెట్టాలని సంకల్పించారు వెంకన్నబాబు. వందల మందితో మొదలవగా నేడు వేలమందికి మండలం పాటు అందిస్తున్నారు.

వెంకన్నబాబు ఆధ్వర్యంలో...

రాయుడుపాకలు గ్రామంలో నల్లమిల్లి వెంకన్నబాబు ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు, భవానీలకు, శివ మాలధారులకు, వేంకటేశ్వరస్వామి మాలధారులకు మండలం రోజులు (41 రోజులు)నిత్యాన్నదానం చేస్తున్నారు. ఈ 41 రోజులు ఉదయం వడి, మధ్యాహ్నం భిక్ష, సాయంత్రం అల్పాహారం ఎంతో పవిత్రంగా వండి వడిస్తున్నారు.

రోజూ వేలమందికి..

ప్రస్తుతం ఇక్కడ రోజూ ఉదయం వడి సుమారు 800 మందికి, మధ్యాహ్నం భిక్ష 2,500 మందికి, సాయంత్రం అల్పాహారం 1,000 మంది స్వాములు పొందుతుండటం విశేషం. ఈ ఏడాది అక్టోబరు 6వ తేదీ నుంచి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 41 రోజులు కొనసాగుతుంది. పాలచర్ల, దివాన్‌చెరువు, శ్రీరాంపురం, నిడిగటల, గాడాల, వెలుగుబంద తదితర గ్రామాల నుంచి వేలాదిగా మాలధారులు ఈ కార్యక్రమం లో పాల్గొంటున్నారు.

150 మంది పని చేస్తున్నారు..

రోజూ ఉదయం 7 గంటల నుంచి 10.30 వరకు వడి, మధ్యాహ్నం 12.30 నుంచి 3.30 గంటల వరకు భిక్ష, సాయంత్రం 7.30 నుంచి రాత్రి 11 గంటల వరకు అల్పాహారం అందిస్తారు. ఆయా సమయాల ప్రకారం మాలధారులకు క్రమం తప్పకుండా ఆహారం అందించేందుకు వెంకన్నబాబు కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు సుమారు 150 మంది పనిచేస్తున్నారు.

అయ్యప్ప మాలధారులకు భిక్ష వడ్డిస్తున్న వెంకన్నబాబు

300 మందితో ప్రారంభమై..

నాలుగేళ్ల క్రితం 300 మందితో ప్రారంభించాను. ఏటా ఆ సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాదితో 5వ సంవత్సరం లోకి ప్రారంభించాను. ఎటువంటి ప్రతిఫలం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా. కుటుంబ సభ్యులు సహకరిస్తున్నారు. ఎవరి నుంచి విరాళాలు తీసుకోవట్లేదు. - నల్లమిల్లి వెంకన్నబాబు

స్వాగతం - సుస్వాగతం

తూర్పుగోదావరి జిల్లా కమ్మ మహాజనుల కార్తికమాస వనసమారాధన

తేది: 16-11-2025 (ఆదివారం) ఉ॥ 8 గం॥లకు పూజతో ప్రారంభం

స్థలం: పద్మావతి నగర్ ప్రక్కన, C.V.రావు గారి గార్డెన్, రాజమండ్రి

99497 84999, 9959744699
98661 63888, 90008 11999

ఏడీబీ రోడ్డు బాధితులకు న్యాయం చేస్తాం

రంగంపేట: ఏడీబీ రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగంపేటలో బాధితులతో రెవెన్యూ, ఆర్.అండ్.బి(ఆర్డీసీ) శాఖలతో ఎమ్మెల్యే, ఆర్డీవో కృష్ణనాయక్ సమావేశమయ్యారు. ఇంకా రూ.4.90కోట్ల పరిహారం అందించాల్సి ఉందని, త్వరలోనే ఆ పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. పరిహారం వివరాలను తహసీల్దార్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో పెట్టేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కృష్ణనాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరి వేదనను స్వయంగా పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. రోడ్డు విస్తరణ బాధితులకు అందించే పరిహారంలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. ఒక్కొక్కరికి ఒక్కో రకంగా పరిహారం అందిస్తున్నారని బాధితుడు ఎం.రామకృష్ణ ఆర్డీవోకు తెలుపగా పరిశీలిస్తామన్నారు. జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందు, ర.భ.శాఖ డీఈ ఆచారి, మండల తెదేపా, జనసేన అధ్యక్షుడు ఉద్దండ్రావు శ్రీనివాసరావు, గిరిజాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

నెరవేరని రైతన్న కల..!

తాడిపూడి లిఫ్టు-5 కాలువపై నీలినీడలు

గోపాలపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో కీలకమైన నూతన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు మధ్యలో నిలిచిపోయిన పాత వాటిపై కూడా శ్రద్ధ పెట్టాలని రైతులు కోరుతున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ఉన్న తాడిపూడి లిఫ్టు-5 కాలువ అసంపూర్తిగా మిగిలిపోయింది. దీనికోసం ఎంతో ఆశగా ఎదురుచూసిన అన్నదాతలకు నిరాశే మిగిలింది.

70 శాతం పూర్తయినా..

గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని దేవరపల్లి, గోపాలపురం మండలాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో 2009లో తాడిపూడి నుంచి లిఫ్టు-5 కాలువకు అనుమతి వచ్చింది. నిర్మాణ పనులు సైతం వేగంగా సాగాయి. పంపుహౌస్ ఏర్పాటు, ప్రధాన కాలువ నుంచి కొంత దూరం పైపులైన్ ద్వారా నీరు వెళ్లి కాలువలో చేరే విధంగా పనులు పూర్తి చేశారు. అనంతరం 2014-19 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో సుమారు 70 శాతం వరకు పనులు పూర్తి చేశారు. మధ్య మధ్యలో న్యాయపరమైన సమస్యల కారణంగా కొన్ని చోట్ల కాలువ నిర్మాణం చేయకుండా వదిలేశారు. నిర్మాణం అయిన మేర ఒక సీజన్‌కు సాగు నీరు సైతం విడుదల చేశారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో దాని వైపు అసలు చూడలేదు. దీంతో ఈ కాలువ ప్రశ్నార్థకంగా మారిందని వాదాలకుంటకు చెందిన రైతు ఉండవల్లి సుభాష్ చంద్ర బోస్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాజెక్టు	తాడిపూడి లిఫ్టు-5
అప్పట్లో వ్యయం	రూ.58.47 కోట్లు
కిలోమీటర్లు	10.85
సాగు నీరు అందే ఎకరాలు	12,915

పిచ్చి మొక్కలతో తాడిపూడి లిఫ్టు-5 కాలువ

ఎంతో ముఖ్యమైనా..

గోపాలపురం, దేవరపల్లి మండలాలు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటాయి. మధ్యలో నిలిచిపోయిన పనులను ఎవరూ పట్టించుకోకపోవడంతో భూములు ఇచ్చిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతాల్లో 600 అడుగుల తీస్తేనేగాని నీరు రాదు. దీంతో ఈ కాలువపైనే అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. కాలువ నిర్మాణానికి ఇచ్చిన భూములను కొందరు ఆక్రమించుకుని దీర్ఘకాలిక పంటలు వేస్తున్నారు. కొందరు తవ్విన కాలువను పూడ్చి వ్యవసాయం చేస్తున్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్ డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD) 15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177 మరియు 16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు. ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ Cont.: 9912201199

EENADU Classifieds

LAND FOR SALE

GENERAL

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

PLOT FOR SALE

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 73969 44459.

JOBS

శాఖాహార (వెజిటేరియన్) వంటలు, ఇంటిపని చేయుటకు కాకినాడ ఇంటిలో ఉంటూ ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు స్త్రీ కావలెను. ✆ 99853 57819, 94911 95169.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్. నో టార్గెట్స్. 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసోనింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

రాజమండ్రి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. ✆ 85209 80099, 85208 74499.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-15 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		22,000
పాతకాయ:	గండేరా	29,000
	గటగట	27,000
కొత్తకాయ:	గండేరా	28,000
	గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

భార్యాబిడ్డలను చంపిన వ్యక్తికి.. 23 ఏళ్ల తర్వాత జైలుశిక్ష సస్పెన్షన్

● సుప్రీంకోర్టు ఉత్తర్వులు

ఈనాడు, దిల్లీ: వివాహేతర సంబంధం అనుమానంతో భార్యాబిడ్డలను హత్య చేసిన ఓ వ్యక్తికి 23 ఏళ్ల జైలు జీవితం తర్వాత మిగిలిన శిక్షా కాలాన్ని సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ మూడు హత్యల కేసులో మూడు జీవితకాల శిక్షలు పడి జైల్లో ఉన్న గుడే శేషబాబుకు మిగిలిన జైలు జీవితకాలాన్ని సస్పెండ్ చేస్తూ జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పిచ్చింది. జైలు శిక్షను సవాల్ చేస్తూ అతను దాఖలు చేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వెలువరించే వరకూ ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొంది. ట్రయల్‌కోర్టు షరతులకు అనుగుణంగా ఆ వ్యక్తిని జైలు నుంచి విడుదల చేయాలని నిర్దేశించింది. విడుదలైన తర్వాత ఏదైనా నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తేలితే శిక్షకాల సస్పెన్షన్ రద్దు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించొచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఇదీ కేసు నేపథ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు పీహెచ్‌సీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కోపంతో శేషబాబు 2000 జులై 29న తమ ఇంటిలోనే ప్లాస్టిక్ తాడు మెడకు బిగించి హత్య చేశాడు. తాను జైలుకెళ్తే ఇద్దరు పిల్లలు (3, 5 ఏళ్ల పిల్లలు) అనాథలవుతారన్న కారణంతో వారినీ చంపేశాడు. విచారణ జరిపిన కాకినాడ అదనపు సెషన్స్ జడ్జి 2002 మే 8న అతనికి మూడు యావజ్జీవ శిక్షలు విధించి, ఏకకాలంలో అమలుచేయాలని తీర్పిచ్చారు. హైకోర్టు దానిని ఖరారు చేసింది. దీనిని సవాల్ చేస్తూ నిందితుడు ఈ ఏడాది జులై 4న సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందా అని కోర్టు అడగ్గా.. చిన్నారులను చంపిన కేసులో నిబంధనలు అనుమతించవని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కోర్టు శేషబాబుకు శుక్రవారం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అతను 23 ఏళ్ల జైలు జీవితం గడిపినప్పటికీ రెమిషన్‌తో కలిపి చూస్తే 30 ఏళ్లకు పైగానే జైల్లో గడిపినట్లవుతుందని పేర్కొంది.

మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మధుమేహం ముప్పు అందరికీ ఉందన్నారు. చాలామందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియట్లేదన్నారు. దీని ప్రభావం కారణంగా శరీరంలో పలు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యకర ఆహార అలవాట్లు పాటించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి షుగర్ పరీక్షలు నిర్వహించామన్నారు.

అవగాహన ప్రదర్శనలో అధికారులు, సిబ్బంది

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
మ్యూజిక్ నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

వేదోక్తంగా తితిదే గోదావరి హారతి..

కొవ్వూరు పట్టణం, చాగల్లు: కొవ్వూరు గోష్పద క్షేత్రం పుష్కర భక్తజనాన్ని తలపించింది. వేద మంత్రోచ్చారణ, మహానీరాజనం, దీపాలంకరణలతో ఆధ్యాత్మిక వైభవానికి వేదికైంది. తితిదే దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరి మాతకు ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలను ప్రదోష కాలంలో వేదోక్తంగా నిర్వహించారు. ప్రాజెక్టు విశేషాధికారి పగడాల ఆనంద తీర్థాచార్యుల యాజ్ఞిక పర్యవేక్షణలో క్షేత్రం ప్రధాన రేవులో అలంకరించిన వేదికపై శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు ఆశీనులయ్యారు. వివిధ జిల్లాల నుంచి భజన, కోలాట, భక్తబృందాల సంకీర్తనల నడుమ గోదావరి మాతకు మహాపూజ, కలశ, షోడసోపచార పూజలు చేశారు. గోదావరికి కుంభ, పంచ, నక్షత్ర, కర్పూర, నాగ హారతులు, ఉత్సవ మూర్తులకు మంగళహారతి, పంచోపచారాలు, మహానీరాజనం శాస్త్రోక్తంగా సమర్పించారు. మంగళశాసనం, మంత్రపుష్పం, వేదస్వస్తి, ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలను చేశారు. తితిదే సంగీత విద్వాంసులు ఆలపించిన పురంధర దాసు, భక్తి కీర్తనలు అలరించాయి. ఊనగట్లకు చెందిన శ్రీనివాస్ వేంకటేశ్వరస్వామి వేషధారణతో వేదిక వద్ద తిరుగుతూ అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సంయుక్త కలెక్టర్ మేఘా స్వరూప్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, ఆర్డీవో రాణి సుస్మిత, ఏఎస్పీ ఎన్.మురళీకృష్ణ, అవంతి సంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు, అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు. ● గోదావరి హారతి కార్యక్రమంపై ఎస్పీ నరసింహ కిషోర్, ఆర్డీవో రాణి సుస్మిత, నాయకులతో కలసి శుక్రవారం ఉదయం సమీక్షించారు.

గోదావరికి హారతి సమర్పిస్తున్న వేద పండితులు

(c) eenadu

రాజమహేంద్రవరం

దుకాణాల తనిఖీ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో చౌక ధరల దుకాణాలపై శుక్రవారం ఆర్డీవో కృష్ణ నాయక్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆన్‌లైన్ రికార్డులు, స్టాక్ పరిశీలన చేశారు. 360 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత చౌక ధరల దుకాణ డీలర్‌పై నిత్యవసర సరకుల యాక్ట్ సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేశారు. దుకాణంలో స్టాక్‌ను సీజ్ చేశారు.

విద్యార్థులకు చదరంగం పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక వంకాయలవారి వీధిలో సిటీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ పాఠశాలల విద్యార్థులకు చదరంగం పోటీలు శుక్రవారం నిర్వహించారు. దేవేశ్వర్, హర్షిత్, కరిముల్లా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక త్యాగరాజ నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. - ప్రకాశరావు

సమస్య: స్థానిక జాంపేట వద్ద కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. - ప్రవల్లిక

సమాధానం: పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - ఎంహెచ్‌వో, వినూత్న -న్యూస్‌టుడే, టి.నగర్

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్మితమవుతున్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జీజీహెచ్ ఆవరణలోని కొత్తగా నిర్మించిన అత్యవసర భవనాన్ని ప్రత్యేకాధికారి బాబ్జి రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ గత నెల ఆసుపత్రి పర్యటనలో ఆదేశించిన నేపథ్యంలో పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ చంద్రమౌళి, డీఈ కృష్ణారావు, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేస్తున్న సూపరింటెండెంట్ సత్యనారాయణ

కుట్టు.. ఉపాధి పట్టు..

హుకుంపేట, బొమ్మూరు, న్యూస్‌టుడే: మహిళలకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ధవళేశ్వరంలోని స్కిల్‌హబ్‌లో సూయింగ్ మిషన్ ఆపరేటర్ (టైలరింగ్)పై రెండు నెలల కోర్సు నేర్పిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాచ్‌కు 30 మంది మహిళలకు చొప్పున తర్ఫీదు ఇస్తున్నారు. శిక్షణ అనంతరం వీరికి పరీక్ష నిర్వహించి, ధ్రువపత్రాలు అందజేస్తామని స్కిల్ హబ్ ఇన్‌ఛార్జి టి.గణేష్ చెబుతున్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలు

నేర్పించే అంశాలు..

పంజాబీ దుస్తులు, బ్లౌజులు, జాకెట్లు వంటివి కుట్టడం నేర్పిస్తారు. మొదట చేతి కుట్టు, పేపర్ కటింగ్, క్లాత్ కటింగ్ ద్వారా నేర్పుతున్నారు. కొత్త రకాల మోడళ్లు నేర్పుతారు. కొత్తగా టైలరింగ్ నేర్చుకున్న వారికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నామని శిక్షకురాలు కె ప్రశాంతి కుమారి చెబుతున్నారు.

మాలాంటి వారికి ఉపయోగం..

ఇదే కోర్సు బయట నేర్చుకోవాలంటే రూ. 6వేల నుంచి రూ. 10వేల వరకు ఖర్చు పెట్టాలి. వీటితో పాటు తయారీ సామగ్రి అదనపు ఖర్చులు కూడా అవసరం అవుతాయి. నేను ఇక్కడ నేర్చుకుంటూనే పిల్లలకు ఏకరూప దుస్తులు, చుడీదార్లు కుడుతున్నా. - జి.జ్యోతి, బొమ్మూరు

కొత్తగా నేర్చుకోవాలంటే..

మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. టైలరింగ్‌లో పెట్టుబడి తక్కువగా ఉంటుంది. కొత్తగా టైలరింగ్ నేర్చుకోవాలనుకునేవారు ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్‌హబ్‌లో సంప్రదించవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి బ్యాచ్‌ల వారీగా శిక్షణ అందిస్తాం. - వి.డి.జి.మురళి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

వృద్ధ దంపతులకు న్యాయం చేయాలని వినతి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వృద్ధ దంపతులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సానబోయిన రామారావు తదితరులు మాట్లాడుతూ దేవరపల్లి మండలం యాదవోలుకు చెందిన సమ్మంగి రమణ అనే వృద్ధుడు భార్య అంజమ్మతో కలిసి ఎన్నో ఏళ్లుగా తాటాకింట్లో జీవనం సాగిస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న వ్యక్తి వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, దీనిపై వారు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి బాధిత వృద్ధ దంపతులకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు.

ప్రకటన

విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కాపురస్తులు D.No.8-3-6, [illegible] ... Plot No.7, D.No.76-1-17 ... రాజమండ్రి ... No.4926/2000, SRO Rajahmundry మరియు Agreement for Construction of Flat No.4927/2000 (SRO Rajahmundry) ... Documents ... 14-11-2025 ... రూ.2.00 ... [illegible] ... దిగువ అడ్రసుకు 7 రోజులలోగా తెలుపవలెను. దర్మిలా తెలియపర్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

రాజమండ్రి, P.V.S.K.Sobhanadri Sastry
ది. 14-11-2025. Advocate,
Surya Theatre Road, Rajahmundry.

ఆధ్యాత్మిక భావనతో ఆలయ అభివృద్ధికి కృషి

మార్కండేయస్వామి ఆలయ పాలక మండలి సభ్యులతో ఎమ్మెల్యే శ్రీనివాస్

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక భావనతో ఆలయ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గోదావరిగట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నగర చరిత్రలో తొలిసారిగా రాజస్థాన్‌కు చెందిన వారికి కమిటీ ఛైర్మన్ పదవి ఇచ్చామన్నారు. సభ్యులుగా పి. నాగేశ్వరరావు, రాజపురోహిత్ [illegible], బి.నాగసత్య [illegible], వీరవెంకట సత్యనారాయణ, జి.సువర్చల, పి. లీలావతి, బి.దీపిక, జి.సురేష్, బి.గౌతమి, బి. పద్మావతి, నీలకంఠశర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదిరెడ్డి అప్పారావు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

కనీస వేతనాలు అమలు చేసే వరకు పోరాటం

మాట్లాడుతున్న రవీంద్రనాథ్

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసేవరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, దానిలో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 26న జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొండలరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మధు తదితరులు మాట్లాడారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మాట్లాడుతున్న దామోదరరావు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఏపీఎస్ఆర్టీసీ ప్రజారవాణా విభాగం (పీటీడీ) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని రెవెన్యూ భవన్‌లో ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం విజయ్‌ప్రకాష్‌బాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామోదరరావు మాట్లాడుతూ బస్సులు పెంచకుండా, పోస్టు ఖాళీలు భర్తీ చేయకుండా స్త్రీశక్తి పథకం అమలు చేయడం వల్ల రద్దీ పెరిగి బస్సులు నడపడం కష్టతరమవుతుందన్నారు. తనిఖీ అధికారులు రాస్తున్న కేసులపై వాస్తవ పరిస్థితులను డిపో మేనేజర్లు పరిశీలించకుండా సిబ్బందిని సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఈయూ ప్రధాన కార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ ఆర్టీసీ పీటీడీ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఎస్ఆర్‌బీఎస్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. ఈయూ విజయవాడ జోనల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రావు, జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి.వి.ఆర్.వి.ప్రసాద్, ఆయా డిపోల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్యసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దివాన్‌చెరువులో కేంద్రీకృత విద్యుత్తు కార్యాలయం

రాజానగరం: రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం, అనపర్తి నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు దివాన్‌చెరువులో కేంద్రీకృత విద్యుత్తు కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో ఇబ్బందులు ఎదురయ్యేవన్నారు. వీటిని తొలగించేందుకు ఈ మూడు కార్యాలయాలు ఒకేచోట ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

స్వాధీనత ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మరియు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తము చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు క్రింద తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దిగువ ఆస్తులతో ఏ విధమైన వ్యవహారములు జరుపరాదనియు మరియు ఈ ఆస్తులకు సంబంధించిన ఏదైనా వ్యవహారములు జరిపిన ఎడల ఋణగ్రహీత మరియు హామీదారుల నుండి **ది జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తమును మరియు దానిపై తదుపరి వడ్డీకి బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీత మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నోటీసు వివరాలు

వ. నెం.	ఋణగ్రహీత / హామీదారుల పేర్లు	బ్యాంకు వారికి తనఖా చేసిన స్థిరాస్తి వివరములు :	డిమాండ్ నోటీసు తేది, స్వాధీనత తేది & ఇతర వివరములు
	బ్రాంచి : జాంపేట		
1)	**ఋణగ్రహీత: శ్రీ ఆచంట రామమూర్తి, తండ్రి: బాపన్న,** డోర్ నెం:12-16-12, మధ్యవీధి, ఆర్యాపురం, రాజమండ్రి. **హామీదారుడు: శ్రీ రవి రామ జోగేశ్వర శర్మ, తండ్రి: విశ్వేశ్వరరావు** డోర్.నెం: 81-37-1, అనూస్ స్కాట్ విల్లాస్ - 4, శ్రీ వెంకటేశ్వర నగర్, J.N.రోడ్, రాజమండ్రి.	మొత్తం 610 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 29 చ.గజాల స్థలంలో ఉన్న 950 చ.అడుగుల విస్తీర్ణం కలిగిన శ్రీ ఆచంట రామమూర్తి కు చెందిన ఫ్లాట్ నెం.101, డోర్.నెం.12-16-12, గృహలక్ష్మి అపార్ట్మెంట్, ఆర్యాపురం, రాజమండ్రి. రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 5970/2009, తేదీ: 21-11-2009 మరియు సరిహద్దులు : ఎ -షెడ్యూల్ : **తూర్పు:** ముత్యవల్లి నారాయణ, బత్తుల సత్యనారాయణ గారి ఇల్లు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ధవళ శివ ప్రసాద్ శర్మ గారి ఇల్లు. **బి -షెడ్యూల్: తూర్పు:** ఆకాశానికి తెరవబడిన, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఆకాశానికి తెరవబడిన, **దక్షిణం:** ఆకాశానికి తెరవబడిన.	డిమాండ్ నోటీస్ తేది: **29-02-2024** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **29-02-2024** నాటికి రూ. **11,54,890/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
2)	**ఋణగ్రహీత: 1 శ్రీమతి చిన్నం సత్యవతి అలియాస్ మగాపు సత్యవతి, W/o వాడపల్లి,** డోర్ నెం: 45-29-28, శారదా నగర్, తాడితోట, రాజమండ్రి. **ఋణగ్రహీత: 2 శ్రీమతి మోర్తా అభిషిక్త, W/0. రాకేష్ చందన్,** డోర్.నెం. 5-401, నేతాజీ నగర్, బొమ్మూరు, రాజమండ్రి రూరల్. **హామీదారుడు: శ్రీ మగాపు రాకేష్ చందన్, S/0. వాడపల్లి,** డోర్ నెం: 45-29-28,శారదా నగర్, తాడితోట, రాజమండ్రి.	150 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి చిన్నం సత్యవతి అలియాస్ మగాపు సత్యవతి కు చెందిన నివాస గృహ భవనం, డోర్. నెం.45-29-28, శారదా నగర్, తాడితోట, రాజమండ్రి, రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 2585/1978, తేదీ:20-06-1978. మరియు సరిహద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.147 స్థలం, **పడమర:** 20 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.139 స్థలం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.141 స్థలం	డిమాండ్ నోటీస్ తేది: **30-05-2023** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **30-04-2023** నాటికి రూ. **21,85,300/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
3)	**ఋణగ్రహీత: శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్, S/o. మల్లిఖార్జునలింగం,** డోర్ నెం: 86-6-24, మంతెన గార్డెన్స్, జె. ఎన్. రోడ్, రాజమండ్రి.	మొత్తం 455 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు 28.43 చ.గజాల స్థలంలో ఉన్న 960 చ.అడుగుల విస్తీర్ణం కలిగిన శ్రీ దొంతంశెట్టి శ్రీనివాస్ కు చెందిన ఫ్లాట్ నెం.S1, డోర్.నెం.3-179 దగ్గర, మారుతి ఎన్ క్లేవ్, గణేష్ నగర్, హుక్కుంపేట, రాజమండ్రి. రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 2659/2013, తేదీ: 15-05-2013 మరియు సరిహద్దులు: ఎ-షెడ్యూల్:- **తూర్పు:** ఫ్లాట్ నెం4 స్థలం, **పడమర:** ఫ్లాట్ నెం 2 స్థలం, **ఉత్తరం:** 33 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.19,20,21 స్థలం. బి -షెడ్యూల్:- **తూర్పు:** కారిడార్, **పడమర:** ఆకాశానికి తెరవబడిన, **ఉత్తరం:** ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఆకాశానికి తెరవబడిన.	డిమాండ్ నోటీస్ తేది: **13-12-2023** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **30-11-2023** నాటికి రూ. **6,04,322/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
4)	**ఋణగ్రహీత 1 : శ్రీ మోరిటాల సత్య వెంకట సాయి కిషోర్, S/o. శ్రీరామచంద్రమూర్తి,** డోర్ నెం: 17-13-10, వినాయక గుడి వీధి, కృష్ణ నగర్, రాజమండ్రి. **ఋణగ్రహీత 2 : శ్రీమతి మోరిటాల రాజేశ్వరి, W/o. శ్రీరామచంద్రమూర్తి,** డోర్ నెం: 17-13-10, వినాయక గుడి వీధి, కృష్ణ నగర్, రాజమండ్రి.	230.90 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి మోరిటాల రాజేశ్వరి కు చెందిన నివాస గృహ భవనము, డో.నెం. 17-13-10, కృష్ణ నగర్, రాజమండ్రి, రిజిస్టర్డ్ దస్తావేజు నెం.3953/2007, తేదీ: 11-04-2007 మరియు సరిహద్దులు: **తూర్పు:** పిల్లి పోతురాజు గారి ఆస్తి, **పడమర:** జవ్వాజి త్రినాథ్ గారి ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** డొంకాడ సరోజ గారి ఆస్తి.	డిమాండ్ నోటీస్ తేది: **30-05-2023** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **30-04-2023** నాటికి రూ. **41,94,333/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
5)	**ఋణగ్రహీత : శ్రీ కోరుకొండ ప్రసాద్, S/o. అర్జునరావు,** డోర్.నెం.122-5-217, పంచాయితీ ఆఫీసు రోడ్, కాతేరు, రాజమండ్రి రూరల్.	60 చ.గజాల స్థలం, అందులోని శ్రీ కోరుకొండ ప్రసాద్ కు చెందిన నివాస గృహ భవనము, డోర్.నెం.122-5-217, పంచాయితీ ఆఫీసు రోడ్, కాతేరు, రాజమండ్రి రూరల్. రిజిస్టర్డ్ దస్తావేజు నెం.969/2021, తేదీ: 02-02-2021 మరియు సరిహద్దులు: **తూర్పు:** సామి రత్నకుమారి గారి స్థలం, ఇల్లు, **పడమర:** మొండి సువార్తమ్మ గారి దారి మార్గం, **ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** సామి రత్నకుమారి గారి స్థలం, ఇల్లు	డిమాండ్ నోటీస్ తేది: **20-12-2024** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **30-11-2024** నాటికి రూ. **8,59,365/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
6)	**ఋణగ్రహీత : శ్రీమతి బాలిన లీలావతి, W/o. వీరవెంకట రమణ,** డోర్.నెం. 64-38-8/1, 2వ వీధి, రత్నంపేట, రాజమండ్రి **హామీదారుడు: శ్రీ బాలిన వీర వెంకటరమణ, S/o. అర్జునరావు (లేటు),** డోర్.నెం. 64-38-8/1, 2వ వీధి, రత్నంపేట, రాజమండ్రి	49.16 చ.గజాల స్థలం, అందులోని శ్రీమతి బాలిన లీలావతి కు చెందిన నివాస గృహము, డోర్.నెం.64-38-8, 2వ వీధి, రత్నంపేట, రాజమండ్రి, రిజిస్టర్డ్ దస్తావేజు నెం.3580/2007, తేదీ: 31-03-2007 మరియు సరిహద్దులు: **1వ ప్రతి: తూర్పు:** రోడ్, **పడమర:** ఉపాధ్యాయుల రమణమ్మ గారి గోడ, **ఉత్తరం:** ఉమ్మడి గోడ మరియు ఉమ్మడి స్థలం, **దక్షిణం:** గోపాలకృష్ణ గారి ఆస్తి, **2వ ప్రతి: తూర్పు:** 3వ ప్రతి కొంత, బాలిన అర్జునరావు గారి ఆస్తి కొంత, **పడమర:** బాలిన అర్జునరావు వగైరాల ఆస్తి, **ఉత్తరం:** కొప్పిసెట్టి నాగమణి గారి గోడ, **దక్షిణం:** 1వ ప్రతి, **3వ ప్రతి:** తూర్పు: రోడ్, **పడమర:** 2వ ప్రతి, **ఉత్తరం:** కొప్పిసెట్టి నాగమణి గారి గోడ, **దక్షిణం:** బాలిన అర్జునరావు గారి ఆస్తి.	డిమాండ్ నోటీస్ తేది: **29-02-2024** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **29-02-2024** నాటికి రూ. **6,53,110/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
7)	**ఋణగ్రహీత : శ్రీ యడ్ల శ్రీనివాసరావు, S/o. వెంకటేశ్వరరావు,** డోర్. నెం. 3-750/1, రామకృష్ణ నగర్, హుక్కుంపేట, రాజమండ్రి రూరల్.	51.94 చ.గజాల స్థలం, అందులోని శ్రీ యడ్ల శ్రీనివాసరావు కు చెందిన నివాస గృహ భవనము, సమీప డోర్.నెం.3-518, హుక్కుంపేట, రాజమండ్రి రూరల్, రిజిస్టర్డ్ దస్తావేజు నెం.188/2008, తేదీ: 24-01-2008 మరియు సరిహద్దులు: **1వ ప్రతి: తూర్పు:** డోర్. నెం 3-518 రు గల ఇల్లు, స్థలం, **పడమర:** రోడ్, **ఉత్తరం:** లే అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, **దక్షిణం:** ఇతరుల తాలూకు స్థలం (10 అడుగుల వెడల్పు గల దారి మార్గం), **2వ ప్రతి: తూర్పు:** యడ్ల మమతా గారి ఖాళీ స్థలం, **పడమర:** 1వ ప్రతి స్థలం, **ఉత్తరం:** లే అవుట్ ప్లాట్ నెం.18 రు ప్రకాష్ రావు గారి స్థలం, **దక్షిణం:** డోర్.నెం. 3-518 రు గల డాబా ఇల్లు.	డిమాండ్ నోటీస్ తేది: **12-03-2025** స్వాధీనత తేది: **10-11-2025** బకాయి: ది. **28-02-2025** నాటికి రూ. **21,85,053/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)

తేది : 14.11.2025
ప్రదేశం : రాజమహేంద్రవరం

సం/- అధీకృత అధికారి
ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

భాజపా విజయోత్సవం

దేవీచౌక్, న్యూస్‌టుడే: బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన ఘన విజయంపై జిల్లా భాజపా హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్‌లో విజయోత్సవం నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ భాజపా కూటమి విజయం సాధించడం అక్కడి ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వానికి ఇస్తున్న మద్దతుకు నిదర్శనమన్నారు. అడబాల రామకృష్ణారావు, నర్సిపల్లి హారిక, మోది సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

ప్రారంభమైన వారోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలోని పలు గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా మొదలయ్యాయి. గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి జి.శ్రీదేవి తదితరులు నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. నాట్యాచారిణి కొప్పినీడి స్వప్న సంప్రదాయ నృత్యంతో అలరించారు. ● గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని సీసీసీ ఎండీ పంతం కొండలరావు అన్నారు. సీతంపేట ప్రథమశ్రేణి గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ● ఇన్నీస్‌పేట శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా హాజరైన కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు, భాజపా నాయకుడు బూర రామచంద్రరావు, తెదేపా నాయకుడు నిమ్మలపూడి గోవింద్ తదితరులు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. ● ఆల్కాట్ గార్డెన్స్ గ్రంథాలయంలో మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పార్వతి జ్యోతి వెలిగించి గ్రంథాలయాల గొప్పతనం వివరించారు. ● కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ కళాశాలలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

రాజ్యలక్ష్మి కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రసాద్

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి)గా తెదేపా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు , మాజీ కార్పొరేటరు రాచపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఆయన గతంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారిని కూటమి ప్రభుత్వం గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు తెదేపా పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

శబరిమల యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బస్సు ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్పస్వామి భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తుంది. 36 పుష్‌బ్యాక్ సీట్లు ఉంటే ఒక్కొక్క బస్సులో అనుభవం, రూట్‌పై అవగాహన ఉండే ఇద్దరు డ్రైవర్లు, భక్తులకు ఆడియో, వీడియో సౌకర్యాలు ఉంటాయి. అయ్యప్ప మాలధారులు బృందంగా ఏర్పడి శబరిమల యాత్రకు బస్సును బుక్ చేసుకుంటే ఇద్దరు గురుస్వాములు, ఇద్దరు వంట మనుషులు, ఇద్దరు మణికంఠలను ఉచితంగా బస్సులోకి అనుమతిస్తారు. రాజమహేంద్రవరం డిపో నుంచి ఆయా తేదీల్లో శబరిమల యాత్రకు వెళ్లేందుకు ఎనిమిది బస్సులు బుక్ అయ్యాయని ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి, డిపో మేనేజర్ కె.మాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిపో వద్ద శబరిమల ప్రత్యేక యాత్ర తొలి బస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 మంది కంటే ఎక్కువ మంది భక్తులు ఉంటే వారు కోరుకున్న చోటుకే బస్సును పంపించి అక్కడి నుంచి యాత్రకు బయలుదేరేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి

బ్యాంకు సిబ్బంది ప్రదర్శన

ఏవీఏ రోడ్డు: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఏకేసీ కళాశాల వద్ద వాకథాన్ నిర్వహించారు బ్యాంకు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ హరీష్ బేత, రీజనల్ మేనేజరు గంటా శ్రీనివాసరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తుందని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరి ఆశయాల సాధనపై దృష్టి సారించండి

దేవీచౌక్: సంఘసంస్కర్త, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహానుభావుడు కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ప్రస్తుత పాలకవర్గం ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో హితకారిణి సమాజం ఛైర్మన్లుగా పనిచేసినవారు కందుకూరి విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత పాలకవర్గం దీనికి భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యా సంస్థలపై వీరు పెత్తనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీపీఎం నాయకులు కర్రి రామకృష్ణ, పి. పవన్, ఎస్ఎస్ మూర్తి, బీవీఎల్ పూర్ణిమరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత భవిత

మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి, డైస్ ప్రతినిధులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), దేవీచౌక్, రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, శ్యామలా సెంటర్ న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి సూచించారు. నగరంలోని దానవాయిపేటలో రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయం అందరికీ అందేలా చేయడమే డీఎల్ఎస్ఏ ముఖ్య ఉద్దేశమన్నారు. డీఈవో వాసుదేవరావు, మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి సూర్యప్రభావతి, శ్రీదేవి, రాధామాధవి తదితరులు పాల్గొన్నారు. ✦ చిన్నారుల్లో వచ్చే అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి వైద్య సేవలందిస్తే సంతోషకరమైన జీవితాన్ని గడపగలరని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌ను ఆమె సందర్శించారు. చికిత్స పొందుతున్న బాలలతో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ✦ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని నెహ్రూ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. పాతకూరగాయల మార్కెట్ వద్ద నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✦ బాలల వారోత్సవాలు ఈ నెల 20 వరకు నిర్వహిస్తామని డీఎస్ఈవో వాసుదేవరావు అన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను గురువారం డీఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ✦ రెడ్‌క్రాస్ కార్యాలయంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కృష్ణసింధూరి సహకారంతో జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు. ✦ కందుకూరి వీరేశలింగం పురమందిరంలో జూబ్లీ లైబ్రరీ అండ్ రీడింగ్ రూమ్ సమాజ్ ఆధ్వర్యంలో కార్యదర్శి ఆకుల వీర్రాజు అధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డీఎస్ఈఓ కె.వాసుదేవరావు

మాజీ ఎంపీ భరత్‌పై కేసు నమోదు

టి.నగర్, న్యూస్‌టుడే: ఎటువంటి అనుమతులు లేకుండా నగరంలో ర్యాలీ నిర్వహించి, నగరవాసులు స్వేచ్ఛకు అడ్డుతగలడంతో పోలీసులు వైకాపా నాయకులపై కేసు నమోదు చేశారు. ఈ నెల 13న నగరంలో భరత్ పిలుపుతో సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారులపై అనుమతులు లేకుండా ర్యాలీలో పాల్గొన్నందుకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆయనతో పాటు ర్యాలీకి ప్రధానంగా బాధ్యత వహించిన 26 మందిని గుర్తించి వారందరిపై కేసులు నమోదు చేశారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

శబరిమల యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

వి.ఎల్.పురం: శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్పస్వామి భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తుంది. 36 పుష్‌బ్యాక్ సీట్లు ఉంటే ఒక్కొక్క బస్సులో అనుభవం, రూట్‌పై అవగాహన ఉండే ఇద్దరు డ్రైవర్లు, భక్తులకు ఆడియో, వీడియో సౌకర్యాలు ఉంటాయి. రాజమహేంద్రవరం డిపో నుంచి ఆయా తేదీల్లో శబరిమల యాత్రకు వెళ్లేందుకు ఎనిమిది బస్సులు బుక్ అయ్యాయని ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి, డిపో మేనేజర్ కె.మాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిపో వద్ద శబరిమల ప్రత్యేక యాత్ర తొలి బస్సు ప్రారంభించారు.

ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

హుకుంపేట, బొమ్మూరు, న్యూస్‌టుడే: మహిళలకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ధవళేశ్వరంలోని స్కిల్‌హబ్‌లో సూయింగ్ మిషన్ ఆపరేటర్ (టైలరింగ్)పై రెండు నెలల కోర్సు నేర్పిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాచ్‌కు 30 మంది మహిళలు చొప్పున తర్ఫీదు ఇస్తున్నారు. శిక్షణ అనంతరం వీరికి పరీక్ష నిర్వహించి, ధ్రువపత్రాలు అందజేస్తామని స్కిల్ హబ్ ఇన్‌ఛార్జి టి.గణేష్ చెబుతున్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలు

నేర్పించే అంశాలు..

పంజాబీ దుస్తులు, చొక్కాలు, జాకెట్లు వంటివి కుట్టడం నేర్పిస్తారు. మొదట చేతి కుట్టు, పేపర్ కటింగ్ ద్వారా నేర్పుతారు. కొత్త రకాల మోడళ్లు నేర్పుతారు. కొత్తగా టైలరింగ్ నేర్చుకునే వారికి ఎక్కువ సమయం కేటాయిస్తామని శిక్షకురాలు కె.ప్రశాంతీ కుమారి చెబుతున్నారు.

రోజుకు రూ.500..

డిగ్రీ చదివాను. ఇంట్లో ఖాళీగా ఉండకూడదని టైలరింగ్ నేర్చుకుంటున్నా. కొత్త రకాల మోడళ్లలో కుట్టాలనేది నా కోరిక. ఇందులో నైపుణ్యం సాధించడం ద్వారా రోజుకు రూ.500 వరకు సంపాదించుకునే అవకాశం ఉంది.

- ఎం.వినీల, బాలాజీపేట

సొంతంగా దుకాణం పెడతా..

ఉపాధి కోసం టైలరింగ్ నేర్చుకుంటున్నా. సొంతంగా బొటిక్ పెట్టుకోవాలని అనుకుంటున్నా. మార్కెట్‌లో సాధారణ జాకెట్‌కు రూ.70, లైనింగ్ దానికి రూ.200 తీసుకుంటున్నారు. మోడల్ బట్టీ మారుతుంది.

- ఎస్.త్రివేణి, వేమగిరి

మాలాంటి వారికి ఉపయోగం..

ఇదే కోర్సు బయట నేర్చుకోవాలంటే రూ.6వేల నుంచి రూ.10వేల వరకు ఖర్చు పెట్టాలి. వీటితో పాటు తయారీ సామగ్రికి అదనపు ఖర్చులు కూడా అవసరం అవుతాయి. నేను ఇక్కడ నేర్చుకుంటూనే పిల్లలకు ఏకరూప దుస్తులు, చూడీదార్లు కుడుతున్నా.

- జి.జ్యోతి, బొమ్మూరు

కొత్తగా నేర్చుకోవాలంటే..

మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. టైలరింగ్‌లో పెట్టుబడి తక్కువగా ఉంటుంది. కొత్తగా టైలరింగ్ నేర్చుకోవాలని అనుకునేవారు ధవళేశ్వరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని స్కిల్‌హబ్‌లో సంప్రదించవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇస్తారు.

- వి.డి.జి.మురళీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

దివాన్‌చెరువులో కేంద్రీకృత విద్యుత్తు కార్యాలయం

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం, అనపర్తి నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు దివాన్‌చెరువులో కేంద్రీకృత విద్యుత్తు కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో ఇబ్బందులు ఎదురయ్యేవన్నారు. వాటిని తొలగించేందుకు ఈ మూడు కార్యాలయాలు ఒకేచోట ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సుమారు రూ.3కోట్లతో గ్రామీణ విద్యుత్తు డివిజన్ కార్యాలయ కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు.

ఉపవిద్యుత్తు కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన

కడియం, న్యూస్‌టుడే: కడియం మార్కెట్‌సెంటర్‌లో రూ. 2.45కోట్లతో ఉపవిద్యుత్తు కేంద్ర నిర్మాణ పనులకు శుక్రవారం ఉపసర్పంచి వెలుగుబంటి రఘురామ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో పల్లెల్లో మౌలిక వసతులు ఏర్పాటు వేగంగా జరుగుతోందన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దుకాణాల తనిఖీ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో చౌక ధరల దుకాణాలపై శుక్రవారం ఆర్డీవో కృష్ణ నాయక్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆన్‌లైన్ రికార్డులు, స్టాక్ పరిశీలన చేశారు. 360 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత చౌక ధరల దుకాణ డీలర్‌పై నిత్యావసర సరకుల యాక్ట్ సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేశారు. దుకాణంలో స్టాక్‌ను సీజ్ చేశారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు కాకినాడ జిల్లా, M/s.Smart Pre Engineered Building Systems, తిమ్మాపురం తరపున మేనేజింగ్ పార్టనర్లు వాసంశెట్టి రమేష్, మేరేటి దారగంగాధర రావు, వాసంశెట్టి నాగమణి గారలు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి ఇచ్చుచున్న పబ్లిక్ నోటీసు.

దిగువ షెడ్యూల్ దాఖలా రంగంపేట మండలం, కోటపాడు గ్రామం తాలూకు స.నెం.36/1A, LP No.5245 తాలూకు ఎ 1.20 సెంట్లు, కొలత ప్రకారం వెబ్ ల్యాండ్ పోర్టల్ లో నమోదైన ప్రకారం ఎ 1.36 సెంట్లు భూమిని సిరిగిన సత్తెయ్య, సిరిగిన వెంకన్న, సిరిగిన అప్పన్న గారలు చిల్లల వెంకట రాజు వద్ద నుండి ది.09-02-1942 తేదీన పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు ద.నెం.226/1942రు గా క్రయం పొందియున్నారు. దరిమిలా సిరిగిన వెంకన్న, సిరిగిన అప్పన్న గాల వాటాలను సిరిగిన సత్తెయ్య గారి కుమారులైన పాపారావు, వీరన్న గారలు ద.నెం.202/1968, 808/1968రు గా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజుల రీత్యా క్రయం పొంది యున్నారు. సిరిగిన సత్తెయ్య గారు, వారి కుమారులు అయిన పాపారావు, వీరన్న గారలు కాలం చేసిన పిదప మొత్తం షెడ్యూల్ ఆస్తులు వారల వారసులైన సిరిగిన కృపావతి వగైరాలకు (ఆరుగురు) దఖలు పడగా వారల వద్ద నుండి మా క్లయింట్ సదరు భూమిని క్రయం పొందుటకు పీర్పరచుకొని యున్నారు.

కాగా, పైన తెలిపిన ద.నెం.808/1968రుగా గల ఒరిజినల్ తమ వద్ద పోయినదని, సంబంధిత రికార్డు రిజిస్ట్రార్ వారి ఆఫీస్ లో కూడా పాడైపోయినదని పెద్దాపురం రిజిస్ట్రారు వారు ఇచ్చిన సర్టిఫికేట్లు మా క్లయింట్లుకు ఇచ్చి తెలిపియున్నారు.

కావున సదరు క్రయ వ్యవహారం పట్లనూ, సదరు ద.నెం.808/1968రు కల ఒరిజినల్ దస్తావేజు లభ్యం కాని పట్లనూ, సిరిగిన కృపావతి వగైరాలకు సదరు ఆస్తి పట్ల గల హక్కుల పట్లనూ ఎవరికి ఎట్టి ఆక్షేపణలు ఉన్ననూ, ఈ నోటీసు ప్రచురణ తేదీ లగాయతు 10 రోజులు లోగా మాకు తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. లేని యెడల మా క్లయింటు సదరు ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి తన పేరిట గాని, తన వారి పేరిట గాని క్రయం పొందెదరు. తదుపరి ఎట్టి క్లయములు మా క్లయింటును బైండు చేయజాలవు. సదరు ఆస్తి పట్ల చెల్లనేరవు.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, పెద్దాపురం సబ్-రిజిస్ట్రార్ లో చేరిన కోటపాడు పంచాయతీ/గ్రామం తాలూకు స.నెం.36/1A, LP No.299రు ఎ 1.36 సెంట్ల భూమికి హద్దులు **తూర్పు:** గల్లా కృష్ణ మాధవ్ గారి భూమి. **దక్షిణం:** గంధం బులి వెంకన్న గారి భూమి. **పడమర:** నాగుల చెరువు. **ఉత్తరం:** పుంత రోడ్డు. సదరు హద్దుల మధ్యస్థమైన ఎ 1.36 సెంట్ల భూమి అందలి సర్వం సహా.

కాకినాడ. ది.14-11-2025

పేపకాయల రామకృష్ణ, మల్లిపూడి సత్యనారాయణ, మాగాపు చైతన్య కుమార్, అడ్వకేట్స్ మెహర్ భవన్, రామారావుపేట, కాకినాడ. సెల్: 9440178750

మహారాజశ్రీ సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్) కొత్తపేట వారి కోర్టులో

మధ్య: ఎస్.ఓ.పి.నెం.1/25.

1. అగడ్డ మంగ, భర్త కృష్ణ, హిందూ, గృహిణి, వ.48, డోర్ నం. 3-136, రాజవరం గ్రామం, ఆత్రేయపురం మండలం. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, జే.సి.జే. కొత్తపేట,
2. కాయన ఆదిలక్ష్మి, భర్త శ్రీను, హిందూ, గృహిణి, వ.45, డోర్ నం. 3-31, ఉండేశ్వరం గ్రామం, సీతానగరం మండలం. తూర్పు గోదావరి జిల్లా, పి.జే.సి.జే. రాజమహేంద్రవరం.
3. పసుపులేటి శ్రీదేవి, భర్త నాగేశ్వరరావు, హిందూ, గృహిణి, డోర్ నం. 1-71. రాజవరం గ్రామం, ఆత్రేయపురం మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, జే.సి.జే. కొత్తపేట. ... పిటిషనర్స్

మరియు,

ద బ్రాంచ్ మేనేజర్, ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా, డోర్ నం. 7-30-20, మెయిన్ రోడ్, ఇన్నీసుపేట రాజమహేంద్రవరం. ... రెస్పాండెంట్స్.

ప్రకటన. (వాయిదా 05-12-2025)

పై నెంబర్ పిటీషన్ లో మెచ్యూర్డ్ అమౌంట్ రు.1,50,000/- ఎల్.ఐ.సి. పాలసీ నం.805369365 కు మరియు మెచ్యూర్డ్ అమౌంట్ రు.1,00,000/- ఎల్.ఐ.సి. పాలసీ నం.805369366కు పాలసీ దారురాలైన గనేస్తు వెంకట సత్యవతి మరియు ఆమె వారసులందరును చనిపోవుటచేతను, పై పాలసీలకు నామినీగా నున్న అన్ మారిడ్ సన్ ఆగడ్డ బాబీ కూడా చనిపోవుటచేతను, పాలసీదారురాలికి, నామినీకి పిటీషనర్స్ పాలసీ దారురాలికి స్వంత చెల్లెల్లు అవటము వల్ల, చనిపోయిన పాలసీ దారురాలికి గాని, చనిపోయిన నామినీ కి గాని పిటీషనర్స్ తప్ప వేరే వారసులు ఎవ్వరు లేనందున, పై పాలసీ అమౌంట్స్ కొరకు పిటీషనర్స్‌ను వారసులుగా డిక్లేర్ చెయ్యమని పిటీషనర్స్ పై కోర్టులో పై పిటీషన్ దాఖలు చెయ్యగా శ్రీయుత కోర్టు వారు ది. 28-08-2025 సం. తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవ్వరికి ఏవిధమైన, ఆక్షేపణలు గాని అభ్యంతరములు ఉన్నను వారు స్వయముగా గాని, వారి అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టులో పైన తెలిపిన వాయిదా రోజున ఉదయము గం. 10-30 ని॥లకు హాజరు అయ్యి వారి అభ్యంతరములను తెలియపర్చవలెను. లేని యెడల వారి పరోక్షమున పిటిషన్ గ్రంధము తీర్మానించబడును.

(కోర్టు వారి ఆర్డర్ Dt:7-11-25 ప్రకారం)

కొత్త పేట. ది.14-11-2025

పరిమి వి.వి.ఎస్.యు. నరసింహారావు, B.Sc, B.L. Advocate, High Court of A.P. Amaravathi డోరు నెం. 1-116. శ్రీ వీరభద్రనిలయం, వెలిచేరు-533 235, ఆత్రేయపురం మం॥. డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం 9866676486

విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన

రాజానగరం: తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సీపీఆర్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైనపుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఆ సమయంలో చేయాల్సిన సీపీఆర్‌పై రొటేరియన్ డా.పి.చంద్రమౌళి, రొటేరియన్ డా.సత్తి నరసింహ వివరించారు. విద్యార్థులతో ప్రయోగాత్మకంగా చేయించారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు రొటేరియన్ మండవిల్లి వెంకన్నబాబు, ఛార్టర్ అధ్యక్షుడు రొటేరియన్ తీగల రాజా, కార్యదర్శి రఘునాథరాజు, కోశాధికారి దావూద్, ప్రిన్సిపల్ వై.రాజశ్రీరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

రంగంపేట: చంద్రేడులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన జోగి రామాంజనేయులు కంప్యూటర్ బహూకరించారు. దాతను ఆత్మ కమిటీ సభ్యుడు మద్దిపూడి సత్తిబాబు, ప్రధానోపాధ్యాయుడు రమణబాబు, జాస్తి సత్తిబాబు సత్కరించారు.

శ్రద్ధగా చదువుకుంటే ఉన్నత భవిత

రాజానగరం: బాల్యం నుంచే చదువుపై శ్రద్ధ వహించాలని జీజీయూ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా.ఎం.డి.ధనరాజు పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దివాన్‌చెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. డీన్ డా.ధనరాజు, ప్రధానోపాధ్యాయుడు వై.రత్నరాజు విజేతలకు బహుమతులు అందజేశారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

కడియం: దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. నామవరం ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమం వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పునరావాస కేంద్రం సమకూర్చిన ట్రైసైకిళ్లతో పాటు ఇతర సామగ్రిని ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. గోరంట్ల మాట్లాడుతూ అంగవైకల్య శాతాన్ని బట్టి పింఛను అమలు చేస్తున్నామన్నారు. మానసిక స్థైర్యాన్ని నింపేందుకు వృత్తినైపుణ్య శిక్షణ అందించేందుకు శ్రీకారం చుట్టామని వివరించారు. నిచ్చెనకోళ్ల సత్తిబాబు, పెంకే కోటేశ్వరరావు, యర్రా ఉమామహేశ్వరి, అంకం గంగరాజు, లక్ష్మి పాల్గొన్నారు.

ట్రైసైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

దీపోత్సవం..

రాజానగరం: కార్తిక మాసం సందర్భంగా రాజానగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి దీపోత్సవం నిర్వహించారు. ఓం, స్వస్తిక్ తదితర ఆకారాల్లో ప్రమిదలు ఉంచి దీపాలంకరణ చేశారు. **బిక్కవోలు:** పందలపాకలో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. 18 మెట్లు ఏర్పాటు చేసి, 18 కలశాలు ఏర్పాటు చేశారు. అరటి డొప్పలతో దుర్గమ్మ మండపం నిర్మించారు.

భాజపా నాయకుల సంబరాలు

అనపర్తి టౌన్, గ్రామీణం, రంగంపేట, కడియం, రాజానగరం, కోరుకొండ: బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీయే విజయం నేపథ్యంలో భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనపర్తి దేవీ సెంటర్, రంగంపేటలోని ఎన్టీఆర్ జంక్షన్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కేకు కోసి నాయకులకు తినిపించారు. బాణసంచా కాల్చారు. ఎలుబండి సత్తిబాబు, మండవిల్లి గుప్తా, మద్దిపూడి సత్తిబాబు, గారపాటి రాంబాబు, గారపాటి శ్రీనివాస్, దుబాసి వరప్రసాద్ పాల్గొన్నారు. ● కోరుకొండ భాజపా కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడు అడపా సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో మద్దిపాటి రజిని, రాంబాబు, గణపతి తదితరులు పాల్గొన్నారు. ● కడియం దేవీసెంటర్‌లో భాజపా గ్రామీణ సమన్వయకర్త ఆకుల శ్రీధర్, బొరుసు సుబ్రహ్మణ్యం, ఈశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ● రాజానగరం బస్‌స్టాండ్ సెంటర్‌లో భాజపా మండలశాఖ అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు ప్రయాణికులకు మిఠాయిలు పంచారు.

నాయకులకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

రాజానగరంలో సందడి

సామూహిక కుంకుమ పూజలు

పెదపూడి: మండలంలోని సంపరలో భగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్తిక దీపోత్సవం, సీతారాముల కల్యాణంతో వేడుకలు ముగుస్తాయన్నారు.

కార్యాలయ ఆవరణ శుభ్రం

బొమ్మూరు డీసీపీయూ, డీఎంహెచ్‌వో, ఐసీడీఎస్ కార్యాలయ సముదాయాల వద్ద కాగితాలు, ప్లాస్టిక్ గ్లాసులు పేరుకుపోయి అధ్వానంగా మారింది. ఈ సమస్యపై 'ఈనాడు'లో శుక్రవారం 'అధ్వానంగా పరిసరాలు' శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. ఆయా శాఖల అధికారులు స్పందించారు. పరిసరాలు శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, బొమ్మూరు**

స్పందనకు వందనం

మురుగు ముందుకుపారక..

శౌటిలైట్ సిటీ సి-బ్లాక్ ఏటీఎం సెంటర్ వీధిలో చెత్త పేరుకు పోయింది. రోజుల తరబడి చెత్తను తొలగించక పోవడంతో పక్కనే ఉన్న మురుగు కాలువలోకి చేరుతుంది. ముందుకు పారక అవస్థలు ఎదురవుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు చెప్పినా పట్టించుకోవట్లేదు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మోరంపూడి**

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1982-83 మధ్య పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కడియపులంకలోని ఓ నర్సరీలో వీరంతా కలిశారు. నాటి స్నేహమాధుర్యాన్ని నెమరు వేసుకుంటూ, సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. కార్తిక మాసం కావడంతో కుటుంబాలతో కలుసుకున్నట్లు చెప్పారు. కడలిరెడ్డి త్రిమూర్తులు, రంపం వెంకటేశ్వరరావు, చిక్కాల సూర్యనారాయణ, వడ్డి పద్మనాభం, యేసు, గట్టి నాగేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

- న్యూస్‌టుడే, కడియం

భూపాలపట్నం సొసైటీలో సహకార వారోత్సవం

రాజానగరం: భూపాలపట్నం సహకార సంఘంలో శుక్రవారం అఖిల భారత సహకార వారోత్సవం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు మద్దిరెడ్డి బాబులు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ మాట్లాడుతూ నూతన వ్యాపార ప్రణాళికలను ప్రారంభించి తద్వారా వ్యాపార అవకాశాలను, సంఘాలను అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లాలన్నారు. డివిజనల్ సహకార అధికారి ఎం.కనకదుర్గారెడ్డి, డీసీఏవో జగన్నాథరెడ్డి, రామ్‌దాస్ సహకార శిక్షణా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులు జెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం ద్వారా బంగారంపై రుణాలు పొందే అవకాశాన్ని కల్పిస్తే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

గుమ్మళ్లదొడ్డిలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు

గోకవరం: గుమ్మళ్లదొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు శుక్రవారం దీనిని ప్రారంభించారు. అచ్యుతాపురం, వెదురుపాక, గుమ్మళ్లదొడ్డి గ్రామస్థులకు ప్రతి శుక్రవారం ఉచిత వైద్యసేవలందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శుక్లా తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ ప్రజారవాణా విభాగం (పీటీడీ) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని రెవెన్యూ భవన్‌లో ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం విజయ్‌ప్రకాష్‌బాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామోదరరావు మాట్లాడుతూ బస్సులు పెంచకుండా, పోస్టు ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఈయూ విజయవాడ జోనల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రావు, జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి.వి.ఆర్.వి.ప్రసాద్, ఆయా డిపోల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హార్దిక శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు
శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారి ఆశీస్సులతో సంపతనగరం గ్రామ TDP అధ్యక్షులుగా 2వ సారి నియమించబడి ప్రమాణస్వీకారం చేసిన TDP యువనాయకులు, శ్రీ కొనే చినబాబు గార్కి మా శుభాకాంక్షలు.
శ్రీ కొనే చినబాబు గారు సంపతనగరం, గ్రామ TDP అధ్యక్షులు

పెంటగట్ల నాగేశ్వరరావు TDP బూత్ ఇన్‌ఛార్జి, సంపతనగరం	పెంటగట్ల బాబూరావు సీనియర్ TDP నాయకులు, సంపతనగరం	సేనాపతి రాంబాబు TDP నాయకులు, సంపతనగరం
కొనే రవిరామకృష్ణ TDP నాయకులు, సంపతనగరం	తిక్కిరెడ్డి శ్రీను TDP నాయకులు, సంపతనగరం	మద్దిరెడ్డి సుబ్బారావు TDP నాయకులు, సంపతనగరం

బాలల దినోత్సవం.. సంతోషాల సమయం

కొంతమూరు ప్రభుత్వ పాఠశాలలో..

కడియం, బొమ్మూరు, మోరంపూడి, ధవళేశ్వరం, అనపర్తి గ్రామీణం, బిక్కవోలు, రాజానగరం: రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. పిల్లలకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ● అనపర్తి మండలం పీరారామచంద్రపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, బిక్కవోలు, మెళ్లూరు, కొంతమూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆడిపాడారు. పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. గొల్లలమామిడాడ లయన్స్ క్లబ్ శ్రీసూర్య వారి సహకారంతో బహుమతులు పంపిణీ చేశారు. ● నేటి బాలలే రేపటి పౌరులు అని ఎంఈవో నాగేశ్వరరావు పేర్కొన్నారు. కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు.

మెళ్లూరులో బహుమతులు పొందిన విద్యార్థులు

కవలగొయ్యి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో..

రైతు సేవా కేంద్రాలు ప్రారంభం

కోరుకొండ: రైతు సేవా కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి, కోరుకొండ గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలను రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరితో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేశారు. తనకాల నాగేశ్వరరావు, పుప్పాల వెంకటరత్నం, కంటే కేశవరావు, బత్తుల గోపాలకృష్ణ, మల్ల అప్పలనరసారావు, బద్దిరెడ్డి దొర తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్సలో నూతన పద్ధతులపై కార్యశాల

రాజానగరం, న్యూస్‌టుడే: జీఎస్ఎల్ వైద్య కళాశాలలో ఇండియన్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ఎండో సర్జన్స్ (ఐఏజీఈఎస్) నిర్వహించే ఫెలోషిప్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్ (ఎఫ్ఏఎల్ఎస్) అంకాలజీ-2025 కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. జీఎస్ఎల్ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న ఈ ఫెలోషిప్ మూడు రోజులు జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 75 మంది సర్జన్లు, 60 మంది జూనియర్ వైద్యులు పాల్గొన్నారు. నూతన పద్ధతులు తెలుసుకోడానికి, నైపుణ్యాలు పెంపొందించుకోడానికి ఇది ఉపయోగపడుతుందని ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.కృష్ణమూర్తి చెప్పారు. మొదటి, రెండు రోజులు వీడియో సెషన్లు, ప్యానల్ చర్చలు ఉంటాయి. చివరి రోజు సర్జన్లకు కార్యశాల జరుగుతుంది. అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఐఏజీఈఎస్ ద్వారా ఎఫ్ఏఎల్ఎస్ అంకాలజీ ధ్రువీకరణ పత్రాలు అందిస్తారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.తరుణ్ గోగినేని, చీఫ్ పాట్రన్ డా.గన్ని భాస్కరరావు మాట్లాడారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన వేదికలు

బిక్కవోలు: గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు పుట్టిన అయ్యంకి వెంకట రమణయ్య పుట్టిన కొంకుదురులో ఘనంగా నిర్వహించారు. కూటమి నేత సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి ఎన్.బాల తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

రంగంపేట: రంగంపేట గ్రంథాలయంలో వారోత్సవాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గ్రంథాలయాల విశిష్టతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. దీనికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే, స్థానిక నాయకులు వి.వి.వి.మాణిక్యం, గ్రంథాలయాధికారి నల్లమిల్లి రామకోటేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రభుత్వం, భక్తుల సంయుక్త సహకారంతో నిర్మిస్తున్న జంట ఆలయాల పునః నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.

కొంకుదురులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

శ్రద్ధాంజలి

మంచితనం, ప్రేమ, ఆప్యాయతతో మా అందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీ మార్గాని వెంకట్రావు గారి మరణం మాకు తీరనిలోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ మార్గాని వెంకట్రావు గారు
జననం: 1-1-1958, మరణం: 4-11-2025
శ్రీకృష్ణపట్నం

భార్య: శ్రీమతి సత్యవతి
అన్నయ్య: మార్గాని సత్యనారాయణ
వదిన: శేషారత్నం

కుమారులు: మార్గాని రామకృష్ణ, మార్గాని నాగేశ్వరరావు, మార్గాని వెంకటేశ్వరరావు
కోడళ్లు: మార్గాని రమాదేవి, మంగాదేవి, గౌరీప్రసన్న, పద్మావతి
అన్నయ్య కుమారుడు: మార్గాని శివకృష్ణ
కుమార్తెలు: మట్టా వీరలక్ష్మి, మట్టా సత్యవతి, కాండేటి కుమారి
అల్లుళ్లు: చంద్రరావు (లేటు), మురళీమోహన్, సత్తిబాబు
మనుమలు, మనుమరాండ్రు, మేనల్లుళ్లు మరియు బంధుమిత్రులు

పెదకార్యం: ది. 16-11-2025 ఆదివారం, రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, వావిలేటిపాడు నందు గల సాగరిక అపార్ట్‌మెంట్, ఎ బ్లాక్, ఫ్లాట్, నెం. 201 కాపురస్తులు ముత్యాల శ్రీ వెంకసాయి మోహన శివ దాస్ గారి భార్య అనంత లక్ష్మి గారికి రిజిస్టర్ సెటిల్మెంట్ డీడ్ 5485, తేది 14-05-2024 తేదీన ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన ఆస్తిని M/s త్రౌదిశ్రీ ఆగ్రో ఎగ్జిం ప్రైవేటు లిమిటెడ్, కాకినాడ వారు కొల్లెటరల్ సెక్యూరిటీగా చూపించి, SME కాకినాడ బ్రాంచ్ నుండి ఋణ సదుపాయం పొందుటకు సదరు బ్యాంకు వారిని సంప్రదించియున్నారు. కానీ సదరు ఆస్తికి సంబంధించిన లింక్ దస్తావేజు 12565, తేది.08-12-2022 తేదీన ముత్యాల శ్రీ వెంకసాయి మోహన శివ దాస్ గారు రాజానగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ చేయించుకున్న దస్తావేజు, అడవిపాలెం-మేడపాడు ఆర్ అండ్ బి రోడ్ లో 01-09-2025 తేదీన పోయినదని, దానిపై యలమంచిలి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసి, 03-10-2025 తేదీన నాన్ ట్రేసిడ్ సర్టిఫికేట్ పొందినట్లు తెలిపియున్నారు. ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలో నా క్లైంట్ ఋణ సదుపాయం కల్పించు విషయమై ఎవరికైనను అభ్యంతరములు ఉన్న యెడల సదరు బ్యాంకు వారిని కాని, ఈ క్రింది అడ్రస్‌లో గాని తెలియపరచవచ్చును. లేని యెడల ఈ ఆస్తిని నిష్పేచీ ఆస్తిగా భావించి సదరు ఆస్తిపై రుణ వ్యవహారములు పరిశీలించెదరు.

ఆస్తి వివరం: తూ.గో.జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన రాజానగరం మండలం, పాలచర్ల గ్రామంలో ఆర్.ఎస్.నెం. 246, 247, 248, 249, 262, 263, 281/1, 281/2, 281/3, 281/4, 282/1, 282/2, 283/1 దాఖలా ఆస్తిని గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే అప్రూవల్ కాబడిన లేఅవుట్ నెం: RLP2020/DTCP-GUDA-PALA-000140 దాఖలా ప్లాట్.నెం. 578, 1022.74 చ.గ స్థలమునకు హద్దులు.
తూర్పు: దివాన్ చెరువు నుండి పాలచర్ల పోవు రోడ్డు అ. 101.5 లు.
దక్షిణం: ఆర్.ఎస్.నెం: 283/2 దాఖలా ఆస్తి అ. 88-9 లు.
పడమర: ప్లాట్ నెం 570, 571, 572 ల్లు దాఖలా స్థలం అ. 105-3 లు.
ఉత్తరం: ప్లాట్ నెం.577 దాఖలా స్థలం అ. 89-5 లు.

పాలకొల్లు తేది: 14-11-2025

సం/- **తోలేటి వెంకటేశ్వరరావు,** బి.ఎ., బి.ఎల్ స్టేట్ బ్యాంక్ ప్యానల్ అడ్వకేట్, సెల్: 94404 67946

భాజపా నాయకుల సంబరాలు

నిడదవోలు : బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో నిడదవోలు గణపతికూడలిలో భాజపా నాయకులు శుక్రవారం వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మోర్త ప్రమోద్‌కుమార్, మండల అధ్యక్షుడు చింతల బాలాజీ వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఎస్సీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

కొవ్వూరు పట్టణం : ఎస్సీల సంక్షేమానికి కమిషన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఛైర్మన్ కె.ఎస్.జవహర్ అన్నారు. కమిషన్ సభ్యుడిగా నియమితులైన మేకల దాస్ శుక్రవారం కొవ్వూరులో జవహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కమిషన్ చేపట్టే కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో పసల పూడి సుబాష్‌చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌ను సన్మానిస్తున్న కమిషన్ సభ్యుడు దాస్

అర్హత ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి

అర్జీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వగా సంక్షేమ పథకాలకు అర్హత, రెవెన్యూ సమస్యలు, రీసర్వే, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అర్జీలు ఇచ్చారు. ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూకు నివాళి

నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిడదవోలు : నిడదవోలు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నియోజకవర్గ సమన్వయకర్త మేడవరపు భద్రం దొర పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు దారపు రెడ్డి సుజాత, రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు చీర, సారె సమర్పణ

ఉండ్రాజవరం : మండలంలోని వేలివెన్ను మొగ కూడలిలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతలు మహాలక్ష్మమ్మ, ముత్యాలమ్మ వార్లకు శశి విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, రాధారాణి దంపతులు శుక్రవారం చీర, సారె సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, సర్పంచి అత్తిలి సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళుతున్న భక్తులు

పాదులు, పిచ్చిమొక్కల తొలగింపు

ఈనాడు స్పందన

కొవ్వూరు పట్టణం : విద్యుత్తు స్తంభాల మధ్య వేలాడే తీగలకు అల్లుకున్న పాదులను తొలగించారు. ఈనెల 14న 'తీగలను అల్లుకున్న పాదులు' శీర్షికన ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ పట్టణ ఏఈ జగదీశ్వరరావు స్పందించి టోల్‌గేట్ నుంచి ఔరంగాబాదు మధ్యలో తీగలకు అల్లుకున్న పాదులు, ఆ పరిసరాల్లో పిచ్చిమొక్కల తొలగింపు పనులు శుక్రవారం చేయించారు. వేలాడుతున్న తీగలను కూడా సరి చేయించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు.

ప్రోత్సహిస్తే.. పతకాలు సాధిస్తాం..!

జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్న చిన్నారులు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, చాగల్లు

చదువులో రాణిస్తూనే.. ఇష్టమైన ఆటల్లో శిక్షణ పొందుతూ అవకాశం వచ్చినప్పుడు సత్తా చాటుతున్నారు కొవ్వూరు, చాగల్లు ప్రాంత చిన్నారులు. పాఠశాలల్లో క్రీడల సౌకర్యాలు లేకున్నా నిత్య కృషితో మెలకువలు ఒంటబట్టించుకుని క్రీడల్లో రాణిస్తూ పుట్టిన ఊరు, చదువుతున్న పాఠశాల, తల్లిదండ్రులకు పేరు తెస్తున్నారు. ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాగిస్తామని చెబుతున్నారు. భావి జీవితానికి లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

దేశానికి సేవ చేస్తా..

జి.రోష్ని.. చాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. టార్గెట్ బాల్ క్రీడలో రాణిస్తోంది. ఈ ఏడాది ఆగ్రాలో జరిగిన జాతీయస్థాయి, నెల్లూరులో జరిగిన సీనియర్ టార్గెట్ బాల్ పోటీల్లో బంగారు పతకాలు సాధించింది. 2022లో ఎస్‌జీఎఫ్ అండర్-14 సబ్ జూనియర్స్ హ్యాండ్‌బాల్, 2023లో హ్యాండ్‌బాల్, ఈ ఏడాదిలో అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. క్రీడల్లో రాణించి ఆర్మీ అధికారిణిగా దేశానికి సేవ చేస్తానని చెబుతోంది.

పోలీసు అధికారినవుతా..

బి.రాధాశ్రీవిజయ్. కొవ్వూరులో 4వ తరగతి చదువుతున్నాడు. మూడేళ్లుగా కరాటే నేర్చుకుంటూ జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నాడు. 2023లో రాష్ట్రసాయిలో మూడు, ఈ ఏడాదిలో రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ ఏడాది ఏలూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కటా విభాగంలో రజత, కుమితే విభాగంలో బంగారు పతకాలను పొందాడు. భవిష్యత్తులో పోలీసు అధికారిని అవుతానని చెబుతున్నాడు.

పాఠశాలకు పేరు తెస్తా..

యు.ప్రవీణ్.. కొవ్వూరు పీఎంఎంపీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రెండుసార్లు ప్రతిభ కనబర్చి తొలి ప్రయత్నంలోనే జాతీయస్థాయి పోటీల్లో ఆడుతున్నాడు. 5వ తరగతి నుంచే వాలీబాల్ సాధన చేస్తూ మెలకువలు ఒంటబట్టించుకున్నాడు. భారతదేశం తరపున ఆడి కొవ్వూరు, పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తానని ధీమాగా చెబుతున్నాడు.

క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం..

కె.అభిలాష్.. దొమ్మేరు ఉన్నత పాఠశాల విద్యార్థి. 'సెపక్ తక్రా'లో సత్తా చాటుతున్నాడు. గతనెల అనంతపూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి త్వరలో జార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. గతంలో రాష్ట్రస్థాయిలో రెండుసార్లు, జాతీయస్థాయిలో ఒకసారి ఆడి సత్తా చాటాడు. క్రీడా కోటాలో ఉద్యోగం సంపాదించడమే లక్ష్యమని చెబుతున్నాడు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

గోపాలపురం : గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల పరిధిలోని పదో తరగతి కేంద్రాలను జిల్లా అధికారులు శుక్రవారం పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.అమలకుమారి, పరీక్ష విభాగపు సీనియర్ అధికారి ఉమామహేశ్వరరావు, పరీక్షల సెక్షన్ ఇన్‌ఛార్జి రాజకుమార్ ఆయా మండల శాఖాధికారులతో కలిసి కేంద్రాలను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్తు, బల్లలు, పాఠశాల చుట్టూ రక్షణ గోడ, ఇతర సౌకర్యాలు చూశారు. అనంతరం ఆయా మండల విద్యాశాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

నల్లజర్ల, న్యూస్‌టుడే: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం (వెంకటరామన్నగూడెం) ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాల శుభ్రతపై శుక్రవారం కవులూరు, తిమ్మన్నపాలెం ప్రజలకు అవగాహన కల్పించారు. ఖాళీ స్థలాల్లో సేంద్రియ పద్ధతిలో ఆకు కూరలు, కాయగూరలు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మొక్కలు, విత్తనాలను ఉచితంగా అందించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చదువు ఆవశ్యకతను వివరించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ఇన్‌ఛార్జులు డాక్టర్ విజ్జి, డాక్టర్ యు.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మద్దిపాటి పుట్టినరోజు వేడుకలు

200కేజీల కేకు కోస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

గోపాలపురం, నల్లజర్ల న్యూస్‌టుడే: గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పుట్టిన రోజు వేడుకలను ద్వారకాతిరుమలలోని వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, వివిధ శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేశారు. నాయకులు ఏర్పాటు చేసిన 200 కేజీల కేకును ఎమ్మెల్యే కోశారు. పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గోపాలపురం మండల నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కాకర్ల తులసి, సొసైటీ అధ్యక్షులు వద్దమూడి రమేష్, గద్దే హరిబాబు, పసుమర్తి రాఘవచౌదరి, వేములు నాగరాజు, జ్యేష్ఠ శ్రీధర్, బూరెడ్డి వాసు, ఇతర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోపాలపురం, దేవరపల్లి మండలాల్లోనూ వేడుకలు నిర్వహించి గ్రామాల్లో కేకులు కోసి, మిఠాయిలు పంచారు. ● దేవరపల్లి మండలం బంధపురం అభిమానులు గొల్లగూడెంలో దివ్యాంగుల ఆశ్రమంలో కేకు కోసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ● దూబచర్ల శివారులోని గాంధీకాలనీ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ తదితరులున్నారు.

ఎంపీడీవోగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

నిడదవోలు : నిడదవోలు ఎంపీడీవోగా టీవీ సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెంటపాడు మండల పరిషత్తు కార్యాలయంలో ఏవోగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

తహసీల్దార్‌గా కృష్ణారావు..

నల్లజర్ల : నల్లజర్ల మండలం తహసీల్దార్‌గా పి.కృష్ణారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సీఆర్డీఏ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

నేటి నుంచి బంగారుపాపమ్మ ఉత్సవాలు

తాళ్లపూడి : అన్నదేవరపేటలో బంగారుపాపమ్మ ఉత్సవాలు ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. రంగులరాట్నాలు, పలు దుకాణాలను ఏర్పాటు చేశారు. 15న మ్యాజిక్ షో, 16న కూచిపూడి నృత్యం, 17న నాటిక ప్రదర్శన, 18న జబర్దస్త్, డ్యాన్స్ హంగామా, 19న రాక్‌స్టార్ ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశామన్నారు.

రేపు నిడదవోలులో 5కే రన్

నిడదవోలు : నిడదవోలు పట్టణ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 16న 5కే రన్ అండ్ వాక్ నిర్వహించనున్నట్లు ఛైర్మన్ భూపతి ఆదినారాయణ శుక్రవారం తెలిపారు. పాల్గొనదలచిన వారు ఆ రోజు ఉదయం 6 గంటలకు పట్టణంలోని ఐ లవ్ నిడదవోలు పార్కు వద్దకు చేరుకోవాలన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు నిడదవోలుకు చెందిన పసుపులేటి హరివెంకటరామ్‌ప్రసాద్ కుటుంబ సభ్యులు రూ.43 వేల విరాళాన్ని శుక్రవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం పర్యవేక్షకుడు పి.రాంబాబు అభినందించారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నిడదవోలు : తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ వారిని మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అయినీడి పల్లారావు, యాళ్ల రామారావు ఆయన వెంట ఉన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం, వడ్లూరు, కాల్దరి, మోర్త, పాలంగి, సూర్యారావుపాలెం, పసలపూడి, వడ్లూరు, సత్యవాడ తదితర గ్రామాల్లో సీఆర్పీలు ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్త విభజనపై శుక్రవారం అవగాహన కల్పించారు. గాజు, ప్లాస్టిక్ తదితరాలను విభజించటం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. వర్మీకంపోస్టు తయారీపై వివరించారు.

'ఏకపక్ష నిర్ణయాలు తగదు'

నిడదవోలు : నిడదవోలు పట్టణ వజ్రోత్సవాలను ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను భాగస్వాములు చేయకుండా ఇష్టానుసారం నిర్వహించడం తగదని పట్టణ ప్రజల సంక్షేమ సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు అన్నారు. గణపతికూడలిలో ఐ లవ్ నిడదవోలు పార్కు వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అఖిలపక్షం ఏర్పాటు చేసి పండగ వాతావరణంలో వజ్రోత్సవాలు నిర్వహించాలన్నారు.

పుంత రోడ్డుపై పాట్లు

పెరవలి మండలం ఖండవల్లిలో గోదావరికి వెళ్లే పుంత రోడ్డు దుస్థితి ఇది. చినుకుపడితే బురదమయంగా మారుతోంది. ట్రాక్టర్లు తప్ప ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితి. ఉదయాన్నే పొలాలకు వెళ్లే రైతులు, గోదావరిలో స్నానాలకు వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకున్న వారే లేరని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

పొంచి ఉన్న ప్రమాదం

నిత్యం రద్దీగా ఉండే నల్లజర్ల నుంచి ప్రకాశరావుపాలేనికి వెళ్లే బీటీ రహదారి పక్కన విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళల్లో దగ్గరకు వచ్చే వరకు స్తంభం కనిపించకపోవడంతో చోదకులు అవస్థలుపడుతున్నారు. తప్పించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. దానిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ నల్లూరి రామకృష్ణను వివరణ కోరగా విద్యుత్తు స్తంభం తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

ఇలాగైతే లోపలికి వెళ్లేదెలా..?

నిడదవోలు నెహ్రూనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గంలో చుట్టు పక్కల రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్రం ప్రధాన ద్వారం ఎదురు నుంచి ఆసుపత్రి ఆవరణంతా ధాన్యం ఆరబెట్టటడంతో లోపలికి వెళ్లేందుకు దారి లేకుండాపోయింది. ఆసుపత్రి ముందు భాగంలో ధాన్యం ఆరబెట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

ఆహార నియమాలతో మధుమేహం నియంత్రణ

నల్లజర్ల, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఆహార నియమాలు పాటిస్తూ శారీరక శ్రమపై దృష్టిసారించడం వల్ల మధుమేహాన్ని నియంత్రించొచ్చని పోతవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శైలజ పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పీహెచ్‌సీ వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ● ఉండ్రాజవరంలో ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి దుర్గామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు సాయం

తాళ్లపూడి : ఇటీవల వేగేశ్వరపురంలో ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడిన విద్యార్థులకు రూ. 37 వేలు సాయం అందించినట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు తెలిపారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఈ మొత్తాన్ని సేకరించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, కనకదుర్గా, పద్మావతి, శంకరం, నాని పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **JALEM ANUSHA,** Wife of **SATEESH KUMAR,** Resident of D.No. 4-167, Markondapadu Village, Chagallu Mandal, East Godavari District. I have changed my name from **GANTI ANUSHA** (Old Name) to **JALEM ANUSHA** (New Name) Henceforth I am being called **JALEM ANUSHA** as per Affidavit dated 14-11-2025 for all Purposes. VIPPARTI PRABHAKAR Advocate, Notary, E.G, Dt., A.P.

PASSPORT MISSING

I, Kondabathula Sirisha, W/o. Rajkumar, Residing at 2-30, Chintala Peta, Chodavaram, Nallajerla Mandalam, Gundepalli, East Godavari Dist-534111. I am residing in above address, recently i lost my passport with bearing no.**U8380475** lost by me on **10-11-2025** while travelling from Eluru to Chodavaram by bus. So if anybody finds it kindly inform to above address.

Ph : 85550 58005

కృషి, పట్టుదలతో విజయం

మాట్లాడుతున్న సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నాగలక్ష్మి

కొవ్వూరు పట్టణం : కృషి, పట్టుదలతో చదివితే సాధించలేనిది లేదని సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కొవ్వూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేజిస్ట్రేట్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు ఇష్టమైన క్రీడల్లో రాణించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు పి.హరీష్, పీవీపీ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

కొవ్వూరు పట్టణం : అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం శ్రద్ధ చూపాలని, వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడాన్ని నిలిపివేయాలని కొవ్వూరు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సీహెచ్ మాణిక్యాంబ కోరారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు కొవ్వూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలసి సిబ్బంది సచివాలయాల్లో శుక్రవారం వినతి పత్రాలు అందించారు. మాణిక్యాంబ మాట్లాడుతూ మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్‌ఎ యాప్‌ను రద్దు చేయాలని, మెనూ పరిమాణాన్ని పెంచాలని, అంగన్‌వాడీలకు అదనపు పనులు అప్పగించవద్దని కోరారు. ప్రాజెక్టు పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

పంచదార బస్తాల లోడు లారీ బోల్తా

గోపాలపురం : హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం పంచదార బస్తాలతో వస్తున్న లారీ గోపాలపురంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున బోల్తాపడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడినట్లు హైవే పోలీసులు తెలిపారు. అతి వేగంగా రావడం, ఎదురుగా ఉన్న మలుపు తెలియకపోవడంతో లారీ బోల్తా పడి ఉండవచ్చునని వారు చెబుతున్నారు.

మరమ్మతులతో నిలిచిన బస్సు

నల్లజర్ల : తాడేపల్లిగూడెం నుంచి జంగారెడ్డిగూడెం వెళుతున్న ఆర్టీసీ బస్సు గేర్ రాడ్డు విరిగిపోవడంతో ప్రకాశరావుపాలెం ప్రధాన కూడలి సమీపంలో శుక్రవారం సాయంత్రం నిలిచిపోయింది. పరిమితికి మించి ఎక్కువమంది మంది ప్రయాణికులు ఎక్కడం వల్ల ఒత్తిడి పెరిగి గేర్ రాడ్డు విరిగిపోయినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో ప్రయాణికులు మరో బస్సు, ఆటోల్లో గమ్యస్థానాలకు వెళ్లారు.

పుస్తక పఠనంతో ఉజ్వల భవిత

కొవ్వూరు, నిడదవోలు, తాళ్లపూడి, నల్లజర్ల, న్యూస్‌టుడే : చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవడితే ఉజ్వల భవిత సాకారమవుతుందని వక్తలు పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలిరోజు సందేశాత్మక కథలు చెప్పే పోటీలు నిర్వహించారు. ● కొవ్వూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జరిగిన సభకు కౌన్సిలర్ తోట లక్ష్మీప్రసన్న అధ్యక్షత వహించగా ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ● నందిన సుబ్బారావు, లీలావతి నిడదవోలు శాఖా గ్రంథాలయంలో ఉత్సవాలను మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ అధికారి జి.తారాకుమారి వారోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు కళాశాల ప్రధానాచార్యురాలు లెఫ్టినెంట్ డాక్టర్ డి.రుద్ర చేతుల మీదుగా బహుమతులు అందించారు. ● తాళ్లపూడిలోతహసీల్దార్ లక్ష్మీలావణ్య ఉత్సవాలను ప్రారంభించారు. ● నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జి.సుశీల ఆధ్వర్యంలో వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

కొవ్వూరులో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ రత్నకుమారి

నిడదవోలులో వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఆదినారాయణ

ఘనంగా బాలల దినోత్సవం

గోపాలపురం, దేవరపల్లి : గోపాలపురం, దేవరపల్లి మండలాల్లోని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వివిధ పోటీల్లో విజేతల బహుమతులు అందజేశారు. వాదాలకుంటలోని ప్రాథమిక పాఠశాలకు యువజన సేవా సంఘం సభ్యులు గ్యాస్ పొయ్యి, ఇతర సామగ్రి అందజేశారు.

దమ్మెన్నులో చిన్నారుల సందడి

కొవ్వూరు పట్టణం : స్థానిక రెండో వార్డులోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు,సభ్యులు బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, మహ్మద్‌హుస్సేన్, కూచిపూడి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజాన రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండల పరిధిలోని గ్రామాల్లో విద్యార్థులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పైపై మెరుగులే..!

నిడదవోలు గ్రంథాలయంలో సమస్యలే అధికం

న్యూస్‌టుడే, నిడదవోలు

నిడదవోలులోని నందిన సుబ్బారావు, లీలావతి శాఖా గ్రంథాలయంలో కొంత వరకు పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉన్నా.. భవనం, వసతుల విషయంలో సమస్యలు తప్పడం లేదు. దీనికి 2011వ సంవత్సరంలో నూతన భవనం సమకూరింది. నిర్మాణ సమయంలోనే గోడలు బీటలు వారాయి. వర్షం కురిసినప్పుడు భవనం పైభాగంలో నీరు నిలిచిపోతోంది. దీనివల్ల స్లాబ్ దెబ్బతిని లీకవుతోంది. చెదలు పడుతున్నాయి. పుస్తకాలు భద్రపరిచేందుకు, పాఠకులు చదువుకునేందుకు రెండు గదులే ఉన్నాయి. ఎక్కువ మంది వస్తే కూర్చుని చదువుకునే అవకాశం ఉండడం లేదు. స్థలం చాలక ఫర్నీచర్ మూలకు చేర్చారు. పైఅంతస్థు నిర్మించాలనే ప్రతిపాదన చాలాకాలంగా ఉన్నా కార్యరూపం దాల్చడం లేదు. జనరేటర్ ఉన్నా పని చేసిన కాలం కన్నా పని చేయని కాలమే ఎక్కువ కావడంతో గ్రంథాలయంలో నిరుపయోగంగా మూలకు చేరింది. గతంలో మూడు కంప్యూటర్లు ఉండేవి. అవి చోరీకి గురవడంతో తర్వాత ఒక కంప్యూటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది పని చేయడం లేదు. చుట్టూ ఉన్న గోడ ఎత్తు చేయాల్సి ఉంది. ఆవరణ పల్లంగా ఉండడంతో వర్షం కురిసినప్పుడు నీరు నిలిచిపోతోంది. లోపల ఫ్లోరింగ్ శిథిలమైంది. స్టోర్‌రూం లేకపోవడంతో పుస్తకాలు ఉన్న గదిలోనే ఇతర సామగ్రి ఉంచాల్సి వస్తోంది. నాలుగేళ్లుగా దినపత్రికల విక్రయాలు లేకపోవడంతో భారీగా పేరుకుపోయాయి. గ్రంథాలయ భవన నిర్మాణ సమయంలో వేసిన రంగులు వెలిసిపోవడంతో మాజీ కౌన్సిలర్ సుంకవల్లి శ్రీధర్ తన తండ్రి గణేశ్వరరావు జ్ఞాపకారం రంగులు వేయించారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పాఠకులు కోరుతున్నారు. పాఠకులకు ఇబ్బందులు ఎదురవకుండా ఏర్పాటు చేశామని, దాతలు ముందుకొస్తే అభివృద్ధికి అవకాశం కలుగుతుందని గ్రంథాలయ అధికారి గద్దె శ్రీనివాసరావు తెలిపారు.

దెబ్బతిన్న గచ్చు

మూలకు చేరిన జనరేటర్

ప్రకటన

మహా రాజ శ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు లో

E.P.No.17/2024 in O.S.No.188/2011

బిట్వీన్ :

పులగం సూర్రెడ్డి (died) వగైరా ...డి.హెచ్.ఆర్స్/వాదులు

మరియు

పంతం వరలక్ష్మి వగైరా ...జె.డి.ఆర్స్ /ప్రతి వాదులు

పై నెంబరు దావా లో డిక్రీ బాకి రికవరి నిమిత్తం ఈ జె.డి. ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్థి ది.12.12.2025 నం.రం. తేదీన ఉదయం గం.10–30 ని. లగాయతూ వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలంకాబడే ఆస్తి వివరం

Total extent of Ac.0.48 cents of wet land in two items i.e., **1st Item:-** southern side an extent of Ac.0.10 1/2 cents in full extent of Ac.0-21 cents covered in R.S.No.22/4-A, and **2nd Item:** Southern side an extent of Ac.0.37 1/2 cents in full extent of Ac.0.74 cents in R.S.No.22/5-A and L.P.No.122 situated Malleswaram Village, Annavarappadu Grampanchayat area, Peravali Mandal, Penugonda sub-Registry area, W.G.Dt. is as **bounded by: East** : Branch canal, **West** : Bund of Nakkala Kalava, **North** : Land of Pantham Krishna Murthy, **South** : Land of Kotipalli Ganapathi Rao and others.

Within the above boundaries an extent of Ac.0.48 cents of agricultural land along with all easmantary rights therein etc.,

DHR's Value is Rs.4,00,000/-
Amin Value (test) is Rs.30,00,000/-
Market Value is Rs.8,64,900/-
Jdrs value is not mentioned
// BY ORDER//

ఇందుకూరి వెంకట నరసింహరాజు
డి.హెచ్.ఆర్స్ తరపు న్యాయవాది
ది.14.11.2025 తణుకు. సెల్: 9948193227

(c) eenadu

తిమ్మక్క.. వేయి పూలై వికసించనీ

చల్లని తల్లి కదలిపోవడంతో కన్నీళ్లు

భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : చెట్లనే తన బిడ్డలుగా భావించి.. రహదారికి ఇరువైపులా వేలాది మొక్కలు నాటి.. వాటిని వృక్షాలుగా పెంచిన వృక్ష మాత.. పద్మశ్రీ 'సాలుమరద' తిమ్మక్క (114) శుక్రవారం తుది శ్వాస విడిచారనే సమాచారం కన్నడనాడును దిగ్భ్రమకు గురిచేసింది. మొక్క పేరు వింటూనే.. గుర్తొచ్చే ఘనమైన పేరు.. తిమ్మక్క. కొద్ది నెలలుగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ జయనగరలోని అపోలో ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందారు. అలనాటి మైసూరు రాష్ట్రంలో- 1911 జూన్ 30న ఇప్పటి తుమకూరు జిల్లా గుబ్బిలో ఆమె జన్మించారు. మాగడి తాలూకా హులికల్ గ్రామానికి చెందిన బిక్కల చిక్కయ్యతో వివాహమైంది. ఇద్దరూ అవిద్యావంతులు కావడంతో స్థానికంగా ఉన్న కంకర క్వారీలో పని చేస్తూ.. జీవనసాగరాన్ని ఈదేవారు. సంతాన ప్రాప్తి లేని నేపథ్యంలో.. ఆ జ్ఞాపకం వచ్చిన ప్రతిసారీ ఓ మర్రి మొక్క నాటుతూ.. మహా వనాలను విస్తరింప చేశారు. వాటితో పాటు ఏపుగా పెరిగి నీడను ఇచ్చే వృక్షాలుగా మారే మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తూ వచ్చారు. రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించడం ఓ యజ్ఞంలా భావించారు. మొక్కలకు కంచె వేసి, నీరు పోస్తూ, కావలి కాశారు. వారు పెంచిన మొక్కలు ఎనిమిది వేల వృక్షాలుగా మారాయి. మాగడి తాలూకా కుదూరు- హులికల్ మధ్య 4.5 కి.మీ. రహదారిలో వీరు పెంచిన 385 వృక్షాలు ఇప్పటికీ విరాజిల్లుతున్నాయి. వరుసగా మొక్కలు నాటడంతో 'సాలుమరద' అనేది ఆమె ఇంటిపేరైంది. తన ఆలనా, పాలన చూసుకునేందుకు ఉమేశ్ అనే యువకుడ్ని కుమారునిగా దత్తత తీసుకుంది. భారత ప్రభుత్వం 2019లో ఆమెకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది. కర్ణాటక రాజ్యోత్సవ, ఇందిరాప్రియదర్శిని వృక్ష మిత్ర, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, నాడోజ పురస్కారం, ఇందిరారత్న, మహిళా సబలీకరణ, హసిరుతాయి, మరగళ తాయి, జగజ్యోతి బసవణ్ణ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్.. తదితరాల పేరిట పురస్కారాలు దక్కించుకున్నారు. అమెరికాలోని లాస్‌ఏంజిల్స్, ఓక్‌ల్యాండ్‌లలో తిమ్మక్క పేరిట పర్యావరణ శిక్షణ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేశారు. తన గ్రామం కదూరులో ఆసుపత్రిని నిర్మించేందుకు చివరి వరకు శ్రమిస్తూ వచ్చారు. బసవరాజ బొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు నాలుగు వేల చదరపు అడుగుల ఇంటి స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం ఆమెను 2022లో పర్యావరణ రాయబారిగా నియమించి, మంత్రి హోదాను ఇచ్చింది. తిమ్మక్క మృతికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి ఈశ్వర ఖండ్రే, మాజీ ప్రధానమంత్రి దేవేగౌడ, మాజీ ముఖ్యమంత్రులు యడియూరప్ప, సదానందగౌడ, జగదీశ్ శెట్టర్, బసవరాజ బొమ్మై, కేంద్ర మంత్రి కుమారస్వామి, ఇతర ఎమ్మెల్యేలు, ఎంపీలు సంతాపాన్ని ప్రకటించారు.

నాటి రాష్ట్రపతి కోవింద్ నుంచి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న తీపి జ్ఞాపకం..



ఇటీవల ఓ వేదికపై.. తిమ్మక్కను సత్కరిస్తున్న మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడ, హోం మంత్రి పరమేశ్వర్

ఏడు కిలోమీటర్లకు.. గంటన్నర సమయం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : గర్భిణి అయిన తన భార్యను ఏడు కి.మీ. దూరంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు గంటన్నరకు పైగా సమయం పట్టిందని ఒక యువకుడు సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. వర్తూరు నుంచి హెచ్ఏఎల్ రోడ్డులో ఎనిమిది నెలల గర్భిణి అయిన తన భార్యను తీసుకువెళ్లేందుకు హైరానా పడ్డానని వీడియో కూడా పెట్టారు. ఇంట్లో ఉన్నప్పుడు పురిటి నొప్పులు వస్తే, ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే వాహన రద్దీ ఉంటే ఏం చేయాలో బోధ పడడం లేదని ఆక్రోశించారు.

బిహార్ నేర్పిన కొత్త వ్యూహం

ఈనాడు, బెంగళూరు : బిహార్ విధానసభ ఎన్నికల ఫలితాలు కన్నడనాట కొత్త రాజకీయ వ్యూహాలకు జీవం పోసింది. మూడు నెలలుగా రాష్ట్ర నేతలను ఎవరిని పలుకరించినా బిహార్ ఎన్నికల గురించే చర్చించేవారు. ఇక అధికార పక్షం చేపడుతున్న ఓట్ల చోరీకి ఈ ఎన్నికల ఫలితాలను ముడిపెట్టి మరీ విశ్లేషణ చేసేది. శుక్రవారం ఎట్టకేలకు ఫలితాలు రానేవచ్చాయి. ఈ ఫలితాల్లో ఎన్‌డీఏ ఘన విజయం సాధించగా.. కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఫలితాలతో కన్నడనాట అధికారంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో సహజంగానే నిరుత్సాహం ఆవరించగా.. భాజపా, జేడీఎస్ కూటమి ఉత్సాహంతో ఉరకలేసింది.

కాంగ్రెస్ స్థాయి వేరే

ఉత్తరాది రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నాయకత్వానికి, కర్ణాటక నాయకత్వానికి సహజంగానే వ్యత్యాసం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ స్వతంత్రంగా పోటీ చేసి 2023లో 135 స్థానాల్లో గెలుపొంది ఎన్‌డీఏ కూటమిని సులువుగా నిలువరించే స్థితిలో ఉంది. రాష్ట్రంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ వంటి మేటి నాయకులు జాతీయ నాయకత్వ ప్రభావం రాష్ట్రంపై పడకుండా కాపుకాయగలరు. పైగా.. ఇక్కడి విపక్షంలోని భాజపా, జేడీఎస్ బలమైన నాయకత్వం లేక తల్లడిల్లగా.. వీరికి జాతీయ నాయకత్వమే ఆధారంగా మారుతోంది. ఈ కారణంగా బిహార్ ఎన్నికల ఫలితాల ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై నేరుగా పడే అవకాశం లేదని బెంగళూరు విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.పి.రీమ్యా అభిప్రాయపడుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల రాజకీయాలను దక్షిణ భారత పార్టీల రాజకీయాలతో నేరుగా పోల్చలేమని వీరు విశ్లేషిస్తున్నారు. బిహార్‌లో కాంగ్రెస్ కూటమి ఓటమి బాధ్యతను ఆ పార్టీ అగ్ర నాయకత్వానికే అంటగట్టగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపోటముల బాధ్యత నేరుగా రాష్ట్ర నాయకులే స్వీకరిస్తారు.

కోలారు : బిహార్‌లో భాజపా జయభేరి మోగించడంతో ఆ పార్టీ శ్రేణుల సందడి

'మార్పు' కష్టమే..

అధికార కాంగ్రెస్ పార్టీలో ఈ నెలలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయని రాజకీయ వర్గాలు నిన్నటిదాకా విశ్లేషించాయి. పార్టీ అగ్రనేతలంతా ఈ ఎన్నికలపైనే దృష్టి సారించటంతో ఈ ఫలితాల తర్వాత ఇక్కడి వ్యవహారాలను చక్కబెడతారని అందరూ అంచనా వేస్తున్నారు. నాయకత్వ మార్పు, మంత్రివర్గ విస్తరణ వంటి కీలక ప్రక్రియలకు బిహార్ ఎన్నికలే అడ్డుగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్ ఓటమి పాలవటంతో రాష్ట్ర నాయకత్వాన్ని అంత సులువుగా మార్చబోరన్న వాదన కూడా వినిపిస్తోంది. బిహార్ ఫలితానికి కారణాలపై విశ్లేషణ సభలు, సమావేశాలకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ఒక రకంగా ఈ ఫలితం సిద్ధరామయ్యకు వరంగా మారిందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తోంది.

ఓట్ల చోరీతోనే వారి విజయం

ముఖ్యమంత్రి నిప్పులు

ఈనాడు, బెంగళూరు : మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటక మాదిరిగానే బిహార్ ఎన్నికల్లోనూ ఎన్‌డీఏ ఓట్ల చోరీకి పాల్పడింది. ఆ కారణంగానే ఇంత పెద్ద విజయం ఆ కూటమికి దక్కిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ఫలితాలపై స్పందించారు. నేను బిహార్‌కు వెళ్లలేదు. మేమెందుకు ఓడిపోయామో కచ్చితంగా చెప్పలేమన్నారు. ఓబీసీలు నిర్ణయాత్మకంగా ఉండి కూడా ఎన్‌డీఏ గెలిచిందంటే బహుశ నితిశ్ కుమార్ ఓబీసీ కాదేమోనని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

- ఇదే ఫలితాలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో విజయాలు సాధించాలంటే మేము వ్యూహాత్మక విధానాలు అనుసరించాల్సి ఉందన్నారు. కర్ణాటక మాదిరిగా బిహార్‌లో మహిళలకు రూ.10,000ల ఆర్థిక సాయం ప్రకటించటమే ఎన్‌డీఏ గెలుపునకు దోహదపడ్డాయని ఇప్పుడే చెప్పలేమన్నారు.
- ఈ ఫలితంపై విపక్ష భాజపా నేత ఆర్.అశోక్ మాట్లాడుతూ ఓటమిలో రాహుల్‌గాంధీ రికార్డును ఎవరూ అందుకోలేరని ఎద్దేవా చేశారు. కేవలం ఓటమి పరాభవాన్ని తప్పించుకునేందుకే కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' ప్రస్తావన తెస్తోందన్నారు.
- కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి స్పందిస్తూ 2028లో కర్ణాటకలోనూ బిహార్ ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విజయం ప్రజాస్వామ్యం సాధించిన విజయమన్నారు.
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర మాట్లాడుతూ దేశానికి ప్రధాని మోదీ నాయకత్వం అనివార్యమని బిహార్ ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఓట్ల చోరీ ఆరోపణ చేసే కాంగ్రెస్‌కు ఈ ఫలితం గుణపాఠం చెప్పిందన్నారు.

'ఓటమి బాటలో రాహుల్ జీవితం'

కార్యకర్తకు లడ్డూ తినిపిస్తున్న విపక్షనేత అశోక్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఓటమిలో త్వరలో సెంచరీ కొడతారని విపక్ష నేత- భాజపా సీనియర్ నాయకుడు ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. గత పదకొండేళ్లలో దేశంలో జరిగిన వివిధ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో 95 ఓటముల్ని ఆయన మూటగట్టుకున్నారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో ఎన్‌డీఏ ఘన విజయాన్ని సాధించిన నేపథ్యంలో పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు, ఎమ్మెల్సీ చలువాది నారాయణ స్వామితో కలిసి నిర్వహించిన వేడుకల్లో అశోక్ పాల్గొన్నారు. కొందరికి లడ్డూలు తినిపించి, మరికొందరికి వితరణ చేశారు. బిహార్‌ను జంగిల్ రాజ్ కాకుండా మోదీ, నీతిశ్ కుమార్ నాయకత్వానికే అక్కడి ఓటర్లు పట్టం కట్టారంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు. కర్ణాటకలోనూ ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పి ఇంటికి పంపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్సీ చలువాది నారాయణ స్వామి

కాపలాదారు దారుణహత్య

రామనగర, న్యూస్‌టుడే : బెంగళూరు-మైసూరు జాతీయ రహదారిపై బిడది సమీపాన కదంబ హోటల్‌లోకి చొరబడిన ఆగంతకులు నిశాంత్ (25) అనే కాపలాదారును కొందరు దారుణంగా హత్య చేసి పరారయ్యారు. బాధితుడు చెన్నపట్టణ తాలూకా కొండాపుర గ్రామానికి చెందినవాడు. విధులు ముగించుకుని హోటల్‌లోనే నిద్రపోయాడు. హత్య అనంతరం నిందితులు సీసీ కెమెరాకు సంబంధించిన డీవీఆర్‌ను తమతో తీసుకువెళ్లారు. శుక్రవారం వేకువ జామున సిబ్బంది అక్కడకు వచ్చిన అనంతరం హత్య విషయం వెలుగులోకి వచ్చింది.

సాంబారులో విషప్రయోగం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : వ్యక్తిగత ద్వేషంతో పొరుగింటి వారిని హత్య చేసేందుకు వారు చేసుకున్న సాంబారులో కొందరు విషాన్ని కలిపారు. విషం కలిపిన విషయం తెలియక సాంబారు అన్నాన్ని తిన్న మద్దరెడ్డి, భాగ్యమ్మ, మణి, సుబ్రహ్మణి, ఈశ్వరమ్మ, మద్దక్క, మంజునాథ్, భాను అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా మారింది. బాగేపల్లి సమీపంలోని దేవరెడ్డిపల్లి గ్రామంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ కుశాల్ చౌక్సె గ్రామానికి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు.

రాళ్లురువ్విన ఆరుగురి అరెస్టు

బెళగావి, న్యూస్‌టుడే : హుక్కేరి తాలూకా హత్తరగి టోల్‌గేట్ వద్ద నవంబరు ఏడున రైతులు ధర్నా చేస్తున్న సమయంలో అక్కడకు వచ్చిన పోలీసులపై రాళ్లు రువ్విన ఘటనలో ఆరుగురిని అరెస్టు చేశామని యమకనమరడి ఠాణా పోలీసులు తెలిపారు. నాటి ఘటనలో డీవైఎస్పీ మహంతేశ సజ్జనతో కలిపి 12 మంది సిబ్బంది గాయపడ్డారు. పోలీసు జీపు, ఒక బస్సు, కొన్ని వాహనాలు ధ్వంసం అయ్యాయి. హుక్కేరి తాలూకాలోని వేర్వేరు గ్రామాలకు చెందిన శివప్ప తాతప్ప వాణి, వినాయక దురదుండి కోటేవాలె, చెన్నేగౌడ బసవరాజ ససాలట్టి, ప్రశాంత అశోక ముగళి, ఉల్లాగడ్డి ఖానాపుర మల్లప్ప, సోమనాథ బసయ్య హిరేమఠలను నిందితులుగా గురించామని ఎస్పీ భీమాశంకర గుళేద తెలిపారు.

రన్యా కేసు విచారణ కొనసాగింపు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నటి రన్యారావు, ఆమెకు మద్దతుగా నిలిచి, అరెస్టయిన తరుణ్ కుటుంబ సభ్యులు వేసుకున్న అర్జీల విచారణ ఉన్నత న్యాయస్థానంలో కొనసాగింది. బెయిలు ఇవ్వడం లేదని వారి కుటుంబ సభ్యుల వాదనను ఆలకించిన న్యాయస్థానం.. బెయిలు రాకపోవడానికి కారణాలను సమగ్రంగా వివరించాలని అదనపు సొలిసిటర్ జనరల్ అరవింద్ కామత్‌కు సూచించారు. కాఫీపోసా చట్టం కింద అరెస్టయితే కనీసం ఏడాది పాటు బెయిలు రాదని వారి కుటుంబ సభ్యులకు ఇప్పటికే స్పష్టం చేశామని అరవింద్ కామత్ చెప్పారు.

బాల భారతమే మహోన్నతం!

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

విధానసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పుష్పార్చన చేస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశాభివృద్ధి సాధనకు బాలలు శాస్త్ర, సాంకేతికాంశాల్లో మరింత పట్టు పెంచుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక విద్య స్థాయిలోనే వారిని మూఢనమ్మకాలకు దూరంగా ఉంచడం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధానమంత్రి దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రాథమిక విద్యాశాఖ శుక్రవారం విధానసౌధలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలలే దేశానికి భవిష్యత్తని, ఉత్తమ విద్యతో వారు పరిణతి సాధించాలని సూచించారు. 'బాలలను నెహ్రూ అమితంగా ప్రేమించేవారు. విద్యకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని తపించేవారు. చాచాజీ చూపిన బాటలోనే మా సర్కారు పయనిస్తోంది. ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాది వేసిన ఆయనపైనా కొందరు విమర్శలకు దిగడం సరికాదు. గాంధీ, నెహ్రూ తదితరులు త్యాగాలు చేస్తేనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందనే విషయం మరచిపోకూడదు. యువకుడిగా నెహ్రూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. కారాగారవాసం అనుభవించారు. భారత్ స్వేచ్ఛావాయువులు పీల్చేలా చేశారు. ఆపై.. వ్యవసాయం, విజ్ఞానం, నీటిపారుదల, సాంకేతిక పరిజ్ఞానం తదితరాల విస్తృతికి పునాది వేశారు' అని వివరించారు. ప్రతిభ ఎవరి సొత్తూ కాదని, నాణ్యమైన విద్య పేద పిల్లలకు అందిస్తే ఎంతో ఉన్నతికి ఎదుగుతారని విశ్లేషించారు. వారి కోసమే కన్నడనాట 900 'కర్ణాటక పబ్లిక్‌స్కూల్స్' ప్రారంభించామన్నారు. మనిషిని మనిషిగా ప్రేమించి, గౌరవించాలని బాలలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులకు అన్ని వసతులూ కల్పించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో మంత్రి మధుబంగారప్ప, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నజీర్ అహ్మద్, గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు హెచ్.డి.రేవణ్ణ, శాసనసభ్యుడు విజయానంద కాశప్పనవర్, ఎమ్మెల్సీ బల్కిస్ బాను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ పోటీల్లో విజేతలకు చెక్కులు అందిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధు, మంత్రి మధుబంగారప్ప

ఉత్తమ రైతు మహిళలను సత్కరిస్తున్న మంత్రులు కె.హెచ్.మునియప్ప, డాక్టర్ సుధాకర్, దినేశ్ గుండూరావు తదితరులు

చిరు ధాన్యాలకే పెద్దపీట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వడంతో పాటు చిరుధాన్యాల పంట సాగుపై రైతులు దృష్టి పెట్టాలని రాష్ట్ర ఆహార- పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప పిలుపునిచ్చారు. బెంగళూరు జీకేవీకే ఆవరణలో కృషి మేళా వేదికపై శుక్రవారం సాయంత్రం ఉత్తమ మహిళా రైతులు, యువ రైతులకు పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. రసాయనాల వినియోగం ఎక్కువైతే ఆ ప్రభావం మనిషి ఆరోగ్యంపై పడుతుందని హెచ్చరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు మాట్లాడుతూ రైతుల ఆరోగ్యమే దేశానికి బలమని వివరించారు. ఉన్నత విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ మాట్లాడుతూ హరిత విప్లవం ద్వారా ఆహార సమృద్ధి సాధించేందుకు వీలైందని, ఇది మరింత వేగంగా విస్తరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ జగ్గేశ్, ఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సురేశ్, డైరెక్టర్లు డాక్టర్ శివలింగయ్య, డాక్టర్ హనుమంతప్ప, డాక్టర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పికిల్‌బాల్ తెచ్చిన సందడి!

జోరుగా సాగుతున్న కసరత్తు

ఈనాడు, బెంగళూరు : జాతీయ క్రీడా ప్రాధికార, కేంద్ర క్రీడాశాఖల గుర్తింపు పొందిన ఉత్సాహంతో కర్ణాటక పికిల్‌బాల్ సమాఖ్య, ప్రియా 'సబల మిల్లెట్స్' సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ పికిల్‌బాల్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. బెంగళూరులోని ది స్పోర్ట్స్ స్కూల్‌లో గురువారం ప్రారంభమైన ఈ పోటీల్లో జాతీయ స్థాయి క్రీడలు ముగియగా, శుక్రవారం ఓపెన్, ఏజ్ లెవెల్ పోటీలు ఆసక్తిగా సాగాయి. క్రీడలతో ఆరోగ్యం, ఆ ఆరోగ్యానికి శ్రేష్ఠమైన ఆహారం అనే నినాదాలతో ఈ పోటీ ప్రాంగణం హోరెత్తింది. ప్రియా సంస్థ సబల చిరు ధాన్యాల ఉత్పత్తుల స్టాల్ వద్ద క్రీడాకారులు, వారి శిక్షకులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తరలివచ్చి వీటిని కొనుగోలు చేశారు. ఈ ఉత్పత్తుల్లోని పోషకాల ప్రత్యేకతలు ఏమాత్రం శ్రమ లేకుండా శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయన్న సందేశం ఆకట్టుకుంది. మొత్తం 45రకాల ఉత్పత్తులు ఈ ప్రాంగణంలో హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు సంస్థ ఉద్యోగులు వెల్లడించారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మార్గదర్శి చిట్‌ఫండ్ స్టాల్‌ను ప్రేక్షకులు ఆసక్తిగా సందర్శించారు. వీరికి సంస్థ కీలక సమాచారంతో కూడిన కిట్లను అందజేసింది. నేడు, రేపు ఈ పోటీలు నిర్వహిస్తామని కర్ణాటక పికిల్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీహర్ష తెలిపారు.

సబల రుచులు ఆరగిస్తూ ..ఆటను వీక్షిస్తూ

మార్గదర్శి స్టాల్ వద్ద కిట్ల వితరణ

డిజిటల్ అరెస్టు పేరిట మోసం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్.. చిత్రంలో ఏఎస్పీ తదితరులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: విశ్రాంత ఎంఈవోను డిజిటల్ అరెస్టు పేరిట మోసం చేసి విడతల వారీగా రూ.30 లక్షల నగదు దోచుకున్న 12 మంది అంతర్రాష్ట్ర ముఠాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ కడప జిల్లా సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.12.58 లక్షలు నగదు, 17 సెల్‌ఫోన్లు, 13 బ్యాంకు పుస్తకాలు, ఆరు చెక్కు పుస్తకాలు, 52 ఏటీఎం కార్డులు, 16 సిమ్ కార్డులను పోలీసులు జప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను శుక్రవారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. అరెస్టు అయిన వారందరూ ఉన్నత చదువులు చదివిన వారే. వీరి వయసు 22 నుంచి 35 ఏళ్ల లోపు మాత్రమే ఉండటం గమనార్హం. వేంపల్లెకు చెందిన విశ్రాంత ఎంఈవో వీరారెడ్డికి ఈ ఏడాది ఫిబ్రవరిలో దిల్లీలోని తిలక్‌నగర్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు పెద్ద కేసులో చిక్కుకున్నారని సీబీఐ, ఎన్ఐఏ, ఈడీల పేరిట ఆయన్ను బెదిరించి విడతల వారీగా రూ.30 లక్షల డబ్బులు వారి ఖాతాల్లోకి వేయించుకున్నారు. ఆ విశ్రాంత అధికారి.. చివరికి ఇది మోసమని తెలుసుకుని వేంపల్లె పోలీసులను బాధితుడు ఆశ్రయించడంతో వారు రంగంలోకి దిగి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ నచికేత్ శుక్రవారం వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన ఆర్.నరసింహ అలియాస్ నవీన్‌తో పాటు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు నిందితులను అరెస్టు చేశారు.

మంగళూరులో మహా మోసం

మంగళూరు: మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని ఒక అపరిచితుడు ఒక మహిళను (58) బెదిరించాడు. ఆమె నుంచి దశల వారీగా రూ.1.81 కోట్లను తన ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. మరో పది రోజుల పాటు ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకూడదని, మీపై నిఘా కొనసాగుతుందని దుండగుడు హెచ్చరించాడు. ఫోన్ చేసిన వ్యక్తి తనను వినోద్ రాథోడ్‌గా పరిచయం చేసుకున్నాడు. అనంతరం రాజేశ్ మిశ్రా అనే వ్యక్తితో కలిసి వీడియోకాల్ చేసి బెదిరించారు. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన బాధితురాలు మంగళూరు సైబర్ క్రైమ్ ఠాణాలో శుక్రవారం ఫిర్యాదు చేసింది.

వెనక్కు తగ్గిన చెరకు రైతులు

బాగలకోటె, న్యూస్‌టుడే : టన్ను చెరకుకు రూ.3500 మద్దతుధర ఇవ్వాలని పదకొండు రోజుల నుంచి ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేస్తూ వచ్చిన రైతులు కొంత వెనక్కు తగ్గారు. చెరకు మిల్లుల యాజమాన్యాల నుంచి రావలసిన బకాయిలను విడుదల చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర ముధోళలోని రైతు సంఘాల నాయకులకు శుక్రవారం హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో రైతులకు విడుదల చేయవలసిన రూ.100 కోట్ల బకాయిలను రెండు రోజుల్లో రైతుల ఖాతాలకు పంపించేందుకు పరిశ్రమల యజమానులు అంగీకరించారని ఆయన చెప్పారు. శనివారం నుంచి చక్కెర మిల్లులు పని చేస్తాయని, రైతులు చెరకు సరఫరా చేస్తారని మంత్రి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

ఆధునిక సేద్యం.. ప్రదర్శన అద్భుతం!

కృషిమేళాకు జనస్పందన

వివిధ రకాల కూరగాయల ప్రదర్శన

బెంగళూరు (యలహంక),న్యూస్‌టుడే : వ్యవసాయం, ఉద్యాన వనాల పంటలు- వాటి ఉత్పత్తులు, పశుసంపద, ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రత్యేకతలు తెలుసుకునేందుకు ఉపకరించే 'కృషి మేళా- 2025' బెంగళూరు, చుట్టుపక్కల జిల్లాల వారిని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇక్కడి ప్రత్యేకతలు తెలుసుకున్నాక.. ప్రత్యేకించి రైతుల ఆనందానికి అవధులు లేవు. నగరంలోని జీకేవీకే ఆవరణలో బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు 'కృషి మేళా' గురువారం ప్రారంభించగా.. శుక్రవారం వివిధ అంశాలతో ఆకట్టుకుంది. పండ్లు, బియ్యం, గోధుమలు ఆకు కూరలు తదితర వాటిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. అరటి, మామిడి, ఆరంజి, దానిమ్మ తదితర పండ్ల తోటల వివరాలను నగర విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల నిర్వాహకులు ఏకంగా ఒక రోజు సెలవు ప్రకటించి విద్యార్థులకు ఈ ప్రదర్శన చూపడానికి చర్యలు తీసుకున్నారు. పట్టుచీరలు, నేత వస్త్రాల ఉత్పత్తి, వివిధ రకాల పంటల సాగు వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. గురువారం 8.51 లక్షల మంది ప్రదర్శనను తిలకించగా.. మరుసటి రోజు ఆ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. అనుకున్నట్లే జనం పోటెత్తారు.

రిమోట్‌తో పని చేసే ట్రిల్లర్ వాహనం

● రిమోట్ ద్వారా పనిచేసే ట్రిల్లర్ వాహనం పని విధానాన్ని ఇక్కడ ప్రదర్శించారు. ఆ వాహన వివరాలు తెలుసుకునేందుకు రైతులు ఆసక్తి చూపించారు. ట్రిల్లర్ సాయంతో వ్యవసాయ చక్కగా సాగించవచ్చని తెలుసుకున్నారు. మొత్తం వ్యవసాయాన్ని 'రిమోట్' ద్వారా చేపట్టవచ్చనే వివరాలు ఆసక్తిగొలిపేవే.

● అందమైన జర్మనీ గ్రేజైంట్ కుందేలు సందర్శకులను ఆకట్టుకుంది. అంగూర్ జాతికి చెందిన కుందేలును రైతు చందన శ్రమకోర్చి జర్మనీ నుంచి తెప్పించుకున్నారు. ఈ కుందేలు ఏసీ గదిలో మాత్రమే పెరుగుతోంది. కృషిమేళా శనివారం సాయంత్రం వరకు కొనసాగుతుంది.

పెద్ద గుమ్మడి కాయ, కందగడ్డ భళే

రిమోట్‌తో పని చేసే ట్రిల్లర్ వాహనం

చరిత్ర చాటే కళాదర్పణం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : భారతదేశ చరిత్ర, వారసత్వాన్ని నమోదు చేసే కళాఖండాలు, ప్రచురణలను సంరక్షించేందుకు అంకితమైన కోల్‌కతాకు చెందిన 'విరాసత్ ఆర్ట్' సంస్థ బెంగళూరులోని ప్రభుత్వ చిత్ర కళా పరిషత్తులో 'హిందూస్తాన్ ఫైల్స్: 1757-1950' పేరిట ఓ ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది. యూరోపియన్ చిత్రకారులు గీచిన చిత్రలేఖనాలు, స్వాతంత్ర్య పోరాట సమయంలో రాసుకున్న ఉత్తరాలు, పటాలు, అరుదైన పుస్తకాలు, కాళీఘాట్ పట చిత్ర, కన్నారిపార లిథో-ప్రింట్లు, రాత ప్రతులు, ఛాయాచిత్రాలు తదితరాలను ప్రదర్శించారు. రాజా రామమోహనరాయ్, రవీంద్రనాథ్ ఠాగూర్, వారన్ హేస్టింగ్స్, టిప్పు సుల్తాన్, లార్డ్ కారన్‌వాలిస్, జమిని రాయ్ రాసుకున్న లేఖలు, కోహినూర్ వజ్రం తరలింపునకు సంబంధించిన అధికృత దాఖలాలు, భారత రాజ్యాంగం మొదటి ప్రతి ప్రదర్శనలో ఉంచారు. చిత్రకళా పరిషత్తు గౌరవ అధ్యక్షుడు ఎంటీ ప్రభాకర్ ప్రదర్శనను ప్రారంభించారు. విరాసిత్ ఆర్ట్ డైరెక్టర్ గణేశ్ ప్రతాప్ సింగ్, క్యూరేటర్ బాసు ఆచార్య, కార్యక్రమ సంచాలకుడు ఎలోరా సింగ్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిత్రంలోని అంశాలను వివరిస్తున్న కళాకారుడు

ఓట్ల చోరీ కేసులో బెంగాలీ అరెస్టు

కలబురగి, న్యూస్‌టుడే : ఆళంద నియోజకవర్గంలో ఓట్ల చోరీకి పాల్పడిన ఆరోపణలపై బాపి ఆద్య (27) అనే నిందితుడ్ని పశ్చిమ బెంగాల్‌లోని నాడియా జిల్లాలో అరెస్టు చేశారు. ఆళంద నుంచి బెంగాల్‌కు వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు ఆ ప్రాంతానికే చెందిన నిందితుడి నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, కొన్ని సాంకేతిక ఉపకరణాలను జప్తు చేసుకున్నారు. ఇప్పటికే అరెస్టయిన కొందరు నిందితుల ఖాతాల నుంచి ఆద్య బ్యాంకుకు కొంత నగదు బదిలీ అయింది. దాని ఆధారంగా సిట్ కార్యాచరణ చేపట్టింది.

ఉన్నత విలువల విద్యకు పెద్దపీట

అధికారికి ట్రోఫీ అందిస్తున్న అజయ్ రామ్‌దేవ్ (కుడి)

అధికారుల సమావేశంలో అజయ్ రామ్‌దేవ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : జాతీయ సైనిక పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమగ్ర శిక్షణ విభాగం డీజీ లెఫ్టినెంట్ జనరల్ అజయ్ రామ్‌దేవ్ బెంగళూరులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బోధన విధానాలు, వ్యూహాత్మక వృద్ధికి తీసుకుంటున్న చర్యలపై రెండు రోజుల పాటు నిర్వహించిన సమావేశాలు గురువారం సాయంత్రం ముగిశాయి. ప్రతిభావంత సంస్థల ప్రిన్సిపాళ్లకు స్మరణికలు, ట్రోఫీలు ఇచ్చారు. సీబీఎస్ఈ, ఎన్‌డీఏ బోధన విధానాలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న శిక్షణ విధానాన్ని అజయ్ రామ్‌దేవ్‌కు వివరించారు. మరింత ఉన్నత విలువల విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

వేధింపులతో వివాహిత ఆత్మహత్య

బళ్లారి, న్యూస్‌టుడే: భర్త, ఆడబిడ్డ వేధింపులతో తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబ సభ్యులు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. బళ్లారి నగరం సిరుగుప్ప రహదారిలో నివాసముంటున్న గురు అనే వ్యక్తి ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. భార్య చైత్ర ఇంటి వద్ద ఉంటున్నారు. ఇటీవల భార్యాభర్తలు తరచూ ఘర్షణ పడేవారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన చైత్ర(36) గురువారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబసభ్యులు గుర్తించి మృతదేహాన్ని బీఎంసీఆర్‌సీకి తరలించారు. శుక్రవారం మృతురాలి కుటుంబసభ్యులు బళ్లారికి చేరుకుని భర్త, ఆడబిడ్డపై బళ్లారి మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపరీక్ష తర్వాత మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

బీటీపీఎస్‌లో ఆకట్టుకున్న అగ్నిమాపక ప్రదర్శన

ప్రకృతి వైపరీత్యాలపై నమూనా ప్రదర్శన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీసీ మహమ్మద్ ఝుబేర, చిత్రంలో అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కుడతిని సమీపంలోని బీటీపీఎస్‌లో ఒక్కసారిగా అగ్నిప్రమాదం.. మంటలు ఎగసిపడుతున్నాయి.. చుట్టుపక్కల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు అరుపులు.. కేకలతో దూరంగా పరుగులు తీశారు. ప్లాంట్‌లో ఉన్న కార్మికులు, ఉద్యోగులు రక్షించండి...రక్షించండి కేకలు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఆరోగ్య సిబ్బంది ఘటనా స్థలానికి అంబులెన్స్, అగ్నిమాపక శకటాలతో చేరుకున్నారు. ప్రమాదంలో సొమ్మసిల్లి పడిన ఉద్యోగులు, కార్మికులను భుజాలపై బయటకు తీసుకుని వచ్చారు. కొంత మంది బయటకు పరుగులు తీస్తూ వచ్చారు. సొమ్మసిల్లి పడిన వారికి ప్రాథమిక అందించి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.. ఈ ఘటన నిజం అనుకుంటే పొరబడినట్లే.. జిల్లా యంత్రాంగం, పోలీస్‌శాఖ, కర్ణాటక విపత్తు నిర్వహణ ప్రాధికార, విపత్తు స్పందన బృందం, బీటీపీఎస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విపత్తు నివారణ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన నమూనా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఏడీసీ మహమ్మద్ ఝుబేర మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత వైపరీత్యాలు, ఏవైనా ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాల సేవలు విశిష్టమైనవి అన్నారు. వాణిజ్య దుకాణాలు, కర్మాగారాలు వంటి పెద్ద భవనాల్లో ప్రమాదవశాత్తు భవనం కూలిపోయే పరిస్థితి చాలా క్లిష్టమైంది. అలాంటి సందర్భాల్లో వారు నమ్మకంగా తమ విధులను నిర్వర్తిసారన్నారు. బి.ఎ.ఆర్. డీఎస్పీ తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేంద్ర విపత్తు నిర్వహణ దళం అధికారి రామ్‌భజ్ మాట్లాడుతూ కేంద్ర విపత్తు నిర్వహణ దళం మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ నిస్వార్థ సేవలను అందిస్తోందన్నారు. అధికారులు ఉదయనాయక్, జ్యోతిలక్ష్మి, అశోక్ బొమ్మనహళ్లి, అశోక్, ప్రసాద్ గోఖలే, వరుణ్‌కుమార్, పరమేశ్వర్, ప్రకాష్ పాల్గొన్నారు.

సొమ్మసిల్లి పడిపోయిన వారిని బయటకు తీసుకు వచ్చేదిలా..

ప్రాథమిక చికిత్స తర్వాత అంబులెన్స్‌లో తరలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

నేడు మేయర్, ఉప మేయర్ ఎన్నిక

ఆసీఫ్‌బాషా, ముండ్లూరు ప్రభంజన్‌కుమార్, గాదెప్ప పేర్ల పరిశీలన

ముండ్లూరు ప్రభంజన్‌కుమార్

ఎన్.ఎం.డి.ఆసీఫ్ బాషా

పి.గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 24వ విడత మేయర్ జనరల్, ఉప మేయర్ జనరల్ మహిళకు రిజర్వు చేయడంతో పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. కేపీసీసీ అధ్యక్షుడు డి. కె. శివకుమార్ ఆదేశాలతో పరిశీలన బృందంలో సభ్యులుగా ఆర్. వి. వెంకటేశ్, సూరజ్ హెగ్డే బళ్లారికి చేరుకుని 26 మంది కార్పొరేటర్లతో విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు. కార్పొరేటర్ల అభిప్రాయాలను పార్టీ అధిష్ఠానానికి పంపుతున్నాం. నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కార్పొరేటర్లకు సూచించారు.

పార్టీల వారీగా బలాబలాలు

బళ్లారి నగర పాలికెలో మొత్తం 39 వార్డులు ఉన్నాయి. 2021 ఏప్రిల్‌లో జరిగిన నగర పాలికె ఎన్నికల్లో కాంగ్రెస్-21, భాజపా-13, స్వతంత్రులు-5 మంది గెలుపొందారు. స్వతంత్రులుగా గెలుపొందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడంతో బలం 26కి చేరింది. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీల ఓట్లతో కలిపి కాంగ్రెస్ బలం-40 మంది కాగా, భాజపా బలం-13గా ఉంది. ఈ లెక్కల ప్రకారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లలో మేయర్, ఉపమేయర్ స్థానాలను కైవసం చేసుకుంటారు.

9 గంటలకు నామినేషన్ల ఘట్టం

బళ్లారి నగర పాలికె మేయర్, ఉప మేయర్, స్థాయి సమితి అధ్యక్షులకు ఉదయం 9గంటలకు నామినేషన్ పత్రాలు సమర్పించాలి. అనంతరం నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. ఉపసంహరించుకోవడానికి 30 నిమిషాలు సమయం కేటాయిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మేయర్, ఉప మేయర్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు కలబురగి ప్రాదేశిక కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ముగ్గురి పేర్లు తెరపైకి

బళ్లారి నగర పాలికె మేయర్‌కు ముగ్గురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామీణ ఎమ్మెల్యే ఎవరికిచ్చినా తన మద్దతు ఇస్తానని ప్రకటించారు. నగర ఎమ్మెల్యే గత మేయర్ ఎన్నికల్లో 3వ కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్‌కు మద్దతు ప్రకటించారు. తాజాగా అతనివైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ప్రభంజన్‌కుమార్‌కు వ్యక్తిగతంగా 18 మంది కార్పొరేటర్ల మద్దతు ఉందని పరిశీలన బృందానికి వివరించినట్లు సమాచారం. మొదటి విడత, మూడో విడతలో ఒకే సామాజిక వర్గానికి మేయర్ స్థానం కట్టబెట్టారు. నాలుగో సారి అదే వర్గానికి మేయర్ స్థానం కల్పిస్తే మిగిలిన కార్పొరేటర్లకు అన్యాయం జరుగుతుంది. అదే వర్గానికి ఇవ్వకుంటే ముస్లిం వర్గానికి చెందిన ఎన్.ఎ.డి.ఆసీఫ్‌బాషాకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అనంతరం పార్టీలో సీనియర్ నేత, 23వ వార్డు కార్పొరేటర్ పి.గాదెప్ప పేరు వినిపిస్తోంది. నాలుగో విడతల మేయర్‌ను బళ్లారి గ్రామీణ క్షేత్రంలోని కార్పొరేటర్‌కు వస్తే ఆరు నెలల తర్వాత నగర క్షేత్రం కార్పొరేటర్‌కు మేయర్ స్థానం ఇవ్వడంపైనా లోలోపల చర్చలు జరిపినట్లు ఓ కార్పొరేటర్ తెలిపారు.

హస్తిన పర్యటన సాధారణమే: జార్ఖిహొళి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : దిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధినాయకులతో మాట్లాడటం వెనుక ప్రత్యేకత ఏదీ లేదని ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహొళి స్పష్టం చేశారు. అక్కడ ఎలాంటి రాజకీయాలూ చర్చించలేదని గురువారం ఇక్కడ విలేకర్లకు వివరించారు. ఆయన తాజాగా దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణదీప్‌సింగ్ సుర్జేవాలతో మాట్లాడి రావడం ప్రస్తావనార్హం. మంత్రివర్గ విస్తీరణ అంశం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. ప్రత్యేక కర్ణాటక నినాదంతో ఉపయోగమేమీ లేదని, రాష్ట్రం కలిసి ఉండాలని కాంక్షించారు.

కఠిన పరిశ్రమతోనే ఉత్తమ భవిష్యత్తు

అభ్యర్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే చంద్రప్ప, వీసీలు రవి, కుంబార తదితరులు

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విద్యార్థులు కఠిన పరిశ్రమతోనే ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవడం సాధ్యపడుతుందని కొప్పళ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.కె.రవి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవంలో అభ్యర్థులకు పట్టాలను అందించి మాట్లాడారు. నేటి యువతలో వినయ, విధేయతలు కొరవడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుతో పాటుగా ప్రతిఒక్కరూ క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే గుణాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం వివిధ కోర్సుల్లో చదివిన 600 మందికి పట్టాలను అందజేశారు. హొళల్కెర ఎమ్మెల్యే డాక్టర్ ఎం. చంద్రప్ప, దావణగెర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.డి. కుంబార, కళాశాల డీన్ అనంతరాము, సీఈవో రఘునందన్ పాల్గొన్నారు.

అనవసర లింకులను తెరవొద్దు

ఎక్స్‌లెంట్ కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్, సింధనూరు డీఎస్పీ చంద్రశేఖర్

సింధనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ చరవాణులను ఎంత మేరకు అవసరమో అంతే వినియోగించి..చదువుపై దృష్టి పెట్టాలని రాయచూరు సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్ హొగిబండి విద్యార్థులకు హితవు పలికారు. స్థానిక ఎక్స్‌లెంట్ కళాశాలలో శుక్రవారం మొబైల్ వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సింధనూరు డీఎస్పీ చంద్రశేఖర్, సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్ అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. నేటి కాలంలో సమాచారం వేగవంతం అయింది. చరవాణితో లాభాలు ఎంత ఉన్నాయో..దుర్వినియోగంతో నష్టాలు అన్నే ఉన్నాయని చెప్పారు. మొబైల్‌పై ఎంతో చాకచక్యం గల యువతను సైతం బోల్తా కొట్టించే లింకులు, యాప్‌లు వస్తుంటాయి..వాటిని అనవసరంగా తెరవడం, దిగుమతి చేసుకోవడం వంటివి చేయొద్దని పోలీసు అధికారులు సూచించారు. చరవాణిలో ఆర్థిక లావాదేవీలు, నష్టాలపై పోలీసులను సంప్రదించే విధానాన్ని వివరించి చెప్పారు. కళాశాల కార్యదర్శి ఎం. వెంకట్రావు, ప్రాచార్యుడు మంజునాథ్, అధ్యాపకులు ఖాసీం ఖురేశి, హళ్లూరు, అనిల్ కుమార్, మహబూబ్ పాషా, బసవలింగ, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

EENADU Classifieds
JOBS
త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బిహారు గెలుపుపై.. భాజపా సంబరాలు

బళ్లారిలో విజయోత్సవంలో పాల్గొన్న భాజపా నేతలు

బళ్లారి, న్యూస్‌టుడే: బిహారు విధానసభ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించడంతో భాజపా నేతలు శుక్రవారం నగరంలో విజయోత్సవం నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, గురులింగనగౌడ, గుర్రం వెంకటరమణ, విజయలక్ష్మి, అడవిస్వామి, ఐనాథరెడ్డి, రామచంద్రయ్య తదితర కార్యకర్తలు స్థానిక గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని మిఠాయిలు పంచి పెట్టి విజయోత్సవం నిర్వహించారు. కర్ణాటకలో మరో రెండేళ్లలో జరిగే విధానసభ ఎన్నికలకు బిహారు ఫలితాలు కాంగ్రెస్‌కు హెచ్చరిక అని వారు పేర్కొన్నారు.

సిరుగుప్ప: బిహారు శాసనసభ ఎన్నికల్లో భాజపా ఆధ్వర్యంలో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు శుక్రవారం విజయోత్సవం ఆచరించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం నాయకులు, కార్యకర్తలు మధ్యాహ్నం పార్టీ కార్యాలయానికి చేరుకుని మిఠాయి పంచుకుని సంబరాలు ఆచరించారు. పార్టీ తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో పార్టీ జెండాలు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కటౌట్‌లు పట్టుకుని ఊరేగింపుగా గాంధీ కూడలికి చేరుకున్నారు. బాణసంచా కాల్చి విజయోత్సవం ఆచరించారు.

హొసపేటె: బిహారు ఎన్నికల ఫలితాలు తప్పకుండా భాజపాకు అనుకూలంగా వస్తాయని యావత్ భారతీయులు ఊహించిందేనని యువమోర్చా జిల్లాధ్యక్షుడు కిచిడి కొట్రేశ్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన కొంత సేపటికి యువమోర్చా ఆధ్వర్యంలో కార్యకర్తలు పట్టణంలోని పునీత్‌రాజ్‌కుమార్ కూడలిలో విజయోత్సవం ఆచరించారు. ఈ సందర్భంగా కిచిడి కొట్రేశ్ మాట్లాడుతూ పదకొండేళ్ల మోదీ పాలనను మెచ్చుకుని బిహార్ ఓటర్లు ఆ రాష్ట్రంలోనూ భాజపాకే పట్టం కట్టారని స్పష్టంచేశారు. రాబోయే రెండున్నరేళ్ల తరువాత కర్ణాటకలోనూ ఎన్నికల ఫలితాలు ఇదే విధంగా ఉంటాయని జోస్యం పలికారు. ప్రముఖులు శంకర్‌మేటి, రేవణసిద్ధప్ప, జీవరత్నం, కాకుబాళ్ రాఘవేంద్రశెట్టి పాల్గొన్నారు.

కంప్లి: బిహారులో భాజపా, జేడీయూ కూటమి విజయం సాధించడంతో కంప్లిలో భాజపా నాయకులు విజయోత్సవం ఆచరించారు. అంబేడ్కర్ కూడలిలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. భాజపా మండల అధ్యక్షుడు సి.డి.మహదేవ, ప్రధాన కార్యదర్శి టి.వి.సుదర్శన రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు మురళీ మోహన రెడ్డి, పురసభ సభ్యులు డాక్టర్ వి.ఎల్.బాబు, ఆంజనేయ, హూగార రమేశ్ పాల్గొన్నారు.

సిరుగుప్పలో భాజపా పార్టీ కార్యకర్తలు గాంధీ కూడలిలో విజయోత్సవం

హొసపేటె: పునీత్‌రాజ్‌కుమార్ కూడలిలో సంభ్రమాచరణలో భాజపా వర్గాలు

కంప్లి: విజయోత్సవంలో పాల్గొన్న భాజపా నాయకులు, కార్యకర్తలు

దేశానికి ఈ ఎన్నికలు దిక్సూచీ

ఎం.ఎస్.సోమలింగప్ప, మాజీ శాసనసభ్యుడు

మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప మాట్లాడుతూ బిహారులో మరోసారి భాజపా ఆధ్వర్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వానికి అక్కడి ఓటర్లు గెలిపించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరిచారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రధాని మోదీ, బిహారు ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై నమ్మకంతో ఓట్లు వేసి ఎక్కువ స్థానాలను గెలిపించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోనూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఓటర్లు భాజపాకు అధికారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

కొప్పళ కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ వార్డును ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ

కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ

నిరుపేదలకు వరం

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ ప్రారంభించడం వల్ల నిరుపేద క్యాన్సర్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కిమ్స్‌లో కీమోథెరఫీ వార్డును ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు చెందిన క్యాన్సర్ రోగులు కీమోథెరఫీ చికిత్స కోసం హుబ్బళ్లి లేదా బెంగుళూరు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఈసేవ స్థానికంగా అందుబాటులోకి వచ్చినందున ఇకపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. హుబ్బళ్లి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఈ సౌకర్యం లభిస్తోందన్నారు. దీనికోసం ప్రయత్నించిన కిమ్స్ డైరెక్టర్ విజయనాథ్ ఇటగిని అభినందించారు. కార్యక్రమంలో కిమ్స్ పరిపాలనాధికారి బి. కల్లేశ్, వైద్యులు మంజునాథ్ సాలిమని, సరస్వతి, వీరేశ్, సలీం అళవండి పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కార్యాలయాల్లో సేవల నామఫలకాల ఏర్పాటు

బోర్డును పరిశీలిస్తున్న లోకాయుక్త డీఎస్పీ రవి పురుషోత్తమ్

మాన్వి,న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల వారీగా అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులను తప్పకుండా ఏర్పాటు చేయాలని లోకాయుక్త డీఎస్పీ రవి పురుషోత్తమ్ సూచించారు. శుక్రవారం రాయచూరు లోకాయుక్త ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక జాగృతి అవగాహన సప్తాహ కార్యక్రమంలో మాట్లాడారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం, నెమ్మది కేంద్రాలను ఆయన పరిశీలించారు. లోకాయుక్త పోలీస్ అధికారి కాళప్ప బడిగేర్, తహసీల్దార్ భీమరాయ రామసంద్ర, గ్రేడ్-2 తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంఘటితంగా ముందుకు సాగుదాం

కురుబ యువజన సంఘం కార్యవర్గసభ్యులకు నియామక పత్రం అందిస్తున్న ఎం.బి.పాటిల్

కంప్లి, న్యూస్‌టుడే: సముదాయ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగుదామని కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బి.పాటిల్ తెలిపారు. తాలూకాలోని దేవలాపురలో నూతనంగా ఏర్పడిన కురుబ యువజన సంఘం కార్యవర్గ సభ్యులకు శుక్రవారం ఆయన నియామక పత్రం అందించి మాట్లాడారు. సమాజ శ్రేయస్సు అందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సమాజ సేవకు ముందుకు రావాలన్నారు. కురుబ సంఘం తాలూకా అధ్యక్షుడు డిండి మహర్షి, నాయకులు మోహన్, కె.అంజినప్ప, పోస్ట్ మల్లయ్య, కురి మల్లప్ప, గౌడ్రు అంజినప్ప, మరే గౌడ, కోరి రామాలి, బి.రాఘవేంద్ర పాల్గొన్నారు.

పరిసరాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బళ్లారి, న్యూస్‌టుడే: మనం నివసించే చుట్టుపక్కల ఉన్న పరిసరాలు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి డా.సిద్ధేశ్వరబాబు పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిసర, సామాజిక నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పరిసరాల సంరక్షణ వివిధ పథకాల కింద పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వాటిని అచరణలో పెట్టాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఉపనిర్దేశకుడు బి.సోమశేఖర్ మాట్లాడుతూ జిల్లా కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అధికారి హట్టప్ప, మహంతేశ్ కంచిమఠ, డా.జయప్రకాశ్, డా.రామ్ కిరణ్, ఉమాశంకర్, సుదర్శన్, వినోద్‌కుమార్, జడెప్ప పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు సిద్ధేశ్వరబాబు, సోమశేఖర్, రామ్‌కిరణ్ తదితరులు

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి గ్రామీణ జెస్కాం వ్యాప్తిలోని 110/11కె.వి. మోకా ఉప కేంద్రం వ్యాప్తిలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 16న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధిలోకి వచ్చే ఎర్రగుడి విద్యుత్తు ఉప కేంద్రం వ్యాప్తిలో, సమీదపురం, కె.కె.హాళ్, వణేనూరు, శివపుర, అశోక్‌నగర క్యాంపు, కప్పగల్లు, సిరివార, సంగనకల్లు, చాగనూరు గ్రామాల పరిధి సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని పేర్కొన్నారు.

● బళ్లారి గ్రామీణ జెస్కాం వ్యాప్తిలోని 110/11కె.వి. మీనాళ్లి ఉప కేంద్రం వ్యాప్తిలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 16న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధిలోకి వచ్చే చాగనూరు, మీనాళ్లి, శిడిగిమోళ, కె.వీరాపురం, కారేకల్లు, హగరి, పి.డి.హళ్లి, లింగదేవనహళ్లి, యాళ్పి, జోళదరాశి, చెళ్లగుర్కి తదితర గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

19న పోలీస్ వార్షిక క్రీడాపోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ వార్షిక క్రీడా పోటీలు ఈ నెల 19న ఉదయం 8 గంటలకు జిల్లా పోలీస్ క్రీడామైదానంలో ప్రారంభమవుతున్నట్లు ఎస్పీ డా.శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి మహమ్మద్ హ్యారీస్ సుమైర్, అటవీశాఖాధికారి డా.బసవరాజ తదితరులు హాజరవుతారని చెప్పారు. 21న ముగింపు కార్యక్రమానికి బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ వర్తికా కటియార్, తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

వీధి కుక్కల సమాచారం ఇవ్వండి

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు పురసభ వ్యాప్తి, కురెకుప్ప పురసభ వ్యాప్తిలోకి వచ్చే ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు, శిక్షణ సంస్థలు, ఆసుపత్రులు, క్రీడామైదానాలు, బస్సు ప్రాంగణాలు, తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు పాటిస్తున్నట్లు పురపాలక అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్తు వినియోగదారులతో సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం-1 వ్యాప్తిలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి శనివారం ఉదయం 11 గంటలకు బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం సభాభవనంలో వినియోగదారుల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తుంగభద్ర కాలువల నుంచి రెండో పంటకు నీరివ్వకుండా రైతులపై నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప ఆరోపించారు. ఆయన శుక్రవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, మంత్రి శివరాజ్ తంగడిగి ఆధ్వర్యంలో ఐసీసీ సమావేశం నిర్వహించి డ్యాం నుంచి జనవరి పది వరకు నీరు విడుదల చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖరీఫ్‌లో అధిక వర్షాలు, చీడలతో పంట పాడై, రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. రెండో పంటకు నీరు అందిస్తే పంట పండించుకుని కోలుకునేందుకు సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి నీరు విడుదల చేయకపోతే సిరుగుప్ప, సిరిగేరి క్రాస్ ప్రాంతాల్లో రైతులతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

సాలుమరద తిమ్మక్కకు నివాళి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకాలోని ఎమ్మిగనూరు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సాలుమరద తిమ్మక్క మృతికి భావపూర్ణ శ్రద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ చెట్లను పిల్లల్లా పోషించిన వృక్ష మాత తిమ్మక్క పరిసర సంరక్షణ అందరికీ ఆదర్శం. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఎమ్మిగనూరు పాఠశాలలో శ్రద్ధాంజలి సభలో ఉపాధ్యాయులు

19న ఐక్యతా నడక

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర మున్సిపల్ కళాశాల క్రీడామైదానం నుంచి డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరం వరకు నవంబరు 19న 'యూనిటీ వాక్'(ఐక్యతా నడక) నిర్వహిస్తున్నట్లు ఏకతా అభియాన్ సమన్వయకర్త దొడ్డ హులుగప్ప తెలిపారు. శుక్రవారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతలో ఐక్యత, దేశభక్తి, పౌరనిధి స్ఫూర్తిని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలల్లో విద్యార్థుల కోసం ఉపన్యాసాలు, క్విజ్, వీధి నాటకాలు వంటి పోటీలను నిర్వహించామన్నారు. విజేతలకు ఇప్పటికే బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను వితరణ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మొత్తం 600మందికిపైగా విద్యార్థులు పాల్గొంటారన్నారు. అధికారులు రవికుమార్, సిద్ధప్ప, కుమార్, అడవిస్వామి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అధికారి దొడ్డ హులుగప్ప తదితర అధికారులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

14-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.84	1631.34
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,709	2,258
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,931	10,159
నీటి నిల్వ (టి.ఎం.సి)	75.966	99.195

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

గ్రామదేవత దుర్గమ్మ

18 నుంచి గ్రామదేవత ఉత్సవం

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి గ్రామదేవత దుర్గమ్మ జాతర ఉత్సవం ఈ నెల 18 నుంచి 21 దాకా ఆచరిస్తామని ఆలయ సమితి ఒక ప్రకటనలో తెలిపింది. 18న కల్మఠం నుంచి పూర్ణకుంభాల ఊరేగింపు, దుర్గా సప్తశతీ పారాయణం జరుగుతాయన్నారు. 19న గణపతిహోమం, లలిత సహస్రనామ పారాయణం నెరువేరుతాయి. 20న నవచండీ హోమం, దుర్గాదేవి శోభాయాత్ర ఆచరిస్తారు. 21న రథోత్సవం జరుగుతుందని చెప్పారు.

బళ్లారి గ్రామీణ ఎమ్మెల్యే కార్యాలయంలో నెహ్రూ జయంతికి హాజరైన నేతలు

డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్. అధికారులు, ఉపాధ్యాయులు

బాలల దినోత్సవంలో భాగంగా సింధనూరు పాటిల్ స్కూల్లో చిన్నారుల ఆటలు

సంబరంగా బాలల దినోత్సవం

● జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే బి.నాగేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు విజయకుమార్, జోగిన చంద్ర, గంగాధర, జగన్, దుర్గణ్ణ, నాగరాజ్ తదితరులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

★ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని నెహ్రూ జయంతిని ఆచరించారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు, ఏఐసీసీ కార్యదర్శి సూరజ్ హెగ్డే, పార్టీ నేతలు ఆర్.వి.వెంకటేశ్, ఎల్,మారెణ్ణ, మానయ్య, హుమయూన్ ఖాన్, ముండరిగి నాగరాజ్, బోయపాటి విష్ణు, రామ్‌ప్రసాద్, పేరం వివేక్, జె.శ్రీనివాస్, ఈరన్నగౌడ పాల్గొన్నారు.

సింధనూరు: విద్యా పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం

సింధనూరు: నెహ్రూ వేషధారణల్లో చిన్నారి విద్యార్థులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యకర పెరుగుదల, హక్కుల రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్ పేర్కొన్నారు. మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చట్ట సేవా సమితి, న్యాయవాదుల సంఘం, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ శివార్లలో వివేకానంద పబ్లిక్ పాఠశాలలో నిర్వహించారు. ఇతర అతిథులతో కలిసి జ్యోతి వెలిగించి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పిల్లల శారీరక, భౌతిక, మానసిక రక్షణ కల్పించడం కుటుంబంలోని తల్లిదండ్రులు, పోషకులతో పాటు సమాజంపైన ఉందన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ, ప్రభుత్వ న్యాయవాది శివరాజ్, సంఘం ఉపాధ్యక్షుడు షరీఫ్‌సాబ్, కార్యదర్శి శివకుమార్, ఇతర న్యాయవాదులు, సీఐ హనుమంతప్ప, పాఠశాల ప్రధాన ఆచార్యుడు శివయోగి పాల్గొన్నారు.

సింధనూరు, న్యూస్‌టుడే: ఆధునిక భారతావనిని చూడాలని కలలుగన్న మహనీయుడు మన దేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని పీడబ్ల్యూడీక్యాంపులోని విద్యా పబ్లిక్ స్కూలు పాలనాధికారి, నగర యోజనా ప్రాధికార సభ్యుడు వై.నరేంద్రనాథ్ విద్యార్థులకు వివరించారు. విద్యా స్కూలుతోపాటు సింధనూరులోని ఇందిరా ప్రియదర్శిని, పాటిల్ స్కూలు తదితర చోట్ల శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వారికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

శ్రీరామనగర్: పాఠశాల ఆవరణలో గీసిన నెహ్రూ చిత్రం ముందు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: శ్రీరామనగర్‌లోని స్వామి వివేకానంద పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం నెహ్రూ జయంతి జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూజలు జరిపారు. పాఠశాల ఆవరణలో వేసిన నెహ్రూ చిత్రం ముందు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. 'ఫర్ ఎవ్రీ చైల్డ్ - ఎవ్రీ రైట్' అన్న ప్రతిజ్ఞా విధిని ఉపాధ్యాయుడు రవికుమార్ విద్యార్థులకు బోధించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల సంస్థాపకుడు పార్థసారథి, ప్రధానోపాధ్యాయురాలు శరున్ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న దేవలాపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

బళ్లారి: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన ముఖ్య గురువులు, ఉపాధ్యాయులు

కంప్లి తాలూకాలో: తాలూకాలోని మెట్రి, దేవలాపుర గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిపి తమ సమస్యలను వివరించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు, అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. 12 మంది విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరవుతున్నారు. వారు సక్రమంగా పాఠశాలకు వచ్చేట్లు చూడాలని దేవలాపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద కిషోర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి మల్లికార్జునకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీల అధ్యక్షులు, సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాన్వి, న్యూస్‌టుడే: మాన్వి, సిరివార, లింగసుగూరు తాలూకాల పరిధిలో బాలల దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వివిధ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలో నేతాజీ, ప్రగతి పాఠశాల, కాకతీయ, బీవీఆర్ తదితర పాఠశాలల్లో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బీవీఆర్ శిక్షణ సంస్థలో చిన్నారులు నెహ్రూ వేషధారణల్లో అలరించారు.

బళ్లారి, న్యూస్‌టుడే: బాధనహట్టి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య గురువు సుమ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసంతోనే అభివృద్ధి సాధ్యం. విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా చదువులకు దూరం కాకూడదన్నారు. చరవాణి, అంతర్జాలానికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ముఖ్య గురువు నిర్మల, ఉపాధ్యాయులు హుసేనప్ప, విక్రం, వసంతకుమార్, శిల్ప, శృతి, శివగంగమ్మ, వినుత, సవిత, శివకుమార్, కృష్ణప్ప పాల్గొన్నారు.

రాష్ట్రంలో అక్షరాస్యతా శాతం పెరగాలి

హొసపేటె, న్యూస్‌టుడే: కేరళ మాదిరిగా రాష్ట్రంలోనూ అక్షరాస్యతా శాతం పెరగాలి, ఏ ఒక్కరూ విద్యకు దూరంగా ఉండకూడదని హొసపేటె న్యాయమూర్తి ఎస్.సుబ్రహ్మణ్య పేర్కొన్నారు. తాలూకా న్యాయసేవల సమితి, విద్యాశాఖ, న్యాయవాదుల సంఘం సంయుక్తంగా శుక్రవారం మహిళా సమాజ పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. మన రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా 6 నుంచి 14 ఏళ్ల బాలలకు తప్పనిసరిగా ఉచిత విద్య లభించాలన్నారు. కేరళ విద్యారంగంలో కాకుండా పలు రంగాల్లో ఎంతో ముందుందని వివరించారు. బాలల హక్కులను కాలరాసేవారికి కఠిన శిక్ష పడుతుందని హెచ్చరించారు. న్యాయమూర్తి ప్రశాంత్ నాగలాపుర, విద్యాశాఖ అధికారి వెంకటేశ్ రామచంద్రప్ప, ఎస్సై సోమ్లానాయక్ పాల్గొన్నారు.

మొక్కకు నీరుపోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి సుబ్రహ్మణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కమ్మవారి సంఘం ప్రముఖులు

16న వనభోజన కార్యక్రమం

మాన్వి,న్యూస్‌టుడే: మాన్వి తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు నెక్కంటి శ్రీనివాస్‌రావు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన సభ్యులతో కలిసి మాట్లాడారు. కాకతీయ శిక్షణ సంస్థ మైదానంలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామి సారథ్యం వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన డాక్టర్ వాణికుమారి మద్దుకూరి, సాయిపవన్ శర్మ ప్రవచనం చేస్తారన్నారు.

కంప్లిలో గ్రంథాలయ వారోత్సవం

పాల్గొన్న ఉపన్యాసకులు, విద్యార్థులు

కంప్లి: కంప్లి సోమప్ప చెరువు ఆవరణలోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వ్యాసరచన పోటీలో ఇందుముఖి, బి.సుమ, ఎన్.హారిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. చిత్రకళలో కె.రేఖ (ప్రథమ), ఆఫ్రినా, సుహానా (ద్వితీయ), ఎ.తులసి తృతీయ స్థానాలు సాధించారు. క్విజ్, జానపద, భావ గీతాల పోటీల్లో విజేతలు బహుమతులు అందుకున్నారు. గ్రంథపాలకులు జగదీశప్ప, వీరభద్రప్ప, ఉపన్యాసకులు పాల్గొన్నారు.

(c) eenadu

ఆధునిక సేద్యం.. ప్రదర్శన అద్భుతం!

కృషిమేళాకు జనస్పందన

వివిధ రకాల కూరగాయల ప్రదర్శన

బెంగళూరు (యలహంక),న్యూస్‌టుడే : వ్యవసాయం, ఉద్యాన వనాల పంటలు- వాటి ఉత్పత్తులు, పశుసంపద, ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రత్యేకతలు తెలుసుకునేందుకు ఉపకరించే 'కృషి మేళా- 2025' బెంగళూరు, చుట్టుపక్కల జిల్లాల వారిని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇక్కడి ప్రత్యేకతలు తెలుసుకున్నాక.. ప్రత్యేకించి రైతుల ఆనందానికి అవధులు లేవు. నగరంలోని జీకేవీకే ఆవరణలో బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు 'కృషి మేళా' గురువారం ప్రారంభించగా.. శుక్రవారం వివిధ అంశాలతో ఆకట్టుకుంది. పండ్లు, బియ్యం, గోధుమలు ఆకు కూరలు తదితర వాటిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. అరటి, మామిడి, ఆరంజి, దానిమ్మ తదితర పండ్ల తోటల వివరాలను నగర విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల నిర్వాహకులు ఏకంగా ఒక రోజు సెలవు ప్రకటించి విద్యార్థులకు ఈ ప్రదర్శన చూపడానికి చర్యలు తీసుకున్నారు. పట్టుచీరలు, నేత వస్త్రాల ఉత్పత్తి, వివిధ రకాల పంటల సాగు వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. గురువారం 8.51 లక్షల మంది ప్రదర్శనను తిలకించగా.. మరుసటి రోజు ఆ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. అనుకున్నట్లే జనం పోటెత్తారు.

● రిమోట్ ద్వారా పనిచేసే ట్రిల్లర్ వాహనం పని విధానాన్ని ఇక్కడ ప్రదర్శించారు. ఆ వాహన వివరాలు తెలుసుకునేందుకు రైతులు ఆసక్తి చూపించారు. ట్రిల్లర్ సాయంతో వ్యవసాయ చక్కగా సాగించవచ్చని తెలుసుకున్నారు. మొత్తం వ్యవసాయాన్ని 'రిమోట్' ద్వారా చేపట్టవచ్చనే వివరాలు ఆసక్తిగొలిపేవే.

● అందమైన జర్మనీ గ్రేజైంట్ కుందేలు సందర్శకులను ఆకట్టుకుంది. అంగూర్ జాతికి చెందిన కుందేలును రైతు చందన శ్రమకోర్చి జర్మనీ నుంచి తెప్పించుకున్నారు. ఈ కుందేలు ఏసీ గదిలో మాత్రమే పెరుగుతోంది. కృషిమేళా శనివారం సాయంత్రం వరకు కొనసాగుతుంది.

రిమోట్‌తో పని చేసే ట్రిల్లర్ వాహనం

పెద్ద గుమ్మడి కాయ, కందగడ్డ భళే

కుక్కపిల్ల కాదండీ.. ఇది జర్మనీ కుందేలు!

చరిత్ర చాటే కళాదర్పణం

చిత్రంలోని అంశాలను వివరిస్తున్న కళాకారుడు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : భారతదేశ చరిత్ర, వారసత్వాన్ని నమోదు చేసే కళాఖండాలు, ప్రచురణలను సంరక్షించేందుకు అంకితమైన కోల్‌కతాకు చెందిన 'విరాసత్ ఆర్ట్' సంస్థ బెంగళూరులోని ప్రభుత్వ చిత్ర కళా పరిషత్తులో 'హిందూస్తాన్ ఫైల్స్: 1757-1950' పేరిట ఓ ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది. యూరోపియన్ చిత్రకారులు గీచిన చిత్రలేఖనాలు, స్వాతంత్ర్య పోరాట సమయంలో రాసుకున్న ఉత్తరాలు, పటాలు, అరుదైన పుస్తకాలు, కాళీఘాట్ పట చిత్ర, కన్సారిపార లిథో-ప్రింట్లు, రాత ప్రతులు, ఛాయాచిత్రాలు తదితరాలను ప్రదర్శించారు. రాజా రామమోహనరాయ్, రవీంద్రనాథ్ ఠాగూర్, వారన్ హేస్టింగ్స్, టిప్పు సుల్తాన్, లార్డ్ కారన్‌వాలిస్, జమిని రాయ్ రాసుకున్న లేఖలు, కోహినూర్ వజ్రం తరలింపునకు సంబంధించిన అధికృత దాఖలాలు, భారత రాజ్యాంగం మొదటి ప్రతి ప్రదర్శనలో ఉంచారు. చిత్రకళా పరిషత్తు గౌరవ అధ్యక్షుడు ఎంటీ ప్రభాకర్ ప్రదర్శనను ప్రారంభించారు. విరాసిత్ ఆర్ట్ డైరెక్టర్ గణేశ్ ప్రతాప్ సింగ్, క్యూరేటర్ బాసు ఆచార్య, కార్యక్రమ సంచాలకుడు ఎలోరా సింగ్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఓట్ల చోరీ కేసులో బెంగాలీ అరెస్టు

కలబురగి, న్యూస్‌టుడే : ఆళంద నియోజకవర్గంలో ఓట్ల చోరీకి పాల్పడిన ఆరోపణలపై బాపి ఆద్య (27) అనే నిందితుడ్ని పశ్చిమ బెంగాల్‌లోని నాడియా జిల్లాలో అరెస్టు చేశారు. ఆళంద నుంచి బెంగాల్‌కు వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు ఆ ప్రాంతానికే చెందిన నిందితుడి నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, కొన్ని సాంకేతిక ఉపకరణాలను జప్తు చేసుకున్నారు. ఇప్పటికే అరెస్టయిన కొందరు నిందితుల ఖాతాల నుంచి ఆద్య బ్యాంకుకు కొంత నగదు బదిలీ అయింది. దాని ఆధారంగా సిట్ కార్యాచరణ చేపట్టింది.

ఉన్నత విలువల విద్యకు పెద్దపీట

అధికారికి ట్రోఫీ అందిస్తున్న అజయ్ రామ్‌దేవ్ (కుడి)

అధికారుల సమావేశంలో అజయ్ రామ్‌దేవ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : జాతీయ సైనిక పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమగ్ర శిక్షణ విభాగం డీజీ లెఫ్టినెంట్ జనరల్ అజయ్ రామ్‌దేవ్ బెంగళూరులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బోధన విధానాలు, ప్రాథమిక వృద్ధికి తీసుకుంటున్న చర్యలపై రెండు రోజుల పాటు నిర్వహించిన సమావేశాలు గురువారం సాయంత్రం ముగిశాయి. ప్రతిభావంత సంస్థల ప్రిన్సిపాళ్లకు స్మరణికలు, ట్రోఫీలు ఇచ్చారు. సీబీఎస్‌ఈ, ఎన్‌డీఏ బోధన విధానాలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న శిక్షణ విధానాన్ని అజయ్ రామ్‌దేవ్‌కు వివరించారు. మరింత ఉన్నత విలువల విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

అన్నదాతలకు సహకారమే ఊతం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : గ్రామీణ భారతం ప్రగతి కోసం తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సహకార రంగానికి పెద్దపీట వేశారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరించారు. బెంగళూరు ప్యాలెస్ మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 72వ అఖిల భారత సహకార సప్తాహ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఆసియాలోనే తొలిసారిగా సహకార బ్యాంకు కర్ణాటకలోనే ఏర్పడిందన్నారు. ఈరంగానికి బెంగళూరు ఓ కీలక అధ్యయన కేంద్రంగా మారిందన్నారు. గ్రామం బాగుపడాలంటే పాఠశాల, సహకార సంఘం, ఆసుపత్రి ఉండాలనేది నెహ్రూ కలగా వివరించారు. ఈ ఆలోచనతోనే సహకారానికి ఊతమిచ్చారని, జాతిపిత బాపూజీ ఆ ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వార్షికంగా రూ. 25,000 కోట్ల లావాదేవీలకు సహకార రంగం వేదికగా నిలిచిందన్నారు. ఇదే విధానంతో పాల సంఘాల ద్వారా నిత్యం కోటి లీటర్ల పాల ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సంఘం నేడొక ఉద్యమ స్థాయిలో కొనసాగుతూ, రైతులకు లాభాలు పంచుతోందన్నారు. రైతు కుటుంబాలకు ఈ రంగం ఎంతో సహాయకారిగా మారిందన్నారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర సహకార మహామండలి అధ్యక్షుడు జి.టి.దేవేగౌడ, శాసనసభ్యుడు ఎస్.టి.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సహకార రంగంలో శ్రమిస్తున్న పలువురిని గుర్తించి 'సహకార రత్న' పురస్కారాలను ప్రదానం చేశారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తదితరులు

పలువురు ప్రముఖులకు 'సహకార రత్న' పురస్కారాలతో సత్కారం

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	95
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	95
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	160

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

'సైల్' బెయిలు పొడిగింపు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బేలేకేరి ఓడరేవు నుంచి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే సతీశ్ సైల్‌కు బెయిలును ఈ నెల 20 వరకు పొడిగిస్తూ ఉన్నత న్యాయస్థానం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఇచ్చిన బెయిలును రద్దు చేస్తూ ప్రతినిధుల న్యాయస్థానం ఇప్పటికే రద్దు చేసింది. దీనిపై కోర్టు ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ అర్జీ వేసుకున్నారు. గురువారంతో బెయిలు గడువు ముగిసిపోయింది. మరో సారి అర్జీ వేసుకోగా, మధ్యంతర బెయిలు విస్తరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సతీశ్ సైల్‌కు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స అవసరమని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ఆసుపత్రిలో సైల్‌కు ఇప్పటికే ఈడీ నేతృత్వంలోని అధికారులు వైద్య పరీక్షలు చేయించారు. దానికి సంబంధించిన నివేదికను త్వరలో న్యాయస్థానంలో దాఖలు చేస్తామని సైల్ తరపు న్యాయవాదులు తెలిపారు.

దునియా పేరు చెప్పి దందా

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నటుడు 'దునియా' విజయ్ తమకు అత్యంత ఆప్తుడు అని నమ్మించిన సుకన్య, నరసింహ అనే దంపతులు పలువురిని వంచించారని సోలదేవనహళ్లి ఠాణాలో ఫిర్యాదులు నమోదయ్యాయి. 'లక్ష్మీ ప్రసాద్ ఫైనాన్స్' అనే సంస్థను నిర్వహిస్తున్న దంపతులు తక్కువ ధరకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని గంగమ్మ అనే మహిళ నుంచి పెద్ద మొత్తం నగదు తీసుకుని వంచించారు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం తాము కూడా మోసపోయామని మరికొందరు ఈ దంపతులపై శుక్రవారం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కళాశాల విద్యార్థులపై తేనెటీగల దాడి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు నగరంలోని మౌంటెయిన్ వ్యూ కళాశాలలో తేనెటీగల దాడిలో పాతిక మంది విద్యార్థులు గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం జిల్లాసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం హాసనలోని హిమ్స్‌కు తరలించారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ వేళ చెట్టుకు పట్టిన గూడుపైకి ఒక ఆకతాయి రాయి విసరడంతో తేనెటీగలు చెదిరిపోయి దాడి చేశాయి.

కొప్పళ కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ వార్డును ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ

కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ నిరుపేదలకు వరం

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ కిమ్స్‌లో డేకేర్ కీమోథెరపీ ప్రారంభించడం వల్ల నిరుపేద క్యాన్సర్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కిమ్స్‌లో కీమోథెరపీ వార్డును ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు చెందిన క్యాన్సర్ రోగులు కీమోథెరపీ చికిత్స కోసం హుబ్బళ్లి లేదా బెంగళూరు వెళ్లాల్సి వచ్చేదన్నారు. స్థానికంగా అందుబాటులోకి వచ్చినందున ఇకపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. హుబ్బళ్లి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. దీని కోసం ప్రయత్నించిన కిమ్స్ డైరెక్టర్ విజయనాథ్ ఇటగిని అభినందించారు. కార్యక్రమంలో కిమ్స్ పరిపాలనాధికారి బి.కల్లేశ్, వైద్యులు మంజునాథ్ సాలిమని, సరస్వతి, వీరేశ్, సలీం అళవండి పాల్గొన్నారు.

రాణాలో కొడవలి పంచాయితీ!

హావేరి, న్యూస్‌టుడే : పొరుగింటి వ్యక్తి నా కొడవలి తీసుకుని ఇవ్వడం లేదని ఓ వృద్ధుడు (70) రాణెబెన్నూరు గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు రావడంతో అక్కడి పోలీసులు కంగుతిన్నారు. ఠాణాలో హెడ్ కానిస్టేబుల్ హాలేశ మేగళమని ఆ వృద్ధుని సమస్యను సావధానంగా ఆలకించారు. పొరుగింటి వ్యక్తి వివరాలు తెలుసుకుని, ఫోన్ చేసి మాట్లాడారు. ఆ వృద్ధునికి కొడవలి వెనక్కు ఇవ్వాలని, దానితోనే అతను పని చేసుకుని జీవనోపాధి కల్పించుకున్నాడని హాలేశ్ సూచించారు. కొడవలి వెనక్కు ఇస్తానని అతను చెప్పడంతో.. వృద్ధుడిని ఆటో ఎక్కించి అతని గ్రామం గుడగూరుకు వెనక్కు పంపించారు. ఈ వీడియో ఇప్పుడు స్థానికంగా వైరల్‌గా మారింది.

నకిలీ పత్రాలతో 'భూ'మాయ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తన 12 ఎకరాల పొలాన్ని నకిలీ పత్రాలు సృష్టించి, ఇతరులకు విక్రయించుకునేందుకు ప్రయత్నించారని ఆవలహళ్లి ఠాణాలో వెంకటప్ప అనే వ్యక్తి గురువారం ఫిర్యాదు చేశారు. రాధ అనే మహిళ పేరిట జీపీఏ చేసినట్లు దాఖలాలు సృష్టించి, ఆమె నుంచి పొలాన్ని ఇతరులు రాయించుకున్నారని ఆరోపించారు. బాధితుని ఫిర్యాదు ఆధారంగా 14 మందిపై కేసు నమోదు చేసుకుని, అశ్విన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రజ్వల్ కేసు విచారణ వాయిదా

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన నేరం రుజువు కావడంతో తనకు విధించిన జీవిత ఖైదు శిక్షను రద్దు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నాడు. విచారణ సమయంలో తనకు బెయిలు ఇవ్వాలని కోరుతూ వేసుకున్న అర్జీ కేఎస్ ముదగల్, టి.వెంకటేశ్ నాయక్ పీఠం ముందుకు వచ్చింది. ప్రజ్వల్ తరఫున సీనియరు న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. సమగ్ర విచారణ లేకుండానే పోలీసులు అభియోగపత్రాన్ని దాఖలు చేశారని వాదించారు. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 25కు వాయిదా వేసింది.

రైల్వేస్టేషన్లకు ప్రముఖుల పేర్లు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని విజయపుర, బెళగావి, బీదర్, శివమొగ్గ జిల్లా సూరగుండనకొప్ప రైల్వేస్టేషన్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని కేంద్ర రైల్వేశాఖకు లేఖ రాసినట్లు భారీ, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ వెల్లడించారు. సంబంధిత లేఖను ఆయన ఇక్కడ పత్రికలకు విడుదల చేశారు. విజయపురకు జ్ఞానయోగి సిద్ధేశ్వర స్వామి ప్రయాణ ప్రాంగణంగా, బెళగావికి బసవ మహాస్వామీజీ పేరు, బీదర్‌కు చెన్నబసవ పట్టిదేవరు, సూరగుండనకొప్పను భాయగడ రైల్వేస్టేషన్‌గా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు వివరించారు.

హస్తిన పర్యటన సాధారణమే: జార్ఖిహోళి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : దిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధినాయకులతో మాట్లాడటం వెనుక ప్రత్యేకత ఏదీ లేదని ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహోళి స్పష్టం చేశారు. అక్కడ ఎలాంటి రాజకీయాలూ చర్చించలేదని గురువారం ఇక్కడ విలేకర్లకు వివరించారు. ఆయన తాజాగా దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణదీప్‌సింగ్ సుర్జేవాలతో మాట్లాడి రావడం ప్రస్తావనార్హం. మంత్రివర్గ విస్తీరణ అంశం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. ప్రత్యేక కర్ణాటక నినాదంతో ఉపయోగమేమీ లేదని, రాష్ట్రం కలిసి ఉండాలని కాంక్షించారు.

EENADU Classifieds JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సర్వమంగళ మాతకు మహావేడుక

లీవిగా కూర్చున్న భంగిమలో మంగళామాత

ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న అర్చకుడు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : పరశురామ క్షేత్రమైన రేవునగరి మంగళూరులో మంగళామాతకు కార్తికమాస లక్షదీపోత్సవ వేడుకలు గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జాము వరకు భారీఎత్తున నిర్వహించారు. ఈ వేడుకలకు లక్షలమంది భక్తులు కదలివచ్చారు. అమ్మవారికి వివిధ అభిషేకాలు, హోమాలు కొనసాగాయి. గురువారం రాత్రి చిన్న రథంలో పూరేగించారు. ఆపై శమీవృక్షం కట్టపై ఉత్సవ విగ్రహ పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణమంతా సుందర లక్ష దీపాల వెలుగులు మిరమిట్లు గొలిపాయి. దీపాలంకరణ పూర్తి చేశాక.. పెద్ద రథంపై అమ్మవారి ఊరేగింపు మంగళూరు వీధుల్లో ప్రారంభమైంది. వసంత మంటపంలో వసంతోత్సవాల సమయానికి జానపద నాట్య విన్యాసాలు హోరెత్తాయి. మూలవిరాట్ దర్శనభాగ్యం కోసం శుక్రవారం తెల్లవారుజాము వరకు భక్తులు వరుసలో నిలిచి.. మొక్కులు తీర్చుకున్నారు.

దేవాలయ ప్రాంగణంలో చిన్న రథంపై ఊరేగింపు

మంగళూరు పురవీధుల్లో భవ్య ప్రదర్శన

శృంగేరి లహరి!

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శృంగేరి శారదాంబ ఆలయం, తుంగా తీరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. తుంగా నదిలో హారతి ఇచ్చే చోట ఏర్పాటు చేసిన వేదిక వద్ద విద్యుత్ దీపాలు, హారతి దీపాల వెలుగులు భక్తులకు నేత్రానందాన్ని, భక్తి భావాన్ని కలిగించే సుందర దృశ్యరూపమిదీ! కార్తిక నెల ఖరు వరకూ ఇదే తరహా అలంకరణ కొనసాగిస్తారు. (న్యూస్‌టుడే, చిక్కమగళూరు)



గోవా చిత్రోత్సవానికి 'వన్య'

నటుడు ప్రకాశ్‌బెళవాడి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : గోవాలో ఈనెల 20 నుంచి 28 వరకు నిర్వహించే 56వ అంతర్జాతీయ, భారత చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శించేందుకు కన్నడ చిత్రం 'వన్య' ఎంపికైంది. ఇండియన్ పనోరమ విభాగానికి తమ చిత్రం ఎంపిక కావడంపై దర్శకుడు బడిగేర్ దేవేంద్ర హర్షం వ్యక్తం చేశారు. వైజయంత్ బిరాదర్, మేఘనా బెళవాడి, ప్రకాశ్ బెళవాడి, అశ్విన్ హాసన, యశ్వంత్ కుచ్‌బల్, అభిజిత్ శెట్టి తదితరులు ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ చిత్రానికి పల్లవి అనంత్ పూమాగమే నిర్మాత. కార్పొరేట్ మాఫియా, రాజకీయ నాయకుల వేధింపులు, సమాజంలోని దారుణాలకు సంబంధించి తండ్రీ కుమార్తెల మధ్య జరిగే మానసిక సంఘర్షణను ఇతివృత్తంగా తీసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

బీటీపీఎస్‌లో ఆకట్టుకున్న అగ్నిమాపక ప్రదర్శన

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కుడతిని సమీపంలోని బీటీపీఎస్‌లో ఒక్కసారిగా అగ్నిప్రమాదం.. మంటలు ఎగిసిపడుతున్నాయి.. చుట్టుపక్కల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు కేకలు..ఆరుపులతో పరుగులు తీశారు. ప్లాంట్‌లో ఉన్న కార్మికులు, ఉద్యోగులు రక్షించండి...రక్షించండి కేకలు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఆరోగ్య సిబ్బంది ఘటనా స్థలానికి అంబులెన్స్, అగ్నిమాపక శకటాలతో చేరుకున్నారు. ప్రమాదంలో సొమ్మసిల్లి పడిన ఉద్యోగులు, కార్మికులను భుజాలపై బయటకు తీసుకుని వచ్చారు. కొంత మంది బయటకు పరుగులు తీస్తూ వచ్చారు. సొమ్మసిల్లి పడిన వారికి ప్రాథమిక అందించి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.. ఈ ఘటన నిజం అనుకుంటే పొరబడినట్లే.. జిల్లా యంత్రాంగం, పోలీస్‌శాఖ, కర్ణాటక విపత్తు నిర్వహణ ప్రాధికార, విపత్తు స్పందన బృందం, బీటీపీఎస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విపత్తు నివారణ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన నమూనా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఏడీసీ మహమ్మద్ ఝుబేర మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత వైపరీత్యాలు, ఏవైనా ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాల సేవలు విశిష్టమైనవి అన్నారు. వాణిజ్య దుకాణాలు, కర్మాగారాలు వంటి పెద్ద భవనాల్లో ప్రమాదవశాత్తు భవనం కూలిపోయే పరిస్థితి చాలా క్లిష్టమైంది. అలాంటి సందర్భాల్లో వారు నమ్మకంగా తమ విధులను నిర్వర్తిస్తారన్నారు. బి.ఎ.ఆర్. డీఎస్పీ తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేంద్ర విపత్తు నిర్వహణ దళం అధికారి రామ్‌భజ్ మాట్లాడుతూ కేంద్ర విపత్తు నిర్వహణ దళం మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ నిస్వార్థ సేవలను అందిస్తోందన్నారు. అధికారులు ఉదయనాయక్, జ్యోతిలక్ష్మి, అశోక్ బొమ్మనహళ్లి, అశోక్, ప్రసాద్ గోఖలే, వరుణ్‌కుమార్, పరమేశ్వర్, ప్రకాష్ పాల్గొన్నారు.

సొమ్మసిల్లి పడిపోయిన వారిని బయటకు తీసుకు వచ్చేదిలా..

ప్రాథమిక చికిత్స తర్వాత అంబులెన్స్‌లో తరలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

కుంగిన రహదారి.. పట్టించుకునే వారేరి?

మైసూరు రోడ్డు కస్తూరిబా నగర మైపులైను రోడ్డులో భాగర్గ మురుగునీటి ట్యాంకు పక్కన భూమి కుంగిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు అందులో కొంత మట్టి, రాళ్లు వేసి తాత్కాలికంగా పూడ్చారు. మధ్యలో రెండు ఇనుప మూతలు నిలిపారు. దీనికి సంబంధించి జలమండలి, పాలికెకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎవరూ స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్)

బెంగళూరు

• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

క్రికెట్ సంఘం ఎన్నికల ప్రక్రియ షురూ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం ఎన్నికల నేపథ్యంలో అధ్యక్షస్థానం కోసం పోటీకి దిగుతున్న మాజీ భారత జట్టు ఆటగాడు వెంకటేశ్‌ప్రసాద్ నామపత్రం సమర్పించారు. గురువారం సాయంత్రం కర్ణాటక క్రికెట్ సంఘం కార్యాలయంలో అధ్యక్ష స్థానం అభ్యర్థి వెంకటేశ్‌ప్రసాద్‌తో పాటు బృందంలో ఉపాధ్యక్షుడు సుజిత్‌సోమసుందర్, రాష్ట్ర క్రికెట్ సంఘం మాజీ కార్యదర్శి వినయ్ మృత్యుంజయతో సహా ఇతర స్థానాలకు పోటీ చేస్తున్న వారు నామపత్రాలను అందించారు. ఈనెల 30న ఎన్నికలు జరగనున్నాయి. వెంకటేశ్‌ప్రసాద్‌కు ప్రత్యర్థిగా మాజీ భారత జట్టు క్రికెట్ బ్రిజేష్‌పటేల్ బృందం తరఫున అధ్యక్షస్థానానికి సీనియర్ పాత్రికేయుడు, ప్రజావాణి సంస్థ డైరెక్టర్ కె.ఎస్.శాంతకుమార్ పోటీ చేయనున్నట్లు సమాచారం.

నామపత్రాన్ని వేస్తున్న వెంకటేశ్‌ప్రసాద్ తదితరులు

హోసూరు కబుర్లు

క్రీడోత్సవాలకు రానున్న ఉపముఖ్యమంత్రి

హోసూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి హాజరుకానున్నట్లు కృష్ణగిరి జిల్లా డి.ఎం.కె. కార్యదర్శి, హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్ శుక్రవారం తెలిపారు. స్థానిక తళి రోడ్డులో విశాలమైన మైదానంలో ఈనెల 28-30 వరకు టోర్నమెంటు జరగనుంది. తమిళనాడులోని అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. మేయరు ఎస్.ఎ.సత్య, ఉప మేయరు సి.ఆనందయ్య, మాజీ ఎమ్మెల్యే మురుగన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం

హోసూరు, న్యూస్‌టుడే: శిఖర పట్టణపల్లి సమీపంలో నిర్వహిస్తున్న నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో దేశతొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజును పిల్లల దినోత్సవంగా ఘనంగా ఆచరించారు. విద్యార్థుల ప్రతిభ ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇచ్చారు.

భాజపా సంబరాలు

హోసూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని వేపనహళ్లి అసెంబ్లీ స్థానంలోని శూలగిరిలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అన్బరసన్ నేతృత్వంలో విజయోత్సవాన్ని ఆచరించి ప్రజలకు స్వీట్లు పంచారు. కార్యక్రమానికి పార్టీ శూలగిరి నాయకుడు మంజునాథ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో టపాసులు కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు.

శూలగిరిలో స్వీట్లు వితరణ చేస్తున్న నాయకుడు అన్బరసన్

శరవేగంగా ఉపరితల వంతెన పనులు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే: నగరంలోని ఈజీపుర ఉపరితల వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాత్రింబవళ్లు కార్మికులు పని చేస్తున్నారు. వచ్చే ఏడాది మే లోగా వంతెనను పూర్తి చేసి వాహన సంచారానికి అనుమతించాలనే లక్ష్యంతో శ్రమిస్తున్నారు. తొమ్మిదేళ్ల కిందట కోరమంగల సోనీ కూడలి నుంచి ఈజీపుర వరకు మూడు కిలోమీటర్ల పొడవు కలిగిన ఉపరితల వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. వివిధ కారణాలతో పనుల్లో జాప్యం జరిగింది. దీంతో వాహనదారులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే రామలింగారెడ్డి కూడా వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పలుమార్లు ధర్నా చేశారు. అప్పట్లో ప్రభుత్వం స్పందించలేదు. ఆయన మంత్రి అయిన తర్వాత వంతెన నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించారు. ప్రస్తుతం ఉపరితల వంతెన నిర్మాణంలో వంతెనకు 28 అచ్చులను అమర్చారు. రాత్రిళ్లు అచ్చులను అమర్చే పనులు సాగుతున్నాయి. నిర్మాణ పనులను నిత్యం గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ఇంజినీర్లు పరిశీలిస్తున్నారు. పొడవైన ఉపరితల వంతెన నిర్మాణంలో నాణ్యత అవసరం కాబట్టి నిత్యం ఇంజినీర్లు అక్కడ ఉండి పనులను తనిఖీ చేస్తున్నారు. నిర్ణీత సమయానికి పనులు పూర్తయితే వంతెనపై వాహన సంచారం ప్రారంభమైతే సంచార రద్దీ అదుపులోకి వస్తుందని సంచార పోలీసులు అంచనా వేస్తున్నారు.

కొనసాగుతున్న వంతెన పనులు

ఇనుము నాణ్యతను పరిశీలిస్తున్న ఇంజినీర్లు

కాషాయ జెండాల రెపరెపలు

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: బిహార్ విధాన సభ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి నాలుగింట మూడు వంతుల మెజార్టీతో మరో మారు అధికారాన్ని హస్తగతం చేసుకోవడం పట్ల జిల్లా భాజపా కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని ఒనకే ఓబవ్వ కూడలి వద్ద విధాన పరిషత్ సభ్యులు కెఎస్ నవీన్ నేతృత్వంలో పలువురు భాజపా కార్యకర్తలు సమావేశమై మిఠాయిలను పంచి పెట్టి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా భాజపా అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి సంపత్‌కుమార్, జడ్పీ మాజీ అధ్యక్షురాలు సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్రదుర్గంలో భాజపా కార్యకర్తల సంబరాలు

విద్యార్థులు ఉత్తమపౌరులుగా ఎదగాలి

బెంగళూరు (సాంస్కృతికం): విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలంటే కేవలం శిక్షణపరంగానేకాక సద్గుణాలు, సత్సంప్రదాయం, మానవీయ గుణాలను ముందుగా అలవరుచుకోవాలని విధానపరిషత్ సభ్యుడు టి.ఎ.శరవణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా బసవనగుడి నియోజకవర్గంలో గల సుకంన హళ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థుల భవిష్యత్తును మరింత మెరుగుపరిచి ఉత్తమ విద్యను అందించే నిమిత్తం తన సహకారం ఎల్ల వేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలలో టాపర్‌గా వచ్చిన ముగ్గురు విద్యార్థులకు బంగారు నాణేలను బహుమతిగా ఇస్తానని ఆయన ప్రకటించారు.

విద్యార్థులకు పూలు, మిఠాయిలు పంచి అభినందిస్తున్న శరవణ

తక్కువ ధరలకు పుస్తకాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెజాన్ సంస్థ హ్యారిపాటర్, ది కిడ్‌హాకేమ్ ఫ్రమ్‌స్పేస్, బాల్ కహానియాన్, విష్ణుశర్మ పంచతంత్ర తదితర పుస్తకాలను 45శాతం రాయితీతో బాలలకు అందిస్తామని అమెజాన్ ప్రకటించింది. సాహిత్యం పట్ల బాలల్లో అభిరుచి పెంచేందుకు పుస్తక పఠనాన్ని పెంచేందుకు ఖ్యాతి పొందిన పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. డైరీ ఆఫ్ ఏవింపి కిడ్స్, ఇట్స్‌టైమ్ టు సే గుడ్‌నైట్, దిమ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ టెంపల్ తదితర ఖ్యాతి పొందిన పుస్తకాలను తగ్గింపు ధరలకు అందిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: బసవనగుడి శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ కల్చరల్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సి అంబిక, ప్రిన్సిపల్ శ్వేతా విశ్వనాథ్, ఇతర బోధకులు అందరూ పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాలల దినోత్సవ ప్రత్యేకతను, తొలి ప్రధాని నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు.

మధుమేహానికి వ్యాయామమే మందు

పావగడ: మధుమేహ వ్యాధిగ్రస్తులు భయపడకుండా మంచి వ్యాయామంతో పాటు పోషకాహారం తీసుకొంటే మధుమేహ వ్యాధి నుండి బయటపడవచ్చని తాలూకా వైద్యాధికారి గణేశ్‌బాబు సూచించారు. ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ మధుమేహ దినోత్సవం జాతాలో పాల్గొని మధుమేహం..శ్రేయస్సు నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 30 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ మధుమేహం పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా మందులను వాడుతూ వ్యాయామం చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యుడు మధుసూదన్, శర్మాన్‌భాను, ఖాజావళి, సిబ్బంది చంద్రకళ, ఎం.డి.ఖాసిం, ఓంకార్, లలితమ్మ,గొల్లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

బెంగళూరు (కెంగేరి): వేలసంఖ్యలో రోడ్డుకిరువైపుల మొక్కలను నాటిన వృక్షమాత పద్మశ్రీ పురస్కార గ్రహీత సాలుమరద తిమ్మక్క కన్నుమూత పట్ల యశ్వంతపుర విధానసభా క్షేత్రం ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆ మహాతల్లి పోషించిన చెట్లలో వృక్షమాత గుర్తుచేసుకొని ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఆయన కోరారు.

లోకాయుక్త న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీలు

తుమకూరు, న్యూస్‌టుడే: సమాజంలో నానాటికీ తగ్గుతున్న విలువలకు అధికారులను బాధ్యులను చేయడం సరికాదని ఉపలోకాయుక్త న్యాయమూర్తి బి.వీరప్ప అన్నారు. ముందు సమాజం నుంచే మార్పు రావాలన్నారు. జిల్లా పంచాయతీ సభాంగణంలో శుక్రవారం కుణిగల్, గుబ్బి, కొరటగెరె, తుమకూరు తాలూకాలకు సంబంధించి లోకాయుక్తలో దాఖలైన పెండింగ్ కేసుల పరిష్కారం సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. తప్పుడు కేసులు దాఖలు చేస్తే మూడేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. అంతకుముందు ఉదయం అంతరసనహళ్లి ఏపీఎంసీ మార్కెట్‌ను న్యాయమూర్తి వీరప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వ్యాపారులతో మాట్లాడారు. వాహనాల అక్రమ నిలుపుదల సమస్యకు సంబంధించి ఆయన అధికారులపై మండిపడ్డారు. అదేవిధంగా కేఎస్ఆర్‌టీసీ బస్టాండులో ప్రజలు, విద్యార్థుల సమస్యలు ఆలకించారు. దుకాణాలు హోటళ్ల పదార్థాల నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపలోకాయుక్త అధికారి అరవింద ఎస్.వి. జిల్లాధికారి శుభాకల్యాణ్, జడ్పీ సీఈఓ ప్రభు, ఎస్పీ అశోక్ పాలికె కమిషనర్ అశ్విజ తుమకూరు లోకాయుక్త పోలీసుఅధికారి లక్ష్మీనారాయణ, అదనపు జిల్లాధికారి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుణిగల్, గుబ్బి తాలూకాల వివిధ కేసులను అర్జీదారులు సమక్షంలో విచారణ చేపట్టారు.

కేసులపై అధికారులకు సూచిస్తున్న ఉపలోకాయుక్త వీరప్ప

పాఠశాల్లో పిల్లల సందడి

బేరికె, బాగలూరు, బత్తలపల్లి, (బేరికె), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ తెలుగు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.జగన్నాథన్ నేతృత్వంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. బాగలూరు ప్రభుత్వోన్నత బాలికల పాఠశాల, బత్తలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనూ బాలలదినోత్సవం ఉల్లాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునులు ధనలక్ష్మి, కవిత, నిత్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టి-20 అంధుల ప్రపంచ కప్ ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: తొలి మహిళా అంధుల టీ-20 ప్రపంచకప్-2025 క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రసిద్ధి స్పోర్ట్స్ క్రీడాంగణంలో భారత-నేపాల్ జట్ల మధ్య శుక్రవారం మ్యాచ్ జరిగింది. ఈ పోటీల ప్రారంభ వేడుకల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉన్నత విద్యాశాఖ మంత్రి డా. ఎం.సి.సుధాకర్ అధికారిక ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ అంధుల మహిళల క్రికెట్ పోటీలకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన భారత అంధుల క్రికెట్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మహంతేష్ కృషిని ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంధుల మహిళల క్రికెట్ సాధన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచకప్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.కోటి నిధులను మంజూరు చేశామని ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రారంభ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్ మాట్లాడుతూ క్రీడాకారిణుల స్ఫూర్తిని కొనియాడారు. మ్యాచ్‌లో జట్టు కెప్టెన్ టి.సి.దీపిక సాధించిన 78 పరుగుల సహాయంతో భారత జట్టు 85 పరుగుల తేడాతో ప్రత్యర్థి నేపాల్ జట్టుపై గెలుపొందింది.

స్కోర్-భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు-209 పరుగులు; నేపాల్-20 ఓవర్లలో 7-124 పరుగులు.

మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్, మహంతేష్‌తో భారత దివ్యాంగుల మహిళల జట్టు

‘ఒత్తిడి నివారణకు క్రీడలు దోహదం’

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: నిత్యం విధి నిర్వహణలో తలమునకలయ్యే అధికారులు, సిబ్బంది అందరి ఒత్తిడిని నివారించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. శాంతినగర కేంద్ర క్రీడా సంకీర్ణంలో ఉద్యోగులు ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన కేఎస్ఆర్‌టీసీ క్రీడోత్సవాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షటిల్ బ్యాడ్మింటన్, కేరమ్స్, చదరంగం, టేబుల్‌టెన్నిస్ ఆడి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. సిబ్బంది వర్గాల ఒత్తిడిని నివారించేందుకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల అవసరముంది. ప్రతి ఏడాది కేఎస్ఆర్‌టీసీకి చెందిన ఉద్యోగులు, వారి పిల్లలకు కూడా ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడా, సాంస్కృతిక నిధుల నుంచి రూ.6.80 లక్షల నిధులతో వేర్వేరు కార్యక్రమాలకు, ప్రతి ఏడాది విడుదల చేస్తామన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ ఉద్యోగులు ఇందులో ఆటలు ఆడుతూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బరిలో గెలుపోటములు ముఖ్యం కాదు పాల్గొనడమే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా సంగీత పోటీలు, కుర్చీల పోటీలు, షాట్‌పుట్, వేగంగా నడక తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక డైరెక్టర్ అక్రంపాషా, అధికారులు డా.నందినీదేవి, ఇబ్రహీం మైగూర, మండలి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞాపికలతో విజేతల ఆనందం

నైపుణ్యంతోనే ఉన్నత స్థానం

తుమకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యార్హతతోపాటు వివిధ వృత్తుల్లో తమ నైపుణ్యాన్ని (స్కిల్ డెవలప్‌మెంట్) పెంపొందించుకోవాల్సిందిగా జిల్లాధికారి శుభాకల్యాణ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తుమకూరు విశ్వవిద్యాలయంలోని డాక్టర్ పి.సదానందమయ్య బ్లాక్‌లో శుక్రవారం జిల్లా పాలనా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఉద్యోగ వినిమయ కేంద్రం, జిల్లా స్కిల్ మిషన్, తుమకూరు విశ్వవిద్యాలయంలోని ఉద్యోగ విభాగం తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో బృహత్ ఉద్యోగమేళాను ప్రారంభించి మాట్లాడారు. ఈ ఉద్యోగమేళాలో సుమారు 125కు పైగా పేరొందిన కంపెనీలు పాల్గొన్నాయని ఇప్పటికే 5వేల మందికిపైగా నిరుద్యోగ విద్యార్థులు నమోదు చేసుకొన్నారన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కిశోర్, పి.జి.సెంటర్ పరిశోధనా విభాగం ప్రతినిధి పరశురాం, తదితరులు వందలాదిమంది నిరుద్యోగులు వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళా క్యూలో నిలుచున్న అభ్యర్థులు, పర్యవేక్షిస్తున్న జిల్లాధికారి శుభాకల్యాణ్

IN THE COURT OF THE PRL, CIVIL JUDGE(JUNIOR DIVISION) CHITTOOR,A.P
I.A.NO.126 OF 2020
O.S.NO.494 OF 2016

Between:
K. Narayana Mandadi and others ...Petitioners/Plaintiffs
And:
K.V. Doraswamy and others ... Respondents/Defendants

SUMMONS TO THE RESPONDENT NO.14 / DEFENDANT NO.14

14. VANITHA W/o KRISHNA, resident of Dalaipalle Village, Madireedipalle Post, Yadamari Mandal Chittoor District, presently residing at D.No. 207 Sundar Shilpa Street, Beerswar Nagar, Chunchugatta main road, Doddlallasandra Land, mark, Chunchagatta, Benguluru- 62, state of Karnataka.

The above suit has been filed by the plaintiff for partition of the plaint schedule mentioned property and cancellation of regd. sale deed dt. 03.06.2016, on the file of Hon'ble Prl. Civil Judge (Junior Division), Chittoor and the above case is posted for dt. **01.12.2025** and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about **10.30 AM on 01.12.2025.** Failing which the case will be decided by setting you as expartee.

V.JAYA KUMAR
Advocate,Chittoor,A.P

కేంద్ర సాహిత్య అకాడమీలో కవితాగోష్ఠి

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా నగరంలోని కేంద్ర సాహిత్య అకాడెమీ (దక్షిణ ప్రాంతం)లో శుక్రవారం బహుభాషా కవితాగోష్ఠి, పుస్తక ప్రదర్శనను ప్రారంభించింది. ఈ పుస్తక ప్రదర్శనను ఐపీఎస్ అధికారి, కన్నడ రచయిత ఎం.నంజుండస్వామి ప్రారంభించి పుస్తక పఠనం ప్రాముఖ్యాన్ని వివరించారు. కార్యక్రమానికి సంస్థ ఇన్‌ఛార్జి అధికారి సురేశ్ కుమార్ స్వాగతించి ప్రారంభోపన్యాసం చేశారు. కార్యక్రమానికి అకాడెమీ కన్నడ సలహా మండలి సంచాలకుడు బసవరాజ్ కల్గుడి అధ్యక్షత వహించారు. అనంతరం జ్ఞానచంద్ మర్మజ్ఞా హిందీ, సుబ్బుహొలెయార్ కన్నడ, టి.పి.వినోద్ (మలయాళం), సుజాతా.ఎస్(తమిళ), అంబికా అనంత్ (తెలుగు, ఆంగ్లం), శాయిస్తా యూసఫ్ (ఉర్దూ) భాషలలో కవితలతో చదివి వినిపించారు. అకాడెమీ ఆవరణలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో భారతీయ వివిధ భాషలకు చెందిన వందలాది అపురూప పుస్తకాలు అనేకం కొలువయ్యాయి. ఈ పుస్తకాలు డిస్కౌంట్ పద్ధతిలో లభ్యం. ఈ ప్రదర్శన వచ్చేనెల 13వ తేదీ వరకు కొనసాగుతుందని సురేశ్ కుమార్ తెలిపారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఐపీఎస్ అధికారి ఎం.నంజుండస్వామి తదితరులు

క్రైమ్.. కార్నర్

ద్విచక్రవాహనాల స్వాధీనం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : తన ముగ్గురు స్నేహితులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న చిక్కబస్తి నివాసి అర్బాజ్ అలియాస్ దుబాయ్ (21) అనే యువకుడిని జ్ఞానభారతి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.5 లక్షల విలువైన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు.

దారి దోపిడీకి గురైన ఆటోవాలా

బెంగళూరు (రాజాజీనగర): తన స్నేహితుల కోసం వేచి చూస్తున్న చేతన్ అనే ఆటో డ్రైవరు గురువారం అర్ధరాత్రి దారి దోపిడీకి గురయ్యాడు. మైసూరు ల్యాంప్ లేఅవుట్‌లో నిలబడి ఉన్న అతని వద్దకు బైకులో వచ్చిన ఆగంతకులకు అతణ్ని కత్తితో బెదిరించి రూ.4500 నగదు తీసుకుని పరారయ్యారు. బాధితుని ఫిర్యాదుతో పీణ్యా ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిందితుడికి కటకటాలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: సిగ్నల్ వద్ద తన కారు ముందుకు వెళ్లేందుకు దారి ఇవ్వలేదని బైకుపై వెళుతున్న తండ్రీ కొడుకులను హత్య చేసేందుకు ప్రయత్నించిన ఆరోపణలపై సుకృత్ కేశవ్ అనే టెకీని సదాశివనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా కారును గుర్తించి, నిందితుడ్ని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

యువతిపై కేసు నమోదు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: బైయప్పనహళ్లి వివేకానంద మెట్రో స్టేషన్ సమీపంలో ఒక యువతి బైకుపై ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వేగంగా ద్విచక్రవాహనాన్ని నడపడమే కాకుండా ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. అతనితో గొడవపడింది. రహదారి బ్లాక్ కావడంతో కి.మీ.మేర వాహనాలు నిలిచిపోయాయి. బైయ్యప్పనహళ్లి పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి వాహన రద్దీ సరి చేశారు.

గంధపు చెట్లు చోరీ: ఒకరి అరెస్టు

డెంకణీకోట న్యూస్‌టుడే: పట్టణ శివారులోని తోటలో గంధం చెట్లను నరికి అక్రమంగా తరలించిన కేసులో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు డెంకణీకోట పోలీసులు ఉండిగానత్తం గ్రామానికి చెందిన బసవరాజ్(26)ను పట్టుకున్నారు. మొత్తం అయిదు చెట్ల కలపను అతను తరలించుకు వెళ్లినట్లు సమాచారం.

కార్తీకమాస వనభోజన ఆహ్వానం

కమ్మవారి సంఘం బెంగళూర్ నార్త్

వారి ఆధ్వర్యములో ది: 16-11-2025, ఆదివారము కార్తీక వనభోజనము నిట్టే-మీనాక్షి కాలేజ్‌రోడ్, రేయాన్ అంతర్జాతీయ పాఠశాల ఎదురుగా, యలహంక సమీపమున, శ్రీ ప్రత్తిపాటి ఆంజనేయులు గారి తోట నందు జరుపబడును.

గౌరవ ముఖ్య అతిథి
శ్రీ చల్లా రాజేంద్ర ప్రసాద్ గారు
Executive Chairman, Continental Cofee Products (India) Limited
విశిష్ట అతిథి : శ్రీ బండ్ల గణేష్ గారు, Indian Actor and Film Producer

గౌరవ అతిథులు
శ్రీ గూడూరు సత్యనారాయణ గారు
Chairman, Kakatiya Community Foundation, HYD
శ్రీ సతీష్ వేమన గారు
Ex President, TANA
డాక్టర్ ఉండవల్లి సూరిరాజు గారు
MD and CEO, Regal Hospital, Bengaluru
Department of Urology
శ్రీ కనకమేడల వీరాంజనేయులు గారు
President, Local Advisory Committee
TTD, Bengaluru

: కార్యక్రమ వివరములు :
ఉ: 7.00 నుండి 9.30 గం॥కు : విఘ్నపూజ & శ్రీ సత్యనారాయణస్వామి వారి వ్రతం
ఉ: 10.00 నుండి 12.00 వరకు : గాయని శ్రీ లలిత (ఈటీవీ ఫేమ్) మరియు బృందం వారిచే సంగీత లహరి
ఉ: 12.00 గం॥కు : శ్రీ చల్లా రాజేంద్ర ప్రసాద్ గారు మరియు విశిష్ట, గౌరవ అతిథులచే జ్యోతి ప్రజ్వలన
మ: 12.15 నుండి 01.00 వరకు: మన సంస్థ కార్యనిర్వహణ, కార్యకలాపాల గురించి వివరణ మరియు అతిథులకు సన్మానం
మ: 01.00 నుండి 2.30 : వనభోజన కార్యక్రమము
మ: 02.30 నుండి 4.30 : సాంస్కృతిక కార్యక్రమములు
మ: 04.30 నుండి 5.30 : ఆటవిడుపు కార్యక్రమము

కావున తామెల్లరు ఉదయం 10 గంటలకి కుటుంబ సమేతంగా విచ్చేయవలసినదిగా మనవి.
ఉదయం మరియు సాయంత్రం - తేనీరు మరియు అల్పాహారము.
ఇట్లు : ఎగ్జిక్యూటివ్ కమిటీ కమ్మవారి సంఘం, బెంగళూరు నార్త్
వివరములకు: గుమ్మడి సాంబశివరావు : ప్రెసిడెంట్ Ph: 9590584197
కరణం నాగేశ్వరరావు : సెక్రటరీ Ph: 98458 61112

ఆకట్టుకొంటున్న స్వదేశీ మేళా

చిత్రదుర్గంలో ఏర్పాటు చేసిన స్వదేశీ మేళా స్వాగత ద్వారం

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: స్వదేశీ ఉత్పత్తులు, వస్తువుల పట్ల ప్రజలలో చైతన్యం పెంపొందించడానికి కర్ణాటక శాఖ స్వదేశీ జాగరణ మంచ్ చిత్రదుర్గం ప్రభుత్వ విజ్ఞాన కళాశాల ఆటల మైదానంలో వారం రోజుల పాటు స్వదేశీ మేళాను నిర్వహిస్తోంది. ఈ మేళా ప్రజలను బాగా ఆకట్టుకొంటోంది. వివిధ ప్రాంతాల నుంచి రోజూ వేలాది మంది ప్రజలు ఈ మేళాను సందర్శిస్తున్నారు. మేళాలో చేతి వృత్తుల పనివారు తయారు చేసిన వస్తువులు, స్థానిక ఉత్పత్తులు, చేనేత, పట్టు వస్త్రాలు, కొబ్బరి పీచుతో తయారు చేసిన గృహ అలంకారిక వస్తువులు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. రాష్ట్రంలో స్వదేశీ ఉత్పత్తులకు మార్కెట్టును పెంచడానికి ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు మేళా సంచాలకులు, విధాన పరిషత్ సభ్యులు కెఎస్ నవీన్ తెలిపారు.

కొబ్బరి పీచుతో తయారు చేసిన గృహ అలంకారిక వస్తువులు

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

'సుపరిపాలనకే పట్టం'

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శంకరప్ప

రాయచూరు, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అనూహ్య విజయం దక్కడంతో నగరంలో కమలనాథులు విజయోత్సవాన్ని ఆచరించారు. శుక్రవారం సాయంత్రం అంబేడ్కర్ కూడలి వద్ద భాజపా శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడు ఎన్.శంకరప్ప ప్రసంగిస్తూ హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ మాదిరిగా బిహార్‌లో ఓటర్లు ఊహించని తీర్పు ఇచ్చారని కొనియాడారు. మీడియా బాధ్యుడు వి.పి.రెడ్డి, నాయకులు శివబసప్ప మాలిపాటిల్, రాజకుమార్, ఉట్కూరు రాఘవేంద్ర, సంతోష్ రాజగురు, బంగి నరసరెడ్డి, సుమా గస్తీ, సులోచనా పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ పుట్టినరోజు వేడుకలు

మాన్వి, న్యూస్‌టుడే: రాయచూరు లోక్‌సభ మాజీ సభ్యుడు బి.వి.నాయక్ పుట్టిన రోజు వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయక్ పుట్టిన రోజును పురస్కరించుకుని మాన్వి, సిరివార తాలూకాల్లో పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తాలూకా కేంద్రాల్లోని అనాథ ఆశ్రమాలు, అంధ విద్యార్థుల వసతి నిలయాలు, ఆసుపత్రులకు తరలివెళ్లి పండ్లు, బిస్కెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంలో మాన్వి శాఖ అధ్యక్షుడు వీరభద్రప్పగౌడ, సిరివార తాలూకా శాఖ అధ్యక్షుడు దేవరాజగౌడ, వీఎస్ఎస్ఎన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, గురుసిద్ధప్ప, అరుణ్ చెందా తదితర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాడంబరంగా గస్తీ జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే: భాజపా నాయకుడు, దివంగత రాజ్యసభ సభ్యుడు అశోక్ గస్తీ 61వ జయంతిని శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిరాడంబరంగా ఆచరించారు. చిత్రపటానికి అశోక్ గస్తీ ఫౌండేషన్ కార్యదర్శి వినోద్ సాగర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా జయంతి రోజున సామాజిక సేవలు చేస్తున్నట్లు వివరించారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమా గస్తీ, ప్రముఖులు డ్యాడీ వీరేశ్, జానకి పురోహిత్, వర్షా, ఉపాధ్యాయురాలు దానమ్మ ప్రసంగించారు.

విద్యార్థులపై తేనెటీగల దాడి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు నగరంలోని మౌంటెయిన్ వ్యూ కళాశాలలో తేనెటీగల దాడిలో పాతిక మంది విద్యార్థులు గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం చిక్కమగళూరు జిల్లాసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం హాసనలోని హిమ్స్‌కు తరలించారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ వేళ చెట్టుకు పట్టిన గూడుపైకి ఒక ఆకతాయి రాయి విసరడంతో తేనెటీగలు చెదిరిపోయి దాడి చేశాయి.

నెహ్రూ సేవలు నిరుపమానం

నివాళులు అర్పిస్తున్న నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే: దేశ తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుపుకొన్నారు. చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు బసవరాజ పాటిల్ ఇటగి పూలమాల వేసి నాయకులతో కలసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ నెహ్రూ స్వాతంత్ర్యానికి ముందు తర్వాత దేశానికి నిరుపమానమైన సేవలు చేశారని కొనియాడారు. ముందు చూపుతో బహుళార్థ సాధక నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించడం, వైద్య సంస్థలను స్థాపించడం, విద్యకు ప్రాధాన్యం, వ్యవసాయం రంగంలో మార్పులు తేవడం వల్ల భారత్ వేగంగా అభివృద్ధి చెందిందని వివరించారు. ఆయన తీసుకున్న నిర్ణయాల వల్లే ప్రస్తుతం మనదేశం ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళ్తోందని తెలిపారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, దరూర్ బసవరాజ పాటిల్, నరసింహులు, వి.ఎన్. యల్లప్ప, శంకర కల్లూరు, కె.ఇ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాన్వి, న్యూస్‌టుడే: మాన్వి, సిరివార, లింగసుగూరు తాలూకాల వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వివిధ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలో నేతాజీ, ప్రగతి పాఠశాల, కాకతీయ, బీవీఆర్ తదితర పాఠశాలల్లో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బీవీఆర్ శిక్షణ సంస్థలో చిన్నారులు నెహ్రూ వేషధారణల్లో అలరించారు.

ఆనందంగా బాలల దినోత్సవం

సింధనూరు, న్యూస్‌టుడే: ఆధునిక భారతావనిని చూడాలని కలలుగన్న మహనీయుడు మన దేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని పీడబ్ల్యూడీక్యాంపులోని విద్యా పబ్లిక్ స్కూలు పాలనాధికారి, నగర యోజనా ప్రాధికార సభ్యుడు వై.నరేంద్రనాథ్ విద్యార్థులకు వివరించారు. విద్యా స్కూలుతోపాటు సింధనూరులోని ఇందిరా ప్రియదర్శిని, పాటిల్ స్కూలు తదితర చోట్ల శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వారికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మాన్విలో నెహ్రూ వేషధారణల్లో చిన్నారులు

సింధనూరు విద్యా పబ్లిక్ స్కూల్లో బాలల సందడి

ఉల్లాసంగా వన భోజన మహోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మహోత్సవంలో నగర నివాసులు, తాలూకాలోని క్యాంపుల నుంచి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆధ్యాత్మిక వేత్త, ఉపన్యాసకురాలు భారతీయం సత్యవాణి(హైదరాబాద్)కు అపూర్వ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్టార్ హెల్త్ ఆసుపత్రి(హైదరాబాద్) నేతృత్వంలో ఈసీజీ, 2డీ ఎకో, శ్వాస కోశ, అంకాలజీ రోగాల నిర్ధారణకు స్కానింగ్‌లు చేశారు. ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ వైద్యులు పరీక్షించి సలహాలు ఇచ్చారు. ఆనంద్ హెల్త్‌కేర్ (రాయచూరు) ఆసుపత్రి వైద్యుడు పిన్నమనేని సాయి చందర్ బృందం బీపీ, చక్కెర వ్యాధి శిబిరాన్ని నిర్వహించింది. సత్యవాణి, సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి ప్రసాద్, అఖిల కర్ణాటక కమ్మవారి సంఘం అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ ప్రసంగించారు. బ్యాడ్మింటన్ పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధించిన రోహన్‌ను ఘనంగా సత్కరించారు. అతనికి విక్టరీ బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ కొంగర అరవింద్ రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. వ్యాఖ్యాతగా రత్నమాల వ్యవహరించారు. కమ్మ సంఘం మాజీ అధ్యక్షుడు సంకురాత్రి వెంకటేశ్వరరావు, పిన్నమనేని ఆనందరావు, కరటూరి ఆదినారాయణ, సూర్యదేవర నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భవిష్య.. భరతనాట్య ప్రదర్శన

సత్యవాణికి పెద్దల సన్మానం

రోగుల సమస్య వింటున్న వైద్యుడు సాయి చందర్

అనవసర లింకులను తెరవొద్దు

సింధనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ చరవాణులను ఎంత మేరకు అవసరమో అంతే వినియోగించి.. చదువుపై దృష్టి పెట్టాలని రాయచూరు సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్ హొగిబండి విద్యార్థులకు హితవు పలికారు. స్థానిక ఎక్సలెంట్ కళాశాలలో శుక్రవారం మొబైల్ వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సింధనూరు డీఎస్పీ చంద్రశేఖర్, సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్ అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. నేటి కాలంలో సమాచారం వేగవంతం అయింది. చరవాణితో లాభాలు ఎంత ఉన్నాయో.. దుర్వినియోగంతో నష్టాలు అన్నే ఉన్నాయని చెప్పారు. మొబైల్‌పై ఎంతో చాకచక్యం గల యువతను సైతం బోల్తా కొట్టించే లింకులు, యాప్‌లు వస్తుంటాయి.. వాటిని అనవసరంగా తెరవడం, దిగుమతి చేసుకోవడం వంటివి చేయొద్దని పోలీసు అధికారులు సూచించారు. చరవాణిలో ఆర్థిక లావాదేవీలు, నష్టాలపై పోలీసులను సంప్రదించే విధానాన్ని వివరించి చెప్పారు. కళాశాల కార్యదర్శి ఎం.వెంకట్రావు, ప్రాచార్యుడు మంజునాథ్, అధ్యాపకులు ఖాసీం ఖురేశి, హళ్లూరు, అనిల్ కుమార్, మహబూబ్ పాషా, బసవలింగ, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎక్సలెంట్ కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సైబర్ క్రైం డీఎస్పీ వెంకటేశ్, సింధనూరు డీఎస్పీ చంద్రశేఖర్

ప్రభుత్వ కార్యాలయాల్లో సేవల నామఫలకాలు

మాన్వి,న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల వారీగా అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులను తప్పకుండా ఏర్పాటు చేయాలని లోకాయుక్త డీఎస్పీ రవి పురుషోత్తమ్ సూచించారు. శుక్రవారం రాయచూరు లోకాయుక్త ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక జాగృతి అవగాహన సప్తాహ కార్యక్రమంలో మాట్లాడారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం, నెమ్మది కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఫిర్యాదు దారులతో ఆత్మీయంగా మెలగాలని, నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంలో లోకాయుక్త పోలీస్ అధికారి కాళప్ప బడిగేర్, తహసీల్దార్ భీమరాయ రామసంద్ర, గ్రేడ్-2 తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో బోర్డును పరిశీలిస్తున్న లోకాయుక్త డీఎస్పీ రవి పురుషోత్తమ్

16న వన సమారాధన కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న కమ్మవారి సంఘం ప్రముఖులు

మాన్వి,న్యూస్‌టుడే: మాన్వి తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు నెక్కంటి శ్రీనివాస్‌రావు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. కాకతీయ శిక్షణ సంస్థ మైదానంలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామి సారథ్యం వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన డాక్టర్ వాణికుమారి మద్దుకూరి, సాయిపవన్ శర్మ ప్రవచనం చేస్తారన్నారు. రాష్ట్ర చిన్ననీటిపారుదల, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, అఖిల కర్ణాటక కమ్మసంఘాల అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ హాజరవుతారన్నారు. సమావేశంలో సంఘం కార్యదర్శి గొడవర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుట్ట ప్రసాద్, ఉమామహేశ్వరరావు, కోశాధికారి మల్లికార్జున, సభ్యులు జి.సురేశ్, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం..చైతన్య దీపం

రాయచూరు, న్యూస్‌టుడే: వందే మాతరం గీతాన్ని రచించి 150 ఏళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్మరణోత్సవాన్ని నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినులు వందేమాతరాన్ని ఆలపించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సుగుణ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలు చేరేలా ఈ గీతం పోరాట స్ఫూర్తిని నింపిందని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల అధికారి డాక్టర్ సంతోష్‌కుమార్ రేవూరి ఉపన్యసిస్తూ 1896లో కోల్‌కతాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో గాంధీ సమక్షంలో వందేమాతర ఆలాపన ప్రారంభమైందన్నారు. స్వయం సేవకులు సుష్మా, అన్నపూర్ణ, సువర్ణా, నరసమ్మ, పవిత్రా, మధులతా, మహాలింగమ్మ, అంబికా, రాఘవి, రేణుకా, రేఖా పాల్గొన్నారు.

గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థినులు

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

యాచారం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా యాచారం పరిధిలో గుండెపోటుతో మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లా మలక్‌పేట గ్రామ నివాసి కంబియాల బసప్ప(30).. అక్కడి నుంచి లారీలో సరకుతో హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలోని యాచారం వద్దకు శుక్రవారం చేరుకోగానే.. అయకు గుండెపోటు రావడంతో లారీని రోడ్డు పక్కన నిలిపాడు. అనంతరం అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది.. సీపీఆర్ ప్రక్రియను నిర్వహించి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దునియా పేరు చెప్పి దందా

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నటుడు 'దునియా' విజయ్ తమకు అత్యంత ఆప్తుడు అని నమ్మించిన సుకన్య, నరసింహ అనే దంపతులు పలువురిని వంచించారని సోలదేవనహళ్లి ఠాణాలో ఫిర్యాదులు నమోదయ్యాయి. 'లక్ష్మీ ప్రసాద్ ఫైనాన్స్' అనే సంస్థను నిర్వహిస్తున్న దంపతులు తక్కువ ధరకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని గంగమ్మ అనే మహిళ నుంచి పెద్ద మొత్తం నగదు తీసుకుని వంచించారు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం తాము కూడా మోసపోయామని మరికొందరు ఈ దంపతులపై శుక్రవారం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కాపలాదారు దారుణహత్య

రామనగర, న్యూస్‌టుడే : బెంగళూరు-మైసూరు జాతీయ రహదారిపై బిడది సమీపాన కదంబ హోటల్‌లోకి చొరబడిన ఆగంతకులు నిశాంత్ (25) అనే కాపలాదారును కొందరు దారుణంగా హత్య చేసి పరారయ్యారు. బాధితుడు చెన్నపట్టణ తాలూకా కొండాపుర గ్రామానికి చెందినవాడు. విధులు ముగించుకుని హోటల్‌లోనే నిద్రపోయాడు. హత్య అనంతరం నిందితులు సీసీ కెమెరాకు సంబంధించిన డీవీఆర్‌ను తమతో తీసుకువెళ్లారు. శుక్రవారం వేకువ జామున సిబ్బంది అక్కడకు వచ్చిన అనంతరం హత్య వెలుగులోకి వచ్చింది.

సాంబారులో విషప్రయోగం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : వ్యక్తిగత ద్వేషంతో పొరుగింటి వారిని హత్య చేసేందుకు వారు చేసుకున్న సాంబారులో కొందరు విషాన్ని కలిపారు. విషం కలిపిన విషయం తెలియక సాంబారు అన్నాన్ని తిన్న మద్దరెడ్డి, భాగ్యమ్మ, మణి, సుబ్రహ్మణి, ఈశ్వరమ్మ, మద్దక్క, మంజునాథ్, భాను అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా మారింది. బాగేపల్లి సమీపంలోని దేవరెడ్డిపల్లి గ్రామంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ కుశాల్ చౌక్సె గ్రామానికి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం బాగేపల్లి గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

14-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.84	1631.34
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,709	2,258
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,931	10,159
నీటి నిల్వ (టి.ఎం.సి)	75.966	99.195
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

జీవనశైలితో చక్కెర వ్యాధి నియంత్రణ

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రపంచ చక్కెర వ్యాధి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలో సైకిల్ అవగాహన జాతా నిర్వహించారు. రాష్ట్ర డయాబెటిక్, రాయచూరు సైక్లింగ్ సంఘాలు, రిమ్స్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో లింగసూగూరు రహదారికి దగ్గర్లోని బసవ ఆసుపత్రి వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా డయాబెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బసవరాజ పాటిల్ మాట్లాడుతూ రోగులు నిత్యం వ్యాయామం చేస్తూ, జీవనశైలిని, ఆహార పద్ధతులను మార్చుకుంటే వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. జాతా బసవేశ్వర, మహాత్మా గాంధీ, చంద్రమౌళేశ్వర, మహావీర కూడళ్లు, కూరగాయల మార్కెట్, బట్టె బజార్, తీనకందిల్, శెట్టిబావి చౌక్, బీఆర్‌బీ, ఆర్టీవో కూడళ్లు, రైల్వేస్టేషన్ మీదుగా అంబేడ్కర్ కూడళ్ల వద్ద ముగిసింది. వైద్యులు సకలేశ్ పాటిల్, సునీల్ కుమార్, మంజునాథ్, శరణగౌడ పాటిల్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతాలో పాల్గొన్న వైద్యులు

గ్రామీణులకు చట్టంపై అవగాహన

రాయచూరు, న్యూస్‌టుడే: వివిధ చట్టాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి. న్యాయ క్లబ్‌లు స్థాపించడం లేదా ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామీణులకు అవగాహన కల్పించాలి. ఇందుకు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తోడ్పాటు అందించాలని' జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సభ్య కార్యదర్శి శశిధర్ శెట్టి సూచించారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవల ప్రాధికార, మానవ హక్కులు-అవినీతి వ్యతిరేక సంస్థ(దిల్లీ) సంయుక్తంగా శుక్రవారం రాయచూరు తాలూకాలోని వాల్మీకి విశ్వవిద్యాలయంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ చట్ట సమాచారంపై చైతన్యం కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. వాహన ప్రమాదాలు, లైంగిక దౌర్జన్యాలు, డ్రగ్స్ విక్రయాలు, వృద్ధుల బాగోగులను పట్టించుకోకపోతే చట్టంలోని శిక్షలు, లోక్ అదాలత్, పోక్సో చట్టం గురించి ప్రచారం చేయాలని సూచించారు. వర్సిటీ రిజిస్ట్రార్ చెన్నప్ప మాట్లాడారు. న్యాయసేవల ప్రాధికార సభ్యుడు డాక్టర్ మోహన్‌రావు, ప్రాధికార పీఆర్వో, న్యాయమూర్తి బాల సుబ్రహ్మణ్యం, అధికారులు వెంకటేష్, సుయిమీంద్ర కులకర్ణి ఇతరులు హాజరయ్యారు.

జ్యోతిని వెలిగిస్తున్న శశిధర్

ఆస్తులకు ఈ-ఖాతా తప్పనిసరి

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు నగర పాలక సంస్థ శుక్రవారం కర్ణాటక సంఘం ఆవరణలో మీ ఇంటి వాకిలికి పాలికె యోజన అభియాన్‌లో భాగంగా రెవెన్యూ అదాలత్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా కమిషనర్ జుబిన్ మహాపాత్ర మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని ఆస్తులకు కాకుండా అన్ని రకాల భవనాలకు ఈ-ఆస్తి ఖాతా తీసుకోవడం తప్పనిసరని తెలిపారు. దరఖాస్తుకు ఆస్తికి సంబంధించిన దాఖలాలు, లేఅవుట్ మ్యాప్, విద్యుత్తు బిల్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టును జత చేయాలని సూచించారు. కార్పొరేటర్ శశిరాజ్ మాట్లాడుతూ దూరప్రాంతాల్లో నివసిస్తున్న వారికి అభియాన్ ఉపకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు స్వీకరిస్తున్న కమిషనర్

(c) eenadu

ఈనాడు ఒడిశా

శనివారం నవంబరు 15, 2025

ఆదర్శ విద్యాలయాల లోగో ప్రారంభం

లోగో ఆవిష్కరిస్తున్న సీఎం మోహన్. పక్కన మంత్రి నిత్యానంద్, ప్రధాన కార్యదర్శి మనోజ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గోదావరిశ్ మిశ్ర ఆదర్శ విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఆదర్శ విద్యాలయాల లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి పంచాయతీలో ఆదర్శ విద్యాలయాలు ఏర్పాటుకు ఇదివరకు నిర్ణయం తీసుకున్న సంగతి ఆయన గుర్తుచేశారు. దశలవారీగా రాష్ట్రంలోని 6,794 పంచాయతీల్లో పాఠశాలలు నిర్మాణమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నిత్యానంద్ గోండ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహూజా, అధికారులు పాల్గొన్నారు.

వణుకుతున్న 'కొంధమాల్'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెరుగుతున్న చలితో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. శుక్రవారం ఉదయం 8 గంటల వరకూ జిల్లాలోని దారింగ్‌బాడి, బలిగుడ, జి.ఉదయగిరి, ఫుల్బాణీ తదితర ప్రాంతాల్లో దట్టంగా పొగ మంచు కురిసింది. బస్సులు, ఇతర వాహనాల చోదకులు కష్టపడ్డారు. మంచుతో ముందున్న రోడ్డు కనబడక జాగ్రత్తగా, మెల్లగా వాహనాలు నడుపుతూ తమ గమ్య స్థానాలకు బయలుదేరారు. [illegible] దారింగ్‌బాడిలో ఆయుధ రోజులుగా రాత్రుల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతూ వస్తున్నాయి. శుక్రవారం వేకువ జామున 7.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 10 గంటల వరకూ రహదారుల్లో జన సంచారం పలుచగా కనిపిస్తుండగా, సాయంత్రం నుంచే ప్రజలు చలి పులితో గజగజలాడుతున్నారు.

బలిగుడలో శుక్రవారం ఉదయం ఇదీ పరిస్థితి

విజయ కేతనం

ఓటర్ల మొండి చెయ్యి

● కాంగ్రెస్ డీలా

● పనిచేయని ఆదివాసీ కార్డు

భక్తచరణ్‌దాస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ ఉప ఎన్నికలో హస్తం డీలా పడింది. ఈసారి కచ్చితంగా గెలుస్తామన్న కాంగ్రెస్ నాయకత్వం ఆశలపై ఓటర్లు నీళ్లు కుమ్మరించారు. ఆ పార్టీ నేతల హామీలేవీ విశ్వసించలేదు.

గిరిజన నేతపై ఆశలు పెంచుకున్నారు

2024లో అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంటుగా పోటీ చేసి ద్వితీయ స్థానంలో నిలిచిన ఆదివాసీ నేత ఘసిరామ్‌మాఝిని కాంగ్రెస్ నాయకత్వం పార్టీలో చేర్చుకొని నువాపడ ఉప ఎన్నికలో పోటీకి నిలిపింది. ఆయన గిరిజన నేత కావడంతో ఎక్కువమంది ఓటర్లున్న ఆ వర్గం ప్రజలు ఆదరిస్తారని పార్టీ పెద్దలు ఆశించారు. వారి ఎత్తుగడ ఫలితమివ్వలేదు.

అగ్రనేతలెవరూ రాలేదు

ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠగా తీసుకున్నామని, ఘసిరామ్‌ను గెలిపించుకుంటామని పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ గట్టిగా చెప్పారు. ప్రచారానికి దిల్లీ నుంచి అగ్రనేతలంతా వస్తారని, 40 మంది స్టార్ ప్రచారకుల జాబితా ఎన్నికల కమిషన్‌కు సమర్పించారు. హస్తిన నుంచి కాంగ్రెస్ పెద్దలెవరూ రాలేదు. వారంతా బిహారుకే పరిమితమయ్యారు. భక్తచరణ్, మరికొందరు రాష్ట్ర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. అన్నిచోట్ల పాదయాత్రలు చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి విన్నవించారు.

విశ్వసించని ఓటర్లు

గిరిజనునిగా ఈ ప్రాంతానికి, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఘసిరామ్ నువాపడ వాసులను అభ్యర్థించినా వారు విశ్వసించలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని కాంగ్రెస్‌ను గెలిపిస్తే తమ ప్రాంతం వెనుకబడిపోతుందని అంచనా వేసిన ఓటర్లు అధికార పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారు. ఓటర్లు అభివృద్ధి చేసేవారివైపు మొగ్గు చూపారని, ఆ అవకాశం ఉన్నవారినే గెలిపించారని పలువురు విశ్లేషిస్తున్నారు.

భాజపాకు పట్టం కట్టిన ఓటర్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నికలో సానుభూతి, అభివృద్ధి మంత్రాలు పనిచేశాయి. ఈ రెండూ భాజపా అభ్యర్థి జయడోల్కియాకు భారీ ఆధిక్యంతో విజయం సాధించి పెట్టాయి.

భువనేశ్వర్‌లో భాజపా కార్యాలయంలో మోహన్, సామల్

భాజపా వ్యూహంతో...

జయడోల్కియా తండ్రి రాజేంద్రడోల్కియా విలువలకు కట్టుబడిన నేతగా నువాపడ వాసుల మన్ననలందుకున్నారు. జనం కోసం పనులు చేశారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా విధులు నిర్వహించిన ఆయన మృతి ప్రజలను ఆవేదనకు గురి చేసింది. ఆయన మరణంతో ఉప ఎన్నిక భేరీ మోగింది. రాజేంద్ర తనయుడు జయను బిజద సారథి నవీన్‌పట్నాయక్ నువాపడ అభ్యర్థిగా నిలపాలని నిర్ణయించారు. ఇది గమనించిన అధికార భాజపా మహా ఎత్తుగడ వేసింది. ఆ పార్టీ పెద్దలు డోల్కియా కుటుంబాన్ని తమవైపునకు తిప్పుకొని జయను భాజపా నుంచి రంగంలోకి దింపారు.

ఎత్తుగడ పనిచేసింది

17 నెలల డబుల్ ఇంజిన్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందంజ వేసిందని, తమది ప్రజల ప్రభుత్వమని పునరుద్ఘాటిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి నువాపడ ఎన్నికను ప్రతిష్ఠగా తీసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ జారీ కాక ముందు రెండుసార్లు పర్యటించిన సీఎం ఈ నియోజకవర్గం అభివృద్ధి బాధ్యత తనదని చెప్పారు. రూ. 1100 కోట్ల నిర్మాణాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల ప్రచారానికి రెండు పర్యాయాలు వచ్చారు. బిజద ఖాతాలో ఉన్న నువాపడ స్థానం తమ పరం చేసుకోవాలని ఎత్తుగడ వేసిన భాజపా పెద్దలు మొత్తం సైన్యం మోహరించారు. ఈ నియోజకవర్గాన్ని 8 డివిజన్లుగా చేసి నవారు అనుభవం కల మంత్రులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి, మరో 40 మంది ఎమ్మెల్యేలను సహాయకులుగా చేశారు. ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, సంబల్‌పూర్ ఎమ్మెల్యే జయనారాయణమిశ్రాలు పర్యవేక్షకులుగా నిలిచారు. ఒకవైపు సానుభూతి, మరోవైపు అభివృద్ధి హామీ, సమష్టి పోరు జయడోల్కియాను విజయం వైపుకి నడిపించాయని పరిశీలకులు పేర్కొన్నారు.

తల్లి, భార్య, పిల్లలు, తండ్రి రాజేంద్రడోల్కియా ఫొటోతో ఉత్సాహంగా జయడోల్కియా

నువాపడలో సంబరాలు

భార్య సుమన్‌తో కలిసి జయ రోడ్ షో

నువాపడలో శుక్రవారం భాజపా నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. అసెంబ్లీకి ఎన్నికైన జయ డోల్కియా తన భార్య సుమన్ డోల్కియాతో కలిసి రోడ్ షోలో పాల్గొన్నారు. కార్యకర్తలు మిఠాయి తినిపించుకున్నారు. మరోవైపు భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో బిహారు, నువాపడల్లో పార్టీ విజయం 'డబుల్ ధమాకా'గా పేర్కొంటూ కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నువాపడలోని జయ నివాసంలో కార్యకర్తలు ఆనందోత్సాహాలతో చిందులు వేశారు. తల్లి, భార్య, ఇద్దరు పిల్లలతో ఉత్సాహం పంచుకున్న జయ తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

మూగవోయిన శంఖం

పనిచేయని నవీన్ మ్యాజిక్



బిజద అంచనాలు తలకిందులయ్యాయి. నువాపడ సీటు నిలబెట్టుకోవాలన్న లక్ష్యం నెరవేరలేదు. ఆ పార్టీ సారథి నవీన్‌పట్నాయక్ మ్యాజిక్ పనిచేయలేదు. ఆ పార్టీ ఖాతాలో ఉన్న స్థానాన్ని భాజపా సొంతం చేసుకుంది.

అభ్యర్థిని ఎంపికలోనూ...

నువాపడ మాజీ ఎమ్మెల్యే రాజేంద్రడోల్కియా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో ఉన్న సమయంలో నవీన్ పరామర్శించడానికి వెళ్లలేదు. మృతిచెందిన తర్వాత జరిగిన శ్రాద్ధకర్మల్లోనూ ఆ కుటుంబాన్ని పట్టించుకోలేదు. బిజదలోని ఇతర అగ్రనేతలూ అలాగే వ్యవహరించారు. ఇది జనాల్లో చర్చనీయాంశమైంది. అభ్యర్థి ఎంపిక విషయంలోనూ అధినేత తప్పటడుగు వేశారు. నువాపడ ప్రాంతానికి చెందిన నేతల్ని పక్కనపెట్టి బరగఢ్ జిల్లా అతాబిరకు చెందిన మాజీ ఎమ్మెల్యే స్నేహాంగిని చురియాను అభ్యర్థినిగా చేశారు. ఆమె దళిత మహిళ కావడంతో ఆ వర్గం ఓట్లు వస్తాయని ఆశించారు. ఆయన వ్యూహం ఫలించలేదు.

నవీన్ ప్రచారం చేసినా...

ఇటీవల అనారోగ్యం బారిన పడి కోలుకున్న నవీన్ ప్రచారం చేసే పరిస్థితి లేకపోయినా నువాపడకు రెండుసార్లు వెళ్లారు. రోడ్‌షోలు, సభలు నిర్వహించారు. తాను స్వయంగా వచ్చినందున ఓటర్లు ఆదరిస్తారని భావించారు. బిజదకు చెందిన 40 మంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులంతా ముమ్మర ప్రచారం చేశారు. మహిళల ఓట్లు బిజదకు పోలవుతాయని వారంతా భావించినా వారి అంచనాలు తల్లకిందులయ్యాయి.

'బెయిమానీ' పదం దెబ్బతీసింది

నవీన్ ఎన్నికల ప్రచారంలో భాజపా అభ్యర్థి జయడోల్కియాను 'బెయిమానీ' (ద్రోహి)గా పేర్కొన్నారు. ఈ పదం తీవ్రమైనది. ఎవర్నీ మునుపెన్నడూ తూలనాడని నవీన్ నువాపడ ప్రచారంలో ఈ పదాన్ని ప్రయోగించడంతో భాజపా అస్త్రంగా చేసుకుంది. తండ్రిని కోల్పోయిన జయ డోల్కియాపై సానుభూతితో ఉన్న ఓటర్లు భాజపా ప్రచారంతో పార్టీకి మరింత దగ్గరయ్యారు.

అభివృద్ధి కోరిన నువాపడ వాసులు

'నువాపడ ఓటర్లు అభివృద్ధి కోరి భాజపాను గెలిపించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయం. వారికిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం'. -ఎక్స్‌లో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి

ఈ విజయం నువాపడ వాసులది

'నా విజయం నువాపడ వాసులది. అభివృద్ధి కోరుకున్న ప్రజలు నన్ను ఆశీర్వదించారు. వారు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివి. 'వికసిత్ భారత్' ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోదీ, 'వికసిత్ ఒడిశా' కోసం ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి చేస్తున్న కృషిని మెచ్చి భాజపాను ఓటర్లు గెలిపించారు'. -జయ డోల్కియా

సొమ్ములేదు, అగ్రనేతలు రాలేదు

'నువాపడ ఉప ఎన్నిక కోసం ఏఐసీసీ అధిష్ఠానం సొమ్ము కేటాయించలేదు. ప్రచారానికి దిల్లీ నుంచి ఎవరూ రాలేదు. పార్టీ కేంద్ర నాయకత్వం ఉప ఎన్నికను పట్టించుకోలేదు. నేను గిరిజనుడ్ని. సొంత వర్గం ఓటర్లూ ఆశీర్వదించలేదు. అయినా సేవకు దూరం కాను. నేను ఆరుసార్లు ఓడిపోయాను. మరో మూడుసార్లు పోటీ చేస్తాను. -విలేకర్లతో కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝి

ఓటరు నుంచి నేర్చుకోవాలి

'విపక్ష పార్టీల నేతలు ఓటరు నుంచి పాఠాలు నేర్చుకోకుండా అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించడం తగదు. మేము గతంలో ఎన్నోసార్లు ఓటమి చవి చూశాం. ఉత్థానపతనాలుంటాయి. జీర్ణించుకుని ఆత్మ సమీక్ష చేసుకోవాలి. కాంగ్రెస్, బిజద పాలనా కాలంలో నువాపడ వెనుకబడింది. అభివృద్ధి కోరుకున్న ప్రజలు భాజపాను గెలిపించారు. వారికి కృతజ్ఞతలు'.
-మన్మోహన్ సామల్, భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు

ప్రతి రౌండులో భాజపా ఆధిక్యత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో భాజపా అభ్యర్థి జయ డోల్కియా భారీ ఆధిక్యతతో గెలిచారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండులో ఆధిక్యత కనపర్చారు. గట్టి బందోబస్తు మధ్య 29 రౌండ్ల లెక్కింపు జరిగింది.

రౌండ్	భాజపా	బిజద	కాంగ్రెస్
1.	4,904	1,357	1,308
2	10,436	3,023	2,234
3.	14,370	4,357	3,530
4.	18,903	5,320	6,088
5.	25,195	6,538	6,797
6.	30,641	8,646	7,891
7.	36,088	10,742	9,474
8.	41,520	12,632	10,649
9.	45,251	14,784	11,957
10.	50,333	17,101	13,751
11.	54,980	18,184	15,337
12.	59,366	19,053	17,437
13	.63,522	20,288	20,103
14.	68,564	21,851	21,460
15.	73,745	23,089	22,618
16.	78,507	24,635	24,251
17.	83,572	26,203	26,753
18.	88,278	28,366	27,438
19.	92,947	29,026	30,634
20.	97,789	30,423	32,191
21.	1,03,083	32,088	33,858
22.	1,08,240	33,088	35,101
23.	1,12,587	34,361	36,445
24.	1,16,159	36,023	37,625
25.	1,20,466	37,464	39,085
26.	1,22,898	38,011	39,987
27.	1,23,243	38,256	40,039
28,29	1,23,869	38,408	40,012

జయకు అభినందనలు

భారీ ఆధిక్యతతో గెలిచిన జయకు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, ఉప ముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జోయల్ ఓరం, ఇతర రాష్ట్ర మంత్రులు, భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ తదితర నాయకులు అభినందించారు.

మేకిన్ ఇండియాకు యువత సారథ్యం వహించాలి

బీపీయూటీ స్నాతకోత్సవంలో గవర్నరు హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ధ్యేయం నెరవేర్చే బాధ్యత యువ మేధావులపై ఉందని, వికసిత్ భారత్, వికసిత్ ఒడిశా లక్ష్య సాధనకు పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు చేయాలని గవర్నరు కంభంపాటి హరిబాబు కోరారు. గురువారం రాత్రి రవుర్కెలాలోని బిజుపట్నాయక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ (బీపీయూటీ) 12వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో ముందంజ వేస్తున్న భారత్ సమీప భవిష్యత్తులో ఇంకెంతో సాధించాల్సి ఉందని, ఈ ధ్యేయం నెరవేర్చడానికి పరిశోధకులు, ఇంజినీర్లు చిత్తశుద్ధితో శ్రమించాలన్నారు. కార్యక్రమంలో జైన్‌వర్సిటీ (బెంగళూరు) ఆచార్యుడు ఎస్.సి.శర్మ, బీపీయూటీ ఉపకులపతి ఆచార్య అమీయకుమార్ రథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు వివిధ రంగాల్లో పరిశోధనలు చేసిన వారికి డాక్టరేట్ డిగ్రీలు అందజేశారు.

డిగ్రీలు అందజేస్తున్న గవర్నరు హరిబాబు. పక్కన అమీయకుమార్, శర్మ

బ్యాంకు, సహకార సమితులు సమన్వయంతో పనిచేయాలి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార శాఖకు అధిక ప్రాధాన్యమిస్తున్నాయని, వ్యవసాయం, ఇతర రంగాలను ప్రోత్సహిస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నాయని అతిథులన్నారు. బ్రహ్మపురలోని పురాతన 'ది బెర్హంపూర్ కో- ఆపరేటివ్ సెంట్రల్ (బీసీసీ) బ్యాంకు లిమిటెడ్' 79వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. మధ్యాహ్నం బ్యాంకు ప్రధాన కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బ్యాంకు అధ్యక్షుడు శిబరామ్ పాత్ర్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షురాలు గీతాంజలి ప్రధాన్, చీఫ్ కార్యనిర్వహణాధికారి (సీఈవో) భరత్ చంద్ర సాహు, నాబార్డు అధికారి సంజీవ్ మిశ్ర, పలువురు బ్యాంకు సంచాలకులు అతిథులుగా పాల్గొన్నారు. వారంతా మాట్లాడుతూ బ్యాంకు, సహకార సమితులు కలసిమెలసి సమన్వయంగా పని చేస్తే రైతులు, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు మేలు జరుగుతుందని, వారి ఆర్థిక స్థితి మరింత మెరుగు పడుతుందని చెప్పారు. గంజాం, గజపతి జిల్లాల ప్రాథమిక సహకార సమితులకు చెందిన పలువురు అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ తమ తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావించారు. వాటికి బ్యాంకు సీఈవో సాహు ఇతరులు బదులిచ్చారు.

మాట్లాడుతున్న నాబార్డు అధికారి మిశ్ర. చిత్రంలో అతిథులు, బీసీసీ బ్యాంకు ప్రతినిధులు

ప్రాణభయం ఉంది కాపాడండి

ఎస్పీ కార్యాలయం ఎదుట ఫిర్యాదు పత్రంతో మహిళ

పర్లాఖెముండి న్యూస్‌టుడే: గత మూడేళ్లుగా తనతో సంబంధం పెట్టుకొని వివాహం చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు ఈ విషయం బయటకు చెబితే ప్రాణాలు తీస్తానని బెదిరిస్తున్నట్లు ఓ వివాహిత మహిళ శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. గుసాని సమితి మధుసూదనపురం పంచాయతీ తోట గుమ్మడ గ్రామానికి చెందిన బిజద సమితికి చెందిన నేత తనతో వివాహేతర సంబంధం పెట్టుకొని కొంత నగదు తీసుకున్నాడని తెలిపారు. ఆ సొమ్ము అడిగితే తన తండ్రితోపాటు బిడ్డను చంపేస్తానని భయపెడుతున్నాడన్నారు. గురువారం ఎల్.ఎన్.పేట గ్రామంలో ఉంటున్న తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని విషయం తెలుసుకొని ఆమెను చూసేందుకు వెళ్తున్న సమయంలో ఆ నేత ఆ గ్రామ ప్రాంతంలో ఉన్న కోళ్ల ఫారం వద్ద తనను బలవంతంగా లాక్కుపోయి అత్యాచారం చేశాడని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటే, తనకు పోలీసు అధికారులు తెలుసునని, బిజద ఎమ్మెల్యే తెలుసు అని బెదిరిస్తున్నట్లు వివరించారు. తనను, తన కుటుంబాన్ని రక్షించాలని, తనకు రావలసిన నగదు ఇప్పించాలని పోలీసులను కోరారు. ఈమేరకు ఫిర్యాదు చేశారు.

బ్రహ్మపురలో భాజపా విజయోత్సవాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బిహార్‌లో శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపుల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంతోపాటు ఒడిశాలోని నువాపడ ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి జయ డోల్కియా భారీ మెజార్టీతో గెలుపొందడంతో భాజపా శ్రేణులు సంబరాలు జరుపుకొన్నాయి. భాజపా గంజాం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం స్థానిక హిల్ పట్నా నెహ్రూ పార్కు సమీపంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద విజయోత్సవాలు నిర్వహించాయి. బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, భాజపా జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాబత్, సీనియరు నాయకులు కన్హు చరణ పతి, తూతిక గోపి, సునీల్ సాహు, శిబశంకర సహాని, శరత్ పట్నాయక్, ప్రభాత్ షడంగి తదితరులు పాల్గొన్నారు. భాజపా నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, చిందులు వేస్తూ సందడి చేశారు. ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. అంతకుముందు స్థానిక కోర్టుపేట కూడలిలో భాజపా నాయకుడు రామ్‌కుమార్ పాత్ర్ విజయోత్సవాలు జరిపి, అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

విజయోత్సవాల్లో డోలు వాయిస్తున్న సరోజ్ సాబత్. చిందులు వేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ తదితరులు

విషాహారం తిన్న 11 మందికి అస్వస్థత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పాత్రపురం సమితిలో సామంతియాపల్లి గ్రామంలోని రెండు కుటుంబాలకు చెందిన 11 మంది గురువారం విషాహారం తిని అస్వస్థతకు గురయ్యారు. రెండు కుటుంబాల సభ్యులు ఒకచోట కలిసి ఆహారం తిన్న తర్వాత వాంతులు చేసుకుని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్థులు వారిని పాత్రపురం ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వీరిలో కృష్ణమూర్తి అనే వ్యక్తి పరిస్థితి విషమించడంతో ఆయనను రాత్రికి ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై వివరాలు ఆరా తీస్తున్నారు.

పీఏసీఎస్ మాజీ కార్యదర్శి అరెస్టు

నిధుల స్వాహాపై చర్యలు

కుశాధ్వజ సాహు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రూ. 8 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులను దారి మళ్లించిన కేసులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ(పీఏసీఎస్) మాజీ కార్యదర్శిని విజిలెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాలు తెలిపిన వివరాల మేరకు.. బొలంగీర్ జిల్లా పట్నాగఢ్ సమితి పరిధి పాండముండా పీఏసీఎస్‌లో కుశాధ్వజ సాహు కార్యదర్శిగా విధులు నిర్వహించేవారు. ఆ సమయంలో రూ. 8,34,489 ప్రభుత్వ నిధులను ఆయన దారి మళ్లించినట్లు విచారణలో తేలింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ముగింపు, 2018-19 ప్రారంభానికి సంబంధించి ఖాతాల్లో ఈ మొత్తం తేడాగా ఉంది. దీనికి సంబంధించి సంబల్‌పూర్ విజిలెన్స్ పోలీసు స్టేషన్‌లో సాహుపై కేసు నమోదైంది.

జగన్నాథ మందిరంలో మహాత్మాగాంధీకి నిత్య పూజలు

గుసానినువాగాంలోని జగన్నాథ మందిరంలో భాగవత గద్దెలో మహాత్మాగాంధీ విగ్రహం

ఒడిశా-ఆంధ్ర సరిహద్దుల్లోని గంజాం జిల్లా (ఒడిశా) బ్రహ్మపురలోని గుసానినువాగాం జగన్నాథ మందిరం ఆవరణలోని ఆలయ సమూహంలో మహాత్మాగాంధీకి నిత్య పూజలు జరుగుతున్నాయి. సాధారణంగా మహాత్మాగాంధీ జయంతి, వర్ధంతి, పంద్రాగస్టు, గణతంత్ర దినోత్సవం వంటి ప్రత్యేక రోజుల్లో ప్రజలు ఆయనను స్మరించుకుంటుంటారు. ఈ మందిరంలో నిత్యం దర్శనానికి వచ్చే భక్తులు దేవతామూర్తులతోపాటు మహాత్మాగాంధీనీ పూజిస్తుంటారు. 1960లో తమ తాత దివంగత గోవింద చౌధురి శ్రీ ఉత్తరేశ్వర మందిరం ఆవరణలో కొత్తగా శ్రీ జగన్నాథ స్వామి మందిరాన్ని నిర్మించారని మందిరం నిర్వాహకుడు పంచానన చౌధురి చెప్పారు. అదే సమయంలో జగన్నాథ మందిరంతోపాటు ఆలయ సమూహంలో శ్రీ మహాలక్ష్మీ, విమల, రఘునాథ స్వామి, రాధాకృష్ణులు, హనుమాన్, నవగ్రహాలు, పంచదేవత వంటి మందిరాలతోపాటు భాగవత గద్దె (గది) నిర్మించారన్నారు. 1961లో ఈ గద్దెపై ఆయన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, నాటి నుంచి నేటికీ ప్రతిరోజూ మహాత్మునికి పూజలు జరుగుతున్నాయని పంచానన చౌధురి తెలిపారు.

-న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

(c) eenadu

ఝార్ఖండ్‌పై ఒడిశా గెలుపు

● 107 పరుగులతో మెరిసిన ఒడిశా క్రీడాకారుడు ఓం టి ముండె

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: వడోదరలో కొనసాగుతున్న బీసీసీఐ పురుషుల అండర్-23 ఎలైట్ గ్రూప్-బి రాష్ట్ర క్రికెట్ వన్‌డే టోర్నీలో గురువారం జరిగిన మ్యాచులో ఒడిశా జట్టు 4 వికెట్ల తేడాతో ఝార్ఖండ్ జట్టుపై గెలుపొందింది. రాష్ట్ర క్రీడాకారులు ఓం టి ముండె, సౌమ్యరంజన్ లెంకా మెరిశారు. ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఝార్ఖండ్ జట్టు క్రీడాకారులు 50 ఓవర్లలో 8 వికెట్లకు 241 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ బరిలోకి దిగిన ఒడిశా 48.2 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసి విజయం సాధించింది. ఒడిశా బ్యాట్స్‌మన్ ఓం టి ముండె 107 పరుగులు చేసి గెలుపులో కీలకంగా వ్యవహరించాడు. రాష్ట్ర జట్టు మరో క్రీడాకారుడు సౌమ్యరంజన్ లెంకా నలభై పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతోపాటు మూడు కీలక వికెట్లు తీశాడు. శనివారం జరగనున్న మ్యాచులో ఒడిశా జట్టు గుజరాత్ జట్టుతో తలపడనుంది.

ఓం టి ముండె

సౌమ్యరంజన్ లెంకా

ఆల్ఫా కప్ క్రికెట్ టోర్నీ విజేత 'రామేశ్వర'

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక కళ్లికోట విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఆరు రోజులుగా జరిగిన మూడో ఆల్ఫా కప్ క్రికెట్ టోర్నీ గురువారం సాయంత్రం ముగిసింది. ఇందులో ఫైనల్ మ్యాచులో రామేశ్వర్ స్పోర్టింగ్ క్లబ్ విజేతగా నిలిచింది. ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన అల్ఫా స్పోర్టింగ్ క్లబ్ క్రీడాకారులు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 164 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన రామేశ్వర స్పోర్టింగ్ క్లబ్ క్రీడాకారులు 18.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసి మ్యాచు గెలుపొందారు. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రమేష్ చంద్ర చ్యవు పట్నాయక్, కార్పొరేటరు డి.కరుణాకర్, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు ఆర్.మురళీమోహన్ విన్నర్, రన్నర్ జట్లకు బహుమతులు అందజేశారు.

విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న రామేశ్వర స్పోర్టింగ్ క్లబ్ క్రీడాకారులు: చిత్రంలో చ్యవు పట్నాయక్, మురళీమోహన్ తదితరులు

మధుమేహంపై చైతన్య సదస్సు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ప్రపంచ మధుమేహ దినోత్సవం' సందర్భంగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం బ్రహ్మపురలో చైతన్య నడక, సమావేశాలు నిర్వహించారు. స్థానిక గొయిలుండి రోడ్డులోని ఆర్.కె.డయాబెట్స్ అండ్ ఎండోక్రైనాలజీ కేంద్రం ఆధ్వర్యంలో ఉదయం జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి ఎండోక్రైనాలజీ విభాగం ముఖ్య ఆచార్యుడు పి.రవికుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రముఖ వైద్య నిపుణులు ఆచార్య కృష్ణ మోహన్ (కేఎం) పారి, ఆచార్య నారాయణ మిశ్ర, సుజాతా పాణిగ్రహి, డాక్టర్ ఆశా బిశ్వాళ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చైతన్య నడకకు ఆచార్య కేఎం పారి జెండా ఊపారు. శితలాపల్లిలోని సమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం స్థానిక గాంధీనగర్ కూడలి వద్ద చైతన్య నడక ప్రారంభమై రామలింగేశ్వర పార్కు వద్ద ముగిసింది.

చైతన్య నడకకు జెండా ఊపుతున్న ఆచార్య కృష్ణ మోహన్ పారి. చిత్రంలో వైద్య నిపుణులు ఇతరులు

క్రీడలు రాష్ట్ర ప్రతిష్ఠ ● డాక్టర్ పాణిగ్రహి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: క్రీడలు రాష్ట్ర ప్రతిష్ఠ అని, విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నందుకు ఆనందంగా ఉందని భువనేశ్వర్‌లోని హైటెక్ విద్య, వైద్య సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రహి చెప్పారు. హైటెక్ కళాశాల సైన్స్, కామర్స్ విద్యార్థుల జట్టు రాష్ట్రస్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచింది. హరియాణాలో డిసెంబరు 2న జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం హైటెక్ కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పాణిగ్రహి మాట్లాడుతూ శాంతి, సమత, మమత, సోదరభావం, సమైక్యతకు అద్దంపట్టే క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చిత్తరంజన్‌సాహు, వైస్ ప్రిన్సిపల్ బిభూతిభూషణ్ బెహెర, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న డాక్టర్ తిరుపతి పాణిగ్రహి

సైబర్ నేరాలపై అవగాహన

పర్లాఖెముండి, రాయగడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై జిల్లా అంతటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రచారరథం శుక్రవారం పర్లాఖెముండి పట్టణానికి చేరుకున్నది. పట్టణంలోని ఆదర్శ రాణాలో రథానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. డీఎస్పీ అమితాబ్ పండా, ఎస్‌డీపీవో మాధవానంద నాయక్, రాణా అధికారి ప్రశాంత్ భూపతి పాల్గొన్నారు. ● సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారి వలలో పడొద్దని, చైతన్యంతో మోసాలను అరికట్టవచ్చుని ఎస్డీపీఓ గౌర హరి సాహు అన్నారు. కాశీపూర్ సమితి దొరాగుడ ఉత్కళ అల్యూమిన పరిశ్రమ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

పర్లాఖెముండి: ప్రచార రథంతో ర్యాలీ చేపడుతున్న పోలీసులు

రాయగడలో కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు, నిర్వాహకులు

భాజపా విజయోత్సవాలు

పర్లాఖెముండిలో పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు చేస్తున్న భాజపా శ్రేణులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల విజయంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

ఆసుపత్రిలో చేరిన హ్యూమన్ సాగర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడియా సినీ పరిశ్రమ (ఓలీవుడ్)కు చెందిన ప్రముఖ గాయకుడు హ్యూమన్ సాగర్ శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మళ్లీ చికిత్సకు చేరారు. ఊపిరితిత్తులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న ఆయన ఇదివరకు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. మళ్లీ ఆరోగ్యం క్షీణించడంతో చికిత్సకు చేరారు.

నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధిపై సంబల్‌పూర్ ఐఐఎం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఇందుకోసం భారత రిటైలర్ల సంఘం(ఆర్ఏఐ)తో కలిసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. దీని ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి మెరుగు, పారిశ్రామిక సంబంధిత అంశాల పరిజ్ఞానం పెంపొందించవచ్చని భావిస్తోంది. ఈ విషయమై ఐఐఎం సంచాలకుడు ప్రొఫెసర్ మహాదేవ్ జయస్వాల్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే వారికి నైపుణ్యాంశాల మెరుగుకు దోహదపడనుందన్నారు. సరికొత్త ఆవిష్కరణలు రూపకల్పనకు ఇది సహాయపడనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఎంఓయూ లోగోను ఆర్ఏఐ, ఐఐఎం ప్రతినిధులు ఆవిష్కరించారు.

ఎంఓయూను ఆవిష్కరిస్తున్న ఇరువర్గాల ప్రతినిధులు

సహకార సంఘాలతో రైతులకు మేలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలోని పలు సహకార సంఘ కార్యాలయాల్లో శుక్రవారం 72వ జాతీయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గుసాని సమితి ఉప్పలాడ గ్రామ ప్రాంతంలో ఉన్న సహకార సంఘ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బీసీసీబీ డైరెక్టర్ బల్ల ధనుంజయులు పాల్గొని సహకార సంఘం పతాకాన్ని ఎగరవేశారు. కార్యదర్శి అరుణ్‌కుమార్ పాడి, మల్ల సునీల్ కుమార్, కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా హ్యాండ్‌బాల్ సంఘం సహకారంతో పూరీ జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో 38వ సీనియర్ పురుషులు, మహిళా రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పూరీలోని మైదానంలో ఈ నెల 16వ తేదీవరకు నిర్వహించనున్నారు. తొలి రోజు గంజాం, భువనేశ్వర్, పూరీ, బాలేశ్వర్ జట్ల మధ్య మ్యాచులు జరిగాయి.

బాలికల మ్యాచులో గంజాం, భువనేశ్వర్ జట్ల క్రీడాకారిణుల ఆట

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి సమితిలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాయగడ జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి అక్షయ్‌కుమార్ ఖైముండా పర్యటించి ప్రజలతో మాట్లాడారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. బీడీఓ సుచిస్మితా బెహెరా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుడారిలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ ఈఓ ఖైముండా, ఇతరులు

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రూపేష్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి శుక్రవారం గుమ్మ సమితి జమ్మి పంచాయతీలో ఓ కార్యక్రమంపై వెళుతున్న సమయంలో ఎస్.బిడ్డవా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పరిసర ప్రాంతంలో అపరిశుభ్రత వాతావరణాన్ని చూసి పాఠశాల సిబ్బందిపై మండిపడ్డారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న రూపేష్

ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఒడిశా స్కిల్ డెవలప్‌మెంట్ అథారిటీ, బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో పేషెంట్ రిలేషన్స్ అసోసియేట్, వేర్ హౌసింగ్ అసోసియేట్(ఫార్మసీ)లో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశం కల్పిస్తుంది. ప్లస్ టూ, ప్లస్ త్రీ సైన్స్ కోర్సుల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, 18-35 ఏళ్ల వయసున్న యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని గజపతి జిల్లా ఉద్యోగ కల్పనాధికారి సౌభాగ్య శృతిరంజన్ త్రిపాఠి తెలిపారు. శిక్షణ కాలంలో శ్రీకాకుళంలోని జెమ్స్ ఆసుపత్రి ప్రాంతంలో యూనిఫామ్, కోర్స్ మెటీరియల్, ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 80088 89395, 79950 13422 నెంబర్లకు సంప్రదించాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు.

నేటి బాలలే రేపటి పౌరులు

బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా అంతట జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాల వద్ద పూజలు చేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత తొలి ప్రధానమంత్రిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. – న్యూస్‌టుడే బృందం

బ్రహ్మపురలో విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెడుతున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్

ఖరగ్‌పూర్: జ్ఞాపిక అందుకుంటున్న బాలిక

రాయగడ: బహుమతి అందజేస్తున్న అతిథులు

పర్లాఖెముండిలో విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

కొరాపుట్: సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు

జయపురం: నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

కాలువలపై దుకాణాల తొలగింపు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని ఉన్న ప్రధాన రహదారుల్లో ఇరువైపులా కాలువలను ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన దుకాణాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తొలగిస్తున్నారు. శుక్రవారం నగరంలోని పలు బజారు, ప్రధాన రోడ్లలో ఇరువైపులా ఉన్న తోపుడుబళ్లు, దుకాణ షెడ్లను తదితరాలను తొలగించారు.

ఒక్కరోజే గడువు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం జాతీయ రహదారికి ఇరువైపుల ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వ్యాపారం చేస్తున్న వారిని తహసీల్దార్ సభ్యాశ్రీ జెన్నా నేతృత్వంలో శుక్రవారం పోలీసులు, సిబ్బంది 10 దుకాణాలను ధ్వంసం చేయగా, మరో 14 మందికి ఒక రోజు గడువు ఇచ్చారు.

శ్రీరంగ నాయక్‌కు సన్మానం

శ్రీరంగకు సన్మానం చేస్తున్న సభ్యులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్‌లో దివంగత సాహితీవేత్త భగీరథపాత్ర 87వ జయంతి సందర్భంగా సాహిత్య, సంస్కృతిని పెంపొందించే సాహితీవేత్తలకు సన్మానించారు. రాయగడ జిల్లా బిసమ్‌కటక్‌కు చెందిన శ్రీరంగ నాయక్‌కు 'భగీరథి సమ్మాన్' అవార్డుతో సత్కరించారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నారాయణ పండా హాజరయ్యారు.

విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవాలి

గుణుపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు పలు ప్రాజెక్టులు తయారు చేసి మరింత గుర్తింపు పొందాలని అన్నారు. పద్మపురం ముకుంద విహార్ విద్యాలయంలో 14వ విజ్ఞాన మేళాను నిర్వహించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. చంద్రచరణ పాణిగ్రహి, కైలాస సాహు ఇతరులు పాల్గొన్నారు.

విజ్ఞాన మేళాను సందర్శించిన సమితి విద్యాధికారి చంద్రసేన్ లిమ్మ

గుణుపురంలో జాతీయ స్థాయి రైతు సదస్సు


కార్యక్రమానికి హాజరైన అతిథులు, రైతులు

రాయగడ, గుణుపురం: గుణుపురం పట్టణంలో జీఐఈటీ వర్సిటీలో జాతీయ స్థాయి వ్యవసాయ సదస్సు జరిగింది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్, కాలేజీ ఆఫ్ ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో వ్యవసాయ కళాశాల డీన్ వి.ఎస్.వాసుదేవ్ పాల్గొని అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని, నీటి నిల్వలు పెంచుకొని, సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే నిత్యం కాసులు కురుస్తాయన్నారు. డాక్టర్ లక్ష్మీప్రియ, పి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

వార్షిక సంగీతోత్సవాలు ప్రారంభం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురకు చెందిన ప్రముఖ సంగీత సంస్థ 'శ్రీ త్యాగరాజ భక్త సమితి' ఆధ్వర్యంలో రెండు రోజుల 'వార్షిక సంగీతోత్సవాలు' శుక్రవారం పూజతో ప్రారంభమయ్యాయి. ఉదయం స్థానిక గిరి మార్కెట్‌లోని ప్రకాశం హాల్లో జరిగిన పూజల్లో భక్త సమితి అధ్యక్షుడు డాక్టర్ ఈపరి జయంతిరావు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. వేద పండితుడు జె.కామేశ్వరరావు పూజలు నిర్వహించారు. రాత్రి ఇదే ఆవరణలో గాత్ర కచేరీ జరిగింది. శనివారం ఇవి ముగుస్తాయి.

పసిడి పతకం సాధించిన గుణుపురం విద్యార్థి

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం పట్టణానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచి గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా పసిడి పతకం అందుకున్నాడు. భువనేశ్వర్‌లో బిజు పట్నాయక్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన 12వ స్నాతకోత్సవ సభలో ఈ పురస్కారం అందుకున్నాడు. రవుర్కెలా ఎన్ఐటీలో ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంజినీరింగ్ చదువుతూ కళాశాలలో టాపర్‌గా నిలిచి రికార్డు స్థాయిలో మార్కులు సాధించాడు. శుక్రవారం గుణుపురం తిరిగి వచ్చిన అతడ్ని పలువురు అభినందించారు.

బంగారు పతకం, ప్రశంసా పత్రాలతో శివప్రీతం దాస్

అధికారులతో కలెక్టర్ సమీక్ష

కొరాపుట, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కొరాపుట్‌లో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమృత్ 2.0లో భాగంగా జిల్లాలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలపై విస్తృత చర్చలు జరిపారు. రోడ్ అభివృద్ధి పనులు, తాగునీరు ఏర్పాట్లు, డ్రైనేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పురపాలిక ఛైర్మన్లు లలాట రంజన్ సెరి, రాజేంద్ర పాత్ర్, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన పాలనాధికారి మనోజ్

హెచ్‌పీ గ్యాస్ ప్లాంట్ ఉద్యోగుల ఆందోళన



రాయగడ, రాయగడ గ్రామీణం: పితామహల్ గ్రామం వద్ద హెచ్‌పీసీఎల్ గ్యాస్‌ప్లాంట్ ఉద్యోగులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ప్లాంట్‌లో పనిచేసిన అలోక్ బిస్వాల్ ఆరోగ్యం బాగోకపోవడంతో జేకేపూర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. గుత్తేదారు 9 నెలలుగా రుసుము చెల్లించలేదని వైద్యానికి చేయలేదు. దీంతో బ్రహ్మపుర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణనష్టం జరిగేదికాదని, బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన చేశారు.

బొండఘాటిలో కలెక్టర్ పర్యటన

మల్కానిగిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి పాలనాధికారి సోమేశ్ కుమార్ ఉపాధ్యాయ్ ఖైరపుట్ సమితి బొండ ఘాటి ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. ఆదర్శ గ్రామంగా అంద్రాహాల్‌ను తీర్చి దిద్దడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


అంద్రాహాల్ గ్రామంలో పాలనాధికారితో పాటు ఇతర అధికారులు, గ్రామస్థులు

బడిబాట పట్టిన 295 మంది విద్యార్థులు

రాయగడ: చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థులు తిరిగి బడుల్లో చేరాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు చేపట్టిన ర్యాలీలకు మంచి స్పందన వచ్చింది. శుక్రవారం జిల్లాలో 11 సమితుల్లో అవగాహన ర్యాలీలు చైతన్య సభలు నిర్వహించారు. 11 సమితుల్లో 295 మంది విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరినట్లు జిల్లా అదనపు విద్యాధికారి భజన్‌లాల్ మాఝి తెలిపారు.

కుంభికోటలో జరిగిన ర్యాలీలో విద్యార్థులు

తాబేళ్లు స్వాధీనం


అటవీ విభాగం అదుపులో తాబేళ్లతో పాటు నిందితులు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా మోటు ప్రాంతంలో తాబేళ్ల స్వాధీనం చేసుకుని పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గురువారం మోటు అటవీ ప్రాంతం అనంతపల్లి సమీపంలో తాబేళ్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో రెండు ద్విచక్రవాహనాలు తనిఖీ చేయగా అందులో 85 తాబేళ్ల గుర్తించి ముగ్గురిని అరెస్టు చేశారు. వారు ఎం.పి.వి. 81 గ్రామానికి చెందిన ప్రాణ్ గోపాల్ దాస్, హలధర్ మండల్, సుధాంశు పాల్‌గా పోలీసులు తెలిపారు.

పట్టుబడిన కలప

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి సమితి ఎం.వి.24 గ్రామంలో అటవీ సిబ్బంది దాడి చేసి కలపతో పాటు నలుగురిని అరెస్టు చేశారు. వారు ఎం.వి.24 గ్రామానికి చెందిన సంజయ్ విశ్వాస్, మహానంద్ విశ్వాస్, మిథున్ కవిరాజ్, మనోజ్ కవిరాజ్. మరోఘటనలో మటమకొండ గ్రామంలో దాడి చేసి 48 దుంగలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పరారయ్యారని అటవీ అధికారులు తెలిపారు.

లంచం తీసుకున్న ఏఎస్సై అరెస్టు


సోమనాథ్ పొత్తై

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలకు సంబంధించి ఓ కేసు విషయంలో లంచం తీసుకున్న ఏఎస్సైను అధికారులు అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాల సమాచారం మేరకు భువనేశ్వర్‌లోని బొలియంట పోలీసుస్టేషన్‌లో సోమనాథ్ పొత్తై ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఓ కేసు విషయంలో రూ.4 వేలు లంచం ఇవ్వాలని, లేకుంటే అరెస్టు చేయాల్సి వస్తుందని సోమనాథ్ బాధితుడిని బెదిరించారు. దీంతో బాధితుడు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించగా, వారి సూచన మేరకు నగదు తీసుకుంటుండగా సోమనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

EENADU Classifieds
JOBS

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాన్‌ఫూల్ శిశు ఉత్సవాలు

విజేతలకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురాం మచ్చా

కొరాపుట్, జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ సమితి చపర్ గ్రామంలో నిర్వహించిన బాన్‌ఫూల్ శిశు ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాల్లో చిన్నారులు చిత్రలేఖనం, వక్తృత్వ, జానపద, శాస్త్రీయ నృత్య విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్సాహంగా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ● బొయిపరిగుడలో సహీద్ లక్ష్మణ్ నాయక్ ఆసుపత్రి సమీపంలో నూతన డైలీ మార్కెట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే రఘురాం మచ్చా ప్రారంభించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అఖండ జ్యోతి రథానికి ప్రత్యేక పూజలు



పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ సంతికుంజ్ గాయత్రి పీఠంలో గత 100 ఏళ్లుగా వెలుగుతున్న అఖండ జ్యోతిని దేశవ్యాప్తంగా కలశ యాత్ర చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ రథం శుక్రవారం పర్లాఖెముండి పట్టణానికి చేరుకుంది. భక్తులు పూజలు నిర్వహించారు.

ట్రైనీలతో సమీక్షా సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు, ట్రైనీలు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా జయపురానికి వచ్చిన ఆరుగురు ఐఏఎస్, ఐపీఎస్ ట్రైనీలు తమ శిక్షణలో భాగంగా పలుచోట్ల పర్యటించి అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సబ్‌కలెక్టర్ సస్యరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశంలో పాల్గొని అనంతరం కుంబార్‌సాహిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ● దర్తియాబ భగవాన్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా జయపురం స్వామినాథన్ ఫౌండేషన్‌లో శుక్రవారం జన జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, మండియారాణి రాయిమతి గివురియా హాజరయ్యారు.

రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తరపున గురువారం సమీక్షా సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా త్రిపతిరావు, ఎడిటర్‌గా గోపాల్‌కృష్ణపండా, ఉపాధ్యక్షుడిగా ధుర్యోధన్‌పాణి ఎంపికయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

జయపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన ఘటన జయపురం సమితి హర్దాపుట్ గ్రామం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి రైల్వే చౌక్ వద్ద హర్దాపుట్‌కు చెందిన అజయ్‌ముదులి, రామకృష్ణ జానీ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం వీరిని ఢీకొంది. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఇద్దరూ మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మద్యం రవాణా కేసులో ఐదుగురి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: అక్రమ మద్యం రవాణా కేసులో జయపురం ఆబ్కారీ శాఖ ఐదుగురిని అరెస్టు చేసింది. నిందితులు బాలియా పంచాయతీ పకలపుట్‌కు చెందిన జగన్నాథ్ హరిజన్, రండాపల్లికి చెందిన బిప్రబాల, సానజీవునాకు చెందిన పవిత్రనాయక్, పంపుణికి చెందిన ధనపతి గౌడ్, మరో మహిళగా గుర్తించారు.

గంజాయి స్వాధీనం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో ఆర్.ఉదయగిరి ఠాణా పరిధిలో ఎస్ఐ సుదర్శన్ బిసోయి ఆధ్వర్యంలో ఓ బృందం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సంబల్‌పూర్- పరిమళ్ గ్రామ మధ్యలో ఓ ఆటోను ఆపి తనిఖీలు చేపట్టగా గంజాయి సంచులు లభ్యమయ్యాయి. గంజాయితో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి 60 కిలోలు ఉండగా అంచనా విలువ రూ.6 లక్షలపై ఉంటుందని, నిందితుడు పరిమళ్ గ్రామానికి చెందిన బొబాలి మాలి(35)గా గుర్తించి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయగడ జిల్లాలో మరో 21కిలోలు...

గుణుపురం, న్యూస్‌టుడే; రాయగడ జిల్లా పద్మపురం సమితిలో పద్మపురం, కెందుగూడ పోలీసులు గంజాయితో వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సమితిలో డుంబులాపదర్ కూడలి వద్ద ఓ వ్యక్తి గంజాయి బ్యాగుతో బస్సులో వెళ్లేందుకు నిల్చొని ఉన్నాడు. ముందుగా సమాచారం తెలుసుకున్న పోలీసులు తనిఖీ చేసి, 21 కిలోల గంజాయితో పాటు వ్యక్తిని అరెస్టు చేశారు. గజపతి జిల్లా అడబాకు చెందిన రంజన్ నాయక్‌గా గుర్తించారు.

రాత్రివేళల్లో ఇళ్లపై రాళ్ల దాడి

జయపురం, న్యూస్‌టుడే: అర్ధరాత్రి వేళలో ఇళ్లపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేస్తున్నారని కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి సంతేయిపుట్ గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజులుగా రాత్రులు ఇళ్లపై రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

కోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితిలో స్థానిక భైరవ్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న జురాసిక్ పార్కులో 2022 డిసెంబరు నెలలో కాంట్రాక్టర్ మానస్‌రథ్ ఒక భవనం నిర్మించాడు. బిల్లు చెల్లించకపోవడంతో శుక్రవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.

ఆబ్కారీ దాడులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని కొసగుముడా ఆబ్కారీ అధికారి ప్రతాప్‌కుమార్ దాస్ నేతృత్వంలో శుక్రవారం అధికారులు కెర్లా, బరగావ్, డంగర ప్రాంతాల్లో సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. మొత్తం 8,420 లీటర్ల సారా ధ్వంసం చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులు బరగావ్‌కు చెందిన మధుకెవుటి, డంగరకు చెందిన మహిళగా గుర్తించారు.

(c) eenadu

భవనం.. వీడని గ్రహణం

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గిరిజన ఉత్పత్తుల భవనం నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. అడవి బిడ్డలు సాగు చేసే ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు ఐటీడీఏ నిధులతో రెండేళ్ల పనులు చేపట్టారు. శ్లాబ్ వరకు పూర్తి చేశారు. అనంతరం పట్టించుకునే వారే లేకుండా పోయారు. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఐటీడీఏ ఏఈ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా.. త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

ముప్పునకు మూత పెట్టండి

కొత్తూరు మండలం పారాపురంలో ప్రధాన రహదారి పక్కన గ్రామీణ నీటి సరఫరా విభాగం సంపు వద్ద మూత లేక పోవడంతో ఆ మార్గంలో రాకపోకలు చేసేవారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో, వర్షాలు కురిసిన సందర్భంలో ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. యంత్రాంగం స్పందించి, ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ మాట్లాడుతూ.. సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

సాధనతో విజయం మీ వెంటే

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ఉత్సాహంగా సాధన చేస్తే విజయం మీ వెంటే ఉంటుందని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యాశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నారులు క్రమశిక్షణ, ప్రణాళికతో ముందుకెళ్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. బడుల్లో ఆఖరి గంట ఆటలకు కేటాయించాలని ఉత్తర్వులు ఇచ్చామని, ఇబ్బందులుంటే చెప్పాలన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకూ పెళ్లిళ్లు చేసుకోబోమంటూ బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. పెద్దలు బాల్య వివాహాలు చేయించేందుకు ప్రయత్నిస్తే ఫిర్యాదు చేయాలన్నారు. చివరి బెంచీపై కూర్చున్న విద్యార్థులకు మంచి ఆలోచనా శక్తి ఉంటుందని ఏఎస్పీ మనీషారెడ్డి అన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో రాజ్‌కుమార్, ఐసీడీఎస్ అధికారిణి విజయగౌరి, ప్రిన్సిపల్ శైలజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జయపురం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్-14 లాంగ్‌జంప్ పోటీలకు కోరాపుట్ జిల్లా నారాయణపట్టణానికి చెందిన మనోజ్ దిసారి ఎంపికయ్యారు. బాలేశ్వర్ క్రిస్టియన్ స్కూల్ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి మనోజ్ ఈ అవకాశాన్ని దక్కించుకున్నాడు.

చిచ్చర పిడుగు

శ్రీకాకుళం నగరంలోని బలగ ప్రాంతానికి చెందిన చిన్నారి వంజ రావు మోక్షశ్రీ ప్రతిభ చూపి ఔరా అనిపించింది. రెండున్నరేళ్ల వయసులోనే కెమిస్ట్రీలోని 30 మూలకాలను 23.27 సెకన్లలో అప్పజెప్పి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరు నమోదు చేసుకుంది. తెలుగు నెలలు, నక్షత్రాలు, రాష్ట్రాలు-రాజధానులు, అక్షర మాలలు, అంకెలను తడబడకుండా అప్పగించేస్తోంది. తండ్రి సాయికుమార్ విగ్రహాల తయారీదారుగా.. తల్లి రమ్య మత్స్యశాఖలో సాగర మిత్రగా పని చేస్తున్నారు. కుమార్తెను మరింత ప్రోత్సహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకునేలా చేస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, బలగ (శ్రీకాకుళం)

ఆదుకొనేది ఇంకెప్పుడు..?

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

రోజులు గడిచిపోతున్నాయి.. చాలా చోట్ల పంట కోత కోసి కలాల్లో సిద్ధం చేశారు. క్షేత్రస్థాయిలో చూస్తే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదు. మరో వైపు వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొందరు కష్టాన్ని దాచుకోలేక తక్కువ ధరకే దళారులకు ఇచ్చేస్తున్నారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని కోరుతున్నారు.

★ నరసన్నపేట, జలుమూరు, సారవకోట, ఎల్‌ఎన్‌పేట, పోలాకి, లావేరు, ఆమదాలవలస, శ్రీకాకుళం, గార, టెక్కలి, హిరమండలం, కొత్తూరు, సరుబుజ్జిలి మండలాల్లో ఇప్పటికే కోతలు పూర్తయ్యాయి.

★ మొంథా తుపాను ధాటికి పొలాల్లో ఉన్నప్పటి 9 వేల ఎకరాల్లో పంట దెబ్బ తింది. మళ్లీ వర్షాలు పడితే మరింత నష్టపోవాల్సి వస్తుందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జలుమూరు మండలం కరవంజ వద్ద రహదారిపై ధాన్యం రాశులు

★ ఇదే అవకాశంగా దళారులు చెలరేగిపోతున్నారు. 17 శాతంలోపు తేమ ఉంటే ప్రభుత్వం బస్తాకు రూ.1895 మద్దతు ధర ఇస్తుంటే.. దళారులు మాత్రం రూ.1,400 నుంచి రూ.1,600 లోపు కొనుగోలు చేస్తున్నారు.

★ రైతులు నష్టపోకుండా, మిల్లర్ల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో రైతులకు వాటిపై అవగాహన కల్పించేవారు లేకుండా పోయారు.

సన్నద్ధత లేక సమస్య..

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సాగు కొంత ముందుగానే ప్రారంభమైంది. అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం సన్నద్ధం కాకపోవడంతో కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతోంది. ★ సిబ్బందికి ఇవ్వాల్సిన రెండు దశల శిక్షణలో ఇప్పటికే ఒకటి మాత్రమే పూర్తయ్యింది. కొందరు మిల్లర్లు ఇంకా బ్యాంకు గ్యారంటీలు ఇవ్వలేదు. జిల్లా స్థాయిలో అధికారులతో సమావేశమై నిర్ణయించలేదు. మరోవైపు ఈ-క్రాప్ ఆడిటింగ్ పూర్తి చేసి.. వివరాలు ఉన్నతాధికారులకు నివేదించాలి. ఆ తర్వాతే కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని తెలుస్తోంది. 'రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దని, త్వరలోనే ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నాం' అని పౌరసరఫరాల సంస్థ డీఎం వేణుగోపాల్ తెలిపారు.

జిల్లాలో వివరాలిలా..

ధాన్యం కొనుగోలు కేంద్రాలు: 406	దిగుబడి అంచనా: 7.8 లక్షల మెట్రిక్ టన్నులు	కొనుగోలు లక్ష్యం: 6.5 లక్షల మెట్రిక్ టన్నులు	వరి సాగు విస్తీర్ణం: 3.9 లక్షల ఎకరాలు	ఆర్‌ఎస్‌కేలు: 614	కొనుగోలు ఏజెన్సీలు: 17	రైస్ మిల్లులు: 267

కొండ చిలువను కాపాడిన సర్ప ప్రేమికులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి సమితిలోని సున్నాపురం పంచాయతీలోని పాటి సున్నాపురం, సరిహద్దు ఆంధ్రాలోని చిన్న లక్ష్మీపూర్ గ్రామం మధ్యలోని పొలంలో గురువారం తెగిన వలలో సుమారు 12 అడుగుల కొండ చిలువ చిక్కుకుంది. విషయం తెలుసుకున్న వన్యప్రాణుల భద్రతా బృందం, సర్ప ప్రేమికుడు గణపతి సాహు అక్కడికి చేరుకుని పామును కాపాడారు. టమానా ఫారెస్ట్ ఆఫీసర్ ప్రశాంత కుమార్ పతి, సాహు తదితరులు దానిని టమానా అడవుల్లో విడిచిపెట్టారు.

పొలంలో తెగిన వలలో చిక్కుకున్న కొండచిలువ

బ్రహ్మపురలో మార్వాపేటలోని శంభా రేవతి సిద్ధేశ్వరస్వామి మందిరంలో తెలుగు ప్రజల కార్తిక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి మహాదేవుడ్ని 'కాల భైరవ' అవతారంతో విశేషంగా అలంకరించి అర్చనలు జరిపి, ప్రత్యేక హారతులిచ్చారు. –న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

పగలంతా పుస్తకాలతో కుస్తీ.. సాయంత్రం ఇంటికి రాగానే హోం వర్క్‌లు.. లేదంటే ట్యూషన్లు.. ఇది నేటి తరం చిన్నారుల పరిస్థితి. ఆటపాటలపై ఆసక్తి ఉన్నా సాధన చేసే సమయం ఉండదు. వేరే నైపుణ్యం పెంపొందించుకుందామన్నా కుదరదు. కొందరు పిల్లలు మాత్రం అలాంటి త్యాగం చేయకుండా ఓ వైపు చదువుకుంటూనే.. మరోవైపు నచ్చిన రంగంలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. వారి గురించి తెలుసుకుందాం.

బాల తారలు.. ప్రతిభ కాంతులు..!

నాట్య సుదీప్త

సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన మల్లాడ సుదీప్త నాట్యరంగంలో సత్తా చాటుతోంది. గొనసపాడు జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న బాలిక కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సీతో పాటు జానపదం, ఇతర నృత్యాలతో రాణిస్తోంది. తల్లిదండ్రులు నాగమణి, కేశవరావు సహకారంతో ఇప్పటి వరకు 360కిపైగా ప్రదర్శనలు ఇచ్చింది. పలు వేదికలపై 134 పురస్కారాలు పొందింది. జాతీయస్థాయి పోటీల్లో 6, రాష్ట్రస్థాయిలో 32, జిల్లాస్థాయిలో 96 సార్లు ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోనూ ప్రదర్శనలతో ఆహుతులను కట్టిపడేసింది. ఆన్‌లైన్‌లో శిక్షణ పొందుతూ నాట్యంలో మెలకువలు నేర్చుకుని స్ఫూర్తిని పంచుతోంది. – న్యూస్‌టుడే, సోంపేట

ఆసనాలతో అదరగొడుతున్నాడు..



నరసన్నపేట మండలం నడగాం గ్రామానికి చెందిన పదేళ్ల బాలుడు బొత్స మనోహర్‌నాథ్ ఆసనాలతో అదరగొడుతున్నాడు. యోగా సాధకుడైన తండ్రి కేదార్‌నాథ్ శిక్షణలో తర్ఫీదు పొందుతున్నాడు. ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్న ఈ బాలుడు మొక్కవోని దీక్షతో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్నాడు. గతేడాది హిమాచల్ ప్రదేశ్‌లో జాతీయస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచాడు. డిసెంబరులో ఝార్ఖండ్, బాపట్లలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. రాష్ట్రస్థాయిలోనూ పలు వేదికలపై యోగాసనాలు వేసి స్వర్ణ పతకాలు సాధించాడు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ప్రశంసనీయం.. చిన్నారి కళానైపుణ్యం

కోటబొమ్మాళి మండలం కొత్తపల్లికి చెందిన సాధు జ్ఞానశ్రీ నటనా ప్రతిభతో అందరి మన్ననలు పొందుతోంది. తల్లి రాజేశ్వరి వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక తన హావభావాలతో ఉపాధ్యాయుడు షణ్ముఖరావు ప్రోత్సాహంతో పలు వేదికలపై ప్రదర్శనలిచ్చి సమాజాన్ని చైతన్య పరుస్తోంది. ఇటీవల రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల్లో 'డ్రగ్స్ వద్దు బ్రో', జిల్లాస్థాయి కళా ఉత్సవలో మత్తు వ్యసనాలతో కలిగే నష్టాలను వివరిస్తూ చేసిన ప్రదర్శనతో ప్రథమ స్థానం పొందింది. 'రహదారి భద్రత'పై బుర్రకథ రూపంలో అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతోంది. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

మట్టినే నమ్ముకున్న కర్షకులు.. పట్టని పాలకులు

– న్యూస్‌టుడే, పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట, హిరమండలం

వర్షాధారంగా సాగు చేపట్టే రైతులకు కాలువలు, చెరువులు ఎంతో ఉపయోగకరం. ఏళ్లుగా నిర్వహణను పట్టించుకునే వారే లేక పోవడంతో సిరులు కురిపించాల్సిన సాగునీటి వనరులు నష్టాలకు కారణంగా మారుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి, చర్యలు తీసుకుంటే భవిష్యత్తులోనైనా మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశముంటుందని రైతులు కోరుతున్నారు.

టక్కోయి గ్రామంలో గొల్లదాలప్ప చెరువుకు పడిన గండి

శాశ్వత చర్యలు కరవు

పాతపట్నం నియోజకవర్గంలో వంశధార కాలువలతో పాటు విశాలమైన చెరువులు. సాగునీటి గెడ్డలున్నాయి. ఏటా ఆయా వనరులకు వర్షాకాలంలో గండ్లు పడుతున్నాయి. యంత్రాంగం పట్టించుకోక పోవడంతో స్థానిక రైతులే సొంత నిధులు వెచ్చించి, శ్రమదానంతో తాత్కాలికంగా మరమ్మతులు చేసుకుంటున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నీటి పారుదల శాఖ నుంచి కొన్నేళ్లుగా ఎటువంటి నిధులు మంజూరు కాలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

★ పాతపట్నం మండలంలోని గుమ్మగెడ్డకు కొన్ని సంవత్సరాలుగా ఎ.ఎస్.కవిటి, చాకిపల్లి గ్రామాల వద్ద గండ్లు పడుతున్నాయి. పొగడవెల్లిగెడ్డకు పెద్దలోగిడి సమీపంలో పలు చోట్ల భారీగా గండ్లు పడుతున్నాయి.

★ కొత్తూరు మండలంలో బైజల్, సిరడ, హడ్డుబంగి, కాలువగెడ్డలకు, ఊర, కుల్లుడుబట్టిలకు పలుచోట్ల గండ్లు పడ్డాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రబీ సాగుకు అవసరమైన నీరు సైతం లేకుండా పోయిందని వాపోతున్నారు.

★ హిరమండలం పరిధిలో వంశధార నదికి సంబంధించి తుంగతంపర, గొట్టా బ్యారేజీ వద్ద కాలువల అంచులు కొట్టుకుపోయాయి. దీంతో వరద ఉద్ధృతి పెరిగితే ఆయా ప్రాంతాల వారు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

★ మెళియాపుట్టి మండలం టక్కోయి గ్రామంలో గొల్లదాలప్ప చెరువుకు మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు గండ్లు పడ్డాయి. 150 ఎకరాల వరకు వరి పంట ముంపు బారిన పడింది. కొత్తూరు గ్రామంలో సవరబంద చెరువుకు గండి పడి సుమారు 50 ఎకరాల వరకు నీట మునిగింది. కుడ్డబ గ్రామంలోని చిన్నగుడియాల బంద పరిస్థితి ఇలాగే ఉంది.

★ ఎల్‌ఎన్‌పేట మండలంలో వంశధార కుడి కాలువ ప్రవహిస్తోంది. 7ఎల్ కాలువకు రావిచెంద్రి, కొవిలాం, ధనుకువాడ గ్రామాల వద్ద ఈ ఏడాది గండ్లు పడ్డాయి. దీంతో సమీపంలోని పంట పొలాలు నీట మునిగాయి.

ప్రతిపాదనలు పంపించాం.. జిల్లాలోని 307 చెరువులు, గెడ్డలు, వాగులకు గండ్లు పడినట్లు గుర్తించాం. తాత్కాలిక మరమ్మతులకు రూ.2.38 కోట్లు, శాశ్వత పనులకు రూ.34 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే చర్యలు తీసుకుంటాం. – రంగనాయకులు, డీఈఈ, నీటి పారుదల శాఖ, టెక్కలి

హైదరాబాద్‌కు ఒడిశా పారా స్విమ్మింగ్ క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జీఎంసీ బాలయోగి అక్వాటిక్ కాంప్లెక్స్‌లో ఈ నెల 15 నుంచి 18 వరకు జరగనున్న 25వ జాతీయ పారా స్విమ్మింగ్ పోటీలకు ఒడిశా పారా క్రీడాకారుల జట్టు సిద్ధమైంది. ఈ మేరకు జట్టు శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్ నుంచి హైదరాబాద్ వెళ్లినట్లు ఒడిశా పారా క్రీడల సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ రాత్రి 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ఇసుక అమ్మకాల పోర్టల్ తెరవాలి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఘటాల్ మాస్టర్ ప్లాన్ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు నీటి పారుదల శాఖ అధికారులను కలిశారు. శీలావతి, ఇతర నదుల్లో పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని కోరారు. మట్టి తవ్వకాలు అమ్మకాలకు ప్రభుత్వం ఒక పోర్టల్ తెరవాలని కోరారు.

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధుల బృందం

అక్కరకు రాని భవనం

మందస మండల పరిషత్తు కార్యాలయం పక్కన వెలుగు విభాగానికి చెందిన పాత భవనం ఇరుకుగా ఉండటంతో ఏడేళ్ల కిందట కొత్త భవనంలోకి మార్చారు. పాత భవనం వృథాగా ఉంది. రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న అగ్నిమాపక కేంద్రాన్ని ఇందులోకి మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మార్పు చేసేలా కృషి చేస్తామని వెలుగు ఏపీఎం పి.కూర్మారావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

కాలువ కాదు..రోడ్డే

ఇచ్ఛాపురం మండల పరిధి బాలకృష్ణాపురంలోని ఓ వీధిలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై నిలిచిన నీరు మురుగుగా మారింది. దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. దోమలు విజృంభిస్తున్నాయి. మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కామేష్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఈ కేంద్రం.. పశువులకు నిలయం

కంచిలి మండలం కేబీ నౌగాం గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రంలో ప్రైవేటు వ్యక్తులు కట్టెలు భద్రపరిచారు. అక్కడే ఆవుల్ని కట్టేశారు. ఈ కేంద్రం పశువులకు నిలయంగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రస్వామిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

తాగునీరు వృథా

వైకాపా పాలనలో అసంబద్ధ పనులతో రత్తకన్న శివారు, కొండ మార్గంలో కొన్ని రోజులుగా గొట్టాల నుంచి నీరు ఉబికి వస్తోంది. మట్టి రోడ్డుపై పారుతోందని స్థానికులు తెలిపారు. కొందరు అక్కడే దుస్తులు, పాత్రలు శుభ్రం చేసుకుంటున్నారు. ఆ నీరు మళ్లీ గొట్టాల్లోకి వెళ్తే కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశీలించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని జేజేఎం జేఈ చైతన్య తెలిపారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిర్వహణకు దూరం

ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధి బెల్లుపడ కాలనీ సమీపంలో బీసీ వసతి గృహం వద్ద ప్రజాబావి నిర్వహణ లేక చెత్తతో నిండిపోయింది. ఇందులో నీటిని స్థానికులు ఇళ్లలో అవసరాలకు వినియోగిస్తున్నారు. త్వరగా శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. క్లోరినేషన్ చేయించి శుభ్రపరుస్తామని ప్రజారోగ్య విభాగాధికారి పి.ఉపేంద్రకుమార్ తెలిపారు.

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రైతుకు తప్పని తిప్పలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలం మావుడి పంచాయతీ కేంద్రంలో చర్చి ముందర శుక్రవారం స్థానికులు జొన్నలు ఆరబెట్టుకుంటున్నారు. ధాన్యం కోతలు అవుతూ కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటికీ జొన్నలు విక్రయించుకోలేని పరిస్థితిలో గిరిజనం ఉన్నారు. దళారులు రూ.1800లకే అడుగుతున్నారని వేరే దారి లేక ఆ ధరకే విక్రయిస్తున్నట్లు పలువురు రైతులు చెప్తున్నారు.

బాలలు..భళా!

పలువురు పిల్లలు చదువు సహ వివిధ అంశాల్లో రాణిస్తూ ప్రతిభ చూపుతున్నారు. ఆటలు, నృత్యం తదితర విభాగాల్లో సత్తా చూపుతున్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కథనం.

50కు పైగా పురస్కారాలు

సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన బైపల్లి దినేష్ గాత్రంతో అలరిస్తున్నాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు చిన్నప్పటి నుంచి తల్లితో కలిసి పాటలు పాడుతున్నాడు. 100కు పైగా కార్యక్రమాల్లో పాడి 50కు పైగా పురస్కారాలు అందుకున్నాడు. శిక్షణ లేకపోయినప్పటికీ సంప్రదాయ, సినీ, జానపద, ఇతర పాటలు అవలీలగా పాడుతూ ప్రతిభ కనబరుస్తున్నాడు. సినీ నటుడు మురళీమోహన్, సంగీత దర్శకుడు వాసూరావు తదితరుల అభినందనలు అందుకున్నాడు. పాడుతా తీయగా 27వ సీజన్ కోసం ఇటీవల నిర్వహించిన ఆడిషన్స్‌లో సత్తా చాటి ఎంపికయ్యాడు. మంచి గాయకుడిగా పేరు తెచ్చుకోవాలని ఉందని దినేష్ తెలిపాడు. – న్యూస్‌టుడే, సోంపేట

బైపల్లి దినేష్

నాట్య మయూరి

ఆయుషి మహంతి

చదువుతో పాటు నాట్యంలో చక్కని ప్రతిభ చూపుతూ అనేక పురస్కారాలు సొంతం చేసుకుంది కంచిలికి చెందిన ఆయుషి మహంతి. తండ్రి గుత్తేదారు కాగా తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. చిన్నతనంలోనే ఆమె అభిరుచిని గుర్తించిన తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించారు. కూచిపూడి, భరత నాట్యం, ఒడిస్సీ ప్రదర్శనలతో అనేక పురస్కారాలు సొంతం చేసుకుంది. బ్రహ్మపురలో నిర్వహించిన కార్యక్రమంలో అయిగిరి నందిని శ్లోకానికి ఇచ్చిన ప్రదర్శనకు హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదైంది. ఫెంటాస్టిక్ అఛీవ్‌మెంట్స్, జెమ్స్ వరల్డ్ రికార్డ్ సహా రికార్డులు నెలకొల్పింది. స్థానిక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆయుషి భవిష్యత్తులో వైద్యురాలిగా స్థిరపడి సేవలందిస్తానని తెలిపింది. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఇచ్ఛాపురం: ఏపీ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవానికి ఆహ్వానిస్తూ విద్యార్థులు బోర్డుపై గీసిన చిత్రాలు

ఏపీ ఐకాన్‌గా ఉత్తరాంధ్ర

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడుల ఐకాన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేశ్‌లు తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. శుక్రవారం విశాఖలో ప్రారంభమైన సీఐఐ సమ్మిట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా విశాఖ వేదిక మొదలైందన్నారు. అనంతరం సహచర ఎమెల్యేలతో కలిసి ప్రదర్శనను తిలకించారు.

ఆటో బోల్తా: విద్యార్థులకు గాయాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఆటో బోల్తాపడి విద్యార్థులకు గాయాలైన ఘటన గజపతి జిల్లా గుమ్మ సమితి తరబ ఘాట్ మలుపు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బాలల దినోత్సవం సందర్భంగా కాశీనగర్ సమితిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులను మూడు ఆటోల్లో గుమ్మ ప్రాంతానికి పిక్నిక్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు ఈ ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

చికిత్స పొందుతున్న బాలుడు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

ఈనాడు తమిళనాడు

స్మార్ట్ మీటర్ల పథకంలో భారీ కుంభకోణానికి అవకాశం

ఈపీఎస్

విలేకర్లతో మాట్లాడుతున్న ఎడప్పాడి పళనిసామి

సేలం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చే పథకంలో రూ.30 వేల కోట్ల భారీ అవినీతికి పాల్పడేందుకు డీఎంకే నాయకులు వివిధ సంస్థలతో చర్చలు జరుపుతున్నారని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. శుక్రవారం సేలం విమానాశ్రయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల కొనుగోలు ధరలను ఉద్దేశపూర్వకంగానే పెంచి అందులో అవినీతికి పాల్పడేందుకు ప్రణాళిక చేస్తున్నారన్నారు. టెండర్ వివరాలలో లోపాలుంటే అన్నాడీఎంకే తరఫున కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడంతో పాటు చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.

'సర్'కు వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికారులు

ఓటర్ల జాబితాల్లో చనిపోయిన వారి పేర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లిన వారి పేర్లు ఇంకా కొనసాగుతున్నాయని, ఈ కారణంగానే ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తమిళనాడులో ఈ పనులు పలు జిల్లాల్లో మందకొడిగా జరుగుతున్నాయని, ఇందులో ప్రభుత్వ జోక్యం ఉందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం ద్వారా కొందరు అధికారులు ఈ ప్రక్రియకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని సమాచారం అందినట్లు తెలిపారు. అర్హత లేని వారిని బీఎల్‌వోలుగా నియమించడం వల్ల అనేక ప్రాంతాల్లో గందరగోళం ఏర్పడుతోందన్నారు. వలస వెళ్లిన వారి ఓట్లను ఉపయోగించుకుని డీఎంకే లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తోందన్నారు.

రీల్స్ జీవితం కాదు

ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

విద్యార్థినికి సైకిల్ అందిస్తున్న ఉదయనిధి స్టాలిన్

ప్యారిస్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లోని రీల్స్ జీవితం కాదని, నిజమైన జీవితానికి సహాయపడేది విద్య మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ హితవు పలికారు. శివగంగై జిల్లా కారైకుడిలోని అళగప్పా ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5.34 లక్షల మంది విద్యార్థులకు రూ.241 కోట్లతో సైకిళ్లు అందించే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... కుటుంబ పేదరికాన్ని తొలగించేది విద్య అని, అందుకే ముఖ్యమంత్రి విద్యాశాఖకు ఎక్కువ పథకాలు తీసుకొస్తున్నారని చెప్పారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు చేస్తూ సమయాన్ని వృథా చేయకూడదని సూచించారు. ఉపాధ్యాయులు వ్యాయామ విద్యకు తగినంత సమయాన్ని కచ్చితంగా కేటాయించాలన్నారు. మంత్రులు పెరియకరుప్పన్, అన్బిల్ మహేష్ పొయ్యామొళి, మెయ్యనాథన్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ హాకీ పండుగ

- 28 నుంచి పురుషుల ప్రపంచకప్ పోటీలు
- ముస్తాబవుతున్న చెన్నై, మదురై స్టేడియాలు
- అన్ని జిల్లాల్లోనూ మొదలైన ప్రచార సందడి



మేయర్ రాధాకృష్ణన్ హాకీ మైదానం

మస్కట్ 'కాంగేయన్'

ఈనాడు-చెన్నై: తమిళనాడులో మరో అద్భుత వేడుక జరగబోతోంది. పురుషుల హాకీ జూనియర్ వరల్డ్ కప్‌కు చెన్నై, మదురై వేదికగా మారుతున్నాయి. నవంబరు 28 నుంచి డిసెంబరు 10 మధ్య జరిగే క్రీడా పండుగ కోసం ఈ రెండు నగరాలు ముస్తాబవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

భారత్ ఆడే లీగ్ మ్యాచ్‌లు

తేదీ	జట్లు	వేదిక
నవంబరు 28	ఇండియా × చిలీ	చెన్నై
29	ఇండియా × ఒమన్	చెన్నై
డిసెంబరు 2	ఇండియా × స్విట్జర్లాండ్	మదురై

టోర్నీలో పాల్గొనే జట్లు..

- పూల్ ఎ - కెనడా, జర్మనీ, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా
- పూల్ బి - ఇండియా, ఒమన్, చిలీ, స్విట్జర్లాండ్
- పూల్ సి - అర్జెంటీనా, చైనా, జపాన్, న్యూజిలాండ్
- పూల్ డి - బెల్జియం, ఈజిప్టు, నమీబియా, స్పెయిన్
- పూల్ ఇ - ఆస్ట్రియా, ఇంగ్లండ్, మలేషియా, నెదర్లాండ్స్
- పూల్ ఎఫ్ - ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కొరియా, బంగ్లాదేశ్

మదురైలో రూ.22 కోట్లతో..

చెన్నైలోని మేయర్ రాధాకృష్ణన్ హాకీ స్టేడియం, మదురైలోని ఎంజీఆర్ స్టేడియం ఇందుకోసం సిద్ధం చేస్తున్నారు. నవంబరు 15లోపు ఏర్పాట్లన్నీ పూర్తయ్యేలా పనులు జరుగుతున్నట్లు తమిళనాడు క్రీడాభివృద్ధి సంస్థ సభ్యకార్యదర్శి జె.మేఘనాథరెడ్డి తెలిపారు. మదురైలో ఈ టోర్నీ కోసం రూ.22 కోట్లతో ప్రత్యేక స్టేడియాన్ని నిర్మిస్తున్నారు. రాత్రి సమయాల్లో మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతానికి 6వేల మంది వీక్షించేలా వసతులు కల్పిస్తున్నారు. హాకీ ఆడేందుకు రెండు స్టేడియాల్లోనూ ఆధునాతన నీలిరంగు ఆస్ట్రోటర్ఫ్ సిద్ధం చేస్తున్నారు. వరల్డ్‌కప్ ట్రోఫీని తమిళనాడులోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ తిప్పుతున్నారు. అన్నిచోట్లా ప్రజలు, క్రీడాభిమానుల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోంది. అధికారిక మస్కట్‌గా 'కాంగేయన్'ను ఎంపికచేశారు.

72 మ్యాచ్‌లు..

మొత్తం 24 దేశాలు టోర్నీలో పాల్గొనబోతున్నాయి. ఇన్నేసి జట్లు పాల్గొనడం ఇదే తొలిసారి అని తమిళనాడు అధికారులు చెబుతున్నారు. ఒక్కో గ్రూపులో 4 జట్లతో ఆరు గ్రూపుల(పూల్స్)ను ఏర్పాటుచేశారు. భారత జూనియర్ జట్టు 'బి' పూల్‌లో ఉంది. లీగ్‌దశలో ఆయా గ్రూపుల విజేతలతో క్వార్టర్ ఫైనల్స్ నిర్వహించి, ఆ తర్వాత ఫైనల్స్ నిర్వహించనున్నారు. మదురైలో పూల్ ఎ, డి, ఇ మ్యాచ్‌లు.. చెన్నైలో పూల్ బి, సి, ఎఫ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. పూల్ బిలో ఇండియా ఉండటంతో లీగ్ దశలోని చివరి ఇండియా మ్యాచ్‌ను మదురై ప్రేక్షకులకోసం అక్కడ ఆడిస్తున్నారు. ఆ తర్వాత చెన్నై, మదురై రెండు వేదికల్లోనూ క్వార్టర్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండగా, ఫైనల్స్ మాత్రం చెన్నైలో ఉండేలా చూశారు. మొత్తం 72 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ టోర్నీలో ఇండియా జట్టు ఉన్న పూల్ 'బి'లోనే పాకిస్థాన్ జట్టుకు అవకాశం రాగా, ఈ టోర్నీ నుంచి ఆ జట్టు వైదొలగడంతో అనూహ్యంగా ఒమన్ జట్టుకు అవకాశం వచ్చింది. టోర్నీ ప్రారంభోత్సవం మదురైలో జరగనుండగా తొలి మ్యాచ్‌లో జర్మనీ, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి.

తిరుచ్చెందూర్‌లో భారీవర్షం

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా తిరుచ్చెందూర్‌లో శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. రామసామిపురం, నాలుమూలైకిణరు, పరమన్‌కురిచ్చి, మేఙ్ఞాపురం, కాయామొళి, తళవాయ్‌పురం, వీరపాండియ పట్టణంలో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వాహనచోదకులు ఇబ్బందిపడ్డారు. తిరుచ్చెందూర్‌లో రోడ్లపై వాననీరు ప్రవహించింది. శివాలయంలో నీరు చేరడంతో ఆలయ సిబ్బంది తొలగించే పని చేపట్టారు. రామనాథపురం, తంగచ్చిమఠం, పాంబన్, మండపం తదితర ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండపంలో ఇళ్లలోకి నీరు చేరింది. రామేశ్వరం, పాంబన్‌లలో రెండు రోజులుగా ఈదురుగాలులు వీస్తున్నాయి. సముద్రం కల్లోలంగా మారింది. ధనుష్కోటిలో పెద్ద ఎత్తున అలలు ఎగసి పడుతుండడంతో పర్యాటకులు సముద్ర స్నానానికి పోలీసులు నిషేధం విధించి పర్యవేక్షిస్తున్నారు. రామేశ్వరం జాలర్లు చేపలు వేటకు వెళ్లేందుకు నిషేధం విధించారు.

శివాలయంలోకి చేరిన వాననీరు

ఆగి ఉన్న పడవలు

గత 24 గంటల్లో వర్షపాతం (సెం.మీలలో)

మండపం(రామనాథపురం)	7
అళగరై ఎస్టేట్ (నీలగిరి), రామనాథపురం, పాంబన్ (రామనాథపురం)	5
కీళ్‌కొత్తగిరి ఎస్టేట్ (నీలగిరి), ఊత్తు (తిరునెల్వేలి), సెంగం (తిరువణ్ణామలై)	4

నాలుగు రోజుల పాటు...

ఉపరితల ఆవర్తనం కారణంగా 15, 16 తేదీల్లో సముద్రతీర జిల్లాల్లో కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, మైలాడుతురై, నాగపట్టణం, తిరువారూరు, తంజావూరు, పుదుక్కోట్టై జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల, కారైక్కాల్‌లో భారీవర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది.

15, 16 తేదీల్లో తమిళనాడు సముద్రతీర ప్రాంతాలు, మన్నార్ గల్ఫ్, కన్నియాకుమరి సముద్ర ప్రాంతాల్లో గంటకు 35 కి.మీ. నుంచి 45 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయి. జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని పేర్కొంది.

17న తిరువళ్లూరు, చెన్నై, కాంచీపురం, చెంగల్పట్టు, విళుపురం, కళ్లకురిచ్చి, కడలూరు, మైలాడుతురై, నాగపట్టణం, తిరువారూరు, తంజావూరు జిల్లాలు, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో భారీ వర్షానికి అవకాశం.

18న కన్నియాకుమరి, తిరునెల్వేలి, తూత్తుకుడి, తిరువళ్లూరు, రాణిపేట జిల్లాల్లో భారీవర్షం కురిసే అవకాశం ఉంది.

భాషల అధ్యయనానికి ప్రత్యేక ల్యాబ్

ఏర్పాటు చేసిన ఐఐటీఎం

చెన్నై, న్యూస్‌టుడే: దేశంలోని భాషా వైవిధ్యాన్ని అధ్యయనం చేసి, కృత్రిమ మేధ వ్యవస్థల్ని అభివృద్ధి పరిచేందుకు ఐఐటీ మద్రాస్ సరికొత్త బాట పట్టింది. క్యాంపస్‌లో లాంగ్వేజ్ అండ్ కాగ్నిషన్(ఎల్‌సీ) ల్యాబొరేటరీని ఏర్పాటు చేసింది. ఐఐటీఎం డైరెక్టర్, ప్రొఫెసర్ వి.కామకోటి ప్రారంభించారు. ఇంటర్ డిసిప్లినరీ, టెక్నాలజీ ఆధారిత విధానం ద్వారా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో పనిచేయనుంది. దేశంలో ఈ తరహాలో ఏర్పాటు చేసిన తొలి ల్యాబ్ కూడా ఇదేనని ఐఐటీఎం ప్రకటించింది. వివిధ ఏఐ అప్లికేషన్లను ఉపయోగించి పరిశోధనలు చేయనున్నారు. ఇందుకు ల్యాబ్ సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ ఏఐ(సీఈఆర్ఏఐ)తో కలిసి ఐఐటీఎం పనిచేయనుంది. ఐ-ట్రాకింగ్, రియాక్షన్, టైమ్ స్టడీస్ వంటి పద్ధతులను ఉపయోగించి ప్రజలు భాషా సమాచారాన్ని ఎలా సేకరిస్తారో పరిశీలించనున్నారు. ప్రధానంగా భారతీయ భాషలపై ఈ పరిశోధన దృష్టి పెడుతోంది. బహుభాషా సందర్భాలలో వ్యాకరణం, స్వరం, వాక్యనిర్మాణం ఎలా అర్థం చేసుకుంటున్నారు, ఉత్పత్తి అవుతున్నాయనే కోణాల్లో పరిశోధనలు చేయనున్నారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్, సోషల్ సైన్స్ ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్, డాక్టర్ అనితా సాహు తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ వి.కామకోటి

సంక్షేమ పథకాలతో బిహార్‌లో విజయం

తిరునెల్వేలి, సైదాపేట, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్‌పై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని బిహార్ ప్రజలు తిరస్కరించారు. ఆ రాష్ట్రంలో ప్రజలు ఇండియా కూటమిని నిరంతరం తిరస్కరిస్తూనే ఉన్నారు. డీఎంకే గెలిస్తే ఎన్నికల కమిషన్ బాగా పని చేస్తోందనడం, ఓడిపోతే ఒక వర్గానికి మద్దతుగా నిలుస్తోందనడం సబబు కాదు. బిహార్ ఎన్నికల విజయం ఎన్డీయే కూటమి కిరీటంలో మరో రత్నం. కాంగ్రెస్, కూటమి పార్టీల అన్ని కుట్రలను తిప్పికొట్టి బుద్ధుడు జ్ఞానోదయం పొందిన బిహార్ గడ్డపై ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. సంక్షేమ పథకాలే విజయానికి కారణం. ఎన్డీయే కూటమి నిజాయితీకి దక్కిన ప్రతిఫలం.

-నయినార్ నాగేంద్రన్, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు

ప్రధానికి శుభాకాంక్షలు

సైదాపేట: బిహార్ ఎన్నికల విజయం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అబద్ధాలను, ప్రజాసామ్య వ్యవస్థలను తక్కువ అంచనా చేసే యత్నాలను నిరాకరించి బిహార్ ఓటర్లు తగిన బుద్ధి చెప్పారు. సమైక్యత, స్థిరత్వం, అభివృద్ధికి పట్టం కట్టారు. **-ఎడప్పాడి పళనిసామి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి**

రికార్డు విజయం

సైదాపేట: బిహార్ ప్రజలు ఎన్డీయే కూటమికి రికార్డు విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ నేతృత్వం, బిహార్ సీఎం నీతీశ్‌కుమార్ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఫలితాలు నిర్ధారించాయి. బిహార్ ప్రజలంతా అభివృద్ధి కోరుకుంటున్నారని స్పష్టమైంది. తప్పుదారి పట్టించేందుకు, విభేదాలు సృష్టించేందుకు జరిగిన యత్నాలను ఈ విజయం తిప్పికొట్టింది.

-అన్నామలై, రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు

రాష్ట్రంలోనూ ప్రతిధ్వనిస్తుంది

సైదాపేట: ఎన్డీయే కూటమి బిహార్ విజయం తమిళనాడులోనూ ప్రతిధ్వనిస్తుంది. అభివృద్ధి చెందిన ఇండియా అనే ప్రధాని మోదీ దూరదృష్టికి లభించిన విజయమిది. మహిళలు ఎక్కువగా భాజపా కూటమికి ఓట్లేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల భద్రత, అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యాన్ని ఈ గెలుపు తెలియజేస్తోంది. **-వానతీ శీనివాసన్, భాజపా జాతీయ మహిళా విభాగ అధ్యక్షురాలు**

భాజపా వ్యూహం ఇక్కడ పనిచేయదు: సెల్వపెరుంతగై

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తమిళనాడు, బిహార్ వేర్వేరని, ఇక్కడ భాజపా వ్యూహం పనిచేయదని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై విమర్శించారు. నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం చెన్నై సత్యమూర్తిభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గెలుపు, ఓటమిపై కాంగ్రెస్‌కు బాధ లేదన్నారు. అధికారంపై ఆశ లేదని చెప్పారు. ప్రజల కోసం ఉద్యమించే పార్టీ తమదని తెలిపారు. బిహార్‌లో రూ.10వేలకు ఓట్లు దొంగిలించారన్న జేఎస్పీ అధినేత ప్రశాంత్ కిషోర్ అభిప్రాయంతో తాము కూడా ఏకీభవిస్తున్నామని చెప్పారు. తమిళనాడు ప్రజలు మతతత్వం, ఫాసిజాన్ని ఎప్పటికీ అనుమతించరని పేర్కొన్నారు.

మయన్మార్‌లో చిక్కుకున్న తమిళులు సురక్షితం

ప్యారిస్, న్యూస్‌టుడే: మయన్మార్‌లో చిక్కుకున్న 35 మంది తమిళనాడు యువకులను రక్షించారు. థాయ్‌లాండ్‌లో అధిక వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తారని తంజావూరు, తిరువారూరు, కడలూరు తదితర జిల్లాలకు చెందిన యువకులను తీసుకెళ్తున్నారు. పర్యాటక వీసాతో తీసుకెళ్లే వారిని మయన్మార్‌లోని కేకే పార్క్ అనే ప్రాంతంలో విడిచిపెడుతున్నారు. అనంతరం వారిని అతి తక్కువ వేతనంతో మయన్మార్ తిరుగుబాటుదళంలో చేర్చారు. వారిని రక్షించేందుకు తమిళనాడు సైబర్ క్రైం బ్లూ ట్రయాంగిల్ పేరుతో ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉద్యోగం పేరుతో మోసానికి పాల్పడిన ఏజెంట్లు రాజ్‌కుమార్, మణవాళన్, దీపక్, అభిషేక్‌రాజన్‌లను అరెస్టు చేశారు. అక్రమంగా తీసుకెళ్లిన 465 మంది భారతీయులను రెండు విడతలుగా తీసుకొచ్చారు. వారిలో 35 మంది తమిళనాడుకు చెందిన యువకులు ఉన్నారు. వారిలో 18 మందిని థాయ్‌లాండ్‌లో ఉద్యోగం ఇప్పిస్తారని తీసుకెళ్లినట్లు తెలిసింది. విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తారని ప్రకటనలు చేస్తే వాస్తవాలు విచారించి, చట్టపరమైన ఏజెంట్లా కాదా అనేది తెలుసుకుని సంప్రదించాలని సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు.

మాట్లాడుతున్న స్టాలిన్

సర్ ప్రక్రియ గందరగోళం

చెన్నై, న్యూస్‌టుడే: ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తికి ప్రజలకు అండగా నిలవాలని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. 'ఎన్ వాక్కుచావడి, వెట్రి వాక్కుచావడి'(నా పోలింగ్‌బూత్, గెలుపు పోలింగ్‌బూత్) పేరిట కొళత్తూర్ నియోజకవర్గం పార్టీ పోలింగ్‌బూత్ ఏజెంట్లు, నిర్వాహకుల సమావేశం కొళత్తూర్‌లో శుక్రవారం జరిగింది. స్టాలిన్ ప్రసంగిస్తూ... దర్యాప్తు సంస్థలు ద్వారా రాష్ట్రాల్లోని పాలకులను కేంద్ర ప్రభుత్వ పాలకులు కష్టాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఓట్ల చోరీపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆధారసహితంగా బట్టబయలు చేశారన్నారు. 'సర్'కు వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ 11న ఆందోళనలు నిర్వహించి భావోద్వేగాలను వెల్లడించామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం చూస్తే తల తిరుగుతోందని, మొత్తంగా ఈ ప్రక్రియే గందరగోళంగా ఉందని పేర్కొన్నారు.

నదీ జలాలపై హక్కు కోల్పోతామా?

మాట్లాడుతున్న పి.ఆర్.పాండియన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కావేరీ నది జలాలపై హక్కును లాక్కుంటారనే సందేహం కలుగుతోందని తమిళనాడు రైతు సంఘాల సమన్వయకర్త కమిటీ ఛైర్మన్ పి.ఆర్.పాండియన్ తెలిపారు. కోయంబత్తూరు కొడిసియాలో 19న సేంద్రియ రైతుల సమాఖ్య సమావేశం జరగనుంది. ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పి.ఆర్.పాండియన్ విలేకరులతో మాట్లాడారు. నదీ జలాల విషయమై కర్ణాటక ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటనలు చేసినప్పుడు తమిళనాడు సీఎం స్పందించాలన్నారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యతిరేకించడానికి ముఖ్యమంత్రి నిరాకరిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందన్నారు. 50 ఏళ్లుగా పోరాడి సంపాదించిన హక్కును తమిళనాడు ప్రభుత్వం చేజారేలా చేస్తుందేమోననే భయం ఉందన్నారు.

గర్భిణులకు మధుమేహ పరీక్షలు

పుస్తకం ఆవిష్కరిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్ తదితరులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుట్టబోయే బిడ్డలపై మధుమేహ ప్రభావం పడకుండా గర్భిణులకు ఎనిమిదో వారంలో పరీక్షలు నిర్వహించే పథకాన్ని మరో వారంలో చెన్నై ఎగ్మూర్ ఆస్పత్రిలో ప్రారంభించనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై కలైవానర్ అరంగంలో శుక్రవారం డయాబెటీస్ డే కార్యక్రమం జరిగింది. మధుమేహ మార్గదర్శి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో తమిళనాడు ప్రభుత్వం మాత్రమే టైప్-1 డయాబెటిస్‌కు చికిత్స అందిస్తోందన్నారు. 2 కోట్ల మంది ప్రజలకు మక్కల్ తేడి మరుత్తువం చేరిందన్నారు. కొత్తగా 58 లక్షల మందిని మధుమేహ బాధితులుగా గుర్తించి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

చెన్నైలో తగ్గిన హత్య కేసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: గతేడాదితో పోల్చితే చెన్నైలో హత్య కేసులు తగ్గినట్లు నగర పోలీసులు తెలిపారు.

- మహానగరంలో చైన్ స్నాచింగ్‌కి పాల్పడుతున్న నిందితులందరినీ అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.
- హెల్మెట్ ధరించకుండా పోలీసు అధికారులు ద్విచక్ర వాహనాన్ని నడిపి ప్రమాదం జరిగితే వారి ఉన్నతాధికారులపై చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

డిజిటల్ అరెస్టులు తగ్గుముఖం

చెన్నైలో డిజిటల్ అరెస్టు ఘటనలు చాలా వరకు తగ్గాయని, ప్రజల్లో ఏర్పడిన అవగాహనే కారణమని చెప్పారు. పింక్ గస్తీ చెన్నైలో విజయవంతమైందని, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. చెన్నైలో మొత్తం 59 పింక్ గస్తీ వాహనాలు ఉన్నాయని, ఆటోలో క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అతికించడం ప్రయాణికుల మధ్య మంచి ఆదరణ పొందిందన్నారు.

- చెన్నై కన్నా ఆవడి కమిషనరేట్‌లో అధికంగా గుట్కా స్వాధీనమవుతోందన్నారు. అక్కడే ఎక్కువగా గోదాముల్లో గుట్కా రహస్యంగా దాచడమే కారణమన్నారు.
- దిల్లీలో కారు పేలుడు ఘటన జరిగిన తర్వాత ఇక్కడున్న మెట్రో రైల్వేస్టేషన్‌లలో తీవ్రంగా తనిఖీలు చేస్తున్నట్లు చెన్నై పోలీసు అధికారులు తెలిపారు. చెన్నైలో మొత్తం 4,979 మంది రౌడీలు ఉన్నారు. వారిని ఏ ప్లస్, ఏ, బీలుగా వర్గీకరించి నిఘా పెట్టినట్లు, ఎవరైనా నేరాలకు పాల్పడితే ఇది వరకు ఉన్న కేసులన్నీ కలిపి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

ఏడాది	హత్యలు	చైన్ స్నాచింగ్	మొబైల్ చోరీ
2024	102	35	275
2025	82	21	144

193

మాజీ, ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న కేసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మాజీ, ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యేలపై 193 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు సీనియరు లాయరు శ్రీనాథ్ శ్రీదేవన్ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులు పర్యవేక్షించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మద్రాసు హైకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. ఈ కేసు గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవా, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో విచారణకు వచ్చింది. ఈ కేసులో కోర్టుకి సహాయంగా నియమించిన సీనియర్ లాయరు శ్రీనాథ్ శ్రీవేదన్ నివేదిక దాఖలు చేశారు. రాష్ట్రంలో 193, పుదుచ్చేరిలో 23 అని మొత్తం ఇప్పటి వరకు 216 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. పలు కేసులు హైకోర్టు, సుప్రీంకోర్టు నిషేధం కారణంగా చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం హైకోర్టు నిషేధ ఉత్తర్వుల కారణంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను నివేదికగా దాఖలు చేయాలని రిజిస్ట్రేషన్ శాఖకు ఉత్తర్వులు ఇచ్చిన న్యాయమూర్తులు నిషేధం విధించని కేసులను త్వరగా విచారించాలని, అనవసరంగా వాయిదా వేయకూడదన్నారు. అభియోగాల నమోదుకు ఎంపీ, ఎమ్మెల్యేల కేసుల విచారణ వాయిదా వేసినట్లు తెలిస్తే తీవ్రంగా పరిగణిస్తారని ప్రత్యేక న్యాయస్థానాలకు ఉత్తర్వులు ఇచ్చారు. ప్రత్యేక న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాల వివరాలు సమర్పించాలని మద్రాసు హైకోర్టు చీఫ్ రిజిస్ట్రార్‌కు ఉత్తర్వులు ఇచ్చిన న్యాయమూర్తులు విచారణ 25కి వాయిదా వేశారు.

అడుగుకు రూ.15

బోరుబావుల తవ్వకం ఛార్జీలు పెంపు

సమ్మెలో పాల్గొన్న రిగ్ వెహికల్ యజమానుల సంఘం సభ్యులు

సేలం, న్యూస్‌టుడే: డీజిల్, విడిభాగాల ధరలు పెరగడంతో బోరుబావుల తవ్వకం ఛార్జీలను అడుగుకు రూ.15 మేర పెంచుతున్నట్లు రిగ్ వెహికల్ యజమానుల సంఘం ప్రకటించింది. సేలం సమీపంలోని పనమరత్తుపట్టి ప్రాంతంలో 50కిపైగా రిగ్‌లారీలను నిలిపివేసి యజమానులు ఏడు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. గురువారం తిరుచెంగోడు రిగ్‌లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సురేష్ నేతృత్వంలో సమావేశం జరిగింది. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం రిగ్ లారీ పరిశ్రమపై 18 శాతం జీఎస్టీ విధించారన్నారు. ప్రతి రిగ్ లారీని రూ.2 కోట్ల వరకు ఖర్చు చేసి నడుపుతున్నామన్నారు. బోరుబావి తవ్వకానికి ప్రస్తుతం అడుగుకు రూ.70 రుసుము కాగా దానిని మరో రూ.15 వంతున పెంచుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాల కోసం బోరుబావులు తవ్వినప్పుడు జీఎస్టీ మినహాయించి రాయితీలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజకీయ పార్టీలతో స్టెరిలైట్ యజమానుల బేరం

విలేకరులతో మాట్లాడుతున్న సినీ దర్శకుడు గౌతమన్

ప్యారిస్, న్యూస్‌టుడే: స్టెరిలైట్ యజమానులు రాజకీయ పార్టీలతో బేరం మాట్లాడుతున్నట్లు సినీ దర్శకుడు గౌతమన్ ఆరోపించారు. తమిళ పేరరసు కట్చి ప్రధాన కార్యదర్శి, దర్శకుడు గౌతమన్ తూత్తుకుడి విమానాశ్రయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తూత్తుకుడిలో మూతబడిన స్టెరిలైట్ పరిశ్రమను తెరిచేందుకు డీఎంకే, అన్నాడీఎంకే, భాజపా తదితర అన్ని పార్టీలతో పరిశ్రమ యజమానులు చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గానికి రూ.10 కోట్లు అని రాష్ట్రంలో ఉన్న 234 నియోజకవర్గాల్లో సుమారు రూ.2500 కోట్లు ఖర్చు చేసేందుకు రాజకీయ పార్టీలతో బేరం మాట్లాడుతున్నారని ఆరోపించారు. స్టెరిలైట్‌తో ఒప్పందం కుదుర్చుకునే పార్టీని తరిమికొట్టాలన్నారు. లంచం, హత్య, దోపిడీలు రాష్ట్రంలో ఎక్కువయ్యాయని, శాంతి భద్రతలు క్షీణించాయని చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)ను చివరి నిమిషంలో తీసుకురావడంలో అనుమానం ఉందన్నారు.

(c) eenadu

ఎస్ఐఆర్ఎఫ్‌పై అభిప్రాయ సేకరణ

సిద్ధమవుతున్న ఉన్నత విద్యా మండలి

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వారికి స్టేట్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎస్ఐఆర్ఎఫ్) అందించడంపై రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టీఏఎన్‌సీహెచ్‌ఈ) విశ్వవిద్యాలయాల నుంచి అభిప్రాయాలు కోరడానికి సమాయత్తమవుతోంది. రానున్న విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, స్వయం ప్రతిపత్తి కళాశాలలు, అనుబంధ కళాశాలల్లో 'ఎస్ఐఆర్ఎఫ్' అమలు చేయాలనే ఆలోచనలో ఉంది. ఇటీవల ఎస్ఐఆర్ఎఫ్ నిపుణుల బృందంతో జాతీయ స్థాయిలో కార్యశాల చెన్నై నగరంలో జరిగింది. విద్యా సంస్థల నుంచి అందిన డేటా ధ్రువీకరణతో పాటు నిపుణులు పలు సూచనలు అందించారు. డేటాను అందరికీ తెలిసేలా బహిరంగం చేయాలని, అప్పుడే విద్యార్థులకు కావలసిన కోర్సులను ఎంపిక చేసుకునే వీలుంటుందని ఎస్ఐఆర్ఎఫ్ నిపుణులు కోరినట్టు ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఎంపీ విజయకుమార్ పేర్కొన్నారు.

స్టార్టప్‌లకు ఉపయోగకరంగా..

విద్యాపరమైన ఇన్‌పుట్, విద్యార్థుల పనితీరు, పరిశోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల మద్దతు, సామాజిక న్యాయం వంటి వాటిల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిగణనలోకి తీసుకుని ఎస్ఐఆర్ఎఫ్ ర్యాంకులను ప్రకటిస్తుందని ఆయన వివరించారు. ప్రతి పారామీటర్‌కు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేశారని, తుది డ్రాఫ్టు నవంబరు నాటికి సిద్ధంగా ఉంటుందని, జనవరి నుంచి ఫిబ్రవరి వరకు సంస్థల నుంచి డేటా కోరే ముందు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలు, వాటాదారుల నుంచి అభిప్రాయాల్ని కూడా తీసుకుంటామని విజయకుమార్ చెప్పారు. 'ఎన్ఐఆర్ఎఫ్' నుంచి అందే నిధులతో నడిచే ఐఐటీలు, ఎన్ఐటీల్లాంటి విద్యా సంస్థలు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నట్లు రాష్ట్రంలోని వర్సిటీలు, కళాశాలలు అపోహలో ఉన్నాయి. విద్యార్థుల పనితీరు సహా ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు, ఉపాధి పొందుతున్న గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు ప్రారంభించిన స్టార్టప్‌లకు ఎస్ఐఆర్ఎఫ్ ఉపయోగకరంగా ఉండనుంది.

వెయిటేజీ కల్పించాలని డిమాండు

వసౌలిక సదుపాయాలు, పరిశోధన, విద్యార్థుల సాయం తదితర ఒక్కొక్క దానికి పది శాతం వెయిటేజీ ఉంటుంది. మద్రాస్ వర్సిటీలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులు గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు లాంటి కోర్సులకు ఎక్కువ వెయిటేజీ ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ క్రమంలో ఐక్యరాజ్య సమితి స్థిరత్వ అభివృద్ధి లక్ష్యాలను (యునైటెడ్ నేషన్స్ సస్టెయినబులిటీ డెవలప్‌మెంట్ గోల్స్) సాధించేందుకు వీలుగా ఉండాలని కొన్ని కళాశాలలు డిమాండు చేస్తున్నాయి. పూర్వ విద్యార్థులు, నియామక సంస్థల అభిప్రాయాలకు కూడా వెయిటేజీ ఇవ్వాలని కొన్ని విద్యా సంస్థలు కోరుతున్నాయి.

ఇళ్ల పట్టాల్లో తప్పులు సరిచేయండి

పంచాయతీ అధ్యక్షుడి వినూత్న నిరసన

చేతులు లేని చొక్కా ధరించి ప్రజలతో మాట్లాడుతున్న అన్వరుసు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్ పంచాయతీ యూనియన్ అరుంగుండ్రం పంచాయతీలో అరుంగుండ్రం, మన్నవిలివేడు సహా 3 రెవెన్యూ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో సుమారు 600 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇందులో 400 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు లేవు. మిగతావారి ఇళ్ల పట్టాల్లో సర్వే నెంబర్లు, లబ్ధిదారుల పేర్లు, పంచాయతీ పేర్లు తప్పుగా ఉన్నాయి. పంచాయతీ అధ్యక్షుడు ఎన్నికైన నాటినుంచి పట్టాల్లో తప్పులు సరిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ శాఖ అధికారి, తహసీల్దారుకు అనేకసార్లు వినతులు సమర్పించారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇందుకు నిరసనగా ఉన్నతాధికారులకు విషయం తెలిసేలా పంచాయతీ అధ్యక్షుడు అన్వరుసు చేతులు లేని చొక్కా ధరించి విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ముందుకొచ్చి పట్టాల్లోని తప్పులు సరి చేసే వరకు తాను ఇలానే చేతులు లేని చొక్కాల్ని ధరించి నిరసన తెలియజేస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో పంచాయతీ ఉద్యోగులు, వార్డు కౌన్సిలర్లు కూడా ఇలాంటి దుస్తులే ధరిస్తారని పేర్కొన్నారు.

భవనాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి

పెరియార్ నగర్ గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: సీఎండీఏ తరఫున ఉత్తర చెన్నై అభివృద్ధి ప్రాజెక్టు కింద కొళత్తూర్‌లో నిర్మించిన భవనాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. పెరియార్ నగర్‌లో రూ.5.24 కోట్లతో పునరుద్ధరించిన పెరియార్ నగర్ గ్రంథాలయం, ముదల్వర్ పడిప్పగం, రూ.3.86 కోట్లతో నిర్మించిన పెరియమేడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం భవనాలను శుక్రవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. పెరియార్ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో రూ.68 లక్షల వ్యయంతో కే-పెరవళ్లూర్ ఔట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొళత్తూర్ పోలీస్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, జగన్నాథన్ వీధిలో నిర్మిస్తున్న రక్తశుద్ధి కేంద్రం, పునరావాస కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. వెంట మంత్రి పి.కె.శేఖర్‌బాబు, జీసీసీ మేయర్ ప్రియ, ఎంపీలు కళానిధి వీరసామి, గిరిరాజన్, ఎమ్మెల్యేలు వెట్రి యళగన్, తాయగం కవి, జోసెఫ్ సామువేల్, గృహనిర్మాణం, పట్టణాభివృద్ధిశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి కాకర్ల ఉష, సీఎండీఏ సభ్యత్వ కార్యదర్శి ప్రకాశ్, జీసీసీ కమిషనర్ కుమరగురుభరన్ తదితరులు ఉన్నారు.

18న పీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం

సైదాపేట, న్యూస్‌టుడే: పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ నేతృత్వంలో వన్నియర్ సంఘ జిల్లా కార్యదర్శుల సమావేశం 18వ తేదీ జరగనున్నట్లు సమాచారం. ముందుగా 15వ తేదీ రామదాస్ నేతృత్వంలో న్యాయవాదుల సామాజిక న్యాయ పేరవై రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగనుంది. అలాగే 19న పీఎంకే యువజన విభాగ రాష్ట్ర, జిల్లా, నగర, యూనియన్, మున్సిపాలిటీ నిర్వాహకుల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశాల్లో తదుపరి చర్యలు, అన్బుమణి వ్యవహారం, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఏర్పాటు తదితర పలు విషయాల గురించి రామదాస్ చర్చించనున్నారు. ఎన్నికల పనులను సీనియర్ నేతలకు అప్పగించాలని రామదాస్ నిర్ణయించినట్లు సమాచారం.

విశాల్ కేసు నుంచి తప్పుకొన్న న్యాయమూర్తి

జస్టిస్ జయచంద్రన్

ప్యారిస్, న్యూస్‌టుడే: సినీ నటుడు విశాల్ కేసు విచారణ నుంచి న్యాయమూర్తి జస్టిస్ జయచంద్రన్ తప్పుకున్నారు. లైకా సంస్థకు ఇవ్వాల్సిన రూ.21 కోట్ల అప్పును 30శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని కోర్టు జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ నటుడు విశాల్ దాఖలు చేసిన అప్పీల్ న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ ధర్మాసనంలో శుక్రవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఈ కేసు నుంచి ఇదివరకే విచారించామని, కేసులో కొన్ని వ్యాజ్యాలు చేసినట్లు జస్టిస్ జయచంద్రన్ తెలిపారు. అనంతరం కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నానని, మరో ధర్మాసనంలో విచారణకు జాబితా చేయాలని రిజిస్ట్రేషన్ శాఖకు ఉత్తర్వులు ఇచ్చారు.

బస్సు షెల్టర్ నిర్మాణ ఖర్చు రూ.10 లక్షలు

తిరుముల్లైవాయల్‌లో చర్చనీయాంశం

బస్సు షెల్టర్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై ఆవడి సమీపంలోని తిరుముల్లైవాయల్ గణపతినగర్‌లో నిర్మించిన బస్సు షెల్టర్‌కు రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఇనుప స్తంభాలు, టిన్‌షీట్లు, టైల్స్ మొత్తానికి ఏవిధంగా లెక్కించినా అంత కాదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుముల్లైవాయల్‌లోని సోళంబేడు ప్రధాన రహదారిలో గణపతినగర్ బస్టాప్ ఉంది. ఇక్కడ ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల కింద రూ.10 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఈ నెల 12వ తేదీ మంత్రి నాజర్ ప్రారంభించారు. ఎలాంటి ఆధునిక సౌకర్యాలు లేకుండా 300-400 అడుగులకు తక్కువగా ఉన్న షెల్టర్‌కి రూ.10 లక్షలు ఏలా ఖర్చవుతుందని పలువురు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా తిరువళ్లువరు జిల్లా యంత్రాంగం తరఫున అధికారిక సామాజిక మాధ్యమాల పేజీలు, వార్తాపత్రికలలో రూ.10 లక్షలతో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభిస్తున్నట్టు ప్రకటించడం వివాదాస్పదమైంది.

ఇనుప కంచెలో చిక్కుకున్న చిరుత సురక్షితం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా పందలూర్ అటవీ సర్కిల్ ఇనుప వంతెన ప్రాంతంలో ఉన్న తేయాకు తోటలో ఓ చిరుత ఇనుప కంచెలో చిక్కుకున్నట్లు గురువారం అటవీశాఖ వారికి సమాచారం అందింది. సర్కిల్ అధికారి సంజీవి నేతృత్వంలోని సిబ్బంది అక్కడకు చేరుకొని పరిశీలించి ఉన్నతాధికారులకు సూచన మేరకు ముదుమలై పులుల అభయారణ్య వెటర్నరీ వైద్యులు రాజేష్‌కుమార్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని రప్పించారు. వైద్య బృందం మత్తు ఇంజక్షన్ చేసి చిరుతను రక్షించి బోనులో ముదుమలై అభయారణ్యానికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తున్నారు.

బిహార్ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు

సైదాపేట, న్యూస్‌టుడే: ఎవరు ముఖ్యమంత్రి కాకూడదు అనే దానిపై బిహార్ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని తమిళనాడు భాజపా అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... బిహార్ ఎన్నికల ఫలితాలు భారత ప్రజాస్వామ్యానికి దక్కిన అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఎవరు ముఖ్యమంత్రి కావాలనే దాని కంటే ఎవరు కాకూడదో తీర్మానించి బిహార్ ప్రజలు ఎన్డీయేకి ఓట్లు వేశారని చెప్పారు. నరేంద్ర మోదీ స్వర్ణయుగం బిహార్ ప్రజలకు అవసరమని ఈ ఎన్నికల విజయం తెలుపుతుందని పేర్కొన్నారు. అసత్య హామీలు, ఆరోపణలు, ప్రచారాలతో ప్రజలను మోసగించలేమని ఈ ఎన్నికలతో తెలిసొచ్చిందని తెలిపారు.

భాజపా కుట్ర రాష్ట్రంలో పనిచేయదు: కోవి చెళియన్

ఆర్కేనగర్: బిహార్ ఎన్నికల్లో భాజపా చేసిన కుట్ర రాష్ట్ర ఎన్నికల్లో పనిచేయదని ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ పేర్కొన్నారు. తంజావూర్ జిల్లా కుంభకోణంలోని ఎయిడెడ్ మహోన్నత పాఠశాల ప్రాంగణంలో 12 పాఠశాలలకు చెందిన 1,874మంది విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం మంత్రి ఉచిత సైకిళ్లు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బిహార్‌లో ఎన్నికలు సరిగ్గా జరిగుంటే ఇండియా కూటమి విజయం సాధించి ఉండేదన్నారు. బిహార్ ఎన్నికల్లో 'ఎస్ఐఆర్' కుట్ర రాష్ట్రంలో పనిచేయదన్నారు.

దర్శకుడు శంకర్, నటుడు శరత్‌కుమార్ ఇళ్లకు బాంబు బెదిరింపులు

ప్యారిస్, న్యూస్‌టుడే: దర్శకుడు శంకర్, నటుడు శరత్‌కుమార్ ఇళ్లకు బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. చెన్నైలో నివాసం ఉంటున్న సినీ నటుడు శరత్‌కుమార్, దర్శకుడు శంకర్, డ్యాన్స్ మాస్టర్లు కళ, బృంద తదితరుల నివాసాల్లో బాంబు పెట్టినట్లు డీజీపీ కార్యాలయానికి ఈ-మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన బాంబు స్క్వాడ్ ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోవై కలెక్టరు కార్యాలయానికి...

కోయంబత్తూరు: కోయంబత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శుక్రవారం ఈ-మెయిల్ ద్వారా తొమ్మిదోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన బాంబ్ స్క్వాడ్ కలెక్టరేట్‌లో తనిఖీలు చేపట్టింది. ఎటువంటి పేలుడు వస్తువులు లభించలేదు.

కొనసాగుతున్న సీబీఐ దర్యాప్తు

దర్యాప్తునకు హాజరయ్యేందుకు వచ్చిన క్షతగాత్రులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాటలో గాయాల పాలైన వారిని నాలుగు రోజులుగా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం ఏడుగురు క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించారు. తొక్కిసలాట సమయంలో ఏం జరిగిందో తెలుసుకున్నారు. కరూర్ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు 80 మంది సీబీఐ దర్యాప్తునకు హాజరైనట్లు అధికారులు చెబుతున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుముల్లైవాయల్ ప్రాంతంలో సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా కాక్కాళూరులోని సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనుండటంతో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాక్కళూరు సిప్కాట్, కాక్కళూరు, పుల్లరంబాక్కం, పూండి, చెవ్వాపేట, రామాపురం, ఒదప్పై, తన్నీర్‌కుళం, ఈక్కాడు, ఒదిక్కాడు, తలకంజేరి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదు.

18న కాంచీపురంలో...

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీప ఓరిగై విద్యుత్తు ఉప కేంద్రంలో 18వ తేదీ మాసాంతర మరమ్మతులు చేపట్టనున్న కారణంగా ఆరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓరిగై, ఓరిగై పారిశ్రామికవాడ, అన్నా చేనేత కార్మికుల కాలనీ, నగరంలోని వల్లల్ పచ్చయప్పన్ వీధి, కీర మండపం, రంగసామి కొలను ప్రాంతం, కామరాజర్ వీధి, మేట్టు వీధి, గాంధీ రోడ్డు, మామల్లన్ నగర్, చిన్న కాంచీపురం, పెరియార్ నగర్, నగర శివారు ప్రాంతాలైన తేనంబాక్కం, ముత్యాల పేట, కలకాటూర్ ప్రాంతం, తిరుక్కాళిమేడు, సేక్కుపేట తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

పరాశక్తి అమ్మవారి రథం ట్రయల్ రన్

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మహా దీపోత్సవాలు ఈ నెల 21వ తేదీ ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కోసం పలు వసతులు కల్పిస్తున్నారు. అలాగే ఆలయంలో ఉన్న పంచ రథాలకు మరమ్మతు పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. ఇందులో పరాశక్తి అమ్మవారి రథాన్ని రూ.70 లక్షల వ్యయంతో పునరుద్ధరిచారు. ఈ రథాన్ని శుక్రవారం ప్రయోగాత్మకంగా మాడ వీధుల్లో నడిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తంజావూర్‌లో ఎన్టీకే జల మహానాడు నేడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా తిరువైయారు వద్ద పూదలూర్‌లో మహారాజు కరికాలన్ నిర్మించిన కల్లనై ప్రాంతంలో శనివారం సాయంత్రం జల మహానాడు నిర్వహించనున్నట్లు నామ్ తమిళర్ కట్చి(ఎన్టీకే) తెలిపింది. వేదిక ప్రవేశమార్గంలో కరికాలన్, విడుదలై పులిగల్ కట్చి అధ్యక్షుడు ప్రభాకరన్, సీమాన్, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు నమ్మాళ్వార్ ఫొటోలతో కూడిన బ్యానర్లను ఏర్పాటు చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ పరిచయం చేయనున్నారు.

ఎమ్మెల్యేను గూండాచట్టం కింద అరెస్టు చేయాలి

డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు

ప్యారిస్, న్యూస్‌టుడే: సేలం వెస్ట్ పీఎంకే ఎమ్మెల్యే అరుళ్‌ను గూండా చట్టం కింద అరెస్టు చేయాలని పీఎంకే అన్బుమణి తరఫు లాయరు బాలు శుక్రవారం డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తమ వర్గీయులు ఏడుగురిని అరెస్టు చేశారని, అరుళ్‌పై ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. అధికార పార్టీతో సన్నిహితంగా ఉండడంతో జీకే మణి, అరుళ్ శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అరెస్టు చేసిన తమ మద్దతుదారులపై గూండాచట్టం నమోదు చేసేందుకు రూ.10 లక్షలు ఇచ్చినట్లు సమాచారం వెలువడిందన్నారు. పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేయాలని, పక్షపాతం ఉంటే ఆందోళన చేస్తామన్నారు. పీఎంకేలో 99 శాతం మంది సభ్యులు అన్బుమణి వైపు ఉన్నారని, అరుళ్ పోలీసు భద్రతను ఉపయోగించుకొని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని చెప్పారు.

'ఎస్ఐఆర్' ప్రక్రియపై వాగ్వాదం

డీఎంకే వర్గీయులతో వాగ్వాదం చేస్తున్న మాజీ మంత్రి రమణ

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) పత్రాలు నింపుతుండగా డీఎంకే, అన్నాడీఎంకే వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగింది. పళ్లిపట్టు శోళింగర్ రోడ్డులో శుక్రవారం డీఎంకే పట్టణ కార్యదర్శి సి.జె. సెంథిల్‌కుమార్, మరికొందరు 'సర్' పత్రాలు పూర్తి చేస్తుండగా అటువైపు కారులో వచ్చిన మాజీ మంత్రి బి.వి.రమణ, మాజీ ఎంపీ విజయకుమార్, పంచాయతీ మాజీ అధ్యక్షుడు కృష్ణమనాయుడు చూశారు. ఏం చేస్తున్నారు, ఇలా చేయమని ఎవరు చెప్పారని మాజీ మంత్రి వారిని ప్రశ్నించారు. చదువులేని వారికి సహాయ పడుతున్నామని సెంథిల్‌కుమార్ సమాధానమిచ్చారు. 'సర్'పై మీ పార్టీ వ్యతిరేకంగా ఆందోళన చేస్తుంటే మరోవైపు మీరు సహాయపడుతున్నారా అని మాజీ మంత్రి ప్రశ్నించగా వారి మధ్య మాటామాటా పెరిగింది. ఈ విషయమై మాజీ మంత్రి పళ్లిపట్టు తహసీల్దారు భారతికి ఫిర్యాదు చేశారు. ఆమె అక్కడికి చేరుకుని డీఎంకే వర్గీయులను అక్కడి నుంచి వెళ్లిపొమ్మని చెప్పారు.

'సర్' ఫారం ఆన్‌లైన్‌లో పూరించవచ్చు

అర్చనా పట్నాయక్

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో పూర్తి చేయవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. ఆమె విడుదల చేసిన ప్రకటన మేరకు.. గతంలోని ముమ్మర సవరణ 2002/2005 ఓటర్ల జాబితాలో ఓటర్లు తమ వివరాలను సులభంగా వెతికేందుకు https:///www.voters.eci.gov.in/ అనే వెబ్‌సైట్ వెసులుబాటు కల్పించింది. హోమ్ పేజీలో "Search your name in the last SIR" అనే ఐచ్ఛికాన్ని ఎంచుకుని దానిలో రాష్ట్రం పేరు (తమిళనాడు) ఎంచుకోవాలి. తర్వాత తమిళనాడు ఓటరు సర్వీస్ పోర్టల్‌లో 'సెర్చ్ బై నేమ్' లేక 'సెర్చ్ బై ఈపీఐసీ నంబర్' ఐచ్ఛికాలను ఉపయోగించి తమ వివరాలను పొందవచ్చును. ఎన్యుమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేసే సౌలభ్యాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. https:///www.voters.eci.gov.in/ వెబ్‌సైట్‌లోకి ఓటర్లు తమ రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరు లేక ఓటరు గుర్తింపు కార్డు నంబరును ఉపయోగించి సైన్ ఇన్ చేసి 'ఫిల్ ఎన్యుమరేషన్ ఫారం' లింక్‌ను ఎన్నుకోవాలి. తర్వాత అక్కడ కోరిన వివరాలను పొందుపరచాలి. ఈ వెసులుబాటును ఓటరు జాబితా, ఆధార్ కార్డులో ఒకేలా పేరు ఉన్న ఓటర్లు మాత్రమే ఉపయోగించడానికి సాధ్యపడుతోంది.

నెహ్రూకు ఘన నివాళి

నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం ఘననివాళి అర్పించారు. గిండి కత్తిపారా జంక్షన్‌లోని నెహ్రూ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి మంత్రి సుబ్రమణియన్, ఎంపీ టీఆర్ బాలు, ఎమ్మెల్యేలు అసన్ మౌలానా, ఎస్.ఆర్.రాజ, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, తమిళ అభివృద్ధి, సమాచారశాఖ కార్యదర్శి(ఇన్‌ఛార్జి) అముదవల్లి, సమాచార ప్రజా సంబంధాలశాఖ సంచాలకులు వైద్యనాథన్, సమాచార ప్రజా సంబంధాలశాఖ అదనపు సంచాలకులు సెల్వరాజ్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ 'ఎక్స్' పేజీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. బాలల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వెల్లడించారు.

స్టాలిన్ రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏడోసారి డీఎంకే అధికారంలోకి వస్తుందని, రెండోసారి స్టాలిన్ ముఖ్యమంత్రి అవుతారని ఎంపీ ఈశ్వరసామి జోస్యం చెప్పారు. కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చి మున్సిపల్ బాలికల హయ్యర్ సెకండరీ పాఠశాలలో ప్లస్‌వన్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది. జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ అధ్యక్షతన ఎంపీ ఈశ్వరసామి పాల్గొని సైకిళ్లను అందజేశారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ... బిహార్ ఎన్నికల్లో భాజపా మోసానికి పాల్పడి విజయం సాధించిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో డీఎంకే ఏడోసారి విజయం సాధిస్తుందని, స్టాలిన్ రెండోసారి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు.

బోడి నియోజకవర్గంలో గెలవాలన్న కల నెరవేరదు: ఓపీఎస్

ప్యారిస్, న్యూస్‌టుడే: బోడి నియోజకవర్గాన్ని దక్కించుకోవాలన్న ముఖ్యమంత్రి స్టాలిన్ కల నెరవేరదని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం పేర్కొన్నారు. పెరియకుళం నుంచి చెన్నై వెళ్లేందుకు ఆయన శుక్రవారం మదురై విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పుడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని ముందుగానే తాను అంచనా వేసినట్లు తెలిపారు. మేకెదాటు ఆనకట్ట గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఈ విషయమై ఇదివరకే వివరణాత్మకంగా జవాబు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధ్యయనం చేయలేదన్నారు. బోడి నియోజకవర్గాన్ని దక్కించుకోవాలన్న ముఖ్యమంత్రి స్టాలిన్ కల నెరవేరదని పేర్కొన్నారు.

చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్ ఉప్పళం ప్రాంతంలో శుక్రవారం ఎయిర్‌ఫోర్స్ శిక్షణ విమానం కూలిన ఘటనలో ప్రాణాలతో బయటపడిన వారిని హెలికాప్టర్‌లో తరలిస్తున్న దృశ్యం.
వైద్యులతో మాట్లాడుతున్న పైలట్
– వేళచ్చేరి, న్యూస్‌టుడే

IN THE COURT OF THE PRL, CIVIL JUDGE(JUNIOR DIVISION) CHITTOOR,A.P
I.A.NO.126 OF 2020
O.S.NO.494 OF 2016
Between:
K. Narayana Mandadi and others ...Petitioners/Plaintiffs
And:
K.V. Doraswamy and others ... Respondents/Defendants
SUMMONS TO THE RESPONDENT NO.13 / DEFENDANT NO.13
13. CHANDRAMMA W/o RAMACHANDRA,
Chinna Perumal Kuppam Village, Perumalukuppam Post, Katpadi Taluq, Vellore, Tamil Nadu.
The above suit has been filed by the plaintiff for partition of the plaint schedule mentioned property and cancellation of regd. sale deed dt. 03.06.2016, on the file of Hon'ble Prl. Civil Judge (Junior Division), Chittoor and the above case is posted for dt. 01.12.2025 and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about 10.30 AM on 01.12.2025. Failing which the case will be decided by setting you as expartee.
V.JAYA KUMAR
Advocate,Chittoor,A.P

నెలాఖరులో ఈపీఎస్ పర్యటన పునఃప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి ఎన్నికల ప్రచార పర్యటన ఈ నెలాఖరులో పునఃప్రారంభం కానుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పళనిసామి 'మక్కలై కాప్పోం- తమిళగత్తై మీట్పోమ్' పేరుతో రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచార పర్యటన మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. ఐదు విడతలుగా జరిగిన పర్యటనలో 172 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. వర్షాలు, దీపావళి తదితర కారణాలతో పర్యటన నిలిచింది. ఈ నేపథ్యంలో మిగిలిన 62 నియోజకవర్గాల్లో ఈ నెలాఖరున పర్యటించనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన విడుదల కానుందని అన్నాడీఎంకే వర్గాలు తెలిపాయి.

కరూర్ తొక్కిసలాట కేసు

తిరుచ్చి కోర్టుకు పత్రాలు బదిలీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట కేసుకు సంబంధించిన పత్రాలు అందించే కేసు బదిలీ చేశారు. తొక్కిసలాట కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నుంచి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ చేపట్టింది. పత్రాలను సిట్ కరూర్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు-1కి అందజేసింది. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అధికారులు పత్రాలను తిరుచ్చి కోర్టులో అప్పగించారు. ఇకపై పత్రాలకు సంబంధించిన కేసు విచారణ తిరుచ్చి కోర్టు ద్వారా నిర్వహిస్తామని సీబీఐ వర్గాలు తెలిపాయి.

విద్యుదుత్పత్తికి అంతరాయం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీపం అత్తిపట్టులోని ఉత్తర చెన్నై థర్మల్ విద్యుత్తు కేంద్రంలో మొత్తం 3 గ్రిడ్లు ఉన్నాయి. 1200 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోంది. రెండో నెంబరు గ్రిడ్‌లో యాంత్రిక లోపం కారణంగా శుక్రవారం 1020 మెగావాట్ల ఉత్పాదనకు అంతరాయం కలిగిందని అధికారులు తెలిపారు.

కేళంబాక్కానికి 16వేల అడవి బాతులు రాక

చెరువులో తిరుగుతున్న బాతులు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా శివారు ప్రాంతమైన కేళంబాక్కం, నెమిలి ప్రాంతాల్లో ఉన్న జలవనరులకు 16 వేల అడవి బాతులు వలస వచ్చాయి. చెన్నై నగర శివారు, చెంగల్పట్టు జిల్లా శివారు ప్రాంతమైన పళ్లిక్కరణై చెరువుకు అధిక సంఖ్యలో విదేశీ పక్షులు వలస వస్తున్నాయి. అదేవిధంగా పాత మహాబలిపురం రోడ్డు, ఈస్ట్ కోస్ట్ రోడ్డు మధ్యలో ఉన్న కేళంబాక్కం, నెమిలి ప్రాంతాల్లోని జలవనరుల్లో నీరు పుష్కలంగా ఉండటంతో రకరకాల పక్షులు వలస వస్తున్నాయి. ప్రస్తుతం అటవీ ప్రాంతాల్లో సంచరించే అడవి బాతులు ఇక్కడికి వలస రావడంతో జలవనరులు కళకళలాడుతున్నాయి. ఆ మేరకు ఇప్పటివరకు 16 వేల అడవి బాతులు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ది నేచర్ ఫౌండేషన్‌కు చెందిన తిరునారాయణన్ మాట్లాడుతూ.. కేళంబాక్కం, నెమిలి ప్రాంతాల్లో ఉన్న ఉప్పు ఉత్పత్తి చేయని జలవనరుల్లో నీరు సమృద్ధిగా చేరడంతో ప్రస్తుతం పక్షులకు అవి స్థావరాలుగా మారాయని తెలిపారు. గత మూడేళ్లుగా ఇక్కడికి వలస వచ్చే పక్షులను పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ జాతులకు చెందిన 16 వేలకు పైగా అడవి బాతులు ఇక్కడికి వలస వచ్చాయని చెప్పారు. జనసంచారం, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉన్నప్పటికీ అడవి బాతులు ఈ ప్రాంతాన్నే బస చేయడానికి ఎంచుకుంటున్నాయని తెలిపారు.

ప్రపంచ కిక్ బాక్సింగ్ పోటీకి 11 మంది రాష్ట్ర క్రీడాకారులు ఎంపిక

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రపంచ కిక్ బాక్సింగ్ పోటీకి 11 మంది తమిళనాడు క్రీడాకారులు అర్హత సాధించారు. అబుదాబిలో ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు ప్రపంచ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ జరుగనుంది. ఇందుకు సంబంధించి అర్హత పోటీలు బెంగళూరు సీఎంఆర్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించారు. ఇందులో తమిళనాడుకు చెందిన 38 మందితో పాటు దేశవ్యాప్తంగా 260 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రానికి చెందిన 11మంది క్రీడాకారులు అర్హత సాధించారు.

EENADU Classifieds JOBS
త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీ వసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025, శనివారం), రేపు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

దర్శకనటుడు వి.శేఖర్ కన్నుమూత

వి.శేఖర్ (పాతచిత్రం)

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకనటుడు వి.శేఖర్(73) అనారోగ్యంతో కన్నుమూశారు. 'కాలం మారిపోచ్చు', 'విరలుకేత్త వీక్కం', 'వరవు ఎట్టనా సెలవు పత్తనా' తదితర పలు హాస్యభరిత, కుటుంబ నేపథ్యం కలిగిన చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాల్లో నటించారు. ఆరోగ్య సమస్యలతో పోరూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు.

ప్రతి సినిమాను తొలి చిత్రంగానే భావిస్తా

అర్జున్

చెన్నై: దినేశ్ లెచ్చుమణన్ దర్శకత్వంలో యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేశ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. సినిమా 21న విడుదల కానున్న నేపథ్యంలో పాత్రికేయుల సమావేశాన్ని చిత్రబృందం నిర్వహించింది. కార్యక్రమంలో నటుడు అర్జున్ మాట్లాడుతూ... ప్రతి చిత్రాన్ని తాను తొలి సినిమాగానే భావిస్తానని తెలిపారు. ఈ చిత్రంలో ప్రవీణ్, ఐశ్వర్య రాజేశ్ కూడా హీరోలేనని, అంతటి ప్రాధాన్యత వారి పాత్రలకూ ఉన్నాయని పేర్కొన్నారు. ఐశ్వర్య రాజేశ్ తండ్రి రాజేశ్‌తో తాను కొన్ని చిత్రాల్లో నటించానని, తనకు మంచి మిత్రుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో నటులు లోగు, అభిరామి, ఐశ్వర్య రాజేశ్, తంగదురై, ప్రియదర్శిని, దర్శకుడు దినేశ్ లెచ్చుమణన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అర్జున్, ఐశ్వర్య రాజేశ్ తదితరులు

మైడియర్ సిస్టర్ ఫస్ట్‌లుక్ విడుదల

చెన్నై: ప్రభు జయరామ్ దర్శకత్వంలో అరుళ్‌నిధి, మమతా మోహన్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మై డియర్ సిస్టర్'. అన్నాచెల్లెలు అనుబంధాన్ని చాటేలా రూపొందుతున్న ఈ చిత్రానికి నివాస్ ప్రసన్న సంగీతం అందించారు. చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు కూడా ముగింపు దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టరును చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది.

ఘనంగా బాలల దినోత్సవం

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోటలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు అక్కడి రక్త పరీక్షల కేంద్రానికి చెందిన మస్తాన్ పండ్లు, విద్యా సామగ్రి అందజేశారు. అంగన్‌వాడీ కేంద్ర సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఉపాధ్యాయురాలు బేబి తదితరులు పాల్గొన్నారు. ● **వేలూరు:** వేలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందచేశారు.

చెరకు రైతుల సమస్యలు పరిష్కరించండి

రెడ్‌హిల్స్: ఎండిపోయిన చెరకు గడలను చూపుతున్న రైతులు

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సహకార చక్కెర పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ రైతులు చెరకు తీసుకురావడాన్ని అడ్డుకోవాలని చెరకు రైతులు నిరసన తెలిపారు. తిరుత్తణి సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సబ్ కలెక్టర్ కనిమొళి అధ్యక్షతన రైతు సమస్యల పరిష్కార సమావేశం జరిగింది. అధిక సంఖ్యలో చెరకు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఏజెంట్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి భారీగా చెరకు పరిశ్రమకు వస్తున్నట్లు ఆరోపించారు. కోత కోసి నాలుగు రోజులైనా గడలను తీసుకెళ్లడానికి పరిశ్రమ వాహనాలు రాలేదని, దీంతో చెరకు ఎండిపోయి బరువు తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సరిహద్దు ప్రాంతాలలో నిఘా ఉంచి ఆంధ్రా చెరకు పరిశ్రమకు రాకుండా అడ్డుకుంటామని సబ్-కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఎండిపోతున్న గడలు

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలోని చక్కెర పరిశ్రమలో ఈ ఏడాది 2501 మంది రైతులు 7505 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన 2 లక్షల టన్నుల చెరకును క్రషింగ్ చేయడానికి నిర్ణయించారు. దీంతో జిల్లాలోని రైతులు కోత కోశారు. పరిశ్రమలో క్రషింగ్ ప్రక్రియ ఆలస్యం కావడంతో కోత కోసిన చెరకు పొలాల్లో ఎండిపోతోంది. ప్రధానంగా ఆర్కాడు, చిన్నతక్కాడు తదితర ప్రాంతాల్లో కోత కోసిన సుమారు 200 టన్నుల చెరకు గడలు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో తీవ్రంగా నష్టపోయిన తమకు ప్రభుత్వం పరిహారం అందజేయాలని రైతులు కోరుతున్నారు.

వీధి శునకాలకు యాంటీ రేబిస్ టీకాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు మున్సిపాలిటీలో శునకాల బెడద అధికమైందని కలెక్టర్ ప్రతాప్‌కు ఫిర్యాదులందాయి. ఈయన ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ దామోదరన్ నేతృత్వంలో సిబ్బంది 3,513 శునకాలు ఉన్నట్లు లెక్కించారు. ఇందులో 698 శునకాలకు శుక్రవారం యాంటీ రేబిస్ టీకాలు వేశారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

సైకిళ్లు అందుకున్న విద్యార్థులతో సభాపతి అప్పావు, కలెక్టర్ సుకుమార్ తదితరులు

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ శుక్రవారం పాఠశాల విద్యాశాఖ తరఫున విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కారైక్కుడి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. తిరునెల్వేలి జిల్లా పణగుడి త్రిపుర సుందరి ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో శాసన సభాపతి అప్పావు, జిల్లా కలెక్టర్ సుకుమార్ పాల్గొని జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్ పురపాలక బాలికల మహోన్నత పాఠశాలలో మంత్రి టీఎం అన్బరసన్ విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ టీఆర్ బాలు, ఎమ్మెల్యే కె.సెల్వపెరుంతగై తదితరులు పాల్గొన్నారు. – శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే

ప్రపంచ కప్ విజయం తర్వాత మొదటిసారిగా గురువారం చెన్నైకి విచ్చేసిన భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ సత్యభామ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. కులపతి మరియాజీనా జాన్సన్, ఛైర్మన్ డాక్టర్ మేరీ జాన్సన్‌ను ఆమెకు స్వాగతం పలికి ముచ్చటించారు. అనంతరం బ్యాట్‌పై ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. – సైదాపేట, న్యూస్‌టుడే

వాగ్గేయకారులు చిరస్మరణీయులు

విజేతలతో ముఖ్య అతిథి, నిర్వాహకులు

సైదాపేట, న్యూస్‌టుడే: కర్ణాటక సంగీతాన్ని తమ రచనలతో సుసంపన్నం చేసిన వాగ్గేయకారులు చిరస్మరణీయులని 'ఐ సాఫ్ట్ టెక్నాలజీస్' సంస్థ డైరెక్టర్ చిత్రా ప్రొఫెసర్ అభివర్ణించారు. ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నుంచి చెన్నై ఆళ్వార్‌పేటలోని యతిరాజ కల్యాణ నిలయంలో నిర్వహిస్తున్న వాగ్గేయకారుల సంస్మరణ దినోత్సవం శుక్రవారంతో ముగిసింది. చిత్రా ప్రొఫెసర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిసెంబర్ సంగీత ఉత్సవ సందర్భంగా నిర్వహించిన సంగీత పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ముందుగా తిల్లైస్థానం సోదరీమణులు వర్షిణి, వర్ధిని, చివరిగా విదూషి డాక్టర్ బృందా మాణిక్యవాసగం గాత్ర కచేరి అలరించింది. సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఆర్.రాధాకృష్ణన్ గాయనీమణులను సత్కరించారు. శుక్రవారం కార్యక్రమానికి హాలు సమర్పకులుగా నారాయణ గురవయ్య శెట్టి ఎస్టేట్ అండ్ ఛారిటీస్, చవల రంగయ్య శెట్టి ఛారిటీస్ వ్యవహరించాయి.

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ జయకుమార్

విద్యుదాఘాతంతో మహిళ మృతి

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పుళల్ సమీపం కల్‌పాళ్యానికి చెందిన గోవిందమ్మాళ్(58) శుక్రవారం వాషింగ్ మెషిన్‌లో దుస్తులు వేసి స్విచ్ వేసింది. విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. పుళల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా కూలీ...

వేలూరు: వేలూరు జిల్లా వేలూరు సమీపంలోని కరిగిరి సుల్తాన్ నగర్‌కు చెందిన శివగామి(48) కూలీ. ఈమె గురువారం రాత్రి పని నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరింది. మార్గమధ్యలో రోడ్డు పక్కన వాహనాన్ని ఆపింది. అప్పుడు వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ కారు శివగామి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివగామిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందింది. ఘటనపై బ్రహ్మపురం పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఢీకొని జానపద కళాకారుడు...

ట్రిప్లికేన్: అరియలూరు జిల్లా వారణాసి సమీపం మల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసన్ (68) జానపద కళాకారుడు. ఈయన శుక్రవారం మధ్యాహ్నం అరియలూరు వెళ్లేందుకు వారణాసి వచ్చారు. అక్కడ తంజావూరు నుంచి అరియలూరు వెళ్తున్న బస్సు ఎక్కడానికి పరుగులు తీశారు. ఈ క్రమంలో బస్సు ఢీకొనడంతో శ్రీనివాసన్ అక్కడికక్కడే మృతిచెందారు. ఆ సమయంలో అటుగా వచ్చిన మంత్రి ఎస్.ఎస్.శివశంకర్ ఘటనా స్థలిని పరిశీలించారు. పోలీసులు శ్రీనివాసన్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు పక్కన ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

● తప్పిన ప్రమాదం

ఊత్తుకోట, న్యూస్‌టుడే: చెన్నై ఆళ్వార్‌పేటకు చెందిన భరత్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో తిరువళ్లూరు జిల్లా దొంబరంబేడులోని కాళభైరవుని ఆలయానికి గురువారం రాత్రి బయలుదేరారు. ఊత్తుకోట సమీపం అంబేడ్కర్‌నగర్ వద్ద వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుడిసె ఇంట్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న వ్యవసాయ కూలీ ముత్తు దంపతులు ప్రాణాలతో బయటపడ్డారు. కారులో ఉన్నవారికి సురక్షితంగా బయటపడ్డారు. ఊత్తుకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో పులి కళేబరం లభ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కోత్తగిరి సమీపంలో ఉన్న సోలూర్‌మట్టం నుంచి 12 కి.మీ దూరంలో కడపోలై ఉంది. రంగసామి కొండకు వెళ్లే ఈ అటవీ మార్గం సమీపంలోని ఓ ప్రైవేట్ తేయాకు తోటలో ఇటీవల కొత్తగా సుమారు 20 అడుగుల లోతు బావి తవ్వారు. ఈ క్రమంలో బావిలోంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు అటవీ శాఖవారికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకొని పరిశీలించి బావిలో కుళ్లిన స్థితిలో ఉన్న పులి కళేబరాన్ని వెలికితీసి దర్యాప్తు జరుపుతున్నారు.

తల్లిని హత్య చేసిన కుమారుడి అరెస్టు

రాజలక్ష్మి (పాతచిత్రం), నిందితుడు విజయ్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా బన్రుట్టి షేక్కిలార్ వీధికి చెందిన రాజలక్ష్మి(55) భర్త వేలుసామి అలియాస్ డేవిడ్ సుమారు 10ఏళ్ల క్రితం మృతి చెందాడు. తరువాత రాజలక్ష్మి బన్రుట్టి బస్టాండ్ ఎదుట ఎలక్ట్రికల్ దుకాణం నిర్వహించింది. ఈమెకు కుమారులు విజయ్(28), మానసిక దివ్యాంగుడైన శ్రీరామ్(25) ఉన్నారు. బీఎస్సీ చదువుతున్న విజయ్ చదువు మధ్యలో ఆపేసి మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతున్నాడు. మద్యం తాగడానికి డబ్బులు అడుగుతూ తల్లితో గొడవపడేవాడు. కుమారుడి వేధింపులు తాళలేక రాజలక్ష్మి వేలూర్‌లోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో విజయ్ ఈనెల 12వ తేదీ వేలూర్ వెళ్లి తల్లిని బన్రుట్టికి తీసుకొచ్చాడు. 13వ తేదీ రాత్రి మద్యం తాగడానికి డబ్బులు అడిగాడు. ఆమె ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన విజయ్ వంట గదిలో ఉన్న మైక్రో ఓవెన్‌తో పలుమార్లు ఆమె తలపై కొట్టాడు. దీంతో రాజలక్ష్మి తల పగిలి అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి విజయ్‌ను అరెస్టు చేశారు.

భార్యను హత్య చేయించిన అన్నాడీఎంకే నేత...

మహేశ్వరి (పాతచిత్రం), నిందితుడు కవి శరవణకుమార్

ట్రిప్లికేన్: కోయంబత్తూరు జిల్లా తడాగం సమీపం పన్నీర్‌మడై పంచాయతీ మాజీ అధ్యక్షుడు, అన్నాడీఎంకే మాజీ కౌన్సిలర్ కవి శరవణకుమార్, మహేశ్వరి(47) దంపతులు. వీరి వద్ద సురేశ్ అనే వ్యక్తి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా అక్టోబర్ 28వ తేదీ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహేశ్వరిని కారు డ్రైవర్ సురేశ్ కత్తితో పొడిచి చంపేశాడు. తర్వాత కవి శరవణకుమార్ ఫిర్యాదు మేరకు తడాగం పోలీసులు సురేశ్‌ను అరెస్టు చేశారు. దర్యాప్తులో.. కవి శరవణకుమార్‌కు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని, అందుకు తానే కారణమని మహేశ్వరి తిట్టడంతోనే హత్య చేశానని సురేశ్ వాంగ్మూలం ఇచ్చాడు. తర్వాత సురేశ్‌ను కోర్టులో హాజరుపరిచి కోయంబత్తూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో సురేశ్ మాటలపై నమ్మకం కలగకపోవడంతో పోలీసులు సురేశ్‌ను కస్టడీకి తీసుకొని విచారించారు. కవి శరవణకుమార్‌కు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని, దీంతో భార్యాభర్తల మధ్య ఏడాది నుంచి గొడవలు జరుగుతున్నాయని, మహేశ్వరిని విడాకులు అడిగితే ఇవ్వకపోవడంతో భర్త తనతో హత్య చేయించినట్లు అంగీకరించాడు. ఆ మేరకు కవి శరవణకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నగల చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళలు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం పెరియకుప్పం కామరాజపురానికి చెందిన మహేశ్వరి ఇంట్లో ఈనెల 1వ తేదీ 11 సవర్ల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి తిరువేలంగాడుకు చెందిన సరిత, జమున అనే మహిళలను గురువారం రాత్రి అరెస్టు చేశారు. వారి నుంచి 9 సవర్ల నగలను స్వాధీనం చేసుకున్నారు.

నగదు మోసం కేసులో నగల దుకాణం యజమాని...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా వానియంబాడి పట్టణానికి చెందిన సెంథిల్‌కుమార్ నగల దుకాణం నడుపుతున్నాడు. బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో బంగారంపై పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలను ఇస్తానని ఆకర్షణీయ ప్రకటన చేశాడు. నమ్మిన కొందరు పెట్టుబడి పెట్టారు. సుమారు రూ.కోటి వసూలు చేసిన సెంథిల్ కుమార్ అదృశ్యమయ్యాడు. బాధితులు వాణియంబాడి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న సెంథిల్ కుమార్ కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెన్నై సైదాపేటలో ఉన్నట్లు గుర్తించి అక్కడకు వెళ్లి అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి వానియంబాడి సబ్ జైలుకు తరలించారు.

హోటల్ యజమానిపై దాడి చేసిన వ్యక్తి...

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం పాలవాక్కానికి చెందిన కరీముల్లా హోటల్ నిర్వహిస్తున్నారు. మదర్ థెరిస్సా నగర్‌కు చెందిన ఇసాక్ అనే వ్యక్తి శుక్రవారం హోటల్‌లో బిర్యానీ తిని డబ్బులు ఇవ్వలేదు. అడిగిన కరీముల్లాపై ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం కరీముల్లా ఊత్తుకోట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై శేఖర్ నిందితుడిని అరెస్టు చేశారు.

లంచం తీసుకున్న సబ్ రిజిస్ట్రార్...

రేవతి

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లా తాంబరం సమీపం నెడుంగుండ్రం ప్రాంతానికి చెందిన ప్రవీణ్‌కుమార్ స్థానికంగా ఉన్న 2,400 చదరపు అడుగుల భూమిని రిజిస్టర్ చేయించడానికి తాంబరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీ దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సబ్ రిజిస్ట్రార్ రేవతి రూ.10 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రవీణ్‌కుమార్ మొదట రూ.2 లక్షలు ఇస్తానని చెప్పారు. అనంతరం చెన్నైలోని అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచనతో ప్రవీణ్‌కుమార్ రసాయనం పూసిన కరెన్సీ నోట్లను రేవతికి ఇస్తుండగా అక్కడే పొంచి ఉన్న అనిశా అధికారులు సబ్ రిజిస్ట్రార్‌ను అరెస్టు చేశారు. అదేవిధంగా ఆమెకు సహకరించిన దళారిని కూడా అరెస్టు చేసి చెంగల్పట్టు కోర్టులో హాజరుపరచి గురువారం రాత్రి రిమాండ్‌కు తరలించారు.

వీధి కుక్కను చంపిన టీ దుకాణదారుడు...

ప్యారిస్: చెన్నై మైలాపూర్‌కి చెందిన మోహన్ స్థానికంగా టీ దుకాణం నడుపుతున్నాడు. గురువారం సాయంత్రం అతని దుకాణానికి వచ్చిన ఓ వృద్ధుడిపై వీధి కుక్క దాడికి యత్నించింది. దీంతో వృద్ధుడు భయంతో పరుగులు తీశారు. అది చూసిన మోహన్ కర్రతో దారుణంగా శునకాన్ని కొట్టడంతో మృతిచెందింది. ఆ దృశ్యాలను అక్కడున్న వారు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి పోలీసులకి ఫిర్యాదు అందింది. పోలీసులు కేసు నమోదు చేసి మోహన్‌ను అరెస్టు చేశారు.

28 వరకు 'డీఎల్‌సీ' ప్రత్యేక శిబిరం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పింఛనుదారులు, కుటుంబ పింఛనుదారుల సౌకర్యార్థం ఈ నెల 28వ తేదీ వరకు ముఖ ప్రామాణిక డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల (డీఎల్‌సీ) జారీకి ప్రత్యేక శిబిరం ఐసీఎఫ్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు నమోదు చేసుకోని ఐసీఎఫ్ పింఛనుదారులు, కుటుంబ పింఛనుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ నెల 3వ తేదీ నుంచి సోమవారం-శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నారు. ఐసీఎఫ్ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్‌లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు. పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పీపీఓ) పుస్తకం కాపీ, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబరు, బ్యాంకు ఖతా పుస్తకం, పెన్షన్ అకౌంట్, రద్దు చేసిన చెక్కు చూపించాలి.

పోలీసులకు ప్రశంసాపత్రాలు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లాలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన 106 మంది పోలీసులకు జిల్లా ఎస్పీ జయకుమార్ శుక్రవారం తన కార్యాలయంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లాలో నేరాల నియంత్రణకు నెలవారీ సమావేశాన్ని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ జయకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఇన్‌స్పెక్టర్లు కదిరవన్, అంబేడ్కర్, భారతి, సెంథిల్ కుమార్, ఉదయకుమార్, శివప్రకాశం, భాస్కర్, నందకుమార్, రవిచంద్రన్, కవిత, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఆనందకుమార్, కవి అరసన్, ప్రసన్న, బాలమురుగన్, కానిస్టేబుళ్లతో కలిపి 108 మందిని సన్మానించి వారికి ప్రశంసాపత్రాలను ఎస్పీ అందజేశారు.

తిరుత్తణి ఆలయంలో వసతుల మెరుగుకు చర్యలు

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలోని ప్రసిద్ధ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ దురై రవిచంద్రన్ శుక్రవారం సందర్శించారు. భక్తులకు అదనపు సౌకర్యాలు కల్పించడానికి, ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం కనుగొనేందుకు పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. ఆయన వెంట ఆలయ సంయుక్త కమిషనర్ రమణి, దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ అనిత, డీఎస్పీ (ఇన్‌ఛార్జి) కందన్, ఆలయ ధర్మకర్త సురేష్‌బాబు తదితరులు ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

రూ.30 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

ప్యారిస్, న్యూస్‌టుడే: థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి శుక్రవారం తెల్లవారుజామున చెన్నై విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అప్పుడు ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ముగ్గురి వద్ద సోదా చేసి రూ.30 కోట్ల విలువైన హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురిని అరెస్టు చేశారు.

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్‌కి చెందిన పరందామన్(61) మందుల దుకాణంలో పనిచేసేవాడు. ఈయన ఇంటి ఎదుట 2022లో కుమరవేల్ అనే వ్యక్తి కారు నిలిపాడు. దీంతో పరందామన్ అతనితో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహించిన కుమరవేల్.. అతని బంధువులు అరుణగిరి, పళని, కల్పన, మలర్, సంగీతతో కలిసి దాడి చేయడంతో పరందామన్ మృతి చెందాడు. పుళల్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి పొన్నేరి కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణ శుక్రవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో కుమరవేల్, అరుణగిరికి జీవిత ఖైదుతో పాటు తలా రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శివకుమార్ తీర్పునిచ్చారు. పళని, కల్పన, మలర్, సంగీతను విడుదల చేశారు.

(c) eenadu

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (15 నవంబరు 2025, శనివారం), రేపు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మహాకాంతి బీజం.. మహాదివ్య తేజం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజ శుక్రవారం నిర్వహించారు. పార్వతీ, అన్నపూర్ణమ్మకు లక్ష కుంకుమార్చన, సాయంత్రం రుద్ర హోమం, రాత్రి జ్యోతిర్లింగార్చన, శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలను నేత్రపర్వంగా చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తరించారు.

పాల వ్యాన్ ఢీకొని ఇద్దరు దుర్మరణం 10లో..

నైపుణ్య సిద్ధిరస్తు.. ఉద్యోగ ప్రాప్తిరస్తు!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు నిరుద్యోగులకు వరంగా మారాయి. జిల్లాలో పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు అభ్యసించి.. సరైన ఉద్యోగం దొరక్క ఆర్థిక ఇబ్బందులు పడుతున్న యువత వేలాదిగా ఉన్నారు. వీరికి ఉపాధి కల్పించేందుకు సర్కారు నడుంకట్టింది. అభ్యర్థుల విద్యార్హతలకు తగ్గట్టు ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది.

మూణ్నెల్లలో 729 మందికి కొలువులు

నియోజకవర్గాల వారీగా.. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. త్రైమాసికాల వారీగా మేళాలు ఏర్పాటు చేస్తూ.. ప్రైవేటు సంస్థల్లో ఉపాధి కల్పిస్తున్నారు. తాజాగా ఆగస్టు నుంచి అక్టోబరు మధ్య 7 నియోజకవర్గాల్లో మేళాలు జరగ్గా.. 2,201 మంది హాజరయ్యారు. 729 మంది కొలువులు సాధించారు. రానున్న రోజుల్లో మరిన్ని మేళాలు నిర్వహిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు.

మూడు నెలల వివరాలిలా..



	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు
హాజరు	714	806	681
కొలువులు	256	294	179
మేళాలు	2	3	2

జబ్బులేనా.. డబ్బులూ ఉండాలి

- పీహెచ్‌సీల్లో కిట్ల కొరత.. రోగులపై భారం
- కొన్ని మందులు బయట కొనాల్సిందే..

పెదవేగి మండలం ఏడో మైలుకు చెందిన ఓ మహిళ తలనొప్పితో బాధపడుతూ గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికొచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యురాలు.. న్యాప్రోక్సిన్-500 ఎంజీ మాత్రలు పది రాసిచ్చారు. ఆ చీటి పట్టుకుని ఫార్మాసిస్టు వద్దకెళ్లగా.. ఈ మందు బిల్ల లేదని, బయట తీసుకోవాలని సూచించడం గమనార్హం

ఈనాడు- ఏలూరు; న్యూస్‌టుడే-ఆగిరిపల్లి, ఏలూరు గ్రామీణ, వేలేరుపాడు, టి.నరసాపురం, ద్వారకాతిరుమల

ప్రాథమిక వైద్య, ఆరోగ్య కేంద్రాలకొచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షల నుంచి ఔషధాల వరకు ప్రతిదీ ఉచితంగానే అందాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తదనుగుణంగా టెండర్లు పిలిచి మందులు, రసాయనాలు, కిట్లు పంపుతోంది. క్షేత్రస్థాయిలో ఇండెంట్లు పెట్టి వాటిని సేకరించే విషయంలో జాప్యం చోటుచేసుకొని.. రోగులకు కొన్ని మందులుండటం లేదు. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు నోచుకోవడం లేదు. వాటి కోసం ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. జిల్లాలోని పలు పీహెచ్‌సీల్లో 'ఈనాడు' బృందం నిర్వహించిన పరిశీలనతో విషయం వెలుగు చూసింది.

జిల్లా వివరాలిలా..	ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	పట్టణ ఆరోగ్య కేంద్రాలు:	సగటు రోజు ఓపీ:
	62	18	4500-5,000

పరిశీలన

ఇదీ పరిస్థితి

ఓపీ రాయించుకుంటున్న రోగులు

దెందులూరు: గాలాయగూడెం నుంచి నరాల వ్యాధులతో బాధపడుతూ పీహెచ్‌సీకి ఓ రోగి వచ్చారు. ఆయనకు రెండు రకాల మందులు, అరుకు సీసా రాశారు. మందు బిళ్లలిచ్చి మిగతా బయట కొనుక్కోవాలని చెప్పి సిబ్బంది పంపించేశారు.

ఆగిరిపల్లి: ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి చేసే హెచ్‌బీఎస్‌ఏజీ పరీక్ష ఆగిరిపల్లి ఆరోగ్య కేంద్రంలో చేయటం లేదు. దీని కోసం రోగులు ఆగిరిపల్లి నుంచి విజయవాడ జీజీహెచ్‌కు వెళుతున్నారు.

వేలేరుపాడు: స్థానిక పీహెచ్‌సీలో రక్త గాయాలు, చీము, బ్యాక్టీరియా తదితర ఇన్ఫెక్షన్ల నివారణకు టాగ్జిమ్ తదితర యాంటీబయాటిక్ మాత్రల్లేక రోగులు మందుల దుకాణాల్లో కొంటున్నారు. ఇది ఏజెన్సీ ప్రాంతం కావటంతో టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతూ వస్తారు. ఆ పరీక్షలు చేయటానికి రియోజెంట్స్ లేవు. దీంతో ప్రైవేటు ల్యాబ్‌కు వెళ్లి పరీక్షలు చేయించుకుంటున్నారు.

టి.నరసాపురం, బొర్రంపాలెం ఆరోగ్య కేంద్రాల్లో థైరాయిడ్ కిట్లు లేక ఆ పరీక్షలు చేయటం లేదు.

డీఎంహెచ్‌వో ఏమంటున్నారంటే: 'అన్ని పీహెచ్‌సీల్లో ఆయా కిట్లు అందుబాటులో ఉన్నాయి. పీహెచ్‌సీల వైద్యాధికారులతో మాట్లాడి ధ్రువీకరించుకుంటాం. రోగుల జేబుకు చిల్లు పడకుండా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిగేలా ప్రతి ఔషధం దొరికేలా చర్యలు తీసుకుంటాం' అని జిల్లా వైద్యాధికారిణి అమృతం తెలిపారు.

పంచారామాలను దర్శించొద్దామా!

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ పంచారామ క్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది. ఈ నెల 16న రాత్రి 8 గంటలకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి సెమీ, సూపర్ లగ్జరీ బస్సులు నడుపనుంది. సూపర్ లగ్జరీ ఛార్జీ రూ.1200, సెమీ లగ్జరీకి రూ.1100గా ధర నిర్ణయించారు. శబరిమల యాత్రకు గురుస్వాములు కోరిన విధంగా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారిణి ఎస్కే షబ్నం శుక్రవారం తెలిపారు. మరిన్ని వివరాలకు ఆర్టీసీ డిపోల్లో సంప్రదించాలని.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఏదైనా అర్థం ఐపోవాల్సిందే..

70 వీడియోలు రూపొందించి..

కృత్రిమ మేధతో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

గణపవరం, న్యూస్‌టుడే: 'ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి' అన్న మాటను అనుసరిస్తూ.. ఆచరిస్తున్నారాయన. 56 ఏళ్ల వయసులోనూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. విద్యార్థులకు వినూత్నంగా బోధిస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. ఆయనే.. గణపవరం మండలం జల్లికొమ్మర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గాదిరాజు వెంకట నరసింహరాజు.

పాఠాల వీడియోలు టీవీ ద్వారా విద్యార్థులకు వివరిస్తున్న వెంకట నరసింహరాజు

1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు అర్థమయ్యేలా చాట్ జీపీటీ, ఇమేజ్ ప్రాంప్ట్, మీటా ఏఐ సహకారంతో.. తెలుగు, ఆంగ్లం, సైన్సు పాఠ్యాంశాలను సంబంధించి సుమారు 70కి పైగా వీడియోలు రూపొందించారు. వాటిని స్మార్ట్ టీవీలో ప్రదర్శిస్తూ.. పిల్లలు సులభంగా నేర్చుకునేలా బోధిస్తున్నారు. ఈ వీడియోలను ఉపాధ్యాయుల వాట్సప్ గ్రూపుల్లో పోస్టు చేస్తూ.. మిగతా పాఠశాలల విద్యార్థులు నేర్చుకునేలా తోడ్పాటునందిస్తున్నారు.

సులభంగా అర్థమయ్యేలా.. ఈయన గతంలో పిప్పర ఆదర్శ పాఠశాలలో పని చేశారు. అక్కడి విద్యార్థులకు పూర్తిగా డిజిటల్ విధానంలో పాఠాలు బోధిస్తున్నారు. యువ ఉపాధ్యాయులకు దీటుగా తాను బోధన చేయాలన్న సంకల్పంతో.. గాదిరాజు సాంకేతికతపై పట్టు సాధించారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు చెప్పడం కన్నా.. దృశ్య రూపకంగా ప్రదర్శిస్తే సులభంగా అర్థమవుతుందని.. ఎక్కువ కాలం గుర్తుంటుందని భావించారు. తదనుగుణంగా కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) బోధనకు శ్రీకారం చుట్టారు.

బుల్లి చాచాలు

బాలల దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణల్లో అలరించారు. ఇద్దరు వస్త్రాలు, టోపీ ధరించి ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

కనిపెడతారు.. పనిపడతారు!

మార్టేరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు, బాలికలపై నిత్యం ఎక్కడోచోట లైంగిక దాడులు, వేధింపులు వెలుగు చూస్తూనే ఉన్నాయి. బాధితుల సామాజిక, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా వీటిపై ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్రం 'పోక్సో ఈ-బాక్స్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఫిర్యాదు చేస్తే బాధితుల వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.

ఎంతో సులువుగా.. తక్కువ సమయంలోనే అత్యంత సులభంగా ఫిర్యాదు చేసేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దారు. చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి 'pocso eBox' అని టైప్ చేసి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హోం పేజీపై గుండ్రంగా కనిపించే ఎర్ర రంగు బటన్‌పై క్లిక్ చేయాలి. క్రీడా ప్రాంగణం, దుకాణం, రహదారి, పాఠశాల, ట్యూషన్, ఛాట్ మెయిల్, స్కూల్ బస్, వ్యాన్ కుటుంబ సభ్యులు, బంధువులు, ఇంటర్నెట్, చరవాణి ఇలా రకరకాల చిత్రాలతో ఆప్షన్ల కనిపిస్తాయి. బాధితులు తమకు తలెత్తిన ఇబ్బందికి సంబంధించిన ఆప్షన్‌పై క్లిక్ చేసి పేరు, ఈ-మెయిల్, చరవాణి నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. తరువాత ఘటనకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. ప్రతి ఫిర్యాదుకూ రిఫరెన్స్ నంబరు కేటాయిస్తారు.

వేధింపులపై ఫిర్యాదుకు 'పోక్సో ఈ-బాక్స్' యాప్

పర్యవేక్షణకు ప్రత్యేక విభాగం: ఈ యాప్ నిర్వహణ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పరిధిలో ఉంటుంది. ఫిర్యాదులను దిల్లీలో ప్రత్యేక విభాగం పరిశీలించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారులను అప్రమత్తం చేస్తారు. వారి ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేయించి నివేదిక రప్పించుకుని తదుపరి చర్యలకు ఆదేశాలు ఇస్తారు. నేరం చేసిన వారిపై కేసులు నమోదు చేయించి శిక్ష పడేలా చూస్తారు.

ఈ వీధి.. టైం బాగుంది

హెలపురిలోని గడియారస్తంభం కూడలికి చారిత్రక నేపథ్యముంది. బంగారు దుకాణాలు, ఆభరణాల తయారీకి పేరుగాంచింది. శతాబ్దం కిందట ఈ ప్రాంతం దట్టమైన చెట్లతో చిట్టడవిని తలపించేది. కేవలం బాటచారులు వెళ్లేందుకు చిన్న దారి మాత్రమే ఉండేది. ఈ బాట స్పష్టంగా కనిపించేలా పెద్ద చెక్కస్తంభం ఏర్పాటు చేసి.. దానిపై ఆముదం దీపం అమర్చారు. 1936లో దీపం స్థానంలో మూడు ముఖాల గడియారం ఏర్పాటు చేశారు. అప్పట్నుంచి గడియారస్తంభం కూడలిగా ఈ ప్రాంతం ఖ్యాతిగడించింది. కొన్నాళ్ల కిందట గడియారం దెబ్బతినడంతో.. 2017లో ది ఏలూరు యూత్ క్లబ్, కేకేవీస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ గడియారం అమర్చారు. - న్యూస్‌టుడే, ఏలూరు వన్‌టౌన్

మిథాలీలా ఝుళిపిస్తూ.. చరణిలా తిప్పేస్తూ..!

మహిళా క్రికెటర్లకు శిక్షణనిస్తున్న రమాదేవి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అక్కడి మైదానంలో మిథాలీరాజ్‌లా బ్యాట్ ఝుళిపిస్తున్నారు కొందరు.. శ్రీచరణిలా బంతిని గింగిరాలు తిప్పేస్తున్నారు మరికొందరు.. తమలో దాగున్న ప్రతిభకు సానబెడుతూ.. అంతర్జాతీయ క్రికెటర్లుగా వడివడిగా అడుగులేస్తున్నారా యువతులు. సాధారణ గ్రామీణ క్రీడాకారిణులను అసాధారణ క్రికెటర్లుగా తయారు చేస్తున్నారు ఉమ్మడి జిల్లా భీమవరం సమీప రాయలం గ్రామానికి చెందిన సంపద రమాదేవి. బాల్యం నుంచే క్రికెట్‌పై మక్కువతో శిక్షణ పొందిన ఆమె.. ఇప్పుడు వందలాది మహిళా క్రికెటర్లకు శిక్షణనిచ్చే స్థాయికి ఎదిగారు.

క్రీడాకారిణులకు మెలకువలు నేర్పిస్తూ..

నేపథ్యమిది.. రమాదేవి సీనియర్ క్రికెటర్‌గా రాష్ట్ర స్థాయిలో 120 మ్యాచ్‌లాడారు. ఉత్తమ బౌలర్, ఉత్తమ ఆల్‌రౌండర్‌గా అవార్డులందుకున్నారు. 2003లో అరంగేట్రం చేసిన ఆమె.. 2015లో ఆటకు వీడ్కోలు ప్రకటించారు.

కొత్త ప్రయాణం... ఆటకు రిటైర్‌మెంట్ ప్రకటించాక.. శిక్షకురాలిగా సరికొత్త ప్రయాణం సాగిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో సొంతంగా మైదానం తీర్చిదిద్దుకొని.. పలువురికి శిక్షణనిస్తున్నారు. ఈమె వద్ద శిక్షణ పొందిన వారిలో 15 మంది రాష్ట్ర, అయిదుగురు దక్షిణ భారత జట్టుకు ఆడారు. తాజాగా భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ గెలుపొందడం మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని రమాదేవి తెలిపారు.

ఏడాదంతా.. జలతారు..

జలతారు వాగు ఏడాదంతా ప్రవహిస్తూ గిరిజనులు, వన్యప్రాణుల దాహార్తి తీరుస్తోంది. కొరుటూరు-చిలకలూరు మార్గంలో మూలబద్ది బాట వద్ద కనువిందు చేస్తోంది ఇలా.. - న్యూస్‌టుడే, పోలవరం

ఆయ్.. ఇలా చేపట్టామండీ

చేపల పట్టుబడుల్లో ఆక్వా రైతులు కొత్త ఒరవడి అవలంబిస్తున్నారు. ఒకప్పుడు చెరువుల్లో చేపలను వలల ద్వారా పట్టేవారు. ఇందుకు కూలీలు, ట్రాక్టర్లు వినియోగించేవారు. కూలీలు చేపలను మూటగట్టి గట్టుపైకి తీసుకొచ్చేవారు. ప్రస్తుతం పొక్లెయిన్ల సాయంతో నేరుగా గట్టుపైకి చేరవేస్తున్నారు. ఈ యంత్రాల తొండాన్ని చేపలు పట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా తీర్చిదిద్ది.. చెరువులోని నీరు కిందకెళ్లి చేపలు మాత్రం నిలిచేలా ఏర్పాటు చేశారు. ప్రతిసారి క్వింటాకు పైగానే పట్టుబడులు చేస్తున్నారు. ఉభయ జిల్లాల్లో తొలిసారిగా నిడమర్రులో ఈ విధానం అమలు చేస్తున్నారు. పొక్లెయిన్‌తో పట్టుబడులు చేస్తుండటంతో కూలీల సంఖ్య గణనీయంగా తగ్గి, ఆదాయం పెరుగుతోందని ఆక్వా రైతులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు

పునరావాసంలో మరో అడుగు | 10లో | విద్యా సంస్థల బస్సులపై 36 కేసులు

చెట్టంత ప్రేమ.. ఇక్కడే మొదలు



దుకాణంలో చెట్టుండడమేంటి అనుకుంటున్నారా.. మీరు చూస్తున్నది నిజమే! ఏలూరు కలెక్టరేట్ రోడ్డులోని ఓ దుకాణంలో వేపచెట్టుంది. వందేళ్ల నాటి వృక్షాన్ని దైవ స్వరూపంగా భావించి పసుపు పూసి బొట్లు పెట్టారు. మొదలు అనుకొని దుకాణాన్ని ఏర్పాటు చేశారు. భారీ వృక్షం కారణంగా మండు వేసవిలోనూ చల్లగా ఉంటోందని యజమాని మల్లేశ్వరరావు తెలిపారు. దుకాణానికి వచ్చేవారంతా చెట్టు మొదలు చూసి ఆశ్చర్యపోతున్నారు. - ఈనాడు, ఏలూరు

నేనే నీ తల్లి.. నువ్వే మా బంగారుతల్లి

- పిల్లల దత్తతపై ఆసక్తి • బాలికల వైపే దంపతుల మొగ్గు

● ఏలూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి పదేళ్ల కిందట పెళ్లయింది. వారికి పిల్లలు లేరు. ఎన్ని ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఫలితం లేదు. నెలకు రూ.లక్ష పైగా జీతం వస్తున్నా.. ఆనందంగా జీవించలేని పరిస్థితి. ఇటీవల వారు ఓ పాపను దత్తత తీసుకొని.. ఏ చింత లేకుండా హాయిగా పెంచుకుంటున్నారు.

బాలికలు/బాలురు	
స్వదేశంలో	60/23
విదేశాలకు	2/1
మొత్తం	86

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అమ్మానాన్నల ఆదరణ.. ప్రేమకు దూరమైన చిన్నారులకు ఏలోటు రానివ్వొద్దన్న లక్ష్యంతో ప్రభుత్వం శిశు గృహ కేంద్రాలు నిర్వహిస్తోంది. అంతర్జాలంలో పిల్లల ఫొటోలు, వివరాలు ఉంచి.. పిల్లల్లేని దంపతులు తమకు నచ్చిన చిన్నారులను ఎంపిక చేసుకొని.. దత్తత తీసుకునే సౌలభ్యం కల్పించింది. దేశ, విదేశాల్లోని వారు దత్తతకు ముందుకొస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 2012 నుంచి 2025 వరకు నిబంధనల ప్రకారం 86 మంది పిల్లలను దత్తత ఇచ్చారు. వీరిలో 62 మంది బాలికలే ఉండటం విశేషం. ముగ్గురిని ఖండాంతరాలు దాటి అమెరికాకు తీసుకెళ్లి పెంచుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌కు చెందిన దంపతులు ఎస్.ఆంజనేయులు, గాయత్రి నాలుగు నెలల క్రితం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఏలూరు శిశు గృహంలోని ఏడు నెలల వయసున్న బాలుడు రామ్ చరణ్‌ను ఇటీవల కలెక్టర్ వెట్రిసెల్వి సమక్షంలో దత్తత తీసుకున్నారు.

చట్టబద్ధంగా.. పిల్లల్లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరం. అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం. గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే ప్రమాదముంది. మరిన్ని వివరాలకు www.cara.nic వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. లేదా 08812-232871 నంబరుకు ఫోన్ చేయొచ్చు. 'ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకున్న అనంతరం అన్ని స్థాయిల్లో నిశిత పరిశీలన ఉంటుంది. దత్తత తీసుకునేవారి ఆరోగ్యం, ఆదాయం, సామాజిక స్థితిగతులు పరిశీలిస్తారు. కలెక్టర్ నుంచి ఎన్‌వోసీ పొందాలి' అని జిల్లా బాలల సంరక్షణాధికారిణి సీహెచ్ సూర్యచక్రవేణి తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

మాట్లాడుతున్న పద్మశ్రీ, చిత్రంలో ఎమ్మెల్యే చంటి తదితరులు

గ్రంథాలయాలకు పూర్వ వైభవం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని జడ్పీ వైస్‌ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలకు పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథులుగా విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు, గ్రంథాలయాన్ని తాత్కాలికంగా వేరేచోటుకు మార్చడానికి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే చంటిని గ్రంథాలయ కార్యదర్శి శేఖర్‌బాబు కోరారు. కలరత్న పార్వతీ రామదండ్రన్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. వయోజన విద్య సహాయక ప్రాజెక్టు అధికారి ఆర్. విజయ్‌కుమార్, ఉప సంచాలకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమయానికి నివేదికలు సమర్పించండి..

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మండల పరిషత్తు కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న నిధులు, ఆడిట్ పేరాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని, సమయానికి నివేదికలు సమర్పించాలని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులకు సూచించారు. ఏలూరులోని జడ్పీ సమావేశ ప్రాంగణంలో జిల్లాలోని 48 మండలాల ఎంపీడీవోలు, ఉప ఎంపీడీవోలు, ఏవోలతో శుక్రవారం సమీక్షించారు. మండల పరిషత్తు కార్యాలయాల కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలన సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఆసక్తితో ఆడుతున్నాం.. సత్తా చాటుతున్నాం..

ఖోఖోలో రాణిస్తున్న రాజవరం విద్యార్థులు

రాష్ట్రస్థాయిలో.. పదో తరగతి చదువుతున్నా. అమ్మానాన్న ఊళ్లోనే చిన్న హోటల్ నడుపుతున్నారు. ఏడు సార్లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నా. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో పాసై స్కాలర్‌షిప్ అందుకుంటున్నా. పోలీసవ్వాలనేది నా లక్ష్యం. **- నయుమ్ షరీఫ్**

నాలుగు సార్లు.. తొమ్మిదో తరగతి చదువుతున్నా. చిన్నప్పటి నుంచి ఖోఖో అంటే ఇష్టం. ఐదు సార్లు జిల్లా, నాలుగు సార్లు రాష్ట్ర స్థాయిలో అర్హత సాధించా. పోలీసు ఉద్యోగం సాధించాలన్నదే కోరిక. నాన్న ఊళ్లోనే చిన్న వ్యాపారం చేస్తుంటారు. **- కాశీవెంకటేశ్వరరావు**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలంలో మారుమూల గ్రామమైన రాజవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ఎనలేని ఆసక్తి కనబరుస్తున్నారు. నాలుగేళ్లుగా ఖోఖోలో సత్తా చాటుతూ.. పలు పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో స్థానం సాధిస్తున్నారు. కానీ సరైన శిక్షణ, సదుపాయాలు, నిబంధనల్లో అవగాహన లేక వెనుదిరగాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. సొంతంగా శిక్షకులను ఏర్పాటు చేసుకునే స్తోమత లేక ప్రతిభ ఉండి కూడా గుర్తింపునకు నోచుకోలేక పోతున్నారు. ప్రభుత్వం స్పందించి సదుపాయాలు, శిక్షణ కల్పిస్తే జాతీయ స్థాయిలోనూ రాణిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

తొలిసారి ఎంపికయ్యా.. నాన్న ట్రాక్టరు డ్రైవర్, అమ్మ కూలీ పనులకు వెళ్తుంది. అయినప్పటికీ చదువుతో పాటు ఆటలూ అవసరమేనని ప్రోత్సహిస్తుంటారు. ఖోఖో అంటే ఇష్టం. జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రతి సారి అక్కడ నిరాశ ఎదురయ్యేది. ఈ ఏడాది తొలిసారి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకావడం ఆనందంగా ఉంది. **- దుగ్గిరాల మోహన్‌మణికంఠ**

వ్యాయామోపాధ్యాయుడిగా.. తొమ్మిదో తరగతి చదువుతున్నాను. పలు సార్లు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆడాను. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో స్థానం దక్కడం సంతోషంగా ఉంది. అమ్మానాన్న కూలీ పనులకు వెళ్తుంటారు. వ్యాయామోపాధ్యాయుడిగా ఉద్యోగం చేయాలన్నదే నా కోరిక. **- ఒలిగేటి వెంకటరమణ**

నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై చర్యలు

సమీక్షిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై, సక్రమంగా పర్యవేక్షించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజన పథకం అమలుపై సంబంధిత శాఖ అధికారులు, ఎంఈవోలతో శుక్రవారం దూరదృశ్య సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీ వద్దన్నారు. భోజనం రుచిగా లేకుంటే ఏజెన్సీని మార్చాలన్నారు.

ఆ ఎంఈవోలకు తాఖీదులివ్వండి.. పాఠశాలలపై సక్రమంగా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించని ముసునూరు, పెదపాడు, పెదవేగి, ఉంగుటూరు ఎంఈవోలకు సంజాయిషీ తాఖీదులు జారీ చేయాలని డీఈవోని ఆదేశించారు. ఆహార కమిషన్ సభ్యుల తనిఖీలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, మహిళలకు అందించే ఆహారం నాణ్యత లేదని తేలిందని, నూనె, గుడ్లు తదితరాల స్టాక్ సక్రమంగా లేనట్లు గుర్తించారని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఇంత అధ్వాన్న పరిస్థితుల్లో ఉండటంపై ఐసీడీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాల తనిఖీల వివరాలు తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఈవో వెంకటలక్ష్మమ్మ, ఐసీడీఎస్ పీడీ శారద, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మూర్తి, డీఎస్‌వో విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత, పచ్చదనమున్న గ్రామాలుగా తీర్చిదిద్దాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పరిశుభ్రతతోపాటు పచ్చదనం కలిగిన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిషత్తు సీఈవో ఎం.శ్రీహరి సూచించారు. శుక్రవారం స్థానిక జడ్పీ సమావేశ ప్రాంగణంలో, డీపీఆర్‌సీలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా పరిసరాల శుభ్రత, పచ్చదనంపై ఎంపీడీవోలు, ఉప ఎంపీడీవోలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ సూర్యకాంతి, గాలి, నీరు, మట్టి, ఖనిజాలు, మొక్కలు, వన్యప్రాణులు తదితరాలను ప్రకృతి అందించిందని.. దానికనుగుణంగా ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డీపీవో కె.అనురాధ మాట్లాడుతూ భూమిని రక్షించుకోవాలంటే చెట్లు, నీరు, ఇతర సహజ వనరులను, పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. ఏపీఎస్ఐఆర్‌డీపీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జి.రమణ, సుశీల, శిక్షణ కేంద్రం మేనేజర్ ప్రసంగిరాజు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో జీయర్ స్వామీజీ

జీయర్ స్వామీజీకి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో సత్యనారాయణమూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామీజీ శుక్రవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామీజీ కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్లను, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అర్చకులతో మాట్లాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆలయంలో కొత్తగా అప్రదక్షిణ మార్గంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారని, గోవులు కూడా మృతి చెందాయని విని ఆలయం మీద ఎటువంటి మచ్చ పడకూడదన్న ఉద్దేశంతో ఆలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. గోమాతలు ఒక ప్రమాదం వల్ల శరీరాలను వదిలి వెళ్లాయి కాబట్టి భగవంతుడా ఈ దోషాన్ని తొలగించమని ప్రార్థన చేసుకున్నామన్నారు. ప్రదక్షిణం అప్రదక్షిణ గురించి ప్రధాన అర్చకులు రాంబాబుగారితో మాట్లాడితే పూర్వం నుంచి ఒక ఆచారం ఉంది, ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. మనం ప్రదక్షిణగా వెళ్తే దేవుడితో బంధం ఏర్పడుతుందని, ఎడమ చేతి వైపు నుంచి వెళ్తే అది అప్రదక్షిణం అంటారని, ఈ మార్గంలో వెళ్తే దేవుడి బంధం నుంచి దూరమవడం అంటారని చెప్పారు. ప్రధానంగా వైష్ణవ సంప్రదాయంలో ముందుగా ఆళ్వార్లను, ఆచార్యులను దర్శించిన తర్వాత వికనస మహర్షిని, అమ్మవార్లను దర్శించుకుని అప్పుడు స్వామి వారిని దర్శించడం ఒక నియమంగా చెప్పారు. ఇక్కడ ప్రదక్షిణంగా వెళ్లి స్వామి దర్శనం చేసుకునే అవకాశం ఉందని, ఆ విధంగానే వెళ్తున్నారని ప్రధాన అర్చకులు చెప్పడం జరిగిందని, ఇది పెద్ద సమస్య కాదని వెల్లడించారు.

కాకినాడ - భావనగర్ రైలుకు ఏలూరులో హాల్ట్ ఇవ్వండి: ఎంపీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: కాకినాడ-భావనగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఏలూరులో హాల్ట్ ఇవ్వాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్ డీఆర్ఎంకు లేఖ రాశారు. దీనిపై స్పందించిన విజయవాడ డీఆర్ఎం పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీకి లేఖలో హామీ ఇచ్చారు. ఏలూరు పరిసర ప్రాంతాల ప్రజలు, పలువురు వ్యాపారులు సూరత్, సోలాపూర్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలకు తరచూ వెళ్తుంటారని, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు ఏలూరు నుంచి పెద్ద సంఖ్యలో వెళ్తుంటారని, ఈ ప్రాంత భక్తులు స్వామి నారాయణ్, ఇస్కాన్, ద్వారకాదీశ్, బెట్‌ద్వారకా ఆలయాలు తదితర యాత్రా స్థలాలకు వెళ్తుంటారని.. అందుకే ఈ రైలుకు ఏలూరులో హాల్ట్ ఇవ్వాలని ఎంపీ లేఖలో కోరారు. రాజమహేంద్రవరం తరువాత విజయవాడ వరకు హాల్ట్ లేకపోవడంతో ఏలూరు ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.

సైబర్ వల.. ఛేదించండిలా!

చిట్కాలు, సందేశాలతో అవగాహన | పాలకొల్లు విద్యార్థుల ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక

పాలకొల్లు, న్యూస్‌టుడే: తెల్లారితే చాలు సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్న బాధితులను ఎందరినో చూస్తున్నాం. జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేకపోయినా.. వీటిపై సులభంగా.. అర్థమయ్యేలా అవగాహన కల్పిస్తే మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడవచ్చంటున్నారు పాలకొల్లు బీఆర్ఎంవీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఇటీవల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో 'ఆర్థిక మోసాలపై అవగాహన' పేరిట వీరు రూపొందించిన ప్రాజెక్టు నమూనా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. విద్యార్థులు కె.విష్ణుతేజ, సీహెచ్ హేమశ్రీ, జి.ఉమాదేవి, వై.లాస్యశ్రీలు శిక్షకురాలు ఎ.పుష్పామణి మార్గదర్శకంలో ఈ నమూనాను రూపొందించారు.

చైతన్యం నింపేలా.. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతిఒక్కరూ ఈకేవైసీ నవీకరణ జరిగిందో లేదో తనిఖీ చేసుకోవాల్సిన ఆవశ్యకత, దీనికి సంబంధించిన ప్రక్రియలను వీరు బొమ్మలు, సందేశాల ద్వారా నిరక్షరాస్యులకు కూడా అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ఈకేవైసీ పేరిట అపరిచితులను నుంచి చరవాణులకు సందేశాలు వచ్చినా.. ఎవరైనా ఓటీపీలు అడిగినా ఎలాంటి స్పందించాలో ఈ నమూనా ద్వారా తెలియజేశారు. ★ ఇటీవల కాలంలో ఉద్యోగాలు, లాటరీలు, రుణాల పేరిట నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఈ ప్రాజెక్టులో క్లుప్తంగా వివరించారు. ★ ఏటీఎంకు వెళ్లినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, కార్డు పోగొట్టుకుంటే ఇతరులు దాని ద్వారా లావాదేవీలు నిర్వహించకుండా ఏం చేయాలో ఈ నమూనా ద్వారా వివరించారు.

ప్రాజెక్టు నమూనాతో విష్ణుతేజ, హేమశ్రీ, ఉమాదేవి, లాస్యశ్రీ

దళారులకు ధాన్యం అమ్మొద్దు: డీఏవో

చాట్రాయి, న్యూస్‌టుడే: దళారులకు రైతులు ధాన్యం విక్రయించవద్దని, మద్దతు ధర అందించేందుకు జిల్లాలో 234 కేంద్రాలను అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.హబీబ్‌బాషా తెలిపారు. చాట్రాయిలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేసి రైతుల సమక్షంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 4,500 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ప్రతి కేంద్రంలో రైతుల అవసరాల మేరకు సంచులు అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో 4.50 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అవసరమైతే చివరి బస్తా వరకు ధాన్యం కొంటామని, రైతులు దళారుల వద్దకు వెళ్లి నష్టపోయే పరిస్థితి రానివ్వమని భరోసా ఇచ్చారు. నూజివీడు ఏడీఏ వై.సుబ్బారావు, ఏవో బండారు శివశంకర్, రైతులు పాల్గొన్నారు.

మధుమేహ బాలలకు ఆపన్న హస్తం

ఉంగుటూరుకు చెందిన విశ్రాంత వైద్యుడి ఉదారత

ఈనాడు-ఏలూరు

ఒకరు పెయింటర్.. మరొకరు ఆటో డ్రైవర్. ఇంకొకరు కూలీ.. . ఈ బడుగు జీవుల పిల్లలు చిన్న వయస్సులోనే మధుమేహం బారినపడ్డారు. దీన్ని అదుపులో ఉంచుకోవటం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నది. రెక్కలు ముక్కలు చేసుకుని ఏ రోజుకారోజు కడుపు నింపుకొనే పేదలకు ఇన్సులిన్, మధుమేహ పరీక్షలు చేయించుకునే ఆర్థికస్థోమత ఉండదని విశ్రాంత వైద్యుడు, ఉంగుటూరుకు చెందిన పాతూరి విష్ణుప్రియరావు తనకు చెందిన డయాబెటిస్ రీసెర్చ్ సొసైటీ, హైదరాబాద్ ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరితో పాటు పలు జిల్లాలకు చెందిన 79 మందికి శుక్రవారం దెందులూరులో నిర్వహించిన శిబిరంలో ఇన్సులిన్, పరికరాల పంపిణీ చేశారు.

ఇన్సులిన్ కిట్ అందజేస్తున్న విష్ణుప్రియరావు

నెలకు రూ.8 వేలు! ఇన్సులిన్, రక్త పరీక్షలకయ్యే సిరంజీలు, స్ట్రిప్స్ తదితరాలకు ఒక్కో బాలుడికి సగటున రూ.8 వేలు అవుతుంది. ఇంత వెచ్చించి ఇన్సులిన్ చేయించటం పేదలకు భారమే. పట్టించుకోకపోతే గుండెజబ్బులు, నరాల వ్యాధులకు దారితీస్తుంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఇన్సులిన్ అందజేస్తున్నామని విష్ణు ప్రియరావు తెలిపారు. ఐదేళ్లలో రూ.కోటికి పైగా ఖర్చు పెట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఏపీలో పిల్లలకు ఉచితంగానే ఇన్సులిన్ ఇవ్వాలని కోరారు. వైద్యుల చీటీ లేకుండా ఇన్సులిన్ ఇవ్వటం కుదరదన్నారు.

రోజుకు నాలుగుసార్లు.. వైద్యుల సూచన మేరకు పిల్లలు నిత్యం నాలుగు సార్లు ఇన్సులిన్ చేసుకుంటారు. మరో నాలుగుసార్లు రక్త పరీక్షలు చేసుకుని గ్లూకోజ్ స్థాయిలు పరీక్షించుకుంటారు. పిల్లలు తరచూ ఇన్సులిన్ చేసుకోవటంతో పొట్టంతా సూది పోటులమయం అని చాలా ఇబ్బందిగా ఉంటుందని బాధిత పిల్లలు, వారి తల్లిదండ్రులు తెలిపారు. ఇంత బాధ అనుభవిస్తూ వారు మధుమేహంతో పోరాడుతున్నారు. పోషకాహార లేమి ఉండకూడదని మూడు మాసాలకు సరిపడా ప్రొటీన్ పౌడర్ అందించారు.

పునరావాసంలో మరో అడుగు

- ఇక మొదటి ప్రాధాన్య గ్రామాల వంతు
- అవార్డు జాబితాల విడుదల

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడబోతోంది. ఇప్పటి వరకూ 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాల పునరావాస ప్రక్రియను పూర్తిచేసిన అధికారులు, ఇప్పుడు మొదటి ప్రాధాన్యత గ్రామాలపై దృష్టి సారించారు. వచ్చే మార్చిలోగా ఆ గ్రామాలకు కూడా పరిహారం అందించే ప్రక్రియ పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. జిల్లాలో ఈ ప్రాధాన్యతలో 15 గ్రామాలు ఉన్నాయి. మొదట్లో ఇవన్నీ 45.72 కాంటూరు పరిధిలోనే ఉండేవి. క్షేత్ర స్థాయి పరిశీలనలో ఇవన్నీ 41.15 కాంటూరు కంటే తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఏటా వస్తున్న గోదావరి వరదల్లో 41.15 కాంటూరు గ్రామాల కంటే ఇవన్నీ ముందే మునిగి పోతున్నాయి. దీంతో అధికారులు వీటిని మొదటి కాంటూరులో చేర్చాలనే ప్రతిపాదనలు పంపారు. సాంకేతికపరంగా చిక్కులు ఎదురవటంతో, ప్రత్యామ్నాయంగా మొదటి ప్రాధాన్యత గ్రామాలుగా పేరు పెట్టారు. ఇందు కోసం లైడర్ సాంకేతికతతో చాపర్ విమానం ద్వారా విహంగ సర్వే చేశారు. ఆ సర్వేలో 41.15 కాంటూరు కంటే ఇంకా పల్లపు ప్రాంతంలో ఉండటంతో వీటికి కూడా మొదటి దశలోనే పునరావాసం చూపాలనే నిర్ణయం తీసుకున్నారు.

చెల్లింపులే తరువాయి.. పునరావాస ప్రక్రియకు సంబంధించి, అన్ని విచారణలు ఇప్పటికే పూర్తయ్యాయి. అవార్డు విచారణ కూడా పూర్తిచేసిన అధికారులు, శుక్రవారం ఆ జాబితాలను గ్రామాల్లో విడుదల చేశారు. వేలేరుపాడు మండలంలో 14 గ్రామాలు 1351 కుటుంబాలు ఉండగా, కుక్కునూరులో ఒక్క గ్రామం 174 కుటుంబాలు ఉన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు నిర్వాసితులకు సంబంధించిన ఇళ్లు, ఇతర స్థిరాస్తుల విలువ వేలేరుపాడు మండలంలో రూ.92.56 కోట్లు ఉండగా, కుక్కునూరు మండలంలో రూ.11.94 కోట్లు చెల్లింపులు జరపాల్సి ఉంటుంది.

విచారణ పూర్తి.. మొదటి ప్రాధాన్యత గ్రామాల్లోని కుటుంబాల జాబితాలను శుక్రవారం విడుదల చేశాం. పరిహారం, పునరావాసంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు వెళ్తాం. ఇప్పటికే ఈ గ్రామాలకు అవార్డు విచారణ పూర్తయ్యింది. ఆ జాబితాలోని పేర్లు నిర్వాసితులకు తెలియజేసే ప్రక్రియలో భాగంగా జాబితాలను ఆయా గ్రామాల కూడళ్లు/ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద బహిరంగ పరిచాం.
- రాములు నాయక్, ఆర్‌అండ్‌ఆర్ అధికారి, పీవో, ఐటీడీఏ

రైలు ఢీకొని వృద్ధుడి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కృష్ణా జిల్లా పొట్టిపాడుకు చెందిన మజ్జి శ్రీను (62) శుక్రవారం స్థానికంగా ఉన్న రైల్వేగేటు సమీపంలో బహిర్భూమికి వెళ్తుండగా అదే సమయంలో రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి శవాగారానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళపై అఘాయిత్యానికి యత్నం.. నిందితుడికి ఏడాది జైలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ మహిళపై అఘాయిత్యానికి యత్నించి ఆమె ఆత్మహత్యాయత్నానికి సిద్ధపడేందుకు దారితీసిన నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కోర్టు మోనిటరింగ్ సెల్ సీఐ ఎం.సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం .. 2023 మే 15 రాత్రి చింతలపూడి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కలపాల వేణు అనే వ్యక్తి ఓ మహిళ స్నానాల గదిలో ఉండగా లోనికి చొరబడి అఘాయిత్యం చేయబోయాడు. ఈ అవమానం భరించలేక బాధితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో చికిత్స అందించారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. ఏలూరు 5వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ శుక్రవారం ఈ కేసు తుది విచారణ చేపట్టారు. నేరం రుజువుకావడంతో నిందితుడికి పై విధంగా తీర్పునిచ్చారు.

చోరీ చేసిన ట్రాన్స్‌జెండర్ అరెస్టు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పట్టపగలే ఇంట్లో ప్రవేశించి బంగారం అపహరించిన ట్రాన్స్‌జెండర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. కొత్తఈదరలోని హనుమాన్ నగర్‌లో నివాసం ఉంటున్న బెక్కం పెద్ద సీత ఈనెల 3న ఉదయం అదే వీధిలో పాలు తీసుకొచ్చేందుకు మరొకరి ఇంటికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఈమె గృహంలో నుంచి ఓ మహిళ బయటకు రావడం చూశారు. పట్టుకునే ప్రయత్నం చేయగా ద్విచక్ర వాహనంపై పరారైంది. ఇంట్లోకి వెళ్లి చూసే సరికి మూడు కాసుల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కె.శుభశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలించి నిందితురాలు ఏలూరు ప్రాంతానికి చెందిన షేక్ మున్నా అనే ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించి గాలింపు చేపట్టారు. శుక్రవారం ఆమెను అరెస్టు చేసి మూడు కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

పాలవ్యాను ఢీకొని ఇద్దరు దుర్మరణం

చరవాణి పరికరాలు కొనుగోలుకు వెళ్లి వస్తుండగా ఘటన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: చరవాణి పరికరాలు కొనుగోలుకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నూజివీడుకు చెందిన భరోతు కోటేశ్వరరావు (38) చరవాణులు మరమ్మతులు చేస్తుంటారు. చరవాణి పరికరాల కొనుగోలు నిమిత్తం అతని మిత్రుడు దొడ్డపనేని రామకృష్ణ (60)తో కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం సాయంత్రం విజయవాడ వెళ్లారు. అక్కడ తమ పని ముగించుకుని రాత్రి సమయంలో స్వస్థలానికి బయలు దేరారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను సమీపంలోకి వచ్చే సరికి మృత్యువు పాలవాహనం రూపంలో వారిని కబళించింది. అతివేగంగా వచ్చిన పాల వ్యాను ఎదురుగా వస్తున్న వీరి వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. కోటేశ్వరరావును నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

రామకృష్ణ (పాత చిత్రం)

గుడికి వెళ్లి వచ్చేసరికి.. రామకృష్ణ గతంలో ఫైనాన్స్ వ్యాపారం చేసేవారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగోక పోవడంతో ఇంటి దగ్గర ఖాళీగానే ఉంటున్నారు. భార్య శ్రీదేవి టైలరింగ్ పని చేస్తారు. ఆమె గుడికి వెళ్లి తిరిగి వచ్చేసరికి భర్త ఇంట్లో లేరు. ఆయనకు రోజూ సాయంత్రం కోటేశ్వరరావు చరవాణి దుకాణం దగ్గర కూర్చోవడం అలవాటు. దీంతో అక్కడికే వెళ్లి ఉంటారని శ్రీదేవి భావించారు. కుమారుడు భవిష్య లండన్‌లో ఎం.ఎస్ చదువుతున్నాడు. కుమార్తె శ్రావ్య ఇంటి దగ్గర నుంచే వర్క్‌ఫ్రం హోమ్ విధానంలో ఉద్యోగం చేస్తారు. తండ్రి మరణవార్త విన్న భవిష్య లండన్ నుంచి బయలుదేరారు.

చిన్నారులకు దిక్కెవరు?.. కోటేశ్వరరావు భార్య మంగమ్మ దుకాణంలో భర్తకు చేదోడుగా ఉంటారు. వారికి కుమారులు సచిన్, తరుణ్ ఫణీంద్ర ఉన్నారు. చిన్న కుమారుడు ఫణీంద్ర గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. కుటుంబ యజమాని చనిపోవడంతో తమ పిల్లలకు దిక్కెవరంటూ మంగమ్మ రోదించడం చూపరులను కలచివేసింది.

రేషన్ బియ్యం స్వాధీనం

కామవరపుకోట, న్యూస్‌టుడే: తడికలపూడి వద్ద గురువారం రాత్రి విజిలెన్సు అధికారులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. . తడికలపూడి మెయిన్ రోడ్డులో వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 43.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ, పౌర సరఫరాల అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తడికలపూడికి చెందిన ఈడ్పుగంటి శ్రీనివాసరావు రేషన్ కార్డుదారుల నుంచి కిలో రూ.15కు కొనుగోలు చేసి సదరు బియ్యాన్ని పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడుకు చెందిన మహేశ్, సతీశ్‌లకు కిలో రూ.22లకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు. రూ.1,73,600 విలువైన బియ్యంతో పాటు తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులైన శ్రీనివాసరావు, మహేశ్, సతీశ్, లారీ డ్రైవర్ సూర్యనారాయణలపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్సు ఎస్సై సీహెచ్.రంజిత్ కుమార్ తెలిపారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని ఆ సంస్థ ఈడీ ఎం.ముక్కంటి తెలిపారు. స్వచ్ఛ ఉద్యమ యోజనలో భాగంగా ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకం నిధులతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ సమన్వయంతో 2024లో ఐదుగురు గ్రూప్ సభ్యులకు ఒక వాహనం చొప్పున ఏలూరు నగరపాలక సంస్థకు నాలుగు మురుగు శుద్ధి వాహనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు నెలవారీ కిస్తీలు సక్రమంగా చెల్లించకపోవడంతో నోటీసులు జారీ చేశామని, అయినా స్పందించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 48 గంటల్లోగా బకాయిలు చెల్లిస్తే వాహనాలను తిరిగి అప్పగిస్తామన్నారు. లేని పక్షంలో సంయుక్త కలెక్టర్ అనుమతితో ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కేటాయిస్తామని తెలిపారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో ఒక్కో వాహనాన్ని కేటాయించామని, వాయిదాలు చెల్లించనిపక్షంలో వారి వాహనాలు కూడా స్వాధీనం చేసుకుంటామన్నారు.

<table><tr><th colspan="2">బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)</th></tr><tr><td colspan="2">వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.</td></tr></table>

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

విద్యా సంస్థల బస్సులపై 36 కేసులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలకు చెందిన బస్సులను రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ షేక్ కరీమ్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన 36 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.5,14,400 అపరాధ రుసుం విధించామన్నారు. అన్ని విద్యా సంస్థల బస్సులు ఫిట్‌నెస్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్సు లేని వ్యక్తులు బస్సులు నడపరాదని.. అటువంటివారిని యాజమాన్యాలు అనుమతించరాదని తెలిపారు. రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలన్నారు.

బస్సును పరిశీలిస్తున్న అధికారులు

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు

ఏలూరు జిల్లా పరిధిలోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటీన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్ మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి ఉన్న వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములో తేది.15-11-2025 నుండి తేది.24-11-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.25-11-2025న ఉదయం 10.30 గం॥ల నుండి మ॥02.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, ఏలూరు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం. P3/797(06)/2025-DPTO(ELR), తేది: 11-11-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, ఏలూరు.

బాలల రక్షణకు కృషి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాల కార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ, రవాణ వంటి దుశ్చర్యల నుంచి బాలలను రక్షించడానికి సమష్టి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. శనివారపుపేటలోని ప్రభుత్వ బాలుర వసతిగృహం, దొండపాడులోని పరివర్తన పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్య పోషణకు దోహదపడేలా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయన్నారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి రచన మాట్లాడుతూ బాలల విద్యతోపాటు జీవన ప్రమాణాల అభివృద్ధికి ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన బాలలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పరివర్తన పాఠశాలలో బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బాలుర వసతిగృహం పర్యవేక్షకులు శ్రీవల్లీ, సీడబ్ల్యూసీ ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ పి.వెంకటేశ్వరరావు, సభ్యులు, విభిన్న ప్రతిభావంతుల అదనపు సంచాలకుడు రామ్‌కుమార్, డీసీపీవో సూర్యచక్రవేణి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దారంతా ధాన్యపు రాశులే!

ఉంగుటూరు జాతీయ రహదారిపై...

వరి మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో రైతులు పొలం పనుల్లో తలమునకలయ్యారు. జాతీయ రహదారులు, కాలువ గట్లు, కళ్లాల్లో ఎటుచూసినా ధాన్యపురాశులే దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఆకాశంలో మేఘాలు కమ్ముకొని వర్షం వస్తుందేమోనన్న ఆందోళనతో ధాన్యపు రాశులపై కప్పేందుకు పరదాలను సిద్ధం చేస్తున్నారు. తేమశాతం వచ్చే వరకూ ఆరబెట్టి ప్రభుత్వం నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. **- ఈనాడు, ఏలూరు**

గుండుగొలను కూడలిలో ఆరబెట్టిన ధాన్యం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

"యువతి" లేడీస్ వస్త్ర సంస్థ నందు పనిచేయుటకు స్టాఫ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర॥ ✆ 92466 77383, 79977 94005.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.15 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అమృతం

వ్యాయామం, నడకతో మధుమేహం దూరం

ఏలూరు టూటౌన్, భీమడోలు, న్యూస్‌టుడే: వ్యాయామం, నడక, మంచి ఆహారపు అలవాట్లతో మధుమేహాన్ని దూరం చేయొచ్చని డీఎంహెచ్‌వో అమృతం అన్నారు. పవర్‌పేట అర్బన్ పీహెచ్‌సీలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ● భీమడోలు మండలం కురెళ్లగూడెంలో పూళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు అరుణజ్యోతి, ప్రదీప్ సదస్సు నిర్వహించారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

పెదపాడు, న్యూస్‌టుడే : బాలల దినోత్సవం సందర్భంగా అప్పనవీడు ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఎస్‌బీఐ హనుమాన్ జంక్షన్ శాఖ శుక్రవారం సైకిళ్లు అందజేసింది. చదువులో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థినులకు ఆ శాఖ మేనేజర్ జి.రామారావు, ఎంఈవో సబ్బితి నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి సైకిళ్లు అందజేశారు.

మాట్లాడుతున్న తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు జనార్దన్

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే : గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తామని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టి.డి.జనార్దన్ పేర్కొన్నారు. ఏపూరులో శుక్రవారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల వనసమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజిస్టు కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలకు దీటుగా గ్రామీణ వైద్యుల సేవలు ప్రజలకు అందుతున్నా తగిన గుర్తింపు రావడంలేదన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు, వైద్యుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

భీమడోలు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ధ్యేయంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలులోని తెదేపా కార్యాలయంలో ప్రజల నుంచి శుక్రవారం ఫిర్యాదులు స్వీకరించారు. లింగంపాడులో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని, గ్రామాల్లో రహదారులను అభివృద్ధి చేయాలంటూ పలువురు తమ ఫిర్యాదులు అందజేశారు. వాటిపై సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి పరిష్కరించాలన్నారు.

26 నుంచి షష్ఠి ఉత్సవాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నాగమ్మ) షష్ఠి ఉత్సవాలు ఈ నెల 26 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రాలను స్థానిక విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు శుక్రవారం ఆవిష్కరించారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా కైకరంలోని పార్వతీసమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పెద్దిరెడ్డి వేణుగోపాల కృష్ణ ప్రసాదరావు, శేషవేణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో 3,001 దీపాలతో కార్తిక దీపోత్సవం నిర్వహించారు.

అపార్‌మైన కష్టాలు

● ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలోని భీమడోలు, నిడమర్రు, ఉంగుటూరు మండలాల్లో పదో తరగతి విద్యార్థులు 1,740 మంది ఉండగా 171 మందికి అపార్ ఐడీ జారీ కాలేదు.

● ఆధార్‌లో వివరాల మార్పు కోసం బాలలు, తల్లిదండ్రుల అవస్థలు
● పదో తరగతి విద్యార్థులకు మరిన్ని ఇబ్బందులు

న్యూస్‌టుడే, భీమడోలు

నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు తప్పనిసరి చేసిన అపార్ గుర్తింపు సంఖ్య కేటాయించడానికి జిల్లా వ్యాప్తంగా సరైన వివరాలు అందించలేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రతి విద్యార్థికీ 12 అంకెలతో కూడిన ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడీ కేటాయించాల్సి ఉంది. ఈ మేరకు విద్యాశాఖ ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఇందు కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వివరాలతో కూడిన ఆధార్ కార్డు తప్పనిసరి. ఇక్కడే సమస్య తలెత్తుతోంది. పాఠశాల దస్త్రాల వివరాలకు ఆధార్ వివరాలు చాలా మందికి సరిపోలకపోవడంతో వాటిని సరి చేయించుకునేందుకు వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సరైన వివరాలు అందించేందుకు వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరికొద్ది రోజుల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా రుసుము తేదీ దగ్గర పడడంతో అపార్ ఐడీ రాక ఆందోళన చెందుతున్నారు.

● జిల్లాలోని 11 మండలాల్లో 10,420 మంది పదో తరగతి విద్యార్థులుండగా 1,020 మందికి ఈ సదుపాయం సమకూర లేదు.


వివరాలు నమోదు చేయించుకుంటూ..

తప్పులు సరిచేయడం సులభం కాదు

పాఠశాల దస్త్రాలు, యుడైస్ ప్లస్ వివరాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డుల్లోని వివరాల్లో తేడా లేకుండా ఉంటేనే అపార్ ఐడీ వస్తుంది. ఆధార్‌లో పుట్టిన తేదీ, ఇంటి పేరు, వ్యక్తి పేర్లలో అక్షర దోషాల కారణంగా పాఠశాల దస్త్రాల వివరాలతో సరిపోలక చాలా మంది విద్యార్థులకు ఈ గుర్తింపు జారీ చేయడం వీలుకావడం లేదు. పుట్టిన తేదీ ధ్రువపత్రం లేక వాటిని పొందడం సులభం కాక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు.

పేరు మార్పులు చేయించుకోవచ్చు

మండల విద్యాశాఖాధికారి లాగిన్‌లో విద్యార్థులు తమ పేర్లు సరి చేయించుకోవచ్చు. ఆధార్‌లో తప్పు ఉంటే సరిచేయించుకోవాల్సిందే. అపార్ వివరాల నమోదు కోసం గ్రామాల్లో ప్రత్యేకంగా ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నారు. వాటిలో తప్పుల సవరణ చేయించుకుంటే సరిపోతుంది. **- ఎ.భాస్కరకుమార్, మండల విద్యాశాఖాధికారి, భీమడోలు**

యాదవ వనసమారాధన విజయవంతానికి పిలుపు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: యాదవ కార్తిక వనసమారాధనను 10 వేల మందితో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆ సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి వింతయ్య పేర్కొన్నారు. స్థానిక యాదవ సంక్షేమ భవనంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న గోపన్నపాలెంలోని పీఈటీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరవుతారన్నారు. పిల్లలు, పెద్దలకు ఆటల పోటీలు ఉంటాయన్నారు. అనంతరం దీనికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. నాయకులు శ్రీనివాసరావు, ఉప్పులూరి గోపాలకృష్ణ, మట్టిపూడి రాజు, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించండి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏలూరులోని పోలీసు పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న సిబ్బందికి శుక్రవారం ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏలూరులోని రెండు పోలీసు పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న సిబ్బందికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో గ్రూపు ఇన్సూరెన్సు చేయించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఉద్యోగులకు కల్పించే రాయితీల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలతోపాటు నాణ్యత అందించడంలో రాజీ పడొద్దన్నారు.

సమాజ ప్రగతికి దోహదపడాలి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్నారులు ఉన్నత విద్య అభ్యసించి సమాజ ప్రగతికి దోహదపడాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. చాటపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు వంకినేని వెంకట రామచంద్రరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 4 లక్షలతో నిర్మించిన భోజన షెడ్డును ప్రారంభించారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల అందజేత, తల్లికి వందనం వంటి కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్య ప్రమాణాలు అందిస్తున్నామన్నారు.

షెడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

అఖిల భారత సహకార వారోత్సవాలు

ముండూరు (పెదపాడు), న్యూస్‌టుడే: అఖిల భారత సహకార వారోత్సవాలను ముండూరు సొసైటీ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల జెండాను సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కొనకళ్ల శివమణి ఎగురవేశారు. అంతకు ముందు బాలల దినోత్సవ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ సీఈవో బీవీఎస్‌వీ ప్రసాద్, సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. ఆధునిక దేవాలయాలు : పత్సమట్ల

భీమడోలు, న్యూస్‌టుడే: విజ్ఞాన సముపార్జనకు దోహదపడే గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తుమ్మల ఉమామహేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి తదితరులు పాల్గొన్నారు. ● పూళ్లలో తోట వెంకట్రామయ్య మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

పెదపాడు, న్యూస్‌టుడే : పెదపాడు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఏలూరు: పిల్లలకు బహుమతులు అందజేస్తున్న ఐసీడీఎస్ పీడీ శారద

నిడమర్రు: పతకాలు అందుకున్న పిల్లలతో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవాన్ని ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టులు, ప్రైవేటు, విద్య, సేవా సంస్థల కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వందేమాతరం గేయం బృందగానం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ఏలూరు: నినాదాలు చేస్తున్న నాయకులు

కూటమి సంబరాలు

ఏలూరు టూటౌన్, ఉంగుటూరు, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో భాజపా కూటమి విజయం సాధించడంతో ఏలూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో భాజపా శ్రేణులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. పలుచోట్ల జనసేన, తెదేపా ఆధ్వర్యంలోనూ సంబరాలు చేశారు.

భీమడోలు: ధర్మరాజుకు మిఠాయి తినిపిస్తూ..

అయ్యప్ప ఆశీస్సులు ప్రజలపై ఉండాలి: బడేటి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు ఒకటో పట్టణంలోని లింగమల్ల శ్రీనివాసేంద్రబాబు మిల్లు ప్రాంగణంలోని అయ్యప్ప అన్నసమారాధన కమిటీ ఆధ్వర్యంలో స్వాములకు కొనసాగుతున్న భిక్షా కార్యక్రమంలో శుక్రవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, నూకల రామకృష్ణ దంపతులు, ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, జ్యోతి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పుష్పాభిషేకాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

దీపాలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే చంటి, మీనా దంపతులు

ఏలూరు గ్రామీణ: ఏలూరును సమస్యల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చంటి పేర్కొన్నారు. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

లింకు దస్తావేజులు పోయినవి

[illegible] సెల్: 9640958127

దేవాదాయ ధర్మాదాయ శాఖ

షాపుల లైసెన్సులకు టెండరు - కం - బహిరంగ వేలం ప్రకటన

[illegible]

క్ర.సం.	డోర్ నెం.	షాపు నెం.	విస్తీర్ణము	ధరావతు సొమ్ము
1	5-3-1	1	161 చ.అ, దాబా షాపు	రూ. 10,000/-
2	5-5-3	2	420 చ.అ, దాబా షాపు	రూ. 30,000/-
ఆలయ ప్రాంగణంలో మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించిన షాపులు				
3	5-3-52	13	21.3×8.3	రూ. 10,000/-
4	5-3-52	14	21.3×8.3	రూ. 10,000/-

[illegible] మరియు చిరునామాతో ధరావతు సొమ్ము దేవాలయము పేరున డి.డి.రూపేణా జతపరచి సీల్డు కవరు ది. 27-11-2025న ఉదయం 10 గం.ల లోపు ఈ దిగువ చిరునామాకు చేరునట్లు పంపవలయును. మిగిలిన నియమ నిబంధనల గురించి కార్యాలయం పనిచేయు వేళలలో ఈ క్రింది అడ్రస్సు వారిని సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి

స్థలం: ఏలూరు శ్రీ రంగ్రేజులమఠం అనే శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానం
తేది: 14-11-2025 మెయిన్ బజారు, ఏలూరు-1, సెల్: 99481 66689

'విద్యార్థులను బూతులు తిట్టడం సరికాదు'

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏలూరులో ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో పది నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను బూతులు తిట్టడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ పేర్కొన్నారు. విద్యార్థులను బూతులు తిడుతున్న డీన్‌ను సస్పెండ్ చేయాలని, విద్యార్థులను మానసిక ఒత్తిడి నుంచి దూరం చేయాలని ఆయన కోరారు. కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ అనుమతి లేకుండా జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. ఎం.జయంత్, ఎం.శివాజీ, మోక్షిత్, రాజు, కె.శివ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ఏలూరు గ్రామీణ: శనివారపుపేట కబేళా సమీప సచివాలయం రోడ్డులో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ప్రహరీని నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఆక్రమణ తొలగింపు సమయంలో స్థానికులు, అధికారుల మధ్య వివాదం జరగడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆక్రమణల తొలగింపు శనివారం కూడా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం

దెందులూరు: దెందులూరులోని సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అభివృద్ధి చేసేందుకు, అన్నక్యాంటీన్ ఏర్పాటు, 24 గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా కమిటీ సభ్యులు తీర్మానించారు.

షష్ఠి ఉత్సవాల నిర్వహణపై వర్గ పోరు

సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో, అధికారులు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నాగమ్మ) ఆలయ విషయంలో వివాదం నడుస్తున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి జరిగే షష్ఠి ఉత్సవాలపై ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ శుక్రవారం ఆలయం వద్ద ఇరువర్గాలతో సమావేశం నిర్వహించారు. తామంటే తాము నిర్వహిస్తామని పట్టుపట్టడంతో ఉత్సవాల నిర్వహణ కొలిక్కి రాలేదు. నాగమ్మకు పుట్టినిల్లు, మెట్టినిల్లు తమ కుటుంబీకులే అని, తామే ఉత్సవాలు నిర్వహిస్తామని ఓ వర్గం తెలిపింది. 2016 నుంచి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని మరో వర్గం చెప్పింది. ఇందులో భాగంగానే 2016, 2017, 2018లో ఉత్సవాలు తామే నిర్వహించామని గుర్తు చేసింది. 2019 నుంచి 2023 వరకు ప్రత్యర్థి వర్గమే ఉత్సవాలు నిర్వహించిందని, అయిదేళ్లు తాము కలుగజేసుకోలేదని తెలిపింది. 2024 వాళ్లే తమకు ఆలయ తాళాలు ఇచ్చారని, ఇప్పుడు అడ్డు చెప్పడం సరికాదని వివరిస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఆలయ విషయంపై హైకోర్టులో కేసు ఉందని, తీర్పు వచ్చిన తర్వాత కలెక్టర్ సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉత్సవాల విషయంలో ఇరువర్గాలు సామరస్యంగా ఉండాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరోసారి సమావేశం నిర్వహిస్తానన్నారు. దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ కూచిపూడి శ్రీనివాస్, నిడమర్రు సీఐ రజనీ కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దారు పూర్ణచంద్రప్రసాద్, చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

పెంచమంటే నరికేశారు

ఈనాడు-ఏలూరు: కూటమి ప్రభుత్వం ఒకవైపు చెట్లను నాటాలని, పర్యావరణాన్ని కాపాడాలని చెబుతుంటే కీలకమైన పరిశ్రమల జోన్‌లో ఉన్న భారీ వృక్షాలను రాత్రికి రాత్రే నరికించేశారు.

ఏలూరు సత్రంపాడులోని ఏపీఐఐసీ పార్కులో 20-25 ఏళ్ల నాటి ఐదు భారీ వృక్షాలు నరికేశారు. చెట్లు పెంచితే పారిశ్రామిక వాడల్లోనూ కాలుష్యం అదుపులోనే ఉంటుందనే విషయం అధికారులకు తెలియనిది కాదు. కానీ ఏపీఐఐసీ అధికారులు ఎవరికీ సమాచారమివ్వకుండా రోడ్డు పక్కన ఉన్న భారీ చెట్లను నరికించడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్లాట్లు అభివృద్ధికి అవసరమైన రహదారులు, డ్రెయిన్లు, పనులకు చెట్లు అడ్డుగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడి అరెస్టు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు పోలీసు స్టేషన్ పరిధిలో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేసిన కేసులో ఏడేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడ్ని పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఆటో చోరీ చేశాడన్న దురుద్దేశంతో గుడివాడవాసి అయిన నిందితుడు గూడవల్లి స్టీవెన్ అలియాస్ శ్రీను మరో ఇద్దరితో కలిసి 2007లో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేశారు. ఏలూరు శివారు సత్రంపాడు ఎమ్మార్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పెదపల్లి దుర్గారామప్రసాద్(21)ను కిరాయి కోసమని మాట్లాడుకొని పూళ్ల వద్దకు తీసుకొచ్చి దారుణంగా హతమార్చారు. దీనిపై అప్పట్లో పూళ్ల వీఆర్వో నేతల రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడైన గూడవల్లి స్టీవెన్ అరెస్టు అవగా జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అతడు 2018 నుంచి కోర్టు వాయిదాలకు గైర్హాజరవుతూ పరారీలో ఉన్నాడు. దీనిపై డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ యు.జె.విల్సన్ పర్యవేక్షణలోని ఎస్ఐ మదీనాబాషా, హెడ్‌కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాసు, కానిస్టేబుల్ జె.సురేష్ ప్రత్యేక బృందం గాలింపు చేపట్టగా శుక్రవారం తెల్లవారుజామున పట్టుపడ్డాడు. అతడిపై నాన్‌బెయిలబుల్ వారెంటు అమలు కోసం కోర్టుకు హాజరుపరిచారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

భీమడోలు న్యూస్‌టుడే: యండగండి గ్రామానికి చెందిన మజ్జి దుర్గ(60), ఆమె భర్త శ్రీను మోటారు సైకిల్‌పై గుండుగొలను గ్రామానికి నవంబర్ 9న వస్తుండగా గుర్తు తెలియని మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆమె శుక్రవారం చనిపోయింది. మృత దేహానికి శవ పరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని భీమడోలు ఎస్ఐ మదీనాబాషా తెలిపారు.

సిబ్బంది లేరు.. రోగుల బేజారు

ఏలూరు నేర వార్తలు, గ్రామీణ- న్యూస్‌టుడే: ఏలూరు సర్వజన ఆసుపత్రి అత్యవసర విభాగం వద్ద శుక్రవారం రాత్రి ఓపీ విభాగం సిబ్బంది లేక పోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారు. వైద్యం కోసం వచ్చిన రోగులకు ఓపీ చీటీలు రాసేందుకు రిసెప్షన్లో ఒక్కరు కూడా లేకపోవడంతో గంటకు పైగా రోగులు ఎదురుచూడాల్సి వచ్చింది. దీంతో పలువురు గర్భిణులు, అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన వారు నిరీక్షించాల్సి వచ్చింది. అత్యవసర విభాగంలో వైద్యురాలు ఉన్నా మందులు రాసేందుకు ఓపీ చీటీలు కూడా లేకపోవటంతో మరింత సమస్య ఎదురైంది. రోజూ నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు అత్యవసర విభాగంలో సేవలందిస్తున్నారు. సాయంత్రం విద్యార్థులు వెళ్లిపోవడంతో ఎవరూ లేకుండా పోయారు. విధుల్లో చేరాల్సిన సిబ్బంది పత్తా లేరు. వైద్య విద్యార్థులపై ఒదిలేసి కొంతమంది సిబ్బంది ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యాధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

అత్యవసర విభాగం రిసెప్షన్ కౌంటర్ వద్ద రోగుల నిరీక్షణ

● దెందులూరు మండలం గోపన్నపాలెం పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులకు గాను ఒకరే సేవలందిస్తున్నారు. మరో వైద్యుడు 104కు వెళ్లారని, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ డిప్యుటేషన్‌పై డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్నారని వైద్యురాలు తెలిపారు. పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారని చెబుతున్నా సిబ్బంది వివరాలు తెలిపే పట్టికలో సమాచారం అసంపూర్తిగా ఉంది. దీంతో పీహెచ్‌సీకి వచ్చే రోగులకు వైద్య సేవలు అరకొరగానే అందుతున్నాయి. మూవ్‌మెంట్ పుస్తకం సరిగా నిర్వహించడం లేదు. ఎవరు విధులకు వస్తున్నారో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

126 రకం వరి విత్తనం సాగుకు అనుమతివ్వాలి

దెందులూరు, న్యూస్‌టుడే: రబీలో 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతివ్వడంతోపాటు ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పోతునూరులో శుక్రవారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 126 రకం సాగు చేయొద్దని, ప్రభుత్వం కొనుగోలు చేయదని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేస్తుండడంతో ప్రత్యామ్నాయం లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతు సంఘం దెందులూరు మండలం అధ్యక్షుడు గండి రాజా, రైతులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంపై కేసు

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: ఈ నెల 12న జరిగిన రహదారి ప్రమాదంపై శుక్రవారం కేసు నమోదు చేశామని పెదవేగి ఏఎస్సై నూలు లక్ష్మీనారాయణ తెలిపారు. అంకన్నగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టరు డ్రైవరు పసుపులేటి సత్యనారాయణ తన ద్విచక్రవాహనంపై భార్య, మేనకోడలుతో ఏలూరు వెళ్తున్నారు. కొప్పాక వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురికీ గాయాలు కావడంతో ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోండి

నాయుడుగూడెం (పెదపాడు), న్యూస్‌టుడే : నివేశన స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని తహసీల్దారు ఆకుల కృష్ణజ్యోతి సూచించారు. నాయుడుగూడెంలో శుక్రవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి లబ్ధిదారులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి స్థలం పొంది ఇంకా నిర్మాణం ప్రారంభించని వారు తప్పనిసరిగా నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కూటమి నాయకులు కట్నేని యుగంధర్, అక్కినేని వంశీకృష్ణ, తెదేపా గ్రామ అధ్యక్షుడు అట్లూరి సుబ్రమణ్యం, వీఆర్వో అల్లు వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మేకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు కృష్ణజ్యోతి

ధాన్యం చోరీ

భీమడోలు, న్యూస్‌టుడే: పోలసానిపల్లి వద్ద 16వ నంబరు జాతీయ రహదారి పక్కన రైతులు ఆరబోసిన ధాన్యం బస్తాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ఎస్ఐ మదీన బాషా తెలిపారు. రైతు కోమటిపల్లి గోపినాథ్‌కు చెందిన పొలాన్ని మోర్ల విశ్వేశ్వరరావు, ప్రత్తిపాటి కనకరాజు కౌలుకు సాగు చేస్తున్నారు. ఖరీఫ్ పంట మాసూళ్లు పూర్తవడంతో ధాన్యాన్ని రహదారి పక్కన ఆరబోసి గురువారం రాత్రి 30 బస్తాల్లో పట్టుబడి చేసి నెట్టుకట్టారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసే సరికి దాదాపు రూ. 40 వేలు విలువ కలిగిన ధాన్యం మాయమవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి, కూటమి నాయకులు బాధిత రైతులను పరామర్శించారు. భీమడోలు హెడ్‌కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాసు కేసు నమోదు చేశారు.

దశమ వర్ధంతి

మీరు మానుండి దూరమై నేటికి 10 సంవత్సరములు గడిచిననూ మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కొండూరి సూర్యారావు గారు (K.S.రావు), ఏలూరు
జననం:1927 మరణం: 06-12-2015

భార్య: కొండూరి సరోజనమ్మ
కుటుంబ సభ్యులు


శ్రద్ధాంజలి

ఎందరో విద్యార్థులకు గురువులు మీరు నాన్నా! మాకు మాత్రం ఆదిగురువులు మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు ఆజన్మాంతం తలుచుకొనే అశ్రుకణం మీరే. ఘన నివాళులు అర్పిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతికై ప్రార్థిస్తూ...

శ్రీ మోటూరి సీతారామబ్రహ్మం గారు
Rtd హెడ్‌మాస్టర్
జననం: 1-11-1936 - మరణం: 6-11-2025

భార్య: వెంకటవరలక్ష్మి
కుమారులు - కోడళ్ళు
వెంకట సత్య నిరంజన్ - భాను
లక్ష్మీశ్రీధర్ - శుభ
మనుమరాండ్రు: సోనిక, ఆముక్త
మనుమడు: ఆమోఘ్‌రామ్
సోదరులు: మధుసూదనరావు, బలరామకృష్ణ

పెద్దకార్యం: ది. 16-11-2025 ఆదివారం పెదపాడు మం॥ పాత పెదపాడు గ్రామములోని శ్రీ దండమూడి వారి కళ్యాణ మండపములో జరుపబడును. కావున తెలియపర్చడమైనది.

(c) eenadu

పోలవరం
•పోలవరం • చింతలపూడి

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్. మధుబాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలన్నారు. ఈ సందర్భంగా బాలలకు వర్తించే చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ క్రాంతికుమార్, డీవైఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలు వినియోగించుకోవాలి

బాధిత కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం అందజేస్తున్న శ్రీకరబాబు, గంగాధరరావు తదితరులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: తపాలా శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని పోస్టల్ ఎస్పీ శ్రీకరబాబు కోరారు. రూ.557 ప్రీమియం చెల్లించిన వ్యక్తుల ప్రమాదవశాత్తూ చనిపోవడంతో రూ.10 లక్షలు చొప్పున పరిహారం మంజూరైంది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ అందజేశారు. పోస్టుమాస్టర్ గంగాధరరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి

వెంకటరాజుకు శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో సత్యనారాయణ మూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం సందర్శించారు. ఆయన పుట్టిన రోజు కావడంతో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనం, శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ఈవో మూర్తి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. ● ద్వారకాతిరుమలలో ఎమ్మెల్యే మద్దిపాటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 200 కిలోల భారీ కేక్ కోశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు లంకా సత్యనారాయణ, పోలిన శ్రీనివాసరావు, మొగతడకల ఓం ప్రకాశ్ చౌదరి, ఉమ్మిడి రత్నాజీ, నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, మంతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం రక్త నమూనాల సేకరణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షల కోసం పందుల నుంచి రక్త నమూనాలను, గర్భాశయ వ్యాధుల నిర్ధారణ కోసం ఆవులు, గేదెల నుంచి స్రావాల నమూనాలను సేకరించినట్లు జిల్లా పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల(ఏడీడీఎల్) సహాయ సంచాలకుడు పి.ఉదయ్ చెప్పారు. కొయ్యలగూడెం మండలంలోని పందుల పెంపకం షెడ్లను, జంగారెడ్డిగూడెం మండలంలోని రైతు పశువులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పశుసంవర్ధక శాఖ జంగారెడ్డిగూడెం సహాయ సంచాలకుడు పీవీఎస్ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎవరైనా రావొచ్చు.. ఏమైనా చేయొచ్చు..!

టి.నరసాపురం, పోలవరం, న్యూస్‌టుడే: పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక రక్షణ కరవైంది. రాత్రులు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా, పగలు పశువులకు ఆవాసంగా మారుతున్నాయి. పాఠశాల పని దినాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులే వాటి రక్షణ బాధ్యతలు చేపడుతుండగా, సెలవుల్లో అవి అందరికీ ఆవాసంగా మారుతున్నాయి. పోలవరం నియోజకవర్గంలో మొత్తం 472 పాఠశాలలు ఉండగా, వాటిలో 194 పాఠశాలలకు ప్రహరీలు లేవు. దాంతో కొన్ని పాఠశాలల ఆవరణలు ఆక్రమణలకు సైతం గురవుతున్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'నాడు-నేడు'లో మంజూరైన మరి కొన్ని పాఠశాలల ప్రహరీలు నిధుల కొరతతో వివిధ దశల్లో నిలిచి పోయాయి.

కేతవరంలో ప్రహరీ లేని బంధంచర్ల పాఠశాల

పోలవరంలో ప్రారంభంలోనే నిలిచిన నిర్మాణం

ప్రమాదాలకు నెలవుగా..

మండలంలోని బంధంచర్ల, అల్లం రాజుపాలెం, కేతవరం, పోలవరం వంటి గ్రామాల్లోని పాఠశాలలు రహదారి పక్కన ఉండటంతో పాటు పశువులు, విష పురుగులు తిరిగేందుకు వీలుగా ఉండటంతో విద్యార్థులు భయానికి గురవుతున్నారు.

పాఠశాలలకు ప్రహరీలు లేక ఇబ్బందులు

నియోజకవర్గంలో పాఠశాలలు		ప్రహరీలు లేనివి
టి.నరసాపురం	60	10
బుట్టాయగూడెం	131	76
పోలవరం	60	33
కుక్కునూరు	65	30
వేలేరుపాడు	54	9
కొయ్యలగూడెం	53	14
జీలుగుమిల్లి	49	22

పశువులు, పాముల బెడద..

గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేసి 15 ఏళ్లు దాటింది. అయితే పాఠశాలకు నేటికీ ప్రహరీ నిర్మించలేదు. దాంతో పశువులు, పాముల బెడదతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని బంధంచర్లకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు లింగాల రాజేశ్, మేకా శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

భద్రపరచడం ఇబ్బంది..

ప్రహరీలు లేని పాఠశాలల్లో ప్రభుత్వం అందించిన విలువైన విద్యా, క్రీడా సామగ్రిని భద్రపరచడం, కిచెన్ గార్డెన్ పెంచడం ఇబ్బందిగా ఉందని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

10 AM to 1 PM మీ సమస్య మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి శివారు ప్రాంతాల్లో మందుబాబులు రాత్రి వేళల్లో మద్యం తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. - **వర్రె ప్రసాద్, సామాజిక కార్యకర్త.**

✔ రాత్రి వేళల్లో నిఘా పెంచి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై చర్యలు తీసుకుంటాం.- **సతీశ్‌కుమార్, ఎస్సై.**

వీరేశ్వరుడికి లక్షబిల్వార్చన

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో అవంతి సీడ్స్ యజమాని అల్లూరి ఇంద్రకుమార్ శుక్రవారం లక్ష బిల్వార్చన చేశారు. పూజ కార్యక్రమాల అనంతరం దేవాలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భోగలింగేశ్వరుడికి అలంకరణ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం శివాలయంలో ఉమా సమేత భోగలింగేశ్వరుడికి ప్రత్యేక అభిషేకం అనంతరం శుక్రవారం వెన్నెలతో అలంకరించారు.

లక్కవరం మసీదులో సంబరాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మసీదుల్లో సేవలందించే మతగురువులు ఇమామ్, మౌజన్‌లకు 12 నెలల వేతన బకాయిలు విడుదల చేసినందుకు లక్కవరం మసీదులో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు మసీదు ఇమామ్ బాబర్ అలీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. పరస్పరం వీరంతా మిఠాయిలు పంచుకున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : చిర్రి

బయ్యనగూడెంలో కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతు సేవాకేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బయ్యనగూడెంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు మద్దు బాల నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి పనులు

'ప్రజలతో ఎమ్మెల్యే' కార్యక్రమంలో రోషన్‌కుమార్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డు నిర్మాణ పనులు జంగారెడ్డిగూడెం నుంచి దేవులపల్లి వరకు శనివారం నుంచి ప్రారంభిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజలతో ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవులపల్లి నుంచి తడికలపూడి వరకు కూడా త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై ఇచ్చిన అర్జీలు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. బయ్యనపల్లి వంతెన, పట్టిసీమ నుంచి ఏలూరు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం రోడ్డు నిర్మాణం జరిగేలా కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాయకులు కొండ్రెడ్డి కిశోర్, నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట రోడ్డులో ఐటీఐల అభివృద్ధిని ఆవిష్కరించిన బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రమాణ స్వీకారోత్సవాలు.. గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి అల్లూరి రామకృష్ణ ఛైర్మన్‌గా శుక్రవారం కొలువుదీరింది. ఈ కార్యక్రమంలో రోషన్ కుమార్ పాల్గొన్నారు. సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

పత్తికొనుగోలు కేంద్రం... సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఏఎంసీలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని రోషన్‌కుమార్ ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ దుర్గాపార్వతి, మార్కెటింగ్ ఏడీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే దర్బార్

వినతి అందుకుంటున్న బొరగం శ్రీనివాసులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. కొయ్యలగూడెంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ వచ్చిన వినతులను పార్టీ కార్యాలయానికి పంపించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సహకార సంఘాలతో రైతులకు ప్రయోజనం.. **పోలవరం, న్యూస్‌టుడే:** సహకార సంఘాలతో సన్న చిన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కృష్ణారావుపేట పీఏసీఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సహకార జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్లను బొరగం ప్రారంభించారు. సంఘ అధ్యక్షుడు కొణతాల ప్రసాద్, కార్యదర్శి దుర్గా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో ఆ విభాగంలో సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.సాయిబాందవి జిల్లాలో మూడో స్థానం సాధించిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సాయిబాందవిని శుక్రవారం అభినందించారు. కళాశాల విద్యార్థినులు కావ్య, పావని, మల్లేశ్వరి ఈ పోటీల్లో ప్రతిభ చూపారు. వీరికి సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

గుండె వైద్య శిబిరం

కామవరపుకోట, న్యూస్‌టుడే: తాడికలపూడిలో శుక్రవారం సర్పంచి పసుమర్తి పార్థసారధి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం పివిఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు 70 మంది రోగులకు ఈసీజీ, ఎకో, షుగర్, బీపీకి సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ గోపిరెడ్డి గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

భయపడాలా.. పాఠం వినాలా..?

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం తాట్కూరుగొమ్ము ప్రాథమిక పాఠశాల శిథిలస్థితికి చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ భవనంలో ఇద్దరు విద్యార్థులు బిక్కుబిక్కుమంటూనే చదువు సాగిస్తున్నారు. భవనం లోపల గదులు పాడవటంతో బయట వరండాలో చదువుకుంటున్నారు. శ్లాబు పెచ్చులూడటంతో వర్షం పడినప్పుడల్లా పాఠశాల వెనుకున్న షెడ్డులో కూర్చుని పాఠాలు వింటున్నారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు పంపాలంటే భయపడుతున్నారు.

నిర్వహణ నీరుగార్చారు..!

జీలకర్రగూడెంలో శిథిలస్థితిలో నీటి తొట్టె

కామవరపుకోట, న్యూస్‌టుడే: పశువుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. పశువుల నీటి తొట్టె నిర్వహణ సక్రమంగా లేక చెత్త కుండీని తలపిస్తోంది. జీలకర్రగూడెం పశువుల ఆసుపత్రి ఆవరణలో మూగ జీవాలకు తాగు నీరు అందించేందుకు నిర్మించిన నీటి తొట్టెలో మొక్కలు పెరిగాయి. గత వైకాపా ప్రభుత్వం నీటి తొట్టెల నిర్వహణ పట్టించుకోకపోవడంతో చాలాచోట్ల శిథిలస్థితికి చేరాయి. వీటికి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరారు.

మీరే బాగు చేయించాలని...

విద్యార్థిని బల్లపై వదిలి వెళ్లిన తండ్రి

గాయపడిన చందు

చింతలపూడి, న్యూస్‌టుడే: నా కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్లి బాగు చేయించాలని కొడుకుని పాఠశాల బల్లపై పడుకోబెట్టి తండ్రి ఇంటికి వెళ్లిన ఘటన చింతలపూడి పట్టణంలోని సుబ్బరాజు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. తిరువీధుల చందు సుబ్బరాజు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గత నెలలో తొమ్మిదో తరగతి విద్యార్థి ఒకరు చందుపై దాడి చేయడంతో చెయ్యి విరిగింది. అప్పటి నుంచి చందు చెయ్యి నొప్పితో బాధపడుతున్నాడు. శుక్రవారం ఉదయం చందును తండ్రి దావీదు తీసుకొచ్చి బయట ఉన్న బల్లపై పడుకోబెట్టి వెళ్లిపోయాడు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ భారతి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు వెళ్లి చందును తండ్రికి అప్పగించారు. దాదాపు నాలుగు గంటల పాటు చందు బయట బల్లపైనే పడుకుని ఉన్నాడు.

డీవైఈవో విచారణ ఈ ఘటనపై శుక్రవారం సాయంత్రం డీవైఈవో సుధాకర్, ఎంఈవో కిరణ్‌బాబులు పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఈవో మాట్లాడుతూ విద్యార్థి చందు ఆసుపత్రి ఖర్చులు భరించి శస్త్రచికిత్స చేయిస్తామని ఉపాధ్యాయులు చెప్పినా తర్వాత సక్రమంగా స్పందించలేదనే కారణంతో విద్యార్థి తండ్రి శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో వాగ్వాదానికి దిగి విద్యార్థిని పాఠశాలలోనే వదిలేసి వెళ్లినట్లు తెలిసింది. విద్యార్థికి కామెర్లు రావడంతో తగ్గిన తర్వాత శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని డీవైఈవో తెలిపారు. ఈ ఘటనపై వివరాలు సేకరించి కారకులైన వారిపై చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: నాటుసారా ప్రభావంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సారా నిర్మూలనకు సహకరించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య తెలిపారు. చింతలపూడి మండలం రేచర్లలో నాటుసారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యానికి అలవాటుపడి అప్పులు చేయడంతోపాటు, ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారని చెప్పారు. సీఐ అశోక్, ఎంపీపీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తురాలితో ఉద్యోగిని దురుసు ప్రవర్తన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల దేవస్థానం డార్మెటరీలో పనిచేస్తున్న ఉద్యోగిని కాలినడకన వచ్చిన భక్తురాలితో దురుసుగా ప్రవర్తించింది. దీంతో భక్తురాలు ఫిర్యాదు పుస్తకంలో నమోదు చేశారు. తణుకుకు చెందిన పి.గీత తన స్నేహితులు, తన ఇద్దరు పిల్లలతో కలిసి కాలినడకన శుక్రవారం ద్వారకాతిరుమల వచ్చారు. కేశఖండనశాల వద్ద ఉన్న డార్మెటరీకి వెళ్లి అక్కడ ఉన్న ఉద్యోగిని రూము కోసం అడిగింది. ఆ ఉద్యోగి దురుసుగా సమాధానం చెప్పడంతోపాటు చోటు లేదని చెప్పింది. దీంతో ఇద్దరి మధ్య వాగ్వావాదం జరిగింది. ఈ విషయాన్ని భక్తురాలు ఫిర్యాదు పుస్తకంలో రాశారు.

14 పాఠశాలల బస్సులపై కేసుల నమోదు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పరిధిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించి 14 పాఠశాలల బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఆర్టీవో రంగనాయకులు తెలిపారు. ఏఎంవీఐలు కేడీవీ రవిగోపాల్, సీహెచ్ సత్యనారాయణమూర్తి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం గంగవరం శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 23,500 స్వాధీనం చేసుకున్నామన్నారు.

అడిగి తెలుసుకొని.. పరిష్కారం చూపి

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

ఈనాడు మీతోడు

వద్రుగూడెంలో స్థానికులతో మాట్లాడుతున్న రాంబాబు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పట్టణంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో వద్రుగూడెం, భట్టువారిగూడెం రోడ్డులో వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వారి సమస్యలను నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొన్ని సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. మరికొన్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

❑ వద్రుగూడెంలో అంతర్గత దారులు గుంతలు పడి రాకపోకలకు అసౌకర్యంగా మారాయి. రోడ్లకు మరమ్మతులు చేయాలి. కొన్నిచోట్లా సిమెంట్ రోడ్డు వెంబడి అంచులు సరిచేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- లక్ష్మణ్‌రావు, వద్రుగూడెం.**

❑ భట్టువారిగూడెం వెళ్లే మార్గం పెద్ద గుంతలతో ఇబ్బందికరంగా మారింది. వర్షాకాలం వరదనీరు రోజుల తరబడి రహదారులపైనే నిలుస్తుంది. వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు.**- రాయుడు, భట్టువారిగూడెం.**

❑ మోడల్‌కాలనీలో మెరక ప్రాంతాల్లో తాగునీరు సరఫరా కావడం లేదు. డ్రెయిన్లు లేక మురుగు నీరు నివాసాల మధ్యనే నిలిచిపోతుంది. దీనివల్ల దుర్వాసనతోపాటు దోమలు విజృంభిస్తున్నాయి. రహదారులు మరమ్మతులు చేయాలి. **- రామ్మోహనరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు.**

❑ పట్టణంలో ప్రధాన రహదారి మలుపుల్లో చాలాచోట్లా డ్రెయిన్‌పై మూతలు లేక ప్రమాదకరంగా ఉంది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. **- రవికుమార్, వ్యాపారి.**

❑ పాత చింతలపూడిలో తాగునీటి పైపులు లీకులై కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. **- సుబ్రహ్మణ్యం**

వెంటనే స్పందిస్తూ.. వద్రుగూడెంలో అంతర్గత రహదారులకు మరమ్మతులు చేస్తాం. భట్టువారిగూడెం వెళ్లే మార్గంలో తారు రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపాం. వీధి దీపాలు సరిచేస్తాం. ప్రధాన రహదారి మలుపుల్లో డ్రెయినేజీపై మూతలు వేసి సమస్య పరిష్కరిస్తాం. మోడల్ కాలనీలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు మందు పిచికారీ చేస్తాం. పట్టణంలో తాగునీటి పైపులైన్లు సరిచేసి శుభ్రమైన నీటిని సరఫరా చేస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్, చింతలపూడి.**

బస్సు రూటుపై సర్వే

పోలవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు డిపో నుంచి పోలవరం మీదుగా హైదరాబాద్ నడుపుతున్న బస్సులో సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని పోలవరం మండలంలోని ప్రయాణికుల వినతి మేరకు ఆర్టీసీ అధికారులు ఇటీవల రూటు సర్వే నిర్వహించారు. పోలవరం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం మీదుగా రెండో సర్వీసు ప్రవేశ పెట్టే విషయమై ఆలోచన చేస్తున్నామని కొవ్వూరు డిపో మేనేజర్ నాయిక్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. గతంలో హైదరాబాద్ డిపోతో పాటు కొవ్వూరు డిపో వారు రెండు సర్వీసులు నడిపారు. హైదరాబాద్ డిపో బస్సు తీసివేయడంతో కొవ్వూరు డిపో బస్సు మాత్రమే ఉండటం వలన ప్రయాణికులు టిక్కెట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.

ప్రకటన
మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఈపి నం. 11/2023 ఒ.ఎస్.నం. 96/2015
బిట్వీన్:
శ్రీ సరగడ సూర్యచంద్ర రావు, తండ్రి: సత్యనారాయణ, 42 సం. డోరు నం. 7-37, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం
మరియు ..... డిక్రీ హోల్డర్
శ్రీ ఆనెం శ్రీ వెంకట సుభాష్, తండ్రి: భాస్కర రామకృష్ణారావు, 45 సం. డోరు నం.16-1, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం ... జేడీఆర్
వేలం తేదీ 5-12-2025
పై నంబరు ఈపి బాకీకి గాను జేడీఆర్‌కు గల ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ది. 5-12-2025వ తేదీన ఉదయం 10.30 ని.ల లగాయితు పై కోర్టువారి ఎదుట వేలం జరుగును. వేలం పాట పాడుకునేవారు వేలపు షరతులు శ్రీ కోర్టు వారి నజరాత్ నందుగానీ డిక్రీహోల్డర్ తరపు న్యాయవాది గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవచ్చును.
షెడ్యూలు ఆస్తి వివరం: పశ్చిమ గోదావరి జిల్లా, (ప్రస్తుతం ఏలూరు జిల్లా) జంగారెడ్డిగూడెం సబు రిజిస్ట్రారు పరిధిలో గల లక్కవరం గ్రామం లోని సర్వే సం. 413లో గల య. 1.00 సెంట్లు (మొత్తం విస్తీర్ణం య. 2.77 సెంట్లులో మధ్య భాగం) ఈ క్రింది సరిహద్దుల మధ్య:
తూర్పు: సర్వే నం. 413లో గల మిగిలిన భూమి, దక్షిణం: ఆనెం ప్రభాకర్ గారి భూమి, పడమర: సర్వే నం. 413లో గల మిగిలిన భూమి (య. 0.77 సెంట్లు), ఉత్తరం: దారి
పై సరిహద్దుల మధ్యగల భూమి విస్తీర్ణం య.1.00 సెంట్లు అన్ని ఈజుమెంట్ హక్కులతో సహా
డిక్రీహోల్డర్ విలువ రూ. 2,00,000/-
అమీన్ విలువ : రూ. 12,00,000/-
సబ్-రిజిస్ట్రారు జంగారెడ్డిగూడెం వారి విలువ: రూ. 17,00,000/-
(ఈ ప్రకటన ది.5.11.2025వ తేదీన శ్రీ కోర్టువారు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది)
జంగారెడ్డిగూడెం 12.11.2025
సం/- ఎన్.వి.బి.ఎల్.ఆచారి, న్యాయవాది జంగారెడ్డిగూడెం, సెల్: 94402 15126

పాఠశాలకు ఇనుప గేటు ఏర్పాటు.. **ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ఎమ్మెల్యే మద్దిపాటి పుట్టిన రోజు సందర్భంగా రామసింగవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు జి.కొత్తపల్లి సొసైటీ అధ్యక్షుడు రేగంటి రాంబాబు రూ.50 వేలు వెచ్చించి ఇనుప గేటు ఏర్పాటు చేశారు. దీనిని శుక్రవారం ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన విద్యార్థులకు మిఠాయిలు, విద్యా సామగ్రి అందజేశారు. రాంబాబు ఆధ్వర్యంలో జి.కొత్తపల్లి ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నసమారాధన చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.. **చింతలపూడి, న్యూస్‌టుడే:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఎమ్మెల్యే ప్రారంభించారు.

ముగ్గురు విద్యార్థుల ఎంపిక.. **చింతలపూడి, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీకి నియోజకవర్గం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. లింగపాలెం మండలం రంగాపురం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని కె.వంశిక, చింతలపూడి మండలం యర్రగుంటపల్లి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.అమృత మేఘన, జంగారెడ్డిగూడెం లక్కవరం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి ఎ.లిఖిత్ ఎంపికయ్యారు. ఈ ముగ్గురికి అమరావతిలో తుది పరీక్ష నిర్వహించి ఒకరిని మాక్ అసెంబ్లీకి ఎంపిక చేయనున్నారు.

ఏఎంసీ పాలకవర్గం మొదటి సమావేశం.. **జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మొదటి సమావేశం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించారు. కమిటీ ఛైర్‌పర్సన్ దుర్గాపార్వతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పలు అంశాలపై చర్చించారు. ఏడీఎం శ్రీనివాసరావు, ఏఎంసీ కార్యదర్శి బాషా, వ్యవసాయశాఖ ఏడీ బుజ్జిబాబు పాల్గొన్నారు.

700 టన్నుల ధాన్యం సేకరణ.. **చింతలపూడి, న్యూస్‌టుడే:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మండలంలో ఇప్పటివరకు 700 టన్నుల ధాన్యం సేకరణ జరిగినట్లు వ్యవసాయశాఖ జేడీ హబీబ్ బాషా తెలిపారు. మల్లాయిగూడెం, రాఘవాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జేడీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి.. **టి.నరసాపురం, న్యూస్‌టుడే:** రైతులు, ఉద్యోగుల సహకారంతోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని మక్కినవారిగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ అన్నారు. సహకార వారోత్సవాలు సందర్భంగా ఆ సంఘం వద్ద సహకార జెండా ఎగుర వేసిన అనంతరం మాట్లాడారు.

అవి ఇవి అన్నీ

ఎట్టకేలకు పనులు ప్రారంభం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం - జంగారెడ్డిగూడెం మార్గంలో బూసరాజుపల్లి నుంచి రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు చేపట్టారు. బూసరాజుపల్లి శివారు కొత్త సింగన్నపల్లి నుంచి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు 5.8 కి.మీ. మేర తారు రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రభుత్వం రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. ఏడు నెలల కిందట పనులు చేపట్టారు. భారీ వర్షాలు, సాంకేతిక కారణాల వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పనులు చురుగ్గా పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని డీఈ తాజుద్దీన్ తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే బృందం : పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లోని అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. టి.నరసాపురం ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ కార్యాలయ సంరక్షణాధికారి సీహెచ్ శ్రీకాంత్ మాట్లాడారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ✦ కొయ్యలగూడెంలో కొవ్వూరు రోడ్డులోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి, మిఠాయిలు అందజేశారు. పెండ్యాల రామాదేవి ఆర్థిక సహాయంతో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ఆలయాలకు కార్తిక శోభ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయాల్లో బహుళ దశమి శుక్రవారం సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత, ఫలామృత అభిషేకాలను అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. ఆకాశ దీపం, శివలింగాకారంలో దీపాలు వెలిగించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

అయ్యప్ప మార్గం ఆధ్యాత్మికతకు వేదిక

చాట్రాయి, న్యూస్‌టుడే: అయ్యప్ప మార్గంతో మానవుల్లో ఆధ్యాత్మిక చింతన పెరిగి సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తిగా నిలుస్తారని గురుస్వామి ద్రోణంరాజు అప్పారావు తెలిపారు. చాట్రాయిలో అయ్యప్ప ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి పడిపూజ నిర్వహించారు. పెద్ద ఎత్తున దీక్షాపరులైన స్వాములు హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుస్వామి దంపతులు అప్పారావు, వల్లీ కుమారిలను సన్మానించారు.

మహిళల ఆరోగ్యానికి 'సురక్ష' కవచం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం లాంటిదని మెప్మా జిల్లా కోఆర్డినేటర్ సీహెచ్.మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం నూజివీడులోని స్త్రీ శక్తి భవనంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సఖీ సురక్ష కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. పట్టణ సమన్వయకర్త పార్వతి, ఏపీఎం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

భవన క్రమబద్ధీకరణకు అవకాశం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో అనుమతి లేకుండా, ప్లాన్ డీవియేషన్ ఉన్న నివాస, నివాసేతర భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.[illegible] తెలిపారు. 31-08-25కు ముందు నిర్మించిన వాటికి మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వివరాలకు పట్టణ ప్రణాళిక విభాగ అధికారిని సంప్రదించాలన్నారు.

మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోండి

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.రమణబాబు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కానుకొల్లులో ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి ఇంటింటికీ వెళ్లి వాట్సాప్ సేవలపై అవగాహన కల్పించారు. జనన మరణ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆర్టీసీ బస్సు టిక్కెట్లు వంటి ఎన్నో సేవలను ఇంటివద్దనే ఉండి పొందొచ్చని తెలిపారు. ఇందుకోసం చరవాణిలో 9552300009 నంబరు నిక్షిప్తం చేసుకుని వాట్సాప్ నుంచి హాయ్ అని సందేశం పంపితే కావాల్సిన సేవలన్నీ అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రామ సర్పంచి, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తయ్యేనా?

ముసునూరులో రైతు సేవా కేంద్రం-2 దుస్థితి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పాలన తీసుకొస్తామంటూ గత పాలకులు గొప్పలు పలికారు. గ్రామ సచివాలయాలతో పాటు రైతు సేవా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటు చేసి ప్రజల అవస్థలు తీర్చుతామన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అసంపూర్తి భవనాలు దర్శనమిస్తున్నాయి. నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడంతో పనులు మధ్యలో నిలిపేశారు. ఆయా గ్రామాల్లో పిచ్చిమొక్కల మధ్య భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి.

ఇరుకు గదుల్లో అవస్థలు.. భవనాలు పూర్తికాకపోవడంతో పాత పంచాయతీ కార్యాలయాలు, అద్దె భవనాల్లో సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఆయా భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు లేక ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారు. రికార్డులకు భద్రత సైతం లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకోని భవనాలను పూర్తిచేయాలని కోరుతున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

భవనాలు	మంజూరైనవి	పూర్తయినవి	పూర్తికానివి
సచివాలయాలు	75	45	30
రైతు సేవా కేంద్రాలు	77	37	40
హెల్త్ సెంటర్లు	66	13	53

ఉన్నతాధికారులకు నివేదించాం.. 'నూజివీడు నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం' అని నూజివీడు పంచాయతీ రాజ్ డీఈ కమల్‌కిశోర్ తెలిపారు.

సంపద సృష్టి వట్టిమాటేనా..?

పల్లెల్లో స్వచ్ఛత కనుమరుగు

చాట్రాయి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద సృష్టించాలనే లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం నిర్దేశించి ఏడాదిన్నర గడిచింది. క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ లోపంతో సంపద కేంద్రాల 'శిథిల' రూపును కూడా మార్చలేక పోయారు. ప్రతి గ్రామం శుభ్రంగా ఉండటంతోపాటు చెత్త నుంచి సంపద సృష్టించాలని గత తెదేపా పాలనలో కేంద్రాలను నిర్మించగా తర్వాత వచ్చిన వైకాపా వాటిని నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా గ్రామాల్లో స్వచ్ఛత కనుమరుగైంది.

● నూజివీడు నియోజకవర్గంలో ఆగిరిపల్లిలో 25, నూజివీడులో 27, ముసునూరులో 16, చాట్రాయిలో 18 పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాలున్నాయి. గ్రామాల్లో హరిత రాయబారుల ద్వారా సేకరించిన చెత్తను ఈ కేంద్రాలకు తరలించాలి. అక్కడ వర్మీకంపోస్టు తయారు చేసి రైతులకు విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సృష్టించాలి. కానీ చెత్త సేకరణ నిమిత్తం సమకూర్చిన ట్రాక్టర్లు, ఆటోలు, రిక్షాలు చాలా గ్రామాల్లో మూలకు చేరాయి. కొందరు సొంత అవసరాలకు వాడుకుని పాడయ్యాక పక్కన పడేశారనే ఆరోపణలు ఉన్నాయి. ● శివారు ప్రాంతాల్లో ఉన్న సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారి తుప్పలు, చెట్లు నడుమ మిగిలాయి. చాట్రాయి మండలం పోలవరంలో చింతలపూడి రోడ్డులోని కేంద్రం మందుబాబులకు అడ్డాగా మారింది. సి.గుడిపాడు, చిత్తపూరు, చీపురుగూడెం గ్రామాల్లో జూదాలకు నిలయంగా మారాయి.

బూరుగుగూడెంలో నిరుపయోగంగా కేంద్రం

ఆదాయ వనరులు లేక.. 'ఆదాయ వనరులు లేక సంపద కేంద్రాల నిర్వహణ కొంత మేర వెనకబడింది. కార్యదర్శులతో సమీక్ష చేసి ఇవి పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకుని సంపద సృష్టిస్తాం' అని నూజివీడు డీఎల్పీవో ఎంపీఎస్ సుందరి తెలిపారు.

అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు: కామినేని

ధాన్యం ట్రాక్టరును నడుపుతున్న ఎమ్మెల్యే

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గత తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి షష్ఠి వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సూచించారు. సింగరాయపాలెం- చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో శుక్రవారం ఆర్డీవో అచ్యుత అంబరీష్ అధ్యక్షతన వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈసారి తెప్పోత్సవం, అన్నదానం ఆదివారం రావడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉండటంతో గతంలో కంటే రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. అగ్నిమాపక వాహనం, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. లైఫ్ జాకెట్లు, సుమారు పది మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, రెండు వైద్యశిబిరాలను నిర్వహించాలని, దంతోపాటు బెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి వైద్యాధికారి రాకపోవడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ మాట్లాడుతూ బయట సీసీ కెమెరాలు, ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారు లతీఫ్ పాషా, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, గుడివాడ డిపో మేనేజర్ సునీల్‌కుమార్, ఆలయ ఈవో ఆర్.గంగాశ్రీదేవి పాల్గొన్నారు. ● బొమ్మినంపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి దారం సుధ, నాయకులు ఏఎంసీ జి.వెంకటమణి, ఏవో వేణుమాధవ్, నాయకులు పాల్గొన్నారు.

మోదీ పాలన దేశానికే ఆదర్శం

కైకలూరు, నూజివీడు రూరల్, ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో భాజపా శ్రేణులతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకటరాంప్రసాద్, ఎంపీపీ అడవికృష్ణ,

నూజివీడులో సంబరాలు నిర్వహిస్తున్న నాయకులు

భాజపా నాయకులు పాల్గొన్నారు. ★ నూజివీడు భాజపా పట్టణ అధ్యక్షురాలు ఎం.నాగరాణి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. సీనియర్ నాయకులు వైఎస్.దొర్ల, ఎం.రాజశేఖర్, బి.అప్పారావు, ఎస్.వసుంధరదేవి పాల్గొన్నారు. ★ సింగరాయపాలెంలో భాజపా శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, సీనియర్ నాయకులు పసల విశ్వేశ్వరరావు, మండలాధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

హరికథాగాన ఆరాధనోత్సవాలు ప్రారంభం

శేషాచలపతి రావును సత్కరిస్తున్న నిర్వాహకులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: హరికథాగాన ఆరాధనోత్సవాలు శుక్రవారం నూజివీడులో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సనాతనధర్మ సభ్యులు బసవరాజు అప్పారావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సంస్కృత భాషా పండితులు టి.[illegible] కృష్ణ హరికథ ఆవిర్భావ ప్రసంగం చేశారు. విప్రవిభూషణ్ కేవీఎల్ఎన్.రామచంద్రమూర్తి, సంగీత విద్వన్మణి వేంపాటి శేషా చలపతిరావులను ఆరాధనోత్సవాల కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆంధ్ర భాషా పండితులు చల్లా లక్ష్మీ నరసింహమూర్తి హరికథా సమగ్ర పరిశీలన ప్రసంగం చేశారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత, దాలిపర్తి ఉమామహేశ్వరి భాగవతారిణి సుగ్రీవ విజయం హరికథను వినిపించారు. హైదరాబాద్‌కు చెందిన ఆంధ్రనాట్యప్రముఖులు కళాకృష్ణను ఘనంగా సత్కరించారు.

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

ముసునూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రధాన రహదారుల్లో పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వలసపల్లి నుంచి గుడిపాడు, లోపూడి, గుళ్లపూడి, గుడిపాడు నుంచి చెక్కపల్లి, ముసునూరు నుంచి వలసపల్లి, గోపవరం నుంచి కాట్రేనిపాడు, ముసునూరు నుంచి చింతలవల్లి, గోగులంపాడు, చెక్కపల్లి వైపు వెళ్లే రహదారుల్లో మలుపులు మృత్యు కుహరాలుగా మారాయి. ఇరుకుగా ఉండే ఆయా మార్గాల్లో నిత్యం వందలాది మంది వాహన దారులు రాకపోకలు సాగిస్తుంటారు. కనీసం మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు, రక్షణ చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ఆర్ అండ్‌బీ డీఈ బాబూరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

తాగు నీరు కలుషితం!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం ఈదర ప్రధాన రహదారిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో తాగునీటి కుళాయి చుట్టూ మురుగు నీరు ఉంది. దాంతో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, రోగాలు ప్రబలుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపడతామని ఎంపీడీవో బి.ఆనందబాబు తెలిపారు.

కబ్జాదారులకు నోటీసులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గొల్లపల్లిలో ప్రభుత్వ స్థల ఆక్రమణలను తొలగించాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అధికారులను ఆదేశాలు జారీ చేశారు. 'ప్రభుత్వ స్థలం కబ్జా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. మండల అధికారులు వివరణ కోరారు. శుక్రవారం డీఎల్పీవో ఎంపీఎస్ సుందరి, ఎంపీడీవో రామచంద్రరావు, తహసీల్దారు బద్రు, ఈవోపీఆర్డీ, గ్రామ కార్యదర్శులు హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి రికార్డులు పరిశీలించారు. గొల్లపల్లిలో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నించిన వ్యక్తులకు ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శివరంగారావు, శోభన్‌బాబుల ద్వారా ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినట్లు నోటీసులు జారీ చేసినట్లు డీఎల్పీవో తెలిపారు. అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన గృహాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నోటీసులు ఇవ్వకపోవడం విమర్శలకు తావిస్తోంది.

చికిత్స పొందుతూ మృతి

కైకలూరు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో గడ్డిమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై కైకలూరు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని దొడ్డిపట్ల గ్రామానికి చెందిన పోలుకొండ ఏలీషారావు (50) కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 11న మద్యం మత్తులో గడ్డిమందును తాగాడు. అర్ధరాత్రి సమయంలో వాంతులు చేసుకుంటుండగా గమనించిన అతని కుమారుడు గమనించి కైకలూరు, అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఐజాక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉండగా భార్య బతుకుతెరువు కోసం కువైట్‌లో ఉంటున్నారు.

గేటు పడితే.. అంతే!

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: రైల్వేగేట్లతో కైకలూరు నియోజకవర్గ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఏ రైలు ఏ సమయానికి వస్తుందో.. ఒక్కసారి గేటు పడితే ఎప్పుడు తెరచుకుంటుందో తెలియని దుస్థితి. డబుల్ విద్యుత్తు లైన్ ఏర్పాటైనప్పుడు రైళ్ల సంఖ్య పెరిగి ప్రయాణాలకు మరింత వెసులుబాటు ఉంటుందని ఇక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రజా రవాణాకు అవసరమయ్యే రైళ్లు ఒకటి రెండు మాత్రమే ఏర్పాటు చేసిన రైల్వే యంత్రాంగం పదుల సంఖ్యలో గూడ్స్ బండ్ల రాకపోకలకు అవకాశం కల్పించింది. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తంటాలు పడుతున్నారు. 10 కి.మీ. దూరంలో ఉన్న కైకలూరు, ఆకివీడు ప్రధాన రైల్వే స్టేషన్లలో రైలు నిలుపుదల చేయగానే ఇక్కడి రైల్వేగేట్లను మూసి వేస్తున్నారు. రైలు ఆయా గేట్ల వద్దకు చేరాలంటే సుమారు 20 నిమిషాలు పడుతుంది. ఆ సమయంలో ఒక రైలు వస్తుందో రెండు నుంచి మూడు వెళ్తాయో తెలియదు.

పడరాని పాట్లు.. కైకలూరు, ఆటపాక, వదర్లపాడు బ్రాంచి, భుజబలపట్నం, పల్లెవాడ, ఆచవరం, ఆలపాడు, మండవల్లి మండలం చావలిపాడు, భైరవపట్నం గ్రామాల్లో ఇదే సమస్య నెలకొంది. ఉదయం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఈ గేట్ల కారణంగా పడరాని పాట్లు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు సైతం వేచిచూడాల్సిన పరిస్థితి. రోజుకు 40 నుంచి 60 వరకు గూడ్స్ రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఇక పైవంతెనల నిర్మాణాలకు నివేదికలు పంపించామని గతంలో అధికారులు చెప్పినా నేటికీ స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో రైల్వే అధికారులు ప్రజల అవస్థలు గుర్తించి 10 నిమిషాలు ముందు గేటు వేసేలా, ఈ మార్గంలో గూడ్స్ రైళ్ల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బీడువాగు నుంచి ఇసుక తరలింపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాయపాలెం బీడువాగు నుంచి ఇసుకను కొందరు వ్యక్తులు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. జేసీబీ, ట్రాక్టర్లు పెట్టి ఇసుకను తరలించుకు పోతున్నా సచివాలయ సిబ్బంది, వీఆర్వో, కార్యదర్శి పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ వ్యవహారాన్ని ఫొటోలు, వీడియోలు తీసి తహసీల్దారుకు పంపించినా చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. తహసీల్దారు బద్రు వద్ద ఈ విషయం ప్రస్తావించగా వీఆర్వోను పంపించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ముదినేపల్లి, కైకలూరు, కలిదిండి, నూజివీడు రూరల్, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ముదినేపల్లి గ్రంథాలయంలో వారోత్సవాలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. జ్యోతి వెలిగించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకపఠనం ద్వారానే నిజమైన జ్ఞాన సముపార్జన సాధ్యమని, గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలన్నారు. అనంతరం నూతన కంప్యూటర్‌ను ప్రారంభించారు. సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీడీవో వై.రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. ● కైకలూరు శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, తెదేపా మండల అధ్యక్షుడు పి.త్రినాథరాజు, సాహితీమిత్రుల సంఘం ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకట నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తివెంకటరాంప్రసాద్ పాల్గొన్నారు. ● విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి పుస్తక పఠనం పైన దృష్టి పెట్టాలని నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న సూచించారు. నూజివీడులో వారోత్సవాలను ఆమె జ్యోతి వెలిగించి, నెహ్రూ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. తాను వారానికి ఒక పుస్తకం మొత్తం చదవడం పూర్తి చేస్తానని చెప్పారు. ● వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వై.శ్రీలత, కలిదిండిలో సర్పంచి బట్టు లీలాకనకదుర్గ, ఆగిరిపల్లిలో ఎంఈవో కె.ఆనంద్ కుమార్, సర్పంచి చవటపల్లి లక్ష్మీ విక్టర్‌బాబు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు.

నెహ్రూ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నమస్కరిస్తున్న వినూత్న

కైకలూరు:గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన నాయకులు

హత్య కేసులో భర్త అరెస్టు

విజయవాడ, న్యూస్‌టుడే: అనుమానం పెనుభూతమై భార్యను కిరాతకంగా నడిరోడ్డుపై పొడిచి హత్య చేసిన కేసులో కిరాతక భర్త దీపాల విజయ్‌ను విజయవాడ సూర్యారావుపేట పోలీసులు అరెస్టు చేశారు. భార్య సరస్వతి నడవడికపై అనుమానంతో గురువారం మధ్యాహ్నం ఆమె పనిచేస్తున్న ఆసుపత్రి సమీపంలోనే విజయ్ నడిరోడ్డుపై కత్తితో పొడిచి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో విజయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడికి ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి. న్యాయమూర్తి ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. సరస్వతి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం తల్లి, బంధువులకు అప్పగించారు.

పోలీసులమని చెప్పి.. నగదు లాక్కొని..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సీతారామపురంలో వ్యాన్ డ్రైవర్‌కు కొందరు పోలీసులమని చెప్పి బెదిరించి అతని వద్ద రూ.10,600 నగదు, చరవాణి లాక్కొన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రూరల్ ఎస్సై జ్యోతిబాసు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న వ్యాన్ క్లీనర్ ఎస్‌కే.మస్తాని గ్రామంలోని కాలువ సమీపంలో వాహనం నిలిపి అందులో కూర్చున్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి తాము రూరల్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఎస్సై, కానిస్టేబుల్ అని చెప్పారు. ఈ వ్యాన్ దొంగిలించి తీసుకొచ్చావంటూ బెదిరించారు. చేతులు వెనక్కి కట్టి కట్టి నగదు, చరవాణి బలవంతంగా లాక్కొని పారిపోయారు. కొద్ది సేపటికి వెనక్కి వచ్చి బెదిరించి ఫోన్ లాక్ తీయించారు. అనుమానం వచ్చి వేరే ద్విచక్ర వాహనంపై వారి వెంటపడినా తప్పించుకున్నారు. వ్యాన్ యజమాని కె. శ్రీనివాసరావు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని బాపులపాడు మండలం కొత్తపల్లికి చెందిన రామిశెట్టి నాగవెంకటసాయి ఉమామహేశ్వరరావు, గొల్లపల్లికి చెందిన బండారు రాజేశ్‌లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నామని ఎస్సై చెప్పారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న న్యాయమూర్తి లక్ష్మి

బాలల హక్కులను పరిరక్షించాలి

కైకలూరు, నూజివీడు రూరల్, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వీవీఎన్‌వీ లక్ష్మి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మాతా పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన వ్యాస రచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పవన్‌కాంత్, శివప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం థామస్, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ● నూజివీడులో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఓ.అనూష ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది ఎస్‌కేడీ.ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి అనూష

నూజివీడు: దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు

నూజివీడు రూరల్, ముదినేపల్లి, మండవల్లి, న్యూస్‌టుడే: నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అందరినీ అలరించారు. నూజివీడులో ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, ముదినేపల్లి ఎమ్యీవో నరేశ్‌కుమార్, మండవల్లిలో ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల వాహనాల తనిఖీ

15 బస్సులపై కేసులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పరిసర ప్రాంతాల్లో పాఠశాల, కళాశాలల బస్సులను ఎంవీఐలు టీవీ.కృష్ణవేణి, ఎల్.అన్నపూర్ణలు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 15 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలల బస్సులు ఏ విధంగా ఉండాలో చెక్‌లిస్ట్‌ను యాజమాన్యాలకు అందించినట్లు తెలిపారు. పదో తేదీ వరకు సమయం ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించామన్నారు. ఈ రోజు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. వాహనాలను సీజ్ చేయడంతో పాటు ఎఫ్‌సీలను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నూజివీడు బీసీఏ కళాశాలకు చెందిన బస్సులో సీటింగ్‌ను మార్చినట్లు గుర్తించి సీజ్ చేసి ఎఫ్‌సీ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. శ్రీసాయి ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ బస్సు పాఠశాల బస్సుగా మార్చకపోవడంతో రూ.4.25 లక్షల పన్ను కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ రహదార్లపై దమ్ముట్రాక్టర్లు రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు, భారీ జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

కైకలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని కైకలూరు సర్కిల్ సీఐ రవికుమార్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్ బాబు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్‌అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ షేక్ మీరావలి, ఇతర పోలీసులు అధికారులతో కలిసి మండలంలో ఉప్పుటేరు నుంచి ముదినేపల్లి మండలం పెదపాలపర్రు వరకు జాతీయ రహదారి-165పై ప్రమాదకర ప్రదేశాలను పరిశీలించారు. తరచూ వాహన ప్రమాదాలు జరిగే ప్రాంతాల వివరాలను నమోదు చేసుకున్నారు. నివారించేందుకు రోడ్డు మలుపుల వద్ద హెచ్చరిక సూచిక బోర్డులు, విద్యుత్తు దీపాలు, వేగ నియంత్రణకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు, రోడ్డు అంచులు, మధ్య భాగాన థర్మోప్లాస్టిక్ లైన్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇందుకు అవసరమైన సమగ్ర నివేదికను తయారు చేసి ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్‌కు అందించి సంబంధిత శాఖా అధికారులతో సమన్వయంతో తక్షణం అమలు చేసేలా చూస్తామన్నారు.

జాతీయ రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

అవి ఇవి అన్నీ

తీగజాతి మొక్కల తొలగింపు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెనుమల్లిలోని ప్రధాన రహదారిపై విద్యుత్తు స్తంభానికి, తీగలకు అల్లుకున్న తీగజాతి మొక్కలను శుక్రవారం విద్యుత్తు అధికారులు తొలగించారు. మొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారడంతో పాటు దీపం కనిపించకపోవడంపై 'ఈనాడు'లో 'అల్లుకున్న నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం' పేరిట కథనం ప్రచురితమైంది. ఏఈ పూర్ణచంద్రరావు స్పందించి వాటిని తొలగింపజేశారు.

నేడు ముదినేపల్లిలో వనసమారాధన.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి రైసుమిల్లులో శనివారం భాజపా ఆత్మీయ కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ తెలిపారు. శుక్రవారం ముదినేపల్లిలో వనసమారాధన కరపత్రాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యుడు ఎ.రాజశేఖర్‌పై పుత్తూరు కోర్టు ప్రాంగణంలో కొందరు వ్యక్తులు దాడికి పాల్పడినందుకు నిరసనగా నూజివీడులో న్యాయవాదులు శుక్రవారం న్యాయస్థానంలో తమ విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మన్నెం రమేష్, కార్యదర్శి యామలపల్లి హరిబాబు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ పదవీకాలం పొడిగింపు.. మండవల్లి, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు మత్స్యశాఖ కోఆపరేటివ్ సొసైటీ త్రిసభ్య కమిటీ పదవీకాలం మరో ఆరునెలల పాటు పొడిగించారు. శుక్రవారం మత్స్యశాఖ కమిషనరు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత కమిటీ ఛైర్మన్‌గా ఒరిగంజి బాబెల్‌రాజు, సభ్యులుగా బద్దె ఇమ్మానుయేల్, కలగంటి మానసయ్య ఉన్నారు.

పాలతో కచ్చితమైన ఆదాయం.. చాట్రాయి, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తిని మరింత పెంచేలా పాడి పోషకులు కృషి చేయాలని, పాల ద్వారా కచ్చితమైన ఆదాయం వస్తుందని కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు తెలిపారు. కొత్తగూడెం సంఘ సభ్యులు వెంకటరంగమ్మ కుమారుడు రవీంద్ర వివాహాన్ని పురస్కరించుకుని రూ.20 విలువైన బంగారు నాణెంను శుక్రవారం అయన అందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (దేవదాయ - ధర్మదాయ శాఖ)

గ్రూపు దేవాలయములు - శింగరాయపాలెం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

చేపల చెరువులు లైసెన్సు నిమిత్తం టెండర్ (కం) బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, శింగరాయపాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, శింగరాయపాలెం గ్రామాలలో సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్న చేపల చెరువు ఈ క్రింది పేర్కొన్న విధముగా ది. 25-11-2025వ తేదీ మంగళవారం మధ్యాహ్నం దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే ఈ దిగువ షెడ్యూలు ప్రకారం మరియు షరతులకు లోబడి కౌలుకు టెండరు (కం) బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

షెడ్యూలు

వ. నెం.	దేవస్థానం పేరు గ్రామము, మండలం, జిల్లా	చెరువు ఉన్న గ్రామం	రీ.సర్వే నెం.	భూ స్థితి	విస్తీర్ణం య. ట్లు	కౌలు కాలపరిమితి	ధరావతు రూ.	బహిరంగ వేలం నిర్వహించు తేదీ, ప్రదేశం మరియు, సమయం
1	శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శింగరాయపాలెం గ్రా. ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా	శింగరాయ పాలెం	34/2A	చెరువు	3-42	01.01.2026 నుండి 31.12.2028 వరకు అనగా 3 సంIIరములు	50,000/-	ది. 25-11-2025వ తేదీ మంగళవారం మ.గం. 1.00 లకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద

మిగతా వివరములకు కార్యనిర్వహణాధికారి, శ్రీ బావాజీ మఠం, శింగరాయపాలెం గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా నందు లేదా కార్యనిర్వహణాధికారి వారి సెల్ నెంబర్ 94935 14777 కు సంప్రదించగలరు.

శింగరాయపాలెం, ది: 10-11-2025 సం/- ఎ.కొండలరావు, కార్యనిర్వహణాధికారి, సెల్: 99084 50979

(c) eenadu

ఈనాడు
కాకినాడ
శనివారం నవంబరు 15, 2025

అమ్మ స్వర్ణం

కాకినాడ సూర్యారావుపేటలోని బాలాత్రిపుర సుందరి అమ్మవారికి శుక్రవారం లక్ష గాజులతో అలంకరణ చేశారు. స్వర్ణ చీరను ధరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి గాజులను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు కమిటీ తెలిపింది.
- న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

బాలల దర్పం

చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడలోని ఏపీఎస్పీ బెటాలియన్ స్కూల్‌లో చిన్నారులు చాచా నెహ్రూ వేషధారణలో అలరించారు. కమాండెంట్ నాగేంద్రరావు, సహాయ కమాండెంట్ దేవానంద రావు చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. - న్యూస్‌టుడే, సర్పవరం

ఆత్రేయపురం మండలం ర్యాలీలోని మండల పరిషత్ ప్రధాన పాఠశాలలో నెహ్రూ, గాంధీ వేషధారణలతో సందడి చేశారు. -న్యూస్‌టుడే, ఆత్రేయపురం

బక్క చిక్కుతున్నారు..

చిన్నారుల్లో పెరుగుతున్న పోషకాహార లోపం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

జిల్లాలో వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లల సంఖ్య పెరుగుతోంది. అంగన్‌వాడీల్లో చిన్నారులకు తగిన పోషకారం పంపిణీకి, వివిధ కార్యక్రమాల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చిస్తున్నా ఫలితం ఉండడం లేదు. క్షేత్ర స్థాయిలో ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం, తల్లిదండ్రుల అవగాహన రాహిత్యంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

బాలిక ఎత్తు కొలుస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఇవీ కారణాలు

- అంగన్‌వాడీల్లో ఇస్తున్న పోషకాహారాన్ని కొందరు తినడం లేదు. ఇంటిదగ్గర జంక్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నారు.
- బయట దుకాణాల్లో ప్యాకెట్లలో దొరుకుతున్న చిరుతిండ్లతో అనారోగ్యం పాలవుతున్నారు.
- గర్భిణిగా ఉన్నప్పుడు సరైన ఆహారం తీసుకోకపోవడం వారి పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

పర్యవేక్షణ కరవు

ఐసీడీఎస్ పరిధిలో ఒక్కో సెక్టార్‌లో 25 నుంచి 35 వరకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సెక్టార్‌కు ఒక్కో సూపర్‌వైజర్ ఉండాల్సి ఉండగా.. కొన్నిచోట్ల రెండు సెక్టార్లను ఒక్కరే పర్యవేక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. కాకినాడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో రేచర్లపేట, రాగంపేట.. పెదపూడి, కాకినాడ జగన్నాథపురం-1.. పెద్దాడ, జగన్నాథపురం-2... ఇలా రెండేసి సెక్టార్లకు ఒక్కరే సూపర్‌వైజర్ ఉన్నారు. దీంతో సరైన పర్యవేక్షణ లేకుండా ఉంది.

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు:1986
ప్రాజెక్టులు: 9
సెక్టార్లు: 78

ఇవి పాటించాలి..

- తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి.
- శీతలపానీయాలు, బయట ఆహారానికి దూరంగా ఉంచాలి.
- చిరుధాన్యాలు, పప్పుధాన్యాలతో కూడిన పదార్థాలు పెట్టాలి.
- పిల్లలు సెల్‌ఫోన్లకు బానిస కాకుండా ఆరుబయట ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

జిల్లా వ్యాప్తంగా గత సెప్టెంబరులో లెక్కలిలా..

చిన్నారులు	81,245
కొలతలు తీసిన వారి సంఖ్య	80,139
వయసుకు తగిన ఎత్తు లేనివారు	12,238
బరువు లేనివారు	5664

నిబంధనల ప్రకారం వయసుకు తగ్గ బరువు, ఎత్తు పెరగని పిల్లలు కనీసం 2 శాతానికి మించడానికి వీలులేదు. కానీ చాలాచోట్ల ఇది ఎక్కువగా ఉంది.

ఆసుపత్రుల్లో ప్రత్యేక చికిత్స

పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి 15 రోజులకోసారి బరువు తూచి వాటి ఆధారంగా సంపూర్ణ పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రాల వద్ద 15 రోజులపాటు చికిత్స అందిస్తున్నారు. బిడ్డ బరువుతోపాటు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.
- సీహెచ్ లక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసీడీఎస్, కాకినాడ

ఇంతగా కుక్కాలా.. ప్రాణాలెలా దక్కాల..?

పాఠశాలలు, కళాశాలలకు గ్రామాల నుంచి ఆటోల్లో వేలాడుతూ, వెనుక రేకుపై కూర్చుని మరీ ప్రాణాపాయ స్థితిలో ప్రయాణిస్తున్న తీరుకు ఈ చిత్రం నిదర్శనం. 14 నుంచి 18 మంది విద్యార్థులు ఒక ఆటోలో ప్రాణాలు ఆటో చోదకుడి చేతిలో పెట్టి మరీ నిత్యం ఇలానే వెళ్తున్నారు. ఆటో నడిపే వ్యక్తికి రెండువైపులా ఇద్దరు, వెనుక భాగంలో నలుగురి నుంచి ఆరుగురు, మధ్యలో రెండు సీట్లపై 10 మంది కిక్కిరిసి కూర్చుంటున్నారు. వీరితోపాటు పుస్తకాల బ్యాగులు ఉంటున్నాయి. గొల్లప్రోలులో కనిపించిందీ చిత్రం. ఈ విషయంపై ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ చర్యలు చేపడతామని తెలిపారు.
- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ప్రయోగాత్మక పరిజ్ఞానమే గీటురాయి

యువత సాంకేతికతపై పట్టు సాధించాలి
'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు మృత్యుంజయశాస్త్రి

ముఖా ముఖి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: 'నేటి యువత కేవలం సిద్ధాంత పరమైన జ్ఞానం(థియరిటికల్ నాలెడ్జ్)కు పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానం (ప్రాక్టికల్ నాలెడ్జ్) పెంచుకోవాలి. కంప్యూటర్ గురించి ఉపాధ్యాయుడు పాఠాన్ని బోధిస్తారు. దాని గురించి చదివితే సరిపోదు. ఏవిధంగా పనిచేస్తుందో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలి. అప్పుడే పోటీ ప్రపంచంలో ముందుకెళ్లగలం' అంటున్నారు హ్యూమనాయిడ్ రోబోల రంగంపై పరిశోధనలు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 'పెర్సెప్టెన్ టెక్నాలజీస్' సంస్థ సహ వ్యవస్థాపకుడు నడిమింటి మృత్యుంజయశాస్త్రి. ఆయన స్వస్థలం ముమ్మిడివరం మండలం కొత్తలంక. శుక్రవారం పి.గన్నవరం మండలం ముంగండ వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు. ఆ వివరాలివీ..

- నాలుగో తరగతి నుంచే ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అలవాటుచేయాలి. అప్పుడే చిట్టిబుర్ర వేగంగా పరుగు తీస్తుంది. బట్టీలకు కాలం చెల్లింది.
- బీటెక్ చదువుతున్న యువత మారుతున్న సాంకేతికతపై అప్‌డేట్ కావాలి. వేసవి సెలవుల్లో హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయాలి. ఆయా కంపెనీలు ధ్రువీకరణపత్రాలు ఇస్తాయి. బీటెక్ పూర్తయ్యేసరికి చక్కటి ఉద్యోగానికి దోహదపడుతుంది. నా తండ్రి సూర్యభాస్కరం వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల వద్దకు ఎంతదూరమైనా ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లేవారు. పిల్లల చదువులో తల్లిదండ్రులు క్రియాశీలపాత్ర పోషించాలి.

చరవాణి ఆధీనంలోకి వెళ్లొద్దు

చరవాణి ఆధీనంలోకి మనం వెళ్లకూడదు. అది మన ఆధీనంలో ఉండాలి. మంచిని మాత్రమే స్వీకరించి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి.

పరాజయం తాత్కాలికం

ఇటీవల యువత కొందరు ఒత్తిడికి గురై పరాజయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సరైన పద్ధతికాదు. పరాజయం తాత్కాలికం. అదే విజయానికి పునాది. ఎక్కడ వైఫల్యం చెందామో గ్రహించి, పాఠంగా మలచుకొని విజయానికి శ్రమించాలి.

విప్లవాత్మక మార్పులు

- సాఫ్ట్‌వేర్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ప్రస్తుతం పైథాన్, ఏఐకు సంబంధించిన కోడింగ్ నడుస్తోంది. మున్ముందు రోబోటిక్ పరిజ్ఞానం మానవ జీవితంలో అంతర్భాగమవుతుంది.
- హైదరాబాద్‌లో మాతోపాటు కొంతమంది ప్రొఫెసర్లు, ఔత్సాహికులు సైన్స్ క్లబ్ ఏర్పాటుచేసి ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రయోగాత్మకంగా ఉచిత శిక్షణ ఇస్తున్నాం. భవిష్యత్తులో ముమ్మిడివరం మండలం కొత్తలంక, పి.గన్నవరం మండలం ముంగండలో సైన్స్ క్లబ్‌లు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉచిత తర్ఫీదు ఇస్తాం.

కట్టెల పొయ్యి.. కుండ బిర్యానీ కమ్మగా తినమని..

ఈ చిత్రంలో చిన్నకుండలు, కింద కట్టెల పొయ్యి.. ఏంటీ అనుకుంటున్నారా?.. ఇక్కడ బిర్యానీ తయారవుతోంది. పిఠాపురం సమీపంలో జాతీయరహదారి పక్కన ప్రతిరోజూ ఈ దృశ్యం కనపడుతోంది. యర్రవరం కుండల్లో, సంప్రదాయ పద్ధతుల్లో ఇక్కడ తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. స్థానికులతో పాటు ఇటువైపు ప్రయాణించేవారు బిర్యానీ రుచి చూసి వెళుతుంటారు.
- న్యూస్‌టుడే, పిఠాపురం

437 ఖాతాలు.. రూ.2.89 కోట్ల చెల్లింపులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలు నిర్వహించకుండా మిగిలిపోయిన సొమ్ములను ఖాతాలకు తిరిగిచ్చే కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. శుక్రవారం స్థానిక తిలక్‌వీధిలోని యూనియన్ బ్యాంకు కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరానికి పెద్ద సంఖ్యలో ఖాతాదారులు తరలివచ్చారు. 437 మంది సమర్పించిన పత్రాలు అన్నీ సక్రమంగా ఉండటంతో వీరి ఖాతాలకు రూ.2.89 కోట్లు చెల్లించారు. 200 మంది వరకు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో బ్యాంకు అధికారులు వారితో చర్చించి, సూచనలు చేశారు. మరికొంత మంది అనర్హులు రావడంతో వెనక్కి పంపారు. ముఖ్యఅతిథిగా హాజరైన రిజర్వు బ్యాంకు జనరల్ మేనేజరు ఆర్‌కే మహన వీరికి క్లెయిమ్, సెటిల్‌మెంట్ పత్రాలు అందజేశారు. డిసెంబరు నెలాఖరులోగా జిల్లాలో 5,88,521 ఖాతాల్లో మిగిలిపోయిన రూ.101.22 కోట్లు చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఖాతాదారులు ఆయా బ్యాంకుల్లో సంప్రదించి, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, వివిధ బ్యాంకుల అధికారులు సునీత, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఖాతాదారుకు పత్రాలు అందిస్తున్న బ్యాంకు అధికారులు

మహిళా సాధికారతకు 'ప్రజ్ఞ' తోడు

న్యూస్‌టుడే, సామర్లకోట

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇప్పటివరకు మెప్మా ఆధ్వర్యంలో ఇతర ప్రాంతాల్లో శిక్షణ ఇప్పించేందుకు వ్యయప్రయాసలు తప్పడం లేదు. ఇకపై అలాకాకుండా మరింత సౌకర్యంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. అరచేతిలోనే సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇచ్చేందుకు ప్రజ్ఞ యాప్‌ను తెచ్చింది. దీని సాయంతో చరవాణిలో మహిళలు ఇళ్లలోనే ఉండి కొత్త అంశాలు నేర్చుకోవచ్చు. పథకాలు పొందవచ్చు. బ్యాంకుల నుంచి రుణాలు పొందే అర్హత సాధించవచ్చు. వస్తూత్పత్తి యూనిట్‌లు నెలకొల్పవచ్చు. తద్వారా ఆర్థిక సాధికారత సాకారం చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

అంశాలు ఇవీ..

మహిళలకు ప్రజ్ఞ యాప్ ద్వారా చరవాణిల సాయంతో శిక్షణ ఇస్తారు. ప్రధానంగా డిజిటల్ సాక్షరత పరిచయం, ఇంటర్నెట్ ద్వారా నైపుణ్యం పెంచుకునేందుకు, చరవాణి వినియోగం, సమాచారం టైపింగ్, డాక్యుమెంటేషన్, యూపీఐ ద్వారా చెల్లింపులు, సోషల్ మీడియా, చాట్ జీపీటీ, ఆన్‌లైన్ సమావేశ వేదికలు, ఏఐ వ్యాపార సవరణ, వీడియో నిర్వహణ వంటి 10 వీడియోలు యాప్‌లో ఉంటాయి. ప్రస్తుతం కొందరు సభ్యులు అవగాహన పెంచుకుంటున్నారు.

పట్టణం	సభ్యులు	శిక్షణ లక్ష్యం	యాప్ డౌన్‌లోడ్	పత్రాలు తీసుకున్నవారు
కాకినాడ	55328	23238	10884	7481
పెద్దాపురం	10,232	4297	830	292
సామర్లకోట	10888	4573	2071	1440
పిఠాపురం	9460	3973	1531	1254
గొల్లప్రోలు	5332	2239	337	228
తుని	9538	4006	515	48
ఏలేశ్వరం	6683	2807	168	101

చరవాణిల్లో ప్రజ్ఞా యాప్ చూపిస్తున్న మహిళలు

సభ్యులకు పూర్తి సమాచారం

పొదుపు మహిళలు వ్యాపారవేత్తలుగా ఎలా ఎదగాలనే అంశాలపై పూర్తి సమాచారం ఈ యాప్ ద్వారా అందుతుంది. సైబర్ నేరాల బారిన పడకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో శిక్షణలో పూర్తిగా నేర్చుకుంటారు. జిల్లాలోని పట్టణాల్లో 12 వేల సంఘాలు ఉండగా, వాటిలో 1.30 లక్షల మంది సభ్యులున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లున్న సభ్యులు 44 వేల మందికి శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నాం. - ప్రియంవద, మెప్మా పీడీ, కాకినాడ

వెంకన్న ఆలయ అభివృద్ధికి 'ప్రసాద్'

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరసామి ఆలయ అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.96 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బి.సత్యానందరావు తెలిపారు. దాత విక్టరీ వెంకటరెడ్డి రూ.20 లక్షలతో సమకూర్చిన రెండు బ్యాటరీ కార్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. త్వరలో రూ.12 కోట్లతో 'శ్రీనివాసం' పేరుతో వసతి గదులు, డార్మిటరీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

నిధులున్నాయి.. పనులేవి?

'ఉపాధి'లో రూ.70 కోట్ల వినియోగానికి ప్రతిబంధకాలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్న చందంగా తయారైంది జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల పరిస్థితి. ఓ పక్క పలు అభివృద్ధి పనులకు సొమ్ములు లేక అల్లాడుతుంటే.. ఇక్కడ రూ.70 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నా వినియోగించలేని దయనీయ స్థితి నెలకొంది. గత ప్రభుత్వం చేసిన పాపాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని నరసింగపురం-విరవాడ రోడ్డు

జిల్లాలో జాబ్‌కార్డులు	2,22,809
లబ్ధిదారులు	3,51,420
కల్పించిన పనిదినాలు	45,00,000
వేతన వ్యయం	రూ.121 కోట్లు

కేంద్ర బృందం అభ్యంతరం

ఉపాధి పథకంలో ప్రతి పనిలో 90 శాతం మెటీరియల్ ఖర్చు, 10 శాతం వేతన వ్యయం తప్పనిసరిగా ప్రతిపాదించాలి. గత వైకాపా ప్రభుత్వం మాత్రం ప్రతి పనిని 100 శాతం మెటీరియల్ ఖర్చు కింద చూపింది. ఇటీవల ఈ పనుల తనిఖీకి వచ్చిన కేంద్ర బృందం వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. పల్లె పండగ-2.0 పేరుతో జిల్లాలో చేపట్టే ప్రతి పనిలో వేతన వ్యయం ప్రతిపాదించాలని స్పష్టం చేసింది.

ముందుకు పడని అడుగు

జిల్లాలో ఇప్పటివరకు ఒక్క పనికి కూడా పంచాయతీ రాజ్ ఇంజినీర్లు ప్రతిపాదనలు తయారు చేయలేదు. ఉపాధి పథకంలో రోజుకు గరిష్ఠంగా రూ.285 వరకు కూలీకి వేతనం చెల్లిస్తున్నారు. తాపీ పనిచేసే వ్యక్తికి రూ.1000 వరకు గుత్తేదారులు ఇస్తున్నారు. ఈ సొమ్ములు రోజూ చెల్లించాలి. ఉపాధి కూలీల వేతనం వారం నుంచి నెల వరకు అందే పరిస్థితి లేదు. జాబ్ కార్డు ఉన్నవారికే మస్తర్లు వేయాలి. ఇన్ని ప్రతిబంధకాల నడుమ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ముందుకు వెళ్లడం లేదు. ఈ పనుల్లో స్కిల్ లేబర్‌ను వినియోగించినట్లు చూపితే మస్తర్ల నమోదుకు వీలు కాదు. ఈ నేపథ్యంలో రూ.70 కోట్ల నిధులు ఎలా వినియోగిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 2025-26కు సంబంధించి రూ.81 కోట్లు అందుబాటులో రాగా, ఇటీవల రూ.11 కోట్ల మేర పనుల ప్రతిపాదనలను ఆమోదించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

నేటి నుంచి సదరం స్లాట్ల బుకింగ్

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో శనివారం నుంచి దివ్యాంగులకు వైకల్య పరీక్షల నిమిత్తం సదరం స్లాట్ల బుకింగ్‌ను పునః ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే వీటి కోసం నిరీక్షణ జాబితాలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసేవారికి స్లాట్లు కేటాయిస్తామన్నారు. ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం, కాకినాడ జీజీహెచ్, తుని ప్రాంతీయ ఆసుపత్రుల్లో మంగళవారం పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు.

17న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఈనెల 17న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్ ఉత్తీర్ణులైన 40 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

(c) eenadu

టైర్ మోటోకు స్వాగతం పలుకుతున్న అధికారులు

ఫ్రాన్స్ దౌత్యవేత్తకు స్వాగతం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, యానాం ప్రాంతంలో మూడు రోజుల పర్యటనకు ఫ్రాన్స్ దౌత్యవేత్త టైర్ మోటో శుక్రవారం కాకినాడ వచ్చారు. స్థానిక జీఆర్‌టీ గ్రాండ్ హోటల్ వద్ద ఆర్డీవో మల్లిబాబు, తహసీల్దార్ వి.జితేంద్ర, డీఎస్పీ వి.రఘువీర్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయన యానాం, ద్రాక్షారామ ప్రాంతాల్లో పర్యటించనున్నారు. అనంతరం విశాఖపట్నం వెళ్లనున్నారు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఆటపాటలతో వనసమారాధన

కాకినాడలోని శ్రావణ వృద్ధుల ఆశ్రమం ఆవరణలో ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం, ఇతర ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఆటపాటలతో కాలక్షేపం అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. - న్యూస్‌టుడే, సర్పవరం

ఆహార్యం అదిరింది..

బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు మిర్యాల విద్యాసంస్థల్లో చిన్నారులు దేవుళ్లు, దేశనాయకుల పాత్రల్లో మెరిశారు. చాచా నెహ్రూను స్మరించుకున్నారు. ఫ్యాషన్ షో పోటీల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలలను వివిధ ఆహార్యాలతో తీర్చిదిద్దారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పరిపాలనాదక్షుడు నెహ్రూ

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప పరిపాలనా దక్షుడని, ముందుచూపు ఉన్న నాయకుడని కలెక్టర్ షాన్‌మోహన్ కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కలెక్టర్, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. [illegible] జి.రత్నమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి [illegible] తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబర్ 2025, శనివారం), రేపు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

జెండా ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, అధికారులు

రైతు సంక్షేమమే లక్ష్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే సహకార వ్యవస్థ లక్ష్యమని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. శుక్రవారం డీసీసీబీ కేంద్ర కార్యాలయం వద్ద 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఛైర్మన్ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సన్న, చిన్న, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు సహకార వ్యవస్థ ఏర్పడిందన్నారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సహకార శాఖ ద్వారా జిల్లాలో ప్రతి సొసైటీ సక్రమంగా పనిచేయడానికి సిబ్బందికి సూచనలు ఇచ్చామని తెలిపారు. నాబార్డ్ డీడీఎం సోమినాయుడు మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా అనేక రుణ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వారోత్సవాల ఇన్‌ఛార్జి ఎ.వెంకటేశ్వరరావు, బ్యాంకు డీజీఎం శ్రీధర్ చౌదరి, బ్యాంకు ఏజీఎంలు, మేనేజర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీవో కార్యాలయం రోడ్డులోని జిల్లా సహకార కార్యాలయం వద్ద శ్రీనివాసరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు.

సంఖ్యలే అబలకు శస్త్రాలు

మీ కోసం

పెద్దాపురం, న్యూస్‌టుడే: మహిళల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహ హింసకు గురైనా, దాడులు జరిగినా వెంటనే బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతో పాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను సమన్వయం చేసుకొని బాధితులకు చేయూతనిస్తారు.

100 మహిళలకు

మహిళలు, విద్యార్థినులు, యువతులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

1098 బాలల కోసం

బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే.. వారిని రక్షించేందుకు హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

181 మహిళా సహాయ కేంద్రం

మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయవచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులకు అండగా నిలిచేలా చర్యలు చేపడతారు.

1930 సైబర్ నేరాలు

కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈక్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరుకు ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

15100 జాతీయ న్యాయ సహాయ కేంద్రం

న్యాయస్థానంలో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

16న అమలాపురంలో శెట్టిబలిజ వనసమారాధన

కాకినాడ నగరం: ఈ నెల 16న అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల రోడ్డులోని కొంకాపల్లి సత్యెమ్మతల్లి ఆలయం వద్ద మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో జరుగనున్న ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ కార్తిక వన సమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏపీఎండీసీ మాజీ ఛైర్మన్ యనమదల రవి పిలుపునిచ్చారు. స్థానిక భానుగుడి సెంటర్ సంఘ కార్యాలయంలో ఆయన శుక్రవారం సంఘీయులతో కలిసి మాట్లాడారు. జిల్లా నుంచి పెద్దఎత్తున తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పెంకే రాజు, అనసూరి సతీష్, గుత్తుల సత్యనారాయణ, పాలిక భద్రం పాల్గొన్నారు.

కాకినాడ కాపు కల్యాణ మండపంలో..

సర్పవరం: కాకినాడ కాపు కల్యాణ మండపం ఆవరణలో పార్టీలకు అతీతంగా ఈ నెల 16న ఆదివారం కాపు కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నామని కాపు సద్భావన సంఘం, కాపునాడు గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకరరావు శుక్రవారం తెలిపారు. కాకినాడలో వనసమారాధన ఏర్పాట్లను ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు. మూర్తి, పట్టాభిరామయ్య, రంగనాయకులు, నాగభూషణం, నారాయణరావు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

వలలాగుతూ వ్యక్తి మృతి

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన కారే కృష్ణ(47) చేపల వల లాగుతూ పడిపోయి మృతి చెందినట్లు శుక్రవారం కొత్తపల్లి పోలీసులు తెలిపారు. ఈ నెల 6న బోటుపై కొందరితో కలిసి కృష్ణ వేటకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అదుపుతప్పి బోటులోనే పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టు, రి.నెం- 8/2020

శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవదాయ - ధర్మదాయశాఖ - పంచారామ క్షేత్రం,
సామర్లకోట పట్టణం మరియు మండలము -533440, కాకినాడ జిల్లా

e-ప్రొక్యూర్మెంట్ & సీల్డ్ టెండర్ ప్రకటన

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం మరియు పట్టణంలో గల శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టునకు 2026 సంవత్సరమునకు అనగా ది. 01.01.2026 నుండి ది. 31.12.2026 వరకు నిత్యాన్నదానం నిమిత్తం అవసరమైన బియ్యం, కిరాణా, కూరగాయలు, పాలు, పెరుగు మరియు బఫ్ఫే ప్లేట్లు, పేపర్ ప్లేట్లు తమ సొంత బాధ్యతపై సరఫరా చేయుటకు గాను అనుభవం కలిగిన టెండరుదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ కొరకు రూ.500/-లు దేవస్థానము కార్యాలయము నందు చెల్లించి టెండర్ షెడ్యూలు పొందవచ్చును. టెండర్ షెడ్యూలు ది. 26.11.2025 నుండి ది.30.11.2025 సాయంత్రం 5:00 గంటల వరకు దేవస్థానం కార్యాలయంలో విక్రయించబడును. పూర్తి చేసిన టెండర్లను ది.01-12-2025 సోమవారం ఉదయం 10.00 గంటలలోపు సీల్డ్ కవర్లో దేవస్థానం నందు గల టెండర్ బాక్స్ నందు వేయవలెను. దాఖలు చేయబడిన టెండర్లు అదే రోజు ఉదయం 11.00 గంటలకు దేవదాయ - ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు మరియు హాజరైన టెండరుదారుల సమక్షమున సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయునప్పుడు టెండర్ షెడ్యూల్‌లో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు నగదు లేదా డిడి ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్టు - సామర్లకోట వారి పేరున చెల్లించి రసీదును పొంది టెండర్ షెడ్యూలుతో జత పరచవలెను.

షెడ్యూలు

వ. నెం.	సరుకు వివరములు	ధరావత్తు రూ.లు	సరఫరా చేయవలసిన సరుకుల సుమారు విలువ రూ.లు	టెండర్ కాల పరిమితి
1.	బియ్యం, కిరాణా, ప్రసాదం సామగ్రి (కిరాణా)	2,00,000/-	50,00,000/-	ది. 01.01.2026 నుండి ది.31.12.2026 వరకు (1 సం.రం కాలమునకు)
2	కూరగాయలు	10,000/-	5,00,000/-	
3	పాలు, పెరుగు	10,000/-	5,00,000/-	
4	బఫ్ఫే ప్లేట్లు, పేపర్ ప్లేట్లు	10,000/-	2,50,000/-	ది. 01.02.2026 నుండి ది.31.12.2026 వరకు (11 నెలల కాలమునకు)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు టెండర్లు దాఖలు చేయుట కొరకు http://tender.apeprocurement.gov.in login ago on ang apendwments.marketing నందు circle Sri kumara Bheemeswara S.T. Samalkot నందు దాఖలు చేయవచ్చును. టెండరు పూర్తి వివరాలు మరియు షరతులను కార్యాలయం పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును. సెల్:79893 89266

సామర్లకోట, ది.14-11-2025. **కార్యనిర్వహణాధికారి, ఛైర్మన్ మరియు ధర్మకర్త మండలి**

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

20న భవన నిర్మాణ కార్మికుల చలో కలెక్టరేట్

గాంధీనగర్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 20న ఏపీ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి పేర్కొన్నారు. శుక్రవారం కచేరిపేటలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శ్రీను, ఆర్.ఈశ్వరరావులతో కలిసి గోడపత్రికలు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమబోర్డులో కార్మికులు దాచుకున్న సొమ్ము రూ.3 వేల కోట్లు ఉన్నాయని తెలిపారు. సంఘ నాయకులు ఎ.సత్యనారాయణ, పి.వీరబాబు, జీవ, నందేశ్వరరావు, సత్యనారాయణ, విశ్వనాథం పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆసుపత్రికి రూ.20 లక్షల విరాళం

కాకినాడ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇస్తున్న ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు

సర్పవరం, న్యూస్‌టుడే: ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ప్రజాసేవలో తరిస్తోందని, అందులో తాను సభ్యుడిని కావడం గర్వకారణంగా ఉందని రాష్ట్ర రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు యార్లగడ్డ దశరథరామారావు తెలిపారు. కాకినాడ సర్పవరం జంక్షన్‌లోని రమణయ్యపేట శ్రావణ వృద్ధుల ఆశ్రమం ప్రాంగణంలో ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ కాకినాడ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. ప్రభుత్వ ఐటీఐ వెనక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్న క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి పాలడుగు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు రూ.10 లక్షలు, ఎంఎస్ఎన్ ఛారిటీస్ విశ్రాంత ప్రిన్సిపల్ కాసిన వెంకటేశ్వరరావు రూ.10 లక్షల చెక్కులు దశరథ రామారావుకు అందించారు. రామారావు కూడా మరో రూ.10లక్షలు అందిస్తానని సభలో ప్రకటించారు. రామనాథం, శ్రీనివాసరావు, నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో రమేష్, చిత్రంలో సమగ్ర శిక్ష ఏపీసీ వేణుగోపాలరావు

విద్యా గ్రాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పాఠశాలలకు వివిధ రూపాల్లో మంజూరైన విద్యా గ్రాంట్‌ను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ కోరారు. స్థానిక సమగ్ర శిక్షా కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని ఆయా మండలాల అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 21 మండలాల్లోని వనరుల కేంద్రాలకు రూ.70 వేలు చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. 31 పీఎంశ్రీ పాఠశాలలకు భారత స్కౌట్స్, గైడ్స్ గ్రాంటు కింద రూ.50 వేల చొప్పున, అలాగే 101 క్లస్టర్స్ రిసోర్సు సెంటర్లకు రూ.28 వేల చొప్పున మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వినియోగించుకున్న నిధులకు బిల్లులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. సకాలంలో యూడైస్ వివరాలను నమోదు చేయాలన్నారు. బిల్లుల నమోదులో ఎటువంటి పొరపాట్లు దొర్లినా చర్యలు తప్పవని డీఈవో హెచ్చరించారు. సమగ్రశిక్షా ఏపీసీ పి.వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు జోగిరెడ్డి, జగన్మోహన్, వై.రాంబాబు, డీఈవో కార్యాలయ ఏఎస్‌వో దయానంద్, గణాంకాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రామ రెవెన్యూ అధికారులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కోరింది. ఈ మేరకు శుక్రవారం కాకినాడలో రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు కలెక్టర్, ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి షాన్‌మోహన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్స్‌గా ఉద్యోగోన్నతులు కల్పించేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. సంఘ ప్రతినిధులు మద్దాల బాపూజీ, అనిశెట్టి రామకృష్ణ, మేడిశెట్టి కిషోర్, సాధానాల యల్లేశ్వరరావు, అల్లాడి మల్లేశ్, శ్రీనివాస్, కె.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించండి



మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గత ఆగస్టులో ఓఎన్జీసీ పైపులైనుకు సంబంధించి అగ్ని ప్రమాదంతో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది కలిగిందని, వారికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ప్రమాదంపై సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి, వాటి వివరాలను శుక్రవారం కలెక్టరేట్‌లో డాక్టర్ జోయ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జరిగిన భేటీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యసంపద దొరక్క మత్స్యకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ఓఎన్జీసీ పైపులైను అగ్ని ప్రమాదంతో అందరూ ఆందోళన చెందుతున్నారని, ఇటువంటి విపత్తులు జరగకుండా వారిలో నమ్మకాన్ని కలిగించాలన్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అగ్నిప్రమాదంతో ఏర్పడిన కాలుష్యం కాకినాడ తీరానికి చేరిందన్నారు. తాళ్లరేవు ప్రాంతంలో మాదిరిగానే ఇక్కడా ఓఎన్జీసీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓఎన్జీసీ ఈడీ ప్రబల్ మాట్లాడుతూ పైపులైనుకు మరమ్మతులు చేపట్టనున్నామని, సహకరించాలని కోరారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రతిపాదనలను సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి, మత్స్యకారులకు న్యాయం చేస్తామని చెప్పారు. యానాం పరిపాలనాధికారి అంకిత్, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలిలో మార్పుతోనే మధుమేహం నివారణ

ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో నరసింహనాయక్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ప్రస్తుతం చాలామంది మధుమేహం బారిన పడుతున్నారని, జీవనశైలిలో మార్పుతోనే దీనిని నివారించవచ్చని డీఎంహెచ్‌వో నరసింహనాయక్ అన్నారు. ప్రపంచ మధుమేహ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలు పాటించాలన్నారు. 'మధుమేహం ముప్పు-అందరికీ ఉందని చెప్పు' అనే నినాదంతో డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి తెలుగుతల్లి విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డా.అరుణ, డా.చలమయ్య, డా.సుబ్బరాజు, డా.ప్రభాకర్, ఆశాలు, ఎన్సీడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్యాబిడ్డలను చంపిన వ్యక్తికి..
23 ఏళ్ల తర్వాత జైలుశిక్ష సస్పెన్షన్

● సుప్రీంకోర్టు ఉత్తర్వులు

ఈనాడు, దిల్లీ: వివాహేతర సంబంధం అనుమానంతో భార్యాబిడ్డలను హత్య చేసిన ఓ వ్యక్తికి 23 ఏళ్ల జైలు జీవితం తర్వాత మిగిలిన శిక్షా కాలాన్ని సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ మూడు హత్యల కేసులో మూడు జీవితకాల శిక్షలు పడి జైల్లో ఉన్న గుదే శేషుబాబుకు మిగిలిన జైలు జీవితకాలాన్ని సస్పెండ్ చేస్తూ జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పిచ్చింది. జైలు శిక్షను సవాల్ చేస్తూ అతను దాఖలు చేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వెలువరించే వరకూ ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొంది. ట్రయల్‌కోర్టు షరతులకు అనుగుణంగా ఆ వ్యక్తిని జైలు నుంచి విడుదల చేయాలని నిర్దేశించింది. విడుదలైన తర్వాత ఏదైనా నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తెలితే శిక్షకాల సస్పెన్షన్ రద్దు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించొచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఇదీ కేసు నేపథ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు పీహెచ్‌సీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కోపంతో శేషుబాబు 2000 జులై 29న తమ ఇంటిలోనే ప్లాస్టిక్ తాడు మెడకు బిగించి హత్య చేశాడు. తాను జైలుకెళ్తే ఇద్దరు పిల్లలు (3, 5 ఏళ్ల పిల్లలు) అనాథలవుతారన్న కారణంతో వారినీ చంపేశాడు. విచారణ జరిపిన కాకినాడ అదనపు సెషన్స్ జడ్జి 2002 మే 8న అతనికి మూడు యావజ్జీవ శిక్షలు విధించి, ఏకకాలంలో అమలుచేయాలని తీర్పిచ్చారు. హైకోర్టు దానిని ఖరారు చేసింది. దీనిని సవాల్ చేస్తూ నిందితుడు ఈ ఏడాది జులై 4న సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందా అని కోర్టు అడగ్గా.. చిన్నారులను చంపిన కేసులో నిబంధనలు అనుమతించవని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కోర్టు శేషుబాబుకు శుక్రవారం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అతను 23 ఏళ్ల జైలు జీవితం గడిపినప్పటికీ రెమిషన్‌తో కలిపి చూస్తే 30 ఏళ్లకు పైగానే జైల్లో గడిపినట్లవుతుందని పేర్కొంది.

రెక్కీ నిర్వహించి.. చోరీలు చేసి

● నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు ● రూ.12.32 లక్షల విలువైన బంగారం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న బంగారు వస్తువులతో ఎస్పీ రాహుల్‌మీనా, పోలీస్ అధికారులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ద్రాక్షారామ, కాకినాడ ప్రాంతాలలో బంగారు గొలుసుల చోరీ కేసులో నిందితుడు సాధనాల వెంకటేష్ (35)ను అరెస్టు చేసి, రూ.12.32 లక్షల విలువైన 112.784 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. వివరాలను అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఆయన శుక్రవారం వెల్లడించారు. నిందితుడు వెంకటేష్ గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నిందితుడు మాస్క్, టోపి ధరించి, తన ద్విచక్రవాహనం నంబరు ప్లేటు మార్చి, స్కూటీపై వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకునేవాడు. తన చరవాణిని ఆఫ్ చేసి, అక్కడ రెక్కీ నిర్వహించేవాడు. మహిళల మెడలో గొలుసును లాక్కొని కొంత దూరం వెళ్లాక దుస్తులు మార్చేసేవాడు. ఈ సొత్తును తన అమ్మమ్మ ఇంటిలో దాస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో వెంకటాయపాలెం వంతెన వద్ద ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి నిందితుడి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, 5 బంగారు గొలుసులు, 10 గ్రాముల బంగారం ముక్కను స్వాధీనం చేసుకున్నారు. వెంకటేష్‌ది ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి గ్రామం కాగా, ప్రస్తుతం కాకినాడ పోర్టు రైల్వేస్టేషన్ దగ్గర వెంకటేశ్వరకాలనీ పార్కు వద్ద నివసిస్తున్నాడు. అతనిపై గతంలో ఆరు కేసులు ఉన్నాయి. 250 సీసీటీవీ కెమెరాలను పరిశీలించి, అయిదు ప్రత్యేక బృందాలతో గాలించి నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. రామచంద్రపురం సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు లక్ష్మణ్, నాగేశ్వరరావు, క్రైమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు బహుమతులను అందజేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారం రేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177 మరియు 16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం
అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ
Cont.: 9912201199

LAND FOR SALE

GENERAL

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

PLOT FOR SALE

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 73969 44469.

JOBS

శాఖాహార (వెజిటేరియన్) వంటలు, ఇంటిపని చేయుటకు కాకినాడ ఇంటిలో ఉంటూ ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు స్త్రీ కావలెను. ✆ 99853 57819, 94911 95169.

ఆయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్. 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసెన్సింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

రాజమండ్రి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. ✆ 85209 80099, 85208 74499.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సిని మాస్ 4స్క్రీన్- కాంత, ప్రిడేటర్, బాహుబలి ది ఎపిక్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- కాంత, ఆర్యన్, మాస్ జాతర, లక్ష్మీ- శివ(ఉ,మ), గోపి గల్లా గోవా ట్రిప్ (సా,రా), సత్యగౌరి - గత వైభవం, తిరుమల - సంతాన ప్రాప్తిరస్తు, సీఅండ్‌సీ 1- జటాధర, సీఅండ్‌సీ 2- జిగ్రిస్, శ్రీప్రియ - నువ్వొస్తానంటే నేనొద్దంటానా(ఉ,మ), మాస్ జాతర, పద్మప్రియ- ది గర్ల్‌ఫ్రెండ్, సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర, సూర్య 2 - జటాధర

రైతుబజారులో నిన్నటి ధరలు (కిలోకు)

గాంధీనగర్: టమాటా- 25, చేమదుంపలు- 30, 38, బీట్‌రూట్- 60, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 80, అల్లం- 64, వంకాయలు- 50, 54, 78, బెండకాయలు- 60, పచ్చిమిర్చి- 36, 38, 50, కాకరకాయ- 50, బీర- 55, 60, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 38, క్యారెట్- 60, దొండకాయలు- 60, బంగాళాదుంపలు- 23, 27, ఉల్లి- 22, 28, గోరుచిక్కుళ్లు- 36, దోసకాయలు- 32, చిక్కుళ్లు- 104, క్యాప్సికం- 84, బొబ్బర్లు- 56, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 45, 50, పొట్లకాయ- 20, 25, అరటికాయ- 6, 8, మునగకాడ- 7, 10, మామిడికాయ- 12, 15, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

పొంచి ఉన్న ప్రమాదం

కాకినాడ 7వ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణనగర్ నుంచి పోస్టల్‌కాలనీకి వెళ్లే మూడు రోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఇనుపచట్రం లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. మలుపు తిరిగే క్రమంలో ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇనుపచట్రం వేయించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అలముకున్న అంధకారం..

కాకినాడ, సిద్ధార్థనగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన ఓ వీధిదీపం వెలగడం లేదు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ రహదారిపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే మసీదు సెంటర్

ఇళ్లపై మృత్యుపాశాలు..

ప్రమాదకరంగా విద్యుత్తుతీగలు

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

నగరంలో పలు ప్రాంతాల్లో ఇళ్లపై నుంచి వెళుతున్న విద్యుత్తు తీగలు ప్రజల్ని భయపెడుతున్నాయి. చేతికందే ఎత్తులో ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కిందకు వేలాడుతుండడంతో ఇళ్ల నిర్మాణాలకు ఆటంకంగా మారింది. 12వ డివిజన్ పులే కాలనీ పర్లోవపేటలో 223కి పైగా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇక్కడ ఇళ్లకు విద్యుత్తు లైన్లు అడ్డుగా ఉంటున్నాయి. పైస్లాబుకు తగులుతున్నాయి. అంతస్తు పైకి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఇక్కడ మొత్తం 9 వీధుల్లోనూ ఇలాగే ఉన్నాయి. స్తంభాలను మార్పు చేయమని అడిగితే షిఫ్టింగ్ ఛార్జీలు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ నివసిస్తున్నవారంతా నిరుపేదలే. తమపై భారం మోపకుండా ప్రభుత్వమే స్తంభాలను మార్చాలని వారు కోరుతున్నారు. ఇటీవల కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే కొండబాబుకు స్థానికులు సమస్యను విన్నవించారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

పులే కాలనీలో మొదటి వీధిలో ఉంటున్నాం. పీఎంఏవై కింద మంజూరైన రుణంతో ఇల్లు నిర్మించుకున్నాం. తీగలు స్లాబు పైనుంచి వెళ్లాయి. ఇంటి పనుల్లో భాగంగా భవనం పైకి వెళ్లాల్సి వచ్చింది. గమనించకపోవటంతో చేతికి కరంటు తీగ తగిలింది. తీవ్ర గాయమైంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డాను. – జక్కి ధనలక్ష్మి

స్తంభాలను తొలగించండి..

కాలనీలో ముందుచూపు లేకుండా స్తంభాలు వేశారు. ఇళ్లకు అవి ఇప్పుడు అడ్డుగా ఉన్నాయి. వాటిని తొలగించాలంటే రూ.10 వేలు షిఫ్టింగ్ ఛార్జీలు కట్టమంటున్నారు. మాకు అంత స్థోమత లేదు. తీగలతో ఇళ్లపైకి వెళ్లలేకపోతున్నాం. పైన అంతస్తు వేసుకుందామన్నా అవకాశం లేకుండా పోతోంది. – ఒలిశెట్టి ధన

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరసింహనాయక్ తదితరులు

మందుల సక్రమ వినియోగంతో హెచ్ఐవీ నివారణ

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: హెచ్ఐవీ బాధిత పిల్లలు మందులు సక్రమంగా వాడటంతో పాటు, అందరూ చదువుకుని మానసికంగా బలోపేతం కావాలని డీఎంహెచ్‌వో డా.నరసింహనాయక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ చలమయ్య, అరుణ, శివప్రసాద్, వెంకటరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరదేశమ్మపేట మోడల్ ప్రాథమిక పాఠశాలలో పసుపు రంగు వస్త్రధారణతో పిల్లలు, ఉపాధ్యాయిని

భాష్యం పాఠశాలలో విద్యార్థినుల నృత్యాలు

సాలిపేటలో చిన్నారులను అభినందిస్తున్న ఆర్జేడీ నాగమణి

చాచాజీ పుట్టినరోజు.. చిన్నారులకు పండగరోజు

బాలల దినోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులు నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు. నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించారు. పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. చాచా ఆశయాలను నెరవేర్చాలని అతిథులు సూచించారు. – కాకినాడ నగరం, సాంబమూర్తినగర్

ఉద్యోగులకు అభినందన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన రెవెన్యూ ఉద్యోగులను కలెక్టర్ షాన్‌మోహన్ ప్రశంసించారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో అనంతపురంలో జరిగిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(ఏపీఆర్ఎస్) రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో 60 మంది ఉద్యోగులు పాల్గొని జిల్లాను మూడో స్థానంలో నిలిపారు. ఉద్యోగులు సాధించిన పతకాలతో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథరావు, కార్యదర్శి సాధన రామ్మోహన్, కోశాధికారి కొత్తపల్లి వీరబాబు, తహసీల్దారు పిండి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసిన ఉద్యోగులు

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఆసుపత్రి వైద్యులు

కంటి ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: పిల్లలు ఎక్కువ సమయం సెల్‌ఫోన్లు, టీవీలు ముందు గడపడం వల్ల మయోపియా(దూరం చూపు సమస్య) కేసులు పెరుగుతున్నాయని, కంటి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు డా. హరిణి ప్రియవంద సూచించారు. శ్రీనగర్‌లోని మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మయోపియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి నుంచి భానుగుడి వరకు నడక కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ హెడ్ అఖిల్ మాట్లాడుతూ 20 సంవత్సరాల లోపు వయసు వారికి నవంబరు 30 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మసీదుసెంటర్: కాకినాడలోని డా. అగర్వాల్ కంటి ఆసుపత్రిలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలు, డ్రాయింగ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డా. కె. శ్రీనివాసరావు కంటి సంరక్షణపై జాగ్రత్తలు వివరించారు. డా. మొహమ్మద్ అజర్, డా. అజీమా తదితరులున్నారు.

నెహ్రూ ఆశయాలు సాకారం చేద్దాం



నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్, డైరెక్టర్లు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారత విద్యావ్యవస్థకు బలమైన పునాది వేశారని, ఆయన ఆశయాల సాకారం దిశగా విద్యార్థులు కృషి చేయాలని జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ ఆర్. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూకేలో నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రధాన ద్వారం వద్ద విగ్రహానికి రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, యూసీఈకే ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు, ఐఎస్‌టి డైరెక్టర్ బిటి.కృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాడ కవితా పురస్కారానికి అయిదుగురి ఎంపిక

విజయనగరం కల్చరల్, న్యూస్‌టుడే: గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కవితల పోటీల్లో ఉత్తమ కవితా పురస్కారానికి అయిదుగురు కవులు ఎంపికైనట్లు గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన సుమారు 190 కవితలలో సీతారామారావు(కాకినాడ), గంగవరపు సునీత(చిలకలూరిపేట), మహ్మద్ అప్సర వలీషా(కోనసీమ, ద్వారపూడి), ఇనపకుర్తి చినసత్యనారాయణ(విజయనగరం), చల్లపిల్ల శ్యామల(విజయనగరం) ఎంపికయ్యారన్నారు. ఈ నెల 30న జరిగే గురజాడ విశిష్ట పురస్కార మహోత్సవంలో వీరిని సత్కరిస్తామన్నారు.

బిహార్‌లో విజయం.. మోదీ నాయకత్వానికి నిదర్శనం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ సమర్థ నాయకత్వం, పాలనా పటిమకు మద్దతుగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. రామారావుపేటలోని భాజపా జిల్లా కార్యాలయం వద్ద శుక్రవారం విజయోత్సవాలు నిర్వహించారు. యువకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్, యెనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా భవానీ ప్రసాద్, వి.శ్రీనివాసరాజు, కె. సాయికుమార్, బుల్లెట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మిఠాయిలు పంచుతున్న భాజపా నాయకులు

పేరుకుపోయిన వ్యర్థాలు..

కాకినాడ టూటౌన్ వంతెన కింద టౌన్‌రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన వ్యర్థాల గుట్టలు పేరుకుపోయి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. దీంతో దుమ్ము రేగి కళ్లల్లో పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఆకర్షణీయనగరంలో ఇలా రహదారుల పక్కన వ్యర్థాలు గుట్టలు వేయడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

తెరిచారు.. మరిచారు

నిత్యం రద్దీగా ఉండే 47వ డివిజన్ కరణంగారి కూడలిలో జడ్పీ ఛైర్మన్ విడిది కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రధాన డ్రెయిన్ ప్రమాద సంకేతాలిస్తోంది. పూడిక తొలగింపునకు దీనిపై పలకలను తొలగించి, తిరిగి అమర్చకుండా వదిలేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ డ్రెయిన్ పక్కనే దుకాణాలకు వచ్చే వారితో నిత్యం రద్దీ ఏర్పడుతోంది. డ్రెయిన్‌ను మూయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. నగరపాలక సిబ్బంది ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, బాలాజీచెరువు

అడ్డుగా ఇలా.. రాకపోకలు ఎలా?

కాకినాడ జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ వద్ద ఫుట్‌పాత్‌కు చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండడంతో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలరోజుల కిందట ఆ ప్రాంతంలో చెట్లు కూలినా, ఇంతవరకు వాటిని తొలగించలేదు. సంబంధిత అధికారులు స్పందించి కొమ్మలు తొలగించాలని నగరవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

నీరు.. వృథాగా వదిలేశారు

కాకినాడ గైగోలుపాడుకు వెళ్లే దారిలో ఎస్‌బీహెచ్ కాలనీలో మూడు రోడ్ల కూడలి వద్ద నగరపాలక సంస్థకు చెందిన తాగునీటి సంప్ ఉంది. అందులోంచి పెద్దఎత్తున తాగునీరు కాలువలోకి వృథాగా పోతోంది. సకాలంలో అరికట్టకపోతే నీటిఎద్దడి నెలకొనే ప్రమాదముందని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

బాలభవన్‌లో వయోలిన్ వాయిస్తున్న విద్యార్థులు

సంగీత సవ్వడి

గాంధీనగర్: వయోలిన్‌పై పలికించిన సరాగాలు. ..మృదంగంపై సంగీత విన్యాసాలు...దేశభక్తి, జానపద గీతాలాపనలతో చిన్నారులంతా సందడి చేశారు. గాంధీనగర్ చిల్డ్రన్స్ పార్కు ఆవరణలోని బాలల దినోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తొలుత బాలభవన్ పర్యవేక్షకురాలు శారద నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

పఠనాసక్తి పెంపొందించుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచి పఠనాసక్తి పెంచుకోవాలని, తరగతి గదిలో చదివే పుస్తకాలతోపాటు లోక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విజ్ఞానం పెంచుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా అన్నారు. శుక్రవారం మెయిన్‌రోడ్డులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు లభిస్తాయన్నారు. ఏదైనా వస్తువు తయారీ, సామాజిక చరిత్ర, గొప్ప వ్యక్తుల చరిత్రలను తెలుసుకోవచ్చన్నారు. కాకినాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బచ్చు శేఖర్, కాకినాడ నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి కేవీవీ.సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్.వెంకటరావు, ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు. తొలిరోజు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నాయకుల వేషధారణలో హాజరైన విద్యార్థులతో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, అధికారులు

- సమసమాజ నిర్మాణం, పురోభివృద్ధికి జ్ఞానం మూలమని, గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానవంతులు కావాలని వక్తలు పేర్కొన్నారు. రామకృష్ణారావుపేట శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ కె.రమేష్‌బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను రాజీవ్‌గాంధీ మున్సిపల్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. జగన్నాథపురం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ అంబటి వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ బి.ఏసుబాబు, మున్సిపల్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం రాకుమారి హాజరయ్యారు. రాజాట్యాంకు పార్కు ఆవరణలోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున ప్రారంభించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.శ్రీనివాసు. విశ్రాంత ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అక్షర ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం స్కూల్లో జరిగిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలిగా వై.విశాఖ, ఉపాధ్యక్షులుగా అక్షయ, కోశాధికారిగా ఆద్య, కార్యదర్శిగా కృష్ణప్రియ, సంయుక్త కార్యదర్శిగా దీను ఆంటోని బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, క్లబ్ కార్యదర్శి సానా ప్రవీణ్, ఉదయ్ చక్రవర్తి, చందు తదితరులున్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

మసీదుసెంటర్: వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ఇంజినీరింగ్ చదువుతున్న నిరుపేద యువతికి ఆరునెలలకు సరిపడా వసతి గృహ ఫీజును సామర్లకోట కేటీసీ విద్యాసంస్థ ప్రవీణ్‌చక్రవర్తి శుక్రవారం అందజేశారు. విద్యార్థిని ఆర్థికసాయం కావాలని జీజీహెచ్‌లోని సఖి వన్‌స్టాప్‌సెంటర్ అడ్మిన్ ఆర్.శైలజని కోరగా, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ లక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె సూచనతో ప్రవీణ్‌చక్రవర్తిని సంప్రదించగా ఆర్థికసాయం అందించారని శైలజ తెలిపారు.

విద్యార్థులతో ముచ్చట

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డీఈవో పిల్లి రమేష్ స్థానిక పోలీస్ రిజర్వులైను వెనక మహాత్మా వీధిలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో కేకు కోయించారు. వారికి పాఠాలు బోధించారు. బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.
- న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఇమామ్, మౌజమ్‌ల వేతనాల విడుదలపై హర్షం

కాకినాడ నగరం: రాష్ట్రంలోని ఇమామ్, మౌజమ్‌ల గౌరవ వేతనాలను విడుదల చేయడంపై రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్కే రహీమ్ హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం కాకినాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్, మే, జూన్ సహా ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకు వేతన బకాయిల చెల్లింపునకు ఈ నిధులు దోహదపడతాయన్నారు.

మహిళ గొలుసు లాక్కెళ్లిన దుండగులు

తాళ్లరేవు: పి.మల్లవరంలో మహిళ మెడలో బంగారం తాడును గుర్తు తెలియని దుండుగులు లాక్కెళ్లారు. కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నూకల నాగమణి శుక్రవారం తెల్లవారుజామున ఇంటి వాకిలి శుభ్రం చేస్తుండగా దుండగులు వచ్చి మాటల్లో పెట్టి ఆమె మెడలోని రెండు కాసుల బంగారం తాడును లాక్కుని ద్విచక్రవాహనంపై పరారయ్యారు. సీఐ చైతన్యకృష్ణ, కోరింగ ఎస్సై సత్యనారాయణ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రజాదర్బార్‌కు 28 అర్జీలు

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పలువురు వచ్చి వినతులు అందజేశారు. సీఎంఆర్ఎఫ్, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు తదితర సమస్యలపై 28 అర్జీలు రాగా వాటిలో 14 సమస్యలు పరిష్కరించామని, మిగిలిన వాటిని ఆయా శాఖలకు పంపినట్లు కార్యాలయ బాధ్యుడు లక్ష్మణమూర్తి తెలిపారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాదర్బార్‌ను అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆనంద్‌న్యూటన్, వెంకటేశ్వరరావు, అర్జున్ పాల్గొన్నారు.

పట్టించుకోకుంటే.. ప్రమాదమే!

కొత్తకాకినాడ రహదారిలో ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్తంభం కింద భాగాన బీటలు వారి ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. ఇది ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతిఒక్కరూ మంచి అలవాట్లు, విలువలు, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, ఈవ్‌టీజింగ్, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపే ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ వంటివి చేయరాదని పేర్కొన్నారు. దీనిపై కుటుంబసభ్యులకూ అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్సై కిషోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి వితరణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్థానిక రంగయ్య నాయుడు వీధి దూళ్లవారి సందులో సత్తెమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 సిమెంటు బస్తాలను వితరణగా అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మండపాక దుర్గాప్రసాద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు చేతుల మీదుగా వీటిని అందజేశారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి డా॥ చలమలశెట్టి సురేంద్రనాథ్ గారి మరణమునకు చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

Dr. S.S.C.Chakrarao, Former Adl. Director APMHS
Dr. Gatti Subbarao, Medical Officer AM Green Pvt. Ltd.
Dr. Vadrevu Ravi, Dr. Vadrevu Lalitha
Sai Sudha Hospital, Salipeta, Kakinada
Dr. RNB.Chakrapani, Dr. R.Saraswathi
Mother & Child Hospital, Bhanugudi Jn., Kakinada
Dr. K.Tagore, Dr. G.S.Murthy
KAKINADA NURSING Home, Kakinada

(c) eenadu

తుని
•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

ఆకట్టుకున్న గ్రామస్థుల వేషధారణ

కిర్లంపూడి, న్యూస్‌టుడే : కిర్లంపూడిలో గౌరీదేవి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామస్థులు వివిధ దేవతామూర్తుల వేషాలుధరించి మొక్కులు తీర్చుకున్నారు. యల్లపువారి వీధిలోని గౌరీదేవి ఆలయంలో నెలరోజులుగా అమ్మవారిని నెలకొల్పి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం పగటివేషాలతో గ్రామమంతా ఊరేగింపుతో అలరించారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్యే యనమల దివ్య సూచించారు. మండలంలోని కొలిమేరు గ్రామంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర వాటికి సంబంధించి సుమారు 105 వరకు వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. పార్టీ నాయకులు యనమల రాజేష్, చింతనీడి నాగసోమరాజు, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

చదువుతోనే బాలల భవిష్యత్తు భద్రం

తుని గ్రామీణం, తుని, న్యూస్‌టుడే: చదువుతోనే బాలల భవిష్యత్తు భద్రమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొలిమేరు ప్రాథమికోన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ● తుని పట్టణం బాడవతోటలోని పాఠశాలలో పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఫ్యూజన్ ఫైనాన్స్ వారు సమకూర్చిన బ్యాగులు పిల్లలకు పంపిణీ చేశారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య

కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ, సొసైటీ ఛైర్మన్ తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏలేశ్వరం: సిరిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ప్రారంభించారు. రైతులు ఇబ్బందులు పడకుండా పూర్తి సహకారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. ఏవో రాజేష్ మాట్లాడుతూ.. 17 శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకోవాలని, గోనె సంచులను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. తహసీల్దార్ కుశరాజు, ఎంపీడీవో రవికుమార్ వర్మ మట్లాడారు. కౌన్సిలర్ అలమండ చలమయ్య, సొసైటీ ఛైర్మన్ పెంటకోట మోహన్, మండల తెదేపా అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాల శిబిరం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలను నిర్ధారించేందుకు శిబిరాన్ని ప్రత్తిపాడు హైస్కూలు ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ప్రత్తిపాడు, జగ్గంపేట, కిర్లంపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, మండలాల నుంచి భవిత కేంద్రాల బాలలు ఈశిబిరానికి వచ్చారు. శరభవరం సర్పంచి అమరాది వెంకట్రావు, మాజీ సర్పంచి యాళ్ల విశ్వేశ్వరరావు, తెదేపా బీసీ సెల్ అధికార ప్రతినిధి మదినే వెంకన్నదొర శిబిరంలో వివిధ విభాగాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సహిత విద్య జిల్లా సమన్వయకర్త పి.గిరిప్రసాద్ మాట్లాడారు.

పరీక్షలు చేస్తున్న నిర్వాహకులు

పాఠశాలల పరిశీలనకు బృందం

రౌతులపూడి: మండలంలోని పాఠశాలల పరిశీలనకు 17 మంది సభ్యులతో బృందం ఏర్పాటైందని ఎంఈవో సతీష్‌బాబు శుక్రవారం తెలిపారు. వారంలో రెండు సార్లు ఎంఈవో-1, ఎంఈవో-2, ముగ్గురు ప్రధానోపాధ్యాయులు, 5 గురు ఎస్జీటీలు, 7 గురు సబ్జెక్టు టీచర్ల బృందంగా పర్యటించనున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు భద్రత కరవు

పరిశీలన

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో రాత్రి సమయాల్లో భద్రత లేకపోవడంతో విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి. దీపాలు లేకపోవడంతో పలు కార్యాలయాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. మందుబాబులు కాగితాలు, గ్లాస్‌లు పడేయడంతో ఉదయం విధులకు వచ్చే సమయానికి పరిసర ప్రాంతాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు తూతూ మంత్రంగా పోలీసులకు ఫిర్యాదు చేసి వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జరిగిన సంఘటనలు:

✦ గండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు గ్రీవెన్స్‌కు, వీడియో కాన్ఫరెన్స్‌లకు, ప్రజా ప్రతినిధుల శిక్షణ తరగతులకు ఉపయోగించే టీవీ ఏడాది క్రితం చోరీకి గురైనా నేటికి దొంగలెవరో తెలియరాలేదు. ✦ మూడు నెలల క్రితం తహసీల్దార్ కార్యాలయం లోపల ఉన్న ఆధార్ సెంటర్‌లో పట్టపగలే ప్రింటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

సమస్యలు ఉన్న ప్రాంతాలు ఇవే..

✦ జగ్గంపేట తహసీల్దార్, ఏడీ, అర్అండ్‌బీ, వ్యవసాయల్యాబ్ కార్యాలయాలకు ప్రహరీలు లేవు. రాత్రులు వీటికి పూర్తిస్థాయిలో భద్రత లేకపోవడంతో అకతాయిలకు అడ్డాగా మారింది.

✦ గండేపల్లి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు గతంలో రాత్రి సమయాల్లో సెక్యూరిటీ ఉండేవారు ప్రస్తుతం లేకపోవడంతో అక్కడ చోరీలు జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.

✦ నియోజకవర్గ కేంద్రానికి సంబంధించిన ఏడీఏ ఉండే పశువుల ఆసుపత్రికి ప్రహరీ లేదు. పశుసంచార వాహనంతో పాటు విలువైన సామగ్రి బయటే ఉంచుతున్నారు.

✦ ఎంపీడీవో కార్యాలయం వద్ద గతంలో సీసీటీవీలుండేవి..ప్రస్తుతం అవి అలంకార ప్రాయంగానేఉన్నాయి.చోరీలు జరగకముందే జాగ్రత్త వహించాలని స్థానికులు చెబుతున్నారు.

రాత్రి సమయంలో తెరిచి ఉన్న ఎంపీడీవో కార్యాలయ గేట్లు

సమస్యను ఆర్డీవోకు తెలియజేశాం..

గతంలో కార్యాలయాలకు వాచ్‌మెన్‌లు ఉండేవారు. ప్రస్తుతం లేపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి వీఆర్ఏలను రాత్రి సమయాల్లో ఉంచుతాం. ఇప్పటికే వాచ్‌మెన్ సమస్యను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం.

– శ్రీనివాస్ తహసీల్దార్ గండేపల్లి

లక్ష్మికి స్వాగతం పలుకుతున్న కార్యాలయ సిబ్బంది

ఎంపీడీవోగా లక్ష్మి బాధ్యతల స్వీకరణ

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వైవీవీఎస్ఎస్ లక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాజానగరం మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ పదోన్నతిపై వచ్చినట్లు తెలిపారు. ఎఫ్ఎసీ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక

ప్రత్తిపాడు: యూటీఎఫ్ ప్రత్తిపాడు శాఖ కార్యవర్గ ఎన్నిక మండలం వనరుల కేంద్రంలో శుక్రవారం జరిగింది. గౌరవాధ్యక్షుడుగా జీఎస్ ప్రసాద్‌బాబు, అధ్యక్షుడుగా కోడి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులుగా సీహెచ్‌వీ సూర్యావతి, ఎం.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎంవీ రమణ, కోశాధికారిగా ఎం.స్వామికుమార్, కుటుంబ సంక్షేమం, మహిళ, పత్రిక కార్యదర్శులుగా పి.సత్తిబాబు, ఎం.రమేష్, కె.రోహిణి, కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, నూకరాజు, వై.రమేష్, సూర్యనారాయణ, వీరజ్యోతి, అప్పారావు, కామేశ్‌లు ఎంపికయ్యారు. జిల్లా నాయకులు వీరబాబు, సాయిరామ్ ఈ ఎన్నికలకు పరిశీలకులుగా వచ్చారు.

మాట్లాడుతున్న పట్టణ తెదేపా అధ్యక్షుడు నారాయణస్వామి

గ్రంథాలయాలు జ్ఞానానికి వేదికలు

ఏలేశ్వరం, తుని, శంఖవరం, కిర్లంపూడి న్యూస్‌టుడే: ఏలేశ్వరంలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభలో శుక్రవారం నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ శిడగం త్రివేణి, కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపీ, యండగొండి నాగబాబు, రాయుడు చిన్న పాల్గొన్నారు. పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను నారాయణస్వామి వివరించారు. ● పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకుంటే మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవచ్చునని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అన్నారు. వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న గ్రంథాలయం ఆవరణలో శుక్రవారం జాతీయ పతాకం ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి రంగనాథరావు, విశ్రాంత ఉద్యోగులు పతాంజలి శాస్త్రి, కొడుకుల నాగభూషణరావు పాల్గొన్నారు. ● గ్రంథాలయాలు జ్ఞానం మెరుగుపరిచేందుకు చక్కని వేదికలని శంఖవరం గ్రంథాలయాధికారిణి ప్రియాంక అన్నారు. గ్రంథాలయవారోత్సవాల్లో భాగంగా వారం రోజులు పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ● వీరవరం శాఖాగ్రంథాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు వెలుగుల భాస్కరరావు, చింతల పైడియ్య ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు.

పాఠశాలల్లో చిన్నారుల సందడి

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం, ఏలేశ్వరం, గండేపల్లి, ప్రత్తిపాడు, తొండంగి న్యూస్‌టుడే: జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో బాలల దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని చిన్నారులు సందడి చేశారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెడల్స్ అర్హత పత్రాలను అందజేశారు. అనంతరం చిన్నారులను ఉద్దేశించి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రసంగించారు.

ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థల్లో వివిధ వేషధారణల్లో బాలలు

విలువలతో కూడిన విద్యనే బోధించాలి

శంఖవరం, న్యూస్‌టుడే: నేటి తరంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనే బోధించాలని ఎంఈవో ఎస్వీ రమణ అన్నారు. మండలంలోని కత్తిపూడి మాధురి విద్యాలయ ఆవరణలో జరిగిన బాలలదినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

జగ్గంపేట శ్రీచైతన్య పాఠశాలలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

జగ్గంపేట: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

రోడ్డుకు మరమ్మతులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: జగపతినగరం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ ప్రాంతంలో ఓ వీధి పల్లపు ప్రాంతం కావడంతో చుట్టుపక్కల వాడకునీరు, వర్షంనీరు ఇక్కడే నిల్వ ఉంటోంది. ర.భ. రహదారికి రాకపోకలు సాగించాలంటే ఇదే ప్రధాన మార్గం. రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో నీరు బయటకుపోయే మార్గంలేదు. నిల్వ ఉన్న మురుగునీటితో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. దీంతో పంచాయతీ సర్పంచి మహేంద్రం శ్రీలత, నాయకులు చంటిబాబు, రాంబాబు, తదితరులు భాగస్వామ్యై పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మురుగునీటిని బయటకు పోయేలా పనులు చేశారు. నీరు నిల్వ ఉండకుండా ఎత్తుచేశారు. సుమారు రూ.లక్ష ఖర్చుచేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందని పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి శ్యామల అన్నారు. మండల కేంద్రమైన గండేపల్లిలో వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిపై అధికారులే ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆన్‌లైన్ గూగుల్‌మీట్‌లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపీడీవో హరికృష్ణ సత్య ఏవో చంద్రరావు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మందుల సక్రమ వినియోగంతో హెచ్‌ఐవీ నివారణ

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: హెచ్‌ఐవీ బాధిత పిల్లలు మందులు సక్రమంగా వాడటంతో పాటు అందరూ చదువుకుని మానసికంగా మంచి అలవాట్లు కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో డా.నరసింహనాయక్ అన్నారు. ఇక్కడి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ చలమయ్య, అరుణ, శివప్రసాద్, వెంకటరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గాదేవికి బోనాల సమర్పణ

జగ్గంపేట గ్రామీణం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం న్యూస్‌టుడే: నరేంద్రపట్నంలో వెలసిన దుర్గాదేవి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన 108 మహిళలు కలసొత్తుతో ఉంచిన బోనాలను గ్రామ వీధుల్లో పర్యటించి అమ్మవారికి అర్పించారు. జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. ● రాచపల్లిలో అరుణాచలేశ్వర దేవస్థానంలో స్వామికి, పరివార దేవతలకు అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. ఆకాశదీపోత్సవం అనంతరం పుష్కరిణిలో గంగామాతకు హారతి ఇచ్చారు. ● ఏలేశ్వరంలోని పవిత్ర ఏలేరు నదీ తీరాన కొలువై ఉన్న ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్ష బిల్వ పత్రి అర్చన జరుగుతుందని అర్చకుడు అయ్యలూరి శ్రీనివాసరావు చెప్పారు.

నరేంద్రపట్నంలో దుర్గాదేవికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

అరుణాచలేశ్వర క్షేత్రంలోని పుష్కరిణికి హారతి

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

తొండంగి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని సీఐటీయూ కన్వీనర్ కామేశ్వరి అన్నారు. ఆ సంఘం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయాల వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి ఆరేళ్లలోపున్న చిన్నారులంతా ప్రీ స్కూల్లోనే ఉండాలని వారికి తల్లికివందనం పథకం వర్తింప చేయాలని కోరారు. కార్యకర్తలకు అదనపు బాధ్యతలు అప్పగించరాదని ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, రాము, రాజబాబు, శంకర్, విశ్వాస్, అప్పారావు తదితరులకు వినతిపత్రాలు అందించారు.

వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ కన్వీనర్ కామేశ్వరి

తుని పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిబ్బంది సచివాలయాల్లో వినతిపత్రాలు శుక్రవారం అందించారు. ఆరేళ్లలోపు పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉండేలా చూడాలన్నారు. ఇక్కడకు వచ్చే చిన్నారులకు కూడా తల్లికి వందనం పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెనూ ప్రకారం ఇచ్చే ఆయా సరకులు పెంచాలని, పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. వై.ధనలక్ష్మీ, సుబ్బలక్ష్మీ, నాగమణి, సీఐటీయూ నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తునిలో వినతిపత్రాలు అందిస్తున్న అంగన్‌వాడీలు

కాలువ నిండా.. ప్లాస్టిక్ వ్యర్థాలు

కోటనందూరు ప్రధాన రహదారి వెంబడి ఉన్న మురుగు కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు మురుగు ముందుకు కదలకుండా వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాప్తి చెందుతోంది.

– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

కార్తిక వనసమారాధన

గుర్రంపాలెం రోడ్డులో పుష్కర కాలువ వద్ద పూజలు

ప్రత్తిపాడు, జగ్గంపేట గ్రామీణం, రౌతులపూడి, ఏలేశ్వరం, తుని పట్టణం న్యూస్‌టుడే: గుర్రంపాలెం రోడ్డులో పుష్కర కాలువ గట్టుపై వేంచేసి ఉన్న వినాయకుడు, ఆంజనేయస్వామి, కుమారస్వామి ఆలయం వద్ద శుక్రవారం కార్తిక సమారాధన నిర్వహించారు. ● రౌతులపూడిలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. ● కార్తిక వన సమారాధనలో రోటరీక్లబ్ కుటుంబాలు శుక్రవారం ఆనందంగా గడిపాయి. పట్టణ శివారు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న శ్రీమన్నారాయణ తోటలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు టి.నాగిరెడ్డి, ప్రసన్నకుమార్, కోశాధికారి పిఎల్ఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066
ఉ॥ 10 - మ॥ 1

సమస్య: మండలంలోని యర్రయ్యపేటలో పరిసరాలు అధ్వానంగా మారాయి. శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.
– రాంబాబు, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి పరిసరాలు శుభ్రం చేయిస్తాం. – శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి
న్యూస్‌టుడే, తొండంగి

సమస్య: పెద్దనాపల్లి-పేరవరం హైవే కూడలిలో దీపాలు లేవు. రాత్రి సమయాల్లో అయోమయంగా ఉంటోంది. హైవే దాటాలంటే కష్టంగా ఉంటోంది.
– రాకేష్, పెద్దనాపల్లి

సమాధానం: సమస్యను ఎన్‌హెచ్‌ఏఐ దృష్టికి తీసుకెళ్తాం. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖాపరంగా ప్రయత్నాలు చేస్తాం. - బి.సూర్య అప్పారావు, సీఐ, ప్రత్తిపాడు.

సమస్య: మండలంలోని తూర్పు లక్ష్మీపురంలో రహదారుల చెంతనే చెత్త నిల్వ ఉండిపోతోంది. వ్యర్థాలను గ్రామానికి దూరంగా తరలించాలి. – కృష్ణ స్థానికుడు

సమాధానం : చెత్తను తొలగించేందుకు, కాలువల్లో పూడిక తీయించేందుకు పంచాయతీకి ఆదేశాలిస్తాం. – రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో
– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

వ్యవసాయ రుణాలపై అవగాహన

రౌతులపూడి, న్యూస్‌టుడే: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున శుక్రవారం రౌతులపూడిలో వ్యవసాయ రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులు రమణమూర్తి, దేవేంద్ర రవికుమార్, మాధవి, వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు, ఏపీఎం త్రినాథమ్మ తదితరులు పాల్గొన్నారు. రుణాలకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈశ్వరరావు తెలిపారు.

లింగంపర్తిలో సహకార వారోత్సవాలు.

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తిలో సహకార వారోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆ సంఘం ఛైర్మన్ పెంటకోట మోహన్ ముందుగా పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. కూటమి ప్రభుత్వం సహకార వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని మోహన్ అన్నారు. సీఈవో విజయ్‌కుమార్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై చలో కలెక్టరేట్

గండేపల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 20న ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయ్యాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు. గండేపల్లిలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులు ఛలో కలెస్ట్రక్టరేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.

హనుమాన్‌దళ్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

తొండంగి: హనుమాన్‌దళ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏవీనగరంలో నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘ అధ్యక్షుడు దూళ్ల కృష్ణ మాట్లాడుతూ నేటి యువతకు నగర సంకీర్తన అంటే తెలియని పరిస్థితి ఉందన్నారు. భారీ అన్నదానం ఏర్పాటుచేశారు.

భాజపా సంబరాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో భాజపా కూటమి విజయంతో ప్రత్తిపాడులో భాజపా పార్టీ శ్రేణులు శుక్రవారం సంబరాలు చేశారు. మునసబుగారి రామాలయం కూడలిలో పార్టీ సీనియర్ నేత సింగిలిదేవి సత్తిరాజు, కింగ్‌బాబు, మదినే బాబ్జీ తదితరులు మిఠాయిలు పంచారు. పార్టీ గెలుపుపై నినాదాలిచ్చారు.

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంపై భాజపా సీనియర్ నాయకులు, పార్టీ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌జీవో అధ్యక్షుడి నియామకం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: రాష్ట్ర ఎన్‌జీవోల జగ్గంపేట తాలూకా యూనిట్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల ఎన్‌జీవోలు పాల్గొనగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడుగా సోషల్ వెల్ఫేర్ డబ్ల్యుహెచ్‌వో పెట్టా ప్రభాకర్, అసోసియేషన్ అధ్యక్షులుగా ఎ.చల్లారావు, ఎల్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సీహెచ్. పాల్‌కుమార్, కె.రాజారత్నం, కార్యదర్శిగా ఎం.సునీల్‌కుమార్, పి.గణేష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.బాబ్జీ, జి.ప్రసన్నకృష్ణ, మహిళా సంయుక్త కార్యదర్శిగా పి.రోజా, కోశాధికారిగా సీహెచ్ వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహన్ నాయుడు సత్కరించారు.

అవీ ఇవీ అన్నీ

మధుమేహం బారిన పడొద్దు

ప్రత్తిపాడు: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి గీతా సుధ నేతృత్వంలో ప్రత్తిపాడులో ర్యాలీ, అవగాహన సదస్సులు జరిగాయి. ప్రత్తిపాడు హైస్కూలులో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య అలవాట్లు, వ్యాయామం, ప్రతి విషయానికి ఒత్తిడి పడకుండా ఉండటమే చక్కెర వ్యాధిని దూరంగా ఉంచుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు పాటిస్తూ పెద్దలను అప్రమత్తం చేయాలన్నారు. హెచ్ఎం జె.ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది కొట్టేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

కాకినాడ జిల్లా తుని మండలం తుని వాస్తవ్యులు శ్రీమజ్జూరి రామయ్య గారి కుమారుడు నాగేశ్వరరావు గారి సంజాయిషీపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

నా క్లయింట్ ఈదిగువ షెడ్యూల్ ఆస్తి ది.03-08-2024 తేదీ (ద.నెం.17108/2024) క్రియ దస్తావేజు రీత్యా ధర్మవరం గ్రామ కాపురస్తులు కొల్లు దుర్గా ప్రసాద్ అను ఆసామి వద్ద నుంచి పూర్తి క్రియ ప్రతిఫలం చెందచేసి క్రియం పొందినారు. సదరు కొనుగోలు సమయంలో అమ్మకందారు తనకు షెడ్యూలాస్తి ది.19-04-2024 తేదీన సెటిల్‌మెంట్ దస్తావేజు (ద.నం.14205/2024) రీత్యా తన తండ్రి, సోదరుడుకి దఖలు పడినట్లుగా, మరియు షెడ్యూలాస్తిని తన తండ్రి పూర్వార్జితం అనిన్నీ నా క్లయింట్‌ని నమ్మించి, నమ్మకము కలుగచేసి క్రియపరిచినారు నా క్లయింట్ కొనుగోలు సమయంలో Bonafide Purchaser గా తీసుకోవలసిన యావత్తు చర్యలు అనంతరం కొనుగోలు పొందినారు.

అయితే ఈ మధ్యకాలంలో నా క్లయింట్‌కి తెలియవచ్చినదేమనగా షెడ్యూలాస్తిని నా క్లయింటు క్రియం పొందడానికి ముందే, పై కొల్లు దుర్గాప్రసాద్ తండ్రి గవర్రాజు షెడ్యూలాస్తిని హామీ గా ఉంచి శుభం బ్యాంకు కాకినాడ వారి నుండి లోన్ పొందినట్లు గాను తెలియవచ్చినది.

కావున నా క్లయింట్‌ని దురుద్దేశ్యపూర్వకంగాను, మోసపూరితం గాను సదరు క్రియంద్వారా మొత్తం క్రియ ప్రతిఫలం పొందిన వ్యవహారంలో సదరు కొల్లు దుర్గాప్రసాద్, కొల్లు గవర్రాజు మరియు సదరు దస్తావేజు లేఖరులు బొబ్బర ప్రసాదు, పిన్నెం రామ్‌ప్రసాద్ (ప్రత్తిపాడు) వార్లపై మోసం, కుట్ర మరియు అక్రమంగా క్రియ ప్రతిఫలం పొంది నా క్లయింట్‌ను నష్టపరచినందులకు చట్ట రీత్యా అన్ని చర్యలు తీసుకుని, వారిని, బాద్యులును చేయుదురు. సదరు బ్యాంకు వారి విశదము కొరకు వారికి ప్రత్యేక నోటీస్ ఇవ్వబడినది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామ పంచాయితీ సర్వే నెం.58, 125.22 చ॥గ॥లు తూర్పు: 49 కొల్లురాజు గారి ఇల్లు. పడమర: 49 రోడ్డు. ఉత్తరం: 23 కర్రి రాంబాబు ఇల్లు. దక్షిణం: 23 రోడ్డు.

P.R.K. నటరాజ్, అడ్వకేట్
గాంధీనగర్, కాకినాడ. సెల్: 9849396804

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పుస్తక పఠనంతో జ్ఞానోదయం

పెద్దాపురం: పుస్తక పఠనంతో జ్ఞానోదయం పెరుగుతుందని పెద్దాపురం పురపాలిక అధ్యక్షురాలు బొడ్డు తులసీమంగతాయారు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, భాస్కరరావు పాల్గొన్నారు.

తాళ్లరేవు: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి అన్నారు. కొత్త కోరింగ గ్రంథాలయంలో వారోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. వీఆర్వో చిన్ని, రామకృష్ణ, వాసు పాల్గొన్నారు.

పిఠాపురం: విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు దోహదపడతాయని ఎంఈవో శ్యాంబాబు అన్నారు. శుక్రవారం పిఠాపురం ప్రభుత్వ గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో వచ్చిన విద్యార్థులను అభినందించారు. గ్రంథాలయ అధికారి వెంకటరాము, కౌన్సిలర్ నల్లా రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: కొత్తపల్లి, ఉప్పాడ శాఖాగ్రంథాలయాల్లో శుక్రవారం జాతీయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆ శాఖ అధికారులు జయకృష్ణ, నళినీప్రియ స్థానిక పాలకులను ఆహ్వానించి సరస్వతీ పూజలు నిర్వహించారు.



పెద్దాపురం నవోదయ విద్యాలయంలో విద్యార్థినుల నృత్యం

ఆధ్యాత్మిక ప్రగతిపై హర్షం

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక పర్యాటక ప్రగతికి చర్యలు తీసుకుంటుండడంపై స్థానికంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీగా నిధులు వస్తున్నాయని ఆయన ప్రకటించడంతో ఎక్కడెక్కడ ఏం చేస్తారనే ఆసక్తి నెలకొంది. ఇకపై ఇక్కడి ఆలయాలకు మంచి రోజులు వస్తాయని భావిస్తున్నారు. పురుహూతిక, కుక్కుటేశ్వరస్వామి, శ్రీపాద వల్లభ మహాసంస్థానం ఆలయాల ప్రగతికి డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీపాద శ్రీవల్లభుడి ఆలయాభివృద్ధికి రూ.కోట్లు మంజూరయ్యాయి.

భవనాలు క్రమబద్ధీకరించుకోండి

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ పరిధిలో ఆమోదించిన ప్లాన్లకు విరుద్ధంగా, అనధికారంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని పెద్దాపురం పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

సర్పవరం జంక్షన్‌లో భాజపా నాయకుల సందడి

భాజపా శ్రేణుల సంబరాలు

సర్పవరం: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయంతో సర్పవరం జంక్షన్‌లో భాజపా పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. రామకృష్ణ, సత్యనారాయణ, వెంకట్రావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ★ పిఠాపురం: ఏ రాష్ట్రంలో ప్రజలంతా ఎన్డీయేకే పట్టం కడుతున్నారని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండలరావు తెలిపారు. శుక్రవారం కందరాడలో సంబరాలు నిర్వహించారు. పట్టణ నాయకులు ర్యాలీ నిర్వహించి, మిఠాయిలు పంచారు. ప్రధాని మోదీ పాలనపై ప్రజల్లో రోజురోజుకీ నమ్మకం ఏర్పడుతోందన్నారు. సుబ్రహ్మణ్యం, సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

★ కొత్తపల్లి: బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పంపన శేషు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.

కార్టూన్ పోటీల విజేతలకు బహుమతులు

పెద్దాపురం: పెద్దాపురంలో చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్టూన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు పురపాలిక మాజీ అధ్యక్షుడు రాజా సూరిబాబురాజు బహుమతి ప్రదానం చేశారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ పిల్లా రేష్మా, ద్వితీయ జి.వర్ల లక్ష్మణ్, తృతీయ నెక్కల జిస్విత, జూనియర్స్‌లో ప్రథమ బి.స్నేహిత, ద్వితీయ ఎం.భవిష్య, తృతీయ కె.అఖిల్ గెలుపొందారు.

బహుమతి అందిస్తున్న రాజాసూరిబాబురాజు

రైతులూ సద్వినియోగం చేసుకోండి

కరప: రైతులకు చేదోడువాదోడుగా సహకార సంఘాలు సేవలందిస్తున్నాయని వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పెనుగుదురు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ రెడ్డిపల్లి నారాయణరావు కోరారు. పెనుగుదురు పీఏసీఎస్ వద్ద శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి సహకార వారోత్సవాల్లో భాగంగా జెండా ఎగురవేశారు. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పౌర సేవలకు మన మిత్ర

గొల్లప్రోలు: మన మిత్ర యాప్ ద్వారా అవసరమైన అన్ని రకాల పౌరసేవలు పొందవచ్చునని ఎంపీడీవో సలాట్ రాజు తెలిపారు. చెందుర్తిలో సచివాలయ సిబ్బంది చేపట్టిన మన మిత్ర యాప్ డౌన్‌లోడ్ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి
డా॥ చలమలశెట్టి సురేంద్రనాథ్ గారి
మరణమునకు చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

Dr. S.S.C.Chakrarao, Former Adl. Director APMHS
Dr. Gatti Subbarao, Medical Officer AM Green Pvt. Ltd.
Dr. Vadrevu Ravi, Dr. Vadrevu Lalitha
Sai Sudha Hospital, Salipeta, Kakinada
Dr. RNB.Chakrapani, Dr. R.Saraswathi
Mother & Child Hospital, Bhanugudi Jn., Kakinada
Dr. K.Tagore, Dr. G.S.Murthy
KAKINADA NURSING Home, Kakinada

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

కాకినాడ బ్రాంచి, కాకినాడ, ఫోన్ : 0884-2363888

APPENDEX IV [RULE 8(1)]

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, కాకినాడ బ్రాంచి యొక్క అధీకృత అధికారి 'సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీస్ ఇంటరెస్ట్ చట్టము 2002' క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 అందలి రూల్ 3' తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణబకాయిలు తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్స్/గ్యారంటార్లను కోరుతూ దిగువ తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేసియున్నాము.

ఋణగ్రహీత పేరు	13(2) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది	అప్పుల బాకీ మొత్తము
1) శ్రీ వాయిలేటి నూకరాజు, తండ్రి : చిన్నారావు 2) శ్రీ వాయిలేటి చిన్నారావు, తండ్రి : నూకరాజు 3) శ్రీ వాయిలేటి మహేష్, తండ్రి : నూకరాజు	13-08-2025	Rs.5,39,394/- as on 31-07-2025

తనఖా పెట్టిన స్థిరాస్తివివరము : తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, వడ్లమూరు, సర్వే నెం. 114/2లోని డోర్ నెం. 1-123/A (డాక్యుమెంట్ ప్రకారం డోర్ నెం. 5-16 దగ్గర) గల ఆర్.సి.సి. స్లాబ్ బిల్డింగ్.

హద్దులు :	డాక్యుమెంట్ ప్రకారం (మొత్తం విస్తీర్ణం 252 చ॥గజములు)	ఫిజికల్ వెరిఫికేషన్ ప్రకారం(165.55 చ॥గజములు)
తూర్పు :	అడపా సీతయ్య గారికి చెందిన స్థలం	8 అడుగుల నడక దారి
దక్షిణం :	పట్టిరెడ్డి సాయిబాబా & ఇతరులకు చెందిన స్థలం	శ్రీను గారి ఇల్లు
పడమర :	బండా సత్తియ్య గారికి చెందిన స్థలం	బి. సత్యనారాయణ గారి ఇల్లు
ఉత్తరం :	కింతాడ సత్తిబాబు గారికి చెందిన స్థలం	18 అడుగుల రోడ్డు

మొత్తం విస్తీర్ణం : 165.55 చ॥గజములు (డాక్యుమెంట్ ప్రకారం మొత్తం విస్తీర్ణం 252 చ॥గజములు, రోడ్డు వెడల్పుకు వదిలిన తర్వాత)

ఋణగ్రహీత పేరు	13(2) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది	అప్పుల బాకీ మొత్తము
1) శ్రీ సూరిబట్ల సురేష్, తండ్రి : వెంకటరమణ 2) శ్రీమతి సూరిబట్ల చక్రవేణి, భర్త : సురేష్ 3) శ్రీ సూరిబట్ల వెంకటరమణ, తండ్రి : సుబ్బాచార్యులు	13-08-2025	Rs.3,91,328/- as on 31-07-2025

తనఖా పెట్టిన స్థిరాస్తివివరము : తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, గోరింట గ్రామం, సర్వే నెం. 78 ఆఫ్ గోరింట గ్రామంలోని డోర్ నెం. 2-230 గా గల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు.

హద్దులు :	ఐటమ్ నెం. 1	ఐటమ్ నెం. 2
తూర్పు :	ఐటమ్ నెం. 2	రోడ్డు
దక్షిణం :	సీరం అప్పల స్వామి గారికి చెందిన స్థలం	సీరం అప్పల స్వామి గారికి చెందిన స్థలం
పడమర :	కర్రి వెంకటరాజు గారికి చెందిన స్థలం	ఐటమ్ నెం. 1
ఉత్తరం :	కలగాడ అనంతలక్ష్మి గారికి చెందిన స్థలం	కలగాడ అనంతలక్ష్మి గారికి చెందిన స్థలం
విస్తీర్ణం :	63 చ॥ గజములు	69 చ॥గజములు

మొత్తం విస్తీర్ణం : 132 చ॥గజములు (63 చ॥గజములు + 69 చ॥గజములు)
రెండు ఐటమ్స్ అనగా ఐటమ్ నెం.1 & 2 ఆస్తులు కాంటిజెంట్ రెండు కలిపి ఒకే బిట్‌గా కలిపి ఇల్లు నిర్మించడమైనది

ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/గ్యారంటార్లు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/గ్యారంటార్లు, మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు తేది 10-11-2025 న పై సుదహరించిన ఆస్తులపై స్వాధీనత తీసుకొనియున్నాము.

కావున సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/గ్యారంటార్లుకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు, మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా పైన ప్రకటనలో తెలిపిన మొత్తానికి మరియు దానిమీద దర్మిలా వడ్డీ మరియు ఖర్చులకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, కాకినాడ బ్రాంచి, కాకినాడ వారి చార్జీలకు లోబడి ఉంటాయి.

తేది : 14-11-2025, కాకినాడ — అధీకృత అధికారి, కాకినాడ బ్రాంచి

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణం, రమణయ్యపేట, RTC కొలనీ, రోడ్.నెం.1, డో.నెం.70-3-10/9A, కాపురస్తురాలు **కొటికలపూడి వెంకట రమణ గారి భార్య శ్రీమతి కొటికలపూడి శేషారత్నం గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి ఇచ్చుచున్న పబ్లిక్ నోటీసు.

దిగువ షెడ్యూల్ దాఖలా పండ్రవాడ గ్రామం తాలూకు స.నెం.61 దాఖలా రెండు ప్రతులుగా గల ఎ 1.00 సెంట్ల భూమిని మా క్లయింట్ పిరాట్ల శివరామ బ్రహ్మం వగైరాల వద్ద నుండి ది.12-07-1973 తేదీన సామర్లకోట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు ద.నెం.1213/1973రు గా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజు రీత్యా క్రయం పొంది సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. మా క్లయింట్ తన భర్త గారి ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశముల నందు నివసించుట వల్ల తన సోదరుడు అయిన సిగటాపు వెంకటరావు మరియు అతను కాలం చేసిన పిదప అతని కుటుంబసభ్యులు సదరు ఆస్తిని రెవిన్యూ లెక్కలలో తమ పేరిట అక్రమంగా నమోదు చేయించుకొనగా మా క్లయింట్ రెవిన్యూ డిపార్టుమెంటు వారికి ఫిర్యాదు చేసిన పిదప సదరు విషయం ప్రస్తుతం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ముందు అప్పీల్ కాబడియున్నది.

కాగా రెవిన్యూ వెబ్ ల్యాండ్ పోర్టల్ నందు తమ పేర్లను అక్రమంగా నమోదు చేసుకొన్న మా క్లయింట్ తమ్ముని భార్య అయిన సిగటాపు బేబీ వినోదిని, ఆమె కుమారులైన సిగటాపు సాయి వంశీ నిఖిల్, సిగటాపు సాయి రఘు వరుణ్ గారలు సదరు అడంగల్ రికార్డును చూపుతూ సదరు ఆస్తిని మోస పూరితంగా మా క్లయింట్ హక్కులకు భంగం కలిగిస్తూ ఇతరులకు అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించుచున్నారు. సదరు ఆస్తి పట్ల మా క్లయింట్ కు మినహా ఇతరులు ఎవరికీ ఎట్టి హక్కు భుక్తములు లేవు. ఎవరైననూ పైన పేర్కొన్న వారితో సదరు భూమి అన్యాక్రాంతం విషయమై ఎట్టి లావాదేవీలు జరిపిననూ మా క్లయింట్‌ను బైండు చేయజాలవని, సదరు వ్యక్తులు నష్టపోవుదురనీ ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట సబ్-రిజిస్ట్రార్ ఏరియా, పండ్రవాడ పంచాయితీ/గ్రామం నందు స.నెం.61.

ఐటెం -1: ఎ 0.79 సెంట్లు: తూర్పు: కంచెపు సూర్యారావు వగైరాల భూమి. **దక్షిణం:** ఈ భూమికి సిగటాపు నూకరాజు గారి భూమికి నీరు జాయింట్ కాలువ. **పడమర:** సిగటాపు రాఘవులు గారు క్రయం పొందిన భూమి. **ఉత్తరం:** పిరాట్ల వారి భూమి కొంత, చిత్రాడ గ్రామం తాలూకు భూమి కొంత, సూరంపూడి పాపాయి గారి భూమి కొంత.
ఐటెం-2: ఎ 0.21 సెంట్లు: తూర్పు: సిగటాపు వెంకట అప్పారావు గారి భూమి. **దక్షిణం:** తోకల వెంకటరత్నం గారి భూమి. **పడమర:** కంచెపు సూర్యారావు తాలూకు భూమి. **ఉత్తరం:** సూరంపూడి పాపాయి తాలూకు భూమి.

సదరు హద్దుల మధ్యస్థమైన రెండు ప్రతుల మొత్తం ఎ 1.00 సెంట్ల భూమి అందలి సర్వం సహా.

పేపకాయల రామకృష్ణ,
మల్లిపూడి సత్యనారాయణ, మాగాపు చైతన్య కుమార్, అడ్వకేట్స్
కాకినాడ.
ది.14-11-2025 మెహర్ భవన్, రామారావుపేట, కాకినాడ. సెల్: 9440178750

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయ శాఖ, చొల్లంగి

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామములో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము తాలూకు కరప మండలం పెనుగుదురు గ్రామంలో గల ఈ దిగువ పట్టికలో తెలియపర్చిన పల్లం భూమికి **2025-26 సం॥లో గల తోలకరి Standing Crop ను ఉన్నది ఉన్నట్లుగా పట్టుకు వెళ్ళు హక్కునకు మరియు 2025 - 26 దాళ్వ నుండి 2028-29 గల కాలమునకు అనగా 3½ సం॥రముల కాలపరిమితికి వ్యవసాయ భూములను సాగుచేసే** కౌలు హక్కునకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున **ది.29-11-2025 ఉదయం 10గం॥లకు నిర్వహించబడును.** కావున ఆసక్తి గల వారు వేలం పాట షరతుల వివరములు తెలుసుకొనదలచినవారు దేవస్థానం యొక్క కార్యాలయం పని చేయు వేళలలో సంప్రదించవలెను.

క్రమ. సంఖ్య	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	ధరావత్తు	లీజు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం
1.	పెనుగుదురు గ్రామం కరప మండలం	176/1	య-సెంట్లు 1 -06	15,000/-	2025-26 సం॥లో గల తోలకరి Standing Cropను ఉన్నది ఉన్నట్లుగా పట్టుకొని వెళ్ళుటకు	పెనుగుదురు గ్రామ పంచాయితీ వద్ద
2.	పెనుగుదురు గ్రామం కరప మండలం	176/1	య-సెంట్లు 1 -06	15,000/-	2025-26 దాళ్వ నుండి 2028-29 వరకు	పెనుగుదురు గ్రామ పంచాయితీ వద్ద

చొల్లంగి
తేది : 14-11-2025
సం/- జి.శివబాబు సింగిల్ ట్రస్టీ, సెల్: 8639615148
శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,చొల్లంగి

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

కాకినాడ బ్రాంచి, కాకినాడ, ఫోన్ : 0884-2363888

APPENDEX IV [RULE 8(1)]

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 క్రింద ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, కాకినాడ బ్రాంచి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 అందలి రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఒక డిమాండు నోటీసు తేది 13-08-2025 న ఇచ్చియున్నారు. ఆ నోటీసు తేది నుండి 60 రోజుల లోపుగా రూ. 6,52,772/- (అక్షరములా ఆరు లక్షల యాభై రెండు వేల ఏడు వందల డెబ్బయి రెండు రూపాయిలు మాత్రమే) తేది 31-07-2025 నాటికి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/హామీదారులు అయిన **1) శ్రీమతి తుమ్మల వీర రాఘవమ్మ (మరణించారు), W/o వీరభద్రరావు, 2) శ్రీ తుమ్మల వీరభద్రరావు, S/o వెంకటరాజు, 3) శ్రీ తుమ్మల శ్రీను, S/o. వీరభద్రరావు** (వ. నెం. 1 కు వ. నెం. 2, 3 వారు లీగల్ హైర్స్/లీగల్ రిప్రజెంటేటివ్స్ మరియు కోఆబ్లిగెంట్స్‌గాను ఉన్నారు) వారిని కోరడమైనది.

కానీ ఋణగ్రహీతలు/ కోఆబ్లిగెంట్/హామీదారులు ఋణమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు/ కోఆబ్లిగెంట్/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవాల్సిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్థిపై తేది 10-11-2025 న స్వాధీనత తీసుకొని యున్నారు.

కావున సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/ కోఆబ్లిగెంట్/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్థితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు, మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా రూ. 6,52,772/- మొత్తానికి మరియు తేది 01-08-2025 నుండి దాని మీద దర్మిలా వడ్డీ మరియు ఖర్చులు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచి, కాకినాడ వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్థి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట మండలం, బిర్గమగారిపేట, వాటర్ ట్యాంక్ రోడ్డుకు దగ్గరలోని సర్వే నెం. 35లో డోర్ నెం. 18-7-16/4 గాగల ఆర్.సి.సి. స్లాబ్ బిల్డింగ్ ఇల్లు.

హద్దులు :	డాక్యుమెంట్ ప్రకారం	ఫిజికల్ వెరిఫికేషన్
తూర్పు :	నాగిశెట్టి కోదండరామయ్య గారు రోడ్డుకు వదిలిన స్థలం	రోడ్డు
దక్షిణం :	నాగిశెట్టి కోదండరామయ్య గారికి చెందిన స్థలం	నాగిశెట్టి కోదండరామయ్య గారికి చెందిన స్థలం
పడమర :	నాగిశెట్టి కోదండరామయ్య గారికి చెందిన స్థలం	నాగిశెట్టి కోదండరామయ్య గారికి చెందిన స్థలం
ఉత్తరం :	డోర్ నెం. 18-7-41 ఇంటికి ఆనుకొని ఉన్న స్థలం	డోర్ నెం. 18-7-41 ఇంటికి ఆనుకొని ఉన్న స్థలం

మొత్తం విస్తీర్ణం : 121 చ॥ గజములు

తేది : 14-11-2025, కాకినాడ — అధీకృత అధికారి, కాకినాడ బ్రాంచి

(c) eenadu

16న వనసమారాధన

సర్పవరం: కాకినాడ కాపు కళ్యాణ మండపం ఆవరణలో పార్టీలకు అతీతంగా ఈ నెల 16న ఆదివారం కాపు కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నామని కాపు సద్భావన సంఘం, కాపునాడు గౌరవాధ్యక్షుడు జనసేన ప్రధానకార్యదర్శి శుక్రవారం తెలిపారు. కాకినాడలో వనసమారాధన ఏర్పాట్లను ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు. మూర్తి, పట్టాభిరామయ్య, రంగనాయకులు, నాగమోహనం, నారాయణరావు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

చలో బిల్డింగ్ వర్కర్స్ కార్యక్రమానికి పిలుపు

కొత్తపల్లి: కాకినాడ కలెక్టరేట్ వద్ద ఈ నెల 20న చేపట్టనున్న చలో బిల్డింగ్ వర్కర్స్ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పద్మ, నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉప్పాడలో సంబంధిత కార్మికులు గోడపత్రికను ఆవిష్కరించారు.

సేవాతత్వం అలవర్చుకోండి

సామర్లకోట గ్రామీణం: విద్యార్థులు సేవా తత్వం అలవర్చుకోవాలని పనసపాడు సర్పంచి వెంకటేష్ కోరారు. గ్రామంలో శుక్రవారం కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 సేవా శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. అకడమిక్ డైరెక్టర్ నాయుడు, ప్రిన్సిపల్ కరుణ, కార్యనిర్వాహణాధికారి సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 28 అర్జీలు

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. సీఎంఆర్ఎఫ్, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు తదితర సమస్యలపై 28 అర్జీలు రాగా వాటిలో 14 సమస్యలు పరిష్కరించామని, మిగిలిన వాటిని ఆయా శాఖలకు పంపినట్లు కార్యాలయ బాధ్యుడు లక్ష్మణమూర్తి తెలిపారు. ఆనంద్‌నూటన్, వెంకటేశ్వరరావు, అర్జున్ పాల్గొన్నారు.

కాండ్రేగులలో పశువైద్య శిబిరం

పెదపూడి: పశువుల పెంపకంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని పశువైద్యాధికారి వరుణ్‌దత్తు సూచించారు. కాండ్రేగులలో శుక్రవారం పశువైద్యశిబిరం నిర్వహించారు.

వనితల చేతిలో శస్త్రాలు

100 మహిళలకు

మహిళలు, విద్యార్థినులు, యువతులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

1098 బాలల కోసం

బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పాఠశాల, కర్మాగారాల్లో పనుల్లో పెడితే... వారిని రక్షించేందుకు హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

పెద్దాపురం, న్యూస్‌టుడే: మహిళల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. రోజులో 24 గంటలు ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహ హింసకు గురైనా, దాడులు జరిగినా వెంటనే బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతో పాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయం చేసుకుని బాధితులకు చేయూతనిస్తారు.

మీ కోసం

181 మహిళా సహాయ కేంద్రం

మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భాల్లో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు.

1930 సైబర్ నేరాలు

కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈక్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

15100 జాతీయ న్యాయ సహాయ కేంద్రం

న్యాయస్థానంలో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గవర కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబర్ 2025, శనివారం), రేపు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పారిశుద్ధ్య నిర్వహణపై ఆర్డీ ఆగ్రహం

పెద్దాపురం: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని, ప్రత్యేకంగా మరో 20 మందిని ఇచ్చినప్పటికీ మార్పురాపోతే మీరంతా ఏం చేస్తున్నారని పురపాలిక ఆర్డీ నాగనరసింహారావు శానిటరీ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణానికి వచ్చి కట్టమూరుపంతలోని డంపింగ్‌యార్డును, పట్టణంలోని వివిధ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కమిషనర్ శ్రీరామ్‌రెడ్డి, డీఈవో పతి, పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణ, డీఈఈ ప్రకాశరావు పాల్గొన్నారు.

దాళ్వాకు ఎరువులు నిల్వపెట్టుకోండి

పెద్దాపురం: రబీలో దాళ్వా సీజన్‌కు కావలసిన ఎరువులను ముందుగానే అవసరమైన వరకు నిల్వచేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఏడీఏ కార్యాలయంలో జరిగిన ఎరువుల డీలర్ల సమావేశంలో మాట్లాడారు. ఏడీఏ కుమార్, ఏవో సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాండ్రకోటలో పశువైద్య శిబిరం

పెద్దాపురం: కాండ్రకోటలో శుక్రవారం మొంథా తుపాను సహాయ పశువైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డీడీ అంబేద్కర్, ఏడీ రామస్వామి, వైద్యులు గంగాభవానీ, వై.ప్రకాష్, జి.శివరామకృష్ణ, అన్నపూర్ణనాయుడు, జహంగీర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆసుపత్రికి రూ.20 లక్షల విరాళం

ఆసుపత్రి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇస్తున్న సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు

సర్పవరం, న్యూస్‌టుడే: ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ప్రజాసేవలో తరిస్తోందని, అందులో తాను సభ్యుడిని కావడం గర్వకారణంగా ఉందని రాష్ట్ర రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు యార్లగడ్డ దశరథరామారావు తెలిపారు. కాకినాడ సర్పవరం జంక్షన్‌లోని రమణయ్యపేట శ్రావణ వృద్ధుల ఆశ్రమం ప్రాంగణంలో ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ కాకినాడ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. ప్రభుత్వ ఐటీఐ వెనక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్న క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి పాలడుగు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు రూ.10 లక్షలు, ఎంఎస్ఎన్ ఛారిటీస్ విశ్రాంత ప్రిన్సిపల్ కాసిన వెంకటేశ్వరరావు రూ.10 లక్షల చెక్కులు దశరథ రామారావుకు అందించారు. రామారావు కూడా మరో రూ.10లక్షలు అందిస్తానని సభలో ప్రకటించారు. రామనాథం, శ్రీనివాసరావు, నరసింహారావు పాల్గొన్నారు.

ఆటపాటలతో: శ్రావణ వృద్ధుల ఆశ్రమం ఆవరణలో ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సుబ్రహ్మణ్యం, ఇతర ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఆటపాటలతో కాలక్షేపం అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులు కృష్ణకుమారి, సుచిత్ర, శ్రీకృష్ణదేవరాయలు, సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పిఠాపురం: ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలంతా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తుని రీజినల్ మేనేజర్ ప్రసాదరావు సూచించారు. శుక్రవారం బి.ప్రత్తిపాడులోని ఎంపీపీ పాఠశాలలో ఎస్‌బీఐ బ్యాంకు సీఎస్ఆర్ సేవల్లో భాగంగా తరగతుల వారీగా ఉత్తమ మార్కులు సాధించిన బాలికలకు 16 సైకిళ్లు ఉచితంగా అందజేశారు.

సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు కృషి

గొల్లప్రోలు: గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు కృషి చేయాలని జడ్పీ సీఈవో లక్ష్మణరావు అధికారులను ఆదేశించారు. దుర్గాడలో చెత్త నుంచి సంపద కేంద్రం నిర్వహణ తీరును, పారిశుద్ధ్య పరిస్థితులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది కొరతతోనే గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించి మురికి కూపంగా మారిందని జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ వివరించారు. ఎంపీడీవో సలాట్‌రాజు, డిప్యూటీ ఎంపీడీవో విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టు, రి.నెం- 8/2020

శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవదాయ - ధర్మదాయశాఖ - పంచారామ క్షేత్రం,
సామర్లకోట పట్టణం మరియు మండలము -533440, కాకినాడ జిల్లా

e-ప్రొక్యూర్మెంట్ & సీల్డ్ టెండర్ ప్రకటన

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం మరియు పట్టణంలో గల శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టునకు 2026 సంవత్సరమునకు అనగా ది. 01.01.2026 నుండి ది. 31.12.2026 వరకు నిత్యాన్నదానం నిమిత్తం అవసరమైన బియ్యం, కిరాణా, కూరగాయలు, పాలు, పెరుగు మరియు బఫ్ఫే ప్లేట్లు, పేపర్ ప్లేట్లు తమ సొంత బాధ్యతపై సరఫరా చేయుటకు గాను అనుభవం కలిగిన టెండరుదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ కొరకు రూ.500/-లు దేవస్థానము కార్యాలయము నందు చెల్లించి టెండర్ షెడ్యూలు పొందవచ్చును. టెండర్ షెడ్యూలు ది. 26.11.2025 నుండి ది.30.11.2025 సాయంత్రం 5:00 గంటల వరకు దేవస్థానం కార్యాలయంలో విక్రయించబడును. పూర్తి చేసిన టెండర్లను ది.01-12-2025 సోమవారం ఉదయం 10.00 గంటలలోపు సీల్డ్ కవర్లో దేవస్థానం నందు గల టెండర్ బాక్స్ నందు వేయవలెను. దాఖలు చేయబడిన టెండర్లు అదే రోజు ఉదయం 11.00 గంటలకు దేవదాయ - ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు మరియు హాజరైన టెండరుదారుల సమక్షమున సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయునప్పుడు టెండర్ షెడ్యూల్‌లో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు నగదు లేదా డిడి ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్టు - సామర్లకోట వారి పేరున చెల్లించి రసీదును పొంది టెండర్ షెడ్యూలుతో జత పరచవలెను.

షెడ్యూలు

వ. నెం.	సరుకు వివరములు	ధరావత్తు రూ.లు	సరఫరా చేయవలసిన సరుకుకు సుమారు విలువ రూ.లు	టెండర్ కాల పరిమితి
1.	బియ్యం, కిరాణా, ప్రసాదం సామగ్రి (కిరాణా)	2,00,000/-	50,00,000/-	ది: 01.01.2026 నుండి ది:31.12.2026 వరకు (1 సం.రం కాలమునకు)
2	కూరగాయలు	10,000/-	5,00,000/-	
3	పాలు, పెరుగు	10,000/-	5,00,000/-	
4	బఫ్ఫే ప్లేట్లు, పేపర్ ప్లేట్లు	10,000/-	2,50,000/-	ది: 01.02.2026 నుండి ది:31.12.2026 వరకు (11 నెలల కాలమునకు)

ఇ-ప్రొక్యూర్మెంట్ నందు టెండర్లు దాఖలు చేయుట కొరకు http://tender.apeprocurement.gov.in login ago on ang apendwments.marketing నందు circle Sri kumara Bheemeswara S.T. Samalkot నందు దాఖలు చేయవచ్చును. టెండరు పూర్తి వివరాలు మరియు షరతులను కార్యాలయం పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును. సెల్:79893 89266

సామర్లకోట, ది. 14-11-2025. కార్యనిర్వహణాధికారి, ఛైర్మన్ మరియు ధర్మకర్త మండలి

చెరువు గట్టు.. ఎబ్బెట్టు..

సామర్లకోట కొత్తూరులోని పెద్దపులి చెరువు గట్టు బురదమయంగా మారింది. ఇటీవల రోడ్డు నిర్మించేందుకు పనులు చేపట్టారు. పురపాలిక చెరువు మాదని జడ్పీ అధికారులు ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. కలెక్టర్‌కు ఫిర్యాదుతో పనులు ఆగడంతో ఆ మార్గం బురదమయంగా మారింది. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సామర్లకోట

పేరు.. తీరు మారలే...



వైకాపా పాలనలో ప్రవేశపెట్టిన రైతుభరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా మార్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సంబంధితశాఖ అధికారులు ఈ కేంద్రాలను రైతుసేవా కేంద్రాలుగా మార్చారు. కొమరగిరిలో పేరు రైతుభరోసా కేంద్రంగానే ఉంచడంపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

ప్రయాణం.. ప్రమాదం

యు.కొత్తపల్లి మండలంలోని వాకపల్లి నుంచి కొమరగిరి వెళ్లే దారిలో వెంకటరాయపురం సమీపంలో ఓ కల్వర్టు రక్షణ గోడ శిథిలమై ప్రమాదకరంగా మారింది. రోడ్డు అంచు కోతకు గురికావడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. వాహనం అదుపుతప్పితే పంట కాలువలో పడాల్సిందే. ఏఈ లోవరాజు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

కాలువలో స్తంభమా..?

కరప మండలం పెనుగుదురులోని పోస్టాఫీసు వీధిలో కొన్నేళ్ల క్రితం విద్యుత్తు స్తంభాన్ని తొలగించకుండా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టారు. దీంతో గృహాలలోని మురుగునీరు సక్రమంగా వెళ్లకపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌కు తెలుపగా విద్యుత్తు స్తంభాన్ని వేరేచోట ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

రోజంతా సందడి

పటవలలో సందడి చేస్తున్న విద్యార్థులు

పిఠాపురం: పిఠాపురం నియోజకవర్గవ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. హార్వెస్ట్ పాఠశాలలో జడ్జి ఎం.బాబు పాల్గొన్నారు. సత్యమోహన్‌రెడ్డి, సత్యానందరెడ్డి, అనిల్‌రవీంద్ర పాల్గొన్నారు. భాష్యం పాఠశాలలో ప్రిన్సిపల్ వేణు ఆధ్వర్యంలో వేడుకలు జరగ్గా చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. ఆర్ఆర్‌బీహెచ్ఆర్ పాఠశాలలో ప్రిన్సిపల్ కేశవరావు చిన్నారులకు బహుమతులు ఇచ్చారు. ★ కరప: వేళంగిలోని శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ రంగయ్య ఆధ్వర్యంలో హెచ్ఎం త్రిమూర్తులు, కార్యదర్శి వీరభద్రరావు, విక్రమ్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ★ వేములవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వేళంగి సెక్టార్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ★ సామర్లకోట: సామర్లకోట పట్టణంలో శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. బళ్ల మార్కెట్ సెంటర్‌లో శాఖాగ్రంథాలయంలో అధికారిణి రత్నమణి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఏర్పాటు చేశారు. కమిషన్ శ్రీవిద్య శుక్రవారం ప్రారంభించారు. ★ గొల్లప్రోలు: గొల్లప్రోలులోని మాధురి విద్యాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దుర్గాడ విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి. ★ పిఠాపురం: విద్యార్థులంతా నెహ్రూను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ విజయసారథి, వైద్యుడు వెంకటేష్ సూచించారు. శుక్రవారం ఆదిత్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ★ సర్పవరం: దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం కాకినాడ అర్బన్, గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిగింది. ఏపీఎస్పీ బెటాలియన్ స్కూల్ నిర్వహించిన సైన్స్ ప్రదర్శనను కమాండెంట్ నాగేంద్రరావు, సహాయ కమాండెంట్ దేవానందరావు, ఇతర అధికారులు తిలకించారు.

వేములవాడలో సమరయోధుల వేషధారణలో చిన్నారులు

సామూహిక కుంకుమ పూజలు

పెదపూడి: సంపరలో భగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్తిక దీపోత్సవం, సీతారాముల కల్యాణంతో వేడుకలు ముగుస్తాయన్నారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివాలయంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై రామకృష్ణ, ప్రసన్న దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉమారామలింగేశ్వరస్వామిని ప్రత్యేక రథంపై ఊరేగించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి బాబీ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట: భీమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వారికి అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

పెద్దాపురం: పట్టణంలోని దమ్ములపేటలో శుక్రవారం అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ మేరకు ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

తాళ్లరేవు: గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ రాయుడు సునీత అన్నారు. పటవల పంచాయతీ పరిధిలోని బీసీ, ఎస్సీ పేట, శాంతమూల గ్రామాల్లో మండల పరిషత్తు నిధులు రూ.21 లక్షలతో నాలుగు సీసీరోడ్లు, ఎస్సీపేట శ్మశాన వాటికలో షెడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు.

విద్యార్థులకు అవగాహన

గొల్లప్రోలు: మెరుగైన జీవనశైలితో మధుమేహం, రక్తపోటు దరిచేరకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యారోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్‌బాషా అన్నారు. తాటిపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		22,000
పాతకాయ:	గండేరా	29,000
	గటగట	27,000
కొత్తకాయ:	గండేరా	28,000
	గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	111-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

పాఠశాలల్లో విలీనం ఆపాలి

పెద్దాపురం: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడం ఆపాలని ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు బేబీ కోరారు. శుక్రవారం పులిమేరు, మర్లావ గ్రామ సచివాలయాల్లో వినతిపత్రం అందించారు. నూకరత్నం, నాగేశ్వరి, రామలక్ష్మి, పాపాయమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలపై దృష్టి

పిఠాపురం: ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలపై దృష్టి సారించాలని వైద్యుడు జయరాం తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఇందిరానగర్ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా అవగాహన కల్పించారు.

పారిశుద్ధ్యం మెరుగు

దుర్గాడలో పేరుకుపోయిన చెత్తకుప్పలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరిచే పనులను అధికారులు చేపట్టారు. ఈ నెల 12న గృహ ప్రవేశాల మహోత్సవానికి వచ్చిన ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఇతర ప్రతినిధులకు దుర్గాడలో అధ్వానంగా ఉన్న పారిశుద్ధ్య పరిస్థితులపై గ్రామస్థులు ఫిర్యాదు చేసి ప్రత్యక్షంగా చూపారు. వెంటనే పారిశుద్ధ్యం మెరుగుపరిచేలా పనులు నిర్వహించాలని ఎంపీడీవో సలాట్ రాజును ఎంపీ ఆదేశించారు. రోడ్డుపక్కన చెత్త కుప్పలను తొలగించే పనులు పొక్లెయిన్‌తో శుక్రవారం చేపట్టారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మహిళ గొలుసు లాక్కెళ్లిన దుండగులు

తాళ్లరేవు: పి.మల్లవరంలో మహిళ మెడలో బంగారం తాడును గుర్తు తెలియని దుండగులు లాకెళ్లారు. కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నూకల నాగమణి శుక్రవారం తెల్లవారుజామున ఇంటి వాకిలి శుభ్రం చేస్తుండగా దుండగులు వచ్చి మాటల్లో పెట్టి ఆమె మెడలోని రెండు కాసుల బంగారం తాడును లాక్కుని ద్విచక్రవాహనంపై పరారయ్యారు. సీఐ చైతన్యకృష్ణ, కోరింగ ఎస్సై సత్యనారాయణ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

8 మందిపై కేసు

కరప: జడ్.భావారం శివారు సపోటా తోటలో జూద శిబిరంపై ఆకస్మిక దాడిలో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీత తెలిపారు. వారి నుంచి రూ.38,000 నగదు సీజ్ చేసి, కేసు నమోదు చేశామన్నారు.

మత్స్యకారుడి మృతి

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన కారే కృష్ణ(47) చేపల వల లాగుతూ పడిపోయి మృతి చెందినట్లు శుక్రవారం కొత్తపల్లి పోలీసులు తెలిపారు. ఈ నెల 6న బోటుపై కొందరితో కలిసి కృష్ణ వేటకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అదుపుతప్పి బోటులోనే పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: వాకలపూడి సంతోష్‌నగర్‌లోని ప్రధాన మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - చంద్రమౌళి

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పాండురంగారావుకు తెలుపగా సిబ్బందితో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: కొత్తపల్లి గ్రామం రవీంద్రపురంలో రోడ్డు వెంట తుప్పలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి తుప్పలు తొలగించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కరపమండలం నడకుదురు పశువుల ఆసుపత్రి ఎదురుగా డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - మనోజ్‌కుమార్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వారిజకు చెప్పగా సిబ్బందితో డ్రెయినేజీలో వ్యర్థాలు తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: చేబ్రోలులోని మార్కెట్ సమీపంలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రాజుకు చెప్పగా వెంటనే సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని జగ్గయ్యచెరువులో కాలువల్లో మురుగు కదలడం లేదు. దోమలతో యాతనగా ఉంది. - శ్రీను

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక నువ్వులగుంట వీధిలో మురుగు కాలువను శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద అధికంగా ఉంది. - వరలక్ష్మి

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్

డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD) 15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానెల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177 మరియు 16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు. ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం

అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ Cont.: 9912201199

EENADU e Classifieds

LAND FOR SALE

GENERAL

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 90329 88265.

PLOT FOR SALE

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

JOBS

శాఖాహార (వెజిటేరియన్) వంటలు, ఇంటిపని చేయుటకు కాకినాడ ఇంటిలో ఉంటూ ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు స్త్రీ కావలెను. ✆ 99853 57819, 94911 95169.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్. 2 వీలర్ మస్ట్. ✆ 73826 65577.

రాజమండ్రిలో BEPL సోలార్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & లైసెన్సింగ్ కొరకు 2 వీలర్ ఉన్నవారు కావలెను. ✆ 79935 94455, 76809 99871.

రాజమండ్రి, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ శిక్షణ & ఉద్యోగావకాశాలు, ✆ 96661 20044.

రాజమండ్రి, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు 10th చదివిన బోయ్స్ కావలెను. ESI + PF కూడా ఇవ్వబడును. Cont Cell: 94947 11544, 97017 30347.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. ✆ 85209 80099, 85208 74499.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-15 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

ఈనాడు కర్నూలు

శనివారం నవంబరు 15, 2025 9

అడవిలో భూతాలు

■ ఆక్రమణల్లో 484.89 హెక్టార్లు

ఈనాడు, కర్నూలు : అటవీ భూములకు అక్రమార్కుల కళ్లుపడ్డాయి. సుమారు రూ.వంద కోట్ల విలువైన వేలాది ఎకరాల భూములు కబ్జా చేశారు. పొలాలుగా మార్చి సాగు చేసుకుంటున్నారు. 484.89 హెక్టార్ల అటవీ భూమి పరాధీనమైనట్లు తాజాగా అధికారులు గుర్తించారు.

▸▸ కర్నూలు డివిజన్ పరిధిలో 364 హెక్టార్లు ఆక్రమణకు గురవగా 80.48 హెక్టార్ల భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించారు. ఇంకా 283.52 హెక్టార్లు పరుల ఆధీనంలోనే ఉంది. ఆయా భూముల స్వాధీనానికి 79 మందికి నోటీసులు పంపారు.

▸▸ ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలో 168.66 హెక్టార్ల అటవీ భూమిని వ్యవసాయ పొలాలుగా మార్చుకున్నారు. వాటిని స్వాధీనం చేసుకోవడానికి వెళ్తున్న వారిపై దాడులు జరుగుతుండటంతో అధికారులు ఆ భూముల జోలికెళ్లేందుకు సంకోచిస్తున్నారు. ఆ భూములను మొత్తం 46 మంది ఆక్రమించినట్లు గుర్తించారు.

▸▸ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పత్తికొండలో 12.63, కృష్ణగిరిలో 20.08 హెక్టార్ల భూమి ఆక్రమణల్లోనే ఉంది.

దాడులకు దిగుతున్న అక్రమార్కులు

నగర శివారులోని దిన్నెదేవరపాడు పరిధిలో అటవీశాఖ భూమి సుమారు 87 ఎకరాలు ఉంది. దానికి రెండు వైపులా మాత్రమే ప్రహరీ ఉంది. ఇంకా సుమారు 1.5 కి.మీ ప్రహరీ నిర్మించాలన్న ప్రతిపాదన ఉన్నా సాకారం కావడం లేదు. పలువురు అక్రమార్కులు ఆ భూమిలోని ఇసుక నిల్వలను తరలించుకుపోతున్నారు. అడ్డుకునేందుకు యత్నించిన అటవీశాఖ సిబ్బందిపైనా దాడులు చేసిన ఉదంతాలు ఉన్నాయి.

అడ్డగోలుగా పట్టాలిచ్చేశారు

గూళ్యం గ్రామ పరిధిలోని అటవీశాఖ భూములకు రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా పట్టాలు మంజూరుచేశారు. అటవీ భూముల్లో తిష్టవేసిన వారిని తమ దగ్గరున్న పట్టాలు తీసుకురావాలని అటవీశాఖ అధికారులు కోరినా స్పందించడం లేదు. దీంతో ఆయా భూములకు ఎప్పటికి విముక్తి లభిస్తుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

వదిలేశారు

నగరంలోని తెదేపా కార్యాలయానికి దగ్గరలో ప్రధాన రహదారికి ఆనుకుని అటవీ శాఖకు సుమారు 5 సెంట్ల స్థలం ఉంది. ఒకప్పుడు ఇక్కడ కర్నూలు రేంజి కార్యాలయం ఉండేది. ఆ భవనం శిథిలం కావడంతో కార్యాలయాన్ని వేరేచోటికి మార్చారు. దీంతో ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న శిథిల భవనాన్ని ఇతరులు తమ అడ్డాగా మార్చుకున్నారు. ఆ ప్రాంగణంలో నిత్యం పంచాయితీలు నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ స్థలం మార్కెట్ విలువ రూ.2 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇంతటి విలువైన స్థలం సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

నెరవాడ.. ప్రమాదాల జాడ

కల్లూరు మండలం నెరవాడ వద్ద ఉన్న వంకపై నిర్మించిన లోలెవెల్ కాజ్‌వే ప్రమాదకరంగా మారింది. సీసీరోడ్డు ఒకవైపు విరిగిపోయి ముక్కలైంది. కొన్నేళ్లుగా దీన్ని పట్టించుకోకపోవడంతో వరద ఉద్ధృతికి రోడ్డు మరింత దెబ్బతింది. నెరవాడ గ్రామానికి పాఠశాల బస్సులు ఆటోలు రావాలంటే ఇదే దారి. శిథిలమైన ఇరుకు దారిలో వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారినపడాల్సిందే. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు

గంపగుడ్డుగా దోపిడీ

- నెలకు రూ.16.35 కోట్ల ఖర్చు
- పోషకాహార సరఫరా లోపభూయిష్టం

అమ్మను రక్తహీనత ఇబ్బంది పెడుతోంది.. చిన్నారులు పోషకలేమితో బక్కచిక్కిపోతున్నారు.. దీని నివారణకు జిల్లాకు నెలకు రూ.16.35 కోట్ల విలువైన పోషకాహారం సరఫరా చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సరిగా అందడం లేదు. గుత్తేదారు 'గుడ్లు' తేలేస్తున్నారు.. కందిపప్పు పుచ్చిపోతోంది.. భోజనం 'రుచి' తప్పుతున్నట్లు 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

- బాలింతలకు, గర్భిణులకు, ఆరు నెలల నుంచి మూడేళ్ల చిన్నారులకు, మూడు నుంచి ఆరేళ్ల పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు 25 గుడ్లు ఇవ్వాలి. ఉమ్మడి జిల్లాలో నెలకు 76 నుంచి 78 లక్షల గుడ్లు అందిస్తున్నట్లు లెక్కలు రాసుకొంటున్నారు.
- నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ నిర్ధారించిన గుడ్డు ధర ప్రకారం గుత్తేదారులు అందించాల్సి ఉంది. 'నెక్' ప్రకారం శుక్రవారం ఒక గుడ్డు ధర రూ.5.90 పైసలు ఉంది. ఒక ట్రే(30 గుడ్లు) బరువు 1500 గ్రాములు ఉండాలి. బయటి మార్కెట్‌లో గుడ్డు 60 నుంచి 65 గ్రా. ఉండగా, అంగన్‌వాడీ కేంద్రాల గుడ్డు మాత్రం 40 నుంచి 45 గ్రాములకే పరిమితమైంది.
- గుడ్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు వీటిపై రంగులు వేయాలి. ఎక్కడా ఇది అమలు కావడం లేదు.



'కిట్ల'కు కటకట

- బాలింతలు, గర్భిణులకు ప్రతి నెల బాల సంజీవని కిట్లు ఇవ్వాలి. ఇందులో కిలో అటుకులు, రాగిపిండి, 250 గ్రాముల ఖర్జూరం, చిక్కీలు, బెల్లం ఉండాలి. మూడు కిలోల బియ్యం, కిలో కంది బేడలు, అర కిలో నూనెతో(రూ.300), 25 గుడ్లు(రూ.150), 5 లీటర్ల పాలు(రూ. 250) కలిపి టేక్ హోమ్ రేషన్ కింద ఇస్తారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో బాలింతలు, గర్భిణులు కలిపి 70,766 మంది వరకు ఉన్నారు. ప్రతి ఒక్కరికీ నెలకు రూ.975 విలువైన పోషకాహారాన్ని అందించాలి. 30 శాతం మందికి చేరడం లేదని 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది. కొందరికి ఆలస్యంగా ఇస్తున్నారు. ఇచ్చిన వాటిలో నాణ్యత ఉండటం లేదు. 'కంది'పప్పు నాసిరకంగా ఉంది.

పరిశీలన

రూ.కోట్లు వెచ్చిస్తున్నారు

- 6 నెలల నుంచి మూడేళ్ల మధ్యనున్న పిల్లలకు నెలకు 2.5 లీటర్ల పాలు, 25 గుడ్లు, 2.5 కిలోల బాలామృతాన్ని పోషకాహారంగా ఇస్తారు. ఒక్కో పిల్లవాడికి రూ.500 విలువ చేసే వీటిని ఇంటికే ఇస్తారు.
- కేంద్రంలో చదువుకునే పిల్లలకు 75 గ్రా. బియ్యం, 15 గ్రా. కంది బేడలు, 5 గ్రా. నూనె, ఒక గుడ్డుతో కూడిన భోజనాన్ని అందిస్తారు. వీరికి నెలకు రూ.300 వరకు విలువైన ఆహారాన్ని అందిస్తుంటారు.
- ప్రతి నెలా గర్భిణులు, బాలింతలకు రూ.7 కోట్లు, చిన్నారులకు రూ.9.35 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

జన్మదిన వేడుక రాణాలో వేదిక

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పిల్లల పుట్టినరోజు అంటే ఆ ఇంట సందడి అంతాఇంతా కాదు.. మొదటి పుట్టిన రోజైతే ఆ సంబరమే వేరు. ఆదోని పట్టణంలో ఓ బాలుడి జన్మదిన వేడుకకు పోలీస్ స్టేషన్ వేదికైంది. వివరాల్లోకి వెళ్తే..ఆదోని పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి తమ ఏడాది కుమారుడి మొదటి జన్మదిన వేడుకకు బంధుమిత్రులను పిలిచి, కేకు కోసి ఘనంగా చేయాలని భావించారు. ఇందుకు భార్య నిరాకరించారు. కేక్ కోసే సంప్రదాయం మా ఇంటా లేదు. వద్దని ఆమె భీష్మించారు. దంపతుల మధ్య మాటామాటా పెరిగి గొడవ పెద్దదైంది. చివరకు పోలీసు స్టేషన్‌కు చేరారు. సీఐ రామలింగమయ్య, ఎస్సై రామస్వామి దంపతులిద్దరితో పాటు ఇరు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, సర్దిచెప్పి పంపారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్ ఆవరణలో కేకు కోసి చిన్నారి జన్మదిన వేడుకలు జరిపారు.

పంట నష్టం బీమా అందక కష్టం

- ఏడు లక్షల మంది దూరం

" పడకండ్ల సమీపంలో ఐదెకరాల్లో మొక్కజొన్న వేశా. తుపాను వల్ల కంకులు మొలకలొచ్చి దెబ్బతిన్నాయి. బీమా చేయలేదని " రైతు లింగమయ్య చెప్పారు.

"ఐదెకరాల్లో పత్తి సాగు చేశా..అధిక వర్షాల వల్ల పంట దెబ్బతింది. ముందస్తు సమాచారం లేక బీమాకు సంబంధించి ప్రీమియం చెల్లించలేదని" పొదలకుంట పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక హెక్టారు ఉల్లికి రూ.225, వరి (రూ.200), మొక్కజొన్న (రూ.165), కంది పంటకు రూ.110 ప్రీమియం చెల్లించి పంట నష్టపోయిన వారు రూ.50 వేల- రూ.లక్ష బీమా పరిహారం పొందే అవకాశం ఉంది. రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో పంటల బీమా చేసుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని అధికారులు, బ్యాంకర్లు అన్నదాతకు చెప్పలేదు. వీరి అలసత్వం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

	నంద్యాల	కర్నూలు
సాగు (హెక్టార్లలో)	2,35,941	3,83,075
రైతులు (లక్షల్లో)	3.25	4.20
బీమా చేసుకొంది	5,535	34,847

– న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల వ్యవసాయం, కౌతాళం

చెల్లించింది తక్కువ మందే

- ఉమ్మడి జిల్లాలో 7.45 లక్షల మంది వివిధ రకాల పంటలు సాగు చేశారు. కర్నూలు జిల్లాలో 18,184.88 హెక్టార్ల పత్తి, వేరుసెనగ పంటలకు 13,152 మంది వాతావరణ ఆధారిత పంటల బీమా, 30,974.71 హెక్టార్లకు సంబంధించి 21,695 మంది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించారు.
- నంద్యాల జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా కింద 4,392 మంది, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద 1,143 మందే ప్రీమియం చెల్లించడం గమనార్హం.
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏడు లక్షల మందికి పైగా అన్నదాతలు పంటల బీమాకు దూరమయ్యారు.

40,717 హెక్టార్లలో...

- 2025 ఖరీఫ్ సీజన్‌లో గత జులైలో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో అధిక వర్షాలు కురిశాయి. దీనికితోడు నవంబరులో మొంథా తుపాను ప్రభావంతో ప్రధాన పంటలకు తీవ్రం నష్టం వాటిల్లింది.
- కర్నూలు జిల్లాలో.. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వ్యవసాయ పంటలు 396.732 హెక్టార్లు, ఉద్యాన పంటలైన ఉల్లి, మిరప 24,922.363 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి రైతులు రూ.78 కోట్ల వరకు నష్టపోయారు.
- నంద్యాల జిల్లాలో.. ఆగస్టులో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆత్మకూరు, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, పాములపాడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. ఆగస్టు, సెప్టెంబరు కురిసిన అధిక వర్షాలు, ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో మొత్తం 15,398.39 హెక్టార్లలో పంటనష్టం జరిగింది. ఉమ్మడి జిల్లాలో గత ఖరీఫ్ సీజన్‌లో, ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో 40,717 హెక్టార్లలో పంటనష్టం జరిగింది.

విజయాల దండుయాత్ర

తుగ్గలి, న్యూస్‌టుడే : జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన తుగ్గలి మండలం చెన్నంపల్లికి చెందిన కుర్రోడు దండు వెంకటేశ్ ప్రతిభ ఎల్లలు దాటింది. దక్షిణాఫ్రికాలో డిసెంబరు 7 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మోడ్రన్ పెంటాథ్లాన్ (ఈత, ఫెన్సింగ్, గుర్రపుస్వారీ, పిస్టోల్ షూటింగ్, పరుగు) పోటీల్లో భారత్ తరపున ఆడేందుకు వెంకటేశ్ ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి ఇతనికి ఆటలంటే మక్కువ. వైఎస్సార్ కడప జిల్లాలోని క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారు. తర్వాత యానాంలోని కేంద్ర ప్రభుత్వ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)లో ఉన్నత పాఠశాల విద్య నుంచి డిగ్రీ వరకు చదివారు. ఆ సమయంలో ఈత పోటీల్లో రాష్ట్రస్థాయిలో పదుల సంఖ్యలో పతకాలు, జాతీయ స్థాయిలో తొమ్మిది బంగారు పతకాలు సాధించారు. అక్టోబరు 4 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయ స్థాయి మోడ్రన్ పెంటాథ్లాన్ పోటీల్లో రజత పతకం సాధించారు. ఇతని అన్న మద్దిలేటి కూలి పనులు చేస్తూ.. వచ్చిన సంపాదనతో తమ్ముడిని పోటీలకు పంపిస్తుండటం విశేషం.



ఫలితాల వృద్ధికి సంకల్ప్ సిద్ధి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ 'సంకల్ప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2026 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే సిలబస్ పూర్తిచేసిన అధ్యాపకులు సంకల్ప్ కార్యక్రమం కింద ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు.

ఏడాది	నంద్యాల	కర్నూలు
ప్రథమ	3,438	5,269
ద్వితీయ	2,621	3,516

వంద రోజుల ప్రణాళిక

- నిత్యం సాయంత్రం కళాశాల సమయం ముగిసిన తర్వాత గంట సమయం కేటాయిస్తారు. ఈ సమయంలో రోజూ ఒక అంశంపై చర్చించడంతో పాటు స్లిప్ టెస్టులు పెడుతున్నారు. ఇందులో అరగంట చదువుకోవాలి. తర్వాత అరగంట పరీక్ష రాయాల్సి ఉంటుంది.
- రోజువారి పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ముఖ్యంగా సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్‌కు సూచించారు.

హైవేలో సీసీ గస్తీ



■ 340(సీ) దారిలో అధునాతన కెమెరాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : జాతీయ రహదారి 340సీ కొత్తగా నిర్మించారు.. నాలుగు వరుసలపై రయ్.. రయ్ మంటూ వాహనదారులు దూసుకెళ్తున్నారు.. 'మృత్యు' వేగానికి కళ్లెం వేసేందుకు 32 నిఘా నేత్రాలు బిగించారు.. వాహనం ఎన్ని కి.మీ వేగంతో ప్రయాణిస్తుందో ఆ తెరలపై కనిపిస్తుంది. 100 కి.మీ కన్నా అధిక వేగంతో ప్రయాణిస్తే బీప్ సౌండ్ వచ్చి వాహనదారులను అప్రమత్తం చేస్తుంది.

34 కి.మీ. 32 నిఘా నేత్రాలు

- నన్నూరు టోల్‌ప్లాజా నుంచి మండ్లెమ్ వరకు రూ.587 కోట్ల వ్యయంతో 34 కి.మీ మేర నాలుగు వరుసల రహదారి పనులు పూర్తి చేశారు.
- ఈ మార్గంలో నిత్యం సుమారు 5,300 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పరిమితికి మించిన వేగంతో దూసుకెళ్తున్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు 34 కి.మీ పరిధిలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండుచోట్ల డిజిటల్ తెరలతో కూడిన వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు.

అర కి.మీ. మేర పసిగడతాయి

జాతీయ రహదారిపై అమర్చిన సీసీ కెమెరాలు, డిజిటల్ తెరలు సౌర విద్యుత్తుతో పనిచేస్తాయి. 40 మెగా పిక్సెల్ సామర్థ్యం కలిగిన ఈ కెమెరాలు అర కి.మీ పరిధిలో రోడ్డుపై ఏం జరిగినా స్పష్టంగా రికార్డు చేస్తాయి.

క్షణాల్లో జరిమానా

కెమెరాలను కంట్రోల్ రూంతో అనుసంధానం చేశారు. అక్కడి సిబ్బంది వీటిని పర్యవేక్షిస్తుంటారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు కార్యాలయం నుంచే కెమెరాలను రొటేట్ చేస్తూ వాటిని రికార్డు చేసుకునే సదుపాయం ఉంది. వీటిని పోలీసు శాఖతో అనుసంధానం చేయనున్నారు. వారు నిబంధనలు ఉల్లంఘించి అతివేగంతో ప్రయాణించిన వారిని కంట్రోల్ రూం నుంచి గుర్తించి జరిమానా విధిస్తారు. వెంటనే వాహనదారుడి చరవాణికి మెసేజ్ వెళ్తుంది.

గోతుల మాటున గండాలు

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: అరగంటలో గమ్యం చేరాల్సిన దారిలో గంటకు పైగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. మద్దికెర నుంచి అగ్రహారం, పెరవలి, తుగ్గలి, పత్తికొండ వెళ్లే ప్రధాన రహదారి 28 కి.మీ. మేర ఉంటుంది.

నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ, జిల్లా కేంద్రం కర్నూలుతో పాటు సరిహద్దు జిల్లాలోని గుత్తి, అనంతపురం వెళ్లేందుకు ఇదే ఏకైక మార్గం. ఈ దారిలో నిత్యం మూడు వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గత ఐదేళ్ల వైకాపా హయాంలో మరమ్మతులు చేపట్టలేదు.. దారంతా గుంతలమయంగా మారింది.. మరమ్మతుల కోసం కూటమి ప్రభుత్వం గత జులైలో రూ.11.50 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారులు పనులు చేశారు. మూన్నాళ్లకే గుంతలు ఏర్పడ్డాయి. మరమ్మతు చేసిన ప్రతి చోట గుంతలు పడి వర్షపు నీరు నిలుస్తోంది. మద్దికెర నుంచి తుగ్గలి వరకు 18 కి.మీ. దూరం ఉంది. చినుకు రాలితే గుంతల్లోకి నీరు చేరి వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.

మద్దికెర – పెరవలి ప్రధాన రహదారి అడుగడుగునా గుంతలు

పుణ్య దీపం.. ధన్య రూపం

శ్రీశైల మహాక్షేత్రం కోటి దీపాలతో కాంతులీనింది. 45 అడుగుల ఎత్తుతో కైలాస పర్వతాన్ని తలపించే సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సెట్టింగ్ వేదికపై శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉత్సవమూర్తులను నేత్రశోభితంగా ముస్తాబు చేశారు. గంగాధర మండపం వద్ద నుంచి నందిమండపం వరకు ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

కైలాసం సెట్టింగ్ వేదికపై కొలువుదీరిన ఉత్సవమూర్తులు

చిక్కులు తీర్చే పురమిత్ర

❑ "ఆదోని పట్టణంలో పురపాలక రహదారిలో రోజుల తరబడి వేధిస్తున్న తాగునీటి లీకేజీ సమస్య గంటల వ్యవధిలో పరిష్కారమైంది. తానాజీ రహదారిలో వీధి దీపాలు వెలిగాయి. ఎస్కేడి.కాలనీలో చెత్తాచెదారం తొలగించారు. ఇలా ఇప్పటి వరకు 200లకు పైగా సమస్యలు నమోదు కాగా.. పురపాలక సిబ్బంది వాటికి పరిష్కారం చూపారు."

❑ మీ వీధిలో దీపం వెలగడం లేదా.. వీధుల్లో చెత్తాచెదారం తొలగించడం లేదా.. తాగునీరు సమయానికి రావడం లేదా.. ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారా? మీ అరచేతిలోని చరవాణి ద్వారా ఆ సమస్యను మీరే పరిష్కరించుకోవచ్చు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతికతతో పురమిత్ర యాప్‌ను తెరపైకి తెచ్చింది. ఉన్న చోటు నుంచే సమస్యను సంధించి.. ఇట్టే పరిష్కరించుకోవచ్చు. ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని.. వివరాలు నమోదు చేసుకోవాలి.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

కొరవడిన ప్రచారం

❑ ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు తొమ్మిది పురపాలక సంఘాలున్నాయి. ఈ పట్టణాల్లో జనాభా సుమారు 18 లక్షలు. అన్ని పురపాలికల్లో కలిపి 37,442 మంది మాత్రమే ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

❑ పట్టణ వాసులు దాదాపుగా అందరి అరచేతుల్లో స్మార్ట్‌ఫోన్ ఉంటుంది. ప్రజా శ్రేయస్సు కోసం తెచ్చిన నూతన విధానం వైపు పురజనం అడుగులు వేయడం లేదు. అధికారులు సైతం క్షేత్రస్థాయిలో యాప్‌పై ప్రచారంపై దృష్టిసారించకపోవడం మరో లోపం.

8 విభాగాల్లో వందకు పైగా..

పురమిత్ర యాప్‌లో 8 విభాగాలున్నాయి. ఏ విభాగానికి సంబంధించిన అంశానికి తగ్గట్లు సమస్య పొందుపర్చాలి. లేదంటే చిత్రం తీసి అప్‌లోడ్ చేసినా తీసుకుంటుంది.

❑ ఏఐ పరిజ్ఞానంతో చిత్రం తీసిన ప్రదేశం ఇట్టే తెలిసిపోతుంది. నిర్దిష్ట గడువు లోపు సమస్య పరిష్కారం అవుతుంది.

పురపాలిక	యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారు
కర్నూలు	9,332
ఎమ్మిగనూరు	4,721
ఆదోని	4,072
గూడూరు	1,085

❑ పరిష్కారం కాకపోతే.. ఆయా విభాగాలకు పై అధికారులు తాఖీదులు జారీ చేస్తారు.

❑ మనం చెప్పిన సమస్య ఏ దశలో ఉందో కూడా తెలుసుకోవచ్చు. దీంతో పాటు నీటి, ఆస్తి పన్నులు సైతం చెల్లించే సౌకర్యం ఉంది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ రిజిస్ట్రేషన్ పత్రాలు సైతం అందుకోవచ్చు.

మోసపోతే ఫోన్ చేయండి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తక్కువ వడ్డీకే రుణాలు, క్రెడిట్‌కార్డులు ఇస్తామంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సూచించారు. బాధితులు 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

అఖిల భారత స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత ఉపయోగించుకోవచ్చు. నాలుగు నెలల పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. అర్హులైన, ఆసక్తి ఉన్నవారు నవంబరు 26 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి చింతామణి సూచించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అర్హత

- డిగ్రీ పాసై, కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.8 లక్షలలోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అర్హులు.
- ఎంపికైన అభ్యర్థులకు డిసెంబరు 12 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 10 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

దరఖాస్తు విధానం

- ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- కుల, ఆదాయ, పదో తరగతి, డిగ్రీ ధ్రువ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అప్‌లోడ్ చేయాలి.

ఎంపిక ప్రక్రియ

- అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు.
- దీనిలో మెరిట్ సాధించిన వారికి రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పిస్తారు.
- ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇస్తారు.
- విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేశారు. 340 సీట్లలో ఎస్సీలకు 240, ఎస్టీలకు 100 సీట్లు కేటాయించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంది.

ఈ సబ్జెక్టుల్లో..

- జనరల్ స్టడీస్(పేపర్-1), సీఎస్ఏటీ(పేపర్-2)లో శిక్షణ ఇస్తారు.
- ప్రతి వారం పరీక్షలు, ప్రిపరేషన్ పర్యవేక్షణ, మానిటరింగ్ చేస్తారు.
- స్టడీ మెటీరియల్ ఇస్తారు.
- మరిన్ని వివరాలకు 94933 43866 నంబరును సంప్రదించాలి.

భక్తిశ్రద్ధలతో తిరుచ్చి వేడుకలు

మండలంలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో తిరుచ్చి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తిక మాసం సందర్భంగా స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ఉంచి ఆలయ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

పల్లకిలో స్వామి, అమ్మవారి ఊరేగింపు

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. పల్లకిలో ఉత్సవ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, నందవరం (బనగానపల్లె గ్రామీణం)

అమృతవల్లికి విశేష పూజలు

అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూపదీపాలతో మహామంగళహారతి అందించారు. సాయంత్రం విశేషంగా అలంకరించి ఊయలలో కొలువుంచి ఊంజల్ సేవ జరిపారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

శ్రీశైలంలో కార్తిక వనభోజనాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని రుద్రపార్కులో శుక్రవారం కార్తిక వనసమారాధన(వనభోజనాలు) కార్యక్రమం ఘనంగా జరిగింది. సంప్రదాయంలో భాగంగా ఉసిరిచెట్టుకు దేవస్థానం అర్చకులు పూజలు నిర్వహించారు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఉద్యోగులకు కుటుంబ సమేతంగా కార్తిక వన భోజనాలు ఏర్పాటు చేశారు.

రుద్రపార్కులో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న దేవస్థానం అర్చకులు

బాలలు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: బాలలు ఉచిత న్యాయసహాయం పొందేందుకు అర్హులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది తెలిపారు. స్థానిక బాలల పరిశీలన గృహంలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల పరిశీలన గృహానికి జువెనైల్ జస్టిస్ బోర్డు జడ్జి అపర్ణ, సభ్యులు సునీత, మాధవిలు ఎలక్ట్రిక్ గీజర్, పళ్లెం, గ్లాసులు ఇవ్వగా.. న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరిలు 12 కుర్చీలు వితరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, బాలల పరిశీలనగృహం పర్యవేక్షణాధికారి హుస్సేన్ బాషా, డీపీఓ దివాకర్, సీడబ్ల్యూసీ ఛైర్మన్ జుబేదాబేగం, న్యాయసేవల సభ్యులు డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మట్టిమేల్ తలపెట్టండి

☛ నేలలో అడుగంటిన పోషకాలు

☛ కర్షకులు మేలుకోకపోతే ముప్పు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: సాగులో పెట్టుబడి తగ్గించి అధిక ఉత్పత్తుల సాధనకు మట్టి పరీక్షలు కీలకం. వైకాపా హయాంలో వీటిని విస్మరించగా.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత చేపట్టింది. జిల్లాలోని పశ్చిమ మండలాల్లో సేకరించిన వేల మట్టి నమూనాల పరీక్షలు ఇటీవల పూర్తయ్యాయి. ప్రధానమైన కర్బన పదార్థం లోపం అధికంగా ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. రైతులు మేల్కొని గట్టి చర్యలు చేపట్టకపోతే నేల నిస్సారంగా మారి పంటలు పండని దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే భూమిలో సమతుల్యత లోపించి దిగుబడులు తగ్గుతున్న పరిస్థితి.

12,281 మట్టి నమూనాల పరీక్ష

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, హోళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి మండలాల్లో 2025-26లో సేకరించిన 12,281 మట్టి నమూనాలను ముగతి భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షించారు. వాటి ఫలితాలను ఆన్‌లైన్ చేసి రైతులకు వాటి ఫలితాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు.

సేంద్రియ పదార్థం లోపం

పంటలు పండేందుకు ప్రధానమైన సేంద్రియ పదార్థం 67శాతం నేలల్లో తక్కువగా ఉంది. 32శాతం మధ్యస్థంగా ఉంది. లోపంతో పోషకాలు వేరు వ్యవస్థకు అందక దిగుబడులు తగ్గుతాయి. సేంద్రియ పదార్థం లోపం కారణంగా పంటపై ప్రభావం అధికంగా ఉంటోంది. రసాయన ఎరువుల వాడకం తగ్గించి పశువుల ఎరువు, పచ్చిరొట్టలు, గొర్రెలు, మేకలు, కోళ్ల ఎరువు వేసుకుంటే నేలకు సేంద్రియ పదార్థం పెరుగుతుంది. ఇది లోపించడంతో నేల నిస్సారంగా మారి దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. భవిష్యత్తులో పంటలు పండని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే చాలా మంది రైతులు బస్తాల కొద్దీ ఎరువులు కుమ్మరించినా.. దిగుబడులు ఆశాజనకంగా రాక దిగులు చెందుతున్నారు.

పరీక్ష కోసం సేకరించిన మట్టి నమూనాలు

భూసార పరీక్షలు తప్పనిసరి

- అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏడీఏ, భూసార పరీక్ష కేంద్రం

ముందు మట్టి పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా రైతులు ఎరువులు వేసుకోవాలి. లేదంటే పెట్టుబడి పెరిగి దిగుబడులు ఆశించినంత రావు. 12వేల మట్టి నమూనాలు పరీక్షిస్తే.. ప్రధానమైన సేంద్రియ పదార్థం లోపం అధికంగా ఉన్నట్లు తేలింది. పొటాష్ ఎక్కువగా ఉంది. లోపం ఉన్న ఎరువుల వేసుకుంటే చాలు. రైతులు ఏడాది పొడవునా మట్టిని తెచ్చుకొని పరీక్షలు చేయించుకోవచ్చు. ఇతర వివరాలకు 83310 57570 నంబరును సంప్రదించవచ్చు.

ఫలితాలు ఇలా..

■ నేలలో నత్రజని 72శాతం తక్కువగా ఉన్నట్లు ఫలితాల్లో తేలింది. దీంతో మొక్క పెరుగుదల ఉండదు. ఇందుకు యూరియా బదులుగా పచ్చిరొట్టె ఎరువులు నేలలో చల్లి కలియ దున్నడం వల్ల కుళ్లి సేంద్రియ పదార్థం పెరుగుతుంది.

■ 85శాతం నేలల్లో భాస్వరం మధ్యస్థంగా.. 16శాతం నేలల్లో అధికంగా ఉంది. కావాల్సినంత ఉన్నందున కాంప్లెక్స్ ఎరువులు పెద్దగా వేసుకోకనవరం లేదు. రైతులు మాత్రం విచక్షణారహితంగా డీఏపీ, సింగల్‌సూపర్ ఫాస్ఫేట్ వంటివి వేసి పెట్టుబడులు పెంచుకుంటున్నారు.

■ నేలలో పొటాష్ 90శాతం అధికంగా ఉంది.

■ లవణ సాంద్రత సాధారణంగా ఉంది.

■ **సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న మండలాలు:** ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, హోళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి

■ **నత్రజని తక్కువగా ఉన్న మండలాలు:** ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి. హోళగుంద మండలంలో మధ్యస్థంగా ఉంది.

■ **పీహెచ్(ఉదజని సూచిక):** ఎమ్మిగనూరు, మంత్రాలయం, పెద్దకడబూరు, హోళగుంద, చిప్పగిరి, ఆదోని, కోసిగి మండలాల్లో తటస్థంగా ఉంది. నందవరం, ఆస్పరి, ఆలూరు, హాలహర్వి, కౌతాళం మండలాల్లో మధ్యస్థంగా ఉంది.

రైలులోనూ వైద్యం

☛ ఫోన్ చేయాల్సిన నంబరు 139

■ మూడు రోజుల క్రితం విజయవాడకు చెందిన దంపతులు పిల్లలతో బెంగళూరుకు వెళ్తున్నారు. గిద్దలూరు దాటగానే పాప ఆడుకుంటూ కింద పడి చేతికి గాయమైంది. 139 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించగా.. నంద్యాల వచ్చే సరికి రైల్వే వైద్యులు అప్రమత్తమై సేవలు అందించారు.

■ గతనెలలో కాచిగూడ నుంచి వస్తున్న 50ఏళ్ల ప్రయాణికుడు పాణ్యం దాటగానే ఫిట్స్ వచ్చి పడిపోయారు. తోటి ప్రయాణికులు 139కు సమాచారం అందించగా.. ఆ వ్యక్తిని అంబులెన్సులో నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రతి స్టేషన్‌కూ ఆసుపత్రి

మీ కోసం

రైలు ప్రయాణంలో అస్వస్థతకు గురైతే వైద్య సేవలు ఎలా అందుకోవాలో తెలియక కొందరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి సరైన సమయంలో వైద్యం అందక మరణించిన సందర్భాలూ ఉన్నాయి. ప్రతి రైల్వే స్టేషన్‌లో ఓ ఆసుపత్రి ఉంటుందని గమనించాలి. అక్కడికి వెళ్తే వైద్యం అందిస్తారు. చిన్నపిల్లలు, ఎక్కువ వయసు ఉండి దూరప్రాంతాల నుంచి ప్రయాణించే వారు తరచూ అస్వస్థతకు గురవుతుంటారు. వారు 139 నంబరుకు ఫోన్ చేసి వైద్య సాయం పొందవచ్చు.

బోగీ నుంచే..

రైలు ప్రయాణం సమయంలో అస్వస్థతకు గురైతే కూర్చున్న బోగీ నుంచే ప్రాథమిక వైద్యం అందుకోవచ్చు. 139 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలి. టికెట్ కలెక్టర్, ఆర్‌పీఎఫ్ రైల్వే సిబ్బంది ఎవరికి తెలియజేసినా సరిపోతుంది. వెంటనే రైల్వే ఆసుపత్రి సిబ్బంది స్పందిస్తారు. మందు కిట్టు పట్టుకొచ్చి వైద్య సేవలందించి మాత్రలు ఇస్తారు. పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటే అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తారు. నామమాత్రపు ఫీజులు తీసుకుంటారు. ప్రయాణికులు ఈ సేవల్ని ఉపయోగించుకొని వైద్య సేవలు పొందాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

కమ్యూనిస్టులు నూతన ప్రత్యామ్నాయం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కమ్యూనిస్టులంతా ఏకమై రాష్ట్రంలో నూతన ప్రత్యామ్నాయంగా ఎదగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని సీఆర్ భవన్‌లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప అధ్యక్షతన శుక్రవారం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నేపాల్‌లో తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలు ఏకమై కార్యాచరణ ప్రకటించి ఒకే తాటిపైకి వచ్చినట్లే ఏపీలో కూడా ఎర్రజెండాలు ఐక్యం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మంది మావోయిస్టు నేతలు, సభ్యులను హత్య చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మావోయిస్టుల ప్రాణాలు అమూల్యమైనవని.. వారు జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలు నడిపి జనానికి అండగా నిలవాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే 4,111 పాఠశాలలను మూసివేశారని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను భర్తీ చేయడంలేదన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ సామాన్యులకు వైద్య విద్యను అందని ద్రాక్షలాగ మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తే ఊరుకునేదిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు, సీనియర్ నాయకుడు రామచంద్రయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లలితమ్మ, శ్రావణి, రామకృష్ణారెడ్డి, నబిరసూల్, రాజాసాహెబ్, మద్దిలేటిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్ల నియామకంపై విచారణకు ఆదేశం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మంత్రాలయం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉపకేంద్రంలో నాలుగు ఆపరేటర్ల పోస్టుల భర్తీలో జరిగిన అవకతవకలపై విచారణకు సీఎండీ శివశంకర్ ఆదేశాలు జారీ చేసినట్లు విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు. విచారణాధికారిగా కర్నూలు జిల్లా కన్‌స్ట్రక్షన్ ఈఈ భాస్కర్‌ను నియమించినట్లు వెల్లడించారు. ఆపరేటర్ల నియామకంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి సమగ్ర నివేదికను కార్పొరేట్ కార్యాలయానికి అందించాలని సీఎండీ ఆదేశించినట్లు వివరించారు.

దిగువన ఆయకట్టకాలమే

● రబీ పంటకు నీటి విడుదలపై సందిగ్ధం

తుంగభద్ర దిగువ కాల్వ

కర్నూలు జలమండలి, హాలహర్వి, న్యూస్‌టుడే : తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) కింద ఈ ఏడాది రబీ పంటలకు సాగునీటి విడుదలపై జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రబీలో 1.06 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంది. తుంగభద్ర జలాశయం గేట్ల మరమ్మతుల కారణంగా విడుదల సాధ్యం కాదని కొంతకాలంగా చర్చ జరుగుతోంది. ఖరీఫ్‌లో 46 వేల ఎకరాలకు గాను 35 వేల ఎకరాల పంటలకు డిసెంబరు వరకు నీటిని విడుదల చేయనున్నారు. డిసెంబరు నెలాఖరుకు టీబీ డ్యాంలో నీటి నిల్వ 40 టీఎంసీలకు తగ్గితే ఆయకట్టుకు విడుదల చేయడం కష్టమవుతుందనే టీబీ బోర్డు ప్రకటించింది. దీంతో ఈ ఏడాది రబీ పంటలపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు చర్చించుకుంటున్నారు.

జనవరి 10 వరకు విడుదల

తుంగభద్ర జలాశయం నుంచి దిగువ కాల్వకు జనవరి 10 తేదీ వరకు సాగునీరు అందించాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం వ్యవసాయ సలహా సమితి సమావేశం జరిగింది. గతంలో జరిగిన సమావేశంలో డిసెంబరు 20 వరకే సాగునీరు అందించాలని తీర్మానించిన విషయం తెలిసిందే. డ్యాంలో సరిపడా నీటి నిల్వ ఉండటంతో ప్రస్తుతం సాగులో ఉన్న పంటల కోసం జనవరి 10 వరకు సరిహద్దుకు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు తీర్మానం చేశారు. ఈ విషయమై జిల్లా అధికారులు ఐఏబీ సమావేశం ద్వారా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. తాగునీటి అవసరాల కోసం నిల్వ చేసుకొని గేట్లు ఏర్పాటు చేసే పనులు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. జలాశయంలో ఉన్న నిల్వ ఆధారంగా రెండో పంటకు నీరు ఇవ్వాలని రైతు సంఘాలు నిరసన చేస్తున్నాయి. కర్ణాటక ప్రభుత్వం మాత్రం పంటలకు కాకుండా గేట్ల ఏర్పాటుకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీబీ బోర్డు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం జలాశయంలో 75.97 టీఎంసీల నిల్వ ఉంది.

◆ ఈ జలాశయం నీటిలో ఎల్లెల్సీకి కేటాయించిన నీటి వాటా 19.090 టీఎంసీలకు గాను ఇప్పటి వరకు 8 టీఎంసీలు మాత్రమే ఇచ్చారు. మరో 11 టీఎంసీలు వినియోగించుకోవాల్సి ఉంది. కేసీ కాల్వ నీటి వాటాలో కూడా 5.300 టీఎంసీలు విడుదల చేయాల్సి ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని నన్నూరులో జరిగింది. గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ (50) శుక్రవారం గ్రామ సమీపంలోని పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య సావిత్రి, ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడల్లోనూ మెడిసిన్

☛ ఆటల్లో రాణిస్తున్న శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారు. శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, ఫెన్సింగ్‌లో విజయాలు అందుకుంటున్నారు.

ఒలింపిక్స్‌లో కత్తి దూస్తా..

- రోహిణిసాయి, ఫార్మ్-డీ

“2024 జనవరిలో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం అందుకున్నా. 2023 నవంబర్‌లో విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ అందుకున్నా. 2025 అక్టోబర్ 21న నంద్యాల శాంతిరాం ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీలకు జేఎన్‌టీయూఏకు ఎంపికయ్యాను. నవంబర్ 2నుంచి 6వ తేదీ వరకు పంజాబ్‌లోని గురునానక్‌దేవ్ యూనివర్సిటీ, అమృతసర్‌లో నిర్వహించే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొన్నాను. ఒలింపిక్స్‌లో రాణించడమే లక్ష్యంగా రోజూ ఫెన్సింగ్‌లో సాధన చేస్తున్నా”నని ఫార్మ్-డీ రెండో సంవత్సరం చదువుతున్న రోహిణిసాయి అంటున్నారు.

కబడ్డీలో గుర్తింపు తెచ్చుకుంటా..

- పవన్‌కుమార్, బీ ఫార్మసీ

“2023లో తిరుపతి, 2024లో చిత్తూరులో నిర్వహించిన జేఎన్‌టీయూఏ కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో కళాశాల తరఫున పాల్గొన్నా. బండిఆత్మకూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నా. డిఫెన్స్‌లో రాణిస్తూ జట్టు విజయానికి కృషి చేస్తున్నా. 2025 జనవరిలో కర్నూలులోని కేఈ ఫామ్‌లో నిర్వహించిన 50వ జూనియర్ అంతర జిల్లాల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రెండవ స్థానంలో నిలిచా. కబడ్డీలో గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు ప్రో కబడ్డీలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా”నని బీ ఫార్మసీ 4వ సంవత్సరం చదువుతున్న పవన్‌కుమార్ పేర్కొంటున్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో సిక్స్ కొడతా..

- తరుణ్, ఫార్మ్-డీ

“రోజూ రెండు గంటలపాటు మైదానంలో క్రికెట్ సాధన చేస్తున్నాం.. క్రికెట్‌పై ఇష్టంతో పాఠశాలలో చదువుకునే సమయంలోనే గ్రామస్థాయి టోర్నమెంట్‌లలో పాల్గొనేవాన్ని. 2024లో కర్నూలు నిర్వహించిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్‌లో పాల్గొన్నా. అంతర కళాశాలల క్రీడా పోటీల్లో జేఎన్‌టీయూఏ తరఫున జోనల్ స్థాయిలో పాల్గొన్నా. 2024 డిసెంబర్‌లో నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ ఫార్మసీ కళాశాలల క్రికెట్ పోటీల్లో పాల్గొని జట్టు విజయానికి కృషి చేశా. జట్టులో ఆల్‌రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్నా. అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా”నని ఫార్మ్-డి నాల్గవ సంవత్సరం చదువుతున్న తరుణ్ చెబుతున్నాడు.

గర్భిణుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్సులో సమీక్షిస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించడంలో పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ డా.ఎ.సిరి హెచ్చరించారు. కలెక్టరేట్ నుంచి శుక్రవారం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఎమ్మిగనూరులోని లక్ష్మణ్‌పేట, ఆదోనిలోని హనుమాన్‌నగర్, ఇందిరానగర్ యూపీహెచ్‌సీలు హై రిస్క్ ప్రెగ్నెన్సీలను బాగా గుర్తించాయన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇవ్వాలని డీఎంహెచ్‌వో భాస్కర్‌ను ఆదేశించారు. గర్భిణుల నమోదులో కోసిగి, పెద్దతుంబళం, నందవరం పీహెచ్‌సీల పనితీరు మెరుగ్గా ఉందన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాపౌట్లపై ఆరా తీయాలని డీఈవోను ఆదేశించారు. కృష్ణగిరి, తుగ్గలి, పోలకల్, మొలగవల్లి, నన్నూరు పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్య తక్కువ ఉండటంపై ప్రశ్నించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న టీబీ బాధితులకు రూ.21లక్షల విలువ చేసే న్యూట్రిషియన్ కిట్లు అందిస్తామన్నారు. డీసీహెచ్‌ఎస్ జఫ్రుల్లా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ముగిసిన పూర్ణాహుతి యాగం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బీవీ, చిత్రంలో స్వామి శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానందస్వామి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు తదితరులు

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వశాంతి 87వ మహాయాగానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్ కాలనీ మైదానంలో శుక్రవారం నిర్వహించిన మహాపూర్ణాహుతి కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల భక్తులు వచ్చారు. శ్రీకృష్ణజ్యోతి స్వరూపనందస్వామి ఆధ్వర్యంలో కుంకుమార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు. స్వరూపనందస్వామి ప్రసంగిస్తూ 14 రోజుల పాటు యాగం నిర్వహించడం జరిగిందన్నారు. మూడు యాగశాలల్లో 36 పూర్ణాహుతి నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 400 మంది బ్రాహ్మణ పండితులు తరలివచ్చారన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బీటీ నాయుడు శాంతి హోమంలో పాల్గొన్నారు. శనివారం స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, ఆదివారం వసంతోత్సవం నిర్వహించనున్నారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, భాజపా నాయకులు నరసింహులు, తెదేపా నాయకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

OSMANIA COLLEGE OF EDUCATION
11/9 Peta, Kurnool, AP-518001, 08518-246441, Cell: 98483 57405
G.O.Ms.No. 214, Dt. 17-09-1993 (Urdu Medium)
F.No.SRC/ NCTE/AOS00383/B.Ed./A.P/2022/131019 Dt. 05/04/2022
Website: osmaniabedcollege.edu.in Cell: 93989 12036
Spot Admissions/ Category-B Seats (Management Quota)
English/Telugu/Urdu Medium
Applications are invited from eligible candidates for Admissions into B.Ed. Course (Two Years) with EdCET 2025 qualified for Spot Admissions/ with or without EdCET-2025 for Management Quota. Application available on web portal.
Last date for Spot Admission & Cat-B Seats:15-11-2025
Dr. Karimullah Khan.A Principal. / Mrs. Azra Javed Secretary & Correspondent

జీవనశైలి మార్పులతో ఆరోగ్యకర జీవితం

అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, వైద్యారోగ్య శాఖ అధికారులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: మారిన జీవన శైలి కారణంగా ప్రజలు మధుమేహం బారిన పడుతున్నారని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సర్వజన వైద్యశాల వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం వంటివి మధుమేహానికి కారణాలని తెలిపారు. ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని నిత్యం వ్యాయామం, నడక, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకర అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. మద్యం, జంక్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మధుమేహ రోగులు ఆహారం, వ్యాయామం విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే గుండె, మూత్రపిండ సంబంధ వ్యాధుల బారిన పడే ప్రమాదముందని తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ ఉమా, ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త డాక్టర్ మహేశ్వర ప్రసాద్, సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు, డెమో ప్రకాష్‌రాజ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

LEASE/ RENT

Kurnool Commercial Space for Lease in Kurnool Old Ajanta Hotel Ground Floor 1640 Sqft. First Floor - 1000 Sqft. ✆ 94402 25571, 98801 15720.

TO LET

3 BHK House Near NCC Canteen DD road Kurnool Rent: 12500/ month. Phone: 8105084843.

JOBS

Loanz360.com Looking For dynamic Telecallers / CRO (Female) Sal: 10k - 20 k + Incentives @ Kurnool. BDE's (Male) Sal: 15k - 25k + Incentives @ Hyderabad. ✆ 94947 95624.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

కర్నూలు - RTC Busstand Opp: గల హోటల్ నందు పనిచేయుటకు మంచి అనుభవం గల టిఫిన్ మాస్టర్ కావలెను. సంప్ర: 97019 47479.

కర్నూలు & నంద్యాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: 93947 98843.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు / పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హతః ఏదైనా డిగ్రీతో పాటు MS-Excel తెలిసి 1 సం|| అనుభవం ఉండాలి. ✆ 70328 20850.

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు “లేడీ వార్డెన్స్” కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సంప్ర: 83176 99283.

SECURITY GUARDS

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ 10th+ఇంటర్ అర్హత, వయసు 30 సం||-50సం||లోపు స్త్రీ/ పురుషులు కావలెను. సంప్ర: 97015 41899.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మాట్లాడుతున్న సెట్కూరు సీఈవో వేణుగోపాల్

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకర జీవనం గడపాలని సెట్కూరు సీఈవో వేణుగోపాల్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ-సెట్కూరు ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లలిత, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు శశికుమార్, పాండు రంగ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి వనభోజన మహోత్సవం 16న

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని జేబీ గార్డెన్‌లో ఈ నెల 16న వాల్మీకి వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి శుక్రవారం అందించారు. మాజీ కౌన్సిలరు నీలకంఠప్ప, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాంభీంనాయుడు, విశ్రాంత పీడీ నరసయ్య, గోపాల్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోతిరాళ్ల గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య సమస్య నెలకొంది. రాత్రి పగలు తేడా లేకుండా దోమల బెడద అధికమైంది. మురుగు కాల్వలు శుభ్రం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలి. – కోతిరాళ్ల గ్రామస్థులు

✔: కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. – అంజనయ్య, సర్పంచి

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలో దోమలు అధికంగా ఉన్నాయి. ఫాగింగ్ చేపట్టాలి.
– కొట్టం నారాయణస్వామి, చిప్పగిరి

✔: దోమల నిరవారణ చర్యలు చేపడతాం.
– దాసరి గోవిందరాజులు, సర్పంచి, ప్రమీల పంచాయతీ కార్యదర్శి, చిప్పగిరి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని సాయిబాబానగర ప్రాంతంలో అర్థగేరి బసవన్న గౌడు పురపాలక పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకొని చెత్తాచెదారం వేస్తున్నారు. – నసీరుద్దిన్‌పటేల్, ఆదోని

✔: ప్రజా ఆరోగ్య విభాగం ద్వారా శుభ్రత పనులు చేయిస్తాం. – నాసిర్ హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనరు, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని జెండా కట్ట వీధిలో రోడ్డుపై గుంతలు పడి మురుగు నిలుస్తోంది.
– శంకర్, మద్దికెర

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: హౌసింగ్‌బోర్డు ముఖ ద్వారంలో గుంతలు ఏర్పడ్డాయి. దారులు బాగా లేవు. – శేఖర్, ఆదోని

✔: రహదారులు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో నూతనంగా రోడ్లు నిర్మిస్తాం.
– లోకేశ్వరి, పురపాలక ఛైర్‌పర్సన్

సరకులు అరకొర.. సరఫరా కొరకొర

▶▶ క్షేత్రస్థాయిలో నెరవేరని లక్ష్యం ▶▶ అంగన్‌వాడీ కేంద్రాల తీరు

■ నియోజకవర్గం
● మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు ❖ గర్భిణులు
☛ బాలింతలు
✪ చిన్నారులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని.. వారి ఆరోగ్యమే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నా.. ఆచరణలో మాత్రం పక్కాగా అమలు కావడంలేదనేది బహిరంగ రహస్యమే. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని పలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును శుక్రవారం 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

కార్వన్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రానికి పాల ప్యాకెట్లు, కోడిగుడ్లు సరఫరా ఇంకా చేయలేదు. మూడో విడత కింద కోడిగుడ్లు శుక్రవారం వస్తాయని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ఎనిమిది మంది పిల్లలు హాజరయ్యారు. బాలసంజీవినీ కింద సరఫరా చేసే రాగిపిండి, అటుకులు, బెల్లం, చిక్కిలు, ఎండుకర్జూరా సరఫరా జరగలేదన్నారు. గర్భిణీలు, బాలింతలకు ఇవావలిసన బియ్యం, కంది పప్పు, వంటనూనె అందించామన్నారు. నియోజకవర్గంలోని చాలా కేంద్రాల్లో బాలసంజీవిని కిట్లు సరఫరా చేయలేదు.

■ ఆదోని
● 224
❖ 2,363 మంది
☛ 1820 మంది
✪ 18,937 మంది

ఆదోని పట్టణం కార్వన్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిద్రిస్తున్న చిన్నారులు

కందిపప్పు నాసిరకమే

మద్దికెర, న్యూస్‌టుడే: రామనగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం-2, స్థానిక పేట ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న కేంద్రం-7లో గుడ్లు చిన్నవిగానే ఉన్నాయి. గత నెల పంపిణీ చేసిన కంది పప్పు నాసిరకంగా ఉందని ఆరోపిస్తున్నారు.

కేంద్రానికి వచ్చిన కోడిగుడ్లను చూపుతున్న సహాయకురాలు

■ పత్తికొండ
● 324
❖ 1,624 మంది
☛ 1387 మంది
✪ 16,134 మంది

అంగన్‌వాడీ గుడ్డు చిన్నగుండు

హాలహర్వి, న్యూస్‌టుడే: మండలంలోని మేదేహాల్ అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలు కలిపి 12 మంది ఉన్నారు. బియ్యం, బేడలు, నూనె, పాలు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. గుడ్లు మాత్రం చిన్న సైజులో సరఫరా అయ్యాయి. చింతకుంట-3 అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది చిన్నారులకు గాను శుక్రవారం 14 మంది హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలు కలిపి 20 మంది ఉన్నారు. రేషన్ సరకులు ఐదుగురికి తక్కువగా రావడంతో ఉన్నతాధికారులకు వివరించారు. కంది బేడలకు పురుగుపట్టి, పొడిలా మారాయి.

పరిశీలన

చింతకుంటలో పురుగు పట్టిన కంది బేడలు

అందని చిక్కీలు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు అంగన్‌వాడీ కేంద్రం-2లో ఇద్దరు బాలింతలు, ఏడుగురు గర్భిణులు, 13 మంది చిన్నారులు ఉన్నారు. చిక్కీలు, రాగి పిండి, అటుకులు, ఖర్జూరాలు అందలేదు. దీంతో మొదటి విడతలో వీటిని పంపిణీ చేయలేదు. రాగిపిండి ప్యాకెట్‌పై తయారీ తేదీలు ముద్రించలేదు. చిన్నారులకు ఇచ్చే గుడ్ల పరిమాణం చిన్నది ఉంది.

■ ఆలూరు
● 289
❖ 2,300 మంది
☛ 1800 మంది
✪ 12,230 మంది

ఆలూరు కేంద్రం-2కు వచ్చిన సరకులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం ఎర్రదొడ్డి గ్రామానికి చెందిన రామాంజనేయులు గుండెపోటు రావడంతో వెల్దుర్తి సీహెచ్‌సీలో చేరాడు. వైద్యులు వరప్రసాద్ ప్రథమ చికిత్స నిమిత్తం రూ.40వేలు విలువ చేసే ఎలాక్టిప్ ఇంజక్షన్ వేయడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రభుత్వం నిరుపేద ప్రాణాలు నిలిపేందుకు సీహెచ్‌సీలో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉంచిందన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీలో యజమానులు ఇంటి పన్ను రశీదు, ఆధార్, దరఖాస్తు సంఖ్యను స్వర్ణ గ్రామ పంచాయతీలో నమోదు చేసుకోవాలని హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ సూచించారు. పన్నులు, లైసెన్స్‌లు, ఆన్‌లైన్‌లోనే చెల్లించే వెసులుబాటు ఉంటుందన్నారు.

సంక్షిప్త సమాచారం

చిట్యాల (కృష్ణగిరి), న్యూస్‌టుడే: చిట్యాల గ్రామంలో పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ భూ సమస్య పరిశీలించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో వీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట తహసీల్దారు రాజేష్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు 23 వినతులు వచ్చినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లప్ప, గుడిసె కృష్ణమ్మ, విట్టారమేష్, నాగరాజుగౌడు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదోని తెదేపా బాధ్యుడు మీనాక్షినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉమాపతినాయుడు, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి కేజీబీవీ పాఠశాలలో వాచ్‌మెన్ పోస్టు విషయంలో తలెత్తిన వివాదంపై ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మారుతి తెలిపారు. ఉద్యోగంలో చేరినందుకు ఇంటిపైకి వెళ్లి దాడి చేశారని, బాధితురాలు రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుంటుపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: గుంటుపల్లి గ్రామానికి చెందిన సుధాకర్(45) అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. వెల్దుర్తి సమీపంలోని లద్దగిరి రోడ్డులో పొలం వద్ద జరిగిన ఘటనపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రధాన ద్వారం.. అశ్వాల స్థావరం

ఇదేదో గుర్రపు శాల అనుకుంటే పొరపాటే. తుగ్గలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణ ఇది. ప్రహరీ లేకపోవడంతో ప్రధాన ద్వారం గుర్రాలు, ఆవులకు స్థావరంగా మారింది. దీంతో వచ్చి వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. వాటిని ఎంత అదిలించినా వెళ్లకపోవడంతో కార్యాలయానికి వచ్చే మహిళా ఉద్యోగులు, ప్రజలు భయపడిపోతున్నారు. రోజు ఉదయం, సాయంత్రం కార్యాలయం ఎదుట అడ్డంగా ఆవులు నిలుస్తుంటారు. కార్యాలయానికి ప్రహరీ నిర్మించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుగ్గలి

మొక్కజొన్నతో ముప్పు

హాలహర్వి మండలం మేదేహాల్ గ్రామం నుంచి చింతకుంట వరకు చాలా మంది రైతులు మొక్కజొన్న సాగు చేశారు. ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతల అనంతరం మొక్కజొన్న విత్తనాలు బాగా ఎండాలనే ఉద్దేశంతో రైతులు ఇబ్బడిముబ్బడిగా వచ్చిన దిగుబడులను జాతీయ రహదారిపై ఆరబోశారు. ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఒకే వరుసలో పెద్ద వాహనాలు ఎదురుపడితే.. ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇక రాత్రివేళల్లో అవస్థలు వర్ణనాతీతం. – న్యూస్‌టుడే, హాలహర్వి

ఊరంతా.. చెత్తతో తంటా

పేరుకే మండల కేంద్రం.. ఊరంతా చెత్తాచెదారం పేరుకుపోయినా.. ఉలుకూ పలుకూ లేదు. అసలే వ్యాధులు ప్రబలుతున్నాయి. అయినా చెత్త తొలగింపుపై చిత్తశుద్ధి చూపడం లేదు. మద్దికెరలోని ప్రధాన రహదారిలో పెద్దిరెడ్డి అడ్డా వరకు చెత్తమయంగా మారాయి. పంచాయతీ వారు పట్టించుకోని కారణంగా ముఖ్యమైన మార్గాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. మద్దికెరలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక వైపు మద్దికెర- యడవలి ప్రధాన రహదారిలో ఎంతో కాలంగా ఇలా ఉన్నా పట్టించుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెదేపా నాయకుడు మిక్కిలినేని శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ ద్వారకానాథ్ ఎల్ఎల్‌సీ డిప్యూటీ కమిటీ ఛైర్మన్ శివప్రసాద్ సహకారంతో 26 మంది కబడ్డీ క్రీడాకారులకు సుమారు రూ.50 వేలు విలువైన క్రీడా దుస్తులు, షూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఈటీ జేజప్పరెడ్డి, ఉపాధ్యాయులు శాంతమూర్తి, దొడ్డబసప్ప, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు, షూలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస రావు, ద్వారకానాథ్

వెల్దుర్తి: నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సత్య సాయి పాఠశాల సిబ్బంది

ఆలూరు: కోయనగర్ ప్రాథమిక పాఠశాలలో నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విరిసిన నవ్వులు.. మురిసిన మోములు

☛ ఘనంగా బాలల దినోత్సవం

చిన్నారుల మోముల్లో నవ్వులు విరిశాయి. ఆటపాటల్లో మునిగితేలారు. చాచా నెహ్రూను గుర్తుచేసుకుంటూ.. ఆయన వేషధారణలో అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రంథాలయాలు, కార్యాలయాలు, పార్టీల నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. – న్యూస్‌టుడే, బృందం

ఆదోని ఎస్కేడీ కాలనీలో విద్యార్థులతో ఆవోపా సభ్యులు

ఆస్పరి: నారాయణ ప్రైమ్ ప్రైవేటు పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆదోని అంగన్‌వాడీ కేంద్రంలో నివాళి అర్పిస్తున్న ఆదోని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీవల్లి, సీఐ రాజశేఖర్‌రెడ్డి

పత్తికొండ గ్రామీణం: దూదేకొండలో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

అక్షర విన్యాసం

దేవనకొండ: పి.కోటకొండలో 'హ్యాపీ చిల్డ్రన్స్ డే' నమూనాలో చిన్నారులు

గ్రంథాలయాలతో విజ్ఞానం

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులో గ్రంథాలయాల వారోత్సవాలను విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వీరాస్వామి, మాజీ సైనికులు నర్సిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ తెలిపారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో గ్రంథాలయ సహాయకుడు శ్రీనివాసులు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరి గ్రంథాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారి నబిరసూల్ కోరారు.

St. PETERS COLLEGE OF EDUCATION, ADONI
B.Ed. Management and Spot Seats
Admissions 2025-2027
Applications are invite for Spot & Cat-B Admissions for Two years B.Ed. course (2025-27)
Under: "Category-B" & "Spot admissions"
Eligibility: Any Degree B.A/B.Com/B.Sc/ BBM/BCA/MBA/B.E/B.Tech
For OC Category - 50% Marks,
BC,SC&ST - 40% Marks of Qualifying Examination
Last Date (to receive applications) 15-11-2025
Contact No: 96400 27642 **PRINCIPAL**

SUMOURYA COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E. and Affiliated to Rayalaseema University Kurnool) Edcet Code - SCAK
Holagunda(V&M), Aluru (T), Kurnool (Dist), Andhra Pradesh. Pincode-518346
email: sabbusuri@gmail.com
Admission Notification for B.Ed. "A" & "B" Category seats
Applications are invited from Eligible Candidates for Management Quota(Cat-B) and Cat-A Left over seats (Spot Admissions) for the Academic year 2025-2026.

Category A SEATS 75	Total Vacancies
Category B seats 25	86+10(E.W.S)

Candidates should apply along with relevant certificates and copies of certificates should be submitted in the college office on any working day or online through the college website/post/mail on or before 15.11.2025 for the selection of Candidates.
Note: Preference will be given to A.P State Candidates and left over seats will be allotted to the Candidates from other states.
CELL: 7674902050 Secretary & Correspondent

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఆదోని తెదేపా బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు అన్నారు. ఆదోని పట్టణంలో అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న 11 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.4.65 లక్షల విలువ చేసే చెక్కులను శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉమాపతినాయుడు, రామస్వామి, రామకృష్ణ, శివప్ప, నాయకులు మాబాషా, సదుల్లా, శివ, విరుపాక్షి, పీరా, సుబ్బారెడ్డి, షరీఫ్, రియాజ్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. 35వ వార్డులోని న్యూ అమరావతినగర్‌లో రూ.11 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఛైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పురపాలక కమిషనరు నాసిర్‌హుసేన్, కౌన్సిలర్ లలితమ్మ మధుసూదన్‌శర్మ, డీఈ రామ్మూర్తి, ఏఈ భువనచంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, పురపాలక ఛైర్‌పర్సన్ లోకేశ్వరి

జాతీయ మెగా లోక్ అదాలత్ 12న

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని న్యాయ స్థానంలో డిసెంబరు 12వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఆదోని కోర్టులో శుక్రవారం ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత, పట్టణ సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగమయ్య, ఎస్సైలతో న్యాయమూర్తి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఆదోని కోర్టులో పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి పి.జె.సుధ

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆస్పరి, న్యూస్‌టుడే: విద్య, ఆటపాటల్లో బాలికలు బాలురులతో పోటీపడి రాణించాలని ఎస్బీఐ బ్యాంకు రీజినల్ మేనేజర్ తేజోమూర్తుల శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ షమీల, ఆస్పరి స్టేట్ బ్యాంకు మేనేజర్ శచీంద్రబాబు అన్నారు. పుటకలమర్రిలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతిభ కనబరచిన పది మంది విద్యార్థినులకు స్టేట్ బ్యాంకు తరుపున సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫణీంద్ర, బ్యాంకు సిబ్బంది వీరేష్ గంగాధర్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న తేజోమూర్తుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ షమీల, శచీంద్రబాబు

ముస్లింల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, తెదేపా మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. ఆదోని పట్టణంలో శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని ముస్లిం ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.14.36 కోట్ల చెక్కును వారు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆదోని నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న షాదీఖానా, ఈద్గా నిర్మాణాలు, మైనారిటీ ఐటీఐ కళాశాల, ఉర్దూ పాఠశాల భవనాలు ప్రారంభించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కురవ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు రామకృష్ణ, తెదేపా పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, ముస్లిం మైనారిటీ నాయకులు అల్తాఫ్, అన్వర్‌మాబాషా, అన్వర్‌బాషా, షరీఫ్, అరీఫ్, మాబాషా, పీరా, ఖాజాఉసేన్, సాధికాబేగం, జాఫర్, ఆసిఫ్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.


ముస్లిం ఇమామ్, మౌజన్లకు చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

టమాటా ధర పలికింది

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ మార్కెట్‌లో టమాటా ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గురువారం క్వింటాలు రూ.2వేల మార్కు దాటింది. కనిష్ఠ ధర రూ.1300 పలకగా. మధ్యస్థం రూ.1500 పలికింది. గత ఐదారు రోజులుగా ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు మార్కెట్‌కు వచ్చే సరకు దిగుబడులు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. ధరలు పెరిగే సమయానికి మార్కెట్‌కు వచ్చే దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

తేదీ నవంబరు	వచ్చిన సరకు (క్వింటాళ్లలో)	కనిష్ఠ	గరిష్ఠ	మధ్యస్థ (రూ.లో)
9	176.05	1000	1600	1500
10	143.50	1200	1800	1600
11	161.60	1300	2000	1700
12	173.20	1300	2100	1600
13	188.70	1400	2200	1800

మార్కెట్‌కు వచ్చిన టమాటాలు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆదోని బ్రాంచ్
డి.నెం.15-461/సి, విక్టోరియాపేట, అనఘ నిలయ, ఏరియా హాస్పటల్ వెనుక, ఆదోని-518301
ఋణగ్రహీత డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) లోని చాప్టర్ 3 క్రింద - జారీ చేయబడిన నోటీసు)
మెస్సర్స్ లక్ష్మీ దేవి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీ బి హనుమంత రెడ్డి, తండ్రి: వీర కుమార్ రెడ్డి, డి.నెం.2-332-1, చంద్రసాబ్ దుర్గ, నిర్మల్ టాకీస్ ఎదురుగా, ఆదోని-518301
[illegible]
ప్రదేశం: ఆదోని, తేది: 30.10.2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

పంటల సాగు విధానం మారాలి

రైతులకు జూట్ సంచులు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడకుండా. . పర్యావరణ సమతుల్య ఎరువుల వినియోగాన్ని పెంచాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి అన్నారు. శుక్రవారం బనవాసి కేవీకేలో పీఎం ప్రణమ్ కిసాన్ సంగోష్టి కార్యక్రమాన్ని కేవీకే, ఫ్యాక్ట్ సంస్థ సంయుక్తంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పంటల్లో సేంద్రియ పద్ధతులు, నానో యూరియా వాడకం, న్యాచురల్ ఫార్మింగ్ వంటి పద్ధతులు వల్ల రైతుల ఆదాయం పెరిగి నేల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకొని సమతుల్య ఎరువులు వాడకంతో నేల సారం, ఉత్పాదకత పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయాధికారి శివశంకర్ మాట్లాడుతూ నానో ఎరువులతో ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్ట్ ప్రతినిధి అమర్‌నాథ్, శాస్త్రవేత్తలు డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీచందన, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో డెంగీ కేసు నమోదు

వైద్యశిబిరంలో సూచనలు చేస్తున్న జిల్లా అసిస్టెంటు మలేరియా అధికారి విజయ్‌కుమార్

గోనెగండ్ల,న్యూస్‌టుడే: గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో ఒక్క డెంగీ కేసు నమోదుకావడంతో జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం పరిసరాల్లో ఉన్న మురుగు నీటి నిల్వలను ఆయన పరిశీలించారు. రసాయనాలు పిచికారీ చేయించినట్లు చెప్పారు. కాలనీలో జ్వర బాధితుల రక్త నమూనా పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి కృష్ణుడు, వైద్య సిబ్బంది హనుమంతు, సుధాకర్, కృష్ణ, ప్రమీల, ఉషా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

12,303 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలోని నాలుగు జిన్నింగ్ మిల్లుల ద్వారా శుక్రవారానికి సీసీఐ ఆధ్వర్యంలో 688మంది రైతుల నుంచి 12,303 క్వింటాళ్ల పత్తి కొన్నట్లు మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి చంద్రమౌళి, సీసీఐ ప్రతినిధి శివరామ్ తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న రైతులు తమకు కేటాయించిన తేదీల్లో పత్తి విక్రయానికి తేవడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సీసీఐ ద్వారా స్లాట్ బుక్ చేసి అమ్ముకోవాలనుకునే రైతులకు ఇబ్బందిగా మారింది.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.6,523

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.6,523 మధ్యస్థ ధర రూ.5,790 కనిష్ఠ ధర రూ.2,666లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,840 మధ్యస్థ ధర రూ.5,300 కనిష్ఠ ధర రూ.4,869 పలికింది.

తనిఖీలు లేక.. వసతులు కానరాక

✦ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవస్థలు

ఎమ్మిగనూరు, గోనెగండ్ల, కోసిగి, కోడుమూరు, న్యూస్‌టుడే: అమ్మఒడి లాంటిది అంగన్‌వాడీ బడి. పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బాలామృతం పథకం కింద ప్రత్యేకంగా పదార్థాలను కేటాయించింది. కొన్ని చోట్ల పిల్లలు అరకొరగా హాజరవుతున్నారు. అధికారులు అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు తూతూ మంత్రంగా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా కొన్ని కేంద్రాల్లో పిల్లలు అరకొరగా ఉంటున్నారు. గతంలో సోగనూరులో ప్రత్యేక అధికారి తనిఖీల్లో ఇలాంటి విషయాలు బయటపడ్డాయి. దీనిపై జిల్లా అధికారులకు సైతం రిపోర్టు సమర్పించారు.

మండలం: ఎమ్మిగనూరు పట్టణం
కేంద్రం: ఎస్ఎంటీ కాలనీ
హాజరులో ఉన్న పిల్లల సంఖ్య: 20 మంది
హాజరైన చిన్నారులు: ఖాళీగా కనిపించాయి
కేంద్రంలో ఉన్న బాలింతలు: 3 మంది
గర్భిణులు: 16 మంది
భోజనాలు: పిల్లలకు వడ్డించలేదు.

ఎస్ఎంటీ కాలనీలోని కేంద్రంలో పిల్లలు లేక..

పరిశీలన అంగన్‌వాడీ పనితీరుపై 'న్యూస్‌టుడే' బృందం శుక్రవారం జరిపిన పరిశీలనలో పలు విషయాలు వెలుగుచూశాయి.

జరగని పంపిణీ

గోనెగండ్ల మండలంలోని చిన్నమర్రివీడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో 18 మంది పిల్లలు, 18 మంది బాలింతలు, గర్భిణులు ఉన్నారు. ఈనెల గర్భిణులకు సరకులు మంజూరయ్యాయి. కానీ నేటి వరకు సరకుల పంపిణీ చేపట్టకపోవడం గమనార్హం. రెండో కేంద్రం సరకులు కూడా ఒకటో కేంద్రంలో నిల్వ చేశారు. నిర్దేశించిన సమయంలో గర్భిణులు బాలింతలకు సరకులు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలస్యంగా అందిస్తూ

కోడుమూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించడం లేదు. సాయంత్రం వరకు కొనసాగించాల్సి ఉండగా.. మధ్యాహ్నం అయిందంటే చాలు కేంద్రాలను మూసేస్తున్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల సంరక్షణ బాధ్యత తీసుకోవాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు.. ఇలా మధ్యాహ్నం లోపే పోషకాహారం పంచి వెళ్లిపోతుండటం గమనార్హం. పట్టణంలోని 22వ అంగన్‌వాడీ కేంద్రంలో 15 మంది చిన్నారులు, ఆరుగురు బాలింతలు, మరో ఆరుగురు గర్భిణులు ఉన్నారు. ఇందులో 8 మంది చిన్నారులే హాజరయ్యారు. మెనూ ప్రకారం అందించాల్సిన అన్నం, బీరకాయ, పాలకూర, గుడ్డు పంపిణీ చేసినా.. ఉదయం 11 గంటలకు అందించాల్సిన 100 మిల్లీలీటర్ల పాలను మధ్యాహ్నం ఇస్తున్నారు.

మధ్యాహ్నమే పంపించేసి

కోసిగిలో స్థానిక గాంధీ నగర్ లోని 19వ అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు చిన్నపిల్లలు ఒక్కరు కూడా లేరు. 4, 5వ తరగతి విద్యార్థినులు హోం వర్క్ చేస్తూ కనిపించారు. అంగన్‌వాడీ కార్యకర్తల మీటింగ్ ఉందని వెళ్లారని వారు తెలిపారు. కేంద్రానికి వచ్చిన దాదాపు 8 మంది పిల్లలకు అన్నం, పప్పు పెట్టి మధ్యాహ్నం 12 గంటలకే ఇంటికి పంపించారు. సక్రమంగా మెనూ పాటించడంలేదని స్థానికులు తెలిపారు. మధ్యాహ్నం భోజనం పెట్టి ఇంటికి పంపిస్తే బాధ్యత తీరిపోతుందన్నట్లు వ్యవహరిస్తున్నారని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలపై కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెనూ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: వెంకటాపురంలో రహదారి గుంతలుపడి అధ్వానంగా ఉంది. కొత్త రహదారి వేయించండి. **-వీరేష్, కాలనీవాసి**

✔: రహదారికి ప్రతిపాదనలు పెడతాం-**కమిషనర్ గంగిరెడ్డి**

?: రామయ్య కొట్టాల సమీపంలో ఉన్న మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయింది. శుభ్రం చేయించండి. **- లక్ష్మన్న,**

✔: పూడిక తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీ ఉన్న డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిండి దుర్వాసన వస్తోంది. **-రాజు, స్థానికుడు**

✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రైనేజీ కాలువలో ఉండే మురుగు శుభ్రం చేయిస్తాం. **- చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి,**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని రంగాపురం గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రి పూట దోమల బెడద ఎక్కువైంది. **-లక్ష్మన్న, రంగాపురం.**

✔:గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. నిధులను అనుసరించి చర్యలు చేపడతాం. **-ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.**

నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు

రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, పక్కన ఎంపీడీవోలు

కోసిగి, న్యూస్‌టుడే: 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ నెల 30వ తేదీలోపు తయారు చేసి పంపించాలని జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిటర్ అభ్యంతరాలకు సమాధానాలు తయారు చేసి జిల్లా పరిషత్‌కు పంపించాలని ఎంపీడీవో మన్సూర్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామికి తెలిపారు. సచివాలయాల సిబ్బంది విధులు, సమయపాలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దుద్ది గ్రామ సచివాలయంను తనిఖీ చేసి సిబ్బంది హాజరు రికార్డు పరిశీలించి సంతకాలు లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాతనూరు గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై విచారణ నిర్వహించారు.

మది నిండుగా.. బాలల పండగ

కౌతాళం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరు: బాలల దినోత్సవాన్ని నిర్వహించిన సభ్యులు

ఎమ్మిగనూరు, సి.బెళగల్, మంత్రాలయం, కోడుమూరు గ్రామీణం, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తు చిన్నారులపై ఆధారపడి ఉందని పలువురు వక్తలు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని పలు పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ప్రారంభించారు. మంత్రాలయం రామచంద్రపురం అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. సి.బెళగల్ గ్రంథాలయంలో అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతిని ఘనంగా జరిపారు. కోడుమూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి గ్రంథాలయ సహాయకుడు అశోక్, హెచ్‌ఎంలు నివాళులర్పించారు.

కోసిగి: జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

గూడూరు గ్రామీణం: పట్టణంలోని గూడూరు కేజీబీవీ విద్యార్థుల విన్యాసాలు

మాక్ అసెంబ్లీకి కౌతాళం విద్యార్థిని ఎంపిక

కౌతాళం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. మాక్ అసెంబ్లీ నిర్వహించడానికి పూనుకున్నారు. ఈ మాక్

దస్తగిరమ్మను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

అసెంబ్లీ కార్యక్రమానికి కౌతాళం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోతరగతి విద్యార్థిని ఉప్పరహాల్ దస్తగిరమ్మ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కౌతాళం సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటపతిరాజు, పట్టణ అధ్యక్షుడు రాజానంద్, తెలుగు యువత నాయకులు గొట్టయ్య తదితరులు అభినందించారు.

దారి దారుణం

మండలంలోని చిన్నమర్రివీడు గ్రామ పంచాయతీలో మురుగు సమస్య వేధిస్తోంది. కాలనీల్లో మురుగు నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో కాలనీల రహదారులు దారుణంగా మారాయి. గ్రామంలోని బీసీ కాలనీలో మురుగు నీటిలోనే రాకపోకలు సాగిస్తూ ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కనీస వసతులు కల్పించడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, గోనెగండ్ల

తరలించారు... పైపులైన్ మరిచారు

ప్రభుత్వం తాగునీటి కోసం జల్ జీవన్ పథకం కింద పైపులైన్, కుళాయిలు మంజూరు చేసింది. పనుల నిమిత్తం పైపులను తరలించారు. వాటిని బనవాసి గ్రామంలో నిల్వ ఉంచారు. 20 రోజులు గడుస్తున్నా.. వాటిని అక్కడే ఉంచారు. కొన్ని ప్రాంతాలకు పైపులు వేయకపోవడంతో నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. దాంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు తాగునీటి పైపులైన్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ప్రారంభించారు.. మూసివేశారు

గత వైకాపా హయంలో మండలంలోని కంబళదిన్నెలో రైతు సేవా కేంద్రం నిర్వహించారు. దానిని ఎన్నికల ముందు ప్రారంభించారు. దాదాపు రెండేళ్లు అవుతుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మూసిన తలుపులు తెరవలేదు. సమస్యను మండల వ్యవసాయాధికారిణి సుచరిత దృష్టికి ప్రజలు తీసుకెళ్లగా.. పనులు చేపట్టిన గుత్తేదారుడు నాసిరకం పనులు చేశారు. దాంతో ప్రారంభంలోనే బండ పరుపు కుంగింది. గుత్తేదాడికి సూచించి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

మురుగు రహదారిపై పరుగు

నగరపంచాయతీలోని తూర్పు బీసీ కాలనీకి వెళ్లే రహదారిపై మురుగు పరుగుతీస్తోంది. దాంతో ఆ దారిలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పక్కన కాల్వలు లేవు. దాంతో మురుగు నీటికి దారి లేక రోడ్డెక్కుతోంది. ఇళ్ల ముందే మురుగు నిల్వ ఉండడంతో స్థానికులు దుర్వాసన భరించలేకపోతున్నారు. ఏళ్ల తరబడి ఆ సమస్య వేధిస్తోంది. పట్టించుకొనే వారు లేరని కాలనీవాసులు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

పాఠశాలకు చేరిన క్రీడా పరికరాలు

కిట్లను సరిచూసుకుంటున్న హెచ్‌ఎం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు జీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు చేరాయి. పాఠశాల హెచ్‌ఎం రామచంద్రుడు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి మొత్తం 210 ఆట సామగ్రి(జాదూయి పిటారా కిట్) వచ్చాయన్నారు. త్వరలో ఆయా పాఠశాలలకు కిట్లను అందచేయనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

పంట కాల్వలకు నీటివిడుదల చేయాలి

ఎస్ఈకి వినతి పత్రం ఇస్తున్న ప్రాజెక్టు ఛైర్మన్ మల్లికార్జునగౌడు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గాజులదిన్నె జలాశయం కింద ఉన్న కుడి, ఎడమ కాల్వలకు రబీ సాగు కోసం నీటి విడుదల చేయాలని గాజులదిన్నె జలాశయం ఛైర్మన్ కేఈ మల్లికార్జునగౌడు అన్నారు. శుక్రవారం పంట కాల్వల నీటి విడుదల కోసం జిల్లా నీటిపారుదలశాఖ ఎస్ఈకి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. సాగు నీటివిడుదల కోసం సాగునీటి సంఘాల సభ్యులతో గాజులదిన్నె సెక్షన్ కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన పంట కాల్వలకు నీటివిడుదల చేయాలని తీర్మానం చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టరుతో మాట్లాడి నీటివిడుదల ప్రకటన తెలియజేస్తాయని ఎస్ఈ తెలిపినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌలుట్ల సాగునీటి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

7న నవోదయలో పూర్వ విద్యార్థుల సమావేశం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయంలో చదివిన పూర్వ విద్యార్థుల సమావేశాన్ని డిసెంబర్ 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నవోదయ అన్నీ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు హాజరుకావాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఐఏఎస్, ఉన్నతస్థాయి అధికారులు, ఇతర అధికారులు హాజరవుతారని అన్నారు. దేశవిదేశాల్లో ఉన్నవారు సైతం రావాలని కోరారు.

కార్తిక వన భోజనానికి తరలిరండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్తిక వనభోజనంలో భాగంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు భాస్కర్‌చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఆదోని రోడ్డులోని విశాల్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడితో పాటు జిల్లాలోని ముఖ్యమైన కమ్మ సంఘం నేతలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు మహేంద్రబాబు, ఉపాధ్యక్షులు తమ్మినేని రవిశేఖర్, నరసింహరావు, ట్రెజరర్ కాకర్ల వీరేష్‌చౌదరి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

బ్రాహ్మణదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మినుప పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీఏ సాలురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో శుక్రవారం రైతు శిక్షణకేంద్రం ఆధ్వర్యంలో ఏవో మల్లేషకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మినుము పంట

మాట్లాడుతున్న ఏడీఏ సాలురెడ్డి తదితరులు

సాగులో విత్తనశుద్ధి తప్పని సరి అన్నారు. అధిక దిగుబడి నిచ్చే టి9 అంకురు విత్తనాలు ఎంపిక చేసుకోవాలని కోరారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వై.అన్నపూర్ణదేవి, ఏఈవో శిరీష, వీహెచ్ఏ హసిప్, ఎంపీవో భాస్కర్ ,ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో శుక్రవారం పీజీవై ఆర్అండ్‌బీ సీసీ రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైఎస్ఆర్ సర్కిల్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు సీసీ రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలని గుత్తేదారుడు మహేశ్వరెడ్డికి సూచించారు. కాంక్రీట్‌లో నీటి శాతం అధికంగా కనబడటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాంకేతిక రంగానికి అధిక ప్రాధాన్యం



ప్రసంగిస్తున్న డాక్టర్ వేణుగోపాల్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం సాంకేతిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. కొత్త కంపెనీల రాకతో ఉపాధి సులభమవుతోందని, నైపుణ్యాలను పెంచుకోవాలని డాక్టర్ తిరివీధి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎర్రకోట సెయింట్‌జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం వ్యక్తిగత వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచాలమ్మకు బంగారు పాదుకల వితరణ

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయం గ్రామానికి చెందిన సోమనాథ్ గౌడు, కావ్య దంపతులు గ్రామ దేవత మంచాలమ్మకు రూ.లక్ష విలువ చేసే బంగారు పాదుకలు అందజేసినట్లు పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు తెలిపారు. అనంతరం దాత దంపతులు మంచాలమ్మను, రాఘవేంద్ర మూల బృందావనాన్ని దర్శించుకున్నారు.

ఘనంగా చర్చి సంఘం వార్షికోత్సవం

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని ఏబీఎం సెంటినీయల్ బాపిస్టు చర్చి 130వ సంఘ వార్షికోత్సవాన్ని పట్టణంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. చర్చి నిర్మించి 130 సంవత్సరాలు కావడంతో ప్రత్యేక కూటమిని ఏర్పాటు చేసుకొని, దైవజనులు ఎస్.విజయ ప్రసాదరెడ్డి క్రీస్తు సందేశం వినిపించారు.

గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ బదిలీ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న సీఐ ఓ.విజయభాస్కర్ బదిలీ అయినట్లు స్థానిక పోలీసులు శుక్రవారం తెలిపారు. ఏసీబీ వింగ్‌కు బదిలీ అయినట్లు చెప్పారు.

వలసల నివారణకే వసతి గృహం

ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బోజరాజు, ఎన్జీవో మీనాకుమారి, నిర్వాహకుడు ఈరన్న స్వామి

మంత్రాలయం, న్యూస్‌టుడే: విద్యార్థుల వలసల నివారణకే సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు భోజరాజు, ఎన్జీవో మీనాకుమారిలు తెలిపారు. మాధవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం వారు వసతి గృహం ప్రారంభించారు. ఉదయం అల్పాహారం, రాత్రి భోజనం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంత్రాలయం మండలానికి ఒకే సీజనల్ హాస్టల్ మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు.

మంచి అలవాట్లతో మధుమేహం దూరం

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి మంచి అలవాట్లు అలవర్చుకుంటే మధుమేహం దరిచేరదని వైద్యాధికారి భాస్కర్ తెలిపారు. లద్దగిరి బీసీ వసతిగృహంలో శుక్రవారం ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవంను నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ఈ వ్యాధి వస్తుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, రోజు నడవటం, శారీరక వ్యాయామం చేయటం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాసయాదవ్, శాంతమ్మ, శారదలు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించాలి

సూచనలు చేస్తున్న అనురాధ, రమాదేవి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఓటరు జాబితాపై బీఎల్వోలకు ఎన్నికల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మంత్రాలయం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనురాధ శుక్రవారం అవగాహన కల్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల బీఎల్వోలు హాజరయ్యారు. 2002 ఓటరు జాబితాను అనుసరించి, 2025వ సంవత్సరం ఓటరు జాబితాను అనుసంధానిస్తూ మ్యాపింగ్ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీసీలో పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటరుగా నమోదు చేయించేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల డీటీ గురురాజరావు, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, రీసర్వే డీటీ సరస్వతమ్మ పాల్గొన్నారు.

నిర్వహణ లేక నిత్యయాతన

◆ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి వాహనదారులకు యమగండంగా మారింది. కొన్ని చోట్ల కాల్వలు, విద్యుత్తు దీపాలు, కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. మరికొన్ని చోట్ల కాల్వలు శిథిలమయ్యాయి. పర్యవేక్షణ కరవైంది. అధికారులు కన్నెత్తి చూడడం లేదు. దాంతో రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

పర్యవేక్షణ కరవై..

ఆదోని-ఎమ్మిగనూరు-మంత్రాలయం-మాధవరం వరకు ఉన్న జాతీయ రహదారి 167కి దాదాపు రూ.224కోట్లకు పైగానే వెచ్చించారు. రహదారి వెంబడి కొన్ని విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయి. ఎమ్మిగనూరు పట్టణంలో టీబీపీ కాలనీ నుంచి ముగతి కూడలి వరకు రహదారికి ఇరువైపులా నీరు వెళ్లేందుకు రంధ్రాలు లేక రోడ్డుపైనే పారుతుంది. అక్టో

జాతీయ రహదారిలో వాహనాలు

బరు నెలలో ఐదు ప్రమాదాల్లో ముగ్గురు మృత్యువాతపడ్డారు. ప్రతి నెలా కనీసం పది నుంచి 15 ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారి పక్కన అక్రమ నిర్మాణాలతో సమస్యలు తలెత్తుతున్నాయి.

కూడళ్లు ప్రమాదాలకు నిలయాలు

ఎమ్మిగనూరు పట్టణంలో అన్నయ్య కూడలి వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఆ దారిలో రెండు నెలల క్రితం ఆటో బోల్తా పడి చిన్నారి గాయపడగా. . చికిత్స పొందుతూ మృతి చెందింది. ఓంశాంతి సర్కిల్‌లో పట్టణం, వెంకటాపురం, సాయినగర్, తిరుమల్‌నగర్, మిలటరీ కాలనీకి చెందిన దాదాపు మూడు వేల మంది ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటోంది. ఆటో ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. అక్కడ పోలీసు పర్యవేక్షణ లేదు.

ఎక్కడెక్కడంటే

★ ముగతి సమీపంలోని ఇటుక బట్టీల వద్ద కల్వర్టు దెబ్బతింది. నీరంతా రోడ్లపై పారుతోంది. ★ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సర్కిల్ నుంచి హెచ్‌పీ గ్యాస్ గోదాం వరకు పిల్ల కాల్వలను ఆక్రమించేశారు. ★ మంత్రాలయంలో మురుగు కాల్వను అసంపూర్తిగానే నిర్మించారు. ★ చిలకలడోణ, కల్లుదేవకుంట గ్రామాల్లో కాల్వలు లేక వర్షం నీరు వీధుల్లో నిలుస్తుంది. ★ చెట్నిహళ్లిలో మురుగు కాల్వను వీధుల్లోని రహదారులకు ఎత్తుగా నిర్మించారు. ★ ఎమ్మిగనూరు పట్టణంలో ఓంశాంతి సర్కిల్, అన్నమయ్య సర్కిల్ వరకు దుకాణాలు రోడ్డుకు ఆనుకొని ఉన్నాయి. ★ పట్టణ సమీపంలోని మార్కెట్ దారిలో రెండేళ్ల కిందట ఇద్దరు చనిపోయారు. అక్రమంగా ఏర్పడిన బంకులతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాపోతున్నారు.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం: మంత్రాలయంలో దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్న తిరుమల రావుకు వేరుసెనగను కొనుగోలు చేసి చరవాణిని వదిలి వెళ్లగా.. గమనించిన హోంగార్డు ఖాజా మహబూబ్ బాధితుడికి అందజేశారు.

సంగాల (సి.బెళగల్) : మండలంలోని సంగాల గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి ఇంటింటా పర్యటించి ఐవీఆర్ఎస్ మన మిత్ర కార్యక్రమంపై ప్రజలను ఆరా తీశారు.

సి.బెళగల్: సి.బెళగల్‌లో శుక్రవారం ఎస్సై వేణుగోపాల్ రాజ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు వాహనాలు తనిఖీ చేపట్టారు. పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమాన విధించి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం: పట్టణంలోని సోమప్ప కూడలిలో తెలంగాణ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ బాధ్యుడు కాశీంవలి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మాధవరం(మంత్రాలయం): మాధవరం కూడలిలో, చెక్ పోస్టు దగ్గర సీఐ రామానుజులు, ఎస్సై శివాంజల్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, రమణ, నాయక్ పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

సమస్యలు తలెత్తకుండా పని చేయాలి

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్‌ఈ ప్రదీప్‌కుమార్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పని చేయాలని ఆ శాఖ కర్నూలు జిల్లా ఎస్‌ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ ఉద్యోగులను కోరారు. స్థానిక విద్యుత్తుభవన్‌లో శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వినియోగదారులు ఎక్కడ లో వోల్టేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని నియంత్రికల సామర్థ్యం పెంచాలన్నారు. గ్రామాల్లో పనిచేసే అధికారులు ఎప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా, నియంత్రికల పనితీరు తదితర అంశాలపై దృష్టి సారించాలని కోరారు.

న్యాయ సహాయానికి 15100కు ఫోన్ చేయండి

కర్నూలు గాయత్రీఎస్టేట్: కల్లూరు మండలం చెట్లమల్లాపురం బస్సు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు, క్షతగాత్రులతో శుక్రవారం స్థానిక న్యాయ సేవాసదన్ నుంచి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఉచిత న్యాయ సహాయం, నష్టపరిహారం, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఉచిత న్యాయసహాయం కావాలంటే 15100 నంబరును సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ: 85000 05408, పీర్ల కల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: బళ్లారి చౌరస్తా నుంచి వై.జంక్షన్‌కు వెళ్లే రహదారిలో మట్టి పేరుకుపోయింది. వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము రేగుతుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. - అభిషేక్, స్థానికుడు

?: శ్రీనగర్ కాలనీలో కుళాయిల ద్వారా తాగునీరు సరిగా సరఫరా చేయడం లేదు. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు

✔: ఆయా సమస్యలను పరిశీలించి సిబ్బందితో పరిష్కరింపజేస్తాం. - నగరపాలక అధికారులు

విద్యార్థులను వసతిగృహాల్లో చేర్పించేందుకు చర్యలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లు ఉండకూడదని, పిల్లల్ని వలసలకు తీసుకెళ్లే తల్లిదండ్రులతో మాట్లాడాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 76 సీజనల్ వసతిగృహాలను ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైతే విద్యార్థులను ఇతర వసతిగృహాల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో 8 నుంచి పది తరగతుల విద్యార్థులకు విద్యతోపాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించేలా ఉపాధ్యాయులకు సూచించాలని అధికారులకు స్పష్టం చేశారు. దేవనకొండ పాఠశాలలో పెచ్చులూడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ శిథిలమైన భవనాల్లో తరగతులను నిర్వహించవద్దని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కడా తక్కువగా ఉండకూడదన్నారు. సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, డిప్యూటీ డీఈవోలు రాజేంద్రప్రసాద్, వెంకట రమణారెడ్డి, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కాల్వబుగ్గ ఆలయ దుకాణాలకు వేలం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని కాల్వబుగ్గ ఆలయానికి చెందిన పలు దుకాణాలకు వేలం నిర్వహించగా.. రూ.18.91 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈవో మద్దిలేటి శుక్రవారం తెలిపారు. దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. గతేడాది కంటే రూ.7.28 వేలు అధిక ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కాటినేని నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ పక్కదారి.. లక్ష్యం నీరుగారి

అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది ఇష్టారాజ్యం

పరిశీలన

ఈ చిత్రం శరీన్‌నగర్‌లోని మూడో అంగన్‌వాడీ కేంద్రం. మధ్యాహ్నం 2.30 గంటలకే కేంద్రం పిల్లలు లేకుండా ఇలా ఖాళీగా దర్శనమిస్తోంది. పిల్లలు ఎందుకు లేరని అక్కడి సిబ్బందిని అడగ్గా బాలల దినోత్సవం సంర్భంగా త్వరగా ఇంటికి పంపినట్లు సమాధానమిచ్చారు. అయితే కేంద్రం 4 లోపే మూత పడుతోందని స్థానికులు చెబుతున్నారు.

■ ఈ కేంద్రం నుంచి ఇటీవల కాలంలో ఓ బాలింత కందిపప్పు తీసుకుని ఇంటికి వెళ్లింది. అయితే అవి పురుగులు పట్టడంతో నేరుగా తీసుకొచ్చి ఇక్కడి సిబ్బందికి ఇచ్చి వెనుదిరిగింది. అర లీటరు నూనె ఇవ్వాల్సి ఉండగా అరకొరగా ఇచ్చారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

■ ఇదే కేంద్రంలో ఓ గర్భిణి నెల కిందట గుడ్లు తీసుకెళ్లింది. ఇంటికి వెళ్లిన తర్వాత గుడ్లను పరిశీలిస్తే దుర్వాసన వస్తుండటంతో వాటిని పారవేశారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగు పరిచేందుకు గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. పిల్లలను సైతం కేంద్రంలో ఉంచి వారికి భోజనం అందించడంతో పాటు పాఠాలు చెప్పాలి. అయితే కల్లూరు పట్టణ, గ్రామీణ పరిధిలో చాలా కేంద్రాల్లో ఆ ఊసే కనబడటం లేదు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదనే ఆరోపణలున్నాయి. అరకొరగా బియ్యం, కందిపప్పు, నూనె, ఖర్జూరం, అటుకులు, రాగిపిండి, చిక్కీలు ఇస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇరుకు గదుల్లో పిల్లలు ఉండలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చాలా చోట్ల సాయంత్రం 4 గంటల లోపే అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడుతున్నాయి.

ఇది కర్నూలు నగరం నిర్మల్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం. ఇక్కడ 3-6 ఏళ్లలోపు పిల్లలు 22 మంది ఉండగా.. 20 మంది హాజరయ్యారని కేంద్రం సిబ్బంది చెబుతున్నారు. తీరా.. కేంద్రంలో మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఐదుగురు చిన్నారులు మాత్రమే ఉన్నారు.

నెలలో నాలుగుసార్లు తిరగాల్సింది..

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని ఒక్కసారిగా కాకుండా విడతలుగా ఇస్తున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. నెలలో గర్భిణులు, బాలింతలను నాలుగైదు సార్లు తిరగాల్సిన పరిస్థితి. కొన్ని కేంద్రాల్లో యాప్ సరిగా పనిచేయడం లేదంటూ నాలుగో వారం వరకు సరకులు పంపిణీ చేయడం లేదు.

కొందరికి పెట్టి.. అందరి పేర్లు రాసుకొని..

కర్నూలు ప్రాజెక్టు పరిధిలో 272 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. 6,609 మంది పిల్లలున్నారు. ఒక్కో కేంద్రంలో 15 నుంచి 25, కొన్ని కేంద్రాల్లో 35, 40 మంది వరకు పిల్లలు ఉంటారు. 90 శాతానికి పైగా పిల్లల హాజరైనట్లు భోగస్ హాజరు రాసుకుంటున్నారు. తీరా కేంద్రంలో పది మంది కూడా కనిపించడం లేదు. పేర్లు అందరివీ రాసుకుని కొందరికే పెట్టి మిగిలినది పక్కదారి పట్టిస్తున్నారు.

☛ గర్భిణులకు అందించే పోషకాహారంలో కోత పెడుతున్నారు. చాలా మందికి సరకులు అయిపోయాయని చెప్పి వెనక్కి పంపేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు నెలలో ఒకసారి కూడా కేంద్రాలవైపు తొంగి చూడటం లేదు. ఐసీడీఎస్ అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారు.

రైతుల అభివృద్ధిలో సహకార సంఘాలదే ముఖ్య భూమిక

సహకార వారోత్సవాల జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీసీవో వెంకటకృష్ణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో రైతుల సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాలు ముఖ్య భూమిక పోషించాలని జిల్లా సహకార అధికారి జి.వెంకట కృష్ణ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం ఆవరణలో డీసీవో సహకార పతాకాన్ని ఆవిష్కరించి సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలను నిర్వహిస్తూ అన్ని వర్గాలకు సహకార వ్యవస్థ ప్రాధాన్యాన్ని తెలియపరచాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్ కుమార్, నాగిరెడ్డి, ఏజీఎం శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి చెన్నమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్గబిలం.. పొంచి ఉంది ప్రమాదం

సప్తగిరి నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో మార్గబిలం ప్రమాదకరంగా మారింది. నిత్యం ప్రజలు రాకపోకలు సాగే ప్రాంతం కావడంతో రద్దీగా ఉంటుంది. మార్గబిలంపై మూత లేదు. వాహనదారులు గమనించుకోకుంటే ప్రమాదం బారిన పడే అవకాశముంది. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

మూలకు చేరిన స్వచ్ఛ లక్ష్యం

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్- స్వచ్ఛ కర్నూలు కార్యక్రమంలో భాగంగా స్థానిక రాజవిహార్ కూడలి సమీపంలో బస్టాప్ వద్ద కర్నూలు నగరపాలక సంస్థ ఈ-టాయిలెట్లను ఏర్పాటు చేసింది. నీటి సదుపాయం లేకపోవడం, నిర్వహణ కొరవడటంతో అవి మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసి మూలన పడేయడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

హమ్మయ్య.. గండం తప్పింది

కర్నూలులోని కల్లూరు చెన్నమ్మ కూడలి వద్ద 44వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. రాజస్థాన్‌కు చెందిన లారీ కారును ఢీ కొంది. అదృష్టవశాత్తు కారులో ఉన్న డాక్టర్ సృజనతో సహా ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. - న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

పేరుకే ప్రథమ చికిత్స పెట్టెలు

ఇటీవల బస్సుల ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు తాత్కాలిక వైద్యం అందించేందుకు బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు ఉంటాయి. అందులో ప్రథమ చికిత్స కోసం స్పిరిట్, గాయాన్ని శుభ్రపరిచే పౌడర్, ఆయింట్‌మెంట్ అందుబాటులో ఉంచాలి. అయితే వాటిని తెరిచి చూస్తే.. అందులో ఏమీ ఉండవు. ఖాళీ బాక్సులే కనిపిస్తాయి. కర్నూలు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, సెమీలగ్జరీ, పల్లె వెలుగు బస్సుల్లో ఉండే ప్రథమ చికిత్స పెట్టెలన్నీ అలంకారప్రాయంగా ఉన్నాయి. - న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి

భాష్యం పాఠశాలలో చాచా నెహ్రూ వేషధారణలో చిన్నారులు

హరిజన్స్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి చిన్నారులు, ఉపాధ్యాయుల నివాళి

కర్నూలు విద్య, వైద్యాలయం: నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నగరంలోని బీసీ, ఎస్సీ, వెల్ఫేర్ వసతి గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి మాట్లాడుతూ.. జవహర్ లాల్ నెహ్రూకు చెందిన బాల్యం, విద్యాభ్యాసం, దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విజయ, డీసీపీవో శారద, లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నేరవిభాగం: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఏపీఎస్పీ రెండో పటాలంలోని సాయుధ పోలీసు విద్యానికేతన్ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు దళాధిపతి నాగేంద్రరావు నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రవర్తన ఇంట్లో, బయట ఏ విధంగా ఉండాలో దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎస్ఎం బాషా, రవికిరణ్, వెంకటశివుడు, సుధాకర్‌రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఏపీఎస్పీ అదనపు దళాధిపతి నాగేంద్రరావు

గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జేసీ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ భవనంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఇన్‌ఛార్జి సెక్రటరీ పెద్దక్క ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. గ్రంథాలయంలో లభించిన పుస్తకాలను చదువుకొని పలువురు మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. గ్రంథాలయ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రంథాలయ కార్యాలయం నుంచి తెలుగుతల్లి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. సహాయ గ్రంథాలయ అధికారి గోవిందరెడ్డి, ప్రముఖులు కేవీ సుబ్బారెడ్డి, గంగాధరరెడ్డి, చంద్రశేఖర్ కల్కూర పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

నీటి వనరుల్లో ఆక్రమణలు ఉండకూడదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నీటి వనరుల్లో ఆక్రమణలు ఉండరాదని జేసీ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో నీటి వనరులు, చెరువుల ఆక్రమణలకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలు ఏవైనా ఆక్రమణలకు గురైతే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఇరిగేషన్ అధికారులు, డీపీవో భాస్కర్, కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు తహసీల్దార్లు రవికుమార్, వెంకట రమేష్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన సదస్సు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని కేవీఆర్ కళాశాలలో శుక్రవారం శక్తిబృందం సభ్యులు హెడ్ కానిస్టేబుళ్లు మహబూబ్ ఖాన్, మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు ఆర్‌కే నాయక్, చిన్నరాజులు శక్తి యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆపద సమయంలో శక్తి యాప్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించి, డౌన్‌లోడు చేసుకోవాలని సూచించారు. సమాజంలో జరిగే నేరాల తీరును వివరించి అప్రమత్తం చేశారు. శక్తి వాట్సప్ నెంబరు-7993485111, డయల్-112, ఛైల్డ్ హెల్ప్‌లైన్-1098, ఉమెన్ హెల్ప్‌లైన్-181, సైబర్ క్రైం-1930 సేవల గురించి తెలియజేశారు. బచ్‌పన్ బచావో ఆందోళన్ కమిటీ జిల్లా కో ఆర్డినేటర్లు మౌనిక, రామాంజనేయులు, మునిస్వామి కళాశాల ప్రిన్సిపల్ లాలప్ప, వైస్ ప్రిన్సిపల్ ప్రభుచరణ్‌లు పాల్గొన్నారు.

పత్తి ఓబులయ్యకు జీవితకాల సాఫల్య పురస్కారం

పురస్కారం అందుకుంటున్న పత్తి ఓబులయ్య

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కర్నూలు టీజీవీ కళాక్షేత్రానికి మూడుసార్లు చోటు కల్పించడంలో కృషి చేసిన పత్తి ఓబులయ్యకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఛైర్మన్ వెంకటాచారి, నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు శుక్రవారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఆయన్ను సన్మానించి పురస్కారం అందజేశారు.

అనుమతి లేని భవనాలు క్రమబద్ధీకరించుకోవాలి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వం బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల ద్వారా అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పిస్తుందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహించి, అనంతరం ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ, అనుమతి లేని నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. డిప్యూటీ సిటీ ప్లానర్ వైవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

మరో మూడు నెలల గడువు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకోకుండా నిర్మాణాలు చేపట్టిన వారికి ఎల్ఆర్ఎస్-బీపీఎస్ స్కీమ్‌కు మరో మూడు నెలల గడువు పొడిగించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కర్నూలులో విలేకర్లతో మాట్లాడారు. కుడా పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అప్రూవల్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు ఈ నెల 15-23 వరకు స్థానిక నెహ్రూనగరులోని మందిరంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కన్వీనర్ మాకా అశోక్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 9 రోజులపాటు ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. చివరి రోజు వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, భజన మండలి కన్వీనర్ సందీప్‌కుమార్, డా.అనిల్‌కుమార్, మహిళా సేవాదళ్ సరోజ, డా.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కార్తిక దీపోత్సవం

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకుని స్థానిక వెంకటరమణ కాలనీ పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు వివిధ రకాల దేవతా మూర్తుల ఆకృతిలో దీపోత్సవం నిర్వహించారు.

కుస్తీ పట్టి.. పతకాలు కొల్లగొట్టి

☛ జూడోలో సత్తా చాటుతున్న క్రీడాకారిణులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఆత్మ రక్షణ కళలో ఆ విద్యార్థినులు అద్భుతంగా రాణిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని సాధన చేసి జూడోలో నైపుణ్యం సాధించారు. ఇంజినీరింగ్ కళాశాలల కుస్తీ పోటీల్లో పతకాలు సాధించి.. దక్షిణ మండలం పోటీల్లో జేఎన్‌టీయూ విద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించారు. జాతీయ స్థాయిలో మరిన్ని వేదికలపై ప్రతిభ చాటేందుకు సన్నద్ధమవుతున్నారు.

సిందూర జయకేతనం

నగర శివారులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో జయరాజ్ సిందూర రాణి ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు జయరాజ్, సలోమి. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి. స్వగ్రామం అనంతపురం జిల్లా హిందూపురం. 2015 నుంచి జూడోలో ప్రావీణ్యం పొందారు. 2018 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరపున ప్రాతినిధ్యం వహించారు. 2019లో హర్యానాలో జరిగిన రీజినల్ పోటీల్లో పాఠశాల తరపున ప్రాతినిధ్యం వహించి.. ఉత్తమ ప్రతిభ చాటారు. 2025 అక్టోబర్ 5న తిరుపతిలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో అనంతపురం జేఎన్‌టీయూ తరపున పాల్గొని మొదటి స్థానం సాధించారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని తేజ్ విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో మూడో స్థానంతో సత్తా చాటారు.

క్యాడెట్ విభాగంలో రామబాణం

కర్నూలులోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో రాములమ్మ బీటెక్ మూడో ఏడాది చదువుతున్నారు. తల్లిదండ్రులు ఎల్లమ్మ, స్వాములు. వీరి వృత్తి వ్యవసాయం. స్వగ్రామం గోకులపాడు. 2016 నుంచి జూడోలో శిక్షణ పొందుతున్నారు. 2022 అక్టోబర్‌లో కాకినాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 రాష్ట్రస్థాయి-70 కేజీల విభాగంలో క్యాడెట్ విభాగంలో స్వర్ణం అందుకున్నారు. ఇదే విభాగంలో 2023 జనవరిలో భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది అక్టోబర్ 5న తిరుపతిలో జరిగిన జేఎన్‌టీయూ అంతర్ కళాశాలల పోటీల్లో 78 కేజీల విభాగం ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. ఈ నెలలో భోపాల్‌లో జరిగిన పోటీల్లో ఈమె జేఎన్‌టీయూ తరపున ప్రాతినిధ్యం వహించారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: తుంగభద్ర డ్యాం నుంచి ఎల్ఎల్‌సీ కాలువకు రాబోయే జనవరి నెలాఖరు వరకు నీటిని విడుదల చేయించి, మిర్చి రైతులను ఆదుకోవాలని హాలహర్వి మండలం నిట్రవటి గ్రామరైతులు శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య సేవలను పటిష్ఠం చేసేందుకు ప్లాస్టిక్ చెత్తబుట్టలను శుక్రవారం పాత బస్టాండ్ సమీపంలో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అందజేశారు. 3,205 చెత్తబుట్టలను అందించినట్లు తెలిపారు.

కర్నూలు క్రీడలు: చిన్నారులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని గోవర్ధన్‌గిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంబులన్న అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు.

కర్నూలు నేరవిభాగం: కర్నూలు మండలం బి.తాండ్రపాడు మంగళగిరి కాలనీకి చెందిన నాయకల్లు సుంకన్న(72) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖలో లీడింగ్ ఫైర్‌మెన్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ నెల 13న ఈయన తన కొత్త ఇంటికి కిటికీలు కొనుగోలు చేసేందుకు వడ్రంగి పని చేసే మహేశ్వరాచారితో కలిసి ద్విచక్ర వాహనంపై కర్నూలుకు బయలుదేరారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనగా.. సుంకన్న తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మహేశ్వరాచారి ఫిర్యాదు మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ: ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని నియోజకవర్గ ఆర్వో, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ సూచించారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నిర్వహించిన వీసీకి ఆర్వో, అసిస్టెంట్ ఆర్వో, బీఎల్వోలు హాజరయ్యారు.

కర్నూలు సచివాలయం: ఓర్వకల్లు మండలం కేతవరం లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నాన్ అఫీషియల్ పర్సన్ ఇంఛార్జ్ కమిటీ పదవీ కాలం పొడిగిస్తూ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11 నుంచి 23 వరకు లేదా ఆ సొసైటీకి ఎన్నికలు నిర్వహించే వరకు ఈ పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ కొనసాగుతుందని అందులో పేర్కొన్నారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: అత్యవసర విభాగానికి వచ్చిన రోగులకు వైద్యసేవలు అందించి, అవసరమైతే అడ్మిట్ చేయాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర విభాగాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

St.JOSEPH'S B.Ed COLLEGE
Opp. Children's Park, Kurnool- 518001
Contact No: 96181 76110, 63034 10793

Notification for categories "A" (Spot Admissions) and "B" (Management) seats for the year 2025-2027. Applications are invited from eligible candidates who have passed with 50% marks in qualifying degree examinations (BA, BCOM, BSC) (40% for the reserved categories) i.e, (BC, SC&ST). All the eligible candidates can apply on or before 15.11.2025 in the college with all original certificates.

Vacancy Position: Spot - 22+5(EWS)
Management - 12.

CORRESPONDENT

SUMOURYA COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E. and Affiliated to Rayalaseema University Kurnool) Edcet Code - SCTK
B.Thandrapadu, Nannur Tollgate, Kurnool, Andhra Pradesh. Pincode-518007
email: sabbusuri@gmail.com

Admission Notification for B.Ed. "A" & "B" Category seats

Applications are invited from Eligible Candidates for Management Quota(Cat-B) and Cat-A Left over seats (Spot Admissions) for the Academic year 2025-2026.

Category A SEATS 75	Total Vacancies
Category B seats 25	98+10(E.W.S)

Candidates should apply along with relevant certificates and copies of certificates should be submitted in the college office on any working day or online through the college website/post/mail on or before 15.11.2025 for the selection of Candidates.

Note: Preference will be given to A.P State Candidates and left over seats will be allotted to the Candidates from other states.

CELL: 7093016592 Secretary & Correspondent

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	మామిడాలపాడు	కర్నూలు	2200 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ 01.12.2025 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది : 15.11.2025
ప్రదేశం : తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్, తిరుపతి సర్కిల్

(c) eenadu

ఈనాడు నంద్యాల

అక్రమార్కుల గుప్పిట ఇసుక కుప్పలు

నంద్యాల స్టాక్ పాయింట్‌లో అరకొరగా ఉన్న ఇసుక

జిల్లాలో ఇసుక నిల్వలు అక్రమార్కుల గుప్పిట ఉన్నాయి. నియోజకవర్గానికి ఒక నిల్వ కేంద్రాన్ని (స్టాక్ పాయింట్) ఏర్పాటు చేశారు. టన్ను ఇసుక రూ.770కి విక్రయించాలని ప్రభుత్వం నిర్దేశించింది. నిబంధనల ప్రకారం నియోజకవర్గ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దే కొనుగోలు చేయాలి. కొన్ని కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. - న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఇక్కడ చెప్పిందే ధర

- నంద్యాల, ఆళ్లగడ్డలో రూ.950 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు పట్టణాల్లో పదుల సంఖ్యలో డిపోలు వెలిశాయి. నేరుగా వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పెన్నా నది నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. స్టాక్ పాయింట్ డిపో హోల్డర్ అనధికారికంగా ఏర్పాటు చేసిన వ్యక్తుల ద్వారా ఇసుక విక్రయాలు సాగుతున్నాయి.
- నంద్యాల, ఆళ్లగడ్డ ఇసుక నిల్వ కేంద్రాల్లో కొన్ని నెలలుగా ఇసుక నిల్వలు కనిపించడం లేదు. ఇక్కడ దస్త్రాల నిర్వహణ సరిగా లేదు. దీంతో ఈ రెండు కేంద్రాల రెన్యువల్‌పై ఉన్నతాధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు.

వారి కనుసన్నల్లోనే

- నంద్యాల స్టాక్ యార్డును ఒక నాయకుడు పరోక్షంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం టెండర్లు నిర్వహించినప్పుడు తొలుత ఓ గుత్తేదారుడు ఈ డిపోను దక్కించుకున్నారు. తర్వాత ఆయన ఓ నాయకుని కనుసన్నల్లో కొంతకాలం పనిచేశారు. 'లెక్క'ల్లో తేడా రావడంతో మరో నాయకుడికి అప్పగించారు. తొలుత టన్ను రూ.770 ఉండగా.. తరువాత రూ.850కు.. కొన్ని నెలల కిందట రూ.950కు పెంచారు.
- ఆళ్లగడ్డలో ఇద్దరు ప్రభావితం చేస్తున్నారు. డిపో ఒకరి పేరుతో ఉండగా.. ఒక నాయకుని కనుసన్నల్లో నడుస్తోంది. విక్రయాలు మాత్రం ఇద్దరు దళారులు చేస్తున్నారు. ఇక్కడ కూడా ఇసుక ధర ఇప్పటికే మూడు సార్లు పెంచారు.

దళారులదే హవా

నంద్యాల, ఆళ్లగడ్డ స్టాక్ యార్డు డిపో హోల్డర్లు నామమాత్రంగా మారారు. ఈ రెండు పట్టణాల్లో డిపోల నుంచి కాకుండా ఇసుకను 'దళారుల' నుంచే వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. నంద్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు 20 వరకు ఉన్నాయి. అనధికార ఇసుక డిపోల వద్ద ఎక్కడా బిల్లులు ఇవ్వడం లేదు.

లారీ ఇరుక్కుంది.. దారి ఇవ్వనంది

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె తండా నుంచి అహోబిలం వెళ్లే రహదారిలో ఇటీవల లారీ ఇరుక్కుంది. ఇసుక లోడుతో అహోబిలం వైపు వెళ్తున్న లారీ రహదారి అంచుకు వెళ్లడంతో టైరు మట్టిలో కూరుకుపోయింది. బయటకు తీసేందుకు వీలుపడకపోవడంతో డ్రైవర్ అలాగే వదిలేశాడు. దీంతో లారీ రహదారికి అడ్డుగా మారింది. ఒక వరుస రహదారి కావడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. - న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

గంపగుడ్డుగా దోపిడీ

- నెలకు రూ.16.35 కోట్ల ఖర్చు
- పోషకాహార సరఫరా లోపభూయిష్టం

అమ్మను రక్తహీనత ఇబ్బంది పెడుతోంది.. చిన్నారులు పోషకలేమితో బక్కచిక్కిపోతున్నారు.. దీని నివారణకు జిల్లాకు నెలకు రూ.16.35 కోట్ల విలువైన పోషకాహారం సరఫరా చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సరిగా అందడం లేదు. గుత్తేదారు 'గుడ్డు' తేలేస్తున్నారు.. కందిపప్పు పుచ్చిపోతోంది.. భోజనం 'రుచి' తప్పుతున్నట్లు 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ



- బాలింతలకు, గర్భిణులకు, ఆరు నెలల నుంచి మూడేళ్ల చిన్నారులకు, మూడు నుంచి ఆరేళ్ల పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు 25 గుడ్లు ఇవ్వాలి. ఉమ్మడి జిల్లాలో నెలకు 76 నుంచి 78 లక్షల గుడ్లు అందిస్తున్నట్లు లెక్కలు రాసుకొంటున్నారు.
- నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ నిర్ధారించిన గుడ్డు ధర ప్రకారం గుత్తేదారులు అందించాల్సి ఉంది. నెక్ ప్రకారం శుక్రవారం ఒక గుడ్డు ధర రూ.5.90 పైసలు ఉంది. ఒక ట్రే(30 గుడ్లు) బరువు 1500 గ్రాములు ఉండాలి. బయటి మార్కెట్‌లో గుడ్డు 60 నుంచి 65 గ్రా. ఉండగా, అంగన్‌వాడీ కేంద్రాల గుడ్డు మాత్రం 40 నుంచి 45 గ్రాములకే పరిమితమైంది.
- గుడ్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు వీటిపై రంగులు వేయాలి. ఎక్కడా ఇది అమలు కావడం లేదు.

'కిట్ల'కు కటకట

- బాలింతలు, గర్భిణులకు ప్రతి నెలా బాల సంజీవని కిట్లు ఇవ్వాలి. ఇందులో కిలో అటుకులు, రాగిపిండి, 250 గ్రాముల ఖర్జూరాలు, చిక్కీలు, బెల్లం ఉండాలి. మూడు కిలోల బియ్యం, కిలో కంది బేడలు, అర కిలో నూనెతో(రూ.300), 25 గుడ్లు(రూ.150), 5 లీటర్ల పాలు(రూ.250) కలిపి టేక్ హోమ్ రేషన్ కింద ఇస్తారు.

పరిశీలన

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో బాలింతలు, గర్భిణులు కలిపి 70,766 మంది వరకు ఉన్నారు. ప్రతి ఒక్కరికీ నెలనెలా రూ.975 విలువైన పోషకాహారాన్ని అందించాలి. 30 శాతం మందికి చేరడం లేదని 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది. కొందరికి ఆలస్యంగా ఇస్తున్నారు.. ఇచ్చిన వాటిలో నాణ్యత ఉండటం లేదు. 'కంది'పప్పు నాసిరకంగా ఉంది.

రూ.కోట్లు వెచ్చిస్తున్నారు

- 6 నెలల నుంచి మూడేళ్ల మధ్యనున్న పిల్లలకు నెలకు 2.5 లీటర్ల పాలు, 25 గుడ్లు, 2.5 కిలోల బాలామృతాన్ని పోషకాహారంగా ఇస్తారు. ఒక్కో పిల్లవాడికి రూ.500 విలువ చేసే వీటిని ఇంటికే ఇస్తారు.
- కేంద్రంలో చదువుకునే పిల్లలకు 75 గ్రా. బియ్యం, 15 గ్రా. కంది బేడలు, 5 గ్రా. నూనె, ఒక గుడ్డుతో కూడిన భోజనాన్ని అందిస్తారు. వీరికి నెలకు రూ.300 వరకు విలువైన ఆహారాన్ని అందిస్తుంటారు.
- ప్రతి నెలా గర్భిణులు, బాలింతలకు రూ.7 కోట్లు, చిన్నారులకు రూ.9.35 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

నయనానందకరం.. నయనాలప్ప క్షేత్రం

చుట్టూ కొండలు, పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో కొలిచినవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతోంది నయనాలప్ప క్షేత్రం. సంజామల మండలంలోని నొస్సం, ఆకుమల్ల గ్రామాల మధ్య కొలువైన ఈ వైద్య క్షేత్రం అశేష భక్తజన సందర్శనతో విశేష పూజలు అందుకుంటోంది. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, సంజామల

ఈనెల 17న తిరునాల

ఏటా కార్తిక మాసం చివరి సోమవారం తిరునాల వేడుకలు వైభవంగా జరుగుతాయి. భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేస్తారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను నిర్వహిస్తారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు కడప, అనంతపురం, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఈనెల 17న కార్తిక సోమవారం కావడంతో తిరునాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. పూర్వం నాటి విభూది పండ్లు, ఆలయ ప్రాంగణంలోని వేపచెట్టు ఆకులు తియ్యగా ఉండటం ఇక్కడ ప్రత్యేకం.

పంట నష్టం బీమా అందక కష్టం

- ఏడు లక్షల మంది దూరం

"ఆళ్లగడ్డ మండలం పడకండ్ల సమీపంలో ఐదెకరాల్లో మొక్కజొన్న వేశా. పంట చేతికి వచ్చినప్పటికీ తుపాను వల్ల కోయలేదు. కంకులు నీటిలో మునగడంతో మొలకలు వచ్చి దెబ్బతిన్నాయి. యంత్రంతో కోసినా ఫలితం లేకపోవడంతో కూలీలతో అదనపు ఖర్చు వెచ్చించి కోత కోయించా. ఎకరాకు రూ.32 వేల పెట్టుబడి అయితే రూ.15 వేల వరకు నష్టం వస్తోంది. నా పంటకు వ్యవసాయ సిబ్బంది ఈ-క్రాప్ కూడా చేయలేదు. బ్యాంకులో బంగారం పెట్టి రుణం తీసుకొచ్చి పంటకు ఖర్చు చేసినట్లు" దొర్నిపాడు మండలం అర్జునాపురం రైతు లింగమయ్య చెప్పారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఒక హెక్టారు ఉల్లికి రూ.225, వరి (రూ.200), మొక్కజొన్న (రూ.165), కంది పంటకు రూ.110 ప్రీమియం చెల్లించి పంట నష్టపోయిన వారు రూ.50 వేల- రూ.లక్ష బీమా పరిహారం పొందే అవకాశం ఉంది. రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో పంటల బీమా చేసుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని అధికారులు, బ్యాంకర్లు అవగాహన కల్పించకపోవడం అలసత్వం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. - న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల వ్యవసాయం

	సాగు (హెక్టార్లలో)	రైతులు (లక్షల్లో)	బీమా చేసుకుంది
నంద్యాల	2,35,941	3.25	5,535
కర్నూలు	3,83,075	4.20	34,847

- ఉమ్మడి జిల్లాలో 7.45 లక్షల మంది వివిధ రకాల పంటలు సాగు చేశారు. కర్నూలు జిల్లాలో 18,184.88 హెక్టార్ల పత్తి, వేరుసెనగ పంటలకు 13,152 మంది వాతావరణ ఆధారిత పంటల బీమా, 30,974.71 హెక్టార్లకు సంబంధించి 21,695 మంది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించారు.

చెల్లించింది తక్కువ మందే

- నంద్యాల జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా కింద 4,392 మంది, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద 1,143 మందే ప్రీమియం చెల్లించడం గమనార్హం.
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏడు లక్షల మందికి పైగా అన్నదాతలు పంటల బీమాకు దూరమయ్యారు.

40,717 హెక్టార్లలో...

- 2025 ఖరీఫ్ సీజన్‌లో గత జులైలో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో అధిక వర్షాలు కురిశాయి. దీనికితోడు మొంథా తుపాను ప్రభావంతో ప్రధాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.
- కర్నూలు జిల్లాలో.. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వ్యవసాయ పంటలు 396.732 హెక్టార్లు, ఉద్యాన పంటల్లో ఉల్లి, మిరప 24,922.963 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించిన రైతులు రూ.78 కోట్ల వరకు నష్టపోయారు.
- నంద్యాల జిల్లాలో.. ఆగస్టులో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆత్మకూరు, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, పాములపాడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన అధిక వర్షాలు, ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో మొత్తం 15,398.39 హెక్టార్లలో పంటనష్టం జరిగింది. ఉమ్మడి జిల్లాలో గత ఖరీఫ్ సీజన్‌లో, ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో 40,717 హెక్టార్లలో పంటనష్టం జరిగింది.

విజయాల దండుయాత్ర

తుగ్గలి, న్యూస్‌టుడే : జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన తుగ్గలి మండలం చెన్నంపల్లికి చెందిన కుర్రోడు దండు వెంకటేశ్ ప్రతిభ ఎల్లలు దాటింది. దక్షిణ జపాన్‌లో డిసెంబరు 7 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మెన్జన్ పెంటాథ్లాన్ (ఈత, ఫెన్సింగ్, గుర్రపుస్వారీ, పిస్టోల్ షూటింగ్, పరుగు) పోటీల్లో భారత్ తరఫున ఆడేందుకు వెంకటేశ్ ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి ఇతనికి ఆటలంటే మక్కువ. వైఎస్సార్ కడప జిల్లాలోని క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారు. తర్వాత యానాంలోని కేంద్ర ప్రభుత్వ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)లో ఉన్నత పాఠశాల విద్య నుంచి డిగ్రీ వరకు చదివారు. ఆ సమయంలోనే ఈత పోటీల్లో రాష్ట్రస్థాయిలో పదుల సంఖ్యలో పతకాలు, జాతీయ స్థాయిలో తొమ్మిది బంగారు పతకాలు సాధించారు. అక్టోబరు 4 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయ స్థాయి మెన్జన్ పెంటాథ్లాన్ పోటీల్లో రజత పతకం సాధించారు. ఇతని అన్న మల్లికేశ్ కూలి పనులు చేస్తూ.. వచ్చిన సంపాదనతో తమ్ముడిని పోటీలకు పంపిస్తుండటం విశేషం.

ఫలితాల వృద్ధికి సంకల్ప్ సిద్ధి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ 'సంకల్ప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2026 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే సిలబస్ పూర్తిచేసిన అధ్యాపకులు సంకల్ప్ కార్యక్రమం కింద ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అన్ని కళాశాలల్లో వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు.

ఏడాది	నంద్యాల	కర్నూలు
ప్రథమ	3,438	5,269
ద్వితీయ	2,621	3,516

వంద రోజుల ప్రణాళిక

- నిత్యం సాయంత్రం కళాశాల సమయం ముగిసిన తర్వాత గంట సమయం కేటాయిస్తారు. ఈ సమయంలో రోజూ ఒక అంశంపై చర్చించడంతో పాటు స్లిప్‌టెస్టులు పెడుతున్నారు. ఇందులో అరగంట చదువుకోవాలి. తర్వాత అరగంట పరీక్ష రాయాల్సి ఉంటుంది.
- రోజువారీ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ముఖ్యంగా సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్‌కు సూచించారు.
- అదేవిధంగా కస్తూర్బా విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఏడాది ప్రతి కేజీబీవీ షైనింగ్ స్టార్ పురస్కారం అందుకోవాలన్న లక్ష్యంతో వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నారు. చదువులో చురుగ్గా ఉన్న విద్యార్థినులు తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను సీ, డీ గ్రేడ్ విద్యార్థినులకు నేర్పించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు.

మాగాణమ్మకు పూల విరిబోణి

చుట్టూ పచ్చని కొండలు.. మధ్యలో రంగురంగుల పూల తోటలు.. డోన్ మండలం ధర్మవరం, గోసానిపల్లె, కన్నపకుంట గ్రామాల పొలిమేరలో అడుగు పెట్టగానే కనిపించే ఆహ్లాదకరమైన ప్రాంతం.. వెయ్యి ఎకరాల్లో బంతి, చేమంతి, కనకాంబరాలు, లిల్లీపూల తోటలు ఉన్నాయి. వీరంతా చిన్నసన్నకారు రైతులే. 600 మంది వరకు 25 సెంట్ల నుంచి ఎకరంలో సాగు చేస్తున్నారు. ఒక సీజన్‌కు ఎకరాకు ఆరు టన్నుల దిగుబడి వస్తోంది. వీరంతా సమీపంలోని డోన్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. నిత్యం 300 నుంచి 400 మంది వరకు తోటల్లో పని చేస్తుంటారు. వీరంతా ఉదయం మూడు నుంచి నాలుగు గంటలు పని చేస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.300 వరకు చెల్లిస్తున్నారు. ఈ మూడు గ్రామాల్లో ఏటా రూ.50 కోట్ల వరకు వ్యాపారం సాగుతున్నట్లు అంచనా. "1.5 ఎకరాల్లో బంతి, చేమంతి, కనకాంబరాలు సాగు చేశా.. ప్రస్తుతం 4 కిలోల వరకు దిగుబడి వస్తోంది. ధర బాగా ఉండటంతో కూలీ ఖర్చులు పోనూ నిత్యం రూ.2 వేల వరకు మిగులుతోందని" రైతు అయ్యపురెడ్డి తెలిపారు. - న్యూస్‌టుడే, డోన్

పుణ్య దీపం ధన్య రూపం

శ్రీశైల మహాక్షేత్రం కోటి దీపాలతో కాంతులీనింది. శుక్రవారం నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలొచ్చారు. గంగాధర మండపం వద్ద 45 అడుగుల ఎత్తుతో నిర్మించిన కైలాసం సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సెట్టింగ్ వేదికపై భ్రమరాంబ, మల్లికార్జునస్వామి వార్ల ఉత్సవమూర్తులను నేత్రశోభితంగా ముస్తాబు చేశారు. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు పుష్పార్చనలు నిర్వహించారు. అర్చకులు స్వామిఅమ్మవార్లకు సమర్పించిన దశ విధ హారతులను భక్తులు తిలకించారు. పద్మశ్రీ నాగఫణిశర్మ, హయగ్రీవాచార్యుల ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. భక్తులు కార్తిక దీపారాధనలు నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఛైర్మన్ పి.రమేష్ నాయుడు, పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

హైవేలో సీసీ గస్తీ

- 340(సీ) దారిలో అధునాతన కెమెరాలు

జాతీయ రహదారి 340సీ కొత్తగా నిర్మించారు.. నాలుగు వరుసలపై రయ్.. రయ్ మంటూ వాహనదారులు దూసుకెళ్తున్నారు.. 'మృత్యు'వేగానికి కళ్లెం వేసేందుకు 32 నిఘా నేత్రాలు బిగించారు.. వాహనం ఎన్ని కి.మీ వేగంతో ప్రయాణిస్తుందో ఆ తెరలపై కనిపిస్తుంది. 100 కి.మీ కన్నా అధిక వేగంతో ప్రయాణిస్తే బీప్ సౌండ్ వచ్చి వాహనదారులను అప్రమత్తం చేస్తుంది. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

వేగ నియంత్రిక డిస్‌ప్లేలో కనిపిస్తున్న వాహనాల వేగం

34 కి.మీ. 32 నిఘా నేత్రాలు

- నన్నూరు టోల్‌ప్లాజా నుంచి మండ్లెమ్ వరకు రూ.587 కోట్ల వ్యయంతో 34 కి.మీ మేర నాలుగు వరుసల రహదారి పనులు పూర్తి చేశారు.
- ఈ మార్గంలో నిత్యం సుమారు 5,300 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పరిమితికి మించిన వేగంతో దూసుకెళ్తున్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు 34 కి.మీ పరిధిలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండుచోట్ల డిజిటల్ తెరలతో కూడిన వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు.

క్షణాల్లో జరిమానా

కెమెరాలను కంట్రోల్ రూంతో అనుసంధానం చేశారు. అక్కడి సిబ్బంది వీటిని పర్యవేక్షిస్తుంటారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు కార్యాలయం నుంచే కెమెరాలను రొటేట్ చేస్తూ వాటిని రికార్డు చేసుకునే సదుపాయం ఉంది. వీటిని పోలీసు శాఖతో అనుసంధానం చేయనున్నారు. వారు నిబంధనలు ఉల్లంఘించి అతివేగంతో ప్రయాణించిన వారిని కంట్రోల్ రూం నుంచి గుర్తించి జరిమానా విధిస్తారు. వెంటనే వాహనదారుడి చరవాణికి మెసేజ్ వెళ్తుంది.

అర కి.మీ. మేర పసిగడతాయి

- జాతీయ రహదారిపై అమర్చిన సీసీ కెమెరాలు, డిజిటల్ తెరలు సౌర విద్యుత్తుతో పనిచేస్తాయి. 40 మెగా పిక్సెల్ సామర్థ్యం కలిగిన ఈ కెమెరాలు అర కి.మీ పరిధిలో రోడ్డుపై ఏం జరిగినా స్పష్టంగా రికార్డు చేస్తాయి.

కొండ దిగిన కుండ

పడకేసిన నీటి పథకం.. గుక్కెడు నీటి కోసం కి.మీ. దూరం కాలినడక.. రక్షిత పథకాల నిర్వహణపై నిర్లక్ష్యం.. ఇది గత వైకాపా ప్రభుత్వ హయాంలో తీరు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. అవుకు మంచినీటి పథకం ఎట్టకేలకు పూర్తయింది. ఇంటింటికి కుళాయికు నీరు సరఫరా అవుతోంది. - న్యూస్‌టుడే, బనగానపల్లి, అవుకు

కొత్తగా నిర్మించిన తాగునీటి గొట్టాలు

పథకం ప్రారంభం : 2010
మొత్తం ఖర్చు: రూ. 36.50 కోట్లు
తాగునీరు అందే గ్రామాలు: 40
నిత్యం నీటి శుద్ధి: 90 లక్షల లీటర్లు

చొరవ తీసుకున్న కూటమి ప్రభుత్వం

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుమారు రూ.2 కోట్లతో పైపులైన్లు, ఓహెచ్‌బీఆర్‌లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. కొన్ని చోట్ల పైపులైన్లు పగిలిపోయి లీకేజీ ఉండటంతో పనులు పూర్తి చేశారు.
- కొలిమిగుండ్ల మండలంలో 17 గ్రామాలు, అవుకు మండలంలో 16 గ్రామాలు, సంజామల మండలంలో 6 గ్రామాలకు కోవెలకుంట్ల పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తీరిపోయింది.
- "మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో పనులు పూర్తిచేసి 40 గ్రామాలకు నీరు ఇస్తున్నామని" ఆర్‌డబ్ల్యూస్ ఏఈ సాయికృష్ణ తెలిపారు.

వదిలేసిన వైకాపా

- అవుకు జలాశయం సమీపంలోని కొండపై మంచినీటి పథకం నిర్మాణం చేపట్టారు. 40 గ్రామాలకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో 2010లో రూ.10 కోట్లతో పనులు ప్రారంభించారు.
- రెండో దశలో ఈ పథకాన్ని తిరిగి రూ.18 కోట్లకు విస్తరించారు. ఆగిపోయిన పనులు చేపట్టేందుకు 2019లో తెదేపా ప్రభుత్వం రూ.8.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు నత్తనడకన సాగాయి.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ



అఖిల భారత స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత ఉపయోగించుకోవచ్చు. నాలుగు నెలల పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. అర్హులైన, ఆసక్తి ఉన్నవారు నవంబరు 26లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి చింతామణి సూచించారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అర్హత

- డిగ్రీ పాసై, కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.8 లక్షలలోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అర్హులు.
- ఎంపికైన అభ్యర్థులకు డిసెంబరు 12 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 10 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

దరఖాస్తు విధానం

- ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- కుల, ఆదాయ, పదో తరగతి, డిగ్రీ ధ్రువపత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అప్‌లోడ్ చేయాలి.

ఎంపిక ప్రక్రియ

- అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు.
- దీనిలో మెరిట్ సాధించిన వారికి రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పిస్తారు.
- ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇస్తారు.
- విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేశారు. 340 సీట్లలో ఎస్సీలకు 240, ఎస్టీలకు 100 సీట్లు కేటాయించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంది.

ఈ సబ్జెక్టుల్లో..

- జనరల్ స్టడీస్(పేపర్-1), సీఎస్ఏటీ(పేపర్-2)లో శిక్షణ ఇస్తారు.
- ప్రతి వారం పరీక్షలు, ప్రిపరేషన్ పర్యవేక్షణ, మానిటరింగ్ చేస్తారు.
- స్టడీ మెటీరియల్ ఇస్తారు.
- మరిన్ని వివరాలకు 94933 43866 నంబరును సంప్రదించాలి.



(c) eenadu

భక్తిశ్రద్ధలతో తిరుచ్చి వేడుకలు

మండలంలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో తిరుచ్చి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తిక మాసం సందర్భంగా స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

పల్లకిలో స్వామి, అమ్మవారి ఊరేగింపు

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. పల్లకిలో ఉత్సవ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, నందవరం (బనగానపల్లి గ్రామీణం)

అమృతవల్లికి విశేష పూజలు

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూపదీపాలతో మహామంగళహారతి అందించారు. సాయంత్రం విశేషంగా అలంకరించి ఊయలలో కొలువుంచి ఊంజల్ సేవ జరిపారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

శ్రీశైలంలో కార్తిక వనభోజనాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని రుద్రపార్కులో శుక్రవారం కార్తిక వనసమారాధన(వనభోజనాలు) కార్యక్రమం ఘనంగా జరిగింది. సంప్రదాయంలో భాగంగా ఉసిరి చెట్టుకు దేవస్థానం అర్చకులు పూజలు నిర్వహించారు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఉద్యోగులకు కుటుంబ సమేతంగా కార్తిక వన భోజనాలు ఏర్పాటు చేశారు.

రుద్రపార్కులో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న దేవస్థానం అర్చకులు

బస్సు ప్రమాద బాధితులతో న్యాయమూర్తి వీడియో కాన్ఫరెన్స్

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కల్లూరు మండలం చెట్లమల్లాపురం బస్సు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు, క్షతగాత్రులతో శుక్రవారం న్యాయ సేవాసదన్ నుంచి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఉచిత న్యాయ సహాయం, నష్టపరిహారం, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఉచిత న్యాయసహాయం కావాలంటే 15100 నంబరును సంప్రదించాలన్నారు.

రుణాలు, క్రెడిట్‌కార్డు మోసాల బారిన పడొద్దు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తక్కువ వడ్డీకే రుణాలు, క్రెడిట్‌కార్డులు ఇస్తామంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్, సంక్షిప్త సందేశం వంటి ఆఫర్లను నమ్మవద్దన్నారు. నేరగాళ్లు ముందుగా నమ్మించి ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, సర్వీసు ఛార్జీల పేరుతో మోసగిస్తారని తెలిపారు. ఓటీపీలు, పిన్ నంబరు, పాస్‌వర్డ్‌లు అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

మట్టిమేల్ తలపెట్టండి

☛ నేలలో అడుగంటిన పోషకాలు

☛ కర్షకులు మేలుకోకపోతే ముప్పు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: సాగులో పెట్టుబడి తగ్గించి అధిక ఉత్పత్తుల సాధనకు మట్టి పరీక్షలు కీలకం. వైకాపా హయాంలో వీటిని విస్మరించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టింది. జిల్లాలోని పశ్చిమ మండలాల్లో సేకరించిన వేల మట్టి నమూనాల పరీక్షల ఫలితాలు పూర్తయ్యాయి. ప్రధానంగా కర్బన లోపం అధికంగా ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. రైతులు మేల్కొని గట్టి చర్యలు చేపట్టకపోతే నేల నిస్సారంగా మారి పంటలు పండని దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే భూమిలో సమతుల్యత లోపించి దిగుబడులు దెబ్బతింటున్న పరిస్థితి.

12,281 మట్టి నమూనాల పరీక్ష

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి మండలాల్లో 2025-26లో సేకరించిన 12,281 మట్టి నమూనాలను ముగతి భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షించారు. వాటి ఫలితాలను ఆన్‌లైన్ చేసి రైతులకు వాటి ఫలితాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు.

సేంద్రియ పదార్థం లోపం

పంటలు పండేందుకు ప్రధానమైన సేంద్రియ పదార్థం 67శాతం నేలల్లో తక్కువగా ఉంది. 32శాతం మధ్యస్థంగా ఉంది. లోపంతో పోషకాలు వేరు వ్యవస్థకు అందక దిగుబడులు తగ్గుతాయి. సేంద్రియ పదార్థం లోపం కారణంగా పంటపై ప్రభావం అధికంగా ఉంటోంది. రసాయన ఎరువుల వాడకం తగ్గించి పశువుల ఎరువు, వర్మికంపోస్టు, గొర్రెలు, మేకలు, కోళ్ల ఎరువు వేసుకుంటే నేలకు సేంద్రియ పదార్థం పెరుగుతుంది. ఇది లోపించడంతో నేల నిస్సారంగా మారి దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. భవిష్యత్తులో పంటలు పండని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే చాలా మంది రైతులు బస్తాల కొద్దీ ఎరువులు కుమ్మరించినా.. దిగుబడులు ఆశాజనకంగా రాక దిగాలు చెందుతున్నారు.

పరీక్ష కోసం సేకరించిన మట్టి నమూనాలు

భూసార పరీక్షలు తప్పనిసరి

- అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏడీఏ, భూసార పరీక్ష కేంద్రం



ముందు మట్టి పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా రైతులు ఎరువులు వేసుకోవాలి. లేదంటే పెట్టుబడి పెరిగి దిగుబడులు ఆశించినంత రావు. 12వేల మట్టి నమూనాలు పరీక్షిస్తే.. ప్రధానమైన సేంద్రియ పదార్థం లోపం అధికంగా ఉన్నట్లు తేలింది. పొటాష్ ఎక్కువగా ఉంది. లోపం ఉన్న ఎరువుల వేసుకుంటే చాలు. రైతులు ఏడాది పొడవునా మట్టిని తెచ్చుకొని పరీక్షలు చేయించుకోవచ్చు. ఇతర వివరాలకు 83310 57570 నంబరును సంప్రదించవచ్చు.

ఫలితాలు ఇలా..

■ నేలలో నత్రజని 72శాతం తక్కువగా ఉన్నట్లు ఫలితాల్లో తేలింది. దీంతో మొక్క పెరుగుదల ఉండదు. ఇందుకు యూరియా బదులుగా పచ్చిరొట్టె ఎరువులు నేలలో చల్లి కలియ దున్నడం వల్ల కుళ్లి సేంద్రియ పదార్థం పెరుగుతుంది.

■ 85శాతం నేలల్లో భాస్వరం మధ్యస్థంగా.. 16శాతం నేలల్లో అధికంగా ఉంది. కావాల్సినంత ఉన్నందున కాంప్లెక్స్ ఎరువులు పెద్దగా వేసుకోకనవరం లేదు. రైతులు మాత్రం విచక్షణారహితంగా డీఏపీ, సింగల్‌సూపర్ ఫాస్ఫేట్ వంటివి వేసి పెట్టుబడులు పెంచుకుంటున్నారు.

■ నేలలో పొటాష్ 90శాతం అధికంగా ఉంది.

■ లవణ సాంద్రత సాధారణంగా ఉంది.

■ **సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న మండలాలు:** ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి

■ **నత్రజని తక్కువగా ఉన్న మండలాలు:** ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, ఆస్పరి, పెద్దకడబూరు, ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, ఆదోని, కౌతాళం, కోసిగి. హొళగుంద మండలంలో మధ్యస్థంగా ఉంది.

■ **పీహెచ్(ఉదజని సూచిక):** ఎమ్మిగనూరు, మంత్రాలయం, పెద్దకడబూరు, హొళగుంద, చిప్పగిరి, ఆదోని, కోసిగి మండలాల్లో తటస్థంగా ఉంది. నందవరం, ఆస్పరి, ఆలూరు, హాలహర్వి, కౌతాళం మండలాల్లో మధ్యస్థంగా ఉంది.

రైలులోనూ వైద్యం

☛ ఫోన్ చేయాల్సిన నంబరు 139

■ మూడు రోజుల క్రితం విజయవాడకు చెందిన దంపతులు పిల్లలతో బెంగళూరుకు వెళ్తున్నారు. గిద్దలూరు దాటగానే పాప ఆడుకుంటూ కింద పడి చేతికి గాయమైంది. 139 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించగా.. నంద్యాల వచ్చే సరికి రైల్వే వైద్యులు అప్రమత్తమై సేవలు అందించారు.

■ గతనెలలో కాచిగూడ నుంచి వస్తున్న 50ఏళ్ల ప్రయాణికుడు పాణ్యం దాటగానే ఫిట్స్ వచ్చి పడిపోయారు. తోటి ప్రయాణికులు 139కు సమాచారం అందించగా.. ఆ వ్యక్తిని అంబులెన్సులో నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రతి స్టేషన్‌కూ ఆసుపత్రి

మీ కోసం

రైలు ప్రయాణంలో అస్వస్థతకు గురైతే వైద్య సేవలు ఎలా అందుకోవాలో తెలియక కొందరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి సరైన సమయంలో వైద్యం అందక మరణించిన సందర్భాలూ ఉన్నాయి. ప్రతి రైల్వే స్టేషన్‌లో ఓ ఆసుపత్రి ఉంటుందని గమనించాలి. అక్కడికి వెళ్తే వైద్యం అందిస్తారు. చిన్నపిల్లలు, ఎక్కువ వయసు ఉండి దూరప్రాంతాల నుంచి ప్రయాణించే వారు తరచూ అస్వస్థతకు గురవుతుంటారు. వారు 139 నంబరుకు ఫోన్ చేసి వైద్య సాయం పొందవచ్చు.

బోగీ నుంచే..

రైలు ప్రయాణం సమయంలో అస్వస్థతకు గురైతే కూర్చున్న బోగీ నుంచే ప్రాథమిక వైద్యం అందుకోవచ్చు. 139 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలి. టికెట్ కలెక్టర్, ఆర్‌పీఎఫ్ రైల్వే సిబ్బంది ఎవరికి తెలియజేసినా సరిపోతుంది. వెంటనే రైల్వే ఆసుపత్రి సిబ్బంది స్పందిస్తారు. మందు కిట్టు పట్టుకొచ్చి వైద్య సేవలందించి మాత్రలు ఇస్తారు. పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటే అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తారు. నామమాత్రపు ఫీజులు తీసుకుంటారు. ప్రయాణికులు ఈ సేవల్ని ఉపయోగించుకొని వైద్య సేవలు పొందాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

మైనారిటీల సంక్షేమానికి తెదేపా కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ముస్లిం, మైనారిటీల సంక్షేమం కోసం తెదేపా కట్టుబడి ఉంటుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనం కోసం రూ.90 కోట్ల నిధులను విడుదల చేసినందుకు జిల్లా ఇమాముల సంఘం నాయకులు మంత్రికి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అధ్యక్షులు హాఫీజ్ ఖాజీ మహ్మద్ అంజద్ బాషా సిద్ధికి, ముఫ్తీ మహ్మద్ రఫీ సాహెబ్, మౌలానా ఇబ్రహీం సాహెబ్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి ఫరూక్‌తో ఇమాములు

బాలలు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: బాలలు ఉచిత న్యాయసహాయం పొందేందుకు అర్హులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి తెలిపారు. బాలల పరిశీలన గృహంలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల పరిశీలన గృహానికి జువైనల్ జస్టిస్ బోర్డు జడ్జి అపర్ణ, సభ్యులు సునీత, మాధవిలు ఎలక్ట్రిక్ గీజర్, పళ్లాలు, గ్లాసులు ఇవ్వగా.. న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరిలు 12 కుర్చీలు వితరణ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, బాలల పరిశీలనగృహం పర్యవేక్షణాధికారి హుస్సేన్ బాషా, డీపీఓ దివాకర్, సీడబ్ల్యూసీ ఛైర్మన్ జుబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ హాల్‌లో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో కలిసి పదవ తరగతి ఫలితాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అపార్ ఐడీ తదితర అంశాలపై శుక్రవారం సమీక్షించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి, ఎస్ఎస్ఏ పీవో ప్రేమనాథ్‌కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, సహ విద్యార్థులతో మెలిగే విధానం, గురువులను గౌరవించడం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పదవ తరగతి సిలబస్‌ను వచ్చేనెల 5వ తేదీకి పూర్తి చేసి రివిజన్ నిర్వహించాలన్నారు. వచ్చేనెల నిర్వహించనున్న మెగా పేరంట్స్-టీచర్స్ మీటింగ్‌కు పూర్తిస్థాయిలో సిద్ధమవ్వాలన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

కమ్యూనిస్టులు నూతన ప్రత్యామ్నాయం కావాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కమ్యూనిస్టులంతా ఏకమై రాష్ట్రంలో నూతన ప్రత్యామ్నాయంగా ఎదగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని సీఆర్ భవన్‌లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప అధ్యక్షతన శుక్రవారం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నేపాల్‌లో తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలు ఏకమై కార్యాచరణ ప్రకటించి ఒకే తాటిపైకి వచ్చినట్లే ఏపీలో కూడా ఎర్రజెండాలు ఐక్యం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మావోయిస్టుల ప్రాణాలు అమూల్యమైనవని.. వారు జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తే ఊరుకునేదిలేదన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు, సీనియర్ నాయకుడు రామచంద్రయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లలితమ్మ, శ్రావణి, రామకృష్ణారెడ్డి, నబిరసూల్, రాజాసాహెబ్, మద్దిలేటిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

క్రీడల్లోనూ మెడిసిన్

☛ ఆటల్లో రాణిస్తున్న శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారు. శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, ఫెన్సింగ్‌లో విజయాలు అందుకుంటున్నారు.

ఒలింపిక్స్‌లో కత్తి దూస్తా..

- రోహిణిసాయి, ఫార్మ్-డీ

"2024 జనవరిలో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం అందుకున్నా. 2023 నవంబర్‌లో విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ అందుకున్నా. 2025 అక్టోబర్ 21న నంద్యాల శాంతిరాం ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీలకు జేఎన్‌టీయూఏకు ఎంపికయ్యాను. నవంబర్ 2నుంచి 6వ తేదీ వరకు పంజాబ్‌లోని గురునానక్‌దేవ్ యూనివర్సిటీ, అమృతసర్‌లో నిర్వహించే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొన్నాను. ఒలింపిక్స్‌లో రాణించడమే లక్ష్యంగా రోజూ ఫెన్సింగ్‌లో సాధన చేస్తున్నా"నని ఫార్మ్-డీ రెండో సంవత్సరం చదువుతున్న రోహిణిసాయి అంటున్నారు.

కబడ్డీలో గుర్తింపు తెచ్చుకుంటా..

- పవన్‌కుమార్, బీ ఫార్మసీ

"2023లో తిరుపతి, 2024లో చిత్తూరులో నిర్వహించిన జేఎన్‌టీయూఏ కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో కళాశాల తరఫున పాల్గొన్నా. బండిఆత్మకూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నా. డిఫెన్స్‌లో రాణిస్తూ జట్టు విజయానికి కృషి చేస్తున్నా. 2025 జనవరిలో కర్నూలులోని కేఈ ఫామ్‌లో నిర్వహించిన 50వ జూనియర్ అంతర జిల్లాల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రెండవ స్థానంలో నిలిచా. కబడ్డీలో గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు ప్రో కబడ్డీలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా"నని బీ ఫార్మసీ 4వ సంవత్సరం చదువుతున్న పవన్‌కుమార్ పేర్కొంటున్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో సిక్స్ కొడతా..

- తరుణ్, ఫార్మ్-డీ

"రోజూ రెండు గంటలపాటు మైదానంలో క్రికెట్ సాధన చేస్తున్నాం.. క్రికెట్‌పై ఇష్టంతో పాఠశాలలో చదువుకునే సమయంలోనే గ్రామస్థాయి టోర్నమెంట్‌లలో పాల్గొనేవాన్ని. 2024లో కర్నూలు నిర్వహించిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్‌లో పాల్గొన్నా. అంతర కళాశాలల క్రీడా పోటీల్లో జేఎన్‌టీయూఏ తరఫున జోనల్ స్థాయిలో పాల్గొన్నా. 2024 డిసెంబర్‌లో నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ ఫార్మసీ కళాశాలల క్రికెట్ పోటీల్లో పాల్గొని జట్టు విజయానికి కృషి చేశా. జట్టులో అల్‌రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్నా. అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా"నని ఫార్మ్-డీ నాల్గవ సంవత్సరం చదువుతున్న తరుణ్ చెబుతున్నాడు.

నేటి నుంచి డోన్‌లో క్రీడా పోటీలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శని, ఆదివారాల్లో రాయలసీమ విశ్వవిద్యాలయ ఇంటర్ కాలేజీయేట్ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డా.ఎం.భారతి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చదరంగం క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తదితరలు హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సస్యరక్షణతోనే అధిక దిగుబడులు

రైతులకు ఉల్లిసాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

డోన్, ప్యాపిలి, న్యూస్‌టుడే: సస్యరక్షణతోనే ఉల్లి సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని మహానంది ఉద్యాన పరిశోధన స్థానం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ఠాగూర్‌నాయక్ అన్నారు. ప్యాపిలి మండలం ఊటకొండ, డోన్ మండలం తిమ్మాపురం గ్రామాల్లో శుక్రవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఉల్లి పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనశుద్ధి తప్పకుండా పాటించాలన్నారు. బిందు సేద్యం పద్ధతి ద్వారా ఉల్లిసాగు చేస్తే నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. రైతులు హైబ్రిడ్ రకాల విత్తనాలు వాడాలని, ఎత్తైన నారుమళ్లలో నారు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ జిల్లా అధికారి నాగరాజు, డోన్ ఉద్యానశాఖ అధికారిణి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

OSMANIA COLLEGE OF EDUCATION
11/9 Peta, Kurnool, AP-518001, 08518-246441, Cell: 98483 57405
G.O.Ms.No. 214, Dt. 17-09-1993 (Urdu Medium)
F.No.SRC/ NCTE/AOS00383/B.Ed./A.P/2022/131019 Dt. 05/04/2022
Website: osmaniabedcollege.edu.in Cell: 93989 12036
Spot Admissions/ Category-B Seats (Management Quota)
English/Telugu/Urdu Medium
Applications are invited from eligible candidates for Admissions into B.Ed. Course (Two Years) with EdCET 2025 qualified for Spot Admissions/ with or without EdCET-2025 for Management Quota. Application available on web portal.
Last date for Spot Admission & Cat-B Seats:15-11-2025
Dr. Karimullah Khan.A / Principal. Mrs. Azra Javed / Secretary & Correspondent

పోలింగ్ అధికారుల కిడ్నాప్ కలకలం

ఈనాడు, నంద్యాల, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామ విజయ డెయిరీ సొసైటీ ప్రెసిడెంట్ల ఎన్నికకు సంబంధించి నామపత్రాల దాఖలు వివాదాస్పదంగా మారింది. ఎన్నికల అధికారులుగా బాధ్యతలు చూడాల్సిన జగన్మోహన్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి అనే డెయిరీ ఉద్యోగులను శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఉద్యోగులు శుక్రవారం నామపత్రాల దాఖలు కార్యక్రమంలో నిర్వహించేందుకు నగళ్లపాడుకు రాలేదు. దీంతో నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ఆగిపోయింది. ఉద్యోగి అపహరణకు గురయ్యాడంటూ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఉద్యోగులను పట్టణంలోనే అపహరించారని, ఎన్నికలను జరగకుండా అడ్డుకునే కుట్రల్లో భాగంగానే ఇలాంటి చర్యలకు ప్రత్యర్థులు పాల్పడుతున్నారన్నారు. దీనిపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. అపహరణకు గురైన ఉద్యోగుల వారి వారి స్వగృహాలకు చేరినట్లు సమాచారం అందిందన్నారు. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

పోలీసు స్టేషన్ నుంచి అంతరాష్ట్ర ఖైదీ పరారీ

నాగిరెడ్డి

కల్వకుర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే: ఓ కేసు విచారణలో భాగంగా జైలు నుంచి తీసుకవచ్చిన కరుడుగట్టిన అంతరాష్ట్ర రిమాండ్ ఖైదీ (దొంగ) పోలీసుల కళ్లుగప్పి పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం వీరాపూరం గ్రామానికి చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డి (33)పై కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి. వాటి విచారణ నిమిత్తం ఈనెల 11న అనంతపురం జిల్లా జైలు నుంచి విచారణ నిమిత్తం కల్వకుర్తి పోలీసులు కస్టడీకి తీసుకొని ఠాణాకు తీసుకవచ్చారు. 13న రాత్రి 10 గంటల ప్రాంతంలో ఖైదీ బహిర్భూమికని చెప్పి ఠాణాలోని మరుగుదొడ్డిలోకి వెళ్లాడు. అందులో వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలు పగిలిపోయి ఉండటంతో పరారయ్యాడు. కాపలాగా ఉన్న హెచ్‌సీ నిరంజన్‌నాయక్, పీసీ లాలుసింగ్, హోంగార్డు లక్ష్మణ్‌లు ఎంతకు బయటకు రాకపోవడంతో వెళ్లి చూడగా షాక్‌కు గురయ్యారు. ఖైదీ పరారైన విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై నాగిరెడ్డిపై మరో పరారు కేసును శుక్రవారం నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఖైదీ నాగిరెడ్డిపై ఇప్పటికే 100కి పైగా కేసులు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని పారుమంచాల గ్రామానికి చెందిన యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మల్లికార్జున కథనం ప్రకారం..పారుమంచాల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సతీష్(23) కడుపు నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తండ్రి ఇంటికి వచ్చి చేసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

అదనపు కట్నం కోసం వేధించిన భర్తపై కేసు

పగిడ్యాల, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని భార్య ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసినట్లు ముచ్చుమర్రి పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం..నెహ్రూనగర్‌లో నివాసముంటున్న శారదమల్లమ్మ జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో, ఆమె భర్త నాగశేషులు నందికొట్కూరు కోటా జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరికి 15ఏళ్ల క్రితం వివాహమై.. ఇద్దరు కుమారులు సంతానం. గత ఎనిమిది నెలల నుంచి అదనపు కట్నం తేవాలని భర్త వేధింపులకు గురిచేస్తూ, అనుమానంతో చిత్రహింసలకు పాల్పడుతున్నట్లు బాధితురాలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శేషన్న తెలిపారు.

వినాయక విగ్రహం అపహరణ

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నకపల్లె గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో వినాయక విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆలయంలో గురువారం వినాయక విగ్రహం చూశామని, శుక్రవారం ఉదయం కనిపించలేదని సమీపంలోని పొలాల రైతులు తెలిపారు. విషయాన్ని రైతులు గ్రామంలో చెప్పారు. గుప్తనిధుల దొంగలు విగ్రహాన్ని అపహరించి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

EENADU Classifieds

REAL ESTATE

LEASE/ RENT

Kurnool Commercial Space for Lease in Kurnool Old Ajanta Hotel Ground Floor 1640 Sqft. First Floor - 1000 Sqft. ✆ 94402 25571, 98801 15720.

TO LET

3 BHK House Near NCC Canteen DD road Kurnool Rent: 12500/ month. Phone: 8105084843.

JOBS

Loanz360.com Looking For dynamic Telecallers / CRO (Female) Sal: 10k - 20 k + Incentives @ Kurnool. BDE's (Male) Sal: 15k - 25k + Incentives @ Hyderabad. ✆ 94947 95624.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

కర్నూలు - RTC Busstand Opp: గల హోటల్ నందు పనిచేయుటకు మంచి అనుభవం గల టిఫిన్ మాస్టర్ కావలెను. సంప్ర: 97019 47479.

కర్నూలు & నంద్యాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: 93947 98843.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు / పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీతో పాటు MS-Excel తెలిసి 1 సం॥ అనుభవం ఉండాలి. ✆ 70328 20850.

కర్నూలులోని ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు "లేడీ వార్డెన్స్" కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సంప్ర: 83176 99283.

SECURITY GUARDS

కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ 10th+ఇంటర్ అర్హత, వయసు 30 సం॥-50సం॥లోపు స్త్రీ/ పురుషులు కావలెను. సంప్ర: 97015 41899.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

పశువ్యాధులతో అప్రమత్తం

పాడి రైతులకు పథకాల గురించి వివరిస్తున్న ఏడీ వెంకటేశ్వర్లు

నారాయణాపురం(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: పశువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వెలుగోడు పశు సంవర్ధక ఏడీ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా మండలంలోని నారాయణాపురం గ్రామంలో శుక్రవారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. సుమారు 60 పశువులకు గర్భ సంబంధిత వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బండిఆత్మకూరు పశు వైద్యులు, పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు చేసుకోవాలి

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండలంలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పని సరిగా చేయాలని మండల ఏవో మురళీధర్ ఏఈవో రాము తెలిపారు. పగిడ్యాలలో రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ఈపంట నమోదును పరిశీలించారు. ఈపంట నమోదు చేయించుకున్న రైతులు ప్రభుత్వ పథకాలకు అర్హులన్నారు. కార్యక్రమంలో వీఏఏలు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 61729
ఆత్మకూరు: 90149 09024
నంద్యాల: 98853 28120

?: నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలోని మూలసాగరం, తెలుగుపేటలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - హబీబ్, వెంకట్, స్థానికులు.

?: పట్టణంలోని కోటవీధిలో కోతుల బెడద అధికమైంది. - సురేంద్ర, స్థానికుడు

?: నంద్యాల పట్టణంలోని విశ్వనగర్, భగత్‌సింగ్ కాలనీల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - సునీత, శ్రీనివాసులు, స్థానికులు

✔: కాల్వలు శుభ్రం చేయించి, కోతులు, కుక్కలను పట్టిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. - రమణ, స్థానికుడు.

✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. - జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: రహ్మత్‌నగర్‌లో పైపులైన్ లీకేజీ కోసం గుంత తవ్వి పూడ్చడం మరిచారు. - సాజిద్, స్థానికుడు.

✔: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. - షాహిద్‌బాషా, పురపాలక ఏఈ.

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - ఉసేన్, స్థానికుడు

✔: సమస్యను గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. - కల్యాణ్‌సింగ్, గ్రామ కార్యదర్శి,

?: మండలంలోని గుడిపాడు గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. - శ్రీను, గుడిపాడు.

✔: చెత్తను తొలగించి స్థానికులకు అవగాహన కల్పిస్తాం. - వినయ్, కార్యదర్శి, గుడిపాడు.

మెరుగైన సేవలే ఆర్టీసీ లక్ష్యం

'ఈనాడు-ఫోన్ ఇన్'లో ఆత్మకూరు డిపో మేనేజరు

సమస్యలు నమోదు చేసుకుంటున్న డీఎం వినయ్ కుమార్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: మెరుగైన సేవలే ఆర్టీసీ లక్ష్యమని, ప్రయాణికులు సహకరించాలని ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజరు వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రయాణికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ప్రయాణికుల సమస్యలు, సూచనలను ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు సూచించి, నోటీసు బోర్డులో అతికించి పరిష్కరిస్తామన్నారు.

?: ఆత్మకూరు డిపో ఎక్స్‌ప్రెస్ బస్సులు జూపాడుబంగ్లా వద్ద నిలపడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, ఉద్యోగులకు ఆలస్యమవుతోంది.
- నాగభూషణం, జూపాడుబంగ్లా

✔: డ్రైవర్లు, కండక్టర్లకు నోటీసులు జారీ చేసి నిలపాల్సిందిగా సూచిస్తాం.

?: వెలుగోడులోని సీపీనగర్ వద్ద బస్సులు నిలపడం లేదు.
- రఘురాముడుయాదవ్, వెలుగోడు

✔: బస్సులు నిలపాలని కండక్టర్లకు సూచిస్తాం.

?: ఆత్మకూరు బస్టాండులో పార్కింగు సమస్య ఉంది. బస్సులు తిప్పుకొనే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. - అలీ, ఆత్మకూరు.

✔: సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

?: కార్తిక మాసం సందర్భంగా కొలనుభారతి దేవాలయానికి బస్సు కేటాయించాలి.
- షేక్ మహబూబ్‌బాషా, కొత్తపల్లి.

✔: రద్దీని పరిశీలించి బస్సు నడుపుతాం.

?: నంద్యాల నుంచి బండి ఆత్మకూరు మీదుగా వెళ్లే బస్సులు ఏ కోడూరులో నిలపడం లేదు.
- నాగకాంత్‌రెడ్డి, ఎ కోడూరు.

✔: నంద్యాల డిపో మేనేజరుకు సమాచారం చేరవేస్తాం.

?: బ్రాహ్మణకొట్కూరులో ఆత్మకూరు డిపో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపడం లేదు.
- ప్రసాదు, అధ్యాపకుడు.

✔: నిలపమని డ్రైవర్లకు సూచిస్తాం.

?: ఆత్మకూరు-కర్నూలు మార్గంలో బస్సులు సమయపాలన పాటించడం లేదు. - హుసేన్

✔: రద్దీతో ఆలస్యమవుతుంది. పరిశీలిస్తాం.

?: టిమ్ మిషన్‌ను కండక్టర్లు నిలిపేయడంతో బస్సులను ట్రాక్ చేయలేకపోతున్నాం.
- నరేంద్రయాదవ్, నందికొట్కూరు.

✔: చార్జింగ్ సమస్యతో మిషన్లు పనిచేయటం లేదు. చర్యలు తీసుకుంటాం.

?: కర్నూలు బస్టాండులోని ఆత్మకూరు బస్సులు పాయింట్‌లో దింపడం, ఎక్కించుకోవడం లేదు. మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు.
- ఇబ్రహీం ఖలీలుల్లా, ఆత్మకూరు

✔: పాయింట్‌లోనే నిలిపేలా చర్యలు తీసుకుంటా.

?: ఆత్మకూరు-కర్నూలు మార్గంలో ముగ్గురు మహిళా కండక్టర్లు అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారు. - రామచంద్రుడు

✔: వారికి నోటీసులు జారీ చేస్తాం.

?: వెలుగోడు బస్టాండు అద్వానంగా ఉంది. మూత్రశాలలు లేకపోవడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు.
- అక్బర్ సాహెబ్, వెలుగోడు

✔: ఆర్టీసీ సివిల్ ఇంజినీరింగు అధికారులతో బస్టాండును పరిశీలిస్తాం. మూత్రశాలల నిర్మాణం పరిశీలిస్తాం.

?: ఆత్మకూరు-కర్నూలు మార్గంలో బస్సులు నిదానంగా వెళ్తున్నాయి.
- రవికుమార్, ఆత్మకూరు.

✔: సురక్షిత ప్రయాణంలో భాగంగా నిర్ణీత వేగంతోనే బస్సులు నడుపుతున్నారు.

?: పాములపాడు మండలంలోని జూటూరు, రుద్రవరం, కృష్ణారావుపేట గ్రామాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సు నడపాలి. - నర్సయ్య, విద్యార్థిని తండ్రి.

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

పోటీ పరీక్షలతో విజ్ఞాన వికాసం

ఉపన్యాస పోటీలో పాల్గొన్న నలంద జూనియర్ కళాశాల విద్యార్థిని

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచుతాయని విజయవాడ నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామసుబ్బయ్య, డైరెక్టర్లు మహేశ్వరరెడ్డి, రామమోహన్‌రెడ్డి, ఏబీఎల్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో గురువారం 'కృత్రిమ మేధ(ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన సాయిమాన్విత, జాహ్నవి, ఉషారాణిలకు డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, ఇన్‌ఛార్జి చంద్రశేఖర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ మహేశ్వరరెడ్డి

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, అష్టదిగ్గజ కవి సూరన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు: వెలుగోడు పట్టణంలోని గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను వెలుగోడు సింగిల్ విండో ఛైర్మన్ మల్ల శంకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఖలీల్‌ఖాన్ ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

గడివేముల: గడివేములలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు సీతారామిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, సర్పంచి రమణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులతో వయోజన విద్య డీడీ చంద్రశేఖరరెడ్డి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గురురాజ పాఠశాల విద్యార్థులు కరీముల్లా, కృప రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ షెక్షావలిరెడ్డి తెలిపారు. పాఠశాలలో శుక్రవారం విద్యార్థులను అభినందించారు. వైఎస్సార్ జిల్లాలో రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఉమ్మడి జట్టు తరుపున పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లయ్య పాల్గొన్నారు.

వ్యాధులపై జాగ్రత్త వహించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పరిశుభ్రమైన వాతావరణంతో వ్యాధులు దరిచేరవని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్.శశికళ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సమన్వయకర్త శ్రీనివాసుల ఆధ్వర్యంలో వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి దెబ్బతిని.. గుంతలు ఏర్పడి

నంద్యాల శివారులోని ఎస్సార్బీసీ కాలనీకి వెళ్లేదారి మలుపు వద్ద రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి సమాయాల్లో రోడ్డుపై ఏర్పడిన గుంతను గమనించకుండా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

మట్టి కుప్పలు.. తప్పని తిప్పలు

పొలాల్లో వరి కోతలు కోసే యంత్రాలు, సాగుకోసం పొలాలను దున్నే ట్రాక్టర్ల చక్రాలకు అతుక్కుపోయిన మట్టి రహదారిపై కుప్పలుగా పడిపోతోంది. దీంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఈ మట్టికుప్పలపై వెళ్లడంతో జారి కిందపడి గాయాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మహానంది

సైబర్ వలకు చిక్కితే డబ్బులు మాయం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: సైబర్ వలకు చిక్కితే ఖాతాలోని డబ్బులు మాయం అవుతాయని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారం పంపడంతోనే ఎక్కువ సైబర్ నేరాలు జరగడానికి అవకాశంగా మారిందని సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తుపదార్థాలు, ర్యాగింగ్‌తో కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి, ఈగల్ ఎస్సై సుజన్‌కుమార్ పాల్గొని పలు విషయాలను వెల్లడించారు. గుర్తుతెలియని వ్యక్తులు, నంబర్ల నుంచి ఫోన్ చేస్తే ఓటీపీ చెప్పవద్దని, తెలియని లింకులు ఓపెన్ చేయడం, అనవసర విషయాల జోలికి వెళ్లవద్దన్నారు. ర్యాగింగ్, తప్పుగా ప్రవర్తించడం, బెదిరించడం తదితర అంశాలు ఉంటే కళాశాల ప్రిన్సిపల్‌కు లేదా 100 ఫోన్ చేసి రక్షించుకోవాలన్నారు. మత్తు పదార్థాలపై 1972, సైబర్ నేరాలపై 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త నాగరాజు, సిబ్బంది పలు విషయాలను వివరించారు.

మాట్లాడుతున్న సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

గడివేముల: సొంత స్థలం ఉన్న వారు పక్కా గృహాల కోసం ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో వాసుదేవగుప్తా తెలిపారు. వచ్చే నాలుగేళ్ల పాటు అవే దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామన్నారు.

కడమలకాల్వ(బండిఆత్మకూరు): కడమల కాల్వ గ్రామంలో వెలసిన శివనందీశ్వర స్వామి దేవస్థానం నూతన ఛైర్మన్, పాలవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు ఈవో నాగప్రసాద్ తెలిపారు.

వెలుగోడు: మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఏఈ రవీంద్రనాయక్ తెలిపారు.

వెలుగోడు: ప్రధాన రహదారిలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహన చోదకులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

బండిఆత్మకూరు: మండలంలోని క్రిష్ణనంది ఆలయంలో సర్పంచి పల్లె నాగమణి, ఛైర్మన్ పల్లె తిరుపం రెడ్డి, ఈవో వేణునాథరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

ఆత్మకూరు: ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం ఛైర్మన్ షాబుద్దీన్ అన్నారు. ఆత్మకూరు సహకార పరపతి సంఘం వద్ద అఖిల భారత సహకార వారోత్సవం సందర్భంగా జెండావిష్కరించారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల ఖలీల్ సిద్దిఖ్ పాఠశాల ఉపాధ్యాయుడు అంజద్ బాషా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు డాక్టర్ అబ్దుల్ హక్ అవార్డు అందుకున్నారు. తోటి ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు.

ఆత్మకూరు: హైదరాబాద్‌లో ఈనెల 19న నిర్వహించనున్న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు, సీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్‌బాషా, నాయకులు ఆనందరావ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గోడపత్రికలు విడుదల చేశారు.

నందికొట్కూరు గ్రామీణం: పాములపాడు మండలం బానుముక్కల మలుపు వద్ద 340సీ జాతీయ రహదారిపై వేస్తున్న విభాగినిని గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలోకి వాహనాలు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని, డివైడర్ వద్దని వేసిన సిమెంట్ బెడ్డును తొలగించారు.

గోస్పాడు: పొదుపు సంఘాలపై ఏర్పడిన కమిటీల అక్రమ మార్పులపై మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన స్థానిక శ్రమశక్తి భవనాన్ని సందర్శించారు. తెదేపా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా.. ఇంకా వైకాపా ప్రభుత్వ కాలాన్ని తలపించేలా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానాల పల్లె గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వంగళ శివపార్వతిని పక్కనపెట్టి నోటీసులు ఇవ్వకుండా ఇతరులను నియమించే ప్రయత్నం చేసినట్లు బయటపడిందన్నారు. ఆ సంఘం వినతి మేరకు ఆయన అధికారులను నిలదీశారు.

వ్యవసాయంలో మెలకువలు పాటించాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు సాధిస్తారని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రాల్లో ఏవో స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పంట, రైతుల జాబితా సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు సాగు చేసే సమయంలో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు.

అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వర్లు

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: చెడు అలవాట్లతోనే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల వస్తున్నాయని డీఎంఅండ్‌హెచ్‌వో డా.వెంకటరమణ పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద అవగాహనతోపాటు మధుమేహం పరీక్షలు నిర్వహించారు. మంచి ఆహారం తీసుకొని రోజూ వ్యాయామం, యోగా వంటివి అలవాటు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. జిల్లా అదనపు వైద్యాధికారి డా.శారదాబాయి, డీసీఎస్ ప్రోగ్రాం అధికారి డా.కాంతారావు, వైద్యాధికారులు డా.అంకిరెడ్డి, డా.లక్ష్మీప్రసన్న, డా.శ్రీజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో విస్తృత అవకాశాలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని నంద్యాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న, కళాశాల డీన్ అశోక్‌కుమార్ అన్నారు. శాంతిరాం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు, భవిష్యత్తు మార్గాలను వివరించారు. ప్రిన్సిపల్ మధుసూదన్‌శెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పనుల్లో రాజీ పడకుండా నాణ్యతతో పూర్తి చేయాలని తెదేపా నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. గుత్తేదారునితో మాట్లాడుతూ..నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రథమనంది ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

'తెదేపాతోనే ఆలయాల అభివృద్ధి సాధ్యం'

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధి సాధ్యమని తెదేపా రాష్ట్ర నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ అన్నారు. పట్టణంలోని ప్రథమనందిశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్తికమాస ఉత్సవ కమిటీ, దేవస్థానం అన్నదాన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సభ్యులు చలంబాబు, నాయకులు ఈశ్వర్, కుమార్, రవిరెడ్డి, దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభిషేకం చేస్తున్న ఎన్ఎండీ ఫయాజ్

18న దేశవ్యాప్త ఆందోళన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 18న నంద్యాలలో జరిగే ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులను ఖండిస్తూ దేశవ్యాప్త ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రసాద్, రామ్మోహన్, సోమన్న పాల్గొన్నారు.

పంట నమోదును సరిచూసుకోండి

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలో పంట నమోదు చేసుకున్న రైతులు తప్పులు ఉంటే సరిచేసుకోవాలని తహసీల్దారు వెంకటరమణ, వ్యవసాయాధికారి హేమసుందరరెడ్డి సూచించారు. గడివేములలో శుక్రవారం పంట నమోదు జాబితాను రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేశారు. జాబితాలో తప్పులుంటే ఈనెల 17లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ జలాల్‌బాషా అన్నారు. నంద్యాలలో టీ ఐసీఆర్పీల రెండో బ్యాచ్‌కు 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి సాధించొచ్చన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, అడిషనల్ డీపీఎం అబ్దుల్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

పొట్టేళ్ల అపహరణ

గడివేముల, న్యూస్‌టుడే : మండలంలోని గడిగరేవుల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున పొట్టేళ్లను అపహరించినట్లు బాధితుడు ఆంజనేయులు తెలిపారు. ఇంటి ఆవరణలో పొట్టేళ్లను ఉంచగా తెల్లవారుజామున కారులో వచ్చిన దొంగలు చోరీకి పాల్పడినట్లు చెప్పారు. కారును వెంబడించినా.. వారిని పట్టుకోలేకపోయామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతదేహం లభ్యం

నందికొట్కూరు గ్రామీణం: ప్రమాదవశాత్తు కాలు జారి ఎస్సార్బీసీలో పడిపోయి గల్లంతైన వీరేష్ శుక్రవారం శవమై కన్పించాడు. ఘటనా స్థలం నుంచి కి.మీ దూరంలో వెలికి తీసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి మొగలేశ్వరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

పంచ్ కొడితే పతకమే

తైక్వాండోలో రాణిస్తున్న క్రీడాకారులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచే తైక్వాండోపై ఆసక్తి. ఎలాగైనా ఈ క్రీడలో రాణించాలని నిర్ణయించుకున్నారు. కఠోర సాధన చేస్తూ విజయాలు సాధిస్తూ.. పతకాలతో దూసుకెళ్తున్నారు నంద్యాల, నందికొట్కూరు పట్టణాలకు చెందిన విద్యార్థులు.

● నంద్యాల పట్టణం సరస్వతీనగర్‌కు చెందిన రాజ్‌కుమార్, సునీత బాయ్ దంపతుల కుమారుడు సాయికుమార్ టెక్కె. పురపాలక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. తండ్రి సమోసాలు విక్రయిస్తూ.. తైక్వాండోలో శిక్షకుడిగా ఉన్నారు. సాయికుమార్ చిన్నతనం నుంచి క్రీడలంటే ఆసక్తితో తైక్వాండోలో రాణించాలని నిర్ణయించుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులున్నా 2020 నుంచి శిక్షణ తీసుకుంటూ పతకాలు సాధిస్తున్నాడు.

పోటీల్లో సాధించిన బహుమతులతో సాయికుమార్

విజయాలు, పతకాలు

- 2022 అక్టోబర్‌లో నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య బహుమతి గెల్చుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక.
- 2022 అనకాపల్లెలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య బహుమతి.
- 2022 తిరుపతిలో బ్లాక్ బెల్ట్.
- 2024 జూన్‌లో నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు బహుమతి.
- గతనెల కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో వెండి బహుమతి.

పట్టు సాధించి.. విజయం సాధించి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణం బైరెడ్డి రాజశేఖర రెడ్డినగర్ కాలనీకి చెందిన లాయర్ బి.వెంకటేశ్వర్లు, చంద్రావతి దంపతుల కుమారుడు హర్షవర్ధన్ ఏడో తరగతి చదువుతున్నాడు. గతేడాది నుంచి తైక్వాండోలో మాస్టర్ రాంబాబు వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు. అనతికాలంలో పట్టు సాధించాడు. తైక్వాండోలో ప్రత్యర్థిని ఎలా ఓడించాలన్న మెలకువలు నేర్చుకున్నాడు. అండర్-14 విభాగంలోని 80కిలోల బరువులో గతనెల 12నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఏషియన్ ఇంటర్‌నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనపరిచి బంగారు పతకాన్ని సాధించాడు.

బంగారు పతకం అందుకున్న హర్షవర్ధన్ నాయుడితో శిక్షకుడు



నంద్యాల పాతపట్టణం: నృత్య ప్రదర్శనలో పాఠశాల చిన్నారులు

బాలల దినోత్సవం

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, కార్యాలయాల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలల్లో పిల్లలు దేశ నాయకులు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

మిడుతూరులో నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసిన తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథరామయ్య

ఆత్మకూరు: ఆత్మకూరు నలంద హైస్కూల్‌లో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు

మహారాజశ్రీ ఘనమైన నంద్యాల 3వ అదనపు జిల్లా కోర్టు నందు ఒరిజినల్ దావా నెం.78/2015లో అమలు అర్జీ నెం.31/2024

దాగి రామబ్రహ్మం, వయస్సు: సుమారు 65 సంవత్సరములు, తండ్రి: పుల్లయ్య, హిందూ, వ్యాపారం, ఫ్లాట్ నెం.జి.402, శిల్పా లైన్‌బో అపార్ట్‌మెంట్స్, యస్.బి.ఐ.కాలని, నంద్యాల టౌన్ & జిల్లా. ...అర్జీదారు/డిక్రీహోల్డర్

V/s.

పొలాది నూకరాజు, వయస్సు: సుమారు 67 సంలు, తండ్రి: లేట్ రామారావు, హిందూ, వ్యాపారం, నివాసం: 25/632, శ్రీనివాస నగర్, నంద్యాల టౌన్ మరియు జిల్లా. ...రెస్పాండెంట్/జడ్జిమెంట్ డెటార్

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు అమలు అర్జీలో డి.హెచ్.ఆర్‌కు రావలసిన అమలు అర్జీ మొత్తము రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ యొక్క షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని హైకోర్టు ద్వారా బహిరంగ వేలం వేయుటకు అమలు అర్జీ దాఖలు చేయడమైనది. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తేది: 11.12.2025వ తేదీన ఉదయం గం10.30 నిలకు హైకోర్టు నందు వేలం వేయుటకు కోర్టు వారు నిర్ణయించినారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు ఆసక్తిగల వేలం పాటదారులు, వేలంలో పాల్గొనవచ్చును. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి విషయంలో ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల హైకోర్టు ఎదుట తేది: 11.12.2025న హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసిందిగా తెలియజేయడమైనది. లేనంతట మీ పరోక్షములో వేలం షరతుల మేరకు షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలం వేయుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి యొక్క వివరం

నంద్యాల జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మున్సిపల్ పరిధిలోని ఇంటి యొక్క వివరము: సర్వే నెం.716 పైకి, విస్తీర్ణం: ఎక.0-05 1/2సెంట్లు, స్థల విస్తీర్ణము: 267.8 చదరపు గజములు, ఇ.నెం.25/632 మరియు 25/632-ఎ, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు.

హద్దులు: (రిజిష్టర్ దస్తావేజు నెం.2195/1989 తేది 31.07.1989 ప్రకారం)

తూర్పు: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.సి-39, **ఉత్తరం:** ప్లాట్ నెం.సి-48, **దక్షిణం:** ప్లాట్ నెం.సి-50

డిక్రీహోల్డర్ విలువ: Rs.25,00,000-00

అమీన యొక్క విలువ: Rs.40,00,000-00

సబ్ రిజిస్ట్రార్ యొక్క విలువ: Rs.65,07,900-00

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)
తాతిరెడ్డి రామగోపాలరెడ్డి
వాది తరపున అడ్వకేటు
నంద్యాల. సెల్: 94402 12642.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఓటరు నమోదుపై అవగాహన

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్‌యాదవ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో(వీసీ) ఆళ్లగడ్డ నియోజకవర్గ బీఎల్వోలు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 2002 ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితా సరిచూడాలని ఎన్నికల అధికారి వీసీ ద్వారా ఆదేశించారు. ఓటరు మ్యాపింగ్‌ను పకడ్బందీగా చేయాలన్నారు. ఓటరు నమోదు, తొలగింపు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దారు(ఏఈఆర్వో) జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలకు సంబంధించి బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి రాంభూపాల్‌రెడ్డి, తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి,న్యూస్‌టుడే: మరమ్మతుల కారణంగా మండలంలోని ఊటకొండ, జలదుర్గం, గోపాలనగరం, మాధవరం, రామకృష్ణాపురం, గార్లదిన్నె తదితర గ్రామాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 13 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ వినయ్ కుమార్ పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల పట్టణంలో ఎక్కడ చూసినా రహదారులపై పశువుల సంచారంతో వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- రాముడు, గ్రామస్థుడు.
✔: పరిశీలించి చర్యలు చేపడతాం.
- ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

ఆళ్లగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు ప్రధాన రహదారిపై మురుగు పారుతోంది. వాహనాలు జారి కింద పడుతున్నాయి. **-నరసింహ, ప్రయాణికుడు.**
✔:కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే కాల్వలు నిర్మిస్తాం. **-నూర్జహాన్, ఎంపీడీవో.**
✔: ?: కటికవానికుంట గ్రామంలోని చావిడి వద్ద అపరిశుభ్రంగా నెలకొంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. **- లక్ష్మీదేవి.**
✔: గ్రామంలోని సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: ఆర్ఎస్ రంగాపురం నుంచి గూటుపల్లె వెళ్లే దారిలో శ్మశానం పక్కన మట్టి కుప్పలు, వ్యర్థాలు వేస్తున్నారు. **- ప్రయాణికులు.**
✔: రహదారి పక్కన వ్యర్థాలు వదలకుండా చర్యలు తీసుకుంటాం. **- మల్లికార్జున, ఈవోఆర్డీ.**
?: కొలుములపల్లె గ్రామంలో శ్మశానం పక్కనే చెత్తాచెదారం వేస్తున్నారు. కొలుములపల్లె గ్రామస్థులు.
✔: గ్రామస్థులకు అవగాహన కల్పించి చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకుంటాం.
- నాగప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని వెలగటూరు రోడ్డులో ఎస్సీ బాలికల వసతి గృహం వద్ద మురుగు పారుతోంది. - బాషా, స్థానికుడు.
✔: పరిశీలించి పనులు చేపడతాం.
- ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

విజేతలకు బహుమతులను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు వై.సురేష్‌బాబు, జి.సురేష్‌బాబు పేర్కొన్నారు. బేతంచెర్ల పట్టణంలోని శ్రీనారాయణ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీల్లో యజ్ఞప్రియ (పదో తరగతి), అఖిలేశ్వరి (పదో తరగతి), సాజియా (ఎనిమిదో తరగతి) అనే విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందించారు.

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నిలిచిన సరఫరా.. నిండుకున్న సరకులు

పరిశీలన

అంగన్‌వాడీ కేంద్రాల్లో సరకులు నిండుకున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడం కోసం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సాగుతోంది. అయితే కేంద్రాలకు సరకుల సరఫరా కాకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిలిచి మహిళలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' శుక్రవారం నిర్వహించిన పరిశీలన కథనం.

నాణ్యత అంతంతే..

ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో నాలుగో అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పదార్థాలు సరిగా అందలేదు. గర్భిణులు, బాలింతలకు అందజేసే ఖర్జూరా, అటుకులు, రాగి పిండి, చిక్కీలు సరిపడినంత సరఫరా కాలేదు. దీంతో లబ్ధిదారులకు కేవలం బియ్యం, నూనె, కందిపప్పు మాత్రమే పంపిణీ చేసినట్లు అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు తెలిపారు. కేంద్రంలో 25 మంది చిన్నారులు ఉండగా శుక్రవారం 8 మంది మాత్రమే హాజరయ్యారు. వారికి అన్నం, పప్పు, గుడ్డును ఆయా అందించారు. చిన్న పరిమాణం ఉన్న గుడ్లు ఉండటమే గాక వాటిపై మార్కులు లేవు.

– న్యూస్‌టుడే, అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం)

రెండు నెలలుగా అందని వైనం

డోన్ ఎనిమిదో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

డోన్ పట్టణంలోని ఎనిమిదో అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న లబ్ధిదారుల సంఖ్యకు తగ్గట్టు సరకులు రాకపోవడంతో కొందరికి పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రంలో ఆరేళ్లలోపు చిన్నారులు 120 మంది, గర్భిణులు 21 మంది, బాలింతలు 13 మంది ఉన్నారు. టేక్ హోమ్ రేషన్ సరకులు పది మందికి అందలేదు. నెలలో 5వ తేదీ లోపు కేంద్రం పరిధిలో ఉండే గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సంబంధించి టీహెచ్ఆర్ ఇచ్చేందుకు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలి. ఆలస్యంగా రిజిస్ట్రేషన్ చేస్తే సరకులు రావు. రెండు నెలల నుంచి ఇదే పరిస్థితి ఏర్పడటంతో సరకులు అందని పరిస్థితి ఏర్పడింది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

సంజామల, న్యూస్‌టుడే: పేరుసోముల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 19 మంది చిన్నారులు ఉండగా శుక్రవారం 14 మంది హాజరయ్యారు. నాలుగు నెలలుగా కూరగాయల బిల్లులు పడటం లేదని అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పుల్లమ్మ తెలిపారు.

ముద్రలేని గుడ్లు

కోవెలకుంట్ల మండలంలోని బిజనవేముల గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో సరఫరా అయిన కొన్ని గుడ్లు కుళ్లిపోయాయి. అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 13 మంది బాలలు కాగా.. శుక్రవారం 8 మంది హాజరయ్యారు. పరిశీలన సమయంలో ఆరుగురు ఉన్నారు. గుడ్లపై మార్కు లేదు. తొమ్మిది మంది బాలింతలు, ముగ్గురు గర్భిణులు కాగా 11 మందికి మాత్రమే మొదటి విడత కిట్లు పంపిణీ చేశారు.

– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల గ్రామీణం

సర్వర్ సమస్య.. జనం నిరీక్షణ

కొత్తగా సదరం ధ్రువపత్రం పొందేందుకు దివ్యాంగుల కోసం సచివాలయాల్లో సదరం స్లాట్ బుకింగ్‌ను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పత్రం పొందితేనే ప్రభుత్వం అందించే పింఛన్లను పొందేందుకు వీలుంటుంది. మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి సర్వర్ సమస్య తలెత్తడంతో పలు సచివాలయాల్లో ఒకటి కూడా రిజిస్ట్రేషన్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. గాంధీనగర్ ఒకటో సచివాలయంలో మధ్యాహ్నం 3గంటల వరకు ఒక్కటీ రిజిస్ట్రేషన్ కాలేదు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

రహదారి అధ్వానం.. కష్టాలే నిత్యం

అవుకు మండలంలోని చిన్నకొట్టాల-నిచ్చెనమెట్ల రహదారి ప్రమాదకరంగా మారింది. రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరగడంతో రాకపోకలు సాగించలేక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. చీకటి పడితే గ్రామానికి వెళ్లడం పెద్ద సమస్యగా మారిందని చిన్నకొట్టాల వాసులు తెలిపారు. విధిలేని పరిస్థితుల్లో చెన్నంపల్లె మీదుగా 6 కి.మీ. చుట్టూ తిరిగి గ్రామానికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. – న్యూస్‌టుడే, అవుకు

స్తంభం వాలింది.. ప్రమాదం దాగుంది

ఆళ్లగడ్డ నుంచి అహోబిలం వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల వర్షాలకు పూర్తిగా ఒరిగిపోయాయి. ప్రధానంగా హరినగరం సమీపంలో రహదారికి పక్కనే విద్యుత్తు స్తంభం పూర్తిగా వాలిపోయింది. వరి పొలంలో ఉన్న ఆ స్తంభం కూలే దశలో ఉండటంతో కూలీలు ప్రమాదకరంగా పనులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

అన్నదానానికి నాలుగేళ్లు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ప్రతి రోజూ అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీశ్వర ప్రసాద్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు డా. గంగన్న అన్నదానం చేశారు. నాలుగేళ్లుగా దాతల సహకారంతో వీరు అన్నదానం చేస్తున్నారు. రాబోయే రోజుల్లోనూ అన్నదానం ఇలాగే కొనసాగిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో డా.రాజ్యలక్ష్మి, దాతలు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

స్పందించారు.. చర్యలు చేపట్టారు

డోన్, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఓ వైపు వాలిపోయి ప్రమాదకరంగా ఉన్నాయని శుక్రవారం 'వాలిన స్తంభాలు..వణికిస్తున్నాయ్' అంటూ ప్రచురితమైన చిత్ర కథనంపై విద్యుత్తు అధికారులు స్పందించారు. మరమ్మతులు చేయించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో ప్రధాన రహదారిలో గుంత ప్రమాదకరంగా మారిందని 'ఈనాడు'లో ఈ నెల 13వ తేదీన 'రహదారి గుంత. పడితే చింత' చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గుంతను పూడ్చివేసేలా చర్యలు తీసుకున్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త ఇందిరానగర్‌లోని వీధుల్లో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కాల్వలను శుభ్రం చేయడం లేదు. సమస్య తెలియజేస్తూ 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగాలో వార్త ప్రచురితమైంది. పారిశుద్ధ్య విభాగం ఇన్‌ఛార్జి అధికారి సునీల్ స్పందించి సిబ్బందితో కాల్వల్లోని వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

ప్యాపిలి,న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలను విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నమ్మకమైన సేవలు అందించాలి

డోన్, న్యూస్‌టుడే: ప్రజల్లో నమ్మకం పెంచుకునేలా ముందుకెళ్తేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజలకు మేలు జరిగేలా, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తే నమ్మకం పెరుగుతుందన్నారు.

లక్ష్యాలు ఉంటేనే ఉన్నత శిఖరాలు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. ప్రభుత్వం బాలికల చదువు కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థినులు ఇష్టంతో చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, న్యాయవాదులు ఆజం ఉశేన్, నరసింహారెడ్డి, తులశీశ్వరమ్మ, ఎం.రఘురామిరెడ్డి, ముజాహిద్ పాల్గొన్నారు.

నేలబెలుం తిరునాలకు వేళాయె

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: బందార్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన నేలబెలుం మల్లేశ్వరస్వామి తిరునాల వేడుకలు ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్తికమాసం కడ సోమవారం సందర్భంగా ఉత్సవం నిర్వహిస్తారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాలకు సరిహద్దున ఈ దేవాలయం ఉండటంతో భక్తులు సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రి ఆర్టీసీ డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించారు. గ్రామానికి చెందిన చిన్న కల్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

కలశ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో శని, ఆదివారాల్లో కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకుడు వెంకటరమణనాయక్ తెలిపారు. ఆదివారం కార్తిక వనభోజనాలు ఉంటాయన్నారు.

బాలల పండగ.. ఆనందం నిండుగా

ఆళ్లగడ్డ పట్టణంలో పాల్గొన్న అధ్యాపక బృందం



చాగలమర్రి పట్టణంలోని గ్రంథాలయంలో..

ఉయ్యాలవాడ: మాయలూరు ఉన్నత పాఠశాలలో..

మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అధికారులు, ఉపాధ్యాయులు తెలిపారు. నెహ్రూ జయంతి సందర్భంగా డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లి నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాలలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

డోన్ పట్టణం: కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో..

బేతంచెర్ల: ప్రోత్సాహక బహుమతులు అందుకున్న విద్యార్థులు

డోన్: కస్తూర్బా గాంధీ విద్యాలయంలో..

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు క్రీడాకారులకు సూచించారు. పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-14 బాలురు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-16 బాలికలు పాల్గొననున్నట్లు తెలిపారు.

శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులతో డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ స్థాయిలో పేరుప్రఖ్యాతలు తెచ్చేవి క్రీడలేనని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఎమ్మెల్యే తన సొంత ఖర్చుతో క్రీడా సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు.

చెడు అలవాట్లతో భవిష్యత్తు నాశనం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రీడ్, జ్ఞాన సరస్వతి జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు 'నషా ముక్తా యువ వికసిత్ భారత్' అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మందుబాబులకు సరికొత్త శిక్ష

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన వారిని పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్ వారిని మద్యంతో కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు వారంతా ప్లకార్డులు పట్టుకుని రద్దీ కూడళ్లలో తిరుగుతూ మద్యంతో కలిగే నష్టాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఐటీఐ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలయ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం నాయకులతో పాటు, పట్టణ ప్రజలంతా ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తే త్వరితగతిన పూర్తవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తాము ఎప్పటికీ సహకరిస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

వనభోజనాలు ఐక్యతకు దోహదం

డోన్, న్యూస్‌టుడే: కార్తిక వనభోజనాలతో ఐక్యత పెంపొందుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని గంగమ్మ ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త కిరణ్ ఆధ్వర్యంలో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు టీఈ రాఘవేంద్రగౌడ్, నాయకులు సురేశ్, శేఖర్, దిలీప్‌రెడ్డి, గురుస్వామి, గోపాలాచారి పాల్గొన్నారు.

వనభోజనాలకు హాజరైన కమిషనర్ హరిప్రసాద్‌గౌడ్ తదితరులు

డోన్, న్యూస్‌టుడే: వడ్డెరలు విద్యతో పాటు, రాజకీయ రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని గుత్తి సబ్ జైలు సూపరింటెండెంట్ మహేశ్ అన్నారు. శుక్రవారం వడ్డెర కమ్యూనిటీ భవనం వద్ద వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన భోజనాలు నిర్వహించారు. నాయకులు నాగరాజు, మహరాజ్, రామాంజనేయులు, రంగస్వామి, లక్ష్మీనారాయణ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

పాల పొంగళ్ల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఆధ్యాత్మికం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని అమ్మవారిశాలలో కార్తిక మాసం శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గుర్రప్ప స్వామి పాల పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు.

సిమెంట్‌నగర్(బేతంచెర్ల),న్యూస్‌టుడే: సిమెంట్‌నగర్ గ్రామ సమీపంలో సుంకులమ్మ ఆలయంలో కార్తిక శుక్రవారం సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్థులు నిర్వహించారు. గ్రామానికి చెందిన బండి ఓంశివ, కుమార్, మహేష్, బండి శివకృష్ణలు రూ.7 లక్షలతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పురోహితులు, భక్తులు

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతపేట ఆంజనేయ స్వామి ఆలయంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మహిళలు కార్తికదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

సంక్షిప్త సమాచారం

చాగలమర్రి, న్యూస్‌టుడే: అంతర పంటల సాగుపై ఉద్యానవన శాఖ అధికారి దస్తగిరి అవగాహన కల్పించారు. ముత్యాలపాడు, చింతల చెరువు, పెద్దవంగలి గ్రామాల్లో ఆయన ఆయిల్‌పాం తోటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో మధుమేహం, రక్తపోటు కేసుల సంఖ్య పెరుగుతోందని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వాతి పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు వ్యాధులపై అవగాహన కల్పించారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలి మండలంలోని ఓ పత్రికా విలేకరిపై నమోదు చేసినట్లు జలదుర్గం పోలీసులు శుక్రవారం తెలిపారు. డబ్బు చెల్లించాలని, లేకపోతే పత్రికలో ప్రతికూల వార్తను ప్రచురిస్తామని బెదిరించినట్లు మామిళ్లపల్లె అంగన్‌వాడీ కార్యకర్త నర్సమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: బేతంచెర్ల పశువైద్యశాల సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ వసంతలక్ష్మిని కర్నూలు డివిజన్ ఉప సంచాలకులుగా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. డోన్ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.నాగరాజు బేతంచెర్లకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: అరికట్ల సుంకిరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ, సోదరుడు రాజారెడ్డి హామీ ఇచ్చారు. భీమునిపాడు గ్రామంలో కడప కేంద్ర కారాగారంలో గుండెపోటుతో మృతిచెందిన సుంకిరెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే బిహార్ ప్రజలు ఎన్డీఏకు విజయాన్ని అందించి పట్టం కట్టారని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: మందు తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై సురేష్ హెచ్చరించారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తామని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ఆయకట్టు దారి.. అవస్థలే మరి

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఎస్సార్బీసీ ఆయకట్టు రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే. రహదారులు బాగా లేకపోవడంతో పంట దిగుబడులు ఇళ్లకు తెచ్చుకునేందుకు వ్యయప్రయాసలు పడాల్సి వస్తోంది. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో దారులు గుంతలమయంగా మారిపోయాయి. పంటలు తెచ్చుకునేందుకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు రైతులు వినియోగించుకుంటారు. రహదారులు అధ్వానంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు.

అన్నదాతల ఆందోళన

ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితే ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సార్బీసీ డిస్ట్రిబ్యూటరీల కింద సాగు చేసిన పంట పొలాలకు వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తోంది. ఇక వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. పంట వేసినప్పటి నుంచి దిగుబడులు ఇంటికి వచ్చే వరకు రైతులు కష్టాలు పడాల్సిందే. పంటలు వేశాక మందులు, వ్యవసాయ సామగ్రి తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు.

అధ్వానంగా పొలం రస్తాలు

★ ఎస్సార్బీసీ ప్రధాన కాల్వ బనగానపల్లి మండలంలో 5వ బ్లాకు నుంచి ప్రారంభమవుతుంది. అక్కడ నుంచి బనగానపల్లి, అవుకు, సంజామల, కోవెలకుంట్ల మండలాలకు 16 బ్లాకులు ఉన్నాయి. ప్రతి బ్లాకుకు సుమారు ఐదు వరకు రస్తాలు ఉంటాయి. ఈ లెక్కన సుమారు 30కు పైగా పొలం రహదారులు ఉంటాయి. కాల్వ ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

ఎస్సార్బీసీ ఎనిమిదో బ్లాకులో బురదమయంగా పొలం దారి

★ ఈ బ్లాకుల కింద వేసిన పంట పొలాలకు వెళ్లే దారులు మూసుకుపోయి కనిపిస్తున్నాయి. ఈ బ్లాకుల కింద వరి, జొన్న, మొక్కజొన్న, మిరప, శనగ, పొగాకు పంటలు సాగు చేస్తారు. కాల్వకు నీరు వచ్చిన దగ్గర నుంచి ఇంత వరకు రహదారులకు బాగు చేయలేదు. కాల్వకు సాగు నీరు వస్తే నిత్యం రైతులు ఉదయం నుంచి రాత్రి వరకు రాకపోకలు సాగిస్తుంటారు.

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

– శివరామిరెడ్డి, రైతు, బనగానపల్లి

పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలినడక కూడా కష్టమైంది. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు తీసుకొని పంటలు తెచ్చుకునేందుకు నరకం చూసే పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రస్తాలు బాగు చేసేందుకు నిధులు విడుదల చేయాలి.

నిధులు మంజూరైతే పనులు

- మల్లికార్జున, ఎస్సార్బీసీ ఈఈ

ప్రభుత్వానికి నిధులు మంజూరు కావాలని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే తప్పకుండా పంట పొలాలకు వెళ్లే రహదారులను గుర్తించి బాగు చేస్తాం. ఎక్కడైతే అధ్వానంగా ఉన్నాయో గుర్తించి తాత్కాలికమరమ్మతులు చేస్తాం.

(c) eenadu

ఆ ఊరి దేవుడిని అందరూ చూడాలని..

పూర్వం పెద్దలు ఏం చేసినా దానికి అర్థం.. పరమార్థం ఉంటుంది. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల వాసులు ఇదే తీరున ఆలోచించారు. తమ ఊరి ఆలయం కనీసం పది గ్రామాలకైనా కనిపించాలని భావించారు. అనుకున్నదే తడవుగా విద్యావాగు ఒడ్డున 105 ఏళ్ల కిందట శివాలయం, 70 అడుగుల గాలి గోపురం నిర్మించారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ.. పరిసర గ్రామాలకు కనిపిస్తుంది. కొన్నేళ్లు పుష్పగిరి పీఠం పర్యవేక్షణలో ఆలయం ఉండగా.. నేడు భక్తుల కానుకలతో నిర్వహణ జరుగుతోంది. పండగలు, ప్రత్యేక మాసాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామస్థులు విరాళాలు పోగేసి ఎప్పటికప్పుడు ఆలయం, గోపురానికి మరమ్మతులు చేయిస్తున్నారు.

– న్యూస్‌టుడే, రెంటపాళ్ల (సత్తెనపల్లి గ్రామీణ)

జిల్లాలోని విద్యా సంస్థల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వినుకొండ చెక్కవాగు సమీపంలోని గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో బాలలు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థినుల భరత నాట్యం, కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

స్త్రీనిధి.. ఉన్నతి రుణాల్ని బొక్కేశారు!

నరసరావుపేట, న్యూస్‌టుడే

పొదుపు మహిళలకు అండగా నిలిచే స్త్రీనిధి, ఉన్నతి రుణాల్ని వైకాపా మద్దతుదారులు బొక్కేశారు. సెర్ప్‌లోని కొందరు ఉద్యోగులు, యానిమేటర్లతో కుమ్మక్కై రూ.కోట్లు నిధులు జేబులో వేసుకున్నారు. తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోవడంతో బకాయిలు పెరిగిపోయి.. ఆ ప్రభావం జిల్లాలోని డ్వాక్రా సంఘాలకు శాపంగా మారింది. పైసా పైసా కూడబెట్టుకుని సక్రమంగా పొదుపు కార్యకలాపాలు నిర్వహించుకుంటున్న సంఘాలు, వాటిలోని సభ్యులు కొత్తగా స్త్రీనిధి, ఉన్నతి రుణాలు పొందలేని దుస్థితి ఏర్పడింది. దీన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపడుతోంది.

వైకాపా మద్దతుదారుల నిర్వాకం

● స్త్రీనిధి రుణాలు అమరావతి మండలంలో సుమారు రూ.60 లక్షలు, అచ్చంపేట మండలంలో రూ.42 లక్షలు దారిమళ్లాయి. సాధారణంగా స్త్రీనిధి రుణాలకు సంబంధించి ఎన్‌పీఏ (రుణ బకాయిలు) ఒక్కో మండలంలో రూ.2 లక్షలలోపు ఉంటాయి. వైకాపా నాయకుల నిర్వాకంతో సగం మండలాల్లో రూ.60 నుంచి రూ.70 లక్షల వరకు ఉన్నాయి.

● ప్రస్తుత ఆర్థిక సంవత్సరం స్త్రీనిధి కింద జిల్లాలో 17,713 మంది డ్వాక్రా మహిళలకు రూ.486.05 కోట్ల రుణాలు అందించాలనేది లక్ష్యం. 2,467 మందికి రూ.68 కోట్లు అందేలా చర్యలు చేపట్టారు. ఇందులో రూ.35 కోట్ల వరకు గ్రౌండింగ్ పూర్తయ్యింది. రుణ అర్హత సాధించలేపోయిన 17 మండలాల్లోని డ్వాక్రా మహిళలు స్త్రీనిధి నుంచి కొత్త రుణాలు ముఖ్యంగా పిల్లల చదువులు, పెళ్లిళ్లకు 30 పైసలకే రూ.లక్ష రుణం పొందలేని దుస్థితి నెలకొంది.

● జిల్లాలో సత్తెనపల్లి, ముప్పాళ్ల, నకరికల్లు, బెల్లంకొండ, రాజుపాలెం, పెదకూరపాడు, రొంపిచర్ల, శావల్యాపురం, చిలకలూరిపేట, నాదెండ్ల, నూజెండ్ల మండలాల్లోని డ్వాక్రా మహిళలకే ఇప్పటివరకు స్త్రీనిధి రుణాలు తీసుకునేందుకు అర్హత లభించింది.

నిధులు జేబుల్లోకి..

డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధుల కల్పనకు ఉన్నతి పథకం కింద అందించిన రుణాల్ని వైకాపా ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు తినేశారు. అన్ని మండలాల్లో నిధుల దుర్వినియోగం జరిగింది. జిల్లావ్యాప్తంగా రూ.97 లక్షలకు గాను 18 శాతమే ఇప్పటివరకు రికవరీ చేశారు. గతంలో ఉన్నతి రుణం తీసుకున్న సభ్యురాలుండే ఆ సంఘం అంతటికీ కొత్త రుణాలు అందించే అవకాశం మొన్నటివరకు లేదు. కూటమి ప్రభుత్వం నిబంధనలు సడలించి గతంలో రుణాలు తీసుకోని వారికి కొత్తగా అందించేలా చర్యలు తీసుకుంది. తద్వారా 5,800 మంది మహిళలు ఇప్పటివరకు అర్హత సాధించారు. ఈ ఏడాది 6,589 మందికి రూ.122.07 కోట్లు రుణాలు ఇవ్వాలనేది ప్రణాళిక. స్త్రీనిధి, ఉన్నతి రుణాల దుర్వినియోగంపై చర్యలు తీసుకుంటున్నామని డీఆర్‌డీఏ అధికారులు చెప్పారు. లక్ష్యాల మేరకు రుణాల పంపిణీకి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డ్వాక్రా మహిళలు

ముగ్గురి ఖాతాల్లో రూ.3 కోట్లు

❖ వైకాపా హయాంలో చేయని పనులకు బిల్లులు

❖ ఎన్నెస్పీ డివిజన్ స్థాయి అధికారుల సహకారం?

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, దాచేపల్లి

వైకాపా హయాంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కాలువల మరమ్మతులు చేయకపోయినా చేసినట్లు గుత్తేదారులు దొంగ బిల్లులు పెట్టడమే కాకుండా నిధులు తమ ఖాతాల్లోకి జమ చేయించుకున్నారు. ఇందులో ఎన్నెస్పీ డివిజన్ స్థాయి అధికారులది ప్రధాన పాత్ర ఉందన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇలా ఎలా జరిగిందని ప్రస్తుత ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, ప్రజాప్రతినిధులు ఆరా తీసి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

ఏం జరిగిందంటే..

గత ప్రభుత్వ హయాంలో గురజాల మండలానికి చెందిన వ్యక్తితో పాటు దాచేపల్లి మాజీ ఎంపీపీ, మాచవరం ఎంపీపీ కుమారుడు గుత్తేదారులుగా ఎన్నెస్పీ కాలువల మరమ్మతు పనులు చేజిక్కించుకున్నారు. పనులు నాసికరంగా చేపట్టారు. కొన్ని చేయనే లేదు. రూ.3 కోట్ల మేర పనులు చేసినట్లు నకిలీ ఎంబుక్కులు సృష్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బిల్లులకు బ్రేక్ పడింది. కాగా, వైకాపా ప్రభుత్వ హయాంలో పని చేసిన ఎన్నెస్పీ అధికారుల్లో ముగ్గురు చక్రం తిప్పారు. బిల్లులు ఎలా మంజూరు అవుతాయో సలహాలు ఇచ్చి కోర్టుల్లో కేసులు వేయించారు. గుత్తేదారుల ఖాతాల్లో నగదు జమ కావాలంటే అధికారులు ఓటీపీ నమోదు చేయాలి. అప్పుడు ఏఈ.. ఇప్పుడు డీఈగా ఉన్న వ్యక్తి ఫోన్ నంబరు నుంచి ఓటీపీ నమోదయ్యాకే నగదు ఖాతాల్లో పడినట్లు తెలిసింది. అలా ఈ ఏడాది సెప్టెంబరులో రూ.3 కోట్లు గుత్తేదారుల ఖాతాల్లో జమయ్యాయి. ఇందుకు ప్రతిగా ఎన్నెస్పీ డివిజన్ స్థాయి అధికారులకు రూ.22 లక్షలు ముట్టినట్లు సమాచారం. చేయని, నాసిరకంగా చేసిన పనులకు దొంగబిల్లులు పెట్టి డబ్బులు డ్రా చేసిన విషయమై నీటి సంఘాల ప్రతినిధులు, ఎన్నెస్పీ అధికారుల్లో చర్చ నడుస్తోంది.

విద్యుత్తు చౌర్యం.. భారీగా కేసులు

గుంటూరు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న 16 మందిపై కేసులు నమోదు చేసి రూ.77 లక్షల అపరాధ రుసుం వసూలు చేసినట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్‌ఏ కరీం, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.సింగయ్య శుక్రవారం తెలిపారు. ఆపరేషన్స్ విభాగ పర్యవేక్షక ఇంజినీర్ పి.విజయకుమార్ ఆధ్వర్యంలో మాచవరం మండలం కె.జి.పాడు, పిల్లుట్ల, పిన్నెల్లి, మొర్జంపాడు, కొత్తపాలెం, గోవిందాపురం, తురకపాలెం, మోర్జంపాడు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేసినట్టు వివరించారు. 145 మంది సిబ్బంది 49 బృందాలుగా ఏర్పడి 5,397 సర్వీసుల్ని పరిశీలించినట్టు తెలిపారు. అనుమతించిన కేటగిరీ కాకుండా ఇతర కేటగిరీల్లో విద్యుత్తు వినియోగిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసి రూ.4 లక్షలు, అనుమతించిన లోడుకంటే అదనంగా వాడుతున్న 31 మంది నుంచి రూ.93 లక్షలు వసూలు చేశామన్నారు. తనిఖీల్లో ఆపరేషన్స్ విభాగ డీఈఈ టి.వీరేశ్వరరావు, డీఈఈలు శ్రీనివాసరావు, రవికుమార్, మల్లికార్జునప్రసాద్, ఆపరేషన్స్ ఏఈ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వారి గురించి 86397 41050 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు.

ఇమామ్, మౌజన్లకు తీపికబురు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇమామ్, మౌజన్లకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. ఏడాది బకాయిల్ని బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. వక్ఫ్ బోర్డు పరిధిలో నమోదైన మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మౌజన్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందిస్తోంది. గతంలోని ప్రోత్సాహకాన్ని పెంచింది. దీనికి తోడు వైకాపా ప్రభుత్వం బకాయి పెట్టి వెళ్లిన వాటనీ విడుదల చేసింది.

బ్యాంకు ఖాతాల్లో గౌరవ వేతనం జమ

2024 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్, మే, జూన్ నెలలు.. 2025 జనవరి నుంచి సెప్టెంబరు వరకు.. మొత్తం 12 నెలల గౌరవ వేతనాన్ని ఒకేసారి విడుదల చేసింది. ఇమామ్‌లకు నెలకు రూ.10 వేల చొప్పున రూ.1.20 లక్షలు, మౌజన్లకు నెలకు రూ.5 వేల చొప్పున రూ.60 వేలను బ్యాంకు ఖాతాలకు మైనార్టీ సంక్షేమ శాఖ జమ చేసింది. జిల్లాలో 373 మంది ఇమామ్‌లు, 373 మంది మౌజన్లు కలిపి 746 మందికి గౌరవ వేతనం లభించింది. మసీదుల మరమ్మతులకు నిధులు అందించేందుకు మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తోంది. ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాలతో ఎలాంటి ఆదాయం లేని మసీదుల నిర్వహణకు ఉన్న ఇబ్బందులు తొలగిపోనున్నామని ముస్లిం మైనార్టీ పెద్దలు తెలిపారు.

ఆ చెరువు.. ఆదర్శం

తటాకాల అభివృద్ధిపై ప్రజల ఆశలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

'గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు అభివృద్ధి దేశానికి ఆదర్శం. ఇదే స్ఫూర్తితో దేశంలోని చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుడతాం. చెరువుల పునరుద్ధరణతోపాటు చెక్‌డ్యామ్‌ల అభివృద్ధి ద్వారా రైతులకు మేలు చేస్తాం' అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఆయన మాటలు నిజం కావాలని.. పట్టణాల్లోని చెరువులనూ బాగు చేసి ఆహ్లాదం పంచేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈక్రమంలో ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో జనంలో ఆశ చిగురిస్తోంది.

గురజాల సుంకరకుంట చెరువు

మంజూరైన నిధులు (రూ.కోట్లలో)

పట్టణం	చెరువు	మొత్తం
నరసరావుపేట	కత్వా	5.60
చిలకలూరిపేట	కామేపల్లి, కోటమ్మ	3.26
పిడుగురాళ్ల	పెద్ద చెరువు	11.51
వినుకొండ	ఊర చెరువు	1.45
గురజాల	సుంకరకుంట	2.10
మాచర్ల	పాతమంచినీటి	6.60
సత్తెనపల్లి	పాతమంచినీటి	0.72

నరసరావుపేట నరసరావుపేటను ఆనుకుని వల్లప్ప, కత్వా చెరువులున్నాయి. వీటిల్లో సంవత్సరం పొడవునా నీరు ఉంటుంది. వల్లప్ప చెరువు 64 ఎకరాలు ఉండేదని.. సుమారు 12 ఎకరాల వరకు ఆక్రమణలకు గురైందని స్థానికులు చెబుతున్నారు. కత్వా చెరువు 64 ఎకరాల్లో విస్తరించి ఉంటే ఇందులోనూ చాలా ఆక్రమణకు గురైంది. రెండు చెరువుల సరిహద్దుల్ని గుర్తించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేసి సుందరీకరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

గురజాల మాచర్ల- గుంటూరు జాతీయ రహదారిని ఆనుకుని దైద అమరలింగేశ్వరస్వామి ఆలయం వెనుక భాగాన 60 ఎకరాల్లో సుంకరకుంట చెరువు ఉంది. దీని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలి. పూడిక తీసి.. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి.

వినుకొండ వినుకొండ పట్టణ శివారు లక్ష్మీనగర్‌లోని చెరువును సుందరీకరించాలని ప్రతిపాదనలు పంపించారు. పట్టణాన్ని ఆనుకుని ఉండటంతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుంది.

చిలకలూరిపేట పట్టణంలో కామేపల్లి చెరువు, కాంతయ్యకుంట, తూర్పుమాలపల్లి, కోటమ్మ చెరువులున్నా ఏ ఒక్కటీ సుందరీకరణకు నోచుకోలేదు. పైగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఫెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటుచేయాలని, మొక్కలు నాటి అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

❖ 'జిల్లాలోని పట్టణాల్లో 11 చెరువులను రూ.31.25 కోట్లతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంకా టెండర్లు పిలవలేదు. ఆ ప్రక్రియ పూర్తయ్యాక పనులు చేపడతాం' అని ప్రజారోగ్య శాఖ ఈఈ జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

క్షణాల్లో జీవన ప్రమాణ పత్రం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ప్రతినెలా పెన్షన్‌తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తాము జీవించి ఉన్నట్లు లైఫ్ సర్టిఫికెట్ (జీవన ప్రమాణ పత్రం) ఖజానా కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు నవంబరు 30లోపు.. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు జనవరి, ఫిబ్రవరి నెలల్లో అందజేయాలి. ఇందుకు కార్యాలయాలు, నెట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కూర్చున్న చోటు నుంచే జీవన ప్రమాణ్ పత్రాన్ని సమర్పించే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. దీనికోసం 'జీవన్ ప్రమాణ్ యాప్'ను అందుబాటులోకి తెచ్చింది.

యాప్‌తో పెన్షనర్లకు ప్రయోజనం

రిజిస్ట్రేషన్ ఇలా..

❖ చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి జీవన్ ప్రమాణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ❖ యాప్ తెరుచుకోగానే ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈమెయిల్ ఐడీ సబ్మిట్ చేయాలి.

❖ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయగానే, రౌండ్ సర్కిల్ వచ్చి ముఖ ఆధారిత నిర్ధారణ అడుగుతుంది.

❖ రౌండ్ సర్కిల్‌లో ముఖం స్పష్టంగా కనిపించేలా చరవాణి కెమెరాను ఉంచాలి. అప్పుడు పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ సందేశం వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు : 10,500 మంది	కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు : సుమారు 4 వేల మంది

సమర్పించాలిలా..

రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత యాప్‌ను క్లోజ్‌చేసి మళ్లీ తెరవాలి. తర్వాత పెన్షనర్ ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ అడుగుతుంది. మూడింటి వివరాలు నమోదు చేసి సబ్మిట్ కొట్టగానే పెన్షనర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి.

❖ గతంలో జీవన పత్రం పొందనివారు తమ వివరాలను కొత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది. పేరు, పీపీవో నంబరు, బ్యాంకు, డిపార్ట్‌మెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ, ఇతర వివరాలు సరిచూసుకుని సబ్మిట్ కొట్టాలి. తర్వాత రౌండ్ సర్కిల్‌లో ముఖం స్పష్టంగా కనిపించే విధంగా ఫొటో తీసుకుంటే జీవన పత్రం సమర్పించే ప్రక్రియ పూర్తయినట్లు సందేశం వస్తుంది.

సత్తెన్నపల్లి

వీర పల్నాడుకు ముఖద్వారం సత్తెనపల్లికి ఆ పేరు రావడం వెనుక ఒక సమూహాన్ని నడిపిన వ్యక్తి ఉన్నారు. అతని పేరుతోనే పల్లె వెలిసింది. పల్లవులు, విష్ణుకుండినులు, కాకతీయులు పాలించిన రాజ్యంలో కొంతభాగమే సత్తెనపల్లి అని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. 1707-12 మధ్య కాలంలో ఇక్కడ మానూరు, వాసిరెడ్డి సంస్థానాల పాలన సాగేది. 1777లో వారి మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సత్తెనపల్లి ప్రాంతం మానూరు వారి పాలన కిందకు వచ్చింది. రాజరికం అంతమయ్యే క్రమంలో సత్తెనపల్లిలో వడ్డెరలకు చెందిన కొన్ని ఇళ్లు నిర్మాణమయ్యాయి. ఆ సమూహానికి పెద్దన్న పాత్రను శ్రామికుడు సత్తెన్న పోషించారు. సత్తెన్న పేరిట సత్తెనపల్లి ఏర్పడింది. 1984లో సత్తెనపల్లి పురపాలక సంఘంగా రూపాంతరం చెందింది. 2010లో గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2 హోదా పొందింది. పట్టణంలోని తాలూకా కూడలిలో సత్తెన్న విగ్రహం ఏర్పాటు చేశారు. పట్టణానికి ఐకానిక్‌గా గడియార స్తంభాన్ని ఆర్య వైశ్య సంఘ పెద్దలు నిర్మించారు. – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

స్మార్ట్ కార్డు తీసుకోలేదా?

30 వరకే అవకాశం

వినుకొండ, న్యూస్‌టుడే: పౌరసరఫరాల పంపిణీలో పారదర్శకత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల కిందట స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, చౌకధరల దుకాణాల డీలర్లకు వాటి పంపిణీ బాధ్యత అప్పగించారు. వలస వెళ్లడం, ఇతరత్రా కారణాలతో ఇప్పటికీ వేల కార్డులు లబ్ధిదారులకు చేరలేదు. కార్డులు తీసుకునేందుకు ఈ నెల 30 వరకే గడువు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మొత్తం కార్డులు: 6,30,347

పంపిణీ చేసినవి: 5,68,969

మిగిలినవి: 61,378

తీసుకోకుంటే వెనక్కి.. స్మార్ట్ కార్డులు తీసుకోవాలంటే కార్డులోని సభ్యుల్లో ఎవరో ఒకరు బయోమెట్రిక్ వేసి ఓటీపీ చెప్పాలి. దానిని నమోదు చేసి కార్డు అందజేస్తారు. పంపిణీ కాని వాటి గురించి వివరాలు సేకరించి.. లబ్ధిదారులు వలస వెళ్లారా.. మృతి చెందారా..? అన్న వివరాల్ని డీలర్లు, రెవెన్యూ అధికారుల నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. ఈనెలాఖరులోగా తీసుకోకుంటే కార్డులు వెనక్కి పంపిస్తామని పల్నాడు జిల్లా పౌరసరఫరాల పంపిణీ పర్యవేక్షణాధికారి ఎంవీ ప్రసాద్ తెలిపారు.

తేలుస్తారా... తేమ సంగతి?

❖ సీసీఐ ఆదుకోవాలంటున్న పత్తి రైతులు

❖ మరోవైపు ఎండు తెగులు బెడద

ఈనాడు – అమరావతి

తేమ శాతం పత్తి రైతు కొంప ముంచుతోంది. వరుస వర్షాలకు తోడు మొంథా తుపాను దెబ్బకు పత్తి నీటిలో నానిపోయింది. తాజాగా ఎండు తెగులు విస్తరిస్తోంది. ఈ పరిస్థితుల్లో పల్నాడు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో తీత పూర్తికాగానే పంటను తొలగించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఆరబెడితే 16 నుంచి 20 శాతం వరకు తేమ ఉంటోంది. 12 శాతానికి మించితే తిరస్కరిస్తామని సీసీఐ చెప్పినందున రైతులు.. దళారులకు అమ్ముకుంటున్నారు. వీరు క్వింటాలుకు రూ.5 వేల నుంచి రూ.6,500 వరకు చెల్లిస్తున్నారు. ఓవైపు దిగుబడులు తగ్గి రైతు కుమిలిపోతుంటే ఇప్పుడేమో కనీస మద్దతు ధర దక్కక నలిగిపోతున్నారు. ఈ నెల 17 నుంచి వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

తీత ఖర్చు.. తడిసి మోపెడు

కూలీల కొరత కారణంగా తీత ఖర్చు పెరుగుతోంది. రోజుకు రూ.300 ఇస్తే ఒక్కొక్కరు 15 నుంచి 20 కిలోలలోపే తీస్తున్నారు. దీంతో రైతులు కిలోకు రూ.15 చొప్పున కూలీలతో ఒప్పందం చేసుకుంటున్నారు. క్వింటా పత్తి తీయడానికి రూ.1,500 వెచ్చించాల్సి వస్తోంది. బోరెం కొనుగోలు, పత్తి తొక్కుడు, సీసీఐ కేంద్రానికి రవాణా ఖర్చు కలిపి రూ.300 అవుతోంది.

ఊపందుకోని కొనుగోళ్లు

సీసీఐ ఇవ్వాల్సిన కనీస మద్దతు ధర రూ.8,110. నిబంధనలు కఠినంగా ఉండడంతో రైతులు ఇటువైపు రావడం లేదు. తేమ 18 శాతం వరకు అనుమతించాలని కోరుతున్నా. సీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పల్నాడు జిల్లాలో కేవలం పదిమంది నుంచే పత్తి కొనుగోలు చేశారు. గుంటూరు జిల్లాలో ముగ్గురు రైతులు స్లాట్ బుక్ చేసుకుని రద్దు చేసుకున్నారు. బాపట్లలోనూ బోణీ కాలేదు.

కోలుకోలేని నష్టం

పత్తి 12 ఎకరాల్లో సాగు చేశా. ఎకరాకు 2 క్వింటాళ్లు తీశాం. మరో క్వింటా పత్తి తీయాల్సి ఉంది. మొంథా తుపానుకు పంట దెబ్బతినడంతో తేమశాతం 22 వరకు వస్తోంది. ఎండు తెగులు రావడంతో పంట తీసేస్తున్నాం. ఈ ఏడాది కోలుకోలేని నష్టం వాటిల్లింది. గ్రామంలో రైతులందరిదీ ఇదే పరిస్థితి. బహిరంగమార్కెట్లో క్వింటా రూ.5 వేలకు అడుగుతున్నారు. ప్రస్తుతం తీస్తున్నది నాణ్యంగా ఉండడంతో సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్తాం.

– రమేష్, రైతు, యడవల్లి, చిలకలూరిపేట మండలం

పోషక విలువలు చూస్తే మతిపోతుంది!

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని సూర్యలంక సముద్రతీరం మతి రకం చేపలకు ప్రసిద్ధి. వీటిని కావలు చేపలు అని కూడా పిలుస్తారు. ఏటా నవంబరు నుంచి మార్చి వరకు ఐలా వలలతో మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తుంటారు. వేట బాగా సాగితే ఒక్కోసారి 30 నుంచి 50 టన్నుల వరకు పడతాయి. మతి రకం చేపల్లో ఒమేగా-3, విటమిన్ బి, ఫాస్ఫరస్, కాల్షియం వంటివి పుష్కలంగా ఉంటాయి. కిలో రూ.వందకే లభించే వీటిని కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తుంటారు.

ఆకట్టుకునేలా.. అర్థమయ్యేలా!

మూస పద్ధతికి స్వస్తిపలికి సులువుగా అర్థమయ్యేలా.. కాన్సెప్ట్ ఓరియంటెడ్ బోధనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. పిల్లలు చూపు మరల్చకుండా బోధన చేసేలా గురువుల చేతికి బొమ్మలు, ఆట వస్తువులు, విద్యా సామగ్రితో కూడిన జాదూయి పితార కిట్లు అందాయి. జిల్లాలోని 641 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సమగ్ర శిక్షా అధికారులు కిట్లను అందజేశారు. వీటితో ఉపాధ్యాయులు పాఠం చెబుతుంటే పిల్లలు ఎంతో ఉత్సాహంగా వింటున్నారు. బొమ్మలు, ఆట వస్తువులతో ఆడుకుంటూ విద్యనభ్యసిస్తున్నారు. – న్యూస్‌టుడే, నరసరావుపేట

స్పర్శలేని మచ్చలా.. నిర్లక్ష్యం చేయొద్దు

కుష్ఠు అనుమానితుల గుర్తింపునకు 17 నుంచి సర్వే

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో కుష్ఠు అనుమానితుల్ని గుర్తించేందుకు ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపట్టనున్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలను సర్వే సిబ్బందికి చూపించాలి. అపోహలు, భయాలు వీడి లక్షణాల్ని ముందుగానే గుర్తించి ఉచిత చికిత్సతో కుష్ఠును నయం చేసుకునేందుకు ఇదే సరైన తరుణం.

❖ జిల్లాలో ఆశా కార్యకర్తలు 1,466, వాలంటీర్లు 1,466 కలిపి మొత్తం 2,932 మంది ఇంటింటికి వెళ్లి రెండేళ్లకు పైబడిన వారిని సర్వే చేయనున్నారు. వీరిని 592 మంది పర్యవేక్షించనున్నారు.

ఇవీ అనుమానిత లక్షణాలు

❖ చర్మంపై స్పర్శ లేని మచ్చలు. అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం.
❖ కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం. కాళ్లు, చేతుల తిమ్మిర్లు. కనురెప్పలు మూతపడకపోవడం.
❖ చెవులు, వీపు, మెడపై నొప్పిలేని బొడిపెలు. ❖ చేతి, కాలి వేళ్ల వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం.
❖ చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం. ❖ ముక్కు దిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం.

సంవత్సరం	2022-23	2023-24	2024-25
అనుమానితులు	1,459	9,258	8,044
నిర్ధారణ అయినవారు	58	78	98

❖ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు 34 కొత్త కేసుల్ని గుర్తించారు. గతంలో వ్యాధి బారిన పడిన మరో 57 మంది చికిత్స పొందుతున్నారు.

సర్వేపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

బాధితులకు ఉచిత సేవలు.. 'తొలి దశలోనే కుష్ఠు వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స పొందితే సులువుగా నయమవుతుంది. చికిత్స కాలం 6 నుంచి 12 నెలలు. చికిత్స పొందని రోగుల నుంచి తుంపర్ల ద్వారా ఇతరులకు సోకుతుంది. బాధితులకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత సేవలు అందిస్తున్నాం. ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి కుష్ఠు అనుమానితులు, వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తాం' అని జిల్లా కుష్ఠు నివారణ అధికారి మాధవిలత తెలిపారు.

గురజాడ కవితా పురస్కారానికి అయిదుగురి ఎంపిక

విజయనగరం, న్యూస్‌టుడే: గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కవితల పోటీల్లో ఉత్తమ కవితా పురస్కారానికి అయిదుగురు కవులు ఎంపికైనట్లు గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన సుమారు 190 కవితల్లో సీతారామరాజు (కాకినాడ), గంగవరపు సునీత (చిలకలూరిపేట), అప్సర వలీషా (కోనసీమ, ద్వారపూడి), చినసత్యనారాయణ (విజయనగరం), శ్యామల (విజయనగరం) ఎంపికయ్యారన్నారు. ఈ నెల 30న వీరిని సత్కరిస్తామన్నారు.

CHALAPATHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(AUTONOMOUS)
Chalapathi Nagar, Lam, GUNTUR-522 034
Ph:0863-2524124, 2524125, 9440101685, www.chalapathipharmacy.in

Category-B & SPOT ADMISSIONS I M.PHARMACY

Eligible candidates who have not taken admission in any other college so far may attend SPOT Admissions in I M.Pharmacy with all original certificates on 16/11/2025. The vacant seats created to unreported candidates, shall be filled-up as per guidelines of APSCHE & Convenor APPGECET-2025. College Code : CLPT Principal

(c) eenadu

ట్రెండ్ మారింది.. కలకాలం గుర్తుంటుంది

అతిథులకు మొక్కే బహుమతి ● ప్లాస్టిక్‌కు స్వస్తి పలుకుతుండటంతో పర్యావరణానికి మేలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ట్రెండ్ మారింది.. పర్యావరణ పరిరక్షణపై స్పృహ పెరుగుతోంది. శుభాకాంక్షలు.. శుభకార్యాలు.. మర్యాదపూర్వక పలకరింపు ఏదైనా పుష్పగుచ్ఛాలు, శాలువాలు, మిఠాయిల స్థానంలో పచ్చని మొక్కలు బహుమతిగా అందజేస్తున్నారు. దీంతో నర్సరీల్లో మొక్కల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు జిల్లాలో మొత్తం భూమి విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండాలి. జిల్లాలో ప్రస్తుతం 20.6 శాతమే ఉంది. పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. ప్రజల్లోనూ పర్యావరణ పరిరక్షణపై, మానవాళి మనుగడకు సవాలు విసురుతున్న ప్లాస్టిక్‌ను తరిమికొట్టడంపై అవగాహన పెరుగుతోంది. ప్లాస్టిక్‌కు చెల్లుచీటి పాడి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అన్నివర్గాల ప్రజలు కదులుతున్నారు.

పల్నాడు జేసీ ఛాంబర్‌లో మొక్కలు

పెరిగిన నర్సరీలు

జిల్లాలో భౌగోళిక విస్తీర్ణం 7,30,123 హెక్టార్లు కాగా, అటవీ విస్తీర్ణం 1,50,759 హెక్టార్లు ఉంది. సామాజిక అటవీ విభాగం జిల్లాలోని ఎనిమిది నర్సరీల్లో 23.30 లక్షలు నాటించి ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ చేసింది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో కలిపి 50 లక్షలు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంది. పట్టణాలు, గ్రామాల్లో అన్నిచోట్లా వేడుకల్లో అందమైన పూల మొక్కలతోపాటు ఇంట్లో పెంచుకునే మొక్కలు కానుకగా ఇస్తున్నారు. పుట్టిన రోజు, వివాహ వేడుకల్లో మొక్కలునాటే సంస్కృతి పెరుగుతోంది. పల్నాడు, బాపట్ల జిల్లాలో పదుల సంఖ్యలో పూల మొక్కల నర్సరీలు ఉన్నాయి. రూ.లక్షల్లో మొక్కల విక్రయం వ్యాపారం జరుగుతోంది. వివిధ నర్సరీలు ప్రత్యేకంగా అలంకరణ మొక్కలను కడియం, బెంగళూరు, పుణె తదితర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నాయి.

పాఠశాలలో నాటేందుకు తెచ్చిన మొక్కలతో సత్తెనపల్లి కేంద్రీయ విద్యార్థులు

ఔషధ మొక్కలకు డిమాండ్

ఇంట్లో పెంచుకునే(ఇండోర్) మొక్కలతో పాటు ఔషధ, పూల మొక్కలు, అలంకరణ మొక్కలను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు నర్సరీల నిర్వాహకులు చెబుతున్నారు. క్రోటన్స్, అరెకా ఫాం, స్నేక్ ప్లాంట్, జడేప్లాంట్, అంథోరియం, అగ్లోనెమా, స్పైడర్ ప్లాంట్, లక్కీ బాంబో, పీస్‌లిల్లీ, కలబంద, చామంతి, మనీ ప్లాంట్, తులసి, గులాబీతోపాటు రబ్బర్ మొక్కలను బహుమతిగా ఇచ్చేందుకు కొనుగోలు చేస్తున్నారు. కొందరు పండ్ల మొక్కలైన మామిడి, నేరేడు, జామ, నిమ్మ, ఉసిరిని కూడా అందిస్తూ కలకాలం గుర్తుండేలా చూసుకుంటున్నారు. మొక్కలు బహుమానంగా ఇచ్చే సంస్కృతి పెరగడం మంచి పరిణామంగా ఉందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు.

తితిదే మాజీ ఏవీఎస్‌వో మృతిపై విచారణకు డిమాండ్

వినుకొండ, న్యూస్‌టుడే: తితిదేలో పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుదారుడు తితిదే మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ ఆకస్మిక మృతిపై విచారణ జరిపించాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రభుత్వాన్ని కోరారు. వినుకొండలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పరకామణి చోరీ కేసుపై సీఐడీ దర్యాప్తు చేస్తుండగా ఈ కేసులో ఫిర్యాది సతీష్‌కుమార్ రైలు పట్టాలపై శవమై కనిపించడం అనుమానంగా ఉందని అది హత్యా.. ఆత్మహత్యా.. యాదృచ్ఛికంగా చనిపోయారా అన్న కోణంలో సీఐడీ ఉన్నతాధికారి రవిశంకర్ అయ్యన్నార్‌తో విచారణ చేయించాలని సూచించారు. కేసు కీలక దశకు చేరుకున్న సమయంలో అతని మృతి అనుమానాలకు తావిస్తోందన్నారు.

పెట్టుబడుల హబ్‌గా రాష్ట్రం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ వ్యూహాత్మకంగా పని చేస్తున్నారని, దీనికి విశాఖ సీఐఐ సదస్సు నిదర్శనంగా నిలుస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సదస్సు పెట్టుబడిదారులకు స్వర్గధామంగా విశ్వవ్యాప్త ఖ్యాతిని పొందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల కాలంలోనే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. రాష్ట్రంలో 20లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు లోకేశ్ శ్రమిస్తున్నారని కితాబిచ్చారు. 2014-19 మధ్య రూ.5లక్షల కోట్ల పెట్టుబడులతో 5.13లక్షల ఉద్యోగాలు వచ్చినట్లు వైకాపా హయాంలో అప్పటి పరిశ్రమల మంత్రి గౌతమ్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొన్నారని గుర్తుచేశారు. వైకాపా పాలనలో అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలిపోయాయన్నారు. పెట్టుబడులు నిలిచిపోవడంతో 2019-24 మధ్య 4100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. నిరుద్యోగిత 24 శాతానికి పెరిగిందని వివరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
బ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (15 & 16 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

భూసేకరణలో రైతులకు న్యాయం చేయండి

కలెక్టరేట్ ఎదుట రైతులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ రహదారి 167ఎ నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణకు రైతులకు అందించే నష్టపరిహారం అంశంలో న్యాయం చేయాలని నరసరావుపేట మండల రైతులు జేసీ సూరజ్ గనోరేకు విజ్ఞప్తి చేశారు. జొన్నలగడ్డ, కేశానుపల్లి, గుంట్లగార్లపాడు, ఇస్సపాలెం తదితర గ్రామాల రైతులు శుక్రవారం కలెక్టరేట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా భూమి వాస్తవధర ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలన్నారు. చిన్నరైతులు జీవనాధారమైన భూమిని కోల్పోతున్న అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మూడేళ్లుగా భూసేకరణ అంశంలో రైతుల మనోభావాలను గమనించాలని కోరారు. రైతు నేత నల్లపాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. ఉద్యమంలా సాగాలి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామాల్లో ఉద్యమంగా మార్చే దిశగా పనిచేయాలని శిక్షణ పొందిన పీఏసీ ఆర్పీలను జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి కోరారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కింద ఎంపికైన గ్రామాల్లోని పీఏసీ ఆర్పీలకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అమలు జరుగుతున్న ప్రతి గ్రామంలో కనీసం 50 మంది రైతులకు అవగాహన కల్పించి సంపూర్ణ ప్రకృతి సాగు వైపు మార్చే దిశగా పనిచేయాలని సూచించారు. ఉద్యాన, సెర్ప్, అంగన్‌వాడీ తదితర శాఖలతో కలిసి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ ర్యాలీలు నిర్వహించి రసాయనాల వినియోగాన్ని తగ్గించేలా రైతులను చైతన్యపరచాలన్నారు. ప్రకృతి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు ఈ పద్ధతుల్లో పండించే రైతులకు పీజీఎస్ సర్టిఫికేషన్ లభిస్తుందని, ఈ సమాచారాన్ని రైతులకు తెలియజేసేలా చేయాలన్నారు. తొలుత శిక్షణ పొందుతున్న పీఏసీ ఆర్పీలతో జూమ్ విధానంలో విజయకుమార్ పలు అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు డీపీఎం ప్రేమ్‌రాజు, రాష్ట్ర ఎన్ఎఫ్ఏ మల్లేశ్వర, జిల్లా ఎన్ఎఫ్ఏ వైద్యం, సాంబయ్య నందకుమార్, మేరీ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH: AT AMARAVATI
IA.No.3 of 2025 in W.P.No 2237 of 2025
Between
Indukuri Venkata Rama Raju ... Petitioner
And
The State of Andhra Pradesh & others ... Respondents

NOTICE OF SUBSTITUTE SERVICE

To: Sai Manikanta Agencies, (4th Respondent) Ground Floor, No.4-68, Main Road, Krosuru, Guntur District, Andhra Pradesh, represented by its Partner, Sri Murali Mohan Chaluvadi.

TAKE NOTICE THAT my client Sri I.V.Rama Raju has filed WP No 2237 of 2025 before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati assailing inaction of the respondent authorities particularly the 3rd Respondent, Sri Durga Malleswara Swamy Varla Devasthanam, Vijayawada, relating to tender proceedings in which your firm is a party/4th respondent.

As personal notice dated 04-02-2025 was returned unserved, the Hon'ble Court by order dated 15-09-2025 in I.A. No 3/2025 permitted substitute service by newspaper publication. Therefore you are required to appear before the Hon'ble High Court in WP No 2237/2025 on 03-12-2025, in person or through counsel failing which the case will proceed exparte.

N. BHARAT BABU, Advocate
Counsel for the Petitioner
Flat No. 304, Silver Springs Apartments, LIC Colony, Vijayawada - 520 008 ✆ **98490 83077**

పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోండి

మాచవరం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ విజయకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్చి నెలాఖరులోపు జిల్లా వ్యాప్తంగా పదివేల మందికి సోలార్ పలకలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ పథకానికి ప్రభుత్వం నుంచి రాయితీతో పాటు బ్యాంకు అధికారులు రుణం మంజూరు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాచర్ల ఈఈ సింగయ్య, దాచేపల్లి డీఈఈ వీరేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఏఈ భగవాన్, ఇండియన్ బ్యాంకు అధికారులు, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ విజయకుమార్

నవ్వడమే తప్పయింది

ఆంగ్ల ఉపాధ్యాయుడిపై తెలుగు ఉపాధ్యాయుడి దాడి

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: ఆంగ్ల ఉపాధ్యాయుడిపై తెలుగు ఉపాధ్యాయుడు దాడి చేసిన సంఘటన నాదెండ్ల మండలం చిరుమామిళ్ల ఏపీ ఆదర్శ పాఠశాలలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా... పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఓ గదిలో ప్రిన్సిపల్ లేని సమయంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు ప్రసన్నకుమార్ ఇన్‌ఛార్జిగా ఇన్విజిలేటర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన మరో ఉపాధ్యాయుడితో ఆయన మాట్లాడుతూ ఇద్దరూ నవ్వుకున్నారు. ఇది చూసిన తెలుగు ఉపాధ్యాయుడు కిషోర్ తనను చూసి నవ్వుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆంగ్ల ఉపాధ్యాయుడిపై పరీక్ష అట్టతో దాడి చేయడంతో చేతికి గాయమైంది. గాయపడిన ప్రసన్నకుమార్ చికిత్స కోసం నరసరావుపేట ఆసుపత్రికి వెళ్లారు. దీనిపై ప్రిన్సిపల్ ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. బాధిత ఉపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తెలుగు ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు.

16న జిల్లా స్థాయి సీనియర్ జూడో జట్ల ఎంపిక

మాట్లాడుతున్న జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు

నరసరావుపేట (క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో జిల్లా స్థాయి సీనియర్ జూడో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. జిల్లా పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈనెల 22, 23 తేదీల్లో కాకినాడలో జరగబోయే రాష్ట్ర సీనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన వివరించారు. సమావేశంలో జిల్లా జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహారావు, కొప్పుల పార్వతి పాల్గొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

HEALTH & CARE

చెన్నై, హైదరాబాద్ నగరముల నుండి గుండె, మెదడు, నరముల, ఎముకలు, కీళ్ల నొప్పులు వ్యాధులకు మరియు మానసిక సమస్యలకు ప్రముఖ వైద్యులు తేదీ 16-11-2025న ఆర్ డాక్టర్స్ హాస్పిటల్‌కు వచ్చుచున్నారు ముందుగా అపాయింట్మెంట్ తీసుకున్న వారికి మాత్రమే చూడబడును. 79814 50441 గుంటూరు.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

కర్లపాలెం MRO ఆఫీసు మరియు పోలీస్‌స్టేషన్‌కి అతి చేరువలో (A) 242 చ॥గ॥లో డాబా ఇల్లు (తూర్పు) (B) 193 చ॥గ॥ నివేశన స్థలం (ఈశాన్యం) ఒక్కొటిగా లేదా విడివిడిగా అమ్మకమునకు కలవు. 94915 41758, 94913 35447.

HOUSE FOR SALE

LAKSHMI PURAM

2000 sft, 3 bedroom ground floor sale, @ 6/2 Chandramouli Nagar, Guntur, Mr. Satish Ph no: 99595 44744.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥-40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

ఫార్మ్‌ల్యాండ్ @ వినుకొండ గజం 1,333/- మాత్రమే. సెంటు భూమి కొనండి 3 మకాడమీయా మొక్కలు ఉచితంగా పొందండి. క్లియర్ టైటిల్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83675 22256.

కొలనుకొండ, జయభేరి కన్‌స్ట్రక్షన్ దగ్గర, KIA షోరూం పక్కన, 918 చ॥గ॥ తూర్పు (హైవే) ఫేస్ త్రికోణకారంలో ఉన్న స్థలము అమ్మకము. PH: 99662 28370.

TO LET

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

JOBS

Wanted Accounts Executive to work a reputed company at Guntur. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

Wanted MBA Marketing /Business Development/ Supply Chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST&TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

మార్కెటింగ్ స్టాఫ్ : సతీష్ మాడ్యూలర్స్ కొత్తపేట తెనాలిలో మార్కెటింగ్ చేయుటకు టూ వీలర్ ఉన్నవారు సంప్ర. ✆ 73962 23698, 83280 59104.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు బ్రాంచికి సేల్స్ మేనేజర్ కావలెను & తెనాలి, మంగళగిరి, పిడుగురాళ్లలో కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వ:21-35. ఆకర్షణీయమైన జీతం, TA+INC. అ: ఇంటర్ ఆపైన. టూవీలర్ మస్ట్. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

చెరుకుపల్లి I.D.P.S.లో మార్కెటింగ్ చేయుటకు జంట్స్ స్టాఫ్ అర్హతః డిగ్రీ, జీతంః 12 to 15K & టెలికాలర్స్ మహిళలు కావలెను. అర్హత: ఇంటర్, జీతం: 8to12K 62815 33982, 96033 10994.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతముః (15Kto20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

VIJAYASREE Multi super speciality Hospital నందు పనిచేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్ కావలెను. 1 సం॥ అనుభవం కావలెను. 95531 20127.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు "రిస్పెషనిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్" కావలెను. వివరాలకు ✆ 95056 68456.

ఇకపై మీ ఇంటి వద్దనే ఉండి హాస్పిటల్ సంబంధించి టెలికాలింగ్ ద్వారా work from home జాబ్ చెయ్యవచ్చు. గుంటూరు. 80193 43834.

కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. 81251 10304 ఇన్ కృష్ణ, మచిలీపట్నం, గుంటూరు

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్‌రౌండర్ మాస్టర్స్, వంటమాస్టర్స్, తందూరి అసిస్టెంట్స్, కటర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్, చైనీస్ & ఇండియన్ అసిస్టెంట్స్, పార్సిల్ కౌంటర్ సిబ్బంది కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 2సం॥ ఆటోమేటెడ్ మెషిన్ నందు అనుభవం. 2) PRO's 3) OT టెక్నీషియన్స్ (Min 2సం॥ అనుభవము) 4) నర్సింగ్ Male కావలెను. 94907 93946, 83749 99069.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour **Rs.770/-**
3Ads Package **Rs.1945/-**

5 lines Classified B/W **Rs.650/-**
3Ads Package **Rs.1625/-**

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

అకృత్యం చిదిమేసి.. ఆశలు సమాధి చేసి

కంటెపూడి విద్యార్థికి అంత్యక్రియలు పూర్తి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : కష్టాన్ని నమ్ముకున్న ఆకుటుంబం ఆశలన్నీ కుమారుడిపై పెట్టుకుంది. ఉన్నత చదువు, ఉద్యోగం ద్వారా అండగా ఉంటారని కలలు కంది. విద్యాలయంలో చోటుచేసుకున్న ఓ అకృత్యం వారి ఆశలను చిదిమేసింది. కుటుంబాన్ని కన్నీటిపాలు చేసింది. ఈ ఘటన గ్రామస్థులను కలచివేసింది. సత్తెనపల్లి మండలం కంటెపూడికి చెందిన శివకృష్ణ, జ్యోతి దంపతులకు కుమారుడు ప్రత్తిపాటి సృజన్(19), కుమార్తె షాండీ పిల్లలు. శివకృష్ణ ఆటో నడుపుతూ పిల్లలను చదివిస్తున్నారు. చదువులో ముందుండే సృజన్ పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలో సీటు పొందాడు. ప్రస్తుతం మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 11న ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలో స్నేహితుడి పుట్టినరోజు వేడుకకు హాజరై తిరిగి వస్తున్నాడు. మార్గంలో సీనియర్ విద్యార్థులు 4 గంటలపాటు ర్యాగింగ్ చేశారు. అవమానించి వేదనకు గురిచేశారు. 12న ఉదయం గదిలో ఉరికి సృజన్ వేలాడుతుండగా తోటి విద్యార్థులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు వచ్చి కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లడిల్లారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులు కుమారుడిని హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. విద్యార్థుల ఆందోళన నడుమ అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. ర్యాగింగ్‌కు కారణంగా భావిస్తూ 8 మంది విద్యార్థులను డైరెక్టర్ సస్పెండ్ చేశారు. శవపరీక్ష అనంతరం సృజన్ మృతదేహం శుక్రవారం కంటెపూడికి చేరగా కుటుంబ సభ్యులు, బంధువులు అంత్యక్రియలు చేశారు. కుమారుడు కష్టాలను తీర్చుతాడనుకుంటే ఇలా అనంత లోకాలకు చేరావా తండ్రీ అంటూ తల్లిదండ్రులు రోదన గ్రామస్థులనూ కంటతడి పెట్టించింది. సత్తెనపల్లి గ్రామీణ సీఐ హైమారావు విచారణ చేసి వివరాలు సేకరించారు.

సృజన్ (పాత చిత్రం)

సచివాలయ ఉద్యోగి సీటులో వైకాపా నాయకుడు

సామాజిక మాధ్యమాల్లో వీడియో హల్‌చల్

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామ సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీసు) సీటులో గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సింగారెడ్డి కోటిరెడ్డి కూర్చోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆ సమయంలో అక్కడికి వెళ్లిన గ్రామానికి చెందిన శంకరరావు అనే యువకుడు సిబ్బంది కూర్చోవాల్సిన చోట ఇతర వ్యక్తులు కూర్చునేందుకు ఎలా అనుమతించారంటూ మిగిలిన సిబ్బందిని ప్రశ్నించారు. ఇది విన్న కోటిరెడ్డి కుర్చీ ఖాళీగా ఉంటే కూర్చున్నానని చెప్పారు. దీనికి ఆ యువకుడు మిమ్మల్ని అడగటం లేదని, అధికారులను ప్రశ్నిస్తున్నానని తెలిపారు. అయినా ఈ విషయమై సచివాలయ సిబ్బంది ఏమీ మాట్లాడకుండా మిన్నకుండిపోయారు. ఇదిలా ఉంటే బయటకు వచ్చిన తర్వాత కోటిరెడ్డి తనను బెదిరించి దుర్భాషలాడినట్లు శంకరరావు ఆరోపించారు. గురువారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను శంకరరావు శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. ఈ విషయమై ఎంపీడీవో స్వరూపరాణిని వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. దీనిపై ఎలాంటి పోలీసు కేసు నమోదు కాలేదు.

గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి సీటులో కోటిరెడ్డి

కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

నేటి నుంచి నిర్వహణ

ఆట స్థలం

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ఆట స్థలంలో శనివారం నుంచి మూడ్రోజుల పాటు సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో స్త్రీ పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు ఆధ్వర్యంలో ఆటస్థలాన్ని చదును చేసి మట్టి పోసి రోలింగ్ చేశారు. చుట్టూ ప్రేక్షకుల కోసం గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొంటున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఆటస్థలాన్ని వినుకొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు బాజు, కార్యదర్శి వీరాంజనేయులు, డివిజన్ కోఆర్డినేటర్ వైవీ చిరంజీవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాధాకృష్ణమూర్తి శుక్రవారం పరిశీలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -111 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరం గ్రామానికి చెందిన గడ్డం రామాంజనేయులు(35) నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిరప సాగు చేశాడు. ఇటీవల మొంథా తుపానుకు పంట దెబ్బతింది. అప్పు ఉండటంతో మనస్థాపం చెంది ఈనెల 11న గడ్డిమందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అక్కడ చికిత్స పొందుతూ 13న చనిపోయాడు. భార్య మాధవి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

హోంగార్డు వాహనానికి నిప్పు

రెంటచింతల, న్యూస్‌టుడే : రెంటచింతల పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఓ హోంగార్డు ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారు జామున నిప్పుపెట్టారు. రాత్రి విధులు ముగించుకొని తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో ఇంటి ముందు ద్విచక్ర వాహనం నిలిపి పై అంతస్థులో ఉన్న ఇంటిలోకి వెళ్లారు. విషయం తెలిసి వచ్చే సమయానికే పూర్తిగా కాలింది. పోలీసులు రహస్యంగా విచారణ జరుపుతున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలించి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టిన వాహనం

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

కాలువలో మొసలి సంచారం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ మండల పరిధిలోని బెల్లంకొండ - యర్రబాలెం సాగునీటి కాలువలో మొసలి సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నాగిరెడ్డిపాలెం నాగమ్మ చెరువు వద్ద కాలువ కట్టపై మొసలిని చూసిన ప్రజలు అటువైపు వెళ్లేందుకు భయపడుతున్నారు. పొలాలకు వెళ్లాలంటే కాలువ కట్టలే దారి కావడంతో కూలీలు రావడం లేదని, అధికారులు స్పందించి మొసళ్ల భయం లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

బెల్లంకొండ - యర్రబాలెం మేజరు కాలువ కట్టపై..

మాచవరం తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు

గురజాల: మాచవరం తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసును ఆర్డీవో మురళీకృష్ణ గురువారం అందజేశారు. నోటీసు అందిన 24 గంటల్లో లిఖిత పూర్వక సంజాయిషీ ఆర్డీవో ఎదుట స్వయంగా హాజరై ఇవ్వాలన్నారు. మాచవరం గ్రామానికి సంబంధించిన రీసర్వే ఈనెల 5న పూర్తి అయినప్పటికి 13వ తేదీ వరకు తహసీల్దార్ లాగిన్‌లో పంపలేదు. దీంతో రీసర్వే పనులు ఆలస్యంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినందుకు సంజాయిషీ కోరుతూ నోటీసు పంపారు. అందులో సంజాయిషీ ఇవ్వకుంటే క్రమశిక్షణ చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

సరైన వ్యాయామం అవసరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల వచ్చే మధుమేహాన్ని నియంత్రించుకోకుంటే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్ నాగప్రియ తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ప్రాథమిక దశలో అధిక దాహం, అతి మూత్రం, చూపు మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని తర్వాత దశలో కిడ్నీల వైఫల్యం, గుండెపోటు, పక్షవాతం తదితర సమస్యలు కలుగుతాయని వివరించారు. సొసైటీ జిల్లా ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు మాట్లాడుతూ జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, సొసైటీ వైస్‌ఛైర్మన్ శ్రీనివాసగుప్తా, కోశాధికారి డాక్టర్ రాంప్రసాదరెడ్డి, డాక్టర్ సృజన, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

నైపుణ్య పోటీల్లో శావల్యాపురం బాలికల ప్రతిభ

శావల్యాపురం, న్యూస్‌టుడే : సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వృత్తివిద్యా విభాగంలో నైపుణ్యం పోటీల్లో శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు డి.శ్రీ గాయత్రి, వి.వైష్ణవి, శ్రావణ సంధ్య, స్వాతి మూడోస్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని బొడ్డపాటి విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. రిటైల్ వ్యాపారానికి సంబంధించిన ఇన్నోవేషన్ ప్రాజెక్టును వీరు సమర్పించారు. డీఈవో ఎల్.చంద్రకళ చేతుల మీదుగా విద్యార్థులు ధ్రువపత్రాలు అందుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినులతో పాటు వీరికి తర్ఫీదు ఇచ్చిన వృత్తి విద్యా కోర్సు ఉపాధ్యాయుడు దాసరి ధనరాజ్‌ను సన్మానించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో బస్టాండ్ వెనుక సీఆర్ కాలనీకి వెళ్లే దారిలో కాలువలు పూడిపోయి మురుగు నీరు ప్రవహించడం లేదు. - **ప్రవీణ్**
✔ పరిశీలించి కాలువ పూడిక పనులు చేపట్టి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటాం. - **రమణారావు, పారిశుద్ధ్య అధికారి – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? పట్టణంలో బరంపేట చాకిరాలమిట్ట వాగు పక్క సందులో రెండు నెలలుగా డ్రెయినేజీ పూడిక తీయడం లేదు. దోమలతో సహ జీవనం చేస్తున్నాము. - **దీనమ్మ, స్థానికురాలు**
✔ సిబ్బందిని పంపి డ్రెయినేజీ పూడిక తీయిస్తాం.
- **రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి**
– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

? మండలంలో గురపనాయుడుపాలెం, కంభంపాడు నుంచి ఐనవోలు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమైంది. దీంతో నూజండ్ల, ఐనవోలుకు వినుకొండ వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి. అనేక వ్యయప్రయాసలకు లోనవుతున్నాం. - ఈశ్వరరావు, కంభంపాడు
✔ మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రోడ్డు పాడైంది. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేయించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **అల్లాభక్షు, ఏఈ, పీఆర్. - న్యూస్‌టుడే, నూజండ్ల**

తప్పటడుగు వేయొద్దు.. అయిన వారిని మరవద్దు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే

☛ **నరసరావుపేట పట్టణం పెద్దచెరువు ఆరోలైనుకు చెందిన శివయ్య** (48) ఈ నెల 7న కురిచేడులోని యోగయ్యస్వామి తిరునాళ్లలో వ్యాపారం చేయడానికి వెళ్లారు. తిరిగి స్వస్థలానికి వచ్చే క్రమంలో కురిచేడులో కదులుతున్న రైలు ఎక్కబోయి పట్టాలపై జారి పడి మృతి చెందారు.

☛ **మేడికొండూరు మండలం మందపాడుకు చెందిన వ్యక్తి** (40) ఈ ఏడాది జులై 14న సంతమాగులూరు- శావల్యాపురం మధ్య ప్రయాణిస్తున్న రైలు నుంచి జారి పడి మృతి చెందాడు.

కదిలిన రైలు ఎక్కేందుకు పరుగెడుతున్న ప్రయాణికులు

రైలు ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాపాయం తప్పదు. నరసరావుపేట రైల్వేస్టేషన్ పరిధిలో కదిలే రైలు ఎక్కే ప్రయత్నం, గేటు వద్ద కూర్చుని ప్రయాణించడం, పట్టాలు దాటుతూ ప్రాణాలు కోల్పోయిన వారు 2024లో 20 మందిపైనే కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 25 మందిపైనే ఉంటారని జీఆర్పీ పోలీసులు తెలిపారు.

జాగ్రత్తలు తప్పనిసరి..

రైలు ప్లాట్‌ఫాంపైకి వచ్చి పూర్తిగా ఆగిన తర్వాతే ఎక్కాలి. నెమ్మదిగా అయినా నడిచే రైలు ఎక్కకూడదు, దిగకూడదు. అలా చేస్తే అదుపు తప్పి బోగీ, ప్లాట్‌ఫాం మధ్య ఖాళీలో పడిపోయే ప్రమాదం ఉంది. ★ లగేజీతో రైలు బోగీ నుంచి కిందకు దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ★ ప్లాట్‌ఫాం మారేందుకు నడక వంతెనలు వినియోగించాలి. ★ రైలు గేటు పడినప్పుడు దాని కింద నుంచి వెళ్లే ప్రయత్నం చేయకూడదు. ★ రైలులో ప్రయాణించే వారు ఫుట్‌బోర్డులపై కూర్చుని రాకపోకలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– **రాజామోహన్‌రావు, ఎస్సై, జీఆర్పీ**

పార్టీ బలోపేతానికి పనిచేయండి

తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారంలో జీవీ, వర్ల

పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తున్న వర్ల రామయ్య

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: తెదేపా అంటేనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేదల పార్టీ అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, పార్టీ జాతీయ ఎన్నికల కమిటీ ఛైర్‌పర్సన్ వర్ల రామయ్య అన్నారు. వారికి అన్ని రకాల ఉన్నత పదవులు కట్టబెట్టామని.. బాధ్యతలు చేపట్టిన వారంతా త్వరలో జరగనున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో అయిదు మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 50మందితో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వర్ల మాట్లాడుతూ వైకాపా హయాంలో రౌడీయిజం, గూండాయిజాన్ని పెంచి పోషించారని అందుకే అరాచక, అసాంఘిక, సభ్యత, సంస్కారం లేని దుష్టపాలనను ప్రజలు తరిమికొట్టి ప్రజా పాలనను తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో కనీసం ఒక్క మరుగుదొడ్డి, బస్‌షెల్టర్ నిర్మించారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, వివిధ రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల తెదేపా అధ్యక్షులు వీరే.. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మండల తెదేపా అధ్యక్షులు వరుసగా గంగినేని రాధాకృష్ణమూర్తి (బాబు) (నూజండ్ల), కర్నాటి వెంకట్‌రెడ్డి (వినుకొండ), బొంకూరి రోశయ్య (వినుకొండ పట్టణం), గుంటూరు సాంబశివరావు (శావల్యాపురం), రావెల్ల మురళి (ఈపూరు), హనుమానాయక్ (బొల్లాపల్లి) ఉన్నారు. వీరితో పాటు తెలుగుయువత, మహిళ, రైతు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విభాగాలతో పాటు, ఖాళీగా ఉన్న యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిల స్థానాల్లో నియమితులైన వారు ప్రమాణ స్వీకారం చేశారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, వివిధ రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండ పసుపుమయం.. డప్పు వాయిద్యాలతో అతిథులు వేదిక వద్దకు చేరుకున్నారు. తెలుగు తమ్ముళ్లతో పట్టణం పసుపుమయం అయింది. పార్టీ అధికారంలోకి వచ్చాక పదవుల కోలాహలంతో అందరిలో ఉత్సాహం ఉరకలెత్తింది.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా నరసరావుపేట పట్టణం డీ-2 సెక్షన్ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లోకి డీఎస్పీ బంగ్లా వెనుక, షాదీఖానా వెనుక వైపు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ సురేంద్ర తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పౌరాణిక నాటక ప్రదర్శనలు రేపు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో ఈనెల 16న నెలవారీ కార్యక్రమంలో భాగంగా పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు టౌన్‌హాల్ కమిటీ అధ్యక్షుడు జె.వెంకట్రావు తెలిపారు. పట్టణ కళాకారుల సమాఖ్య, శృతిలయ కళా సమితి సంయుక్తంగా నాటకాలు ప్రదర్శిస్తారన్నారు. శ్రీకృష్ణరాయబారం, చింతామణి, బాలనాగమ్మ, హరిశ్చంద్ర, భీముడు ఏకపాత్రాభినయం ఉంటాయన్నారు. పురప్రజలు నాటకాలను చూడాలని కోరారు.
కార్తిక వనసమారాధనలు.. కోటప్పకొండలో ఆదివారం ముదిరాజ సంఘం, పట్టణంలో బొందిలి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయా సామాజిక వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

ప్రతి ఒక్కరికీ ఇల్లు.. ప్రభుత్వ లక్ష్యం

లబ్ధిదారుకు ఇంటి నిర్మాణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. మండలంలోని కేశానుపల్లి పరిధిలోని టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది సొంతిల్లు లేక అద్దెలు చెల్లించలేక, ఆర్థిక స్తోమత సరిపోక ఇల్లు కట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి వారందరికీ కూటమి ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన 170 మందికి ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ జస్వంతరావు, గృహనిర్మాణ శాఖ ఈఈ శివలింగం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ అడుగిడితే విజయమే

ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వినతిపత్రం ఇస్తున్న కరుణాకర్‌రెడ్డి తదితరులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ విజయపరంపర కొనసాగుతుందని బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయమే దీనికి నిదర్శనమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తెదేపా క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన 22ఎ(1)సి భూముల పరిష్కారంపై గతంలో తెదేపా ప్రభుత్వమే దృష్టి పెట్టిందన్నారు. వచ్చే జనవరి నాటికి సమస్య పరిష్కారమవుతుందని పట్టుదలతో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. 167ఏ బైపాస్‌కు భూములిచ్చిన రైతులకు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నష్టం జరిగిందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, పురపాలక కమిషనర్ షేక్ రఫీ, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కరీముల్లా, కూటమి నాయకులు నెల్లూరి సదాశివరావు, మల్లెల శివనాగేశ్వరరావు, మదాన్ సమదీఖాన్, జవ్వాజి మదన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు చైతన్య ప్రతీకలు

చిలకలూరిపేట: సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట పట్టణం, చిలకలూరిపేట గ్రామీణ, రొంపిచర్ల, యడ్లపాడు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచి చైతన్యవంతులను చేసేందుకు దోహదపడతాయని వక్తలు అన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని శాఖా గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. గ్రంథాలయ ఉద్యమనేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. డిజిటల్ లైబ్రరీ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. పలుచోట్ల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

సస్యరక్షణ పాటించాలి

చిలకలూరిపేట గ్రామీణ: మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారిణి సీహెచ్ సరిత సూచించారు. మురికిపూడి, బొప్పూడి, రాజాపేట తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంటను శుక్రవారం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో మూడు మండలాలు, పట్టణంలోని 30 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.90 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడే వారు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జారిపడతారు.. జరభద్రం

నరసరావుపేట పట్టణంలో కొందరు భవన నిర్మాణదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కంకర, ఇసుక వంటి భవన నిర్మాణ సామగ్రిని నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాల్లో రోడ్డుపైనే పోసి వదిలేస్తున్నారు. దీంతో జారి పడి గాయాలపాలవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణం శివునిబొమ్మ సెంటర్ నుండి బరంపేట వెళ్లే ప్రధాన మార్గంలో ఇదే పరిస్థితి నెలకొంది. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతిని వివరణ అడగ్గా భవన నిర్మాణదారునితో మాట్లాడి కంకర తొలగించేలా చూస్తామన్నారు. **- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

అయిదేళ్లుగా తప్పని అగచాట్లు!

రెండు మండల కేంద్రాలను కలిపే బీటీ రోడ్డు అధ్వానంగా తయారైంది. యడ్లపాడు నుంచి నాదెండ్లకు గతంలో 5 కి.మీ బీటీ రోడ్డు నిర్మించారు. ఒకటే రోడ్డు కావటంతో పాటు అంచులు కుంగి, కోతకు గురై తదితర కారణాలతో నిర్మించిన రెండేళ్లకే ధ్వంసమైంది. తారు, కంకర లేచిపోయి గుంతలు పడ్డాయి. రాకపోకలకు వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. పంట ఉత్పత్తులు తరలించుకోవటానికి రైతుల కష్టాలు వర్ణనాతీతం. అయిదేళ్లుగా పాడైన రోడ్డుతో అగచాట్లు పడుతున్నామని, కొత్తగా బీటీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, యడ్లపాడు**

తవ్వేసి.. ప్రమాదాలకు దారేసి..

నరసరావుపేట పట్టణంలో ప్రకాష్‌నగర్ నుండి ఆర్‌యూబీకి వెళ్లే దారిలో మంచినీటి పైపు లైను మరమ్మతుల్లో భాగంగా గుంత తీసి సరిగా పూడ్చకుండా వదిలేశారు. దీంతో రాళ్లపైకి తేలి వాహనచోదకులకు ఇబ్బందిగా మారాయి. రాత్రిళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయని, గుంత తవ్విన వారు సక్రమంగా పూడ్చాలని వాహనచోదకులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈ జ్యోతిని వివరణ అడగ్గా రాళ్లు సరిచేయిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, ప్రకాష్‌నగర్ (నరసరావుపేట)

వాహన చోదకులకు చుక్కలు..!

వినుకొండ పట్టణంలో కారంపూడి రోడ్డు, బస్టాండ్ వద్ద, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మార్కాపురం రోడ్డులోని మార్కెట్ ప్రాంతం, డబ్బా స్తంభం సెంటర్, శివాలయం తదితర చోట్ల పగలు, రాత్రి తేడా లేకుండా పశువులు నడి రోడ్డుపై సంచరిస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు గాయపడుతున్నారు. గతంలో ముళ్లమూరు బస్టాండ్ వద్ద ఓ హోంగార్డ్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆవును ఢీకొని మృతిచెందారు. పశువులను రోడ్లపైకి రాకుండా చేయాలని వాహనదారులు కోరుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ పశువుల యజమానులకు నోటీసులు ఇస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

ప్రాంగణ ఎంపికల్లో 46 మందికి ఉద్యోగాలు

విద్యార్థినులతో ప్రిన్సిపల్ వైవీ నారాయణ, విభాగాధిపతులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో తిరుమల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ఇన్ఫోసిస్ సంస్థలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (ఏపీఐటీఏ) ఆధ్వర్యంలో కిట్స్ కళాశాలలో ఇన్ఫోసిస్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 5న రాత, 6న మౌఖిక పరీక్షలు నిర్వహించారన్నారు. పరీక్షలకు 241 మంది హాజరు కాగా వారిలో 46 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరు వార్షిక వేతనం రూ.3.6లక్షలు చొప్పున అందుకుంటారన్నారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు బొల్లా బ్రహ్మనాయుడు, రావెల సత్యనారాయణ, ఉపాధి కల్పన విభాగం అధికారి సాంబశివరావు అభినందించారు.

బాలలు.. దేశ సంపద

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట సెంట్రల్, రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ, చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, ఈపూరు, శావల్యాపురం, నూజండ్ల, న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి పౌరులు, వారే మన దేశ సంపద అని వక్తలు తెలిపారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో ప్రభుత్వ ప్రైవేటు, ఆదర్శ, కస్తూర్బా తదితర పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేశారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే అరవిందబాబు హాజరై చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. లింగంగుంట్ల శంకరభారతీపురం పాఠశాలలో 15మంది బాలికలకు ఎస్‌బీఐ అందించిన సైకిళ్లను అందజేశారు. చిలకలూరిపేటలోని శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. వినుకొండ తెదేపా కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణల్లో అలరించారు. చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు.

నరసరావుపేట: బాలికల నృత్యప్రదర్శన

వినుకొండ: వేషధారణలో చిన్నారులు

సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి

వి.రెడ్డిపాలెం(రొంపిచర్ల), న్యూస్‌టుడే: సహకార వ్యవస్థ బలోపేతానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని సహకార శాఖ డివిజనల్ అధికారి స్వర్ణ చిన రామిరెడ్డి కోరారు. సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విప్పర్ల సహకార సంఘ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. విప్పర్ల సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని సొసైటీ ఛైర్మన్ జల్లిపల్లి శేషమ్మ కోరారు. కార్యక్రమంలో యామర్తి అంజలి, శ్రీనివాసరెడ్డి, సైదులురెడ్డి, పిచ్చిరెడ్డి, రవికుమార్, లక్ష్మీరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో 28 అర్జీలు స్వీకరణ

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రజల నుంచి 28 అర్జీలు స్వీకరించారు. సీసీ రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు కోరారు. అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని జీవీ వారికి హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

షేక్ అమిత్

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి షేక్ అమిత్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్ శుక్రవారం తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపాడని, ఈ నెల 22న విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడన్నారు. అమిత్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు విజయకుమార్, కార్యదర్శి సుబ్బరాయగుప్తా, అప్పారావు, పీడీ యక్కల మధుసూదనరావు తదితరులు అభినందించారు.

పరుల పంచనా ప్రశాంతత కరవాయె!

నూజండ్ల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కలేనా?

నూజండ్ల, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నూజండ్ల తహసీల్దార్ కార్యాలయం పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో అధికారులు, సిబ్బంది భయం గుప్పిట విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైకప్పు పెచ్చులూడి పడటంతో తహసీల్దార్ గదిని మూసి మరో గదిలోకి మారాల్సి వచ్చింది. వర్షానికి భవనం మొత్తం కారడంతో పెచ్చులూడి పడుతున్నాయి. రికార్డులు, విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలకు భద్రత లేకుండా పోయింది.

పునాదులకే పరిమితం.. గతంలో ఎన్నెస్పీ కాలనీలో తహసీల్దారు కార్యాలయం స్థానంలో రూ.కోటి అంచనా వ్యయంతో కొత్త భవనం నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వం నిధులు విడుదల చేసి 2019లో శంకుస్థాపన చేశారు. దీంతో ఉన్న భవనం పడేసి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న భవనంలో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి కొత్త భవనంలోకి వెళ్లొచ్చని భావించారు. 25శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినా నిధులు విడుదల చేయకపోవడంతో ఆరేళ్ల క్రితం చేపట్టిన కార్యాలయ నిర్మాణం పునాదులకే పరిమితమైంది. కార్యాలయం లేక పరుల పంచన చేరినా అక్కడ శిథిల భవనం కారణంగా ప్రశాంతంగా విధులు నిర్వహించలేకపోతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఇటీవల నూజండ్లలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తహసీల్దార్ రమేష్‌కుమార్ స్వయంగా భవన నిర్మాణం కోసం ప్రభుత్వ చీఫ్ విప్‌కు వినతిపత్రం సమర్పించడం గమనార్హం. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని భవన నిర్మాణం పూర్తి చేయాలని మండల ప్రజలు, అధికారులు కోరుతున్నారు. సమస్యను జిల్లా అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో భవన నిర్మాణం చేపడతారని భావిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు.

పునాదులకే పరిమితమైన భవన నిర్మాణం

తాత్కాలిక భవనంలో పెచ్చులూడిన పైకప్పు

ఇమామ్‌లకు గౌరవ వేతనం విడుదలపై హర్షం

వినుకొండ, న్యూస్‌టుడే: ఇమామ్‌లు, మౌజన్లకు ప్రభుత్వం 12 నెలల గౌరవ వేతనం విడుదల చేయడంపై తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో మొదటిగా వారికి గౌరవ వేతనాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కిందని 5 వేల మసీదులకు రూ.90కోట్లు కేటాయించారని తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: చేతులను తరచూ శుభ్రం చేసుకోవడంతో 80 శాతం వ్యాధులు దరిచేరవని పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ అన్నారు. గుడ్‌షెపర్డ్ పాఠశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యురాలు అనూష మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు పరిశుభ్రత పాటించడం అవసరమన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అయ్యన్నతాత ఉరుసు

శావల్యాపురం, న్యూస్‌టుడే : మండల కేంద్రం శావల్యాపురంలో శుక్రవారం అయ్యన్నతాత ఉరుసు మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ మహిళలు ఊరేగింపుగా అయ్యన్న తాత సమాధి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వివాహిత అదృశ్యంపై కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన ఓ వివాహిత (20) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. కడుపులో నొప్పిగా ఉంది సోడా తాగొస్తానని భర్తకు చెప్పి ఈ నెల 13న ఇంటి నుండి బయటకు వెళ్లి ఆమె తిరిగి రాలేదు. ఈమేరకు ఆమె తల్లి ఫిర్యాదు చేశారు.

నలుగురు జూదరుల అరెస్టు

గణపవరం(చిలకలూరిపేట (గ్రామీణ): నాదెండ్ల మండలం గణపవరం నుంచి కావూరు వెళ్లే మార్గంలో సుబాబుల్ తోటల్లో జూదం ఆడుతున్న నలుగురిని శుక్రవారం దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు. వారి నుంచి కొంత నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

అప్పీలు దావా సమన్లు

గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
A.S. No. 27/2022
Between: రాళ్ళబండి కోటేశ్వరరావు ...అప్పిలెంట్
వర్సెస్
మామిడాల వీరయ్య మరియు 8 యితరులు ...రెస్పాండెంట్లు

నోటీసు

టు: మామిడాల వీరయ్య, S/o.జాలయ్య, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 7-53, కోట గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా - **1st Respondent.**
యిందలి అప్పిలెంటు, నరసరావుపేట అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) దావా నెం. 96/2017లో యిచ్చిన డిక్రీ మరియు జడ్జిమెంటును సవాలు చేస్తూ పై నెంబరున అప్పీలు చేసి మీకు అనేక పర్యాయములు కోర్టు వారి ద్వారా సమన్లు జారీ చేయించియున్నాడు. అయితే మీరు పైన తెల్పిన చిరునామాలో ఉండి కూడా ఉద్దేశ్యపూర్వకముగా సమన్లు తీసికోకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన ఈ పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా ది. 24-11-2025 ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పైన తెల్పిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసికోవలసినదిగా, లేనిచో అప్పీలు మీ పరోక్షములో విచారించి యిందలి అప్పిలెంట్ కోరిన పరిహారం యివ్వబడుతుందని తెలియపర్చడమైనది.
వాయిదా తేది 24-11-2025
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
నరసరావుపేట, తేది: 14-11-2025

సాంబశివరావు కొండా, M.A., LL.M.
కె.ఆనంద్‌కుమార్, B.Com., LL.B.
యం. సుబ్బారావు, B.A., LL.B.
అప్పిలెంటు తరుపు న్యాయవాదులు

(c) eenadu

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధి కట్టావారిపాలెంలో ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడ్రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు స్వామికి 108 కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించిన స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాన్పుల సంఖ్య పెరిగేలా చూడాలి

రక్త పరీక్ష గదిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రవి

రాజుపాలెం, న్యూస్‌టుడే: పీహెచ్‌సీలో ఉన్న వసతులపై గ్రామీణులకు అవగాహన కల్పించి ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో బి.రవి సూచించారు. రాజుపాలెం పీహెచ్‌సీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులు, ఓపీ రిజిస్టర్, వ్యాధి నిరోధక టీకాలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. జిల్లా ఉప వైద్యాధికారి హనుమకుమార్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

స్పందనకు వందనం

★ **దాచేపల్లి, న్యూస్‌టుడే:** నగర పంచాయతీ పరిధిలోని నడికుడి నుంచి గోగులపాడు గ్రామానికి వేళ్లే దారిలో రైల్వే వంతెన సమీపంలో చెత్త వేయడంతో అపరిశుభ్రంగా మారుతోంది. చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలి. **-శ్రీనివాసరావు, స్థానికుడు**

★ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తాం. **-వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ కమిషనర్, దాచేపల్లి**

గురజాల గ్రామీణ: ? తేలుకుట్లలోని సంగం డెయిరీ వద్ద మురుగు కాలువ నిండా చెత్త పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. కాలువను శుభ్రం చేయాలి **- స్థానికులు** ✔ మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం. **- సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి, తేలుకుట్ల**

దయచేసి వినండి.. ఆ రైళ్లు నిలపండి

100 గ్రామాల ప్రజల వేడుకోలు

పెదకూరపాడు, న్యూస్‌టుడే

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు విజ్ఞప్తి చేస్తున్న కూటమి, ప్రజాసంఘాల నేతలు (పాత చిత్రం)

పెదకూరపాడులో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేయకపోవటంతో పెదకూరపాడు నియోజకవర్గం, సత్తెనపల్లి రూరల్ మండలం పరిధిలోని సుమారు 100 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గం నుంచి ప్రజలు నిత్యం విద్య, వైద్యం, వ్యాపారం యాత్రలు, సుదూర ప్రాంతాలకు ప్రయాణాలకు పెదకూరపాడు రైల్వేస్టేషన్ ప్రయోజనకరంగా ఉండేది. ఇక్కడి నుంచే హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విశాఖపట్నం వంటి పట్టణాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతి అమరలింగేశ్వరుడిని దర్శించుకునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు, రాజధాని అమరావతిలో విధులు నిర్వహించే ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి గమ్యస్థానాలు చేరుకునేందుకు అనువుగా ఉంటుంది. కాలచక్ర రహదారిని ఆనుకుని స్టేషన్ ఉండటం కూడా ప్రయాణికులకు కలిసొచ్చేది.

పార్టీలకతీతంగా ప్రయత్నం

ఎక్స్‌ప్రెస్ రైళ్ల కోసం పెదకూరపాడులో పల్నాడు రైలు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలని అనేక మార్లు, అధికారులకు, పాలకులకు విన్నవించారు. పార్టీలకతీతంగా ప్రజాసంఘాలు ఉద్యమాలు చేపట్టాయి. రైళ్ల నిలుపుదల కోసం సంతకాల సేకరణ చేపట్టారు. గత ఏడాది విజయవాడలోని ప్రాంతీయ రైల్వే ఉన్నతాధికారుల సమావేశంలో స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు విన్నవించారు. అయినా ఫలితం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే..

సుదూర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాలంటే పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట, క్రోసూరు, అమరావతి పరిసర ప్రాంతాల నుంచి 60 కిలోమీటర్లు ఉన్న గుంటూరు, 30కిలోమీటర్లు పైగా ప్రయాణం చేసి సత్తెనపల్లి రైల్వేస్టేషన్లకు చేరుకోవాల్సి వస్తుంది. అదనపు ఖర్చుతో పాటు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి స్టేషన్‌కు చేరినా ఒక్కోసారి సమయం మించిపోయి రైళ్లు వెళ్లిపోయిన సందర్భాలు అనేకం. ఆర్టీసీ ఛార్జీలతో పోల్చితే రైలు ప్రయాణం తక్కువ ఉండటంతో రైల్వే స్టేషన్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా రైలు ప్రయాణానికే ఇష్టపడతారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

☛ ఇటీవల కాలంలో పెదకూరపాడు రైల్వేస్టేషన్‌ను రూ. కోట్లు వెచ్చించి హైలెవల్ ప్లాట్ ఫాం, రైలు నిలిచేందుకు అదనపు ట్రాక్, పై వంతెన, స్టేషన్ పరిసరాల్లో పచ్చదనం పెంపు వంటి ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల పక్కనపెడితే గతంలో ఉన్న రేపల్లె ప్యాసింజర్ హాల్ట్ సైతం తొలగించటంతో సుమారు 100 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. మాచర్ల ప్యాసింజర్ తప్ప మరే రైలు కూరపాడు స్టేషన్‌లో ఆగడం లేదు. కూటమి ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కారమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారు.

5 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు

ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతికి అతి సమీపంలో ఉన్న పెదకూరపాడు నియోజకవర్గ దశ మారిపోనుందని, త్వరలోనే అచ్చంపేట, బెల్లంకొండ మండలాల్లో 5వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు రాబోతోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అందు కోసం ఇప్పటికే డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ధరణికోటలోని జేబీ గార్డెన్స్‌లో నియోజకవర్గ తెదేపా మండల కమిటీలు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు, క్లస్టర్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన 18 నెలల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. 100 రోజుల కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెదేపా నేతలు నల్లపాటి రాము, వెన్నాసాంబశివారెడ్డి, రాజన్‌బాబు, వసంతరావు, జానీ, రాజ, మెహుల్‌జాను, బ్రహ్మయ్య, ఆశీర్వాదం, ఏపూరి నాగేశ్వరరావు, చినరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

ప్రతి ఒక్కరికి సొంతింటి కల కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం లేమల్లెలో పేదల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు, తాళాలు అందజేశారు.

ప్లాస్టిక్ స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ వస్తువులతో సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలో ఏ దుకాణంలో చూసినా నిషేధిత ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లు కనిపిస్తూనే ఉన్నాయి. శుక్రవారం హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఔషధ దుకాణాల్లో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు గుట్టలు.. గుట్టలుగా పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని మరోసారి పట్టుబడితే జరిమానాలు విధిస్తామని వ్యాపారుల్ని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. శానిటరి ఇన్‌స్పెక్టర్ విజయసారథి సిబ్బంది పాల్గొన్నారు.

యువ చైతన్యం.. ఓటుతోనే భవితవ్యం

ప్రదర్శనలో శ్రీకాకతీయ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం

కన్నెగండ్ల(పెదకూరపాడు), న్యూస్‌టుడే: ఓటు నమోదుతో పాటు యువత ఓటుహక్కు సద్వినియోగం చేసుకుంటునే భవిత బాగుంటుందని కన్నెగండ్ల, లగడపాడు గ్రామాల సర్పంచ్‌లు కోరంపల్లి వెంకట్రామయ్య, వేమవరపు నాగేశ్వరరావులు అన్నారు. శ్రీకాకతీయ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థి సేవా విభాగం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో ఓటు చైతన్యంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

బాలల పండగ.. ఆనందం నిండుగా

సత్తెనపల్లి : చిన్నారుల సందడి

మాట్లాడుతున్న హెచ్‌ఎం శౌరెడ్డి

రెంటచింతల : చిన్నారుల నృత్యం

న్యూస్‌టుడే, బృందం: సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. మహనీయుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. క్రీడా, కళా, సాంస్కృతిక పోటీల్లో విజేతలైన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. బాలల పండుగ సంతోషంగా చేసుకున్నారు. ★ స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ★ దుర్గి మండలంలో ఎంపీడీవో సుగుణ, మండల విద్యాధికారి బెంజిమెన్, గ్రంథాలయ అధికారి వేణుగోపి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ మాచవరం, మోర్జంపాడులో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ రెంటచింతలలోని వైఆర్‌యస్, గిరిజన పాఠశాల, కస్తూర్బా, మల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి ఎంఈవో-2 శివనాగేశ్వరరావు నివాళి అర్పించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ★ పిడుగురాళ్ల పట్టణంలోని వివేకానంద, నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ★ గురజాల పట్టణంలోని గ్రంథాలయంలో అధికారి హిమభార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ సెయింట్ జాన్స్ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు విద్యార్థులను అలరించాయి.

నెహ్రూ చిత్రపటానికి నివాళులు

అనధికార నిర్మాణాలు కూల్చేస్తాం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పురపాలకసంఘంలో అనధికార నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మాణం చేయవద్దని చెప్పారు. రెండో వార్డులో అనధికారికంగా నిర్మాణం చేస్తున్న దుకాణాన్ని తొలగించినట్లు తెలిపారు.

రాజీమార్గంపై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి

సత్తెనపల్లి, గురజాల, న్యూస్‌టుడే : రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వి.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక సబ్ కోర్టు హాలులో పోలీసు అధికారులతో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. వచ్చే నెల 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఉభయుల అంగీకారంపై రాజీపడదగిన కేసులు అధికసంఖ్యలో పరిష్కారమయ్యేలా శ్రద్ధ చూపించాలన్నారు. నాలుగు కోర్టుల పరిధిలోని పోలీసు స్టేషన్లలో రాజీపడదగిన సెక్షన్లు వర్తించే కేసుల వివరాలు ఆరా తీశారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై సూచనలు చేశారు. న్యాయమూర్తులు ప్రియదర్శిని, సుజన్‌కుమార్, డీఎస్పీ హనుమంతరావు, ఎస్‌హెచ్‌వోలు, కోర్టు పోలీసులు పాల్గొన్నారు. ★ గురజాల కోర్టు ఆవరణలో డిసెంబరులో జరిగే జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు అధికారులతో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.ప్రియదర్శిని సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఘాట్ ఇలా.. స్నానాలు చేసేదెలా..!

పల్నాడు ఉత్సవాలకు వచ్చే భక్తులు నాగులేరు గంగదారి మడుగులో పుణ్యస్నానాలు చేసి పొంగళ్లు వండి అంకాళమ్మ, చెన్నకేశవ దేవాలయాల్లో మొక్కులు చెల్లించుకోవడం పరిపాటి. ఉత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నామంటున్న అధికారులు నాగులేరులోని స్నానఘాట్ శుభ్రం మాత్రం మరిచారు. వ్యర్థాలు స్నానఘాట్ మెట్లపై ఉండిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. స్నానఘాట్‌ను శుభ్రం చేసి వాగులో ఉన్న వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)**

జీవనశైలి మార్పుతో మధుమేహం నివారణ

అవగాహన కల్పిస్తున్న ఎల్‌వీప్రసాద్ విజన్ కో-ఆర్డినేటర్ మల్లేష్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: అహార నియమాలు, నడక, ఇతర వ్యాయామాలతో రక్తంలో గ్లూకోజును అదుపులోకి తీసుకు రావచ్చునని ధూళిపాళ్ల ఎల్‌వీప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం విజన్ కో-ఆర్డినేటర్ బత్తుల మల్లేష్ అన్నారు. శుక్రవారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రపంచ మధుమేహ దినోత్సవం' సందర్భంగా అవగాహన కల్పించారు. మారిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల చిన్నాపెద్దా తేడా లేకుండా చెక్కర వ్యాధికి గురవుతున్నారని అవగాహనతోనే షుగర్ వ్యాధిని తగ్గించుకోవచ్చునని గైనకాలజిస్ట్ సుజాత్ తెలిపారు.

16న కుస్తీపోటీలకు ఎంపిక

అచ్చంపేట, న్యూస్‌టుడే: అమెచ్యూర్ రెజ్లింగ్(కుస్తీ) జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న స్థానిక బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో అమెచ్యూర్ స్త్రీ, పురుషుల కుస్తీలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.భూషణం తెలిపారు. 2005కు ముందు జన్మించిన వారు అర్హులన్నారు. ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని రావాలని కోరారు.

పాఠశాలలో ఆడిటోరియం ప్రారంభం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని సాగర్ క్యాంప్-2 పాఠశాలలో నూతన ఆడిటోరియం, కళావేదికను బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఛైర్మన్ షేక్ చాంద్‌పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు షేక్ పాషామియా, షేక్ ఖాసింబీ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఆడిటోరియం, కళావేదికను నిర్మించామన్నారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం పాలారావు ఆధ్వర్యంలో షేక్ చాంద్ పాషాను ఘనంగా సత్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం నూతన అధ్యక్షుడిగా వెంకట్రావు

అచ్చంపేట, న్యూస్‌టుడే: తాలూకా ఎన్జీవో సంఘం నూతన అధ్యక్షుడిగా స్థానిక పీహెచ్‌సీ ఆరోగ్యవిస్తరణాధికారి పి. వెంకట్రావు, మహిళా సహాయకార్యదర్శిగా సుశీల ఎన్నికయ్యారు. వీరిని శుక్రవారం ఆరోగ్యకార్యకర్తలు, సిబ్బంది దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆరోగ్యకార్యకర్తలు సీహెచ్ కృపావరం, ఎస్. వెంకటరమణ, అనితాజ్యోతి, లలిత, బి.దానకృష్ణ పాల్గొన్నారు.

పొలం వివాదంలో పరస్పర కేసులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పొలం వివాదంలో జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరస్పరం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు. జలాల్‌పురం గ్రామానికి చెందిన సరిపూడి రామారావు, పువ్వాడ సదాశివరావులకు చెందిన 48సెంట్ల పంట పొలానికి సంబంధించి కొన్నేళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ విషయమై కోర్టును సైతం ఆశ్రయించారు. ఈనెల 10న పరస్పరం దాడులు చేసుకుని గాయాలపాలయ్యారు. స్థానిక సీహెచ్‌సీలో చికిత్స పొంది మెరుగైన వైద్య సేవలకోసం గుంటూరు వెళ్లారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలకు బీరువా అందజేత

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామానికి చెందిన శేషం కొండలు-పద్మావతి దంపతుల కుమారుడు అనిల్ సేవా భావంతో పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చారు. రూ.11 వేల విలువ గల బీరువా బహూకరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారావు అనిల్‌కు దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

పిచ్చికుక్క దాడి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని దోబీఘాట్‌లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. శుక్రవారం 10 మందిపై దాడిచేసి గాయపర్చింది. గేదెలు, వీధికుక్కలపై కూడా దాడి చేసింది. పిచ్చికుక్కను మున్సిపల్ సిబ్బంది పట్టుకుని షెల్టర్‌కు తరలించాలని స్థానికులు కోరారు.

ఆపీ ఇవీ

18న ఉద్యోగ మేళా

మాచర్ల : ఈనెల 18న ఎస్కేబీఆర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మారావు పేర్కొన్నారు. 10 సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని నిరుద్యోగ యువత, యువకులు ధ్రువీకరణ పత్రాలతో పరీక్షకు హాజరుకావాలన్నారు.

జియోట్యాగింగ్ చేయించుకోండి

మాచర్ల : గ్రామీణ మాచర్ల ప్రాంతంలోని ప్రజలు పీఎంఏవై 2.0 పథకం క్రింద ఇళ్లు నిర్మించుకోవాలనుకున్నవారు జియోట్యాగింగ్ చేయించుకోవాలని హౌసింగ్ ఏఈ మరియదాసు తెలిపారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఇల్లు నిర్మించుకోవాలనుకున్నవారు ఆప్రాంతాన్ని అధికారులతో జియోట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు.

17 నుంచి ఆధార్ కేంద్రాలు

మాచర్ల : ఈనెల 17 నుంచి 26 వరకు ఆధార్ ప్రత్యేక కేంద్రాలు పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, గడియారం స్తంభం వద్ద ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులను పట్టణ వాసులు చేయించుకోవాలని కోరారు.

చలో ఢిల్లీ విజయవంతానికి వినతి

దుర్గి, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి యత్నంపై చట్టపరమైన చర్యలు చేపట్టాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ సిస్తూ మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం దుర్గిలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పలువురితో కలసి విడుదల చేశారు. కార్యక్రమంలో కోటయ్య, ఆనందరావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పిల్లలు, వృద్ధులకు త్వరగా వ్యాప్తి

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: న్యూమోనియాపై అవగాహనతో ప్రాణాలు కాపాడవచ్చని స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు సిరిచందన అన్నారు. శుక్రవారం ప్రపంచ న్యూమోనియా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శీతాకాలంలో న్యూమోనియా వ్యాధి ప్రభావం వ్యాప్తి చెందుతుందని ఆరోగ్య విస్తరణాధికారి శ్యాంసన్ అన్నారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5సంవత్సరాల వయసు పిల్లలు, వృద్ధులలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి వ్యాధి త్వరగా వ్యాపిస్తుందన్నారు.

టెన్నిస్‌లో ప్రతిభ

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: సాఫ్ట్‌టెన్నిస్ పోటీల్లో క్రోసూరు జడ్పీపాఠశాల విద్యార్థి కుంభా కృష్ణారావు అండర్19 బాలుర విభాగంలో ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. బాబూరావు తెలిపారు. శుక్రవారం విద్యార్థినిని అభినందించారు.

విజిలెన్సు అధికారుల తనిఖీలు

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగణేశునిపాడు, పిల్లుట్ల, పిన్నెల్లి, మోర్జంపాడు, కొత్తపాలెం, గోవిందాపురం, తురకపాలెం గ్రామాల్లో విద్యుత్తు విజిలెన్సు అధికారులు, సిబ్బంది శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మొత్తం 145మంది 49 బృందాలుగా జల్లెడ పట్టారు. 54మందికి రూ.1.74 లక్షల అపరాధ రుసుం విధించారు. తనిఖీల్లో డీఈలు వీరేశ్వరరావు, శ్రీనివాసరావు, రవికుమార్, మల్లికార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రం వెల్దుర్తిలోని మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో శుక్రవారం అసిస్ట్-ఐటీసీ కోఆర్డినేటర్లు పంచాయతీ సెక్రటరీలకు, సర్పంచ్‌లకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. అసిస్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల నుంచి తడి, పొడి చెత్త వేరుచేయాలన్నారు. వేరు చేసిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. చెత్త సేకరణ సమయంలో హరితరాయబారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు, డిప్యూటీ ఎంపీడీవో మకట్‌లాల్, ఎంపీపీ సంజీవరెడ్డి, ఏపీవో రేఖాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు నేస్తాలైతే జీవితం సుసంపన్నం

క్రోసూరు గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఏపూరి నాగేశ్వరరావు, మైసూర్‌బాబు

క్రోసూరు, సత్తెనపల్లి, బెల్లంకొండ, మాచర్ల, అమరావతి, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్, యార్డు మాజీ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన క్రోసూరు గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయ అభివృద్ధిక మిటీ ఛైర్మన్ మైసూరుబాబు తదితరులు పాల్గొన్నారు. ★ పుస్తకాలు నేస్తాలైతే ప్రతి ఒక్కరి జీవితం సుసంపన్నం అవుతుందని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. అమరావతి బస్టాండ్ కూడలిలోని గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ★ దేశ చరిత్రను మననం చేసేవే గ్రంథాలయాలని ఎంఈవో బి.రాజకుమారి అన్నారు. ★ విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు ఉన్న గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్ అన్నారు. మాచర్ల పట్టణంలోని గ్రంథాలయంలో పాల్గొని మాట్లాడారు. ★ అమరావతి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వెంకాయమ్మ, చేకూరి జాజిబాబు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆందోళన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: స్థానిక న్యాయవాది భానుప్రకాశ్‌ను అసభ్యంగా తిట్టడమే కాకుండా కాలర్ పట్టుకుని బహిరంగంగా దాడికి యత్నించిన హెడ్ కానిస్టేబుల్ ఉదయచంద్రపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలోని నాలుగు కోర్టుల్లో శుక్రవారం విధులు బహిష్కరించి న్యాయదేవత ప్రతిమ వద్ద ఆందోళన చేశారు. గురువారం పట్టణంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఉదయచంద్ర న్యాయవాదిపై దాడికి యత్నించారని, పోలీసు అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రైవేటు కేసు దాఖలు చేస్తామని బార్ అసోసియేషన్ బాధ్యులు హెచ్చరించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మణిబాబు, కార్యదర్శి జానీఖాజావలి, న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

ఉచితంగా చక్కెర వ్యాధి పరీక్షలు

గురజాల, న్యూస్‌టుడే : ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురజాల పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద వాగ్దేవి ఫార్మసీ కళాశాల విద్యార్థినులు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించారు. జీవన శైలిలో మార్పుల ద్వారా చక్కెర వ్యాధిని అదుపులోకి ఉంచుకోవచ్చునని కళాశాల డైరెక్టర్ ఉల్లి సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనరు శివనారాయణరావు, డైరెక్టర్లు పుల్లయ్య, నాగేంద్రం, అనంత రామయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఏకేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎ.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కమ్మజన సేవాసమితి సత్తెనపల్లి వారి
కార్తీకమాస ఆత్మీయ వనభోజన మహోత్సవము
వేదిక : ది.16-11-2025 ఆదివారం ఉ॥ 10గం నుండి
NTR గార్డెన్స్ పెదకాలువ దగ్గర, సత్తెనపల్లిలో
అంగరంగ వైభవంగా నిర్వహించుచున్నాము.
కావున గౌరవ కమ్మ సోదర సోదరీమణులందరూ
సకుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందంగా
ఈ కార్యక్రమము దిగ్విజయం చేయగలరని మనవి.
ఆహ్వానించువారు
కమ్మజన సేవా సమితి, సత్తెనపల్లి

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ 'ఈనాడు' వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025 శనివారం) రేపు (16 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

అన్నా.. భోజనం బాగుందా

భోజనం రుచిగా ఉందా.. ఆకలి తీరుతుందా? ఆహార పదార్థాలు సక్రమంగా అందుతున్నాయా అని కలెక్టర్ ప్రభాకర రెడ్డి ఆరా తీశారు. శుక్రవారం పార్వతీపురంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. భోజన శాల నిర్వహణ, తాగునీరు, సిబ్బంది పనితీరు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని నిర్వాహకులకు సూచించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

శిథిల భయం.. బయటే నయం

సాలూరు మండలం అన్నంరాజువలస పంచాయతీ చీపురువలసలోని ప్రాథమిక పాఠశాల దుస్థితి ఇది. ఇక్కడ 16 మంది విద్యార్థులున్నారు. భవనం శిథిలమవడంతో దాదాపు అయిదేళ్లకు పైగా వినియోగానికి దూరమైంది. గతంలో ఓ ఉపాధ్యాయురాలు సొంత ఖర్చులతో ఇక్కడ రేకులషెడ్డును నిర్మించారు. ప్రస్తుతం సరైన వసతి లేకపోవడంతో చెట్ల కిందనే చదువులు సాగిస్తున్నారు. దీనిపై ఎంఈవో-2 వెంకటరమణ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

పాడైన భవనం

తుట్టా నీరు.. అయినా కన్నీరు

– ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఏళ్లుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణకు సైతం కాసులు అందని పరిస్థితి. కూటమి రాకతో కొంత మెరుగుపడినా.. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర పరిధిలోని సాగునీటి వనరులను బాగు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని 'ఈనాడు' పరిశీలించింది.

రూ.కోట్లలో
● అంచనా వ్యయం
● ఇంతవరకు ఖర్చు
● నిధుల అవసరం

అంతర్రాష్ట్ర వివాదంతో..



రాజ్యలక్ష్మీపురం వద్ద 1976లో ప్రారంభమైన జంఝావతి ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదు. ఒడిశాతో అంతర్రాష్ట్ర వివాదం కారణంగా ఇబ్బంది నెలకొంది. అయిదు మండలాల పరిధిలో 24 వేల ఎకరాలకు పైగా నీరు అందించాల్సి ఉంది. ప్రస్తుతం 7 వేల ఎకరాల మేర చేరుతోంది.

తోటపల్లి.. తల్లడిల్లి..

గరుగుబిల్లి మండలంలో 2003లో ప్రారంభమైంది. ఇప్పటివరకు 90 శాతం పనులు జరిగాయి. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.13 లక్షల ఎకరాలకు నీరివ్వాలి. ప్రస్తుతం 64 వేల ఎకరాలకు వెళుతోంది. బ్రాంచి కాలువలు అభివృద్ధికి నోచుకోలేదు.



అసంపూర్తిగా తారకరామ తీర్థసాగర్ కాలువ పనులు

ఇంకెప్పుడో..



వంగర మండలంలోని సువర్ణముఖి నదిపై 2002లో పనులు ప్రారంభించారు. స్టేజ్-1 పూర్తి కాగా.. స్టేజ్-2లో అభివృద్ధి అసంపూర్తిగా నిలిచిపోయింది. ఉమ్మడి జిల్లాలో 24,700 ఎకరాలకు నీరు అందించాలి. ప్రస్తుతం సగం మేర కూడా చేరడం లేదు.

పూర్తయితేనే నీరు..

16 వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరానికి తాగునీరు అందించేందుకు 2005లో నెల్లిమర్లలోని చంపావతి నదిపై ప్రారంభమైన తారకరామతీర్థ సాగర్ ఏళ్లుగా సాగుతోంది. ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి. దీని నుంచే భోగాపురం విమానాశ్రయానికి నీరివ్వాలి.



తప్పని చెప్పడమే తప్పైపోయింది

ఉపాధ్యాయుడిపై ఆకతాయిల దాడి

ఘర్షణ జరుగుతున్న దృశ్యం

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: బాలికలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అల్లరి పెడుతున్న యువకులను చూసి.. పదిమందికీ విద్యాబుద్ధులు నేర్పించే ఓ ఉపాధ్యాయుడు ఊరుకోలేకపోయారు. అదే అతను చేసిన తప్పు అన్నట్లు ఆకతాయిలు విరుచుపడ్డారు. ఆయనపై దాడి చేశారు. ఈ ఘటన పాలకొండ పట్టణంలోని కోమటిపేట కూడలిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు కలగజేసుకోవడంతో యువకులు పరారయ్యారు. కొందరు వ్యక్తులు ఈ ఘటనను చరవాణిలో చిత్రీకరించి, సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్‌గా మారింది. దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని పట్టణ పోలీసులు చెప్పారు.

SCHOLARSHIP TEST
COACHING FOR IIT-JEE & NEET
Date: 16th November, 2025
TEST CENTRE
PARVATHIPURAM
Suresh High School
Venkampeta, Parvathipuram.
Cell: 95737 64178 / 94945 75097
Exam Timings: 2.00 p.m. to 4.45 p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Besides K.A. Paul Auditorium
Asilmetta, Vsp. Ph: 0891-2556015
97040 04847 / 99482 74565
63032 13908 / 83410 64067
10th Completed students can apply

వాహనం కావాలా దరఖాస్తు చేయండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: దివ్యాంగులు వినియోగించే మూడు చక్రాల వాహనాలు కావాల్సిన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ ఇన్‌ఛార్జి ఏడీ బి.శైలజ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. నియోజకవర్గానికి 10 చొప్పున జిల్లాకు 40 మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. వంద శాతం రాయితీపై దివ్యాంగులకు ప్రభుత్వం వీటిని అందిస్తుందన్నారు.

అర్హులు.. ★ 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయోవర్గానికి చెందిన వారు. ★ 70 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ★ డిగ్రీ చదువుతున్న వారు సంబంధిత కళాశాల నుంచి నిర్ధారణ ధ్రువపత్రాన్ని తీసుకొని సమర్పించాలి ★ పదో తరగతి ఉత్తీర్ణులై, స్వయం ఉపాధి పొందుతున్నవారు సంబంధిత మండలాల ఎంపీడీవోలు/పుర కమిషనర్ల నుంచి ఏదైనా స్వయం ఉపాధి పొందుతున్నట్లు ధ్రువపత్రం తీసుకోవాలి ★ వార్షికాదాయం రూ.3 లక్షలకు మించకూడదు ★ అభ్యర్థి పేరున సొంత మోటారు వాహనం ఉండకూడదు ★ ఈ నెల 25లోగా దరఖాస్తు చేయాలి. ★ ఇతర వివరాలకు 08942-240519 నంబరుకు సంప్రదించాలి.

థింసాతో దుమ్మురేపారు

సంప్రదాయ వేషధారణతో మైమరిపించారు.. థింసా నృత్యాలతో అలరించారు.. ఆట, పాటలతో ఆకట్టుకున్నారు జిల్లాకు చెందిన పలువురు బాలలు. శుక్రవారం పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యాశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాల విద్యార్థులు తగ్గేదేలే అంటూ ప్రదర్శనలతో ఉత్సాహం నింపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్పీ మాధవ్‌రెడ్డి, డీఈవో రాజ్‌కుమార్ బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

బాలల దినోత్సవ వేదికపై నృత్యం చేస్తున్న బాలికలు

సీఐఐ సమ్మిట్‌లో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు విజయ చంద్ర, కోండ్రు

రాష్ట్ర ఐకాన్‌గా ఉత్తరాంధ్ర

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడుల ఐకాన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేశ్ తీర్చిదిద్దుతున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. శుక్రవారం విశాఖలో ప్రారంభమైన సీఐఐ సమ్మిట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేలా కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. అనంతరం సహచర ఎమ్మెల్యేలతో కలిసి ప్రదర్శనను తిలకించారు.

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS
(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)
Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162
Ph: 08922-248001, 248002; Cell: 9515127092, 9885768942
AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS
COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS
Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener APPGECET-2025 (Admissions).
All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. (Tuition Fees Rs. 50000/- per annum)
15-11-2025 Principal

బండి ఇవ్వొద్దు.. బతుకు తీయొద్దు

రయ్‌మంటున్న మైనర్లు

రోడ్డుమీదకొచ్చారంటే రయ్‌మని శబ్దం రావాల్సిందే.. మధ్యలో ఓ ఎనిమిదంకె వేస్తారు.. ఆ శబ్దం సరిపోకపోతే ముందు టైరును పైకెత్తి వెనక్కి వాలిపోయి విన్యాసాలు చేస్తారు.. ఓస్ ఇంతేనా అని ఎవరైనా అంటే.. హ్యాండిల్‌ను ముప్పు తిప్పలు పెడతారు.. ఎదురుగా ఎవరున్నారు.. ఏ వాహనం వస్తోంది.. పడితే పరిస్థితేంటి.. కుటుంబం ఇబ్బందులు.. ఇవన్నీ మరిచి ప్రమాదం వైపు దూసుకెళ్తున్నారు కొందరు మైనర్లు. ఈక్రమంలో మృత్యువాత పడుతున్నారు. ఇంకొందరు స్నేహితుల చుట్టూ తిరుగుతున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, నేరవార్తా విభాగం

జరిమానాల్లో కొన్ని(రూ.లలో)	
అంశం	చలానా
మద్యం తాగి నడిపితే	10,000 లైసెన్సు సస్పెండ్, జైలు
లైసెన్సు లేకుంటే	5 వేలు- 10 వేలు
అతివేగం	1000- 2,000
ప్రమాదకర డ్రైవింగ్	1500- 10 వేలు లైసెన్స్ సస్పెండ్, జైలు
రేసింగ్	5 వేలు- 10 వేలు
పరిమితి మించితే	20 వేలు
శిరస్త్రాణం లేకుంటే	1000

గత రెండేళ్లలో..

సంవత్సరం	కేసులు
2024	3,664
2025	1,539

★ ఈ ఏడాది అక్టోబరు వరకు.

● నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థి పరీక్ష కోసం పక్కింటి వ్యక్తి స్కూటీ తీసుకున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడ్ని ఢీకొన్నాడు. భయంతో వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. పోలీసులు బండి యజమానిపై కేసు నమోదు చేశారు. బాలుడి కుటుంబ సభ్యులు స్పందించి క్షతగాత్రుడికి రూ.2 లక్షలు ఇచ్చి, రాజీ చేసుకున్నారు.

● గజపతినగరం ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలలు బైక్‌పై దూసుకెళ్తూ గంట స్తంభం వద్ద ఓ వ్యక్తిని ఢీకొట్టారు. అతడు తీవ్రగాయాలపాలైనా పట్టించుకోకుండా అక్కడే వదిలేసి, వెళ్లిపోయారు.

ఇలా ఒకటే.. రెండు కాదు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజూ 5 నుంచి 10 వరకు మైనర్లపై కేసులు నమోదవుతున్నాయి. అతివేగం, చరవాణి డ్రైవింగ్, నోడల నైపుణ్యాలు లేకపోవడం, మద్యం, గంజాయి మత్తులో పలువురు బాలలు ఎదురుగా వచ్చేవారిని ఢీకొంటున్నారు. దీంతో వారితో పాటు సంబంధిత వాహన యజమానులు సైతం పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

కఠిన చర్యలు..

'గతంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేవాళ్లం. కొన్ని నెలలుగా కేసులు పెడుతున్నాం. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కఠిన చర్యలు తప్పవు. లైసెన్సులు రద్దు చేస్తాం' అని ట్రాఫిక్ విభాగం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తామని డీసీహెచ్ఎస్ నాగభూషణరావు అన్నారు. సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో వైద్యులు లేక ఎదురవుతున్న ఇబ్బందులపై 'వైద్యో నారాయణో ఏరీ' శీర్షికన ఈనెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. సర్వీస్ పీజీ వాళ్లంతా ఈ నెలాఖరు నాటికి విధుల్లోకి వస్తారన్నారు. క్రమంగా ఖాళీలను భర్తీ చేస్తామన్నారు.



ఎంఎస్ఎంఈ పూర్తయితే మేలోయి

సీతంపేట, న్యూస్‌టుడే: వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్క్(ఎంఎస్ఎంఈ) ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా జిల్లాలో నాలుగు చోట్ల ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు.

పణుకువలసలో రూ.3 కోట్లతో..

పణుకువలసలో చదును పనులు

సీతంపేట మండలం పణుకువలసలో ఈ ఏడాది మేలో ఎమ్మెల్యే జయకృష్ణ భూమి పూజ చేశారు. సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపడుతున్నారు. రహదారులు, డ్రైన్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. 180 వరకు ప్లాట్లు వేయనున్నారు. సాలూరుకు సంబంధించి పాటికిపెంట, నర్సిపురం(పార్వతీపురం), గరుగుబిల్లి(కురుపాం)లో స్థలాలను పరిశీలించారు.

గిరిపుత్రులకు ఉపయుక్తం.. మన్యంలో సేంద్రియ పంటల సాగు నేపథ్యంలో సంబంధిత ఉత్పత్తులకు గిరాకీ ఎక్కువ. ఇక్కడ విస్తారంగా పండే అనాస, పనస, సీతాఫలం, పుల్లదబ్బ, జీడి, మామిడి, అరటి, నిమ్మ, చింత, బత్తాయి, ఉసిరి, చిరుధాన్యాలతో జ్యూస్, జామ్, పచ్చడి, చిప్స్, ఐస్‌క్రీమ్, సోడా తయారు చేయవచ్చు. ఈమేరకు పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు వీలుంటుంది. గిరిజన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుందని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్ తెలిపారు. పణుకువలసలో డిసెంబరు నాటికి పూర్తి చేస్తామన్నారు.

(c) eenadu

కాటేస్తే కాలయాపన వద్దు

పెరుగుతున్న పాముకాటు బాధితులు

రాజాం, న్యూస్‌టుడే

జిల్లాలో వరికోతలు జరుగుతున్న క్రమంలో రైతులు ఎక్కువగా పాముకాటు బారిన పడుతున్నారు. రాజాం ప్రాంతీయాసుపత్రిలో మూడు రోజుల వ్యవధిలో 13 మంది బాధితులు చేరారు. సకాలంలో వైద్యం అందడంతో అంతా కోలుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడొచ్చని రాజాం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కరణం హరిబాబు సూచించారు. నాగుపాము (కోబ్రా), కట్లపాము వంటివి అత్యంత ప్రమాదకరమని, వీటి విషం నేరుగా నరాలపై ప్రభావం చూపుతోందన్నారు. కాటుకు గురైన గంటలోపే ఆసుపత్రికి చేరాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

● పాము కరవగానే భయపడితే బీపీ పెరుగుతుంది. విషం వేగంగా శరీరంలో వ్యాపిస్తుంది. ఏ పాము కరిచిందో గమనించాలి. ● కాటు వేసిన చోట శుభ్రంగా కడగాలి. ● విషం పైకి పాకకుండా కరిచినచోట పైభాగంలో గట్టిగా ఏదైనా వస్త్రంతో కట్టి రక్తప్రసరణ ఆపాలి. ● రక్తపింజరి కాటు వేసిన సందర్భాల్లో చిగుళ్లు, మూత్రం, మలం నుంచి రక్తస్రావం ఉంటుంది. ● నాగు, కట్లపాములు కరిస్తే కళ్లు మూతపడడం, వాపులు రావడం వంటి లక్షణాలుంటాయి. ● రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్తుంటే విధిగా టార్చ్‌లైట్, చేతికర్ర వెంట తీసుకెళ్లడం ఉత్తమం. ● పొలం పనుల్లో మోకాళ్ల వరకు రబ్బరు బూట్లు ధరించాలి. ● ఇళ్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

నాటు వైద్యం ప్రమాదం..

నాటు వైద్యం, మూఢనమ్మకాలతో ప్రమాదకరమని వైద్యులు సూచిస్తున్నారు. ● జాప్యం చేయడం వల్ల విషం వ్యాపించి, ప్రాణాలమీదకు వస్తుంది. నోటితో విషాన్ని పీల్చడం మంచిది కాదు. పాము కరిచిన చోట కొంత కండను తొలగించడం అస్సలు చేయొద్దు.

లేఖ రాయండి.. బహుమతి గెలవండి!

● 'ఢాయి అఖర్' పేరుతో తపాలా శాఖ పోటీలు
● రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజేతలకు ప్రోత్సాహకాలు

– న్యూస్‌టుడే, కొత్తవలస

ఉత్తరాలతో కుటుంబ బాంధవ్యాలు మెరుగుపడేవి.. స్నేహ బంధాలు దృఢంగా ఉండేవి. మారిన కాలం.. పెరిగిన సాంకేతికత, డిజిటలైజేషన్ కారణంగా లేఖలు కనుమరుగవుతున్నాయి. చేతిరాతే మరిచిపోతున్నారు. దీంతో గత సంస్కృతి కొత్త తరాలకు తెలిసేలా.. ఉత్తరాల పునర్వైభవం తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా 'ఢాయి అఖర్' పేరుతో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో లేఖల పోటీలు నాలుగేళ్లుగా నిర్వహిస్తోంది. విజేతలకు నగదు బహుమతులు అందిస్తోంది. ఈ ఏడాది 'నీ రోల్ మోడల్‌కు ఉత్తరం రాస్తే' (లెటర్ టు మై రోల్ మోడల్) అనే థీమ్‌ను ప్రకటించింది.

బహుమతులిలా

జాతీయ స్థాయి పోటీలో ఉత్తమ లేఖలకు ప్రథమ బహుమతికి రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ రూ.10 వేలు ప్రకటించారు. సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ రూ.5 వేలు ఇవ్వనున్నట్లు ఆ శాఖ ప్రకటించింది. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు, విద్యార్థులు వినియోగించుకోవాలని తపాలాశాఖ జిల్లా సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ సూచించారు.

ఏ భాషలోనైనా రాయొచ్చు

- ఈ లేఖను హిందీ, ఆంగ్లం, తెలుగు ఇలా ఏ భాషలోనైనా రాయడానికి అవకాశం కల్పించారు.
- ఎన్వలప్ కేటగిరిలో రాసేవారు ఏ-4 సైజు తెల్ల కాగితంపై వెయ్యి పదాలను మించకుండా చూసుకోవాలి.
- ఇన్‌లాండ్ లెటర్ కేటగిరిలో రాసేవారు 500 పదాలను మించకుండా లేఖ పంపాలి.
- ఏ వయసు వారైనా పోటీలో పాల్గొనొచ్చు. సొంతంగా మాత్రమే రాయాలి.
- తపాలా శాఖ 18 ఏళ్లలోపు, 18 ఏళ్లకు పైబడిన విభాగాల్లో విజేతలకు ఏటా బహుమతులు అందజేస్తుంది.
- లేఖతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి.
- ఉత్తరాలను ఎంట్రీ ఫర్ ఢాయి అఖర్-2025-26, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, విజయనగరం డివిజన్, విజయనగరం చిరునామాకు పంపాలి.
- డిసెంబర్ 8వ తేదీ లోపు ఈ లేఖ తపాలాశాఖకు పంపించాలి.

ఎంచక్కా.. ఇంటి నుంచే పన్ను

– న్యూస్‌టుడే, కొత్తవలస

గ్రామ పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరైన ఇంటిపన్ను వసూళ్లలో పారదర్శకతకు ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్, యాప్‌ను ప్రారంభించింది. నగదు రహిత చెల్లింపుల కోసం దీన్ని అమల్లోకి తెచ్చింది. పంచాయతీలకు వచ్చే నిధులు, వ్యయం, పన్నుల స్వీకరణ దీని నుంచే చేపట్టనున్నారు. నిధుల వినియోగంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నది దీని లక్ష్యం. ఏడాది కిందటే దీన్ని తీసుకొచ్చినా.. ఇటీవల ఈ యాప్ ద్వారానే లావాదేవీలు ప్రారంభించారు. ఈ కొత్త విధానంలో పన్ను చెల్లింపు సమయం, శ్రమ తగ్గుతుంది.

ఈ ఏడాది నుంచి అమలు

ఈ ఏడాది పన్నులు చెల్లించాల్సిన యజమానులకు స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ఎస్ఎంఎస్, వాట్సప్ ద్వారా సమాచారం పంపుతున్నారు. ఇకపై ఈ యాప్ నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటి వద్దే ఉండి పన్ను చెల్లించొచ్చు. పంచాయతీ కార్యాలయం, సిబ్బంది చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సు ఫీజు, సెల్ టవర్, వేలం రుసుములు అన్నీ ఇక ఇలా డిజిటల్ విధానంలో ఇంటి నుంచే జమచేయవచ్చు.

యాప్‌లో పన్ను చెల్లించిన సమాచారం

కొత్త విధానంలోనే వసూలు

స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారానే పన్నుల వసూలు జరుగుతోంది. చెల్లింపుదారులకు ఫోన్ ద్వారా సమాచారం వెళ్తుంది. దీని ఆధారంగా ఇంట్లో ఉంటూనే పన్ను చెల్లించొచ్చు. 2026 మార్చి లోగా కొత్త డిమాండ్, పాత బకాయి వసూలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. – డి.వి.మల్లికార్జునరావు, డీపీవో, విజయనగరం

భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం



పట్టణాల్లో అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఒకేసారి క్రమబద్ధీకరించుకునేలా బీపీఎస్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికోసం ఎప్పటి నుంచో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఒక్కో పురపాలికకు రూ.5 నుంచి రూ.6 కోట్ల వరకు బీపీఎస్ ద్వారా రుసుము సమకూరే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

వీటికి వర్తించదు..

1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య నిర్మించిన ఇళ్లకు బీపీఎస్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ, దేవాదాయ, నదీ, కాలువుల భూముల్లో, మాస్టర్ ప్లాన్ రోడ్డు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కింగుకు కేటాయించిన స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు ఈ పథకం వర్తించదు. ఎన్ని అక్రమ భవంతులు ఉన్నాయో గుర్తించి, నోటీసులు ఇవ్వాలని బొబ్బిలి పురపాలిక పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పిలిప్ తెలిపారు.

ఇవి అవసరం..

★ రిజిస్టర్ సేల్ డీడ్ కాపీ ★ ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం ★ స్ట్రక్చర్ ఇంజినీరు నుంచి భవన నాణ్యత పత్రం ★ ఎనక్జ్యూర్-4 పత్రం ★ ప్రకటన వెలువడిన 120 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలి. ★ 1997 డిసెంబర్ 12 లోపు నిర్మాణాలకు 25 శాతం తగ్గింపు ★ మురికివాడల్లో 50 శాతం తగ్గింపు రుసుము. ★ దరఖాస్తు సమయంలో రూ.10 వేలు చెల్లించాలి ★ నిబంధనలకు లోబడి 60 గజాల లోపు నిర్మించుకున్న ఇళ్లకు బీపీఎస్ నుంచి వెసులుబాటు.

కొరియా.. మళ్లీ అదే వివాదం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మా భూభాగంలోకి మీరెలా వచ్చి సర్వీస్ చేస్తారు.. వెళ్లిపోండి.. మళ్లీ రాకండి.. నేరేళ్లవలస వరకు మీరు కనపడకూడదు ఇది ఆ రాష్ట్ర అధికారుల హుకుం. గత కొన్నేళ్లగా కొరియా వివాదస్పద గ్రామాల్లో సేవలందించేందుకు వెళ్లే ప్రభుత్వ ఉద్యోగులను, వైద్యసిబ్బందిని ఒడిశా అధికారులు ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ బెదిరించి పంపిస్తున్నారు. తాజాగా శుక్రవారం వైద్య సేవలందించేందుకు ఎగువ గంజాయిభద్ర గ్రామానికి వెళ్లిన తోణాం వైద్య సిబ్బందికి మళ్లీ అటువంటి అనుభవమే ఎదురైంది. ప్రతి నెలా రెండు, నాలుగో శుక్రవారాల్లో గంజాయిభద్ర పంచాయతీలో 104 వైద్యసేవలందిస్తారు. ఈ నేపథ్యంలో వెళ్లిన సిబ్బంది సేవలు అందిస్తుండగా ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్, పొట్టంగి బ్లాక్ డవలప్‌మెంట్ అధికారి వచ్చి వెళ్లిపోవాలని హెచ్చరించారు. దీంతో చేసేది లేక వైద్యసిబ్బంది వెనుదిరిగారు.

వైద్యసిబ్బందిని నిలదీస్తున్న పొట్టంగి బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి

నాటి నేతలుగా రేపటి పౌరులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఈవో గణపతిలక్ష్మి శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాతీయోద్యమ నాయకుల వేషధారణలతో పిల్లలు ఇలా ఆకట్టుకున్నారు.

యువతరంగం

వేదికపై యువత నృత్యం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేరింతలు, సంప్రదాయ నృత్యాలు, మాస్ డ్యాన్స్‌లు, పాటలతో యువత ఉర్రూతలూగించారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన యువ తరంగ్(స్టూడెంట్ ఫెస్ట్) దీనికి వేదికగా నిలిచింది. పల్సర్ బైక్ రమణ అతిథిగా తన పాటలతో అదరగొట్టారు. ఉప కులపతి టి.శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్రమోహన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

నాలుగడుగులూ వేయలేను.. నాన్నను ఇబ్బందీ పెట్టలేను..

'నాన్న సాయంతో ఇంటర్ వరకు చదువుకున్నా. ఏ పనిచేద్దామన్నా కాళ్లు పనిచేయవు. ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటున్నా. డిగ్రీ చదవాలని ఉన్నా ఇతరుల సాయం లేనిదే అడుగు బయటపెట్టలేను. అలాగని నాన్నను ఇంకా ఇబ్బంది పెట్టలేను. అధికారులు దయచూపి బ్యాటరీ స్కూటీ ఇప్పించాలి.' అని నెమలాం గ్రామానికి చెందిన **మేరంగి తిరుపతమ్మ** కోరారు. శుక్రవారం తండ్రి సోములుతో కలిసి తెర్లాం మండల పరిషత్తు కార్యాలయానికి వచ్చారు. మండల పరిషత్తు కార్యాలయం పరిపాలనాధికారి వెంకటరమణకు వినతి అందజేశారు. డిగ్రీ చదువుకోవాలని ఉన్నా.. కాలు కదపలేక, తండ్రిని ఇబ్బంది పెట్టలేక ఉండిపోయానని ఆవేదన వెల్లబుచ్చారు. ఎంపీడీవో ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, తెర్లాం

వనిత వేదనపై మహిళా కమిషన్ ఆరా

'ఈనాడు' కథనంతో కదలిక

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రేమించి.. పెళ్లాడిన వ్యక్తి చేతిలో మోసపోయిన వివాహిత ఆవేదనపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించింది. కమిషన్ ప్రతినిధులు బాధితురాలి సోదరితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'మన్నించండి అమ్మానాన్న.. మాట వినక మోసపోయా..' శీర్షికతో 'ఈనాడు'లో గురువారం వచ్చిన కథనంపై కమిషన్ స్పందించింది. మరోవైపు పోలీసు యంత్రాంగం కదిలింది. నగరంలో నివాసముంటున్న ఆ మహిళ, ఆమె సోదరిని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం స్టేషన్‌కు పిలిపించారు. వివరాలు నమోదు చేసుకున్నారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని సీఐ టి.శ్రీనివాసరావు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలోనే దళితుల సంక్షేమం

మాట్లాడుతున్న ఉండవల్లి శ్రీదేవి

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దళితులకు గత వైకాపా ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర మాదిగ సంక్షేమ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. కూటమి ప్రభుత్వంలోనే దళితులకు మేలు జరుగుతోందన్నారు. జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన ఆమె డీఆర్డీఏ సమావేశ మందిరంలో దళిత సంఘాలు, నాయకులు, అధికారులతో సమావేశమయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుపై సమీక్షించారు. కార్పొరేషన్ ద్వారా వివిధ సామాజిక వర్గాలకు అమలు చేస్తున్న పథకాలను గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో 3 లక్షలు పైగా ఎస్సీ జనాభా ఉన్నారని, 2025-26 ఆర్థిక ఏడాదిలో 775 యూనిట్లకు 5,893 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ముందుగా రాజ్యాంగ నిర్మాణకర్తల చిత్రపటాలకు నివాళి అర్పించారు. వివిధ దళిత సంఘాల నుంచి వినతులు స్వీకరించారు. మాదిగలకు రూ.300 కోట్లు కేటాయించాలని, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించాలని పలువురు కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్లు నాగభూషణం, సుజాత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధాకుమారి, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, డీబీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

ఎక్కడ నుంచి.. ఎప్పుడు వచ్చారు?

విజయనగరం నేరవార్తా విభాగం: దిల్లీ పేలుళ్ల ఘటన ఒకవైపు, మరోవైపు ఆరు నెలల కిందట విజయనగరంలో ఉగ్ర సంబంధాలతో ఓ యువకుడు పోలీసులకు చిక్కడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. గత అయిదేళ్ల కాలంలో జిల్లాకు వచ్చి నివాసం ఉంటున్న వాళ్ల గురించి ఆరా తీస్తున్నారు. ఎందుకు వచ్చారు..? ఎప్పుడు.. ఏ పని మీద వచ్చారు..? ఇక్కడే ఉండిపోతారా..? వెళ్లిపోతారా..? ఇలా అన్నీ కోణాల్లో ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి కొత్త వ్యక్తుల వివరాలు రప్పించుకున్నాక వారిని స్టేషన్‌కు పిలిపించి వేలిముద్రలు సేకరిస్తారు. వారి మీద పాత కేసులు ఏమైనా ఉన్నాయా..? తదితర వివరాలు తెలుసుకున్న తర్వాతే విడిచిపెడుతున్నారు.

రబీలో సాగు విస్తీర్ణం పెంచండి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

కొటారుబిల్లి(గంట్యాడ), న్యూస్‌టుడే: రబీలో సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన గంట్యాడ మండలం కొటారుబిల్లిలో 2025 ఖరీఫ్ కాలానికి చేపట్టిన ఈ-పంట నమోదులో ఉన్న రైతుల వివరాలు తెలుసుకునేందుకు క్షేత్ర పర్యటన చేశారు. ఈ-పంట నమోదులో సాగు విస్తీర్ణం, పంట, రైతు వివరాలు తన లాగిన్ ద్వారా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ, ఉద్యాన పంటలైన ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. వీటికి దాదాపు 70 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. గతేడాది కంటే అదనంగా 25 వేల ఎకరాలు సాగుకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఏవో రామారావు, ఉద్యానవన శాఖాధికారి చిట్టిబాబు, వ్యవసాయశాఖ జేడీ నాగభూషణరావు, తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఏవో శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మెరుగైన విజ్ఞానం

ప్రతిజ్ఞ చేస్తున్న రామ్మూర్తినాయుడు, తదితరులు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: గ్రంథాయాల ద్వారా మెరుగైన విజ్ఞానాన్ని పొందవచ్చని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర సభ్యుడు ఆర్.రామ్మూర్తి నాయుడు అన్నారు. గ్రంథాలయాల ఉమ్మడి జిల్లా కార్యదర్శితో కలిసి శుక్రవారం విజయనగరంలోని కేంద్ర శాఖలో వారోత్సవాలను ప్రారంభించారు. పుస్తక పఠనంతో అన్ని రంగాలపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. బాలలు కేవలం చరవాణులకే పరిమితం కావొద్దని కోరారు. ఈనెల 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు కార్యదర్శి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అలరించాయి.

హత్యకేసులో ముగ్గురికి జీవిత ఖైదు

విజయనగరం లీగల్: ఎల్.కోట మండలం రేగ గ్రామానికి చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కొందరు కొడవళ్లు, కర్రలతో దాడి చేసి హత్యచేశారనే నేరం జిల్లా న్యాయస్థానంలో రుజువైంది. దీంతో వారికి జీవితఖైదు విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువడింది. గ్రామానికి చెందిన గొల్ల విశ్వనాథం కుటుంబ సభ్యులకు జి.ఈశ్వరరావు, అతని సోదరుడికి భూ తగాదాలు జరుగుతుండేవి. ఈ విషయమై 2021లో విశ్వనాథం, కుటుంబ సభ్యులు.. ఈశ్వరరావుతో గొడవపడి అతన్ని హత్యచేశారు. మృతుడి కుమారుడు బాలాజీ అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం గొల్ల అప్పారావు, విశ్వనాథం, దేముడమ్మ, లక్ష్మిలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గొల్ల అప్పారావు మరణించగా. . మిగిలిన ముగ్గురు నిందితులకు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు.

సదరం స్లాట్లు.. పాట్లు

బొబ్బిలి, న్యూస్‌టుడే: దివ్యాంగులు పింఛను, ఇతర ప్రభుత్వ సహకారం పొందాలంటే వైకల్యం నిర్ధారణ ధ్రువపత్రం తప్పనిసరి. దానికి సంబంధించి జిల్లాలో సదరం స్లాట్ బుకింగ్‌కు శుక్రవారం నుంచి అవకాశం కల్పిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు ఉదయం నుంచి సచివాలయాల్లో నిరీక్షించారు. సర్వర్ పనిచేయకపోవడంతో చాలామంది వెనుదిరిగారు. బొబ్బిలి పట్టణంతో పాటు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి. మూడు నెలల తర్వాత స్లాట్‌కు అవకాశం వచ్చినా.. సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు తలెత్తాయి. శనివారం సచివాలయ సిబ్బందికి స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ కారణంగా రెండో రోజూ అవస్థలు తప్పేటట్లు లేవు. మరోవైపు పదో తరగతి పరీక్షలకు వ్యవధి దగ్గర పడింది. పలు పాఠశాలల్లో వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులు చాలామంది ఉన్నారు. వారందరికీ సదరం ధ్రువపత్రం తప్పనిసరి. సర్వర్ పనిచేయకపోవడంతో తామేమి చేయలేకపోతున్నామని అధికారులు చెప్పడం విశేషం.

బొబ్బిలి ఆసుపత్రి రోడ్డు సచివాలయంలో నిరీక్షణ

దారిలేక దొరికేశారు..

● సినీ ఫక్కీలో చిక్కిన గంజాయి స్మగ్లర్లు?

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. మండలంలోని బురుజోల పంచాయతీ కొత్తగూడ సమీపంలో వీరు చిక్కినట్లు తెలుస్తోంది. గురువారం ఒడిశా నుంచి ఇద్దరు వ్యక్తులు కారులో సుమారు 100 నుంచి 120 కేజీల గంజాయిని తరలిస్తుండగా బత్తిలి సమీపంలోని చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా అతి వేగంతో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మనుమకొండ గ్రామానికి చెందిన పత్తిక మన్మథరావును ఢీకొట్టడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుల వాహనాన్ని ఆపేందుకు భామిని వద్ద ఏబీ రహదారికి అడ్డంగా ట్రాక్టర్లను అడ్డు పెట్టడంతో దారిలేక వెనుదిరిగారు. బురుజోల గ్రామం మీదుగా కొత్తగూడ వద్దకు వెళ్లేసరికి అక్కడ నుంచి మార్గం లేక బత్తిలి పోలీసులకు పట్టుబడ్డారని సమాచారం. స్మగ్లర్లు కేరళ వాసులుగా గుర్తించినట్లు తెలుస్తోంది.

స్వాధీనం చేసుకున్న గంజాయి

ఆ కళ్లు చూస్తున్నాయ్..

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎస్.కోట అగ్నిమాపక స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎం.అనిల్‌కుమార్ వర్మ(39) విజయనగరం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ అనుమతితో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ రమణ అనిల్ కుమార్ కార్నియాలు సేకరించి, విశాఖపట్నం తరలించే ఏర్పాట్లు చేశారు.

EENADU e Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం|| 9441749727.

PLOT FOR SALE

విజయనగరం - విశాఖపట్నం NH-26 కు & రాయపూర్ హైవేకు ప్రక్కన 4 ఊర్లుకు మధ్యలో VMRDA అప్రూవ్డ్‌తో Fully గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో Open ప్లాట్లు అమ్మకమునకు కలవు. డైరెక్ట్ కంపెనీ సేల్స్. ✆ MRL రావు : 9440431202, 8106178961.

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. ✆ 7207883335

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు! (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్స్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజు బిట్స్ చ||గ|| 5500 పార్వతీపురం మం|| నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ సైట్ ఫర్ సేల్ వీరఘట్టం-నడుకూరు మధ్యలో స్టేట్ హైవేకి ఆనుకొని తూర్పు పడమరలకు 28 అడుగులు, ఉత్తర దక్షిణలకు 105 అడుగులు గల కమర్షియల్ సైట్ అమ్మకమునకు కలదు. సం: 9441072840, 7569401085.

TO LET

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

JOBS

VZM టౌన్‌లో డాక్యుమెంటేషన్ ఆఫీసులో తెలుగు టైపింగ్‌లో అనుభవం ఉన్న పురుషులు కావలెను. మీసేవలో పనిచేసిన వారికి ప్రాధాన్యత. ✆ 7075696666.

మైపైసా డిజిటల్ చిట్స్‌లో ఉద్యోగ అవకాశాలు (M/F) పోస్ట్: అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్స్, బిజినెస్ అసోసియేట్స్ కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశాలు కల్పించబడును. ఇంటర్వ్యూ తేది : 15-11-2025. కొత్తపేట, గొడ వీధి, వేణుగోపాలస్వామి ఆలయం ఎదురుగా, భారతీ ఎన్‌క్లేవ్ ఫస్ట్ ఫ్లోర్, VZM. ✆7997599996, 9989051745.

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ‌ అభి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

VZM 90రోజులు ఉచితంగా Electronics & Hardware సెక్టార్‌లో ట్రైనింగ్‌తో పాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్), ఇంటర్, డిగ్రీ, ITI (పాస్ / ఫెయిల్) Age 18 to 35 Cont: 7036406699, 9493359472.

ప్రముఖ ప్రైవేటు బ్యాంకు ఫైనాన్స్, లోన్స్, ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు 10th, డిగ్రీ, బి.టెక్, డిప్లమో, MBA ,క్యాషియర్, టెలికాలర్, సిస్టమ్ ఆపరేటర్, అటెండర్. 8341177761 / 8019647888

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

150 పడకలు.. 316 మంది రోగులు

ఓ వైపు సీజనల్ వ్యాధుల తాకిడి.. మరో వైపు పెరిగిన ప్రసవాలు. . ఇంకోవైపు సాధారణ శస్త్రచికిత్సలతో చేరిన రోగులతో జిల్లా ఆసుపత్రి కిటకిటలాడుతోంది. శుక్రవారం ఆసుపత్రిలో 150 పడకలకు 316 మంది రోగులు ఇన్‌పేషెంట్లుగా ఉన్నారంటే తాకిడి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. కొన్ని వార్డుల్లో మంచానికి ఇద్దరు రోగులు ఉంచి చికిత్స అందించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి గదిలో అదనపు పడకలు వేసి మొత్తంగా 250 వరకు సర్దుబాటు చేసినా చాలని పరిస్థితి. 100 పడకల ప్రాంతీయాసుపత్రిని నాలుగేళ్ల కిందట జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. నేటికీ వంద పడకల సామర్థ్యంతోనే నడుస్తోంది. అదనపు గదుల నిర్మాణం త్వరగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను కోరామని, ఉన్నమేరకు సర్దుబాటు చేసి రోగులకు సమస్య లేకుండా చేస్తున్నామని ఆసుపత్రి పర్యవేక్షకులు నాగశివజ్యోతి తెలిపారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

పరిశుభ్రతకు మహిళలు సహకరించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు ప్రత్యేక ప్రణాళికతో చేపడుతున్న చర్యలకు మహిళలు సహకారం అందించాలని డీఆర్‌డీఏ పీడీ సుధారాణి కోరారు. శుక్రవారం మండలంలోని చినబొండపల్లిలో సర్పంచి శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైడే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేగా నిర్వహిస్తున్నామన్నారు. వైద్యసిబ్బంది, పంచాయతీలు పూర్తి బాధ్యతలు తీసుకుని శుభ్రతకు కృషిచేయాలన్నారు. మండల అధికారులు ఒక్కొక్కరు ఓకో పంచాయతీలో పనులు జరిగేలా చూస్తారన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో వీధుల్లో మహిళలను కలిసి శుభ్రత అవసరాన్ని వివరించి, సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం, సర్పంచి శంకరరావు, సచివాలయ కార్యదర్శి, సహాయకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చినబొండపల్లి ర్యాలీలో జిల్లా అధికారిణి సుధారాణి

మావుడి గ్రామంలో ఆరబెట్టిన జొన్నలు

రైతుకు తప్పని తిప్పలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలం మావుడిలో చర్చి ముందర శుక్రవారం స్థానికులు జొన్నలు ఆరబెట్టుకుంటున్నారు. ధాన్యం కోతలు ఆవుతూ కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటికే జొన్నలు విక్రయించుకోలేని పరిస్థితిలో గిరిజనం ఉన్నారు. దళారులు రూ.1800కే అడుగుతున్నారని వేరే దారి లేక ఆ ధరకే విక్రయిస్తున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు.

కురుపాం మండలంలో సమస్యలా..?

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

కురుపాం మండల పరిధిలోని మీ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు వేధిస్తున్నాయా.. తాగు నీరు సక్రమంగా అందడం లేదా.. వీధి దీపాలు వెలగడం లేదా.. గ్రామ సచివాలయాల్లో సేవలు సక్రమంగా అందడం లేదా.. ఈ ఇబ్బందులను నేరుగా డిప్యూటీ ఎంపీడీవో ఉమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పించింది. మీరు చేయాల్సిందల్లా నిర్దేశించిన సమయంలో ఫోన్ చేయడమే. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

★ తేదీ: 15.11.2025 (శనివారం) సమయం: ఉదయం 10.30 గంటల నుంచి 12.30 వరకు

★ ఫోన్ నంబరు: 94933 12400

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: చినబొండపల్లి గ్రామంలో ఆయుష్ దశాబ్దాల కిందట నిర్మించిన పశువైద్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరుకుంది. - జి.మల్లేశ్వరరావు, సూరిబాబు ★ అధికారులు నిర్మాణానికి కృషి చేస్తాం. - జి.గణేష్, మండల పశువైద్యాధికారి - న్యూస్‌టుడే, బలిజిపేట

?: పాలకొండ అంబేడ్కర్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -రవి, వ్యాపారి ★ చర్యలు తీసుకుంటాం. - దీవీవర్షప్రసాద్, నగర పంచాయతీ కమిషనర్ -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

పిల్లల దత్తత సులభతరం

మిషన్ వాత్సల్య అవగాహన పత్రాలను విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఏఎస్పీ మనీషారెడ్డి తదితరులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మాతృత్వం ఒక వరం అని, లేనప్పుడు దత్తత మరో మార్గమని కలెక్టరు ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో దత్తత అవగాహన పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. మిషన్ వాత్సల్య వెబ్‌సైట్ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడం సులభతరం అన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఏఎస్పీ మనీషా రెడ్డి, ఐసీడీఎస్ పీడీ విజయగౌరి, డీఈవో రాజ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

పరదాల పంపిణీ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: అభాగ్యులను ఆదుకోవడం అభినందనీయమని తెదేపా మండల కన్వీనర్ నరేష్ అన్నారు. జోగిపురంలో ఇటీవల తుపాను కారణంగా ఇళ్లు కాలిపోయిన ఆరు కుటుంబాలకు వర్తక సంఘం అధ్యక్షుడు వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం పరదాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ శేఖర్, వైశ్యసంఘం అధ్యక్షుడు హరిప్రసాద్ పాల్గొన్నారు.

కూలీల కొరత.. కోతకు తంటా!

పాలకొండ, న్యూస్‌టుడే

ఖరీఫ్ పంట చేతికొచ్చింది. ఇటీవల తుపానుకు పంట నష్టపోయిన రైతులకు ప్రస్తుతం కూలీల కొరత వేధిస్తోంది. దీంతో కోతలకు వెళ్లే కూలీలకు డిమాండ్ పెరిగింది. గత ఏడాది ఎకరా పంట కోతకు రూ. మూడు వేల వరకు రైతులకు వ్యయం అయ్యేది. ప్రస్తుతం కూలీల కొరత కారణంగా ఎకరా పంట కోతకు రూ. 4 నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నారు.

ఇటీవల తుపానుకు పాడైన పంట

యంత్రాలు ఉన్నా..

ప్రస్తుతం చాలా మంది రైతులు యంత్రాలతో పంటకోతలు చేస్తున్నారు. కానీ ఇలా యంత్రాలతో కోతలు చేయడం వల్ల పశుగ్రాసానికి పనికిరాదు. దీని వల్ల తమ పశువులకు ప్రత్యేకంగా మేతకు గడ్డి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తోందని కూలీల ద్వారా కోతలకు మొగ్గు చూపుతున్నారు.

ఇదీ పరిస్థితి

పాలకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాల వరకు సాగుభూములు ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 15 నుంచి 20 శాతం కోతలు పూర్తయ్యాయి. మళ్లీ వాతావరణ శాఖ తుపాను ప్రకటనల నేపథ్యంలో రైతులు కోత ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. దీంతో కూలీల కొరత ఏర్పడుతుంది.

ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి

స్థానికంగా కూలీల కొరత వెంటాడుతోంది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి కూలీలను దిగుమతి చేసుకునే పరిస్థితి నెలకొంది. వీరికి రవాణా ఖర్చులు, భోజనాలతో పాటు ఇతర ఖర్చులను రైతులే భరించాల్సి వస్తోంది. దీంతో రైతులకు అదనపు ఆర్థిక భారం తప్పడంలేదు.

జీవనశైలి మార్పుతో మధుమేహం దూరం

పార్వతీపురం పట్టణం, గరుగుబిల్లి: జీవన శైలిలో మార్పులతో మధుమేహాన్ని దూరం చేయొచ్చని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు, సిబ్బందికి ఎన్‌సీడీ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇన్సులిన్ పనితీరులో లోపం, వంశపారంపర్యం, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటివి ప్రధాన కారణాలన్నారు. జిల్లా ఎన్‌సీడీ అధికారి జగన్మోహనరావు, డీఐవో విజయ మోహన్, ప్రోగ్రాం అధికారులు వినోద్‌కుమార్, రఘు పాల్గొన్నారు. అనంతరం ఆయన గరుగుబిల్లి ఆరోగ్యకేంద్రంలో దస్త్రాలు పరిశీలించారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

కస్తూర్బా విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు

సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారిణి కిరణ్మయి

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ప్రభుత్వ వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని వారికి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వసతి గృహం పరిసరాలను పరిశీలించి, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థినుల నిర్లక్ష్యం చేయకుండా గమనాలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: కొత్తవలస 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఇందిరా కాలనీ, గంటావీధి, చిన్న మాదిగ వీధి, నిర్మలా కాలనీ, దేవాంగుల వీధి, బంధంవారి వీధి, టౌన్ పోలీ సుస్టేషన్ రోడ్డు, బరాటం, కంకటి, నెయ్యిల, బోటువీధులు, పాత బస్టాండ్, దంగిడివీధి, అమ్మిగారి కోనేరు, కొత్తవలస ప్రాంతాల్లో సరఫరా ఉండదని విద్యుత్తు శాఖాధికారులు తెలిపారు.

నిర్మించారు.. మరిచారు

మండలంలోని పద్మాపురంలో గతప్రభుత్వ హయాంలో రూ.71.50 లక్షలతో చేపట్టిన గ్రామ సచివాలయం, వెల్‌నెస్, రైతు సేవా కేంద్రాల నూతన భవన నిర్మాణాలు పూర్తయి ఏడాది గడిచినా వాటిని వినియోగించలేని పరిస్థితి. ప్రస్తుతం శిథిల భవనాల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తూ తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా నూతన భవనాలను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. జేఈ పరుశురామ్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావలసి ఉందన్నారు. –న్యూస్‌టుడే, పాచిపెంట

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా

మండలంలోని జక్కిరగూడ గిరిజన గ్రామానికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా దర్శనమిస్తోందని, ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలకు రోడ్డు కోతకు గురైందని, రాత్రి వేళల్లో ఈ దారిపై ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఐటీడీఏ ఏఈ సింధూజ వద్ద ప్రస్తావించగా పరిశీలించి మరమ్మతులు చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, భామిని

పూర్తి చేస్తారా.. ఇలా వదిలేస్తారా?

కురుపాం మండలంలో 10 వెల్‌నెస్ కేంద్రాల భవనాలు మంజూరు కాగా కేవలం గోటివాడలో మాత్రమే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారు. మిగిలిన చోట్ల పునాదులు, గోడల స్థాయిలోనే పనులు ఆగాయి. బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో గుత్తేదారు మధ్యలోనే వదిలేశారు. బియ్యాలవలస, గుజ్జువాయి పంచాయతీ కేంద్రాల్లోని నిర్మాణాల్లో తుప్పలు పెరిగాయి. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని డీఈ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

శిథిలంతో తప్పని ముప్పు

కొండచిలకాం జంక్షన్ వద్ద ప్రయాణికుల కోసం నిర్మించిన విశ్రాంతి భవనం ఇది. పూర్తిగా శిథిలావస్థకు చేరి, ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. దీంతో కొండచిలకాం, చినదోడిజి, డ్రాక్షిణి తదితర 20 గిరిజన గ్రామాల ప్రజలు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. భవనం గోడలు, లోపలి భాగం పాడైపోవడంతో దాని కింద నిలబడేందుకు భయపడుతున్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

సాధనతో విజయం మీ వెంటే

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ఉత్సాహంగా సాధన చేస్తే విజయం మీ వెంటే ఉంటుందని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యాశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. చిన్నారులు క్రమశిక్షణతో ముందుకెళ్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. బడుల్లో ఆఖరి గంట ఆటలకు కేటాయించాలని ఉత్తర్వులు ఇచ్చామని, ఇబ్బందులుంటే చెప్పాలన్నారు. డిగ్రీ పూర్తయ్యేవరకూ పెళ్లిళ్లు చేసుకోబోమంటూ బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఈవో రాజ్‌కుమార్, ఐసీడీఎస్ అధికారిణి విజయగౌరి, ప్రిన్సిపల్ శైలజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

సందడిగా పిల్లల పండగ

చినమేరంగి జడ్పీ పాఠశాలలో ఆటల పోటీ

బహుమతులు అందిస్తున్న లీగల్ సెల్ ఛైర్మన్ హరిప్రియ

పాచిపెంట ప్రభుత్వ పాఠశాలలో వేషధారణలో చిన్నారులు

శివరాంపురంలో చిన్నారుల సందడి

కురుపాం పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మాజీ ప్రధాని నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం జిల్లా అంతటా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు, నృత్య తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నెహ్రూ చిత్ర పటం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అలరించాయి.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కురుపాం గ్రామీణం, సాలూరు గ్రామీణం

పార్వతీపురంలోని శ్రీజన్ పాఠశాలలో ...

బీపీఎస్ దరఖాస్తుల స్వీకరణ

సాలూరు: పురపాలిక నుంచి అనుమతులు పొందకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, పుర కమిషనర్ రత్నకుమార్ శుక్రవారం తెలిపారు. జీవో 225 ప్రకారం ఈనెల 12 నుంచి 120 రోజుల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

డ్రోన్‌తో దోమలమందు పిచికారీ

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువలో డ్రోన్ సాయంతో భైరవసాగరంలో దోమలమందు పిచికారీ చేశారు. జిల్లా మలేరియా నివారణ అధికారి మణి ఆధ్వర్యంలో వైద్యాధికారి శివాజీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

దాడి ఘటనలో వ్యక్తికి గాయాలు

పార్వతీపురం పట్టణం, పురపాలక: యువకుల దాడిలో వ్యక్తి గాయపడిన ఘటన పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కొత్తవలస రోడ్డు పక్కన తన ఇంటి అరుగుపై ప్రభాకర్ కూర్చున్నాడు. ఇద్దరు యువకులు వీధిలోని యువతిపై కామెంట్ చేశారు. ఎందుకలా చేస్తున్నారని ప్రశ్నించడంతో అతనిపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితునికి జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

బీమా సొమ్ము అందజేత

పార్వతీపురం పట్టణం: గుచ్చిమి గ్రామానికి చెందిన మచ్చు మంగమ్మ అగ్నిప్రమాదానికి గురై మృతి చెందింది. ఆమె గతంలో ఏపీ గ్రామీణ బ్యాంకులో రూ.500తో బీమా తీసుకోవడంతో ఆమెకు కుటుంబానికి పరిహారం రూ.10 లక్షలు అందాయి. ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి శుక్రవారం కుటుంబానికి చెక్కు అందించారు.

సేవలతో గుర్తింపు

పార్వతీపురం పురుపాలక: ఏ రంగంలోనైనా ఉద్యోగులు అందించిన సేవలతోనే శాశ్వత గుర్తింపు దక్కుతుందని పుర కమిషనరు శ్రీనివాసరాజు అన్నారు. ఉద్యోగోన్నతిపై వెళ్తున్న కార్యాలయ మేనేజరు జి.లక్ష్మీని ఉద్యోగులు శుక్రవారం సత్కరించారు.

ఆర్థికసాయం

గరుగుబిల్లి: పేద విద్యార్థులు ఆరుగురికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని బి.బాలకృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు శుక్రవారం అందజేశారు. తోటపల్లి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో వారికి చెక్కులు అందజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

పార్వతీపురం గ్రామీణం, బెలగాం: న్యాయపరమైన హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల సేవా కమిటీ అధ్యక్షుడు ఎస్.దామోదరరావు అన్నారు. నర్సిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణ ఆ కుటుంబం బాధ్యత అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, లోక్ అదాలత్ సభ్యులు జోగారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్ ప్రాంగణం: ఆర్టీసీలో స్త్రీశక్తి పథకానికి నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని ఏపీపీటీడీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు అన్నారు. శుక్రవారం పార్వతీపురం డిపో వద్ద ఉద్యోగులతో కలిసి నిరసన చేపట్టారు.

ఆదివాసీల హక్కులు రక్షించాలి

పీవోకు వినతి పత్రం ఇస్తున్న ఆదివాసీ ఐకాస నాయకులు

సీతంపేట: ఆదివాసీల హక్కులు రక్షించి, ఇతరుల దోపిడీని అరికట్టాలని ఐకాస అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాసరావు, బి.ఉమామహేశ్వరరావు కోరారు. ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న 29 ఎల్‌టీఆర్ కేసులు పరిష్కరించాలని, పీసా చట్టం, అట్రాసిటీ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. నాయకులు బి.తేజేశ్వరరావు, బి.రామ్మోహనరావు, ఎస్.చొక్కారావు, సర్పంచులు ఆదిలక్ష్మి, వెంకునాయుడు ఉన్నారు. మొత్తం 25 వినతులు అందాయి.

అన్నదాతకు సహకారం

కొమరాడ, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని మరింత వృద్ధిలోకి తెచ్చి రైతన్నకు ఆర్థిక భరోసా కల్పించేలా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని కొమరాడ పీఏసీఎస్ అధ్యక్షుడు జి.సుదర్శనరావు అన్నారు. శుక్రవారం కొమరాడలో అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా వీధుల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘాల పనితీరుపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో జెండా ఆవిష్కరించారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదనరావు, సీఈవో మాధవరావు పాల్గొన్నారు.

ర్యాలీలో సభ్యులు, విద్యార్థులు

రోడ్లు, తాగునీరే ప్రధాన సమస్యలు

గుమ్మలక్ష్మీపురం, కురుపాం గ్రామీణం: గుమ్మలక్ష్మీపురంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించగా పలువురు సమస్యలపై వినతులు ఇచ్చారు. నీలకంఠాపురాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరారు. రోడ్లు, తాగునీటిపై పలువురు అర్జీలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే టిక్కబాయి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ★ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కురుపాం ఆర్‌ఎస్‌కే వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.

వినతులు స్వీకరిస్తున్న విప్ జగదీశ్వరి

7 వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొమరాడ, కురుపాం గ్రామీణం: ఆంధ్ర-ఒడిశా సరిహద్దులో రెండు రాష్ట్రాల అబ్కారీ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి 7 వేల లీటర్ల బెల్లం ఊటలు, 750 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. ఏఈఎస్ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు సందుబడి, తంబలబాయి, రేగులపాడు అటవీప్రాంతాల్లో నాటుసారా స్థావరాలపై దాడులు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కురుపాం, సీతానగరం, బొబ్బిలి, గజపతినగరం అబ్కారీ పోలీసులు, బీఎంపీపీ (సాలూరు), పార్వతీపురం, విజయనగరం ఈఎస్‌టీఎఫ్ శాఖకు చెందిన సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సాలూరు, పాలకొండ: కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పురపాలక కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శంకరరావు, రవి కోరారు. మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణ ప్రధాన రహదారిలో ర్యాలీ చేశారు. సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేస్తామని కూటమి నేతలు మాట మార్చారన్నారు. పాలకొండలో జిల్లా కోశాధికారి సంజీవి కరపత్రాలు ఆవిష్కరించారు.

సాలూరులో ర్యాలీ చేస్తున్న పుర కార్మికులు

అమృత కలశాల పంపిణీ



పేదలకు కలశాలు పంపిణీ చేస్తున్న వైద్యులు

సాలూరు, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంతి వేడుకల్లో భాగంగా పట్టణంలోని వంద పేదకుటుంబాలకు వేంకట విద్యాగిరి పాఠశాల కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాస్ నిత్యావసర సరకులు, దుప్పట్లు శుక్రవారం ఆర్య వైశ్య ధర్మశాలలో అందజేశారు. వి.గణేశ్వరరావు, ఆరిశెట్టి మోహనరావు, వ్యాపారవేత్త ఎం.వెంకటేశ్వరరావు, లక్ష్మి, కె.భీమారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

సాలూరు, పాచిపెంట, సీతంపేట: పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఎంఈవో వెంకటరావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వేద సమాజం ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం టి. నాగేశ్వరరావు, లైబ్రేరియన్ రాధాదేవి పాల్గొన్నారు. పాచిపెంటలో గ్రంధాయల నిర్వాహకులు ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో, సీతంపేట గ్రంథాలయంలో ఎంఈవో ఆనందరావు గ్రంథాలయ అధికారి బి.గణేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకల్లో ప్రమీల, విద్యార్థులు, పాఠకులు

తెరచుకున్న ప్రమాదం

సాలూరు మండలంలోని జీగిరాం పంచాయతీ కేంద్రంలో సచివాలయ మార్గంలోని కాలువపై ఉన్న పలకను తీసి వదిలేశారు. దీంతో ఆ మార్గం పై ప్రయాణం సాగించాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాలువలు శుభ్రం చేసే సమయంలో పంచాయతీ వారే దీనిని తీసి వదిలేశారు. రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావును వివరణ కోరగా కాలువను మూసివేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

(c) eenadu

గ్యాస్ డెలివరీ

'వినియోగదారుల ఇళ్లకు గ్యాస్ సిలిండర్ల సరఫరా డెలివరీ బాయ్స్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటోంది. వారికి తీరిక ఉన్నప్పుడు ఇస్తున్నారు. ఇదేమని అడిగితే దురుసుగా మాట్లాడుతున్నారు. అదనంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఇలా డెలివరీ బాయ్స్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా, జిల్లా అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండనడానికి ఐవీఆర్ఎస్ సర్వేయే ప్రత్యక్ష ఉదాహరణ. సర్వేలో డెలివరీ బాయ్స్ దురుసుగా మాట్లాడుతున్నారని 22 శాతం మంది, అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని 25 శాతం మంది వినియోగదారులు ఫిర్యాదులు చేశారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు నెలవారీ ఇచ్చే మామూళ్ల మత్తులో కొంతమంది అధికారులు జోగుతుండడంతో ఏమాత్రం పర్యవేక్షణ ఉండడంలేదు. ఫలితంగా క్షేత్రస్థాయిలో భారీగా దోపిడీ జరుగుతోంది. 'దీపం' పథకం కింద మీ ఖాతాలో డబ్బులు పడతాయి కదా.. మాకు డబ్బులివ్వడానికి ఇబ్బందేంటి అన్నట్లు కొన్నిచోట్ల డెలివరీ బాయ్స్ మాట్లాడుతున్నారు. గ్యాస్ సిలిండరు డెలివరీ సమయంలో వినియోగదారుల నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. సేవలు ఎలా ఉన్నాయనే విషయమై ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ఎస్ సర్వేలోనూ ఇవే విషయాలు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ గురువారం గ్యాస్‌ఏజెన్సీల డీలర్లతో సమావేశమయ్యారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. -ఈనాడు, ఒంగోలు

ఫిర్యాదుదారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

కోల్పోయింది తల్లిదండ్రులను... ధైర్యాన్ని కాదు

- చదువులో రాణిస్తున్న కరోనా బాధిత అనాథ పిల్లలు
- పీఎం కేర్స్ ఆర్థిక సాయం సద్వినియోగంతో ముందుకు..

కరోనా.. ఈ పేరు వింటే ఇప్పటికీ వణికిపోతాం. మహమ్మారి బారిన పడి కన్నవారిని కోల్పోయి అనాథలైనవారెందరో. వీరందరూ ఏమాత్రం ఆత్మస్థైర్యం కోల్పోకుండా, ధైర్యంతో.. బలమైన సంకల్పంతో చదువులో రాణిస్తున్నారు. కరోనా వైరస్ వ్యాప్తితో అనాథలైన 16 మందిని 2021లో జిల్లా అధికార యంత్రాంగం గుర్తించింది. వీరందరికీ 'పీఎం కేర్స్' కింద ఆర్థిక సాయం అందించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షల చొప్పున సాయం అందించి వాటిపై వచ్చే వడ్డీతో పిల్లలను చదివించేందుకు కలెక్టర్ పేరిట సంయుక్త ఖాతాలు తెరిచారు. ఈ డబ్బులను వారి చదువు, పోషణ నిమిత్తం సంరక్షకులకు అందిస్తున్నారు. దీన్ని అందిపుచ్చుకుని కొందరు డిగ్రీ చదువుతున్నారు. మార్కాపురానికి చెందిన సయ్యద్ ఆఫ్రీద్ న్యాయవిద్యను అభ్యసిస్తున్నారు. ఇదే మాదిరిగా అందరూ చదువులో రాణిస్తూ ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రతిఒక్కరిలోనూ ఏదొకటి సాధించాలనే తపన ఉందని జిల్లా బాలల సంరక్షణాధికారి దినేష్‌కుమార్ చెబుతున్నారు. -ఈనాడు, ఒంగోలు

ఉద్యోగం సాధిస్తా

నా చిన్నప్పుడే అమ్మ చనిపోయింది. నాన్న కరోనాతో చనిపోయారు. అమ్మమ్మ కూలి పనులు చేస్తూ నన్ను, నా తమ్ముడిని చదివించింది. పీఎం కేర్స్ సాయంతో చదువుకుంటూ ఈ ఏడాది డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాశాను. బ్యాంకు ఉద్యోగం సాధించేందుకు సన్నద్ధమవుతున్నాను. - కె.శ్రీనవ్య, బీకాం, పీసీపల్లి

ఎండీఎస్ చేయాలన్నది లక్ష్యం

నా చిన్నప్పుడే నాన్న చనిపోయారు. చిన్నహోటల్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న అమ్మ కొవిడ్‌తో చనిపోయింది. బంధువుల సాయంతో ఇంటర్మీడియట్ పూర్తిచేశాను. నీట్ పరీక్ష రాసి బీడీఎస్‌లో చేరాను. పీఎం కేర్స్ సాయం నా చదువుకు దోహదపడింది. ఎండీఎస్ చేయాలన్నదే నా లక్ష్యం. - బి.హరిశ్చంద్ర శివసాయి, బీడీఎస్, పొదిలి

అనాథ పిల్లలకు పీఎం కేర్స్ సాయం అందిస్తున్న అప్పటి కలెక్టర్ దినేష్‌కుమార్

చిన్నారి చాచాలు

బాలల దినోత్సవం సందర్భంగా తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు చిన్నారులు నివాళులర్పించారు. మార్కాపురం పట్టణంలోని సాయి బాలాజీ పాఠశాలలో బుడతలు ఇలా.. చాచానెహ్రూ వేషధారణలో పాఠశాలకు వచ్చి అలరించారు. -మార్కాపురం పట్టణం

415 మంది మొంథా ఫైటర్లకు పురస్కారాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సహాయక చర్యల్లో మెరుగైన సేవలందించిన జిల్లా, మండల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులకు పురస్కారాలు ప్రదానం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో శనివారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ రాజాబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతులమీదుగా 415 మంది మొంథా ఫైటర్లకు పురస్కారాలు అందించడంతో పాటు సన్మానించనున్నారు. ఈ మేరకు సన్మాన గ్రహీతలకు అధికారులకు సమాచారం అందించారు.

అడుగు పెట్టలేం.. ఆడుకోలేం

చిత్రంలో కనిపిస్తోంది కొత్తపట్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడామైదానం. పాఠశాలలో 1,300 మంది విద్యార్థులు చదువుతున్నారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఇలా భారీఎత్తున నీరు నిలిచిపోయింది. ఇక్కడ పెద్దపెద్ద గుంతలున్నాయని, ప్రమాదాల బారిన పడకుండా కనీసం హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఆటలు ఆడుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని, నీటిని బయటకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, కొత్తపట్నం

మరణాలు, చోరీలు ఓ పట్టాన ఆగడంలేదు!

కంభం రైల్వేస్టేషన్

న్యూస్‌టుడే, కంభం

గుంటూరు - గుంతకల్లు రైలు మార్గంలో మరణాలు, చోరీలు నిత్యకృత్యమవుతున్నాయి. ప్రధానంగా నంద్యాల రైల్వే పోలీసుల పరిధిలోని గజ్జెలకొండ నుంచి నంద్యాల జిల్లా బేతంచర్ల వరకు ఏటా పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. కంభం, గిద్దలూరు, మార్కాపురం, జేబీకే పురం, సోమిదేవపల్లి రైల్వేస్టేషన్ల సమీపంలో రైళ్ల నుంచి జారిపడడం, ఆత్మ హత్యలకు పాల్పడుతుండడంతో ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారు. దీనికితోడు చోరీలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ మార్గంలో తిరిగే రైళ్లలో ఎక్కువగా ఎక్స్‌ప్రెస్‌లే ఉండడం, వాటిల్లో జనరల్ బోగీల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో వాటిల్లో కిక్కిరిసి ప్రయాణాలు సాగిస్తుండడంతో ప్రమాదాలు, చోరీలు జరుగుతున్నాయి. ఈ విషయమై నంద్యాల రైల్వే ఎస్.ఐ. కుమారి మాట్లాడుతూ ఫుట్‌బోర్డులు, రైళ్లలోని తలుపుల వద్ద నిల్చుని ప్రయాణించరాదని హెచ్చరిస్తున్నామన్నారు. రైళ్లలో చోరీలు జరగకుండా రాత్రి వేళల్లో ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. వీరికి 139 ట్రోల్ ఫ్రీ నంబర్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

మూడేళ్లలో మృతుల వివరాలు

ఏడాది	ప్రమాదాలు	ఆత్మహత్యలు
2023	20	29
2024	31	25
2025	16	19
(అక్టోబర్ వరకు)		

రైళ్లలో చోరీలు

ఏడాది	కేసులు	పోయిన సొత్తు (రూ.లక్షల్లో)	రికవరీ
2023	11	4.03	2.75
2024	10	3.24	0.65
2025	08	3.24	2.45
(అక్టోబరు వరకు)			

పాఠాలు వింటాం.. పంటలు పండిస్తాం!

పాఠశాల అంటే కేవలం చదువుకోవటమే కాదు. విద్యార్థి దశలోనే అన్ని అంశాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో వారికి ఏదో విధంగా మేలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో కొండపి బాలికల గురుకుల పాఠశాలలో కిచెన్ గార్డెన్ పేరుతో విద్యార్థినులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పిస్తున్నారు. రోజూ కొంత సమయం అందరూ తోటపని చేసేవిధంగా ప్రణాళిక రూపొందించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఉపాధ్యాయినుల పర్యవేక్షణలో విద్యార్థినులు సేంద్రియ పద్ధతుల్లో ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలను పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కొండపి గురుకుల పాఠశాలలో 5 నుంచి 12 తరగతుల వరకు 658 మంది విద్యార్థినులు చదువుతున్నారు. బాలికల ఆరోగ్యం దృష్ట్యా ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సుమారు పది సెంట్ల స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఇక్కడ వంగ, బీర, బెండ, కొత్తిమీర, చిక్కుడు, గోంగూర, తోటకూర తదితర కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం అన్ని తరగతుల విద్యార్థినులు కలుపు మొక్కలు తీయడం, నీళ్ల పోయడం వంటి పనులు చేసే విధంగా ఉపాధ్యాయినులు పర్యవేక్షిస్తున్నారు. రెండు నెలలుగా పాఠశాల ఆవరణలోనే ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నామని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. -న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

కూరగాయల సాగులో విద్యార్థినులు

ఇక్కడంతా ఓపెన్

తరగతి గదిలో కనిపిస్తున్న వీరందరూ కనిగిరి మండలం బడుగులేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఇక్కడ తరగతి గదుల్లోని కిటికీలకు తలుపులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని, దుమ్ము, ధూళి, బయట శబ్దాలతోపాటు చలిగాలులకు అవస్థలు పడుతున్నామని, కోతులు, కుక్కలు చొరబడుతున్నాయని వారంతా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో నారాయణరెడ్డి మాట్లాడుతూ నిధులు రాగానే కిటికీలకు తలుపులు ఏర్పాటు చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, కనిగిరి

ప్రజల కంటే పాడిపశువులే ఎక్కువ

తాళ్లూరు మండలంలో కుగ్రామైన విఠలాపురంలో ప్రజల కంటే పాడిపశువులే ఎక్కువ. గ్రామ జనాభా 1,250 వరకు ఉండగా, ఇక్కడి రైతులకు ఆవులు 1,290, గేదెలు 640 ఉన్నాయి. ఇక్కడ 290 కుటుంబాలు వ్యవసాయానికి అనుబంధంగా పాడిపోషణపై అమితాసక్తి కనబరుస్తున్నాయి. ప్రతిరోజు 12 వేల లీటర్లకుపైగా పాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిని పాడి రైతులు ఉదయం, సాయంత్రం ఒంగోలు, దర్శి, అద్దంకి, గుంటూరు, తాళ్లూరు మండలం తూర్పుగంగవరం, తదితర ప్రాంతాల్లోని పాల శీతలీకరణ కేంద్రాలకు విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

ఇటెళ్లినా... అటెళ్లినా ఆపదే

చిత్రంలో కనిపిస్తోంది మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు-లింగంగుంట రహదారిలో గుండ్లకమ్మ వాగుపై వంతెన. రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వాగు పొంగి రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వంతెనకిరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -ఈనాడు, ఒంగోలు న్యూస్‌టుడే, మద్దిపాడు

వలస కుటుంబాల పిల్లలకు వసతిగృహాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని వలస కుటుంబాల్లోని పిల్లల కోసం ఏడు వసతిగృహాలు ఏర్పాటుకానున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు వీటిని స్వచ్ఛంద సంస్థలు,స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. డిసెంబరు 1వతేదీ నుంచి అందుబాటులో రానున్నాయి. సీఎస్‌పురం మండలం పెద రాజుపాలెం, గుంటచెన్నంపల్లి, చీమకుర్తి మండలం పి.నాయుడుపాలెం, గిద్దలూరు మండలం త్రిపురవరం, కొంగలవీడు, తర్లుపాడు మండలం నాగండ్లముడిపిలో రెండు వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. వీటి నిర్వహణకు స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 22వ తేదీలోగా సమగ్రశిక్ష కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని డీఈవో ఎ. కిరణ్‌కుమార్ సూచించారు.

దానిమ్మ దిగుబడికి వల పన్నారు!



చిత్రంలో కనిపిస్తోంది సీఎస్‌పురం మండలం గణేశునిపల్లికి చెందిన రైతు శ్రీనివాసరావు 35 ఎకరాల్లో సాగు చేస్తున్న దానిమ్మ తోట. పక్షుల బారి నుంచి దిగుబడులు రక్షించుకోవడానికి ఇలా తోటనంతా వలతో కప్పడంతోపాటు కాయలు కవర్లు సైతం తొడిగారు. గతంలో పక్షులు పంటను నాశనం చేసేవని, పెట్టుబడులూ వచ్చేవి కావని, అధికారుల సూచనలతో రక్షణ చర్యలు చేపట్టి నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నానని రైతులు చెబుతున్నారు. వలలు కట్టడంతో పక్షులు లోపలకు రాలేవని, కాయలు దెబ్బతినవని ఉద్యానశాఖ అధికారి గోపీచంద్ తెలిపారు. కాయలకు కవర్లు కట్టడంతో పెద్ద పరిమాణంలో నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. -ఈనాడు, ఒంగోలు న్యూస్‌టుడే, సీఎస్‌పురం

వెలిగొండ పనులు వేగవంతం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్, వెలిగొండ ప్రత్యేక కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ఫీడరు కాలువకు పడిన గండి పూడ్చివేత పనులతోపాటు రెండో సొరంగంలో డీవాటరింగ్ పనులను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దదోర్నాలలోని వెలిగొండ ఈఈ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. తొలి దశ పనులు 2026, జులై నాటికి పూర్తి చేయాలని, హెడ్ రెగ్యులేటర్‌లో మిగిలిన పనులు, ఫీడరు కాలువ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. తీగలేరు, తూర్పు ప్రధాన కాలువ హెడ్ రెగ్యులేటర్ పనులతోపాటు వంతెనల నిర్మాణం, డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలో 726 మందికి అవార్డు పాస్ చేయాల్సి ఉండగా, 600 మందికి సిద్ధమయ్యాయని తెలిపారు. ఆయనవెంట సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఎస్ఈ అబూతాలీం, ఈఈ కృష్ణారెడ్డి తదితరులున్నారు.

వెలిగొండ రెండో సొరంగం పనులు పరిశీలిస్తున్న అధికారులు

రైతు బజార్లలో నిత్యావసర సరకుల విక్రయం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: బహిరంగ విపణిలో నిత్యావసర సరకుల ధరలు పెరిగినందున రైతు బజార్లలో సరసమైన ధరలకు విక్రయించనున్నట్లు మార్కెటింగ్‌శాఖ జిల్లా అధికారిణి వరలక్ష్మి తెలిపారు. నిత్యావసర సరకుల ధరలపై సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ సమీక్షించారని, ఇకపై రైతు బజార్లలో విక్రయాలు చేపడతామన్నారు. బియ్యం, కందిపప్పు విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. కూరగాయల ధరలు సైతం పెరిగినందున బయట నుంచి వస్తున్న కూరగాయలు రైతు బజార్లలో అధిక ధరకు విక్రయించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యానశాఖ సహకారంతో పరిసర ప్రాంతాల్లో కూరగాయలు పండించే రైతులను గుర్తించి వారు రైతుబజార్లకు వచ్చి విక్రయించుకునేవిధంగా చూస్తామన్నారు.

ప్రాథమిక బడికి వంటల వేడి

ఓ వైపు చిన్నారులు, మరోవైపు వంట నిర్వాహకులతో కనిపిస్తున్న ఈ దృశ్యం బేస్తవారపేట మండలం చింతలపాలెం ప్రాథమిక పాఠశాలలోనిది. ఇక్కడ వంటగది లేకపోవడంతో వంట నిర్వాహకులు ఇలా పాఠశాల ఆవరణలోనే ఓ తాత్కాలిక రేకుల షెడ్డును ఏర్పాటు చేసుకుని వంటలు చేస్తున్నారు. ఇక్కడ 30 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను ఆరుబయట వంట చేసే ప్రాంతానికి ఆనుకుని కూర్చోబెట్టి ఇలా పాఠాలు బోధిస్తున్నారు. దీంతో నిత్యం విద్యార్థులు వంట వేడి, పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనిపై ఉప విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు, వంట నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, బేస్తవారపేట

మా వివరాలు మీకెందుకు?

- ప్రశ్నావళి ప్రకారం అడుగుతుంటే జనం ఎదురు ప్రశ్నలు
- పొదిలిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన జన గణన ప్రక్రియ

మీకు సెల్‌ఫోన్ ఉందా?.. కారుందా?.. మీ ఇంట్లో ఎవరైనా ఉద్యోగం చేస్తున్నారా?.. ఇలా జనాభా గణకులు అడుగుతున్న ప్రశ్నలకు మా వివరాలు మీకెందుకు చెప్పాలనేసమాధానం ప్రజల నుంచి వస్తోంది. అసలు మా వివరాలు తీసుకోవడానికి మీరెవరూ అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుంచి తమకు అందుతున్న పథకాల లబ్ధి ఎక్కడ ఆగిపోతుందేమోనని మరికొందరు వివరాలు చెప్పేందుకు భయపడుతున్నారు. జిల్లాలోని పొదిలిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన జనగణనలో ఇలాంటివి అనుభవాలు ఎదురవుతున్నాయి. -ఈనాడు, ఒంగోలు

పొదిలిలో ప్రజలను వివరాలు అడుగుతున్న రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె.నివాస్

34 కాలమ్స్ పూరించాల్సిందే..

జన గణనకు ముందు ఇళ్ల వివరాలు నమోదు చేస్తారు. ఆ తరువాత ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు..? అక్షరాస్యత?.. ఉపాధి?.. సైకిల్ నుంచి వాహనాలు ఏమైనా ఉన్నాయా? ఇలా 34 రకాల ప్రశ్నలు అడుగుతారు. ఇన్ని ప్రశ్నలు అడుగుతుండడంతో ఎందుకు అడుగుతున్నారని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవి కేవలం జనాభా లెక్కల కోసమని ఒకటికి రెండుసార్లు చెప్పాల్సి వస్తోందని గణకులు వాపోతున్నారు.

◗ దేశవ్యాప్తంగా 2027లో జనగణన మొదలు కానుంది. ఇందులో భాగంగా ఇప్పటికే గణకులకు శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించేందుకు ప్రయోగాత్మకంగా జిల్లాలోని పొదిలిని ఎంపిక చేశారు. ఇక్కడున్న ఏడు వార్డుల్లో జనగణన చేపట్టారు. గణకులుగా నియమితులైన సచివాలయ సిబ్బందికి యాప్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. జనాభాను లెక్కించేందుకు 250 ఇళ్లను ఒక ప్రాంతంగా గుర్తించి డిజిటల్ లేఅవుట్ మ్యాపింగ్ చేశారు. దీని ప్రకారం ఒక ఇంట్లో వారి వివరాలు నమోదు చేయాలంటే యాప్‌లో ఆ ఇంటిని జియోట్యాగింగ్ చేస్తారు. ఇంటింటికి వెళ్లినప్పుడు గణకులకు ప్రజల నుంచి సవాలక్ష ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

ప్రచారం అవసరం...

◗ దేశ భవిష్యత్తుకు ప్రణాళికలు వేసేందుకు జనం ఇచ్చే సమాచారం ఎంతో కీలకమైనందున ఖచ్చితమైన సమాచారమివ్వాలని అధికారులు చెబుతున్నారు. పొదిలిలో ఈ నెల 12న రాష్ట్ర జనగణన డైరెక్టర్ జె.నివాస్, జేసీ గోపాలకృష్ణతో కలిసి పర్యటించారు. డైరెక్టర్ నేరుగా వార్డులోకి వెళ్లి ప్రజలను వివరాలు అడిగారు. జనం నుంచి ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తోందని, గణకులు తమకు ఎదురవుతున్న అనుభవాలను డైరెక్టర్‌కు వివరించారు. జనగణనపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని, ఖచ్చితమైన సమాచారం సేకరణకు గ్రామగ్రామాన ముందస్తుగా అవగాహన పెంపొందించాల్సి అవసరం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రిమ్స్‌లో క్రిటికల్ కేర్ సెంటర్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో త్వరలో అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న బోధనాసుపత్రులకు క్రిటికల్ కేర్ సెంటర్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఇక్కడ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో అత్యాధునిక వసతులతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మించారు. రాష్ట్రంలో మంజూరైన వాటిలో ఇప్పటివరకు ఒంగోలు, నెల్లూరులో నిర్మాణాలు పూర్తికాగా, వీటిని ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు సమాచారం. మిగిలిన జిల్లాల్లో కూడా పూర్తయ్యాక ప్రారంభ తేదీలు ఖరారవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబర్ 2025, శనివారం), రేపు (16 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్లేట్‌లెట్లు తగ్గినంత మాత్రాన డెంగీ కాదు

● మొంథా ప్రభావంతో జలవనరుల్లోకి కొత్తనీరు ● జ్వరం వస్తే తాత్సారం చేయవద్దు

● 'న్యూస్‌టుడే'తో డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ముఖాముఖి

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా బోర్లు, బావులు, ఇతర నీటి వనరుల్లో కొత్త జలాలు చేరాయి. మురుగు కాలువలు పొంగి పొర్లిన చోట నీరు కాస్త కలుషితమైంది. దీనిని తాగిన కొందరిలో వాంతులు, విరేచనాలు, కామెర్లు లాంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వ్యాధులు ముదిరే అవకాశం ఉందని జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. కాలానుగుణ వ్యాధులు, వాటి నివారణకు పాటించాల్సిన నియమావళిలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

- న్యూస్‌టుడే, కనిగిరి

?: న్యూస్‌టుడే: ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో వ్యాధుల వ్యాప్తికి కారణాలేంటి?

✓: డీఎంహెచ్‌వో: బోర్లు, బావుల చుట్టూ మురుగు, చెత్తా చెదారం ఉండటం వల్ల భారీగా వర్షాలకు నీరు కలుషితమైంది. ఇలాంటి నీరు తాగిన వారికి జ్వరాలు, వాంతులు, విరేచనాలు వస్తాయి. కనిగిరి మండలం బడుగులేరులో విద్యార్థులు ఇలాంటి నీరు తాగడం వల్లే కామెర్ల బారినపడ్డారు. అందుకు దానిని సీజ్ చేశాము. వీలైనంతగా కాచి చల్లార్చిన నీటినే తాగితే అన్ని విధాలుగా మంచిది.

బడుగులేరులో సీజ్ చేసిన బోరు

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

?: ప్రైవేటు ల్యాబ్‌లపై పర్యవేక్షణ ఉందా?

✓: జిల్లా వ్యాప్తంగా ల్యాబ్‌లు పెరిగిపోయాయి. వీటిపై నిరంతరం పర్యవేక్షణ చేపడతున్నాం. అనుమతులు లేకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రోగులు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ల్యాబ్‌లకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. ఆర్ఎంపీలు ఇంటికే వస్తున్నారని వారితో వైద్యం చేయించుకోవడం సరైంది కాదు. కేవలం ప్రాథమిక చికిత్సలకే వారు పరిమితం కావాలి. అలా కాకుండా స్థాయికి మించి వైద్యం చేస్తూ స్టెరాయిడ్స్ ఇస్తున్నారు. ఇది ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరం.

?: ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్నారా?

✓: జిల్లా వ్యాప్తంగా 64 పీహెచ్‌సీలు, 8 సీహెచ్‌లు, 2 ఏరియా వైద్యశాలలు, 1 జిల్లా ఆసుపత్రి, 538 పబ్లిక్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. అన్ని రకాల మందులను వీటిలో సిద్ధంగా ఉంచాము. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ వైద్యశాలల్లో 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. 60 కిపైగా సేవలు అందుతాయి. ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి చేతులారా డబ్బులు పోగొట్టుకోవద్దు.

?: జ్వరం అనగానే ప్లేట్‌లెట్లు పడిపోయాయని చెబుతున్నారు?

✓: ప్లేట్‌లెట్లు పడిపోతే డెంగీ లక్షణాలు అనుకోవద్దు. జ్వరం తీవ్రత ఉన్నప్పుడు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం సర్వ సాధారణం. డెంగీ అనుమానిత లక్షణాలు ఉన్నప్పటికీ నిర్ధారణ కానిదే వ్యాధి వచ్చేసిందంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది సరైందికాదు. డెంగీ నిర్ధారణ పరీక్షల ఫలితాలను 12 గంటలలోపే ఇస్తున్నారు. జ్వరం వస్తే మూడు రోజుల పాటు వైద్యులు సూచించిన మందులు వాడాలి. తర్వాత పరీక్షలు చేయించుకుంటే తీవ్రత తెలుస్తుంది. వైరల్ జ్వరం వస్తే రెండు మూడు రోజుల్లో తగ్గిపోతుంది.

కనిగిరి సీహెచ్‌సీలో జ్వర పీడితులు

పుస్తక పఠనంతో మేధో వికాసం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల్యం నుంచే పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. మేధో వికాసానికి పుస్తక పఠనం ఉత్తమ మార్గమన్నారు. ఈ దిశగానే గ్రంథాలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. జ్ఞాన సముపార్జనతో పాటు సమాజానికి తిరిగి ఇవ్వడంలోనూ భాగస్వాములు కావాలని సూచించారు. నగర మేయర్ గంగాడ సుజాత, అర్బన్ లక్ష్మీప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా... బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ● రుద్రవరం శాఖా గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ శేఖర్... వారి తల్లిదండ్రులు రాజేశ్వరి, కోటయ్య పేరిట జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వాటర్ కూలర్ బహుమతిగా అందజేశారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజాబాబు, మేయర్ సుజాత తదితరులు

దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిపై కేసు నమోదు

దర్శి, న్యూస్‌టుడే: పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నా.. పరిమితికి మించి ఎక్కువ మందితో ర్యాలీ చేపట్టి, ట్రాఫిక్, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినందుకు దర్శి వైకాపా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మరో 30 మంది పార్టీ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మురళి శుక్రవారం తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 12న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేస్తుందంటూ వైకాపా నిరసన ర్యాలీ చేపట్టింది. ఇందుకు గాను 70 మందికి మించకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చేసుకోవాలని పోలీసులు అనుమతి ఇచ్చారు. దీనికి విరుద్ధంగా వంద మందికి పైగా వైకాపా నాయకులు, కార్యకర్తలు పార్టీ ఫ్లకార్డులు పట్టుకుని, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా నిరసన కార్యక్రమాన్ని డ్రోన్ కెమెరాతో పోలీసులు పర్యవేక్షించారు. ఆ వీడియో ఆధారంగా పోలీసు నిబంధనలను అతిక్రమించినందుకు, అదుపు చేస్తున్న పోలీసులను సైతం లెక్క చేయకుండా ర్యాలీ నిర్వహించినందుకు గాను ఏఎస్సై రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నేడు గ్రామ పంచాయతీల్లో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా ఈ నెల మూడో శనివారం... జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. సంతనూతలపాడు మండలం మద్దులూరులో ఉదయం 8 గంటలకు జిల్లా స్థాయి కార్యక్రమం జరుగుతుందన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్ హాజరవుతారని చెప్పారు.

17 నుంచి చర్మరోగ పరీక్షల శిబిరాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి చేపట్టనున్న చర్మరోగ పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ మేరకు ప్రకాశం భవన్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎటువంటి వ్యాధినైనా ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారణ సులభమవుతుందన్నారు. సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో చిరంజీవి, డీఈవో వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ నివారణ అధికారి బాలాజీ, డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత జలాల సరఫరాపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలతో పాటు... విద్యాలయాలు, సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కలెక్టర్ రాజాబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామం, మున్సిపాలిటీని యూనిట్‌గా తీసుకుని... మొత్తం జనాభా, తాగునీటి వనరుల లభ్యత, ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి... తదితర వివరాలతో సమగ్ర మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసి రెండు, మూడు రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. ఆర్వో ప్లాంట్ల నిర్వహణపై పర్యవేక్షణ ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. జడ్పీ సీఈవో చిరంజీవి, డీఈవో వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఒంగోలులోని ఉమ్మడి ప్రకాశం కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయం వద్ద ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య జెండా ఆవిష్కరించారు. డీసీవో డి.శ్రీలక్ష్మి, సీఈవో పీడీవీ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 20 వరకు వేడుకలు కొనసాగనున్నాయి. తొలి రోజు నిర్వహణ సామర్థ్యం, జవాబుదారీతనం, పారదర్శకత పెంపు, కంప్యూటరీకరణ అంశాలపై చర్చించారు. అనంతరం నగరంలో ర్యాలీ నిర్వహించారు. బ్యాంకు స్థాపించి యాభై ఏళ్లు పూర్తయిందని ఛైర్మన్ తెలిపారు. బ్యాంకు ఏర్పాటుకు కారణమైన పాటిబండ్ల గోపాలస్వామి సేవలను గుర్తుచేసుకున్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డిసెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో రాజీ పడితే ఇరు పక్షాలూ గెలిచినట్లేనని తెలిపారు. కోర్టు ఫీజు సైతం తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయమై కక్షిదారుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్

మహమ్మారిపై యుద్ధానికి ప్రత్యేక వాహనం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎయిడ్స్ నివారణతో పాటు మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతోందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా సమకూర్చిన వాహనాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు, కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఈ వాహనం కేటాయించినట్లు చెప్పారు. వాహనంలోని సదుపాయాలను పరిశీలించారు. డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం ఆలయాల సందర్శన

అర్చకుల ఆశీర్వచనం అందుకుంటున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాలా దేవి శుక్రవారం త్రిపురాంతకం ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో అనిల్‌కుమార్, అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. త్రిపురాంతకేశ్వర స్వామి వద్ద అభిషేకాలు, బాలాత్రిపురసుందరీదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయాల విశిష్టతను ఆమెకు వివరించారు. ఈమె వెంట ఎంఈవో కేటీ మల్లికార్జున నాయక్ ఉన్నారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు !

☛ వైకాపానేత ఆన్‌లైన్ దందాపై ప్రభుత్వం ఆగ్రహం

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: పుల్లలచెరువు మండలం సిద్దినపాలెంలో వైకాపా నాయకుడి అక్రమ ఆన్‌లైన్ దందాకు బాధ్యులైన రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సీసీఎల్‌ఏ ఆదేశాలు జారీ చేసింది. ఐటీవరం ఇలాకాలో నివాస గృహాలున్న భూమిని వైకాపా నాయకుడు గడ్డం సుబ్బయ్యతో పాటు కొల్లి వీరబ్రహ్మయ్యలకు అనధికారంగా ఆన్‌లైన్ చేశారు. ఆ పత్రాలతో వారు బ్యాంకులో రుణం సైతం పొందారు. దీనిపై ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈ భూమిని 2020లో ఆన్‌లైన్ చేసిన తహసీల్దార్ బి.గంగాధర్ రావు (ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందారు)తో పాటు ఆ తర్వాత ఆన్‌లైన్‌లో పేర్లు దిద్దుబాటు చేసిన తహసీల్దార్ అశోకరెడ్డి, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో ఖాదర్‌వలీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా శుక్రవారం జీవోలు జారీ చేశారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 625 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 93/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

సింగన్నపాలెం సర్పంచికి నోటీసులు జారీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ముండ్లమూరు మండలం సింగన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచి కె.గీతాంజలికి మూడు నెలల పాటు చెక్ పవర్ నిలిపివేస్తూ జిల్లా అధికారులు నోటీసులు ఇచ్చారు. ఎలాంటి అనుమతులు లేకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 3.98 లక్షలు డ్రా చేశారని.. మాజీ సర్పంచి ఎం.నరసింహారావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఉన్నతాధికారులు సంజాయిషీ నోటీసు ఇచ్చారు. మూడు నెలల పాటు చెక్ పవర్ సైతం నిలిపేస్తున్నట్లు తెలిపారు.

25న డప్పు కళాకారుల మహాసభ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 25న ఒంగోలులోని ఎల్‌బీజీ భవన్‌లో నిర్వహించనున్న డప్పు కళాకారుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ కోరారు. సభల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త పింఛన్లకు దరఖాస్తు స్వీకరించాలని కోరారు. సంఘం నాయకులు జె.రాజు, ఎ.రాఘవులు, వి.మోజేష్, టి.రామారావు, సూరిబాబు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన తప్పనిసరి

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: బాలల న్యాయ చట్టాలపై పోలీసు అధికారులతో పాటు వారి రక్షణకు పనిచేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీసు కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. పోక్సో చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంరక్షణ వంటి కీలక చట్టాలపై అవగాహన తప్పనిసరని తెలిపారు. శక్తియాప్ ప్రాధాన్యతను వివరించారు. శక్తి కాల్స్, డయల్-112, ఉమెన్ హెల్ప్‌లైన్- 181 ద్వారా అందే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఐసీడీఎస్ పీడీ సువర్ణ, సీడీపీవో పి.ఇవాంజిలెన్, డీసీపీవో పి.దినేష్, మహిళా పీఎస్ డీఎస్పీ వి.వి.రమణకుమార్, సీఐ యు.సుధాకర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ పి.దేవప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలపై డీఆర్వో ఆగ్రహం

కొండపి గ్రామీణం: ఓటర్ల మ్యాపింగ్‌లో బీఎల్‌వోల నిర్లక్ష్యంపై డీఆర్వో ఓబులేసు మండిపడ్డారు. శుక్రవారం కొండపి ఎంపీడీవో కార్యాలయంలో కొండపి, మర్రిపూడి, జరుగుమల్లి మండలాల బీఎల్‌వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూచించిన ఓటర్ల మ్యాపింగ్ విషయంలో కొండపి నియోజకవర్గ బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇంత వరకు 30 శాతం కూడా పూర్తికాలేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సుమారు 30 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి అరవ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామాంజనేయులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

దేవాదాయ శాఖకు అన్నదాన సత్రం అప్పగింత

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరప్పాడు పరిధి గుంటి గంగలోని గంగాభవాని అమ్మవారి ఆలయం వద్ద నిర్మించిన అన్నదాన సత్రం కథ సుఖాంతమైంది. దేవాలయ ట్రస్ట్ మాజీ అధ్యక్షుడు కొసనా గురుబ్రహ్మం దాతలు, భక్తుల నుంచి విరాళాలు సేకరించి భవనం నిర్మించారు. సొంత ట్రస్టు ఏర్పాటు చేసుకొని సత్రాన్ని దేవాదాయ శాఖ అధికారులకు అప్పగించక పోవడంతో వివాదాలకు దారితీసింది. ఈ విషయమై 'ఈనాడు'లో గురువారం 'సత్రం... అక్రమ తంత్రం' శీర్షికన ప్రచురితమైన కథనానికి దేవదాయశాఖ గుంటూరు డీసీ కేబీ.శ్రీనివాసరావు, జిల్లా సహాయ కమిషనర్ పానకాలరావులు స్పందించి పోలీసు కేసు పెట్టాలని ఈవో జి.వాసుబాబును ఆదేశించారు. వెంటనే ఎస్సై ఎస్.మల్లికార్జునరావు అధికారులు, సిబ్బందితోపాటు వెళ్లి గురుబ్రహ్మంతో మాట్లాడారు. భవనం తాళాలను అప్పగించేలా ఒప్పించి శుక్రవారం ఒంగోలు ఏసీ కార్యాలయానికి పంపించారు. వారు అధికారులతో చర్చలు పూర్తి చేసిన అనంతరం అన్నదాన సత్రం భవనం తాళాలను ఈవో జి.వాసుబాబు, ఆర్ఏ ప్రసాద్‌లకు గురుబ్రహ్మం అప్పగించారు. దీంతో ఆలయం తరపున సత్రాన్ని నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.

ఈవో వాసుబాబుకు తాళాలు అందజేస్తున్న గురుబ్రహ్మం

వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయులపై పోక్సో కేసు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాకల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడు నెలల క్రితం విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, వేధింపులకు గురి చేసిన ఇద్దరు ఉపాధ్యాయులపై పోక్సో నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్ర శుక్రవారం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు.. ప్రస్తుతం ఊళ్లపాలెం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా(గతంలో పాకలలో పనిచేసేవారు) విధులు నిర్వహిస్తున్న పిల్లి హజరత్తయ్య, పాకల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు చిరుమళ్ల మాధవరావులు విద్యార్థినులను వేధింపులకు గురి చేసినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హజరత్తయ్యను అదుపులోకి తీసుకున్నామని, మాధవరావు కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే అతడిని కూడా అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరుస్తామని వివరించారు.

ఆగివున్న లారీని ఢీకొన్న బైకు ఇద్దరికి తీవ్ర గాయాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పైపులు తీసుకువెళుతూ ఆగివున్న లారీని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మోక్షగుండానికి చెందిన బి.పెద్ద బాల గురువారెడ్డి, ఎం.బాలగురవయ్య బేస్తవారపేట నుంచి పైపులను తీసుకుని ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. పూసలపాడు బస్టాండ్ సమీపంలో వారి వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఆపివున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం స్థానికులు హైవే 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బాలగురువారెడ్డిని నరసరావుపేటకు, ఎం.బాలగురవయ్యను నంద్యాలకు తరలించారు.

పొదిలిలో చోరీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని యు.రాంనారాయణరెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. పొదిలి ఎస్సై వి.వేమన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా ఉండే ఇంటి యజమాని రాంనారాయణ రెడ్డి అమెరికాకు వెళ్లారు. ఆయన ఇంట్లో చోరీ జరిగిందని శుక్రవారం బంధువుల నుంచి సమాచారం రావడంతో వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. కొన్ని వెండి, బంగారు వస్తువులు అపహరణకు గురయినట్లు గుర్తించారు. ఒంగోలు నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. కిలో వరకు వెండి వస్తువులు, కొన్ని బంగారు నగలు పోయినట్లు బాధితులు చెబుతున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డిజిటల్ అరెస్టు పేరిట మోసం

❒ 12 మంది ముఠా అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: విశ్రాంత ఎంఈవోను డిజిటల్ అరెస్టు పేరిట మోసం చేసి విడతల వారీగా రూ. 30 లక్షల నగదు దోచుకున్న 12 మంది అంతరాష్ట్ర ముఠాను వైఎస్సార్ కడప జిల్లా సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 12.58 లక్షల నగదు, 17 సెల్ ఫోన్లు, 13 బ్యాంకు పుస్తకాలు, ఆరు చెక్కు పుస్తకాలు, 52 ఏటీఎం కార్డులు, 16 సిమ్ కార్డులను జప్తు చేశారు. పూర్తి వివరాలను శుక్రవారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. వేంపల్లెకు చెందిన విశ్రాంత ఎంఈవో వీరారెడ్డికి ఈ ఏడాది ఫిబ్రవరిలో దిల్లీలోని తిలక్ నగర్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు పెద్ద కేసులో చిక్కుకున్నారని సీబీఐ, ఎన్ఐఏ, ఈడీల పేరిట ఆయన్ను బెదిరించారు. అరెస్టులు, కోర్టులు చుట్టూ తిరగాలని భయపడిన బాధితుడు 2025 ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు వరకు విడతల వారీగా రూ. 30 లక్షల డబ్బులు వేయించుకున్నారు. ఇంకా కావాలని అడిగితే ఇక లేదని తనకు ఆత్మహత్యే శరణ్యమని చెప్పారు. చివరకు ఇదీ మోసమని తెలుసుకుని వేంపల్లె పోలీసులను బాధితుడు ఆశ్రయించారు. ఈ మేరకు వేంపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు.

● **నిందితులు వీరే..:** కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన ఆర్. నరసింహ అలియాస్ నవీన్, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పీయూష్, ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం గుడిపూడివారిపాలెం గ్రామానికి చెందిన గగ్గెరి రవిచంద్ర అలియాస్ రవీంద్ర, నాగుల ఉప్పలపాడు మండలం మాచవరానికి చెందిన భూపతి ప్రశాంత్, అన్నపురెడ్డి పోతురాజు, పొదిలి మండలానికి చెందిన చెన్నపురెడ్డి పెద్దబ్రహ్మరెడ్డి, పల్నాడు జిల్లా గురజాల మండలానికి చెందిన ఉడుముల వెంకటరెడ్డి, విజయవాడ భవానీపురానికి చెందిన చిన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, కర్నూలు జిల్లా బెళగల్ ప్రాంతానికి చెందిన ఉప్పరి నాగేంద్ర, కడప జిల్లా రంగసముద్రం ప్రాంతానికి చెందిన తిరువీధి విష్ణువర్ధన్, కొండాపురం మండలానికి చెందిన లిఖిత్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన పాలబిందెల అఖిల్‌లను అరెస్టు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా డిజిటల్ అరెస్టులు లేవని, మోసపోవద్దని, డబ్బులను దుండగుల ఖాతాలకు జమ చేయవద్దని ఎస్పీ సూచించారు.

'ఓటు చోరీతో ప్రజాస్వామ్యం అపహాస్యం'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఓట్ల చోరీకి పాల్పడుతూ కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.విజయ్‌కుమార్ ఆరోపించారు. ఒంగోలులోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సమష్టిగా ఎదుర్కొని... గద్దె దించుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ఓట్ చోరీ' గోడప్రతులను ఆవిష్కరించారు. వేటూరి శివార్జున్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా, దాసరి రవి, శ్రీపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

B.Pharmacy, Bachelor of Physiotherapy (BPT), B.Sc, Nursing, GNM Nursing మేనేజ్‌మెంట్ సీట్ల కొరకు సంప్ర: 98669 39320, 70134 48102.

REAL ESTATE

FLAT FOR SALE

ఒంగోలు కర్నూల్ రోడ్డు, మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ దగ్గర గుప్తాస్ అపార్ట్మెంట్ 2BHK 5వ అంతస్తు పడమర ఫేస్ 1250Sft అమ్మబడును. కార్‌పార్కింగ్ కలదు. నో బ్రోకర్స్. సెల్: 9247131337.

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్. స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

SECOND SALE

ఒంగోలు RTC బస్టాండ్ ఎదురు కీర్తి మెడికల్స్ ప్రక్కన బాలాజి లాడ్జిలో పాత బలార్షాటేకు దరవాజాలు, కిటికీలు, మంచాలు అమ్మకమునకు కలవు. 9010989289.

JOBS

Wanted Female Computer Operators With M.S Office Vaviletipadu Village, Jarugumalli Mandal. Cell: 7675054559.

ఒంగోలు, త్రోవగుంట ఆటోనగర్ ఎదురు హీరోస్పేర్ పార్ట్స్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసునందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ స్టాఫ్ కావలెను. . 9154882189, 9154882192.

APSRTC కార్గో కౌంటర్ ఒంగోలు నందు పనిచేయుటకు పురుషులు కావలెను. మంచి జీతం కలదు. Ph: 95428 67588, 93463 50032.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

నల్లరిబ్బన్లు కట్టుకొని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

కంభం, న్యూస్‌టుడే : దేశ రాజధాని దిల్లీలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ హిందూ చైతన్య వేదిక, హిందూ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం వద్ద శుక్రవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. దాడిలో మృతి చెందిన వారికి శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వీర జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం

రాచర్ల, న్యూస్‌టుడే : కాల్వపల్లి గ్రామానికి చెందిన వీర జవాన్ ముత్తుముల రామకృష్ణారెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతేడాది జూన్ 29న యుద్ధ ట్యాంకుతో నదిని దాటుతుండగా, వరద ముంచెత్తి ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు మృతుని భార్య ఉమాదేవికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది.

చిన్నదోర్నాలలో వైద్య శిబిరం

పెద్దదోర్నాల: చిన్నదోర్నాలలో కందుల ఓబుల్ రెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వైద్య శిబిరంలో 300 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని సర్పంచి పోలమ్మ ప్రారంభించారు. వైద్యులు కిరణ్‌కుమార్ రెడ్డి, రమేష్, తనూజ, శ్రవణ్, భవానీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ప్రచారజాతను ప్రారంభిస్తున్న రైతుసంఘం రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్, తదితరులు

'రైతుల సమస్యలపై పోరాటం'

బేస్తవారపేట, న్యూస్‌టుడే: రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు డి. శ్రీనివాస్ కోరారు. అందులో భాగంగా ప్రచారజాత కార్యక్రమాన్ని బేస్తవారపేటలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పంటల మద్దతు ధర అమలుకు చట్టం చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేయాలన్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి 2026 నాటికి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఢాకాల పుల్లయ్య, సీపీఐ సహాయ కార్యదర్శి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణతో కలలు సాకారం

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్ :

నగరాలు, పట్టణాల్లో అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సువర్ణావకాశం కల్పించింది. ఇది పశ్చిమ ప్రాంత పట్టణాల్లోని మధ్య తరగతి వర్గాల వారికి ఎంతో ఉపకరిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఆ నిర్మాణాలపై హక్కులు లేకపోవడం..బ్యాంకు రుణాలు మంజూరు కాకపోవడంతో యజమానులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్మాణాలకు, ఒక అంతస్తుకు అనుమతి పొంది ఆపైన నిర్మించిన వాటికి బిల్డింగ్ పీనలైజేషన్ పథకం కింద ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇది మార్కాపురం, గిద్దలూరు, పొదిలి తదితర పట్టణవాసులకు ప్రయోజనం చేకూర్చనుంది.

మార్కాపురం, గిద్దలూరు పట్టణాల్లో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలున్నాయి. అనుమతి లేకుండా కట్టిన భవనాలు, ప్లాన్ ఉల్లంఘిస్తూ చేపట్టిన భవనాలను ఇప్పుడు క్రమబద్ధీకరించే వెసులుబాటును బీపీఎస్ పథకం ద్వారా కల్పించారు. ఈ నిర్మాణాలు 1985 నుంచి ఆగస్టు 2025 మధ్య నిర్మించినవి అయి ఉండాలని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూములు, వాగులు, చెరువులు, రోడ్లు, పార్కులు వంటి అవసరాలకు వినియోగించే స్థలాల్లోని భవనాలకు ఈ పథకం వర్తించదు. స్థలం వివరాలు, డీవియేషన్, భూమి విలువ ఆధారంగా దరఖాస్తు

బీపీఎస్‌తో మధ్య తరగతికి మేలు

ఛార్జీలు ఉంటాయి. 1997కు ముందు నిర్మించుకున్న భవనాలకు 25 శాతం, మురికివాడల ప్రాంతాల్లో 50 శాతం వరకు తగ్గింపు వీజులుంటాయి. బీపీఎస్ కింద అనుమతులు తీసుకుంటే పన్నులు తగ్గిపోతాయని, బ్యాంకు రుణాలు కూడా పొందే అవకాశం ఉంటుందని యంత్రాంగం చెబుతోంది.

కార్యాలయాల్లో సంప్రదించండి

బీపీఎస్ పథకంపై ఎలాంటి వివరాలు కావాలన్నా నేరుగా మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించవచ్చు. లేకుంటే అనుమతి పొందిన ఇంజినీర్‌తో మాట్లాడినా సమగ్ర వివరాలు లభిస్తాయి. దళారులను నమ్మవద్దు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి అనుమతులు లేకుండా నిర్మించే భవనాలను కూల్చివేస్తామన్నారు.

– నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న కందుల వసంతలక్ష్మి, తెదేపా శ్రేణులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం మండలంలోని పలు గ్రామాల్లో సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి పంపిణీ చేశారు. భూపతిపల్లి, వేములకోట, చింతకుంట, దరిమడుగు, రాయవరం, గజ్జలకొండ, మాల్యవంతునిపాడు, తిప్పాయపాలెం, పెద్దయాచవరం గ్రామాల్లో 11 మందికి రూ.6,52,794 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జె.రామాంజనేయరెడ్డి, కె.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు తప్పనిసరి

గిద్దలూరు పట్టణం : మధుమేహ వ్యాధిగ్రస్తులు తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సూర్యచంద్ర తెలిపారు. ఆయన శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని శంకర విజన్ సెంటర్ నిర్వాహకులు జీవనజ్యోతి కళాశాల విద్యార్థులతో నిర్వహించిన డయాబెటిక్ రెటీనోపతి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. మధుమేహం వలన కంటి చూపు మందగిస్తుందన్నారు. అనంతరం స్థానిక రాచర్ల గేటు నుంచి నంద్యాల రహదారిలోని కోటగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో శంకర్ విజన్ సెంటర్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెంచు గూడేల్లో మందుల పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని నల్లమల అడవిలోని పాలుట్ల, పొన్నలబైలు, నారుతడికల తదితర చెంచు గూడేల్లో పాలుట్ల ప్రభుత్వ వైద్యశాలకు చెందిన సిబ్బంది వైద్యశిబిరాలు నిర్వహించి గర్భిణులు, బాలింతలకు టానిక్‌లు అందజేశారు. మలేరియా వ్యాధి సోకకుండా నివారణ మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌రావు, వై.పాలెం మండల అధికారి భాస్కర్, ఏఎన్ఎం మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ జానారెడ్డి, వెంకట్రామయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలుట్లలో వైద్యశిబిరంలో ఆరోగ్య పరీక్షలు

ప్రహరీ తొలగించాలని వినతి

మార్కాపురం అర్బన్: రాయవరం రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డులో రైల్వే అధికారులు ప్రహరీ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డికి శుక్రవారం స్థానికులు వినతిపత్రం అందజేశారు. రస్తా ఆక్రమించి గోడ కట్టడంతో మందిరికి తీసుకురావడం కూడా వీలు పడటం లేదని, ఎన్నో ఏళ్లుగా తాము ఆ మార్గాన్ని వినియోగించుకుంటున్నామని చెప్పారు. కనీసం చిన్నారులు పాఠశాలకు వెళ్లేందుకు కూడా దారి లేదన్నారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు.

చాచా నెహ్రూ చిన్నారులకు ఆదర్శం

పొదిలి, న్యూస్‌టుడే: చాచా నెహ్రూ నేటి చిన్నారులకు ఆదర్శమని వక్తలు కొనియాడారు. శుక్రవారం పట్టణ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవంలో వారు ప్రసంగించారు. పొదిలి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. నారాయణబాబు, శ్రీనివాసులు, కోటేశ్వరరావు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం: స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ తిరుమలదేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణం: జడ్పీబాలుర ఉన్నత పాఠశాల, వాసవీ విద్యానికేతన్, సాయిబాలాజీ పాఠశాలలతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు నెహ్రూ వేషధారణలో ఆకట్టుకున్నారు.

బేస్తవారపేట, న్యూస్‌టుడే: గొట్టమిండ్ల ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో-2 రమణారెడ్డి, సలకలవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కోసి విద్యార్థులకు పంచిపెట్టారు.

కంభం, న్యూస్‌టుడే : అర్బన్ కాలనీలోని ఉర్దూ పాఠశాలలో ఎంఈవోలు అబ్దుల్‌సత్తార్, శ్రీనివాసులు కేకు కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. హజరత్‌గూడెం ఉన్నత పాఠశాల, బోర్డు స్కూల్, వాసవీ విద్యానికేతన్‌లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పొదిలి : స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో నృత్యాలతో అలరిస్తున్న చిన్నారులు

పుల్లలచెరువు ఎంఈవోగా భాస్కర్

పుల్లలచెరువు(యర్రగొండపాలెం): పుల్లలచెరువు మండల నూతన విద్యాశాఖాధికారిగా ఎంపీ భాస్కర్ నియమితులయ్యారు. కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఈయన ఎంఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలకు ముందు వై.పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించాలని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. నియోజకవర్గంలోని సమస్యలపై పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. భర్త చనిపోయి ఆరు నెలలైనా పింఛను రాలేదని వీరభద్రాపురానికి చెందిన సంగాల వెంకటమ్మ అర్జీ ఇవ్వగా.. ఉన్నతాధికారులతో ఎరిక్షన్ బాబు చరవాణిలో మాట్లాడారు. ప్రభుత్వం కొత్త పింఛన్లు విడుల చేయగానే వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కంభం, న్యూస్‌టుడే :

?: మండలంలోని చిన్నకంభం వీరభద్రస్వామి ఆలయ సమీపంలోని పశువుల తొట్టెలో నీరు నింపడం లేదు. దీంతో మేతకు వెళ్లే పశువులు నీటికి ఇబ్బందులు పడుతున్నాయి.

– శ్రీనివాసులు, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి తొట్టెలో నీరు నింపేందుకు చర్యలు తీసుకుంటాం.

– వీరభద్రాచారి, ఎంపీడీవో, కంభం

వరద దెబ్బకు ఛిద్రం..అవస్థలే నిత్యం

చారిత్రక కంభం చెరువుకు వెళ్లే దారి కోతకు గురైంది. ఇటీవల వానలకు వరద నీరు పోటెత్తింది. దీంతో చెరువు అలుగు ఉద్ధృతంగా ప్రవహించడంతో వంతెన వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. కాజ్‌వే పైన ఉన్న దిమ్మె కూలిపోయింది. దీంతో ఆ మార్గంలో వెళ్లే రైతులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలుగు వాగు ప్రవాహం పూర్తిగా నిలిచిపోయాక రహదారికి మరమ్మతులు చేయిస్తామని రహదారులు భవనాల శాఖ జేఈ పాపారావు తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

నిర్లక్ష్యం తుప్పు..వదిలేదెన్నడో !

బేస్తవారపేటలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు జనరేటర్ మరమ్మతులకు గురై మూలకు చేరింది. విద్యుత్తు కోతల సమయంలో కార్యాలయంలో పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం జనరేటర్ పంపిణీ చేసింది. అయితే నిర్వహణ పట్టించుకోకపోవడంతో మూలకు చేరి ఏళ్లు గడుస్తున్నాయి. కనీసం షెడ్డును సైతం ఏర్పాటు చేయకపోవడంతో తుప్పు పట్టిపోతోంది. అత్యవసర పనులు కూడా నిలిచిపోతున్నాయని సిబ్బంది, ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, బేస్తవారపేట

నడిరోడ్డుపై అరటి కాయలు!

నడిరోడ్డుపై అరటికాయలు..ఆ పక్కనే ప్లాస్టిక్ ట్రేలు. వాటిని చూసి ఆ మార్గంలో వెళుతున్న ప్రయాణికులు అవాక్కయ్యారు. ఓ నాలుగడుగులు వేస్తే కానీ వారికి అసలు విషయం తెలియరాలేదు. పోరుమామిళ్ల నుంచి రాజమండ్రికి అరటికాయల లోడుతో వెళ్తున్న మినీ లారీ పందిళ్లపల్లి టోల్‌గేట్ వద్ద బోల్తా పడటంతో అరటికాయల హస్తాలు, ట్రేలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.లారీ చోదకుడు, క్లీనర్ వెంటనే అప్రమత్తమై అరటికాయలను ఎవరూ దొంగిలించకుండా ఒకచోటకు చేర్చారు. అనంతరం ఓ క్రేన్ రప్పించి వాహనాన్ని పక్కకు తొలగించి మరో వాహనంలో లోడ్‌ని నింపుకుని వెళ్లిపోయారు. – బేస్తవారపేట

GAYATRI COLLEGE OF EDUCATION

(Recognised by N.C.T.E , New Delhi & Affiliated to A.K.U. Ongole. A.P)
Darimadugu (V) Markapuram (M), Prakasam Dt., A.P. Code: GCMP

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A / Left over seats (Spot Admissions) for the Academic Year 2025 -2026

Category A Seats 37+5 (EWS 10%)	Total Vacancies
Category B Seats 13	55

Apply along with relevant certificates copies should submit in college office on any working day by online in college website/post / mail on or before 17.11.2025 for selection of Candidates.

Note: Preference will be given to the A.P State Candidates and left over seats will be alloted to the other State Candidates.

Cell: 77995 77340 Secretary & Correspondent

SRI SIVATEJA COLLGE OF EDUCATION

Near Pullaiah Sir School, Nehru Nagar, Cumbum, Prakasam (Dt), A.P.
Pin: 523333, Email: prlraghuveeri@gmail.com
(Recognised by N.C.T.E. New Delhi & Affiliated to A.K.U. Ongole, A.P)

Admission Notification for **B.Ed "A" & "B" Category seats.** Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic year 2025-2026. With Edcet or without Edcet

Category A Seats 73	Total Vacancies
Category B Seats 25	98+10=108

Apply along with relevant certificates copies should submit in college office on any working day by online in college website/post/mail on (or) before **15/11/2025** for selection of Candidates.

Note: Preference will be given to The A.P., State Candidates and left over seats will be allotted to the other state Candidates.

Cell: 9177265785 Secretary & Correspondent

పూలసుబ్బయ్య కాలనీలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

రాక్సీ జాగిలంతో విస్తృత తనిఖీలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్, పూలసుబ్బయ్య కాలనీ, చెన్నకేశవ స్వామి ఆలయం, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో పోలీసు జాగిలం సాయంతో విస్తృతంగా శోధించారు. బాపూజీ కాలనీలో అనుమానాస్పదంగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు గుర్తించడంలో రాక్సీడాగ్ చురుగ్గా ఉంటోందని, సాధారణ సోదాల్లో భాగంగానే నిర్వహించామని సీఐ సుబ్బారావు తెలిపారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో బాంబు స్క్వాడ్ తనిఖీ అధికారి సురేష్, గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో..: గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పలు దేవాలయాలు, దిగువమెట్ట గ్రామంలో గిద్దలూరు సీఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక జాగిలాలతో రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. ఔరంగాబాద్ - గుంటూరు రైలును గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో జాగిలాలతో తనిఖీ చేశారు. రిజర్వ్ సీఐ సురేష్, ట్రైనీ ఎస్ఐ వెంకటరమణ, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుత్ మృతి బాధాకరం: మంత్రి లోకేశ్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: చిన్నదోర్నాలకు చెందిన తెదేపా మండల ఐటీ విభాగ నాయకుడు అన్నపురెడ్డి అచ్యుత్‌రెడ్డి(25) మృతి బాధాకరమని విద్యా, ఐటీ శాఖా మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అతని మృతితో చిన్నదోర్నాల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మాజీ సర్పంచి మృతికి సంతాపం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దబొమ్మలాపురం మాజీ సర్పంచి సాయపునేని ఉమాశంకర ప్రసాద్(చిన్నబాబు)(68) అనారోగ్యంతో విజయవాడలో మృతి చెందారు. ఆయన 2006 నుంచి 2011 వరకు సర్పంచిగా సేవలందించారు. శనివారం విజయవాడలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు.

భాజపా విజయంతో సంబరాలు

మార్కాపురం పట్టణం: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో పట్టణంలోని దోర్నాల సెంటర్‌లో శుక్రవారం స్థానిక భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారన్నారు. ఏపీలో కూడా భాజపా బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పీవీ.కృష్ణారావు, పి.ఆంజనేయులు, కె.రామయ్య పాల్గొన్నారు.

పొదిలి: బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం పట్ల పొదిలిలో భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. పాతూరు, కొత్తూరులో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. 243 సీట్లకు గాను మెజార్టీ స్థానాల్లో భారీ విజయం సాధించడం సంతోషకరమని భాజపా జిల్లా అధికారప్రతినిధి బి.విజయలక్ష్మి అన్నారు. మోదీ పాలనలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిహార్‌లో విజయానికి కారణమయ్యాయన్నారు. భాజపా నాయకులు బి.విజయలక్ష్మి, ఖాదర్‌బాషా, నాగేశ్వరరావు, లక్ష్మణ్, రఫి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత కొలువులు

మాట్లాడుతున్న ఏపీ ఆహార కమిషన్ సభ్యురాలు దేవి

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోకి ఆకతాయిలు ప్రవేశించకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఏపీ ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి ప్రధానోపాధ్యాయిని, ఎంఈవోలకు సూచించారు. ఆమె శుక్రవారం పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోకి ఆకతాయిల ప్రవేశంతో విద్యార్థులు వ్యసనాల బారిన పడుతున్నారని ఫిర్యాదులందాయని ఆమె ప్రధానోపాధ్యాయిని శ్యామ్ ప్రసన్నాతాంజలి, ఎంఈవోలు బి.మస్తాన్‌నాయక్, కొండలరావులతో అన్నారు. క్రమశిక్షణతో చదువుకుంటేనే ఉన్నత కొలువులు సాధ్యమన్నారు. తుమ్మలబైలు, చింతల ఆశ్రమ పాఠశాలలు, పెద్దదోర్నాలలో రెండు రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. డీఎస్‌వో పద్మశ్రీ, ఎంఈవోలు మస్తాన్‌నాయక్, కొండలరావు, సీడీపీవో లక్ష్మీబాయి, డీటీలు చంద్రశేఖర్, సాలమ్మ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

కొండేపల్లి రోడ్డులో నిర్మాణాల తొలగింపు

మార్కాపురం పట్టణం: పట్టణంలో అనుమతి లేని నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శుక్రవారం పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో అక్రమ కట్టడాలను జేసీబీతో తొలగించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు తర్వాత అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తక్షణం చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. బీపీఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

మార్కాపురం పట్టణం: వసతి గృహాల్లోని విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్.నారాయణరావు అన్నారు. శుక్రవారం పెద్దనాగులవరం రోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఆహారం, తాగునీటి విషయాల్లో సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

కారు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

జడ్చర్ల, న్యూస్‌టుడే: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి ఏపీ రాష్ట్రం గిద్దలూరుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

SBI STATE BANK OF INDIA
GIDDALUR (0788)
LAST NOTICE

It is hereby informed that the below mentioned following locker accounts due to overdue of locker rent and non-use of locker. We have send first notices on 31.03.2024 and Second notice on 26.4.2024 and the Third notice on 14.2.2025. This press release as made as last notice as there was no responce from the locker holders. All these account holders are requested to contact the State Bank of India, Giddalar Branch and pay the dues by 21/11/2025. Otherwise on 6/12/2025the locker will be forcibly opened and taken possession of as per the terms and conditions of locker agreement and the account holders shall be responsible for the expenses incurred thereon.

S. No.	Locer id	Locker Number	Locker Rent Due	Locker Hirer Name & Address
1.	127	49673116201	13500	Dasuni Venkata Subbamma W/o. Veeraiah, Yadava Veedhi, Giddalur 523 357
2.	158	49038589191	30000	Bellaganti Sridevi W/o. Narayana, 5th Ward, Giddaru 523357

Date 15.11.25 Sd/- Branch Manager

SBI భారతీయ స్టేట్‌బ్యాంక్
గిద్దలూరు శాఖ(0788), ప్రకాశం జిల్లా

ఈ క్రింద తెలుపబడిన లాకరు ఖాతాదారుల నుంచి చాలా కాలముగా లాకరు రెంటు బాకీ ఉన్నందున మరియు లాకరు ఉపయోగించనందు వలన వారి అందరికీ తేది: 31-3-2024 మొదటి నోటీసు పంపియున్నాము మరియు తేది: 26-4-2024న రెండవ నోటీసు మరియు 14-2-2025 తేదిన 3వ నోటీసు పంపియున్నాము. ఎటువంటి స్పందన లేనందున ఈ పత్రికా ప్రకటన చేయటమైనది. ఈ ఖాతా దారులందరూ 21-11-2025 తేదిలోగా భారతీయస్టేట్‌బ్యాంక్ గిద్దలూరు బ్రాంచి నందు సంప్రదించి బాకీ చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనిచో 6-12-2025 తేది తరువాత లాకరు అగ్రిమెంట్ నియమ నిబంధనల ప్రకారం లాకరునుబలవంతంగా తెరిచి స్వాధీనపరచుకొనబడును. మరియు అందుకు అయ్యే ఖర్చులకు ఖాతాదారులే భాధ్యత వహించవలెను.

వ.నెం.	లాకరు ఐడి.	లాకరునెం.	లాకరు అద్దె	లాకరు యజమానులపేరు మరియు చిరునామా
1	127	49673116201	13,500	దాసుని వెంకటసుబ్బమ్మ W/o వీరయ్య, యాధవవీధి గిద్దలూరు, 523 357
2	158	49038589191	30,000	బెల్లగంటి శ్రీదేవి, W/o నారాయణ 5వ వార్డు, గిద్దలూరు. 523 357

తేది: 15-11-2025 సం/- అధీకృత అధికారి

(c) eenadu

కనిగిరి
•కనిగిరి • దర్శి • కొండపి

బడి.. బాలల సందడి!

పామూరు కేజీబీవీలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలల్లో సందడి నెలకొంది. కనిగిరి, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలబాలికలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ◗ దర్శి బీసీ బాలుర వసతి గృహాన్ని సీఐ రామారావు, ఎస్సై మురళిలు సందర్శించారు. 60 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, రాతపుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. శివరాజ్‌నగర్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సభ్యులు రూ.7 వేల విలువ చేసే క్రీడా వస్తువులు బహూకరించారు. ◗ పామూరులో కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం నేరమని, బాల్య వివాహాలు చేస్తుంటే వెంటనే 1098కి సమాచారం ఇవ్వాలని కోరారు. పామూరులోని సెయింట్ మార్క్స్ పాఠశాలలో కార్యక్రమానికి బాల నటుడు పుష్కర్ హాజరయ్యారు.

-న్యూస్‌టుడే, బృందం

దర్శి: బాలుర వసతిగృహంలో విద్యార్థులతో సీఐ రామారావు, ఎస్సై మురళి

కనిగిరి: ఐకిడ్స్ పాఠశాలలో చిన్నారుల నృత్యం

787 బేళ్ల తిరస్కరణ

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 428 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. శివపురం, మల్లవరప్పాడు, తూర్పు నాయుడుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,054 బేళ్లను తీసుకురాగా.. 626 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.340, కనిష్ఠ ధర రూ.59, సరాసరి రూ.161 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ◗ కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో శుక్రవారం 359 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు రైతులు 1,188 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 829 కొనుగోలు చేశారు. మిగిలిన బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.340, కనిష్ఠ ధర రూ.59 పలికిందన్నారు.

అనుమతి మేరకే సాగు.. పొగాకు రైతులకు బాగు

☛ బోర్డు సూచించిన ఎరువులనే ఉపయోగించాలి ☛ టంగుటూరు వేలం కేంద్రం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

రెండేళ్లుగా పొగాకు రైతులకు లాభాలు కనిపించడంతో 2024-25 సీజన్‌లో అంచనాలకు మించి సాగు చేపట్టారు. దీంతో కొనుగోళ్లు మందకొడిగా సాగాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్ర నిరాశ చెందారు. ఈ ఏడాది సాగులో చేసిన తప్పిదాలు, వచ్చే ఏడాది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మరిన్ని వివరాలు వెల్లడించారు.

-న్యూస్‌టుడే, టంగుటూరు

ముఖాముఖి

?: న్యూస్‌టుడే: ఈ ఏడాది పొగాకు విక్రయాల్లో ఎలాంటి ఒడుదొడుకులు నెలకొన్నాయి?

✓: వేలం నిర్వహణాధికారి: టంగుటూరు బోర్డు పరిధిలో 11.78 మిలియన్ కేజీలకు అనుమతిస్తే 16 మి.కిలోలు పండించారు. సుమారు 5 మి.కేజీల పంట అధికంగా ఉత్పత్తి అయింది. దీని కారణంగా ధరలు ఆశాజనకంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నాణ్యత లేని పంట దిగుబడి కావడంతో ఆశించిన ధరలు రాలేదు. విదేశాల్లో పొగాకు ఉత్పత్తి పెరగడం, మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడం, కేంద్రం పెనాల్టీ ఎత్తివేయడం వంటి కారణాలతో కొనుగోళ్లు కాస్త మందకొడిగా సాగుతున్నాయి.

?: పొగాకు కొనుగోలు ప్రక్రియ ఎలా సాగుతోంది?

✓: 2024-25 పంటకాలానికి బ్యారన్‌కు 4.75 ఎకరాలు సాగు చేసేందుకు బోర్డు అనుమతి ఇచ్చింది. రైతులు మాత్రం ఏడు ఎకరాల్లో పంట వేశారు. అంతర్జాతీ మార్కెట్‌లో కరోనా నుంచి పొగాకుకు డిమాండ్ తగ్గింది. తద్వారా కంపెనీలు కొనుగోలుపై ఆసక్తి కనబర్చడం లేదు. సీజనంతా ధరలు లేవు. ఈ ఏడాది వేలం ప్రక్రియ మందకొడిగానే సాగింది. ఇప్పటికీ 1,49,47,101 కిలోలు విక్రయించాం. ఇంకా 14 లక్షల కేజీల పంట విక్రయించాల్సి ఉంది.

?: ఈ ఏడాది అధికంగా ఏ రకం పంట విక్రయించారు?

✓: దక్షిణ ప్రాంత నల్లరేగడి (ఎస్‌బీఎస్) భూముల్లో ఏటా సిరి, ఏపీ ఎఫ్‌సీ ఆర్-15 రకాలను సాగు చేస్తారు. ఇప్పటి వరకు బ్రైట్ 43 శాతం విక్రయించాం. మీడియం 23 శాతం విక్రయాలు సాగాయి. లోగ్రేడ్ రకాలను 34 శాతం విక్రయించాం. బ్రైట్ 65,40,740 లక్షల కేజీలు, మీడియం 35,81,502 లక్షల కేజీలు, లోగ్రేడ్ 48,24,858 లక్షల కేజీలను విక్రయించగలిగాం.

?: మొంథా తుపానుకు నారుమళ్లు ఏ మేర దెబ్బతిన్నాయి?

✓: తుపాను కారణంగా టంగుటూరు పొగాకు వేలం కేంద్రం పరిధిలో పాక్షికంగా 10 హెక్టార్లలో పొగాకు నారుమళ్లు దెబ్బతిన్నాయి. 48 మంది రైతులు 38 హెక్టార్లలో నారుదొడ్ల సాగుకు నమోదు చేసుకున్నారు. నారు చనిపోయిన ప్రాంతాల్లో తిరిగి సాగు చేపట్టారు.

?: 2025–26 పంటకాలంలో నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే ఏం చేయాలి?

✓: పొగాకు పంటకు బోర్డు ఎంత మేర అనుమతి ఇస్తుందో అంతే సాగు చేయాలి. ఇంకా తగ్గించి సాగు చేయడం ఉత్తమం. బోర్డు సూచించిన ఎరువులను మాత్రమే వినియోగించాలి. యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలి. అదను దాటి సాగు చేయవద్దు. అందుకే ఈ ఏడాది బ్యారన్‌కు పొగాకు పరిమాణం తగ్గించి ఇచ్చాం.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, డీడీవో శ్రీనివాసరెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి మైదానంలో దీనిని నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి 153 అర్జీలను స్వీకరించారు. పింఛన్లు, నివేశన స్థలాలు, భూ ఆక్రమణలు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమస్యలపై ఎక్కువగా వినతులు వచ్చాయి. స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించడమే కాకుండా, వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీడీ ప్రకాశం, ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్, విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. ఆధునిక దేవాలయాలు

టంగుటూరులో మాట్లాడుతున్న జయంత్‌బాబు

టంగుటూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని మండల తెదేపా అధ్యక్షుడు పదల వాడ చంద్రశేఖర్ తెలిపారు. టంగుటూరు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. మాజీ సర్పంచి బెల్లం జయంత్‌బాబు, ఇతర వక్తలు మాట్లాడుతూ.. పిల్లలు పుస్తక పఠనంపై ఆసక్తి చూపాలన్నారు. కమిని విజయకుమార్, గ్రంథపాలకుడు వర్దరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. ◗ పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఎంఈవో-2 రమాదేవి మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథపాలకురాలు విజయకుమారి పాల్గొన్నారు. ◗ కనిగిరి: గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి కోరారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. విద్యార్థులు, యువత, గ్రంథాలయాలకు వచ్చి, మంచి మంచి పుస్తకాలను చదవాలన్నారు. తెదేపా నాయకుడు గయాజ్ బాషా, గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేతో ఎంతో మేలు

టంగుటూరు, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. టంగుటూరు మండలం అనంతవరంలో స్వామిత్వ ఫేజ్-2 సర్వేకు సంబంధించి శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. గతంలో గ్రామాల్లో ఇంటి స్థలాలకు గ్రామకంఠ భూముల కారణంగా ఎలాంటి హక్కులు లేవని, ఇకపై ఇంటి యజమానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే పత్రంతో పూర్తి హక్కులు కల్పిస్తున్నట్లు వివరించారు. దీని ద్వారా క్రయ విక్రయాల వేళ రిజిస్ట్రేషన్లు జరుగుతుతాయని, వంశపారంపర్యంగా వస్తున్న భూములపై బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలియజేశారు. ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు.

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

గ్రామ సభల్లో ఉపాధి పనుల గుర్తింపు

జరుగుమల్లి: మండలంలోని పైడిపాడు, చతుకుపాడు గ్రామాల్లో శుక్రవారం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులను గుర్తించినట్లు ఏపీవో రత్నజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లూరు: వ్యవసాయ శాఖ ద్వారా మంజూరు చేస్తున్న యంత్ర పరికరాలు, డ్రోన్లను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తూర్పుగంగవరంలోని ఏపీ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మహేష్ సూచించారు. లక్ష్మవరం రైతు సేవాకేంద్రం పరిధిలోని శ్రీఆంజనేయ గ్రూపునకు అందజేసిన డ్రోన్‌ను శుక్రవారం పరిశీలించారు. గ్రూపు సభ్యులంతా బాధ్యతగా పనిచేసి ఉపయోగించుకోవాలని, బ్యాంకులకు రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ఏవో బి.ప్రసాదరావు, వీఏఏ భార్గవి, తెదేపా నాయకుడు బి. హనుమారెడ్డి పాల్గొన్నారు.

బిహార్‌లో ఎన్డీయే విజయంపై సంబరాలు

దర్శి, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించిన సందర్భంగా దర్శిలో కూటమి పార్టీల శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. స్థానిక గడియారస్తంభం కూడలిలో పార్టీ నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాదాసు శ్రీనివాసులు, నాయకులు నారాయణరెడ్డి, నాగేశ్వర్, గురువర్ధనరావు, అమరేశ్వరరావు, శరత్, జనసేన నాయకులు పాల్గొన్నారు. ◗ పామూరు: పామూరు మమ్మీ డాడీ సెంటర్లో భాజపా నాయకుడు కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పామూరులో ఆనందం వ్యక్తం చేస్తున్న కూటమి పార్టీల నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: జరుగుమల్లిలో కొత్త కాలంగా కాలువల్లో పూడిక తీయక పోవడంతో పూర్తిగా పూడిపోయే పరిస్థితి ఏర్పడింది. -స్థానికులు

✓: సర్పంచితో చర్చించి త్వరలో కాలువల్లో పూడికలు తొలగిస్తాం. -విద్యుల్లత, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి మండలం నన్నమూరు బీసీ కాలనీలోని కాలువల్లో పూడిక తీయక పోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. -వెంకటరమణయ్య, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. -జగదీష్, ఎంపీడీవో

?: కురిచేడు పంచాయతీలోని గొల్లపాలెం ప్రధాన వీధిలో కాలువలు లేకపోవడంతో నివాసాల్లో నుంచి వచ్చే మురుగు నీరు రహదారిపైకి పారుతుంది. - మల్లికార్జున, స్థానికుడు

✓: మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. - కృష్ణయ్య, సర్పంచి

-న్యూస్‌టుడే, జరుగుమల్లి, మర్రిపూడి, కురిచేడు

కాలువల్లో పూడిక తొలగింపు

స్పందనకు వందనం

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు శివారు ఎస్సీ కాలనీలోని మురుగు కాలువల్లో నీరు నిలిచిపోయింది. చెత్త సైతం పేరుకు పోవడంతో నెలకొన్న కంపరం కారణంగా వ్యాధులు ప్రబలుతాయని కాలనీవాసులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయమై గురువారం 'ఈనాడు మేమున్నాం..మీకుతోడుగా' ద్వారా సమస్యను వెలుగులోకి తీసుకురావడంతో పంచాయతీ కార్యదర్శి షహనాజ్‌బేగం స్పందించారు. హరిత రాయబారులను శుక్రవారం పంపించి కాలువలను శుభ్రం చేయించారు.

గమనించకపోతే గమ్యం చేరలేరు!

ఈ చిత్రం తాళ్లూరు-వెల్లంపల్లి ప్రధాన రహదారిపై తెల్లబాడు పెట్రోలు బంకు సమీపాన ఏర్పడింది. వేగంగా వస్తున్న వాహనాలు అదుపుగాక, చోదకులు గమనించని కారణంగా తరచూ వాహనాలు ఈ గోతిలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో కొందరు స్థానికులు ఇక్కడ గుంత ఉందని గుర్తించేలా ఓ రాయితోపాటు తెల్లని గోతాన్ని ఏర్పాటు చేశారు. అయినప్పటికీ వాహన చోదకులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ విషయమై ర.భ.శాఖ ఏఈ వెంకటేశ్వర్లును సంప్రదించగా వెంటనే గుంతను పూడ్చిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

ఫ్లోరైడ్ ఉన్నా.. మంచినీరు ఇవ్వరా?

కనిగిరి మండలంలోని కమ్మవారిపల్లి భూగర్భ జలాల్లో అత్యధికంగా ఫ్లోరైడ్ శాతం ఉన్న గ్రామం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి సాగర్ నీటిని సరఫరా చేస్తుంది. ప్రస్తుతం ఈ పథకానికి నీరు సరిగా రాక, నెలలో రెండు, మూడు రోజులు మాత్రమే కుళాయిలకు ఇస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో నెల రోజుల నుంచి మంచి నీటి రావడం లేదని వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ విశ్వనాథరెడ్డిని వివరణ కోరగా వెంటనే నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, కనిగిరి

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తత అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న మెరైన్ సీఐ శివన్నారాయణ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సముద్ర తీరప్రాంతంలో మెరైన్ సిబ్బంది, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రామాయపట్నం మెరైన్ సీఐ శివన్నారాయణ సూచించారు. సింగరాయకొండ మండలం పాకల పోతయ్యగారి పట్టపుపాలెంలో మెరైన్ ఎస్సై మస్తాన్‌షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. తీరంలో ఆలివ్‌రిడ్లీ తాబేళ్లను సంరక్షించాలని, సముద్ర జీవుల మనుగడను కాపాడాలన్నారు. ప్రతి ఒక్కరూ తీరం వెంబడి తాటి చెట్లను పెంచాలని తద్వారా విపత్తు సమయాల్లో రక్షణగా ఉంటుందని వివరించారు. వేట సమయంలో తీరం వెంబడి అపరిచిత వ్యక్తులు తారసపడినా, మత్స్యకారులు ఆపదకు గురైనా వెంటనే 1093, 1554 నంబర్లకు తెలియజేయాలని కోరారు. పడవలను సంబంధిత అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని, వేట సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్వరలో చెన్నైకి చెందిన కడలూరు బోట్ల వేటను నిషేధించడానికి ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారి వర్షిణి, ఏఎస్సై రవి, సిబ్బంది పాల్గొన్నారు.

బలహీన వర్గాల అణచివేత తగదు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ

కనిగిరి, న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు అధికమయ్యాని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ ఆరోపించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వ 11 ఏళ్ల పాలనలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని, మతోన్మాదం పెరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలను అణచి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 18 కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వై.రవీంద్రబాబు, యాసిన్, బాలిరెడ్డి, గులాంహుస్సేన్, రామారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

దర్శి, న్యూస్‌టుడే: గుర్తు తెలియని కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని కురిచేడు రోడ్డు కాకతీయనగర్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ శివశంకర్ తెలిపిన వివరాల మేరకు.. దొనకొండ మండలం ఆరవెళ్లిపాడుకు చెందిన పారి బంగారయ్య పెళ్లికి హాజరయ్యేందుకు తన బంధువులతో కలిసి దర్శి మున్సిపాలిటీ పరిధిలోని శివరాజ్‌నగర్ వచ్చాడు. తిరిగి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని కారు వేగంగా అతడిని ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తీసుకెళ్లారు.

కారును ఢీకొన్న లారీ..

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తూరు అభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద కారును లారీ ఢీకొట్టిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకెళితే.. పామూరు నుంచి కనిగిరి వైపు వస్తున్న కారును కనిగిరి నుంచి పామూరు వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ సంఘనటలో కారు రోడ్డు మార్జిన్ దిగి ఒరిగి పోయింది. అందులో డ్రైవర్ ఒక్కడే ఉన్నాడు. ఎలాంటి గాయాలు కాకుండా బయట పడ్డాడు.

నేడు, రేపు కరెంటు సరఫరాకు అంతరాయం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లి పరిధిలో కొత్త విద్యుత్తు లైన్ తీగలు లాగుతున్న కారణంగా శని, ఆది వారాల్లో వర్ధినేనివారిపాలెం, పీరాపురం, కొత్తపాలెం, గొంగారెడ్డిపాలెం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ హర్షిద్ తెలిపారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే చర్యలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ విజిలెన్స్ ఏఈ టి.హైమావతి, కనిగిరి ఏఈ ఉమాకాంత్‌ల అధ్వర్యంలో శుక్రవారం హెచ్‌ఎంపాడు మండలంలోని 23 పంచాయతీల్లో దాడులు నిర్వహించారు. 27 బృందాలు 1,199 సర్వీసులు తనిఖీ చేశారు. 13 అక్రమ సర్వీసులు గుర్తించి రూ.1,54,500 అపరాధ రుసుము విధించారు. వీరిలో అదనపు లోడు వాడుతున్న 8 మందిని గుర్తించి వారి నుంచి రూ.1.50 లక్షలు, విద్యుత్తు చౌర్యం చేస్తున్న వారికి రూ.4,500లు జరిమానా విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కనిగిరి డివిజన్ డీఈలు సునీల్‌కుమార్, కృష్ణారెడ్డి, హెచ్‌ఎంపాడు ఏఈ మణికంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

కనిగిరి, న్యూస్‌టుడే: తప్పి పోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. కావలి పట్టణానికి చెందిన బాలుడు (12)ను తల్లిదండ్రులు బడికి వెళ్లమన్నారనే కారణంతో ఇంట్లో చెప్పకుండా నేరుగా కనిగిరి వచ్చాడు. మండలంలోని నందనమారెళ్ల, పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద తిరుగుతుండడం, పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో స్థానికులు గురువారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. విద్యార్థి చెప్పిన వివరాల ప్రకారం కావలిలో ఉన్న తల్లిదండ్రులకు ఫోన్ చేసి రప్పించి అప్పగించారు. పిల్లల విషయంలో తల్లి దండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు.

భజనలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

స్వామియే శరణం అయ్యప్ప

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండలోని విజయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన అయ్యప్పస్వామి పడిపూజలో అయ్యప్ప మాలధారుల శరణుఘోష మార్మోగింది. శివుడు, వేంకటేశ్వరస్వామి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అయ్యప్పస్వామి విగ్రహాలను అరటి మండపాల్లో ఏర్పాటుచేసి పూలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. గురుస్వాములు బాలిరెడ్డి, బాలరంగయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య చేతుల మీదుగా అభిషేకాలు జరిగాయి. మాల ధరించిన స్వాములందరూ భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

29-10-2025న రావివారిపాలెం వద్ద పాలేరు వాగు ఉగ్రరూపం

14.11.25న వాగులో ఉన్న అరకొర జలాలు

పాలేరు... ఆగని నీరు!

ఈ రెండు చిత్రాలు టంగుటూరు మండలం రావివారిపాలెం సమీపంలోని పాలేరు వాగువి. గత నెలలో వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి వాగు ఉగ్రరూపం దాల్చింది. సుమారు 15 అడుగుల మేర వంతెనకు తాకి మరీ నీరు ప్రవహించింది. మూడు రోజులపాటు కురిసిన వర్షపు నీరంతా సమీపంలోని సముద్రంలో కలిసిపోయింది. పదుల సంఖ్యలో టీఎంసీల జలాలు కడలిపాలయ్యాయి. పాలేరు వాగు పశ్చిమ ప్రకాశంలో పుట్టి సుమారు వంద కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. దీనిపై ఎక్కడా నీటి నిల్వకు చెక్‌డ్యాంలు నిర్మించక పోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లే వృథా అవుతుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా దీనిపై దృష్టి సారిస్తే కొండపి నియోజకవర్గంలో తాగు, సాగునీటి ఇబ్బందులు ఏర్పడవని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

-న్యూస్‌టుడే, టంగుటూరు

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మా కుటుంబ ఆరాధ్య దైవం మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవితకు బంగారు బాటలు వేసిన మా నాన్న శ్రీ కర్నాటి వెంకటరెడ్డి గారు
తేది: 31-10-2025 శుక్రవారం స్వర్గస్థులైనారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగంతున్ని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ కర్నాటి వెంకటరెడ్డి గారు
(రిటైర్డ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్)
జననం: 01-07-1946 మరణం: 31-10-2025
భార్య : కర్నాటి పద్మావతి
కుమారుడు - కోడలు
కర్నాటి వేణుమాధవరెడ్డి - లావణ్య
సెల్: 97011 44699
కుమార్తెలు - అల్లుళ్ళు
నరహరి పద్మజ - కృష్ణారెడ్డి
వాకా శైలజ - అంజిరెడ్డి
మనుమలు - మనుమరాళ్లు
కర్నాటి హర్షిత, శ్రీరాంరెడ్డి
మన్విష్‌రెడ్డి, నరహరి మహేంద్రరెడ్డి
సుస్మిత, వాకా గిరిధర్ రెడ్డి
పెద్దకర్మ: తేది 16-11-2025 తాళ్లూరులోని మా స్వగృహం నందు జరుగును కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది

(c) eenadu

ఒంగోలు
●ఒంగోలు ● సంతనూతలపాడు

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఆరు నెలల్లో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. తెదేపా ఒంగోలు నగర, మండల, డివిజన్, క్లస్టర్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం గుంటూరు రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నూతన సభ్యులు పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలన్నారు. ఆరు నెలల్లో టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. పాత మార్కెట్ కూడలి నుంచి ముక్తినూతలపాడుకు వెళ్లే రహదారిని రెండు వరుసలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నగర మేయర్ సుజాత, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకటరావు, నాయకులు యక్కల తులసీరావు, వైవీ.సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ కపిల్‌బాషా పాల్గొన్నారు.

తెదేపా అనుబంధ కమిటీల ప్రమాణం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: తెదేపా అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దినేని హరిబాబు, రావులపల్లి సురేష్; యువత అధ్యక్ష, కార్యదర్శులుగా ముప్పరాజు శ్రీనివాసరావు, చిన్నమాధవరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా నార్నె మాధవితో పాటు బీసీ, ఎస్సీ, మైనార్టీ తదితర కమిటీలతో నియోజకవర్గ పరిశీలకుడు చౌట శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్వారీలు... కారాదు గోరీలు!

● త్వరలో భద్రతా వారోత్సవాలు
● నిర్దిష్ట చర్యలతోనే లక్ష్యం నెరవేరేది

గ్రానైట్ గనుల్లో భద్రతా వారోత్సవాల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైంది. డిసెంబరులో ఏర్పాటుకు ప్రాథమికంగా నిర్ణయించారు. గనుల భద్రతా విభాగం అధికారులు త్వరలో నిర్వహించనున్న సమావేశంలో తేదీలు ఖరారు చేయనున్నారు. బల్లికురవ, గురిజేపల్లి ప్రాంతాల్లోని క్వారీల వారు నిర్వహణ బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం. - న్యూస్‌టుడే, ఒంగోలు, చీమకుర్తి

చీమకుర్తి ప్రాంతంలోని గెలాక్సీ గ్రానైట్ గనులు

విభాగాల వారీగా...

ఉమ్మడి ప్రకాశం పరిధిలోని చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కనిగిరి బ్లాక్, బల్లికురవ స్టీల్‌గ్రే, గురిజేపల్లిలోని బ్లాక్ పెరల్ క్వారీలతో పాటు... ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని క్వారీలను ఓ క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని దాదాపు 106 క్వారీలను వివిధ విభాగాలుగా విభజించి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. కార్మికుల భద్రతకు సంబంధించి ముందుగా ట్రేడ్ పరీక్షలు నిర్వహిస్తారు. రామతీర్థంలోని వృత్తి శిక్షణ కేంద్రం ఇందుకు వేదిక కానుంది. ఇవి ముగిశాక విభాగాల వారీగా క్వారీల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపడతాయి.

పక్కాగా చేపడితేనే...

గతంలో ప్రతి బృందంలో స్థానికంగా ఉండే మొదటి శ్రేణి మేనేజర్లతో పాటు భద్రతా విభాగం నుంచి ఓ ఉప సంచాలకుడు ఉండే వారు. గత ఏడాది నిర్వహించిన ఉత్సవాల్లో మాత్రం మొదటి, చివరి రోజులకు మాత్రమే అధికారులు పరిమితం కావడం విమర్శలకు తావిచ్చింది. ఇటీవల కాలంలో క్వారీల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రాణనష్టమూ సంభవిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసారి పక్కాగా తనిఖీలు నిర్వహించడంతో పాటు... ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే భద్రతా వారోత్సవాల లక్ష్యం నెరవేరుతుంది.

ఒడా ఛైర్మన్, ఎమ్మెల్యేకు సన్మానం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ రియాజ్‌తో పాటు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను ఏపీ రాష్ట్ర విద్యుత్తు ఎంప్లాయీస్ యూనియన్-327 ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన నాయకులు కంది రవిశంకర్, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ మాకినేని హరిబాబు, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకటరావు, సంఘం నాయకులు బెల్లంకొండ సురేష్, బీవీఎల్ ప్రసాద్ పాల్గొన్నారు.

అనధికార కట్టడాల తొలగింపు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆగస్టు 31 తరువాత నగరంలో నిర్మించిన అనధికారిక నిర్మాణాలపై చర్యలు కొనసాగుతున్నాయి. అంతకంటే ముందు నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు వీలు కల్పిస్తూ జీవో విడుదల చేశారు. నగరంలో దాదాపు 25 అనధికారిక నిర్మాణాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మూడు రోజుల వ్యవధిలో వీటిలో 12 కట్టడాలను తొలగించారు. మంగమూరు రోడ్డు, వెంకటేశ్వరకాలనీ, రాజీవ్‌నగర్, గుంటూరు రోడ్డు, కర్నూలురోడ్డు, మారుతీనగర్, మిలటరీ కాలనీ ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లలో అనధికారికంగా అంతస్తులు నిర్మించారు. వాటిని తొలగించే పనులు కొనసాగుతున్నాయని ఏసీపీ జెడ్.సుధాకర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

క్రమబద్ధీకరణకు అవకాశం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పట్టణ పరిధిలో 1985 నుంచి ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు వరకు తగిన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. బీపీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన 120 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆయా భవనాలను జప్తు చేసి తొలగిస్తామన్నారు. అనధికార నిర్మాణాలపై వంద శాతం జరిమానాతో ఇంటి పన్ను విధించనున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల కారణంగా కొప్పోలు, దశరాజుపల్లె, గుత్తికొండవారిపాలెం, అల్లూరు, చింతల తదితర ప్రాంతాలకు... శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ టి.శ్రీకాంత్ తెలిపారు.
● చీమకుర్తి: 33 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు... చీమకుర్తి పట్టణం, కె.వి.పాలెం, ఏలూరివారిపాలెం, గోనుగుంట, మువ్వవారిపాలెం, గుడిపూడివారిపాలెం, జీఎల్‌పురం, రామచంద్రాపురం, పిడతలపూడి గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని డీఈ ఆర్.మోహన్‌రావు తెలిపారు.

రేపు యాదవ సంఘ వన సమారాధన

మద్దిపాడు, న్యూస్‌టుడే: యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. మల్లవరం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగే వేడుకకు సంఘం రాష్ట్ర నాయకులు బోడె రామచంద్ర యాదవ్ హాజరవుతారని... సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని గాలం ప్రభాకర్, నాగరాజు, వెల్లంపల్లి సర్పంచి అనిల్ కుమార్ తదితరులు కోరారు.

చిత్రం... సప్తవర్ణ సోయగం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా శ్రీహర్షిణి జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు సందడిగా సాగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రకృతి రమణీయత ప్రతిబింబించేలా ఆకట్టుకునే చిత్రాలు గీశారు. కె.సాహిత్య... ప్రథమ, జి.కీర్తన... ద్వితీయ, బి.మేఘన... తృతీయ స్థానాలు సాధించారు. అధ్యాపకుల చేతులమీదుగా వీరికి బహుమతులు అందజేశారు. విజేతలను ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి కవిత, డీన్ డి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ రమేష్ అభినందించారు. - న్యూస్‌టుడే, ఒంగోలు విద్య

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మెరుగైన వైద్యం కోసం సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలో 18 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.7,22,450 మంజూరైంది. సంబంధిత చెక్కులను ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. పేదల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, కూకట్ల శరత్‌బాబు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీలత, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ● ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వివిధ సమస్యలపై 20 మంది అర్జీలు అందజేశారు. సంబంధిత అధికారులకు వాటిని పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూపర్‌బజార్‌లో సహకార వారోత్సవాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని కో-ఆపరేటివ్ సూపర్‌బజార్‌లో సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. డీజీఎంఆర్ అధికారి డి.శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించి... సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎండీ సురేంద్రబాబు సహకార రంగం ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

తెల్ల అరుణకు పురస్కారం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నవ్యాంధ్ర రచయితల సంఘం గౌరవాధ్యక్షురాలు తెల్ల అరుణకు... గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ వారు జీవన సాఫల్య పురస్కారం ప్రకటించారు. ఈ నెల 23న మచిలీపట్నంలో నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారని నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి తెలిపారు.

పిల్లల వేడుక... ఆనంద వీచిక

అంగన్‌వాడీ చిన్నారులకు మిఠాయిలు అందజేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

విద్యాలయాల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. చిన్నారులు చాచాజీ వేషధారణలో ఆకట్టుకున్నారు. ● సోనియాగాంధీ కాలనీలోని అంగన్‌వాడీ చిన్నారులు పోలీసు కార్యాలయానికి వచ్చి సందడి చేశారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వారితో సరదాగా ముచ్చటించి మిఠాయిలు పంచిపెట్టారు. ● మైనంపాడు డైట్‌లో ఆయుర్వేద వైద్యురాలు ఎం.భ్రమరాంబ ఆధ్వర్యంలో ఛాత్రోపాధ్యాయులకు వైద్య శిబిరం నిర్వహించారు. ● బొమ్మరిల్లు కేంద్రంలో సుహారి ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్వహించిన వేడుకలో జనసేన నాయకుడు కంది రవిశంకర్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ ప్రసాద్ తదితరులు పాల్గొని కేకు కోశారు. పిల్లలకు భోజన వసతి కల్పించారు. ● చీమకుర్తి గాంధీనగర్ పాఠశాల విద్యార్థులకు గుండా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అట్టలు, నీళ్ల సీసాలు పంపిణీ చేశారు. - న్యూస్‌టుడే బృందం

ఆంధ్రా హైస్కూల్‌లో పిల్లల సందడి

బాలికా విద్యకు పట్టం

సామాజిక బాధ్యతగా బాలికా విద్యను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం... ఈతముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఇరవై మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. 'బేటీ బచావో... బేటీ పడావో' స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంస్థ హెచ్ఆర్ నళినీకాంత్, చీఫ్ మేనేజర్ రవికుమార్, వేదం రాజేష్‌బాబు, జానకిరామయ్య, ఎంఈవో-1 తులసి, ప్రధానోపాధ్యాయుడు చెంచు పున్నయ్య పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపట్నం

రమణీయం... శివపార్వతుల కల్యాణం

ఒంగోలు నగర క్షౌరశాలల సంఘం ఆధ్వర్యంలో యరజర్ల సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నాయీబ్రాహ్మణుల కార్తిక వన సమారాధన వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేక సహిత శివ పార్వతుల కల్యాణం కనులపండువగా సాగింది. అర్చకులు శాస్త్రోక్తంగా ఈ క్రతువు చేపట్టారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివ, నాయకులు ఉప్పుటూరి బాల గురుస్వామి, పిల్లుట్ల సుధాకర్, వి.వెంకటరామయ్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. - న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

అధికారులొస్తున్నారని హడావుడి

ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఈసారి మద్దులూరులో ఏర్పాటు చేశారు. కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వస్తున్న నేపథ్యంలో... సంతనూతలపాడు నుంచి చంద్రపాలెం, మద్దులూరు వెళ్లే దారిలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యర్థాలను జేసీబీతో శుక్రవారం హడావుడిగా తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. మామూలు రోజుల్లోనూ అన్ని ప్రాంతాల్లో ఇలా శుభ్రత పనులు చేపడితే బాగుంటుందని పలువురు స్థానికులు వ్యాఖ్యానించారు. - న్యూస్‌టుడే, సంతనూతలపాడు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: మద్దిపాడు: వెల్లంపల్లి కూడలిలో సాయంత్రం వేళ అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. - చిట్టిబోయిన అంజయ్య
✓: సిబ్బందిని పంపి సమస్య లేకుండా చూస్తాం. - వెంకట సూర్య, ఎస్సై
?: మద్దిపాడు: ఘడియాపూడి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - కవల సుబ్బారావు
✓: దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - సురేష్, పంచాయతీ కార్యదర్శి

బాగుపడిన కాలువలు

స్పందనకు వందనం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: అల్లూరులో కాలువలు పూడిపోయి దుర్వాసన వెలువడుతోంది. 'ఈనాడు - మేమున్నాం.. మీకు తోడుగా...'లో శుక్రవారం సమస్య ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి... కాలువలు బాగు చేయించారు.

వెలిగిన దీపాలు

కొత్తపట్నం: పాదర్తిలో వీధి దీపాలు వెలగని విషయం గురువారం ప్రచురితం కావడంతో... పంచాయతీ అధికారులు స్పందించి అవసరమైన చోట కొత్త దీపాలు వేసి సమస్య పరిష్కరించారు.

తహసీల్దారు నారాయణరెడ్డి నుంచి వివరాలు తెలుసుకుంటున్న గణాంకశాఖ అధికారులు

జల వనరులపై ఉన్నతాధికారుల ఆరా

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మండలంలో నీటి వనరులు, పీ-4 అమలు తీరును ప్రణాళికశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ టి.బసవరాజు పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయానికి శుక్రవారం వచ్చిన ఆయన... గ్రామాల వారీగా ఉన్న చెరువులు, బోర్లు, నీటి శాతం తదితర అంశాలపై ఆరా తీశారు. దస్త్రాలను పరిశీలించారు. తహసీల్దారు నారాయణరెడ్డితో మాట్లాడి పలు వివరాలు సేకరించారు. రాష్ట్ర ఉప గణాంక అధికారి రమేష్‌బాబు, జిల్లా అధికారులు కె.సుధాకర్‌రెడ్డి, జి.వి.ప్రసాద్; ఎస్వో వేణుగోపాల్‌రెడ్డి, ఏఎస్వోలు ఎ.శ్రీనివాసులు, టి.సుధాకరరావు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

సదస్సులో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఒంగోలు నగరం: ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకు నైపుణ్యమే కొలమానమని ఎస్డీబీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతికపై అవగాహన పెంచుకుని... అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో మానసిక ఆరోగ్య పరిరక్షణా ముఖ్యమని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరెడ్డి, మహిళా సాధికారత సంచాలకులు పి.ఇందిర, పి.కుసుమకుమారి, వై.సుష్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి గైర్హాజరుపై ఆగ్రహం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో రవికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమాచారం లేకుండా కార్యదర్శి శ్రీనివాసరావు విధులకు గైర్హాజరవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపీవో రవిబాబు పాల్గొన్నారు.

గార్లపాడులో దోమల నివారణ చర్యలు

మద్దిపాడు: గార్లపాడు పంచాయతీలో దోమల నివారణకు శుక్రవారం ఫాగింగ్ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచి దోమల సమస్య పెరిగింది. తగిన చర్యలు తీసుకోవాలని కొందరు స్థానికులు పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడంతో... సర్పంచి గంగిరెడ్డి, మద్దిపాడు పీహెచ్‌సీ సిబ్బంది సహకారంతో అన్ని వీధుల్లో ఫాగింగ్ చేపట్టారు. హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, దరియా, ఎంఎల్‌హెచ్‌పీ రోషిణి, ఆశాలు నాగలక్ష్మి, ఎలీసమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కండ్లగుంటలో జ్వరాల కలకలం!

స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: కండ్లగుంటలో విషజ్వరాలు ప్రబలాయని, డెంగీ కేసులు నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ రాజాబాబుకు ఫిర్యాదులు అందడంతో... ఆయన ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. వీధులు పరిశీలించి... తక్షణం సూపర్ శానిటేషన్, క్లోరినేషన్ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో డెంగీ కేసులు లేవని తెలిపారు. కాలువలు లేక సమస్య నెలకొన్న విషయాన్ని ఎస్సీ కాలనీ వాసులు తెలియజేయడంతో... నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వసతుల పరిశీలన

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ కాయకల్ప విభాగం జిల్లా అధికారి సుబ్బలక్ష్మి శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో అమలవుతున్న కాయకల్ప కార్యక్రమాలను పరిశీలించారు. సేవలపై ఆరా తీసి... రోగులు నిరీక్షించే గది, ప్రసవాల గదిలో వసతులు పరిశీలించి పలు సూచనలు చేశారు. 104 జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్యులు అన్వేష్, జగదీష్, సీహెచ్‌వో లలితమ్మ, శాంతకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, నాగరాజు, ఫార్మాసిస్ట్ శాంతిశ్రీ పాల్గొన్నారు.

మడనూరులో ఉచిత వైద్య సేవలు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: క్షయవ్యాధి సమూల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని డాక్టర్ నవ్యారెడ్డి తెలిపారు. కొత్తపట్నం పీహెచ్‌సీ, స్వచ్ఛంద సంస్థ సహకారంతో మడనూరులోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలంగా దగ్గు, నెమ్ముతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేసి... ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. ఎంపీహెచ్ఎస్ నాగేశ్వరరావు, అజితకుమారి, అంకయ్య, విజయశాంతి పాల్గొన్నారు.



(c) eenadu

నిస్వార్థం.. వంతెన భద్రం

70 ఏళ్ల కిందట పెన్నానదిపై నిర్మించిన వంతెన

రూ.కోట్లు ఖర్చుచేసి.. వంతెనలు నిర్మిస్తే పట్టుమని పదికాలాల పాటు కూడా సేవలు అందించని పరిస్థితి నేడు నెలకొంది. రూ.34 లక్షలతో 70 ఏళ్ల కిందట నిబద్ధత.. నిస్వార్థంతో నాణ్యతగా పనులు చేయడంతో నేటికీ చెక్కుచెదరకుండా సేవలందిస్తోంది.. పెన్నానదిపై నిర్మించిన వంతెన. నగరంలోని రంగనాయకులపేట- సాలుచింతల మధ్య పెన్నాపై వారధి ఉండేది. వర్షాలు వస్తున్నాయంటే భయం భయంగా రాకపోకలు సాగించేవారు. వరద వస్తే రాకపోకలు బంద్ అయ్యేవి. స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్లకు పెన్నానదిపై నెల్లూరు- వెంకటేశ్వరపురం మధ్య బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందాయి. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో హైవేస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 1950 ఫిబ్రవరిలో అప్పటి మంత్రులు ఎం.భక్తవత్సలం, గోపాల్‌రెడ్డి బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చీఫ్ ఇంజినీర్ తిరుమలయ్యంగార్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు. 2,505 అడుగుల పొడవు, 22 అడుగుల వెడల్పు.. రెండు వైపులా 5అడుగుల ఫుట్‌పాత్, 33 పిల్లర్లతో నిర్మాణ పనులు జరిగాయి. 1955 జనవరి 10న అప్పటి ఆంధ్రరాష్ట్ర గవర్నర్ త్రివేది ప్రారంభించారు. నాటి నుంచి రవాణా సేవలు అందిస్తోంది. పదేళ్ల కిందట దీనికి తూర్పు వైపు కిసాన్ నగర్, జనార్దన్‌రెడ్డి కాలనీలకు సమీపంలో కొత్త వంతెన నిర్మించారు. ప్రస్తుతం పాత వంతెన పక్కనే రూ.100 కోట్లతో మరో బ్రిడ్జి నిర్మిస్తున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

ఛార్జింగ్ స్టేషన్లతో రయ్.. రయ్

కావలి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పెద్ద ఛార్జింగ్‌స్టేషన్

జిల్లాలో(అధికారుల అంచనా)
- కార్లు : 680
- ద్విచక్ర వాహనాలు : 7,300
- బస్సులు : 12 (అలిపిరి డిపోవి)
- గూడ్స్ ఆటోలు : 47
- ప్రయాణికుల ఆటోలు : 64
- ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు: 6

ఈనాడు, నెల్లూరు

జిల్లాలో విద్యుత్తు వాహనాల(ఈవీ)కు ఛార్జింగ్ స్టేషన్ల(సీఎస్) కొరత తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో ఈవీల కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతున్నందున ఛార్జింగ్ స్టేషన్లు పెరగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం జిల్లాలో అన్ని రకాల పబ్లిక్, ప్రైవేటు స్టేషన్లు కలిపి 25 ఉన్నట్లు విద్యుత్తు శాఖ లెక్కలు చెబుతున్నాయి. అందులో ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలు ఆరే ఉన్నాయి.

20 కి.మీ.లకు ఒకటి వంతున

ప్రధాన, జాతీయ రహదారులపై ప్రతి 20 కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. వీటి ఏర్పాటు, నిర్వహణకు కీలకమైన విద్యుత్తు సరఫరా పనులన్నీ విద్యుత్తుశాఖ మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో జాతీయ రహదారిపై ఈవీ వాహనాల స్టేషన్ల సమీపంలో.. పెట్రోల్ బంకులు, హోటళ్లు, రిఫ్రెష్‌మెంట్ సెంటర్ల వద్ద స్థలాలు పరిశీలిస్తున్నారు.

స్థలాల గుర్తింపునకు సర్వే

పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద రాయితీలు ఇస్తోంది. ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు మౌలిక వసతుల వ్యయంలో 80శాతం చెల్లిస్తోంది. పట్టణాలు, నగరాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లు, డిపోల పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల్లో స్టేషన్ల ఏర్పాటుకు

రాయితీలు ఇలా...

సామర్థ్యం (కిలోవాట్లలో)	రాయితీ (రూ.లక్షల్లో)
50	6.04
100లోపు	14.80
150లోపు	19
150 అంతకు మించితే	24

పీఎం ఈ-డ్రైవ్ పథకం అమలుకు చర్యలు

స్థలాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు 25 ప్రాంతాల్లో ప్రాథమికంగా గుర్తించారు. రహదారులు, జాతీయ రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో కేంద్రాల ఏర్పాటుకు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తమకు స్థలం ఉన్నా లేదా ఇతరుల స్థలాన్ని లీజుకు తీసుకున్నా.. అక్కడ అనుమతిస్తారు.

సద్వినియోగం చేసుకుంటే ప్రయోజనాలు

దీనిపై విద్యుత్తుశాఖ ఎస్ఈ కె.రాఘవేంద్రం మాట్లాడుతూ.. జిల్లాలో ఛార్జింగ్‌స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలను గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి సర్వే చేస్తున్నామన్నారు. సొంత లేదా లీజు స్థలాల్లో ఏర్పాటు చేసుకునేవారికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అతివకు ఆర్థిక భరోసా

జిల్లాలో 315 కామన్ సర్వీసు సెంటర్లు

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

అతివలు ఆర్థికంగా రాణిస్తే.. ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. వారి ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కామన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చింది. వీటిని పొదుపు సంఘాల సభ్యులే నిర్వహించనున్నారు. జిల్లాలో డిజి-లక్ష్మి (నిర్వాహకులు)లను గుర్తించి కేటాయింపులు పూర్తి చేశారు.

నగరంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీసు సెంటరు

ప్రయోగాత్మకంగా ప్రారంభం

ధ్రువపత్రాలు పొందడం, ఆన్‌లైన్ సేవలు, వివిధ రకాల రిజిస్ట్రేషన్లకు ఇప్పటి వరకు మీ సేవా కేంద్రాలను ఆశ్రయించే వాళ్లు. కొన్ని సెంటర్లలో ఆలస్యం అయ్యేది. ప్రైవేటు కేంద్రాలు కావడంతో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, మహిళలకు ఆదాయం నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని కామన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నెల్లూరు నగరంలోని దర్గామిట్ట క్రాంతినగర్‌లో ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. వీటి ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణం అందిస్తున్నారు. కియోస్క్ వచ్చే సేవలు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. నగరంతో పాటు పట్టణాల్లో 315 సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు.



శిక్షణ ఇస్తున్నాం

కామన్ సర్వీసు సెంటర్లలో 250 సేవలు వరకు అందించనున్నారు. డిజి-లక్ష్మిలకు శిక్షణ కూడా ఇస్తున్నాం. నెలకు రూ. 30వేల వరకు సంపాదించే అవకాశం ఉంది. – లీలారాణి, మెప్మా పీడీ

సింహపురి.. ఆహ్లాదసిరి

నెల్లూరు నగరం ప్రధాన రోడ్లలో డివైడర్లతో పాటు కూడళ్లను సుందరీకరించారు. విగ్రహాల చుట్టూ ఐలాండ్లు ఏర్పాటు చేసి పచ్చదనం, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేశారు. రంగురంగుల విద్యుద్దీపాల ఏర్పాటుతో సాయంత్రం వేళల్లో కనువిందు చేస్తున్నాయి. హరనాథపురం సెంటరులో సింహం ఆకారం ఆకట్టుకుంటోంది.
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

బిల్లులకే ఇళ్లు.. గుత్తేదారుకే చెల్లు

వైకాపా ప్రభుత్వంలో వెంకటాచలం మండలం కసుమూరులో కొండపైన జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేసి సుమారు వంద మందికి ప్లాట్లు కేటాయించారు. అక్కడకు వెళ్లేందుకు వసతి లేకపోయినా.. రూ. లక్షలు వెచ్చించి రోడ్డు, విద్యుత్తు, తాగునీటి వసతి కల్పించారు. బిల్లుల కోసమే అన్నట్లు పనులు చేశారు. ఇళ్ల నిర్మించుకునేందుకు చాలామంది విముఖత చూపారు. అయినా గుత్తేదారులతో నిర్మాణ పనులు చేపట్టి 50 ఇళ్లకు పిల్లర్లు వేసి వదిలేశారు. ప్రస్తుతం కమ్మీలు తుప్పుపట్టి పోయాయి.
–న్యూస్‌టుడే, వెంకటాచలం

పుస్తక నేస్తం.. ఇల్లే గ్రంథాలయం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)


సేకరించిన పుస్తకాలతో రమణయ్య

సాధారణంగా ఇళ్లలోకి ప్రవేశించగానే.. అలంకరణతో కూడిన వస్తువులు, వివిధ రకాల బొమ్మలు దర్శనమిస్తుంటాయి. లేకుంటే దేవుడి బొమ్మలు ఉంటాయి. అందుకు భిన్నంగా ఇంటినే గ్రంథాలయంగా చేసుకున్నారు. ఆయన రచించిన పుస్తకాలే కాదు.. విజ్ఞానం, సాహిత్యం, మహనీయుల చరిత్ర, పురాణ గాథలతో కూడినవి దాదాపు 15వేల వరకు గ్రంథాలు ఉన్నాయి. సాధారణ వ్యక్తి తయారు చేసిన గ్రంథాలయం చూడాలనుకుంటున్నారా.. అయితే నగరంలోని మూలాపేటకు వెళ్లాల్సిందే.

- తుమ్మతాటి రమణయ్య... నెల్లూరు నగరం మూలాపేటలోని నీలగిరి సంఘంలో బాపూజీ పాఠశాల ప్రాంగణంలో నివసిస్తున్నారు. బీఎస్సీలో పట్టభద్రుడైన ఆయన 1967 నుంచి పుస్తకాలు సేకరిస్తున్నారు. ఆయన భార్య ఉపాధ్యాయురాలు, కుమారుల్లో ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజినీరు, మరొకరు వైద్యులు. కోడళ్లు వైద్యవృత్తిలోనే ఉన్నారు. చదువుకునే రోజుల్లో ఎస్ఎఫ్ఐలో.. ఆ తరువాత సీపీఎంలో పనిచేశారు. అక్షరాస్యత, సారాయి ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారు. మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు.

నాడు- నేడు పేరుతో రచన

పుస్తకాల సేకరణే కాదు.. 1992కి ముందు నుంచే ఈయన రచనలు ప్రారంభించారు. మండల పరిషత్ అధ్యక్షునిగా ఎలా ఉండాలి, ఏం చేయాలనే కోణంలో నాడు- నేడు అనే పేరుతో అప్పట్లోనే పుస్తకాన్ని, 1989లో గుర్రం జాషువా జయంతి సంబరాలు నిర్వహించి మహనీయుల ఉపన్యాసాలు, జాషువా జీవితంపై పుస్తకాన్ని రచించారు. విద్యా క్యాలండర్ పేరుతో ఆనాటి కష్టాలు, అప్పటి ప్రైవేట్ హాస్టళ్లలో పురుగుల అన్నం తింటూ పడుతున్న కష్టాలపై ఆయన రాసిన పుస్తకం రాష్ట్ర సంక్షేమ కమిషనర్‌ను విచారణకు వచ్చేలా చేసింది.

బీరువాల కొద్దీ పుస్తకాలు..

రమణయ్య తన నివాసంలో అతిపెద్ద గదిని గ్రంథాలయంగా మార్చి అందులో రూ.1.5లక్షలకు పైగా విలువజేసే పుస్తకాలు ఉంచారు. అన్ని మతాల గ్రంథాలు, తెలుగు సాహిత్యం, మహనీయుల జీవితగాథలు, కథల పుస్తకాలు, నవలలు, శాస్త్రీయ రచనలు, లెనిన్ కమ్యూనిస్టు భావజాల పుస్తకాలు, అంబేడ్కర్ రచనలు, చలం పుస్తకాలు ఇలా దాదాపు 15వేలకు పైగా పుస్తకాలు ఆయన ఇంట్లో ఉన్నాయి.

అందుబాటులోకి ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరవ్యాప్తంగా ఉన్న ఏడు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ట్రాఫిక్ పోలీసులు, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి అథారిటీ అధికారులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో రూ.1.50 కోట్లతో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని, కంట్రోల్ ప్యానెల్ వ్యవస్థను అనుసంధానించే కార్యక్రమం మరో రెండు రోజుల్లో పూర్తవుతుందన్నారు. నెల్లూరు ట్రాఫిక్ పోలీసుల కంట్రోల్‌తో పాటు నగరపాలకసంస్థ కమాండ్ కంట్రోల్‌సెంటరు ద్వారా కూడా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ ఎం.రామకృష్ణ, ఆర్అండ్‌బీ ఈఈ మహబూబ్, జాతీయ రహదారి అథారిటీ ఏఈ సుమన్ పాల్గొన్నారు.

చెరువే కదా.. చెరబడదాం!

న్యూస్‌టుడే, కావలి

జిల్లాలో చెరువులన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి. కొన్నిచోట్ల లోతట్టు... మరికొన్ని చెరువుల చుట్టూ ఉండే పోరంబోకు భూముల్ని స్వాధీనం చేసుకున్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా చెరువుల పటిష్ఠత ఆందోళనకరంగా మారేందుకు ఆక్రమణలు ఒక కారణంగా ఉంటున్నాయి. ఇటీవల భారీవర్షాల సమయంలో కావలి పెద్ద చెరువు అలుగు ధ్వంసం చేసి అదనపు జలాలు వెలుపలకు పంపారు. ఇదే చెరువులో సుమారుగా 20 ఎకరాల భూమిని సిరిపురం గ్రామం వద్ద ఓ నాయకుడు ఆక్రమించి జామాయిల్ సాగు చేశారు. ఆక్రమణలతోపాటు నిర్వహణ పనులు సకాలంలో చేపట్టకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి ఆయకట్టు రైతులకు సాగునీటి కొరత తలెత్తుతోంది.

> కావలి మండలం గౌరవరం గ్రామ చెరువుకట్టను ఆనుకుని ఉన్న భూమిని ఆక్రమించేందుకు నెల రోజుల క్రితం మట్టితో నింపారు. సుమారు 30సెంట్ల స్థలంలో ఇలా చేశారు. జాతీయ రహదారి వెంబడి ఉండటంతో జాగాకు డిమాండ్ ఉంది. దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. చెరువుకట్ట చుట్టూ ఉండే పోరంబోకు భూమిని ఆక్రమించడాన్ని ఆయకట్టు రైతులు వ్యతిరేకిస్తున్నారు.

భారీగా నిర్మాణాలు

కావలి పట్టణంలోని మండాటి, పాపిరెడ్డి చెరువుల్ని ఆక్రమించి భారీగా నిర్మాణాలు చేస్తున్నారు. మండాటి చెరువుకట్ట ధ్వంసమయ్యేలా భారీ భవనాలు వెలుస్తున్నాయి. పాపిరెడ్డి చెరువుకట్టను ఎప్పుడో మాయం చేశారు. ప్రతి చెరువులోనూ 20 నుంచి 30శాతం వరకు ఆక్రమణలు ఉన్నాయని సాక్షాత్తు జలవనరులశాఖ అధికారులే చెప్పడం గమనార్హం. రెవెన్యూ, జలవనరులశాఖల సమన్వయంతోనే చెరువుల కబ్జాకు అడ్డుకట్ట పడే అవకాశాలున్నాయి.

కావలి డివిజన్ పరిధిలో ..
- చెరువులు: 281
- రిజిస్టర్డ్ ఆయకట్టు: 24,839 ఎకరాలు
- మొత్తం ఆయకట్టు: 41,726 ఎకరాలు
- భూముల కబ్జా : సుమారు 5వేల ఎకరాలు

చెరువు వెంట చదును చేసిన స్థలం

ఆక్రమణలు గుర్తించాం

కావలి మండలం గౌరవరం చెరువుకట్టకు జాతీయ రహదారికి మధ్య అయిదుమీటర్ల వరకు పోరంబోకు భూమి ఆక్రమణకు యత్నం జరిగినట్లు గుర్తించాం. ఎక్కడా ఆక్రమణలు జరగకుండా చూస్తాం. చెరువుల సంరక్షణకు కృషి చేస్తాం. – పి.శ్రావణ్‌కుమార్, తహసీల్దార్, కావలి

భవనాల క్రమబద్ధీకరణకు అభయం.. బీపీఎస్

అర్హతలుంటే దరఖాస్తుకు అవకాశం

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. దాదాపు ఆరేళ్ల అనంతరం బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) పథకానికి శ్రీకారం చుట్టింది. అంతే కాదు దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మళ్లించనుంది.

జీవో జారీ

ఇంటి ప్లాన్ లేని.. ఉన్నా నిబంధనలు పాటించని నిర్మాణాలు జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు ఆత్మకూరు, కందుకూరు, కావలి మున్సిపాలిటీల్లో భారీగానే ఉన్నాయి. ఇలాంటి అనధికార కట్టడాలన్నీ బీపీఎస్ పరిధిలోకి వస్తాయంటూ బుధవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చింది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ లోపు పూర్తైన వాటికే ఇది వర్తిస్తుంది. వచ్చే ఏడాది మార్చి 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆయా స్థలాల ధరల ఆధారంగా రుసుం చెల్లించాలి. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన ఇళ్లకు రుసుంలో 25శాతం.. మురికివాడల్లోని వాటికి 50 శాతం రాయితీ కల్పించింది. ప్రభుత్వ భూములు, వాగులు, చెరువులు, కుంటలు, పార్కులు ఆక్రమించి నిర్మించిన కట్టడాలకు పథకం వర్తించదు.

ఇలా చేయాలి..

ప్రత్యేకంగా www.bps.ap.gov.in అనే వెబ్‌సైట్‌ను రూపొందించారు. భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫొటోలు, నిర్మాణ ప్లాన్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. లైసెన్సు కలిగిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) ద్వారా ప్రాసెస్ చేయించాలి.

సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వం తెచ్చిన బీపీఎస్ పథకాన్ని అర్హత గల వారు వినియోగించుకోవాలి. 120 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. సందేహాలుంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించవచ్చు. – సునీల్, పట్టణ ప్రణాళికాధికారి

మలి వయసు.. క్రీడా యశస్సు

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

పల్లెటూరుకు చెందిన ఆమె ఏడో తరగతి వరకు చదివినా.. ప్రతిభ మాత్రం ఎల్లలు దాటింది. అథ్లెటిక్స్‌లో దేశానికి పేరు తెచ్చిపెట్టారు.. ఎవరామె.. ఏమా ప్రతిభ తెలుసుకోవాలనుకుంటున్నారా.. అయితే కథనం చదవండి.

- నెల్లూరు వేదాయపాలెంనకు చెందిన పాశం కోటేశ్వరమ్మది ఉలవపాడు మండలం కరేడు. ఏడో తరగతి వరకు చదువుకున్నారు.. భర్త ఆటో డ్రైవరు. ఆమె ఇంట్లోనే ఉండేవారు. తోటి మహిళల సూచనలతో అథ్లెటిక్స్‌పై దృష్టి సారించారు. భర్త ప్యాంటు.. కుమారుడి చొక్కా ధరించి పరుగులో సాధన చేశారు. చిన్న చిన్న పరుగు పందేల్లో విజయం సాధిస్తూ ఏకంగా అంతర్జాతీయస్థాయికి చేరుకున్నారు. 2007 నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు.

నిత్య సాధనే విజయ రహస్యం

నిత్యం క్రీడా సాధన చేయడమే ఆమె విజయానికి కారణం. కఠోర సాధనతో ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తున్నారు. ఇప్పటి వరకు 19 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు లెక్కేలేదు. గతేడాది మలేసియాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశం తరఫున పాల్గొని పతకాలు సొంతం చేసుకున్నారు. తాజాగా జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి డిసెంబరు 13, 14 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (నవంబరు 15, శనివారం) రేపు (నవంబరు 16, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

నిర్వహణ లేక రోడ్డు దారుణం

మర్రిపాడు మండలంలోని పొంగూరు కండ్రిగ-భీమవరం గ్రామాల మధ్య రెండేళ్ల కిందట రూ.24 లక్షల వ్యయంతో 3 కిలో మీటర్లు నిర్మించిన రోడ్డు అధ్వాన్నస్థితికి చేరింది. నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో ఏడాదికే రోడ్డు ధ్వంసమైంది. అయిదేళ్లు గుత్తేదారు మరమ్మతులు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మర్రిపాడు

నీడలేని ఆపద్బాంధవి

మండలంలోని 108 వాహనానికి నీడ కరవైంది. వాహనాన్ని ఉంచడానికి సరైన షెడ్డు లేక సిబ్బంది అవస్థలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక వసతిగృహం బయట ఉంచుతున్నారు. వానకు తడుస్తూ... ఎండకు ఎండుతూ తరచూ మరమ్మతులకు గురవుతోంది. ప్రస్తుతం మండలానికి నూతన వాహనం మంజూరైంది. ఈ విషయమై 108 జిల్లా మేనేజరు పవన్‌కుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, దుత్తలూరు

ర.భ ఉద్యోగుల నిరసన విరమణ

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: ర.భ శాఖ ఉద్యోగులు చేపట్టిన నిరసన శుక్రవారం విరమించారు. ఉన్నతాధికారులు ఇచ్చిన హామీతో విరమించినట్లు జేఏసీ నాయకుడు శరత్‌బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎస్‌ఈని సత్కరించారు. కార్యక్రమంలో ర.భ ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్.రత్నం, ఎం.డి.షబ్బీర్, ఎం.రాము, కె.రాజశేఖర్, ఎం.డి.ఖయ్యూం పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న జేసీ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు

విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాల బాట పట్టాలి: జేసీ

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: గ్రంథాలయాలను విద్యార్థి దశ నుంచే ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేట గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలకు చేరువైతే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కుమార్‌రాజా తదితరులు మాట్లాడారు. గ్రంథాలయ ప్రాధాన్యంపై ప్రతిజ్ఞ చేశారు.

అసంపూర్తి భవనం పరిశీలన.. అసంపూర్తిగా ఉన్న జిల్లా గ్రంథాలయం భవనాన్ని జేసీ పరిశీలించారు. సెస్ బకాయిలు వసూలు చేసి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి భవన నిర్మాణానికి సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో క్రెడాయ్ ఛైర్మన్ రామకృష్ణ, కవి పెరుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాలువలు అధ్వానం
అన్నదాతల కలవరం

అధికారుల నిర్లక్ష్యం.. పనుల్లో జాప్యంతో శ్రీకొలను బ్రాంచి కాలువ పటిష్ఠతకు అడుగులు పడటం లేదు. నిర్వహణ లోనూ అదే వైఖరి ప్రదర్శిస్తుండటంతో భారీ వర్షాల సమయంలో పరిస్థితి దయనీయంగా ఉంటోంది. ప్రస్తుతం రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. నీరు విడుదల చేస్తామని ఉన్నతాధికారులు ప్రకటించారు. ఆ నేపథ్యంలో కాలువ దుస్థితి.. మరమ్మతుల పనులు అన్నదాతలను కలవర పెడుతోంది.

– న్యూస్‌టుడే, కలిగిరి

కమ్మవారిపాలెం పరిధిలో కాలువకు పడిన గండి

సోమశిల ప్రాజెక్టు జీకేవీ ఉత్తర కాలువకు అనుసంధానం.. శ్రీకొలను కాలువ 21.5 కి.మీ పొడవున ఉంది. కలిగిరి, ఏ.ఎస్.పేట, దగదర్తి, సంగం మండలాల్లోని సుమారు 20 చెరువులకు నీరు అందుతుంది. ప్రత్యక్షంగా సుమారు 27వేల ఎకరాలు.. పరోక్షంగా మరో 5 వేల ఎకరాల్లో రైతులు వరి సాగుచేస్తుంటారు. అయితే కాలువ పటిష్ఠత సక్రమంగా లేదు. భారీ వర్షాల సమయంలో కట్టలు తెగిపోవడం, గండ్లు పడటం జరుగుతోంది. ప్రస్తుతం సోమశిల నుంచి వచ్చే నీరు చివరి దాకా వెళ్లే పరిస్థితి కనబడటం లేదు.

గేటు తీయకే గండ్లు.. కాలువ నుంచి గుంపర్లపాడు, జమ్మవరం, కాకర్లపాడు తదితర ప్రాంతాలకు నీరు వెళ్లాలి. దంతులపాలెం వద్ద ఉన్న గేటు ద్వారా ఆ కాలువలకు అక్కడి నుంచి చెరువులకు తరలిస్తారు. వర్షాల సమయంలో అధిక ప్రవాహం రావడం, ఆ గేటు మూసి ఉండటంతో కట్టలు పొర్లి దెబ్బతింటున్నాయని రైతులు చెబుతున్నారు. కమ్మవారిపాలెం, వెలగపాడు, కావలిముస్తాపురం తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు నామమాత్రంగా పనులు చేస్తుండటంతో సమస్య పునరావృతం అవుతోంది. నిబంధనల మేరకు కట్టలు దృఢంగా ఏర్పాటు చేయాలని కర్షకులు కోరుతున్నారు.

గండ్లు పడేందుకు ఈ గేటూ ఓ కారణమే

త్వరితగతిన పూర్తి చేస్తాం

కృష్ణయ్య, ఏఈ, శ్రీకొలను బ్రాంచి కాలువ.. కాలువ నిర్మాణంలో కొన్ని చోట్ల వాగుల ప్రవాహం అధికంగా ఉంది. ఎత్తుపల్లాల కారణంగా పలుచోట్ల భూమిని తవ్వకుండానే పైనే కాలువ కట్ట నిర్మితమైంది. అక్కడ ప్రవాహ ఉద్ధృతికి తెగిపోతున్నాయి. గండ్లు పూడ్చివేతకు యంత్రాలు వచ్చాయి. పనులు శుక్రవారం ప్రారంభించాం. త్వరితగతిన పూర్తి చేస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా నీరు అందిస్తాం

విద్య జీవితానికి బలమైన పునాది

నెల్లూరు(కలెక్టరేట్) : విద్య జీవితానికి బలమైన పునాది అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి తెలిపారు. శుక్రవారం బీవీనగర్‌లో డీఆర్‌డీఏ, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లావా కేంద్రాన్ని సందర్శించారు. టీవీఎస్ కంపెనీ ద్వారా నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూ దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించాలని తెలిపారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేడీఎం పి. హైమావతి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

శీతల గిడ్డంగులకు ప్రభుత్వ సహకారం

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా యాజమాన్య పథకంలో భాగంగా రైపనింగ్ ఛాంబర్, శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రోత్సాహం అందిస్తుందని జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. పండ్లు, కూరగాయలు, పూలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచుకునేందుకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. టన్ను రైపనింగ్ ఛాంబర్ నిర్మాణానికి రూ.లక్ష ఖర్చు అవుతుందని, 35 శాతం రాయితీ పొందవచ్చన్నారు. గరిష్టంగా 70 టన్నుల వరకు పరిమితి ఉందని చెప్పారు. శీతల గిడ్డంగి నిర్మాణానికి రూ.12.50 లక్షల ఖర్చు అవుతుందని, అందులో రూ.5 లక్షల వరకు రాయితీ పొందవచ్చన్నారు.

బిట్రగుంట రైల్వే ప్రగతికి సహకరించండి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట రైల్వే ప్రగతికి సహకరించాలని స్థానిక మజ్దూర్ యూనియన్ నాయకులు ఆలిండియా రైల్వే ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రాను కోరారు. శుక్రవారం విజయవాడ వచ్చిన ఆయన్ను దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావుతో కలిసి వినతిపత్రం అందించారు. బిట్రగుంటలో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ ఇప్పించేలా చూడాలని కోరగా రైల్వే మంత్రితో చర్చిస్తామని తెలిపినట్లు యూనియన్ నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, మైఖేల్ వెల్లడించారు.

శివగోపాల్‌మిశ్రాకు వినతిపత్రం అందిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని ఎంపీ కృష్ణయ్య వినతి

బిట్రగుంట, న్యూస్‌టుడే: కావలి రైల్వేస్టేషన్‌లో 20629/30 శబరి ఎక్స్‌ప్రెస్, 07107/08 కొల్లం స్పెషల్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని కోరుతూ ఇటీవల ఎంపీ ఆర్.కృష్ణయ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులకు లేఖ రాశారు. ఆయన అభ్యర్థన మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని శుక్రవారం విజయవాడ రైల్వే డివిజనల్ అధికారులకు జోనల్ అధికారులు లేఖ పంపినట్లు సమాచారం.

అనారోగ్య కారణాలతో ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఉదంతమిది. ఈఘటన శుక్రవారం వెంకటేశ్వరపురం రైలు బ్రిడ్జిపై చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు స్థానికంగా శివాలయం వీధిలో నివాసం ఉంటున్న మాలకొండయ్య(50)గా గుర్తించారు. అనారోగ్య సమస్యల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. రైల్వే ఎస్సై హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనరల్ నోటీసు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ముప్పిరాల సుబ్రహ్మణ్యంగారి భార్య మంగమ్మగారు, రిజిస్టరు విక్రయ పత్రము నెం. 362/1959 తేది: 27.02.1959 ద్వారా కొనుగోలు చేసినారని, ముప్పిరాల మంగమ్మగారు తేది: 23.09.2012న చనిపోయినారని, సదరు మంగమ్మగారి తదనంతరము, సదరు ఆస్తి మంగమ్మగారి భర్తగారైన ముప్పిరాల సుబ్రహ్మణ్యం గారికి, మంగమ్మగారి కుమారుడైన ముప్పిరాల వెంకటరామసుబ్రహ్మణ్యం గారికి, కుమార్తె అయిన ముప్పిరాల సుబ్బురాజ్యలక్ష్మి గారికి సంక్రమించినదని, తదుపరి ముప్పిరాల సుబ్రహ్మణ్యంగారు వ్రాసిన ఆఖరి వీలునామా నెం. 543/2019 తేది: 28.12.2019 ద్వారా, సదరు సుబ్రహ్మణ్యంగారి తదనంతరము, ఆయన భాగదామాషా ఆస్తి, ఆయన కుమారుడైన ముప్పిరాల వెంకటరామసుబ్రహ్మణ్యం గారికి, కుమార్తె అయిన ముప్పిరాల సుబ్బురాజ్యలక్ష్మి గార్లకు సంక్రమించినదని, ప్రస్తుతం సదరు వెంకట రామసుబ్రహ్మణ్యం, సుబ్బురాజ్యలక్ష్మి గారు పూర్తి హక్కులతో సదరు ఆస్తిని అనుభవించుకొనుచున్నారని, ఈ క్రింద తెలుపబడిన నా కక్షిదారునికి అమ్మచూపినారు. సదరు ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు, క్లెయిములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల నా కక్షిదారునికి వ్రాతమూలకముగా తెలుపుకొనవలసినది. లేనిచో ఎలాంటి క్లెయిమ్‌లు లేవని భావించి నా కక్షిదారుడు ఈ క్రింది ఆస్తిని కొనుగోలు చేయగలరు.

ఆస్తి షెడ్యూలు

SPSR నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, నారావారి సెంటర్ వీధి, బాలాజీనగర్, నెల్లూరు బిట్-2, సర్వే నెం. 533, ప్లాటు నెం. 39, డోరు నెం. 27-3-328 (పూర్వపు డోరు నెం. 27-1-117) అసెస్‌మెంట్ నెం. 1031057376లో, 42 అంకణములు లేక 336 చదరపు గజములు స్థలము, ఇందులోని కట్టుబడిగల ఇంటికి హద్దులు. **తూర్పు:** రోడ్డు, **దక్షిణము:** ప్లాటు నెం. 40, **పడమర:** రోడ్డు, **ఉత్తరము:** ప్లాటు నెం. 38.

కొండూరు శేషారెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్: 94402 77290

నా కక్షిదారుని అడ్రస్సు
కె.రామ్‌కుమార్, డోర్ నెం. 4-8-382,
చివుకులవారి వీధి, ఎఫ్.సి.ఐ. కాలనీ,
రామచంద్రాపురం, నెల్లూరు-524002.

మందుబాబులకు న్యాయస్థానం జరిమానా

నెల్లూరు (నేర విభాగం) : మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి న్యాయస్థానం జరిమానా విధించింది. సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎనిమిది మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసి ఒకటో అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ ముందు శుక్రవారం హాజరుపరిచారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 11,985
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 95,880
వెండి గ్రాము :	రూ. 170.50

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	136
లేయర్	120
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

45 రోజులు ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి మూసివేత

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేస్తున్నందున 45 రోజుల పాటు ఈమార్గంలో రాకపోకలు నిలిపేస్తున్నట్లు కమిషనర్ వైవో నందన్ వెల్లడించారు. ఈనెల 16వ తేదీన ఈ పనులు ప్రారంభిస్తామన్నారు. శుక్రవారం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నగరపాలకసంస్థ ఇంజినీరింగ్ విభాగం, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి అథారిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ రూ.40 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించినట్లు పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు నుంచి వచ్చే వారు నూతన పెన్నా వారధిపై నుంచి లేదా శెట్టిగుంట రోడ్డు రైల్వే లైను ప్రాంతం నుంచి నగరంలోకి ప్రవేశించాలన్నారు. నవాబుపేట, బాలాజీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు విజయమహల్ గేటు లేదా రామలింగాపురం అండర్ బ్రిడ్జి మార్గాల్లో నగరంలోకి రావాలన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించాలని సూచించారు.

పప్పు ఉంది.. బీరకాయ ఏదీ!

కందుకూరు (గ్రామీణం, గుడ్లూరు, కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు తనిఖీ చేశారు. గుడ్లూరులోని ఎస్టీ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు ఏ వంట చేశారు అని సిబ్బందిని అడగగా.. బీరకాయ పప్పు అని తెలిపారు. రుచి చూసినా.. ఆయన ఇందులో బీరకాయ ముక్కలు ఏవంటూ ప్రశ్నించారు. వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మాచవరం ఉన్నత పాఠశాలలోని వంటశాలలో కాలం చెల్లిన రాగిపిండి ప్యాకెట్లు గుర్తించారు. వాటితో జావ చేసి విద్యార్థులకు ఇస్తే ఫుడ్‌పాయిజన్ కదా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవన్నారు. అనంతరం కందుకూరు పట్టణంలోని బాలుర, బాలికోన్నత పాఠశాలలను సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట డీఎస్వో బి.లీలారాణి, డీఎం అర్జున్‌రావు, సమన్వయాధికారి సైమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషన్ సభ్యుడు కాంతారావు

నాణ్యత లేని బియ్యంతో భోజనం?

వరికుంటపాడు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత లేని బియ్యంతో భోజనం పెడుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో ఎంఈవో రమణయ్య శుక్రవారం పాఠశాలను పరిశీలించారు. నిర్వాహకులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నామని పురుగులు పట్టిన బియ్యంతో వండలేదని కావాలనే ఎవరో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారన్నారు. గతంలో బియ్యానికి పురుగులు పట్టగా వాటిని పక్కన పెట్టామే తప్ప వినియోగించలేదన్నారు.

నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

రైతులకు సకాలంలో రుణాలు

నెల్లూరు (మార్కెట్ సెంటర్): రైతులకు ప్రయోజనం చేకూర్చేలా సహకార సంఘాలు పనిచేస్తూ, సకాలంలో రుణాలు అందించాలని డీసీసీ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరి ధనుంజయరెడ్డి సూచించారు. సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలోని కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సహకార శాఖాధికారి గురప్ప మాట్లాడుతూ డిజిటలైజేషన్‌తో నాణ్యమైన సేవలు అందించవచ్చన్నారు. ఉద్యోగులు బ్యాంకు నుంచి వీఆర్సీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఉదయగిరి నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో

మొక్కలకు నీరందించాలి: డీఎఫ్‌వో

ఉదయగిరి, న్యూస్‌టుడే: నర్సరీలో పెంచుతున్న మొక్కలకు సకాలంలో నీటి తడులు అందించాలని జిల్లా అటవీశాఖాధికారి కె.మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం ఉదయగిరి రేంజ్ పరిధిలోని నర్సరీ, ప్లాంటేషన్లను సబ్ డీఎఫ్‌వో శ్రీకాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో ప్లాంటేషన్లను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో చిన్నవెంకటయ్య, ఎఫ్‌బీవో లక్ష్మీప్రసన్న, ఏబీవో బచ్చల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుడు ఎవరో నాకు తెలియదు!

ముగిసిన అరుణ పోలీసు కస్టడీ

ఈనాడు, అమరావతి : ఫిర్యాదుదారు రమేష్ ఎవరో తనకు తెలియదనీ.. ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకోలేదని పోలీసు కస్టడీలో నెల్లూరుకు చెందిన కిలేడీ నిడిగుంట అరుణ చెప్పింది. తాను గతంలో వైకాపాలో పనిచేసిన కారణంగానే అక్రమ కేసులుపెట్టి బయటకు రాకుండా చేస్తున్నారని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎస్.ఐ, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసంచేసిన కేసులో అరుణను విజయవాడలోని ఎస్ఆర్ పేట పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. శుక్రవారం పూర్తిస్థాయిలో విచారణ సాగింది. నిందితురాలిని సీసీఎస్ స్టేషన్‌లో ఉంచి విచారించారు. న్యాయవాదుల సమక్షంలో కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. తర్వాత న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు.

బయటకు తీసుకురండి.. శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకోవాలి.. 'శ్రీకాంత్‌ను నేను ప్రేమించా. పెరోల్‌పై తెచ్చి పెళ్లి చేసుకుందామనుకున్నా. నిశ్చితార్థం కూడా అయింది. ఈ దశలో నన్ను అనవసరంగా కేసుల్లో ఇరికించి బయటకు రాకుండా కుట్రపన్నారు. నాపై నెల్లూరు జిల్లాలో పలు కేసులు నమోదు చేశారు.' విచారణ సందర్భంగా నిడిగుంట అరుణ పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. త్వరగా బెయిల్‌పై బయటకు తీసుకురావాలనీ.. శ్రీకాంత్‌తో పెళ్లి చేసుకోవాలని.. తన లాయర్లతో ఆమె పదే పదే అన్నట్లు సమాచారం.

28 వరకు రిమాండ్ పొడిగింపు.. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు ఆమెను విచారించారు. అనంతరం ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేయించారు. సాయంత్రం 1వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ తర్వాత ఈనెల 28 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి దేవిక ఆదేశాలిచ్చారు.

బడుగుల భూమి
పెద్దల పాగా

ఆక్రమించి దుక్కి చేసిన భూమి



పేదల భూములపై కన్నేశారు. అధికారులను లోబరుచుకున్నారు. కావాల్సినంత ఆక్రమించి.. సాగుకు పూనుకున్నారు. ఇదీ జలదంకి మండలంలో కొందరు అక్రమార్కుల భూ దందా.

ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

జలదంకి, న్యూస్‌టుడే: మండలంలోని గట్టుపల్లి గ్రామంలో 137 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1.50 ఎకరాల చొప్పున 205.50 ఎకరాలను 2009 ఆగస్టు 15న నాటి తహసీల్దారు పంపిణీ చేశారు. కాలక్రమంలో ఈ భూముల విలువ పెరగడంతో.. కొంతమంది పెద్దల కన్ను పడింది. తమకు పట్టా ఇచ్చిన భూములను సైతం పంపిణీ చేశారంటూ రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. మావేనంటూ కోర్టును ఆశ్రయించారు.

అదే ఆసరాగా..

ఆ వివాదాన్నే ఆసరాగా చేసుకుని కొందరు పేదలకిచ్చిన భూముల్లో ఖాళీగా ఉన్న 25 ఎకరాలను ఆక్రమించారు. కొందరు జామాయిల్ మొక్కలు నాటేందుకు యత్నిస్తుండగా లబ్ధిదారులు అడ్డుకోవడంతో వెనుదిరిగారు. గ్రామంలో భూములు కొని సాగు చేస్తున్న జిల్లాయేతరులు ఒకరు.. తన పొలం సమీపంలో మరో పది ఎకరాలు కబ్జా చేశారు. ఇలామొత్తం ప్రస్తుతం 35 ఎకరాలకుపైగా అన్యాక్రాంతమైందన్న ఆరోపణలున్నాయి. ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని లబ్ధిదారులు ముసలి వెంకటరమణయ్య, కాకాని జనార్దన్, డి.ప్రభాకర్, డి.అంకయ్య తదితరులు కోరుతున్నారు.

విలువ రూ.3.5 కోట్లకు పైమాటే

బకాసురులు ఆక్రమించిన 35 ఎకరాల విలువ రూ.3.5 కోట్లకు పైగా ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. గట్టుపల్లిలో ప్రస్తుతం ఎకరా రూ.10 లక్షలకు మించి ఉంది. ఈలెక్కన ఆక్రమణదారుల గుప్పెట్లో ఉన్న దాని విలువ రూ.3.5 కోట్లకు పైనే. ఇంత విలువ గల భూమి పరాధీనమైనా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు

వంశీకృష్ణ, ఆర్డీవో, కావలి

గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా గట్టుపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేయిస్తాం. ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.

Happyy You Clinic

Dr. Subram Sannapareddy
MBBS, MD Psychiatrist
Ex. Consultant Psychiatrist
Apollo Hospital, Nellore.

✓ సైకియాట్రి ✓ సెక్సువల్ హెల్త్
✓ డీ-అడిక్షన్ ✓ కౌన్సెలింగ్

భయాందోళన, దిగులు, ఒ.సి.డి., విపరీతమైన ఆలోచనలు, నిద్ర సమస్యలు, సెక్స్ సమస్యలు, విపరీతమైన భయం, మద్యపాన, పొగత్రాగు వ్యసనాలకు చికిత్స, విచిత్ర ప్రవర్తన, చిన్న పిల్లలు మరియు వృద్ధులలో మానసిక సమస్యలకు చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వబడును.

16-6-14, 2వ వీధి, వేదంవారి అగ్రహారం, విజయమహల్ గేట్, నెల్లూరు.
81429 99996, 70939 34225

కార్తీక మాస స్పెషల్ ఆఫర్..
న్యూ హ్యాండ్లూమ్ & హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్‌పో-2025
సరికొత్త డిజైన్లకు నేడే విచ్చేయండి.. ఇండియన్ క్రాఫ్ట్
ప్రారంభం : ది. 03-11-2025న
సమయం: ఉదయం 10.30 నుండి రాత్రి 9.30 వరకు
EXHIBITION - CUM- SALE
Exhibition-Cum-Sale of Over 10,000 Varieties of Handlooms & Handicrafts from All over the Country
Org. By: Sangeeta Handlooms & Hathkargha Welfare Society, Lucknow
BOOKS at 99/- 150/- 199/- 250/- 299/-
VENUE: కస్తూరిదేవి గార్డెన్ ఎదురుగా, Near KVR పెట్రోల్ బంక్, నెల్లూరు (A.P.) - 524003.

EENADU Classifieds

REAL ESTATE

100 అం॥ల కమర్షియల్ రోడ్డు బిట్స్, ద్వారకామాయి, ధనలక్ష్మీపురం, కాకుపల్లి దగ్గర అం॥ 60 వేలు నుండి 1 లక్ష ప్లాట్స్, ఫార్మ్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్స్ అమ్మ. 7702023359

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

నెల్లూరు స్టోన్‌హౌస్ పేట, పప్పులవీధి, వాటర్‌ట్యాంక్‌కి ఎదురుగా, శివాజి నగర్‌కి వెళ్ళురోడ్డులో 15 అం॥ల దక్షిణము ఖం ఖాళీస్థలం అమ్మబడును. Contact ✆ 94404 02307.

కాకుపల్లిలో హైవేకి ఆనుకొని 35 అంకణముల స్థలము, ఇల్లు అమ్మకమునకు కలదు. Contact ✆ 94901 25320

ఆత్మకూరు బస్టాండ్ Opp: ఆల్లీపురం కొత్త కాల్వసెంటర్, 8వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్, అం: లక్ష, స్పాట్ రిజి. బ్యాంకు లోన్. ✆ 9121459131

TO LET

ఇస్కాన్ సిటీ సెంటర్ నందు స్కూలు, కాలేజ్, ఆఫీసు, గోడౌన్‌లకు అనువైన 10,000Sft కలిగిన రెడీ బిల్డింగ్ లిఫ్ట్ సౌకర్యంతో. (2000 Sft x5 Floors). ✆ 9989807560

COMMERCIAL

నెల్లూరు మినీబైపాస్‌రోడ్ GPR కళ్యాణ మండపం ప్రక్కన కమర్షియల్ ఆఫీసులకు / షోరూంలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9010559955, 7032088809

JOBS

Wanted any Degree, B.Tech Male / Female Online works. 9 AM to 6.30 PM. 11,000/- Per Month. Contact: 91608 38485

Sales Consultant : 10, Sal: 14K to 20K, Fuel & Cug Sim and Incentives, Male. Qual: Any Degree, Kun Auto Company Private Limited (Hyundai Car Dealer) : 70933 33846, 81064 01818

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్టుమెంట్‌లకు 40 సం॥లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. 8555993478

డిజిటల్ మార్కెటింగ్, ఫోటోషాప్ తెలిసిన స్టాఫ్ కావలెను. వివరాలకు Sent to Type DME Contact ✆ 86393 30705

Future Fitness Gym నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ట్రైనర్ కావలెను. B.V.నగర్, నెల్లూరు. Contact Number: 79819 00990

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. Contact ✆ 85209 80099, 85208 74499.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: బోడవారిపల్లి పంచాయతీల్లో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంటోంది. - **కొండారెడ్డి**
సమాధానం: వీధి దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకుంటాం.- **నాగరాజు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, దుత్తలూరు**

? మదనగోపాలపురం, శ్రీరంగరాజపురం గ్రామాల నుంచి మాచవరం వెళ్లే రహదారిలో గుంతలు పడ్డాయి. రాకపోకలు చేయాలంటే అవస్థలు పడాల్సి వస్తుంది. - **రమణయ్య**
✓ఉన్నతాధికారులకు తెలియచేసి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాను. - **భరత్‌రెడ్డి, ఏఈ, ర.భ.శాఖ - కందుకూరు గ్రామీణం**

? కావలి పట్టణంలోని ఉదయగిరి వంతెనపై వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తోంది. చర్యలు తీసుకోవాలి.- **రాజ్యలక్ష్మి**
✓ పరిశీలించిన వెంటనే సిబ్బందికి తెలియజేస్తాం. మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. - **శ్రావణ్‌కుమార్, కమిషనర్, పురపాలకం - న్యూస్‌టుడే, కావలి**

? పట్టణంలోని మార్కెట్ నుంచి మార్కండేయస్వామి కూడలికి వెళ్లే దారిలో నాలుగు రోజులుగా లోవోల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. - **అవినాష్, స్థానికుడు**
✓ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. - **టి.నరసింహం, ఏఈ, విద్యుత్తుశాఖ - న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

? బడేవారిపాలెం బుచ్చమ్మకుంట దగ్గర తాగునీటి బావిలోకి కొత్త నీరు చేరుతుండడంతో నీరు ఎర్రగా మారింది. - **కోటమ్మ**
✓పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ చల్లిస్తాం. - **శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

? గుడ్లూరులో ఉన్న ఎస్సీ వసతి గృహం పరిసరాల్లో మురుగు నిలిచింది. దోమలు అధికంగా ఉన్నాయి. - **హరినాథ్, విద్యార్థి**
✓ పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపి పరిసరాలను శుభ్రం చేయిస్తాం. - **నరేశ్, పంచాయతీ కార్యదర్శి,- న్యూస్‌టుడే, గుడ్లూరు**

18 నుంచి టీఆర్ఆర్‌లో వెబినార్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18, 19 తేదీల్లో అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. భాషా సాహిత్యం, రాజకీయ రంగాల్లో నూతన ధోరణులు అనే అంశాలపై తెలుగు, ఇంగ్లిషు, పొలిటికల్‌సైన్సు విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుకు సంబంధించి శుక్రవారం పోస్టర్‌ను కళాశాలలో ఆవిష్కరించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమిస్తే చర్యలు

కలిగిరి, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ అధీనంలోని మేత పోరంబోకు భూములను ఆక్రమిస్తే, సదరు వ్యక్తులపై చర్యలకు సిఫార్సు చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ముతహార్, వీఆర్వో పెంచలయ్య హెచ్చరించారు. పెదకొండూరులో మేత పోరంబోకు భూమి ఆక్రమణలను శుక్రవారం వారు పరిశీలించారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ❖ ఎన్‌హెచ్ 167బీ నిర్మాణంలో భాగంగా కలిగిరి మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాల ఆక్రమణదారులకు శుక్రవారం తహసీల్దారు ఎం.గిరిష్ నోటీసులు జారీ చేశారు. పట్టణంలోని రహదారికి రెండువైపులా ఉన్న స్థలం గ్రామ కంఠం పరిధిలోకి వస్తుందన్నారు. పలువురు ఆక్రమించి, నిర్మాణాలు, గదులు, ఇళ్ల నిర్మాణం చేసి ఉన్నారన్నారు. రోడ్డు విస్తరణ దృష్ట్యా ఆ స్థలం ప్రభుత్వానికి అవసరమన్నారు. ఆ మేరకు స్థల సేకరణ జరుపుతున్నట్లు తెలిపారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగించాలన్నారు.

గ్రంథాలయాలు.. జీవితానికి మార్గదర్శకాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విద్యార్థి జీవితానికి మార్గదర్శకాలని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి అన్నారు. కళాశాలలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లూరు:** గ్రంథాలయాలను ఆదరించాల్సిన అవసరం ఉందని విశ్రాంత తెలుగు పండితులు ఎస్ఎన్ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా ఎర్రాప్రగడ గ్రంథాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథపాలకుడు తదితరులు పాల్గొన్నారు.

అదే మెనూ అడగొద్దు.. పెట్టిందే తిను

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాలతో కూడిన ఆహారం అందించేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలు క్షేత్రస్థాయిలో నీరుగారుతున్నాయి. సరకులు పక్కదారి పడుతుండడంతో రుచికరమైన భోజనం.. చిన్నారులకు, విద్యార్థులకు అందడం లేదు.

కందుకూరు నియోజకవర్గంలో 294 పాఠశాలల్లో 17507 మంది విద్యార్థులు ఉన్నారు. కందుకూరు, ఉలవపాడు ఐసీడీఎస్ పరిధిలో 347 కేంద్రాలు ఉండగా ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు పిల్లలు 4,646, మూడు నుంచి ఆరేళ్ల వరకు 4192 మంది ఉన్నారు. ఎక్కడా వారికి మెనూ ప్రకారం భోజనం అందడం లేదు. అరకొర కూరగాయలతో వంటలు చేస్తూ సరిగ్గా వండకుండానే భోజనం పెడుతున్నారు.

మాచవరం ఉన్నతపాఠశాలలో టమాటా కూరను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

ఎక్కడా అమలు కావడం లేదు

▼ పాఠశాలలో ఒక విద్యార్థికి 150 గ్రాముల బియ్యం, 23 గ్రాముల పప్పు, 87గ్రాముల కూరగాయలు, రాగి జావతోపాటు వారంలో ఐదు రోజులు ఉడికించిన కోడిగుడ్డు ఇవ్వాల్సి ఉంది. విద్యార్థుల హాజరును బట్టి ప్రధానోపాధ్యాయుడు కొలతల ప్రకారం ఇచ్చి వండించాల్సి ఉంది. ఇది ఎక్కడా సక్రమంగా జరగటం లేదు. ▼ అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నెలల నుంచి మూడేళ్ల వరకు ఉన్న వారికి నెలకు ఒక బాలామృతం, 25కోడిగుడ్లు, మూడు లీటర్ల పాలు ఇంటికి ఇస్తారు. ఆపై నుంచి ఆరు ఏళ్ల వారికి కేంద్రంలోనే వారంలో ఐదు రోజులు గుడ్డు, రోజుకు75గ్రాముల బియ్యం, 15గ్రాముల పప్పు, 5గ్రాముల నూనెతోపాటు వండేందుకు అయ్యే ఖర్చులను అందిస్తారు. వారికి అక్కడే భోజనం అందిస్తారు. కానీ హాజరు పట్టికలో మాత్రం పిల్లల పేర్లు రాసుకుని వచ్చినట్లుగా నమోదు చేస్తున్నారు. దీంతో సరకులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నిత్యం మండలస్థాయి అధికారులు పరిశీలన చేస్తున్నామంటున్నా నిబంధనల ప్రకారం ఎక్కడా మెనూ అమలు జరగటం లేదు.

➾ మాచవరం ఉన్నత పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారు. శుక్రవారం 260 మంది హాజరయ్యారు. వారి కోసం కోడిగుడ్డు టమాటాకూర చేశారు. 16కిలోల టమాటాలు వినియోగించాల్సి ఉన్నా పది కిలోలు మాత్రమే వాడినట్లు, కూర కూడా సరిగా ఉడకలేదని అధికారులు గుర్తించారు. నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ➾ కందుకూరు మండలం కొండముడుసుపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా మధ్యాహ్న సమయంలో ఒక్క చిన్నారీ లేరు. హాజరులో ఏడుగురు పేర్లు ఉంటే నలుగురు వచ్చినట్లు, భోజనం పెట్టినట్లుగా కార్యకర్త, ఆయాలు నమోదు చేశారు. లింగసముద్రం మండలం పెంట్రాల అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది పిల్లలు వస్తున్నట్లు దస్త్రాల్లో చూపిస్తున్నారు. పట్టుమని పది మంది కూడా హాజరు కావడం లేదు.

పొరపాట్లు లేకుండా చూస్తాం

పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడితో పాటు రోజుకు ఒక ఉపాధ్యాయుడు మధ్యాహ్నభోజనాన్ని పర్యవేక్షించాలి. శుక్రవారం పలు పాఠశాలల్లో నాణ్యత, కొలతల్లో తేడాలు ఉన్నట్లుగా గుర్తించాం. ఇకపై ఇలాంటి పొరపాట్లు లేకుండా చూస్తాం.
నరసింహారావు, జిల్లా ఉపవిద్యాశాఖాధికారి

రాయితీ పథకాలతో రైతులకు మేలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యానవన రైతులకు ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఉద్యానశాఖాధికారి ఎం.వి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ఓగూరు, కొండముడుసుపాలెం ఆర్ఎస్కేల్లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పామాయిల్ సాగుకు హెక్టారుకు రూ. 71వేల రాయితీ అందుతుందన్నారు. నాలుగేళ్ల నుంచి దిగుబడి వస్తుందన్నారు. పంటను రైతుల దగ్గరకే వచ్చి కొనుగోలు చేయటంతో పాటు పర్యవేక్షణ ఉంటుందని కంపెనీ నిర్వాహకుడు హరీష్ తెలిపారు. ఉద్యానశాఖాధికారి బి.జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

గండ్లు పూడ్చాలి

వింజమూరు : చాకలకొండ చెరువు సప్లయ్ ఛానల్‌కు గండ్లు పడి నీరంతా వృథా అవుతోందని గ్రామస్థులు శుక్రవారం ఇరిగేషన్ డిప్యూటీ సూపరింటెండెంట్ గిరికి నెల్లూరులో వినతిపత్రం అందజేశారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

కనిగిరి : తప్పి పోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. కావలి పట్టణానికి చెందిన బాలుడు (12)ను తల్లిదండ్రులు బడికి వెళ్లమన్నారనే కారణంతో ఇంట్లో చెప్పకుండా నేరుగా కనిగిరి వచ్చాడు. మండలంలోని నందనమారెళ్ల, పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద తిరుగుతుండడం, పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో స్థానికులు గురువారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. విద్యార్థి చెప్పిన వివరాల ప్రకారం కావలిలో ఉన్న తల్లిదండ్రులకు ఫోన్ చేసి రప్పించి అప్పగించారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు.

మురుగు.. రోడ్డుపై పరుగు

లింగసముద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, లింగసముద్రం**

కాలువలు అధ్వానం

అల్లూరు డెల్టా పరిధిలోని కాలువల దుస్థితి అన్నదాతలను కలవరపెడుతోంది. మొదటి పంట ప్రారంభమైనా.. కాలువలు పూడికతీతకు నోచుకోలేదు. దాంతో నీరు సక్రమంగా పారడం లేదు. వరినాట్లకు ముందే తొలగిస్తే ఇబ్బంది ఉండదని.. సాగు మధ్యలో చర్యలు తీసుకుంటే సమస్యలు వస్తాయని రైతులు వాపోతున్నారు. జలవనరులశాఖ ఏఈ సుధీర్ మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపామన్నారు. - **న్యూస్‌టుడే, అల్లూరు**

గుంత.. వాహనదారులకు చింత

సీతారామపురం బస్టాండ్ కూడలి సమీపంలోని వంతెన వద్ద గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అడుగు మేర ఉన్నా.. పట్టించుకునేవారు కరవయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో కనిపించక పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, సీతారామపురం**

నిండిన చెరువు.. పారుతోంది అలుగు

మొంథా తుపాను ప్రభావంతో తాగు, సాగునీటి చెరువులు నిండు కుండలా తలపిస్తున్నాయి. మన్నేరుపై నిర్మించిన ఆనకట్ట పరిధిలో ఉన్న కరేడు చెరువు ఇప్పటికీ అలుగులు పారుతోంది. చెరువు కింద పొలాలు ఉన్న రైతులు వరిసాగుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే పలు గ్రామాల్లో నారుమళ్లు వేశారు. - **న్యూస్‌టుడే, ఉలవపాడు**

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

చోదకులకు అవగాహన కల్పిస్తున్న సీఐ పాపారావు

దగదర్తి, ఉలవపాడు, ఉదయగిరి, న్యూస్‌టుడే: వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కావలి రూరల్ సీఐ పాపారావు సూచించారు. శుక్రవారం అల్లూరు రోడ్డు వద్ద వాహనచోదకులకు అవగాహన కల్పించారు. ఎస్సైలు జంపాని కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు. ఉలవపాడులో ఎస్సై అంకమ్మ ఉదయగిరిలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.

స్వామి వారికి భస్మాభిషేకం

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తిలోని దుర్గాభవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తికమాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్వామికి భస్మాభిషేకం చేశారు. అనంతరం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని భక్తులు దర్శించుకున్నారు. దుర్గాభవాని అమ్మవారికి మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.

నీటి వృథా అరికట్టాలి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: జలాశయం నుంచి నీటిని ఇష్టానుసారంగా విడుదల చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెదేపా మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు తెలిపారు. మండలంలోని భోగ్యంవారిపల్లి కూడలిలో నక్కలగండి జలాశయం ఛైర్మన్ వేమూరి మధు అధ్యక్షతన శుక్రవారం ఆయకట్టు రైతులతో సమావేశం నిర్వహించారు. కాలువలకు మరమ్మతులు చేసిన తరువాత రైతుల ఇష్టం మేరకే విడుదల చేయాలన్నారు. నీటి వృథాను అరికట్టాలన్నారు. జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్ర, నాయకులు మహేశ్వరరావు, మాలకొండరాయుడు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన

కావలిలో నిరసన తెలుపుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు.. ఉదయగిరి డిపో ఎదుట..

కందుకూరు పట్టణం, ఉదయగిరి, కావలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం కందుకూరు, ఉదయగిరి డిపోల ఎదుట ధర్నా నిర్వహించారు. మహిళలకు స్మార్ట్‌కార్డులు ఇవ్వాలని.. బకాయిలు విడుదల చేయాలని కోరారు. అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలని ఉదయగిరి నాయకులు ఎస్థానీ అన్నారు. బస్సు స్టేషన్ల ప్రైవేటీకరణ మానుకోవాలని కావలిలో ఆందోళన చేపట్టారు. సీపీఎం పట్టణాధ్యక్షులు పెంచలయ్య, నాయకులు, ఎస్.రావు, నీరజ, రబ్బానీ, రవి, జాషువా తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే.. రేపటి పౌరులు

వలేటివారిపాలెం: చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న సీడీపీవో ఉషారాణి

కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. పలు చోట్ల నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచనపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలువురు దాతలు విద్యార్థులకు చేయూత నిచ్చారు. మిఠాయిలు, కేకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలు చోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించారు. - **న్యూస్‌టుడే, బృందం**

గుడ్లూరులో..

సీతారామపురం: కేకు కోస్తున్న విద్యార్థులు

ఉదయగిరిలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాతలు.. వింజమూరులో..

వేధింపులపై కేసు నమోదు

కావలి : అదనపు కట్నం తీసుకురావాలంటూ అత్తింటివారు వేధిస్తున్నారని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు కోనేటివారిపాలేనికి చెందిన తిరుమల అనే మహిళకు గత డిసెంబరులో విడవలూరు మండలం రామతీర్థానికి చెందినశివయ్యతో వివాహం జరిగింది. వారు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ భర్తతోపాటు మామ బాలకృష్ణయ్య, వారి సమీప బంధువుపై ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎం.బాజీబాబు కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

మద్యం స్వాధీనం

కలిగిరి : గ్రామాల్లో అనధికార మద్యంఅమ్మకాలపై కఠిన చర్యలు ఉంటాయని కలిగిరి ఎక్సైజ్ సీఐ అబ్దుల్‌జలీల్ తెలిపారు. శుక్రవారం క్రాకుటూరులో గొలుసు దుకాణంపై దాడులు జరిపారు. 28 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడుశ్రీహరిపై కేసు నమోదు చేశారు. ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోగత 15 రోజుల్లో 28 కేసులు నమోదుచేసి, నిర్వాహకులను అరెస్ట్ చేశామని, 500కు పైగా మద్యం బాటిళ్లను సీజ్ చేశామన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

కావలి, న్యూస్‌టుడే: విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన శుక్రవారం కావలిలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థి తల్లిదండ్రులు చదువుకోమని ఒత్తిడి చేసినందుకు ఎలుకలమందు తినేసినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే స్థానిక ప్రాంతీయాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

రామాలయంలో చోరీ

వరికుంటపాడు, న్యూస్‌టుడే: రామాదేవులపాడు రామాలయంలో గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి సమయంలో చోరీకి పాల్పడ్డారు. ఆలయం గర్భగుడి తాళాలు పగలగొట్టి సుమారు రూ. 50 వేలు విలువైన నాలుగు బంగారు తాళిబొట్లను తీసుకెళ్లినట్లు శుక్రవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

భాజపా నాయకుల సంబరాలు

కావలి, బిట్రగుంట, వింజమూరు,ఉదయగిరి, గుడ్లూరు, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకమైనదని స్థానిక తెదేపా, భాజపా నాయకులు అన్నారు. శుక్రవారం సాయంత్రం బోగోలులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. నాయకులు ఎం.నాగేశ్వరరావు, తిరుమలేశు, సుధీర్, ఎన్.శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. వింజమూరు పాతబస్టాండులో భాజపా నాయకులు సంబరాలు చేశారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు అంకిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, గని రమణయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కావలిలో భాజపా నాయకులు ర్యాలీ చేశారు. పార్టీ పట్టణాధ్యక్షులు మందా కిరణ్, నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పరసు వెంకటేశ్వర్లు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. ఉదయగిరిలో పంచాయతీ బస్టాండ్ కూడలిలో పెద్దఎత్తున భాజపా నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు మాధవరెడ్డి, శ్రీహరి తదితరులు ఉన్నారు. గుడ్లూరులో భాజపా శ్రేణులు సంబరాలు జరిపారు. పార్టీ మండల బాధ్యుడు ఇన్నమూరి సుధాకర్ పాల్గొన్నారు.

కావలిలో ర్యాలీ చేస్తున్న భాజపా నాయకులు

ఉదయగిలో నినాదాలు చేస్తున్న శ్రేణులు

అసంపూర్తి భవనాలు.. పూర్తయ్యేదెన్నడో!

ఉలవపాడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం గ్రామాల్లో సచివాలయాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. నాడు అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యం, నిధులు మంజూరులో ప్రభుత్వ జాప్యంతో నేటికీ పలుచోట్ల భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి.

◗ ఉలవపాడు మండలంలో 12 పంచాయతీలు ఉన్నాయి. 50,000గా పైనే జనాభా ఉన్నారు. మొత్తంగా 16 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వంలో ఒక్కోదానికి రూ.45 లక్షలు మంజూరు చేశారు. ఆత్మకూరులో భవన నిర్మాణం ఆలస్యంగా ప్రారంభించడంతో ప్రస్తుతం 25శాతం పనులు చేయాల్సి ఉంది. దీంతో సిబ్బంది.. పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ◗ రైతుభరోసా కేంద్రాలు (నేడు రైతు సేవా కేంద్రాలు) 13 చోట్ల ఏర్పాటు చేసేందుకు రూ.28లక్షల చొప్పున కేటాయించగా.. భీమవరం, పెద్దపట్టపుపాలెం, వీరేపల్లి గ్రామాల్లో ఇంకా పూర్తికాలేదు.

ఉలవపాడులో ఆగిన హెల్త్ వెల్‌నెస్ కేంద్ర నిర్మాణం

◗ మండలంలో 12 హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను నిర్మించేందుకు గత ప్రభుత్వం ఒక్కోదానికి రూ.25 లక్షలు కేటాయించింది. సరిగా నిధులు విడుదల చేయకపోవడంతో ఉలవపాడులో మూడు, వీరేపల్లి, పెద్దపట్టపుపాలెం, కరేడు, ఆత్మకూరు, భీమవరం గ్రామాల్లో భవన నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి.

◗ ఈ విషయమై పీఆర్ ఏఈ రమణమూర్తిని వివరణ కోరగా అసంపూర్తి భవనాలకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు విడుదల చేసిన వెంటనే పనులను ప్రారంభిస్తామన్నారు.





(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

అక్రమ కట్టడాలకు మార్కింగ్

చేజర్ల, న్యూస్‌టుడే: ఆలయ భూముల్లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించేందుకు దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం మార్కింగ్ చేశారు. చిత్తలూరు వీరభద్రాలయానికి ఆదూరుపల్లి కూడలిలో 25.50 మాన్యం ఉంది. ఇందులో మూడెకరాలకుపైగా భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. వీటిని తొలగించేందుకు దేవాదాయశాఖ అధికారులు, రెవెన్యూ, సర్వే, పోలీసు విభాగాలకు కలిసి ఆలయ భూమికి హద్దులు ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఈవో ప్రసాద్ రెడ్డి తెలిపారు.

సకాలంలో హాజరు కాకుంటే చర్యలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: విధులకు సకాలంలో హాజరుకాకుంటే అధికారులపై చర్యలు తప్పవని పురపాలక కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. ఇస్కపాళెం, పెద్దూరు, రామకృష్ణానగర్ వార్డు సచివాలయాలను శుక్రవారం తనిఖీచేశారు. వార్డు సచివాలయ అధికారుల నిర్లక్ష్యాన్ని గుర్తించి వారికి షోకాజ్ నోటీసులు జారీచేస్తామన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కోవూరు : కోవూరు మండలం పడుగుపాడు రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని కోవూరు డివిజన్ డిస్కం ఈఈ మధుసూదనరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపడుగుపాడు, చంద్రమౌళి సంగం, దాక్షిహోమ్స్, శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇళ్ల నిర్మాణాల నాణ్యతలో రాజీలేదు

దంపతులకు వస్త్రాలు అందజేస్తున్న సోమిరెడ్డి

ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో పేదల పక్కా ఇళ్ల నిర్మాణాల నాణ్యతలో రాజీలేదని, పటిష్ఠంగా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పిడతాపోలూరు గిరిజన కాలనీలో శుక్రవారం జరిగిన గృహప్రవేశాల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. దంపతులకు వస్త్రాలు అందజేశారు. సోమిరెడ్డి మాట్లాడుతూ... వైకాపా హయాంలో పేదల ఇళ్లు నాసిరకంగా నిర్మించి దోచుకున్నారని మండిపడ్డారు. అక్రమాలకు తోడు... ఇళ్ల నిర్మాణాలు కూడా నిలిపివేశారని వివరించారు. వరిగొండలో గుత్తేదారుడు అత్యంత నాసిరకంగా నిర్మించాడని, వాటిని నాణ్యతగా పునర్నిర్మించకపోతే కేసులు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మదేవం పరిధిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎస్‌ఈఐఎల్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దళితుడి ఇల్లు కూల్చడం దారుణం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: రాజకీయకక్షతో నిరుపేదలైన దళితుడి ఇల్లు కూల్చివేయడం దారుణమని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తోటపల్లి పంచాయతీ డక్కిలివారిపాలెంలో శుక్రవారం ఆయన పర్యటించారు. శీనయ్య నిర్మిస్తున్న ఇల్లు ప్రభుత్వ స్థలంలో ఉందని అధికారులు కూల్చేసిన నేపథ్యంలో పరిశీలించారు.

ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులు

రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంట సాగు చేస్తే మార్కెట్లో డిమాండ్ తగ్గి.. దళారులు ధర తగ్గించేస్తున్నారని.. ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులతో పాటు లాభాలు అనుకూలంగా ఉంటాయని ఉద్యానాశాఖాధికారి ఆనంద్ అన్నారు. పొదలకూరు, సైదాపురం, మనుబోలు మండలాల పరిధిలో ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందించే రాయితీతో పాటు సాగులో చీడపీడల సమస్యలపై 'ఈనాడు- మీతోడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని పలువురు సాగుదారులు తమ సందేహాలు అడగ్గా నివృత్తి చేశారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

ప్రశ్న: నిమ్మ మొక్కలు వేయాలంటే రాయితీ ఉందా..? – బి.కల్యాణి, మర్రిపల్లి

సమాధానం : ఉద్యానశాఖ ద్వారా కొత్తగా నిమ్మ చెట్లు వేసుకొనే రైతులకు హెక్టారుకు రూ.50,000 వంతున మొదటి ఏడాది రూ.30,000, రెండో సంవత్సరం రూ.20,000 వంతున, ఒక రైతుకు రెండు హెక్టార్ల వరకు ఇస్తాం.

❖ డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయాలంటే ప్రభుత్వ పరంగా రాయితీ ఏముంది? – చిరంజీవి, ముదిగేడు

❄ డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసుకునేవారికి హెక్టారుకు రూ.2.70 లక్షలు, మొదటి ఏడాది రూ.1.62 లక్షలు, రెండో ఏడాది రూ.1.08 లక్షలు రాయితీ ఉంది.

❖ నిమ్మ చెట్లు ఎర్రగా వచ్చి ఎండిపోతున్నాయి.? – పిచ్చిరెడ్డి, చెన్నారెడ్డిపల్లి

❄ సాధారణంగా వేరుకుళ్లు వచ్చినప్పుడు ఇలా జరుగుతోంది. పీచువేళ్లు కుళ్లిపోయి ముగిగిన కోడిగుడ్ల వాసన వస్తుంది. అయిదు నుంచి పది లీటర్ల మిటలాక్సిల్ మరియు మాంకోజెబ్(రెడోమిల్), 20 రోజుల తరువాత కార్బిండాజిమ్ రెండు గ్రాములు లీటరు నీటిని ఒక చెట్టుకు పది లీటర్ల వంతున పోయాలి.

❖ వంగ చెట్లు ఎదుగుదల సరిగా లేదు.? – అశోక్, చాగణం, సైదాపురం మండలం

❄ వంగలో విల్ట్ వచ్చినప్పుడు చెట్లు ఎండిపోతాయి. ఒకే రకమైన పంట కొనసాగిస్తే ఇలా ఉంటుంది. పంట మార్పిడి చేసుకోవాలి. బంతి లేదా జొన్న వేస్తే మేలు.

❖ నిమ్మలో గజ్జి తెగులు ఎక్కువగా వస్తోంది.? – రత్నకుమార్, అనంత్, నార్తురాజుపాళెం, పొదలకూరు మండలం.

❄ వర్షాకాలంలో ఎక్కువగా వస్తోంది. నివారణకు బోర్డో మిశ్రమం కాపర్ ఆక్సీక్లోరైడ్ స్ట్రెప్టోసైక్లిన్ మూడు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

❖ నిమ్మపూత రావాలంటే ఏంచేయాలి.? – పెంచలనర్సయ్య, కొమ్మిపాడు, సైదాపురం.

❄ నిమ్మ సాగు చేస్తున్నవారు పూత రావాలంటే 13:00:45 పొటాషియం నైట్రేట్ పది గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే బాగుంటుంది.

❖ నిమ్మలో వచ్చే కొత్త చిగురు పసుపు, తెలుపు రంగులో ఉన్నాయి. – కోటయ్య, కేజీఆర్‌పాలెం

❄ జింక మరియు ఇనుముతో లోపం కారణంగా ఇలాంటి సమస్యలు వస్తాయి. జింక్ సల్ఫేట్ మూడు గ్రాములు, ఫెర్రస్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

❖ జామలో ఆకులు చిన్నవిగా వచ్చి చివర్లో ఎండిపోతున్నాయి.? – మస్తాన్‌నాయుడు, మనుబోలు

❄ సులిపురుగుల కారణంగా ఆకుల చివర ఎండిపోతాయి. నివారణకు వేపపిండి 3-జి కార్బోఫిరాన్ గుళికలు వేయాలి.

❖ నిమ్మతోటలో ప్యాక్‌హౌస్ కట్టుకోవాలి. ఎవరిని సంప్రదించాలి.? – సురేష్, సైదాపురం

❄ ప్రస్తుతం మంజూరైన ఎనిమిది ప్యాక్‌హౌస్‌లు రైతులకిచ్చాం. దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం. అదనంగా వస్తే తెలియజేస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు గ్రామం వద్ద కోడూరు రోడ్డుపై వ్యర్థాలు పడేస్తున్నారు. ప్రయాణాలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – వెంకటేశ్వర్లు

సమాధానం : రోడ్డుపై వ్యర్థాలు వేయకుండా చూస్తాం. – ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం చింతోపు వద్ద విద్యుత్తు స్తంభానికి చెట్లు చేరాయి. సరఫరాలో పలుమార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – సునీల్‌కుమార్, డిస్కం ఏఈ

? అనంతసాగరంలోని గుంత బజారు వీధిలో రోడ్డు పక్కనే వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో స్థానికంగా నివసించే వారు ఇబ్బందులు పడుతున్నారు. – నయూద్, గ్రామస్థుడు

✓ సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగిస్తాం. –ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని చిట్టేపల్లి హరిజనవాడలోని పలు విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై పది రోజులుగా వెలగడం లేదు. – చంద్ర, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. – రమేశ్

✓ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం. – మహేశ్, పీఆర్ ప్రాజెక్టు ఏఈ

? సంగం మండలం సిద్ధిపురం పంచాయతీ అనుబంధ గ్రామమైన ఆనమయనగర్‌లో జల వనరుల శాఖకు చెందిన శిథిల భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. – పెంచలయ్య, ఆనమయనగర్

✓ స్థితిగతులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – విజయ్‌కుమార్, జలవనరులశాఖ ఏఈ

? పొదలకూరు పట్టణంలోని టిడ్కోనగర్ ఇటీవల కురిసిన వర్షాలకు నివాసాల మధ్య ఉన్న గుంతల్లో నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పి పరిష్కరిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు వద్ద చెరువుకట్ట రోడ్డు దిగే సమయంలో మలుపు ఉంది. కాలువపై ఇరు పక్కల ఎలాంటి హద్దులు లేవు. దీంతో అదుపుతప్పి వాహనదారులు పడిపోతున్నారు. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ పరిశీలించి కాలువ వద్ద సరిహద్దు గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – అలీ, నీటిపారుదల శాఖ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాళెం వద్ద రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. వర్షాలు కురుస్తుండంతోదుర్గంధమయంగా మారింది. – నరేంద్ర

✓ సమస్య పరిశీలించి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. –శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి

పుస్తక పఠనంతో విజ్ఞానం

వెంకటాచలం గ్రంథాలయంలో..

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లోని గ్రంథాలయాల్లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. వెంకటాచలం గ్రంథాలయంలో మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి విద్యార్థులు నివాళులర్పించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాల గురించి లైబ్రేరియన్ మానస విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాలు విజ్ఞాన సమాహారాలని ఉపాధ్యాయుడు హెచ్‌ఎం పెంచలనరసయ్య అన్నారు. మనుబోలు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో పలు కార్యక్రమాలు జరిగాయి. ● మాతృభాషపై మమకారం పెంచుకోవాలని ఎంఈవో వసంతకుమారి తెలిపారు. కొడవలూరులోని ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. బుచ్చి పురపాలక పరిధిలో రామచంద్రాపురం పీఎంశ్రీ పాఠశాలలో జాషువా సాహితీ చైతన్య నిలయంలో జరిగాయి. ● ఏఎస్‌పేటలో గ్రంథపాలకుడు శ్రీనివాసరావు, ఆత్మకూరు పట్టణంలోని గ్రంథాలయంలో సిబ్బంది మాట్లాడుతూ.. మహాత్ముల జీవిత చరిత్రలు చదవడం ద్వారా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ● ప్రతి ఒక్కరూ నిత్యం గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని ఎస్సై నరేశ్ అన్నారు. విడవలూరులోని బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు.

విడవలూరులో..

కొడవలూరు: ర్యాలీలో పాల్గొన్న అధికారులు

నేటి బాలలే భవిత నిర్దేశకులు

మొగుళ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో..

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వావిళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా తొలి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి హెచ్‌ఎం చెంచురామయ్య పూలమాల వేసి నివాళులర్పించి, మిఠాయిలు పంచారు. తరుణవాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు నెహ్రూ జీవిత విశేషాల గురించి వివరించారు. బుచ్చిలోని గోపాలకృష్ణయ్య పాఠశాలలో ప్రదర్శన ఆకట్టుకుంది. సైదాపురం మండలం కొమ్మిపాడులో జరిగిన వేడుకల్లో ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వెంకటాచలం మండలం కనుపూరులో ప్రాథమిక పాఠశాలలో రూ.1.50 లక్షలు దాతల సహకారంతో సరస్వతీ మందిరం నిర్మాణంతో పాటు మైకు సెట్, బీరువా, భోజన ప్లేట్లు అందజేశారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ ప్రారంభించారు. నిడిగుంటపాళెం, ముత్తుకూరు, మనుబోలు, చేజర్ల, మండలాల్లోని పాఠశాలల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పొదలకూరు మండలం మొగుళ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. తోటపల్లిగూడూరు మండలం చింతోపు, చిన్నచెరుకూరు, మాచర్లవారిపాలెం, నరుకూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ లలితాంబ పాల్గొన్నారు. సౌత్‌ఆములూరు, ఏఎస్‌పేట,గుంపర్లపాడులో ఉన్నత పాఠశాలల్లో పలు కార్యక్రమాలు జరిగాయి. కండలేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు సుబ్బారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని పాల్గొన్నారు.

వావిళ్ల జడ్పీ హైస్కూల్‌లో నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు.. కనుపూరులో విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుంతల దారి

ముత్తుకూరు ప్రధాన రహదారి నుంచి బీసీ కాలనీ వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం ఈ మార్గంలో వాహనాలు ఒకదానికొకటి అధిగమించే క్రమంలో వేగాన్ని నియంత్రించుకోలేక అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో సమస్య తీవ్రంగా ఉంది. రోడ్డు వేయాలని విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

పట్టించుకునేదెవరు

కోవూరు పట్టణంలోని ర.భ బంగ్లాలోని కార్యాలయం గేటు వద్ద ప్రైవేట్ వాహనాలు తీసుకొచ్చి శుభ్రం చేస్తున్నారు. కార్యాలయంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోయినా సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

సచివాలయ భవనం పూర్తయ్యేదెన్నడో..

కలువాయి మండలం మాదన్నగారిపల్లి సచివాలయ భవనం అసంపూర్తిగా మిగిలింది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సగం పనులు చేసి వదిలేశారు. సంబంధిత అధికారులు పరిశీలించి భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కలువాయి

దుర్గంధమయం

ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండు పక్కన నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ప్రాంగణం సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుకాణదారులు పారవేయడంతో ఆ ప్రాంగణం మొత్తం దుర్వాసన వస్తోంది. నిత్యం పశువులు, పందులు అధిక సంఖ్యలో వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ముళ్ల చెట్లు.. రాకపోకలకు ఇక్కట్లు

మండల పరిధిలోని రాపూరు ప్రధాన రహదారి నుంచి మర్రిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ల చెట్లు పెరగడంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. సింగిల్ రోడ్డు కావడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు అదుపు తప్పి గాయపడుతున్నారు. రాత్రి సమయాల్లో విష సర్పాల సంచారంతో హడలిపోతున్నారు. ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ సిబ్బందికి చెప్పి తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

భాజపా నాయకుల సంబరాలు

ఇందుకూరుపేట, చేజర్ల, న్యూస్‌టుడే : ప్రధాని నరేంద్ర మోదీ పాలన, సంక్షేమం వల్లే బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సంపూర్ణ మెజారిటీ సాధించిందని భాజపా మండల నాయకులు కైలాసం శ్రీనివాసులు అన్నారు. ఇందుకూరుపేటలోని పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. చేజర్లలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషను డైరెక్టరు బి.కృష్ణయ్య, మండలశాఖ అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు.

జూద స్థావరంపై దాడి

కోవూరు, న్యూస్‌టుడే: గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో జూదం ఆడుతున్నారని సమాచారం అందుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి సిబ్బందితో శుక్రవారం దాడులు చేసి అదుపులోకి తీసుకున్న ఘటన కోవూరు మండలంలో చోటు చేసుకుంది. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని కాపు వీధిలోని ఒక ఇంట్లో గుట్టుగా జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడులు చేసి, అయిదుగురు జూదరులను అదుపులోకి తీసుకునానరు. రూ.19,230 నగదు, రెండు బైకులు, 4 చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గేదెను ఢీకొని యువకుడికి గాయాలు

చేజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని నూతకివారికండ్రిక సమీపంలో శుక్రవారం రాత్రి గేదెను ఢీకొని యువకుడికి గాయాలయ్యాయి. నాగులవెల్లటూరుకు చెందిన బాబు పొదలకూరు మండలంలో పోస్టల్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు.. విధులు ముగించుకొని బైకుపై ఇంటికి వెళుతుండగా గేదెలు అడ్డు రావడంతో ప్రమాదానికి గురయ్యారు. అదే మార్గంలో వెళుతున్న వాహనదారులు 108 వాహనానికి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు.

వక్ఫ్ ఆస్తులు కాపాడుకుందాం

పొదలకూరు, న్యూస్‌టుడే: వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడడం ప్రతి మసీదు ముతవల్లి, కమిటీ సభ్యుల బాధ్యత అని భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఐకాసా నాయకులు ముస్టాక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పొదలకూరు జామియా మసీదులో ఆయన మాట్లాడుతూ నూతనంగా అమల్లోకి వచ్చిన ఉమీద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తులు, భూములు నమోదు చేయాలన్నారు. దీనిపై శనివారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరు కార్యాలయం వద్ద అవగాహన కల్పిస్తామన్నారు. వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టరు జమీర్‌బాషా మాట్లాడుతూ ఇమామ్, మౌజన్లకు సంబంధించి సర్వేపల్లి నియోజకవర్గంలోని 50 మసీదులకు రూ.8 కోట్లు వారి ఖాతాల్లో జమైందని తెలిపారు. నాయకులు ఖాదర్‌బాషా, ముత్తవల్లీలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పూజలు ప్రారంభం

సంగం, న్యూస్‌టుడే: పడమటిపాళెం గ్రామంలో శుక్రవారం నుంచి పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయగణపతి, నాగేంద్రస్వామి, మహాలక్ష్మమ్మ , గమిళి దేవతా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా తొలుత గంగానయనం జరిగింది. సర్పంచి బాలకృష్ణారెడ్డి, నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు శ్రీధర్‌రెడ్డి సతీమణి సుజిత, తెదేపా రాష్ట్ర నాయకులు గిరిధర్‌రెడ్డి తదితరులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఆంజనేయస్వామి విగ్రహ వార్షికోత్సవం

సంగం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తరుణవాయి అనుబంధ గ్రామమైన అమరపనాయుడి కండ్రికలో శుక్రవారం ఆంజనేయస్వామి విగ్రహ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. లగడపాటి రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో పలు రకాల పూజలు, హోమం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి తదితరులు హాజరయ్యారు.

బాలికలు అవగాహనతో మెలగాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి వాణి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: బాలికలు సమాజంపై అవగాహనతో మెలగాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వాణి సూచించారు. చిన్నచెరుకూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సంగంలో సరఫరాకు ఆటంకం

సంగం, న్యూస్‌టుడే: సంగంలో గబ్బిళం విద్యుత్తు తీగలకు తగలడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సంగం విద్యుత్తు ఉపకేంద్రం నుంచి పెరమన, కొరిమెర్ల నీలాయపాళెం గ్రామాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు సరఫరా చేసే తీగలకు సంగం, కొరిమెర్ల గ్రామాల మధ్య గురువారం రాత్రి గబ్బిళం తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. అది కిందపడకపోవడంతో సరఫరా నిలిచింది. శుక్రవారం ఉదయం డిస్కం సిబ్బంది ఎట్టకేలకు గమనించి తొలగించారు. సరఫరా పునరుద్ధరించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కొడవలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవలని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ అన్నారు. నార్తురాజుపాళెంలో ఒక సంస్థ ఆధ్వర్యంలో కిశోర బాలికల కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బాలికలకు వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి దిశగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలు

ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యక్షులు నారాయణ, రైతులు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందిస్తామని సహకార సంఘం అధ్యక్షులు నారాయణ పేర్కొన్నారు. మండలంలోని పేడూరు సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. సభ్యులు, అధికారులు రైతులతో కలిసి సహకార ప్రతిజ్ఞ చేశారు. సీఈవో రమణమూర్తి, ఏవో శిరీషారాణి, క్రిభ్‌కో మేనేజర్ మురళీధర్‌రెడ్డి , సహకార సంఘం సభ్యులు శీనయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడి... ఎక్కువ రాబడి

సంగం : వరి సాగు చేసే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం పని చేస్తుందని కోవూరు ఏడీఏ అనిత తెలిపారు. సంగంలో శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత పంట కాలంలో వ్యవసాయ శాఖ, రైతుల సమన్వయంతోనే అధిక దిగుబడులు లభించాయని పేర్కొన్నారు. ఏవో శశిధర్ హాజరయ్యారు.

తాగు నీటి బోరు ఏర్పాటు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణం మోడల్ ఎస్టీ కాలనీలో సాంబశివా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంచి నీటి బోరు ఏర్పాటు చేశారు. కాలనీలో బోరు మరమ్మతులకు గురై 120 కుటుంబాల వారు ఇక్కట్లు పడుతున్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం బోరు వేసి స్థానికులకు అందుబాటులోకి తెచ్చారు. కార్యక్రమంలో సభ్యులు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి చేయూత

అనంతసాగరం, న్యూస్‌టుడే: బడిలో పాఠాలు చెప్పడంతో తమ బాధ్యత తీరిందని భావిస్తున్న ఈ రోజుల్లో విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పది పరీక్షల ఫీజును శుక్రవారం విద్యార్థుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డికి అందజేశారు. 24 మంది విద్యార్థులకు గాను రూ.3 వేలు నగదు అందించారు.

చదువులో మేటి.. క్రీడల్లో లేరు సాటి

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ఇందుకూరుపేట

ఇటీవల జరిగిన క్రీడల్లో పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వీరంతా చదువులో రాణిస్తూ.. ఆసక్తి ఉన్న వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపుతున్నారు. పొదలకూరులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు 748 మంది విద్యనభ్యసిస్తున్నారు. నాణ్యమైన బోధనతో పాటు అధునాతన సైన్స్ ల్యాబ్ సదుపాయం ఉంది. సద్వినియోగం చేసుకొని పదిలో ప్రగతి సాధిస్తున్నారు. గతేడాది విద్యా సంవత్సరంలో 140 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 120 మంది ఉత్తీర్ణులై 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 15 మంది 550 మార్కులకు పైగా సాధించారు. 2023-24లో 81 శాతం ఉన్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గత ఫలితాల్లో 86 శాతానికి పెరిగింది.

● ఎక్కడ క్రీడాపోటీలు జరిగినా పతకాలు సాధిస్తున్నారు. నెల్లూరు, చేవూరు, కాకినాడతో వివిధ ప్రాంతాల్లో జరిగిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపారు. బాక్సింగ్, రన్నింగ్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, హాకీ, ఖోఖో, పరుగు పందెం, లాంగ్ జంప్ తదితర విభాగాల్లో రాణిస్తున్నారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ, పీడీ దేవిక సహకారంతో వారికిష్టమైన పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు.

● గత రెండేళ్లలో ట్రిపుల్ ఐటీకి 15 మంది ఎంపికయ్యారు. 2024-25లో నూజివీడు, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలకు తొమ్మిది మంది అర్హత సాధించారు. ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగేళ్లపాటు వీరి బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుంది.

బాక్సింగ్‌లో రాణించిన విద్యార్థినులతో పీడీ

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలపై ఇందుకూరుపేటలో మైపాడు విద్యార్థులు అవగాహన కల్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం డేవిస్‌పేట మలుపు వద్ద వాహనాలను ఆపి శిరస్త్రాణం వినియోగం, సీటు బెల్టు ధరించడం, ప్రయాణాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కరపత్రాలు, ఫ్లెక్సీల రూపంలో చూపుతూ వివరించారు.

పొదలకూరులో 18 నుంచి పోటీలు

పొదలకూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈనెల 18 నుంచి క్రికెట్, త్రోబాల్, పోటీలు నిర్వహిస్తున్నట్లు పొదలకూరు ఎంఈవోలు రేణుక, శోభనాద్రిలు తెలిపారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పోటీలు నిర్వహిస్తామన్నారు.

In the Court of the Vth Addl. District Motor Accident Claims Tribunal Judge, Nellore
M.V. O.P. No. 277 / 2018
1. Kalikiri Padma
2. Kalikiri Raghu -Claimants
Vs.
1. Bheemireddy Krishna Reddy and 2 others - Respondents
NOTICE to 1st Respondent
Bheemireddy Krishna Reddy S/o. Late Venkata Reddy Venkateswara puram Village, Sangam Mandal, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో క్లెయిమెంట్స్ యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుచూ పై వారి కోర్టులో పిటిషన్ దాఖలుచేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 20-11-2025న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
G. రాజగోపాల్‌రెడ్డి, B.Com., B.L., అమరబాల గంగాధరరావు M.A., B.L., అడ్వకేట్స్, నెల్లూరు

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

కోలాహలంగా బాలల దినోత్సవం

ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

న్యూస్‌టుడే బృందం, నెల్లూరు: నగరంలో శుక్రవారం బాలల దినోత్సవం కోలాహలంగా జరిగింది. విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు, అధికారులు ప్రదర్శనలు చేశారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన చిన్నారుల ర్యాలీని పీడీ హేనాసుజన్ ప్రారంభించారు. డీఎంహెచ్‌వో సుజాత, కార్మిక శాఖ అధికారి విజయకుమార్, బాలల సంరక్షణ అధికారి సురేశ్, సీఐ కృష్ణారెడ్డి, డీకే మహిళా కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ వాకాటి విజయకుమార్ బహుమతులు పంపిణీ చేశారు. మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పార్కులో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సీనియర్ పీడియాట్రిషియన్ ఉదయకీర్తి, జి.వెంకటసురేష్ చిన్నారుల్లో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

ఆందోళన చేసున్న ఉద్యోగులు

స్త్రీ శక్తి పథకంలో సమస్యలపై ఆర్టీసీ సిబ్బంది నిరసన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ఆర్టీసీలో స్త్రీ శక్తి పథకంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఈవిషయమై శుక్రవారం నగరంలోని ఆర్టీసీ రెండో డిపో ఆవరణలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రవేశపెట్టిన తర్వాత చేసిన సస్పెన్షన్లు రద్దు చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి, విద్యుత్తు బస్సులను ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడపాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు షబ్బీర్, డిపో అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి చంద్ర, గౌరవాధ్యక్షుడు ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

16న వన మహోత్సవం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : జిల్లా గౌడ సంక్షేమ, ఉద్యోగులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన కార్తిక వన మహోత్సవాన్ని చేపట్టనున్నామని గౌడ సంక్షేమ సంఘం నాయకుడు ఉదయగిరి నరసింహం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో వీటిపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం నెల్లూరు గ్రామీణ మండలం కనుపర్తిపాడులోని సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే చర్యలు: సీఐ

నెల్లూరు (నేర విభాగం): నగరంలో ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని సౌత్‌ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆటోడ్రైవర్లకు సర్వోదయ కళాశాల ప్రాంగణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటాయించిన ప్రాంతాల్లోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. అతిక్రమిస్తే వాహనాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఎస్సై చంద్రమౌళి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఎన్టీఆర్‌నగర్‌లో సరస్వతి స్కూల్ ఎదురుగా కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. మురుగునీరు ముందుకు కదలడం లేదు. దుర్వాసన భరించలేకున్నాం. – సాయి

సమాధానం: సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. – **డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి**

? కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డు బిలాల్ మసీదు ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్లలో ఉండలేకున్నాం. – **రషీదా**

✓ దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. – **కనకాద్రి, నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి**

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

శాంతిభద్రతలే ముఖ్యం.. రౌడీ షీటర్లపై ఉక్కుపాదం

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ముఖాముఖి

'న్యూస్‌టుడే'తో దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ కల్యాణ్‌రాజు

రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపుతాం.. నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటాం.. రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచి శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.. ఇవీ దర్గామిట్ట ఇన్‌స్పెక్టరుగా బాధ్యతలు చేపట్టిన కల్యాణ్ రాజు ప్రాధమ్యాలు. తన పరిధిలో తీసుకుంటున్న చర్యలను 'న్యూస్‌టుడే'కు వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఒక వైపు బందోబస్తు.. మరో వైపు విధులు: మా పరిధిలో వీఐపీల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. నిత్యం ఉన్నతాధికారులు, మంత్రులు వస్తుంటారు. వారికి రక్షణ కల్పించాలి. ఈ క్రమంలో బందోబస్తుతో పాటు సాధారణ విధులు చేపట్టాలి. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ.. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం.

నేరగాళ్ల కదలికలపై నిఘా : స్టేషన్ పరిధిలో 40 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారితో పాటు పలువురిపై నిఘా పెట్టాం. నేరాల్లో పాలు పంచుకుంటున్న ప్రతిఒక్కరిపై దృష్టి సారించాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే స్టేషన్ పరిధిలో ఉన్న వారిని పిలిపించి హెచ్చరికలు జారీ చేశాం. ప్రజాజీవనానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశాం.

సీసీ కెమెరాలు లేకుంటే నోటీసులు

వాణిజ్య ప్రాంతాలు, ప్రార్థనా మందిరాలు, జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటుచేయించాం. వాణిజ్య ప్రాంతాల్లో కెమెరాలు లేకుంటే వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో ఎలా ఉన్నాయో గుర్తిస్తున్నాం. అవసరం ఉన్న చోట్ల సీఎస్సార్ నిధులతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

మహిళలకు రక్షణ కల్పించేలా..

స్టేషన్ పరిధిలో విద్యా సంస్థలు, పలు శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ సమయంలో ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకునేలా శక్తి టీం సభ్యులతో గస్తీ చేయిస్తున్నాం. రోజుకో ప్రాంతంలో తిరుగుతూ. యువతులు, విద్యార్థినులతో మాట్లాడి మేమున్నామని భరోసా కల్పిస్తున్నారు. శక్తి యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వాటిని వివరిస్తూ ప్రతి యువతి, విద్యార్థినులు డౌన్‌లోడ్ చేసుకునేలా చేస్తున్నాం. స్టేషన్ పరిధిలో రక్షక్, బ్లూకోల్ట్స్ వాహనాలు తిరుగుతుంటాయి. అనుమానాస్పదంగా ఉన్న వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటున్నాం. మహిళలకు భద్రత కల్పిస్తున్నాం.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో నుడా పరిధిలో నిర్మించనున్న ఇళ్లపై హౌసింగ్ పీడీ వేణుగోపాల్‌తో చర్చించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లు నాసిరకంగా ఉన్నాయని విమర్శించారు. తాము కట్టించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇస్తే మాకు పేరు వస్తుందని గత ప్రభుత్వంలో జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. జగనన్న కాలనీల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. వీటి కాంట్రాక్టు పనులను వైకాపా ఎమ్మెల్యేలు తీసుకుని దోచుకున్నారని తెలిపారు. సమావేశంలో సెక్రటరీ అల్లంపాటి పెంచలరెడ్డి పాల్గొన్నారు.

నీరు కలుషితం.. వ్యాధుల భయం

నగరంలోని కొత్తూరు వైఎస్సార్ నగర్‌లో తాగునీరు కలుషితమవుతోంది. వీధి కుళాయిల చుట్టూ మురుగునీరు చేరడంతో నీరు పట్టుకునేందుకు మహిళలు అవస్థలు పడుతున్నారు. ఈ నీరు తాగితే వ్యాధులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

కాలువల్లో మొక్కలు.. సాగని ప్రవాహం

నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రగతి నగర్‌లోని 'బి' బ్లాకు తొమ్మిదో వీధిలోని కాలువల్లో మొక్కలు పెరిగాయి. దీంతో మురుగునీరు సాఫీగా ప్రవహించడం లేదు. దోమలు ఉద్ధృతమవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాళెం)

రోడ్డెక్కిన మురుగు.. భరించలేని దుర్గంధం

నగరంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి వెళ్లే రోడ్డు వద్ద కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరుతుంది. దుర్గంధంతో ఈమార్గంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కాలువల్లో పూడిక తీయాలని ఈప్రాంతవాసులు వేడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ● కొండాయపాళెం సబ్‌స్టేషన్ పరిధిలో నక్కలగుంట, గంగోత్రినగర్, ఎలుకలపాళెం తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుంది. ● ఏకే నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్‌జీవో కాలనీ, టీచర్స్ కాలనీ, ఉప్పుకట్టల వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు. ●బీవీ నగర్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాగుంట లేఅవుట్, కింగ్స్ కోర్టు, ఆవ న్యూస్ కాలనీ, డీమార్ట్ తదితర ఏరియాల్లో సరఫరా నిలిపేస్తారు. ● డీస్తార్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గౌతమినగర్, ప్రగతినగర్, సూర్యప్రకాష్ కాలనీ, వెంకిరెడ్డి కాలనీ, నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుంది. ఈవిషయాన్ని గుర్తించాలని ఈఈ సూచించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: KOVUR
E.P. No. 12 / 2022
O.S. No. 214 / 2014
1. Kolla Venkata Subba Raghava Prasad (Since died) 2. Kolla Ramadevi and 3 others - DHrs / Plaintiffs
Vs.
Tanjavuru Nageswaramma - J.Dr/ Defendant
Notice to J.Dr.
Tanjavuru Nageswaramma, W/o. Venkateswara Rao, residing at Kallurupalli Housing Board Colony, Kallurupalli, Nellore
... 21-11-2025 ... 10.30 ...
వై.వెంకటసుబ్బయ్య, B.Sc., B.L., పి.వి.రేవంత్, B.Com., LL.B., డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్, కోవూరు.

మధుమేహం నియంత్రణ తప్పనిసరి

గోడపత్రాలు విడుదల చేస్తున్న వైద్యులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్): వయసుతో సంబంధం లేకుండా వస్తున్న మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని నారాయణ ఆసుపత్రి ఆడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ హరీష్ సూచించారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రిలో డయాబెటిక్ చెకప్ గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధుమేహం గురించి అందరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని, ఇది అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణలో ఉంచుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సునంద, సిద్ధానిఖిత్, రాజేష్‌కుమార్, మంజుప్రియ, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ఉగ్రదాడులకు కేంద్రమే బాధ్యత వహించాలి

ప్రదర్శన చేస్తున్న ఇన్సాఫ్ నాయకులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడో ఒక చోట ఉగ్రదాడులతో ప్రజల ప్రాణాలు పోతుంటే కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ ఆరోపించారు. దిల్లీలో ఇటీవల జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శుక్రవారం నగరంలోని ఆజాద్ సెంటర్‌లో ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగే సమయంలో ఎక్కడో ఒక చోట ఇలాంటి దాడులు జరుగుతున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్‌అహ్మద్, నగర అధ్యక్షులు లతీఫ్, కార్యదర్శి షాజహాన్, టీడీపీ నాయకులు మున్నా, అహ్మద్‌బాషా, ఉమర్, రియాజ్, ఫిరోజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనశైలిపై ప్రచారం

మాట్లాడుతున్న అపోలో ఆసుపత్రి వైద్యులు

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: అవగాహనతో మధుమేహ వ్యాధి నియంత్రించుకోవచ్చని అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇది జీవనశైలి వ్యాధుల్లో ఒకటని పేర్కొన్నారు. దీనికి అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, ఆహార అలవాట్లు, మానసిక ఒత్తిడి, వంశ పారంపర్యం తదితర అంశాలు ప్రధాన కారణమన్నారు. 'ఆరోగ్యకరమైన జీవనశైలి.. మధుమేహ రహిత జీవితం' అనే సందేశంపై ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనిట్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి, ఎండోక్రైనాలజిస్టులు డాక్టర్ సర్వాణి, డాక్టర్ ఎంవీ రామ్మోహన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NELLORE
E.P. No. 163 / 2024
O.S. No. 585 / 2019
Tammireddy Madhavaiah - DHR/ Plaintiff
Vs.
1. Pandiri Eswaramma 2. Pandiri Bhavani 3. Pandiri Venkatesh (Defendants No. 3 being minor represented by his guardian next friend and mother 1st defendant Pandiri Eswaramma) - J.Drs/ Defendants
వేలం ప్రకటన
... 04-12-2025 ... 10.30 ...
E.P. SCHEDULE PROPERTY
SPSR Nellore District - Gudur Registration District - Indukurupet Sub-Registration - Nellore Rural Mandal - Narayana Reddy Pet Panchayat - Gudipallipadu majara Narayana Reddy Pet area - Eswaraiah Thota - Sy. No. 397-1 - House No. 28/1/B-3/93 - Assessment No. 1031103074 - an extent of 15 ankanams or 120 sq. yds site including constructed ACC house - bounded by East: House of Badiginti Hyma, South: 6'-00" feet way, West: House of Suudha Sithaiah, North: Vacant site of Thidaa Ramamurthy. With all easementary rights. DHR Value of Rs. 6,50,000/- Field Assistant Value of Rs. 7,00,000/-
S.V.M.K.V. Prasad Rao, B.Com., LL.B., డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.

25న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు ఈనెల 25వ తేదీ నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు, అనంతరం మూడు నుంచి నాలుగు గంటల వరకు నిర్వహిస్తారు. ఈవిషయమై జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో ఇన్‌ఛార్జి సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి శుక్రవారం సమావేశమయ్యారు.

ప్లాను ప్రకారమే నిర్మాణాలు

నెల్లూరు(నగరపాలకసంస్థ): భవన యజమానులు నిర్దేశించిన ప్లాను ప్రకారం నిర్మాణం చేసేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిటీప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు, టీపీబీవోలు, వార్డు సచివాలయ ప్లానింగ్, రెగ్యులైజేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు. 27వ డివిజన్ రిత్విక్ ఎన్‌క్లేవ్, జాకీర్‌హుస్సేన్‌నగర్‌లో పర్యటించారు. నక్ష ప్రాజెక్టుపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

కుష్ఠు బాధితులను గుర్తించాలి

నెల్లూరు (మార్కెట్ సెంటర్): ఇంటింటికీ వెళ్లి కుష్ఠు బాధితులను గుర్తించాలని జిల్లా లెప్రసీ అధికారి ఖాదర్‌వలి సూచించారు. జనార్దన్‌రెడ్డి కాలనీ, చంద్రమౌళినగర్, వెంగళరావునగర్ ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన సర్వేని పరిశీలించారు. బీవీనగర్‌లోని డామెన్ ఫౌండేషన్ ట్రస్ట్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

నెల్లూరు (విద్య): లైట్స్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టేపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

ఎం.ఐ సినిమాస్.: స్క్రీన్. 1 శివ(తెలుగు), నువ్వు వస్తానంటే నేనొద్దంటానా (తెలుగు) స్క్రీన్ .2. కాంత(తెలుగు) స్క్రీన్..3. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు),నువ్వు వస్తానంటే నేనొద్దంటానా (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 1..దేదే ప్యార్ దే 2 (హిందీ) స్క్రీన్ 2..ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), సీత ప్రయాణం కృష్ణతో, (తెలుగు)స్పైడర్ 2 (ఇంగ్లిష్) స్క్రీన్ 3.. జిగ్రీస్ (తెలుగు), ది రన్నింగ్ మాన్ (ఇంగ్లిష్) స్క్రీన్.4..శివ (తెలుగు) స్క్రీన్.5 కాంత (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్.. 1. కాంత (తెలుగు) స్క్రీన్..2.. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), ది రన్నింగ్ మ్యాన్ (ఇంగ్లిష్) స్క్రీన్..3.. శివ (తెలుగు) .దేదే ప్యార్ దే 2 (హిందీ)స్క్రీన్..4..సంతాన ప్రాప్తిరస్తు (తెలుగు), దేదే ప్యార్ దే 2 (హిందీ), జిగ్రీస్ (తెలుగు)

భాజపా శ్రేణుల సంబరాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో నగరంలో భాజపా శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. శుక్రవారం పార్టీ కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కర్నాటి ఆంజనేయ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్‌కుమార్ తదితరులు మాట్లాడారు. మూలాపేట అలంకార్ సెంటర్‌లో భాజపా నేత మిడతల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో శుక్రవారం రాత్రి నగరంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద అగ్నిప్రమాదం జరిగింది. పూల శీనయ్య పూజ సామగ్రి విక్రయిస్తున్న దుకాణంలో రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రేగాయి. దీంతో అందులోని వస్తువులన్నీ కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. లీడింగ్ ఫైర్‌మెన్ చంద్ర, కానిస్టేబుళ్లు రియాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఇరుకళల ఆలయంలో పనులకు అంకురార్పణ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగర గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో అభివృద్ధి పనులకు శుక్రవారం తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఈవో కృష్ణ, దాతలు చిన్నబాబు, తదితరులు మాట్లాడుతూ రూ.20 లక్షలతో ఆలయంలో ముఖద్వార నిర్మాణంతో పాటు పలు పనులు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ఆలయ ఛైర్మన్ సురేంద్ర, ఏసీ జనార్దనరెడ్డి, ట్రస్టు కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుకు శంకుస్థాపన

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : నగరంలోని 20వ డివిజన్ హనుమాన్ జంక్షన్ వద్ద రూ.23 లక్షలతో సీసీ రోడ్డుకు శుక్రవారం తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, కార్పొరేటర్ మహేష్‌బాబు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి ఆలయంలో వైభవంగా కార్తిక పూజలు

రాజరాజేశ్వరి అమ్మవారు

నెల్లూరు(దర్గామిట్ట), న్యూస్‌టుడే: కార్తిక శుక్రవారం కావడంతో నగరంలోని రాజరాజేశ్వరి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పూజలు చేసి దీపాలు వెలిగించారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఈవో జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. మూలాపేటలో భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ వైభవంగా చేశారు.

వైభవంగా పుష్పాభిషేకం

పూలగంపలతో వస్తున్న భక్తులు

నెల్లూరు(జడ్పీ): నగరంలోని బాలాజీనగర్‌లో సీతారామస్వామి మందిరంలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామికి శుక్రవారం పుష్పాభిషేకం కన్నులపండువగా సాగింది. వికాస్ ప్రజాహిత సేవాసమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేశారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా కర్తం ప్రతాప్‌రెడ్డి, జ్యోతి దంపతులు వ్యవహరించారు. అన్నదాన ప్రసాదాన్ని రాఘవ సుధాకర్, కుమారి దంపతులు అందజేశారు. ఆలయ ఛైర్మన్ తన్నీరు మస్తాన్ రావుతో పాటు కమిటీ సభ్యులు రత్నం ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని మద్రాస్ బస్టాండ్ కూడలిలో నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, నగర అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నాయకులు

శాశ్వత చర్యలతోనే సమస్యలకు పరిష్కారం!

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నగరంలో గంటపాటు ఓ మోస్తరు వర్షం కురిస్తే చాలు.. కొన్ని ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇది ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతోంది. ఈసారి మొంథా తుపాన్ వచ్చిన సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా కార్పొరేషన్ అధికారులు రోడ్లు చెరువుల్లా మారిపోయే ప్రాంతాలు గుర్తించారు. వాటి వద్ద ఎర్ర రిబ్బన్లు కట్టారు. అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కాలువలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు ధ్వంసం చేశారు. అన్ని ప్రాంతాల్లో ఇలాగే చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

దర్గామిట్ట రోడ్డులో వర్షపు నీటినిల్వ గుంతను గుర్తించి రిబ్బను కట్టిన సిబ్బంది

పనుల సమయంలోనే లోపం

లక్షలాది రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేస్తారు. పనులు చేసే ముందు భవిష్యత్తులో వచ్చే సమస్యలపై ఇంజినీరింగ్ అధికారులు ఆలోచించడం లేదని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ముందుగా తీసుకునే కొలతల్లో లోపమో, రోడ్డు నిర్మాణ సమయంలో నిర్లక్ష్యమో.. పర్యవేక్షణ, నాణ్యతా లోపమో తెలియదు గానీ పలు ప్రాంతాల్లో వర్షం పడితే నీరు ఆగి నీటి గుంతలు ఏర్పడుతున్నాయి. నీటి పారుదల లేక.. పలు రోడ్లు చెరువుల్లా దర్శనమిస్తుంటాయి.

నీరు నిలిచేది ఇక్కడే : నగరంలోని గాంధీనగర్, వేదాయపాళెం సెంటర్, నిప్పోసెంటర్, బట్వాడిపాళెం, మూలాపేట, లీలామహల్ రోడ్డు, వీఆర్‌సీ కూడలి, సత్యసాయి పాత సదన్ సమీపాన కలెక్టర్ నివాస భవనానికి ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డు మీద, జిల్లా పరిషత్ ప్రధాన కార్యాలయానికి వెళ్లే దారిలో, కేవీఆర్ పెట్రోల్ బంకు కూడలికి సమీపంలో, దర్గామిట్ట రోడ్డు సమీపాన ఇలా పలుచోట్ల చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. వర్షం నీరు పోయే కాలువలు లేక పలు వీధుల్లో ఈ దుస్థితి ఉంది. మరికొన్ని చోట్ల కాలువలున్నా.. రోడ్డు కొలతల్లో సమతుల్యత లేక ఈ పరిస్థితి ఎదురవుతోంది. నీటి గుంతల్లా మారే ప్రాంతాలు గుర్తించి అక్కడ శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అక్కడ రోడ్లు, కాలువలు నిర్మించడం, ఎత్తు పల్లాలు సరిచేయడం వంటి పనులు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

Memorial Service
The death of one that belongs to the Lord is precious in his sight. Psalms 116:15

With profound grief and sorrow we Inform the sad demise who left on 11th, Tuesday, November 2025.
We request your kind presence Memorial Service will be held on 15th Saturday, November, 2025, 10.30 am onwards at Our Own Residence, Near 17th Cross Road, Balaji Nagar, Nellore - 524002.
In Loving memory of SRI P.E.VIJAYAM M.A., M.Ed., M.A., B.L., Advocate Rtd. Physical Director in Govt. B.Ed College & Senior Advocate, Nellore.
Yours.. Family Members

అంత్యక్రియలు

ఆప్యాయతానురాగాలు పంచిన అమృతమూర్తి, మా ఇంటి దైవం, మా తండ్రి గారైన శ్రీ దేగా నరసారెడ్డి గారు తేది: 14-11-2025 శుక్రవారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. శ్రీ దేగా నరసారెడ్డి గారు
జననం : 14-11-1951
మరణం : 14-11-2025
అంత్యక్రియలు : తేది: 15-11-2025 శనివారం ఉదయం 9.00 గంటలకు నెల్లూరు ఇస్కాన్‌సిటీ, హనుమాన్ జంక్షన్ ఎదురుగా సృష్టి విల్లాస్‌లోని వారి నివాసం నెం: 3 నుండి అంతిమయాత్ర బయలుదేరును. కావున తెలియజేయుచున్నాము.
కుమారుడు - కోడలు: దేగా దినేష్ - దేగా సాయి మాళవిక
భార్య: దేగా ప్రమీల మరియు కుటుంబసభ్యులు

అలరించిన సంగీత కచేరీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సాయికుల్వంత్ మందిరంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు రూపా పనేసర్ బృందం సంగీత విభావరి నిర్వహించారు. సితార వాయిద్యంతో ఆలపించిన సంగీత కచేరీ భక్తులను అలరించింది. సత్యసాయి, సర్వదేవతామూర్తులను కీర్తిస్తూ నిర్వహించిన కచేరీ భక్తులను పరవశింపజేసింది. సంగీత బృందాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ఘనంగా సత్కరించారు. వేలాది మంది భక్తులు బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

సంగీత కచేరీ నిర్వహిస్తున్న రూపాపనేసర్

నేడు ప్రశాంతి నిలయంలో..

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం ప్రశాంతి నిలయంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి.
- ఉదయం 8 గంటలకు వేదం
- 9 గంటలకు సత్యసాయి భక్తిగీతాలాపాలన
- 9.30కు మంగళహారతి
- 9.30 నుంచి మహాసమాధి దర్శనం
- సాయంత్రం 4.30కు వేద పఠనం
- 5 గంటలకు దానాగార్జీ బృందం సంగీత విభావరి
- 6 గంటలకు మహామంగళహారతి
- 6 నుంచి మహాసమాధి దర్శనం

17 నుంచి శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోజూ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రముఖ సంగీత నృత్య కళాకారులు ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. 17న శ్రీదేవి బృందం(అనంతపురం), 18న శ్రీసాయి విద్యాలయం బృందం(పుట్టపర్తి), 19న శాంతి గ్రూపు కళా బృందం (అనంతపురం), 20న కల్యాణచక్రవర్తి బృందం(అనంతపురం), 21న శ్వేతా ప్రసన్న డాన్స్ అకాడమీ భరతనాట్యం బెంగళూరు బృందం, 22న శ్రీలలిత నాట్యకళానికేతన్ బృందం(ధర్మవరం), 23న బెంగళూరుకు చెందిన రాగిణి అయ్యార్ కళాకారుల బృందం ప్రదర్శన నిర్వహిస్తారని తెలిపారు. వేడుకల సందర్భంగా 15 నుంచి 25వ తేదీ వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజారులో చేనేత హస్త కళలు, ఆహార ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నేడు కేంద్ర మంత్రి రాక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్‌గోయల్ శనివారం పుట్టపర్తికి రానున్నారు. విశాఖపట్నం నుంచి ప్రత్యేక విమానంలో సాయంత్రం 3గంటలకు పుట్టపర్తికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో శాంతిభవన్ అతిథి గృహం చేరుకుంటారు. సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు.

పిలవకనే పలికే ఆప్తులు

ప్రపంచానికే ఆదర్శం.. సత్యసాయి సేవాదళ్

రోగికి చేయూత అందిస్తున్న సభ్యులు

ఈనాడు, పుట్టపర్తి: నిరుపేద మొదలుకొని కోటీశ్వరుల వరకు.. పదవులు, హోదాలు, విలాసవంతమైన జీవితాలను పక్కనపెట్టి అక్కడ భక్తుల సేవలో తరిస్తారు. ఖ్యాతి కోసం కాదు.. ప్రచార ఆర్భాటం మచ్చుకైనా కనిపించదు. ఆత్మీయత, ఆరాధనాభావంతో నిండు మనస్సు, త్రికరణ శుద్ధితో విధులు నిర్వహిస్తారు సత్యసాయి సేవాదళ్ సభ్యులు. ఎవరూ పిలవకనే.. ఏదీ ఆశించకనే.. చెత్త ఊడ్వటం మొదలుకొని.. ఆసుపత్రుల్లో రోగులకు సహాయపడటం వరకు అన్ని పనులు వారే చేస్తారు.

2.25 లక్షల సేవాదళ్ కార్యకర్తలు

సత్యసాయిబాబా పేరుతో ప్రపంచవ్యాప్తంగా సేవాదళ్ సభ్యులు ఉన్నారు. సుమారు 512 జిల్లాల్లో ఈ వ్యవస్థ ఉంది. ప్రతి జిల్లాలోని తాలూకా, మండల కేంద్రాల్లో సమితులున్నాయి. మొత్తం 7,800 సమితులు సత్యసాయి సేవా సంస్థలుగా విరాజిల్లుతున్నాయి. 2.25 లక్షల సేవాదళ్ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో 1,500 మందికి తక్కువ కాకుండా.. అంటే 700 నుంచి 750 మంది పురుషులు, అంతే సంఖ్యలో మహిళలు సేవలందిస్తుంటారు. వారికి వారం నుంచి 10 రోజులకు ఒక షెడ్యూల్ ఇస్తారు. మొత్తం 36 నుంచి 37 షెడ్యూళ్లలో అన్ని రాష్ట్రాల కార్యకర్తలు వచ్చి పని చేస్తుంటారు. సెక్యూరిటీ గార్డు మొదలుకొని ఆసుపత్రుల వరకు అన్ని కార్యక్రమాలు, సేవల్లో వీరుంటారు.

"ప్రపంచవ్యాప్తంగా 1955లో సత్యసాయి సేవాదళ్ వ్యవస్థను సత్యసాయి స్థాపించారు. 20 మంది మహిళలు, 15 మంది పురుషులతో ప్రశాంతి నిలయం వేదికగా ప్రారంభమైంది. ఆ తర్వాత సత్యసాయి సేవా సంస్థలకు ఆయన నాంది పలికారు. 1963 నుంచి పుట్టపర్తిలోనే మొదటి భజన మండలి, ఆ తర్వాత ముంబయిలో సత్యసాయి సేవా సమితి ఏర్పడింది. అలా ప్రపంచవ్యాప్తంగా 156 దేశాల్లో సత్యసాయి సేవా సంస్థలు విరాజిల్లుతున్నాయి."

సొంత ఖర్చులతో..

➡ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు వారికి ఇస్తున్నదేంటంటే భోజనం, వసతి మాత్రమే. ట్రస్టు మొదలుకొని విభాగాధిపతుల వరకు సేవాదళ్‌పై ఎనలేని ఆదరణ, ప్రేమ, అభిమానం చూపిస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి సేవలు అందించి తిరిగి వెళుతుంటారు.

➡ సేవాదళ్ విధానాన్ని తిరుమలలో అమలు చేసేందుకు ప్రత్యేక బృందం ప్రశాంతి నిలయం చేరుకుని అధ్యయనం చేసింది. దశలవారీగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

➡ దేశంలో ఎక్కడైనా ఎలాంటి విపత్తులు సంభవించినా నిస్వార్థంతో ముందుండి సహాయక చర్యలు చేస్తారు. ఎవరూ పిలవకుండానే వెంటనే చేరుకుని పనిచేస్తారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ట్రస్టీ రత్నాకర్ సారథ్యంలో అఖిలభారత సేవాసంస్థల అధ్యక్షుడు నిమిష్‌పాండే ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

పుట్టపర్తిలో అడుగడుగునా నిఘా

■ సీసీ కెమెరాలు, డ్రోన్లు వినియోగం ■ ఈనాడుతో ఎస్పీ సతీశ్‌కుమార్

ఈనాడు, పుట్టపర్తి: పుట్టపర్తిలో అణువణువూ పరిశీలిస్తున్నామని, తనిఖీలు చేయనిదే ఏ ఒక్క వ్యక్తి, వాహనాన్నీ అనుమతించేది లేదని జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ స్పష్టం చేశారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో బందోబస్తు, ప్రముఖుల భద్రత, ట్రాఫిక్ సమస్య, తదితర అంశాలపై 'ఈనాడు' ఆయనతో ముఖాముఖి మాట్లాడింది. ఆ వివరాలు ఎస్పీ మాటల్లోనే..

పటిష్ఠ బందోబస్తు

ఉత్సవాలకు ఇక్కడి వారితోపాటు, ఇతర ప్రాంతాల నుంచి 2,500 మంది పోలీసులను పిలిపిస్తున్నాం. వీరికితోడు గ్రేహౌండ్స్, ఏఆర్ దళాలు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశాం. పట్టణంలో ఇళ్లు, దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. ఈనెల 15 తర్వాత పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తాం. నిఘా కోసం 330 ఆధునిక సీసీ కెమెరాలు, 9 డ్రోన్‌లు ఉపయోగిస్తున్నాం.

సజావుగా రాకపోకలు ..

ఈనెల 15 నుంచి 19 వరకు రోజుకు 70 వేల నుంచి 80 వేలు, తర్వాత 23 వరకు రోజూ లక్ష మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేశాం. అందుకనుగుణంగానే భద్రతా ఏర్పాట్లు చేశాం. ఎక్కడికక్కడ వాహనాలను పార్కింగ్ ప్రాంతాలకు తరలించి అక్కడి నుంచి భక్తులు నడకమార్గంలో మందిరానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశాం. ఎవరైనా నడవలేని స్థితిలో ఉంటే వాహనాల్లో తరలించాలన్న దానిపై పరిశీలిస్తాం. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సజావుగా సాగిపోయేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం.

ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు

ఈనెల 19న ప్రధానమంత్రి, 22న ఉపరాష్ట్రపతి, 23న రాష్ట్రపతి హాజరవుతున్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. వీఐపీలు, వీవీఐపీల వాహనాలు మాత్రమే పట్టణంలోకి అనుమతిస్తున్నాం. ప్రముఖులకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పిస్తున్నాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్, ఆక్టోపస్, ఇతర దళాలు రంగంలోకి దిగుతాయి.

ప్రజాసహకారం అవసరం

ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలంటే ట్రాఫిక్ సమస్య లేకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకు భక్తులు, స్థానికుల సహకారం ఎంతో అవసరం. సహకరిస్తే వేడుకలు విజయవంతంగా సాగుతాయి.

17న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 17న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని పేర్కొన్నారు.

ప్రగతి తప్పుతున్న చక్రాలు

ఆగుతూ.. సాగుతూ ఆర్టీసీ ప్రయాణం

కదిరి, పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణం సురక్షితం.. క్షేమంగా గమ్యానికి చేరవచ్చు.. అంతేస్థాయిలో ప్రయాణికులకు నమ్మకం. అయితే రాష్ట్రంలో తరచూ బస్సు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యం.. శ్రీసత్యసాయి జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం.. సాంకేతిక లోపాల కారణంగా ప్రయాణం ఆగుతూ.. సాగుతోంది. ప్రాణాపాయం లేకున్నా ప్రమాదపు గంటలైతే తరచూ మోగుతూనే ఉన్నాయి. భయంతో జనం ఉలిక్కి పడుతున్నారు. అధికారుల భద్రతా చర్యల్లో కదలిక కనిపించక పోవటం మరింత ఆందోళనకు దారి తీస్తోంది.

జిల్లా:	శ్రీసత్యసాయి
ఆర్టీసీ డిపోలు:	6
బస్సులు:	272
అద్దె బస్సులు:	119
పదేళ్లు దాటిన సర్వీసులు:	66

"పుట్టపర్తి డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ అద్దె బస్సు 20 రోజుల క్రితం అనంతపురంలో వంద మందికి పైగా ప్రయాణికులతో బయల్దేరింది. బస్సు పుట్టపర్తి చేరుకునే సమయానికి 43 మంది ఉన్నారు. ఆ సమయంలో ఇంజిన్‌లో మంటలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్సును ఆపి వారిని దింపేయటంతో ప్రాణనష్టం లేకుండా ప్రమాదాన్ని నివారించగలిగారు."

"హిందూపురం డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు 15 రోజుల క్రితం కదిరిలో పరిమితికి మించి ప్రయాణికులతో బయల్దేరింది. 2 కి.మీలు ప్రయాణించకనే టైరు పగిలి ఆగిపోయింది. అదే డిపోకు చెందిన మరో బస్సులో ప్రయాణికులను ఎక్కించారు. ఆ బస్సు ఓడీసీ మండలం వారేవాండ్లపల్లి స్టేజీ దాటుతూనే టైరు దెబ్బతింది."

"పుట్టపర్తి డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు వారంరోజుల కిందట నల్లమాడ మండలం రాగానిపల్లి వద్ద సాంకేతిక కారణాలతో ఆగింది. అదే డిపోకు చెందిన అద్దె బస్సు అనంతపురం వెళ్తూ ధర్మవరం వద్ద బ్రేకులు పడక ద్విచక్రవాహనానికి ఢీకొంది. పెనుకొండ వద్ద మరో బస్సు 15 రోజుల కిందట ఆగిపోయింది."

ప్రథమ చికిత్స పెట్టెలేవీ?

రోడ్డు రవాణాలో ప్రధానంగా వాహనానికి టైర్లు, బరువు మోసే కట్టలు, బ్రేకులతోపాటు ఇంజిన్ ఆధారంగా ప్రయాణం సాగుతుంది. ప్రస్తుత వాటికే భద్రత కొరవడింది. ఫలితంగా తరచూ ప్రమాదాలకు తావిస్తోంది. ప్రతి బస్సులోనూ ప్రథమ చికిత్స పెట్టెలు, ఇంజిన్ వేడెక్కి మంటలు రేగితే ఆర్పటానికి సిలిండర్ వంటివి ఏర్పాటు చేయాలి. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అలాంటివేవీ కనిపించటం లేదు. కొన్ని బస్సుల్లో ప్రథమ చికిత్సకు అవసరమైన సామగ్రి లేకుండా ఖాళీ పెట్టెలు దర్శనమిస్తున్నాయి. ఒక బస్సుల్లో వందకు మించి జనం ఎక్కుతున్నారు. దీంతో బరువు అధికమై కట్టలు దెబ్బతింటున్నాయి. టైర్లు పగులుతున్నాయి. ఇంజిన్ వేడెక్కి మంటలు రేగుతున్నాయి.

కదిరి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ బస్సులో కనిపించని ప్రథమ చికిత్స పెట్టె, అగ్నిమాపక సిలిండర్

కదిరి-అనంతపురం ఎక్స్‌ప్రెస్‌లో ప్రథమ చికిత్స పెట్టెలో ప్లాస్టిక్‌వైరు, టేపులు

బాలలు భళా

జిల్లాలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆటపాటలు, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రదానం చేశారు.

– న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్ హిందూపురంలో..

టింబక్టు కలెక్టివ్ కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

ఆకట్టుకున్న స్టాళ్లు

కోలాటం ఆడుతున్న చిన్నారులు, మహిళలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: టింబక్టు కలెక్టివ్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని సంస్థ వ్యవస్థాపకులు మేరీ వటమట్టమ్, బబ్లూ గంగూలీ పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి సమీపాన శ్రీకృష్ణ మందిరం వద్ద సంస్థ 35వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు. వారితో కలిసి సేంద్రియ వ్యవసాయ, ఉత్పత్తుల, దివ్యాంగ ఉపకరణాలు, కల్పవల్లి అటవీ ఉత్పత్తులు, పురాతన ఆయుధాలు, దేశీయ పశువులు, సంప్రదాయ సేద్య పరికరాలు తదితర స్టాళ్లను ప్రారంభించారు. బహిరంగ సమావేశంలో వారు మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం సంస్థ స్థాపించినప్పటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులు వేరన్నారు. చిన్నారుల ప్రతిభ వికసించేందుకు, యువత హక్కులు సాధించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉమ్మడి భూములను కాపాడి భూమిలేని పేదలు, రైతు కూలీల అభ్యున్నతి దిశగా సంస్థ సాగుతుందన్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాడకం పెరుగుతోందని అది ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రజలు వీటి వినియోగం తగ్గించాలని కోరారు. మూడున్నర దశాబ్దాల కాలంలో వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం 45 వేల కుటుంబాలతో కలిసి పనిచేయడానికి ప్రజలే ముఖ్య కారణమన్నారు. సంస్థ ఈడీ సుకన్య మాట్లాడుతూ.. టింబక్టు సంస్థ అన్నివర్గాల ప్రజల కోసం పని చేయడం ఆదర్శనీయమన్నారు. బాలల సంఘాల చిన్నారులు, జానపద కళాకారులు, ప్రకృతి బడి విద్యార్థులు ప్రదర్శించిన కళలు, రాత్రి పౌరాణిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులు, పరికరాలను సభకు వచ్చిన వారు ఆసక్తిగా తిలకించారు.

చిరుధాన్యాలు, దేశీయ విత్తనాలతో రూపొందించిన ముగ్గు

విచారణకు వెళ్తూ.. విగతజీవిగా

సీఐ సతీష్‌కుమార్ మృతితో ఉలిక్కిపడిన అనంత

ఈనాడు, అనంతపురం, అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: తితిదే పరకామణి కేసులో కీలక వ్యక్తిగా ఉన్న సీఐ సతీష్‌కుమార్ మరణంతో అనంత ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అదే కేసులో సీఐడీ విచారణకు హాజరయ్యేందుకు రైలెక్కిన సతీష్‌కుమార్ గంట వ్యవధిలోనే పట్టాల పక్కన విగతజీవిగా మారిపోయారు. వృత్తిలో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన్ను గత పాలకులు పావుగా వాడుకుని అక్రమాలకు పాల్పడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సతీష్‌కుమార్ నోరు విప్పి నిజాలు చెబితే తమ బండారం బయటపడిపోతుందనే భయంతోనే ఆయన్న అంతమొందించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు సైతం ఇది హత్యేనని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆధారాల సేకరణలో నిమగ్నమయ్యారు.

సర్వజన వైద్యశాల మార్చురీ వద్ద సతీష్‌కుమార్ భార్య మమత, కుటుంబ సభ్యులు

కుటుంబసభ్యుల కన్నీటి పర్యంతం

సతీష్‌కుమార్ మూడు నెలల కిందట గుంతకల్లుకు బదిలీపై వచ్చారు. పరకామణి కేసులో విచారణకు ఇక్కడి నుంచే వెళ్లి వచ్చేవారు. గురువారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులకు చెప్పి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి బయలుదేరారు. తెల్లవారుజామున సతీష్‌కుమార్‌కు ఫోన్ చేసినా అందుబాటులోకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. కొన్ని గంటల్లోనే ఇంతటి విషాద వార్త వినాల్సి వస్తుందని వారు ఊహించలేదు. రైల్వే పోలీసుల నుంచి సమాచారం అందుకున్న భార్య, తల్లి, సోదరుల రోదన మిన్నంటింది. కొడుకు మరణవార్త వినగానే పత్తికొండలో ఉన్న తల్లి హృదయం తల్లడిల్లింది. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం జీజీహెచ్ తీసుకొచ్చిన సతీష్‌కుమార్ మృతదేహాన్ని చూసి భార్య, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

నేటి నుంచి బాలయ్య పర్యటన

హిందూపురం: ఎమ్మెల్యే బాలకృష్ణ శనివారం నుంచి సోమవారం వరకు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర తెలిపారు. శనివారం సాయంత్రం కొడికొండ హిల్స్‌గెస్ట్ హౌస్‌లో అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం, 16న మలగూరులో రూ.26.5లక్షలతో నిర్మించిన పశువుల ఆసుపత్రి ప్రారంభించి వాల్మీకి దేవాలయాన్ని సందర్శిస్తారు. అనంతరం బస్టాండులో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ ఆసుపత్రిని ప్రారంభించి.. బాలాజీ కూడలిలో రూ.92.5కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరించనున్నారు. 17న రూ.45 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తారు.

నీటి ప్రవాహం గగనమే!

అధ్వానంగా పీఏబీఆర్ కుడి కాలువ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): ఉమ్మడి అనంత జిల్లా నీటి ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కీలకమైన కాలువల్లో పీఏబీఆర్ కుడి కాలువ ఒకటి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కాలువ నిర్వహణ, మరమ్మతులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో పైసా కూడా ఇవ్వలేదు. ఫలితంగా కాలువ దయనీయ దుస్థితికి చేరింది. ఎక్కడ చూసినా కంపచెట్లు, జమ్ము గడ్డి పెరిగాయి. గట్లు బలహీనంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది జూన్‌లో నిర్వహణ, మరమ్మతుల కోసం 23 పనులకుగాను రూ.2.12 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో నిర్దేశిత పనులు తుది దశకు చేరాయి. కానీ హెచ్చెల్సీ డివిజన్ అధికారుల బాధ్యతారాహిత్యం మూలంగా 0-40 కి.మీ. దాకా కాలువ నిర్వహణ, మరమ్మతుల కోసం సకాలంలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించలేదు. దీంతో నిధులు రావడానికి అవకాశం లేకుండా పోయింది. ఈనెల 25న నీటిని విడుదల చేయనున్నారు. మొదట 40 కి.మీ. నీటి ప్రవాహం గగనంగా మారనుంది. పీఏబీఆర్ కుడి కాలువ కింద 40 పైగా చెరువులు ఉన్నాయి. ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో కాలువ వెళ్తుంది. మొత్తంగా 50 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. స్థిరీకరణ కాకపోయినా కాలువల్లోప్రవాహం కొనసాగితే బోర్లు, చెరువుల కింద ఆయకట్టు సాగు చేస్తారు.

కుడి కాలువ పరిధిలో ఇలా..

కాలువ	దూరం (కి.మీ.)	ఆయకట్టు (ఎకరాలు)
ప్రధాన కాలువ	112	38,600
ధర్మవరం..	38.98	6400
బి. పప్పూరు..	8.75	5000

కాలువలో పెరిగిన జమ్ము గడ్డి

ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్నాం

– సుధాకర్‌రావు, ఎస్ఈ, హెచ్చెల్సీ

నిర్వహణకుగాను ప్రభుత్వం కొద్దిమేర నిధులు ఇచ్చింది. దాదాపు కాలువలన్నీ శుభ్రం చేస్తున్నాం. కాలువ తొలి 40 కి.మీ. పరిస్థితి బాగులేదు. దీనికి నిధులు తెచ్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తున్నాం. నీటి ప్రవాహానికి ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో నేడు(శని వారం) ఉదయం ఆరుగంటలకు స్వామి వారి సాధారణ దర్శనం ఉంటుంది. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య శ్రీవారికి, అమృతవల్లి అమ్మవారికి స్వర్ణకవచ సేవలు, అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 2.30 తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

గుంతకల్లు పట్టణం: కసాపురం నెట్టి కంటి ఆంజనేయస్వామి ఆలయ రాజ గోపురాలకు కలశాలు ప్రతిష్ఠించి 16వ రోజు సందర్భంగా శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రతిష్ఠ యాగశాల ఉద్వాసన పూజ, హోమాలుంటాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

తొలిరోజు సదరం సర్వర్ మొరాయింపు

కిరికెర గ్రామ సచివాలయంలో నిరీక్షిస్తున్న దివ్యాంగులు

హిందూపురం న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం శుక్రవారం నుంచి సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులోకి తీసుకొచ్చినా సర్వర్ మొరాయించటంతో నమోదుకు వచ్చినవారు గంటల తరబడి నిరీక్షించారు. వైకల్య ధ్రువ పత్రాల జారీకి నిర్దేశించిన ఈ ప్రకియ కిరికెర గ్రామ సచివాలయంలో ఉదయం ప్రారంభమైనా మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేయలేదు. దీంతో దివ్యాంగులు మీసేవా, గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరిగారు. ఎక్కడ సర్వర్ పనిచేయక పోవటంతో వారు నిరాశకు గురై ఇళ్లకు వెళ్లిపోయారు. గతంలో స్లాట్ బుకింగ్‌కు రూ.40 చెల్లించేవారు. కూటమి ప్రభుత్వం ఈ మొత్తం దివ్యాంగులకు భారమని ఉచితంగా శుక్రవారం నుంచి డిసెంబరు చివరి వరకు అవకాశం కల్పించింది.

కాసులియ్యి.. కనెక్షన్ తీసుకో!

- కుళాయిల అనుమతుల్లో అడ్డగోలు వసూళ్లు
- రూ. లక్షల్లో పురపాలికలకు నష్టం

న్యూస్‌టుడే, రాయదుర్గం, కళ్యాణదుర్గం

జిల్లాలోని కరవు ప్రాంతాలైన కళ్యాణ దుర్గం, రాయదుర్గం పురపాలక సంఘాల్లో అక్రమ కుళాయి కనెక్షన్లు నానాటికీ అధికమవుతుండటంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోంది. ఇళ్లకు కొత్త కనెక్షన్ల నిమిత్తం కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు, దళారులు, పలు పార్టీల నాయకులు, నీటి నిర్వహణ విభాగంలోని సిబ్బందిని సంప్రదిస్తుండటంతో వారు ఎంతో కొంత పుచ్చుకుని నల్లా కనెక్షన్ ఇచ్చేస్తుండటం గమనార్హం. కొత్త నల్లా అనుమతి పేరుతో వసూళ్ల దందా ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. చేయి తడిపితే చాలు కుళాయి ఇచ్చేస్తున్నారు. గతంలో తనిఖీలు నిర్వహించి మొక్కుబడిగా జీరో నల్లాల సంఖ్య లెక్క కట్టినా.. నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఒకటి అధికారికం.. మరొకటి అదనం

కళ్యాణదుర్గం, రాయదుర్గం పురపాలికల్లో గతంలో పలు గ్రామాలు, కాలనీలు విలీనం అయిన సమయంలో ఇష్టారాజ్యంగా మధ్య దళారుల అక్రమ కుళాయి కనెక్షన్లకు తెరలేపారు. పట్టణం, శివారులోని ప్రాంతాల్లో అక్రమ కుళాయిలు ఎక్కువగా ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో ఒక కుళాయికి అనుమతి తీసుకుని మరొకటి అదనంగా కనెక్షన్ ఇప్పించుకోవడం గమనార్హం. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లోని వాణిజ్య భవనాలు, ఎక్కువ అంతస్థులు, అపార్ట్‌మెంట్లకు డొమెస్టిక్ కనెక్షన్లు ఉండటం విశేషం. నీటి సరఫరా విభాగంలోని కొందరు అమ్యామ్యాలు తీసుకునిన హోటళ్లకు సైతం సాధారణ కనెక్షన్లు ఇచ్చినట్లు విచారణతో తేలింది. అక్రమ కనెక్షన్ల వల్ల శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదనే ఆరోపణలున్నాయి.

దుర్గంలో ఇటీవల గుర్తించిన అక్రమ నల్లా

దుర్గాల్లో 2,400 అక్రమ కనెక్షన్లు

రాయదుర్గం పట్టణంలో 11237, కళ్యాణదుర్గంలో 4855 కుళాయి కనెక్షన్లు అధికారికంగా ఉన్నాయి. ఒక కుళాయికి నీటి పన్ను రూ.125లు వసూలు చేస్తున్నారు. కళ్యాణదుర్గంలో 2 వేలు, రాయదుర్గంలో 400లకు పైగా అక్రమ కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్ల కళ్యాణదుర్గం మున్సిపాల్టీకి ఏటా సుమరు రూ.36 లక్షలు, రాయదుర్గంకు రూ.6 లక్షల ఆదాయానికి గండి పడుతోంది. అక్రమ కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయడానికి సగటున రూ.8 వేల చొప్పున డిపాజిట్లు స్వీకరిస్తే రాయదుర్గం పురపాలికకు రూ.30 లక్షలు, కళ్యాణదుర్గంకు రూ.50 లక్షలకు పైగా ఆదాయం సమకూరనుంది.

తాఖీదులు సిద్ధం చేస్తున్నాం

కళ్యాణదుర్గంలో ఇప్పటికే 2 వేలు, రాయదుర్గంలో 500 వరకు అక్రమ కుళాయి కనెక్షన్లు గుర్తించాం. క్షేత్రస్థాయిలో వాటి యజమానులకు నోటీసులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. జీరో నల్లాలు రెగ్యులరైజ్ చేసుకోకపోతే వెంటనే కనెక్షన్లు తొలగించడంతోపాటు జరిమానా విధిస్తాం.

- వంశీకృష్ణభార్గవ, కమిషనర్, కళ్యాణదుర్గం, సురేష్ డీఈ, రాయదుర్గం

19 నుంచి వారసత్వ వారోత్సవాలు

ప్రచార పోస్టరును ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈనెల 19 నుంచి 25 దాకా ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఘనంగా జరపాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం జరిగింది. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ సంబరాల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. తొలి రోజున అనంత కలెక్టర్ కార్యాలయం నుంచి పీవీఎస్కే మ్యూజియం దాకా వారసత్వం నడక నిర్వహించాలి. 20న కాయన్స్ అండ్ స్టాంప్స్ ప్రదర్శన, 21న పద్య పఠన పోటీలు, 22న వ్యాస రచన, పోస్టర్ తయారీ, 23న మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్ 24న జిల్లా సంప్రదాయ వంటకాల పోటీలను జరపాలి. 25న కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ముగింపు ఉత్సవాలను నిర్వహించేలా ప్రణాళిక ఉండాలన్నారు. పురావస్తు శాఖ ఏడీ స్వామినాయక్, డీఈఓ ప్రసాద్‌బాబు, నగర కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, పర్యాటక అధికారి జయకుమార్, మహిళా క్లబ్ కార్యదర్శి పద్మనాభరెడ్డి, డీపీఆర్‌ఓ బాలకొండయ్య, ఇంటాక్ సభ్యులు జూటూరు షరీఫ్, రియాజుద్దీన్, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్ నాయక్, డిస్కవరి అనిల్ పాల్గొన్నారు.

22వ దస్త్రాల పరిశీలన

రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న నిషేధిత భూములకు చెందిన 22ఏ దస్త్రాల పరిశీలన ప్రక్రియను చేపట్టారు. రెండు రోజులపాటు జరిగే ఈ దస్త్రాల పరిశీలన కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో కొనసాగింది. ఇప్పటికే రెండు విడతల్లో 487 దస్త్రాలను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు ఈ దస్త్రాల పరిశీలనలో పాల్గొన్నారు.

సహకార రంగానికి పూర్వవైభవం తేవాలి

ప్రతిజ్ఞ చేస్తున్న కేశవరెడ్డి, సీఈఓ సురేఖరాణి, డీజీఎంలు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా అనేక విజయాలు సాధించిన సహకార రంగానికి పూర్వవైభవం రావాలంటే సమూల మార్పులు అవసరమని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి అభిప్రాయపడ్డారు. అనేక రుగ్మతలతో కునారిల్లుతున్న సహకార రంగం ప్రగతి బాటలో పయనించాలంటే సమిష్టి కృషి, అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జాతీయ సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బ్యాంకు అధ్యక్షుడు కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సహకార జెండాను ఎగురవేశారు. అనంతరం సహకార ప్రతిజ్ఞ చేయించారు. బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీజీఎంలు రాంప్రసాద్, విజయ చంద్రారెడ్డి, సుఖదేవబాబు, సహకార విద్యాధికారి మురళీమోహన్, పలువురు మేనేజర్లు, సహాయ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కేశవరెడ్డి మాట్లాడుతూ.. సహకార రంగాన్ని గట్టెక్కించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలు చేపట్టాలని కోరారు. అనంతపురం సహకార అర్బన్ బ్యాంకులో కూడా అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించారు. బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళీధర్ హాజరై సహకార సూత్రాలు, విలువలపై మాట్లాడారు. బ్యాంకు ఉపాధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, డైరెక్టర్లు కృష్ణకుమార్, భాస్కర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

భూమన అరెస్టుకు డిమాండ్

ఈనాడు, అనంతపురం: సీఐ సతీశ్ కుమార్ మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్నారని అనంతపురం జిల్లా కుమ్మర సంఘం నేతలు ఓబులపతి, రామాంజనేయులు విమర్శించారు. సతీశ్ కుమార్‌ది ఆత్మహత్యేనని తిరుపతి కొండ ఎక్కి వెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేయగలరా అని భూమనను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో తిరుపతిలో పాలకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. పరకామణి కేసులో సతీశ్ నిజాలు వెలికితీస్తున్న నేపథ్యంలో తాము జైలుకు వెళ్లాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ఆయనను హత్య చేశారని ఆరోపించారు. భూమన కరుణాకర్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సతీశ్‌కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ను కోరారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు భరత్

బెళుగుప్ప, న్యూస్‌టుడే: బెళుగుప్ప ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న భరత్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సరిత, పీఈటీ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్డీటీ స్టేడియంలో జరిగిన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున అండర్-19 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించే క్రీడల్లో భరత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్లు రుద్ర, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

క్రీడా సమాచారం

జాతీయస్థాయికి కేజీబీవీ విద్యార్థినులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు కేజీబీవీలో చదువుతున్న 8 మంది విద్యార్థినులు జాతీయస్థాయి కురాష్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఉమాదేవి, పీఈటీ అంజనాబాయి శుక్రవారం పేర్కొన్నారు. ఈనెల 8, 9 అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అక్షిత, కీర్తన, మనీశ, లావణ్య, వరలక్ష్మి, లోకేశ్వరి, పూజిత, గోపిక మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. వారి ప్రతిభను గుర్తించిన అధికారులు జాతీయ పోటీలకు ఎంపిక చేశారన్నారు. డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారు. అలాగే అండర్-14 విభాగంలో ఈనెల 22 నుంచి 24 వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు భానుశ్రీ, అక్షిత, కర్నూలు జిల్లాలో జరిగే అండర్-17 కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రియ, నవ్యశ్రీ అనే విద్యార్థినులు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

బి-గ్రూప్ క్రీడాపోటీల్లో ఆర్ట్స కళాశాల, ఎస్ఎస్‌బీఎన్ జట్ల హవా

బాస్కెట్‌బాల్‌లో అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల గ్రూప్-బి క్రీడా పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల, ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాలల జట్లు ఆధిపత్యం ప్రదర్శించాయి. శుక్రవారం జరిగిన బాస్కెట్‌బాల్ ఫైనల్ పోటీలో చిరకాల ప్రత్యర్థులైన ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్ఎస్‌బీఎన్ జట్టు 16 సార్లకు పైగా ఛాంపియన్‌గా నిలవడం గమనార్హం. అనేకసార్లు ఈ రెండు జట్లు తలపడుతున్నా.. ఎస్ఎస్‌బీఎన్ జట్టే ఎక్కువసార్లు విజయబావుటా ఎగురవేసింది. షటిల్ బ్యాడ్మింటన్‌లో కూడా ఎస్ఎస్‌బీఎన్ జట్టు రెండోస్థానం సాధించింది. కబడ్డీ ఛాంపియన్‌గా ఈసారి ఆర్ట్స్ కళాశాల జట్టు నిలిచింది. బ్యాడ్మింటన్‌లో కూడా సత్తాచాటి ప్రథమస్థానం సాధించింది. బాస్కెట్‌బాల్ పోటీల్లో రన్నరప్ ట్రోఫీ అందుకుంది. విజేత జట్లను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, పీడీ శ్రీరామ్ తదితరులు అభినందించారు.

బాబా శత జయంతి వేడుకలకు
విద్యుత్తు అంతరాయాలు ఉండవు

- రూ.7.20 కోట్ల మంజూరు
- వేగంగా పనులు పూర్తి

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: నవంబరు 23న నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో విద్యుత్తు అంతరాయాలు కలగకుండా ఎస్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు సీఎండీ రూ.7.20 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ తెలిపారు.

ఏర్పాట్ల వివరాలు..

- వేడుకల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటున్న నేపథ్యంలో విద్యుత్తు సమస్యలను గుర్తించి వాటిలో కొన్నింటికి మరమ్మతులు చేపట్టటం, మరికొన్నింటిని నూతనంగా ఏర్పాటు, పవర్ బ్యాకప్ కోసం ప్రత్యేక వ్యవస్థ నిర్మాణం.
- 10 మెగావాట్ల వినియోగం జరుగుతుందని, పెరిగే లోడుకు అనుగుణంగా విద్యుత్తు వ్యవస్థను బలోపేతం
- మందిరం ప్రాంగణంలో రూ.1.28 కోట్ల వ్యయంతో ఐదు కిలోమీటర్ల మేర కండక్టరు సామర్థ్యం పెంపు. దెబ్బతిన్న 40ఏబీ స్విచ్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటు
- జర్మన్ హ్యాంగర్ వంటి తాత్కాలిక షెడ్ల కోసం 100 కేవీఏ, 160 కేవీఏ సామర్థ్యంగల నియంత్రికలు.
- రథయాత్ర సురక్షితంగా సాగేందుకు రహదారి క్రాసింగ్‌ల వద్ద తక్కువ ఎత్తులో ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 11 మీటర్ల ఎత్తైన స్తంభాలను ఏర్పాటు
- పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా రూ.13.60 లక్షల వ్యయంతో విద్యుత్తు సౌకర్యాలు మెరుగు.
- ఉపకేంద్రాలు, లైన్లు, నియంత్రికలను పర్యవేక్షించేందుకు 150 మంది డీఈఈ, ఏఈఈలను, 60 మంది ఒప్పంద సిబ్బంది కేటాయింపు..

గంగమ్మ ఆలయ జీర్ణోద్ధరణ

గోరంట్ల: రాగిమాకులపల్లిలో గంగమ్మ దేవత ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు మూడురోజుల ఘనంగా జరిగాయి. దేవాదాయ శాఖ ద్వారా ఆలయ జీర్ణోద్ధరణ కోసం రూ.50లక్షలు నిధులు మంజూరయ్యాయి. పురాతన ఆలయాన్ని నూతనంగా నిర్మించి శుక్రవారం ప్రతిష్ఠ చేశారు. ఎంపీ బీకే పార్థసారథి, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి హరిజవహర్‌లాల్ ముఖ్యఅతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు.

జీవనశైలిలో మార్పులతో దీర్ఘకాలిక వ్యాధులు

మధుమేహంపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం తదితరులు

పుట్టపర్తిపట్టణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని, నివారణకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, వ్యాయామం చేయాలని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం తెలిపారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జీవనశైలి మార్పులతో వచ్చే అసంక్రమిత వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, కాలేయం, కిడ్నీ సమస్యలు, మెదడు స్ట్రోక్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయన్నారు. వాటి నివారణకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్‌లాంటి పరీక్షలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య బృందాలు పరిశీలిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ మధుసూదన్, డీఐవో సురేష్‌బాబు, డీపీఎంవో నాగేంద్రనాయక్, పీవో సునీల్, ఎపిడెమియాలజిస్ట్ బాలాజీనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సవరణ

13.11.2025న తేది ఈనాడు దినపత్రికలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారి అమ్మకపు ప్రకటనలో ఇ-వేలం తేది **14.12.2025గా** ప్రచురితమైనది. కానీ ఇ-వేలం తేది **16.12.2025న** జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. తదుపరి మిగతా అంశములన్ని యథావిధిగా ఆచరించబడునని తెలియజేయడమైనది.
సం/- బ్రాంచి మేనేజర్, A.P.S.F.C, అనంతపురము.

విద్యుత్తు తీగల కత్తిరింపు కేసులో నిందితుడి అరెస్టు

నేరస్తుడిని చూపుతున్న సీఐ శ్రీకాంత్, సిబ్బంది

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐదు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏఎంసీ వార్డులో విద్యుత్తు తీగలు కత్తిరించి, చోరీ చేసిన కేసులో నిందితున్ని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 10న రాత్రి 10 గంటల సమయంలో సర్వజన ఆసుపత్రిలోని ఏఎంసీ వార్డులో విద్యుత్తు వైర్లు కత్తిరించగా సరఫరా ఆగిపోయిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం టూటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు చోరీకి పాల్పడింది నగరంలోని స్టాలిన్ నగర్‌కు చెందిన పేరపాగు అనిల్‌జోషిగా గుర్తించారు. ఇతడు గతంలో చిన్నపాటి చోరీలకు పాల్పడ్డాడు. విద్యుత్తు తీగలను కత్తిరించి వాటిలోని రాగి, అల్యూమినియం తీగలను విక్రయించి వ్యసనాలు తీర్చుకునేవాడు. ఆసుపత్రిలో సైతం ఇప్పటికే రెండు దఫాలుగా ఇలాంటి చోరీలకు పాల్పడ్డాడు. మూడో దఫా చోరీకి వచ్చి దొరికిపోయాడు. పోలీసులు శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి జిల్లా కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

హక్కులపై బాలల్లో చైతన్యం తీసుకురావాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీజే కంపల్లెశైలజ

హిందూపురం: రాజ్యాంగంలో బాలలకు కల్పించిన హక్కులపై వారిలో అవగాహన తీసుకురావాలని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో ఏడీజే పాల్గొని మాట్లాడారు. నేటి బాలురే రేపటి పౌరులన్నారు. అందువలన బాలలు సక్రమమైన మార్గంలో నడవాలని సూచించారు. 14 సంవత్సరాల లోపు వయసున్న వారు నిర్బంధ విద్యను అభ్యసించాలన్నారు. వీరిని పనుల్లోకి తీసుకోకూడదన్నారు. పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏడీజే, మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎంఈవో ఏహెచ్ గంగప్పలు బహుమతులు అందజేశారు. న్యాయవాదులు శ్రీనివాస రెడ్డి, రవిచంద్ర, మురళి, నవేరా, గురునాథ్, అజయ్, హెచ్‌ఎం సూర్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

JOBS

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (Male) అభ్యర్థులు కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి యాక్టివ్‌గా ఉండవలెను. Exp: 3 Years above, Qly: డిగ్రీ / పీజీ. ✆ 8985717076, 9703402722

సత్య ఇన్‌స్టిట్యూషన్ (కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్) ATP నందు జిల్లా వ్యాప్తంగా PROలు కావలెను. శ్యాలరీ 18K to 25K PM ✆ 9063995989, 9052482559.

కావలెను: M.G.B Mobiles (మహింద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటో మొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొన్నవచ్చును. సంప్ర: 8333929186.

LPG గ్యాస్ కంపెనీల యందు అనంతపురం టౌన్‌లో డోర్ టు డోర్ సర్వే చేయుటకు యువతీ, యువకులు కావలెను. జీతం: 17వేలు. 5G మొబైల్+బైక్ తప్పనిసరి. ✆ 83176 59949.

అనంతపురంలో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర|| Cell: 84668 87348.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

భార్యను నరికి చంపిన కేసులో..
ముగ్గురిపై కేసు నమోదు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: రెండు రోజుల కిందట బెళుగుప్పలో భార్యను కొడవలితో దారుణంగా హత్యచేసిన ఘటన కేసుతో సంబంధం ఉన్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. మృతురాలి శాంతిని అదే గ్రామానికి చెందిన బోయ తిప్పేస్వామి(వైకాపా నేత, అలియాస్ పాల తిప్పేస్వామి) కొంత కాలంగా వేధించేవాడు. గురువారం ఆయన శాంతి ఇంటికెళ్లి బలత్కారానికి యత్నించగా ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న తిప్పేస్వామి కుమారుడు జయసింహ మృతురాలు శాంతి భర్త ఆంజనేయులకు ఫోన్‌చేసి 'నీ భార్యను హద్దుల్లో పెట్టుకోవాలని, సంసారాలు చెడిపోతున్నాయని, ఆమెను మమ్మల్ని చంపమంటావా? లేక నువ్వు చంపుతావా?' అంటూ రెచ్చగొట్టాడు. ఈ క్రమంలో విచక్షణ కోల్పోయిన ఆంజనేయులు ఇంటికి వెళ్లి భార్య శాంతితో గొడవపడి వేటకొడవలితో నరికి చంపాడు. ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న తిప్పేస్వామి, ఆయన కుమారుడు జయసింహతోపాటు ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు సీఐతోపాటు ఎస్సై శివ వివరించారు.

భార్య గొంతు కోసిన భర్తకు రిమాండ్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి గ్రామంలో అనుమానంతో భార్య రత్నమ్మ గొంతు కోసిన భర్త ఎర్రిస్వామిని 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి సీఐ హరినాథ్ తెలిపారు. ఈనెల 12న దంపతుల మధ్య గొడవ జరగడంతో ఆవేశానికి గురైన భర్త కత్తితో భార్య రత్నమ్మ గొంతు కోశాడు. తదుపరి భయంతో పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. శుక్రవారం శీబాయి బస్టాండ్ వద్ద నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి రాయదుర్గం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రమ్య 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించారని సీఐ పేర్కొన్నారు.

పోలీసుస్టేషన్ ఆవరణలో మహిళ ఆత్మహత్యాయత్నం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని మనస్తాపానికి గురైన ఓ మహిళ పురుగుమందు తాగి స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేసింది. బాధితురాలి కుటుంబసభ్యుల వివరాల మేరకు.. కదిరికి చెందిన మహిళా తమ బంధువైన సురేశ్ అనే వ్యక్తికి ఫోన్ చేసింది. ఈ విషయం నచ్చని అతని భార్య ఫోన్ చేసిన మహిళతో గొడవకు దిగింది. ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్‌కు చేరడంతో ఇద్దరికి సర్దిచెప్పి పంపించేశారు. అయితే సురేశ్ భార్య తన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి కాపురాన్ని నాశనం చేస్తోందంటూ బాధిత మహిళ శుక్రవారం సాయంత్రం కదిరిఅర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఫిర్యాదు తీసుకోవడం జాప్యం కావడంతో మనస్తాపానికి గురైన ఆమె స్టేషన్ ఆవరణలో పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ నారాయణరెడ్డి బాధితురాలిని పరామర్శించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేస్తామన్నారు.

పేలుడు పదార్థాల నిల్వపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన శివసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీ నిర్వాహకులపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచి పేలుడు జరిపేందుకు ప్రయత్నిస్తున్న వారి నుంచి కంప్రెషర్ ట్రాక్టర్, కేబుల్‌వైర్, డ్రిల్లింగ్ మిషన్‌తో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుని సాయిప్రణీత్‌రెడ్డి, శివగోవింద్‌రెడ్డి, చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సు.. 9 మందికి గాయాలు

దెబ్బతిన్న బస్సు

పెనుకొండ, న్యూస్‌టుడే: అనంతపురం నుంచి హిందూపురం వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు పెనుకొండ మండలంలోని కియా ఇండియా పరిశ్రమ సమీపంలో ముందు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొంది. ప్రమాదంలో బస్సులోని తొమ్మిది మంది గాయపడ్డారు. హిందూపురం పరిధిలోని చౌళూరు గ్రామసచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న వాణి, సోమందేపల్లి మండలంలోని చాలకూరు సచివాలయ సర్వేయర్ మహిత, పెనుకొండ మండల వనరుల కేంద్రంలో అకౌంటెంట్ ప్రసన్నకుమార్, కండక్టర్ మూర్తి సహా 9మంది గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను వెనుకనే వచ్చిన మరో బస్సులో పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. కియాస్టేషన్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించి, ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ప్రమాదసమయంలో 19మంది మహిళలు, 35మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు కండక్టర్ మూర్తి వివరించారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. విద్యార్థి దుర్మరణం
మరో ఇద్దరికి గాయాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి బాహ్యవలయ రహదారిపై సున్నపుగుట్టతండా సమీపంలో శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి షఫి(17) మృతిచెందాడు. మరో ఇద్దరు బాలురకు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు తెలిపిన మేరకు వివరాలిలా.. షఫి ఎంపీడీఓ కార్యాలయం వైపు నుంచి బేరిపల్లి వైపు వస్తున్న సమయంలో సున్నపుగుట్టతండా వద్ద ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొంది. ప్రమాదంలో షఫి తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వాహనంలో ఉన్న డానిష్ అలీఖాన్, మెహరున్ గాయపడ్డారు. స్థానికులు బాధితులను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన అలీఖాన్‌ను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు.

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

మహాలక్ష్మి అమ్మవారికి జ్యోతుల ఉత్సవం

జ్యోతులతో మహిళలు

అగళి : అగళిలోని బీసీ కాలనీలో కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి 16వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు తిప్పేస్వామి పూజలు నిర్వహించారు. మహిళలు జ్యోతులు మోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కంచిసముద్రంలో విగ్రహాల ప్రతిష్ఠ

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని కంచిసముద్రంలో నూతనంగా నిర్మించిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విద్యా గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్ప విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం గురుస్వామి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేష్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాలంకరణలో అయ్యప్ప స్వామి →

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

రొద్దం, న్యూస్‌టుడే : చిన్నమంతూరు గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ భవన సముదాయ నిర్మాణానికి ఎంపీ బీకే పార్థసారథి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ నిధుల కింద నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చామన్నారు. అలాగే రొద్దంలోని మసీద్‌లో శుద్ధ జల కేంద్రం ఏర్పాటుకు రూ.6.50 లక్షల నిధులు కేటాయించినట్లు ఆయన వివరించారు. తెదేపా సీనియర్ నాయకుడు జీవీపీ నాయుడు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, అధికారులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూమి పూజలో ఎంపీ బీకే పార్థసారథి తదితరులు

గోదాముల గోడు పట్టదా?

అసంపూర్తి నిర్మాణాలతో రైతుల అవస్థలు

మడకశిర గ్రామీణం, పరిగి, న్యూస్‌టుడే: రైతులు పండించిన వివిధ పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేంత వరకు, వాణిజ్య ఉత్పత్తులు, ప్రజలు ఇతరత్రా నిల్వ ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల నిర్మాణాలు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సొసైటీ కమిటీ తీర్మానం మేరకు రైతుల వ్యవసాయ ఉత్పత్తులతో పాటు(మల్టీపర్పస్) ఇతరత్రా ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. వీటి నిర్మాణాలు చేపట్టి నాలుగేళ్లు కావస్తోంది. ఒక్కో గోదాము నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. వీటి నిర్మాణ పర్యవేక్షణను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(సింగిల్ విండో సొసైటీ)లకు కేటాయించారు. ఈ-టెండర్ ద్వారా కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారులు భవనాల నిర్మాణాలు చేపట్టినా కొన్ని పూర్తికాలేదు.

◆ అమరాపురం మండలంలో గోదాము నిర్మించాల్సి ఉండగా స్థల సమస్యతో నిర్మాణానికి నోచుకోలేదు. ఇక్కడ 5వేల ఎకరాలకు పైగా వక్కతోటల సాగు ఉంది. రైతులు చెట్ల నుంచి కోసిన వక్క కాయల ద్వారా తీసిన ఉండ వక్కను స్థానికంగా నిల్వ ఉంచుకునేందుకు గోదాము లేక గతంలో మడకశిర మార్కెట్ యార్డులో నిల్వ ఉంచేవారు. అక్కడ నిర్మాణాలు పూర్తయితే వక్క రైతులక ఎంతో ఉపయోగం

సి.కొడిగేపల్లిలో అర్ధాంతరంగా ఆగిన బహుళ ప్రయోజన గోదాములు

మార్చిలోపు పూర్తవుతాయి

జిల్లా వ్యాప్తంగా 87 బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 70 పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. సంబంధిత డీఈ తోచర్చించాం. వచ్చే మార్చిలోపు వందశాతం నిర్మాణాలు పూర్తవుతాయి.
-కృష్ణానాయక్, డీసీఓ, శ్రీసత్యసాయి

పూర్తికానివి..	మండలం → మడకశిర గ్రామాలు → సి.కొడిగేపల్లి, తురకవాండ్లపల్లి	గుడిబండ : మోరుబాగల్	రొళ్ల : రొళ్లకొండ	అగళి : హళ్లీకెర	అమరాపురం : అమరాపురం	పరిగి : బసవనపల్లి

సచివాలయంలో సిబ్బంది కొరత

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలంలో సిబ్బంది కొరత కారణంగా సచివాలయాల్లో ప్రజలకు సేవలు సకాలంలో అందడం లేదు. మండల వ్యాప్తంగా 15 సచివాలయాల్లో 166 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 88 మంది పని చేస్తున్నారు. అమరాపురం, తమ్మడేపల్లి, హేమావతి రెండవ సచివాలయంలో సిబ్బంది కొరత అధికంగా ఉంది. 15 సచివాలయాలకు గాను కేవలం నలుగురు ఇంజినీరింగ్ సహాయకులు పని చేస్తున్నారు. ఉన్న సిబ్బందిలో సెలవులు, సర్వే పనులు నిమిత్తం వెళితే సచివాయంలో ఖాళీ కుర్చీలు దర్శనం ఇస్తున్నాయి. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా సిబ్బంది కొరత విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్థులు జాగ్రత్తలు పాటించండి

సోమందేపల్లి: చాప కింద నీరులా రోజురోజుకు పలువురు మధుమేహ వ్యాధి బారిన పడుతున్నారని స్థానిక వైద్యాధికారిణి ఆయేషా తెలియజేశారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. 40 ఏళ్లు పైబడిన వారు తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని, సరైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కేకేపాళ్యం బీసీ కాలనీలో సీసీరోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం. **-గిరీష్**
సమాధానం: నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. -మహాంతేశ్, ఏఈ, ముతుకూరు
సమస్య: పీఎసెపాళ్యం, పీజీపట్టిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-ఈరకాటప్ప, ఉమేశ్**
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **-సతీశ్‌బాబు, సర్పంచి, దేవరపల్లి**
సమస్య: చౌళూరులో మురుగు నీరు ప్రవహిస్తోంది. **-బసవరాజు**
సమాధానం: సత్వరమే పరిష్కరించేందుకు ద్వారా తొలగిస్తాం. **-రంగస్వామి, సర్పంచి, తాతికెర**
-న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: పట్టణంలోని ఎంజీఎం క్రీడామైదానం చుట్టూ చెత్త పేరుకుపోయింది. **-వెంకటేశ్‌బాబు**
సమస్య: సిబ్బంది పంపి శుభ్రం చేయిస్తాం. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.**
-న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

సమస్యల పరిష్కారం

స్పందనకు వందనం

గుడిబండ: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకుతోడుగా శీర్షిక ప్రచురించగా బాధ్యులు స్పందించారు. మోపురుగుండు బీసీ కాలనీలో గుడిబండ పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాశ్, ఖైరేపల్లి ప్రధాన రోడ్డుపై సర్పంచి ఎంజారప్ప, నాచేపల్లి ఎస్సీ కాలనీలో సర్పంచి తిప్పేస్వామి మురుగును తొలగించారు. నాచేపల్లి ఐందిమ్మ కాలనీలో మోరుబాగల్ సర్పంచి తిప్పేస్వామి, ఎస్‌ఆర్‌హట్టిలో సర్పంచి కరియాదెనెగౌడ, కెంచయ్యపాళ్యంలో సర్పంచి జయమ్మ, ఎంఎస్ తండాలో సర్పంచి అశ్వర్థ, మద్దనకుంట బీసీ కాలనీలో, వడ్లహట్టిలో పంచాయతీ కార్యదర్శి అమరేశ్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. కొంకల్లు బీసీ కాలనీలో సర్పంచి కవిత, కల్లురొప్పం బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి, శంకరగల్లులో సర్పంచి జయమ్మ తాగునీటి సమస్య పరిష్కరించారు.

తెదేపాకు కార్యకర్తలే మూలస్తంభాలు

స్థానిక సంస్థల్లో అన్నిచోట్ల జెండా రెపరెపలాడాలి: ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే : గ్రామస్థాయి నుంచి తెదేపాకు మూలస్తంభాలు కార్యకర్తలే అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని తెదేపా కమిటీల్లో పదవులు పొందిన వారితో తెదేపా జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. పదవులు శాశ్వతం కాదని కార్యకర్తలే పార్టీకి శాశ్వతంగా ఉంటారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మడకశిరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో ఛైర్మన్లు, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, చిత్రంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి

పాలసముద్రం కేంద్రీయ విద్యాలయంలో..

లేపాక్షి కేజీబీవీలో కేక్ కోస్తున్న విద్యార్థినులు

ఘనంగా బాలల దినోత్సవం

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుకొండలో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలన్యాయసేవాధికార సంస్థ బాలల దినోత్సవం నిర్వహింహించింది. పాలసముద్రం సమీపంలోని నాసిన్ ఆవరణంలో నూతనంగా ఏర్పడిన కేంద్రీయ విద్యాలయంలో నాసిన్ అదనపు సంచాలకురాలు పార్వతి ఐఆర్‌ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కొన్ని పాఠశాలల్లో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు.
-న్యూస్‌టుడే బృందం

గోరంట్లలో విద్యాసామగ్రితో విద్యార్థులు

పరిగి మండలం శీగుపల్లి ప్రభుత్వపాఠశాలలో ..

చిలమత్తూరులో నెహ్రూకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

'జేవీఎస్ ప్రజల మనిషి'

హిందూపురం న్యూస్‌టుడే: ప్రజల మనిషిగా, నిరంతరం వారి సమస్యల పరిష్కారానికి పరితపించిన నాయకుడు జేవీ వెంకటస్వామి అని మున్సిపల్ చైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణం కంచిరామక్క కల్యాణ మండపం వద్ద తెదేపా నేత జేవీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్, జేవీ వెంకటస్వామి తనయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో పట్టణంలో ఎన్నో పనులు శాశ్వత ప్రాతిపదికన చేపట్టారన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నెట్టప్ప, దేమకేతేపల్లి అంజన్న, నాని, సాధుచెట్టి సంపంగి ప్రతినిధులు శ్రీధర్, రమేశ్, పి.గంగాధర్, శివకుమార్, నర్సోజీ, జేవీఎస్ అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో మున్సిపల్ చైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, తెదేపా నాయకులు, కార్యకర్తలు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

హిందూపురం: హిందూపురం డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్ఎఫ్ఐ హోంలో విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బాబావలి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహమూర్తి మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ, జూనియర్ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రభుత్వ వసతిగృహాలకు పక్కాభవనాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఏఐటీయూసీకి రమేశ్ రాజీనామా

పెనుకొండ: ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పనిచేస్తున్న రమేశ్ తన పదవికి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఐటీయూ నుంచి బహిష్కరించబడిన ఈఎస్.వెంకటేశ్ ఏఐటీయూసీలో చేర్చుకోవడం దుర్మార్గమని భావిస్తూ రాజీనామా చేసినట్లు వివరించారు.

క్రీడా దుస్తుల అందజేత

లేపాక్షి : స్థానిక ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా సర్పంచి ఆదినారాయణ సొంత నిధులు రూ.10వేలతో క్రీడా దుస్తులు అందించారు. ప్రధానోపాధ్యాయులు వీవీ గిరి, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చిలమత్తూరు: మండలంలో పనిచేస్తున్న ఇద్దరు విలేకర్లపై (ఈనాడు కాదు) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు. వివరాలిలా.. 544-ఈ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న తుమ్మలకుంట గ్రామ రోడ్డుకు మట్టి, ఇసుకను ట్రాక్టర్‌తో సూర్యనారాయణ గురువారం తీసుకెళుతుంగా ఇద్దరు విలేకర్ల అడ్డంగా వచ్చి దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. హిందూపురం డీఎస్పీ మహేష్ శుక్రవారం స్టేషన్‌కు వారిని పిలిపించి విచారణ చేశారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

సోమందేపల్లి : కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు అనే యువకుడు శుక్రవారం సాయంత్రం విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురానికి తరలించారు.

సచివాలయంలో చోరీ

హిందూపురం పట్టణం : పట్టణంలోని మేళాపురంలో 31, 32, 33 సచివాలయాల్లో ఏర్పాటు చేసిన భవనంలో కంప్యూటర్ ఇతరత్రా వస్తువులు చోరీకి గురైనట్లు సిబ్బంది శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సచివాలయంలోని మానిటర్లు, బ్యాటరీలు తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAM
E.P.1/2023 O.S. 48/2008

Between:-
V.Anjineyulu **... Decree Holder**
AND
1.C.Venkataramanappa, Died,
2.Eswaramma and others
... Judgement Debtors
NOTICE TO RESPONDENT/ JDR No - 10
10. **Smt. Vijaya @ B. Vidyavathi D/o. Late B.V. Aswarthanarayana**, aged about 25 years, R/o. D.No. 3-8-5, Mukkidipeta, Hindupuram.
The DHR filed the above E.P. for deliver the schedule property to decree holder through process of law and also direct the JDRs to pay the damages and cost of **Rs 2,84,838/-** as mentioned in colum No -9 and if they failed to pay the same order for arrest of the JDRs as per law and it is posted to **28-11-2025** for your appearance in person or through an advocate if you failed to appear on that day, You Will be set- exparte and the matter will be decided in your absence
(By the order of court)
C.RAMACHANDRA REDDY
ADVOCATE FOR THE DHR, HINDUPURAM

పాల శీతలీకరణ భవనం.. నిరుపయోగం

ఐదేళ్లుగా మూతపడటంతో పాడిరైతులకు ఇబ్బందులు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం ప్రాంగణంలో ఉన్న భవనాలు నిరుపయోగంగా మారాయి. 1978లో ప్రారంభమైన ఈ కేంద్రం విజయవాడలోని విజయ పాల సంస్థ ఆధీనంలో 42 సంవత్సరాలు వేలాదిమంది రైతులకు, ఆవులు, గేదెల పెంపకం దారులకు వరంగా ఉండేది. మడకశిర, పెనుకొండ, కదిరి, హిందూపురం నియోజకవర్గాల నుంచి 957 గ్రామాల నుంచి సేకరించిన పాలను అక్కడే మిల్కుడైరీలో చల్లదనం చేసిన తర్వాత ఇక్కడకు వచ్చేవి. యంత్రాలు, పరికరాలతో పాలను వేడిచేయడం ఆ తర్వాత చల్లదనం చేయడమనే ప్రక్రియ జరిగేది. రోజుకు 80వేల నుంచి 90వేల లీటర్ల దాకా కేంద్రానికి వచ్చేవి. ప్రత్యక్ష, పరోక్షంగా 30వేల కుటుంబాలకు జీవనాధారంగా ఉండేది. వివిధ గ్రామాల నుంచి తెచ్చిన పాలను రవాణా చేసే వాహనాల రాకపోకలు, వచ్చి పోయే రైతులతో రద్దీగా ఉండేది. భవనాలకు భద్రత ఉండేది.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం

పాల సేకరణ కేంద్రాన్ని తిరిగి నిర్వహణలోకి తీసుకురావడానికై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. వారం రోజుల క్రితం మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లారు. భద్రత కోసం ప్రహరీ నిర్మించడం, కాపాలదారుడిని నియమించేలా చర్యలు తీసుకుంటాం. -
నారాయణమ్మ, పాలశీతలీకరణ కేంద్రం, మేనేజర్, హిందూపురం

వర్తమానంలో ఇలా ఉంది

2019-20లో కరోనా ప్రభావంతో కేంద్రం నిర్వహణ ఆగిపోయింది. వైకాపా ప్రభుత్వం అమూల్ పాల సంస్థకు అప్పగించాలని ప్రయత్నించి కొన్ని జిల్లాల్లో మాత్రమే నిర్వహణను కొనసాగించి హిందూపురంలో ఆచరణలో పెట్టలేదు. ఐదేళ్లుగా మూతపడిన భవనాలు, చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు, కంపచెట్లతో బోసిపోయింది. పాలను వేరుచేసే ప్రక్రియ సంబంధించి పరికరాలు, యంత్రాలు ఆరుబయటే ఉన్నాయి. భవనం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఆకతాయిలు లోపలకి ప్రవేశించి వీటిని ధ్వంసం చేస్తున్నారు. 3 ఎకరాల్లో ఉన్న డైరీ భవనాలు మినాయించి 7 ఎకరాల స్థలం నిర్వీర్యంగా ఉంది.

బిహార్ విజయంపై భాజపా సంబరాలు

పెనుకొండ, రొద్దం, గోరంట్ల, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో శుక్రవారం పెనుకొండ, రొద్దం, గోరంట్ల మండల కేంద్రాల్లో భాజపా శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. భాజపా జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, నాయకులు నారాయణరెడ్డి, గంగాధర్, రవిశంకర్, తిప్పేస్వామి, మహదేవ్, మోహన్, రాజు, గోరంట్ల మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, చలం, ముంతాజమ్మ, లక్ష్మీదేవి, బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండలోని మిఠాయిలు పంచుతున్న భాజపా శ్రేణులు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: MADAKASIRA
O.S. No. 60/2025

Between :-
Branch Manager, Karnataka Bank Ltd., Madakasira **... Plaintiff**
And
Pathalingeswar poultry, rep. by its partners **G.Hareesh Kumar, Thippeswamy, Sreerangappa And B.P. Nagaraju** **... Defendant**
SUMMONS TO DEFENDANT NO 1
Pathalingeswar poultry, rep. by its partners **G.Hareesh Kumar, Thippeswamy, Sreerangappa And B.P. Nagaraju**
Sirs/Madam,
Please take summons that the plaintiff filed suit against you on the file of Junior Civil Judge Court, Madakasira and the same is posted to **10-12-2025** for your appearance. If you got any objections you can appear either in person or through advocate during working hours. otherwise the matter will be decided ex-parte.
Hearing date: 10-12-2025
Place : Madakasira Court
P. Raghunatha Sastry, Advocate, Madakasira, Cell : 9441167335

గుంత.. జర జాగ్రత్త!

పట్టణంలోని నానెప్పనగర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలోని రెండు రహదారులు కలిసే మోరీ వద్ద గుంత పడి ఇబ్బందిగా మారింది. వాహనదారులు వేగంగా వస్తూ గుంతలో పడే అవకాశముంది. ఈ విషయమై మున్సిపల్ పారిశుద్ధ్య అధికారి శంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

వృథాగా సంపద తయారీ కేంద్రం

రాళ్లపల్లిలో చెత్తతో సందప తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంది. రూ.లక్షలు వెచ్చించి ఈ భవనం నిర్మించి వదిలేశారు. ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకు వచ్చి ఎరువును తయారు చేసి రైతులకు పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి మాట్లాడుతూ కేంద్రాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

ఖాళీ స్థలం.. అపరిశుభ్రం

హిందూపురం పురపాలక సంఘం పరిధిలో ఆయా కాలనీల్లో నివాసగృహాల పరిసరాల్లో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి అపరిశుభ్రత తయారయ్యాయి. కమిషనర్ మల్లికార్జునను వివరణ కోరగా ఇంటి స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం**

చెత్తసేకరణ సైకిళ్లు మూలకు..

ఆమిదాలగొంది పంచాయతీ కేంద్రంలో చెత్త సేకరణ సైకిళ్లు మరమ్మతులకు నోచుకోక రోడ్డు పక్కనే వదిలేశారు. మూడు నెలలుగా ఇలాగే ఉన్నాయని, ఉపయోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజేశ్ మాట్లాడుతూ మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తెస్తామన్నారు.
-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: MADAKASIRA
O.S. No. 73/2024

Between :-
Karnataka Bank, Madakasira **... Plaintiff**
And
LAKSHMAMMA and another **... Defendants**
SUMMONS TO DEFENDANT NO 3
Y.Shankara Reddy, S/o Late G.Thippa Reddy,
Muddareddypalyam H/o Govindapura, Madakasira 515301.
Sirs/Madam,
Please take summons that the plaintiff filed suit against you on the file of Junior Civil Judge Court, Madakasira and the same is posted to **15-12-2025** for your appearance. If you got any objections you can appear either in person or through advocate during working hours. otherwise the matter will be decided ex-parte.
Hearing date: 15-12-2025
Place : Madakasira Court
P. Raghunatha Sastry, Advocate, Madakasira, Cell : 9441167335

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

సత్యసాయి సేవామార్గం అనుసరణీయం

బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన భోజనశాల

బుక్కపట్నం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా చూపిన సేవామార్గం అనుసరణీయమని భక్తుడు బాలచందర్ తెలిపారు. అభయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో రూ. లక్షతో ఏర్పాటు చేసిన భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడారు. సత్యసాయి చూపిన సేవామార్గంలో నడుస్తూ సిద్ధరాంపురం, కొత్తచెరువు, కొడపగానిపల్లి, బీడుపల్లి, ఎనుములపల్లి, పుట్టపర్తి, ఉవరకొండ తదితర పాఠశాలల్లో రూ.18 లక్షలు ఖర్చు చేసి మౌలిక వసతులు కల్పించినట్లు వారు తెలిపారు.

పాఠశాలకు కుర్చీలు, బల్లల వితరణ

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మల్లమీదపల్లి ప్రైమరీ మోడల్ పాఠశాల, ఉన్నత పాఠశాలకు కదిరికి చెందిన తాయి జ్యువెలర్స్ సభ్యుడు తాయి శ్రీనివాస్ కుర్చీలు, బల్లలు వితరణ చేశారు. రూ.20 వేలు విలువజేసే సామగ్రిని అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు హైదర్‌వలి తెలిపారు. అనంతరం గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వంద మందికి పరీక్ష రుసుము నగదును ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్‌కు అందజేశారు.

హెచ్‌ఎంకు రుసుం నగదు అందజేస్తున్న దాత తాయిశ్రీనివాస్

జిల్లా పరీక్షల బోర్డు సెక్రటరీగా నియామకం

గోపాల్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లా పరీక్షల బోర్డు సెక్రటరీగా ప్రధానోపాధ్యాయుడు ఎస్.గోపాల్‌ను నియమిస్తూ డీఈవో క్రిష్టప్ప ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న గోపాల్‌కు డీసీఈబీ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకూ డీసీఈబీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించిన నల్లమాడ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భాస్కరరెడ్డి నూతన సెక్రటరీ గోపాల్‌కు బాధ్యతలు అప్పగించాలని డీఈవో ఆదేశించారు. గోపాల్‌ను పలువురు ఉపాధ్యాయులు శుక్రవారం కలిసి అభినందించారు.

సచివాలయం తనిఖీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని సానేవారిపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జడ్పీ సీఈవో శివశంకర్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. ఇంటింటా సర్వే పూర్తి చేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో శకుంతల, పంచాయతీ కార్యదర్శులు మంజుల, బాబ్జాన్, సిబ్బంది, కూటమి నాయకులు మల్లికార్జున, గంగాధర్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ నాయకుడి మృతికి సంతాపం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్టీసీ డిపో ఉద్యోగి, ఎన్‌ఎంయూఏ డిపో గ్యారేజ్ అధ్యక్షుడు డీఆర్ కుమార్ (55) గుండెపోటుతో మృతిచెందారు. ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. శుక్రవారం కుమార్ మృతదేహానికి డీఎం సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎన్‌ఎంయూఏ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్కడ వెలుగులు.. ఇక్కడ చీకట్లు

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ధర్మవరం నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పాత వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన వీధి దీపాలే తప్ప కొత్తవి ఏర్పాటు చేయలేదు. ఉన్న దీపాలు నిర్వహణ లేక సరైన వెలుతురు ఇవ్వలేకపోతున్నాయి. రాత్రివేళ అంధకారంలో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. చాలా గ్రామాల్లో పాత వీధి దీపాలు పనిచేయడం లేదు.. అలా అని కొత్తవి ఏర్పాటు చేయలేదని గ్రామీణులు వాపోతున్నారు. ప్రస్తుతం చలి వాతావరణం ప్రారంభం కావడంతో ఆరు గంటలకే గ్రామాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లలో తప్ప వీధి దీపాలు.. గ్రామ శివారు ప్రాంతాల్లో వెలగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

డివిజన్ వారీగా వివరాలు	
డివిజన్‌లోని పంచాయతీలు	114
గ్రామాల సంఖ్య	303
ఎల్‌ఈడీ వీధి దీపాలు	17,756
ప్రస్తుతం పని చేస్తున్నవి	13,405

నిధులు అరకొరగా విడుదల

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నిధులు విడుదల చేయలేదు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సొంత ఖర్చులతో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. చేసిన పనులకు బిల్లులు సకాలంలో మంజూరు చేయకపోవడంతో రెండోసారి వీధిదీపాల వైపు వారు చూడలేదు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రన్న వెలుగులు పథకం ద్వారా గ్రామాలకు ఎల్‌ఈడీ బల్బులు మంజూరు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఈఈఎస్‌ఎల్ కంపెనీకి అప్పజెప్పారు. ఆ తరువాత వైకాపా అధికారంలోకి రావడంతో బిల్లుల చెల్లింపుల్లో సమస్యలు ఉత్పన్నం కావడంతో ఈఈఎస్‌ఎల్ సంస్థ తప్పుకొంది. కొన్ని రోజులపాటు వీధిదీపాల నిర్వహణను పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పినా నిధులు లేక వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసింది. వచ్చిన అరకొర నిధులతోనే వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తున్నారు.

ముదిగుబ్బ రైల్వేస్టేషన్ మార్గంలో వెలగని దీపం

దాడితోటలో పగలు వెలుగుతున్న వీధిదీపం

నిధులు అందాయి

- జనార్దన్‌రావు, ఇన్‌ఛార్జి డివిజన్ పంచాయతీ అధికారి

వీధి దీపాల నిర్వహణకు కొంత మేర నిధులు అందాయి. ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ నుంచి వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించాం.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే

కదిరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి మున్సిపాలిటీలోని నిజాంవలి కాలనీలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా 11, 13, 14, 15, 16, 17వ వార్డులకు చెందిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ ఛైర్మన్ రాజశేఖరాచారి, తహసీల్దార్ మురళీకృష్ణ, కమిషనర్ కిరణ్‌కుమార్, స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, ఇర్ఫాన్, బాబయ్యా, కౌన్సిలర్లు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి: వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ధర్మవరం: పట్టణంలోని ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ వినతులు స్వీకరించారు. ప్రతి వినతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్జీదారులకు రశీదు అందించామని ఆయన అన్నారు.

జిల్లా కేంద్రంలో పోలీసుల తనిఖీలు

పుట్టపర్తి పట్టణం : సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పుట్టపర్తిలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. కర్ణాటకనాగేపల్లి, పెద్దబజార్, సాయినగర్, చిత్రావతి, ప్రశాంతి గ్రామంలో 250 మంది పోలీసులు ప్రతి ఇళ్లు తిరిగి తనిఖీలు నిర్వహించారు. విదేశీయుల వివరాలతోపాటు రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారి ఇళ్లను తనిఖీ చేశారు. నంబర్‌ప్లేట్లు, రికార్డుల్లేని 50 వాహనాలను సీజ్ చేశారు. పాతనేరస్థుల వివరాలు సేకరించి కౌన్సెలింగ్ ఇచ్చారు. డీఎస్పీలు విజయ్‌కుమార్, నర్సింగప్ప, శివనారాయణస్వామి, హేమంత్‌కుమార్, మహేష్, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాసులు, ఎస్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

ఎన్డీయే విజయంపై సంబరాలు

ధర్మవరం, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం పట్ల శుక్రవారం ధర్మవరంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలి వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ మాట్లాడుతూ బిహార్ ప్రజలు అభివృద్ధిని కాంక్షించి ఎన్డీయే కూటమిని గెలిపించారన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, కార్యదర్శి డోలా రాజారెడ్డి, పార్టీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: మాట్లాడుతున్న మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్

పుట్టపర్తి: పట్టణంలోని హనుమాన్‌కూడలిలో భాజపా సీనియర్ నాయకులు కత్తిరాజారెడ్డి, అమరదేవేంద్ర, హరికృష్ణగౌడ్, సాకే రామాంజనేయులు, కల్యాణ్‌బాబు తదితరులుబాణసంచా కాల్చి, కేకు కోసి సంబరాలు నిర్వహించారు.

ఓబుళదేవరచెరువు: భాజపా మండలాధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో కేక్ కోసి మిఠాయిలు పంచి, సంబరాలు చేసుకున్నారు. నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్ప, వెంకటరమణ, చలపతి, నరేష్, లక్ష్మీనారాయణ, లక్ష్మీపతిరెడ్డి, కిష్టప్ప, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వినతికి పరిష్కారం చూపుతాం

చెన్నేకొత్తపల్లి: ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రజలు అందించిన వినతులు స్వీకరించి వారి సమస్యలను విన్నారు. త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ప్రసన్నాయపేటకు చెందిన, కనుముక్కల బ్యాంకులో బీసీగా పని చేస్తున్న కృష్ణారెడ్డి తమ గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల రికవరీ నగదు రూ.33 లక్షలు కాజేశారని న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు సంఘాల మహిళలు విన్నవించారు. మహిళలను మోసం చేసిన వ్యవహారంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజేసిన వ్యక్తి ఎక్కడున్నా పట్టుకుని, అతడి నుంచి నగదు రికవరీ చేసి మహిళల రుణాలకు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెలుగు అధికారులు, సీఐ శ్రీధర్‌కు సూచించారు. గీతా మందిరం, భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని స్థానికులు కోరగా స్థలం కేటాయించి నిర్మాణాలకు సహకారం అందిస్తామని తెలిపారు. నరసింగరాయునిపల్లి నుంచి ఓబుళంపల్లి ప్రధాన రహదారి వరకు ఉన్న రెండు కి.మీ బీటీ రోడ్డు పనులు త్వరలో చేపడతామన్నారు.

సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు

● వైకాపాను ఆ పార్టీ నాయకులే నమ్మే స్థితిలో లేరని సునీత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మేడాపురానికి చెందిన వైకాపా ముఖ్య నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారిలో పుట్టపర్తి పెద్దన్న, మల్లికార్జున, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, రాజేంద్ర, శ్రీదేవి తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే పసుపు కండువాలు వేసి ఆహ్వానించారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

తాడిమర్రిలో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

ఎన్పీకుంట గ్రంథాలయంలో..

కనగానపల్లి : నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న గ్రంథాలయ అధికారిణి, విద్యార్థులు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పలువురు పేర్కొన్నారు. ధర్మవరం, నంబులపూలకుంట, గాండ్లపెంట, నల్లమాడలో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. **- న్యూస్‌టుడే బృందం**

కదిరి సబ్‌డివిజన్ డీఈఈగా శీనానాయక్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ పుట్టపర్తి రూరల్ సెక్షన్ ఏఈగా పనిచేస్తున్న శీనానాయక్‌కు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా పదోన్నతి కల్పించి కదిరి టౌన్ సబ్‌డివిజన్‌కు కేటాయిస్తూ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీఈఈగా పదోన్నతి పొందిన ఆయనకు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ఉలవల పంపిణీ

తలుపుల, న్యూస్‌టుడే: రాయితీ ఉలవలను శుక్రవారం తలుపులలో పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ ఏవో నాగమధుసూదన్ తెలిపారు. మండలానికి 610 క్వింటాళ్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. రైతులు వ్యవసాయ కార్యాలయాల్లో ముందుస్తుగా నమోదు చేసుకోవాలన్నారు. 10 కిలోల సంచి రూ.112కు విక్రయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఓబులరెడ్డి, ముబారక్, రాజారెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ధర్మవరం పట్టణం: రూపారాజా పాఠశాలలో చిన్నారులకు బహుమతుల ప్రదానం

గాండ్లపెంట మండలం గజ్జలవాండ్లపల్లి పాఠశాలలో విద్యార్థినికి కేక్ తినిపిస్తున్న ఎంఈవో

నల్లమాడలో...

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కోసి పంచిపెట్టారు. చిన్నారుల నృత్యాలు, వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రతిభా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే బృందం

ముదిగుబ్బ బాలికల ఉన్నత పాఠశాలలో గులాబీ ఆకారంలో కూర్చున్న విద్యార్థినులు

తనకల్లు: బహుమతులు అందుకున్న బాలలతో ఆర్డీటీ సభ్యులు

ధర్మవరం పట్టణం: యశోద పాఠశాలలో చిన్నారుల వేషధారణ

ఎంపీడీవోలు బాధ్యతల స్వీకరణ

కనగానపల్లి, న్యూస్‌టుడే: కనగానపల్లి ఎంపీడీఓగా వెంకట చలపతి శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కొన్ని నెలల నుంచి రెగ్యులర్ ఎంపీడీఓ లేకపోవడంతో ఇక్కడ పని చేస్తున్న ఈఓఆర్డీ అనిల్ కుమార్ ఇన్‌ఛార్జి ఎంపీడీఓగా కొనసాగారు. ఇదే ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలన అధికారి (ఏఓ)గా పని చేస్తున్న వెంకట చలపతికి పదోన్నతి కల్పించడంతో ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు.

నల్లచెరువు: నల్లచెరువు ఎంపీడీవోగా ఎన్.అశోక్‌కుమార్‌రెడ్డి శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బుక్కపట్నం డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హిల్‌వ్యూ స్టేడియంలో వేడుకలకు వేదిక ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలు, భద్రతపై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. స్టేడియంలో జరిగే వేడుకల్లో ప్రధాని మోదీ ఈ నెల 19న పాల్గొంటారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. స్టేడియం, ప్రశాంతినిలయం, శ్రీనివాస అతిథి గృహం తదితర ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట జేసీ మౌర్యభరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

భక్తిశ్రద్ధలతో అఖండ దీపారాధన

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏకపాదంపల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకుని అఖండ దీపారాధన వైభవంగా జరిగింది. శుక్రవారం ఆలయంలోని లక్ష్మీనరసింహస్వామిని భక్తులు సమర్పించిన బంగారు, వెండి తొడుగులతో అలంకరించారు. మహిళలు దీపాలు వెలిగించారు.

పూజలందుకున్న లక్ష్మీనరసింహస్వామి

దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సిబ్బందిపై చర్యలకు డిమాండ్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం కదిరి ప్రాంతీయవైద్యశాల అత్యవసర విభాగం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఇటీవల ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది రోగులపట్ల దురుసుగా ప్రవరిస్తున్నారని, నర్సులు చేయాల్సిన పనిని సెక్యూరిటీ గార్డులతో చేయిస్తున్నారని ఆరోపించారు. రోగులకు సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ విజయలక్ష్మి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ధర్నాలో లియాఖత్, మధునాయక్ పాల్గొన్నారు.

ఉత్సవాలకు అందరూ సహకరించాలి

దుకాణదారులకు సూచనలిస్తున్న డీఎస్పీ విజయకుమార్

బుక్కపట్నం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ విజయకుమార్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని వాసవీ కల్యాణ మండపంలో దుకాణ యజమానులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. నేటి నుంచి ఉత్సవాలు ముగిసే వరకు అందరూ సహకారం అందించాలన్నారు. గణేష్ సర్కిల్ నుంచి సత్యమ్మగుడి వరకు ప్రధాన రహదారిలో వాహనాలకు అనుమతి రద్దు చేస్తున్నట్లు వివరించారు. దుకాణాల ముందు ప్రజలు నడిచి వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫిజియోథెరపీపై ఉపాధ్యాయులకు అవగాహన

తలుపుల, న్యూస్‌టుడే: ఫిజియోథెరపీపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినట్లు వైద్యులు సునీల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో పలు మెలకువలు నేర్పించారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేసుకుంటే చాలా సమస్యలకు దూరంగా ఉండొచ్చన్నారు. అనంతరం ఎంఈవో వెంకటరాముడుకు పలు సాధనాలు చేసి చూపించారు.

యువకుడిపై అత్యాచారయత్నం కేసు నమోదు

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని నేలకోట తండాకు చెందిన ప్రశాంత్‌నాయక్‌పై ధర్మవరం గ్రామీణ పోలీసులు శుక్రవారం అత్యాచారయత్నం కేసు నమోదు చేశారు. బుధవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న తనపై ప్రశాంత్‌నాయక్ అత్యాచారయత్నం చేశాడని చిట్టిబాయి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని గ్రామీణ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గంటాపురం గ్రామంలో జూద కేంద్రంపై ధర్మవరం టూటౌన్ సీఐ రెడెప్ప, స్థానిక పీఎస్ఐ నాగప్రసన్న సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. 10 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.98,456 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

చెత్తకు నిప్పు.. సంపద ఏదీ?

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: చెత్త నుంచి ఎరువు తయారు చేసి పంచాయతీలకు ఆదాయం పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కానీ క్షేత్రస్థాయిలో లక్ష్యం నీరుగారిపోతోంది. ముదిగుబ్బ మండలంలోని బూదనాంపల్లి గ్రామంలో చెత్తసంపద కేంద్రం పక్కనే చెత్తకు నిప్పు పెట్టడంతో బూడిదవుతోంది. చెత్త నుంచి సంపద సృష్టించడం అటుంచితే చెత్తను కాల్చడం వల్ల గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు ఉన్నప్పటికీ ఉపయోగించకపోవడంతో వృథాగా మారుతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను రోడ్డుపక్కన పోసి దహనం చేస్తుండటంతో చుట్టూ పొగతో నిండిపోతున్నాయి. వీటిపై పంచాయతీ కార్యదర్శి ముస్తఫాను వివరణ కోరగా సంపద కేంద్రానికి చెత్త తరలిస్తున్నామని, మిగిలిన చెత్తను కాల్చేస్తున్నట్లు తెలిపారు.

నిరుపయోగంగా చెత్తసంపద కేంద్రం

చెత్తకు నిప్పు పెట్టడంతో వ్యాపిస్తున్న పొగ

ఆర్టీసీ డిపో పర్యవేక్షకుడి బాధ్యతల స్వీకరణ

కదిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిపో కార్యాలయ పర్యవేక్షకుడిగా రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం రీజియన్ కార్యాలయం నుంచి పదోన్నతిపై ఆయన కదిరికి వచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంయూఏ నాయకులు ఎన్వీరమణ, భైరిశెట్టి, అశ్వర్థమయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గోపాలకృష్ణ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి

మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్నను కనీస మద్దతు ధర రూ.2,400తో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ధర్మవరం, కదిరి, నల్లచెరువు, తనకల్లులోనూ నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బృందం

తనకల్లులో నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి మోనిష్ సుబ్బా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఎన్‌సీసీలోకి చేర్చుకునే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఎన్‌సీసీలోకి పేర్లు నమోదు చేసుకున్నారు. ఎన్‌సీసీ అధికారులు ఎస్‌ఎం బల్బీర్‌సింగ్, మునీంద్ర దత్తా, కైలాష్ మాట్లాడుతూ దేశానికి సేవ చేయాలంటే ఇలాంటి సంస్థల్లో భాగస్వామ్యం కావడం యువత అదృష్టంగా భావించాలన్నారు. ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

HAINDAVI UNIVERSAL COLLEGE OF EDUCATION (BEd)
(Approved by NCTE New Delhi Affiliated to SKU Anantapur)
Puttaparthi Road, Dharmavaram. Phone: 9848030945, 6303737237

Admission Notification Spot Admissions & category 'B' Seats.

The EdCet-2025 Qualified / Not Qualified / Not appeared in Edcet candidates are hereby informed that the Institutional Spot admissions (Category A) and Management Quota (Category B) admissions will take up on 14-11-2025 and 15-11-2025 as per APSCHE Notification for the academic year 2025-26 Interested Candidates may apply on or before 15-11-2025.

Eligibility :- As per the guidelines issued by APSCHE

Sd/- Pricipal

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025 శనివారం) రేపు (16 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

దయచేసి వినండి.. ఇలా దాటకూడదండి!

సోంపేట రైలు నిలయం నుంచి కంచిలి, సోంపేట, కవిటి మండలాలకు చెందిన ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఒక ప్లాట్‌ఫాం నుంచి మరొక ప్లాట్‌ఫాంకు వెళ్లడానికి ప్రమాదకరంగా పట్టాలు దాటుతున్నారు. ఈక్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇక్కడ ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళోను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కంచిలి

ఎక్కడున్నారో.. ఎప్పుడొస్తారో?

● ఈకేవైసీ నమోదుకు ముందుకు రాని రేషన్ కార్డుదారులు

న్యూస్‌టుడే, నరసన్నపేట

రేషన్ సరకులు పొందుతున్న లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు తరచూ చెబుతున్నా కొందరు ముందుకు రావడం లేదు. ఈ ఏడాది ఆరంభంలోనే నమోదు ప్రారంభించినా వివిధ సమస్యలతో ఇబ్బందులు తలెత్తాయి. ఇటీవల పౌర సరఫరాల శాఖ అధికారులు మళ్లీ చేపట్టారు.

★ జిల్లాలో 6,51,717 రేషన్ కార్డులున్నాయి. 19,60,651 యూనిట్లకు సరకులు పంపిణీ చేస్తున్నారు. 63,777 మంది ఈకేవైసీ నమోదు చేసుకోవాలని గుర్తించారు.

★ కొందరు పోర్టబులిటీ ఆధారంగా సరకులు అందుకుంటున్నా వివరాల నమోదుకు దూరంగా ఉన్నారు. లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు అధికారులు గుర్తించారు.

నెలాఖరులోగా పూర్తి చేస్తాం..

లబ్ధిదారుల ఈకేవైసీ ప్రక్రియ ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం. వలస వెళ్లిన వారు సంక్రాంతికి స్వస్థలాలకు చేరుకుంటారు. అప్పుడు మిగిలిన వారి వివరాలు సేకరించి నమోదు చేస్తాం.
– సూర్యప్రకాశరావు, డీఎస్‌వో, శ్రీకాకుళం

సంక్షోభ వసతి గృహాలు..!

● నిర్వహణ లేక అధ్వానంగా పరిసరాలు ● విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా చర్యలు శూన్యం

★ ఆమదాలవలస బీసీ బాలుర వసతి గృహంలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. మరుగుదొడ్ల వద్ద నాచుపట్టి అధ్వానంగా ఉన్నాయి.

★ పాతపట్నం మండలం ప్రహరాజపాలెం గిరిజన ఆశ్రమ వసతిగృహంలో 100 మంది విద్యార్థులు ఉన్నారు. వంట గది ఆవరణ, స్నానాలు చేసే ప్రదేశం నాచు పట్టి దారుణంగా ఉంది.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే టెక్కలి, మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు, ఆమదాలవలస

ఈనాడు న్యూస్‌టుడే పరిశీలన

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. పరిసరాల్లో తేమ, పనికి రాని మొక్కలు, చెత్త, నాచు పట్టడం, చెదలు కనిపిస్తున్నా కనీస చర్యలు తీసుకోవడం లేదు. శుభ్రత పాటించకపోవడంతో విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. దోమలు విజృంభిస్తుండటంతో అల్లాడిపోతున్నారు. ఇటీవల కొత్తూరు మండలం కుడుము బాలుర వసతిగృహంలో ఒకరిని, కంచిలిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ఓ విద్యార్థిని విషకీటకాలు కాటు వేశాయి. ఈ నేపథ్యంలో కొన్ని వసతి గృహాలను 'ఈనాడు' పరిశీలించగా నిర్వహణ లోపాలు వెలుగులోకి వచ్చాయి.

కానరాని స్వచ్ఛత

ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, పరిసరాల శుభ్రతకు ప్రతి శుక్రవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఆ ఒక్కరోజే అధికారులు హడావుడి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వసతిగృహాల్లో ఉద్యమం తరహాలో చేపడితేనే పరిసరాలు బాగుపడతాయి.

టెక్కలి అయ్యప్పనగర్‌లోని బీసీ బాలుర వసతిగృహంలో 99 మంది విద్యార్థులు ఉన్నారు. దీనికి ఎదురుగా మురుగు నీరు చేరింది. నెల రోజులకు పైగా ఇదే దుస్థితి. మురుగు మధ్యలో ఉన్న బోరు నుంచి విద్యార్థులు స్నానాలు, వాడుక నీటిని వినియోగిస్తున్నారు.

పట్టించుకునే వారేరీ..?

చాలావరకు వసతిగృహాలు ఇన్‌ఛార్జి సంక్షేమాధికారుల పాలనలో నడుస్తుండటంతో పర్యవేక్షణ కొరవడింది. ఎక్కడికక్కడ మరుగుదొడ్లు నాచు పట్టి అధ్వానంగా ఉన్నాయి. పరిసరాల్లో పనికిరాని మొక్కలు దర్శనమిస్తున్నా పట్టించుకోకపోవడంతో విషకీటకాలు పుట్టుకొస్తున్నాయి.

సంక్షేమ శాఖ	వసతి గృహాలు	విద్యార్థులు
బీసీ		
ప్రీమెట్రిక్	63	4,608
పోస్ట్ మెట్రిక్	18	2,245
సాంఘిక		
ప్రీమెట్రిక్	20	1,670
పోస్ట్ మెట్రిక్	11	1,196
గిరిజన		
ఆశ్రమ పాఠశాలలు	29	4,205
పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాలు	14	1,568

చర్యలు తీసుకుంటాం..

వసతిగృహాల్లో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాం. చెత్త, పనికిరాని మొక్కలు, మురుగు లేకుండా చూడాలని స్పష్టం చేశాం. నిబంధనలు పాటించేలా పర్యవేక్షిస్తాం.
– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

బాలలే దేశ భవితకు పునాదులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: బాలలే దేశ భవితకు పునాదులని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యూసెంట్రల్ పాఠశాలల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్సా అందిస్తున్న స్నేహపూర్వక సేవల పథకం వివరాలు, బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు వివరించారు. డీఎస్పీ వివేకానంద, ఐసీడీఎస్ పీడీ విమల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

SCHOLARSHIP TEST
COACHING FOR IIT-JEE & NEET
Date: 16th November, 2025
TEST CENTRE
SRIKAKULAM
Sun School
Indira Nagar Colony, Srikakulam.
Cell: 63032 13908 / 90638 01383
Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Besides K.A. Paul Auditorium
Asilmetta, Vsp. Ph: 0891-2556015
97040 04847 / 99482 74565
63032 13908 / 83410 64067
10th Completed students can apply

రోజూ అరగంట వ్యాయామం చేయండి

చక్కెర వ్యాధి నియంత్రణ మన చేతుల్లోనే ఉందని ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ మేరీ క్యాథరిన్ అన్నారు. మధుమేహం ప్రోగ్రాం అధికారి డా.శివరంజిని ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాధితులు వైద్యుల సూచన మేరకు రోజూ అరగంట వ్యాయామం చేయాలని సూచించారు. ముందుగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో మధుమేహ పరీక్షలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వైద్యులు రాందాస్, రవీంద్ర, జీవీ లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, బలగ, (శ్రీకాకుళం)

ఇంత మొత్తం ఎలా చెల్లించగలం..?

సీతంపేట, కొత్తూరు, న్యూస్‌టుడే: కొన్ని నెలలుగా విద్యుత్తు వినియోగానికి మించి బిల్లులు వస్తుండటంతో చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని కొత్తూరు మండలం భూతలగూడ, కొత్తగూడ, ఇరపాడుగూడ గ్రామాలకు చెందిన పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోతే సిబ్బంది మీటర్లు పట్టుకెళ్తామంటున్నారని తెలిపారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పీవో స్వప్నిల్ జగన్నాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. చాలా మందికి రూ.వేలల్లో బిల్లులు వచ్చాయని వివరించారు. వాటిని తగ్గించి. . ఉచిత విద్యుత్తు వినియోగానికి అవకాశం కల్పించాలని కోరారు.

విద్యుత్తు బిల్లులను చూపుతున్న గిరిజనులు

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS
(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)
Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162
Ph: 08922-248001, 248002, Cell: 9515127092, 9885766942
AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS
COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS
Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener APPGECET-2025 (Admissions).
All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. (Tuition Fees Rs. 50000/- per annum)
15-11-2025 Principal

వనితా.. చెందకు కలత..!

● మండలానికొక జీఆర్‌సీ



న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్, కవిటి గ్రామీణం

గృహహింస, వరకట్నం, లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఎదుర్కొనే గ్రామీణ మహిళలకు బాసటగా నిలవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మండలానికొక జెండర్ రిసోర్సు సెంటర్ (జీఆర్‌సీ) ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పాతపట్నం, రణస్థలంలో ప్రారంభించారు. కోటబొమ్మాళి, నరసన్నపేటలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. నందిగాం, శ్రీకాకుళం, ఆమదాలవలస, ఇచ్ఛాపురం మండలాల్లో ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపించారు.

ఎంపిక ఇలా..

★ ఒక్కో కేంద్రం ఏర్పాటు, వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయిస్తుంది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల్లో విద్యావంతులు, చురుగ్గా ఉండే, మహిళా సమస్యలపై అవగాహన ఉన్నవారిని ప్రతినిధులుగా తీసుకుని శిక్షణ ఇవ్వనున్నారు.

★ గ్రామ సమాఖ్యల నుంచి ముగ్గురు చొప్పున ఎంపిక చేసి గ్రామ స్థాయిలో సామాజిక యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేస్తారు.

★ గ్రామ కమిటీల నుంచి ఐదుగురు సభ్యులతో మండల స్థాయి కమిటీ నియమిస్తారు.

ఏం చేస్తారంటే..

★ గృహహింస, వేధింపులు వంటి సమస్యలు పరిష్కరిస్తారు.
★ బాల్య వివాహాలకు అడ్డుకట్ట, ఆర్థిక సాధికారతపై అవగాహన కల్పిస్తారు.
★ బాధితుల్లో ధైర్యం నింపుతారు. తాత్కాలిక వసతి కల్పిస్తారు.

దురాచారాలను రూపుమాపుతాం..

ఎంపిక చేసిన ప్రాంతాల్లో కేంద్రాలు ప్రారంభించి మహిళలకు సేవలందేలా చర్యలు తీసుకుంటాం. బాల్య వివాహాలు, ఇతర దురాచారాలను రూపుమాపుతాం.
– పి.కిరణ్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ, శ్రీకాకుళం

జిల్లాలో స్వయం సహాయక సంఘాలు : 48,633	సభ్యులు : 5,30,527 గ్రామ సమాఖ్యలు : 1,293	మండల సమాఖ్యలు :30 మంజూరైన జీఆర్‌సీలు :4	ప్రతిపాదించినవి :4

17 నుంచి ఎల్‌సీడీసీ సర్వే

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 17 నుంచి ఇంటింటా కుష్ఠు వ్యాధి గుర్తింపు (ఎల్‌సీడీసీ) సర్వే నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డా.మేరీ క్యాథరిన్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యాధికారులతో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో కేసులను సమగ్రంగా గుర్తించాలని సూచించారు. జిల్లా కుష్ఠు, క్షయ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ తాడేల శ్రీకాంత్, డీఏవో డా.రామ్‌దాస్, డీఎన్‌ఎంవో డా.ప్రవీణ్ పాల్గొన్నారు.

ఒక్క కథనం.. రూ.92 లక్షలతో ప్రతిపాదనలు

ఈనాడు కథనానికి స్పందన

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్‌ఎన్‌పేట మండలంలో నెలకొన్న సమస్యలపై 'ఈనాడు'లో ఈ నెల 8న 'మండల కేంద్రం. .సమస్యల తోరణం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఆ క్లిప్పింగ్‌ను ఎల్‌ఎన్‌పేటకు చెందిన యువకుడు కిరణ్ ముఖ్యమంత్రి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ఈ నెల 11న ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తూ జతపరిచారు. అధికారులు పరిశీలించి రూ.92 లక్షలతో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపారు. అంచనాల పత్రాన్ని ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ గోపాలరావు అతనికి అందజేశారు.

అంచనాల పత్రాన్ని కిరణ్‌కు అందజేస్తున్న ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ గోపాలరావు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు
యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

కేళీలు.. రైతు కంట కన్నీళ్లు!

న్యూస్‌టుడే, సోంపేట

ఆరుగాలం శ్రమించి అధిక పెట్టుబడులతో వరి పంటను కాపాడుకుంటే వెన్ను దశకు వచ్చేసరికి అంతా పొల్లుగా మారడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బీల ప్రాంతంలో శ్రీకాకుళం సన్నాలు రకం సాగు చేస్తున్న పొలాల్లో సగానికి పైగా కేళీలు రావడంతో ఏం చేయాలో తోచక దిక్కులు చూస్తున్నారు. ప్రభుత్వం గతేడాది తయారు చేసిన విత్తనాలను ఈ ఏడాది పంపిణీ చేయడంతో ఈ పరిస్థితులు తలెత్తాయని..పరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు.

బీలలో వరి పంటకు నష్టం

ఇదీ పరిస్థితి

★ సోంపేట, కంచిలి, కవిటి బీల ప్రాంతంలో 5 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేస్తున్నారు.

★ కొంతకాలంగా శ్రీకాకుళం సన్నాలు (ఆర్.జి.ఎల్.) నాటుతున్నారు. ఈ ఏడాది నాటిన విత్తనాల పరంగా ఇబ్బందులు నెలకొనడంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

★ ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తగా.. పొట్ట దశలో తుపాను ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత భారీ వర్షాలు కురవడంతో భారీ మొత్తం ఖర్చు చేసి పంటను కాపాడుకున్నారు.

★ పెట్టుబడి ఎక్కువైనప్పటికీ మంచి పంట చేతికందుతుందనే నమ్మకం సన్నగిల్లింది. గింజ దశలో కేళీలు దర్శనమిస్తుండటంతో ఆవేదన చెందుతున్నారు.

★ 'ఈ విషయమై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారమిస్తున్నాం. ఇటీవల శాస్త్రవేత్తలు, అధికారులు పరిశీలించారు. విత్తనాల లోపం గురించి మాట్లాడలేదు' అని జింకిభద్ర, పలాసపురం, లక్కవరం గ్రామాలకు చెందిన రైతులు విమర్శిస్తున్నారు.

జింకిభద్ర వద్ద కేళీలతో వరి పొలం

★ సమస్యను శాస్త్రవేత్తలు, విత్తన ఉత్పత్తిదారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలిస్తున్నారని.. దిగుబడుల పరంగా ఇబ్బందులు తలెత్తితే పరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకుంటారని వ్యవసాయ శాఖ ఏడీ టి.భవానీ శంకర్ స్పష్టం చేశారు.

వానరాల బెడద.. విద్యార్థినులకు దడ..!

శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులను వానరాలు వణికిస్తున్నాయి. ఇక్కడ 1,300 మందికి పైగా చదువుతున్నారు. కొన్ని రోజుల నుంచి మూడు, నాలుగు కోతులు కళాశాల ఆవరణ, వసతి గృహాల వద్ద సంచరిస్తూ.. దాడులు చేసి గాయపరుస్తున్నాయి. సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ సమస్యను అటవీశాఖ అధికారులతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)

స్థలం నాది.. కాదు పంచాయతీది..!

ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా.. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గార మండలం శ్రీకూర్మం గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2015లో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసుకునేందుకు ఓ వ్యక్తికి అప్పటి ప్రభుత్వం తితిదే సత్రం సమీపంలో నీటి ట్యాంకు వద్ద పంచాయతీ స్థలం కేటాయించింది. ఆ స్థలంలో రేకుషెడ్డు నిర్మించి అందులో వాటర్ ప్లాంటును 2019 వరకు నడిపి, ఇప్పుడు రేషన్ డిపో నిర్వహిస్తున్నాడు. ఆ స్థలం తనదే అని.. అప్పట్లో పంచాయతీ అప్పగించిందని సదరు వ్యక్తి అంటుండగా ఆ స్థలం పంచాయతీదేనని స్థానికులు సమాధానమిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కె.ఈశ్వరమ్మ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సంబంధించిన పత్రాలు ఏమైనా ఉంటే చూపించాలని ఆ వ్యక్తిని కోరామన్నారు.

– న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదం

చిత్రలేఖన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని విశ్రాంత ప్రొఫెసర్ ఆరికతోట కనకరాజు అన్నారు. జిల్లాలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన ప్రారంభ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి వీవీజీఎస్ శంకరరావు, వయోజన విద్య డీడీ అల్లు సోమేశ్వరరావు ప్రసంగించారు. పుస్తక నిలయాలతో కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కేంద్ర గ్రంథాలయాధికారి పి.వి.భాస్కరరాజా, పూర్వ గ్రంథాలయాధికారి డి.గోపాలరావు, డ్రాయింగ్ టీచర్ ఈశ్వరరావు పాఠకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే ఉత్తరాంధ్ర ప్రగతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో ఉత్తరాంధ్ర వెనుకంజలో ఉందని, అందరి సహకారంతోనే ప్రగతి సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మైదానంలో సిక్కోలు పుస్తక మహోత్సవం కొనసాగుతోంది. శుక్రవారం రచయిత చీకటి దివాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఇంజినీర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటు తనానికి గల కారణాలను వివరించారు. అనంతరం రచయితలు అట్టాడ అప్పలనాయుడు, కలమట దాసుబాబు, శిరేల సన్యాసిరావు, గుంట లీలావరప్రసాద్, పి.వి.నరసింహులు, మజ్జి భారతి, పాయల మురళీ కృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మజ్జి భారతి రాసిన జీవన యానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కళింగ కథాజాడ పుస్తకాన్ని భారతి పరిచయం చేశారు. ఏకపాత్రాభినయం, జానపద నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమంలో విజయవాడ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కె.లక్ష్మయ్య, నిర్వాహకులు కేతవరపు శ్రీనివాస్, సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు

జీవనయానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు, నిర్వాహకులు

ఇంటి నుంచే ఎంచక్కా..!

అరచేతిలో తపాలా సేవలు..!

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, కలెక్టరేట్

తపాలా సేవలు పొందేందుకు ఇక నుంచి పోస్టాఫీసుకే వెళ్లాల్సిన పని లేదు. అక్కడ గంటల తరబడి క్యూలో వేచి ఉండి ప్రయాసలు పడనక్కర్లేదు. ఇల్లు.. ఆఫీస్.. ఎక్కడ ఉన్నా అక్కడి నుంచే అన్ని రకాల పనులను 'డాక్ సేవ' యాప్ ద్వారా పొందొచ్చు. ఇటీవల ప్రభుత్వం దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

చిటికెలో బోలెడు..

స్పీడ్ పోస్ట్, పోస్టేజ్ లెక్కింపు, మని ఆర్డర్, పార్సిల్ ఎక్కడుందో తెలుసుకోవడం, ఫిర్యాదుల రిజిస్ట్రేషన్, డిపాజిట్లు, కొత్త బీమా పాలసీ తీసుకోవడం, బీమా ప్రీమియం చెల్లింపు, సేవింగ్స్ ఖాతాలో నగదు జమ, నెట్ బ్యాంకింగ్, పాస్ పుస్తకం అప్‌డేట్ చేసుకోవడం, పోస్టాఫీసు చిరునామా తెలుసుకోవడం వంటి అనేక సేవలు యాప్ ద్వారా చిటికెలోనే అందుతాయి.

పార్సిల్ కోసం వాళ్లే వస్తారు..

దేశీయ, అంతర్జాతీయ పార్సిల్ సేవలకు ఎంత ఛార్జీ అవుతుందో కూడా యాప్‌లోనే లెక్కించొచ్చు. స్పీడ్, రిజిస్టర్డ్, పార్సిల్ బుకింగ్ సేవలకు గంటల తరబడి లైన్లో నిలబడాల్సిన పన్లేదు. యాప్‌లో సర్వీస్ రిక్వెస్ట్ పెడితే సమీపంలోని తపాలా కార్యాలయం నుంచి ఓ ఉద్యోగి వచ్చి పార్సిల్ తీసుకెళ్తారు. అది సంబంధిత చిరునామాకు చేరేంత వరకు దాన్ని ట్రాక్ చేసుకోవచ్చు.

డౌన్‌లోడ్ విధానం ఇలా..

గూగుల్ ప్లే స్టోర్‌లో 'డాక్ సేవ' పేరును టైప్ చేస్తే అధికారిక యాప్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసి.. ఇన్‌స్టాల్ చేయాలి. అనంతరం మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడీతో గానీ లాగిన్ అయ్యి సేవలు వినియోగించుకోవచ్చు. డాక్ సేవ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ సూపరింటెండెంట్ వండాన హరిబాబు కోరారు.

జిల్లాలో వివరాలిలా...
- ★ అన్ని రకాల తపాలా కార్యాలయాలు: 576
- ★ చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు: 96,855
- ★ మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలు: 7,910
- ★ మొత్తం డిపాజిట్లు: సుమారు రూ.197 కోట్లు

అనుమతులు వచ్చాక ఆలయాన్ని తెరుస్తాం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: అన్ని శాఖల అనుమతులతోనే కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం తెరుస్తామని పోలీసులు తెలిపాయి. ఈ నెల 1న ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మృతి చెందిన విషయం విదితమే. దీంతో అప్పటి నుంచి ఆలయం పోలీసుల ఆధీనంలో ఉంది. ఆర్అండ్‌బీ, రెవెన్యూ, వైద్య-ఆరోగ్య, పురపాలక, దేవాదాయ, అగ్నిమాపక శాఖలు అనుమతులు ఇంకా రాలేదని, సీసీ కెమెరాల ఏర్పాటు, రక్షణ చర్యలపై పోలీసులు పర్యవేక్షణ ఉంటుందని అప్పటి వరకు గుడి తెరిచేది లేదని పోలీసులు స్పష్టం చేశారు.

వైద్య విద్యార్థుల రక్తదానం

వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ లుకలాపు ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. సంగ్యాన్-2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో వైద్య విద్యార్థులు 45 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా వారిని వైద్యులు సునీల్‌నాయక్, ఎ.అచ్యుతరావు, సునీత, ఎం.షామిలి తదితరులు అభినందించారు.

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ఆర్టీసీ బస్సు నుంచి మంటలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో శ్రీకాకుళం-2 డిపోకు చెందిన ఓ పల్లెవెలుగు బస్సు వెనక నుంచి శుక్రవారం మధ్యాహ్నం పొగలు వచ్చాయి. పలాస నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తుండగా ఘటన జరిగింది. ప్రయాణికులు ఆందోళన చెందారు. వెంటనే స్పందించిన బస్సు సిబ్బంది కిందకు దిగి బకెట్లతో నీరుపోసి పొగను అదుపుచేశారు. కాసేపటికి ప్రయాణికులతో బస్సు బయలుదేరింది. బస్సు డ్రమ్ములు వేడెక్కడం వల్ల పొగలు వచ్చాయని టెక్కలి ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.

భర్త మృతదేహానికి అంత్యక్రియలు

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వ్యక్తికి భార్య అంత్యక్రియలు నిర్వహించిన ఘటన జర్జంగి పంచాయతీ గుంజిలోవలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిర్లంగి లక్ష్మణరావు (40) దసరా సమయంలో భవానీ మాలధారణ చేశారు. ఆ సమయంలో అస్వస్థతకు గురయ్యారు. అప్పటి నుంచి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. భార్య రోహిణి అంత్యక్రియలు నిర్వహించారు. 4, 5 తరగతులు చదువుతున్న ఇద్దరు కుమారులు నితిన్, శ్రావణ్ ఉన్నారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

అధునాతన పద్ధతులతోనే మంచి దిగుబడులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: సాగులో యంత్రాల వినియోగంతో పాటు అధునాతన పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) శాస్త్రవేత్త డాక్టర్ జి.ఎస్.రాయ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో భాగంగా ఎచ్చెర్ల మండలం పొన్నాడ, ధర్మవరం గ్రామాల్లో రబీ కాలంలో వరి, మొక్కజొన్న, చోడి, అపరాల పంటల సాగుపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ ఎల్.విజయ మాట్లాడుతూ సేంద్రియ సాగు విధానాలు, వాటి లాభాలను వివరించారు. శ్రీకాకుళం ఏడీఏ బి.రజని, మండల వ్యవసాయాధికారి వి.రాజేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ జి.ఎస్.రాయ్

ఆక్రమణలు తొలగించండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కళింగ రోడ్డులో చేపడుతున్న అభివృద్ధి పనులు శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువలపై ఆక్రమణలుంటే వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట రహదారులు భవనాల శాఖ డీఈఈ ధనుంజయరావు, జేఈఈ గోవిందరావు, స్వామి, నగర పాలక సంస్థ ఇంజినీరు కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం నగరంలో వాహనాల దారి మళ్లింపు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం పాలకొండ రోడ్డులోని కృష్ణాపార్కు వద్ద రహదారి మరమ్మతుల కారణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించినట్లు ట్రాఫిక్ విభాగం సీఐ రామారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వరకు ఈ మార్గంలో రాకపోకలను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యామ్నాయంగా ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి వచ్చే వాహనాలు డే అండ్ నైట్, ఇల్లీసుపురం, రామలక్ష్మణ కూడలి, సూర్యమహల్, అరసవల్లి మిల్లు కూడలి మీదుగా పాత బస్టాండ్‌కు వెళ్లాలని సూచించారు. పాత బస్టాండ్ నుంచి వచ్చే వాహనాలను ఏడు రోడ్ల కూడలి, పాతవంతెన మీదుగా పీఎన్ కాలనీ నుంచి కిమ్స్ రహదారికి చేరుకుని అక్కడి నుంచి డే అండ్ నైట్ కూడలికి మళ్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలు మాత్రమే రైతుబజార్, చిన్న బజారు రహదారిలోకి ప్రవేశం కల్పిస్తున్నామన్నారు.

APS RTC

టెండరు ప్రకటన

శ్రీకాకుళం జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలము/ఫాస్ట్ ఫుడ్స్ మొ॥ వ్యాపారములు చేసుకొనుటకు మరియు డిపోలలో వివిధ రకాల పనులను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నిర్వహించుటకు అనుభవం, ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు/సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయములలో తేది.17-11-2025 నుండి తేది.27-11-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.28-11-2025న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, శ్రీకాకుళం నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.P2/437(05)/2025-DPTO/SKLM, తేది:12-11-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, శ్రీకాకుళం.

ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పతకం

జగ్గునాయుడిని అభినందిస్తున్న తోటి ఉద్యోగులు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి చోడవరపు జగ్గునాయుడు 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. నవంబర్ 9న చెన్నైలో జరిగిన పోటీల్లో ఆయన సత్తా చాటారు. 45 ఏళ్ల విభాగంలో 10కె పరుగు పందెంలో రజత పతకం సాధించారు. పోటీల్లో 23 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామస్థులు, సహచర ఉద్యోగులు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

గోవా ఐరన్ మ్యాన్ పోటీల్లో సత్తా

టంకాల అశోక్

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం కోటబొమ్మాళి ఆర్.ఎస్.కు చెందిన టంకాల అశోక్ గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. గోవాలో ఈనెల 9న నిర్వహించిన ట్రయాథ్లాన్ పోటీల్లో స్విమ్మింగ్ 1.9 కి.మీ, సైక్లింగ్ 90 కి.మీ., రన్నింగ్ 21.1 కి.మీ. లను 8.30 గంటల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. అశోక్ 7 గంటల్లోనే పూర్తిచేసి పతకం సాధించారు. ఈ పోటీల్లో మొత్తం 65 దేశాలకు చెందిన 1300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

రేపు మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: బాపట్లలో డిసెంబరు 13 నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపికలు ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ ఎం.ఎస్.ఆర్.కృష్ణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆరోజు ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానానికి హాజరు కావాలని సూచించారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన ఈ పంట జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శన చేపట్టామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మనోహర్‌రావు అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో ఈ పంట నమోదు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు అయిందా లేదా పరిశీలించుకోవాలన్నారు. లేనట్లయితే రైతు సేవా కేంద్రంలో ఉన్న అధికారులు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో మోహనరావు, సర్పంచి ప్రతినిధి సనపల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కొర్లకోట రైతు సేవా కేంద్రంలో ఈ-పంట జాబితా ప్రదర్శిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి మనోహర్‌రావు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942 - 270919.

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (1) ప్రకారం నోటీసు (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారుడు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారి. సదరు అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు/హామీదారులు/సహ-ఋణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన **డిమాండ్ నోటీసు** ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు/హామీదారులు/సహ-ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ సంతకందారుడు **తేది.11.11.2025 & 12.11.2025న స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతలు/హామీదారులు/ సహ-ఋణగ్రహీతలకు మరియు సాధారాణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు/హామీదారులు/సహ-ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో లావాదేవీలు జరిపినచో ఋణగ్రహీతలు/ హామీదారులు/సహ-ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జ్‌కు లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

నోటీసు, ఋణగ్రహీతల వివరములు

1 UMFB బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 932170513

ఋణగ్రహీతల యొక్క పేర్లు: **1. మెస్సర్స్ ఎస్ఆర్‌వియు ఎంటర్‌ప్రైజెస్,** 11-20, బిఆర్ నగర్, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532185. **2. శ్రీ కారుకోల వెంకట రమణ మూర్తి,** తండ్రి : లేటు వేణుగోపాలరావు, డి.నెం. 2-29, మెయిన్ వీధి, దూసిపేట, దూసి, శ్రీకాకుళం - 532484. హామీదారు : **3. శ్రీమతి బాగాది భారతి,** భర్త : భాస్కరరావు, డి.నెం.4-1-120/1, పాలకొండ రోడ్డు, బొడ్డేపల్లి పేట గ్రామం, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532185.

బకాయి మొత్తం : **తేది.30.08.2025** నాటికి **రూ.1,10,89,615.11** పై (అక్షరాల ఒక కోటి పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల పదిహేను రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

డిమాండ్ నోటీసు తేది : **06-09-2025** స్వాధీనత నోటీసు తేది : **11-11-2025**

స్థిరాస్తి వివరములు: **1.** శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఎస్.ఆర్.ఓ, ఆమదాలవలస మండలం, దూసి రెవెన్యూ గ్రామం మరియు పంచాయితీ పద్ద ఖాతా నెం.218, సర్వే నెం.181-5 లోని 2807.20 చ॥గ॥లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి శ్రీ కారుకోల వెంకట రమణ మూర్తి గారికి చెందినది. **ఆస్తికి హద్దులు: ఉత్తరం** : నీటి కాలువ, **తూర్పు** : పైడి గోవిందరావు గారి భూమి, **పడమర:** సనపాల కాంతమ్మ గారి భూమి, **దక్షిణం** : బండి గోర్జా.

2. శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఎస్.ఆర్.ఓ, ఆమదాలవలస మున్సిపాలిటీ మరియు మండలం, అక్కివలస రెవెన్యూ గ్రామం, అలికంబట్టి రోడ్డు, సమీప డోర్ నెం.12-2-25, సర్వే నెం.311-9 లోని 871.20 చ॥గ॥లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి శ్రీమతి బాగాది భారతి గారికి చెందినది. **ఆస్తికి హద్దులు: ఉత్తరం** : దామోదర రమణమ్మ మరియు పొందరి సూర్యనారాయణ గార్ల భూమి, **తూర్పు** : భరవానిపేట సరిహద్దు, **పడమర** : అల్లికం నుండి బత్తిలి పోవు రోడ్డు, **దక్షిణం** : భరవానిపేట సరిహద్దు.

2 ఋణగ్రహీతల యొక్క పేర్లు: **1. మెస్సర్స్ గిరి క్యాష్యూ ఇండస్ట్రీస్,** సర్వే నెం.696/25పి, గాబువానిపేట, శ్రీకూర్మం, గార మండలం, శ్రీకాకుళం - 532404. **2. శ్రీమతి వడ్డిరాజు రాధ,** భర్త : వడ్డిరాజు సింహగిరి, డి.నెం.1-328, గిరి మెడికల్ & జనరల్ స్టోర్స్, వైష్ణవ వీధి, శ్రీకూర్మం గ్రామం & పంచాయితీ, గార మండలం, శ్రీకాకుళం - 532404. హామీదారు : **3. శ్రీ వడ్డిరాజు సింహగిరి,** తండ్రి : లేటు రంగనాధరావు, డి.నెం.1-328, గిరి మెడికల్ & జనరల్ స్టోర్స్, వైష్ణవ వీధి, శ్రీకూర్మం గ్రామం & పంచాయితీ, గార మండలం, శ్రీకాకుళం - 532404.

బకాయి మొత్తం : **తేది.29.08.2025** నాటికి **రూ.47,32,028.24** పై (అక్షరాల నలభై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఇరవై ఎనిమిది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

డిమాండ్ నోటీసు తేది : **06-09-2025** స్వాధీనత నోటీసు తేది : **12-11-2025**

స్థిరాస్తి వివరములు: **1.** శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శ్రీకూర్మం పంచాయితీ, గాబువానిపేట గ్రామం పద్ద సర్వే నెం.696/25 పార్ట్ లోని 2178 చ॥గ॥లు విస్తీర్ణంలో గల ఎసి షీట్ రూఫ్ ఇండస్ట్రియల్ భవనం శ్రీ వడ్డిరాజు సింహగిరి గారి పేరున కలదు. **ఆస్తికి హద్దులు: ఉత్తరం** : తాళ్ళగుండం ట్యాంక్, **తూర్పు** : శ్రీకూర్మం యల్లపేట రోడ్డు, **పడమర:** కొన్నా అప్పయ్య గారి మెట్ట భూమి, **దక్షిణం** : అనుపోజు నాగరాజు గారి మెట్ట భూమి.

2. శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శ్రీకూర్మం గ్రామం & పంచాయితీ, మెయిన్ రోడ్డు, డి.నెం. 1-328 వద్ద సర్వే నెం. 715/4 లోని 208.44 చ॥గ॥లు లేదా 174.282 చ॥మీ॥లు విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ క్రింది అంతస్తు, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన కమర్షియల్ మరియు నివాస భవనం శ్రీ వడ్డిరాజు సింహగిరి గారి పేరున కలదు. **ఆస్తికి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం** : కోరాడ అప్పల జగ్గారావు మరియు ఇతరుల ఖాళీ స్థలం, **తూర్పు** : అమ్మకందారుల అనుబంధ స్థలంతో కూడిన తాటాకు ఇల్లు, **పడమర:** కోరాడ తవిటి రాజు మరియు ఇతరుల ఖాళీ స్థలం, **దక్షిణం** : రాజమార్గం (మెయిన్ రోడ్డు).

ప్రదేశం : శ్రీకాకుళం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బెదరగొడుతున్నారు..!

రైలు నిలయంలో దుకాణదారుల ఇష్టారాజ్యం

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలసలోని శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయంలో కొందరు దుకాణదారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. నిత్యం ఇక్కడి నుంచి సుమారు 6 వేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ దుకాణాల్లో తినుబండారాలు, మంచి నీటి సీసాలు తదితర ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. గత్యంతరం లేక ప్రయాణికులు వాటినే కొనాల్సి వస్తోంది. ఈ విషయమై రైల్వే అధికారులకు ఎంత మంది ఫిర్యాదుల చేస్తున్నా మార్పు రావట్లేదు.

- ప్రతి వస్తువును రైల్వే అధికారులు నిర్ణయించిన ధరలకే అమ్మాల్సి ఉన్నా.. క్షేత్రస్థాయిలో అలా జరగట్లేదు.
- నాసిరకం, పాడైపోయినా తినుబండారాలను సైతం కొందరు విక్రయిస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.
- ఇంత జరుగుతున్నా అధికారులు ఒక్కసారి కూడా దుకాణాల్లో తనిఖీ చేపట్టిన దాఖలాల్లేవు.
- ఫిర్యాదు చేయాల్సిన హెల్ప్ లైన్ నంబరు: **139**

రైలు ప్లాట్‌ఫాం పైకి వచ్చే సమయంలో కొందరు శీతల పానీయాలు, మంచినీటి సీసాలు అమ్ముతున్నారు. వాటిల్లో నకిలీవే ఎక్కువగా ఉంటున్నాయి.

చర్యలు తీసుకుంటాం..

రైల్వేస్టేషన్‌లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. అధికారులు నిర్ణయించిన ధరలకే దుకాణాల్లో అమ్మకాలు చేపట్టాలి. ఎవరైనా నకిలీ వస్తువులు విక్రయించినా.. అధిక ధరలకు అమ్మినా చర్యలు తీసుకుంటాం.

– ఉమామహేశ్వరావు, సూపరింటెండెంట్, శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్

పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకాకుళం అనుకూలం

సమ్మిట్‌లో పాల్గొన్న కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకాకుళం జిల్లా అనుకూలంగా ఉంటుందని పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. శుక్రవారం విశాఖలో 30వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొని పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశం అయినట్లు తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే ప్రధానంగా రహదారులు, నీరు, విద్యుత్తు, తీర ప్రాంతం, పోర్టులు, నైపుణ్యం కలిగిన యువత ఉండాలని ఇలాంటి సదుపాయాలు జిల్లాలో పుష్కలంగా ఉన్నాయన్నారు.

జాతీయ రహదారిపై లారీ బోల్తా

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పాత్రునివలస సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఓ లారీ బోల్తా పడింది. విశాఖపట్నం నుంచి బిలాస్‌పూర్ వెళ్తున్న లారీ ముందు చక్రం బోల్టులు విడిపోవడంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఘటనలో వాహన చోదకుడు సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం భారీ క్రేన్లతో లారీని తొలగించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE of SURNAME
I, PAMMINA RAMADEVI, W/o YETCHINA GOPALARAO, Hindu, aged about 53 years, R/at H.No. 2-191/2, Mugodivari Veedhi, Ponduru, Srikakulam District, Andhra Pradesh, Pin-532168. Have changed my name from YETCHINA RAMADEVI (old name) to PAMMINA RAMADEVI (New Name). Shall henceforth be known as called PAMMINA RAMADEVI For all Practical purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

PLOT FOR SALE

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు! (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ సైట్ ఫర్ సేల్ వీరఘట్టం-నడుకూరు మధ్యలో స్టేట్ హైవేకి ఆనుకొని తూర్పు పడమరలకు 28 అడుగులు, ఉత్తర దక్షిణలకు 105 అడుగులు గల కమర్షియల్ సైట్ అమ్మకమునకు కలదు. సం: 9441072840, 7569401085.

JOBS

RK సోలార్ టెక్ సొల్యూషన్స్ (ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్), శ్రీకాకుళం నందు ఇంటి వద్దనే ఉండి నెలకు 30 వేలు రూ. పైబడి సంపాదించే అవకాశం కలదు. (మహిళలకు మాత్రమే) ✆ 8985834777, 8919884223, 7981829449.

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అబి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

శ్రీకాకుళం ఆఫీసులో పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్, Tele Callers Female స్టాఫ్ కావలెను. జీతం:10 to 12వేలు ✆ 7670877376.

ప్రముఖ ప్రైవేటు బ్యాంకు ఫైనాన్స్, లోన్స్, ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు 10th, డిగ్రీ, బి.టెక్, డిప్లమో, MBA ,క్యాషియర్, టెలికాలర్, సిస్టమ్ ఆపరేటర్, అటెండర్. 8341177761 / 8019647888

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పంటపొలం కాదు చెరువే

కంచిలి మండలం పరిధి పురుషోత్తపురం పంచాయతీ సచివాలయానికి పక్కనే ఉన్న చెరువు చాలా కాలంగా అభివృద్ధి నోచుకోకపోవడంతో పూడికతో నిండి మొక్కలు పెరిగి, చూసేందుకు పంట పొలాలను తలపిస్తోంది. అందులో నుంచి సర్పాలు, కీటకాలు వస్తుండటంతో రాకపోకలు చేసేందుకు పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చెరువు బాగు చేయాలని కోరారు. ఏపీవో ధనుంజయను వివరణ కోరగా త్వరలోనే శుభ్రం చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

మీ కోసం... మీకు తోడుగా (10 AM TO 1 PM)
పలాస : 80085 74279
ఇచ్ఛాపురం : 90631 44707

సమస్య : కంచిలిలో రాధాకృష్ణ మందిరం వద్ద మురుగుకాలువ పూడికతో నిండిపోయింది. -రొంకోబెహార, ఇచ్ఛాపురం
సమాధానం : పూడిక తొలగిస్తాం. -పి.ఉపేంద్ర కుమార్, ఎంఎస్‌ఐ, ఇచ్ఛాపురం -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పూండి రైల్వేస్టేషన్‌లో ఆధునికీకరణ పనులు

యంత్రాలతో సిమెంట్ స్లీపర్లను దించుతూ..

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైల్వేశాఖ పూండి స్టేషన్ ఆధునికీకరణ పనులు చేపట్టింది. శుక్రవారం పలు లారీల్లో కొత్త సిమెంట్ స్లీపర్లను దించారు. పట్టాల మధ్యలో ప్రస్తుతమున్న పాత సిమెంట్ స్లీపర్లను తొలగించి జర్మనీ సాంకేతికతను ఉపయోగించే పనులు చేపడుతున్నట్లు రైల్వే సిబ్బంది తెలిపారు. వేగవంతమైన రైళ్లకు పట్టాపై నుంచి వెళ్లినా ఏమీ కాకుండా ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాణిక్యపురం విద్యార్థులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్- 19(ఎస్‌జీఎఫ్) బేస్‌బాల్ బాలురు, బాలికల క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. సమీరా, అంజలి, ఝాన్సీలు ఈ నెల 15 నుంచి 17 వరకు అన్నమయ్య జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు మజ్జి.వైకుంఠరావు తెలిపారు.

అటు చూడరు.. ఆక్రమించినా అడగరు..

కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ప్రధాన వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వజ్రపుకొత్తూరు మండలం పూండి పరిసరాల్లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. [illegible] చెరువు గట్టు, ఆర్‌అండ్‌బీ స్థలాలు, ప్రభుత్వ ల్యాండ్ సీలింగ్ భూములను సైతం వదలడం లేదు.

పూండి ఉద్దానం ప్రాంతాలకు చెందిన వేలాది మంది ఉపాధి రీత్యా విదేశాలకు వెళ్లి ఆర్జించిన నిధులతో స్థిర పడిన వారంతా ఇక్కడే స్థలాలు కొనుగోలుకు ఆసక్తి చూపడంతో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. ఇదే అదనుగా ఇక్కడ ఉన్న ప్రధాన గెడ్డ, గోపాల చెరువు, ఎర్రబంద చెరువులతోపాటు ఆర్‌అండ్‌బీ స్థలాల్లో పక్కా నివాసాలు వెలిశాయి.

▪ పూండిస్టేషన్‌ను ఆనుకుని ఉన్న గెడ్డయ బంద చెరువు సర్వే నెం. 10/1లో 26 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. 50 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరందించే ఈ చెరువు ప్రస్తుతం ఆక్రమణల కు గురవుతోంది. గర్భంలో 30కి పైగా దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రతి నెలా అద్దెలు వసూళ్లు చేసుకుంటున్నారు.

▪ గోపాల చెరువు సర్వేనెం.63లో 10.58 ఎకరాల పరిధిలో ఉంది. ఒకప్పుడు ఈ చెరువు గట్టుపై నుంచి నాటుబళ్లు వ్యవసాయ పొలాలకు వెళ్లేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా గట్టును, చెరువు గర్భాన్ని ఆక్రమించుకుని పక్కా ఇళ్ల నిర్మించారు.

పూండి గెడ్డయబంద చెరువు గట్టుపై అనధికారిక దుకాణాలు

▪ 50 ఎకరాలకు పైగా సాగు భూములకు నీరందించే ఎర్ర చెరువు ఆక్రమణలకు గురైంది. పండువాలాలోని గునాక పాడు సహా అనేక పలు ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణలకు గురైనా పట్టించుకునే వారు కరవయ్యారు.

▪ ఎర్ర చెరువును ఆనుకుని సర్వే నెం.64లో 1.52 ఎకరాల్లో ప్రభుత్వ ల్యాండ్ సీలింగ్ భూమి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీలింగ్ భూముల్లో కొనుగోలు, అమ్మకాలు చేయకూడదు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో భూమిలో 20కి పైగా పక్కా ఇళ్ల నిర్మాణం జరిగింది. 'గతంలో పలుమార్లు పూండిలో పలు ఆక్రమణలను గుర్తించి నోటీసులు ఇచ్చాం. మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆక్రమణలు తొలగిస్తాం' అని వజ్రపుకొత్తూరు తహసీల్దారు డీవీ సీతారామయ్య తెలిపారు.

వినియోగంలోకి ప్రజాబావి

ఇచ్ఛాపురం పుర పరిధిలోని బెల్లుపడకాలనీ ముఖద్వారంలో డీసీ వసతిగృహం వద్ద ఉన్న ప్రజాబావి అందుబాటులోకి వచ్చింది. వ్యర్థాలతో నిండిపోయి, 'ఈనాడు'లో 'నిర్వహణ దూరం' శీర్షికన శుక్రవారం కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి శుభ్రం చేసి బావిని వినియోగంలోకి తీసుకొచ్చారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

స్పందనకు వందనం

తోరణం తొలగింపు

మందస, న్యూస్‌టుడే: మందస కుంచుమయి కాలనీలో రాకపోకల పక్కన రెండు విద్యుత్తు స్తంభాలను కలుపుతూ విద్యుత్తు తీగలపై తీగజాతి మొక్కలు తోరణం తలపించేలా అల్లుకున్నాయి. దీనిపై ఈ నెల 13న 'నిర్లక్ష్యపు తోరణం' శీర్షిక వార్త వెలువడింది. ఏఈ స్పందించి తొలగించారు.

స్తంభాన్ని సరిచేశారు

మందస, న్యూస్‌టుడే : మందస నుంచి డిమిరియాకు వెళ్లే విద్యుత్తు లైనులో పొలాల్లోని ఓ విద్యుత్తు స్తంభం పక్కకు వాలి ప్రమాదకరంగా మారింది. ఈనాడులో 'వాలింది.. వణికిస్తోంది' శీర్షికన వార్త వెలువడగా ఏఈ జి.వి.రమణ స్పందించారు. స్తంభాన్ని సరిచేయించారు.

తీకులతో అవస్థలు

కవిటి మండలం సిలగాం గ్రామంలో ఆసుపత్రికి వెళ్లే రోడ్డులో మంచినీటి పైపు మరమ్మతుల కు గుర్తించి. నిరంతరం నీరు లీకవడంతో రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్దానం ఏఈ రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
–న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కూటమితో ప్రగతి.. యువస్ఫూర్తి

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం పల్లిపురం పంచాయతీ దున్నవానిపేట ప్రజలకు కూటమి ప్రభుత్వం దశాబ్దాల కల నిజం చేసింది. పల్లెపండగ కింద బీటీ రోడ్డు నిర్మించారు. దీంతో స్థానిక ఆర్‌ఎస్ యూత్ గ్రామాభివృద్ధికి ముందుకొచ్చింది. గ్రామ కూడలి వద్ద ఐలవ్ డీవీపీ(దున్నవానిపేట) అని ఆకర్షణీయంగా బోర్డు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్, ఇరువైపులా సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు.

మోదీతోనే అభివృద్ధి

పలాస, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని భాజపా నాయకులు పేర్కొన్నారు. బిహార్ కూటమి ఘనవిజయం సాధించడంతో పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద శుక్రవారం రాత్రి బాణసంచా కాల్చి సందడి చేశారు. ❖ కేంద్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందని భాజపా జిల్లా కోశాధికారి వీకే ప్రసాద్ అన్నారు. గెలిచిన సందర్భంగా అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

కూల్చేయండి.. కాపాడండి..!

ఇచ్ఛాపురం మండల పరిధి లొద్దపుట్టి గ్రామ సమీపంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఆనుకుని ఏళ్ల నాటి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని అంతా ఆందోళన చెందుతున్నారు. సమీపంలోనే జడ్పీ ఉన్నతపాఠశాల ఉంది. కూల్చివేయాలని పలుమార్లు చెప్పినా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సురేష్‌ను సంప్రదించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మురుగు నిలిచి.. అవస్థలు

ఇచ్ఛాపురం పుర పరిధిలోని పురుషోత్తపురం బృందావనం కాలనీలో రహదారిపై మురుగు నిలిచి ఇబ్బందికరంగా మారింది. స్థానికులు రాకపోకలు చేయలేకపోతున్నారు. కాలువలు నిర్మిస్తే మురుగు అందులోకి వెళ్లి రోడ్డు బాగుంటుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరుతున్నారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్తామని పురుషోత్తపురం తెదేపా నాయకులు గాలి పాపారావు, కె.కృష్ణారావు తెలిపారు.
–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇంటి ముందు నీరు.. ఇబ్బంది చూడు

ఇచ్ఛాపురం పుర పరిధి 20 వార్డు కొండపోలమ్మ కాలనీ రోడ్డులో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. కచ్చారోడ్డు కావడం, వాడుక నీరు రోడ్డుపైకి వదిలేస్తున్నారు. దీంతో ఇళ్ల ముంగిట నీరు నిలిచి ఇబ్బందికరంగా మారింది. ఎగువ నీరంతా పల్లపు ప్రాంతానికి వచ్చేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ, కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ధూళి కమ్మేస్తోంది..!

సోంపేటలో మరమ్మతుల పేరిట నెలరోజుల కిందట తవ్వి వదిలేసిన సోంపేట ప్రధాన రోడ్డుపై రాకపోకలు కష్టతరంగా మారింది. నిత్యం ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. దుమ్ము, ధూళి చెలరేగడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొందరలో బీటీ పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్అండ్‌బీ జేఈ విక్రమ్ తెలిపారు.
–న్యూస్‌టుడే, సోంపేట

మూలకు చేరిన ఆర్వో ప్లాంటు..

కంచిలి మండల పరిధి కుంబరినౌగాం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మూలకు చేరింది. ఏడాది గడుస్తున్నా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో 71 మంది విద్యార్థులు ఇంటి నుంచే నీరు తెచ్చుకుంటున్నారు. బాగు చేసి శుద్ధజలం అందించాలని వారంతా కోరుతున్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం దుర్యోధన బెహర వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
–న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

నర్సింగ్‌తో వైద్య రంగంలో మంచి అవకాశాలు

విద్యార్థినులకు సూచనలు చేస్తున్న డీఐవో శరత్‌బాబు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : నర్సింగ్‌తో వైద్య రంగంలో బోలెడు అవకాశాలు ఉన్నాయని, దిగ్విజయంగా పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు పలాస డివిజనల్ పర్యవేక్షణాధికారి చింతాడ శరత్‌బాబు అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా శిక్షణ పొందుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) వృత్తివిద్యా కోర్సు (ఎంపీహెచ్‌డబ్ల్యూ) విద్యార్థుల శిక్షణ తీరును శుక్రవారం పరిశీలించారు. అందరి మన్ననలు పొందే రంగం వైద్య రంగమన్నారు. కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపల్ నవ్యశ్రీ మహంతి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను చదివించే బాధ్యత నాదే

చిన్నారులతో లోళ్ల రాజేష్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం గొండ్యాల పుట్టుగ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో జనసైనికుడు బైరెడ్ల రమేష్ మృతి చెందారు. శుక్రవారం రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లోళ్ల.రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అతడి ముగ్గురు పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నారు.

నేల బావి బాగు చేయరూ

ఇచ్ఛాపురం మండలం పరిధి లొద్దపుట్టి గ్రామ సమీపంలోని నేల బావి శిథిలావస్థకు చేరింది. ఈ బావి 20 కుటుంబాలకు నిత్యం దాహార్తిని తీరుస్తోంది. దీంతో పాటు పక్కనే ఉన్న గోడ పగుళ్లతో కూలేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కేసులు పరిష్కరించాలి

పోలీసు అధికారులతో సమావేశమైన జిల్లా న్యాయమూర్తి కిశోర్‌బాబు

సోంపేట, న్యూస్‌టుడే: రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించాలని ఆదోని ఆదనపు జిల్లా జడ్జి కె.కిశోర్‌బాబు సూచించారు. శుక్రవారం సోంపేట, బారువ, మందస, కంచిలి పోలీసు, ఎక్సైజ్ అధికారులతో మాట్లాడారు. డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో వీలైనన్ని కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయ టెన్నికాయిట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ ఏడాది విద్యార్థి ప్రవీణ్ కుమార్‌ను కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి, పీడీ డాక్టర్ పి. మధు అభినందించారు. ఇటీవల చీరాలలో జరిగిన రాష్ట్రపోటీల్లో సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపికయ్యాడన్నారు.

ప్రవీణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, పీడీ మధు

భక్తిశ్రద్ధలతో కొండమహంకాళి విగ్రహ ప్రతిష్ఠోత్సవం

చీపురుపల్లి పంచాయతీ పరిధి కొండపల్లి గ్రామ దేవత శ్రీ కొండమహంకాళి విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. భక్తుల నృత్యాల మధ్య అమ్మవారిని ఊరేగింపు చేపట్టారు. మహిళలు కలశలతో ప్రత్యేక పూజలు చేశారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ప్రణాళిక బద్ధమైన చదువుతో భవిష్యత్తు

రేపటి పౌరులుగా మారే బాలలు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో పెరగాలని వక్తలు, అధికారులు పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధమైన విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతందన్నారు. బాలల దినోత్సవం శుక్రవారం పలాస, ఇచ్ఛాపురం నియోజవర్గాల్లోని పాఠశాలల్లో ఘనంగా జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ మందస మండలం సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఝాన్సీనాయక్ కొంతకాలంగా కాలేయవ్యాధితో బాధపడుతుండటంతో పాఠశాల ఉపాధ్యాయులు రూ. 25 వేలు విద్యార్థికి శుక్రవారం అందజేశారు.
–న్యూస్‌టుడే, బృందం

పలాస: చిన్నబడాంలో నవంబర్ 14 ఆకారంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు

పలాస క్రీడలు: సాయికాలనీ పాఠశాలలో..

ఇచ్ఛాపురంలో..

వివిధ వేషధారణల్లో బెల్లుపడ పుర ఆదర్శపాఠశాల విద్యార్థులు

అడవి పంది.. కర్షకుడు కలత చెంది..!

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్దానంలో ఖరీఫ్ కాలంలోని వర్షాలు, వరదలు పంట నష్టం కలిగించాయి. కష్టాల పడి ఏదో ఒకలా మిగతా పంట కాపాడుకున్న హలధారికి అడవి పందులు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికొచ్చిన పంట రక్షించుకున్న రైతులు ప్రస్తుతం స్వైరవిహారం చేయడంతో ఆవేదన చెందుతున్నారు. అటవీశాఖాధికారులు చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

❖ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈ ఏడాది 31,500 ఎకరాల సాగు చేశారు. తుపాను కారణంగా 200 ఎకరాలు నష్టపోగా అడవి పందుల స్వైర విహారంతో 100 ఎకరాల వరకు వరి పంట నాశనమైంది. అరకభద్ర, తేలుకుంచి, హరిపురం, బిర్లంగి, మశాఖపురం, బాలకృష్ణాపురం, డొంకూరు, బూర్జపాడు, సన్యాసిపుట్టుగ, కేశుపురం, ఈదుపురం, ధర్మపురం, తులసిగాం, లొద్దపుట్టి ఇతర గ్రామాల్లో బెడద ఎక్కువగా ఉంది.

అకరభద్ర వద్ద పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

❖ నారు మడుల్లోకి వన్య ప్రాణులు రాకుండా చుట్టూ, గట్లపై కట్టెలకు పాత చీరలు, తెల్లని గోనె సంచులు, దుస్తులు కట్టి, తీగతో చుట్టు కట్టినా ఫలితం ఉండటం లేదు. రాత్రి వేళ టపాసులు కాలుస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు చెబుతున్నారు. కోతులు, కొండముచ్చులు అడవి పందులకు తోడయ్యాయని తెలిపారు. 'పంటలు పొట్ట, వెన్ను దశలో ఉన్న సమయంలో అడవి పందులు నాశనం చేస్తున్నాయి. చేలుపై పడి ధ్వంసం చేస్తున్నాయి, వేలాది రూపాయలు ఖర్చు చేసి, పంట కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు పొలాల వద్దనే ఉండాల్సి వస్తోంది. ప్రభుత్వమే న్యాయం చేయాలి' అని రైతు అరకభద్ర ధర్మారావు వాపోయారు.

ఆశీర్వదించు సంతోషిమాత

కవిటి మండలం రాజపురం గ్రామంలో వెలిసిన సంతోషిమాత ఆలయంలో 16 శుక్రవారాల వ్రతాలు ఈ శుక్రవారంతో పూర్తయింది. ఈ సందర్భంగా పూజలు ఊరేగింపు నిర్వహించారు.
–న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పలకలు విరిగి.. పాట్లు..!

ఇచ్ఛాపురం పురపాలకసంఘం 23వ వార్డు బెల్లుపడ కాలనీలో పలు కాలువలు, కల్వర్టులు శిథిలావస్థలో ఉన్నాయి. ముఖ్యంగా పాత కల్వర్టు పలకలు విరిగిపోవడంతో ప్రజలకు బాధలు తప్పడం లేదు. ముఖ్యంగా రాత్రివేళ కల్వర్టు దాటే క్రమంలో అదుపు తప్పి పడిపోతున్నారు. కల్వర్టు పూర్తిస్థాయిలో నిర్మించి, ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. పుర కమిషనర్ నల్లి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.
–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

డొంకూరులో ఇరువర్గాల ఘర్షణ

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తీర ప్రాంత గ్రామం డొంకూరులో శుక్రవారం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కొన్ని రోజుల కిందట ఆలయ నిర్మాణ విషయంలో నెలకొన్న అభిప్రాయ బేధాలతో వివాదం మొదలైంది. ఆలయం నిర్మాణానికి చందాలు సేకరించగా ఒక వర్గం వ్యతిరేకించింది. వ్యతిరేకించిన వర్గంలోని మత్స్యకారులు వేటకు వెళ్లి తీసుకొచ్చిన సంపదను షెడ్డులో ఉంచగా రెండో వర్గం అందుకు నిరాకరించి, సంపద బయట పారబోసింది. దీంతో ఘర్షణ జరిగింది. ప్రేమ్‌కుమార్, బి.రాజు, బి.సన్నీ, కె.కృపారావుకు గాయాలయ్యాయి. వీరు ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. సీఐ చిన్నంనాయుడు గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

16న నవోదయ నమూనా పరీక్ష

మందస, న్యూస్‌టుడే: మందసలో ఈ నెల 16న యూటీఎఫ్ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఒరియా మాధ్యమం నమూనా నవోదయ పరీక్ష నిర్వహించనున్నారు. విద్యార్థులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జగదీష్, బడిత్య, ఈశ్వరరావు తెలిపారు.

స్థలాల పరిశీలన

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మహేంద్రతనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసితులైన పలాస మండలం రేగులపాడుకు చెందిన ఐదుగురికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. పలాస ఆర్డీవో వెంకటేశ్ దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. అయిదుగురిలో ఇద్దరికి గోపీవల్లభాపురం పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో స్థలాలు ఉన్నాయని తెలియడంతో తహసీల్దార్ పరిశీలించారు. త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

జ్ఞానవంతమైన సమాజంతో ప్రగతి సాధ్యం

కంచిలి, సోంపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక గ్రంథాలయాల్లో వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత తెలియజేశారు. కార్యక్రమంలో కె.శేఖర్, జగదీష్‌పట్నాయక్, మురళీ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు. ❖ గ్రంథాలయాలను విజ్ఞాన సముపార్జన కేంద్రాలుగా ఉపయోగించుకోవాలని ప్రముఖ మనోవికాస నిపుణుడు రాంబాబు గణపతి తెలిపారు. కొర్లాం బాపూజీ గ్రంథాలయంలో

కంచిలి: మాట్లాడుతున్న స్థానిక నాయకులు

నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. బాల్యదశ నుంచి మౌలిక పఠనం అలవర్చుకోవాలని, జ్ఞానవంతమైన సమాజంతోనే ప్రగతి సాధ్యమవుతుందని వివరించారు.

బాధితులకు పరామర్శ

పలాస, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవులో కుక్కర్ పేలి గాయాలపాలైన ముగ్గురు మహిళలను మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు శుక్రవారం ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు.

16న అయ్యప్ప పడిపూజ

వజ్రపుకొత్తూరు గ్రామీణం: వజ్రపుకొత్తూరు మండలం పూండి అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 16న పడిపూజ వైభవంగా జరగనుంది. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని మహర్షి మహేశ్వర స్వామీజీ అన్నారు. స్థానిక [illegible] యోగాశ్రమంలో భక్తులు, సాధకులను ఉద్దేశించి ప్రసంగించారు. యోగసిద్ధి కోసం 12 ఏళ్ల పాటు అరణ్యంలో తపస్సు చేసి నవ్వుడు, ఆత్మసిద్ధి, సిద్ధివిద్య, బ్రహ్మజ్ఞానం అలవర్చుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా తెదేపా నాయకులు నందికి జానకిరావు రెడ్డి (జానీ)ని పవిత్రవస్త్రంతో సత్కరించారు.

అంబలం పూజలో అభిషేకాలు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం ఉద్దానం గోపినాథపురంలో శ్రీను గురుస్వామి నేతృత్వంలో శుక్రవారం అంబలం పూజ వైభవంగా జరిగింది. ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, సన్నిధాన ప్రాంగణంలో 108 మంది మహిళలతో కుంకుమ పూజ నిర్వహించారు.

యూజీపురం అంబలం పూజలో మాలధారులు

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

బ్యాంకింగ్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరిస్తున్న తరుణంలో డిజిటల్ టెక్నాలజీపై అవగాహన అవసరమని పలువురు సూచించారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు ఆన్ ది జాబ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ వ్యవస్థపై చైతన్యం కల్పించారు. బరోడా బ్యాంక్ చీఫ్ మేనేజర్ ధనపాల్, ప్రిన్సిపల్ ఎం.పవన్, సహాయ మేనేజర్ మోహనరావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట

ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని సాధించాలని నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.లత అన్నారు. శుక్రవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: టెక్కలి మండలం శాసనాం గ్రామంలో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. సమస్యను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదు. - మాధవరావు, స్థానికుడు

● తక్షణమే సంబంధిత సచివాలయ సిబ్బందితో మాట్లాడి, చర్యలు చేపడతాం.
- సింహాద్రి, డిప్యూటీ ఎంపీడీవో, టెక్కలి
- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

హరిశ్చంద్రపురం ఉన్నత పాఠశాలలో చిన్నారుల సందడి

బాలలే భావి భారత పౌరులు

సత్యవరం పాఠశాలలో పిల్లల నృత్యం

బాలలే భావి భారత పౌరులని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యాలయాల్లో చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే బృందం

టెక్కలి పట్టణం: కె.కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రం వద్ద..

కొత్తూరు మండలం అడవికొత్తూరులో బాలల దినోత్సవం

చీపురు సిరులు కురిపించేనా..?

- న్యూస్‌టుడే, సారవకోట, మెళియాపుట్టి, హిరమండలం

గిరిజన రైతులు సాగు చేస్తున్న కొండ చీపుర్లు ఆశలు రేకెత్తిస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వాతావరణం, వర్షాలు అనుకూలంగా ఉండటంతో ఈ ఏడాది దిగుబడి పెరిగింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ప్రాంతంలో సాగు చేసేవారు. అక్కడి ప్రాంతానికి చెందిన కొన్ని గిరిజన కుటుంబాలు వలస వచ్చి జిల్లాలోని పలు గ్రామాల పరిధిలోని కొండ అంచుల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని సాగు ప్రారంభించారు. డిమాండ్, ధర బాగుండటంతో ఇక్కడి గిరిజన కుటుంబాలు కూడా పండించడం మొదలు పెట్టారు. ఏటా సాగు విస్తీర్ణం పెంచుతున్నారు. వర్షా కాలం ప్రారంభంలో నాటితే వేసవిలో పంట చేతికి అందుతుంది. ఒకసారి నాటితే 4, 5 సార్లు దిగుబడి వస్తుంది.

సవరబొంతు సమీపంలో కొండ చీపుర్ల సాగు

మద్దతు ధర చెల్లించాలి

రైతులకు చీపుర్ల పంట మార్కెట్లో చేతికి అందుతుంది. కోతలు అయిన తర్వాత కుప్పలుగా ఉంచుతారు. వాటిల్లోకి ఎలుకలు చేరి నష్టం కలిగిస్తున్నాయి. పంట చేతికి అందిన వెంటనే జీసీసీ, రైతు సాధికార సంస్థల ద్వారా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తే మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.

వందల ఎకరాల్లో సాగు

సారవకోట మండలంలో జగన్నాథపురం, బురుజువాడ, రైవాడ, బొంతు, ఎగువ బురుజువాడ, ఎగువ కురిడింగి, సవర మాకివలస, కాంగిమాకివలస, సవర బొంతు, అశోకం గ్రామాల్లో, మెళియాపుట్టి మండలంలోని బందపల్లి, దీనబంధుపురం, జాడుపల్లి, కుద్దబ, వెంకటాపురం, భరణికోట, బగాడ గ్రామాల్లో, హిరమండలం పరిధిలోని లోకొండ, గొరియాపాడు, పూలకొండ, మర్రిగూడ, పెద్దగూడ ఊర్లతో పాటు పాతపట్నం మండలంలోని కొన్ని గ్రామాల్లో వందల ఎకరాల్లో కొండ చీపుర్ల సాగు చేస్తున్నారు.

మధ్యవర్తులదే రాజ్యం

కొన్ని గ్రామాలకు చెందిన రైతులు గ్రామాల్లో తిరుగుతూ ఒక్కొక్క చీపురు రూ.25 నుంచి రూ.50లకు విక్రయిస్తుంటారు. రెండేళ్ల కిందట ఒక్కొక్క చీపురు ధర రూ.70 నుంచి రూ.100 ఉండేది. కిందటి సంవత్సరం ధర బాగా పడిపోయింది. దీంతో చేసేది లేక మధ్యవర్తులకు విక్రయిస్తున్నారు. గతంతో కిలో చీపుర్లు రూ.80 నుంచి రూ.90 ఉండగా గతేడాది రూ.30లకు తగ్గింది. దీంతో పెట్టుబడులు సైతం రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాలు ఇలా..

మండలం	సాగు చేస్తున్న గ్రామాలు	రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో)
సారవకోట	20	200	100
మెళియాపుట్టి	30	500	200
హిరమండలం	25	450	150

బాధ్యత తీసుకోవాలి

ఆరుగాలం కష్టపడి పండిస్తున్న చీపుర్లకు గిట్టుబాటు ధర రావడం లేదు. మెళియాపుట్టి మండలంలో కొండ చీపురు వద్ద గతేడాది పండించినవి నేటికి ఉండిపోయాయి. ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటే మేలు జరుగుతుంది.
- చౌదరి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు, జిల్లా గిరిజన ఐక్యవేదిక

జానపద నృత్యంలో ప్రతిభ

పాతపట్నం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి యువ జనోత్సవాల్లో పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శ్రీకాకుళంలో జరిగిన పోటీల్లో జానపద నృత్య విభాగంలో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హేమసుందరరావు, సాంస్కృతిక సమన్వయకర్త కృష్ణారావు అభినందించారు.

వ్యర్థాల తొలగింపు

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక మేజర్ పంచాయతీ డంపింగ్‌యార్డుకు వెళ్లే మార్గంలో పేరుకుపోయిన చెత్తను శుక్రవారం యంత్రాలతో తొలగించారు. సర్పంచి బూరెల్ల శంకరరావు, ఉప సర్పంచి సాసుపల్లి కృష్ణబాబు, ఈవో దాక్షాయణి పర్యవేక్షించారు.

అమెరికాలో కొత్తపేట యువకుడి మృతి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తపేటకు చెందిన సుంకరి వెంకటరావు, అమరావతిల కుమారుడు సుంకరి రమేష్ (38) కొన్నేళ్లుగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. భార్యతో ఉంటున్న యువకుడు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులకు సమాచారం వచ్చినట్లు బంధువులు తెలిపారు.

రమేష్ (పాత చిత్రం)

ఎటు చూసినా ధాన్యం.. అన్నదాత దైన్యం

ఖరీఫ్ వరి కోతలు వారం రోజుల కిందట ప్రారంభించారు. రైతులు ధాన్యం ఆరబోసి అమ్మకాలకు సిద్ధం చేశారు. కేంద్రాలు తెరవక పోవడంతో వేరే దారిలేక దళారులకు విక్రయిస్తున్నారు. ఎల్ఎన్‌పేట మండలం ముంగెన్నపాడు రహదారిలో ఆరబోసిన ధాన్యాన్ని చిత్రంలో చూడొచ్చు. అధికారులు స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు. తక్షణమే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు జె.ఈశ్వరమ్మ తెలిపారు.

- న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఆరంభ శూరత్వం.. నిర్వహణ శూన్యం

చిన్నారులకు రక్షిత నీరందించేందుకు సారవకోట మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుద్ధజల పరికరాలను అమర్చారు. సుమారు 2 నెలలవుతున్నా పట్టించుకునే వారే లేకపోవడంతో అలంకారప్రాయంగా మారాయని పలువురు పెదవి విరుస్తున్నారు. అలుదు రెండో కేంద్రంలో దిష్టిబొమ్మలా మారిన పరికరాన్ని చిత్రంలో చూడొచ్చు. వినియోగంలోకి తీసుకొస్తామని సారవకోట ఐసీడీఎస్ పీవో వంశీప్రియ అన్నారు.

- న్యూస్‌టుడే, సారవకోట

నోరు తెరిచిన ప్రమాదం..!

హరిశ్చంద్రపురం రైలు నిలయం సమీపంలో వింజాంపాడు గ్రామానికి ముందు రూ.5 కోట్ల వ్యయంతో అంతర్గత మార్గం నిర్మించారు. వరద నీటిని మళ్లించేందుకు వ్యవసాయ భూములకు సమీపంలో లోతుగా నిర్మాణాలు చేపట్టారు. వాటిపై పలకలు వేయలేదు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరిస్తామని రైల్వేశాఖ ఐవోడబ్ల్యూ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఇరుకు మార్గం.. ఇబ్బందులమయం

నరసన్నపేటలోని నేతాజీ వీధి రహదారి గోతులమయంగా మారింది. దీనికి తోడు ఆక్రమణలతో ఇరుకుగా తయారవడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది నరసన్నపేట మేజర్ పంచాయతీలో దాదాపు రూ.2 కోట్లతో పలు రోడ్లు అభివృద్ధి చేసినా దీని గురించి పట్టించుకోలేదని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఈవో దాక్షాయణి వద్ద ప్రస్తావించగా.. ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, నరసన్నపేట

చెత్త తరలించారు

సారవకోట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రెల్లి వీధిలో మూడు చక్రాల బండిపై స్థానికులు వేసిన వ్యర్థాలను రోజుల తరబడి తొలగించక పోవడంతో ఆ మార్గంలో రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడేవారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై 'ఈనాడు'లో ఈనెల 13న 'చక్రాల బండే చెత్త నిల్వ కేంద్రం' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి స్పందించి, సమస్యను పరిష్కరించారు.

స్పందనకు వందనం

మురుగు బాధ తీరింది

నందిగాం, న్యూస్‌టుడే: నర్సిపురం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకు చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండటంతో స్థానికులు నీరు పట్టుకునేందుకు అవస్థలు ఎదుర్కొనే వారు. దుర్గంధంతో ముక్కు మూసుకోవాల్సి వస్తుందని స్థానికులు వాపోయారు. సమస్యపై ఈనెల 14న 'మంచినీరా.. మురుగులో దిగండి' శీర్షికతో కథనం వెలువడటంతో పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యానికి తొలి ప్రాధాన్యం

పోలాకి, న్యూస్‌టుడే: వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పద్దెనిమిది ఏళ్లు దాటిన వారు ముందు జాగ్రత్తగా ఉచిత ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకొని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరానికి 230 మంది హాజరై తనిఖీలు చేయించుకున్నారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన, వైద్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమణమూర్తికి స్వాగతం పలుకుతున్న తెదేపా నేతలు

గ్రంథాలయాలతోనే విద్యా ప్రగతి

మెళియాపుట్టిలో నెహ్రూ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఎస్సై రమేష్‌బాబు, నిర్వాహకులు

జలుమూరు, పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు అన్నారు. జలుమూరులో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఎంఈవో- 2 ప్రసాదరావు గ్రంథాలయాధికారిణి ఆర్.ఢిల్లేశ్వరి ఉన్నారు. ● పాతపట్నంలో సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.వేణుగోపాలరావు, విశ్రాంత ఎంపీడీవో ఎస్.చిరంజీవి, కాళ్ల రాజు పాల్గొన్నారు. ● విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని ఎస్సై రమేష్ బాబు, ఎంఈవో దేవేంద్రరావు, పద్మనాభరావు అన్నారు. మెళియాపుట్టి గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద వారు అంజలి ఘటించారు. ● పుస్తకం చక్కటి నేస్తమని కొత్తూరు మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు ఎల్.తులసీ వరప్రసాద్, సర్పంచి పడాల కృష్ణవేణి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వారు మాట్లాడారు.

భాజపా శ్రేణుల సంబరాలు

కొత్తూరు, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంపై కొత్తూరు మండల భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నాలుగు రహదారుల కూడలిలో బాణాసంచా కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు. భాజపా మండలాధ్యక్షుడు బి.భాస్కరరావు, జాన్‌కట్టర్, వి.ప్రసాదరావు, సీహెచ్.నరసింహమూర్తి, నాయకులు, కార్యకర్తలున్నారు.

క్రమశిక్షణతో ముందుకెళ్లాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలని కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, శుక్రవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చరవాణి అధికంగా వినియోగిస్తే వచ్చే అనర్థాలు, బాల్య వివాహాలతో నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పారావు, న్యాయవాదులు రవికిరణ్, ఫాల్గుణరావు, ప్రసాద్, జానకిరామయ్య, ఏఎస్ఐ రాజేశ్వరరావు, ప్రిన్సిపల్ చిన్నమ్మడు పాల్గొన్నారు.

కొత్తూరులో విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న జడ్జి రాణి

అఖండ నామ సంకీర్తన ప్రారంభం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం శిర్డీగిరిపై శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అఖండ సాయి నామ సంకీర్తన ప్రారంభమైంది. కార్యక్రమాన్ని శ్రీరామానందదాస్ మహంతి ప్రారంభించగా.. పడాల హరిదాస్ మాస్టారు, భక్తులు పాల్గొన్నారు. ఈనెల 21వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

శివానంద కుటీర్‌లో ఉత్సవాలు

పాతపట్నం, న్యూస్‌టుడే: కె.గోపాలపురం గ్రామంలో శివానంద కుటీర్‌లో గీతాజయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 1వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు. వీటిలో భాగంగా శుక్రవారం గీతాయజ్ఞం జరిగింది. సాయంత్రం నిర్విషియానందస్వామి ప్రవచనాలు చెప్పారు.

టెట్ నుంచి మినహాయించండి

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ డిమాండ్ చేశారు. చాపరలో శుక్రవారం సమాఖ్య మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 7న జరగనున్న జిల్లా కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. ఎం.వి.రమణ, నీలకంఠపాత్రో, కుమారస్వామి, మణిమాల పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీడీవో పైడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు ఉద్యోగోన్నతితో బదిలీపై వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సర్పంచులు, సచివాలయం సిబ్బంది ఆయన్ను సన్మానించారు.

హక్కులపై అవగాహన

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: బాలలు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, ఎంఈవో గోవిందరావు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి ఇటీవల కోర్టులో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన పట్నాన కీర్తన (ప్రథమ), సైన లావణ్య (ద్వితీయ), అనపాన ధరణి (తృతీయ)లకు శుక్రవారం కోటబొమ్మాళిలో జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కోర్టు ఏవో వెంకరమణ, హెచ్ఎం రమాదేవి పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వాడండి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులనే వాడాలని భాజపా మండలాధ్యక్షుడు జర్జాన రాంజీ కోరారు. శుక్రవారం స్థానికంగా ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, నరేంద్ర చక్రవర్తి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద కేసులో వ్యక్తి అరెస్టు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: తలగాం కూడలి- నౌపడా మార్గంలో ఈనెల 7వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో సంతబొమ్మాళి మండలం రాజపురం గ్రామానికి చెందిన ఇజ్జువరపు అప్పయ్య మృతికి కారణమైన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు టెక్కలి పోలీసులు తెలిపారు. శ్రీకాకుళం హడ్కో కాలనీకి చెందిన మీగడ గోపి అనే వ్యక్తి కారుపై వస్తూ ప్రమాదవశాత్తూ అతడ్ని ఢీకొన్నట్లు చెప్పారు. సీసీ కెమెరాలు, అటుగా వస్తున్న వ్యక్తుల సమాచారంతో విచారణ చేపట్టి నిందితుడ్ని పట్టుకున్నట్లు తెలిపారు. కోర్టులో హాజరుపర్చిన అనంతరం రిమాండుకు తరలించామన్నారు.

బుడితి సీహెచ్‌సీకి ఇద్దరు వైద్యాధికారులు

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని బుడితి సీహెచ్‌సీకి ప్రభుత్వం ఇద్దరు వైద్యాధికారిణులను నియమించడంతో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జనరల్ మెడిసన్‌గా జోత్స్న, గైనికాలజిస్ట్‌గా రామచైతన్య విధుల్లో చేరారు. దీంతో ఇక్కడి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల సంఖ్య 8కి చేరింది. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించి వైద్యులు ఉన్నారని, ఇక్కడి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి ముఖ్య పర్యవేక్షకురాలు చైతన్య కోరారు.

నీళ్ల ట్యాంకు కూల్చివేత

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక తొలుసూరుపల్లి రోడ్డులో శ్యామసుందరకాలనీ వద్ద తాగునీటి ఓవర్‌హెడ్ మినీ ట్యాంకును శుక్రవారం కూల్చివేశారు. ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో అడ్డంగా ఉన్న నిర్మాణాలు తొలగించారు.

సత్తా చాటిన సాత్విక్

నరసన్నపేట, న్యూస్‌టుడే: అండర్ -14 క్రికెట్ లీగ్‌మ్యాచ్ పోటీల్లో నరసన్నపేట సబ్ సెంటర్‌కు చెందిన శిమ్మ సాత్విక్ సెంచరీ చేసి సత్తా చాటాడు. తూర్పు గోదావరి జిల్లా జట్టుతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సాత్విక్ వంద పరుగులు చేశాడు. సాత్విక్ విజయం గర్వకారణమని వైఎంసీఏ కార్యదర్శి గొద్దు చిట్టిబాబు అభినందించారు.

టెక్కలిలో మరో పెట్రోలు బంకు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణంలో మరో పెట్రోలు బంకు ఏర్పాటు కానుంది. జగతిమెట్ట కూడలిలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం పనులు త్వరితగతిన జరుగుతున్నాయి. మరోవైపు పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న పాత భవనం స్థానంలో మరో బంకు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త చిట్టిబాబు

నరసన్నపేట, న్యూస్‌టుడే: రబీ కాలంలో అపరాలతో పాటు వేరుశనగ, నువ్వులు, మొక్కజొన్న పంటల సాగులో యాజమాన్య పద్ధతులు అవసరమని వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త జి.చిట్టిబాబు అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం నాలుగు మండలాల వ్యవసాయ శాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, పలు సూచనలు చేశారు. సహాయ సంచాలకుడు ఎల్.వెంకటమధు, వ్యవసాయాధికారులు చిరంజీవి, సురేష్ పాల్గొన్నారు.

గేటు దాటని కష్టాలు

- న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, సంతబొమ్మాళి

పలు ప్రధాన రహదారుల్లో రైలు మార్గాలున్న ప్రాంతాల్లో గేట్లు అధిక సమయం పాటు వేస్తుండటంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేక వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లోనూ ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. ఒక రైలు వెళ్లిన వెంటనే, మరో రైలు వస్తుండటంతో కొన్ని సార్లు అరగంటకు పైగా ఇరువైపులా వందలాది వాహనాలు బారులు తీరుతున్నాయి.

నౌపడా సమీపంలో ఇజ్జవరం రైల్వేగేటు వద్ద నిలిచిన వాహనాలు

ఇదీ పరిస్థితి..

నరసన్నపేట మండలంలోని లుకులాం- కొమనాపల్లి మార్గం నుంచి కొల్లవానిపేట- కామేశ్వరపేట రహదారిలో కొల్లవానిపేట రైల్వే గేటు వద్ద నిత్యం ఇదే పరిస్థితి. 108 వాహనాలు సైతం చిక్కుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను తరలించడానికి నానా అవస్థలు పడుతున్నామని రైల్వే మార్గానికి ఇరువైపులా పంట పొలాల ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంతబొమ్మాళి మండలంలోని దండుగోపాలపురం, నౌపడా సమీపంలోని ఇజ్జువరం రైల్వే గేట్లు కొన్ని సార్లు అరగంటకు పైగా వేస్తుండటంతో ఉదయం, సాయంత్రం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ రెండు చోట్ల పై వంతెనలు నిర్మించేందుకు నిధులు మంజూరైనప్పటికీ ఇంతవరకు పనులు చేపట్టలేదు.

దశల వారీగా పనులు

రైల్వే గేట్లు ఉన్న చాలా ప్రాంతాల్లో అంతర్గత మార్గాలు, వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల పనులు ప్రారంభమవుతాయి. దశల వారీగా పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.
- బీవీఎస్ఎన్ మూర్తి, ఏఈఎన్, శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్

బాలల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

నరసన్నపేట: స్థానిక చిన్మయ సుగుణం కేంద్రంలో ఎస్వీసీటీ, పడాల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై సదస్సు జరిగింది. బాలల చట్టాలు, లైంగికదాడుల నుంచి రక్షణ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతినిధి రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్వీసీటీ ప్రతినిధులు

అయ్యప్ప స్వామి సేవలో మాజీ స్పీకర్



సారవకోట మండలం కోదడ్డపనస సమీప కొండపై కొలువైన అయ్యప్ప స్వామిని అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. తమ్మినేని సీతారాం ఆలయ నిర్మాణానికి రూ.50,005 విరాళంగా అందజేశారు. వైకాపా మండలాధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచి బాడాన కృష్ణారావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సారవకోట

(c) eenadu

శ్రీకాకుళం
•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

విజయోత్సాహం
బిహార్‌లో ఎన్డీయే ఘన విజయం సాధించడంతో రామతీర్థాలు కూడలిలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవాలు నిర్వహించారు. కూటమి నాయకులు టపాసులు పేల్చి కేరింతలు కొట్టారు.
– న్యూస్‌టుడే, రణస్థలం

తెరపై ఈనాడు
❖ మారుతి: గత వైభవం, లవ్ ఓటీపీ, సీమంతం ❖ కిన్నెర : సంతాన ప్రాప్తిరస్తు ❖ కీర్తన : ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ❖ కీర్తిక: ది గర్ల్ ఫ్రెండ్ ❖ ఎస్‌వీసీ(రామలక్ష్మణ): కాంత ❖ సూర్యమహల్: శివ ❖ సన్ మ్యాక్స్ : జిగ్రీస్ ❖ సరస్వతి : మాస్ జాతర
– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారి ఇందిరాగాంధీ జంక్షన్ మలుపు వద్ద రహదారిపై కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రామకృష్ణ, స్థానికుడు
సమాధానం: దుకాణాలు తొలగిస్తాం. బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస
సమస్య: పాతామదాలవలస శివారు వీధిలో తాగు నీటి కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. రమణ, స్థానికుడు
సమాధానం: పరిశీలించి ట్యాప్‌లు వేస్తాం. జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస
–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఉత్తమ పౌరులుగా ఎదగాలి
కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం గ్రామీణం, జి.సిగడాం, సాంస్కృతికం, న్యూస్‌టుడే: చిన్నారులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవరుచుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి కె.ఆర్.రజని పేర్కొన్నారు. నగరంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ శ్రీకాకుళం గ్రామీణ మండలం తండెంవలస జడ్పీహెచ్‌ఎస్‌లో మాజీ ఆర్మీ అధికారి కుంచాల రాజశేఖర్ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. గ్రామ పెద్ద కుంచాల ఆదినారాయణ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ★ జి.సిగడాం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ★ నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాలలో బాలలు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో బీఆర్ఏయూ వీసీ కె.ఆర్.రజని తదితరులు

నగరంలోని విచిత్ర వేషధారణల్లో చిన్నారులు

వార్డుల్లో అంధకారం..!
ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే

ఆమదాలవలస పుర పరిధిలోని వార్డుల్లో అంధకారం నెలకొంది. దీంతో అక్కడి ప్రజలు చీకట్లోనే జీవనం సాగిస్తున్నారు. వీధి దీపాల వెలుగు కోసం రూ.లక్షల్లో ఖర్చు పెడుతున్నా లక్ష్యం నెరవేర్చడం లేదు. విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారస్థులు ఇంటికి చేరుకునే సమయంలో అంధకారం పరుచుకుంటోంది.

★ ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారికి ఇరువైపులా పొదలు, పనికిరాని మొక్కలు పెరగడంతో విష సర్పాలు, కీటకాల భయం వెంటాడుతోంది. వాహనాల వెలుతురు తప్ప వీధి దీపాలు ఉండట్లేదని వాపోతున్నారు.

★ పుర పరిధిలో కశింవలస, పంతులుపేట, కుద్దిరాం, కంచరాపువానిపేట, నాదానపురం, సనపలవానిపేట, టిమన్నయ్యపేట, కెమన్నయ్యపేట, ప్రశాంతినగర్, మెట్టక్కివలస, రెడ్డిపేట, సొట్టవానిపేట, టీజీనగర్, బీఆర్‌నగర్, కృష్ణాపురం, గేదెలవానిపేట, ఊసవానిపేట, రావికంఠిపేట, బొడ్డేపల్లిపేట, జగ్గుశాస్త్రులపేట, పార్వతీశంపేట, ఎన్టీఆర్‌కాలనీ, తిమ్మాపురం తదితర ప్రాంతాల్లో కొన్ని విద్యుత్తు దీపాలు వెలగడం లేదు.

కుద్దిరాంకు వెళ్లే ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగక అలముకున్న చీకట్లు

మున్సిపాలిటీ పరిధిలో మొత్తం వార్డులు..23
వీధులు..సుమారు 660
ప్రస్తుతం వెలగని దీపాలు: 400

'కొన్ని వార్డుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. మరమ్మత్తులు చేస్తాం. సుమారు 200లకు పైగా నూతన విద్యుత్తు దీపాలు వార్డుల్లో అమర్చాల్సి ఉంది. త్వరలోనే కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తాం.' అని మున్సిపల్ కమిషనర్ టి.రవి తెలిపారు.

పాత పీఆర్‌సీ, డీఏలను తక్షణమే చెల్లించాలి
ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన పాత పీఆర్సీ, డీఏలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఉపఖజానా కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. తమ బాధలు అర్థం చేసుకొని రావాల్సిన మొత్తాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల తొలగింపు.. శ్రీకాకుళం గ్రామీణం: శ్రీకాకుళం గ్రామీణ మండలం అలికాం కాలనీ సమీపంలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పనికిరాని మొక్కలు పేరుకుపోయాయి. దీనిపై ఈ నెల 14న 'ఈనాడు'లో 'కనిపించని ప్రమాదం' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దానిపై ఏఈ శ్రీనివాసరావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది సమస్యను పరిష్కరించారు.

స్పందనకు వందనం

బాలల హక్కులపై అవగాహన అవసరం .. శ్రీకాకుళం అర్బన్: బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ సభ్యుడు కొమ్ము రమణమూర్తి అన్నారు. శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా రూపొందించిన గోడపత్రిని శాంతినగర్ కాలనీలోని స్మృతివనంలో ఆవిష్కరించారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

పరిసరాలు శుభ్రంగా ఉంచండి
గార(శాలిహుండం), శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన అవసరమని జడ్పీ సీఈవో డి.సత్యనారాయణ పేర్కొన్నారు. గార మండలం శాలిహుండం పంచాయతీలో శుక్రవారం ఆయన పర్యటించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పాటు శాలిహుండం మంచినీటి పథకాన్ని పరిశీలించారు. సర్పంచి కె.ఆదినారాయణ, సూపరింటెండెంట్ రఘు, కార్యదర్శి సురేష్, హరిత రాయబారులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. ★ శుక్రవారం డీపీఆర్సీలో వార్షిక ప్రణాళిక రూపకల్పనపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. జడ్పీ సీఈవో సత్యనారాయణ, పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా సమన్వయకర్త కె.శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్మాతకు జేజేలు

లావేరు మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు. – న్యూస్‌టుడే, లావేరు

మలుపులో ప్రమాదం
గార మండలంలో పేర్లవానిపేట నుంచి మొగదాలపాడు వెళ్లే రహదారిలో ఓ మలుపు ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా పనికిరాని మొక్కలు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఏఈ గోవిందరావు మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్ పనులు చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, గార

ఈ దారిలో వెళ్లలేం

జి.సిగడాం మండలం గేదెలపేట గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలకు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని, అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ రాజు మాట్లాడుతూ రహదారి మరమ్మతులకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని చెప్పారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

డెక్క అడ్డుకుంటోంది..!
ఆమదాలవలస మండలం జొన్నవలస నుంచి వయోడక్ట్ వరకు వంశధార కుడికాలువలో వివిధ ప్రాంతాల్లో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి డెక్క తొలగించాలని లేని పక్షంలో కుడికాలువకు గండి పడే అవకాశం ఉందన్నారు. తొలగిస్తామని వంశధార కుడికాలువ ఏఈ సుశీల్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పగలూ వెలుగులు
సరుబుజ్జిలి మండలంలోని అమృత లింగనగరం గ్రామంలో వీధి దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో పంచాయతీకి విద్యుత్తు బిల్లు ఎక్కువ రావడమే కాకుండా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీధి దీపాలను సరిచేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ రామారావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ కార్యదర్శిని పంపించి సరిచేయించేందుకు కృషి చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

కార్యకర్తల వెన్నంటే తెదేపా
బూర్జ, న్యూస్‌టుడే: కార్యకర్తలకు వెన్నంటే తెదేపా ఉంటుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల పేర్కొన్నారు. బూర్జ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. పలువురు మృతుల కుటుంబాలను, అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.7,41,914 మొత్తం చెక్కులు అందించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏ.రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో బాధిత కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న కూన ప్రమీల

డాక్యుమెంటు పోయినది
నేను అనగా నెమ్మర కృష్ణసాయిప్రభ S/o లేటు కృష్ణ. జె.ఆర్.పురం గ్రామం, రణస్థలం మండలం నివాసిని. తేది: 12-11-2025 బుధవారం నాడు రణస్థలం నుండి శ్రీకాకుళం వెళ్ళే మార్గ మధ్యలో మా ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ ద. నెం.2185/2025. పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియపరచగలరు.
సెల్: 9581075204

నెహ్రూకు నివాళి

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాతబస్టాండ్, నగరం, న్యూస్‌టుడే: దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జి గాదం వెంకట త్రినాథరావు, నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అంబటి కృష్ణారావు, రెల్ల సురేష్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. ★ నగరంలోని గాంధీ మందిరంలో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో విగ్రహదాత లోలుగు మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రాలు.. గ్రంథాలయాలు
పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి వక్తలు సూచించారు. ఎచ్చెర్ల, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలు ఈ నెల 20 వరకు కొనసాగనున్నాయి. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు శాఖాగ్రంథాలయాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, బృందం

పొందూరు: ప్రాథమిక పాఠశాలలో మాట్లాడుతున్న సివిల్ న్యాయమూర్తి బి.జ్యోత్స్న

మాట్లాడుతున్న శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూర్యచంద్రరావు

16న కార్తిక సమారాధన
శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర శివారులోని తోటపాలెం వెంకన్నగారి తోటలో పట్టుశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివరామకృష్ణ, మధుబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి
రణస్థలం: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.అమ్మన్నాయుడు డిమాండు చేశారు. జేఆర్‌పురం, కొండములగాం సచివాలయాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి మండల అధికారులకు శుక్రవారం వినతిపత్రం అందించారు. కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలన్నారు.

SRI VENKATESWARA COLLEGE OF PHYSICAL EDUCATION
SSR Puram, Etcherla, Srikakulam - 532410
(Affiliated to Dr. B.R.A.U., Etcherla, Srikakulam & Recognized by NCTE- Bangalore)
Ph. No: 9440149708, 9440252894, 9063162313
Admission Notification for B.P.Ed Management Quota (Category-B) & Spot Admission (Category-A)
Procgds No: APPECET-2025/SPOT-ADMNS/CAT-A/1, Dt: 07.11.2025
Applications are invited for B.P.Ed., 'B' Category seats under Management Quota & Left Over Seats Under Convener Quota in Physical Education from the individuals of the eligible candidates.
Eligibility: 40% Marks aggregate in the Graduation level for "OC" candidates and 35% Marks for reserved categories (BC/SC/ST) with or without PECET-2025.
The eligible candidates attend to the office in personal along with all relevant original certificates on or before -16.11.2025 at 10.00 A.M.
PRINCIPAL/CORRESPONDENT

చోరీలకు అడ్డుకట్టేదీ?
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శ్రీకాకుళం గ్రామీణ మండలంలో దొంగల ముఠా చెలరేగిపోతోంది. విద్యుత్తు తీగలు, నియంత్రికలు, వాటిలోని ఆయిల్‌ను చోరీ చేస్తున్నారు. ఫలితంగా విద్యుత్తుశాఖకు గతేడాదిలో సుమారు రూ.15 లక్షలకుపైగా నష్టం జరిగింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఘటనలు ఇలా..
★ సింగుపురంలోని ఎన్టీఆర్ నగర్(జగనన్న కాలనీ) ఫేజ్-2లో ఈ ఏడాది ఆగస్టు 13న రూ.12 లక్షల విలువైన విద్యుత్తు తీగలు మాయమయ్యాయి. ★ గత నెల 11న రాగోలులోని జెమ్స్ ఆసుపత్రి సమీపంలో రూ.1.15 లక్షల విలువైన విద్యుత్తు తీగలు చోరీకి గురయ్యాయి. ★ సింగుపురంలోని పల్లిపేటలో రూ.1.30 లక్షల విలువైన నియంత్రిక, 70 లీటర్ల ఆయిల్‌ను దుండగులు ఎత్తుకుపోయారు. ★ అక్టోబరు 22న సింగుపురం పరిధిలోని ఓ స్టోన్ క్రషర్‌లోని విలువైన యంత్రాలు, ఇనుప వస్తువులను అపహరించారు.

శ్రీకాకుళం గ్రామీణ మండలంలో వరుస దొంగతనాలు

సింగుపురం ఎన్టీఆర్ నగర్‌లో విద్యుత్తు స్తంభం నుంచి తీగలు కత్తిరించిన దృశ్యం

40 హెచ్‌పీ, 5హెచ్‌పీ, 3హెచ్‌పీ సామర్థ్యం గల మూడు విలువైన మోటార్లు సైతం చోరీకి గురయ్యాయి. ★ అదే రోజు సింగుపురం కొండపై ఉన్న సాయిబాబా కోవెల తలుపుల తాళాలు పగులగొట్టి కొంత సొమ్ము దోచుకెళ్లారు.

ఎందుకీ జాప్యం..
చోరీ కేసుల దర్యాప్తులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో దుండగులు మరింత బరితెగిస్తున్నారు. కొన్ని కేసులు పోలీసులు సైతం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనతో సరిపెడుతున్నారని, లోతైన విచారణ చేపడితే నిందితులు పట్టుబడే అవకాశం ఉంటుందని బాధితులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చోరీలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పెండింగ్ కేసులను కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..
మండలంలోని చోరీ కేసుల దర్యాప్తు కొనసాగుతోంది. కొన్ని ఘటనల్లో ఆధారాలు సేకరించే ప్రక్రియ ఇంకా కొలిక్కిరాలేదు. వీలైనంత త్వరగా నిందితులను పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంతాల్లో భద్రతను మరింత పటిష్ఠం చేస్తాం. – పైడపునాయుడు, సీఐ, శ్రీకాకుళం రూరల్ మండలం

వైద్య శిబిరాలకు స్పందన

లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం

శ్రీకాకుళం సాంస్కృతికం, గార, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డా.పైడి సింధూర ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు పొన్నాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం రోటరీ క్లబ్ శ్రీకాకుళం, ఆర్కయ హెల్త్ సెంటర్ సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డా.కెల్లి చినబాబు 150 మంది వాకర్స్‌కు పరీక్షలు చేశారు. ★ గార మండలం శ్రీకూర్మం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

గురజాడ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
మునసబ్‌పేట, శ్రీకాకుళం
B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2025-26
స్పాట్ అడ్మిషన్లు APSCHE & Ed.CET-2025 నిబంధనలు ప్రకారం ర్యాంక్ ఉన్న లేకున్న స్పాటు అడ్మిషన్‌కు అర్హులు.
EWSస్పాట్ అడ్మిషన్లు క్రింది మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీలో 50శాతం మార్కులతో పాటు OC అయి ఉండి EWS సర్టిఫికేట్ కలిగిన వారు ఎడ్ సెట్ 2025 ర్యాంక్ ఉన్న లేకున్నా అర్హులు.
25% మేనేజ్‌మెంట్ సీట్లు మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ/పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OCలకు, BC, SC, ST లకు 40% మార్కులు ఉన్న అభ్యర్థులు Ed.CET-2025 ర్యాంకు ఉన్నా లేకున్నా అర్హులు.
అర్హతగల విద్యార్థులు తమ అప్లికేషన్ ను 15-11-2025 తేదీలోపు కాలేజికి అందజేయవలెను.
- ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్
సంప్రదించుట కొరకు ఫోన్ నెంబర్ : 9515600257

S.S.R COLLEGE OF EDUCATION
(Affiliated to Dr. B.R.A.U, Etcherla, Srikakulam & Recognised by NCTE - New Delhi)
Near RTC Complex, Mehar Nagar, Srikakulam Dist-532 001
Admission Notification for B.Ed Management Quota (Category-B) & Spot admission (Category - A)
Lr No: APEDCET - 2025 / SPOT ADMNS / CAT-A/05/01 &
Lr No: APEDCET - 2025/MGMT ADMNS/CAT-B/01, Dt. 07-11-2025
Applications are invited for B.Ed., - 'B' Category seats under Management Quota & Left Over Seats Under Convener Quota in Mathematics, Physical Science, Biological Science, Social Science and English Methodologies from the individuals of the eligible candidates.
Eligibility: 50% marks aggregate in the graduation level for O.C and 40% marks for reserved Categories like SC/ST/BC and PH Category for B.E. And B.Tech Courses 55% in required for admissions into B.Ed Course in all Methodologies. With or With out EDCET-2025.
The eligible candidates attend to the office in personal along with all relevant original certificates on or before - 15.11.2025 at 4.00 PM.
Cell: 9290163952 PRINCIPAL/CORRESPONDENT

ఫిర్యాదుపై విచారణ

సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ వివేకానంద

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం లోలుగు కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పాఠశాల ప్రిన్సిపల్ లలితకుమారి, సమగ్రశిక్షా ఏపీసీపై విద్యార్థిని తల్లి పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో శుక్రవారం డీఎస్పీ వివేకానంద పాఠశాలను సందర్శించి సిబ్బంది నుంచి పలు వివరాలు సేకరించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు, విద్యార్థినిపై పాఠశాల ఉద్యోగుల తీరు తదితర అంశాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఎస్సై సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు'
కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ విద్య, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పీఎంజే బాబు, చిన్న మధ్యతరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్, పార్టీ నగర అధ్యక్షుడు పాండ్రంకి శంకర్ విమర్శించారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ధర్మాన ప్రజల్లోకి వస్తే అభివృద్ధి కనిపిస్తుందన్నారు. సమావేశంలో తెదేపా మండల అధ్యక్షుడు మూకళ్ల శ్రీనివాసరావు, నాయకులు గొండు వెంకటరమణమూర్తి, పాండ్రంకి దేవేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సేవలో ఏపీజీబీ ఛైర్మన్
శ్రీకాకుళం నగరం: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఈవో ప్రసాద్ ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి చిత్రపటాన్ని అందజేశారు. బ్యాంకు డీజీఎం అరుణ్‌కుమార్, రీజనల్ మేనేజరు అనంతరావు, అరసవల్లి శాఖ మేనేజరు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి
మహోన్నతమైన వ్యక్తిత్వంతో అందరి మనస్సులలో సుస్థిర స్థానం సంపాదించి కుటుంబ శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమించి, అకస్మికంగా దైవ సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
జననం: 20.04.1972 మరణం: 04.11.2025
కీ॥శే॥ సువ్వారి క్రిష్ణమూర్తి గారు
SGT, ఎంపిపి స్కూల్, చీమలవలస, వెంగళరావు కాలనీ, ఆమదాలవలస
భార్య: బమ్మిడి భారతి, మున్సిపల్ హైస్కూల్ S.A (PS), ఆమదాలవలస గేటు
కుమారుడు: సువ్వారి తరుణ్ కుమార్, MBBS
కుమార్తె: సువ్వారి పూజిత
అన్నయ్య - వదిన: సువ్వారి రామారావు - రమణమ్మ
అక్కలు - బావలు: పైడి గోవిందమ్మ - త్రినాధరావు (లేటు), పైడి లక్ష్మి - సూర్యనారాయణ
మామయ్య - అత్తయ్య: బమ్మిడి మల్లేశ్వరరావు - అన్నపూర్ణమ్మ
మరియు కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: తే 15.11.2025ది శనివారం ఆమదాలవలస, వెంగళరావు కాలనీలో మా స్వగృహమునందు జరుపబడును

జై దేవాంగ... జై జై దేవాంగ...
పట్టణ దేవాంగ సంక్షేమ సంఘం
శ్రీకాకుళం (రి. నెం. 555/2013)
ఆత్మీయ కలయిక (కార్తీక వనభోజన ఆహ్వానం)
శ్రీకాకుళం పట్టణం, పరిసర ప్రాంతాలలో ఉన్న దేవాంగ కులస్థులంతా తమ కుటుంబ సభ్యులతో ఈ వనభోజన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.
వేదిక : వైశ్యరాజు అప్పలరాజు హైస్కూలు, రాగోలు
తేది : 16-11-2025 ఆదివారం, ఉ॥ 9.00 గం॥ నుండి
గమనిక: ఈ కార్యక్రమంలో 2024-25 విద్యా సం॥లో 10వ తరగతిలో 575 మార్కులు పైబడి మరియు NEET, IITలలో ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీలలో సీట్లు సాధించిన శ్రీకాకుళం జిల్లా దేవాంగ విద్యార్థులు మెమోంటోతో, నగదు పారితోషికంతో సత్కరించబడుదురు.
☛ వివాహానికి సిద్ధంగా ఉన్న అబ్బాయిలు/అమ్మాయిల వివరాలు సేకరించబడును.
☛ జానపద, కూచిపూడి, భరతనాట్యం చేయుటకు ఆసక్తి యున్న పిల్లలకు వేదికపై అవకాశం ఇవ్వబడును
☛ చిన్నపిల్లలకు, అన్ని వయస్సుల మహిళలకు ఆటల పోటీలు కలవు.. మంచి బహుమతులు అందజేయబడును.
అభినందనలతో...
గుంటముక్కల వీరభద్రరావు, అధ్యక్షులు, 9441072655
కాశిన సూర్యప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి, 9440000289
తూతిక గణపతిరావు, కోశాధికారి, 99891 05364
మరియు గౌరవ సభ్యులు, కార్యవర్గ సభ్యులు - పట్టణ దేవాంగ సంక్షేమ సంఘం - శ్రీకాకుళం

(c) eenadu

ఏకశిలా వైభవం..

దక్షిణ భారత దేశంలోనే అరుదైన ఏకశిలా ధ్వజ స్తంభం వెంకటగిరి కాశీ విశ్వనాథ ఆలయంలో ఉందని తెలుసా మీకు. 1790 ప్రాంతంలో పల్లం గ్రామంలో అప్పటి వెంకటగిరి రాజా తయారు చేయించారని ప్రతీతి. అప్పట్లో కాశీ నుంచి బ్రాహ్మణుడు తీసుకొచ్చిన శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించారు. ఆలయ ధ్వజ స్తంభాన్ని తొలుత 84 అడుగుల ఏకశిలతో తయారు చేశారు. పది మైళ్ల దూరం నుంచి ఆలయానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవడంతో 20 అడుగల భాగాన్ని విడదీసి 64 అడుగులకు పరిమితం చేశారు. స్తంభంపై బ్రహ్మ, విష్ణు, శివశక్తి, ఉత్తరాన నంది విగ్రహాలు, ఉపరితలంలో కమలం ఉంటాయి. ప్రాంగణంలో ద్రవిడుల కాలం నాటి ప్రాచీన శిల్ప కళా వైభవం ఉట్టిపడుతోంది. – న్యూస్‌టుడే, వెంకటగిరి

పూర్తయితే.. రయ్ రయ్

కృష్ణగిరి-పలమనేరు రోడ్డుకు మహర్దశ

పలమనేరు నుంచి కృష్ణగిరి వరకు 82 కి.మీ

అంచనా వ్యయం: రూ.800 కోట్లు

పలమనేరు, న్యూస్‌టుడే: కృష్ణగిరి- పలమనేరు రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఈ రహదారి విస్తరణకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పలమనేరు నుంచి బైరెడ్డిపల్లె, వి.కోట మీదుగా తమిళనాడులోని కృష్ణగిరి వరకు ఇప్పుడున్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు.

ఈ పనులు పూర్తయితే మన రాష్ట్రం నుంచి తమిళనాడుకు రాకపోకలు సులభతరమవుతుంది. దీన్ని జాతీయ రహదారుల శాఖ అభివృద్ధి చేయనుంది.

ఇప్పుడు ఏ దశలో ఉంది

ఈ ప్రతిపాదన ప్రస్తుతం డీపీఆర్ దశలో ఉంది. ఇందుకోసం అధికారులు టెండర్లు పిలువనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక భూసేకరణ మొదలు పెడతారు.

ఇప్పటికే ఎక్స్‌ప్రెస్ హైవే పనులు దాదాపు పూర్తికావస్తున్నాయి. ఈ పనులు కూడా పూర్తయితే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు అనుకూలంగా ఉంటుంది. పలమనేరు నుంచి కుప్పం వరకు భూసేకరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

దారి పొడవునా కల్వర్టులు, వంతెనలు ఎన్ని అవసరమో తరువాత నిర్ణయిస్తారు. నెల రోజుల్లో ప్రక్రియ మొదలవుతుందని ఎన్‌హెచ్ డీఈఈ సరిత తెలిపారు.

బ్రహ్మోత్సవ కళ.. నగరమంతా ధగధగ

రామానుజ కూడలి..

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుపతి నగరం విద్యుదీపాలతో మెరిసిపోతోంది. సెంట్రల్ బస్టాండ్ వద్ద ఉన్న పూర్ణకుంభం కూడలి నుంచి తిరుచానూరు ఆలయ పరిసరాల వరకు అలంకరించారు. గరుడవారధి.. రామానుజ కూడలి.. జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి, ఆలయ మాఢవీధులు, పద్మ సరోవరం పుష్కరిణి, గాలిగోపురం, ఉద్యానవనం పరిసరాలు కనువిందు చేస్తున్నాయి. – ఈనాడు, తిరుపతి

కాసుక్కూర్చుంటారు..

రేణిగుంటలో దస్తావేజు లేఖరుల దుకాణాలు

నిబంధనలకు విరుద్ధంగా ఏడు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశారని తేలడంతో రేణిగుంట ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ ఆనందరెడ్డిని చిత్తూరు డీఐజీ గిరిబాబు సస్పెండ్ చేశారు. ఇందుకు పెద్ద మొత్తంలోనే ఆయనకు లంచం ముట్టిందనే ఆరోపణలున్నాయి. ఇదే కార్యాలయంలో పనిచేసిన తిరుమలేష్ అనే సబార్డినేట్ గత నెల చివరి వారంలో సస్పెండ్ అయ్యారు.

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మితిమీరిన అవినీతి
- దస్తావేజు లేఖరులే మధ్యవర్తులు

ఈనాడు– తిరుపతి, న్యూస్‌టుడే, రేణిగుంట: జిల్లాలోని ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చూసినా అవినీతి రాజ్యమేలుతోంది. దస్తావేజు లేఖరులు ఈ దందాకు మధ్యవర్తులు. మీరు కేవలం బయోమెట్రిక్ వేయడానికి కార్యాలయానికి వస్తే చాలని.. మిగతా పని అంతా మేమే చూసుకుంటామని క్రయ విక్రయదారులకు స్పష్టం చేస్తున్నారు. కాసులిస్తే కానీ పని కాదనేది బహిరంగ రహస్యమే.

అక్రమ లేఅవుట్లు పండగే..: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కలిపి 23 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఏటా ప్రభుత్వానికి దాదాపు రూ.380 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బందికి ఇవ్వాల్సిన మొత్తం సపరేటుగా ఉంటోంది. ఆస్తుల క్రయవిక్రయాలకు వెళ్లిన వారు ఎవరైనా ఎంతోకొంత సమర్పించుకోకుంటే అనేక ఆటంకాలు కలిగిస్తారు. దస్తావేజు లేఖరులే ఈ వ్యవహారంలో చక్రం తిప్పుతున్నారు. ప్రధానంగా అక్రమ లేఅవుట్లు సబ్ రిజిస్ట్రార్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇటీవల సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఓ సబ్ రిజిస్ట్రార్ అనధికారిక లే అవుట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాటుకు రూ.40వేలు వసూలు చేశారు.

నిషేధిత భూమి అయితే రూ.10 లక్షలు- రూ.15 లక్షలు

నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదు. అయినా కొందరు సబ్ రిజిస్ట్రార్లు తీరు మార్చుకోవడంలేదు. తిరుపతి జిల్లాలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో వారికి లాభదాయకంగా ఉంది. పక్క సర్వే నంబరు వేసి భూములు కట్టబెడుతున్నారు. తిరుపతి, చుట్టుపక్కల ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇలాంటి పనులు చేయడానికి రూ.10 లక్షలు- రూ.15 లక్షల వరకు తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. చిత్తూరు జిల్లాలో గ్రామ కంఠాలకు రూ.5వేలు- రూ.10 వేలు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ భూములైతే ఎకరాకు విలువను బట్టి కనీసం రూ.5వేలు- రూ.25వేలు వసూలు చేస్తున్నారు.

ఎక్కువ ఖర్చు చేసి వచ్చామంటూ

సబ్ రిజిస్ట్రార్లను ఎవరినైనా ప్రశ్నిస్తే తాము ఎక్కువ ఖర్చు చేసి వచ్చామని.. అలాంటప్పుడు తిరిగి వసూలు చేసుకోవాలి కదా? అని ప్రశ్నిస్తున్నారు. తిరుపతి నగరానికి దగ్గర్లో ఉన్న ఓ సబ్ రిజిస్ట్రార్ రూ.50 లక్షలు ప్రజాప్రతినిధికి లంచం ఇస్తేనే తనకు ఇక్కడ పోస్టింగ్ వచ్చిందని అంటున్నారు. మరొకరు రూ.20 లక్షలు సమర్పించానని కుండబద్దలు కొడుతున్నారు. దస్తావేజు లేఖరులను పరిసరాల్లోకి రానివ్వకుండా, క్రయవిక్రయదారులతోనే డాక్యుమెంట్లు రూపొందిస్తే ప్రభుత్వం ఆశించిన అవినీతి రహిత సేవలు అందుతాయి.

...ని సువర్ణముఖి నదీ హారతి

భారీ షెడ్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సువర్ణముఖీ నదీ హారతుల దృష్ట్యా అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఏటా కార్తిక అమావాస్యను పురస్కరించుకుని ఈ విశేషోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సందర్భంగా 19వ తేదీ ఉదయం శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి అష్టోత్తర కలశాభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం కోటి బిల్వార్చన, కుంకుమార్చనల సందర్భంగా పోగైన బిల్వ, కుంకుమ నిల్వలను సువర్ణముఖి నదిలో నిమజ్జనం చేయనున్నారు. రాత్రి సువర్ణముఖి నదికి ప్రత్యేక హారతులు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో కరకట్ట పొడవునా విద్యుదీపాలతో దేవతామూర్తులను ఏర్పాటు చేయనున్నారు.

విదేశీ అతిథులు... ఎన్నెన్నో వింతలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం విదేశీ పక్షులతో కళకళలాడుతోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి. . ఆహారం, సంతానోత్పత్తి కోసం వచ్చిన ఈ అతిథులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వీటి నేపథ్యమూ వింతే.

గూడబాతులు (ఫెలికాన్స్)

ఎక్కడి నుంచి వస్తాయి: సైబీరియా, బర్మా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా వంటి శీతల ప్రాంతాల నుంచి వలస వస్తాయి.

బరువు: 3 అడుగుల ఎత్తు, 5-6 కిలోల బరువు. వీటి రెక్కల పొడవుగా ఉంటాయి.

ప్రత్యేకత: వీటికి ముక్కు కింది భాగంలో గూడలాంటి సంచి ఉంటుంది. వేటాడిన చేపలను 2 కిలోల వరకు ఈ సంచిలో దాచుకుని ఎగురుతాయి. ఇవి జత కట్టే సమయంలో ఆడ పక్షి మగ పక్షికి ఎండిన పుల్లను ఇచ్చి తన ప్రేమను వ్యక్తం చేస్తుంది.

సంతానం: 2 నుంచి 3 గుడ్లు పెట్టి 30 రోజుల పాటు పొదిగి పిల్లలను చేస్తుంది.

తెల్లకంకణాయిలు (వైట్ఐబీస్)

- శ్రీలంక, బర్మా, బంగ్లాదేశ్, కంబోడియా, మంగోలియా
- రెండు కిలోల వరకు ఉంటుంది. నల్లని వంపు తిరిగిన ముక్కు తెల్లని శరీరంతో కోడి పెట్టలా కనిపిస్తుంది.
- వంపు తిరిగిన ముక్కుతో కలుగుల్లో ఉన్న పీతలు, నీటి పాములను చాకచక్యంగా పట్టుకొని తింటుంది.
- 3 నుంచి 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలు చేస్తుంది.

నత్తగుల్ల కొంగలు (ఓపెన్‌బిల్డ్ స్టోర్క్స్)

- భారత దేశంలోని తూర్పు, పశ్చిమ ఆసియా ప్రాంతాలు.
- 3 కిలోల వరకు బరువు ఉండి బూడిద, నలుపు రంగులో ఉంటాయి.
- ముక్కు పట్టకర్ర ఆకారంలో ఉంటుంది. నత్తల పైభాగంలో ఉన్న పెంకును ముక్కు సాయంతో పగల కొట్టి మాంసాన్ని తింటుంది. ఇది నీటిలో దిగి ఈదలేదు. గుంతలు, చిత్తడి నేలల్లో తిరుగుతూ ఆహారాన్ని సంపాదించుకుంటుంది.

చిన్న నీటికాకులు (లిటిల్ కార్మోరెంట్స్)

- ఏపీతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాలు.
- 2 కిలోలు
- నీటిలో మునిగి చేపలను వేటాడుతాయి. కాకి ఆకారంలో నల్లగా ఉంటుంది. సుమారు 5 నిమిషాల పాటు నీటిలోనే మునిగి ఉండగలవు.
- 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలను చేస్తుంది.

తెడ్డుముక్కు కొంగలు (స్పూన్‌బిల్స్)

- ఆస్ట్రేలియాతో పాటు గుజరాత్ ప్రాంతం
- 2.5 కిలోలు
- పడవ నడిపే తెడ్డులాంటి ముక్కు ఉంటుంది. తలపై నెమలి పించంలా ఈకలు ఉంటాయి. చెట్ల అడుగుభాగంలో గూడు కడతాయి.
- 3 నుంచి 4 గుడ్లు పెట్టి 21 రోజుల్లో పిల్లలను చేస్తుంది.

స్వయం ఉపాధికి తరుణం

35 శాతం రాయితీతో మహిళలకు చేయూత

ఆహార పదార్థాల తయారీలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు

ఎవరికి: గ్రామీణ మహిళలకు
పథకం: ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ)
రుణం: తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షలు
సర్వీసు యూనిట్లకు: రూ.20 లక్షలు **స్వయం ఉపాధికి:** రూ.3 లక్షలు **రాయితీ:** 35 శాతం

తిరుపతి జిల్లాలో
సంఘాలు: 33,050
సభ్యులు: 3,17,066

- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 6 వేల మంది మహిళలు వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు గుర్తించారు.

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడానికి యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేశాయి. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు ఆన్‌లైన్‌లో మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు స్వయం ఉపాధికి రాయితీపై రుణాలిస్తున్నారు.

దేనిదేనికి..: ఊరగాయ పచ్చళ్లు, కారం, మల్టీగ్రెయిన్ పిండి, తేనె, గానుగ నూనె, ఫినాయిల్, చీపుర్లు, బేకరీ ఉత్పత్తులు, నూడుల్స్ ప్యాకెట్లు, సహజ సిద్ధమైన ఉత్పత్తులతో పాటు సర్వీసు విభాగం నుంచి వ్యాపార అవసరాల నిమిత్తం సెంట్రింగ్, కారు ట్రావెల్స్, టెంట్ హౌస్‌లు, డీజే సౌండ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేసుకోవచ్చు.

మేక.. కేక

జింగ్ జాతి మేకలు

బెంటమ్ జాతి మేక

ఈ మేకలను చూడండి.. ఒక రకం పొట్టిగా.. మరో రకం పొడవైన చెవులు, ఎత్తుగా ఎలా ఉన్నాయో. ఇవి అరుదైన (జమునాపారీ) జింగ్, బెంటమ్ జాతి మేకలు. పుంగనూరుకు చెందిన మణి వీటిని పెంచుతున్నారు. బెంగుళూరు నుంచి తీసుకొచ్చారు. చిన్న వయసులో వీటి విలువ బరువును బట్టి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుంది. జింగ్ జాతి మేకలను మాత్రం ఇళ్లలో పెంచుకోవడానికి కొనుగోలు చేస్తుంటారు. బెంటమ్ రకం కశ్మీర్ మేకలు రెండున్నర నుంచి నాలుగున్నర అడుగుల ఎత్తు, చెవులు 20 నుంచి 24 అంగుళాల పొడవుతో ఉంటాయి. ఇవి రెండేళ్లకే 60 నుంచి 70 కిలోల బరువు వస్తాయని, మాంసంగా ఉపయోగిస్తారని, విలువ సుమారు రూ.లక్ష వరకు పలుకుతాయని యజమాని మణి తెలిపారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

కాణిపాకం హుండీ ఆదాయం రూ.1.77 కోట్లు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,76,77,666 వచ్చినట్లు ఆలయ ఈవో పెంచల కిశోర్ తెలిపారు. ఆలయ హుండీ ఆదాయాన్ని 28 రోజులకు శుక్రవారం లెక్కించగా బంగారం 53 గ్రాములు, వెండి 790 గ్రాములు, గోసంరక్షణ హుండీ ద్వారా రూ.15,103, నిత్యాన్నదాన హుండీ ద్వారా రూ.21,673 వచ్చాయని ఈవో పేర్కొన్నారు.

రాయితీ ధర ఖరారయ్యేదెన్నడో..?

వేరుసెనగ విత్తుకు ఎదురుచూపులు

- ఉమ్మడి జిల్లాలో వేరుసెనగ సాగు: 56 వేల హెక్టార్లు
- ఒక్క పుత్తూరు, నగరి వ్యవసాయ డివిజన్ పరిధిలోనే 10వేల హెక్టార్లు సాగవుతుంది..

న్యూస్‌టుడే, పుత్తూరు: చిత్తూరు, తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో రబీలో వేరుసెనగ విత్తనాలు రైతులు విత్తుతారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా రైతులకు రాయితీ వేరుసెనగ విత్తనాలు అందిస్తోంది.. పెద్ద రైతులు అనంతపురం, కడపకు వెళ్లి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్కో రైతుకు 30 కేజీల బస్తాలు రెండు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు.. ఈ ఏడాది విత్తన ధర ఖరారు కాక రైతులు అసలు పంపిణీ ఎప్పుడు మొదలు పెడతారోనని ఆందోళన చెందుతున్నారు.

నవంబరు 14 వచ్చినా..

రబీలో వేరుసెనగ విత్తనాలు డిసెంబరు 15 లోగా విత్తాలి. రైతులు సైతం నవంబరులోనే దుక్కులు సిద్ధం చేసుకుంటారు. వాతావరణశాఖ సూచనలు, వర్షాల ఆగమనాలను బట్టి విత్తనాలు వేస్తుంటారు. ఈ నేపథ్యంలో నవంబరు మొదటి వారంలోనే విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేసేది. ఈ ఏడాది ఇప్పటివరకు ఆ ఊసే లేదు. ధర ఖరారు కాలేదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం బహిరంగ విపణిలో 40 కిలోల బస్తా రూ.3,600 నుంచి రూ.4వేలు పలుకుతోంది. వేరుసెనగ ఒబ్బిడి సమయంలో అమ్మాలంటే అంత ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.

ధర నిర్ణయించిన వెంటనే అందిస్తాం

వేరుసెనగ విత్తనాలు రాయితీ ధర ఖరారు అయిన వెంటనే పంపిణీ చేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. గతంలో కంటే 10 రోజులు ఆలస్యమవుతుంది. –విజయ్‌కుమార్, ఇన్‌ఛార్జి ఏడీఏ, పుత్తూరు

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం స్వామిని 62,129 మంది భక్తులు దర్శించుకున్నారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సంస్కృతుల సమ్మేళనం.. నృత్య సమ్మోహనం

నృత్యవాహిని కల్చరల్ ఎక్స్ఛేంజ్ ఫెస్టివల్‌లో భాగంగా రెండో రోజు శ్రీపద్మావతీ మహిళా వర్సిటీలో జరిగిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం థాయ్‌లాండ్ దేశానికి చెందిన కళాకారులు ఖోన్ నృత్యం గురించి అవగాహన కల్పించారు. ఇతర కళాకారులకు తమ దేశ నృత్యాలపై థాయ్‌లాండ్ డ్రామాటిక్ ఆర్ట్స్, చియాంగ్ మై రాజభట్ యూనివర్సిటీ సిబ్బంది డాక్టర్ విపడా పెచ్చాట్ శిక్షణ ఇచ్చారు. మహారాష్ట్ర లే అండ్ నృత్యాంగణ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌కి చెందిన శుభమ్ బిర్కురే బృందం గర్బా నృత్యాన్ని ప్రదర్శించారు.

– న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ).

గోమాత.. సకల శుభదాత

పంచగవ్య జాతీయ వైద్య మహా సమ్మేళనాన్ని శుక్రవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామీజీలు, గో ప్రేమికులు హాజరయ్యారు. చిత్రంలో గోమాతకు పూజలు చేస్తున్న పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద్ సరస్వతి, బలరామ్ దేవాచార్య, పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి నిరంజన్ వర్మ, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యకుడు బాలకృష్ణ. – ఈనాడు, తిరుపతి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

గాంధీభవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద ప్రజలు

గోమాతతో ఆరోగ్య భారత్

- పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ
- తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన 13వ పంచగవ్య వైద్య మహాసమ్మేళనం

ఈనాడు డిజిటల్, తిరుపతి: గోమాత సంరక్షణ, గోసేవ, గోవైద్యం, గోమాత వేదం, శాస్త్రీయ ప్రయోగాలతోనే ఆరోగ్య భారత్ సాధ్యపడుతుందని పంచగవ్య విద్యాపీఠం గురుకులపతి గవ్యసిద్ధాచార్య నిరంజన్ వర్మ తెలిపారు. దేశవ్యాప్తంగా గోమాత రక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంచగవ్య విద్యాపీఠం, పంచగవ్య డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 13వ పంచగవ్య జాతీయ వైద్య మహాసమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పంచగవ్య వైద్యశాస్త్రంపై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు, గ్రామ ఉత్పత్తి, గోశాల నిర్వాహకులు, గో రక్షకులు సుమారు 200 మంది పాల్గొన్నారు. అలాగే గో విజ్ఞానానికి సంబంధించిన కొత్త విషయాలపై పరిశోధన జరిపిన విద్యార్థులు వారి పత్రాలు అందజేశారు. 'గోమాత సే నిరోగి భారత్' అనే నినాదంతో సదస్సును ప్రారంభించారు. గవ్యసిద్ధ అంక పత్రికను విడుదల చేశారు. మొదటి రోజు 'గోసేవ శ్రీవేంకటేశ్వర స్వామి, నాలుగు వర్ణాల గృహస్థ పాలకుడు' అనే అంశంపై చర్చించారు. 'హేమంత్ శెట్టి శాకాహార ప్రాముఖ్యాన్ని వివరించారు. డాక్టర్ సత్యపాల్ ప్రకాశ్ వర్మ పంచగవ్యంలో నానోటెక్నాలజీ, ఆధునిక శాస్త్రంలో దాని అద్భుతమైన అనువర్తనాలపై చర్చించారు. ఐఐఎస్ఈ ఎమెరిటస్ సైంటిస్ట్, ఎస్ఏఎస్ఐ ప్రొఫెసర్ డాక్టర్ వి.జయతీర్థరావు పంచగవ్య ఉప ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను పంచుకున్నారు. పంచగవ్య నుంచి తయారైన ఎరువులు వినియోగం, రైతులకు లబ్ధి తదితర వివరాలను శ్రీవిజయ్ రామ్ జీ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా గో-శాస్త్రీయ జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంతో పాటు గో ఉత్పత్తులను ప్రోత్సహించాలని అంతర్జాతీయ జర్నలిస్ట్, పంచగవ్య విద్యాపీఠం ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ కుమార్ రాకేష్ పిలుపునిచ్చారు. భారతీయ గో ఉత్పత్తి రంగంలో పెరుగుతున్న వ్యాపార అవకాశాలను మాజీ ఎంపీ ప్రదీప్ గాంధీ ప్రస్తావించారు. ఈ సదస్సులో పంచగవ్య విద్యాపీఠం ఉప-గురుకులపతి డా. కమల్ తావోరీ, బృందావన్, పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద్ సరస్వతి స్వామి, శ్రీధరాచార్య మహారాజ్, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, హిందూ మున్నని వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మచారి తిరు పరమేశ్వరన్, విజయ్ శేఖర్, మోహన్‌లాల్ బజాజ్ పాల్గొన్నారు.

గోవుల టాటూతో నేపాల్ దేశస్థుడు

రాగి పిండితో తయారు చేసిన అల్పాహారం తింటూ..

పంచగవ్య నిపుణులు సిద్ధమవుతున్నారు



పంచగవ్య వైద్యం 2000 నుంచి అందుబాటులోకి వచ్చింది. 13 ఏళ్లగా శిక్షణ ఇస్తున్నాం. దేశవ్యాప్తంగా 23 శిక్షణ కేంద్రాల ద్వారా 500 మంది నిపుణులను తయారు చేశాం. కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఏటా ఒక్కో రాష్ట్రంలో సమ్మేళనం నిర్వహిస్తున్నాం.

-నిరంజన్‌వర్మ, పంచగవ్య విద్యాపీఠం వ్యవస్థాపకులు

డిసెంబర్ 15 నుంచి శిక్షణ ఇస్తాం

డిసెంబరు 15 నుంచి జనవరి 15 వరకు తెలుగురాష్ట్రాల్లో 3 వేల మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశాం. గోవుల వేదికగా భూమి, మనిషి ఆరోగ్యం మెరుగుపడేలా తోడ్పాటునిస్తాయి. వైద్యరంగంలో పరిశోధనకు ఆవశ్యకత పెరిగింది.

- విజయరామ్, ప్రకృతి వ్యవసాయ సలహాదారు

దేశవాళీ గోవులతో శాల

విదేశాల్లో ఉన్న నేను కరోనా సమయంలో దేశానికి వచ్చాను. హైదరాబాద్‌లో 30 దేశవాళీ గోవులతో గోశాల ఏర్పాటు చేసుకుని పిడకలు, నెయ్యి తయారీతో ప్రశాంత, ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగిస్తున్నా.

- గొంది రూప్లీలక్ష్మి, జాతీయ సమ్మేళనం సంయుక్త కార్యదర్శి

28 వేల కి.మీ. పాదయాత్ర చేశా

గోసంరక్షణ కోసం దేశంలో 28 వేల కి.మీ. పాదయాత్ర చేశా. దేశవ్యాప్తంగా గోవు విశిష్టతలు తెలిపేలా వందల సంఖ్యలో గోశాలలు వెలిశాయి. అనారోగ్య లక్షణాలను బట్టి పశు ఉత్పత్తుల ద్వారా పంచగవ్య చికిత్సలు అందిస్తున్నారు.

- బాలకృష్ణగురుస్వామి, అఖిల భారత గోసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు

తిరుచ్చిపై సిరులతల్లి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం రాత్రి తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, మలేసియా ఎంపీ గణపతి రావు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం, తితిదే బోర్డు సభ్యుడు సుదర్శన్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తితిదే బోర్డు సభ్యుడు ఆనందసాయి దంపతులు, రష్యా భక్తులు దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

మంత్రి నారాయణ, మలేసియా ఎంపీ గణపతిరావు | రష్యా భక్తులు

తిరుమల చేరుకున్న మహిళా క్రికెటర్

తిరుమల: శ్రీవారి దర్శనార్థం భారత మహిళా క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం రాత్రి అలిపిరి నుంచి కాలినడకన తిరుమల చేరుకున్నారు. తితిదే అధికారులు అతిథిగృహం వద్ద స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె భూవరాహస్వామిని దర్శించుకున్నారు. అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసాదం స్వీకరించారు. శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

నడకమార్గంలో వస్తున్న క్రికెటర్ శ్రీచరణి

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఏఎన్ఆర్ఎఫ్ సీఈవో శివకుమార్ కల్యాణ్‌రామన్

అంటు వ్యాధులపై పరిశోధనకు ప్రాధాన్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: అంటువ్యాధుల పరిశోధనలో తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ(ఐసర్) అగ్రస్థానంలో నిలవనున్నదని ఏఎన్ఆర్ఎఫ్ సీఈవో డా. శివకుమార్ కల్యాణ్‌రామన్ తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (ఐఏఎస్‌సి) 91వ వార్షికోత్సవంలో భాగంగా ఐసర్‌లో అత్యాధునిక మైక్రోస్కోప్ పరికరాలతో బయోసేఫ్టీ ల్యాబ్-3ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి, జాతీయ జీవన భద్రత సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అంటువ్యాధుల గుర్తింపు, నియంత్రణకు చేపట్టాల్సిన పరిశోధనలు ఏఎన్ఆర్ఎఫ్ మౌలిక సౌకర్యాలు వంటి వాటి గురించి బయాలజీ డీన్ ప్రొఫెసర్ రాజు ముఖర్జీ వివరించారు.

మణిదీప్ (127 పరుగులు, నాటౌట్) | చరణ్‌తేజ (108 పరుగులు) | రక్షణ్ సాయి (92 పరుగులు, నాటౌట్)

సౌత్‌జోన్ అంతర్ జిల్లాల ఛాంపియన్‌గా చిత్తూరు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అంతర్ జిల్లాల టోర్నీ ఛాంపియన్‌గా చిత్తూరు జట్టు నిలిచింది. కడప జట్టు రెండో స్థానానికి పరిమితమైంది. చిత్తూరు జట్టు 12 పాయింట్లు, కడప 8, నెల్లూరు 8, అనంతపురం 8, కర్నూలు 4 పాయింట్లు సాధించాయి. ఈ నెల 1న ప్రారంభమైన ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి.

● కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో 3 వికెట్ల నష్టానికి 11 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన చిత్తూరు జట్టు మ్యాచ్ ముగిసే సమయానికి 90 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 347 పరుగులు చేసింది. జట్టులో మణిదీప్ అజేయంగా 127 పరుగులు, రక్షణ్ సాయి అజేయంగా 92 పరుగులు చేశారు. మరో బ్యాటర్ ప్రణవ్ గోవర్ధన్ 59 పరుగులు సాధించారు. కడప బౌలర్లలో రిత్విక్ 4, ముని జ్ఞానేశ్వర్ 2 వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలక ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025, శనివారం), రేపు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్స్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

అధిక ధర వసూలు చేస్తే కేసులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గృహ వినియోగదారుల నుంచి గ్యాస్ సిలిండర్లు అధిక ధర వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని, నిర్దిష్ట ధరకే అందజేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ గ్యాస్ కంపెనీలను హెచ్చరించారు. శుక్రవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ కంపెనీల మార్కెటింగ్ అధికారులు, గ్యాస్ సరఫరా ఏజెన్సీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు # నం.302 బి, జైన్ సద్గురు ఇమేజెస్ క్యాపిటల్ పార్క్, ఇమేజ్ గార్డెన్స్ రోడ్, విఐపి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ - 500081.
ఫోన్: 040-49951666, ఇమెయిల్: co@maximusarc.com

స్థిరాస్తుల విక్రయానికి విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) ప్రొవిజనులతో కలిపి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్ 2002 కింద స్థిరాస్తుల విక్రయానికి వేలం విక్రయ ప్రకటన.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటర్(ల)కు నోటీసు ఇచ్చేదేమంటే, దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **(మెసర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్)** తాకట్టు పెట్టబడినవి/చార్జి చేయబడినవి మరియు **మెసర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్** అధీకృత అధికారిచేత **భౌతిక స్వాధీనత** చేయబడినవి మరియు 30.09.2025 నాటికి **మెసర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్‌కు** గల బకాయి **రూ.40,93,11,898 (రూపాయలు నలభైకోట్ల తొంభైమూడులక్షల పదకొండువేల ఎనమిదివందలతొంభైఎనిమిది మాత్రమే)ను** బాకీ చెల్లింపు అగు తేదీ వరకు గల అదనపు వడ్డీ, ఛార్జీలు, వెలలతో సహా (రుణం **మెసర్స్ మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్‌కు** ఆటమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, (ఎఐఎల్ఎల్) (గతంలో రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 27.05.2024 ద్వారా అప్పగించబడింది) **మెసర్స్ సూదలగుంట హోటల్స్ లిమిటెడ్ (రుణగ్రహీత), శ్రీ సూదలగుంట జయరాం చౌదరి, శ్రీమతి ప్రమీల సూదలగుంట, మెసర్స్ సూదలగుంట ఫ్లోర్‌మిల్స్ లిమిటెడ్, మెసర్స్ సూదలగుంట అగ్రోమిల్స్ లిమిటెడ్, శ్రీ సూదలగుంట రమణయ్య నాయుడు, శ్రీసూదలగుంట క్రిష్ణ కల్యాణ్ కుమార్, శ్రీమతి ప్రమీల సూదలగుంట (లేట్ గుడ్లూరు వెంకటరమణమ్మకు చట్టబద్ధ వారసురాలు), శ్రీ సూదలగుంట జయరాం చౌదరి, శ్రీ సూదలగుంట రమణయ్య నాయుడు (గ్యారంటర్లు మరియు లేట్ శ్రీ సూదలగుంట వీరప్పనాయుడు చట్టబద్ధవారసులు)** నుంచి రాబట్టుకొనుటకు గాను **"ఎక్కడ ఏదో అది అలాగే"** ప్రాతిపదికన **23.12.2025న** విక్రయించబడును.

రిజర్వ్ ధర **రూ.2,550 లక్షలు.** మరియు ధరావతు **రూ.255లక్షలు**

స్థిరాస్తి వివరము

క్ర.సం	ఆస్తి వివరము
లాట్-I	**(i) శ్రీమతి జి.రమణమ్మకు (డాక్యుమెంట్ నం. 3686/1992)** చెందిన తిరుపతి, ఆర్‌టిసి బస్‌స్టాండ్ దగ్గర, చింతలచేను సమీపాన S.No. 27/4B, మరియు S.No. 30/A/2 లలో ఎక. 0.54 సెంట్ల మొత్తంలో ఎక. 0-13 సెంట్లు (629.20 చ॥గజాలు) మరియు ఎక. 0-72 సెంట్లు మొత్తంలో ఎక. 0-18 సెంట్లు (871.2 చ॥గజాలు)కు సంబంధించి మొత్తం భూమి ఎక. 0.31 సెంట్ల విస్తీర్ణం ఖాళీ భూమి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** వీరపనాయుడు భూములు, **పడమర:** రోడ్, **ఉత్తరం:** సుర శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** రైల్వే ట్రాక్. **(ii) శ్రీ ఎస్.రమణయ్య నాయుడుకి (డాక్యుమెంట్ నం. 3730/1992)** చెందిన తిరుపతి, ఆర్‌టిసి బస్‌స్టాండ్ దగ్గర, చింతలచేను సమీపాన, S.No. 27/4B, మరియు S.No. 30/A/2 లలో ఎక. 0.54 సెంట్ల మొత్తంలో ఎక. 0-13 సెంట్లు (629.20 చ॥గజాలు) మరియు ఎక. 0-72 సెంట్ల మొత్తంలో ఎక. 0-18 సెంట్లు (871.2 చ॥గజాలు)కు సంబంధించి మొత్తం భూమి ఎక. 0.31 సెంట్ల విస్తీర్ణం వాణిజ్య భూమి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** ఎస్.జయరాం చౌదరి భూములు, **పడమర:** వీరపనాయుడు భూములు, **ఉత్తరం:** సుర శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** రైల్వే ట్రాక్. **(iii) కీ.శే. ఎస్.వీరప్ప నాయుడుకి (డాక్యుమెంట్ నం. 3681/1992)** చెందిన తిరుపతి, ఆర్‌టిసి బస్‌స్టాండ్ దగ్గర, చింతలచేను సమీపాన, S.No. 27/4B, మరియు S.No. 30/A/2 లలో ఎక. 0.54 సెంట్ల మొత్తంలో ఎక. 0-13 సెంట్లు (629.20 చ॥గజాలు) మరియు ఎక. 0-72 సెంట్ల మొత్తంలో ఎక. 0-18 సెంట్లు (871.2 చ॥గజాలు)కు సంబంధించి మొత్తం భూమి ఎక. 0.31 సెంట్ల విస్తీర్ణం వాణిజ్య భూమి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** ఎస్.రమణయ్య నాయుడు భూములు, **పడమర:** జి.రమణమ్మ భూములు, **ఉత్తరం:** సుర శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** రైల్వే ట్రాక్. **(iv) శ్రీ ఎస్.జయరాం చౌదరికి (డాక్యుమెంట్ నం. 3731/1992)** చెందిన తిరుపతి, ఆర్‌టిసి బస్‌స్టాండ్ దగ్గర, చింతలచేను సమీపాన, S.No. 27/4B, మరియు S.No. 30/A/2 లలో ఎక. 0.54 సెంట్ల మొత్తంలో ఎక. 0-15 సెంట్లు (726 చ॥గజాలు) మరియు ఎక. 0-72 సెంట్ల మొత్తంలో ఎక. 0-18 సెంట్లు (871.2 చ॥గజాలు)కు సంబంధించి మొత్తం ఎక. 0.33 సెంట్ల విస్తీర్ణం వాణిజ్య భూమి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** మంగమ్మ, పురుషితం & ఇతరుల భూములు, **పడమర:** ఎస్.రమణయ్య నాయుడు భూములు, **ఉత్తరం:** సుర శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** రైల్వే ట్రాక్. **గమనిక:** పైన పేర్కొన్న అన్ని 4 ఆస్తులు ఒకదానికి ఒకటి ఆనుకొని ఎక. 1-26 సెంట్ల విస్తీర్ణం ఒక భారీ వాణిజ్య భూమిలో భాగంగా ఉన్నాయి. మేము దానిని ఒకే లాట్‌లో విక్రయించాలని ప్రతిపాదిస్తున్నాము.
	రిజర్వ్ ధర: రూ. 2,550 లక్షలు, ధరావతు: రూ. 255 లక్షలు.

ఏవేని ఇతర తెలిసిన ఎంకంబ్రెన్సులు: పైన సీరియల్ నం.(iv) వద్ద తెలిపిన ఆస్తి, గౌరవనీయ X అదనపు జిల్లా జడ్జి, తిరుపతికి మా పేరిట తాకట్టు పెట్టబడిన తరువాత అటాచ్ చేయబడినది.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 03.12.2025 ఉ. 11.00 గం. నుంచి సా. 4.00 గం.

వేలం విధానం: https://sarfaesi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం.

ధరావతు చెల్లింపు మరియు బిడ్ దాఖలు ఆఖరి తేది: 22.12.2025 సా. 5.00 గం.లోపు.

వేలం తేది : 23.12.2025న మ. 12.00 గం. నుంచి మ. 1.00 గం. మధ్య

బిడ్ పెంపు రూ.10,00,000/-.

విక్రయం తాలూకు వివరమైన నియమ నిబంధనలకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్** వెబ్‌సైట్ అనగా **www.maximusarc.com/tenders** లో ఇవ్వబడిన లింకును చూడండి. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్ 2016 సెక్షను 29ఎ ప్రకారం తాము అనర్హులం కాదని "నోటరైజ్డ్ అఫిడవిట్"ను ఆసక్తి గల కొనుగోలు దారులు దాఖలు చేయాలి.

తేది 12.11.2025
స్థలం: హైదరాబాదు.

సం/- (ఆర్.వి.రాజు) అధీకృత అధికారి,
మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్. 9848170245

సమాజహితం..

విజ్ఞాన పురోగతే లక్ష్యం

ఐసర్ విద్యార్థుల మనోగతం

ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వార్షిక సమావేశాలకు తిరుపతి ఐసర్ వేదికైంది. 2001లో ఎస్వీ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమాలు పాతికేళ్ల తర్వాత ఐసర్ నేతృత్వంలో 91వ వార్షిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపన్యాసకులు, విద్యార్థులతో ఐసర్‌లో సందడి వాతావరణం నెలకొంది. శాస్త్రీయ విజ్ఞానంపై దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ స్థాయి విద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు తమ అనుభవాలు పంచుకోనున్నారు. పరిశోధనల్లో వారు సాధించిన విజయాలను విశదీకరించనున్నారు. ఇవి తమకెంతో ఉపకరిస్తాయని ఇక్కడి విద్యార్థులు చెబుతున్నారు.

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి, ఏర్పేడు

ఇదో చక్కటి అవకాశం

పరిశోధనలు చేపట్టే విద్యార్థులకు ఇదో చక్కటి అవకాశం. దేశంలోని గుర్తింపు కలిగిన విద్యాసంస్థల నుంచి వచ్చే ఉపన్యాసకులు ఇచ్చే సూచనలు, సలహాలు మా వ్యక్తిగత పరిశోధనలకు ఎంతో ఉపకరిస్తాయి. లోతైన పరిశోధనతో మరింత గుర్తింపు తెచ్చుకునేందుకు వీలుంటుంది. **- మరియాజోషి, ఐసర్ విద్యార్థిని**

పరిశోధనల్లో భాగస్వామ్యం

మేం ఎంచుకున్న అంశానికి సంబంధించి పరిశోధన. . ఇతర జాతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులూ చేసే అవకాశముంది. ఇలాంటి కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యంతో మరింత కొత్తదనంతో, ఆచరణ యోగ్యమైన పరిశోధనలు చేపట్టేందుకు వీలుంటుంది.

- శివకామాక్షి, ఐసర్ విద్యార్థిని

సత్సంబంధాలు బలపడతాయి

ఎక్కడో ఉన్న విద్యార్థులతో స్నేహం అన్నది సాధ్యం కాదు. ఈ సదస్సుల కారణంగా పరిశోధకుల మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయి. పరిశోధనల్లోనూ మెలకువలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.

- నవదీప్, ఐసర్ విద్యార్థి

ఫెలోషిప్‌లకు ఉపయుక్తం

మేం చేసే పరిశోధనల్లో అకాడమీ ఫెలోషిప్‌ల ద్వారా గుర్తింపు పొందేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయి. శాస్త్రీయ పరిశోధనకు గుర్తింపు లభించే అవకాశం ఉంటుంది.

- భగీరథ, ఐసర్ విద్యార్థి

ఎస్పీడీసీఎల్‌లో 55 మందికి ఉద్యోగోన్నతులు

తిరుపతి నగరం: ఎస్పీడీసీఎల్ డిస్కంలో వివిధ కేటగిరీలలో 55 మందికి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ శుక్రవారం సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈఈ సోమశేఖర్ రెడ్డికి.. ఎస్ఈగా ఉద్యోగోన్నతి కల్పించారు డీఈఈ నుంచి ఈఈగా చంద్రానాయక్, అకౌంట్స్ అధికారులు శ్రీధర్, నరేంద్ర నాయుడికి సీనియర్ అకౌంట్స్ అధికారులుగా ఉద్యోగోన్నతి లభించింది. ఏఈల నుంచి డీఈఈలుగా 25 మందికి, సహాయ అకౌంట్స్ అధికారుల నుంచి అకౌంట్స్ అధికారులుగా ఏడుగురికి, జూనియర్ అకౌంట్స్ అధికారి స్థాయి నుంచి అసిస్టెంట్ అకౌంట్స్ అధికారిగా 19 మందికి ఉద్యోగోన్నతి కల్పించారు.

ఫిర్యాదుదారుడు ఎవరో నాకు తెలియదు!

- ఉద్యోగాలిప్పిస్తానని ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదు
- వైకాపాలో తిరిగినందునే కేసుల్లో ఇరికించారని సమాధానం
- పోలీసు కస్టడీలో వెల్లడించిన నిడిగుంట అరుణ

ఈనాడు - అమరావతి; న్యూస్‌టుడే - విజయవాడ నేరవార్తలు: ఫిర్యాదుదారు రమేష్ ఎవరో తనకు తెలియదనీ.. ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకోలేదని పోలీసు కస్టడీలో నెల్లూరుకు చెందిన కిలేడీ నిడిగుంట అరుణ చెప్పింది. తాను గతంలో వైకాపా పనిచేసిన కారణంగానే అక్రమ కేసులు పెట్టి బయటకు రాకుండా చేస్తున్నారని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎస్ఐ, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో అరుణను విజయవాడలోని ఎస్ఆర్ పేట పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. శుక్రవారం పూర్తిస్థాయిలో విచారణ సాగింది. ఉద్యోగాలు ఇప్పిస్తానని వృద్ధుడిని రూ.24.50 లక్షలకు మోసం చేసిందని అరుణతోపాటు మరికొందరిపై ఇటీవల ఎస్ఆర్‌పేట స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. నిందితురాలిని సీసీఎస్ స్టేషన్‌లో ఉంచి విచారించారు. న్యాయవాదుల సమక్షంలో కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. తర్వాత న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు.

విచారణలో పోలీసుల ప్రశ్నలు, అరుణ జవాబులు ఇవీ..

■ **పోలీసులు:** 2022లో విజయవాడలో రమేష్ నుంచి ఉద్యోగాలిప్పిస్తానని డబ్బులు తీసుకున్నారా?

✔ **అరుణ:** నేను ఎవరి నుంచి డబ్బులు తీసుకోలేదు. ఆయనెవరో నాకు తెలీదు.

■ **పోలీసులు:** హోటల్ వద్దకు రమ్మని పిలిచి.. అక్కడ విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారా?

✔ **అరుణ:** అవన్నీ అబద్ధాలే.

■ **పోలీసులు:** మాట్లాడుకుందామని ఫిర్యాదుదారుడిని నెల్లూరు రమ్మని పిలిచి బెదిరించారా?

✔ **అరుణ:** నెల్లూరుకు పిలిపించలేదు. ఈ కేసుతో నాకు సంబంధం లేదు.

■ **పోలీసులు:** బంగారి ఎవరో మీకు తెలుసా? అతనితో కలసి మోసాలకు పాల్పడుతున్నారా?

✔ **అరుణ:** నాకు తెలియదు.

త్వరగా బయటకు తీసుకురండి.. శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకోవాలి

'శ్రీకాంత్‌ను నేను ప్రేమించా. పెరోల్‌పై తెచ్చి పెళ్లి చేసుకుందామనుకున్నా. నిశ్చితార్థం కూడా అయింది. ఈ దశలో నన్ను అనవసరంగా కేసుల్లో ఇరికించి బయటకు రాకుండా కుట్రపన్నారు. నాపై నెల్లూరు జిల్లాలో పలు కేసులు నమోదు చేశారు.' విచారణ సందర్భంగా నిడిగుంట అరుణ పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. తాను గతంలో వైకాపాలో తిరిగాననీ, అందుకే కక్షతో కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నట్లు సమాచారం. త్వరగా బెయిల్‌పై బయటకు తీసుకురావాలనీ.. శ్రీకాంత్‌తో పెళ్లి చేసుకోవాలని.. తన లాయర్లతో ఆమె పదే పదే అన్నట్లు సమాచారం.

28 వరకు రిమాండ్ పొడిగింపు..

ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు ఆమెను విచారించారు. అనంతరం ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యపరీక్షలు చేయించారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆమెను ఆసుపత్రి వెనుక గేటు నుంచి తరలించారు. న్యాయస్థానం వద్ద కూడా ఇదే హైడ్రామా నడిచింది. సాయంత్రం 1వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ తర్వాత నిడిగుంట అరుణకు ఈనెల 28 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి దేవిక ఆదేశాలిచ్చారు. అనంతరం ఆమెను రైలులో నెల్లూరుకు తరలించారు.

వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసిన తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

వ్యాపారులకు సౌలభ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వ్యాపారులకు సౌలభ్యమని తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి.చౌదరి అన్నారు. నూతన కార్యాలయాన్ని శుక్రవారం సభ్యులతో పాటు సందర్శించారు. తిరుపతి జిల్లా ఏర్పాటయ్యాక శ్రీకాళహస్తిలో డివిజన్ స్థాయి కార్యాలయం ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక, డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, లక్ష్మీదేవిలను ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఎర్రచందనం తరలిస్తున్న వాహనం స్వాధీనం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని గ్రామస్థుల సహకారంతో అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే.. భాకరాపేట-రొంపిచెర్ల మార్గంలో శుక్రవారం ఎర్రచందనం తీసుకెళ్తున్న వాహనాన్ని అటవీ శాఖ అధికారులు వెంబడించారు. దుండగులు వాహనాన్ని చెన్నై-ముంబయి మార్గంలో మదనపల్లె వైపు మళ్లించారు. అటవీశాఖ అధికారులు పలమనేరు సీఐ మురళీమోహన్‌కు సమాచారం అందించారు. పోలీసులు అప్పినపల్లె వైపు మార్గంలోని స్థానికులకు సమాచారం అందించారు. అప్పినపల్లె మాజీ సర్పంచి రామకృష్ణ స్పందించి తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా ఉంచారు. ఎర్రదుంగలను రవాణా చేస్తున్న వాహనం వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. కొందరు యువకులు శంకర్రాయలపేట చెరువు కట్టపై వాహనానికి ఎదురుగా నిల్చోవడంతో వాహనంలోని దుండగులు ఆరుగురు వాహనాన్ని వదిలి పారిపోయారు. అటవీశాఖ అధికారులు వాహనంలోని పది ఎర్ర దుంగలను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వాహనాన్ని స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు

EENADU Classifieds

MARRIAGE SERVICES

ప్రముఖ వివాహ సంస్థ నందు బలిజ/ కమ్మ/ రెడ్డి/ BC సామాజిక వర్గానికి చెందిన వధూవరులకు పెళ్లి సంబంధాలు చూడబడును. ✆ 98666 98833.

REAL ESTATE

LEASE/ RENT

GENERAL

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

JOBS

Wanted Showroom incharge for Car Accessories Deportment in Harsha Toyata in Tirupati, more then 4years Experience in managing team send resume to harshaaccessorieshr@gmail.com, WhatsApp: 7330775454

తిరుపతినందు ఆఫీసులో పనిచేయుటకు Female Tele callers కావలెను (పార్ట్/ఫుల్ టైం) Age: 22-30 yrs. అర్హత: ఏదైనా డిగ్రీ ✆ 8977615691

తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్ B ఫార్మసీ (Female) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత సం॥ 92469 99901.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (Male) అభ్యర్థులు కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి యాక్టివ్‌గా ఉండవలెను. Exp: 3 Years above, Qly: డిగ్రీ / పీజీ. ✆ 89857 17076, 97034 02722

తిరుపతి, అబ్బన్నకాలనీ నందు ప్రముఖ సర్వీస్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన Front Office Receptionist కావలెను. M/F Q: Inter/Any Degree ✆ 8686994389

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

వేడుకగా కార్తిక దీపోత్సవం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే పరిపాలనా భవనం కవాతు మైదానంలో శుక్రవారం రాత్రి కార్తిక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీచతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీపద్మావతీదేవికి హుండీ దుస్తుల కానుక

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవారం తిరుపతికి చెందిన భక్తులు 25 హుండీ దుస్తులను కానుకగా అందజేశారు. తిరుపతికి చెందిన పొన్నాల సుధాకర్, జయచంద్రారెడ్డి, అరుణ్‌కుమార్ ఆలయంలో వీటిని డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు.

భక్తులు అందజేసిన దుస్తులతో ఆలయాధికారులు

గోసంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి గోసంరక్షణ ట్రస్టుకి తిరుపతికి చెందిన వెంకట్‌కుమార్ రూ.1,01,116 చెక్కును విరాళంగా కుటుంబ సమేతంగా అందజేశారు. వారికి స్వామివారి దర్శనం చేయించి శేష వస్త్రాలు, స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అధికారులు అందించారు. ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్ పాల్గొన్నారు.

అధికారులకు డీడీ అందజేస్తున్న వెంకట్‌కుమార్

వేద విద్యార్థులకు వస్త్రాల పంపిణీ

తిరుమల: ధర్మగిరిలోని ఎస్వీ వేదవిజ్ఞాన పీఠంలో వేదవిద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి శుక్రవారం వస్త్రాలను అందజేశారు. ప్రతి విద్యార్థికి 4 పంచెలు, ఒక దుప్పటి చొప్పున 380 మందికి పంపిణీ చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపల్ శివ సుబ్రహ్మణ్యం అవధాని పాల్గొన్నారు.

ఎస్‌వీహెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెబాట

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్(ఎస్‌వీహెచ్‌ఎం)లో పనిచేస్తున్న ఉద్యోగులకు 23 నెలలుగా జీతాలు చెల్లించట్లేదు. జీతాలు ఇవ్వాలని అడిగినా, ఆందోళన చేస్తామని చెప్పినా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణప్రసాద్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. కుటుంబపోషణ కష్టంగా మారడంతో ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చి శుక్రవారం నుంచి సమ్మెబాట పట్టారు.

కైలాసధామం పనుల పరిశీలన

చంద్రగిరి: చంద్రగిరి స్వర్ణముఖి నది ఒడ్డున నిర్మిస్తున్న కైలాసధామం నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు.

అందెశ్రీ సంస్మరణ సభ

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నగరంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రజాకవి అందెశ్రీ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాగరాజ, రాఘవశర్మ, రామానాయుడు, చిన్నం పెంచలయ్య, మురళి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మానవ ఆరోగ్య ఆయుధం.. గోవే

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: పంచగవ్య చికిత్స విధానాలపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు తిరుపతి వేదికగా నిర్వహిస్తున్న 13వ పంచగవ్య వైద్య సమ్మేళనంలో దేశం నలుమూలల నుంచి పంచగవ్య వైద్య శాస్త్ర శాస్త్రవేత్తలు, గవ్య ఉత్పత్తుల నిర్వాహకులు, గోశాలల నిర్వాహకులు, సంరక్షకులు హాజరై చర్చించారు. వారి అభిప్రాయాలిలా..

నయం కాని వాటికీ చికిత్సలు

ఆయుర్వేద వైద్యం చేసుకుంటున్న నాకు పంచగవ్య వైద్యం గురించి తెలుసుకుని పంచగవ్య పీఠంలో శిక్షణ పొంది ప్రస్తుతం చికిత్సలు చేస్తున్నా. నయం కాని జబ్బులు అని వైద్యులు నిర్ధారించిన కేసులను సైతం పంచగవ్య చికిత్సలతో సాధారణ స్థితికి తెస్తున్నాను. పీఠం ఉపకేంద్రం నిర్వహిస్తున్నాను. ఏటా 35 మంది విద్యార్థులకు పంచగవ్య సర్టిఫికెట్ కోర్సును అందిస్తున్నాను. **- ఎల్.మురళీధరరావు, ప్రకృతి వైద్య నిపుణులు, హైదరాబాద్**

పర్యావరణ సమతుల్యత

1960 వరకు దేశంలో సంప్రదాయ వ్యవసాయ విధానాలు, గో ఆధారిత వ్యవసాయమే శరణ్యం. దేశవాళీ విత్తనాలు, గోవులు ఆరోగ్య సంరక్షణ అండగా నిలుస్తున్నాయి. గో సంరక్షణతోనే మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యత సాధించొచ్చని గుర్తించి ముందుకెళ్తున్నాం. పంచగవ్య చికిత్సలు, గోఉత్పత్తులు పరస్పరం అవసరపడనున్నాయి.

- ఆచార్య సిద్ధార్థ్ జైస్వాల్, బిరస వ్యవసాయ వర్సిటీ, ఝార్ఖండ్

ఉత్తమ ఫలితాలు

ఉద్యోగ విరమణ తరువాత గోశాల నిర్వహిస్తున్నాను. గో ఉత్పత్తులైన పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం.. పంచ భూతాలను ప్రభావితం చేస్తున్నాయి. ఆధునిక వైద్యశాస్త్రానికి దీటుగా, అంతకు మించిన ఫలితాలు ప్రస్తుతం పంచగవ్యలో సాధిస్తుండడం విశేషం. మానవులు, పశుపక్షాదులకు వైద్య వనరుగా గో ఉత్పత్తులు మారడంతో గోవులకు ప్రాధాన్యం పెరుగుతోంది. **- రంజిత్‌కుమార్ సిన్హా, మాజీ కార్యదర్శి, ఝార్ఖండ్**

30 వేల పశువుల్ని కాపాడాం

ప్రపంచంలో ఉన్న వెయ్యి దేశవాళీ రకాల పశుజాతులు ప్రస్తుతం 32కు చేరాయి. ఒంగోలు, పుంగనూరు జాతులకు విదేశాల్లో ఉన్న ఆదరణను మనం గుర్తించడం లేదు. నా భర్త డా.జీవన్‌కుమార్ ఆరోగ్య సమస్యను అధిగమించేందుకు గోవు ఉపయోగపడింది. గోవధకు తరలిపోతున్న 30 వేల పశువుల్ని కాపాడాం. 600 పశువులతో గోశాల నిర్వహిస్తున్నాం. పంచగవ్యతో పాటు 150 గోఉత్పత్తులు తయారు చేస్తున్నాం. **- టి.భారతి, దొడ్డబళ్లాపురం, కర్ణాటక**

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుమలనగర్, బొమ్మల క్వార్టర్స్, తుడా క్వార్టర్స్, రామచంద్రనగర్, మంగళం పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు.

'సతీష్ కుమార్‌ది హత్యే'

'మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్‌ది హత్యగానే భావిస్తున్నాం. పరకామణి కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌కు కూడా ప్రాణహాని ఉంది. రక్షణ కోసం డీజీపీ ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్

మృతి మిస్టరీ ఛేదించాలి

సతీష్ కుమార్ మృతి మిస్టరీని పోలీసులు వెంటనే ఛేదించాలి. సొంత బాబాయిని గొడ్డలితో నరికి, గుండెపోటుగా చిత్రీకరించిన గత పాలక పెద్దలు.. నేడు సతీష్ కుమార్ విషయంలోనూ అదే చేశారనే అనుమానం కలుగుతోంది. **-భానుప్రకాష్‌రెడ్డి, తితిదే పాలక మండలి సభ్యుడు**

రవికుమార్‌కు ప్రాణహాని ఉంది

పరకామణి చోరీ నిందితుడు రవికుమార్‌కి కూడా ప్రాణహాని ఉంది. వెంటనే అతన్ని పోలీస్ కస్టడీకి తీసుకోవాలి. **-కిరణ్‌రాయల్, జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి**

ఆత్మహత్య అని భూమనకి ఎలా తెలుసు?

సతీష్ కుమార్ మరణించిన కొన్ని గంటల సమయంలోనే అతనిది ఆత్మహత్య అని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి ఎలా తెలుసు? 6వ తేదీ విచారణకు హాజరైన సతీష్.. కరుణాకర్‌రెడ్డికి విచారణ ప్రశ్నలను చెప్పారా? చెబితే ఇన్ని రోజులు ఎందుకు ఈ విషయాలను బయట పెట్టలేదు.

-నరసింహయాదవ్, రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్

కరుణాకర్‌రెడ్డిని విచారించాలి

కరుణాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తే సతీష్ మృతికి సంబంధించి అనేక అంశాలు బయట పడే అవకాశం ఉంది. **-ఆర్.మునికృష్ణ, ఉప మేయర్**

శుక్రవారం వీరంతా మీడియాతో మాట్లాడారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(నగరం, తితిదే, బైరాగిపట్టెడ)**

చెడుకు దూరంగా.. విజ్ఞానానికి దగ్గరగా

విజేతలతో మాతృశ్రీ టెక్నో పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ నాయుడు

సిల్వర్ ఓక్స్ పాఠశాల పీఈటీ హరికృష్ణ, ఉపాధ్యాయురాలు రేవతి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చెడుకు దూరంగా, సాంకేతికతకు దగ్గరగా మెలగాలని మాతృశ్రీ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.సుధాకర్ నాయుడు, కోమండూరు విద్యాసంస్థల ఛైర్మన్ కె.ఎస్.వాసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైద్యే కాలనీలోని మాతృశ్రీ పాఠశాల, భవానీనగర్‌లోని సిల్వర్ ఓక్స్ స్కూల్లో 'ఈనాడు- ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. పోటీల్లో మాతృశ్రీ పాఠశాలలో విజేతలుగా నిలిచిన డి.రాజ్ కుశాల్(ప్రథమ), ఎ.ప్రేమ్ సాయి(ద్వితీయ), ఎ.ముని సాయి సుప్రీత్(తృతీయ), సిల్వర్ ఓక్స్ పాఠశాలలో గెలుపొందిన ఎస్.నిత్యశ్రీ(ప్రథమ), హర్షిక సిరి(ద్వితీయ), పి.జాహ్నవి(తృతీయ) విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరుకు చెందిన విద్యార్థులు మోటుపల్లి జీవన్, మోటుపల్లి చాందిని త్వరలో మధ్యప్రదేశ్‌లోని దావాస్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాతపట్నం గిరిజన సామాజిక భవనంలో జరిగిన అంతర్ జిల్లాల సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో అండర్-19 సింగిల్స్ విభాగంలో జీవన్ ద్వితీయ స్థానం, అండర్- 14 బాలికల విభాగంలో చాందిని తృతీయ స్థానం సాధించారు.

చాందిని, జీవన్

ఏఆర్‌ఎస్ఐ కుటుంబానికి రూ.లక్ష అందజేత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో మరణించిన ఏఆర్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం డీపీవో కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు ఐకమ్ ఫండ్ నుంచి రూ.లక్ష చెక్కు అందజేశారు.

సందర్శకుల గది ప్రారంభం

పాకాల, న్యూస్‌టుడే: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో అమరరాజ, రాజన్న ట్రస్టు సౌజన్యంతో సందర్శకులు వేచి ఉండేందుకు నూతనంగా నిర్మించిన గదిని సబ్ రిజిస్ట్రార్ ఎస్ఎం రహమతుల్లా శుక్రవారం ప్రారంభించారు. ఎండావానల సమయంలో పరిసర ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకుల అవస్థలను గుర్తించి గదిని నిర్మించి ఇచ్చిన గల్లా రామచంద్రనాయుడుకు కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులు, స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

గది ప్రారంభిస్తున్న సబ్ రిజిస్ట్రార్ రహమతుల్లా

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL CIVIL JUDGE,
(JUNIOR DIVISION) TIRUPATI
O. S. NO: 455/2022
Between
CITY UNION BANK LIMITED, Tirumala Bypass Road, Tirupati Chittoor District Andhra Pradesh rep by its Branch Manager, TIRUPATI ..... PLAINTIFF
And 1) M/S POOJITHA MEDICALS 2) Sri S.RAVI, 3) Smt T.M. REVATHI, 4) Smt R., MAHALAKSHMI ..... DEFENDANTS
SUIT SUMMONS TO THE DEFENDANTS NO:1 TO 4.
To
1) M/S POOJITHA MEDICALS having its business place at Door No: 20-3-124D, Leelamahal Junction, Tirumala Bypass Road, Tirupati rep by its Proprietor Sri S. RAVI, S/o Sri S. Singaraiah, residing at House No: 18-8-49/12, Madhura Nagar, Tirupati Chittoor District-517501
2) Sri S. RAVI, S/o Sri S. Singaraiah, residing at House No: 18-8-49/12, Madhura Nagar, Tirupati Chittoor District-517501
3) Smt T.M. REVATHI, W/o Sri S. RAVI, S/o Sri S. Singaraiah, residing at House No: 18-8-49/12, Madhura Nagar, Tirupati Chittoor District-517501
4) Smt R.MAHALAKSHMI, W/o Sri V. Sarath Babu, residing at House No: 13/1/132A, PK Street, Tirupati,
Sirs/Madams
Please take notice that the above suit filed against you for recovery of loan amount of Rs.2,61,454/- and interest and costs thereon due from you and the said suit is posted to 25-11-2025 for your appearance. If you got any objections in the above suit you can appear either in person or through an advocate on 25-11-2025 at about 10-30 AM., before the above named court and file objections if any. Failing which the matter will be decided expartee in your absence By order of the court
Date of Hearing: 25-11-2025
PREM KUMAR KARANAM
ADVOCATE, HOUSE NO: 6-7-605, SRIPURAM COLONY, KT ROAD, TIRUPATI TOWN AND DISTRICT-517507

ప్రమాదం వైపు ఈ పరుగు

గ్రామీణ మండలంలోని జాతీయ రహదారికి పక్కన ఓ ప్రైవేట్ సైనిక్ స్కూల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌లో భాగంగా పరుగు శిక్షణ ఇచ్చారు. ఏదైనా మైదానంలో నిర్వహించాల్సిన ఈ పరుగు రహదారిపైకి విద్యార్థులను పంపారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో ఇలా విద్యార్థులు పరుగు తీయడంతో స్థానికులు ఆందోళన చెందారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)**

గుంతలమయం.. ప్రయాణం కష్టం

చంద్రగిరి-శ్రీనివాసమంగాపురం చేరుకునే రోడ్డు మార్గం గుంతలమయంగా మారింది. గతుకుల రోడ్డుకు అతుకులు కూడా వేయకపోవడంతో మరింత అధ్వానంగా తయారైంది. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

నియంత్రిక.. రక్షణ లేక

చంద్రగిరి-తిరుపతి ప్రధాన రోడ్డు మార్గం స్థానిక పోలీసు స్టేషన్ ప్రహరీ పక్కన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదానికి హేతువుగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న సిమెంటు పలకలు విరిగిపడ్డాయి. కొత్తపేట గాండ్ల వీధిలో, ద్వారకానగర్ రోడ్డు పక్కన విద్యుత్తు నియంత్రికకు రక్షణ కరవైంది. 'న్యూస్‌టుడే' విద్యుత్తుశాఖ ఏఈ నాగరాజును వివరణ కోరగా రక్షణ కవచం ఏర్పాటు చేస్తామని వివరించారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

నడివీధి.. దుర్గంధం దరిచేరి

సి.కాలేపల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలోని నడివీధిలో మూడు నెలలుగా రోడ్డుపై నీరు నిల్వ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. కనీసం రోడ్డుపై నడవాలన్నా మురుగులో కాలు పెట్టాల్సిన పరిస్థితి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నీరు నిల్వ చేరకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రామచంద్రాపురం**

గంగమ్మ గుడికి విరాళం అందజేత

తిరుపతి (బైరాగిపట్టెడ): తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం అభివృద్ధికి శుక్రవారం స్థానిక బొమ్మగుంటకు చెందిన టి.జ్యోతి, శాంతి రూ.1,01,116 ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్‌కు విరాళం అందజేశారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
E.P. No. 75/2022 in O.S. No. 71/2017
Challa Anjaneya Mohan Reddy, Son of Konda Reddy, Aged about 43 years, Hindu, Cultivation, Bismillabad Village, Yerraguntla Mandal, YSR Kadapa District. - D.Hr
Vs
1) Yeturi Prabhakar, son of Jayaraju, since died his L.Rs respondents No.2 and 3.
2) Yeturi Padmavathi, wife of late Yeturi Prabhakar, aged about 43 years, Housewife, residing at SC Colony, Karakambaadi Village, Renugunta Mandal, Chittoor District.
3) Yeturi Swaroop, son of late Yeturi Prabhakar, aged about 25 years, Residing at SC colony, Karakambaadi Village, Renugunta Mandal, Chittoor District. - J.Drs
Sale Notice
ఇందుమూలముగా పైన తెలిపిన J.Drs No.2 and 3 అయిన మీపై, పై నెంబరు కేసు దాఖలు చేస్తూ దిగువ షెడ్యూల్ ఆస్తిని జప్తు కోరుచూ దాఖలు చేయబడినది. రెస్పాండెంట్స్ అయిన మీకు ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు నందు 28-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అయి తెలుపుకొనవలసినది, లేని యెడల రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని పరోక్షముగా తీర్మానించబడును.
షెడ్యూల్
The House property Old Door No.1/181-A, new Door No. 1/2/68 and vacant site situated in YSR District, Kamalapuram Sub-District, Yerraguntla Town and Mandal, Yerraguntla Village fields, Survey No.311/1 with an extent of Ac. 0-02 ½ cents with bounded as follows. **East:** Land of P.Siva Reddy, **West:** Rastha, **North:** House of Chakri, **South:** Vacant site of Ex1.
Market value of Rs. 2,00,000-00
వాయిదా తేదీ : 28-11-2025
స్థలము: కమలాపురం
వాది తరపున న్యాయవాది,
Sd/- **Sri B.Narayana Reddy**
B.Com, B.L.,
Advocate, KAMALAPURAM.

హోంగార్డు నిజాయతీ

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రయాణికుడు పోగొట్టుకున్న కంప్యూటర్‌ను బాధితుడికి అప్పగించి హోంగార్డు నిజాయతీ చాటుకున్నారు. పాకాల మండలం గానుగపెంట గ్రామానికి చెందిన ఉదయ్ శుక్రవారం వేకువజామున బెంగళూరు నుంచి పూలు తీసుకొస్తూ గాదంకి టోల్‌ప్లాజా వద్ద టీ తాగడానికి బస్సు దిగారు. టీ తాగాక కంప్యూటర్ మరచిపోయి పూలు తీసుకెళ్లాడు. రాత్రి బీట్ నిర్వహిస్తున్న హోంగార్డు గిరి కంప్యూటర్‌ని గుర్తించి స్థానిక పోలీసుస్టేషన్‌కి సమాచారం చేరవేశారు. శుక్రవారం ఉదయ్ చంద్రగిరి పోలీసుస్టేషన్‌ను కంప్యూటర్ విషయమై సంప్రదించారు. హోంగార్డు గిరి చేతుల మీదుగా ఉదయ్‌కు కంప్యూటర్‌ను సీఐ సురేష్‌కుమార్ అప్పగించారు.

వైఫల్యాలు స్వీకరించినప్పుడే విజయాలు కైవసం

రామచంద్రాపురం: వైఫల్యాలను స్వీకరించినప్పుడే విజయాలు కైవసం అవుతాయని తిరుపతి రామకృష్ణ ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద స్వామీజీ అన్నారు. శుక్రవారం వెంకటరామపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ, ఫార్మా డీ మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎస్సై భక్తవత్సలం, ప్రిన్సిపల్ నిరంజన్ బాబు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఫార్మసీ రంగానిదే

మాట్లాడుతున్న వరుణ్ సాయి

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: భవిష్యత్తు ఫార్మసీ రంగానిదేనని, ఉపాధి అవకాశాలకు కొరత ఉండదని చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల ట్రస్ట్ మెంబర్ వరుణ్ సాయి అన్నారు. కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మా, ఫార్మా.డి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జయశంకర్ రెడ్డి, డైరెక్టర్ భాస్కర్ పటేల్, వైస్ ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, అన్ని విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

పార్టీ బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలి

తిరుపతి (నగరం): పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శుక్రవారం చంద్రగిరి తెదేపా కార్యాలయంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సీఆర్ రాజన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు.

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యేలు నాని, మురళీమోహన్

అర్జీదారుల సమస్యలు పరిష్కరిస్తాం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ అన్నారు. శుక్రవారం నగరంలోని తన నివాసంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రజల నుంచి 83 వినతులు స్వీకరించారు.

మధుమేహ పరీక్ష శిబిరం విజయవంతం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి, వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీనివాస సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత మధుమేహ పరీక్ష శిబిరాన్ని స్థానిక వినాయక సాగర్ పార్క్‌లో విజయవంతంగా నిర్వహించారు. 250 మంది పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు పొందారు. అస్టర్ నారాయణాద్రి ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ లిఖిత రెడ్డి, సీవోవో డాక్టర్ శ్రీధర్ ముని, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: చిగురువాడ దిగువపల్లిలో మాలధారులు శుక్రవారం అయ్యప్ప పడిపూజ కనులపండువగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయం వద్ద 18 మెట్లతో అయ్యప్పకు అంబళం కట్టి, నేతి దీపాలు, కర్పూరం వెలిగించారు.

శాంతి కరవు.. భద్రత బరువు

పాకాల పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది లేక కష్టాలు

పాకాల, న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గంలో కీలక ప్రాంతం పాకాల మండలం. ఇరువైపులా రెండు జాతీయ రహదారులున్నాయి. ప్రమాదాల నియంత్రణ కత్తిమీద సామే. భారీ ప్రమాదాలకూ కొదవ లేదు. మండల కేంద్రం పాకాలతో పాటు దామలచెరువు, నేంద్రగుంట, మొగరాల వంటి ప్రధాన కూడళ్లున్నాయి. ఇటీవల దామలచెరువులో పట్టపగలే హత్య జరిగినా ఇంతవరకు తేలలేదు. అంతకు ముందే ఓ ఇంట్లో ముగ్గురు సజీవ దహనమైన కేసు అనుమానాస్పదంగానే పెండింగ్‌లో ఉంది. ఇటీవలే గాదంకి టోల్ ప్లాజా సమీపంలోని అడవిలో తమిళనాడుకు చెందిన నలుగురి మృతదేహాలు బయటపడిన కేసు మిస్టరీగానే ఉంది. మండలంలో చోరీలకు లెక్కలేదు. వీటికి తోడు నిత్యం వచ్చే కేసులు, రాజకీయ ఒత్తిళ్లు పోలీసులపై అదనపు ఒత్తిడి పెంచుతున్నాయి. ఇన్ని సమస్యలు పేరుకుపోతుండగా పోలీసు శాఖ చురుగ్గా వ్యవహరించలేదనే ఆరోపణలు నానాటికీ అధికమవుతున్నాయి. ఇందుకు సిబ్బంది కొరతే ప్రధాన కారణమనే ప్రచారం బలంగా వినిపిస్తున్నా ఖాళీలను భర్తీ చేయడంలో మాత్రం తీవ్ర జాప్యం కొనసాగుతోంది. ఫలితంగా శాంతి భద్రతలపై ప్రజల్లో నానాటికీ అసంతృప్తి పెరుగుతోంది.

ఉండాల్సిన సిబ్బంది	విధుల్లో ఉన్నవారు	బయట విధుల్లోని వారు	ఖాళీలు
సీఐ 1	1	0	0
ఎస్సైలు 2	1(శిక్షణ ఎస్సై)	0	2
ఏఎస్సైలు 4	2	2	0
హెడ్‌కానిస్టేబుళ్లు 6	3	3	0
కానిస్టేబుళ్లు 27	8	4	15

గ్రేటర్‌కు వ్యతిరేకంగా తీర్మానం

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రేటర్ తిరుపతిలో గాంధీపురం పంచాయతీని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ పంచాయతీలో శుక్రవారం తీర్మానించారు. ఇటీవల కమిషనర్ గ్రేటర్ తిరుపతిలో పంచాయతీల విలీనానికి సంబంధించి అభిప్రాయాలు తెలియజేయాలని నోటీసులు జారీచేశారు. గాంధీపురం పంచాయతీ సర్పంచి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, వార్డు సభ్యులు పంచాయతీ విలీనాన్ని వ్యతిరేకించారు.

ఇరువర్గాల ఘర్షణపై కేసు

చంద్రగిరి: ప్రేమ పెళ్లి విషయమై చంద్రగిరి కొత్తపేట జమండ్లవీధిలో శుక్రవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. చంద్రగిరికి చెందిన జయప్రకాష్(24), తిరుపతికి చెందిన చందన(21) నెల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని చందన అన్నయ్య హేమసాయి తిరుపతి నుంచి మరో నలుగురిని వెంటపెట్టుకుని వచ్చి జమండ్ల వీధిలో ఉన్న జయప్రకాష్‌పై బీరు సీసాతో దాడికి పాల్పడ్డారు. జయప్రకాష్ స్నేహితుడు భరత్ దాడిని అడ్డుకున్నాడు. ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు.

కారు ఢీకొని చోదకుడికి గాయాలు

తిరుమల: తిరుపతి మాధవనగర్‌కు చెందిన వంశీకృష్ణ శుక్రవారం ద్విచక్రవాహనంపై గోగర్భం సమీపంలోని రింగ్ రోడ్డులో వెళ్తుండగా కార్ ఢీకొంది. కాలికి తీవ్ర గాయం కావడంతో స్థానికులు అంబులెన్స్‌లో తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు.

పింఛనర్ల సంఘం అధ్యక్షుడి మృతికి నివాళి

పాకాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాకాల శాఖ అధ్యక్షుడు పీఆర్ మునుస్వామి(79) శుక్రవారం పాకాలలో మృతి చెందారు. ఆయన మృతదేహానికి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.జయరాంనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆంజినేయులు, ప్రతినిధులు కుప్పుస్వామినాయుడు, రామ్మూర్తి, లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్‌పర్సన్ జి.రామయ్య, అధ్యక్షుడు తులసీరామన్ నివాళులర్పించారు.

దహనక్రియలు
మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మా ఇంటి దైవం మా నాన్న
శ్రీ టి.కె.పార్థసారధి గారు
14-11-2025వ తేది వైకుంఠప్రాప్తి చెందినారు. తదుపరి వీరి
దహనక్రియలు
15-11-2025వ తేది శనివారం మధ్యాహ్నం 1 గం॥కు
తిరుపతి, కరకంబాడి రోడ్డులోని గోవిందధామం నందు
జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో..
కుమారుడు: టి.కె.గోపినాథ్
మరియు కుటుంబ సభ్యులు

శ్రీ టి.కె.పార్థసారధి గారు
Rtd. Driver, T.T.D
తిరుపతి
D.No.20-3-18/16 శివజ్యోతి నగర్, ముత్తుమారి అమ్మ గుడివీధి,
LandMark అలిపిరి పోలీస్ స్టేషన్, తిరుపతి. Phone: 8790347111, 9985553462

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

విజ్ఞానం వికసించేలా ప్రదర్శన

ఏర్పేడు: తిరుపతి ఐసర్, ఐఐటీ, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ సంయుక్త ఆధ్వర్యంలో ఐసర్‌లో ప్రారంభమైన బెంగళూరు అకాడమీ ఆఫ్ సైన్సెస్ 91వ వార్షికోత్సవంలో ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ రకాల పరిశోధనల గురించి తెలియజేసే పుస్తకాలను ప్రదర్శనగా ఉంచారు. అదేవిధంగా ఎన్ఏఆర్ఎల్ పనితీరు, ప్రయోగాల విధానం, శాటిలైట్స్ అనుసంధానం, ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి శాస్త్రవేత్తలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు, ఆచార్యులు కొత్త విషయాలను తెలుసుకున్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

తొట్టంబేడు : తిరుపతి వేదికగా డిసెంబర్ 12, 13, 14 తేదీలలో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గురవయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులు, కరపత్రాలు ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: ఆదవికండ్రిగలో వీధి దీపాలు రాత్రివేళల్లో వెలగక పోవడంతో అంధకారం నెలకొంది. దెబ్బతిన్న వీధి దీపాల స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేయాలి. **- కుమార్, ఆదవికండ్రిగ**

సమాధానం: వారం రోజుల్లో వీధి దీపాలను పునరుద్ధరిస్తాం. **- కృష్ణయ్యశెట్టి, సర్పంచి, ఎస్ఎస్‌పురం**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: ఎస్ఎస్ కండ్రిగలో కాలువల నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో వ్యర్థాలు పేరుకు పోయాయి. నివాసాలవద్ద మురుగు నిలిచి రోగాలు ప్రబలు తున్నాయి. **- రమేష్, స్థానికుడు**

సమాధానం: కాలువలను శుభ్రం చేసి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- మురళి, సర్పంచి**

పారిశుద్ధ్యం పునరుద్ధరణ

నాగలాపురం : నాగలాపురంలోని పీహెచ్‌సీ సమీపంలో రహదారి వెంబడి పారిశుద్ధ్యాన్ని పంచాయతీ సిబ్బంది పునరుద్ధరించారు. ఇక్కడ దుర్వాసతో స్థానికుల ఇబ్బందులపై ఈనెల 14వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించి చిన్నదుర్గసుధ స్పందించి చెత్త చెదారాలు, వ్యర్థాలను ట్రాక్టర్లతో డంపింగ్‌యార్డుకు తరలించారు.

బడి వద్ద వ్యర్థాల తొలగింపు

శ్రీకాళహస్తి: పట్టణంలోని మిట్టకండ్రిగ పంచాయతీలో పురపాలక సంఘ పాఠశాల వద్ద వ్యర్థాలను తొలగించారు. చుట్టు పక్కల దుకాణ దారులు వ్యర్థాలను పడేయడంతో పరిసరాలు అధ్వానంగా ఉండటంపై 'మేమున్నాం మీకు తోడుగా'తో అధికారుల దృష్టికి తీసుకు రావడంతో పురపాలక సంఘ కమిషనర్ భవానీ ప్రసాద్ సూచనల మేరకు ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ దాము నేతృత్వంలో కార్మికులు వ్యర్థాలను తొలగించారు.

సౌత్‌జోన్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

శ్రీకాళహస్తి: జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో భాగంగా సౌత్‌జోన్ క్రీడా విభాగానికి శ్రీకాళహస్తికి చెందిన సుధాకర్, సరితల కుమార్తె చెన్నూరు షవినిత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శుక్రవారం అభినందించారు. క్రీడల్లో శ్రీకాళహస్తికి ఖ్యాతిని తీసుకురావాలని ఆశీర్వదించారు.

చెన్నూరు షవినితను అభినందిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

వరద ప్రవాహం.. రైతన్నకు గుండెకోత

పాతపాళెం వద్ద కోతకు గురైన సాగుభూమి

కళత్తూరు వద్ద ఇసుక మేట వేసిన సాగుభూమి

రెండు వేల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయల చెరువు కట్టకు గండి పడటంతో అకాల వరద ప్రవాహానికి అన్నదాత కన్నీట ఇసుక మేట పడినట్లయ్యింది. వరదనీటి బీభత్సానికి రెండు వేల ఎకరాలు ఇసుకమేట, బండరాళ్లతో దర్శనమిస్తున్నాయి. సాగుచేసే పంట పొలాలు సుమారు రెండు మీటర్ల ఎత్తు వరకు ఇసుక మేటలతో పాటు బండరాళ్లతో నింపడంతో ఈఏడాది సాగు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఐదు గ్రామాలైన పాతపాళెం, పాపానాయుడుపేట ఎస్సీ, అరుంధతీవాడ, కళత్తూరు, కళత్తూరు ఎస్సీ, ఎస్ఎల్‌పురం ప్రజలు బుక్కెడు బువ్వకోసం వలస జీవనం తప్పేలా లేదు.

ఎటుచూసినా ఇసుకమేటలే

రాయలచెరువు నుంచి సుమారు 7 కిలోమీటర్ల వరకు పంట పొలాలు ఎటు చూసినా ఇసుక మేటలే దర్శనమిస్తున్నాయి. రాయలచెరువు సుమారు 80 ఎంసీఎఫ్‌టీల సామర్థ్యం కలిగి ఉండటం ఒక్కసారిగా కట్టకు గండిపడటం వంటి సంఘటనలు రెండు గంటల వ్యవధిలోనే జరిగిపోయాయి. దీంతో చెరువులోని సాగునీరంతా ఒక్కసారిగా దిగువకు వెళ్లడంతో ఈభారీ ప్రమాదం సంభవించింది. దీంతో చెరువుకు సమీపంలోని పంట పొలాలు భారీగా కోతకు గురికాగా, దూరంలోని పంట పొలాలన్నీ ఇసుక మేటలతో నిండిపోయాయి.

భారీగా నష్టం

ఈ చెరువు పైన ఏటా వెయ్యి ఎకరాల్లో రెండు కార్లు పంటలు, మరో వెయ్యి ఎకరాల్లో ఒక కారు పంటలను సాగు చేసుకునే అన్నదాతకు ఈసారి సాగు ప్రశ్నార్థకంగానే మారింది. అయితే అధికారికంగా 1400 ఎకరాలు అయినప్పటికీ దిగువ ప్రాంతంలోని రైతులు భారీ స్థాయిలో నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ప్రమాదం జరిగిన తరువాత సంబంధిత అధికారులు ప్రాథమిక అంచనాగా రెండు వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని తెలిపినా మరో వెయ్యి ఎకరాలు వరద నష్టం పెరగవచ్చని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

మా భూమి ఎక్కడ ఉందో

నాకున్న ఏడు గుంటల పొలం చెరువుకు దిగువన ఉండటంతో వరదలకు కొట్టుకు పోయింది. ఇప్పుడు నా పొలం ఎక్కడ ఉందో ఆనవాళ్లు లేకుండా పోయింది. వరి, వేరు సెనగ పంటలను పండించుకునే వాడిని. ఈ సారి సాగు చేస్తామో లేదో తెలియని స్థితిలో ఉన్నాం.

- ధనంజయులు, బాధిత రైతు, పాతపాళెం

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

వక్తృత్వ పోటీలతో వెలుగులోకి ప్రతిభ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు తమలో ఉన్న వాగ్ధాటిని మరింతగా పెంచుకునేందుకు వక్తృత్వ పోటీలు ఉపకరిస్తాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలికల కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని కళాశాల ఆవరణలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశానికి సంబంధించి వక్తృత్వ పోటీలు జరిగాయి. కళాశాలకు చెందిన మీనాక్షి బాయి, హేమలత, నాగరాజేలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయకుమార్, విజయలక్ష్మి, భానుమతి, మల్లీశ్వరి, వేణునాయుడు, ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

కేసును నీరుగార్చేందుకు వైకాపా నేతల కుట్ర

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పరకామణిలో నగదు చోరీ కేసును తప్పుదోవ పట్టించేందుకు వైకాపా నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి అన్నారు. నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణకు హాజరుకావాల్సిన అప్పటి తితిదే ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ రైలు పట్టాలపై అనుమానాస్పదంగా మృతి చెందడం సర్వత్రా అనుమానాలకు దారితీస్తోందన్నారు. కేసును నీరుగార్చేందుకు వైకాపా చేస్తున్న కుట్రపూరిత రాజకీయాల్లో భాగమేనని తెలిపారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, తప్పు చేసిన వాళ్ల తప్పక శిక్ష అనుభవించక తప్పదన్నారు.

అందుబాటులో పీజీ కోర్సులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ద్వారా పలు పీజీ కోర్సులు అందుబాటులోకి వచ్చినట్లు ప్రొఫెసర్ విజయ్ తెలిపారు. కళాశాలలో కోర్సులపై కరపత్రాలు విడుదల చేశారు. బయాలజీ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలను వివరించారు. 15 మంది మెరిట్ విద్యార్థులకు నెలకు రూ.10 వేలు చొప్పున రెండేళ్ల పాటు అందిస్తారని చెప్పారు. ప్రిన్సిపల్ హనుమంతురావు, వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, ప్రొఫెసర్లు హనుమారెడ్డి, వెంకట్రాయులు పాల్గొన్నారు.

శ్రీపరశురామేశ్వరస్వామి సేవలో పుదుచ్చేరి పీఠాధిపతులు

ఏర్పేడు : గుడిమల్లంలోని శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాన్ని పుదుచ్చేరి పీఠాధిపతులు గణేష్‌స్వామి, తంగ గోవిందన్‌స్వామి దర్శించుకున్నారు. ఈవో రామచంద్రారెడ్డి స్వాగతం పలికి శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామి దర్శన ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు ఉపకరణాల వితరణ.. నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని కీలగరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక టాసా ఫుడ్స్ పరిశ్రమ యాజమాన్యం శుక్రవారం ఉపకరణాలను అందజేసింది. మూడు లక్షల రూపాయలతో అంగన్‌వాడీ, పాఠశాల గోడలకు ఆకట్టుకునే పెయింటింగ్స్, ప్రహరీ నిర్మాణం చేపట్టి ఉపకరణాలు వితరణగా అందజేశారు. విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఎంఈవో జనార్దన్ రాజు, సింగిల్ విండో ఛైర్మన్ షణ్ముగం, సీడీపీవో సౌభాగ్య, సూపర్‌వైజర్ బేబీ, ఎస్ఎంసీ ఛైర్మన్ చెల్లా దొరై, టాసా ఫుడ్స్ ఎండీ ఆర్షద్, మేనేజర్ మురుగేషన్, ప్రధానోపాధ్యాయురాలు హేమావతి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతలకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న కొట్టే సాయిప్రసాద్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి స్థానికంగా ఉన్న భాజపా జిల్లా పూర్వ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, కల్యాణి దంపతులు రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు నగదు చెక్కును ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ప్రొటోకాల్ ఏఈవో మోహన్‌లకు అందజేశారు. వీరికి ఆలయం తరపున ధ్రువపత్రంతో పాటు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా బాలల దినోత్సవం

న్యూస్‌టుడే బృందం: శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏర్పేడులో నవంబర్ 14 నమూనాలో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. నాగలాపురంలో ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య విద్యార్థులకు బహుమతులను అందించారు. అంబూరులో సింగిల్‌విండో ఛైర్మన్ ఆణిముత్యం నందకిషోర్‌రెడ్డి పిల్లలకు విద్యాసామగ్రిని వితరణగా పంపిణీ చేశారు.

ఏర్పేడు: నవంబర్-14 నమూనాలో విద్యార్థులు

నేటి బాలలతో రేపటి పురోగతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: నేటి బాలలతో రేపటి దేశ పురోగతి ఆధారపడి ఉందని సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి అన్నారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాలల చట్టాలకు సంబంధించి పిల్లలకు అవగాహన కల్పించారు. న్యాయ పరమైన సమస్యలకు 15100 నంబర్‌కు డయల్ చేసి ఉచితంగా సలహాలు పొందవచ్చన్నారు. ఎంఈవో బాలయ్య, ప్రధానోపాధ్యాయిని సుచరిత, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి

దారి అంచున ప్రాణగండం

మండల కేంద్రంలో విజ్ఞాన నగర్‌కు వెళ్లే మార్గంలో తక్కువ ఎత్తులో రహదారి పక్కనే ట్రాన్స్‌ఫార్మరును ఏర్పాటు చేయడంతో ప్రమాదం పొంచి ఉంది. ఈ మార్గం నుంచి గ్యాస్ సిలిండర్లకు వెళ్లే ప్రజలు, ఓ ప్రైవేటు విద్యాసంస్థకు వెళ్లే పిల్లలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కనీసం ట్రాన్స్‌ఫార్మరు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం**

ముళ్ల చెట్లతో బేజారు

స్థానిక మురుగన్ దేవాలయం తెలుగు గంగ కాలువ దారి పొడవునా ముళ్ల చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. దీంతో శిరణం బూదూరు, బాలకృష్ణాపురం, కాదిరివేడు గ్రామాల ప్రజలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లే రైతులు, శ్రీసిటీ కార్మికులు, అవస్థలు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

పుస్తక పఠనంతో సత్ఫలితాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పుస్తకాలు చదవడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎంఈవో బాలయ్య అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి శాఖ-1 గ్రంథాలయం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంఈవో ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయాల ద్వారా ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, గ్రంథాలయాధికారిణి లావణ్య, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. నాగలాపురం: స్థానిక కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారి హరిప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. సర్పంచి చిన్నదురైసుధ, నేతలు పాల్గొన్నారు. నారాయణవనం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రజలకు జ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని పెంచుతుందని ఎంఈవో జనార్దన్‌రాజు అన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.

ర్యాలీలో పాల్గొన్న ఎంఈవో, అధికారులు

నిర్లక్ష్యం పారుతోంది.. గరళం తేలుతోంది

తొట్టంబేడు, న్యూస్‌టుడే: బోనుపల్లి ఎస్సీ కాలనీలో కలుషిత నీటి సరఫరాతో జనం బెంబేలెత్తిపోతున్నారు. కాలనీలోని ఓవర్ హెడ్ ట్యాంకులో మృతి చెందిన వానర కళేబరాన్ని శుక్రవారం స్థానిక యువకులు గుర్తించి పంచాయతీ కార్యదర్శికి సమాచారమివ్వడంతో బయటకు తీసి ట్యాంకును శుభ్రం చేశారు. అయితే గత వారం రోజులుగా ట్యాంకుకు నీటిని సరఫరా చేసే మోటారు పనిచేయక పోవడంతో అందులోని నీరు గ్రామస్థులకు సరఫరా కాలేదని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు వానరం ఎప్పుడు మృతి చెందింది? ఇన్నాళ్లు కలుషిత జలాన్నే వినియోగించామనే ప్రశ్న స్థానికుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.

సిద్ధారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

సభ్యుల ప్రశ్నలకు నీళ్లు నమిలిన అధికారులు

రేణిగుంట: సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానాలు చెప్పలేక దాటవేశారు. శుక్రవారం రేణిగుంట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చెరువుల్లో మట్టి తవ్వకాలపై సభ్యులు ఇరిగేషన్ శాఖ ఏఈ హరిని ప్రశ్నించారు. కొత్రమంగళం చెరువులో సుమారు రూ.మూడు కోట్లు విలువచేసే మట్టిని తవ్వేసి అమ్ముకున్నారని, ఫిర్యాదులు చేసినా ఇరిగేషన్ శాఖ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. పలు చెరువుల్లోనూ మట్టి తవ్వకాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని ప్రశించినా ఏఈ హరి సమాధానం చెప్పలేక పోయారు. రేణిగుంటలోని అర్హులకు ఇచ్చిన ఇంటి పట్టాలకు వెంటనే స్థలాలు మంజూరు చేయాలని డిప్యూటీ తహసీల్దార్ దిలీప్‌ను కోరారు. స్వర్ణముఖి నదీతీరంలో ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా మైనింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈ సిద్ధారెడ్డి ఏపనులు చెప్పినా పట్టించుకోవడంలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి కలుగజేసుకొని కనీసం సభ్యులను గౌరవించేది నేర్చుకోవాలన్నారు. 'మీ నాయన ఏమైనా చూస్తున్నావా' అని ప్రశ్నించాడు. సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డిని స్టేజీపైకి అనుమతించడంపై వివాదాస్పదమైంది. సమావేశంలో ఎంపీడీవో రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ తీరుపై ఆందోళన

సత్యవేడు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తీరుపై భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్ష ఫీజులు చెల్లించడానికి చివరిరోజు కావడంతో విద్యార్థులు వెళ్లినా ప్రిన్సిపల్ అనుమతించలేదని వాపోయారు. ఈ విషయమై ప్రిన్సిపల్ సుజాతను వివరణ కోరగా 50 శాతం హాజరు ఉన్న విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించడానికి అవకాశం కల్పించామని, అసలు కళాశాలకు రాకుండా విద్యార్థులు చాలా మంది ఉన్నారని, వారికి అటెండెన్స్ లేకపోవడంతో పరీక్ష ఫీజులు చెల్లిండానికి నిరాకరించామన్నారు. సీపీఎం నాయకులు రమేష్, అరుణాచలం, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సై రామస్వామి చెప్పడంతో ఆందోళన విరమించారు.

బిహార్ ప్రజల తీర్పు చరిత్రాత్మకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రతిపక్ష పార్టీలు చేసిన కుట్రలను లెక్కచేయకుండా అత్యధిక మెజార్టీతో బిహార్‌లో ఎన్డీఏ కూటమి విజయకేతనం ఎగురవేయడం ఆనందదాయకమని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ అన్నారు. బిహార్ రాష్ట్రంలో విజయఢంకా మోగించడంపై శుక్రవారం అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పట్టణ వీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప నేతృత్వంలోనూ సంబరాలు నిర్వహించారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉమతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న భాజపా నేతలు

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి సామాన్యుల నుంచి విశేషస్పందన లభించింది. కూటమి ప్రభుత్వం ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో స్థానిక ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగానే పార్టీ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి అధ్యక్షతన బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామియాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి 275 మంది తమ సమస్యలను విన్నవించుకున్నారు. యువత నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మీపతిరాజు, సురేష్‌చౌదరి, సురేష్‌నాయుడు, దొరబాబునాయుడు, మధుయాదవ్, భాజపా అధ్యక్షుడు బాబుయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కూరపాటి శంకర్‌రెడ్డి, మునస్వామియాదవ్

సరకుల నాణ్యత పరిశీలన

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి గుత్తేదారులు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల నాణ్యతను ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుడు వాకిచర్ల గుర్రప్పశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్టోర్స్ విభాగంలో బియ్యంతో పాటు పప్పుదినుసులు, ఇతర సరకుల నాణ్యత క్రమాలను పరిశీలించారు. నాణ్యతకు సంబంధించి రాజీ పడవద్దంటూ అక్కడి అధికారులకు సూచనలు చేశారు. సరఫరా చేస్తున్న సరకులు బాగున్నాయని, కొన్నింటికి సంబంధించి తీసుకురావాల్సిన మార్పులపై అక్కడి అధికారులకు సూచనలు చేసినట్లు వివరించారు.

మైనార్టీల సంక్షేమమే లక్ష్యం.. శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీరాలీ అన్నారు. పట్టణంలో శుక్రవారం ముస్లిం నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఇమామ్, మౌజన్‌లకు గౌరవవేతనంగా ప్రభుత్వం రూ.90 కోట్లు కేటాయించడం శుభపరిణామమని, ఇందుకు స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ఉపకరణాలు అందిస్తున్న డీఈవో కేవీఎన్ కుమార్

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు వరదబాధిత గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా, గ్లోబల్‌రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు, అభ్యసనా సామగ్రిని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్‌కుమార్ పంపిణీ చేశారు. 400 మంది విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు దుస్తులు అందజేయగా, గ్లోబల్‌రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పళ్లేలు, గ్లాసులు, అభ్యసన వస్తువులను రూ.రెండు లక్షల వ్యయంతో అందజేశారు. డీఈవో మాట్లాడుతూ పాఠశాలల్లో రికార్డులు వరదల్లో గల్లంతు అవడంపై తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా అడిషినల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఏఎంవో శివశంకరయ్య, జీసీడీవో పుష్ప, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు సురేష్‌లు పాల్గొన్నారు.

హాయిగా విహరించి.. ఆసక్తిని పెంచి

తిరుపతి ఐఐటీ ముఖచిత్రం

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: ఐఐటీలో విద్యనభ్యసించేందుకు ప్రతి విద్యార్థి పరితపిస్తాడు. ఆశయ సాధనకు నిత్యం శ్రమిస్తున్నప్పటికీ సరైన మార్గదర్శకాలు లేక పోవడంతో కొందరు విద్యార్థులకు ఐఐటీ విద్య కలగానే మారుతోంది. దీన్ని అధిగమించేందుకు తిరుపతి ఐఐటీ శ్రీకారం చుట్టింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏటా స్కూల్‌డే కార్యక్రమం నిర్వహిస్తూ ఐఐటీ విద్యా విధానంపై అవగాహన కల్పిస్తోంది. వివిధ రకాల పోటీలను నిర్వహిస్తూ సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించేలా చర్యలు చేపట్టడం గమనార్హం.

అర్హులు వీరే

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ హ్యాక్ పేరుతో ఐఐటీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వేదికగా నిర్వహించే వివిధ రకాల క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఓపెన్‌స్కూల్ డేలో అవకాశం కల్పిస్తారు. దీంతో సుమారు 200మందికి పైగా విద్యార్థులు ఐఐటీ సందర్శనకు ప్రతి ఏటా అర్హత సాధిస్తారు. వీరికి అవసరమైన ఏర్పాట్లను ఐఐటీనే కల్పిస్తుండటం విశేషం.

నేడు ఐఐటీ స్కూల్‌డే

పరిశోధనల్లో మెలకువలు

ఓపెన్ స్కూల్‌డేలో పాల్గొనే విద్యార్థులకు డైరెక్టర్, ఆచార్యులతో పరిచయ వేదిక నిర్వహించడమే కాకుండా చదువుల్లో రాణించేందుకు అవసరమైన మెలకువలు గురించి వివరిస్తారు. సైన్స్ హ్యాక్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం, కార్యశాలలు పరిశీలన సాంకేతిక పరిశోధనలపై అవగాహన కల్పిస్తారు. అనంతరం నైపుణ్యాలు పెంపొందించే విధానంపై క్విజ్ పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేస్తారు.

పాఠశాల దశ నుంచే అవగాహన

ఐఐటీలోని తరగతి గదులు, వసతి గృహాలు, విద్యా విధానం, ఉపాధి అవకాశాలతో పాటు ప్రాంగణమంతా విహరించేలా అవకాశం కల్పిస్తారు. దీంతో పాఠశాల దశ నుంచే ఐఐటీపై అవగాహన ఏర్పడటమే కాకుండా మరింత ఆసక్తితో జేఈఈ పరీక్షల్లో సులభతరంగా సత్తాచాటేలా ఆసక్తిని పెంపొందించేందుకు తోడ్పడుతుంది.

పాఠశాలల్లోనూ ప్రత్యేక తరగతులు

ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమీప ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. చదువుల్లో రాణించేందుకు తీసుకోవాల్సిన మెలకువలపై అవగాహన కల్పిస్తుండటమే కాకుండా వివిధ రకాల ప్రయోగాల నమూనాలను వితరణగా అందజేస్తుండటం గమనార్హం.

15 కిలోల గంజాయి స్వాధీనం

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 15 కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి రవాణాపై అందిన సమాచారం మేరకు.. గురువారం బీఎన్‌కండ్రిగ ఏఎంసీ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేయగా 15కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని విచారించగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తిరుపతికి గంజాయి తీసుకువెళ్లేందుకు సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లోదిగి బీఎన్‌కండ్రిగకు ఆటోలో వచ్చినట్లు తేలిందన్నారు. తహసీల్దారు శ్రీదేవి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఎస్సై హరిప్రసాద్, ట్రైనీ ఎస్సై సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ తిమ్మయ్య

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ సంయుక్త

చట్టాలపై అవగాహన అవసరం

తడ, న్యూస్‌టుడే: విద్యార్థుల నుంచి పెద్దల వరకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూళ్లూరుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పి.సంయుక్త పేర్కొన్నారు. తడ కేజీబీవీలో సూళ్లూరుపేట లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పలు చట్టాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. న్యాయవాదులు కె.ధర్మప్రసాద్, పి.లక్ష్మయ్య, శ్రీనివాసులు, చక్రవర్తి, మధుకర్ పాల్గొన్నారు.

యూరియా కొరత రానివ్వం

జయంపు (బాలాయపల్లి), న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత లేకుండా చేస్తామని పీఏసీఎస్ ఛైర్మన్ ఎస్.భాస్కరరావు అన్నారు. జయంపులో శుక్రవారం 42 టన్నుల యూరియా పంపిణీ చేశారు. సొసైటీ పరిధిలోని 16 గ్రామాల్లో నిమ్మ, మామిడి, సపోటా తోటలు ఎక్కువగా ఉన్నందున వరితో పాటు ఉద్యాన పంటలకూ సరఫరా చేయాలని ఎమ్మెల్యే కె.రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంకటగిరి సహకార బ్యాంకు ఏఎం గురునాథం ఉన్నారు.

అయ్యప్ప నగరోత్సవం నేడు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కుమ్మరి గుంట అయ్యప్ప ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. రాత్రివేళ ఉత్సవమూర్తిని ఊరేగిస్తామన్నారు. ఆదివారం స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం చేపడతామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన జలాలతో అభిషేకం చేయనున్నట్లు చెప్పారు.

నాయుడుపేటలో.. మురుగు మడుగు

పురపాలిక: నాయుడుపేట
వార్డులు: 25
జనాభా: 65వేలు
మురుగు కాల్వలు: 35 కిలోమీటర్లు
పారిశుద్ధ్య సిబ్బంది: 200 మంది
విలీన గ్రామాలు: జువ్వలపాలెం,విన్నమాల, మర్లపల్లి కొంతభాగం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పట్టణంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగక సమస్యలు తాండవిస్తున్నాయి. బ్లీచింగ్ వేసేందుకే రూ.లక్షలు కేటాయిస్తూ సమావేశాల్లో తీర్మానాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు.

తుమ్మూరులో కొన్ని నెలలుగా దుస్థితి

నామమాత్రపు పనులే..

మూడు నెలలకు ఒకసారి జరిగే పుర సమావేశాల్లో సామగ్రి, వాహనాల మరమ్మతులు, ఇంధనం పేరుతో రూ.లక్షల్లో బిల్లులు పెడుతున్నారు. క్షేత్రస్థాయిలో పనులు చేపట్టడం లేదు. ప్రముఖుల పర్యటనలు, పర్వదినాల్లో బ్లీచింగ్ చల్లుతున్నారు. ప్రధాన కూడళ్లలోనూ పరిశుభ్రత అంతంతమాత్రమే.

ఈ ప్రాంతాల్లో ఇబ్బందులు

❖ తుమ్మూరు ఆంజనేయస్వామి విగ్రహం చుట్టూ మురుగు కొన్ని నెలలుగా నిలిచిపోయింది. ఇక్కడ కాలువలు సక్రమంగా లేవు. ❖ ఉపఖజానా పాత కార్యాలయం ఎదుట సిమెంటు రోడ్డుపై రెండేళ్లకు పైగా నీరు నిల్వ చేరింది. ❖ బీఎంఆర్ నగర్, శ్రీరామ్ నగర్, పిచ్చిరెడ్డితోపు, మునిరత్నంనగర్, అగ్రహారపేట, బీడీ కాలనీ, భూపయ్య కాలనీ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.2 కోట్లతో ప్రతిపాదించామని పుర కమిషనర్ ఎస్.కె.ఫజులుల్లా తెలిపారు.

సూక్ష్మ పరిశ్రమలు.. ✦ రూ.5.50 కోట్లతో పనులు
ఉపాధికి అడుగులు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు తరలివస్తున్నాయి. పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడులో ఏపీఐఐసీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి చేయనుంది. ఇక్కడ మెట్ట భూములు కావడంతో పంటల సాగు తక్కువ. ఎంఎస్ఎంఈ ఏర్పాటుతో పరిశ్రమలు రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నైపుణ్య శిక్షణ ఇస్తోంది.

శిరసనంబేడు వద్ద పార్కు పనులు

గ్రామాల పరిధి: శిరసనంబేడు, చావాలి, కానూరు, మూలరాజుపాళెం, చెన్నప్పనాయుడుపేట, బంగారంపేట

ఉపాధి లక్ష్యం: ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా స్థానికంగా 5 వేల మందికి ఉపాధి కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం నిర్దేశించారు.

ఏర్పాటు ఇక్కడ.. 71వ నంబరు జాతీయ రహదారి, నాయుడుపేట, శ్రీకాళహస్తి పట్టణ ప్రాంతాలకు సమీపాన. శిరసనంబేడు- చెంబేడు రోడ్డులో రెండు విడతల్లో అభివృద్ధి.

రెండు విడతల్లో భూమి కేటాయింపు..

ఇప్పటి వరకు రెండు విడతల్లో వరుసగా 22.43, 35.91 ఎకరాల చొప్పున అందజేశారు. రూ.5.5 కోట్లతో తొలుత స్థలాలను చదును చేసి మౌలిక వసతులు కల్పించనున్నారు. ప్రధాన అంతర్గత రోడ్లు, నీరు, విద్యుత్తు వంటి వసతులు ఏర్పాటు చేస్తారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్లాట్లు కేటాయిస్తారు.

కేటాయించిన భూమి.. (ఎకరాల్లో..) ✦ రహదారులు: 10.51 ✦ వాగు: 1.37 ✦ రిజర్వు స్థలం: 6.24 ✦ పార్కింగ్: 2.90 ✦ సామాజిక అవసరాలు: 2.45 ✦ పార్కులు: 40.83 ✦ బఫర్ జోన్: 2.45 ✦ ప్లాట్లు: 151 ✦ ఇతరాలు: 0.58

సమస్యల పరిష్కారానికి కృషి

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు వినతులు అందజేశారు. రెవెన్యూ శాఖలో సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సక్రమంగా పని చేయాలన్నారు. డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, తెదేపా నేతలు భాస్కర్‌రెడ్డి, చెంచురామయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో వివరాలు తారుమారు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ, చిత్రంలో నాయకులు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: రీసర్వేలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎన్.విజయశ్రీ అధికారులను ఆదేశించారు. పెళ్లకూరులో ప్రజాదర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. రీసర్వేతో వివరాలు తారుమారయ్యాయని, ఇష్టానుసారంగా దస్త్రాలు తయారు చేయడంతో పథకాలకు దూరమైనట్లు రైతులు వాపోయారు. రెవెన్యూ అధికారులు రైతులను కలిసి తప్పులు సరిచేయాలన్నారు. వీఆర్వోలు, కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ప్రవీణ్, కూటమి నాయకులు రమేష్‌నాయుడు, కృష్ణయ్య, నరేంద్రరెడ్డి, సర్పంచి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాజపాతో అభివృద్ధి సాధ్యం

పార్టీ కార్యాలయం వద్ద సంబరాల్లో పాల్గొన్న నాయకులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీతో దేశంలో అభివృద్ధి సాధ్యమని పార్టీ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో విజయం సాధించడంతో శుక్రవారం పార్టీ మండల కార్యాలయం వద్ద నాయకులు సంబరాలు చేసుకున్నారు. 75 ఏళ్లలో సాధించలేని అభివృద్ధిని కేవలం పదేళ్లలో ప్రధాని మోదీ చేసి చూపించారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి అన్ని రాష్ట్రాల్లో ప్రజలు భాజపాకే పట్టం కడుతున్నారన్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. నాయకులు కృష్ణమూర్తి, తిరుపాల్‌రెడ్డి, మల్లికార్జున్, మాధవ్, వెంకటేశ్వర్లు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో పీజీ కోర్సులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ద్వారా పలు పీజీ కోర్సులు అందుబాటులోకి వచ్చినట్లు ప్రొఫెసర్ విజయ్ తెలిపారు. కళాశాలలో కోర్సులపై కరపత్రాలు విడుదల చేశారు. బయాలజీ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలను వివరించారు. 15 మంది మెరిట్ విద్యార్థులకు నెలకు రూ.10 వేలు చొప్పున రెండేళ్లపాటు అందిస్తారని చెప్పారు. ప్రిన్సిపల్ హనుమంతురావు, వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, ప్రొఫెసర్లు హనుమారెడ్డి, వెంకట్రాయులు పాల్గొన్నారు.

ఉపన్యసించి.. విజయం సాధించి

గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా (డీఆర్‌డబ్ల్యూ) జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బి.వర్షిణి, వి.వేదవతి, పి.చాందిని నిలిచారు. వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ బి.సురేష్, అధ్యాపకులు జ్యోతి, షాహిలాబాను, శోభ, నవీన అందజేశారు. – న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

సూళ్లూరుపేట, తడ, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణ పరిధిలో మన్నెముత్తూరు విద్యుత్తు ఉపకేంద్రంలో శనివారం నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేఆర్పీ కాలనీ, బాపూజీ కాలనీ, గురుకుల పాఠశాల, డేగలపాలెం, కాసరెడ్డిపాలెం, చెరువు కండ్రిగ, కేసీఎన్ గుంట, దావడిగుంట ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని ఏఈ మురళి తెలిపారు. ✦ తడ ఉపకేంద్రం పరిధిలోని తడ, తడకండ్రిగ పంచాయతీల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డిస్కం ఏఈ మురళి తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

వెంకటగిరిలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


చిల్లకూరులో ఉపాధ్యాయులతో బహుమతులు అందుకున్న విద్యార్థులు

వెంకటగిరి, నాయుడుపేట, పెళ్లకూరు, డక్కిలి, న్యూస్‌టుడే: వెంకటగిరి బీసీ కాలనీ జడ్పీ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో కొండయ్య, హెచ్ఎం వాణి పాల్గొన్నారు. ❖ నాయుడుపేట మండలంలోని భీమవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచి అమృతసరళ, జేజే పాల్ ట్రస్ట్ అధ్యక్షురాలు ఎ.ప్రమీలమ్మ నోటు పుస్తకాలు అందజేశారు. ❖ పెళ్లకూరు మండలం రోసనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. పెళ్లకూరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ, నాయకులు పాల్గొన్నారు. ❖ డక్కిలి అంబేడ్కర్ గురుకులంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తహసీల్దారు ఎం.శ్రీనివాసులు, ఐసీడీఎస్ పీవో షంషాద్‌బేగం, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, జగదీష్, ప్రిన్సిపల్ స్వర్ణలత పాల్గొన్నారు. ❖ నాయుడుపేట పట్టణం, చిల్లకూరు: నాయుడుపేట భవిత కేంద్రంలో రోటరీ క్లబ్ సభ్యుడు రామ్మోహన్, అమ్మా ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి బాలలకు విద్యా సామగ్రి అందజేశారు. హెచ్ఎం చలంబాబు ఉన్నారు. ❖ చిల్లకూరు అంబేడ్కర్ గురుకులంలో క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గతేడాది పది, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన చరణ్‌తేజ, శ్రీనాథ్‌కు రూ.5 వేలు చొప్పున పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారథి.. నిర్మించాలి వారధి

గూడూరు గ్రామీణం, చిల్లకూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు చోట్ల పైవంతెనలు లేక రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. గూడూరులోని పోటుపాలెం, చిల్లకూరు మండలంలోని కోటఅడ్డరోడ్డు వద్ద వంతెనలు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

మండలం: గూడూరు
ప్రాంతం: పోటుపాలెం
రోజూ రాకపోకలు: 1000కి పైగా..
ప్రమాదాలు: 200లకు పైగా ఏటా

కోట అడ్డరోడ్డుపై ప్రమాదకరంగా వాహనాల రాకపోకలు

కోట అడ్డరోడ్డు వద్ద...

కోటఅడ్డరోడ్డులో చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని 150 గ్రామాలకు చెందిన వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. అడ్డరోడ్డు నుంచి జాతీయ రహదారికి రావాలంటే వీరు భారీ వాహనాలను తప్పించుకొని వెళ్లాలి. ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి.

పోటుపాలెం సమీపంలో..

గూడూరు పట్టణం సమీపంలోని పోటుపాలెం జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ జాతీయ రహదారిని దాటుకొని చిల్లకూరు మండలం, గూడూరు, తిరుపతి మార్గాలకు వెళ్లాల్సి ఉంటుంది. అలాంటి సమయాల్లో ప్రమాదాలకు గురై ప్రాణాలు పోయిన ఘటనలు ఇక్కడ నెలకొన్నాయి. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌కు బస్సుల్లో వెళ్లాలన్నా ఈ మార్గాన్ని దాటాలి.

ప్రతిపాదనలకే పరిమితం..

గతంలో అప్పటి ఎంపీ దివంగత బి.దుర్గాప్రసాదరావు ఈ రెండు ప్రాంతంలో పైవంతెనలు నిర్మించాలని కేంద్రానికి లేఖలు రాశారు. అనంతరం ప్రతిపాదనలు పంపించారు. కానీ కార్యరూపం దాల్చకపోవడంతో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ప్రమాదాలకు అడ్డుకట్ట పడలేదు. విషయం ఎన్‌హెచ్ఏఐ పీడీ ఎం.కె.చౌదరి వద్ద ప్రస్తావించగా.. కోటపాలెం వద్ద వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. కోట అడ్డరోడ్డు అంశం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని తెలియజేశారు.

మండలం: చిల్లకూరు
ప్రాంతం: కోట అడ్డరోడ్డు
రోజూ రాకపోకలు: 500కు పైగా వాహనాలు
ప్రమాదాలు: సుమారు 150 ఏటా

పెద్దరాజా ఆశయాలు కొనసాగిస్తాం

నివాళులర్పిస్తున్న యువరాజా

వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరి సంస్థానం పెద్దరాజా దివంగత మాజీ ఎమ్మెల్యే వీవీఆర్‌కే యాచేంద్ర ఆశయాలను కొనసాగిస్తామని యువరాజా సర్వజ్ఞ కుమార యాచేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 101వ జయంతి సందర్భంగా కైవల్యనది సమీపంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థానానికి వెయ్యేళ్ల చరిత్ర ఉందన్నారు. వెంకటగిరి బాగుకు కట్టుబడి ఉన్నామన్నారు. పెద్దరాజా స్ఫూర్తితో సేవలో ముందుకు సాగుతున్నామన్నారు. పలు ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటు బస్సుల చోదకులు మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు చేపడతామని డీఎస్పీ చెంచుబాబు హెచ్చరించారు. పట్టణంలోని జాతీయ రహదారి మలుపులో గురువారం అర్ధరాత్రి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, కార్లు తనిఖీలు చేశారు. తిరుపతి నుంచి విజయవాడ వెళ్తున్న బస్సు చోదకుడు మద్యం తాగడంతో పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మరో డ్రైవరును ఏర్పాటు చేసి ప్రయాణికులను విజయవాడ పంపించారు. మరో కారు డ్రైవరుపై కేసు నమోదు చేశారు. ✦ రూ.30 వేల జరిమానా.. వాకాడు: తూపిలిపాలెం బీచ్‌కు వెళ్లి మద్యం తాగి ద్విచక్రవాహనంపై వస్తున్న తిరుపతికి చెందిన ఈశ్వర్, దిల్లీవర్మ, చక్రధర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని చెప్పారు.

పంట నమోదుకు గ్రామ సభలు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో ఈపంట నమోదు పక్కాగా చేపట్టేందుకు శుక్రవారం నుంచి సోమవారం వరకు గ్రామాల్లో రైతులతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తారని ఏడీ ఎం.నాగార్జున్‌సాగర్ తెలిపారు. పెళ్లకూరులో అధికారులకు సూచనలు చేశారు. పంట వివరాలు, నమోదు గురించి రైతులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఏవో విజయభారతి ఉన్నారు.

పనులు అడ్డుకోవడం సరికాదు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని మన్నేగుంట సమీపంలో ఏర్పాటుకానున్న జిందాల్ థర్మల్ విద్యుత్తు పరిశ్రమ పనులు అడ్డుకోవడం సరికాదని ఇన్‌ఛార్జి ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డి అన్నారు. 790 ఎకరాలను ప్రభుత్వం గతంలో పరిశ్రమ కోసం కేటాయించింది. నిర్వాసితులకు సరైన పరిహారం అందకపోవడంతో పనులకు స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ క్రమంలో డీఎస్పీ గీతాకుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, గ్రామీణ సీఐ కిశోర్‌బాబు, అధికారులతో ఆర్డీవో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని, పనులు అడ్డుకోవద్దని సూచించారు.

పెరటి కోళ్లతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

మహిళలకు కోళ్లు అందిస్తున్న శ్రీధర్ తదితరులు

తడ, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం తక్కువ ధరకు పెరటి కోళ్లు అందిస్తోందని బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్ పేర్కొన్నారు. తడ మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో పెరటి కోళ్లను అందజేశారు. ఒక్కో యూనిట్ ధర రూ.3,100తో 50 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. గుడ్లు, మాంసం విక్రయించి లాభాలు ఆర్జించాలన్నారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కె.సెల్వం, ఎంపీడీవో శేఖర్‌నాయక్, ఏపీఎం రాజారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ప్రయాణికుడి మృతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు రైల్వే స్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫారం వద్ద రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన గుర్తు తెలియని ప్రయాణికుడు(50) మృతి చెందారు. రైల్వే ఎస్సై చెన్నకేశవ వివరాల మేరకు.. బెంగళూరు వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్‌లో ఉండగా ఘటన జరిగిందన్నారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

KBR COLLEGE OF EDUCATION (B.Ed)
Narasareddy Kandriga (vi), Naidupeta, Tirupathi Dist, A.P.
(Affiliated to VSU, Nellore & Recognised by NCTE)
B.Ed Admission Notification for Management & Spot Admissions 2025-27
Eligibility: BA / BSC / BCOM / BBA/ BTech from any Recognised Indian University. OC - 50 % Marks, BC / SC / ST - 40% Marks agregate in the Degree in relevent Methodology. Last Date : 17/11/2025, Contact : 9542466265, 9618550175.
E-mail : babureddykbrr@gmail.com.
K.Babureddy, Correspondent & Principal

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

గూడూరు పట్టణం: గూడూరు పట్టణంలోని మినర్వా పాఠశాలకు చెందిన విద్యార్థులు నెల్లూరులో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పీఈటీ బాలాజీ తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో హాకీలో గ్రీస్మిత, యోక్షిత, నిర్విత, షార్ట్‌పుట్‌లో కౌశిక్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ ఎంపికైనట్లు చెప్పారు.

రూ.20 లక్షలతో ప్రహరీ నిర్మాణం

నాయుడుపేట పట్టణం: మండలంలోని కాపులూరు ఉన్నత పాఠశాల ప్రహరీ పనులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టారు. ఇన్నాళ్లు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. లోతట్టు ప్రాంతం కావడంతో చుట్టూ నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ఎమ్మెల్యే విజయశ్రీ చొరవతో నిధులు మంజూరు కావడంతో పనులు చేపట్టి చివరి దశకు చేర్చారు. శుక్రవారం పీఆర్ డీఈ సురేష్, తెదేపా నాయకుడు చక్రపాణి, సిబ్బంది పరిశీలించారు.

నిప్పంటించిన వ్యక్తి అరెస్టు

కోట, న్యూస్‌టుడే: నెల్లూరుపల్లి గ్రామంలో పుట్టింట్లో ఉండగా తన భర్త వచ్చి పెట్రోలు పోసి విలువైన వస్తువులకు నిప్పంటించారని భార్య శిరీష గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆమె భర్త ఏడుకొండలును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచామని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

క్రమబద్ధీకరణకు అవకాశం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలికల్లో భవనాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సూళ్లూరుపేట పట్టణంలో అనుమతులు లేకుండా కట్టిన భవనాల యజమానులు వినియోగించుకోవాలని పుర కమిషనర్ కె.చిన్నయ్య సూచించారు. 1985 జనవరి నుంచి 2025 ఆగస్టు మధ్య చేపట్టిన నిర్మాణాలకు అవకాశం ఉందన్నారు. 120 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

వెంకటగిరి, న్యూస్‌టుడే: బంగారుపేటలో బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడు జగదీష్ తేజపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. కొంతకాలంగా యువకుడు బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో ఆమె తండ్రి ఫిర్యాదు చేశారని ఎస్సై చెప్పారు. బాలికలు, మహిళలను గౌరవించాలని సూచించారు.

స్మార్ట్‌కార్డులు ఇవ్వాలని నిరసన

వాకాడు, న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు స్మార్ట్‌కార్డులు ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం వాకాడు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేశారు. సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, వజీర్‌బాషా మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఏపీ ఎన్జీవో కమిటీ ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు తాలుకా యూనిట్ ఏపీ ఎన్జీవో నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు ఎస్.వి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా తనూజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రఘు, కిరణ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, ఉదయ్‌కుమార్, కోశాధికారిగా ఖాదర్‌బాషా, మహిళా ఉపాధ్యక్షురాలుగా సుజనమ్మ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఈనాడు
విశాఖపట్నం

శనివారం 15 నవంబరు 2025

సదస్సు ప్రాంగణంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, లోకేశ్, టీజీ.భరత్

ఏపీ ప్రత్యేకత తెలిపే ప్రాంగణంలో..

ప్రగతి పర్వం.. కలయిక అపూర్వం!

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శుక్రవారం భాగస్వామ్య సదస్సుకు హాజరైన ముఖ్య అతిథులు, పారిశ్రామికవేత్తలు, దేశ, విదేశీ ప్రతినిధులకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రధానద్వారం వద్ద పలువురు కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో ఆహ్వానం పలికి, సమావేశ మందిరాల వద్దకు తీసుకెళ్లారు. ■ ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు తప్పెటగుళ్లు, థింసా, గరగ నృత్యం, కొమ్ము నృత్యం, డోలు వాయిద్యం వంటివి ప్రదర్శించారు. నృత్యప్రదర్శనలను ఆసక్తిగా తిలకించిన అతిథులు కళాకారులతో కలిసి ఫొటోలు దిగారు. రాష్ట్ర మంత్రులు సవిత, సంధ్యారాణి సదస్సు ప్రాంగణంలో కలియ తిరిగి, కళాకారులతో కలిసి నృత్యాలు చేశారు. ■ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద పూలమొక్కలు, పచ్చదనంతో అలంకరించడంతో పలువురు ప్రతినిధులు సెల్ఫీలు తీసుకున్నారు.

భాగస్వామ్య సదస్సుకు తరలి వచ్చిన ప్రముఖులు

అల్పాహార విందు... ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఏయూలోని ఎంవీఎస్ మూర్తి ఆడిటోరియం రహదారి మీదుగా ప్రధాన వేదిక వద్దకు చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పీయూష్ గోయల్, మంత్రి లోకేశ్‌తో కలిసి సదస్సు ప్రాంగణంలోనే అల్పాహారం తీసుకున్నారు.

■ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో విశాఖ ప్రాధాన్యాన్ని వివరించారు. సదస్సు ప్రారంభ సూచికగా ఎక్స్‌లో అతిథులకు స్వాగతం పలుకుతూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా వైజాగ్ అంటే ప్రత్యేక నిర్వచనం ఇచ్చి ఆకట్టుకున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలపై పారిశ్రామికరంగ ప్రముఖులు తమ ప్రసంగాల్లో సంతృప్తి వ్యక్తం చేశారు.

వేదికపై: ఉపరాష్ట్రపతి ఉదయం 8.25 గంటలకు సదస్సు ప్రాంగణానికి చేరుకుని, 11.30 గంటలకు తిరుగు పయనమయ్యారు. ప్రధాన వేదికపై ఉపరాష్ట్రపతి, సీఎం, గవర్నర్‌తో సహా 21 మంది ఆశీనులయ్యారు.

ప్రతినిధుల ఉత్సాహం.. ■ దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా సదస్సులో పాల్గొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఏడు సమావేశ మందిరాల్లో వివిధ అంశాలపై చర్చలు సాగాయి. ఆయా చర్చల్లో మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అతిథులతో సమావేశ మందిరాలు కిక్కిరిశాయి. కొంతమంది నిలబడి మరీ చర్చలను ఆసక్తిగా ఆలకించారు.

విదేశీ ప్రతినిధులు

■ సదస్సు ప్రారంభోత్సవం నిర్వహించిన అయిదో నెంబరు సమావేశ మందిరం ఉదయం 8.30 గంటలకే నిండిపోయింది.

ప్రత్యేక స్టాల్స్... సదస్సు ప్రాంగణంలో చేనేత, హస్త కళల స్టాల్స్ ఏర్పాటు చేశారు. వాటిని మంత్రులు సంధ్యారాణి, సవిత ప్రారంభించి, ఉత్పత్తులను పరిశీలించారు. చేనేతలకు 15 శాతం రాయితీతో నూలు అందిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

సదస్సుకు వస్తున్న మహిళా ప్రతినిధులు

ప్రవేశ ద్వారం వద్ద సెల్ఫీ సందడి

విధుల్లో అధికారులు... కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పన, ఇతర అధికారులు తమకు అప్పగించిన బాధ్యతల్లో నిమగ్నమయ్యారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ సదస్సు ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

✦ నేడు, రేపు బ్రాహ్మణ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

● వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 15న), రేపు(ఆదివారం, నవంబరు 16న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ● మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

JOB OPPORTUNITY

A Leading Real Estate Company Looking for the Following Positions.

❖ **MANAGERS:** M/F
❖ **OFFICE ASSISTANTS:** M/F
❖ **CO-ORDINATORS:** Only Female

☛ **ELIGIBLE:** Retired Govt/ Central Govt Employees, LIC Agents, Pharmacy, MBA Graduates, Housewifes.
☛ **INCOME:** Earn Upto 2 lacs per Month Based on the Performance.
☛ **NOTE:** Designations will be decided after the Interview.

Interviews On: 15th & 16th - Nov-25

Con: **K. ARUNA**
SEETHAMMADHARA, VSP
✆ 7675964466
9346202030

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS
(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)
Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162
Ph: 08922-248001, 248002, Cell: 9515127092, 9885766942

AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS

COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS

Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener **APPGECET-2025** (Admissions).

All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. **(Tuition Fees Rs. 50000/- per annum)**

15-11-2025 Principal

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT & RECOVERIES FOR OUR MADHURAWADA BRANCH

Business Development Cum Recoveries Assistants:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience. in the relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in Chit Fund/ Financial Institutions will be given preference.

Fresh graduates also can attend for Trainee position.

Please attend **WALK-IN-INTERVIEW ON 15th November, 2025 (SATURDAY) AT OUR MADHURAWADA BRANCH from 10.30 A.M. to 4.00 P.M.** alongwith latest Resume, xerox copies of educational certificates, recent colour passport size photographs and copy of PAN Card, Aadhaar Card & Bank passbook first page at the following address.

The Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
1st Floor, H.No. 13-28/13,
Sea Trust Building, P.M. Palem,
Upstairs of Indusind Bank, Madhurawada,
VISAKHAPATNAM - 530 041, A.P.
☎ **Ph. No's. 0891 - 2507699/ 9154987887**

(c) eenadu

ఏయూతో సైయంట్ సంస్థ ఎంవోయూ

ఒప్పంద పత్రాలు చూపుతున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, డాక్టర్ పి.ఎన్.వి.నరసింహం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సైయంట్ సంస్థ అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకుంది. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో శుక్రవారం ఒప్పంద పత్రాలపై రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సైయంట్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఎన్.ఎస్.వి.నరసింహం సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా తమ విశాఖపట్నం కేంద్రంలో సైయంట్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ), ఇన్నోవేషన్ ల్యాబ్‌ని ఏర్పాటు చేయనుంది. ఏయూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, జియో ఇంజినీరింగ్ విభాగాలతో వివిధ అంశాల్లో కలిసి పనిచేయనుంది. ఏయూలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు సైయంట్ సంస్థ తమ ఇన్నోవేషన్ ల్యాబ్‌లో పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు అందిస్తుంది. అదే విధంగా ప్రత్యేక నిపుణుల ప్రసంగాలను ఏర్పాటు చేసి అత్యాధునిక సాంకేతికతలపై అవగాహన కల్పిస్తుంది. అవసరమైన అంశాలలో ఏయూ పరిశోధకులు, ఆచార్యుల సహకారాన్ని స్వీకరిస్తారు. ఆ సంస్థ నిర్వహించే హ్యాకథాన్‌లలో ఏయూ విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తారు.

బీసీ గురుకుల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ఎంసెట్, నీట్, ఐఐటీల్లో ప్రవేశాలకు కార్యాచరణ

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పులే ఏపీ బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటీల్లో ప్రవేశాల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణకు సన్నాహాలు చేసినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం సింహాచలంలోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆమె వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఐటీ, ఇంజినీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయిలో గురుకుల విద్యార్థులు సత్తాచాటాలన్న లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక ఎంపిక పరీక్ష నిర్వహించి 120 మంది చొప్పున బాలికలు, బాలురను ఎంపిక చేస్తామన్నారు. బాలురకు సింహాచలం గురుకులం, బాలికలకు సత్యసాయి జిల్లాలోని టేకులోడు గురుకులంలో నిపుణులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సొంత నిర్ణయాలు తీసుకుని జీవితాలను పాడు చేసుకోవద్దని పేర్కొన్నారు. అత్యవసరమైతే తనను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. సింహాచలం గురుకులంలో అసంపూర్తిగా నిలిచిన భవనాల నిర్మాణాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వందలాది మంది విద్యార్థులతో కలిసి కేకు కోసి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక విద్యార్థి మంత్రి చిత్రపటాన్ని గీసి బహూకరించాడు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ప్రిన్సిపల్ రమామోహిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాచలం గురుకులంలో విద్యార్థులకు కేకు తినిపిస్తున్న మంత్రి సవిత

రాష్ట్రంలో స్థిరాస్తి రంగానికి మంచి రోజులు

శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు ❑ ఘనంగా నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ ప్రారంభం

జ్యోతి వెలిగిస్తున్న శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గౌతు శిరీష తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) రంగానికి మంచిరోజులు వచ్చాయని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్‌లో శుక్రవారం నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వరకు స్థిరాస్తి వ్యాపార రంగం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టంతా ఆంధ్రప్రదేశ్, అందులో విశాఖపై ఉందన్నారు. రిజిస్ట్రేషన్ల ఛార్జీలు తగ్గిస్తే స్థిరాస్తి రంగం మరింత పెరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు రావాలని కోరారు. స్థిరాస్తి రంగం అభివృద్ధిలో నరెడ్కో పాత్ర అద్భుతమన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను గ్లోబల్‌సిటీగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు కొనసాగుతున్న సమయంలో నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 2019-24 వైకాపా హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. పారిశ్రామికవేత్తలు భయపడి వెళ్లిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారంతా మళ్లీ వస్తున్నారన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా నరెడ్కో గృహ నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

■ నరెడ్కో జాతీయ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ ప్రాపర్టీ ఫెస్ట్‌లో ఆస్తులు కొనుగోలు చేస్తే భద్రతకు భరోసా ఉంటుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ మాట్లాడుతూ ప్రాపర్టీ ఫెస్ట్‌ను విశాఖవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రదర్శనలో మొత్తం 65స్టాల్స్ ఏర్పాటు చేశారు. మార్గదర్శి స్టాల్‌ను శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సందర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, నరెడ్కో ఉత్తరాంధ్ర అధ్యక్షుడు రమేష్‌బాబు, విశాఖ అధ్యక్షుడు రాజశేఖర్, నరెడ్కో ప్రతినిధులు పాపారావు, వెంకన్నచౌదరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

మార్గదర్శి స్టాల్‌ను తిలకిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

భోగాపురం విమానాశ్రయం స్టాల్‌ను పరిశీలిస్తున్న సందర్శకులు

శ్రద్ధాంజలి

తేది 05-11-2025 బుధవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..

కీ.శే. బత్తుల నాగమణి గారు మరణం: 05-11-2025

భర్త: బత్తుల సూర్యారావు Retd. Sub-Postmaster

కుమార్తె: [illegible]

కుమారులు: మహేష్, వెంకటేశ్వరరావు

కోడళ్లు: చండిరాణి, ప్రభావతి (బుజ్జి)

మనవడు: భువనేష్

మనుమరాలు: బోధన

సంస్మరణ దినం: తేది 17-11-2025 సోమవారం పెందుర్తి మండలం రాంపురం పంచాయతి సాధుమఠం దగ్గర హర్షవర్ధనకాలనీలో మా స్వగృహం నందు జరుగును.

సహకార వారోత్సవాలు ప్రారంభం

కరాస, న్యూస్‌టుడే : మర్రిపాలెం వుడాలేఅవుట్‌లో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. [illegible] పతాకావిష్కరణ చేశారు. 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. రైతులకు బ్యాంకు ద్వారా అన్నిరకాల సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి బి.నగేష్, డీజీఎంలు అప్పలరాజు, శ్రీనివాసరావు, ఏజీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పతాకావిష్కరణ చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

ముగిసిన త్రిశూల్ విన్యాసాలు

సింధియా, న్యూస్‌టుడే : భారత త్రివిధ రక్షణ దళాలు సంయుక్తంగా చేపట్టిన 'త్రిశూల్' [illegible] సముద్ర విన్యాసాలు విజయవంతంగా ముగిశాయని శుక్రవారం నేవీ వర్గాలు తెలిపాయి. పశ్చిమ నౌకాదళ కమాండ్ నాయకత్వాన కొనసాగిన విన్యాసాల్లో భారత నేవీ, భారత ఆర్మీకి చెందిన దక్షిణ కమాండ్, భారత వాయుసేనకు చెందిన నైరుతి కమాండ్ దళాలు చురుగ్గా పాల్గొన్నాయన్నారు. ఈ విన్యాసాలు ఉత్తర అరేబియా సముద్ర ప్రాంతం, రాజస్థాన్, గుజరాత్ ఎడారి ప్రాంతాల్లో కొనసాగాయన్నారు.

విన్యాసాల్లో పాల్గొన్న నేవీ, ఆర్మీ, వాయుసేన దళాలు

వీఎంఆర్డీఏ కమిషనర్‌గా తేజ్‌భరత్ బాధ్యతల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కమిషనర్‌గా ఎన్.తేజ్‌భరత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, వివిధ విభాగాధిపతులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. [illegible] ప్రజాసంబంధాల విభాగ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. నెల రోజుల అనంతరం ఆయన స్థానంలో కొత్త కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది.

తేజ్‌భరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

అమృతమూర్తికి అశ్రుతాంజలి

జననం 17-07-1951

మరణం 03-11-2025

కీ॥శే॥ శ్రీ కొట్టాడ వెంకటరమణ గారు

(బుల్లెట్ వెంకటరావు)

మేనేజింగ్ పార్ట్‌నర్, సాగర్ ఫైనాన్స్

మోటార్ వెహికల్ ఫైనాన్స్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వారికి ఎంతో సహాయపడే విధంగా ఉండాలని, లాభాపేక్షే ముఖ్యం కాకూడదని, సేవే భాగ్యంగా పరిగణించాలనే సదుద్దేశంతో తన సహచర మిత్రులతో కలసి 1991 సంవత్సరంలో వెహికల్ ఫైనాన్స్ సంస్థను స్థాపించి, ఎందరికో స్వయం ఉపాధి కల్పించి, మరియు సంస్థ ఉన్నతికి అహర్నిశలు కృషిచేసి, వెహికల్ ఫైనాన్స్ రంగంలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికిన కీ॥శే॥ శ్రీ కొట్టాడ వెంకటరమణ గారు తేది: 03-11-2025న స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.....

SAGAR FINANCIERS

SAGAR FINANCE CORPORATION

HIRE PURCHASE FINANCIERS

#47-14-7, 2nd Floor, Eswar Plaza, Main Road, Dwarakanagar, VSP-530016.

Ph: 9441332789, 9440807985

మెగా ఉద్యోగ మేళాలో 150 మంది ఎంపిక

కంచరపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలోని మోడల్ కెరీర్ సెంటర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఐటీఐ, డిగ్రీ, డిప్లొమో చదివిన నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల ప్రతినిధులు ముఖాముఖి నిర్వహించారు. కొన్ని ప్రముఖ కంపెనీలు 150 మందిని ఎంపిక చేశాయి. వారందరికీ నియామక పత్రాలను ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ బ్రాంచ్ హెడ్ విద్యాసాగర్, రమేశ్, అరుణ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, తదితరులు

దొరకని 'సదరం'.. నిరీక్షణతో నీరసం..!

సర్వర్ సమస్యతో వెనుదిరిగిన అభ్యర్థులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సదరం స్లాట్స్ బుకింగ్ అవ్వకపోవడంతో శుక్రవారం దివ్యాంగులకు నిరీక్షణే మిగిలింది. సదరం స్లాట్స్ బుకింగ్ కోసం మూడు నెలలుగా దివ్యాంగులు ఎదురు చూస్తుండగా, 14న ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సమాచారం రెండు రోజుల ముందుగానే తెలియడంతో పలువురు దివ్యాంగులు, మానసిక రోగులు, వారి సహాయకులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే గ్రామ, వార్డు సచివాలయాల ఎదుట బారులు తీరారు. అయితే ఉదయం 10 గంటలకు సచివాలయాలు తెరవగానే, నగర శివారు ప్రాంతాల్లో కొన్నిచోట్ల తోపులాటలు జరిగాయి. ● సర్వర్ సమస్యతో మధ్యాహ్నం 12 గంటలు వరకు పోర్టల్ ఓపెన్ కాలేదు. ఆ తర్వాత కొన్ని సచివాలయాల్లో ఒకరిద్దరికి మాత్రమే స్లాట్స్ బుక్ అయ్యాయి. మళ్లీ సర్వర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడం, చాలా సచివాలయాల్లో మధ్యాహ్నం తర్వాత సిబ్బంది అందుబాటులో లేకపోవడం, సాయంత్రం 5 గంటలకు సచివాలయాలు మూసేయడం వంటి కారణాలతో స్లాట్స్ బుకింగ్ జరగలేదు. అధికారులు స్పందించి... శనివారమైనా సదరం స్లాట్స్ బుక్ అయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు.

● ఈనెల 13 వరకు మీసేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదరం స్లాట్ ఆప్షన్‌ను శుక్రవారం ఉదయమే తొలగించారు. అయితే చాలామంది దివ్యాంగులు మీసేవ కేంద్రాల వద్దకు చేరుకుని నిరీక్షించారు. కేంద్రాల నిర్వాహకులు కూడా సదరం ఆప్షన్ తిరిగి చేరుస్తారని రాత్రి వరకు ఎదురుచూసినా.. ఫలితం దక్కలేదు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	110	107
లైవ్	137	127
డ్రెస్డ్	199	224
స్కిన్‌లెస్	226	234

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

క్లాత్, గుడ్డ సంచులు హోల్‌సేల్‌గా చాలా తక్కువ ధరకే అమ్మబడును. మార్కెటింగ్ చేసుకునేవారికి చాలా మంచిలాభాలు కలుగును. (ప్లాస్టిక్ నివారణ వలన) 8121760605.

BUILDING CONSTRUCTION

VIZAG TDR | BPS Contact for BPS PLAN APPROVALS PILLA BRAHMAJI RAO Rtd. BUILDING INSPECTOR GVMC PRESENT LICENSED SURVEYOR 92904 41348

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396 999 669.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సేవ్వా', ఏ.సి., గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9290635086, 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

1350 Sft Flat 3rd Flr. Flat No: 301 Sitharama Enclave Opp. Ramatalkies Ladies Gate Srinagar, VSP. 9492214689, 9440614634.

MVP COLONY

FLATS FOR SALE READY TO OCCUPY MVP COLONY 3 BHK each Flr. single Flat 2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG 9000922731 9866122731

MADDILAPALEM

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

RLY. NEW COLONY

SALE 2000 Sft. Commercial space, 5th Floor, Opp. Mourya Hotel, Near Gokul Theatre. Suitable for Port related office. Rental income 60K PM. 9849427319 9848027042

SUJATHANAGAR

3 BHK, 6yrs Old E/F 1350 sft. wood work, 100ft Road, 2 BHK, 1060 Sft. Grills 2Y old Sujathanagar ✆ 7997274447, 8639168165.

GENERAL

ఫ్లాట్స్ అమ్మకానికి కలవు Ready to occupy విశాఖపట్నం, పండ్ల మార్కెట్ ఎదురుగా, బౌదరా రోడ్, ఓల్డు బస్‌స్టాండ్ దగ్గరలో 2 BHK 1045 sq.ft. 3 BHK 1300 sq.ft. అపార్ట్‌మెంట్‌కి ఇరువైపుల 100 అడుగుల రోడ్డు మరియు 60 అడుగుల రోడ్డులతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 4500 చ॥ అ॥ కమర్షియల్ స్పేస్ కలదు. Contact: 79012 78677

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

A brand new 2 BHK flat in Endada for sale. Ready to Occupy. Owner Contact: 7893503632.

వైజాగ్ పెందుర్తి BRTS రోడ్ దగ్గర 5th ఫ్లోర్ నందు 2BHK Flat 850-80CP sftలో S/F విత్ కబోర్డ్స్‌తో (6Years Old) ఇప్పటివరకు Use చేయలేదు. 32 లక్షలకు అమ్మకమునకు కలదు ✆ 70755 53377

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగరనగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

N A D

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

పెందుర్తి సాధుమఠంలో 180 గ॥లో N/F & 180 గ॥లో E/F, G+1, 3BHK హౌస్ రెడీటు అక్యుపైతో కలదు. వెంటనే సంప్ర॥ ✆ 9052397455.

LAND FOR SALE

AUTONAGAR

COMMERCIAL SITE FOR SALE 580 Sq.Yds, East Facing & Rent Earning Site, Surrounded by Banks, 100 Meters to National Highway, AUTONAGAR, VIZAG 9652263399

GENERAL

విజయనగరం జిల్లాలో భూమి అమ్మకము కలదు. సంప్రదించవలసిన నెంబర్స్ 9948486127, 9948096199.

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center @ Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

BHOGAPURAM

Rs.13999/- Per Sq.Yard భోగాపురం టోల్‌గేట్‌ని ఆనుకొని హైవే ఫేసింగ్ లేఅవుట్లో 335 చ॥గ॥లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ఫోన్: 9603434344

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7702923335.

KOTHAVALASA

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలస జం॥కి 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్‌తో వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు 9652635807.

KURMANNAPALEM

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nidigattu Vuda 400, 660, 1000, 1300 Syds. Private Plots for Sale. Contact: ✆ 8822909999.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్సిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

GENERAL

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు (ఉడా ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్ళవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

6 లక్షలకు GVMCపరిధి 107చ॥గ॥ స్టీల్‌ప్లాంట్‌కి 4 కి॥మీ॥లో న్యూలేఅవుట్ ప్రారంభంలో 15 బిట్లు ఆఫర్‌గా EMI సదుపాయం కలదు. 7386414017

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Akkayyapalem Main Road 1800 Sft. E/F Office Space 4th Floor Opp. to More Super Market (Rate: 11,000/- Per Sft.) ✆ 9440304304.

LEASE/ RENT

GENERAL

RENT / LEASE / SALE GF 1500 Sft Commercial space for Offices @ Satya Apartments Opp Varun Bajaj, Dondaparthi Jn. 9949923818

TO LET

KURMANNAPALEM

To-Let: 3 BHK, Beside Annapurna Theatre, Kurmannapalem & 4 BHK, Greencity Heights @Vpl Greencity, Vadlapudi. 9848771300.

GENERAL

Shop For Rent 750 sft shutters are available at Near Tatichetlapalam signal, 80' road, Rithubazar opposite. mob. num: 6302980110

COMMERCIAL

AKKAYYAPALEM

400, 600, 1800 SqFt. Fully Furnished in B.K. Towers, Akkayyapalem Main Road near NH-5 (Jn.) for Offices, Banks, Real Estate. Contact: 9849166075.

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

VZM Town, Siddartha Nagar, (Opp) CTO (GST), Near RTC complex Road Suitable Banks & Offices 5600sft Total ✆ 9701129889.

JOBS

Receptionist. Age: below 35 @ the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road ✆ 9642544334, 08912564334.

Admin. Manager reqd. for an ISO Cert Co., VSP Office. Age: 30+. Retd/ VRS/ Housewives. ✆ Geeta 7386325192/ 9247356669.

Civil CAD, Excel & Sketchup experienced Female Staff for Naqsha Interiors @ Vizag. Salary + PF. Ph: 8096910470 (Mr. Sheriff).

Design Engg & CAD Engg Req. Vizag Office 2 to 5 Yrs. Exp. (Diploma / B.Tech/ ITI) In Storm / Water / Sewerage Con : 9908175066.

Raja Shekar Enterprises Telecallar, Office Work, Need 18+ Boys & Girls, Sal:16.5to26.5K, Food & Room. ✆ 8367427675, 7569619792

WANTED Jr. Recruiter / Documentation Work - Female Only Bank based Company Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: 10th / Inter / Any Degree Salary : 30k to 50k. Job Location: Vizag. Kalyani, Nr NAD Kotha Road, Vizag. Contact HR between 10am to 7pm 83096 55089 / 77803 59852

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 8309738469.

అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: 20,000 to 25,000 + ఇన్సెంటివ్, నో టార్గెట్స్, 2 వీలర్ మస్ట్. ✆ 70932 67891.

ప్రముఖ ఇంటి ఆహార వాణిజ్యసంస్థ "హోమ్ థాలి", వైజాగ్‌లో మహారాణిపేట, మద్దిలపాలెం, సీతమ్మ ధార, జగదంబ సెంటర్, KGH ఏరియాకు చెందిన వారు మీ ఇంటి నుంచే మీ తీరిక వేళలో పార్ట్/ ఫుల్ టైమ్ వంట చేయుటకు సం: 98885 62228, 93819 82818.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ ఉత్తమ ఉపాధ్యాయులకు స్కూల్లో వర్కింగ్ పార్టనర్‌షిప్ ఇవ్వబడును. నో ఇన్‌వెస్ట్‌మెంట్, నోరిస్క్, గాజువాక 8096767935

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్: ఆటోనగర్, పెందుర్తి, శొంఠ్యాం ఏరియాల్లో చేయుటకు గార్డ్స్ కావలెను. అర్హత: 10th, 8గం॥ డ్యూటీ. Age:25-45. ✆ 2721672, 9440387815

TOURS AND TRAVELS

కార్తీక మాసం స్పెషల్: ఒక రోజులో పంచారామముల దర్శనం, భోజన సౌకర్యము కలదు. సంప్రదించండి. ✆ 91004 28173.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
కాంత

స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

పీవీజీ రాజు సేవలు ఎనలేనివి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు వర్ధంతి శుక్రవారం జరిగింది. కృష్ణాపురంలోని దేవస్థానానికి చెందిన నృసింహ వనంలో ఉన్న పీవీజీ విగ్రహానికి అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ రంగాల్లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఏఈవో తిరుమలేశ్వరరావు, ఈఈ సీహెచ్.రమణ, డీఈఈ రామరాజు, పర్యవేక్షకులు సునీల్‌కుమార్, జీవీఎస్‌కే ప్రసాద్, మాజీ ట్రస్టీ నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి

మర్యాదపూర్వక కలయిక

పెందుర్తి, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో జరుగుతున్న సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను ఎమ్మెల్యే కలుసుకున్నారు.

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చిత్రంలో పల్లా, గణబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం సమీప జాతీయ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. –వి.రామునాయుడు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం ఇరువాడ కుమ్మర్ల కాలనీలోని మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. – స్థానికులు. ✓: వెంటనే కాలువ శుభ్రం చేయిస్తాం. –వై.రాజేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: అప్పలనర్సయ్య కాలనీ సామాజిక భవన సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. –మహాలక్ష్మి. ✓: మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –హరి బహదూర్, వీధి దీపాల నిర్వహణాధికారి, జోన్–8

రహదారి నిర్మాణం శిలాఫలకానికే పరిమితమా!

వేపగుంట-పినగాడి రోడ్డుకు మంచిరోజులు ఎప్పుడు?

వేపగుంట, న్యూస్‌టుడే: ఎంతో కీలకమైన వేపగుంట-పినగాడి రహదారిని విస్తరించి కొత్తగా రోడ్డు నిర్మిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు గత కొంత కాలంగా అదిగో, ఇదిగో అంటూ ప్రకటనలు గుప్పించడం తప్పా.. కార్యరూపం దాల్చడం లేదు.

ఏడు కిలోమీటర్ల పొడవున నిర్మించాల్సిన ఈ రోడ్డును 60 అడుగులకు విస్తరించాలని నిర్ణయించారు. ఆ మేరకు పనులు చేపట్టేందుకు ఈ ఏడాది ఆగస్టు 4వ తేదీన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఆ తర్వాత ఈ రోడ్డు విషయంలో ఎలాంటి కదలిక లేకపోవడంతో ఇదంతా ఆరంభ శూరత్వమేనా అంటూ స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

లక్ష్మీపురం కూడలిలో గుంతలు

ఈ రోడ్డు నిర్మాణ బాధ్యత మూడు విభాగాల మధ్య నలుగుతోంది. రోడ్లు, భవనాల శాఖ పరిధిలో ఈ రహదారి ఉన్నందున ఆ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని కొందరు భావిస్తుండగా.. జీవీఎంసీ లేదా వీఎంఆర్డీఏ చేపట్టవచ్చునని మరికొందరు అంటున్నారు. ఈ పని విషయంలో ఆయా విభాగాల మధ్య సమన్వయం లేకపోవడంతో జాప్యం జరుగుతోందని ఇంకొందరు అంటున్నారు.

★ ఈ పనులు ఇంకా చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతమున్న రహదారి మరమ్మతులకు నోచుకోక, కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో వాహనదారులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై ఎక్కడికక్కడ గోతులు పడినందున రాత్రి వేళ ప్రయాణానికి భయపడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. కొత్త రోడ్డు పని మొదలయ్యే వరకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

★ ఇదిలా ఉండగా ఇటీవల ఈ రోడ్డు కోసం సర్వే చేపట్టి 60 అడుగుల మేర విస్తరించేందుకు రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ కూడా చేశారు. ఆ మేరకు ఆస్తులు కోల్పోయే వారికి నష్టపరిహారం అందించిన తర్వాతే పనులు జరగాల్సి ఉంది. అత్యంత ముఖ్యమైన ఈ పని విషయంలో కూడా తాత్సారం చేస్తున్నారు.

★ ఈ మార్గంలో ప్రభుత్వ స్థలాలు, ఆస్తులు ఎన్ని? ప్రయివేటు స్థలాలు, ఆస్తులు ఎన్ని? అనేది కూడా తేల్చలేదు. ఈ విషయంపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రెవెన్యూ శాఖకు లేఖలు రాసినా సంబంధిత అధికారుల నుంచి నేటికీ స్పందన లేదు. తొలగించాల్సిన ఆస్తులు, వాటికి సంబంధించిన వివరాలు ముందుగా తేలిస్తే.. తర్వాత నష్టపరిహారం ఓ కొలిక్కి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఈ రోడ్డు పని వీలైనంత తొందరగా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాల బాలికల రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా మొదలయ్యాయి. పరవాడ ఐకాన్ స్పోర్ట్స్ హబ్‌లో శుక్రవారం జరిగిన ఈ పోటీలను డీవీఈవోలు ఉమారాణి, బి.శంకర్, ఆర్ఐఓ పి.మురళీధర్, మహిళా కమిషన్ సభ్యులు గెడ్డం ఉమ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మొదటి రోజు జరిగిన పోటీలో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.వి.పుష్పలత తెలిపారు.

జ్యోతి వెలిగిస్తున్న డీవీఈవో ఉమారాణి

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలాపల్లిలో గోపాలపట్నం ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.మురళీమోహనరావు మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ టి.గణపతిరావు సారథ్యంలో గ్రామంలో వైద్య శిబిరం, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, తదితర విషయాలపై విద్యార్థులు స్థానికులకు అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు అయిత ఎర్నిబాబు, రాపర్తి కిశోర్, ప్రకాశ్, సంతోష్, మింది నాగరాజు, అయిత ఎర్రయ్య, శ్రీను, సింహాచలం, పరదేశినాయుడు తదితరుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం అయినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మురళీమోహన్

మంచినీటి పైపులైనుకు లీకులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారిలోని మసీదు సమీపంలో పైపులైను లీకై మంచి నీరు వృథాగా పోతోంది. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే లీకులను అరికట్టి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అభిమానుల సందడి

సబ్బవరం, న్యూస్‌టుడే: తపస్వి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించిన రోలుగుంట సూరి చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా సబ్బవరం పంచాయతీలోని అభిమానులు, యువకులు సందడి చేశారు. ఈ చిత్రాన్ని విశాఖ ఉమ్మడి జిల్లా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఇందులో అధిక సంఖ్యలో నటీ నటులు సబ్బవరం పంచాయతీకి చెందిన వారు కావడంతో స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఫ్లెక్సీలు, బ్యానర్లతో వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ట్రాక్టర్లపై జోడుగుళ్ల నుంచి ఎన్టీబీఎల్ సినిమా హాలు వరకు ఈ ప్రదర్శన కొనసాగింది.

'రోలుగుంట సూరి' ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మధుమేహంపై అవగాహన

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మధుమేహంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యులు కనక అప్పారావు, ఫాతిమా మాట్లాడుతూ మధుమేహంతో బాధపడే వారు నిత్యం వ్యాయామం చేయాలని, ధూమపానాన్ని, మద్యానికి దూరంగా ఉండాలంటూ పలు జాగ్రత్తలు సూచించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

గ్రామాల్లో అభివృద్ధి పనులు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: వేర్వేరు పథకాల కింద మంజూరైన నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కలపాకలలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం సర్పంచి బొండా కనకారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు గ్రాంటు నిధులతో శివాలయం రోడ్డు, సామాజిక భవనంలో డ్రైనేజీ, శ్మశాన వాటిక ప్రహరీ తదితర నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

కలపాకలో సీసీ రోడ్డు నిర్మాణం

నిబంధనల ప్రకారమే బాలల దత్తత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిబంధనల ప్రకారమే బాలల దత్తత ప్రక్రియ నిర్వహించాలని కేజీహెచ్ వైద్యాధికారులు సూచించారు. సులభ పద్ధతిలో అరుదైన దత్తత ప్రక్రియకు సంబంధించి చైల్డ్ లైన్ అడాప్షన్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కేజీహెచ్‌లో ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ... అనధికార దత్తతతో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ చంద్రశేఖర్‌నాయుడు, డాక్టర్ బి.బంగారయ్య, ఫోరం ప్రతినిధులు సుబ్బలక్ష్మి, ఎల్లయ్య, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజనం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేదపఠనం మధ్య శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. వేదమంత్రాల నడుమ కలియుగ దైవానికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు. విశేష నివేదనలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు.

పూజలందుకుంటున్న స్వామివారు

ఘనంగా బాలల దినోత్సవం

రవీంద్ర భారతి పాఠశాలలో నృత్యం చేస్తున్న బాలురు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల నిర్వాహకులు

పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో ఆకట్టుకున్న బాలికల ప్రదర్శన

గంగిరెడ్ల కాలనీ పాఠశాలలో..

పెందుర్తి, సబ్బవరం, పరవాడ, న్యూస్‌టుడే: చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. పలు పాఠశాలల్లో పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు.

సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

★ సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.శిరీషారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

★ సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జీఎం కె.రమ్య, ప్రిన్సిపల్ సాయిబిందు ఆధ్వర్యంలో బాల బాలికలు సినిమా పాటలకు నృత్యాలు చేశారు. ★ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో బాల బాలికలకు వివిధ పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. డీన్ ఎన్.రమాదేవి, ప్రధానోపాధ్యాయిని కవిత తదితరులు పాల్గొన్నారు. ★ పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో చిన్నారులు నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ తారకేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

వేపగుంట, న్యూస్‌టుడే: గంగిరెడ్ల కాలనీ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయులు ఇంటూరి భూషణం మాస్టారు విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పీఏఎస్ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ ఎస్‌వీఎల్ఎన్ పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్, పాఠశాల డైరెక్టర్లు హర్షలత, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఎల్ఎన్ పాఠశాలలో..

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంఈవో రవీంద్రబాబు

★ ఆరిపాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 రవీంద్రబాబు, తదితరులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసీడీఎస్ సీడీపీవో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో..

★ గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొండా సత్యారావు కేక్ కోసి పిల్లలకు తినిపించారు. ఉపసర్పంచి దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్లాంపేట ఉన్నత పాఠశాలలో..

★ పరవాడ మండల పరిధి ఇస్లాంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ప్రమీల నెహ్రూ గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు పతకాలు, బహుమతులు అందజేశారు.

ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట వేయవచ్చని కేజీహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు పేర్కొన్నారు. జాతీయ మూర్ఛ నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేజీహెచ్‌లో మూర్ఛ నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడితే సమస్య నియంత్రణ సాధ్యమన్నారు. న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, వైద్యాధికారులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ సుష్మ, డాక్టర్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి జ్ఞాపికలు అందించారు.

నూతన నియామకం

పెందుర్తి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ స్థానిక కమిటీ ఎంపిక ప్రక్రియ పూర్తయింది. పెందుర్తి మండల తెదేపా అధ్యక్షుడిగా కసిరెడ్డి కనకరాజు (దువ్వపాలెం), ఉపాధ్యక్షుడిగా గొలగాని సత్యనారాయణ (ముదపాక), ప్రధాన కార్యదర్శిగా గనిశెట్టి కనకారావు (చింతగట్ల) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కనకరాజు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కనకరాజు

సత్యనారాయణ

సహకార వారోత్సవాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం పీఏసీఎస్‌లో శుక్రవారం సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గండి దేముడు సహకార జెండా ఆవిష్కరించి సహకార సంఘం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. డైరెక్టర్లు బొబ్బరి కన్నారావు, పల్లా తాతారావు, పౌల్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ సాయినాథరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్ గండి దేముడు, తదితరులు

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.6 కోట్లకు టోకరా

ఎండాడ, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ. 6 కోట్లు నష్టపోయాడు. విశాఖలోని మధురవాడ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో ఓ మహిళ పరిచయమైంది. చాటింగ్ ద్వారా ఆమెపై నమ్మకం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని మోసపూరిత యాప్‌ల పేర్లు చెప్పి పెట్టుబడి అవకాశాలు, లాభాల గురించి అతనికి వివరించి ఆసక్తిని కలిగేలా చేసింది. దీంతో ఆన్‌లైన్ ద్వారా కొందరు అతడిని సంప్రదించి పెట్టుబడి సంబంధిత కంపెనీలకు చెందిన బ్యాంకు ఖాతాలంటూ కొన్ని నెంబర్లు పంపించారు. ముందుగా ఈ ఏడాది జులైలో రూ. 50 వేలు, మరోసారి రూ. 5 లక్షలు పంపించాడు. కొద్ది రోజుల తర్వాత సంబంధిత మహిళ తాలూకా మామగా మరో వ్యక్తి అతన్ని సంప్రదించి ట్రేడింగ్ కంపెనీల గురించి చెప్పి పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. దీంతో సుమారు రెండు నెలల వ్యవధిలో వివిధ ఖాతాలకు మొత్తం రూ. 6 కోట్లు వారికి పంపించాడు. అప్పటి వరకు పెట్టిన పెట్టుబడికి లాభం తీసుకోవాలంటే ముందుగా రూ. 20 లక్షలు, ప్రాసెసింగ్ ఖర్చులు రూ. కోటి చెల్లించమని వారు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో అతను నగదు ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో బెదిరింపులకు దిగారు. నకిలీ లీగల్ నోటీసులు పంపించి భయపెట్టే ప్రయత్నం చేశారు. దీంతో వారి వ్యవహారంపై అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగరానికి చెందిన మరో మహిళ ఇదే తరహా మోసానికి గురై రూ. 2.5 కోట్లు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ట్రేడింగ్ పేరిట భారీ ఎత్తున జరిగిన నగదు మోసంపై సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, ఈ తరహా వ్యక్తులు ఎవరైనా ఎదురైతే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు పోలీసులు విన్నవిస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు

ప్రహ్లాదపురం (వేపగుంట), న్యూస్‌టుడే : ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం సింహాచలం డిపో ఎదుట నిరసన తెలిపారు. పని గంటల పెంపు తగదని, స్త్రీశక్తి పథకం అమలులో సమస్యలు పరిష్కరించాలని, సిబ్బందిపై దాడులు అరికట్టాలని, నియామకాలు చేపట్టాలని, డీజిల్ బస్సులు కొనుగోలు చేయాలని, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు కె.ఆర్.కుమార్, సంయుక్త కార్యదర్శి ఎస్‌సీహెచ్ రావు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల ప్రతిభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఇటీవల ఒడిశాలోని పూరీ వేదికగా జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జరీ (ఐఏపీఎస్) వార్షిక సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల పీజీలు పాల్గొన్నారు. సదస్సులో పలు అంశాలపై పరిశోధక పత్రాలు సమర్పించి, అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన డాక్టర్ సుస్మిత, డాక్టర్ వంశీసూర్య, డాక్టర్ అనూషను శుక్రవారం ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కల్యాణ్, చైతన్య, శ్రీనివాస్ అభినందించారు.

అరకొర నిర్మాణాలు.. అసాంఘిక శక్తులకు స్థావరాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలోని పేద ప్రజల కోసం సబ్బవరం మండలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం మండలంలోని అసకపల్లి, ఎరుకునాయుడుపాలెం, పైడివాడ అగ్రహారం, గొల్లలపాలెం, గాలిభీమవరం, నంగినారపాడు, వెదుళ్లనరవ, గంగవరం గ్రామాల్లో వేలాది ఇళ్ల కోసం సుమారు 700 ఎకరాల్లో ఒక సెంటు ప్లాట్లతో కూడిన లేఅవుట్లు వేశారు. సంబంధిత నిర్మాణ పనులను గుత్తేదారులు ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉండగా 10శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదు. కొన్ని ఇళ్లు స్లాబ్ వరకు వచ్చినా ప్లాస్టరింగ్ తదితర పనులు చేపట్టలేదు. ఏ లేఅవుట్‌లోనూ పూర్తి స్థాయిలో రోడ్లు, విద్యుత్ స్తంభాలు వేయలేదు. నిర్మాణంలో నాణ్యత లోపించడంతో పూర్తయిన అరకొర ఇళ్లలోనూ నివసించేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. నగర వాసులకు గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు మంజూరు చేయడం వల్ల నగరంలో పనిచేస్తూ నిత్యం ఇక్కడికి రాకపోకలు చేయాలంటే వ్యయప్రయాసలకు గురి కావాల్సి ఉంటుందని కొందరు సతమతం అవుతున్నారు. మరోవైపు అరకొర నిర్మాణాలు.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వీటిని పూర్తి చేసి ఇళ్లు లేని నిరుపేదలకు అందించాలని పలువురు కోరుతున్నారు.


గొల్లలపాలెం లేఅవుట్‌లో అసంపూర్తి ఇళ్లు

ఘనంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై ఘనంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

సింహగిరిపై అమ్మవారి తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వైభవోపేతంగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను ఆలయ బేడామండపంలో ఊరేగించారు. అనంతరం విశేష కుంకుమార్చన జరిపారు.

గ్రంథాలయాలు.. సామాజిక విజ్ఞాన కేంద్రాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: విస్తృతమవుతున్న సాంకేతిక ప్రపంచంలో గ్రంథాలయాలు సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు అన్నారు. పెందుర్తి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పరమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. వారం రోజుల పాటు వివిధ పోటీలు, కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారిణి బి.చంద్రకళ తెలిపారు. ప్రారంభ వేడుకల్లో డీఆర్‌సీ ట్రస్టు అధ్యక్షుడు దాడి రమణ చిట్టి, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ శరగడం నరసింహమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వేగి దివాకర్, గ్రంథాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.భూలోకరావు, ఎ.రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పి.గణేశ్, పాఠకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

పెందుర్తి గ్రంథాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అతిథులు, పాఠకులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం శాఖా గ్రంథాలయంలో ఈ వేడుకలను సర్పంచి ప్రసాదరావు ప్రారంభించారు. ఎంఈవో-2 రవీంద్రబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొనాలని గ్రంథాలయ అధికారిణి వి.శిరీషా రాణి కోరారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచి ప్రసాదరావు, తదితరులు

(c) eenadu

మళ్లీ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ అనుబంధం

- కీలక ఒప్పందంపై రెండు దేశాల సంతకాలు
- ప్రభుత్వోద్యోగులు, మానవ వనరులకు సింగపూర్ శిక్షణ

విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు సింగపూర్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుస్థిర పట్టణాభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆర్థిక, రియల్‌టైమ్ ఏకసమిక్ గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి అంశాల్లో ఏపీకి సింగపూర్ ప్రభుత్వం సహకరిస్తుంది. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడిదారుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోంమంత్రి కె.షణ్ముగం సమక్షంలో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి లోకేశ్.. సింగపూర్ వాణిజ్యం, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి గాన్ సో హంగ్ ఈ ఒప్పందపత్రాల్ని శుక్రవారం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సింగపూర్ ప్రభుత్వం శిక్షణ ఇస్తుంది. ఒప్పందం అమలు పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన స్టీరింగ్ కమిటీకి లోకేశ్, గాన్ సో హంగ్ సారథ్యం వహిస్తారు. చంద్రబాబు, షణ్ముగం సలహాదారులుగా ఉంటారు. 2014-19 మధ్య రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ కన్సార్టియంను జగన్ ప్రభుత్వం తీవ్రంగా వేధించి రాష్ట్రం నుంచి తరిమేసింది. అప్పట్లో సింగపూర్‌కి ఎదురైన చేదు అనుభవాన్ని బట్టి ఆ దేశం మరోసారి ఏపీవైపు చూస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ చంద్రబాబుపై భరోసాతో... ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ సిద్ధమైంది. పెట్టుబడిదారుల సదస్సుకు రెండో పెద్ద బృందం సింగపూర్ నుంచే వచ్చింది.

సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న మంత్రి లోకేశ్, సింగపూర్ మంత్రి గాన్ సో హంగ్

సింగపూర్ వస్తోంది
సీఎం చంద్రబాబు

'సింగపూర్ ప్రభుత్వం మళ్లీ వస్తోంది. వారితో ఎంవోయూ కుదుర్చుకుంటున్నాం. ప్రపంచ బ్యాంకు ద్వారా కూడా మళ్లీ వస్తున్నారు. వారు అమరావతికి సాయం చేయడానికి కాదు.. రాష్ట్రం మొత్తానికి మార్గదర్శకంగా ఉంటారు. సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పాలనా విధానాలపై వారు మార్గదర్శనం చేస్తారు' అని జాతీయ పత్రికలు ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు చెప్పారు.

జూబ్లీహిల్స్ 'హస్త'గతం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఆధిక్యంతో భారాస అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారాస నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికల్లో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.



జూబ్లీహిల్స్‌లో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో భట్టి, పొన్నం తదితరులు

తొలిరౌండ్ నుంచి పైచేయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు సరిపడా 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. తుది ఫలితం వెల్లడయ్యే సరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారాస కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారాస ఉప ఎన్నికలో కోల్పోయింది.

పోరాడి ఓడిన భారాస

జూబ్లీహిల్స్‌లో భారాసకు మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరఫున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారాసలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో అయిదు భారాస, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారాస సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారాసకు తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేలలోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారాస గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారాస తరఫున కేటీఆర్ అన్నీ తానై ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి ఈసారి మరోసారి రంగంలోకి దిగారు. దీపక్‌రెడ్డి తరఫున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రధాన బాధ్యతను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. తమ పార్టీ.. భారాస, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం రూ.10వేల డిపాజిట్ గల్లంతైంది.

ఈ గెలుపు... బాధ్యతను మరింత పెంచింది: తెలంగాణ సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించడంతో కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే...

మొత్తం ఓట్లు	:	4,01,365	
ఈవీఎంలలో పోలైనవి	:	1,94,631	(48.49శాతం)
పోస్టల్ ఓట్లు	:	101	
ఇందులో చెల్లనివి		5	
కాంగ్రెస్	:	98,988	(50.83%)
భారాస	:	74,259	38.13%
భాజపా	:	17,061	8.76%
స్వతంత్రులు		1,608	0.83%
నోటా	:	924	0.47%
ప్రజాస్వామ్య పార్టీల కూటమి	:	232	0.12%
ఇతరులు	:	1,655	0.85%

ఎన్డీయే ప్రభంజనం

పట్నాలో భాజపా మద్దతుదారుల విజయోత్సాహం ★ పట్నాలో విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం, నేతల మధ్య సమన్వయ లోపంవల్ల విపక్ష కూటమి చతికిలపడింది. లోక్‌సభ ఎన్నికల్లో కొంత వెనుకబడ్డ తర్వాత హరియాణా, మహారాష్ట్ర, దిల్లీల్లో ప్రభంజనం.. తాజాగా బిహార్‌లో మళ్లీ విజయం ఎన్డీయేకు సరికొత్త ఉత్సాహాన్నిచ్చినట్లయింది.

- బిహార్‌లోని 9 డివిజన్లలోనూ ఎన్డీయే కూటమి భారీ విజయాలను నమోదు చేసింది. ముస్లిం ప్రాబల్యమున్న సీమాంచల్‌లాంటి ప్రాంతాల్లోనూ ఆర్జేడీని మట్టికరిపించింది. ముస్లిం-యాదవ్ సమీకరణాన్ని నమ్ముకున్న మహాగఠ్‌బంధన్ ఆ వర్గాలకు పట్టున్న చోట్ల పాగా వేయలేకపోయింది.
- ఈ ఎన్నికల్లో ఎన్డీయే తలకెత్తుకున్న మహిళ-యువత (ఎం-వై) సూపర్‌హిట్ కాగా.. ఆర్జేడీ పార్ములా ముస్లిం-యాదవ్ (ఎం-వై) అట్టర్ ఫ్లాప్ అయింది.
- ఎన్డీయే విజయంతో బిహార్‌లోని పట్నాలో, దేశ రాజధాని దిల్లీలో ఆయా పార్టీల సంబరాలు అంబరాన్నంటాయి. నీతీశ్ నివాసంవద్ద 'టైగర్ అభీ జిందా హై' అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఆయన ఇంకా అలసిపోలేదని, పాలించే సత్తా ఇంకా ఉందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.
- 32 సీట్లలో పోటీ చేసిన ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీ ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో ఆర్జేడీని దెబ్బతీసినట్లు తేలుస్తోంది.

ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపుర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 చోట్ల గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ హీనంగా 6 చోట్లే గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన కమ్యూనిస్టు పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుటుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వరీ హజారీ, సంజయ్ సారోగీ, మైథిలీ ఠాకూర్.

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహెబ్, సందీప్ సౌరవ్.

పార్టీల వారీగా గెలుపొందిన సీట్లు

భాజపా:	89 (20.08%)
జేడీయూ:	85 (19.25%)
ఆర్జేడీ:	25 (23%)
ఎల్జేపీ:	19 (4.97%)
కాంగ్రెస్:	6 (8.71%)
ఎంఐఎం:	5 (1.85%)
హెచ్ఏఎం:	5 (--)
ఆర్ఎల్ఎం:	4 (--)
సీపీఐ (ఎంఎల్)(లిబరేషన్):	2 (2.84%)
ఇండియన్ ఇంక్లూసివ్ పార్టీ:	1 (--)
సీపీఎం:	1 (0.60%)
బహుజన్ సమాజ్‌పార్టీ:	1 (1.62%)
నోటా:	(1.81%)

- జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10 శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

- 125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరుతో దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.
- దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని మోదీ ప్రచారం చేయడం కలిసివచ్చింది.
- ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు అసంఘటిత రంగంలో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.
- హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతో పాటు మరికొన్నింటిని అమలు చేస్తామని చెప్పిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ఆయన హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.
- మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది. రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

బిహార్‌లో ఎన్డీయే విజయం చరిత్రాత్మకం: చంద్రబాబు

ఈనాడు, అమరావతి: బిహార్‌లో ఎన్డీయే ఘనవిజయం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రగతిశీల పాలనా సామర్థ్యంపై ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని 'ఎక్స్' వేదికగా కొనియాడారు.

మోదీపై ప్రజా విశ్వాసం రుజువైంది: పవన్‌కల్యాణ్

మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని.. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై ప్రజావిశ్వాసం: లోకేశ్

ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న ప్రజా విశ్వాసానికి బిహార్‌లో ఎన్డీయే గెలుపు నిదర్శనమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

జలం నుంచి వచ్చింది... జనం ముందుంది!!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖలోని సాగర్‌నగర్ ఈపీడీసీఎల్ కార్యాలయం సమీప తీరానికి శుక్రవారం సముద్రంలో నుంచి కొట్టుకొచ్చిన శంఖం ఇది. సముద్ర జీవరాశులైన నత్తలే గవ్వలు, శంఖాలుగా రూపాంతరం చెందుతాయి. ఇక్కడ బీచ్‌లో లభ్యమైన శంఖం (నత్త) శాస్త్రీయనామం రామోస్ మ్యూరెక్స్ అని సముద్ర అధ్యయన శాస్త్రవేత్త పేర్కొన్నారు. సముద్ర గ్యాస్ట్రోపాడ్ మొలస్కా జాతికి చెందిన జీవి అని వివరించారు. వీటిని గృహాలంకరణకు, గవ్వలు, ప్రత్యేకమైన శంఖాలుగా తీర్చిదిద్దుతారన్నారు. వేట సమయంలో కొందరు మత్స్యకారులు నత్తల మాంసాన్ని తినేసి డొప్ప ఆకారంలో ఉండే పై భాగాన్ని సముద్రంలో పడేయడంతో ఇలా ఒడ్డుకు కొట్టుకొచ్చి ఉంటుందని, ఇలా రావడం అరుదుగా జరుగుతుందని వెల్లడించారు. నత్త ఒక్కసారి నిద్రించడం మొదలుపెడితే దాదాపు మూడేళ్ల వరకు లేవదని పేర్కొన్నారు.

కార్ల ర్యాలీ ప్రారంభం

కార్ల ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్.ఎస్. ధాలివాల్

సింధియా, న్యూస్‌టుడే: 'ఐఎన్ఎస్ ఉదయగిరి' నౌక ప్రారంభానికి గుర్తుగా ఈ ఏడాది అక్టోబరు 29న గుజరాత్‌లోని లోథల్‌లో ప్రారంభమైన ర్యాలీ ముంబయి, గోవా, కొచ్చి, చెన్నై మీదుగా విశాఖపట్నం చేరుకుంది. ఈ ర్యాలీ కోల్‌కతాలో ముగియనుండగా విశాఖలో నేవల్ డాక్‌యార్డు అడ్మిరల్ సూపరింటెండెంట్ రియర్ అడ్మిరల్ ఆర్.ఎస్.ధాలివాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్‌షిప్ డిజైన్ బ్యూరో డైరెక్టర్ జనరల్ రియర్ అడ్మిరల్ సుజిత్ బరి, షిప్‌యార్డు డైరెక్టర్ (కార్పొరేట్ ప్లానింగ్) కమొడోర్ రాకేష్ ప్రసాద్, నేవీ అధికారులు, ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదు

ఆచార్య కె.సి.రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న డి.ఎస్.వర్మ తదితరులు

సీతంపేట, న్యూస్‌టుడే: సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, కృత్రిమ మేధ అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నా పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్(ఆర్‌జీయూకేటీ) పూర్వ ఉపకులపతి ఆచార్య కె.సి.రెడ్డి అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గ్రంథాలయ ఉపాధ్యక్షుడు టి.ఎస్.ఆర్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం విపరీతమైన పోటీ ఉన్నందున గ్రంథాలయ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి డి.ఎస్.వర్మ, బాలబాట పత్రిక సంపాదకురాలు కె.ఎస్.వి.రమణమ్మ, డి.వి.సూర్యారావు, చల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా 'భాగస్వామ్య' సదస్సు!

వన్‌టౌన్, కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శుక్రవారం ఆరంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు కోలాహలంగా సాగింది. ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేశారు.

రిజిస్ట్రేషన్ల విభాగం వద్ద..

అలరించిన నృత్య ప్రదర్శన

హాజరైన ప్రజాప్రతినిధులు: సదస్సుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అనిత, పయ్యావుల కేశవ్, రవీంద్ర, టీజీ.భరత్, పార్థసారథి, సంధ్యారాణి, సవిత, కొండపల్లి శ్రీనివాస్, ఎం.రాంప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, ఎంపీలు శ్రీభరత్, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్‌లు గణబాబు, చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, గంటా, బండారు, కూన రవికుమార్, విష్ణుకుమార్‌రాజు, సుందరపు విజయకుమార్, మాధవి, కళా వెంకట్రావు, అదితి గజపతిరాజు, నాయకులు గండిబాబ్జీ, సీతంరాజు సుధాకర్, తాతబ్బాయి, ప్రణవ్‌గోపాల్, దువ్వారపు రామారావు పాల్గొన్నారు.

పలువురి ఆసక్తి: విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతంగా సాగుతోందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పర్యాటకశాఖ స్టాల్‌ను, పర్యాటక ప్రాంతాల వివరాలు తెలిపే కియోస్క్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది ఆసక్తి చూపుతున్నారని, ఇప్పటికే పలు ఒప్పందాలు జరిగాయన్నారు. అనంతరం హస్తకళల ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు.

ప్రవేశద్వారం వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు

ఒప్పంద పత్రాలు చూపుతున్న ఓల్గా ఫెలిక్ సోవన, కంచర్ల రత్నకుమార్

రష్యాతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎంవోయూ

కంచరపాలెం, న్యూస్‌టుడే: రష్యాలోని ప్రభుత్వ మెటలర్జికల్ కళాశాలతో కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రష్యన్ ప్రతినిధులు, రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ గుమ్మల గణేశ్‌కుమార్ సమక్షంలో రష్యా ప్రభుత్వ మెటలర్జికల్ కళాశాల ప్రిన్సిపల్ ఓల్గా ఫెలిక్ సోవన, కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కంచర్ల రత్నకుమార్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రత్నకుమార్ మాట్లాడుతూ గతంలో రెండుసార్లు రష్యన్ ప్రతినిధులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారని, మౌలిక వసతులు, లేబరేటరీ వంటివి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇక్కడ మెటలర్జీలో డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి నేరుగా రష్యాలోని పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారన్నారు.

చేనేత, హస్త కళాకారులకు ఆర్థిక దన్ను

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: చేనేత, హస్త కళాకారులకు ఆర్థిక వెన్నుదన్ను లభించేలా ఆయా ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025లో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్‌లో చేనేత, జౌళి శాఖలకు చెందిన మూడు స్టాళ్లను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణితో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఓడీ-ఓపీ(వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్) అవార్డులు గెలుచుకున్న, అదేవిధంగా ఈ ఏడాది ఓడీ-ఓపీ అవార్డుల కోసం ఎంపిక చేసిన 34 ఉత్పత్తులను పరిశీలించారు. మంత్రి సవిత మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, హస్త కళారూపాల విక్రయాలు పెరిగేలా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్లు, బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భాగస్వామ్య సదస్సులో స్టాళ్ల ఏర్పాటు చేయడం ద్వారా చేనేత, హస్త కళాకారులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. చేనేతలకు 15 శాతం రాయితీతో నూలు అందిస్తున్నామన్నారు. 50ఏళ్లు నిండిన నేతన్నలకు పింఛను అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వ, తదితరులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లతో మధుమేహం నియంత్రణ

ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలిస్తున్న డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు, నిత్యం శారీరక శ్రమతో మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా అన్నారు. ప్రపంచ మధుమేహ నియంత్రణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వాల్తేర్ రైల్వే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబీకులు మెరుగైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. అనంతరం ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించారు. ఆసుపత్రి సీఎంఎస్ డాక్టర్ శరత్‌బాబు, ఇండస్ ఆసుపత్రి వైద్యులు సునీత, సుజాత పాల్గొన్నారు.

'బిహార్‌లో మోదీ ప్రభంజనం'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడంతో నగరంలో భాజపా శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ హాజరయ్యారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ అతిపెద్ద రాష్ట్రాల్లో ఒకటైన బిహార్‌లో మోదీ ప్రభంజనం వీచిందన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ విశ్వశక్తిగా ఎదిగిందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంబరాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, పి.వి.ఎన్.మాధవ్ తదితరులు

'తపాలా' టేబుల్ టెన్నిస్ విజేతలకు పతకాల ప్రదానం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే అని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి అన్నారు. 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ పోటీలు ఎంవీపీకాలనీ స్పోర్ట్స్ ఎరినాలో శుక్రవారం ముగిశాయి. ఆమె మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా 14 పోస్టల్ సర్కిళ్ల నుంచి 290 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. మహిళల విభాగంలో విజేతగా పశ్చిమబెంగాల్ జట్టు, రన్నరప్‌గా గుజరాత్ జట్టు నిలిచింది. పురుషుల విభాగంలో విజేతగా తెలంగాణ జట్టు, రన్నరప్‌గా తమిళనాడు జట్టు నిలిచింది.

★ పురుషుల సింగిల్స్ విభాగంలో ఆకాష్‌నాథ్ (పశ్చిమ బెంగాల్) ప్రథమ, పవన్‌కుమార్ (తెలంగాణ) ద్వితీయ, మహిళల సింగిల్స్ విభాగంలో పౌలామిదాస్ (పశ్చిమబెంగాల్) ప్రథమ, అభినయ (తమిళనాడు) ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీదేవి పతకాలు, బహుమతులు అందజేశారు. వాల్తేరు డీఆర్‌ఎం లలిత్ బోహ్రా, అర్జున అవార్డు గ్రహీత (బాక్సింగ్) సీరా జయరాం, విశాఖ, కర్నూలు రీజియన్ల పోస్టుమాస్టర్ జనరల్స్ వి.ఎస్.జయశంకర్, డాక్టర్ వెన్నం ఉపేందర్, విశాఖపట్నం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఎస్.వి.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు పతకాలు అందించిన ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి తదితరులు

సామాజిక సేవలకు ప్రాధాన్యం

కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ అధ్యక్షుడు రచిత్‌భన్సాల్, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని 'రౌండ్ టేబుల్ ఇండియా' సంస్థ జాతీయ అధ్యక్షుడు రచిత్‌భన్సాల్ అన్నారు. శుక్రవారం హోటల్ దసపల్లాలో సంస్థ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రచిత్‌భన్సాల్ మాట్లాడుతూ.... యువ నిపుణులు, యువ వ్యాపారవేత్తలతో కూడిన రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ దేశ నిర్మాణానికి కట్టుబడిన సేవా సంస్థ అని అన్నారు. సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకొచ్చేందుకు నిత్యం కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు కౌశిక్, రోహిత్, సీతారామరాజు, వికాస్, భువన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- కాంత
రాములమ్మ- జిగిరీస్
తాతా- జటాధర
సప్తగిరి- మాస్ జాతర

ఆకట్టుకున్న దీపారాధన

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆరోవార్డు ఆటోబస్టాప్ దరి శిర్డీ పద్మసాయి ఆలయంలో కార్తిక మాసోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సాయిబాబా మందిరంలో శివలింగం ఆకృతిలో, 108 శివలింగాలు, జంట నాగుల వద్ద భక్తులు దీపాలను అలంకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో (తితిదే) తృతీయ పవిత్రోత్సవాలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. సకల దేవతలను ఈ పవిత్రోత్సవాలకు ఆహ్వానం పలికే క్రమంలో ముందుగా విశ్వక్సేనునికి పూజలు నిర్వహించారు. శనివారం పవిత్ర ప్రతిష్ఠ, స్నపన తిరుమంజనం, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు పవిత్ర సమర్పణ, సోమవారం సాయంత్రం 6 నుంచి 8 వరకు పూర్ణాహుతి ఉంటుందన్నారు. అలాగే మూడు రోజుల పాటు ఉదయం 10.30 నుంచి 11.30 వరకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నామని ఆలయ ఏఈఓ జగన్నాథాచార్యులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పద్మనాభం, న్యూస్‌టుడే: ?: గొల్లల ఎండాడ కూడలి నుంచి ముబారక్‌కాలనీకి వెళ్లే దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. - శ్రీనివాస్, స్థానికుడు ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేపడతాం. - సాయిరాం, ఏఈ

?: బక్కన్నపాలెం(మధురవాడ) నవోదయకు వెళ్లే దారిలో స్తంభాలకు విద్యుత్ దీపాలు అమర్చలేదు. - స్థానికులు ✓: త్వరలో విద్యుత్ దీపాలు అమర్చేలా చర్యలు తీసుకుంటాం. - గాయత్రి, విద్యుత్ ఏఈ

?: వరాహగిరినగర్ (ఎండాడ)లో వీధి దీపాలు వెలగడం లేదు. - వరాహగిరినగర్ వాసులు ✓: పరిశీలించి మరమ్మతులు చేపడతాం. - సాయిరాం, విద్యుత్ ఏఈ

?: ఓజోన్ వ్యాలీ (మధురవాడ)లో రోడ్డు గతుకులమయంగా ఉంది. - చాణిక్య, స్థానికుడు ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, ఏఈ

?: సన్‌కళాశాల (సాగర్‌నగర్) దారిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - రవిశంకర్ ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

వెలగని వీధి దీపాలు.. వదలని అంధకారం

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, కాలనీల్లో సాయంత్రం అయితే చాలు అంధకారం అలుముకుంటోంది. ఓ వైపు ఓల్టేజీ సమస్య, మరో వైపు నిర్వహణ లోపం, నాణ్యత లేని నాసిరకం దీపాలు కొద్దిరోజులకే పాడైపోవడం వంటి సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. వీధి దీపాల నిర్వహణకు ప్రతినెలా లక్షల రూపాయలు వెచ్చిస్తున్నా పలు ప్రాంతాలు చీకట్లోనే మగ్గుతుండటం పట్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

★ భీమిలి ఎగువపేట, నేర్లవలసకాలనీ, రొట్టెలవీధి, తోటవీధి, చినబజారు ప్రాంతాల్లో ఓల్టేజీ హెచ్చుతగ్గులతో తరచూ సమస్యలు ఏర్పడుతున్నాయి. తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లోని కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. బీచ్‌రోడ్డు, తీర గ్రామాల్లో త్వరగా వీధి దీపాలు పాడైపోతున్నాయి.

★ పాత పరిదేశిపాలెం కాలనీ, పెదనాగమయ్యపాలెం ఎన్టీఆర్ కాలనీల్లో వీధి దీపాలు లేవు. ★ భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్మించిన దాదాపు నలభై ఎన్టీఆర్, జగనన్న లే అవుట్లలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. కొన్ని చోట్ల అక్కడక్కడా తప్పితే వీధి దీపాలే లేవు. ★ గ్రామాల కూడళ్ల వద్ద తప్పితే రహదారుల వెంబడి అంధకారం ఉండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

పెదనాగమయ్యపాలెం ఎన్టీఆర్ కాలనీలో..

★ మారికివలస నుంచి కాపులుప్పాడ వుడా లేఅవుట్ మార్గంలో పలుచోట్ల వెలగడం లేదు. బీచ్‌రోడ్డు నుంచి బోయపాలెంకి వెళ్లే మార్గం.. ఉప్పాడ నుంచి జేవీ అగ్రహారానికి పోయే మార్గంలోనూ ఇదే దుస్థితి. ★ ఆనందపురం, పద్మనాభం మండలాల శివారు గ్రామాల్లోనూ పలుచోట్ల చీకటిగా ఉంటోంది. ★ మధురవాడ, పీఎంపాలెం, సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, ముసలయ్యపాలెం, రుషికొండ, ఎండాడ, సింగపూర్ లేఅవుట్ ప్రాంతాల్లోనూ తరచూ వీధి దీపాలు వెలగక నివాసితులు అవస్థలు పడుతున్నారు.

భీమిలి ఎగువపేటలో చీకటి

రూ.కోట్లు వెచ్చిస్తున్నా..: జీవీఎంసీ పరిధిలోని ఎనిమిది జోన్లలో 1.18 లక్షల వీధి దీపాలు ఉన్నాయి. భీమిలి, మధురవాడ జోన్‌లలో 30 వేలకి పైగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు బీఅండ్‌ఆర్ సంస్థకి అప్పగించారు. ఒక్కొక్క వీధి దీపంపై నెలకి రూ.83 ఖర్చు చేస్తున్నారు. ఈ విధంగా దాదాపు రూ. కోటి వరకూ ఖర్చు చేస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాలైన ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో దాదాపు 8 వేల వరకూ వీధి దీపాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు ఆయా పంచాయతీల్లో ఏడాదికి రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకూ వెచ్చిస్తున్నారు.

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.6 కోట్లకు టోకరా

ఎండాడ, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ.6 కోట్లు నష్టపోయారు. విశాఖలోని మధురవాడ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తికి 'ఫేస్‌బుక్', ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ మహిళ పరిచయమైంది. చాటింగ్ ద్వారా ఆమెపై నమ్మకం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని మోసపూరిత యాప్‌ల పేర్లు చెప్పి పెట్టుబడి అవకాశాలు, లాభాల గురించి ఆతనికి వివరించి ఆసక్తి కలిగేలా చేసింది. దీంతో ఆన్‌లైన్ ద్వారా కొందరు అతడిని సంప్రదించి పెట్టుబడి సంబంధిత కంపెనీలకు చెందిన బ్యాంకు ఖాతాలుగా కొన్ని నెంబర్లు పంపించారు. ముందుగా ఈ ఏడాది జులైలో రూ.50 వేలు, మరోసారి రూ.5 లక్షలు పంపించాడు. కొన్ని రోజుల తర్వాత సంబంధిత మహిళ తాలూకా మామగా మరో వ్యక్తి అతన్ని సంప్రదించి ట్రేడింగ్ కంపెనీ గురించి చెప్పి పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. దీంతో సుమారు రెండు నెలల వ్యవధిలో వివిధ ఖాతాలకు మొత్తం రూ.6 కోట్లు పంపించాడు. అప్పటి వరకు పెట్టిన పెట్టుబడికి లాభం తీసుకోవాలంటే ముందుగా రూ.20 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించమని వారు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో అతను నగదు ఇవ్వడానికి ఒప్పుకోకపోవడంతో బెదిరింపులకు దిగారు. నకిలీ లీగల్ నోటీసులు పంపించి భయపెట్టే ప్రయత్నం చేశారు. దీంతో వారి వ్యవహారంపై అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. నగరానికి చెందిన మరో మహిళ ఐదే తరహా మోసానికి గురై రూ.2.5 కోట్లు పోగొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ట్రేడింగ్ పేరిట భారీ ఎత్తున జరిగిన నగదు మోసంపై సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు అధునాతన సాంకేతిక విధానాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, ఈ తరహా వ్యక్తులు ఎవరైనా ఎదురైతే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ బందోబస్తు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పెదవాల్తేరు వైపు నుంచి వాహనాలు రాకుండా పలు చర్యలు తీసుకున్నారు. ముందుగా శ్రీ కరకచెట్టు పోలమాంబ ఆలయం నుంచి వాహనాలు ఏయూ వైపు రాకుండా స్టాపర్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా మూడో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ఏయూ వైపు వెళ్లే వాహనాలను అడ్డుకున్నారు.

అవీ-ఇవీ

జాతరగట్టు దుర్గాలమ్మకు పూజలు

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో శుక్రవారం కార్తిక మాసం కృష్ణపక్షం దశమి పురస్కరించుకుని కుంకుమార్చన, పుష్పార్చన పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన చేపట్టారు. పల్లా దేముడు, పిల్లా రమణ, పిల్లా వెంకటరమణ, పిల్లా చంద్రశేఖర్, సూరిబాబు, నాగోతి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు దీపోత్సవ ఆహ్వాన పత్రిక

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఈ నెల 19న పద్మనాభంలో జరిగే అనంత పద్మనాభస్వామి దీపోత్సవానికి రావాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆలయ కార్యనిర్వహణాధికారి రాజు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎంవీపీ కాలనీలోని నివాసం వద్ద ఎమ్మెల్యేను కలిసిన ఈఓ 19న సాయంత్రం 5.30 గంటలకు దీపోత్సవం ప్రారంభమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై గంటా ఆరా తీశారు.

ఎమ్మెల్యే గంటాకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఈఓ

దంత వైద్య శిబిరానికి స్పందన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా గీతం దంతవైద్య కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దంత సంరక్షణ వంటి అంశాలపై నగర పరిధి పలు పాఠశాలలకు చెందిన అనాథ బాలలకు ఉచితంగా పరీక్షలు చేసి నోటి ఆరోగ్యం ప్రాధాన్యత, ఆహారం తీసుకున్న అనంతరం పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలల్లో ఏడాది పొడవునా 'శిశు గీతం' పేరిట ప్రత్యేక దంత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.నరసింహారావు పేర్కొన్నారు. బాలలకు పోటీలు నిర్వహించి బహుమతులతో పాటు పండ్లు, కేకులు అందజేశారు. ఆయా వైద్య విభాగాధిపతి డాక్టర్ సి.శ్రీనివాసకుమార్, పి.జయలక్ష్మి, బి.నళిని, పి.కోమలి, సీహెచ్ పద్మజ తదితర వైద్యులు పాల్గొన్నారు.

బాలుడికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

జూద శిబిరంపై దాడి

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జీవీఎంసీ రెండో వార్డు వలందపేట నిర్మానుష్య ప్రాంతంలో జూదమాడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేశారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ భరత్ కుమార్‌రాజు సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. వీరి నుంచి రూ.34,250 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఘనంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై ఘనంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

సింహగిరిపై వైభవంగా అమ్మవారి తిరువీధి

ఆలయ బేడామండపంలో తిరువీధి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వైభవోపేతంగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మి అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను ఆలయ బేడామండపంలో ఊరేగించారు. అనంతరం విశేష కుంకుమార్చన జరిపారు.

దేవస్థానానికి త్వరలోనే రెగ్యులర్ ఈవో

రూ.1.37 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన గంటా

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానానికి త్వరలోనే రెగ్యులర్ ఈవో నియామకం జరుగుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 98వ వార్డు పాత గోశాల నుంచి పాత అడివివరం వరకు బీఆర్టీఎస్ రహదారిలో రూ.1.37 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ దేవస్థానానికి పూర్తిస్థాయి ఈవో లేకపోవడం వల్ల అనేక అంశాలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. భక్తులు సింహగిరిపై ఒకటి, రెండు రోజులు బస చేసే అవకాశం లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేవస్థాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. సింహాచలం క్షేత్రానికి ఆధ్యాత్మిక శోభ వెదజల్లేలా విద్యుద్దీపాలంకరణ చేశామన్నారు. సింహాచలం గొప్పతనాన్ని తెలియజేసేలా ఆర్చిలు, నామాలు, డిజైన్ లైటింగ్‌లకు నిధులు సమకూర్చడానికి మేయర్ సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. బీఆర్టీఎస్ టీడీఆర్‌ల సమస్య కొలిక్కి వచ్చిందని, కమిటీ సానుకూలమైన నివేదిక ఇచ్చిందన్నారు. పంచగ్రామాల భూసమస్య త్వరలో పరిష్కారమవుతుందన్నారు. మేయర్ పీలా మాట్లాడుతూ నగరంలో ప్రతి వీధిలైటు వెలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. కార్పొరేటర్ పీవీ నరసింహం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు చిక్కాల విజయ్‌బాబు, పంచదార్ల శ్రీనివాస్, బూర్ల కనకారావు, గుసిడి అవినాశ్, తోట మధు, శీర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్విచ్ఛాన్ చేసి వీధిదీపాలను ప్రారంభిస్తున్న మేయర్ పీలా, ఎమ్మెల్యే గంటా, తదితరులు

సింహాచలం బీఆర్టీఎస్ రహదారిలో ఎల్ఈడీ వీధిదీపాల వెలుగులు

విగతజీవిగా తాబేలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ ఇస్కాన్ కేంద్రం ప్రాంత తీరానికి సముద్రంలో నుంచి శుక్రవారం ఓ తాబేలు విగతజీవిగా చేరింది. పడవల ఇంజిన్ చక్రాలు తగిలి లేదా వలల్లో చిక్కుకున్న సందర్భాల్లో భయాందోళనకు గురై ఇలా మృత్యువాత పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జాలర్లు పేర్కొంటున్నారు. సాగరజలాల్లో చాలా లోపల ఆహ్లాదకర వాతావరణంలో మనుగడ సాగించే వీటికి ఇలాంటి దుస్థితి తలెత్తడం పట్ల పర్యావరణ ప్రేమికులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

జనసేనలో చేరికలు

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ నాలుగో వార్డుకు చెందిన పలువురు యువతీ, యువకులు వార్డు అధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీలోకి చేరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ మొత్తం 20 మందికి పార్టీ కండువా (ఎండాడలో) కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో భీమిలి నియోజకవర్గంలో జనసేన మరింత బలోపేతం అవుతుందని, స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర కార్పొరేషన్ సభ్యుడు పిల్లా బాలు, 8వ వార్డు జనసేన అధ్యక్షుడు శ్రీనివాస్, నాగరాజు, బి.రాజు, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి చేరిన వారితో పంచకర్ల సందీప్

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: అడివివరం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. గ్రంథాలయాధికారి ఎన్.వి.నరసింహం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. వారం రోజుల పాటు విద్యార్థులు, మహిళలు, పాఠకులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి తెలిపారు. తొలుత బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థలదాత దాసరి సన్యాసయ్య శెట్టి, విశ్రాంత తహసీల్దార్ బి.సత్యనారాయణ, కార్మిక నాయకుడు రాజు, న్యాయవాది కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా భీమిలి డివిజనల్ అభివృద్ధి అధికారి నిర్మలాదేవి అభివర్ణించారు. ఆనందపురం శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. పాఠకులు, విద్యార్థులతో గంథాలయాధికారి బి.అప్పారావు ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచి చందక లక్ష్మి, శ్రీనాధు నారాయణరావు, కొట్యాడ రెడ్డిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు కొట్యాడ రమాదేవి, పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ మురళీకృష్ణ, తదితరులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎస్.మహేష్, ఇతర నిర్వాహకులు పి.రాజేంద్రప్రసాద్ వర్మ, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డా.మురళీకృష్ణ, డైరెక్టర్ చంద్రశేఖర్ నివాళులర్పించారు. అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రియాంక, ఏవో సంతోశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అడివివరంలో గ్రంథాలయ వారోత్సవాల్లో బాలలు, రిసోర్స్‌పర్సన్లు

హిందీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

తగరపువలస, న్యూస్‌టుడే: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ పరీక్షల్లో తగరపువలస సాయిరవీంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ వాండ్రాసి సతీశ్ అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ధ్రువపత్రాలను అందించి మాట్లాడారు. పరిచయ్, ప్రాథమిక, మాధ్యమిక పరీక్షల్లో 32 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. హిందీ ఉపాధ్యాయురాలు పార్వతి, ప్రతిభచూపిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బోగెల కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలను అందిస్తున్న ప్రిన్సిపల్ సతీశ్, కరస్పాండెంట్ కృష్ణ, తదితరులు

దేశ భవితకు.. పిల్లలే వనరులు

మధురవాడ, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తుకు పిల్లలు అత్యంత విలువైన వనరులని, మంచి ఆరోగ్యం, శక్తితో పెంచి వారిలో ప్రతిభకు ప్రోత్సాహం అందించాలని మధురవాడ రవీంద్రభారతి పాఠశాల ఛైర్మన్ ఎం.ఎస్.మణి అన్నారు. సంబంధిత పాఠశాలలో శుక్రవారం పిల్లల భాగస్వామ్యంతో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద చిన్నారులచే పువ్వులు వేయించి నివాళులర్పించారు. అనంతరం గేయాలాపన, నృత్య ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అందించారు. ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్, ప్రిన్సిపల్ ఎన్.మోనికాదీప్తి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: చిట్టివలస శారదా పాఠశాల, రెయిన్‌బో గ్లోబల్ పాఠశాల, విజడమ్ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంస్థల డైరెక్టర్ అనుపమ జ్యోతిర్మయి, ఛైర్మన్ చంద్రమౌళి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ★ బీచ్‌రోడ్డులోని చిన ఉప్పాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కవిత ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ★ తగరపువలస శ్రీబాసర లీడ్స్ పాఠశాల, అవంతి కళాశాల, తిమ్మాపురం విజ్ఞాన్ వరల్డ్‌వన్ పాఠశాల, మూలకుద్దు కేథరిన్ పాఠశాలలో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పద్మనాభం, మద్ది, కొత్త కొవ్వాడ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

భీమిలి బాలసదనం హాస్టల్లో...

భీమునిపట్నం, న్యూస్‌టుడే: స్థానిక బాలసదనం హాస్టల్లో పర్యవేక్షక అధికారి ఆర్.ఊర్మిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలికలు పలు వేషధారణలతో అలరించారు. ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణాధికారి కె.హరికృష్ణ హాజరయ్యారు. బాలల సంక్షేమాధికారులు మమత, అనిజ పాల్గొన్నారు. భీమిలి సెడార్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రధానాచార్యులు కె.పల్లవి, పాఠశాల డైరెక్టర్ పాల్గొన్నారు.

చినఉప్పాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో..

మధురవాడ రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల ఛైర్మన్, ప్రిన్సిపల్ తదితరులు

భీమిలి సెడార్ పాఠశాలలో బాలికల నృత్య ప్రదర్శన

పీవీజీ రాజు సేవలు ఎనలేనివి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు వర్ధంతి శుక్రవారం జరిగింది. కృష్ణాపురంలోని దేవస్థానానికి చెందిన నృసింహ వనంలో ఉన్న పీవీజీ విగ్రహానికి అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ రంగాల్లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఏఈవో తిరుమలేశ్వరరావు, ఈఈ సీహెచ్.రమణ, డీఈఈ రామరాజు, పర్యవేక్షకులు సునీల్‌కుమార్, జీవీఎస్‌కే ప్రసాద్, మాజీ ట్రస్టీ నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నృసింహ వనంలో పీవీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విజయనగరం మాజీ సంస్థానాధీశుడు, మాన్సాస్ వ్యవస్థాపక ఛైర్మన్, భీమిలి మాజీ ఎమ్మెల్యే డా.పీవీజీ రాజు వర్ధంతి ఆదర్శహిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పాతబస్‌స్టాండ్ వద్దనున్న ఆయన విగ్రహానికి ప్రేమీమండలి అధ్యక్షుడు కె.రామకృష్ణారావు, గౌరవాధ్యక్షుడు జి.నూకరాజు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

భీమిలిలో...

రుషికొండ బీచ్‌లో అభివృద్ధి పనులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో రుషికొండ బీచ్‌లో జీవీఎంసీ, ఏపీటీడీసీ ఇంజినీరింగ్ విభాగాధికారుల పర్యవేక్షణలో ప్రజా మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్, ఏపీ పర్యాటక శాఖ మంజూరు చేసిన రూ.55 లక్షల నిధులతో చేపట్టే ఈ పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. బ్లూఫ్లాగ్ బీచ్‌లో భాగంగా ఇక్కడ తీరానికి వస్తున్న సందర్శకుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండటంతో అందుకు తగిన విధంగా సదుపాయాలు కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి వినియోగంలోకి తెస్తామని చెబుతున్నారు.

రుషికొండ తీరంలో జరుగుతున్న పనులు

పింఛనుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జిల్లా ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డి.డి.ప్రసాదరావు కోరారు. భీమిలి తాలూకా ప్రభుత్వ పింఛనుదారుల సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు టి.భీమారావు అధ్యక్షతన శుక్రవారం భీమిలిలో నిర్వహించారు. రానున్న మూడేళ్ల పదవీ కాలానికి భీమిలి తాలూకా పింఛనుదారుల సంఘం అధ్యక్షునిగా టి.భీమారావు, ప్రధాన కార్యదర్శిగా కె.ఎస్.నాయుడు, కోశాధికారిగా పి.రామకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం.ఆనందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. 75 ఏళ్లు దాటిని పింఛనుదారులను సత్కరించారు. డీఏ పాత బకాయిలతో పాటు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) కింద చికిత్సలు చేయించుకున్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ సత్వరమే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. జిల్లా పింఛనుదారుల సంఘం కోశాధికారి రమణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణమూర్తి, భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాల నుంచి ప్రభుత్వ పింఛనుదారులు పాల్గొన్నారు.

75 ఏళ్లు దాటిన పింఛనుదారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

(c) eenadu

విశాఖ తూర్పు

వైద్య విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

విజేతలతో వైద్యాధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఇటీవల ఒడిశాలోని పూరీ వేదికగా జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జరీ (ఐఏపీఎస్) వార్షిక సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల పీజీలు పాల్గొన్నారు. సదస్సులో పలు అంశాలపై పరిశోధక పత్రాలు సమర్పించి అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన డాక్టర్ సుస్మిత, డాక్టర్ వంశీసూర్య, డాక్టర్ అనూషను శుక్రవారం ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: ఎంవీపీకాలనీ రోప్‌వే నుంచి డీఆర్‌డీపీ కార్యాలయం వరకు రహదారిపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దుర్వాసన భరించలేకున్నాం. – బొట్టా కుసుమ, స్థానికులు ✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – బోయిన శ్రీనివాస్, శానిటరీ అధికారి

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే ?: పదోవార్డు ఆదర్శనగర్, నేతాజీనగర్‌లలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. అవి కుట్టడంతో వ్యాధుల బారిన పడుతున్నాం. – సత్యనారాయణ, ఉపాధ్యాయుడు. ✓: పరిశీలించి మీ ప్రాంతాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – మంగరాజు, మలేరియా అధికారి.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు పాతవెంకోజీపాలెం కాలువల్లో పూడికలు తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. – శ్రీనివాసరావు, పాతవెంకోజీపాలెం. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – కిషోర్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు టీఐసీ పాయింట్, జ్యోతినగర్ ప్రాంతాల్లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నిలిచి పోయింది. దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – సత్యనారాయణ, జ్యోతినగర్ ✓: సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగించి మురుగు పారుదల అయ్యేలా చూస్తాం. –ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

తీర్థయాత్రలు చేసొద్దాం రండి..!

విశాఖడిపో నుంచి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో తీర్థయాత్రలు చేసే భక్తులకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెస్తున్నామని విశాఖపట్నం ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ ఎ.మణిమాధురి తెలిపారు. పంచారామాలు, శ్రీశైలం, శబరిమలకు వెళ్లే భక్తులు బృందాలుగా ఏర్పడితే బస్సు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.

★ **ఉత్తరాంధ్రలోని ఆలయాలు..:** శ్రీకాకుళం జిల్లాలోని శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీకూర్మనాథస్వామి ఆలయం, అరసవెల్లి సూర్యనారాయణస్వామి ఆలయం, విజయనగరంలోని రామతీర్థం, రామనారాయణ (రామబాణం)ఆలయాలకు వెళ్లాలనుకునే 30 మంది భక్తులు బృందంగా వస్తే ఆర్టీసీ బస్సులు సమకూరుస్తామన్నారు. ఆయా ప్రాంతాలకు బస్సులు ఉదయం విశాఖలో బయల్దేరి సాయంత్రానికి తిరిగి విశాఖ వస్తామన్నారు. టికెట్ ధర ఒక్కొక్కరికి డీలక్స్ బస్సులో రూ. 750, సూపర్‌లగ్జరీలో రూ. 800గా నిర్ణయించామన్నారు.

★ **పంచారామాలకు:** పంచారామాలకు ఇప్పటి వరకు 11 ప్రత్యేక సర్వీసులు వెళ్లాయి. శనివారం సాయంత్రం విశాఖలో బయల్దేరే బస్సులు ఆదివారం పంచారామాల సందర్శన అనంతరం సోమవారం ఉదయం విశాఖ చేసుకుంటాయి. ఆదివారం సాయంత్రం బయల్దేరే బస్సులు సోమవారం పంచారామాలు పర్యటన తర్వాత మంగళవారం ఉదయానికి నగరానికి చేరుకుంటాయి.

శబరిమల యాత్రలు..

★ **ఐదు రోజుల యాత్ర:** విశాఖ నుంచి విజయవాడ, మేల్‌మరుతూర్, ఎరుమేలి, పంబా దర్శించుకుని తిరుగు ప్రయాణంలో శ్రీపురం, కాణిపాకం, తిరుపతి, విజయవాడ మీదుగా విశాఖ చేరుకుంటుంది. టికెట్ ధరలు ఒక్కొక్కరికి సూపర్ లగ్జరీ, అల్ట్రాడీలక్స్‌ల్లో రూ. 6,600, ఇంద్ర సర్వీసులో రూ. 8,500గా నిర్ణయించారు.

★ **ఆరు రోజులు..:** విశాఖ నుంచి విజయవాడ, కాణిపాకం, శ్రీపురం, భవాని, పళని, ఎరుమేలి, పంబా దర్శించుకుని తిరుగు ప్రయాణంలో తిరుపతి, శ్రీకాళహస్తి, అన్నవరం మీదుగా విశాఖపట్నం చేరుకుంటుంది. టికెట్ ధరలు ఒక్కొక్కరికి సూపర్ లగ్జరీ, అల్ట్రాడీలక్స్‌లో రూ. 7,000, ఇంద్ర సర్వీసులో రూ. 9,000గా నిర్ణయించారు.

★ **ఏడు రోజులు..:** విశాఖ నుంచి విజయవాడ, కాణిపాకం, శ్రీపురం, భవాని, పళని, ఎరుమేళి, పంబా దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మదురై, రామేశ్వరం, తిరుపతి, శ్రీకాళహస్తి, విజయవాడ, ద్వారపూడి, అన్నవరం మీదుగా విశాఖ చేరుకుంటుంది.

★ టికెట్ ధరలు ఒక్కొక్కరికి సూపర్ లగ్జరీ, అల్ట్రాడీలక్స్‌లో రూ. 7,600, ఇంద్ర సర్వీసులో రూ. 10వేల చొప్పున నిర్ణయించారు.

★ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు ఈనెల 23న జరుగుతున్న నేపథ్యంలో పుట్టపర్తికి, కార్తిక మాసం చివరి సోమవారం ఈనెల 17న కావడంతో 16న శ్రీశైలానికి, వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి 15న ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్నారు.

22న మొదటి బస్సు ప్రయాణం..

★ ఈ ఏడాది విశాఖ పట్నం డిపో నుంచి 18 బస్సులు శబరిమలకు ప్రత్యేకంగా నడుపుతున్నామని ఇన్‌ఛార్జి డీఎం మణిమాధురి తెలిపారు. ఇప్పటికే ఐదు బస్సులు స్వాములు బుక్ చేసుకున్నారన్నారు. మొదటి బస్సు ఈనెల 22న శబరిమల బయల్దేరి వెళ్తుతుందన్నారు. వివరాలకు 99592 25594, 83092 65666 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎ.మణిమాధురి, విశాఖపట్నం డిపో ఇన్‌ఛార్జి మేనేజర్

గ్రంథాలయాలను ఉపయోగించుకుంటే ఉత్తమ ఫలితాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. శుక్రవారం కృష్ణా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను చదివితే అపార విజ్ఞానం సొంతమవుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలుస్తారన్నారు. కళాశాల గ్రంథపాలకులు ఎం.శ్రీనివాసప్రసాద్, కళాశాల ఉప ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు కె.రవిబాబు, ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు

భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ బందోబస్తు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పెదవాల్తేరు వైపు నుంచి వాహనాలు రాకుండా పలు చర్యలు తీసుకున్నారు. ముందుగా శ్రీ కరకచెట్టు పోలమాంబ ఆలయం నుంచి వాహనాలు ఏయూ వైపు వెళ్లకుండా స్టాపర్స్ ఏర్పాటు చేశారు. అదే విధంగా మూడో పట్టణ పోలీసు స్టేషన్ నుంచి ఏయూ వైపు వెళ్లే వాహనాలను అడ్డుకున్నారు. పాస్‌లు ఉన్న కార్లు, ఇతర వాహనాలను మాత్రమే అనుమతించారు. అలాగే కార్లను వరుస పద్ధతిలో ఏర్పాటు చేశారు.

ఏయూ వైపు వెళ్లే రహదారిలో స్టాపర్స్ ఏర్పాటు

కార్ల పార్కింగ్ ఇలా..

20, 28 వార్డుల తెదేపా అధ్యక్షులుగా శివారెడ్డి, కనకరాజు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 20, 28 వార్డుల తెదేపా అధ్యక్షులుగా శివారెడ్డి, నక్కా కనకరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వారి పేర్లు ప్రకటించారు. గత కొన్నేళ్లుగా వీరు పార్టీకి సేవలందించారని, గతంలో కూడా పలు హోదాల్లో సేవలందించారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా బొట్టా నిరంజన్, సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా పాలకొల్లు మురళీ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంగన్న, సీతన్నరెడ్డి, అప్పలరెడ్డిని నియమించారు.

నక్కా కనకరాజు

కంబాపు శివారెడ్డి

ఎట్టకేలకు మంచినీరు సరఫరా

ఈనాడు కథనానికి స్పందన

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు బాలాజీనగర్, గాంధీనగర్ వీధుల్లో కొత్త మంచి నీటి పైపు లైన్ల ఏర్పాటుకు గుంతలు తవ్వే క్రమంలో పాతపైపు దెబ్బతిన్నాయి. నాలుగు నెలలుగా పనులు చేయకుండా వదిలేయడంతో స్థానికులు పడుతున్న అవస్థలపై గురువారం 'ఈనాడు'లో 'తవ్వారు.. తాగునీరు లేకుండా చేశారు..' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి మంచినీటి విభాగ అధికారులు స్పందించారు. తెగిన పైపులైన్లను బాగుచేసి ఇళ్లకు మంచినీరు సరఫరా అయ్యేలా చేశారు.

17న రాష్ట్ర వ్యాప్త ధర్నా

సీతంపేట, న్యూస్‌టుడే: కార్మికుల ఉపాధి, భద్రతను హరించేలా పని గంటలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలను నిరసిస్తూ నవంబరు 17న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు, నాయకులు బి.గీత, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు, బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం



విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు వివేకానందనగర్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం వద్ద గల హైమాస్ట్ స్తంభంలో ఒక దీపం వెలగడం లేదని బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల నిర్వహణ ఏఈ గాయత్రి స్పందించారు. సిబ్బంది చేత మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 17వ వార్డు ఆదర్శనగర్ శివాజీపార్కు వెనుకభాగంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్పందించారు. తక్షణమే జేసీబీ, సిబ్బందితో వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

ఘనంగా బాలల దినోత్సవం

హిడెన్‌స్ప్రౌట్స్ బాలలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రతాపరుద్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల సంస్థలో శుక్రవారం నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాపరుద్ర పాల్గొని సంస్థలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు కుండిల్లి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

★ బీచ్‌రోడ్డులోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ప్రియాంక దండి, కదిరి జగన్నాథం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈస్టుపాయింట్ కాలనీ కేడీపీఎం పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాయి, కనకరాజు, సురేష్, మోహన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

★ బీచ్‌రోడ్డులోని జీవీపీ ఎంఎల్‌బీటీ స్కూల్లో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జీవీపీ సంయుక్త కార్యదర్శి కామేశ్వరరావు ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ కె. మధురవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని పండిట్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదర్శనగర్ శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో, విశాఖవ్యాలీ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. తెలుగురాష్ట్ర పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న విశాఖవ్యాలీ విద్యార్థులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 'వృక్షాలను రక్షించండి.. మొక్కలు నాటండి' అంశంపై విద్యార్థులు లఘు నాటిక ప్రదర్శించారు. అనంతరం చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ వి.రత్నవల్లి, ఉపాధ్యాయులు సుధాకర్, ద్రాక్షాయని పాల్గొన్నారు.

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో..

ధ్రువపత్రాలతో జీవీపీ ఎంఎల్‌బీటీ స్కూల్ విద్యార్థులు

దర్పణం

కూలిపోతున్నా.. పట్టించుకోరా.?

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు సుందర్‌నగర్ శివాలయం వీధిలో కానుగచెట్టు ఇటీవలి తుపాను గాలులకు వాలిపోయి ప్రమాదకరంగా తయారైంది. ఈ వీధిలో రెండు ప్రైవేటు పాఠశాలలు, రెండు ఆలయాలు ఉన్నాయి. విద్యార్థులు, స్థానికులు ఈ వీధిలో నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. ఎప్పుడు చెట్టు పడుతుందో తెలియక స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వాలిపోయిన చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మలుపులో పొంచి ఉన్న ప్రమాదం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : వివేకానందనగర్ పార్కు గోడకు ఆనుకుని వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. తరచూ ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టుకుని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో పోలీసులు చర్యలు తీసుకోవడంతో పార్కింగ్ నిలిచిపోయింది. ఇటీవల పోలీసులు అటువైపు చూడకపోవటంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది. దీనిపై పోలీసులు దృష్టిసారించాలని వివేకానందనగర్ కాలనీ సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.

వెలగని దీపాలు..వీధుల్లో చీకట్లు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పాతడెయిరీఫారం పోస్టాఫీసు వీధిలో దీపాలు వెలగక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ దారి నుంచే నేతాజీనగర్ కాలనీవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశంలో విద్యాసంస్థల బస్సులు పార్కింగ్ చేసి ఉంచుతున్నారు. ఆయా బస్సుల మధ్య గంజాయి పీల్చేవారు తిష్ఠ వేసి దారిన పోయేవారిని దుర్భాషలాడడం, రాళ్లు విసరడం, సెల్‌ఫోన్లు, డబ్బులు లాక్కుని పారిపోవడం చేస్తున్నారు. దీంతో స్థానికులు అటువైపు రావాలంటే జంకుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలని నేతాజీనగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

ఇంగ్లాండ్‌ను కాదని 'గూగుల్' ఏపీకి ఎలా వచ్చింది..?

★ లండన్ సదస్సులో అడిగిన అక్కడి ఎంపీలు
★ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల లండన్‌లో జరిగిన సదస్సుకు నేను వెళ్లా.. అక్కడి ఎంపీలు గూగుల్ డేటా సెంటర్‌పై చర్చించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం ఇంగ్లాండ్ ప్రభుత్వం ఆరేళ్లుగా ప్రయత్నిస్తే సాధ్యం కానిది, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏవిధంగా ఆంధ్రప్రదేశ్‌కి తీసుకెళ్లారని ఆ ఎంపీలు అడిగారు. దటీజ్ చంద్రబాబునాయుడని నేను చెప్పాన'ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. విశాఖ బీచ్‌రోడ్డులోని గాదిరాజు ప్యాలెస్ శుక్రవారం నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేని లేఅవుట్లలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్నారని, కొన్ని ప్రాంతాల్లో చెరువులు ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతంలో ఇటీవల 150 ఏకరాల్లో లేఅవుట్లు వేశారని, వాటి గురించి వీఎంఆర్డీఏ అధికారులతో మాట్లాడితే అనధికార లేఅవుట్లు అని తేలిందన్నారు. విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రానికి ఆదాయం వస్తుందన్నారు. నగరానికి వస్తున్న పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. బీచ్‌రోడ్డులో రాత్రి పది గంటలు దాటిన తరువాత పోలీసులు పర్యాటకులు, ప్రజలను ఉండనీయడం లేదన్నారు. ఈ విధానం మారాలన్నారు. గోవా తరహాలో విశాఖ బీచ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.6 కోట్లకు టోకరా

ఎండాడ, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ.6 కోట్లు నష్టపోయాడు. విశాఖలోని మధురవాడ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో ఓ మహిళ పరిచయమైంది. చాటింగ్ ద్వారా ఆమెపై నమ్మకం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని మోసపూరిత యాప్‌ల పేర్లు చెప్పి పెట్టుబడి అవకాశాలు, లాభాల గురించి అతనికి వివరించి ఆసక్తిని కలిగేలా చేసింది. దీంతో ఆన్‌లైన్ ద్వారా కొందరు అతడిని సంప్రదించి పెట్టుబడి సంబంధిత కంపెనీలకు చెందిన బ్యాంకు ఖాతాలంటూ కొన్ని నెంబర్లు పంపించారు. ముందుగా ఈ ఏడాది జులైలో రూ.50 వేలు, మరోసారి రూ.5 లక్షలు పంపించాడు. కొద్ది రోజుల తర్వాత సంబంధిత మహిళ తాలూకా మామగా మరో వ్యక్తి అతన్ని సంప్రదించి ట్రేడింగ్ కంపెనీల గురించి చెప్పి పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. దీంతో సుమారు రెండు నెలల వ్యవధిలో వివిధ ఖాతాలకు మొత్తం రూ.6 కోట్లు వారికి పంపించాడు. అప్పటి వరకు పెట్టిన పెట్టుబడికి లాభం తీసుకోవాలంటే ముందుగా రూ.20 లక్షలు, ప్రాసెసింగ్ ఖర్చులు రూ.కోటి చెల్లించమని వారు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో అతను నగదు ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో బెదిరింపులకు దిగారు. నకిలీ లీగల్ నోటీసులు పంపించి భయపెట్టే ప్రయత్నం చేశారు. దీంతో వారి వ్యవహారంపై అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగరానికి చెందిన మరో మహిళ ఇదే తరహా మోసానికి గురై రూ.2.5 కోట్లు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ట్రేడింగ్ పేరిట భారీ ఎత్తున జరిగిన నగదు మోసంపై సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు.

'రాష్ట్రానికి జాతరలా పెట్టుబడులు'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు జాతరలా పెట్టుబడులు వస్తున్నాయని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేనంత సముద్రతీరం మన రాష్ట్రానికి ఉందన్నారు. పరిశ్రమల స్థాపనకు విశాఖలో అనుకూలమైన వాతావరణం ఉందని, తగిన వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ విదేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులకు ఏపీలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారన్నారు. దీంతో పెద్దఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని వివరించారు.

బ్యాటరీ కార్లు...డబుల్ డెక్కర్ బస్సులు



ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వారిని విడిది వద్దకు డబుల్ డెక్కర్ బస్సులో తీసుకెళ్లారు. ఉదయం వచ్చిన అతిథులు, కార్లు వంటి వాహన సౌకర్యం లేనివారికి మద్దిలపాలెం గేటు నుంచి ప్రధాన వేదిక వద్దకు బ్యాటరీ కార్లలో తీసుకెళ్లారు. అలాగే రాడిసన్ బ్లూ, నోవాటెల్, ఇతర హోటళ్లు, అతిథి గృహాల్లో బస ఏర్పాటు చేసిన వారిని డబుల్ డెక్కర్ బస్సుల్లో ఆయా ప్రాంతాలకు తరలించారు.

నిబంధనల ప్రకారమే దత్తత ప్రక్రియ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నిబంధనల ప్రకారమే బాలల దత్తత ప్రక్రియ నిర్వహించాలని కేజీహెచ్ వైద్యాధికారులు సూచించారు. సులభ పద్ధతిలో ఆరు దశల్లో నిర్వహించే దత్తత ప్రక్రియకు సంబంధించి ఛైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కేజీహెచ్‌లో ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొందు సీతారాం మాట్లాడుతూ... అనధికార దత్తతతో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు, ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.


కరపత్రాలు ప్రదర్శిస్తున్న వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సంధ్యాదేవి, గొందు సీతారాం తదితరులు

బాలల హక్కులపై అవగాహన

ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి దీనదయాళపురంలోని ప్రభుత్వ బాలుర గృహంలో శుక్రవారం బాలల హక్కుల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ గౌరవ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ ఎం.రామలక్ష్మి, రోటరీ క్లబ్ సభ్యులు వినయ్ గాంధీ, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

25 నుంచి ఏయూ స్టూడెంట్స్ ఫెస్ట్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25 నుంచి 27వరకు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఏయూ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో 'ఏయూ స్టూడెంట్స్ ఫెస్ట్' నిర్వహించనున్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ శుక్రవారం ఆవిష్కరించారు. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తామని ఎస్.ఎఫ్.ఐ. ఏయూ కార్యదర్శి డి.వెంకటరమణ తెలిపారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షులు ఎం.కుసుమాంజలి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

డిగ్రీ పరీక్ష కేంద్రాల పరిశీలన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ పరిధిలో డిగ్రీ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను శుక్రవారం రెక్టార్ ఆచార్య పి.కింగ్, యూజీ పరీక్షల విభాగం డీన్ ఆచార్య నానాజీరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏవీఎన్ కళాశాల, పైడా కళాశాల, బీవీకే కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సంబంధిత కళాశాలల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆకట్టుకున్న జాతీయ యూత్ పార్లమెంట్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పరిపాలనా విభాగం, ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమొక్రటిక్ ఎంగేజ్‌మెంట్ అండ్ అకౌంటబులిటి ఫౌండేషన్(ఐడియా) ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాశరావు, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువత రాజకీయాల్లోకి వచ్చేలా ప్రేరేపిస్తాయన్నారు. యూత్ పార్లమెంట్ స్పీకర్‌గా పూజిత రెడ్డి, డిప్యూటీ స్పీకర్‌గా అన్నెపు ఆదిత్య సాయి, ప్రధాన మంత్రిగా ఏనుగు ముఖేష్ సాయి వ్యవహరించారు. బిల్లులు ప్రవేశపెట్టడం, ప్రశ్నోత్తరాలు, అవిశ్వాస తీర్మానం తదితర ప్రక్రియలను నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం, ఐడియా ఛైర్మన్ తాడి నాగరాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆదర్శాలను సాకారం చేయాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆదర్శాలను 21వ శతాబ్దంలో పూర్తి స్థాయిలో సాకారం చేయాలని కేంద్ర సామాజిక న్యాయం-సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ అన్నారు. ఏయూ ప్రాంగణంలోని ఐఐఎం క్యాంపస్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న డాక్టర్ అంబేడ్కర్ ఛైర్‌లను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నిర్వహిస్తున్న మొదటి జాతీయ సదస్సులో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. అంబేడ్కర్ ఫౌండేషన్, ఏయూ, ఐఐఎంలోని అంబేడ్కర్ ఛైర్ల సౌజన్యంతో 'డాక్టర్ అంబేడ్కర్, భారత రాజ్యాంగం: న్యాయ సమానత్వం, సమగ్ర అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం కేవలం సంక్షేమానికి పరిమితం కాదని, సాధికారత, విద్య, లింగ భాగస్వామ్యం అవకాశాల్లో సమానత్వం కలిగి ఉంటుందన్నారు. సదస్సులో భాగంగా డాక్టర్ అంబేడ్కర్ ఛైర్ జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏయూ డాక్టర్ అంబేడ్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, విడీఎం-ఇండియా ఆన్ ద మూవ్(ఎన్‌జీవో) ఛైర్మన్ అజిత్, అంబేడ్కర్ ఛైర్ సభ్య కార్యదర్శి వి.అప్పారావు, ఏయూ ప్రిన్సిపాళ్లు ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య ఎ.నరసింహారావు, ఐఐఎం సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు

బాలల హక్కుల వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రో ఛైల్డ్ గ్రూప్, విశాఖ ఫోరమ్ ఫర్ ఛైల్డ్ రైట్స్ సంస్థలు రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్ కళాశాలలో ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం నవంబరులో బాలల హక్కుల వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేట్టామని ఛైల్డ్ రైట్స్ సంస్థ కార్యదర్శి బి.హరి వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య స్వామి దాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి
మీతో గడిపిన ప్రతిక్షణం మా హృదయంలో చిరస్మరణీయం. మీ జీవన ప్రయాణంలో నడిచిన ప్రతి అడుగు మాకు సదా ఆచరణీయం. పరమేశ్వరుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...
సహ ధర్మచారిణి: శ్రీమతి పద్మావతి
కుమారుడు - కోడలు : దివాకర శేఖర్ - ప్రశాంతి
కుమార్తె: డా॥ అరుణశ్రీ
అల్లుడు: డా॥ బండారు రామచంద్రరావు
కుమార్తె : డా॥ సంధ్యారాణి,
అల్లుడు : డా॥ మురడాస శంకరరావు
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
కీ॥శే॥ యాసరప్పు పార్థసారధి గారు
A.O., VUDA (Rtd.)
జననం: 12-01-1946 నిర్యాణము: 05-11-2025
పెద్దకర్మ: తేది. 15-11-2025
శనివారం ఉదయం గం॥ 11.00 ల నుండి
హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్, విశాఖపట్నం

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

23న 'గురు వైభవం'పై వేదాంత శ్రవణం

వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

అల్లిపురం, న్యూస్‌టుడే : ఈనెల 23న 'గురు వైభవం' అనే అంశంపై వేదాంత శ్రవణం కార్యక్రమం నిర్వహిస్తామని నగరంలోని శృంగేరి శారదాపీఠం అనుబంధ బ్రహ్మశ్రీ సంస్థ ప్రతినిధి కార్తికేయశర్మ పేర్కొన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు ఎంవీపీ కాలనీ టీటీడీ కల్యాణ మండపంలో కార్యక్రమం ఉంటుందన్నారు. సంస్థ సభ్యులు సంపత్, రామారావు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సుందరకాండ పారాయణం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-3 వ్యాసం శ్రీరామ మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ది మెంబర్స్ ఆఫ్ ప్రశాంతి పార్కు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు సుందరకాండ పారాయణం, కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్లు కార్యదర్శి రఘురామ పండా తెలిపారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పి.దుర్గారావు వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

16న విద్యార్థులకు మౌఖిక పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాత నగరం రాజుపేటలోని వీధిలో శ్రీ గీతా భవన్‌లో ప్రవచన సమితి ఆధ్వర్యంలో 16న విద్యార్థులకు మౌఖిక పోటీలు నిర్వహిస్తామని సమితి అధ్యక్షుడు సీహెచ్.విశ్వేశ్వర రావు తెలిపారు. శ్రీ గీతా జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న పోటీల్లో ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని 43ఏ/8 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగక అవస్థలు పడుతున్నాం. – బలగ లీలాక్ ✓: సమస్యను పరిష్కరించి వీధిగా చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 31వ వార్డు సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీప జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా ఉన్న రహదారిపై పెద్ద గొయ్యి ఏర్పడింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – మహేశ్వరరావు, న్యాయవాది ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. – మల్లయ్యనాయుడు, జేఈ, జోన్-4.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు వంశీనగర్ ప్రధాన వీధిలో వ్యర్థాలు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. – కె.రామకృష్ణ ✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. – వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 14 వార్డు ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్ సమీప వీధుల్లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద ఎక్కువైంది. – రమేశ్ ✓: సిబ్బందితో చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం. – కిశోర్, వార్డు పారిశుద్ధ్య అధికారి

శిక్షణ ఇచ్చారు.. యంత్రాలు మరిచారు..

మాధవధార, న్యూస్‌టుడే : మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా వృద్ధి చెందాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. శిక్షణ వరకు పక్కాగా జరిగినా ఆ తర్వాత అందజేయాల్సిన ధ్రువపత్రాలు, యంత్రాలు ఇప్పటికీ ఇవ్వలేదు. ఇంటి వద్దే దుస్తులు కుట్టుకుంటూ ఉపాధి పొందాలనుకున్న వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలలు పాటు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చారు. 75 శాతం హాజరు ఉన్న వారికి కుట్టు మిషన్ అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో బ్యాచ్‌లో 120 మంది శిక్షణకు హాజరైన వారికి వివిధ రకాల వస్త్రాలను కుట్టడంలో తర్ఫీదు ఇచ్చారు. నెలలు గడుస్తున్నా నేటికీ యంత్రాలు ఇవ్వలేదని పలువురు వాపోతున్నారు.

కుట్టులో శిక్షణ పొందుతున్న మహిళలు

★ ఉత్తర నియోజకవర్గం పరిధిలో: మాధవధార కల్యాణ మండపం, అక్కయ్యపాలెం, సీతమ్మధార పరిసర ప్రాంతాల్లో మూడు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, యువత భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం ఒక్కో బ్యాచ్ చొప్పున శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు వెయ్యి మందికి పైగానే శిక్షణ పొందిన మహిళలు ఉన్నారు. వీరందరూ కుట్టు మిషన్లు ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఇచ్చి ఉంటే రోజుకు రూ.500 వరకు ఉపాధి పొందేవాళ్లమని పలువురు లబ్ధిదారులు చెబుతున్నారు. చదువు, అర్హతతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న శిక్షణ పూర్తి చేసిన మహిళలందరికీ 50 శాతం రాయితీతో ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారని దానిని కూడా అమలు చేయలేదని వాపోతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తెలియజేయడం జరిగిందని త్వరలోనే కుట్టు యంత్రాలను అందజేయనున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

'ప్రైవేటీకరణతో కార్మికులకు తీవ్ర అన్యాయం'

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విశాఖ పోర్టు ఆసుపత్రిని ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని పోర్టు కార్మికుల యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సాలగ్రామపురంలోని ఆసుపత్రి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో గత 410 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు మద్దతుగా శుక్రవారం పోర్టు కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ దీక్షలో కూర్చుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు ట్రస్టుకు వందల కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ కార్మికులకు నష్టం కలిగించేలా ఆసుపత్రిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూడటం దారుణమన్నారు. ఇటువంటి నిర్ణయం వల్ల కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కలిపి 40 వేల మందికి ఆరోగ్య భద్రత లేకుండా పోతుందన్నారు. కార్మిక నాయకులు సి.హెచ్.త్రినాధరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పోర్టు కార్మికుల యూనియన్ ప్రతినిధులు

గౌరీ పరమేశ్వరులకు సారె సమర్పణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలోని గౌరీ పరమేశ్వరులకు శుక్రవారం సారె సమర్పించారు. గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, తెదేపా వార్డు అధ్యక్షుడు కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు, భక్తులు, కాలనీవాసులు సారెను ఊరేగింపుగా స్వామివారి ఆలయానికి తరలించి సమర్పించారు. సంఘం సభ్యులు కళ్ల సూర్యప్రకాష్, సురేష్‌కుమార్, బొడ్డేటి రవికుమార్, పెంటకోట శ్యామ్, కొత్తూరు శ్రీనివాస్, బొడ్డేటి కిరణ్, పెంటకోట నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి, చంద్ర, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి సమర్పించిన సారెతో కార్పొరేటర్ ముక్కా శ్రావణి, కిశోర్‌కుమార్ తదితరులు

తెదేపాతోనే గీత కార్మికులకు ప్రాధాన్యం

తెదేపా వార్డు అధ్యక్షులను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తెదేపాతోనే గీత కార్మికులకు ప్రాధాన్యం దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. విశాఖ దక్షిణం పరిధిలో 29, 31 వార్డుల అధ్యక్షులుగా నియమితులైన కండిపల్లి సతీష్‌కుమార్, బత్తిన నవీన్ కుమార్‌ను శుక్రవారం గీత కార్మికుల యాత సమైక్య సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గీత సామాజిక వర్గానికి చెందిన వారికి కీలక పదవులు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎంపీ శ్రీభరత్, నాయకులు పల్లా శ్రీనివాసరావు, సీతంరాజు సుధాకర్, గండిబాబ్జీకి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులు అత్తిలి శంకరరావు, సభ్యులు మేడిశెట్టి రమణ, అప్పారావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

17న రాష్ట్ర వ్యాప్త ధర్నా

ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ ప్రతినిధులు

సీతంపేట, న్యూస్‌టుడే: కార్మికుల ఉపాధి, భద్రతను హరించేలా పని గంటలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న విధానాలను నిరసిస్తూ నవంబరు 17న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, నాయకులు బి.గీత, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు, బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఇటీవల ఒడిశాలోని పూరీ వేదికగా జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జరీ (ఐఏపీఎస్) వార్షిక సదస్సులో ఆంధ్ర వైద్య కళాశాల పీజీలు పాల్గొన్నారు. సదస్సులో పలు అంశాలపై పరిశోధక పత్రాలు సమర్పించి, అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన డాక్టర్ సుస్మిత, డాక్టర్ వంశీ సూర్య, డాక్టర్ అనూషను శుక్రవారం ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కల్యాణ్, చైతన్య, శ్రీనివాస్ అభినందించారు.

విజేతలతో ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, ఇతర వైద్యాధికారులు

వైభవుడి సన్నిధిలో పవిత్రోత్సవాల ప్రారంభం

పవిత్రోత్సవాలతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న ఈవో ప్రసాద్, అర్చకులు, దాతలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్ కాలనీ కప్పరాడలోని వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీవారి పవిత్రోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించి పవిత్రోత్సవాల దాతలు నాగరాజు, సురేష్‌కుమార్, ఉమాపతి కుటుంబ సభ్యులతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం పూజలు జరిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వాసుదేవాచార్యులు, శేషాచార్యులు దాతలకు కంకణధారణ చేసి భక్తులకు పవిత్రోత్సవాల విశిష్టత వివరించారు. సాయంత్రం పద్మావతి అమ్మవారికి జరిపిన కుంకుమార్చనలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

అవీ ఇవీ

కేజీహెచ్‌కు కుర్చీల వితరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లా నాగాయలంక సమీప సార్లగొంది గ్రామానికి చెందిన కే.యాకూబ్ శుక్రవారం కేజీహెచ్‌కు చక్రాల కుర్చీలను వితరణగా అందించారు. అనారోగ్య సమస్యతో కేజీహెచ్‌లో చేరిన యాకూబ్‌కు ఇటీవల మెరుగైన వైద్యం అందించడంతో.. కృతజ్ఞతగా నాలుగు కుర్చీలను సూపరింటెండెంట్ డాక్టర్ వాణికి అందించామన్నారు. ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేజీహెచ్‌లో నాలుగో తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని సంఘం నాయకులు శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సంఘం సభ్యులతో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, ప్రత్యేక గదుల వసతి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. యూనియన్ నాయకులు రాజారావు, పార్వతీ, బేగం తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప భక్తులకు ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. విశాఖ-కొల్లాం రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం ఉదయం 8.20 గంటలకు విశాఖలో బయలుదేరి, మర్నాడు మధ్యాహ్నం 1.45 గంటలకు కొల్లాం చేరుతుంది. కొల్లాం- విశాఖ రైలు ఈనెల 19 నుంచి జనవరి 21 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 5 గంటలకు కొల్లాంలో బయలుదేరి, మర్నాడు ఉదయం 11 గంటలకు విశాఖ చేరుతుంది.

★ ఈనెల 17 నుంచి 30 వరకు భువనేశ్వర్- కేఎస్ఆర్ బెంగళూర్(18463), 18 నుంచి డిసెంబరు 1 వరకు కేఎస్ఆర్ బెంగళూర్-భువనేశ్వర్(18464) రైళ్లకు ఓ థర్డ్ ఏసీ బోగిని, 22 నుంచి 29 వరకు భువనేశ్వర్-తిరుపతి(22879), 23, 30న తిరుపతి- భువనేశ్వర్ (22880) రైళ్లకు ఓ థర్డ్ ఏసీ బోగిని అదనంగా జత చేయనున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

షేక్ బషీర్ (పాతచిత్రం)

గురుద్వారా, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ముస్లిం తాటిచెట్లపాలెంలో చోటుచేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్లిం తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన షేక్ బషీర్(30) లైటింగ్ పనులకు వెళ్తుంటాడు. ఇంకా వివాహం కాలేదు. రాత్రుళ్లు ఇంటికి సరిగా వెళ్లేవాడు కాదు. తాటిచెట్లపాలెం జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం తండ్రి షేక్ నాగూర్ మీరాకు కనిపించడంతో ఇంటికి రమ్మని చెప్పి వెళ్లిపోయాడు. జాతీయ రహదారి ఎడమవైపు పాడుబడిన భవనం పక్కనున్న ఖాళీ ప్రదేశంలో శరీరమంతా గాయాలతో బషీర్ శవమై స్థానికులకు కనిపించాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని తాగిన మైకంలో భవనంపై దూకి ఉంటాడని భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బషీర్ మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. దూకేశాడని చెబుతున్న భవనం పాడుబడి ఉండటంతో నిత్యం మందుబాబులకు అడ్డాగా మారిందని రాత్రి సమయాల్లో మద్యం తాగుతుంటారని స్థానికులు చెబుతున్నారు. ముఖంపై గాయాలు బట్టి గొడవ జరిగి ఎవరైనా దాడికి పాల్పడ్డారా అనే అనుమానం కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఎలా చనిపోయాడనేది పోలీసుల విచారణలో తేలనుంది.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ రేడియోథెరపీ విభాగం ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగం పూర్వ ఆచార్యులు డాక్టర్ ఎన్.వెంకటపతిరాజు, డాక్టర్ శివశంకర్, డాక్టర్ సుజాతను సత్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, రేడియోథెరపీ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస్, సహ ప్రొఫెసర్ డాక్టర్ పాండురంగకుమారి తదితరులు పాల్గొని... రేడియోథెరపీ విభాగం అందిస్తున్న వైద్యసేవల్ని వివరించారు.

ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట వేయవచ్చని కేజీహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు పేర్కొన్నారు. జాతీయ మూర్ఛ నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేజీహెచ్‌లో మూర్ఛ నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడితే సమస్య నియంత్రణ సాధ్యమన్నారు. న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, వైద్యాధికారులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ సుష్మ, డాక్టర్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి జ్ఞాపికలు అందించారు.

వైద్యాధికారికి జ్ఞాపిక అందిస్తున్న న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ గోపి, తదితరులు

కొళాయిల్లో మురుగు నీటి సరఫరా

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 43వ వార్డు నందగిరినగర్ సమీపంలోని చెక్కుడురాయి భవనం వెనకాల వీధిలో గత రెండు వారాలుగా జీవీఎంసీ కొళాయిల నుంచి మురుగు నీరు సరఫరా అవుతోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొళాయి కనెక్షన్ వద్ద మురుగు కలిసిపోవడమే దీనికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా 10 రోజుల కిందట సంబంధిత జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రెండు వారాలుగా బయట నుంచి నీటిని కొనుక్కొని తెచ్చుకుంటున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టి మంచి నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

లక్ష మారేడు దళాలతో శివార్చన

పూజలందుకున్న ఉమారామలింగేశ్వరుడు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక ఉమారామ లింగేశ్వర ఆలయంలో శుక్రవారం లక్ష మారేడు దళాలతో శివుడికి అర్చన చేశారు. ఆలయ ప్రధానార్చకుడు మంచిలి భానుమూర్తి, అర్చక బృందం ఆధ్వర్యంలో సాయంత్రం మహా మృత్యుంజయ సహిత నవగ్రహ హోమం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

నిబంధనల ప్రకారమే బాలల దత్తత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నిబంధనల ప్రకారమే బాలల దత్తత ప్రక్రియ నిర్వహించాలని కేజీహెచ్ వైద్యాధికారులు సూచించారు. సులభ పద్ధతిలో ఆరు దశల్లో నిర్వహించే దత్తత ప్రక్రియకు సంబంధించి చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కేజీహెచ్‌లో ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ... అనధికార దత్తతతో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ చంద్రశేఖర్‌నాయుడు, డాక్టర్ బి.బంగారయ్య, ఫోరం ప్రతినిధులు సుబ్బలక్ష్మి, ఎల్లయ్య, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సంధ్యాదేవి, ఫోరం కన్వీనర్ సీతారాం తదితరులు

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఏడీఆర్ఎం రామారావు

'ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి'

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో శుభ్రత పనులు చేపట్టే ఆన్ బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బంది రైల్వే ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెలగడంతో పాటు, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పనులు చేయాలని వాల్తేర్ ఏడీఆర్ఎం రామారావు అన్నారు. శుక్రవారం ఆయన రైల్వేస్టేషన్‌లో ఆన్ బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బంది, సూపర్‌వైజర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్లకు పలు అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు.

గ్రంథాలయాలతో విజ్ఞాన వికాసం

మురళీనగర్, న్యూస్‌టుడే: విజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపకరిస్తాయని మురళీనగర్ నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకావిష్కరణ చేసి అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి వై.పద్మజ, సంఘం అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, వైశాఖి స్పోర్ట్స్ పార్కు కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.రాజు, బంగారయ్య, చక్రవర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు జి.వి.ఎస్.మూర్తి, సూర్యప్రభ, శశికళ, యు.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్‌లో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, పాఠకులు

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ మంజుల

వారోత్సవాలు ప్రారంభం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఆర్.మంజుల మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అధ్యాపకులు ధరణి, వై.లక్ష్మి, నివేదిత, సంతోషి, అనూష తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సూర్యాబాగ్ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు ప్రారంభించారు. గ్రంథాలయాధికారి జి.తిరుమలకుమారి, ప్రతినిధులు కేవీఎస్.నరసింహం, పీవీఎన్.రాజు, యోగానంద్, రాజేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

వేడుకల్లో పాల్గొన్న విశ్వతేజ పాఠశాల విద్యార్థులు

హరగోపాల్ పాఠశాల పిల్లల సాంస్కృతిక ప్రదర్శన

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ, రైల్వేన్యూకాలనీ హరగోపాల్ పాఠశాలల్లోని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, జాతీయ సమైక్యత పోటీలు ఆకట్టుకున్నాయి.

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధారలో జీవీఎంసీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నాయకుల జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభావేదికపై నెహ్రూ చిత్రపటానికి క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎన్.బుచ్చయ్య, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.భానుప్రకాష్, చొల్లంగి ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు నివాళి అర్పించారు.

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు చిత్రలేఖనం, నృత్యం, పరుగు, పాటల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ 53వ వార్డులో ఉన్న అన్నూర్ ప్లే స్కూల్ చిన్నారులు వేసిన దేశ నాయకులు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరం అంగన్‌వాడీ కేంద్రంలో 'సమష్టి' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, వేదాంత సంస్థ సీఎస్సార్ ప్రతినిధి శ్రీలక్ష్మి చేతుల మీదుగా కేంద్రానికి వాటర్ ఫిల్టర్ అందజేశారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఆవరణలోని పోషకాహార పునరుద్ధరణ కేంద్రం(ఎన్ఆర్సీ)లోని చిన్నారులకు మిఠాయిలు అందించి, పోటీల్లో రాణించిన వారికి బహుమతులు అందజేశారు.

గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో..

కేజీహెచ్ ఆవరణలోని ఎన్ఆర్సీలో..

పాతనగరం అంగన్‌వాడీ కేంద్రంలో...

శ్రద్ధాంజలి

జననం 17-07-1951

మరణం 03-11-2025

కీ.శే. శ్రీ కొట్టాడ వెంకటరమణ గారు

పెద్దకర్మ: తేదీ. 15-11-2025 (శనివారం) ఫోన్: 9392827201

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

గాజువాక పార్టీ కార్యాలయం వద్ద కేక్ కోస్తున్న కన్వీనర్ నర్సింగరావు, తదితరులు

భాజపా శ్రేణుల విజయోత్సవం

గాజువాక, న్యూస్‌టుడే: బిహార్‌లో భాజపా ఘన విజయం సాధించడం పట్ల గాజువాకలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం విజయోత్సవం నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు కేక్ కోసి మిఠాయిలు పంచి పెట్టారు. బాణ సంచా కాల్చి సందడి చేశారు. నాయకులు సిరసపల్లి నూకరాజు, గూటూరు శంకరరావు, బాటా శ్రీను, రోహిణీ, పద్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వస్త్రాల పంపిణీ

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 85వ వార్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. శుక్రవారం అగనంపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా కార్మికులకు మూడేసి, పురుషులకు రెండేసి జతల చొప్పున ఇచ్చారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర, పారిశుద్ధ్య అధికారి సీతారాం, జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు జి.అప్పారావు, ఎన్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలతో పారిశుద్ధ్య కార్మికులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

?: గోపాలపట్నం, న్యూస్‌టుడే : సమస్య : జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్-సంతోశ్‌నగర్‌లో కల్వర్టుపై పలకలు శిథిలమయ్యాయి. – లక్ష్మి, చంద్రనగర్ ✔: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ.

?: జీవీఎంసీ 91వ వార్డు బాజీకూడలిలో వీధి దీపాలు వెలగడం లేదు.– అప్పలస్వామి, బాజీకూడలి ✔: వీధిదీపాల మరమ్మతులు చేపడతాం.– గోవిందరావు, వీధి దీపాల నిర్వాహకులు.

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: వుడాకాలనీ రూపా రెసిడెన్సీ వద్ద వీఎన్ 36 నెంబర్ వీధిలైటు వెలగడం లేదు. అలాగే సనత్‌నగర్ శివాలయం వెనుక కూడా దీపాలు పని చేయడం లేదు. –సుధాకర్, వుడాకాలనీ, –ఠాగూర్, గాజువాక ✔: విద్యుత్తు నిర్వహణ సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –శివ, వీధి దీపాల నిర్వాహకుడు.

మట్టి గుట్టల తొలగింపు

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే : చిన గంట్యాడ అమరావతి పార్కు ఎదురుగా కాలువలో తీసిన పూడికను ఎట్టకేలకు తొలగించారు. ‘ఈనాడు’లో ‘ఇలా పూడికతీసి.. అలా వదిలేసి..’ శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన శానిటరీ సిబ్బంది యంత్రాల సాయంతో వ్యర్థాల గుట్టలను డంపింగ్ యార్డుకు తరలించారు.

‘ఈ’ సేవ.. ఉపాధికి తోవ..!

డ్వాక్రా (గ్రూపు) కుటుంబ సభ్యులకు సబ్సిడీపై వాహనాలు

గాజువాక, న్యూస్‌టుడే : మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం తాజాగా జీవీఎంసీ పరిధిలోని డ్వాక్రా గ్రూపు కుటుంబ సభ్యులకు సబ్సిడీపై ఈ బైక్స్, ఆటోలను అందిస్తూ వారికి ఉపాధికి రాచబాట వేస్తోంది. ముందెన్నడూ లేని విధంగా కాలుష్య రహిత ఈ వాహనాలు చేతికందడంతో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని డ్వాక్రా సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

93 మంది లబ్ధిదారులు ✦ గాజువాక జోన్‌లో గ్రూపు కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఇటీవల ఈఆటో, ఈ బైక్‌లను సబ్సిడీపై అందించే కార్యక్రమానికి జీవీఎంసీ యూసీడీ విభాగం చర్యలు చేపట్టింది. ఈ బైక్ కొనుగోలుదారులకు రూ.12 వేలు, ఆటో లబ్ధిదారులకు రూ.30 వేలు సబ్సిడీపై రుణాలిస్తున్నారు. పెట్టుబడి లేకుండా బ్యాంకు రుణ సదుపాయం కల్పించడంతో అంతా ఇటు మొగ్గు చూపుతున్నారు.

✦ ర్యాపిడో ద్వారా నెలకు మెరుగైన ఆదాయం పొందే అవకాశం కల్పిస్తూ మెప్మా ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. గాజువాకలో ఇలా 93 మంది ఈ వాహనాలను పొందారు. 67 ఈ బైక్‌లు, 26 ఆటోలను సొంతం చేసుకున్నారు. ర్యాపిడో సంస్థతో జీవీఎంసీ అధికారులు అవగాహన కుదుర్చుకున్నారు. అందులో వాహనదారుడి పేరు రిజిస్టర్ చేసుకుంటే ఎలాంటి బుకింగ్ ఆర్డర్ వచ్చినా వీరు తమ ఈ వాహనాలను తిప్పవచ్చు. ఒక వేళ ర్యాపిడో వద్దనుకుంటే సొంతంగా వాహనాలను నడుపుకొనే వెసులుబాటు ఉంది.

ఈ బైక్‌లతో లబ్ధిదారులు

గాజువాకలో ఇలా..

పట్టణంలో డ్వాక్రా గ్రూపులు: 8600

మొత్తం సభ్యులు : 87000 | సీవోలు : 14

ఆర్‌పీలు: 252 మంది | ఏపీడీలు: 2

విధివిధానాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రత్యేక శిక్షణ.. ఇటీవల దీన్ దయాల్ జన్ ఆజ్విక్ యోజన షహరీ (డీజేఏవైఎస్) ద్వారా లబ్ధిదారులకు జోనల్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వాహనాలు నడిపే విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్, రూల్స్, సమయపాలన, ప్రయాణికుల పట్ల అనుసరించవలసిన పద్ధతులపై తరగతులు నిర్వహించారు. పూర్తి సంసిద్ధులను చేశాక వీరికి ఈ వాహనాలతో పాటు అవసరమైన హెల్మెట్లు, ప్రయాణ కిట్లు అందజేశారు. జోన్-6 యూసీడీ విభాగం ఏపీడీలు గంగాధర్, దుర్గాప్రసాద్‌లు లబ్ధిదారులతో ప్రత్యేకంగా సమావేశమై ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. డ్వాక్రాగ్రూపు సభ్యులై, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు, 21 నుంచి 50 ఏళ్ల లోపు వారు అవకాశం సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఇప్పటికే తృప్తి క్యాంటీన్ల నిర్వహణ, ఈ వాహనాలు, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లను ప్రోత్సహిస్తుండడంతో గ్రూపు సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ముందస్తు జాగ్రత్తలతో మూర్ఛకు అడ్డుకట్ట వేయవచ్చని కేజీహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు పేర్కొన్నారు. జాతీయ మూర్ఛ నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేజీహెచ్‌లో మూర్ఛ నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడితే సమస్య నియంత్రణ సాధ్యమన్నారు. న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి జ్ఞాపిక అందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ గోపి, తదితరులు

దివ్యాంగ కళాకారులకు బాసట

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : అజీమాబాద్ సాయి విద్యానికేతన్ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు సామాజిక సేవలో భాగంగా స్నేహమిత్ర దివ్యాంగ కళాకారులకు రూ.55,500 సాయం అందజేశారు. శుక్రవారం పాఠశాలలో న్యాయవాది పెంటకోట నాగేశ్వరరావు, డైరెక్టర్లు లక్ష్మణరావు, మహేశ్వరరావు, సింహాచలం, సీతంనాయుడు చేతుల మీదుగా కళాకారులకు చెక్‌ను ఇచ్చారు.

దివ్యాంగ కళాకారుడికి చెక్ అందజేస్తున్న సాయి విద్యానికేతన్ ప్రతినిధులు

స్పందించి.. సాయమందించి..

శ్రీనగర్ (గాజువాక), న్యూస్‌టుడే: బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పదో తరగతి విద్యార్థి యోగి కుటుంబ సభ్యులకు తమవంతుగా శ్రీనగర్ రాఘవేంద్ర స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.1.05 లక్షలు సేకరించి వైద్యం నిమిత్తం అందజేసి ఉదారతను చాటారు. పాఠశాల కరస్పాండెంట్ బండి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రమ్య చేతుల మీదుగా చెక్కును అందజేశారు.

విద్యార్థి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ రమ్య తదితరులు

మధుమేహంపై అవగాహన తప్పనిసరి

అగనంపూడి, న్యూస్‌టుడే : మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ కోరారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య నిపుణుడు తిరుపతిరావు మాట్లాడుతూ.. మధుమేహం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏవో రవిరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ తిరుపతిరావు

బాలాజీ దివ్యక్షేత్రానికి రూ. లక్ష విరాళం

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. షీలానగర్‌కు చెందిన అడుసుమిల్లి వెంకటరత్నం, కుటుంబ సభ్యులు గోపీకృష్ణ, నీలాదేవి, సీత అపర్ణలు శ్రీవారి వెండి ఖడ్గం నిమిత్తం రూ.1లక్ష విరాళంగా ఇచ్చారు. అర్చకులు, ఆలయ ట్రస్టీ ప్రతినిధులు దాతలను సత్కరించారు. దాతల సాయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

అర్చకులకు నగదు అందజేస్తున్న దాతలు

త్రుటిలో తప్పిన ప్రమాదం

మల్కాపురం, న్యూస్‌టుడే : గాజువాక నుంచి నగరం వైపుగా వెళ్లే దారిలో మల్కాపురం కూడలిలో ఓ ట్యాంకరు లారీ ఓవర్‌టేక్ చేసే క్రమంలో సిటీ బస్సుకు అతి దగ్గరగా వచ్చింది. ఆ సమయంలో ప్రయాణికులు ఒక్కసారిగా భయపడ్డారు. బస్సుకు తగలకపోయినా కాస్త తేడాతో ఆగిపోవడంతో ప్రమాదం తప్పింది. రెండు వాహనాలు కాసేపు రోడ్డుమీదే ఆగిపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్యాంకర్లు పగలు ఈ మార్గంలో తిరగకూడదనే నిబంధన ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

మల్కాపురం కూడలిలో సిటీ బస్సుకు దగ్గరగా దూసుకొచ్చిన ట్యాంకర్

ప్రమాదం సుమీ..

దర్పణం

రద్దీ రహదారుల్లో నిబంధనలు ఉల్లంఘించి లోడు వాహనాలు దూసుకుపోతున్నాయి. గాజువాకలో పలు తుక్కు దుకాణాల నుంచి ఇనుప తుక్కు, ప్లాస్టిక్, కాగిత అట్టలను వాహనాల స్థాయికి మించి లోడు వేసి తిప్పుతున్నారు. స్పీడు బ్రేకర్ల వద్ద అందులోని వ్యర్థాలు కిందపడుతున్నాయి. ఇది ప్రమాదకరమని తెలిసినా పట్టించుకోవడం లేదు. –గాజువాక, న్యూస్‌టుడే

ఇంగ్లాండ్‌ను కాదని ‘గూగుల్’ ఏపీకి ఎలా వచ్చింది..?

✦ లండన్ సదస్సులో అడిగిన అక్కడి ఎంపీలు ✦ దటీజ్ చంద్రబాబు అని చెప్పా

✦ ‘నరెడ్కో’ ఫెస్ట్‌లో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఇటీవల లండన్‌లో జరిగిన సదస్సుకు నేను వెళ్లా.. అక్కడి ఎంపీలు గూగుల్ డేటా సెంటర్‌పై చర్చించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం ఇంగ్లాండ్ ప్రభుత్వం ఆరేళ్లుగా ప్రయత్నిస్తే సాధ్యం కానిది, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏవిధంగా ఆంధ్రప్రదేశ్‌కి తీసుకెళ్లారని ఆ ఎంపీలు అడిగారు. దటీజ్ చంద్రబాబునాయుడని నేను చెప్పా’నని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. విశాఖ బీచ్‌రోడ్డులోని గాదిరాజు ప్యాలెస్ శుక్రవారం నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేని లేఅవుట్లలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్నారని, కొన్ని ప్రాంతాల్లో చెరువులు ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతంలో ఇటీవల 150 ఎకరాల్లో లేఅవుట్లు వేశారని, వాటి గురించి వీఎంఆర్డీఏ అధికారులతో మాట్లాడితే అనధికార లేఅవుట్లు అని తేలిందన్నారు. విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రానికి ఆదాయం వస్తుందన్నారు. నగరానికి వస్తున్న పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. బీచ్‌రోడ్డులో రాత్రి పది గంటలు దాటిన తరువాత పోలీసులు పర్యాటకులు, ప్రజలను ఉండనీయడం లేదన్నారు. ఈ విధానం మారాలన్నారు. గోవా తరహాలో విశాఖ బీచ్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కలకాలం రాజకీయాలు చేస్తామంటే కుదరదన్నారు. ఎన్టీఆర్, ఇందిరాగాంధీ వంటి మహానాయకులను ప్రజలు ఓడించారనే విషయం గుర్తించాలన్నారు. పదవులు, రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని సూచించారు.

అమ్మవారికి గాజుల అలంకరణ

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ ఉమారామలింగేశ్వర ఆలయంలో ఉమాదేవి అమ్మవారిని గాజులతో అలంకరించారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

గౌరమ్మ ఉత్సవం..

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక హైస్కూలురోడ్డు గౌరీ పరమేశ్వరుల మందిరంలో శుక్రవారం గౌరమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. 50 వేల గాజులతో ప్రత్యేకంగా అలంకరించి మహిళలు సామూహిక అర్చనలు, భైరో భజన చేశారు.

✦ గాజువాక 76వ వార్డు నడుపూరులో సంకట మోచన గణపతి ఆలయ ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని పురోహితులు ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, విశేషాభిషేకాలు చేశారు. ఆలయ సభ్యులు మంత్రి నర్సింహమూర్తి, మంత్రి శంకరనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు ఆలయ ముఖద్వారం ప్రారంభం

వినాయకనగర్(గాజువాక), న్యూస్‌టుడే : వుడాకాలనీ మామిడితోట వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక ముఖద్వారం శనివారం ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

సిద్ధమైన ముఖద్వారం

భక్తిశ్రద్ధలతో సారె ఊరేగింపు...

అక్కిరెడ్డిపాలెం(నాతయ్యపాలెం), న్యూస్‌టుడే : నాతయ్యపాలెం-అక్కిరెడ్డిపాలెం గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం సాయంత్రం సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. నాతయ్యపాలెం సీఎస్ఆర్ కల్యాణ మండపం ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. శుక్రవారం సారె ఊరేగింపును సంఘ అధ్యక్షులు, కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ ప్రారంభించారు. శనివారం అనుప మహోత్సవం జరుగుతుందని రమేశ్ తెలిపారు.

ఆర్వో ప్లాంట్ల పనితీరుపై ఆరా..

సింధియా(ములగాడ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 58, 60వ వార్డుల్లో స్థానిక పరిశ్రమలు నెలకొల్పిన శుద్ధి జలాల పరిస్థితిపై శుక్రవారం జీవీఎంసీ సిబ్బంది ఆరా తీశారు. ఈ మేరకు ఈనాడులో ‘జలాల నిర్వహణకు చిత్త ‘శుద్ధి’ కరవు’ శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలోనే ములగాడ ఎస్సీ కాలనీ, గుల్లలపాలెం ఎఫ్ఆర్‌యూల వద్ద ఆర్వో ప్లాంట్లు పనిచేయడం లేదని నిర్ధారించారు. వీటి నిర్వహణ ఎవరు చేపట్టాలనే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఏపీపీగా విశ్వనాథ్



పెదగంట్యాడ, న్యూస్‌టుడే : 13వ అదనపు న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బీసీ రోడ్డుకు చెందిన సీనియర్ న్యాయవాది ఆర్.విశ్వనాథ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ఉప రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గణబాబు

ఉప రాష్ట్రపతికి వీడ్కోలు పలుకుతున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, మంత్రులు వంగలపూడి అనిత, డీఎస్‌బీవీ స్వామి

ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం, వీడ్కోలు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌కి విశాఖపట్నం విమానాశ్రయంలో శుక్రవారం ఘన స్వాగతం, ఘన వీడ్కోలు లభించాయి. నగరంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన విశాఖకు వచ్చారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్, రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భాజపా అధ్యక్షులు మాధవ్, మంత్రులు వంగలపూడి అనిత, డీఎస్‌బీవీ స్వామి, ఎంపీలు ఎం.శ్రీభరత్, సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు పి.గణబాబు, పి.రమేశ్, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నగర సీపీ శంఖబ్రత బాగ్చీ, కలెక్టర్ హరేందిర ప్రసాద్ స్వాగత, వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే బాలల దత్తత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నిబంధనల ప్రకారమే బాలల దత్తత ప్రక్రియ నిర్వహించాలని కేజీహెచ్ వైద్యాధికారులు సూచించారు. సులభ పద్ధతిలో ఆరు దశల్లో నిర్వహించే దత్తత ప్రక్రియకు సంబంధించి చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కేజీహెచ్‌లో ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ... అనధికార దత్తతతో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేత

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా కణితి హైస్కూలులోని పలువురు పేద విద్యార్థులకు దువ్వాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 15 సైకిళ్లు అందించింది. బ్యాంకు రీజనల్ మేనేజర్ నాగవసంత ఈ సైకిళ్లను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సతీష్‌కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్.నర్సింహరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కణితి హైస్కూలు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎస్.బి.ఐ. మేనేజర్ సతీష్‌కుమార్, చిత్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహరావు

ఘనంగా బాలల దినోత్సవం

కొత్తపాలెంలో చాచా నెహ్రూకు నివాళులు అర్పిస్తూ...

జవహర్‌నగర్‌లో...

నౌసేనాబాగ్ పీఎంశ్రీ కేవీ-Iలో వివిధ వేషధారణల్లో చిన్నారులు, చిత్రంలో ప్రిన్సిపల్ సుధీర్‌కుమార్

గోపాలపట్నం, మల్కాపురం, ఎన్ఏడీకూడలి, గాజువాక, అగనంపూడి, న్యూస్‌టుడే : బాలల దినోత్సవంలో భాగంగా శుక్రవారం గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల, గోపాలపట్నం బాలాజీ పబ్లిక్ స్కూల్, ఎన్ఏడీ రామకృష్ణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు.

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 60వ వార్డు జవహర్‌నగర్‌లో స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో బాలలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ దాసరి మురళీకృష్ణ, డైరెక్టర్ రేణు, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 70వ వార్డు ట్వింకిల్ కిడ్స్ పాఠశాల, పాత గాజువాక రవీంద్రభారతి, 67వ వార్డు ఆర్ఎస్ ప్లే స్కూల్లో చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ప్రతినిధులు ఘన నివాళులర్పించారు.

షిప్‌యార్డుకాలనీ ఎయిడెడ్ పాఠశాల జీవీ నిలయంలో విద్యార్థినులకు పరుగు పోటీలు

నడుపూరు విద్యార్థుల నృత్యవేడుక

అగనంపూడి గొన్నవానిపాలెం ఏబీఎస్ పబ్లిక్ పాఠశాలలో..

విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు

గాజువాక గ్రంథాలయం వద్ద పతాకావిష్కరణలో ఎంఈఓ సునీత, గ్రంథాలయాధికారి సూర్యకళ తదితరులు

గాజువాక, పెదగంట్యాడ, గోపాలపట్నం, మల్కాపురం, కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. గాజువాక, పెదగంట్యాడ గ్రంథాలయాల్లో శాఖాధికారులు పి.సూర్యకళ, పీవీ రమణ అధ్యక్షతన జరిగిన పతాకావిష్కరణ, ప్రారంభ వేడుకల్లో ఎంఈఓ సునీత, గాజువాక, నడుపూరు హెచ్‌ఎంలు రాచకొండ శ్రీనివాస్, విజయప్రశాంతి, తెదేపా నగర ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి, అధ్యాత్మికవేత్త అద్దంకి రాఘవాచార్యులు, టి.శ్రీరామ్మూర్తి, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

✦ సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: విజ్ఞాన చోదక శక్తిగా గ్రంథాలయాలు ఉపయోగపడతాయని ములగాడ మండల ఎడ్యుకేషన్ అధికారి ఎల్.బి.వెంకటరావు అన్నారు. శుక్రవారం 61వ వార్డు మల్కాపురం శాఖా గ్రంథాలయం వద్ద వారోత్సవాలను ప్రారంభించారు.

మల్కాపురం శాఖా గ్రంథాలయంలో...

విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ అరుంధతి

40వ వార్డు గ్రంథాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారి కనకరాజు

పెదగంట్యాడ గ్రంథాలయంలో..

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కళింగవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కళింగవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ 'ఈనాడు' వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025 శనివారం) రేపు (16 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

యువతకు మెరుగైన అవకాశాలు

సదస్సులో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి

ఈనాడు, విజయనగరం: విశాఖలో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో శుక్రవారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

మూడు ఒప్పందాలు.. బొడ్డవర పరిసరాల్లో సుమారు 1,100 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. గుర్ల మండలంలో 1,068 ఎకరాల్లో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి ఎస్ఎస్ఎల్ సంస్థ అంగీకారం తెలిపింది. ఆతిథ్య రంగంలో హోటల్ నిర్మాణానికి వైట్ల సంస్థ ఎంవోయూ చేసుకుందని జిల్లా అధికారులు తెలిపారు.

తల్లీ.. మళ్లీ రావా!

- ఇంట్లో జారిపడి చిన్నారి మృతి
- బోరుమన్న కుటుంబ సభ్యులు

హరిప్రియ (పాతచిత్రం)

చదువుల్లో చురుకుదనం.. నృత్యంలో చలాకీతనం.. ఇంట్లోనూ అదే సందడి.. ఇవన్నీ చూసి విధి వెక్కిరించిందేమో.. చిన్నపాటి ప్రమాదం రూపంలో ఓ చిన్నారిని కాటేసింది.. అభం శుభం ఎరుగని బాలికను బలిగొంది. ఈ విషాదకర ఘటన రాజాంలో జరిగింది.

తెర్లాం మండలం పాములవలస గ్రామానికి చెందిన చప్ప తులసి కుటుంబం రాజాం పట్టణంలోని బుచ్చెంపేట సమీపంలో నివాసం ఉంటోంది. ఆమె భర్త కుమార్ అనారోగ్యంతో అయిదేళ్ల క్రితమే చనిపోవడంతో ఓ కళాశాలలో మెస్ పర్యవేక్షకురాలిగా పనిచేస్తూ.. కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో శస్త్రచికిత్స జరిగింది. కుమార్తె హరిప్రియ(11) స్థానికంగా ఓ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. గురువారం రాత్రి ఇంట్లో అంతా సరదాగా ఉన్న సమయంలో పరుగున వచ్చే క్రమంలో కాలుజారి కింద పడిపోవడంతో తలకు గాయమైంది. వెంటనే సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రాజాం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. దీంతో బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి. ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం

విలపిస్తున్న తల్లి తులసి, కుటుంబ సభ్యులు

ముట్టా నీరు.. అయినా కన్నీరు

– ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఏళ్లుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణకు సైతం కాసులు అందని పరిస్థితి. కూటమి రాకతో కొంత మెరుగుపడినా.. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర పరిధిలోని సాగునీటి వనరులను బాగు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని 'ఈనాడు' పరిశీలించింది.



- అంచనా వ్యయం
- ఇంతవరకు ఖర్చు
- నిధుల అవసరం

రూ.కోట్లలో

అంతర్రాష్ట్ర వివాదంతో..

రాజ్యలక్ష్మీపురం వద్ద 1976లో ప్రారంభమైన జంఝావతి ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదు. ఒడిశాతో అంతర్రాష్ట్ర వివాదం కారణంగా ఇబ్బంది నెలకొంది. అయిదు మండలాల పరిధిలో 24 వేల ఎకరాలకు పైగా నీరు అందించాల్సి ఉంది. ప్రస్తుతం 7 వేల ఎకరాల మేర చేరుతోంది.

తోటపల్లి.. తల్లడిల్లి..

గరుగుబిల్లి మండలంలో 2003లో ప్రారంభమైంది. ఇప్పటివరకు 90 శాతం పనులు జరిగాయి. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.13 లక్షల ఎకరాలకు నీరివ్వాలి. ప్రస్తుతం 64 వేల ఎకరాలకు వెళుతోంది. బ్రాంచి కాలువలు అభివృద్ధికి నోచుకోలేదు.



అసంపూర్తిగా తారకరామ తీర్థసాగర్ కాలువ పనులు

ఇంకెప్పుడో..



వంగర మండలంలోని సువర్ణముఖి నదిపై 2002లో పనులు ప్రారంభించారు. స్టేజ్-1 పూర్తి కాగా.. స్టేజ్-2లో అభివృద్ధి అసంపూర్తిగా నిలిచిపోయింది. ఉమ్మడి జిల్లాలో 24,700 ఎకరాలకు నీరు అందించాలి. ప్రస్తుతం సగం మేర కూడా చేరడం లేదు.

పూర్తయితేనే నీరు..

16 వేల ఎకరాలకు సాగు నీరు, విజయనగరానికి తాగు నీరు అందించేందుకు 2005లో నెల్లిమర్లలోని చంపావతి నదిపై ప్రారంభమైన తారకరామతీర్థ సాగర్ ఏళ్లుగా సాగుతోంది. ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి. దీని నుంచే భోగాపురం విమానాశ్రయానికి నీరివ్వాలి.



బలసలరేవు వంతెన పనుల్లో కదలిక

ఈనాడు కథనానికి స్పందన

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం వాల్తేరు గ్రామ సమీపంలోని నాగావళి నదిపై నిర్మిస్తున్న బలసలరేవు వంతెన పనులకు ఎట్టకేలకు గ్రహణం వీడింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారు రెండేళ్లుగా నిలిపేశారు. దీనిపై 'ఈనాడు'లో వరుస కథనాలు వెలువడ్డాయి. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు బకాయి బిల్లుల కింద ఇటీవల రూ.12 కోట్లు విడుదలైనట్లు ఆర్అండ్‌బీ ఏఈ ఆంజనేయనాయకర్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

అక్రమ వసూళ్లపై విచారణ

విజయనగరం పట్టణం: ఏపీఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్ పరిధిలో అక్రమ వసూళ్లపై 'ఈనాడు'లో ఈనెల 14న 'మీటరుకు రూ.3 వేలు. లైన్‌కు రూ.40 వేలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎస్ఈ లక్ష్మణరావు స్పందించారు. వెంటనే విచారణ చేయాలని ఈఈ పి.త్రినాథరావును ఆదేశించారు. ఆయన కొందరు వినియోగదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే 1912, 94408 12499 నంబర్లను సంప్రదించాలని కోరారు.

SCHOLARSHIP TEST

COACHING FOR IIT-JEE & NEET

Date: 16th November, 2025

TEST CENTRES

VIZIANAGARAM

Gurajada Public School, VUDA Colony, Opp. Cantonment Zone, Vizianagaram.

Cell: 88973 42167 / 83410 64067

Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.

RAJAM

R S Academy, 2 nd Floor, Sri Ramalingeswara Complex, Beside Sita Rama Theatre, Palakonda Road, Rajam.

Cell: 79898 66197 / 99482 74565

Exam Timings: 10.00 a.m. to 12.15 p.m.

ascent CLASSES

Focussing on IIT-JEE & NEET

Besides K.A. Paul Auditorium Asilmetta, Vsp. Ph: 0891-2556015

97040 04847 / 99482 74565

63032 13908 / 83410 64067

10th Completed students can apply

చిన్నారుల నృత్య ప్రదర్శన

బాలల పండగ.. ఆనందం మెండుగా

బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలోని పోలీసు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో వేడుకలు జరిగాయి. చిన్నారులు వేషధారణల్లో అలరించారు. బాలికలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఎస్పీ దామోదర్ పిల్లలతో ముచ్చటించారు. విద్యార్థుల చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రులు బాటలు వేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఏఎస్పీలు సౌమ్యలత, నాగేశ్వరరావు, సీఐ లీలారావు, ఆర్ఐలు గోపాలనాయుడు, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయిని సంధ్య తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

44 పీహెచ్‌సీల్లో మధుమేహ పరీక్షలు

వైద్య విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని 44 పీహెచ్‌సీల పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం మధుమేహం నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, ఆహారపు అలవాట్లపై సూచనలు చేశారని డీఎంహెచ్‌వో జీవనరాణి తెలిపారు. తన కార్యాలయంలో జరిగిన వైద్య శిబిరాన్ని సందర్శించారు.

గురజాడ కవితా పురస్కారానికి ఎంపిక

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కవితల పోటీల్లో ఉత్తమ కవితా పురస్కారానికి అయిదుగురు కవులు ఎంపికైనట్లు గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన సుమారు 190 కవితలలో సీతారామరాజు(కాకినాడ), గంగవరపు సునీత(చిలకలూరిపేట), మహమ్మద్ అఫ్సర వలీషా(ద్వారపూడి, కోనసీమ), ఇనపకుర్తి చినసత్యనారాయణ(విజయనగరం), చల్లపిళ్ల శ్యామల(విజయనగరం) పంపినవి ఎంపికయ్యాయన్నారు. ఈ నెల 30న జరిగే గురజాడ విశిష్ట పురస్కార మహోత్సవంలో సత్కరిస్తామన్నారు.

RAGHU ENGINEERING COLLEGE AUTONOMOUS

(Approved by AICTE, Accredited by NBA, Accredited by NAAC with A+ Grade & Permanently Affiliated to JNTUGV)

Dakamarri, Bheemili (M), Visakhapatnam - 531162

Ph: 08922-248001, 248002, Cell: 9515127092, 9885766942

AP-PGECET-2025 - SPOT/CAT-B MANAGEMENT ADMISSIONS

COMPUTER SCIENCE AND ENGINEERING, CAD/CAM, MACHINE DESIGN, POWER ELECTRONICS, EMBEDDED SYSTEMS & VLSI, EMBEDDED SYSTEMS

Vacant seats arising out of non-reporting of students in M.Tech (CAT-A) and seats available in CAT-B (Management) are to be filled up by the college as per the guidelines given by the Convener APPGECET-2025 (Admissions).

All the eligible and interested candidates those who have not taken admissions anywhere so far may attend the Institutional Spot/CAT-B Management Admissions at our campus on 16.11.2025 by 10.00 A.M along with all original certificates and required fees. (Tuition Fees Rs. 50000/- per annum)

15-11-2025 Principal

రయ్‌మంటూ.. మృత్యువును రమ్మంటూ

- రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న మైనర్లు

రోడ్డుమీదకొచ్చారంటే రయ్‌మని శబ్దం రావాల్సిందే.. మధ్యలో ఓ ఎనిమిదంకె వేస్తారు.. ఆ కిక్కు సరిపోకపోతే ముందు టైరును పైకెత్తి వెనక్కి వాలిపోయి విన్యాసాలు చేస్తారు.. ఓస్ ఇంతేనా అని ఎవరైనా అంటే.. హ్యాండిల్‌ను ముప్పు తిప్పలు పెడతారు.. ఎదురుగా ఎవరున్నారు.. ఏ వాహనం వస్తోంది.. పడితే పరిస్థితేంటి.. కుటుంబ ఇబ్బందులు.. ఇవన్నీ మరిచి ప్రమాదం వైపు దూసుకెళ్తున్నారు కొందరు మైనర్లు. ఈక్రమంలో మృత్యువాత పడుతున్నారు. ఇంకొందరు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

జరిమానాల్లో కొన్ని(రూ.లలో)

అంశం	చలానా
మద్యం తాగి నడిపితే	10,000 లైసెన్సు సస్పెండ్, జైలు
లైసెన్సు లేకుంటే	5 వేలు- 10 వేలు
అతివేగం	1000- 2,000
ప్రమాదకర డ్రైవింగ్	1500- 10 వేలు లైసెన్స్ సస్పెండ్, జైలు
రేసింగ్	5 వేలు- 10 వేలు
పరిమితి మించితే	20 వేలు
శిరస్త్రాణం లేకుంటే	1000

- నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థి పరీక్ష కోసం పక్కింటి వ్యక్తి స్కూటీ తీసుకున్నాడు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడ్ని ఢీకొన్నాడు. భయంతో వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. పోలీసులు బండి యజమానిపై కేసు నమోదు చేశారు. బాలుడి కుటుంబ సభ్యులు స్పందించి క్షతగాత్రుడికి రూ.2 లక్షలు ఇచ్చి, రాజీ చేసుకున్నారు.
- గజపతినగరం ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలలు బైక్‌పై దూసుకెళ్తూ గంట స్తంభం వద్ద ఓ వ్యక్తిని ఢీకొట్టారు. అతడు తీవ్రగాయాలపాలైనా పట్టించుకోకుండా అక్కడే వదిలేసి, వెళ్లిపోయారు.

గత రెండేళ్లలో..

సంవత్సరం	కేసులు
2024	3,664
2025	1,539

★ ఈ ఏడాది అక్టోబరు వరకు.

ఇలా ఒకటి.. రెండు కాదు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజూ 5 నుంచి 10 వరకు మైనర్లపై కేసులు నమోదవుతున్నాయి. అతివేగం, చరవాణి డ్రైవింగ్, చోదక నైపుణ్యాలు లేకపోవడం, మద్యం, గంజాయి మత్తులో పలువురు బాలలు ఎదురుగా వచ్చేవారిని ఢీకొంటున్నారు. దీంతో వారితో పాటు సంబంధిత వాహన యజమానులు సైతం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

కఠిన చర్యలు..

'గతంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేవాళ్లం. కొన్ని నెలలుగా కేసులు పెడుతున్నాం. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కఠిన చర్యలు తప్పవు. లైసెన్సులు రద్దు చేస్తాం' అని ట్రాఫిక్ విభాగం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఉద్యోగుల క్రీడా పోటీలకు షెడ్యూల్

క్రీడా విభాగం: ప్రభుత్వ సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైందని క్రీడాధికారి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. 19న గుంటూరులో అథ్లెటిక్స్, షటిల్, విజయవాడలో చెస్, టెన్నిస్, హాకీ, 20న అక్కడే క్యారమ్స్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఈత పోటీలు, 21న విజయవాడలోని ఐజీఎంసీలో కుస్తీ, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్, ఖోఖో, వాలీబాల్, యోగా, 22న అక్కడే క్రికెట్, లిఫ్టింగ్ తదితర పోటీలు ఉంటాయన్నారు.



అమ్మితే కొనరు.. అక్రమంగా దోచేస్తారు

బొబ్బిలిలోని పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఇసుక విక్రయ కేంద్రం బోసిపోయింది. ఒకప్పుడు లారీలు కిలోమీటర్ల మేర బారులుదీరేవి. ఇప్పుడు కొనుగోలుచేసేవారు కరవయ్యారు. దీంతో విక్రయ కేంద్రంలోని ఇసుక దిబ్బలపై పనికిరాని మొక్కలు పెరుగుతున్నాయి. అక్రమ మార్గంలో దొరుకుతుండడంతో ఇక్కడ కొనుగోలు చేయడం లేదనే ఆరోపణలున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. యార్డులో 12 వేల క్యూబిక్ మీటర్ల నిల్వలు ఉన్నట్లు చెబుతున్నారు. తూనిక యంత్రం, సీసీ కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయి. నిఘా లేకపోవడంతో రాత్రి వేళల్లో కొంతమంది అక్రమమార్గంలో తరలించుకుపోతున్నారు. పురపాలిక, పంచాయతీల్లో ప్రభుత్వ భవనాల పనులు జరుగుతున్నాయి. వాటికి యార్డులోని నిల్వలు వినియోగించొచ్చు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లామని తహసీల్దారు శ్రీను తెలిపారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

నిరుపయోగంగా తూనిక యంత్రం

విక్రయ కేంద్రంలోని ఇసుక దిబ్బలపై పనికిరాని మొక్కలు

(c) eenadu

కాటేస్తే కాలయాపన వద్దు

పెరుగుతున్న పాముకాటు బాధితులు

రాజాం, న్యూస్‌టుడే

జిల్లాలో వరికోతలు జరుగుతున్న క్రమంలో రైతులు ఎక్కువగా పాముకాటు బారిన పడుతున్నారు. రాజాం ప్రాంతీయాసుపత్రిలో మూడు రోజుల వ్యవధిలో 13 మంది బాధితులు చేరారు. సకాలంలో వైద్యం అందడంతో అంతా కోలుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడొచ్చని రాజాం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కరణం హరిబాబు సూచించారు. నాగుపాము (కోబ్రా), కట్లపాము వంటివి అత్యంత ప్రమాదకరమని, వీటి విషం నేరుగా నరాలపై ప్రభావం చూపుతోందన్నారు. కాటుకు గురైన గంటలోపే ఆసుపత్రికి చేరాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

● పాము కరవగానే భయపడితే బీపీ పెరుగుతుంది. విషం వేగంగా శరీరంలో వ్యాపిస్తుంది. ఏ పాము కరించిందో గమనించాలి. ● కాటు వేసిన చోట శుభ్రంగా కడగాలి. ● విషం పైకి పాకకుండా కరిచినచోట పైభాగంలో గట్టిగా ఏదైనా వస్త్రంతో కట్టి రక్తప్రసరణ ఆపాలి. ● రక్తపింజరి కాటు వేసిన సందర్భాల్లో చిగుళ్లు, మూత్రం, మలం నుంచి రక్తస్రావం ఉంటుంది. ● నాగు, కట్లపాములు కరిస్తే కళ్లు మూతపడడం, వాపులు రావడం వంటి లక్షణాలుంటాయి. ● రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్తుంటే విధిగా టార్చ్‌లైట్, చేతికర్ర వెంట తీసుకెళ్లడం ఉత్తమం. ● పొలం పనుల్లో మోకాళ్ల వరకు రబ్బరు బూట్లు ధరించాలి. ● ఇళ్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

నాటు వైద్యం ప్రమాదం..

నాటు వైద్యం, మూఢనమ్మకాలతో ప్రమాదకరమని వైద్యులు సూచిస్తున్నారు. ● జాప్యం చేయడం వల్ల విషం వ్యాపించి, ప్రాణాలమీదకు వస్తుంది. నోటితో విషాన్ని పీల్చడం మంచిది కాదు. పాము కరిచిన చోట కొంత కండను తొలగించడం అస్సలు చేయొద్దు.

లేఖ రాయండి.. బహుమతి గెలవండి!

● 'ఢాయి అఖర్' పేరుతో తపాలా శాఖ పోటీలు

● రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజేతలకు ప్రోత్సాహకాలు

– న్యూస్‌టుడే, కొత్తవలస

ఉత్తరాలతో కుటుంబ బాంధవ్యాలు మెరుగుపడేవి.. స్నేహబంధాలు దృఢంగా ఉండేవి. మారిన కాలం.. పెరిగిన సాంకేతికత, డిజిటలైజేషన్ కారణంగా లేఖలు కనుమరుగవుతున్నాయి. చేతిరాతనే మరిచిపోతున్నారు. దీంతో గత సంస్కృతి కొత్త తరాలకు తెలిసేలా.. దస్తూరీకి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా 'ఢాయి అఖర్' పేరుతో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో లేఖల పోటీలు నాలుగేళ్లుగా నిర్వహిస్తోంది. విజేతలకు నగదు బహుమతులు అందిస్తోంది. ఈ ఏడాది 'నీ రోల్ మోడల్‌కు ఉత్తరం రాస్తే' (లెటర్ టు మై రోల్ మోడల్) అనే థీమ్‌ను ప్రకటించింది.

బహుమతులిలా

జాతీయ స్థాయి పోటీలో ఉత్తమ లేఖలకు ప్రథమ బహుమతికి రూ. 50 వేలు, ద్వితీయ రూ. 25 వేలు, తృతీయ రూ. 10 వేలు ప్రకటించారు. సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి రూ. 25 వేలు, ద్వితీయ రూ. 10 వేలు, తృతీయ రూ. 5 వేలు ఇవ్వనున్నట్లు ఆ శాఖ ప్రకటించింది. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు, విద్యార్థులు వినియోగించుకోవాలని తపాలాశాఖ జిల్లా సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ సూచించారు.

DHAI AKHAR
National Level Letter Writing Competition

ఏ భాషలోనైనా రాయొచ్చు

- ఈ లేఖను హిందీ, ఆంగ్లం, తెలుగు ఇలా ఏ భాషలోనైనా రాయడానికి అవకాశం కల్పించారు.
- ఎన్వలప్ కేటగిరీలో రాసేవారు ఏ-4 సైజు తెల్ల కాగితంపై వెయ్యి పదాలను మించకుండా చూసుకోవాలి.
- ఇన్‌లాండ్ లెటర్ కేటగిరిలో రాసేవారు 500 పదాలకు మించకుండా లేఖ పంపాలి.
- ఏ వయసు వారైనా పోటీలో పాల్గొనొచ్చు. సొంతంగా మాత్రమే రాయాలి.
- తపాలా శాఖ 18 ఏళ్లలోపు, 18 ఏళ్లకు పైబడిన విభాగాల్లో విజేతలకు ఏటా బహుమతులు అందజేస్తుంది.
- లేఖతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి.
- ఉత్తరాలను ఎంట్రీ ఫర్ ఢాయి అఖర్-2025-26, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, విజయనగరం డివిజన్, విజయనగరం చిరునామాకు పంపాలి.
- డిసెంబర్ 8వ తేదీ లోపు ఈ లేఖ తపాలాశాఖకు పంపించాలి.

భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం



పట్టణాల్లో అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఒకేసారి క్రమబద్ధీకరించుకునేలా బీపీఎస్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికోసం ఎప్పటి నుంచో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఒక్కో పురపాలికకు రూ. 5 నుంచి రూ. 6 కోట్ల వరకు బీపీఎస్ ద్వారా రుసుము సమకూరే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

వీటికి వర్తించదు..

1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య నిర్మించిన ఇళ్లకు బీపీఎస్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ, దేవాదాయ, నదీ, కాలువల భూముల్లో, మాస్టర్ ప్లాన్ రోడ్డు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కింగుకు కేటాయించిన స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు ఈ పథకం వర్తించదు. ఎన్ని అక్రమ భవంతులు ఉన్నాయో గుర్తించి, నోటీసులు ఇవ్వాలని బొబ్బిలి పురపాలిక పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పిలిప్ తెలిపారు.

ఇవి అవసరం..

★ రిజిస్టర్ సేల్ డీడ్ కాపీ ★ ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం ★ స్ట్రక్చర్ ఇంజినీరు నుంచి భవన నాణ్యత పత్రం ★ ఎనక్చూర్-4 పత్రం ★ ప్రకటన వెలువడిన 120 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలి. ★ 1997 డిసెంబర్ 12 లోపు నిర్మాణాలకు 25 శాతం తగ్గింపు ★ మురికివాడల్లో 50 శాతం తగ్గింపు రుసుము. ★ దరఖాస్తు సమయంలో రూ. 10 వేలు చెల్లించాలి ★ నిబంధనలకు లోబడి 60 గజాల లోపు నిర్మించుకున్న ఇళ్లకు బీపీఎస్ నుంచి వెసులుబాటు.

– న్యూస్‌టుడే, కొత్తవలస

ఎంచక్కా.. ఇంటి నుంచే పన్ను

గ్రామ పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరైన ఆస్తిపన్ను వసూళ్లలో పారదర్శకతకు ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్, యాప్‌ను ప్రారంభించింది. నగదు రహిత చెల్లింపుల కోసం దీన్ని అమల్లోకి తెచ్చింది. ఏడాది కిందటే దీన్ని తీసుకొచ్చినా.. పంచాయతీలకు వచ్చే నిధులు, వ్యయం, పన్నుల స్వీకరణ దీని నుంచే చేపట్టనున్నారు. నిధుల వినియోగంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నది దీని లక్ష్యం. ఏడాది కిందటే దీన్ని తీసుకొచ్చినా.. ఇటీవల ఈ యాప్ ద్వారానే లావాదేవీలు ప్రారంభించారు. ఈ కొత్త విధానంలో పన్ను చెల్లింపు సమయం, శ్రమ తగ్గుతుంది.

ఈ ఏడాది నుంచి అమలు

ఈ ఏడాది పన్నులు చెల్లించాల్సిన యజమానులకు స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ఎస్ఎంఎస్, వాట్సప్ ద్వారా సమాచారం పంపుతున్నారు. ఇకపై ఈ యాప్ నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటి వద్దే ఉండి పన్ను చెల్లించొచ్చు. పంచాయతీ కార్యాలయం, సిబ్బంది చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సు ఫీజు, సెల్ టవర్, వేలం రుసుములు అన్నీ ఇక ఇలా డిజిటల్ విధానంలో ఇంటి నుంచే జమచేయవచ్చు.

యాప్‌లో పన్ను చెల్లించిన సమాచారం

కొత్త విధానంలోనే వసూలు

స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారానే పన్నుల వసూలు జరుగుతోంది. చెల్లింపుదారులకు ఫోన్ ద్వారా సమాచారం వెళ్తుంది. దీని ఆధారంగా ఇంట్లో ఉంటూనే పన్ను చెల్లించొచ్చు. 2026 మార్చి లోగా కొత్త డిమాండ్, పాత బకాయి వసూలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. – డి.వి.మల్లికార్జునరావు, డీపీవో, విజయనగరం

సర్వజన ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతానికి చెందిన జి.లక్ష్మి అనే 59 ఏళ్ల మహిళ మూడు నెలలుగా కుడి చెవిలో నొప్పి, వినికిడి లోపంతో ఇబ్బంది పడుతోంది. పలు ఆసుపత్రులకు వెళ్లినా ఫలితం దక్కలేదు. చివరి ప్రయత్నంగా ఈ నెల 10న మహారాజ సర్వజన ఆసుపత్రికి వచ్చి ఈఎన్‌టీ విభాగంలో తన సమస్య మొర పెట్టుకుంది. ఆమెను క్షుణ్ణంగా పరీక్షించి, స్కానింగ్ చేసిన వైద్యులు అరుదుగా వచ్చే ట్యూమర్ సమస్యగా గుర్తించారు. ఈ నెల 13న మూడు గంటలపాటు శ్రమించి చెవిలో ఏర్పడిన కణితిని పూర్తిగా తీసేశారు. చికిత్స పొందిన లక్ష్మి ప్రస్తుతం కోలుకుంటున్నారు.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ క్రింది చిట్ గ్రూపులు మా విజయనగరం బ్రాంచి వద్ద లభించును

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT B	50	5,000	2,50,000
TT C	30	30,000	9,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్.వి.వి.ఎన్. బాపిరాజు గారిని సంప్రదించగలరు. మొబైల్ నెం.లు 8008001652, 9154987886, ల్యాండ్‌లైన్: 08922 - 222877

నాటి నేతలుగా రేపటి పౌరులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఈవో గణపతిలక్ష్మి శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాతీయోద్యమ నాయకుల వేషధారణలతో పిల్లలు ఇలా ఆకట్టుకున్నారు.

యువతరంగం

వేదికపై యువత నృత్యం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేరింతలు, సంప్రదాయ నృత్యాలు, మాస్ డ్యాన్స్‌లు, పాటలతో యువత ఉర్రూతలూగించారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన యువతరంగ్(స్టూడెంట్ ఫెస్ట్) దీనికి వేదికగా నిలిచింది. పల్సర్ బైక్ రమణ అతిథిగా తన పాటలతో అదరగొట్టారు. ఉప కులపతి టి.శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్రమోహన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

నాలుగడుగులూ వేయలేను.. నాన్నను ఇబ్బందీ పెట్టలేను..

'నాన్న సాయంతో ఇంటర్ వరకు చదువుకున్నా. ఏ పనిచేద్దామన్నా కాళ్లు పనిచేయవు. ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటున్నా. డిగ్రీ చదవాలని ఉన్నా ఇతరుల సాయం లేనిదే అడుగు బయటపెట్టలేను. అలాగని నాన్నను ఇంకా ఇబ్బంది పెట్టలేను. అధికారులు దయచూపి బ్యాటరీ స్కూటీ ఇప్పించాలి.' అని నెమలాం గ్రామానికి చెందిన **మేరంగి తిరుపతమ్మ** కోరారు. శుక్రవారం తండ్రి సోములుతో కలిసి తెర్లాం మండల పరిషత్తు కార్యాలయానికి వచ్చారు. మండల పరిషత్తు కార్యాలయం పరిపాలనాధికారి వెంకటరమణకు వినతి అందజేశారు. డిగ్రీ చదువుకోవాలని ఉన్నా.. కాలు కదపలేక, తండ్రిని ఇబ్బంది పెట్టలేక ఉండిపోయానని ఆవేదన వెల్లబుచ్చారు. ఎంపీడీవో ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, తెర్లాం

వనిత వేదనపై మహిళా కమిషన్ ఆరా

'ఈనాడు' కథనంతో కదలిక

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రేమించి..పెళ్లాడిన వ్యక్తి చేతిలో మోసపోయిన వివాహిత ఆవేదనపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించింది. కమిషన్ ప్రతినిధులు బాధితురాలి సోదరితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'మన్నించండి అమ్మానాన్న.. మాట వినక మోసపోయా..' శీర్షికతో 'ఈనాడు'లో గురువారం వచ్చిన కథనంపై కమిషన్ స్పందించింది. మరోవైపు పోలీసు యంత్రాంగం కదిలింది. నగరంలో నివాసముంటున్న ఆ మహిళ, ఆమె సోదరిని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం స్టేషన్‌కు పిలిపించారు. వివరాలు నమోదు చేసుకున్నారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని సీఐ టి.శ్రీనివాసరావు తెలిపారు.

ఎక్కడ నుంచి.. ఎప్పుడు వచ్చారు?

విజయనగరం నేరవార్తా విభాగం: దిల్లీ పేలుళ్ల ఘటన ఒకవైపు, మరోవైపు ఆరు నెలల కిందట విజయనగరంలో ఉగ్ర సంబంధాలతో ఓ యువకుడు పోలీసులకు చిక్కడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. గత అయిదేళ్ల కాలంలో జిల్లాకు వచ్చి నివాసం ఉంటున్న వాళ్ల గురించి ఆరా తీస్తున్నారు. ఎందుకు వచ్చారు..? ఎప్పుడు.. ఏ పని మీద వచ్చారు..? ఇక్కడే ఉండిపోతారా..? వెళ్లిపోతారా..? ఇలా అన్ని కోణాల్లో ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి కొత్త వ్యక్తుల వివరాలు రప్పించుకున్నాక వారిని స్టేషన్‌కు పిలిపించి వేలిముద్రలు సేకరిస్తారు. వారి మీద పాత కేసులు ఏమైనా ఉన్నాయా..? తదితర వివరాలు తెలుసుకున్న తర్వాతే విడిచిపెడుతున్నారు.

కూటమి ప్రభుత్వంలోనే దళితుల సంక్షేమం

మాట్లాడుతున్న ఉండవల్లి శ్రీదేవి

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దళితులకు గత వైకాపా ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర మాదిగ సంక్షేమ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. కూటమి ప్రభుత్వంలోనే దళితులకు మేలు జరుగుతోందన్నారు. జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన ఆమె డీఆర్డీఏ సమావేశ మందిరంలో దళిత సంఘాలు, నాయకులు, అధికారులతో సమావేశమయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుపై సమీక్షించారు. కార్పొరేషన్ ద్వారా వివిధ సామాజిక వర్గాలకు అమలు చేస్తున్న పథకాలను గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో 3 లక్షలు పైగా ఎస్సీ జనాభా ఉన్నారని, 2025-26 ఆర్థిక ఏడాదిలో 775 యూనిట్లకు 5,893 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ముందుగా రాజ్యాంగ నిర్మాణకర్తల చిత్రపటాలకు నివాళి అర్పించారు. వివిధ దళిత సంఘాల నుంచి వినతులు స్వీకరించారు. మాదిగలకు రూ. 300 కోట్లు కేటాయించాలని, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించాలని పలువురు కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్లు నాగభూషణం, సుజాత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధాకుమారి, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, డీబీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	127	224	234

EENADU e Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం|| 9441749727.

PLOT FOR SALE

విజయనగరం - విశాఖపట్నం NH-26 కు & రాయపూర్ హైవేకు ప్రక్కన 4 ఊర్లకు మధ్యలో VMRDA అప్రూవ్డ్‌తో Fully గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో Open ప్లాట్లు అమ్మకమునకు కలవు. డైరెక్ట్ కంపెనీ సేల్స్. ✆ MRL రావు : 9440431202, 8106178961.

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. ✆ 7207883335

సంక్రాంతి ఆఫర్!! మేము ఇచ్చే ధరలకు ఎవ్వరూ ఇవ్వలేరు! (ఉదా: ప్లాట్లు) పూసపాటిరేగ, సవరవిల్లి, రెడ్డిపల్లి, R. తాళ్లవలసలో తక్కువ ధరకే! ✆ 9246643836.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్&ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజు బిట్స్ చ||గ|| 5500 పార్వతీపురం మం|| నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ సైట్ ఫర్ సేల్ చీరమట్టం-నడుకూరు మధ్యలో స్టేట్ హైవేకి ఆనుకొని తూర్పు పడమరలకు 28 అడుగులు, ఉత్తర దక్షిణలకు 105 అడుగులు గల కమర్షియల్ సైట్ అమ్మకమునకు కలదు. సం: 9441072840, 7569401085.

TO LET

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

Commercial Space 1st Floor, 1340 sq.ft. Mamilati Towers, Road Facing, Dasannapeta, Ring Road, VZM C:7396744396.

JOBS

VZM టౌన్‌లో డాక్యుమెంటేషన్ ఆఫీసులో తెలుగు టైపింగ్‌లో అనుభవం ఉన్న పురుషులు కావలెను. మీసేవలో పనిచేసిన వారికి ప్రాధాన్యత. ✆ 7075696666.

మైపైసా డిజిటల్ చిట్స్‌లో ఉద్యోగ అవకాశాలు (M/F) పోస్ట్స్: అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్స్, బిజినెస్ అసోసియేట్స్ కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశాలు కల్పించబడును. ఇంటర్వ్యూ తేది : 15-11-2025. కొత్తపేట, గౌడ వీధి, వేణుగోపాలస్వామి ఆలయం ఎదురుగా, భారతీ ఎన్‌క్లేవ్ ఫస్ట్ ఫ్లోర్, VZM. ✆7997599996, 9989051745.

శ్రీ ఋషిత బుక్ ఇండస్ట్రీ అబి నోట్‌బుక్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః ఏదైనా డిగ్రీ టూవీలర్ మస్ట్. 9542430666.

VZM 90రోజులు ఉచితంగా Electronics & Hardware సెక్టార్‌లో ట్రైనింగ్‌తో పాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్), ఇంటర్, డిగ్రీ, ITI (పాస్ / ఫెయిల్) Age 18 to 35 Cont: 7036406699, 9493359472.

ప్రముఖ ప్రైవేటు బ్యాంకు ఫైనాన్స్, లోన్స్, ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు 10th, డిగ్రీ, బి.టెక్, డిప్లమో, MBA క్యాషియర్, టెలికాలర్, సిస్టమ్ ఆపరేటర్, అటెండర్. 8341177761 / 8019647888

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను శ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రబీలో సాగు విస్తీర్ణం పెంచండి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

కొటారుబిల్లి(గంట్యాడ), న్యూస్‌టుడే: రబీలో సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన గంట్యాడ మండలం కొటారుబిల్లిలో 2025 ఖరీఫ్ కాలానికి చేపట్టిన ఈ-పంట నమోదులో ఉన్న రైతుల వివరాలు తెలుసుకునేందుకు క్షేత్ర పర్యటన చేశారు. ఈ-పంట నమోదులో సాగు విస్తీర్ణం, పంట, రైతు వివరాలు తన లాగిన్ ద్వారా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ, ఉద్యాన పంటలైన ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. వీటికి దాదాపు 70 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. గతేడాది కంటే అదనంగా 25 వేల ఎకరాలు సాగుకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఏవో రామారావు, ఉద్యానవన శాఖాధికారి చిట్టిబాబు, వ్యవసాయశాఖ జేడీ నాగభూషణరావు, తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఏవో శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మెరుగైన విజ్ఞానం

ప్రతిజ్ఞ చేస్తున్న రామ్మూర్తినాయుడు, తదితరులు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: గ్రంథాయాల ద్వారా మెరుగైన విజ్ఞానాన్ని పొందవచ్చని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర సభ్యుడు ఆర్.రామ్మూర్తి నాయుడు అన్నారు. గ్రంథాలయాల ఉమ్మడి జిల్లా కార్యదర్శితో కలిసి శుక్రవారం విజయనగరంలోని కేంద్ర శాఖలో వారోత్సవాలను ప్రారంభించారు. పుస్తక పఠనంతో అన్ని రంగాలపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. బాలలు కేవలం చరవాణులకే పరిమితం కావొద్దని కోరారు. ఈనెల 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు కార్యదర్శి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అలరించాయి.

హత్యకేసులో ముగ్గురికి జీవిత ఖైదు

విజయనగరం లీగల్: ఎల్.కోట మండలం రేగ గ్రామానికి చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కొందరు కొడవళ్లు, కర్రలతో దాడి చేసి హత్యచేశారనే నేరం జిల్లా న్యాయస్థానంలో రుజువైంది. దీంతో వారికి జీవితఖైదు విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువడింది. గ్రామానికి చెందిన గొల్ల విశ్వనాథం కుటుంబ సభ్యులకు జి.ఈశ్వరరావు, అతని సోదరుడికి భూ తగాదాలు జరుగుతుండేవి. ఈ విషయమై 2021లో విశ్వనాథం, కుటుంబ సభ్యులు.. ఈశ్వరరావుతో గొడవపడి అతన్ని హత్యచేశారు. మృతుడి కుమారుడు బాలాజీ అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం గొల్ల అప్పారావు, విశ్వనాథం, దేముడమ్మ, లక్ష్మిలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గొల్ల అప్పారావు మరణించగా. . మిగిలిన ముగ్గురు నిందితులకు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు.

సదరం స్లాట్లు.. పాట్లు

బొబ్బిలి ఆసుపత్రి రోడ్డు సచివాలయంలో నిరీక్షణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: దివ్యాంగులు పింఛను, ఇతర ప్రభుత్వ సహకారం పొందాలంటే వైకల్యం నిర్ధారణ ధ్రువపత్రం తప్పనిసరి. దానికి సంబంధించి జిల్లాలో సదరం స్లాట్ బుకింగ్‌కు శుక్రవారం నుంచి అవకాశం కల్పిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు ఉదయం నుంచి సచివాలయాల్లో నిరీక్షించారు. సర్వర్ పనిచేయకపోవడంతో చాలామంది వెనుదిరిగారు. బొబ్బిలి పట్టణంతో పాటు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి. మూడు నెలల తర్వాత స్లాట్‌కు అవకాశం వచ్చినా.. సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు తలెత్తాయి. శనివారం సచివాలయ సిబ్బందికి స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ కారణంగా రెండో రోజూ అవస్థలు తప్పేటట్లు లేవు. మరోవైపు పదో తరగతి పరీక్షలకు వ్యవధి దగ్గర పడింది. పలు పాఠశాలల్లో వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులు చాలామంది ఉన్నారు. వారందరికీ సదరం ధ్రువపత్రం తప్పనిసరి. సర్వర్ పనిచేయకపోవడంతో తామేమి చేయలేకపోతున్నామని అధికారులు చెప్పడం విశేషం.

దారిలేక దొరికేశారు..

● సినీ ఫక్కీలో చిక్కిన గంజాయి స్మగ్లర్లు?

స్వాధీనం చేసుకున్న గంజాయి

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. మండలంలోని బురుజోల పంచాయతీ కొత్తగూడ సమీపంలో వీరు చిక్కినట్లు తెలుస్తోంది. గురువారం ఒడిశా నుంచి ఇద్దరు వ్యక్తులు కారులో సుమారు 100 నుంచి 120 కేజీల గంజాయిని తరలిస్తుండగా బత్తిలి సమీపంలోని చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా అతివేగంతో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మనుమకొండ గ్రామానికి చెందిన పత్తిక మన్మథరావును ఢీకొట్టడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుల వాహనాన్ని ఆపేందుకు భామిని వద్ద ఏబీ రహదారికి అడ్డంగా ట్రాక్టర్లను అడ్డు పెట్టడంతో దారిలేక వెనుదిరిగారు. బురుజోల గ్రామం మీదుగా కొత్తగూడ వద్దకు వెళ్లేసరికి అక్కడ నుంచి మార్గం లేక బత్తిలి పోలీసులకు పట్టుబడ్డారని సమాచారం. స్మగ్లర్లు కేరళ వాసులుగా గుర్తించినట్లు తెలుస్తోంది.

ఆ కళ్లు చూస్తున్నాయ్..

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎస్.కోట అగ్నిమాపక స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎం.అనిల్‌కుమార్ వర్మ(39) విజయనగరం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ అనుమతితో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ రమణ అనిల్ కుమార్ కార్నియాలు సేకరించి, విశాఖపట్నం తరలించే ఏర్పాట్లు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? ఎస్‌బూర్జవలసలో వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేశారు. నీరు సరఫరా చేయడంలేదు. - **స్థానికులు** ★ రక్షిత నీటి పథకం పనులు పూర్తయ్యాయి. త్వరలో నీరు సరఫరా చేస్తాం. - **పవన్‌కుమార్, ఏఈ** - రామభద్రపురం

? రాజాం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డులో కెనరాబ్యాంక్ సమీపంలో చెత్త వేస్తున్నారు. - **స్థానికులు** ★ సమస్య పరిష్కరిస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - రాజాం పట్టణం

? రాజాం పట్టణంలో అంబేడ్కర్ కూడలి వద్ద ప్రధాన తాగునీటి పైపులైను లీకైంది. నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. - **స్థానికులు** ★ మరమ్మతులు చేపడతాం. - **రామచంద్రరావు, కమిషనర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? బంగారువలస, ఎం.సీతారాంపురం గ్రామాల్లో వీధిదీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **రాముబాబు, పంచాయతీ విస్తరణాధికారి** - న్యూస్‌టుడే, వంగర

? పెదమజ్జిపాలెంలో మంచినీటి పథకం శిథిలావస్థకు చేరింది. - **స్థానికులు** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **నానిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ** - గంట్యాడ గ్రామీణం

? రావివలస న్యూకాలనీలో రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు లేవు. - **గ్రామస్థులు** ★ తక్షణమే పరిశీలిస్తాం. - **రాజ్‌గోపాల్, ఏఈ** - గంట్యాడ గ్రామీణం

? ఎం.బూర్జివలసలో రహదారి పక్కన కాలువ అధ్వానంగా మారింది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** ★ పరిశీలించి, శుభ్రం చేయిస్తాం. - **భాస్కరరావు, డిప్యూటీ ఎంపీడీవో** - బొబ్బిలి గ్రామీణం

మానసాదేవికి ప్రత్యేక పూజలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం రాములింగాపురంలోని మానసాదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి నమక, చమక పంచామృత అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ● టమాటా: 48 ● వంకాయలు: 60 ● దొండ: 60 ● బీర: 50 ● బెండ: 60 ● కాకర: 50 ● చిక్కుడు: 60 ● ఆనపకాయ (ఒకటి): 25 ● అరటి (జత): 20 ● మునగ: 70 ● ఉల్లి: 30 ● బంగాళదుంప: 30 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 80 ● పచ్చిమిర్చి: 50 ● క్యాబేజీ: 40 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: శివ ★ ఎస్‌వీసీ సీతారామ మినీ: జిగేలా ★ ఎస్‌వీసీ అప్సర: కాంత - న్యూస్‌టుడే, రాజాం
బొబ్బిలిలో.. ★ లక్ష్మి: కాంత ★ వాసవి: జిగేలా ★ టీబీఆర్ స్క్రీన్-1: శివ ★ టీబీఆర్ స్క్రీన్-2: ది గర్ల్ ఫ్రెండ్ - న్యూస్‌టుడే, బొబ్బిలి

రహదారులు వేస్తాం.. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం

ఈనాడు ఫోన్ ఇన్

చీపురుపల్లి, న్యూస్‌టుడే: గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్యం, రహదారుల సమస్యలు పరిష్కరిస్తామని, తాగునీరు సక్రమంగా సరఫరా చేస్తామని చీపురుపల్లి **డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు** అన్నారు. శుక్రవారం ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాల ప్రజలు తమ సమస్యలను డీడీవో దృష్టికి తీసుకొచ్చారు.

సమస్య ?: చీపురుపల్లి చిలుకపల్లివీధిలో రామాలయం వద్ద రెండో స్తంభానికి వీధి దీపం వెలగడం లేదు. జెల్లావీధిలో తీగలు చెట్లకు తగులుతున్నాయి. - **లెంక అప్పలనారాయణ** **డీడీవో** ★ మేజర్ పంచాయతీ అధికారులకు చెప్పి, పరిష్కరిస్తాం.

?: రాజాంలోని తెలగవీధి సత్యనారాయణపురంలో కాలువలు నిర్మించినప్పటి నుంచి మురుగు తీయడం లేదు. - **సౌజన్య** ★ వెంటనే తొలగించాలని పురపాలిక అధికారులకు చెబుతాం.

?: రాజాంలోని దోలపేట మారుతీనగర్‌లో రహదారులు లేక ఇబ్బంది పడుతున్నాం. ఇంటి వెనుక మురుగు కాలువలు శుభ్రం చేయడంలేదు. - **వెంకటేష్** ★ పురపాలిక అధికారులతో మాట్లాడుతాం. సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాం.

?: రాజాం వస్త్రపురికాలనీలో పలుచోట్ల ప్రాంతాల మురుగు ఇంటి చుట్టూ నిలిచిపోతోంది. సమీపంలోని మద్యం దుకాణం వద్ద ప్లాస్టిక్ గ్లాసులు పోగులుగా వేసి, మంట పెడుతున్నారు. కాలుష్యం వ్యాపిస్తోంది. - **సునీల్‌కుమార్** ★ మురుగు వెళ్లేలా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచిస్తాం. మద్యం దుకాణం వద్ద పరిశీలిస్తాం.

?: చీపురుపల్లి జగన్నాథ రాజు కాలనీలో కుక్కలు అధికంగా ఉన్నాయి. ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నాం. - **రామకృష్ణ** ★ మేజర్ పంచాయతీ సిబ్బందితో మాట్లాడతాం.

?: వంగర మండలం వీవీఆర్‌పేట ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యలు వేధిస్తున్నాయి. జలజీవన్ మిషన్ నిధులతో పైపులైన్లు వేశారు. రూ.35 లక్షలతో ట్యాంకు నిర్మించారు. కానీ నీరు రావడం లేదు. కాలువలు శుభ్రం చేయడంలేదు. చెత్త సేకరించడంలేదు. - **ఎం.సింహాచలంనాయుడు** ★ తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య నిర్వహణపై కార్యదర్శితో మాట్లాడతాం.

?: రాజాం మారుతీనగర్ 4వ లైన్‌లో మురుగునీరు ఖాళీ స్థలాల్లో నిలిచిపోతోంది. కాలువలు శుభ్రం చేయడంలేదు. వరలక్ష్మీనగర్ మూడో లైన్ ప్రాంతాలు మురుగుమయమవుతున్నాయి. - **అన్నాజీరావు, ఆర్.శ్రీనివాసరావు** ★ పురపాలిక అధికారులతో చర్చిస్తాం. పరిష్కారానికి కృషి చేస్తాం.

?: రేగిడి మండలం ఒప్పంగి ఎస్సీ వీధిలో కుళాయిలు ఉన్నాయి. తాగునీరు సరఫరా కావడం లేదు. - **ఈశ్వరరావు, ధనుంజయరావు, రాము** ★ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులతో మాట్లాడతాం. సరఫరా అయ్యేలా చూస్తాం.

?: చీపురుపల్లిలో లావేరు రోడ్డు నుంచి రావివలస మీదుగా ఆర్జపలస రోడ్డు నిర్మాణానికి నాలుగేళ్ల కిందట తవ్వేసి వదిలేశారు. - **పసన రవి, రావివలస** ★ పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం.

?: వంగర మండలం భాగంపేట నుంచి అరసాడ వరకు రహదారి సదుపాయం లేదు. ఈ మార్గంలో 12 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. - **కల్యాణ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్** ★ సంబంధిత అధికారులతో చర్చిస్తాం.

?: గరివిడి బీసీ కాలనీలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. - **జనార్దనరావు** ★ మేజర్ పంచాయతీ అధికారులతో మాట్లాడతాం.

?: రాజాం రోళ్లవానిగరలో తాగునీరు సరిగా రావడంలేదు. రహదారులు లేవు. - **కాశీనాయుడు** ★ తాగునీటి ఇబ్బందులు తీరుస్తాం. రహదారుల సదుపాయం కల్పిస్తాం.

?: చీపురుపల్లి మెట్టకాలనీలో రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. - **రామారావు** ★ మేజర్ పంచాయతీ అధికారులతో మాట్లాడతాం.

పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు సిబ్బంది కృషిచేయాలని డీఎంహెచ్‌వో జీవనరాణి అన్నారు. శుక్రవారం రాజాం మండలం పొగిరి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. పలు దస్త్రాలు పరిశీలించారు. అనంతరం పొగిరి లెప్రసీ ఆసుపత్రిని సందర్శించారు. వైద్యాధికారులు భార్గవి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు కృషి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కమిషనర్ తదితరులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలిని చెత్త రహిత పట్టణంగా మార్చాల్సిన అవసరముందని కమిషనర్ రామలక్ష్మి, పుర అధ్యక్షుడు రావు బార్కి శరత్‌బాబు అన్నారు. శుక్రవారం పుర కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త సేకరణ, ఎరువు తయారీ, ప్లాస్టిక్ నిషేధం అమలుపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పురపాలికల్లో చెత్త సేకరణ, ఎరువు తయారీపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కమిషనర్ అన్నారు. సమన్వయ కర్త వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కూలకముందే పట్టించుకోండి

రాజాం పట్టణం పరిధిలోని పొనుగుటివలసలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. నాడు- నేడులో కొత్త భవనాలను నిర్మించారు. పాతవి తొలగించలేదు. ఈ భవనాన్ని స్థానికులు పశువుల శాలగా వినియోగిస్తున్నారు. చిన్నారులు అటుగా ఆటలు ఆడేందుకు వెళ్తుంటారని, ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయం ఎంఈవో శాంతికుమారి వద్ద ప్రస్తావించగా.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

అంత్యక్రియలకూ అవస్థలే..!

బొబ్బిలి పట్టణంలోని రాజానగర్ కాలనీ శ్మశానవాటిక చుట్టూ ఇటీవల తుపానుకు వరద చేరింది. వెళ్లే మార్గం లేక అంత్యక్రియలకు అవస్థలు ఎదురవుతున్నాయి. గతంలో భైరవసాగరం నీరు రాకుండా సుమారు రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మించారు. ఎత్తు తక్కువ కావడంతో నీరు వస్తోంది. కౌన్సిలర్లు పురపాలిక సమావేశంలో ప్రస్తావించడంతో మరో రూ.5లక్షలు కేటాయించారు. ఏడాదైనా పనులు ప్రారంభం కాలేదు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

ప్రమాదకరంగా స్విచ్‌లు..!

గంట్యాడ మండలం మదనాపురం ఆదర్శ పాఠశాల తరగతి గదుల్లో విద్యుత్తు స్విచ్ బోర్డులకు కన్నాలు పడి ప్రమాదకరంగా బయటకు వచ్చాయి. విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క భోజనాలు చేసే గది చుట్టూ తుప్పలు ఎక్కువగా పెరిగాయి. విషసర్పాలు తిరుగుతున్నాయని భయపడుతున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోతున్నారు. విషయం ప్రధానాచార్యుడు రామకృష్ణారావు వద్ద ప్రస్తావించగా.. తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం



రాతి కట్టలు నిర్మించరూ..!

దత్తిరాజేరు మండలం పోరలి నుంచి గడసాం వెళ్లే మార్గంలో వంతెనకు ఇరువైపులా రహదారి కోతకు గురైంది. వంతెన పక్కన ఉన్న మట్టి వరదకు కొట్టుకుపోయింది. ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి వంతెనకు ఇరువైపులా రాతి కట్టలను నిర్మించాలని కోరుతున్నారు. విషయం జేఈ జార్జ్‌వెస్లీ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, దత్తిరాజేరు

దారిలా.. గమ్యం చేరేదెలా?

మెంటాడ మండలం జగన్నాథపురం మీదుగా చాకివలస గ్రామానికి వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. వర్షాలు పడితే పూర్తిగా బురదమయమవుతోంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం పీఆర్ ప్రాజెక్టు ఏఈ ఆదిమూర్తి వద్ద ప్రస్తావించగా.. రూ.1.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, మెంటాడ

ఈ-పంట నమోదుతో మేలు

పంటలు పరిశీలిస్తున్న కలెక్టర్

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఈ-పంట నమోదు చేసుకుంటే తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందుతాయని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండతామరాపల్లిలో ఉద్యాన పంటలను పరిశీలించారు. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటించి, దిగుబడులు పెంచుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు, ఉద్యానశాఖాధికారి చిట్టిబాబు, తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఏవో శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో

వంగర, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శివ్వాల తవిటినాయుడు అన్నారు. శుక్రవారం మడ్డువలస ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. హాజరు, రికార్డులు పరిశీలించారు. ప్రిన్సిపల్ కె.రవిశంకర్ పాల్గొన్నారు.

మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో పది మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు పురపాలిక ప్రజారోగ్య విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.జ్యోతి తెలిపారు. సాధ్యాసాధ్యాలపై పట్టణంలోని సారథి, వాసవీనగర్, మెంటిపేట, పొనుగుటివలస, బుచ్చెంపేట, వస్త్రపురి కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పరిశీలించారు. ఎక్కడా పురపాలికకు స్థలాలు లేకపోవడంతో ప్రైవేటు భూములు సేకరించాల్సి ఉంటుందని గుర్తించారు. నివేదిక తయారుచేసి, ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఏఈ వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛనర్ల సంఘం చీపురుపల్లి యూనిట్ సర్వసభ్య సమావేశం, కార్తీక వన సమారాధన పట్టణ శివారున తోటలో శుక్రవారం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, తెదేపా మండలాధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. పింఛనర్ల సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం.. రామభద్రపురం: రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామానికి చెందిన కూరపాటి సత్యారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యసేవలు అందించేందుకు స్థానిక యువత రూ.21 వేలు సమకూర్చారు. ఎస్సై ప్రసాదరావు, కిల్లాడ చిన్నారావు చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. రత్న ప్రసాద్, రంజిత్ తదితరులు సహకరించారు.

బాలల పండగ.. ఆనందం నిండుగా

బొబ్బిలి: పెంట అంగన్‌వాడీలో చిన్నారుల వేషధారణలు

కొండపాలెంలో ఆటల పోటీలు

చీపురుపల్లి: కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ★ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. - న్యూస్‌టుడే, బృందం

రామభద్రపురం: నాయుడువలసలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

రాజాం: సన్ పాఠశాలలో విద్యార్థుల నృత్యం

కుక్కల దాడిలో అయిదుగురికి గాయాలు

బొబ్బిలి: పాతబొబ్బిలిలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శుక్రవారం డి.కృష్ణ, టి.హాసిని, ఎ.కృష్ణతో పాటు మరో ఇద్దరిని తీవ్రంగా గాయపరిచాయి. కృష్ణను విజయనగరం రిఫర్ చేశారు. చిన్నారి హాసిని పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో దాడిచేశాయి. రెండు రోజుల కిందట అదే గ్రామంలో మరో ఇద్దరిని గాయపరిచినట్లు స్థానికులు చెబుతున్నారు.

బైక్ అదుపుతప్పి భార్యాభర్తలకు..

రేగిడి: ద్విచక్ర వాహనం గోతుల్లో అదుపు తప్పి భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి రేగిడి మండలం శిర్లాంలో చోటుచేసుకుంది. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మీసాల సింహాచలం, భార్య రమణమ్మ జి.సిగడాం మండలం నిద్దాంలో మేనల్లుడు మృతి చెందడంతో వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. స్థానికులు రాజాం ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

25 మందిపై బైండోవర్ కేసులు

రేగిడి: అక్రమ మద్యం విక్రయాల నియంత్రణ చర్యల్లో భాగంగా రేగిడి మండలంలో గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్న 25 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరికీ రూ.లక్ష అపరాధ రుసుము, పూచీకత్తుపై ఏడాదికి బైండోవర్ చేశారు. తహసీల్దారు కృష్ణలత ముందు హాజరుపరిచారు. ఎక్సైజ్ సీఐ ఆర్.జైభీమ్ పాల్గొన్నారు.

పశువుల శాల దగ్ధం

దత్తిరాజేరు: వింధ్యవాసి గ్రామంలో ఉరిటి తవిటినాయుడుకు చెందిన పశువుల శాల శుక్రవారం దగ్ధమైంది. రెండు ఎద్దులు తీవ్రంగా గాయపడ్డాయి. ఒక ఎద్దు ప్రాణాపాయ స్థితిలో ఉంది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని సర్పంచి చంద్రశేఖర్ అన్నారు. ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

కళాశాల ప్రిన్సిపల్‌గా పదోన్నతి

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం కోమటిపల్లి జ్యోతిబా పులే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పురుషోత్తంకి పదోన్నతి లభించింది. గ్రేడ్-1 ప్రిన్సిపల్‌గా విశాఖ జిల్లా సింహాచలం జూనియర్ కళాశాలకు నియమించారు. పదోతరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి, మన్ననలు అందుకున్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడి నియామకం

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం అలజంగి గ్రామానికి చెందిన రేజేటి బుజ్జిని బొబ్బిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు నియామక పత్రం అందించి, అభినందించారు.

మండల పరిషత్తు బడ్జెట్ సమావేశం

చీపురుపల్లి: చీపురుపల్లి మండల పరిషత్తు బడ్జెట్ సమావేశం ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అధ్యక్షతన జరిగింది. అంచనా బడ్జెట్‌పై ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు చర్చించి ఆమోదించారు. ఎంపీడీవో ఐ.సురేష్, పరిపాలన అధికారి టి.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

తెదేపా నూతన మండల కమిటీ

తెర్లాం: తెర్లాం మండల తెదేపా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించారు. మండలాధ్యక్షుడిగా నర్సుపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడి సీహెచ్ శశిభూషణరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.యుగంధర్, కార్యదర్శులను నియమించారు. మండల మహిళాధ్యక్షురాలు గులివిందల లలిత తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.

స్పందనకు వందనం

రహదారి బాగు

వంగర, న్యూస్‌టుడే: మడ్డువలస గ్రామంలో రహదారి గుంతలతో నిండి దారుణంగా తయారైంది. ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుమార్లు ‘ఈనాడు’లో వార్తలు ప్రచురితమవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించారు. కంకర వేసి రహదారి గుంతలు పూడ్చారు.

వసతి గృహానికి మరమ్మతులు

గుర్ల, న్యూస్‌టుడే: కలవచర్ల బీసీ బాలుర వసతి గృహానికి మరమ్మతులు చేపట్టారు. మరుగుదొడ్లకు తలుపులు లేక విద్యార్థులు అవస్థలు పడేవారు. దీనిపై ‘ఈనాడు’లో వార్త ప్రచురితమవడంతో అధికారులు మరమ్మతులకు రూ.3 లక్షలు మంజూరు చేశారు. కొత్త తలుపులు అమర్చారు.

వ్యర్థాల తొలగింపు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మదనాపురంలో సామూహిక మరుగుదొడ్ల చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై వార్త ప్రచురితమవడంతో అధికారులు వ్యర్థాలు తొలగింపజేశారు.

పూడికలు తీశారు

వంగర, న్యూస్‌టుడే: ఎం.సీతారాంపురం బీసీ వసతి గృహం సమీపంలోని కాలువల్లో కొన్ని నెలలుగా పూడికలు తీయడంలేదు. పనికిరాని మొక్కలు పెరిగి మురుగు నిల్వ ఉండిపోయింది. దీనిపై ఇటీవల ప్రచురితమైన కథనానికి పంచాయతీ విస్తరణాధికారి రామారావు స్పందించారు. సిబ్బందితో కాలువలోని పనికిరాని మొక్కలు తొలగింపజేశారు.

బాల్యాన్ని స్వేచ్ఛగా గడపాలి: డీఈవో

విగ్రహాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

బొండపల్లి, న్యూస్‌టుడే: బాల్యాన్ని స్వేచ్ఛగా గడపాలని జిల్లా విద్యాశాఖాధికారి యూ.మాణిక్యంనాయుడు అన్నారు. శుక్రవారం దేవుపల్లి ఉన్నత పాఠశాలలో నేతల విగ్రహాలను ఆవిష్కరించారు. వాటిని ఎం.బాలాజీ, గణిత ఉపాధ్యాయిని రమాదేవి దంపతులు, ఉపాధ్యాయులు అందించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కుసుమంచి, వనితా వాకర్స్ క్లబ్‌లు సంయుక్తంగా జిల్లాస్థాయి నాటక పోటీలు నిర్వహించాయి. దేవుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక నాటికను మెచ్చుకున్నారు. ప్రశంసాపత్రాలు అందించారు. హెచ్ఎం కె.ఎల్లంనాయుడు, ఎంఈవో రమణ పాల్గొన్నారు.

కష్టాలు తీరేదెన్నడో?

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని పూల్‌బాగ్ రహదారిలో శుక్రవారం ఉదయం భారీ లారీ కూరుకుపోయింది. డ్రైనేజీ నీరు గుంతల్లోకి రావడంతో దారి బురదమయమైంది. వెనుక చక్రాలు కూరుకుపోయాయి. కొంత సమయం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పారాది కాజ్‌వే పాడైన నేపథ్యంలో భారీ వాహనాలు తెర్లాం మీదుగా బొబ్బిలి పట్టణానికి చేరుకుంటున్నాయి. పూల్‌బాగ్, బైపాస్ రహదారులు గుంతలమయమవడంతో దిగిపోతున్నాయి.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

గరివిడి, న్యూస్‌టుడే: కోనూరు అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులకు రెడ్‌క్రాస్ సంస్థ సాయం అందించింది. చీపురుపల్లి కో-ఆర్డినేటర్ బీవీ గోవిందరాజులు స్పందించి, బాధిత కుటుంబాలకు శుక్రవారం గుడారాలు, రగ్గులు, వంట పాత్రలను తహసీల్దారు సీహెచ్ బంగార్రాజు చేతులమీదుగా అందజేశారు. సర్పంచి బూడి శ్రీరాములు, ఎం.రమణమూర్తి పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని నిరసన

గజపతినగరం, న్యూస్‌టుడే: పురిటిపెంట, గజపతినగరం పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని శుక్రవారం విధులకు వెళ్లకుండా జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. రెండు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సీఐటీయూ నాయకురాలు లక్ష్మి కార్మికులకు మద్దతుగా పంచాయతీ కార్యదర్శి జనార్దనరావుతో మాట్లాడారు.

కమిషనర్‌ను కలిసిన కార్మికులు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావును ఇంజినీరింగ్ విభాగం కార్మికులు శుక్రవారం రాత్రి కలిసి అభినందించారు. వారి సమస్యలను వివరించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతా సమష్టిగా పనిచేద్దామని కమిషనర్ పేర్కొన్నారు. ఏఈ వెంకటరామరాజు, కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు.

మంచి ప్రవర్తనతో మెలగాలి.. రామభద్రపురం: ప్రజలు మంచి ప్రవర్తనతో మెలగాలని సీఐ నారాయణరావు అన్నారు. రామభద్రపురం మండలం ఎస్.సీతారాంపురంలో శుక్రవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా

గరివిడి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గరివిడి మండలం శివరాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాసు, వాసుదేవరావు ప్రతిభ చూపారు. వీరు ప్రాతినిధ్యం వహించిన జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీ రమణ, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి విద్యార్థులను అభినందించారు. ★ గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని శ్రీనిధి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి అండర్-19 రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం నిర్మల తెలిపారు.

విద్యార్థులకు అభినందన

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కబడ్డీలో బి.జయప్రకాశ్, బేస్‌బాల్‌లో చల్లా రామలక్ష్మి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీలు రామారావు, లక్ష్మి తెలిపారు. హెచ్ఎం వంగపండు గోపాల్‌నాయుడు అభినందించారు.

నైపుణ్య పోటీల్లో ప్రతిభ

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం మడ్డువలస బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జె.రాధిక తెలిపారు. విద్యార్థినులు ఎన్.కీర్తన, ఎస్.సౌమ్య, టి.రమణమ్మను శుక్రవారం అభినందించారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం రామతీర్థం దేవస్థానంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగింపుగా తీసుకొని కాలాక్షేప మండపంలో ఉంచి ప్రత్యేక దీపాలంకరణ పూజలు చేశారు.

విద్యార్థులకు ఉచితంగా బాలసాహిత్యం

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న డీఈవో తదితరులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరానికి చెందిన వాడపల్లి శ్రీనాథ్ రచించిన బాలసాహిత్యం పుస్తకాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీనాథ్ ప్రస్తుతం అమెరికా విద్యావిభాగంలో పనిచేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు తన పుస్తకాలను ఉచితంగా ఇచ్చేందుకు రచయిత ఎన్.కె.బాబు ద్వారా డీఈవోకు అందజేశారు. శ్రీనాథ్ చిత్రకారుడు కావడంతో పుస్తకంలో కథలకు బొమ్మలు కూడా ఆయనే వేశారని బాబు తెలిపారు.

కాలువ మెరుగుకు చర్యలు

పుణ్యశీల వందనం

కొత్తవలస: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట పాడైన కాలువపై పలకలు విరిగిపోవడంతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎన్.గోపమ్మ, వైద్యాధికారిణి సీతల్ వర్మ స్పందించి బాగు చేశారు.

చెత్త తొలగించారు

విజయనగరం పట్టణం: స్థానిక రంగిరీజు వీధిలో చెత్త తొలగించారు. మేమున్నాం.. మీకు తోడుగాకు స్థానికులు సమస్య తెలియజేశారు. ప్రజారోగ్య అధికారి డాక్టరు సాంబమూర్తి స్పందించి చర్యలు తీసుకున్నారు.

దీపాలు వెలిగాయ్.. స్థానిక లక్ష్మిగణపతి కాలనీ-3లో పవనపుత్ర అపార్టుమెంట్ ప్రాంతంలో వీధి దీపాలు సిబ్బంది వెలిగించారు. ఏఈ ప్రవంతి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

ఎస్.కోట: బొడ్డవర జాతీయ రహదారి పక్కన చెత్త పేరుకోవడంతో ఈనాడులో వార్త ప్రచురితమైంది. కార్యదర్శి బంగారునాయుడు, సర్పంచి మీనా స్పందించి తొలగించారు.

అన్నింటికీ ఆధారం అప్‌డేట్‌తో ప్రయోజనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

ఆధార్ అప్‌డేట్ చేస్తున్న సచివాలయ అధికారి

ఆధార్ కార్డు రద్దు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం మేండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ సర్వే-2025కు ఉపక్రమించింది. ఈ మేరకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కేంద్రం విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో కార్యక్రమం జరుగుతున్నా అవగాహన లేక ముందుకు రావడం లేదు. దీంతో ప్రభుత్వం ఆశయం నెరవేరేలా కనిపించడం లేదు.

కేంద్రాలు ఇవీ..

52వ సచివాలయం, ప్రధాన తపాలా కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, న్యూపూర్ణ హాలు వద్దనున్న కెనరా బ్యాంకు, మినర్వ దగ్గరున్న యూనియన్ బ్యాంక్

ప్రక్రియ ఇలా..

ఈ ఏడాది జూన్ 7 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. బాల ఆధార్ కార్డు కలిగి అయిదేళ్లు నిండినవారు, 15 ఏళ్లు పూర్తయిన వారు తప్పనిసరిగా చేసుకోవాలి. మొదట ఆధార్ కేంద్రాలకు వెళ్లి అక్కడ అప్‌డేట్ చేసుకోవాలి. వారిచ్చిన రసీదును సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులకు ఇచ్చి, ఈకేవైసీ చేయించుకోవాలి. చిన్నారుల పది వేళ్లు, రెండు కళ్లు, ముఖం అప్‌డేట్ చేస్తారు. బాలబాలికలకు రుసుము ఉండదు. మిగతావారికి రూ.100 ఉంటుంది.

వేగవంతం చేస్తాం..

వార్డు సచివాలయాల పరిధిలో బయోమెట్రిక్ అప్‌డేట్ సర్వే-2025 జరుగుతోంది. ప్రక్రియ వేగవంతం చేస్తాం. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపడతాం.

– పి.నల్లనయ్య, కమిషనర్, నగరపాలక సంస్థ

ఏళ్లుగా వదిలేస్తే రద్దు..

ఏళ్ల తరబడి అప్‌డేట్ లేకుండా ఉంటే ఆ కార్డులు ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లిపోతాయి. రద్దయ్యే అవకాశం కూడా ఉంది. ఒకసారి రద్దయితే మళ్లీ అప్‌డేట్ చేసినా ప్రయోజనం ఉండకపోవచ్చు. కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం నగర పరిధిలో జీఎస్‌డబ్ల్యూఎస్ డిపార్టుమెంట్ ద్వారా అప్ డేట్ చేసుకోవాల్సిన వారి వివరాలను పంపించింది. దీని ప్రకారం 8,376 మంది చేసుకోవాల్సి ఉంది. ఇప్పటికే 292 మంది బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తయినట్లు నగరపాలిక అధికారులు చెబుతున్నారు.

లక్ష్య సాధనకు శ్రమించాలి

మాట్లాడుతున్న కృష్ణ ప్రసాద్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తరగతి గదిలో నాలుగు గోడల మధ్యే దేశ భవిత ఆధారపడి ఉందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ అన్నారు. బాబామెట్ట కేజీబీవీలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. విద్యార్థి దశలోనే లక్ష్యం ఏర్పరుచుకుని, శ్రమించాలని సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్మికశాఖ ఉప కమిషనర్ ఎస్.డి.ప్రసాద్, బాలికావిద్యాధికారి మాలతి, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ ఎల్.సుజాత, మండల విద్యాశాఖాధికారి పి.సత్యవతి, కేజీబీవీ ప్రధానాచారిణి ఎ.సుజాతకుమారి పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమ నేతలకు నివాళులు

మహారాజా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో..

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కోటలో మహారాజా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ గ్రంథాలయంలో సదస్సు నిర్వహించారు. మాన్సాస్ ట్రస్టు వ్యవస్థాపకులు పీవీజీరాజు, గ్రంథాలయ, సామాజిక కార్యకర్త రెడ్డి రమణల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ నాయకులు అబ్దుల్ రవూఫ్, వేమలి చైతన్యబాబు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏమరుపాటితే కాలువలోకే.!

జామి బీసీ కాలనీలో కాలువపై పలకలు విరిగిపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుంతలా మారడంతో చోదకులతోపాటు నడిచి వెళ్లే వారికీ ఇక్కట్లే. ఏమరుపాటుగా ఉంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రాత్రుళ్ల వృద్ధులు, చిన్నారులు కాలువ దాటే క్రమంలో పడిపోతున్నారని, పలకలు వేయాలని కోరుతున్నారు. పాలకవర్గంతో మాట్లాడి పలకలు ఏర్పాటు చేస్తామని పంచాయతీ ఈవో ప్రసాదరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, జామి

దారంతా గుంతలే.. వెళ్లాలంటే చింతే

ఎల్.కోట మండలం జమ్మాదేవిపేట పంచాయతీ శివారు గోల్డ్‌స్టార్ కూడలి నుంచి దాసుళ్లపాలెం, గేదెలవానిపాలెం, వేచలపువానిపాలెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో రోడ్డు పాడవడంతో అవస్థలు పడుతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నిధులు మంజూరయ్యాయని, పనులు చేపడతామని ర.భ. ఇంజినీరింగు అధికారిణి ఎల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

మురుగుపారక అవస్థలు

నగరపాలక సంస్థ పరిధిలో కాలువల నిర్మాణం జరగకపోవడం వల్ల పలుచోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శివారు కాలనీ, విలీన పంచాయతీల్లో ఈ పరిస్థితి ఉంది. ఇళ్ల సముదాయాలు ఉన్నచోట్ల కూడా నిర్మించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాచుపట్టి నెలలు తరబడి ఉంటుందని, దీని వల్ల దోమల బెడద ఎక్కువ అవుతోందన్నారు. నల్లమారమ్మ కాలనీలో కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. నగరంలో పరిస్థితి పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ప్రమాదం కనపడదా?

కొత్తవలస పంచాయతీ శివారు ఎం.ఆర్.పురానికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన విద్యుత్తు స్తంభాలు వాలి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. విద్యుత్తు తీగలపై ఇవి ఆధారపడి ఉన్నాయి. ఎప్పుడు కూలిపోతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటికి సమీపంలోనే పొలాల్లోనూ కొన్ని స్తంభాలు ఒరిగిపోయి ఉన్నాయి. వీటన్నిటినీ సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను ఈపీడీసీఎల్ ఏఈ సూరిబాబు దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైనవాటిని మారుస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, కొత్తవలస

ఇలా ఉంటే రాకపోకలెలా?

ఎస్.కోట మండలం శివరామరాజుపేటకు వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా తయారైంది. రాళ్లు తేలిపోయాయి. ఇటీవల వర్షాలకు సమస్య మరింత తీవ్రమైంది. విశాఖ-అరకు రోడ్డు కూడలి నుంచి గ్రామం వరకు ఇదే పరిస్థితి. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. జేఈ ఐశ్వర్య వద్ద ప్రస్తావించగా నాబార్డు నిధులు రూ.90లక్షలు మంజూరయ్యాయని, టెండర్లు పిలిచామన్నారు. ఖరారైతే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

తీపి మాటున చేటు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: మధుమేహం వల్ల శరీరంలో పలు అవయవాలు దెబ్బతింటాయని, ఈ విషయం తెలిసేసరికే చాలా నష్టం జరిగిపోతుందని పలువురు వైద్య విద్యార్థినులు వివరించారు. మధుమేహ నియంత్రణ దినం సందర్భంగా శుక్రవారం మహారాజ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించేందుకు వైద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుజిత సరోజనిదేవి, సూపరింటెండెంట్ అల్లు పద్మజ, పలు విభాగాధిపతులు హాజరయ్యారు.

బాలలం.. మేమంతా యోధులం

ఎల్.కోటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

విద్యావిభాగం: నెహ్రూ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీఈవో సుబ్బారావు

ఆయా పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పించారు. చిన్నారులు ఆటపాటలు, వేషధారణలతో అలరించారు. – న్యూస్‌టుడే బృందం

పట్టణం: కంటోన్మెంట్ పాఠశాలలో విద్యార్థినుల నృత్యం

నెల్లిమర్ల: కుర్చీలాటలో చిన్నారులు

గురజాడ పాఠశాలలో బాలల వేషధారణ

కొత్తవలసలో శుభాకాంక్షలు తెలుపుతూ..

రింగ్ రోడ్డు: పిల్లలతో ఎస్పీ దామోదర్ తదితరులు

ఎస్.కోటలో..

పుస్తక పఠనం అలవడాలి

విజయనగరం విద్యావిభాగం, జామి, వేపాడ, న్యూస్‌టుడే: సీతం కళాశాలలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. కళాశాల చీఫ్ లైబ్రేరియన్ ఎల్.సత్యవతికి గ్రంథాలయ నేత జయంతి రామలక్ష్మణమూర్తి స్మారక పురస్కారాన్ని మాజీ జొత్స్న రూపస్ లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గురుప్రసాద్ ప్రదానం చేశారు. జామిలో గ్రంథాలయాధికారి ఎస్.సోమనాయుడు, ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు పాల్గొన్నారు. పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. వేపాడలో ఎం.చంద్రశేఖర్, ఎంఈవో పి.బాల భాస్కరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు, హెచ్‌ఎం వల్లీ నిర్వహించారు. కొత్తవలసలో గ్రంథాలయాధికారిణి ఎం.రామలక్ష్మి, ఉపాధ్యాయులు టి.బ్రహ్మాజీ, పి.జయలక్ష్మి, పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మంచి భవిష్యత్తు

కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి విజయ చందర్ తదితరులు

కొత్తవలస, న్యూస్‌టుడే: క్రమ శిక్షణతో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయ చందర్ తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అర్ధానపాలెం ఏపీ ఆదర్శ పాఠశాలలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ జి.ప్రసన్న లక్ష్మి, న్యాయవాదులు సీహెచ్.ఆర్.ప్రసాద్, డి.శ్రీనివాస్, ఎం.కృష్ణమూర్తి, బి.వి.రమణ, జూనియర్ శ్రీరామమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెట్టుబడులతో రాష్ట్రాభివృద్ధి

మంత్రి నాదెండ్ల మనోహర్‌తో ఎమ్మెల్యే

లక్కవరపుకోట, శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుబడులు తీసుకొస్తున్నారని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. శుక్రవారం నుంచి విశాఖలో సీఐఐతో కలిసి ప్రభుత్వం నిర్వహిస్తున్న 30వ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులతో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్సు అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.గోవింద సత్యనారాయణ, హౌసింగు కార్పొరేషన్ ఛైర్మన్ బి.తాతయ్య, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పి.వెంకట రత్నాజీ పాల్గొన్నారు.

ప్రకృతిపంట దిశగా ప్రోత్సహించాలి

సేంద్రియ కూరగాయలను పరిశీలిస్తున్న కలెక్టర్

విజయనగరం బాబామెట్ట: ప్రకృతి వ్యవసాయం లాభదాయకంతోపాటు రైతులకు ఆదాయం పెంపొందించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం.రాంసుందర్‌రెడ్డి సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ల శిక్షణను శుక్రవారం యూత్ హాస్టల్‌లో నిర్వహించారు. పోషకాలు పోకుండా భూసారాన్ని పెంచాలన్నారు. శిక్షణ పొందినవారు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావు, ఏడీలు ఆనందరావు, ప్రకాష్ పాల్గొన్నారు.

భాజపా విజయోత్సవ సంబరాలు

వేడుకల్లో భాజపా నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే పక్షాలు ఘన విజయం పట్ల భాజపా జిల్లా శాఖ శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించింది. జిల్లా అధ్యక్షుడు యు.రాజేష్‌వర్మ, మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపాలనే మోదీ నాయత్వంపై బిహార్ ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. వేడుకల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎస్.కోటమండలాధ్యక్షుడు మరిశ శ్రీను ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి ఆహ్వానిస్తున్న బాలిక

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్.సత్యన్నారాయణ (ఐఏఎస్) తెలిపారు. శుక్రవారం జమ్మాదేవిపేట మహాత్మా జ్యోతిభాపులే వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సదర్శించారు. పాఠశాలకు ఐఎఫ్‌పీ ప్యానల్స్ సరఫరా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. సాంకేతిక విద్యా అలవరచుకోవాలన్నారు. బాలికలతో కాసేపు మాట్లాడారు. ప్రిన్సిపల్ యూవీకే పాత్రో, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ప్రత్యేకావసరాల పిల్లలపై శ్రద్ధ చూపాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి రమణ

డెంకాడ, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో ప్రత్యేకావసరాల పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉప విద్యాశాఖాధికారి కేవీ రమణ సూచించారు. శుక్రవారం డెంకాడలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. పిల్లల సామర్థ్యాలు గుర్తించి ప్రోత్సహించాలన్నారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎస్.సూర్యారావు మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు ఉపకార వేతనాలు వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. విజయనగరం, నెల్లిమర్ల, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల నుంచి 160 మంది విద్యార్థులు పాల్గొనగా 135 మందిని ఉపకరణాలకు ఎంపిక చేశారు. ఎంఈవోలు ఆర్.కృష్ణ, బి.పాపినాయుడు, ఎం.రమణమూర్తి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అందక ఇబ్బందులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: కణపాక డివిజన్‌లోని మూడు రేషన్ దుకాణాల పరిధిలో బియ్యం అందలేదని సుమారు 50 మంది లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ నెల 9న డిపోకు వెళ్తే ఇస్తామని చెప్పారని, ఇప్పుడు స్టాకు లేదంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికుడు నారాయణరావు తెలిపారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

నెల్లిమర్ల: ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని విశాఖ తెదేపా ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రవిశేఖర్ అన్నారు. కొండవెలగాడలో రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. వెయిట్‌లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ బి.వెంకటరామయ్య పాల్గొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసులో వారం జైలు

శృంగవరపుకోట: మద్యం తాగి వాహనం నడిపినట్లు రుజువు కావడంతో వేపాడ మండలం ఆతవకు చెందిన ఎ.రామకృష్ణకు వారం రోజులు జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గండి అప్పలనాయుడు తీర్పిచ్చారని ఎస్పీ దామోదర్ తెలిపారు. 11న తనిఖీల్లో ఎస్సై చంద్రశేఖర్ పట్టుకున్నారన్నారు.

నేడు కోట వద్ద పుస్తక హుండీ

విద్యావిభాగం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయాన్ని విస్తృతం చేసేందుకు 15న కోట ప్రాంగణంలో పుస్తకహుండీ నిర్వహిస్తున్నట్లు ప్రధానాచారిణి కె.రేఖ తెలిపారు. పుస్తక ప్రియులు, దాతలు చదివి విడిచిపెట్టిన పుస్తకాలను కళాశాలకు ప్రదానం చేయాలని కోరారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

విజయనగరం పట్టణం: నగరంలోని మయూరి కూడలి సంతోషిమాత ఆలయం, బాలాజీనగర్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు టీపీవో అప్పలరాజు తెలిపారు.

శ్మశానవాటికకు కొలతలు

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ 30వ డివిజన్ పరిధిలోని కొత్తధర్మపురిలోని ఏళ్లనాటి శ్మశానవాటికను తహసీల్దారు కూర్మనాథరావు పరిశీలించి కొలతలు తీయించారు. సమస్యను ఎమ్మెల్యే అదితిగజపతిరాజు దృష్టికి తీసుకెళ్లగా, పరిశీలించాలని కమిషనరు పి.నల్లనయ్యను ఆదేశించారు. దీంతో కదలిక వచ్చింది.

కడుపునొప్పి తాళలేక బలవన్మరణం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ వి.నారాయణమూర్తి వివరాల మేరకు.. తెన్నుబొడ్డవరకు చెందిన ఎం.అనిల్‌కుమార్‌వర్మ(39) ఎస్.కోట అగ్నిమాపక కేంద్రంలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కడుపునొప్పి, వెన్నునొప్పి కారణంగా సెలవులో ఉన్నారు. గురువారం బాధ భరించలేక ఐతన్నపాలెం మార్గంలో పురుగు మందు తాగాడు. స్థానికులు గుర్తించి ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పించగా.. ప్రథమ చికిత్స అనంతరం విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

పూసపాటిరేగ: పేరాపురానికి చెందిన తాలాడ శివ(29) శుక్రవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ కోనాడ కూడలి సమీపంలో బలంగా ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

SRINIVASA COLLEGE OF EDUCATION(SCPV)
Pusapatirega, Vizianagaram- 535 002.
B.Ed Management Quota (Category-B) 2025-2027
Applications are invited from qualified students (with or without Edcet 2025) who have completed their graduation in B.A/ B.Sc/ B.Com/ B.B.M/B.C.A with 50% for O.C and 40% for reserve Castes like S.C/ S.T/B.C and PH Category. For B.E and B.Tech Courses 55% in required for admissions into B.Ed course in all methodologies. Interested candidates can apply in person or by post From: 15-11-2025 For any clarification kindly contact the below mentioned phone numbers.
Sd/- PRINCIPAL
Contact:9603488899

B.Ed SPOT ADMISSIONS - 2025-2027
SRINIVASA COLLEGE OF EDUCATION(SCPV)
Pusapatirega, Vizianagaram- 535 002.
Candidate may seek admissions against Few Seats are available in all methodologies (Maths, Physics, Biology, Social, English) interested candidates may meet the Principal along with the original certificates immediately. Candidate should be qualified in Edcet - 2025/ with out Edcet. Admissions will be done as per Edcet- 2025 spot admissions guidelines and along with CAT-A & EWS (5 Nos) Seats also available.
Date of Admissions :15-11-2025 Sd/- PRINCIPAL
Contact: 9603488899

వెల్లువెత్తిన వినతులు

దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే లలితకుమారి పీజీఆర్ఎస్ నిర్వహించారు. 213 అర్జీలు అందాయని తెలిపారు. పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు. టోల్ ఫ్రీ నంబరు 1100కి ఫోన్‌చేసి పరిష్కార స్థాయిని తెలుసుకోవచ్చన్నారు. తహసీల్దారు పి.అప్పలరాజు, మండలాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కె.శివ, సర్పంచి ఎం.సీతారామపాత్రుడు, అధికారులు పాల్గొన్నారు. 2019లో కొత్తవలసలో ఇళ్ల పట్టాలిచ్చిన 1063 మందికి స్థలాలు ఇవ్వాలని డి.అప్పలరాజు కోరారు. ● దెందేరు రెవెన్యూలో ఆక్రమించుకున్న 3.74 ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వాలని మాజీ సర్పంచి వి.శివాజీ, జాతీయ హరిత రహదారి నిర్మాణానికి తీసుకున్న భూమికి పరిహారం తన సంతకం ఫోర్జరీ చేసి వేరేవారు తీసుకున్నారని న్యాయం చేయాలని ఎల్.గంగతల్లి, ఎస్.కోట పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించాలని జి.రమణ, గులివిందాడ రెవెన్యూలో చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించుకున్నారని, చర్యలు తీసుకోవాలని ఎం.పైడిరాజు కోరారు. ● **భోగాపురం:** మండలంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు వినతులు స్వీకరించారు. పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాయకులు రీసు రమణ, తాతారావు పాల్గొన్నారు.

కార్పొరేషన్ స్థలాల పరిశీలన

కార్పొరేషన్‌కు కేటాయించిన భూమిని పరిశీలిస్తున్న శ్రీదేవి

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె కార్పొరేషన్‌కు చెందిన పూల్‌బాగ్‌లోని దుకాణాలు, ఆర్టీసీ కాంప్లెక్సుకు వేణుగోపాలంపురంలో కేటాయించిన స్థలంను పరిశీలించారు.

ఉమ్మడి విజయనగరం జిల్లా కొప్పులవెలమ బంధువుల కార్తీక వనమహోత్సవ ఆహ్వానము
రేపు తేది: 16-11-2025 నవంబర్, ఆదివారం "జిల్లా కొప్పులవెలమ సంక్షేమ సంఘం" ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన తాటిపూడిలో కీ.శే గొర్రెపాటి బుచ్చి అప్పారావు గారి స్మృతివనం వద్ద జరుపబడును. కావున, బంధువులు అంతా పాల్గొని ఆనందించగలరు.
ఆహ్వానించువారు:
కొప్పులవెలమ సంక్షేమ సంఘం, విజయనగరం
ఫోన్: 9440193516, 9440114375, 9908822211

(c) eenadu

ఎక్కడ జిల్లా కేంద్రం భీమవరం

సమస్య ఏమిటి

పట్టణం నిత్యం ట్రాఫిక్ కోరల్లోనే ఉంటోంది. ప్రయాణం ఓ నరకంలా మారింది.

☛ భీమవరం పట్టణంలో 28 వేల కుటుంబాలు, 2.10 లక్షల జనాభా ఉంది. పరిసర 150 గ్రామాల నుంచి నిత్యం 35 వేల నుంచి 50 వేల మంది పనుల నిమిత్తం వస్తారు. రహదారులు పూర్తిగా ఇరుకైపోయాయి.

630కి పైగా: రహదారి ఆక్రమణలు	950: ప్రైవేటు వాహనాల రాకపోకలు	11,500 ద్విచక్ర వాహనాలు	40 పట్టణంలో విద్యాసంస్థలు	600 విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు

2000కు పైగా: దుకాణాల సంఖ్య. 98 శాతం దుకాణాల దగ్గర వాహనాలు నిలిపే స్థలం లేదు.

అడుగు పెట్టలేం.. అంగుళం కదల్లేం

పట్టణంలో ఇరుకుగా ఉండే జాతీయ రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలు

సిబ్బందీ తక్కువే.. సీఐ స్థాయి హోదాతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఉన్నా సరిపడా సిబ్బంది లేరు. 40 మందికి 25 మంది ఉన్నారు.

వీటిపై దృష్టి సారించాలి

- సీసీ కెమెరాలు, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు.
- రహదారుల అంచుల్లో వాహనాలు ఉంచకూడదు.
- వాహనాలు నిలిపేందుకు పెయిడ్ పార్కింగ్ వినియోగంలోకి తీసుకురావాలి.
- ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు భారీ వాహనాలకు పట్టణంలోకి అనుమతించకూడదు.
- రహదారులపై ఆక్రమణలు తక్షణం తొలగించాలి.
- తోపుడు బళ్లు, చిరు వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాలి.
- విద్యాసంస్థల బస్సులు ఒకేసారి రాకుండా చూడాలి.
- ప్రధాన దారులు నుంచి అడ్డదారుల్లోకి వచ్చే చోట తప్పనిసరిగా ట్రాఫిక్ పోలీసులు ఉండాలి.
- కూడళ్లు కనిపించేలా అడ్డుగా ఉన్న ఆక్రమణలన్నీ తొలగించాలి.

సుపరిపాలనతో ప్రగతి పథం

ద్విచక్ర వాహన ర్యాలీలో మంత్రి నిమ్మల, పార్టీ నాయకులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. లంకలకోడేరులో తెదేపా పాలకొల్లు మండల అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని.. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామని తెలిపారు. అయిదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేసిన వైకాపా నాయకులకు ప్రజల్లోకి వెళ్లే అర్హత లేదన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి ద్విచక్ర వాహనాలపై ప్రదర్శనగా ప్రమాణస్వీకారోత్సవ వేదిక వద్దకు వెళ్లారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి చంద్రమౌళి, సర్పంచి చొప్పల రజని, ఎంపీటీసీ సభ్యురాలు ఆకుల ధనలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పునరావాసంలో మరో అడుగు
ఇక మొదటి ప్రాధాన్య గ్రామాల వంతు
10లో
సైబర్ వల ఛేదించండిలా..
పాలకొల్లు విద్యార్థి ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి

వైకల్య గుర్తింపునకు సర్వర్ మోకాలడ్డు

స్లాట్లు విడుదల చేసినా నిరాశే

పాలకొల్లు, భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో దివ్యాంగులు సదరం ధ్రువపత్రం పొందేందుకు వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం ప్రభుత్వం స్లాట్లు విడుదల చేసింది. అయితే సర్వర్ మొరాయించడంతో నిరాశే ఎదురైంది. చివరిసారిగా ఈ ఏడాది జులైలో స్లాట్లు విడుదల చేశారు. గతంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇచ్చేవారు. సాంకేతిక కారణాలు, పింఛనుదారుల వైకల్య శాతం పునఃపరిశీలన పరీక్షల వల్ల సుమారు ఐదు నెలల నుంచి స్లాట్లు విడుదల కాకపోవడంతో దివ్యాంగులు వెయ్యి కళ్లతో ఎదురుచూశారు. ఎట్టకేలకు శుక్రవారం విడుదల చేశారు. కేవలం గ్రామ సచివాలయాల్లో మాత్రమే బుకింగ్ చేసుకోవాలని అధికారులు ప్రకటించడంతో దివ్యాంగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయాల వద్ద పడిగాపులు కాశారు. సాంకేతిక కారణాలతో సర్వర్ మొరాయించడంతో స్లాట్లు నమోదు సాధ్యం కాలేదు. కొన్నిచోట్ల డిజిటల్ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోవడంతో పలువురు దివ్యాంగులు సమీప గ్రామ సచివాలయాలకు పరుగులు తీశారు.

మహాకాంతి బీజం.. మహాదివ్య తేజం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామికి శుక్రవారం రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజ నిర్వహించారు. రాత్రి జ్యోతిర్లింగార్చన నేత్రపర్వంగా నిర్వహించారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (15 నవంబరు 2025, శనివారం), రేపు (16 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మదిలో మెదిలి.. అనుమానంతో వదిలి

☛ కాపురాల్లో అపోహల భూతం ☛ కలహాలు ముదరకుండానే రండంటున్న సఖి

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతునే ఉన్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్మాదులు ఏదో చోట దాడి చేస్తూనే ఉన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఆలుమగలు ముందుగానే ఆపదను పసిగట్టి అవసరమైతే కౌన్సెలింగ్ ఇస్తే పరిస్థితి చేయిదాటి పోదు. ఇందుకు చక్కటి పరిష్కార వేదిక వన్‌స్టాప్ సఖి. చిన్నపాటి కలతలతో చక్కటి కాపురాలను ముక్కలు చేసుకుంటున్న ఎంతో మంది జంటలను సఖిలో కౌన్సెలింగ్ ద్వారా మళ్లీ ఒకటి చేశారు. భీమవరం కలెక్టరేట్ సమీపంలోని విస్సాకోడేరులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇది కష్టాల్లో ఉన్న అతివలకు అండగా నిలుస్తోంది.

☛ పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో అనుమానంతో భార్యను హింసించడంతో పాటు ప్రాణాలు తీసేందుకు తెగబడ్డాడు ఓ భర్త. చాకుతో పొడవడంతో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో కోలుకుంటోంది.

☛ భీమవరంలో ఓ వ్యక్తి భర్తకు దూరంగా ఉంటున్న ఓ మహిళను ప్రేమపేరుతో వేధించి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. అయినా, ఆ మహిళ అంగీకరించకపోవడంతో కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు.

ఏ కష్టం వచ్చినా రండి..

చిన్న చిన్న కలహాలే పరిణామాల పరిస్థితులు బట్టి ఒక్కొక్కసారి ప్రాణాల మీదకు తెస్తాయి. ఏ ఆపద వచ్చినా ముందుగా సఖి కార్యాలయానికి వచ్చి సమస్యను తెలియజేస్తే తక్షణమే పరిష్కారానికి అక్కడ ఉన్న బృందాలు రంగంలోకి దిగుతాయి. ఇక్కడ 14 మంది మహిళా ఉద్యోగులు 24 గంటలు అందుబాటులో ఉంటారు.

95 జంటలను కలిపాం

చిన్న చిన్న విషయాలకే పంతాలు, పట్టింపులకు పోవడం, వివాహం, కుటుంబ వ్యవస్థలపై సరైన అవగాహన లేకపోవడంతో ఎన్నో జంటలు పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, జీవితాన్ని వృథా చేసుకుంటున్నాయి. మరోవైపు సమస్య పరిష్కారం కాకపోవడంతో పగలు, ప్రతీకారాలు పెరిగిపోయి హత్యలు, దాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా అనుమానం, అపోహలు పెనుభూతంగా మారి కట్టుకున్న భార్యను చంపడానికి కూడా సిద్ధపడుతున్నారు. ఇప్పటి వరకు 95 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి కాపురాన్ని నిలబెట్టాం. **- ఎం.సుష్మప్రభ, సైకాలజీ కౌన్సెలర్**

న్యాయ సహాయం

గృహహింస, భర్త వేధింపులు, దాడులకు గురైన మహిళలకు ఉచితంగా న్యాయసహాయం అందిస్తాం. అత్యాచారం, దాడులు, హత్యల ఘటనల్లో బాధితులకు పూర్తి న్యాయం జరిగే విధంగా, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే మేమే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించి జైలుకు పంపిస్తాం. కోర్టులో బాధితులకు న్యాయపరంగా అండగా నిలుస్తాం. **- పి.దుర్గ, న్యాయ సలహాదారు**

ఫిర్యాదు చేయవచ్చు

బాధితులకు వైద్య సహాయం, తాత్కాలిక వసతి కూడా కల్పిస్తాం. నేరుగా కేంద్రానికి వచ్చే పరిస్థితి లేకపోతే హెల్ప్‌లైన్ నంబరు 1098 లేదా 94417 50994లో ఫిర్యాదు చేయవచ్చు. **- ధనలక్ష్మి, పాలనాధికారిణి, సఖి కేంద్రం**

☛ పాలకొల్లు మండలం గొల్లవానిచెరువుకు చెందిన ఈయన పేరు కె.రాజు. గురువారం రాత్రి కుక్క కాటుకు గురయ్యారు. స్థానిక వైద్యుడితో తాత్కాలిక చికిత్స చేయించుకుని శుక్రవారం ఉదయమే లంకలకోడేరు పీహెచ్‌సీకి వెళ్లారు.

గురు, సోమవారాల్లో మాత్రమే ఇక్కడ యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేస్తామని సిబ్బంది చెప్పి పంపేశారు. పాలకొల్లు ప్రాంతీయ ఆసుపత్రిలో నిత్యం ఈ వ్యాక్సిన్ వేస్తారనే సమాచారం కూడా బాధితుడికి తెలియజేయలేదంటే పీహెచ్‌సీల్లో సేవల తీరును అర్థం చేసుకోవచ్చు.

వైద్యులు లేరని.. రోగం ఆగుతుందా!

అరకొర సేవలకే పీహెచ్‌సీలు పరిమితం

ఆలమూరు పీహెచ్‌సీలో ఖాళీగా వైద్యుడి సీటు

పరిశీలన

పాలకొల్లు, గ్రామీణ, మొగల్తూరు, పెనుమంట్ర, పెనుగొండ గ్రామీణ, ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ మండలం ములపర్రు గ్రామానికి చెందిన గర్భిణి కేశరపల్లి శాంతి ఇటీవల కాన్పు కోసం సిద్ధాంతం పీహెచ్‌సీలో చేరారు. రెండు రోజులు గడిచినా వైద్యాధికారి పట్టించుకోకపోవడంతో బంధువులు రాత్రికి రాత్రి తణుకు ఆసుపత్రికి తరలించారు. సిద్ధాంతం గ్రామానికి చెందిన రూప సత్యను ఈ నెల 8న కాన్పు నిమిత్తం ఈ ఆసుపత్రిలో చేర్చగా స్టాఫ్ నర్సు, సిబ్బంది తప్ప వైద్యులు మాత్రం పరీక్షించలేదని.. 9న తెల్లవారుజామున ఆమెకు సీరియస్ కావడంతో హుటాహుటిన అంబులెన్స్‌లో తణుకు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు భర్త రాజేశ్ చెబుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల తీరును తెలియజేసే ఘటనలివి. పలు ఆసుపత్రుల్లో తగు సదుపాయాలు ఉన్నా వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా రోగులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

మందుల్లో కోత.. మూడు నెలలకు సరిపడా మందులను పీహెచ్‌సీలకు ముందుగానే సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెబుతుండగా కొన్ని రకాల ఔషధాలకు కోత విధించినట్లు సమాచారం. గ్యాస్ నొప్పితో బాధపడే రోగులకు గతంలో ఇంజెక్షన్ ఇచ్చేవారు. కొద్ది కాలం నుంచి వీటి సరఫరా ఆగిపోయింది.

రక్త పరీక్షలకు దిక్కేలేదు.. జిల్లాలో 32 పీహెచ్‌సీలకు గాను 14 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎల్బీచర్లలో టెక్నీషియన్ లేక రక్తపరీక్షలు చేసేవారు కరువయ్యారు.

ఇదీ పరిస్థితి..

పెనుమంట్ర మండలం ఆలమూరు పీహెచ్‌సీలో రెండు వైద్య పోస్టులూ ఖాళీగా ఉన్నాయి. ఆచంట వేమవరం పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు పనిచేయాల్సి ఉండగా.. పెనుగొండ ఆసుపత్రికి చెందిన ఒక వైద్యుడు అదనపు విధులు నిర్వహిస్తున్నారు. నేత్ర విభాగం, ఎఫ్ఎన్‌వో, ఓఎస్ వంటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

✦ సిద్ధాంతం పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులకు గాను ఒక్కరు మాత్రమే ఉన్నారు. గర్భిణులు కాన్పు కోసం వస్తే ఒకరోజు అక్కడ ఉంచి తరువాత ఇతర ఆసుపత్రులకు పంపేస్తున్నారు. శుక్రవారం ఈ ఆసుపత్రిలో పరిశీలన చేయగా ఓపీ 66 ఉంది. గతంలో నిత్యం 200 మంది వచ్చేవారని.. వైద్యులు లేకపోవడంతో ఎక్కువ శాతం మంది స్థానిక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

✦ పెనుమంట్ర, ఎల్బీచర్ల, ఆచంట వేమవరం, మొగల్తూరు పీహెచ్‌సీల్లో ఫార్మాసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ పూటకు అందుబాటులో ఉన్న సిబ్బందే ఈ బాధ్యతలు చూస్తున్నారు.

ఆయ్.. ఇలా చేపట్టామండీ

చేపల పట్టుబడుల్లో ఆక్వా రైతులు కొత్త ఒరవడి అవలంబిస్తున్నారు. ఒకప్పుడు చెరువుల్లో చేపలను వలల ద్వారా పట్టేవారు. ఇందుకు కూలీలు, ట్రాక్టర్లు వినియోగించేవారు. కూలీలు చేపలను మూటగట్టి గట్టు పైకి తీసుకొచ్చేవారు. ప్రస్తుతం పొక్లెయిన్ల సాయంతో నేరుగా గట్టు పైకి చేరవేస్తున్నారు. ఈ యంత్రాల తొండాన్ని చేపలు పట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా తీర్చిదిద్ది.. చెరువులోని నీరు కిందకెళ్లి చేపలు మాత్రం నిలిచేలా ఏర్పాటు చేశారు. ప్రతిసారి క్వింటాకు పైగానే పట్టుబడులు చేస్తున్నారు. ఉభయ జిల్లాల్లో తొలిసారిగా నిడమర్రులో ఈ విధానం అమలు చేస్తున్నారు. పొక్లెయిన్‌తో పట్టుబడులు చేస్తుండటంతో కూలీల సంఖ్య గణనీయంగా తగ్గి, ఆదాయం పెరుగుతోందని ఆక్వా రైతులు చెబుతున్నారు. **– న్యూస్‌టుడే, నిడమర్రు**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇద్దరి సస్పెన్షన్

ఉండి, న్యూస్‌టుడే: ఇటీవల బదిలీపై వెళ్లిన ఉండి సబ్ రిజిస్ట్రార్ ఎం.వి.సుధారాణి, సీనియర్ అసిస్టెంట్ పి.సారబందు రాజులను సస్పెండ్ చేస్తూ ఏలూరు రేంజ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, వెబ్ ల్యాండ్ వివరాలకు సరైన ధ్రువీకరణ లేకపోవడం, ఎనీవేర్ ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడం తదితర అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం ఒక పరిశీలన బృందాన్ని నియమించింది. వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డిసెంబరు 12, 13 తేదీల్లో బాలోత్సవం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరు 12, 13 తేదీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బాలోత్సవం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ గోపీమూర్తి తెలిపారు. ఈ మేరకు గోడపత్రాలను ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బాలోత్సవ కమిటీ సమావేశాన్ని అధ్యక్షుడు ప్రసాదరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిషేధిత జాబితాలో అనధికార లేఅవుట్‌లు

మొగల్తూరు, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లలో క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా నిషేధిత జాబితాలోకి చేర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామ్‌నాథ్ రెడ్డి ఆదేశించారు. మొగల్తూరు మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అక్కడి మైదానంలో మిథాలీరాజ్‌లా బ్యాట్ ఝుళిపిస్తున్నారు కొందరు.. శ్రీచరణిలా బంతిని గింగిరాలు తిప్పేస్తున్నారు మరికొందరు.. తమలో దాగున్న ప్రతిభకు సానబెడుతూ.. అంతర్జాతీయ క్రికెటర్లుగా వడివడిగా అడుగులేస్తున్నారా యువతులు. సాధారణ గ్రామీణ క్రీడాకారిణులను అసాధారణ క్రికెటర్లుగా తయారు చేస్తున్నారు ఉమ్మడి జిల్లా భీమవరం సమీప రాయలం గ్రామానికి చెందిన సంపద రమాదేవి. బాల్యం నుంచే క్రికెట్‌పై మక్కువతో శిక్షణ పొందిన ఆమె.. ఇప్పుడు వందలాది మహిళా క్రికెటర్లకు శిక్షణనిచ్చే స్థాయికి ఎదిగారు.

మహిళా క్రికెటర్లకు శిక్షణనిస్తున్న రమాదేవి

మిథాలీలా ఝుళిపిస్తూ.. చరణిలా తిప్పేస్తూ..!

క్రీడాకారిణులకు మెలకువలు నేర్పిస్తూ..

నేపథ్యమిది.. రమాదేవి సీనియర్ క్రికెటర్‌గా రాష్ట్ర స్థాయిలో 120 మ్యాచ్‌లాడారు. ఉత్తమ బౌలర్, ఉత్తమ ఆల్‌రౌండర్‌గా అవార్డులందుకున్నారు. 2003లో అరంగేట్రం చేసిన ఆమె.. 2015లో ఆటకు వీడ్కోలు ప్రకటించారు.

కొత్త ప్రయాణం... ఆటకు రిటైర్‌మెంట్ ప్రకటించాక.. శిక్షకురాలిగా సరికొత్త ప్రయాణం సాగిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో సొంతంగా మైదానం తీర్చిదిద్దుకొని.. పలువురికి శిక్షణనిస్తున్నారు. ఈమె వద్ద శిక్షణ పొందిన వారిలో 15 మంది రాష్ట్ర, అయిదుగురు దక్షిణ భారత జట్టుకు ఆడారు. తాజాగా భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ గెలుపొందడం మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని రమాదేవి తెలిపారు.

బుల్లి చాచాలు

బాలల దినోత్సవం సందర్భంగా భీమవరంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణల్లో అలరించారు. ఖద్దరు వస్త్రాలు, టోపీ ధరించి ఆకట్టుకున్నారు. **- భీమవరం పట్టణం, న్యూస్‌టుడే**

గోనె సంచుల బాధ్యత మాకొద్దు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గోనె సంచుల బాధ్యత రెవెన్యూ, పౌర సరఫరాల సంస్థ నిర్వహిస్తుంటే ఇక్కడ ఆ బాధ్యత తమపై పెట్టడం దారుణమని పలువురు సహకార సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ అంశంపై శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డిని కలిసి మాట్లాడారు. గతంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన కమీషన్ బకాయిలు రూ.70 కోట్లు ఉంటే తాజాగా రూ.11 కోట్లు ఇచ్చి వాటిని డీసీసీబీలో జమ చేయడం దారుణమని జేసీ దృష్టికి తీసుకెళ్లారు.

కనిపెడతారు.. పనిపడతారు!

మార్టేరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు, బాలికలపై నిత్యం ఎక్కడోచోట లైంగిక దాడులు, వేధింపులు, బెదిరింపుల ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. బాధితులు సామాజిక, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా వీటిపై ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ఆకతాయిలు చెలరేగిపోతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్రం 'పోక్సో ఈ-బాక్స్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఫిర్యాదు చేస్తే బాధితుల వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.

ఎంతో సులువుగా... తక్కువ సమయంలోనే అత్యంత సులభంగా ఫిర్యాదు చేసేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దారు. చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి 'pocso eBox' అని టైప్ చేసి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హోం పేజీపై గుండ్రంగా కనిపించే ఎర్ర రంగు బటన్‌పై క్లిక్ చేయాలి. క్రీడా ప్రాంగణం, దుకాణం, రహదారి, పాఠశాల, ట్యూషన్, బ్లాక్ మెయిల్, స్కూల్ బస్, వ్యాన్ కుటుంబ సభ్యులు, బంధువులు, ఇంటర్నెట్, చరవాణి ఇలా రకరకాల చిత్రాలతో ఆప్షన్లు కనిపిస్తాయి. బాధితులు తమకు తలెత్తిన ఇబ్బందికి సంబంధించిన ఆప్షన్‌పై క్లిక్ చేసి పేరు, ఈ-మెయిల్, చరవాణి నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. తరువాత ఘటనకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. ప్రతి ఫిర్యాదుకూ రిఫరెన్స్ నంబరు కేటాయిస్తారు.

వేధింపులపై ఫిర్యాదుకు 'పోక్సో ఈ-బాక్స్' యాప్

పర్యవేక్షణకు ప్రత్యేక విభాగం

ఈ యాప్ నిర్వహణ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పరిధిలో ఉంటుంది. ఫిర్యాదులను దిల్లీలో ప్రత్యేక విభాగం ప్రతినిధులు పరిశీలించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారులను అప్రమత్తం చేస్తారు. వారి ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేయించి నివేదిక రప్పించుకుని తదుపరి చర్యలకు ఆదేశాలు ఇస్తారు. నేరం చేసిన వారిపై కేసులు నమోదు చేయించి శిక్ష పడేలా చూస్తారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

మాట్లాడుతున్న పద్మశ్రీ, చిత్రంలో ఎమ్మెల్యే చంటి తదితరులు

గ్రంథాలయాలకు పూర్వ వైభవం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలకు పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథులుగా విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు, గ్రంథాలయాన్ని తాత్కాలికంగా వేరేచోటుకు మార్చడానికి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే చంటిని గ్రంథాలయ కార్యదర్శి శేఖర్‌బాబు కోరారు. కళారత్న పార్వతీ రామచంద్రన్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. వయోజన విద్య సహాయక ప్రాజెక్టు అధికారి ఆర్. విజయకుమార్, ఉప సంచాలకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

పాలకోడేరు, న్యూస్‌టుడే: బాలికను ప్రేమపేరుతో లోబర్చుకున్న యువకుడిపై శుక్రవారం పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. ఎస్సై ఎ.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం వేండ్ర అగ్రహారం గ్రామానికి చెందిన మధు (25) అదే మండలానికి చెందిన 13 ఏళ్ల బాలికను ప్రేమ పేరుతో పరిచయం పెంచుకున్నాడు. పలు దఫాలుగా ఆమె నుంచి రూ.50 వేల వరకు నగదు తీసుకున్నాడు. పలుమార్లు బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని, వివాహం చేసుకోకపోతే చనిపోతానని బెదిరిస్తూ యువకుడు తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేనే నీ తల్లి.. నువ్వే మా బంగారు తల్లి

• పిల్లల దత్తతపై ఆసక్తి • బాలికల వైపే దంపతుల మొగ్గు

బాలికలు/బాలురు	
స్వదేశంలో	60/23
విదేశాలకు	2/1
మొత్తం	86

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అమ్మానాన్నల ఆదరణ.. ప్రేమకు దూరమైన చిన్నారులకు ఏలోటు రానివ్వకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం శిశు గృహ కేంద్రాలు నిర్వహిస్తోంది. అంతర్జాలంలో పిల్లల ఫొటోలు, వివరాలు ఉంచుతారు.. పిల్లల్లేని దంపతులు తమకు నచ్చిన చిన్నారులను ఎంపిక చేసుకొని.. దత్తత తీసుకునే సౌలభ్యం కల్పించింది. దేశ, విదేశాల్లోని వారు దత్తతకు ముందుకొస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 2012 నుంచి 2025 వరకు నిబంధనల ప్రకారం 86 మంది పిల్లలను దత్తత ఇచ్చారు. వీరిలో 62 మంది బాలికలే ఉండటం విశేషం. ముగ్గురిని ఖండాంతరాలు దాటి అమెరికాకు తీసుకెళ్లి పెంచుకుంటున్నారు.

● ఏలూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి పదేళ్ల కిందట పెళ్లయింది. వారికి పిల్లలు లేరు. ఎన్ని ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఫలితం లేదు. నెలకు రూ.లక్ష పైగా జీతం వస్తున్నా.. ఆనందంగా జీవించలేని పరిస్థితి. ఐదేళ్ల కిందట వారు ఓ పాపను దత్తత తీసుకొని.. ఏ చింత లేకుండా హాయిగా పెంచుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌కు చెందిన దంపతులు ఎస్. ఆంజనేయులు, గాయత్రి నాలుగు నెలల క్రితం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఏలూరు శిశు గృహంలోని ఏడు నెలల వయసున్న బాలుడు రామ్ చరణ్‌ను జేసీ కలెక్టర్ వెట్రిసెల్వి సమక్షంలో దత్తత తీసుకున్నారు.

● **చట్టబద్ధంగా..** పిల్లల్లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరం. అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం. నిర్ధారిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే ప్రమాదముంది. మరిన్ని వివరాలకు www.cara.nic వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మరిన్ని వివరాలకు 08812-232871 నంబరుకు ఫోన్ చేయొచ్చు. 'ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకున్న అనంతరం అన్ని స్థాయిల్లో నిశిత పరిశీలన ఉంటుంది. దత్తత తీసుకునేవారి ఆరోగ్యం, ఆదాయం, సామాజిక స్థితిగతులు పరిశీలిస్తారు. కలెక్టర్ నుంచి ఎన్‌వోసీ పొందాలి' అని జిల్లా బాలల సంరక్షణ అధికారి సీహెచ్ సూర్యచక్రవేణి తెలిపారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ ప్రతినిధులు, పాల్గొన్న సీతారామలక్ష్మి, నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు తెదేపా శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పేర్కొన్నారు. భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో తెదేపా నియోజకవర్గ నూతన కమిటీల ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఏపీ మహిళా ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్రశేఖర్, క్షత్రియ బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు పాల్గొన్నారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెదేపాలో కష్టపడిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు. అనంతరం భీమవరం పట్టణ, మండల, వీరవాసరం కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, కొయ్యలగడ్డ గణపతి, కోళ్ల సీతారాం, కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్‌తో పాటు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి సుజాతా చంద్రరావు, తెదేపా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ పాల్గొన్నారు.

- వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గాభవానీతో పాటు కొందరు వేదికపైకి ఆహ్వానించకపోవడంతో పార్టీలో కొందరు సీనియర్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత వేదికపైకి రావాలని కోరినా ఆమె నిరాకరించారు. వివరికి నాయకులు సర్ది చెప్పడంతో ఆమె కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో జీయర్ స్వామీజీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామీజీ శుక్రవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామీజీ కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్లు, ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో కొత్తగా అప్రదక్షిణ మార్గంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారని, గోవులు కూడా మృతి చెందాయని విని ఆలయం మీద ఎటువంటి మచ్చ పడకూడదన్న ఉద్దేశంతో ఆలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. గోమాతలు ఒక ప్రమాదం వల్ల శరీరాలను వదిలి వెళ్లాయి కాబట్టి భగవంతుడా ఈ దోషాన్ని తొలగించమని ప్రార్థన చేసుకున్నామన్నారు. అప్రదక్షిణ గురించి ప్రధాన అర్చకులు రాంబాబుగారితో మాట్లాడితే పూర్వం నుంచి ఒక ఆచారం ఉంది, ఆ ఆచారాన్నే కొనసాగిస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. మనం ప్రదక్షిణంగా వెళ్లే దేవుడి నుంచి వెళ్లే ఆప్రదక్షిణం అంటారని, ఈ మార్గంలో వెళ్లే దేవుడి బంధం నుంచి దూరమవుతారని చెప్పారు. ప్రధానంగా వైష్ణవ సంప్రదాయంలో ముందుగా ఆళ్వార్లను, ఆచార్యులను దర్శించిన తర్వాత వికనస మహర్షిని, అమ్మవార్లను దర్శించుకుని అప్పుడు స్వామివారిని దర్శించడం ఒక నియమంగా చెప్పారు. ఇక్కడ ప్రదక్షిణంగా వెళ్లి స్వామి దర్శనం చేసుకునే అవకాశం ఉందని, ఆ విధంగానే వెళ్తున్నారని ప్రధాన అర్చకులు చెప్పడం జరిగిందని, ఇది పెద్ద సమస్య కాదని వెల్లడించారు.

స్వామీజీకి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో సత్యనారాయణమూర్తి

పరిశోధన కార్యకలాపాలను విస్తరించాలి

ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంస్థల్లో పరిశోధనలను విస్తరించడంతో పాటు పరిశోధన కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని ఎన్‌ఆర్‌ఎఫ్ పెయిర్ ప్రాజెక్టు డైరెక్టర్, హైదరాబాద్ ఐఐటీ ఆచార్యులు చంద్రశేఖర్ శర్మ సూచించారు. నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్‌వీ రమణారావు ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఎఫ్ పెయిర్ ప్రథమ ప్రాజెక్టు సమావేశాన్ని నిట్‌లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ పెయిర్ ప్రాజెక్టు ద్వారా అభ్యసనం, పరిశోధనా అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాల కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలు వంటి అంశాల గురించి తెలియజేశారు. నిట్‌లోని ఏడుగురు ఆచార్యులు, 11 మంది విద్యార్థులకు హైదరాబాదులోని ఐఐటీలో రెండు నెలల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ శిక్షణలో ప్రాజెక్టు డిజైన్, ప్రయోగాత్మక పరిశోధన పద్ధతులు, డేటా విశ్లేషణ, అధునాతన సాంకేతిక నైపుణ్యాల గురించి బోధిస్తారన్నారు. అనంతరం డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, ఎన్‌ఆర్‌ఎఫ్ పెయిర్ ప్రాజెక్ట్ నిట్ కార్యనిర్వహణ అధికారి రవికిరణ్ శాస్త్రి, రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి కలిసి చంద్రశేఖర్ శర్మను జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

చంద్రశేఖర్ శర్మను సత్కరిస్తున్న రవికిరణ్‌శాస్త్రి, దినేష్ శంకర్‌రెడ్డి తదితరులు

నేడు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ బ్లోసమ్స్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు చంద్రకళ, ప్రత్యూష, రమ్య తెలిపారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేస్తారని చెప్పారు.

సైబర్ వల.. ఛేదించండిలా!

చిట్కాలు, సందేశాలతో అవగాహన | పాలకొల్లు విద్యార్థుల ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక

పాలకొల్లు, న్యూస్‌టుడే: తెల్లారితే చాలు సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్న బాధితులను ఎందరినో చూస్తున్నాం. జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేకపోయినా.. వీటిపై సులభంగా.. అర్థమయ్యేలా అవగాహన కల్పిస్తే మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడవచ్చంటున్నారు పాలకొల్లు బీఆర్‌ఎంవీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఇటీవల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో 'ఆర్థిక మోసాలపై అవగాహన' పేరిట వీరు రూపొందించిన ప్రాజెక్టు నమూనా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. విద్యార్థులు కె.విష్ణుతేజ, సీహెచ్ హేమశ్రీ, జి.ఉమాదేవి, వై.లాస్యశ్రీలు శిక్షకురాలు ఎ.పుష్పామణి మార్గదర్శకంలో ఈ నమూనాను రూపొందించారు.

చైతన్యం నింపేలా.. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతిఒక్కరూ ఈకేవైసీ నవీకరణ జరిగిందో లేదో తనిఖీ చేసుకోవాల్సిన ఆవశ్యకత, దీనికి సంబంధించిన ప్రక్రియలను వీరు బొమ్మలు, సందేశాల ద్వారా నిరక్షరాస్యులకు కూడా అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ఈకేవైసీ పేరిట అపరిచితులను నుంచి చరవాణులకు సందేశాలు వచ్చినా.. ఎవరైనా ఓటీపీలు అడిగినా ఎలాంటి స్పందించాలో ఈ నమూనా ద్వారా తెలియజేశారు. ★ ఇటీవల కాలంలో ఉద్యోగాలు, లాటరీలు, రుణాల పేరిట నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఈ ప్రాజెక్టులో క్లుప్తంగా వివరించారు. ★ ఏటీఎంకు వెళ్లినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, కార్డు పోగొట్టుకుంటే ఇతరులు దాని ద్వారా లావాదేవీలు నిర్వహించకుండా ఏం చేయాలో ఈ నమూనా ద్వారా వివరించారు.

ప్రాజెక్టు నమూనాతో విష్ణుతేజ, హేమశ్రీ, ఉమాదేవి, లాస్యశ్రీ

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని సంబంధిత అధికారులతో ఆయన శుక్రవారం జూమ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. వ్యక్తిగత-సామాజిక పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ దిశగా ప్రజల్లో చైతన్యం నింపాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు దాసి రాజు, ఖతీబ్‌కౌసర్‌బానో, సీపీవో శ్రీనివాసరావు, డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మధుమేహ బాలలకు ఆపన్న హస్తం

ఉంగుటూరుకు చెందిన విశ్రాంత వైద్యుడి ఉదారత

ఈనాడు-ఏలూరు

ఒకరు పెయింటర్.. మరొకరు ఆటో డ్రైవర్. ఇంకొకరు కూలీ.. . ఈ బడుగు జీవుల పిల్లలు చిన్న వయస్సు లోనే మధుమేహం బారిన పడ్డారు. దీన్ని అదుపులో ఉంచుకోవటం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నది. రెక్కలు ముక్కలు చేసుకుని ఏ రోజుకారోజు కడుపు నింపుకొనే పేదలకు ఇన్సులిన్, మధుమేహ పరీక్షలు చేయించుకునే ఆర్థికస్థోమత ఉండదని విశ్రాంత వైద్యుడు, ఉంగుటూరుకు చెందిన పాతూరి విష్ణుప్రియరావు తనకు చెందిన డయాబెటిస్ రీసెర్చ్ సొసైటీ, హైదరాబాద్ ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరితో పాటు పలు జిల్లాలకు చెందిన 79 మందికి శుక్రవారం దెందులూరులో నిర్వహించిన శిబిరంలో ఇన్సులిన్, పరికరాల పంపిణీ చేశారు.

ఇన్సులిన్ కిట్ అందజేస్తున్న విష్ణుప్రియరావు

నెలకు రూ.8 వేలు! ఇన్సులిన్, రక్త పరీక్షలకయ్యే సిరంజీలు, స్ట్రిప్స్ తదితరాలకు ఒక్కో బాలుడికి సగటున రూ.8 వేలు అవుతుంది. ఇంత వెచ్చించి ఇన్సులిన్ చేయించటం పేదలకు భారమే. పట్టించుకోకపోతే గుండెజబ్బులు, నరాల వ్యాధులకు దారితీస్తుంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఇన్సులిన్ అందజేస్తున్నామని విష్ణు ప్రియరావు తెలిపారు. ఐదేళ్లలో రూ.కోటికి పైగా ఖర్చు పెట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఏపీలో పిల్లలకు ఉచితంగానే ఇన్సులిన్ ఇవ్వాలని కోరారు. వైద్యుల చీటీ లేకుండా ఇన్సులిన్ ఇవ్వటం కుదరదన్నారు.

రోజుకు నాలుగుసార్లు.. వైద్యుల సూచన మేరకు పిల్లలు నిత్యం నాలుగు సార్లు ఇన్సులిన్ చేసుకుంటారు. మరో నాలుగుసార్లు రక్త పరీక్షలు చేసుకుని గ్లూకోజ్ స్థాయిలు పరీక్షించుకుంటారు. పిల్లలు తరచూ ఇన్సులిన్ చేసుకోవటంతో పొట్టంతా సూది పోటులమయం అని చాలా ఇబ్బందిగా ఉంటుందని బాధిత పిల్లలు, వారి తల్లిదండ్రులు తెలిపారు. ఇంత బాధ అనుభవిస్తూ వారు మధుమేహంతో పోరాడుతున్నారు. పోషకాహార లేమి ఉండకూడదని మూడు మాసాలకు సరిపడా ప్రొటీన్ పౌడర్ అందించారు.

సుమనోహరం.. నీ రూపం!

కార్తికమాస శుక్రవారం సందర్భంగా పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో కొలువైన కనకదుర్గమ్మను వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు కుంకుమ పూజలు చేయించుకున్నారు. **- న్యూస్‌టుడే, పాలకొల్లు గ్రామీణ**

నేత్రపర్వంగా పవిత్రోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి, అమ్మవారి మూలవిరాట్‌లను పవిత్రాలతో నేత్రపర్వంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం 8.30 గంటలకు పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించనున్నట్లు ఈవో ఎం.సత్యనారాయణమూర్తి తెలిపారు.

మావుళ్లమ్మకు 20 గ్రాముల బంగారం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయానికి భీమవరం మండలం జగన్నాథపురానికి చెందిన మంతెన పాండురంగరాజు, సాయిమౌనిక దంపతులు రూ.2.30 లక్షల విలువ చేసే 20 గ్రాముల బంగారం శుక్రవారం సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ఆలయాధికారి బి.ఎం.నగేష్‌కు అందించారు. వారికి ఎమ్మెల్యే శేషవస్త్రం, రశీదు, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చారు.

బంగారం అందిస్తున్న ఎమ్మెల్యే, పాండురంగరాజు దంపతులు

విద్యార్థుల ఆటో బోల్తా

నలుగురికి గాయాలు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వ గ్రామంలో శుక్రవారం ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటో స్థానిక శివాలయం సమీపంలో అదుపు తప్పి బోల్తా కొట్టింది. స్థానికుల సహకారంతో అందులోని విద్యార్థులను బయటకు తీసి గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించారు. స్థానికులు 108కు ఫోన్ చేయడంతో ఘటనా స్థలానికి వచ్చిన వాహనాన్ని ఎవరికీ గాయాలవలేదని పాఠశాల యజమాన్యం వెనక్కి పంపించింది. ప్రమాద విషయం బయటకు తెలియకుండా యాజమాన్యం గోప్యంగా వ్యవహరించింది. సమాచారం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు, తణుకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తణుకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమయంలో ఆటో డ్రైవర్ ఫోన్ మాట్లాడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SARB, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం.

ఇ-వేలము వాయిదా ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది.04-11-2025న ఈనాడు - పశ్చిమగోదావరి జిల్లా & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్- తాడేపల్లిగూడెం ఎడిషన్స్ దినపత్రికలలో తేది.01-11-2025తో ప్రచురించబడిన ఇ-వేలం నోటీసులోని తేదీ. 23-11-2025న జరుపవలసిన ఋణగ్రహీత: శ్రీ మడికె రమేష్ కుమార్, తండ్రి : విశ్వేశ్వరరావు గారికి చెందిన ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం కొన్ని సాంకేతిక కారణములు వలన వాయిదా వేయడమైనది. ఇ-వేలం జరుగు తదుపరి తేదీ, వివరములు దిగువ తెలుపబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.25-11-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

గమనిక: తేది.01-11-2025 (దినపత్రికలలో ప్రచురించిన తేది.04-11-2025) నాటి ఇ-వేలం నోటీసులో పేర్కొన్న నియమ, నిబంధనలలో ఏ విధమైన మార్పు లేదు. మరిన్ని వివరములకు సంప్రదించండి ఫోన్: 91609 49910 & 98482 49289.

తేది: 03-11-2025, ప్రదేశం: విశాఖపట్నం
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముగిసిన సీనియర్ టెన్నిస్ టోర్నీ

విజేతలతో అతిథులు, క్లబ్ ప్రతినిధులు

పాలకొల్లు, మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ తుది మ్యాచ్‌లు శుక్రవారంతో ముగిశాయి. క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతులు అందించారు.

విజేతలు వీరే: 75 ఏళ్ల విభాగం డబుల్స్‌లో రాధాకృష్ణ (చెన్నై), నాయుడు (అనకాపల్లి), 70 ఏళ్ల విభాగం డబుల్స్: ఎస్.సేతు (తమిళనాడు), ఎ.రాంబాబు (తెలంగాణ), సింగిల్స్‌లో ఎస్.సేతు (తమిళనాడు), 65 ఏళ్ల విభాగం డబుల్స్: వి.శ్రీనివాస్‌రెడ్డి (అనంతపురం), ఎస్.ఎస్.రాత్ (ఒడిశా), సింగిల్స్: వి.శ్రీనివాస్‌రెడ్డి (అనంతపురం), 55 ఏళ్ల విభాగం డబుల్స్: ఆర్.ఎన్.రమేశ్ (మైసూర్), పాల్ మనోహర్ (తెలంగాణ), సింగిల్స్: ఆర్.ఎన్.రమేశ్ (మైసూర్), 45 ఏళ్ల విభాగం డబుల్స్: ఎం.వి.ఎల్.ఎన్.రాజు, దినకర్‌రెడ్డి, ఎం.వి.ఎల్.ఎన్.మధు, టి.రామారావు, సింగిల్స్: రెడ్డి నాగరాజు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

పునరావాసంలో మరో అడుగు

● ఇక మొదటి ప్రాధాన్య గ్రామాల వంతు
● అవార్డు జాబితాల విడుదల

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడబోతోంది. ఇప్పటి వరకూ 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాల పునరావాస ప్రక్రియను పూర్తిచేసిన అధికారులు, ఇప్పుడు మొదటి ప్రాధాన్యత గ్రామాలపై దృష్టి సారించారు. వచ్చే మార్చిలోగా ఆ గ్రామాలకు కూడా పరిహారం అందించే ప్రక్రియ పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. జిల్లాలో ఈ ప్రాధాన్యతలో 15 గ్రామాలు ఉన్నాయి. మొదట్లో ఇవన్నీ 45.72 కాంటూరు పరిధిలోనే ఉండేవి. క్షేత్ర స్థాయి పరిశీలనలో ఇవన్నీ 41.15 కాంటూరు కంటే తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఏటా వస్తున్న గోదావరి వరదల్లో 41.15 కాంటూరు గ్రామాల కంటే ఇవన్నీ ముందే మునిగి పోతున్నాయి. దీంతో అధికారులు వీటిని మొదటి కాంటూరులో చేర్చాలనే ప్రతిపాదనలు పంపారు. సాంకేతికపరంగా చిక్కులు ఎదురవటంతో, ప్రత్యామ్నాయంగా మొదటి ప్రాధాన్యత గ్రామాలుగా పేరు పెట్టారు. ఇందు కోసం లైడర్ సాంకేతికతతో చాపర్ విమానం ద్వారా విహంగ సర్వే చేశారు. ఆ సర్వేలో 41.15 కాంటూరు కంటే ఇంకా పల్లపు ప్రాంతంలో ఉండటంతో వీటికి కూడా మొదటి దశలోనే పునరావాసం చూపాలనే నిర్ణయం తీసుకున్నారు.

చెల్లింపులే తరువాయి.. పునరావాస ప్రక్రియకు సంబంధించి, అన్ని విచారణలు ఇప్పటికే పూర్తయ్యాయి. అవార్డు విచారణ కూడా పూర్తిచేసిన అధికారులు, శుక్రవారం ఆ జాబితాలను గ్రామాల్లో విడుదల చేశారు. వేలేరుపాడు మండలంలో 14 గ్రామాలు 1351 కుటుంబాలు ఉండగా, కుక్కునూరులో ఒక్క గ్రామం 174 కుటుంబాలు ఉన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు నిర్వాసితులకు సంబంధించిన ఇళ్లు, ఇతర స్థిరాస్తుల విలువ వేలేరుపాడు మండలంలో రూ.92.56 కోట్లు ఉండగా, కుక్కునూరు మండలంలో రూ.11.94 కోట్లు చెల్లింపులు జరపాల్సి ఉంటుంది.

విచారణ పూర్తి.. మొదటి ప్రాధాన్యత గ్రామాల్లోని కుటుంబాల జాబితాలను శుక్రవారం విడుదల చేశాం. పరిహారం, పునరావాసంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు వెళ్తాం. ఇప్పటికే ఈ గ్రామాలకు అవార్డు విచారణ పూర్తయ్యింది. ఆ జాబితాలోని పేర్లు నిర్వాసితులకు తెలియజేసే ప్రక్రియలో భాగంగా జాబితాలను ఆయా గ్రామాల కూడళ్లు/ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద బహిరంగ పరిచాం. **- రాములు నాయక్, ఆర్‌అండ్‌ఆర్ అధికారి, పీవో, ఐటీడీఏ**

పాలవ్యాను ఢీకొని ఇద్దరు దుర్మరణం

చరవాణి పరికరాలు కొనుగోలుకు వెళ్లి వస్తుండగా ఘటన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: చరవాణి పరికరాలు కొనుగోలుకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నూజివీడుకు చెందిన భరోతు కోటేశ్వరరావు (38) చరవాణులు మరమ్మతులు చేస్తుంటారు. చరవాణి పరికరాల కొనుగోలు నిమిత్తం అతని మిత్రుడు దొడ్డపనేని రామకృష్ణ (60)తో కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం సాయంత్రం విజయవాడ వెళ్లారు. అక్కడ తమ పని ముగించుకుని రాత్రి సమయంలో స్వస్థలానికి బయలుదేరారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను సమీపంలోకి వచ్చే సరికి మృత్యువు పాలవాహనం రూపంలో వారిని కబళించింది. అతివేగంగా వచ్చిన పాలవ్యాను ఎదురుగా వస్తున్న వీరి వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. కోటేశ్వరరావును నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

రామకృష్ణ (పాత చిత్రం)

గుడికి వెళ్లి వచ్చేసరికి.. రామకృష్ణ గతంలో ఫైనాన్స్ వ్యాపారం చేసేవారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగోక పోవడంతో ఇంటి దగ్గర ఖాళీగానే ఉంటున్నారు. భార్య శ్రీదేవి టైలరింగ్ పని చేస్తారు. ఆమె గుడికి వెళ్లి తిరిగి వచ్చేసరికి భర్త ఇంట్లో లేరు. ఆయనకు రోజూ సాయంత్రం కోటేశ్వరరావు చరవాణి దుకాణం దగ్గర కూర్చోవడం అలవాటు. దీంతో అక్కడికే వెళ్లి ఉంటారని శ్రీదేవి భావించారు. కుమారుడు భవిష్య లండన్‌లో ఎం.ఎస్ చదువుతున్నాడు. కుమార్తె శ్రావ్య ఇంటి దగ్గర నుంచే వర్క్‌ఫ్రం హోమ్ విధానంలో ఉద్యోగం చేస్తారు. తండ్రి మరణవార్త విన్న భవిష్య లండన్ నుంచి బయలుదేరారు.

చిన్నారులకు దిక్కెవరు?.. కోటేశ్వరరావు భార్య మంగమ్మ దుకాణంలో భర్తకు చేదోడుగా ఉంటారు. వారికి కుమారులు సచిన్, తరుణ్ ఫణీంద్ర ఉన్నారు. చిన్న కుమారుడు ఫణీంద్ర గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. కుటుంబ యజమాని చనిపోవడంతో తమ పిల్లలకు దిక్కెవరంటూ మంగమ్మ రోదించడం చూపరులను కలచివేసింది.

గుంపుగా చేరి గొలుసుల చోరీ

ఆరుగురు ముఠా అరెస్టు

గుంటూరు నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బస్టాండ్, రైల్వేస్టేషన్లలో మహిళల బ్యాగ్‌ల్లోంచి బంగారు గొలుసులు తస్కరిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను గుంటూరు జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను సీఐ అంజిబాబు వివరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని యాగర్లపల్లికి చెందిన ఎర్రసాని గోవింద రాజు, ఎర్రసాని దుర్గాప్రసాద్, పెదాల రాజు, గీరాక వరలక్ష్మి, మెడ నరసమ్మ, కొడటి అమృత ఒక ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆసుపత్రి వంటి రద్దీ ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న మహిళ కనిపిస్తే.. చుట్టుముడతారు. తొందరగా ముందుకెళ్లమంటూ మాటల్లో పెట్టి వెనక నుంచి బాధిత మహిళ బ్యాగ్ తెరిచి అందులోని గొలుసులు, ఇతర వస్తువులు తస్కరిస్తారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆర్పీ డీఎస్పీ అక్కేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ అంజిబాబు, ఎస్సైలు దీపిక, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ సిబ్బంది గాలింపు చేపట్టారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌లో ఓ మహిళ నుంచి వస్తువులు దొంగిలిస్తుండగా పట్టుకున్నారు. ఈ ముఠా మూడుచోట్ల చోరీలు చేసినట్టు గుర్తించారు. వారి నుంచి రూ. 6.50 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు గొలుసులు జప్తు చేశారు.

వివరాలు తెలుపుతున్న సీఐ అంజిబాబు, ఎస్సైలు దీపిక, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది

పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడి..

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు పోలీసు స్టేషన్ పరిధిలో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేసిన కేసులో ఏడేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడ్ని పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఆటో చోరీ చేశాడన్న దురుద్దేశంతో గుడివాడవాసి అయిన నిందితుడు గూడవల్లి స్టీవెన్ అలియాస్ శ్రీను మరో ఇద్దరితో కలిసి 2007లో పూళ్ల వద్ద ఒక ఆటో డ్రైవర్‌ను హత్య చేశారు. ఏలూరు శివారు సత్రంపాడు ఎమ్మార్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పెదపల్లి దుర్గారామ ప్రసాద్(21)ను కిరాయి కోసమని మాట్లాడుకొని పూళ్ల వద్దకు తీసుకొచ్చి దారుణంగా హతమార్చారు. దీనిపై అప్పట్లో పూళ్ల వీఆర్వో నేతల రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడైన గూడవల్లి స్టీవెన్ అరెస్టు అవగా జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అతడు 2018 నుంచి కోర్టు వాయిదాలకు గైర్హాజరవుతూ పరారీలో ఉన్నాడు. దీనిపై డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ యు.జె.విల్సన్ పర్యవేక్షణలోని ఎస్ఐ మదీనాబాషా, హెడ్‌కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాసు, కానిస్టేబుల్ జె.సురేష్ ప్రత్యేక బృందం గాలింపు చేపట్టగా శుక్రవారం తెల్లవారుజామున పట్టుబడ్డాడు. అతడిపై నాన్‌బెయిలబుల్ వారెంటు అమలు కోసం కోర్టుకు హాజరుపరిచారు.

గూడవల్లి స్టీవెన్ అలియాస్ శ్రీను

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్ట్రీట్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
"యువతి" లేడీస్ వస్త్ర సంస్థ నందు పనిచేయుటకు స్టాఫ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర॥ ✆ 92466 77388, 79977 94005.
త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ప్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099,85208 74499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.15 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం

• భీమవరం • ఉండి

మధుమేహం ముప్పు.. అందరికీ చెప్పు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. మధుమేహం ముప్పు అందరికీ ఉందని చెప్పు అనే నినాదంతో ప్రదర్శన అనంతరం ఆరోగ్య పరీక్షలు చేశారు. అదనపు డీఎంహెచ్‌వో రవిబాబు, డీఐవో డి.సుధాలక్ష్మి, ఏవో భావన, కిశోర్, క్రాంతి, ప్రసాద్, జి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు

చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సును నర్సయ్యఅగ్రహారంలోని బాలుర వసతి గృహంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒకటో అదనపు సివిల్ జడ్జి పి.హనీషా బాలలతో మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు వసతిగృహంలో ఉన్న రోజులు గుర్తుకొచ్చాయన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, వసతి గృహాల్లో గతంలో కంటే మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బీసీ సంక్షేమ అధికారి ఎ.వి సూరిబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చిన్నారులతో న్యాయమూర్తి హనీషా, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

కాళ్ల, న్యూస్‌టుడే: ? ఉప్పుటేరు పోటు సమయంలో కాళ్ల శివారు గాంధీనగర్ వెళ్లే రహదారి లోతట్టు ప్రాంతం కావడంతో నీరు చేరుతోంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. **- సైదు వెంకన్న**

✔ ఉప్పుటేరుకు సమీపంలో ఉండటం వల్ల సమస్య ఏర్పడుతోంది. శాశ్వత పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **- బి.సతీష్‌కుమార్, కార్యదర్శి**

ఉండి, న్యూస్‌టుడే: ? మా గ్రామంలోని మంచినీటి చెరువు గట్లు చుట్టూ గడ్డి, చెత్త చెదారం పెరిగిపోతోంది. వీటి ప్రక్షాళన పనులు వెంటనే చేపట్టాలి. **- లక్ష్మణరావు, మహదేవపట్నం**

✔ రెండు నెలల కిందటే చెత్త ప్రక్షాళన పనులు చేయించాం. మరోసారి చేయిస్తాం. **- కె.గోపాలకృష్ణ, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి**

కారేలయాలు.. కూలే భవనాలు

వీరవాసరం, ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. వాటి పైకప్పుల పెచ్చులు ఊడి పడుతుండగా... గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో వర్షం కురిసినప్పుడు నీరు లోపలికి చేరడంతో విలువైన దస్త్రాలు ఎక్కడ భద్రపరచాలో తెలియడం లేదు. పైగా భవనాలు ఎప్పుడు కూలిపోతాయోనని బిక్కుబిక్కుమంటూ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

వీరవాసరం మండల పశువైద్య కేంద్రం ఇది. ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం పూర్తిగా శిథిలం కావడం, పలుమార్లు స్లాబు నుంచి పెచ్చులు ఊడిపడి సిబ్బందికి గాయాలయ్యాయి. దీంతో ఇటీవల సిబ్బంది కార్యాలయాన్ని స్థానిక సచివాలయంలోకి మార్చారు. ఇక్కడ పశువులకు వైద్యం చేసే సదుపాయం లేకపోవడంతో రైతులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

ఇది వీరవాసరంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల. దాతల సహకారంతో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరింది. స్లాబు కింది భాగం పెచ్చులూడి పడిపోతోంది. విలువైన ఔషధాలు ఎక్కడ భద్రపరచాలో తెలియక సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

☛ భీమవరం పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో మరమ్మతులకు గురయ్యాయి. వాటి పైకప్పులు దెబ్బతినడంతో విలువైన దస్త్రాలకు భద్రత లేకుండా పోయిందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అలాగే పట్టణంలోని పౌర సరఫరాల సంస్థ డీటీ కార్యాలయ భవనం గోడలు, తలుపులు దెబ్బతిన్నాయి.

☛ ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించి సుమారు 120 సంవత్సరాలు పూర్తయింది. భవనం శిథిలావస్థకు చేరడంతో పాటు ప్రాంగణం పల్లం కావడంతో వర్షం వచ్చిన ప్రతిసారి సిబ్బంది అవస్థలు పడుతున్నారు. భవనంపై పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి.

☛ ఆకివీడు పశు వైద్యశాల భవనం, పోలీసు స్టేషన్, కాళ్ల పీహెచ్‌సీ భవనం స్లాబులు దెబ్బతిన్నాయి. ఆయా భవనాలు ఎప్పుడు కూలిపోతాయోనని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అలంకరణలో స్వామి

జ్యోతిర్లింగార్చన

మూలేశ్వరునికి లక్ష బిల్వార్చన

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: కార్తికం సందర్భంగా రాయకుదురులో ఉమా మూలేశ్వరస్వామికి స్థానిక గౌడ, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన, జ్యోతిర్లింగార్చన, విశేష పూజలు చేశారు. పండితులు రఘురామశర్మ, రామకృష్ణశర్మ, సతీష్‌శర్మ పాల్గొన్నారు.

మావుళ్లమ్మ సన్నిధిలో కుంకుమార్చన

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ కళా వేదిక ఎదుట అమ్మవారి దీక్ష స్వీకరించిన భక్తులు సామూహిక కుంకుమ పూజలు శుక్రవారం నిర్వహించారు. ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ, వేదపండితులు వారితో పూజలు చేయించారు. ఈ నెల 16న ఆదివారం తెల్లవారుజామున ఇరుముడి మహోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

కార్తిక వనసమారాధన

పాములపర్రు (ఉండి), న్యూస్‌టుడే: పాములపర్రు గ్రామ తెదేపా అధ్యక్షుడు తోట శ్రీరాములు ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన జరిగింది. క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, పాలకోడేరు సహకార సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి నాగరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, తహశీల్దార్ కె.నాగార్జున, ఎస్సై ఎండీ నసీరుల్లా, మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు కరిమెరక నాగరాజు హాజరై ఉసిరి చెట్టుకు పూజలు చేశారు.

కాలువ భూముల ఆక్రమణలపై విచారణ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణం రైల్వే అండర్ టన్నెల్ సమీపంలో కాలువ భూముల ఆక్రమణలపై తహసీల్దార్ రాంబాబు శుక్రవారం విచారణ నిర్వహించారు. కాలువ వెంబడి ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చి వారి వివరాలు సేకరించారు. డీటీ నాగార్జున పాల్గొన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత

వీరవాసరం, న్యూస్‌టుడే: ధ్యానంతో నాడీ మండల వ్యవస్థకు విశ్రాంతి దొరికి మానసిక ప్రశాంతత, ఆలోచన పరిజ్ఞానం, ఏకాగ్రత సిద్ధిస్తాయని జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు పెద్దివర్మ అన్నారు. వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో ధ్యానంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. పెద్దివర్మ ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జనసేన, భాజపా మండల అధ్యక్షులు పుప్పాల బాలాజీ, వేండ్ర దివాకర్, ఎంపీటీసీ సభ్యురాలు గుల్లిపల్లి విజయలక్ష్మిలను సత్కరించారు.

మాట్లాడుతున్న పెద్దివర్మ

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గాల సభ్యులు

ఆస్తుల పరిరక్షణ బాధ్యత మీదే

వీరవాసరం, న్యూస్‌టుడే: దేవాలయాల పవిత్రతను కాపాడుతూ ఆస్తుల పరిరక్షణ బాధ్యత పాలక వర్గాలు తీసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. వీరవాసరం గ్రూపు దేవస్థానాల పాలకవర్గాల ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. వీరవాసరం కనకదుర్గమ్మ ఆలయానికి మేడిశెట్టి కృష్ణారావు, సీతారామస్వామి దేవస్థానానికి కుక్కల సత్యనారాయణ, వీరేశ్వర విశ్వేశ్వర స్వామి ఆలయానికి మద్దాల రాంబాబులు ఛైర్మన్లుగా, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ మంత్రి పీతల సుజాత, పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఏఎంసీ ఛైర్మన్ సుజాత ఉన్నారు.

రక్తదాన శిబిరం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. లీడ్ బ్యాంకు శాఖ ఉద్యోగులు శుక్రవారం భీమవరంలోని రెడ్‌క్రాస్ సంస్థ కార్యాలయంలో రక్తదానం చేశారు. సరిపడా రక్తం అందుబాటులో లేక ఏటా అనేక మంది చనిపోతున్నారని, వారి ప్రాణాలు నిలుపుద్దామన్నారు.

ప్రారంభిస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్

బాల్యం నుంచే పుస్తక పఠనం అవసరం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: బాల్యం నుంచే ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జ్యోతి వెలిగించి మాజీ ప్రధాని నెహ్రూ, గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అల్లూరి నరసింహరాజు, ఉపాధ్యక్షుడు కె.గోపాలశర్మ, కార్యదర్శి మూర్తిబాబు పాల్గొన్నారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలని డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ కె.మురళీకృష్ణంరాజు సూచించారు. పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచి మరియమ్మ, ఎంఈవో నాగరాజు, గ్రంథాలయాధికారి జేవీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చిన్నారులకు చెస్ పోటీలు.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని మాదివాడ శాఖా గ్రంథాలయంలో బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. ఆకివీడు నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ పుప్పాల పండు, జి.కృష్ణమూర్తి, ఎన్.సతీష్, అహ్మద్, మోరా జ్యోతిరెడ్డి, గ్రంథ పాలకురాలు పార్వతి పాల్గొన్నారు.

కోపల్లె: నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు

కాళ్ల, న్యూస్‌టుడే: గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారి కె.స్వరూపారాణి అన్నారు. కోపల్లె శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురు శాఖా గ్రంథాలయంలో ఛైర్మన్ శ్రీనివాసరావు గ్రంథాలయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచి గెడ్డం భారతి, సొసైటీ ఛైర్మన్ తోట విజయ్‌కుమార్, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఆకుల బాలరాజు, వైస్ ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కడలి నెహ్రూ పాల్గొన్నారు.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు శేఖర్‌రాజు, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించారు. ప్రిన్సిపల్ ఎం.అంజన్‌కుమార్, విశ్రాంత ప్రిన్సిపల్ డి.రంగరాజు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, డ్వాక్రా మహిళలు

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ వివరాలు నేరుగా తెలుసుకునేలా ప్రభుత్వం తీసుకొచ్చిన మొబైల్ యాప్‌ను ఉపయోగించుకోవాలని డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు అన్నారు. మొబైల్ బుక్ కీపింగ్ 2.0, మన డబ్బులు మన లెక్కలు, ఈ-నారీ విధులు, బాధ్యతలపై సీసలిలో శుక్రవారం అవగాహన ప్రదర్శన జరిగింది. డ్వాక్రా మహిళలు ఎక్కడా మోసపోకూడదనే ఉద్దేశంతో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారీ ఎంపిక వల్ల కూడా లెక్కల్లో తేడాలుండవని సీసీ వడ్డికాసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి బిళ్లకుర్తి ధనలక్ష్మి పాల్గొన్నారు.

K.G.R.L COLLEGE OF PHARMACY:BHIMAVARAM
Phone No: 08816 - 238828, 9948567925,9985485166
E-mail:kgrpharmacy@yahoo.co.in,kgrpharmacy2007@gmail.com
Website: www.kgrlpharmacy.com

APPGECET-2025 NOTIFICATION FOR SPOT & CAT-B QUOTA ADMISSIONS M. PHARMACY

Applications are invited from Eligible candidates seeking admissions to the following left-over vacancies under Spot and CAT-B Admissions of M.Pharmacy for the Academic year 2025-26 as per APSCHE Guidelines. Eligible candidates shall contact the college office along with original certificates on or before 17-11-2025.

Branch code	Specialization	Vacancies under Spot admissions	Category 'B' seats
PHANLS	PHARMACEUTICALANALYSIS	01(EWS)	04
PHTECH	PHARMACEUTICALTECHNOLOGY	01(EWS)	04
PHRGAF	REGULATORY AFFAIRS	--	04
PHCOLG	PHARMACOLOGY	--	04

Dr.D.Raghava PRINCIPAL | Dr.K.Nageswara Rao DIRECTOR | Mentey Ram Manohar SECRETARY&CORRESPONDENT | Kotikalapudi Govinda Rao PRESIDENT

అవి ఇవి అన్నీ

భక్తులకు అన్నదానం.. ఉండి, న్యూస్‌టుడే: ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకొల్లు, భీమవరం నుంచి ఉండి మీదుగా ద్వారకాతిరుమల, విజయవాడ ఆలయాలకు కాలినడకన వెళ్తున్న భక్తులకు శుక్రవారం అన్నదానం, మజ్జిగ దాత రుద్రరాజు నరసరాజు ఆధ్వర్యంలో చేశారు.

పౌష్టికాహారం అందజేత.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మానవత భీమవరం శాఖ ఆధ్వర్యంలో భీమవరం ఏఆర్టీ కేంద్రంలోని హెచ్ఐవీ బాధిత కుటుంబ సభ్యులకు 11 రకాల డ్రై ఫ్రూట్స్, వంట నూనె, పప్పులు అందించామని సంస్థ ఛైర్మన్ వెంకటపతిరాజు తెలిపారు.

అనధికార లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డులు.. దొడ్డనపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: దొడ్డనపూడిలో నాలుగు అనధికార లేఅవుట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని కార్యదర్శి ఏ పోలయ్య తెలిపారు. వాటిలో భవనాలు నిర్మించిన వారికి ఎల్ఆర్ఎస్‌లో క్రమబద్ధీకరించుకోవాలని నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు.

భవనాలు నిర్మించాలని వినతి.. వీరవాసరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల్లో సౌకర్యాలు మెరుగుపరచి, కొత్త భవనాలు నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు సీఐటీయూ నాయకులు ఎం.ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా బాధ్యుడు వై.నూకరాజు తెగుళ్లు, పురుగుల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు వివరించారు.

బాలిక అదృశ్యం.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన 15 ఏళ్ల వయసు ఉన్న బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై బి.వై కిరణ్‌కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పోతే పోనీ.. ఆడేది మా పిల్లలు కాదుగా..

భీమవరం రెండో పట్టణంలోని ఏఎస్‌ఆర్ నగర్‌లోని పార్కు ఇది. దీనికి సమీపంలో ఉన్న మరో పార్కులో గతంలో రూ.లక్షల వ్యయంతో పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేశారు. తర్వాత ఆ పార్కులో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేసే క్రమంలో అక్కడున్న వాటిని ఇక్కడికి తరలించి బిగించినా నిర్వహణను గాలికొదిలేశారు. ప్రస్తుతం వాటిలో చాలా వరకు తుప్పు పడుతున్నాయి.

– న్యూస్‌టుడే, భీమవరం అర్బన్

ఏఎస్‌ఆర్ నగర్ పార్కులో నిరుపయోగంగా పరికరాలు

ప్రచారం వెనుక ప్రమాదం

ఇది ప్రచారమో..? ప్రమాద హెచ్చరికో..? తెలియక వాహన చోదకులు తికమక పడుతున్నారు. ఆకివీడు-భీమవరం మధ్య చెరుకువాడ ప్రాంతంలో రహదారి కుంగి ప్రమాదకరంగా మారింది. అక్కడ ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన హెచ్చరిక డ్రమ్ముపై సినిమా పోస్టరు అతికించారు.

- న్యూస్‌టుడే, ఆకివీడు (కాళ్ల)

మురుగు కదిలింది

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి అయిభీమవరం కూడలి వరకు ఇటీవల మురుగు పారేందుకు బోదెను తవ్వారు. తవ్విన మట్టిని పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో బోదె పూడిపోతోంది. దాంతో మురుగు పారక దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైంది. ఈ నేపథ్యంలో 12న 'బోదె తవ్వారు.. మట్టి వదిలేశారు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం పొక్లెయిన్‌తో మట్టిని తొలగించడంతో పాటు మురుగు పారుదలకు వీలుగా చర్యలు చేపట్టామని పుర మేనేజర్ వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు తెలిపారు.

పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

అక్రమ నిర్మాణం తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం శివారు బంటుమిల్లి వెళ్లే రహదారి మలుపులో డ్రెయినేజీని ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాల తొలగింపు అధికారులు చేపట్టారు. గత నెల 31న 'ఆగని ఆక్రమణలు.. తీరని అవస్థలు' శీర్షికన వెలువడిన కథనానికి కార్యదర్శి కోదండరామయ్య స్పందించి రేకుల వంతెనను తొలగించి యజమానికి నోటీసులు జారీ చేశారు.

డ్రెయినేజీపై నిర్మించిన వంతెన తొలగింపు

హమ్మయ్య గోతులు పూడ్చారు

ఆకివీడు, న్యూస్‌టుడే: పెదకాపవరం నుంచి పాములపర్రు, పెదకాపవరం నుంచి క్రొవ్విడి, చెరుకుమిల్లి నుంచి ఏలూరుపాడు మధ్య రహదారి అభివృద్ధికి 2023లో కేంద్ర ప్రభుత్వం రూ.47.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. తొలుత శరవేగంగా చేసిన పనులు అనంతరం అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో ఆయా రహదారుల్లో భారీ గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన తీరుపై 11న 'రూ.47.50 కోట్లున్నా.. ఇంత దరిద్రమా' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. భారీ గోతులకు మరమ్మతులు చేయించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి నాణ్యతతో పూర్తిచేయించేందుకు కృషి చేస్తామని ఆర్అండ్‌బీ శాఖ జేఈ కె.శ్రీహరిరాజు తెలిపారు.

గ్రామీణుల్లో చైతన్యం కలిగిద్దాం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్ర వాలంటీర్లుగా చేరి గ్రామీణ ప్రాంతాల ప్రజలను చైతన్యవంతులను చేసే బాధ్యత యువతపై ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ జిల్లా ఇన్‌ఛార్జి రోహిత్ విద్యానంద్ అన్నారు. ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. అన్ని రంగాల్లో దేశం విజయాలు అందుకుంటున్నా పరిసరాల శుభ్రత విషయంలో వెనుకబడి ఉన్నామన్నారు.

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సుబ్బరాజు, అభిమానులు

సినీరంగంలో ధ్రువతార కృష్ణ

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సినీ రంగంలో ధ్రువతారగా నిలిచిన నటుడు సూపర్‌స్టార్ కృష్ణ అని అభిమానులు నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రభుత్వాసుపత్రి రోడ్డులో ఉన్న కృష్ణ విగ్రహానికి కృష్ణ, మహేశ్‌బాబు అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు అన్నసమారాధన చేశారు. కృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు బీహెచ్.సుబ్బరాజు, గంటా ప్రసాద్, బోణం ప్రసాద్ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి

వీరవాసరం, న్యూస్‌టుడే: తాగు, సాగునీటి వనరుల వద్ద ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తొలుత ఆక్రమణలను గుర్తించాలని ఆదేశించారు. జల వనరుల శాఖ అధికారులు జి.సత్యనారాయణ, వేండ్ర వెంకటరమణ పాల్గొన్నారు.

మురుగు.. రహదారిపై పరుగు

పల్లెల్లో కానరాని కచ్చా డ్రెయిన్లు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం నియోజకవర్గంలో అధిక శాతం గ్రామాల్లో స్వచ్ఛత అటకెక్కింది. సీసీ డ్రెయిన్లు లేక మురుగు ఇళ్ల ముందు రోజుల తరబడి నిలిచిపోతోంది. వానొస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తీవ్ర దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని వాపోతున్నారు.

★ భీమవరం మండలం గూట్లపాడు పంచాయతీలోని పలు అంతర్గత మార్గాల్లో సీసీ డ్రెయిన్లు లేవు. దీంతో మురుగునీరు రోడ్లపై, ఇళ్ల ముందు నిలిచిపోతోంది. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని, కనీసం కచ్చా డ్రెయిన్లు తవ్వించడం లేదని స్థానికులు వాపోతున్నారు. వానొస్తే గ్రామంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు.

మండలాలు: 2 (భీమవరం, వీరవాసరం), **పంచాయతీలు:** 48

సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలు: గొల్లవానితిప్ప, గూట్లపాడు, కొత్తపూసలమూరు, దొంగపిండి, తోకతిప్ప, నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, కొమరాడ, యనమదుర్రు, వెంప, శ్రీరాంపురం, తోలేరు, రాయకుదురు, వీరవల్లిపాలెం, మత్స్యపురి, నవుడూరు, పెర్కిపాలెం, వీరవాసరం, అనాకోడేరు, ఎల్‌వీఎన్ పురం.

సమస్య ఉన్న గ్రామాలు: అండలూరు, కొణితివాడ, తుందుర్రు, బేతపూడి, తాడేరు, దిర్సుమర్రు, పెదగరువు, నర్సింహపురం

త్వరలో సమస్య పరిష్కరిస్తాం

కొన్ని చోట్ల కచ్చా డ్రెయిన్లు తవ్వించాం. మిగిలిన చోట్ల వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మండల పంచాయతీ విస్తరణాధికారి రామాంజనేయప్రసాద్ తెలిపారు. పలు గ్రామాల్లో కాలువలు ఆక్రమణలకు గురవ్వడం సమస్యగా ఉంది. వాటిని తొలగించాలని కలెక్టర్ ఇటీవల ఆదేశాలు జారీ చేయడంతో ఇరిగేషన్ అధికారులు సర్వే చేపట్టారు. త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కావలి అనసూయ గారు
నరసాపురం
జననం: 1952 మరణం: 04-11-2025

చెదరని చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, మా కుటుంబ మార్గదర్శకులు శ్రీమతి కావలి అనసూయ గారి మృతికి చింతిస్తూ.. శోకతప్త హృదయాలతో..

భర్త: కావలి వెంకట రామకృష్ణ (బాబి)
కుమార్తెలు: ముచ్చర్ల మాణిక్యాంబ (మాణిక్యం) అల్లుళ్లు: నాగేశ్వరరావు (నాగరాజు)
కొండ్రెడ్డి చంద్రకళ (శ్రీకళ) సత్యనారాయణ (చినబాబులు)
మనుమలు: వలవల శ్రీ సుభాష్ - రాగసుధ
ముచ్చర్ల వీర కిషన్‌కుమార్ - కళ్యాణి శ్రీభార్గవి
కొండ్రెడ్డి నరేంద్ర నారాయణరావు (నరెన్)
మనుమరాండ్రు: ఆగిశెట్టి కనకరత్నం (రోజా) - స్వామి గౌతమ్
కొండ్రెడ్డి అనుచంద్రప్రీతి
మునిమనుమలు: వలవల శరత్, ఆగిశెట్టి వేదాంత్
మునిమనుమరాలు: వలవల సహస్ర
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: ది. 16-11-2025 (ఆదివారం) నరసాపురంలో కావలివారి వీధిలో మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

నరసాపురం

•నరసాపురం •పాలకొల్లు •ఆచంట

16న విజ్ఞానశాస్త్ర కేంద్రం ప్రారంభం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో పాలకొల్లు హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర కేంద్రాన్ని ఈ నెల 16న మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభిస్తారని ఆ సంస్థ అధ్యక్షుడు మెరిపే శ్రీనుబాబు శుక్రవారం తెలిపారు. ఈ కేంద్రాన్ని సుమారు రూ.6 లక్షల వ్యయంతో హైదరాబాద్‌కు చెందిన అల్లం రాజు ఛారిటబుల్ ట్రస్ట్, విద్యా చైతన్య సమాఖ్య, క్రియా సొసైటీ (కాకినాడ) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ కేంద్రానికి వచ్చి ఉచితంగా పరిశోధనలు చేసుకోవచ్చున్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలకు శ్రీకారం

వేడుకలో పాల్గొన్న భక్తులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యర్రంశెట్టిపాలెంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామాలయం వద్ద ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు స్వామికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ యర్రంశెట్టి బాబులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? వైఎన్ కళాశాల రోడ్డులో నిత్యం చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. వ్యర్థాలు రహదారిపైకి చేరుతున్నాయి. - వి. కృష్ణారావు, నరసాపురం
✔ చర్యలు చేపడతాం. - పాత్రుడు, పారిశుద్ధ్య విభాగం అధికారి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం దగ్గులూరులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుపోయాయి. - గణేశ్, స్థానికుడు
✔ పరిశీలించి పాదులు తొలగిస్తాం. - శ్రీనివాస్, విద్యుత్తు ఏఈ

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో జాతీయ రహదారి పక్కన చెత్త పేరుకుపోతోంది. దాన్ని రెండు రోజులుగా తొలగించడం లేదు. - నాగబాబు
✔ వెంటనే తీయిస్తాం. - జీవీవీఎస్ పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నరసాపురం

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? మొగల్తూరు ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన వీధి దీపాలు సక్రమంగా వెలగక ఇబ్బంది పడుతున్నాం. - వివేకానందస్వామి, మొగల్తూరు
✔ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - చిన్న, పంచాయతీ కార్యదర్శి

వైద్యులు లేరండీ.. అందాకా మందులేసుకోండి!

పాలకొల్లు బంగారువారి చెరువుగట్టు ప్రాంతంలోని పట్టణ ఆరోగ్య కేంద్ర భవనం శిథిలమై లోపలి భాగంలో శ్లాబు పెచ్చులూడి పడుతోంది. ఈ కేంద్రం ప్రధాన గేటు సైతం తుప్పుపట్టి ప్రమాదకరంగా మారింది.

పట్టణ ఆసుపత్రుల్లో సేవలు అంతంతే

పాలకొల్లు మార్కెట్, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వసతుల లేమి, వైద్యులు, సిబ్బంది కొరతతో రోగులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. కొన్ని కేంద్రాల్లో వారంలో మూడు రోజులు మాత్రమే వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. దీంతో వైద్య సిబ్బందే రోగులను పరీక్షించి మందులిచ్చి పంపేస్తున్నారు. ఒక్కోసారి వైద్యులను చరవాణిలో సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స చేస్తున్నారు.

పాలకొల్లు ఆరోగ్య కేంద్రాలు - 2	నిత్యం ఓపీ 150	నరసాపురం ఆరోగ్య కేంద్రాలు -3	నిత్యం ఓపీ - 200

ఇదీ పరిస్థితి..

పాలకొల్లు బంగారువారి చెరువు గట్టు ఆరోగ్య కేంద్రంలో వసతుల లేమితో సిబ్బందితో పాటు రోగులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం కురిస్తే ప్రతి గదిలోకీ నీరు లీకవుతోంది. మందులను భద్రపరిచేందుకు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ● వీవర్స్ కాలనీ ఆరోగ్య కేంద్రంలో గుమ్ములూరు పీహెచ్‌సీ వైద్యుడు డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. ఆ పీహెచ్‌లో వైద్యులు సెలవు పెడితే ఇక్కడి నుంచి వెళ్లాల్సి వస్తోంది. స్టాఫ్ నర్సు ఒక్కరు మాత్రమే ఉన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

నరసాపురం పట్టణంలోని అరుంధతి పేట, ఎన్టీఆర్ కాలనీ ఆరోగ్య కేంద్రాలకు ఒకే వైద్యుడు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తూ వారంలో మూడు రోజుల చొప్పున సేవలందిస్తున్నారు. హెల్త్ విజిటర్, ఎల్‌జీఎస్, వైద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎన్టీఆర్ కాలనీ ఆసుపత్రి ల్యాబ్‌లో పరికరాలు ఒక్కోసారి పనిచేయటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అరుంధతిపేట ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. మునసబుగారి వీధి ఆరోగ్య కేంద్రంలో కంప్యూటర్ ఆపరేటర్, సహాయ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రతిపాదనలు పంపుతాం.. పాలకొల్లులో బంగారువారి చెరువు గట్టు ఆరోగ్యం కేంద్ర భవనం పరిస్థితిని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లాం. భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేస్తాం. - చంద్రశేఖర్, వైద్యాధికారి, పాలకొల్లు

లక్ష్మీదేవికి కుంకుమపూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలోని ఆదికేశవ ఎంబెరు మనార్ స్వామి ఆలయంలో యతిరాజనాథవల్లీ తాయర్లు (లక్ష్మీదేవి)తో పాటు పలు ఆలయాల్లో అమ్మవార్లకు శుక్రవారం సహస్రనామార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు.

శివాలయాల్లో రుద్రాభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా నరసాపురం పట్టణంలో కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర, అమరేశ్వర, కపిల మల్లేశ్వర, పార్వతీ సమేత బసవేశ్వర, విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించి పంచహారతులు ఇచ్చారు.

పూడిక తొలగింపు

స్పందనకు వందనం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పరిధి కుమ్మరి వారి వీధిలో డ్రెయిన్ల సమస్యపై 'ఈనాడు- 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈ నెల 14న ప్రచురితమైన వార్తకు పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాత్రుడు స్పందించారు. సిబ్బందితో ఆ ప్రాంతంలోని డ్రెయిన్లో పూడిక తొలగింపు పనులు చేయించారు.

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

మొగల్తూరు, న్యూస్‌టుడే: కేపీపాలెంసౌత్‌లో ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాలస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హాజరయ్యారు. ఆయనను వేదపండితులు ఆలయ మర్యాదలతో సత్కారం పలికారు. ఆలయ ఛైర్మన్ మల్లిపూడి సూర్యజ్యోతి, పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

పాడి పశువులకు టీకాలు తప్పనిసరి

పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పాడి పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి ఆర్. కోటేశ్వరరావు సూచించారు. వడలి పశువైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయనతో పాటు సర్పంచి కాసాని విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం దూడల అందాల పోటీలు నిర్వహించారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేసేలా మార్కెట్ యార్డు పరిధిలోని పుంత రహదారులు అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన పాలకవర్గ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ అంశంపై రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి విన్నవించాలని పాలకవర్గ సభ్యులు నిర్ణయించారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

వినతులు స్వీకరిస్తున్న షరీఫ్, రామరాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంపీ షరీఫ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నాయకులు కొవ్వాడ రవీంద్రనాథ్‌గౌర్, తెలుగు యువత అధ్యక్షుడు గాదిరాజు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా దుర్గతులు వెలుగులోకి: షరీఫ్. నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన దుర్గతులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంపీ షరీఫ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో రూ.4 కోట్లు జమ చేయడమే తిరుమలలో అవినీతి జరిగిందనడానికి నిదర్శనమన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థినులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసంతి

నరసాపురం, న్యూస్‌టుడే: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, పదో అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఆహార పదార్థాలు, వసతి గృహంలో సదుపాయాలను ఆరా తీశారు. పలు సమస్యలు గుర్తించి నిర్వాహకులకు సూచనలు చేశారు. విద్యార్థినులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మంచి, చెడు స్పర్శ, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, న్యాయవాది డి.శాంతిస్వరూప్, పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి, ఎస్సై సూర్యభాస్కరరావు, పారా లీగల్ వాలంటీర్ నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లపై శబరిమల యాత్ర

సిద్ధాంతం నుంచి బయలుదేరిన అయ్యప్ప భక్తులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం గ్రామానికి చెందిన ఆరుగురు అయ్యప్ప మాలధారణ భక్తులు శుక్రవారం సైకిళ్లపై శబరిమల యాత్రకు బయలుదేరారు. తొలుత స్థానిక భక్తులతో కలిసి ఊరేగింపుగా గ్రామంలో పలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.

రామేశ్వరస్వామి సేవలో సినీ దర్శకుడు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలో కొలువైన రామేశ్వరస్వామిని సినీ దర్శకుడు హరీశ్ శంకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయన కుటుంబ సభ్యుల పేరిట పూజలు చేసి వేద ఆశీర్వాదం, చిత్రపటం అందజేశారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు తమనంపూడి దుర్గారెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

పురపాలక డీఈపై ఫిర్యాదు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక డీఈ జీవీఆర్ ప్రసాద్‌పై పట్టణానికి చెందిన కాశీ అన్నపూర్ణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తగా నిర్మించుకున్న ఇంటికి కుళాయి కనెక్షన్ కోసం దరఖాస్తు చేయగా మంజూరు చేయకుండా రూ.25 వేలు డిమాండు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' డీఈని సమాచారం కోరగా నిబంధనల ప్రకారం మీటరు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించామని, దానికి అంగీకరించకుండా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

భవిష్యత్తు నిర్దేశకులు బాలలే

నరసాపురం: పతాకావిష్కరణలో ప్రభుత్వ విప్ నాయకర్

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తు నిర్దేశకులు బాలలే అని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని ప్రథమశ్రేణి గ్రంథాలయం, కాటన్‌పార్కు, మొగల్తూరులోని చిరంజీవి గ్రంథాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు.

టిక్కెట్ కౌంటర్ల బహూకరణ

కౌంటర్ల వద్ద దాతలు, ఆలయ అధికారులు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి రూ.లక్ష విలువ చేసే టిక్కెట్, లడ్డూ కౌంటర్లను పాలకొల్లుకు చెందిన వాకాడ అప్పారావు దంపతులు శుక్రవారం వితరణ చేశారు. వీరికి ఆలయ ఏసీ నాగవరప్రసాద్ స్వామి వారి చిత్రపటం, ప్రసాదాన్ని అందించి అభినందించారు.

భాజపా నాయకుల సంబరాలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో నియోజకవర్గంలో భాజపా నాయకులు శుక్రవారం సంబరాలు చేశారు. మొగల్తూరులో భాజపా మండలశాఖ అధ్యక్షుడు కొల్లాటి చెన్నకేశవ ఆధ్వర్యంలో నాయకులు స్థానికులు మిఠాయిలు పంచారు.

సచివాలయం వద్ద నిరీక్షిస్తున్న ప్రజలు

సాంకేతిక సమస్యలతో అవస్థలు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సాంకేతిక సమస్యలతో సదరం పోర్టల్ శుక్రవారం పనిచేయకపోవడంతో స్లాట్ బుకింగ్ కోసం వెళ్లిన దివ్యాంగులు సచివాలయాల వద్ద రోజంతా నిరీక్షించాల్సి వచ్చింది. సిద్ధాంతం సచివాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక స్లాట్ మాత్రమే నమోదైందని చెబుతున్నారు. ఇతర సచివాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దివ్యాంగులు కోరుతున్నారు.

రూ.లక్షలు పోసి.. మూలకు చేర్చి

ఘన వ్యర్థాల నిర్వహణ కోసం పెనుమంట్ర మండలం పొలమూరు పంచాయతీలో సుమారు పదేళ్ల కిందట రూ.9 లక్షల వ్యయంతో సంపద కేంద్రం నిర్మించారు. వ్యర్థాల రీసైక్లింగ్ కోసం రూ.10 లక్షలతో యంత్రాలను కొనుగోలు చేశారు. నాటి నుంచి వీటిని వినియోగంలోకి తెచ్చేందుకు ఎలాంటి ప్రయత్నాలు లేవు. వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయతీ నుంచి మరి కొంత సొమ్ము వెచ్చించి కేంద్రం, పరిసరాలను శుభ్రం చేయించడం తప్ప ఈ యంత్రాలను అలాగే వదిలేశారు. ఫలితంగా ఇవి తుప్పు పట్టి పాడవుతున్నాయి. గ్రామంలో సేకరించి చెత్తను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోస్తనీ-వేల్పూరు కాలువ గట్టుపై వేస్తున్నారు. - న్యూస్‌టుడే, పెనుమంట్ర

ఈ మార్గంలో జాగ్రత్త!

ఆచంట, న్యూస్‌టుడే: పోడూరు- కరుగోరుమిల్లి లింకు రోడ్డులో పెనుమంచిలి వద్ద వంతెన దిగువన రోడ్డు ఇలా కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. గుంతల్లో కంకర వేసి మరమ్మతులు చేసినా నిలబడటం లేదు. రెండు మండలాలను అనుసంధానం చేసే ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో పోడూరు నుంచి వేమవరం, పెనుమంచిలి పరిధిలో 2 కిలోమీటర్లు, కరుగోరుమిల్లి గ్రామం నుంచి గోదావరి ఏటిగట్టు వరకు భారీ గోతులు ఏర్పడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ టీఆర్వీ ప్రసాద్ స్పందిస్తూ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా రుస్తుంబాదలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు, క్లబ్ సభ్యులు పుప్పాల ఉషా కమల, రంగినీడి భరణిలను తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి అభినందించారు. క్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఉల్లంపర్రు: కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

ఆహార నియమాలతో మధుమేహ నివారణ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు మండలం లంకలకోడేరు, శివదేవుని చిక్కాల జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యురాలు ఎం.నవ్యజీవన్ మాట్లాడుతూ రక్తంలో చక్కర శాతం పెరిగితే మధుమేహం వస్తుందన్నారు. ఆహార నియమాలు, వ్యాయామంతో మధుమేహాన్ని నివారించవచ్చన్నారు.

పాలకొల్లు ఆధ్యాత్మికం: మధుమేహంపై యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉల్లంపర్రులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్, అధ్యక్షుడు కానూరి ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల విలీనం సరికాదు: సీఐటీయూ

పెనుగొండ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయాలనే నిర్ణయం సరికాదని సీఐటీయూ నాయకులు ఎస్. వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా పేర్కొన్నారు. శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులతో కలిసి వారు పెనుగొండలోని సచివాలయాల్లో కార్యదర్శులకు వినతిపత్రాలు అందించారు.

బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి చోరీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఇంట్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువుల చోరీ ఘటనపై యలమంచిలి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. యలమంచిలి మండలం కర్ణాలపాలేనికి చెందిన ఎస్.లక్ష్మీబందమ్మ తన ఇంట్లోని బీరువాలో ఉంచిన రూ.1.9 లక్షల విలువైన 8 కాసుల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి సామగ్రి ఇటీవల చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేశారు.

మహిళా చైతన్యంతో అభివృద్ధి

వడలి: ర్యాలీలో స్వయం సహాయ సంఘాల సభ్యులు

పెనుగొండ, న్యూస్‌టుడే: మహిళా చైతన్యంతోనే కుటుంబాలు, సమాజ అభివృద్ధి సాధ్యమని డ్వాక్రా ఏపీఎం డి.పుష్పవతి అన్నారు. 'మన డబ్బులు.. మన లెక్కలు' యాప్ వినియోగంపై శుక్రవారం వడలిలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి చంటి, మాజీ సర్పంచి అంగర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోడూరు, న్యూస్‌టుడే: కవిటంలో ఆదర్శ గ్రామ సంఘం ఆధ్వర్యంలో 'మన డబ్బులు - మన లెక్కలు' యాప్‌పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి, ఏపీఎం సుభాషిణి, గ్రామ సంఘం అధ్యక్షురాలు అనంతలక్ష్మి పాల్గొన్నారు.

విజ్ఞాన నిలయాలు గ్రంథాలయాలు

జిన్నూరు: జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాల వేస్తున్న నాయకులు

పోడూరు, న్యూస్‌టుడే: విజ్ఞాన నిలయాలైన గ్రంథాలయాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ ఛైర్మన్ దాసరి రత్నంరాజు కోరారు. జిన్నూరు శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు గ్రంథాలయాధికారి జోగారత్నం కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా మహాత్మా గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు అతిథులు పూలమాలలు వేశారు.

మార్టేరు, న్యూస్‌టుడే: పెనుమంట్ర, మార్టేరు గ్రామాల్లో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక, ఉపసర్పంచి భూపతిరాజు శ్రీనివాసరాజు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పంచాయతీకి ట్రాక్టర్ ట్రక్కు అందజేత

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంనార్త్ పంచాయతీకి ఉప సర్పంచి బెల్లంకొండ వెంకటసూర్యనారాయణ రూ.2.70 లక్షల విలువైన ట్రాక్టర్ ట్రక్కు అందించారు. చెత్త సేకరణ నిమిత్తం ప్రభుత్వం ఇటీవల ట్రాక్టర్‌ను సమకూర్చింది. ట్రక్కు లేకపోవడంతో ఉప సర్పంచి సొంత నిధులతో కొనుగోలు చేసి పంచాయతీ అధికారులకు శుక్రవారం అప్పగించారు.

అవి ఇవి అన్నీ

వృద్ధాశ్రమం స్థాపన అభినందనీయం

పెనుగొండ, న్యూస్‌టుడే: అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించేలా ప్రశాంత నిలయం పేరిట వృద్ధాశ్రమం స్థాపించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. పెనుగొండలో దంపనబోయిన పాపారావు రోటరీ ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆశ్రమ గౌరవ అధ్యక్షుడు బీవీ రమణ మాట్లాడుతూ తన గురువు, విశ్రాంత ప్రిన్సిపల్ డీసీహెచ్ హనుమంతరావు సహకారంతో ఈ ఆశ్రమం నెలకొల్పినట్లు చెప్పారు.

ప్రకృతి సేద్యంతో మేలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో పండించే కూరగాయలు, ఆకు కూరలతో ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతాయని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్.డెబోరా మెస్సియానా పేర్కొన్నారు. కొత్తనవరసపురం, పాత నవరసపురం, చిట్టవరం గ్రామాల్లో ఆమె శుక్రవారం పర్యటించారు. రైతులు, గ్రామస్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి కూరగాయలు, పండ్ల మొక్కలను అందజేశారు.

వైద్య శిబిరాలతో ఆరోగ్య సంరక్షణ

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కనకారావు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణకు దాతలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు దోహదపడుతున్నాయని వై.ఎన్ కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు అన్నారు. వైఎన్ కళాశాల బయోటెక్నాలజీ విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములదీవి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులకు మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులంటే అలుసా!

ఏఈపై మండల పరిషత్తు సభ్యుల ఆగ్రహం

మాట్లాడుతున్న ఎంపీపీ సుమంగళి

పోడూరు, న్యూస్‌టుడే: అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు సూచించారు. పోడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన జరిగింది. పోడూరు పరిధి నల్ల వెంకయ్య చెరువు వద్ద పైపులైను ఏర్పాటు కోసం గుంత తవ్వి వదిలేశారని.. ఈ సమస్యను గత సమావేశంలో ప్రస్తావించినా అధికారులు పట్టించుకోలేదని. . ప్రజాప్రతినిధులంటే అంత అలుసా అంటూ పోడూరు సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు మాట్లాడుతూ గుత్తేదారుడికి అనేకసార్లు చెప్పినా స్పందించడం లేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఏఈ బుజ్జేశ్వరరావు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండడం లేదని పలువురు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఎంపీడీవో బీఎస్ఎల్ మంగా కుమారి, తహసీల్దారు ఎస్ఎం ఫాజిల్ పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కావలి అనసూయ గారు
నరసాపురం
జననం: 1952 మరణం: 04-11-2025

చెదరని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, మా కుటుంబ మార్గదర్శకులు శ్రీమతి కావలి అనసూయ గారి మృతికి చింతిస్తూ.. శోకతప్త హృదయాలతో..

భర్త : కావలి వెంకట రామకృష్ణ (బాబి)
కుమార్తెలు : ముచ్చర్ల మాణిక్యాంబ (మాణిక్యం) అల్లుళ్ళు: నాగేశ్వరరావు (నాగరాజు)
కొండ్రెడ్డి చంద్రకళ (శ్రీకళ) సత్యనారాయణ (చినబాబులు)
మనుమలు : వలవల శ్రీ సుభాష్ - రాగసుధ
ముచ్చర్ల వీర కిషణ్‌కుమార్ - కళ్యాణి శ్రీభార్గవి
కొండ్రెడ్డి నరేంద్ర నారాయణరావు (నరెన్)
మనుమరాండ్రు : ఆగిశెట్టి కనకరత్నం (రోజా) - స్వామి గౌతమ్
కొండ్రెడ్డి అనుచంద్రప్రీతి
మునిమనుమలు : వలవల శరణ్, ఆగిశెట్టి వేదాంత్
మునిమనుమరాలు : వలవల సహస్ర
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం : ది. 16-11-2025 (ఆదివారం) నరసాపురంలో కావలివారి వీధిలో మాస్వగృహం నందు జరుగును.

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

బలుసులమ్మకు ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పురదేవత బలుసుల అమ్మవారిని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అందజేసిన తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదాలు స్వీకరించారు.

అయ్యప్పకు విశేష అలంకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: శుక్రవారం అత్తిలిలో కొలువైన అయ్యప్పస్వామివారికి ఆలయ అర్చకులు రకరకాల పుష్పాలు, ప్రత్యేక ఆభరణాలతో విశేష అలంకరణ చేశారు. అయ్యప్ప మాలధారణ భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

శివయ్య సన్నిధిలో దర్శకుడు హరీశ్ శంకర్

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని పార్వతి సమేత కపర్దీశ్వర స్వామి వారిని శుక్రవారం సినీ దర్శకుడు హరీశ్ శంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తిక మాసంలో స్వామి వారిని దర్శించుకోవడం తన పూర్వ జన్మసుకృతం అన్నారు.

ఇంటికొచ్చే వరకూ ఆందోళనే

తణుకు, న్యూస్‌టుడే: ఈ మధ్య కాలంలో విద్యార్థులను పాఠశాల తరలించే బస్సులు, ఆటోలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. దీంతో బడికి వెళ్లిన పిల్లలు ఇంటికి క్షేమంగా వస్తారో లేదో అని తల్లిదండ్రులు భయాందోళనలు చెందుతున్నారు. సంబంధిత వాహనాలు కొంత అలస్యం అయినా ఏమైందో ఏమిటో అని విద్యార్థుల తల్లిదండ్రులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు నిత్యకృత్యమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

పరిమితికి మించి..

వాహనదారులు పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తుంటారు. ఈ సమయంలో వాహనం అదుపు తప్పినప్పుడు నియంత్రించలేక పోతున్నారు. దీనికి తోడు పలువురు వాహనాలను నిర్లక్ష్యంగా, చరవాణిలో మాట్లాడుతూ నడుపుతుంటారు. పిల్లలు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు భద్రత కల్పించడంలో లేదని విమర్శిస్తున్నారు. యాజమాన్యాలు బస్సుల ఫిట్‌నెస్‌లు, డ్రైవర్ల అనుభవం పట్టించుకోకుండా తక్కువ జీతానికి వచ్చిన వారిని తీసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తరచూ పాఠశాల బస్సులు, ఆటోలకు ప్రమాదాలు

● ఇది జూన్ 17న రేలంగి శివారు గమళ్లపాడు వద్ద ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టిన దృశ్యం. బస్సులో 23 మంది విద్యార్థులుండగా పలువురు గాయాలయ్యాయి. ఈ ఘటన తర్వాత అధికారులు హడావుడిగా తనిఖీలు నిర్వహించి ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేసి చేతులు దులుపుకొన్నారు.

సంఘటనలు ఇవి..

● శుక్రవారం దువ్వలోని ఓ ప్రైవేటు పాఠశాలకు తరలించేందుకు 10 మంది పిల్లలను ఎక్కించుకుని వెళ్తున్న సమయంలో దువ్వ శివాలయం సమీపంలో అదుపు తప్పడంతో నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

● ఈ నెల 1న తేతలిలో జాతీయ రహదారిపై తణుకు ప్రైవేటు పాఠశాలకు 10 మంది విద్యార్థులతో వెళ్తున్న ఆటో సైకిలిస్టును ఢీకొట్టడంతో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో సైకిలిస్టుతో పాటు ఒక విద్యార్థినికి తీవ్ర, కొందరికి స్వల్ప గాయాలయ్యాయి.

తూతూ మంత్రంగా..

తణుకు రవాణా శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న సుమారు 230 పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి 196 బస్సులు, 1000 వరకు ఆటోలు ఉంటాయి. వీటిలో ఫిట్‌నెస్ తనిఖీలు చేసినా అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో తేడాలు ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడే అధికారులు హడావుడి చేసి తర్వాత పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిందని విమర్శిస్తున్నారు.

ఘనంగా అన్న సమారాధన

అమ్మవారిని దర్శించుకున్న తెదేపా నాయకులు బాజీ తదితరులు

విశ్వబ్రాహ్మణపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని విశ్వబ్రాహ్మణపేటలోని విశ్వేశ్వరి అమ్మవారి నవరాత్రుత్సవాల పురస్కరించుకుని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నసమారాధన మహా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు భోజనాలు వడ్డించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం గాంధీబొమ్మ సెంటరులో పురపాలక కుళాయి మరమ్మతులకు తవ్విన గుంత రోజుల తరబడి పూడ్చకుండా వదిలేయడంతో ప్రమాదకరంగా మారిందని - **దుర్గారావు, స్థానికుడు.**

✔ మరమ్మతులు జరుగుతున్నాయి త్వరిత గతిన పూడ్చేలా చర్యలు చేపడతాం - **వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్.**

? తాడేపల్లిగూడెం తాళ్లముదునూరుపాడు అన్నపూర్ణ దేవి పాఠశాల సమీపంలో డంపర్‌బిన్ నిండుకుని చెత్త రహదారిలోకి వస్తుంది - **రవీంద్ర, స్థానికుడు.**

✔ డంపర్‌బిన్‌తో పాటు రహదారిలోని చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

రైతు సేవా కేంద్రం తనిఖీ

రిజిస్టర్లు పరిశీలిస్తున్న తహసీల్దార్ వంశీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొమ్మర గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ దశిక వంశీ ఆకస్మిక తనిఖీ చేశారు. వంశీ మాట్లాడుతూ మండలానికి సంబంధించి 8.50 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు. గోనె సంచుల వివరాల నమోదు చేయాలని సూచించారు. వీఆర్వో ముదునూరి బాలమురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మధుమేహంపై అవగాహన

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకుని తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ బదుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గుణ్ణం పంక్షన్ హాలులో మెగా శిబిరం నిర్వహించారు. ప్రపంచ మధుమేహ వన్‌డిస్ట్రిక్ట్ వన్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన మధుమేహ నిర్ధారణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. పేదవారికి మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేశారు.

రైల్వే గేటును ఢీకొట్టిన వ్యాన్

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం మంచిలి రైల్వే గేటును మార్టేరు నుంచి అత్తిలి వైపు వస్తున్న వ్యాన్ శుక్రవారం రాత్రి ఢీకొట్టింది. ఈ ఘటనలో రైల్వే విద్యుత్తు లైన్ తెగిపోయింది. దీంతో నిడదవోలు నుంచి భీమవరం వెళ్తున్న రైలును మంచిలిలో కొంత సమయం నిలిపివేశారు. రైల్వే శాఖాధికారులు హుటాహుటిన మరమ్మతు పనులు చేపట్టిన అనంతరం రైలు ముందుకు కదిలింది.

చదువుతో బంగారు భవిష్యత్తు

తణుకు: మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణవేణి

తాడేపల్లిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో శత ఎన్ఎస్ఎస్ పతకాల వెలుపు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధ్యాపకులు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సభ్యులు, శశి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, దివ్యాంగ పాఠశాలలో తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులు, శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయులు, తాడేపల్లిగూడెం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ఆర్థిక సహాయంతో అత్తిలి మండలం కొమ్మర జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. గోపీమూర్తి మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమన్నారు. నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ● ఆరవల్లి గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రంథ పాలకుడు సత్తి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

తణుకు, న్యూస్‌టుడే: 14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకోకుండా పనులకు వెళ్లకూడదని తణుకు 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.కృష్ణవేణి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి ఆదేశాలతో స్థానిక వసతి గృహంలో న్యాయమూర్తి కృష్ణవేణి చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్న నాటి నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు దూరంగా ఉండాలని సూచించారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా లోగో ట్రెక్, ఫర్ హెల్త్, స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తాతపూడి మారుతి రావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వెంకట లక్ష్మి, స్కౌట్ మాస్టర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

● పైడిపర్రు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు అధ్యక్షతన వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు ముందడుగు : ఎమ్మెల్యే

తణుకు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శుక్రవారం పాల్గొన్నారు. ఆయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యానికి నేడు ముందడుగు పడిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయని, 38 మెగా పరిశ్రమలకు సీఎం ప్రారంభించడం రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటుతో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత పాలకుల వైఖరితో పరిశ్రమలు రాష్ట్ర నుంచి పారిపోతే కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీకి వరదలా పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడించారు.

సొసైటీల ద్వారా మరిన్ని సేవలు

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఆరుగొలను సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. ఆరుగొలనులో శుక్రవారం మహాజన సభను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సొసైటీలో వేబ్రిడ్జి కాటా, పశువులకు మందులు, ఎరువులు ఏర్పాటు చేస్తామన్నారు. తెదేపా గ్రామ నాయకుడు రాంబాబు, త్రి సభ్య కమిటీ డైరెక్టర్లు సూర్యనారాయణ, శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి గోపిరెడ్డి సత్య శ్రీనివాస్, నీటి సంఘ అధ్యక్షుడు నాగవీర వెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనశైలికి ఫ్రైడే డ్రైడే

తణుకు, న్యూస్‌టుడే: ఆరోగ్యకరమైన జీవితంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రామాణికంగా పాటించాలని తణుకు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ హౌసింగ్ కాలనీలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలు లేకుండా చూడాలని, రోజూ డ్రైడే పాటించడం ద్వారా దోమ పుట్టుకను నివారించవచ్చన్నారు. వార్డ్ హెల్త్ కార్యదర్శులు కుమలేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినతుల పరిష్కారానికి కృషి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. ఈ మేరకు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వానికి పట్టం

విజయోత్సవంలో ఆదిలక్ష్మి, భాజపా శ్రేణులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: బిహార్‌లో ఎన్డీయేకి పట్టం కట్టారంటూ పోలీస్ ఐలాండ్ కూడలిలో తాడేపల్లిగూడెం భాజపా నాయకులు విజయోత్సవం నిర్వహించారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, పార్లమెంట్ నియోజకవర్గ మీడియా సమన్వయకర్త నరిశే సోమేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచుమర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: బిహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి, పారదర్శక పరిపాలన, దేశాన్ని ముందుకు నడిపించే సమర్థ నాయకత్వానికి మద్దతు తెలిపారని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక అన్నారు. శుక్రవారం నరేంద్ర కూడలి వద్ద భాజపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

తాడేపల్లిగూడెం: వెంకటరమణయ్య విగ్రహానికి నివాళులర్పిస్తూ..

ఇరగవరం, తణుకు గ్రామీణం, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నివీసు కృష్ణమోహన్‌లు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయం సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు, పుస్తక పఠనం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● తణుకు పట్టణం స్థానిక బ్యాంక్ కాలనీలోని పురుషుల శాఖ గ్రంథాలయంలో జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం జెండాను ఆవిష్కరించారు. వావిళాల సరళాదేవి గ్రంథాలయ వ్యవస్థాపకులు అయ్యంకి వెంకటరమణయ్య విగ్రహం, నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీవీవీఎస్ వర్మ, కొవ్వలి ఆంజనేయ శర్మ, సూరంపూడి కామేశ్ పాల్గొన్నారు. ● తణుకు మహిళా శాఖ గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు చిలుకూరి సుజాత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అభివృద్ధి కమిటీ కార్యదర్శి శ్రీదేవి, నాగమణి, రాజ్యలక్ష్మి, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ● ఇరగవరం, రేలంగి శాఖా గ్రంథాలయాల్లో వెంకట రమణయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథపాలకులు అయ్యప్ప స్వామి, సీతారామలక్ష్మి, అభివృద్ధి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రంథాలయ సిబ్బంది

విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

నూతన గ్రంథాలయం ప్రారంభం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడులోని జూనియర్ కళాశాలలో నూతన గ్రంథాలయాన్ని ముఖ్య అతిథి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. పెంటపాడు ఎస్సై స్వామి తన నెలవారీ జీతం నుంచి కొంత సొమ్ము కేటాయించి గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బాల్యం నుంచి విద్యార్థులు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయానికి రూ.8 వేల నగదు అందజేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాయకులు పుల్లా బాబి, చాలపల రమేష్, కసిరెడ్డి మధులత, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ఇరగవరం, న్యూస్‌టుడే: సహకార సంఘ వారోత్సవాలు ఏలేటిపాడు, రేలంగి, ఇరగవరం, కంతేరు, కె.ఇల్లిందలపర్రు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సహకార సంఘాల వద్ద ఆయా సొసైటీల అధ్యక్షులు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఏలేటిపాడులో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు కర్రి విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్లు సంజీవరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేటిపాడులో పతాకావిష్కరణ

ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్యులు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: తణుకు పట్టణం స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల యుజీఅండ్ పీజీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గోటేరు గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం సజ్జాపురం లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఉచితంగా కంటి వైద్య శిబిరం, మధుమేహం స్క్రీనింగ్ సదస్సును నిర్వహించారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ సౌకర్యం అందించారు. సజ్జాపురం క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీసుందరీబాయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలకు వినతి

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను ఆటోలలో తరలిస్తూ.. రక్షణ కల్పించడంలో విఫలమవుతున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి, ఆంధ్రా విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంశీ, ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తణుకు రవాణా శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. దువ్వ గ్రామంలో విద్యార్థుల ఆటో బోల్తా కొట్టిందని, ఇటీవల గురుజాడ పాఠశాల విద్యార్థులు కూడా ఇలానే గాయపడ్డారన్నారు. అధికారులు స్పందించి తక్షణమే ఆయా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

26 నుంచి షష్ఠి ఉత్సవాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నాగమ్మ) షష్ఠి ఉత్సవాలు ఈ నెల 26 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రాలను స్థానిక విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు శుక్రవారం ఆవిష్కరించారు.

రెయిలింగ్ విరిగి.. రక్షణ కరవై..

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండల పరిధిలోని పడమర విప్పర్రు నుంచి కాకర్లమూడి వెళ్లే రహదారిలో డ్రెయిన్‌పై ఏర్పాటు చేసిన కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఇరువైపులా రెయిలింగ్ ధ్వంసమయ్యాయి. రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు సైతం లేకపోవడంతో రాత్రిళ్లు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

దస్తావేజు పోయినది

రాయపాటి సీతారత్నం W/o. ప్రసాదరావు D.No. 9-21, S.S.మిల్స్ రోడ్, 17వ వార్డు వెంకట్రాయపురం, తణుకు ప॥గో॥ జిల్లా, ఆం.ప్ర.

నా ఆస్తి డాక్యుమెంట్ నం. 3178/1981, S.R.No. 13/6 0.76 సెంట్లకు సంబంధించినవి. ఇంటి నుండి వేల్పూరు సెంటర్‌కు జిరాక్స్ (10-11-2025న) తీయించుకొనుటకు వెళ్ళుచుండగా పడిపోయినవి. కావున ఈ దస్తావేజు దొరికిన యెడల దయచేసి ఈ క్రింది నంబరుకు తెలుపగలరు.

సెల్: 99631 77364

'రాజకీయ దురుద్దేశంతో బురద జల్లుతారా?'

తణుకు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై రాజకీయ దురుద్దేశంతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బురద చల్లుతున్నారని వైకాపా సీనియర్ నాయకులు, లీగల్‌సెల్ సభ్యులు వెలగల సాయిబాబా రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల క్రితం తణుకు మండలం ముద్దాపురంలో జరిగన ఘటనకు కారుమూరి సూత్రధారి అని వ్యాఖ్యానించడాన్ని ఆయన ఖండించారు. బీటెక్ విద్యార్థిని నాగహారిక మృతి ఎంతో బాధాకరమని అటువంటి ఘటనల్లో బాధితవర్గాలకు వ్యతిరేకంగా ఎవరూ నిలబడకూడదన్నారు.

నూనె మిల్లులపై దాడులు

తనిఖీ చేస్తున్న విజిలెన్స్ ఎస్సై, ఇతర అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలో వంట నూనె కల్తీ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో విజిలెన్స్ ఎస్పీ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయిల్ మిల్లులపై అధికారులు దాడులు నిర్వహించారు. తణుకులో శ్రీనివాస, ఉమామహేశ్వర, లక్ష్మీ ఆయిల్‌అండ్ ఫ్లోర్ మిల్లుల్లో తనిఖీ చేసి ఎలాంటి ఆహార భద్రత, ప్యాకింగ్, ట్రేడ్ లైసెన్సులు వంటివి లేవని గుర్తించారు. మూడు ఆయిల్ మిల్లుల నుంచి నూనె నమూనాలు సేకరించినట్లు విజిలెన్స్ ఎస్సై సీతారాము తెలిపారు. ఆహార భద్రత అధికార శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది సిలిండర్ల స్వాధీనం

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక ధనలక్ష్మీ సప్లైర్స్ షామీయానా యజమాని మద్దుల సత్యవంతులు అక్రమంగా గృహ వినియోగ రాయితీ సిలిండర్లను అమ్మకాలు చేస్తున్నారనే సమాచారంతో శుక్రవారం దాడులు చేసినట్లు తణుకు తహసీల్దార్ అశోక్ వర్మ తెలిపారు. సత్యవంతులుపై 6ఏ కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా గృహ వినియోగ రాయితీ సిలిండర్లు నిల్వ ఉంచిన, అమ్మకాలు చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సివిల్ సప్లై డిటీ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

చిట్టడవుల్లా స్థలాలు.. విజృంభిస్తున్న దోమలు

ప్రక్షాళనకు ముందుకు రాని యజమానులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో ఖాళీ స్థలాలను ప్రక్షాళన చేసేందుకు వాటి యజమానులు ముందుకు రావడం లేదు. అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించడం లేదు. దీంతో ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలో 18 గ్రామాలకు గాను సుమారు 60 వేల జనాభా ఉన్నారు. గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు పెరిగి చిట్టడివిని తలపిస్తోన్నాయి. మురుగు ఖాళీ స్థలాల్లో చేరి దోమలకు ఆవాసాలుగా మారి రాత్రి, పగలు తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విష సర్పాలు.. మండలంలో అత్తిలి, మంచిలి, ఉరదాళ్లపాలెం, తిరుపతిపురం, బల్లిపాడు, ఆరవల్లి, ఉనికిలి, కె.సముద్రపుగట్టు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగి చిట్టడివిని తలపిస్తున్నాయి. విష సర్పాలు సంచరిస్తుండటంతో రాత్రిళ్లు బయటికి రావడానికి స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. గ్రామాల్లో ప్రైవేటు, ప్రభుత్వ ఖాళీ స్థలాలెన్ని ఉన్నాయనే వివరాలు అధికారుల వద్ద లేకపోవడం గమనార్హం.

రామన్నపేటలో పెరిగిన పిచ్చి, ముళ్ల మొక్కలు

బోర్డుల ఏర్పాటు.. ఖాళీ స్థలాల ప్రక్షాళన చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు యజమానులకు నోటీసులైతే జారీ చేసి కానీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'స్థల యజమానులకు నోటీసులిచ్చామని, ప్రక్షాళన చేయకుంటే చర్యలు తీసుకుంటాం.' అని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

వాణి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్., తణుకు
(వాణి బ్యాంకు)
ప.గో.జిల్లా. రి.నెం. AMC/WG(BVRM)/DCO/2025/48

మహాజన సభ మీటింగు నోటీసు

వాణి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం 1995 ప్రకారం పరివర్తన చెంది, రి.నెం. AMC/WG(BVRM)/DCO/2025/48 ద్వారా **ది. 05-11-2025**వ తేదీన రిజిష్టర్ కాబడినందున నూతన పాలకవర్గ సభ్యుల ఎన్నిక నిమిత్తం ది. 03-12-2025వ తేదీ బుధవారం ఉదయం **గం. 8-00లకు** తణుకు వాణి బ్యాంకు కార్యాలయ భవనము నందు **మహాజనసభ** నిర్వహించబడును. కావున యావన్మంది బ్యాంకు సభ్యులు హాజరు కావలసినదిగా కోరడమైనది. సవివరమైన ఎన్నికల షెడ్యూలు ఎన్నికల అధికారిచే ప్రకటించబడును.

బోర్డు వారి అనుమతితో
తణుకు, తేది. 14-11-2025 సం/- **కర్రి సన్యాసిరావు,** సి.ఇ.ఓ/మేనేజింగ్ డైరెక్టర్

ఎన్నికల ప్రకటన

వాణి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (వాణి బ్యాంకు), తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా,
ఎన్నికల నోటీసు: వాణి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి, తణుకు నూతన నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికలు నిర్వహించేటందుకు నేను ఎన్నికల అధికారిగా నియమితుడనయ్యాను. ఈ క్రమములో ఎన్నికల షెడ్యూలు క్రింది విధముగా ప్రకటించబడినది.

ఎన్నికల షెడ్యూలు: 1) ఎన్నికల అధికారి నియామకం: ది. 14-11-2025. 2) ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ (బ్యాంకు ద్వారా) ది. 15-11-2025, 3) ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ: ది. 17-11-2025 వరకు (సాయంత్రం గం. 5.00ల వరకు) 4) తుది ఓటర్ల జాబితా ప్రచురణ: ది. 18-11-2025. 5) ఎన్నికల నోటిఫికేషన్ జారీ (ఎన్నికల అధికారి ద్వారా ది. 18-11-2025, 6) నామినేషన్ల స్వీకరణ: ది. 22-11-2025 (ఉ॥ గం. 11-00లు నుండి మధ్యాహ్నం గం. 5-00ల వరకు) వాణి బ్యాంక్, తణుకు, 7) నామినేషన్ల పరిశీలన: ది. 23-11-2025 (ఉ.గం. 11-00లకు ప్రారంభమై పూర్తి అయ్యేవరకు) వాణి బ్యాంక్, తణుకు, 8) నామినేషన్ల ఉపసంహరణ: ది. 24-11-2025 (సా॥ గం. 5-00ల వరకు). 9) తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: ది. 24-11-2025 (సా॥ గం. 5-00ల తరువాత) 10) పోలింగ్ (ఓటింగ్-గుప్త బ్యాలెట్): ది. 03-12-2025 (ఉ॥గం. 8-00 - మ॥గం. 2-00) వాణి బ్యాంక్, తణుకు, 11) ఓట్ల లెక్కింపు: ది. 03-12-2025 (మ॥గం. 2-00ల తరువాత) వాణి బ్యాంక్, తణుకు. 12) ఎన్నికల ఫలితాల ప్రకటన: ★ పోటీ లేకపోతే / ఏకగ్రీవం అయితే: ది. 03-12-2025 ఉ॥గం. 8-00లకు. ★ పోటీ ఉన్నట్లయితే: ది. 03-12-2025 ఓట్ల లెక్కింపు తరువాత, 13) ఆఫీస్ బేరర్ల ఎన్నిక: ది. 04-12-2025 (ఉ॥గం. 10-00లు - సా॥గం 5-00లు).

స్థలం: తణుకు సం/- **(పి.) వెంకటేశ్వరరావు**
తేది: 14-11-2025 అసిస్టెంట్ రిజిస్ట్రార్ (రిటైర్డ్) ఎన్నికల అధికారి

(c) eenadu

పెన్నమ్మ.. పరవశించెనమ్మ

సోమశిల జలాశయంలో మూడు నెలల కిందట నీరు లేక వెలవెలబోయి కనిపించింది. గత రెండు నెలల్లో ఎగువన భారీ వర్షాలు కురవడంతో పెన్నానది పోటెత్తింది. చిత్రావతి, పాపఘ్ని నదులు పరవళ్లు తొక్కాయి. ఉమ్మడి కడప జిల్లా సరిహద్దుల నుంచి ఈ నీరంతా సోమశిలలోకి చేరి కనువిందు చేస్తోంది. - ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

ఉత్సాహముందా.. ప్రోత్సాహమిస్తాం

అతివలకు ఆహార పరిశ్రమలు

ఆహార రంగంలో ఉప ఉత్పత్తుల తయారీకి అధునాతన సాంకేతికతను జోడించాలి. సంఘటిత రంగంలో ఉన్న పెద్ద వర్తకులకు దీటుగా ఔత్సాహికులను నిలపాలి. ఈ ఉద్దేశంతో ప్రధానమంత్రి-సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) అమలవుతోంది. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉత్సాహంగా ముందుకొచ్చే మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా దన్నుగా నిలుస్తున్నాయి. రాయితీలు అందించి ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి మండలంలో పది యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించుకున్నారు. ఆ మేరకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించి యూనిట్లు మంజూరు చేస్తున్నారు. అర్హులను ఉద్యాన శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సంయుక్తంగా ఎంపిక చేస్తారు. యూనిట్ విలువ రూ. లక్ష నుంచి రూ. కోటి వరకు ఉంటుంది. ప్రభుత్వం 35 శాతం రాయితీ ఇస్తుంది. లబ్ధిదారు వాటా 10 శాతం, మిగతా 55 శాతం బ్యాంకు రుణం పొందాల్సి ఉంటుంది. - న్యూస్‌టుడే, కడప

ఒంటిమిట్ట మండలం రామచంద్రాపురంలో ఎండు ఫలాల యూనిట్ ఏర్పాటు చేసిన మహిళ

● **ఇవీ అర్హతలు:** ఔత్సాహికుల వయసు 18 ఏళ్లు నిండి ఉండాలి. ఎనిమిదో తరగతి చదివి ఉండాలి. ఆధార్, పాన్ కార్డులు, పరిశ్రమ ఏర్పాటు చేయనున్న ప్రాంతం చిరునామా పత్రం(తాగునీటి, విద్యుత్తు, ఫోన్, గ్యాస్ బిల్లు) సమర్పించాలి. ఆరు నెలల వ్యవధికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల ధ్రువీకరణ పత్రం. యంత్ర పరికరాల కొటేషన్‌తోపాటు ప్రాజెక్టు నివేదిక ఇవ్వాలి.

● **సాంకేతిక శిక్షణ:** వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లడానికి అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులు, యంత్ర పరికరాల వినియోగంపై నిపుణుల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తారు. మార్కెట్‌లో పోటీని తట్టుకుని నిలిచేలా ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి:

రైతులు, నిరుద్యోగ యువత ఆహార పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకొస్తే రాయితీలు ఇస్తాం. ఈ అవకాశాన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలి. పరిశ్రమలు నెలకొల్పాలి అనుకునే వారు www.pmfmeap.org వెబ్‌సైట్‌లో తగిన ఆధార పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అర్హత ఉంటే రాయితీలు మంజూరు చేస్తాం. ఎంపికైన లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తాం. మార్కెట్‌లో వ్యాపార రంగంలో రాణించేలా సూచనలు, సలహాలు ఇస్తాం.
- జి.సతీష్, ఈడీ, పీఎంఎఫ్ఎంఈ

భద్రకాళీ.. నిత్య సుమంగళి

అమ్మలగన్న అమ్మ.. ముగురమ్మల మూలపుటమ్మ.. జగన్మాత భద్రకాళీ దేవి కార్తిక శుక్రవారం లక్ష గాజులతో దేదీప్యంగా వెలుగొందారు.. మహిళలంతా సుమంగళీ పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి హారతి పట్టారు. సర్వాంగ సుందర శోభితగా అమ్మవారిని అలంకరించారు. రాయచోటిలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలలో భక్తులు పూజలు చేశారు. - న్యూస్‌టుడే, రాయచోటి

అధికారులకు అధనపు అంతస్తులు

● కడప నగరం యర్రముక్కపల్లి-అంగడివీధికి మధ్య వెలసిన ఒక గేటెడ్ కమ్యూనిటీలో పదుల సంఖ్యలో అనధికారిక నిర్మాణాలు చేపట్టారు. కొన్నింటికి రెవెన్యూ శాఖ నోటీసులు సైతం జారీ చేసింది. పలువురి నుంచి ఫిర్యాదులు వచ్చాయి. అయినా ప్రణాళికా విభాగంలోని కీలక అధికారి కింది స్థాయి సిబ్బందిని కాపలాగా ఉంచి నిర్మాణాలు చేయించారు.

● దేవుని కడప రోడ్డులో ఓ కళాశాల నిర్మాణానికి చెల్లించాల్సిన ఫీజులను రూ.18 లక్షల మేర తగ్గించారు.

● కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారిపై నిర్మాణం తుది దశలో ఉన్న భవంతి నిర్మాణంలో లోపాలున్నాయి. అయినా అధికారులు అనుమతులిచ్చారు.

● వన్‌టౌన్ పరిధిలోని వాణిజ్య ప్రాంతాల్లో అధికారులే అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహించారు. అనుమతి ఒకటి చేపట్టిన నిర్మాణం మరొకటి కనిపిస్తున్నా పట్టించుకోలేదు.

కడప నగరపాలక, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీలోపు పైకప్పు వేసిన అనధికారిక నిర్మాణాలు.. మంజూరు చేసిన ప్లాన్‌కు భిన్నంగా చేపట్టిన వాటి క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇదే అదనుగా కొందరు అధికారులు జేబులు నింపుకొంటున్నారు.

పారదర్శకతకు పాతర: కడప నగరపాలక సంస్థ పరిధిలో ఆగస్టు 31కి ముందు కట్టిన అనధికారిక నిర్మాణాల లెక్కపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా అక్రమ కట్టడాల లెక్కలు వెల్లడిస్తున్నా.. నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగం మాత్రం అత్యంత గోప్యంగా ఉంచుతోంది. అక్రమ నిర్మాణాలపై సర్వే చేపట్టలేదని.. రెండు, మూడు రోజుల్లో వివరాలు తెలుస్తాయని పొంతన లేని సమాధానాలిస్తున్నారు. నగరపాలక సంస్థలో కీలకమైన డీసీపీని బదిలీ చేసి ఆ స్థానంలో కూడా అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించడం.. ఇద్దరు ఏసీపీలు ఉండగా ఒకరిని క్షేత్రస్థాయి విధులకు దూరం పెట్టడం వంటి పరిణామాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి.

ఆ ఊళ్లు.. పూల పాన్పులు

ప్రకృతి పలవరించి పువ్వుల్లా నవ్వుతోందా.. అన్నట్లుంది కదూ ఈ చిత్రం.. జిల్లాలోని రామసముద్రం మండలంలో అడుగు పెడితే ఎటు చూసినా హరివిల్లులా విరిజల్లు కళ్లకు కనువిందు చేస్తుంది. రహదారి పొడవునా రంగురంగుల చేమంతులు నవ్వుతూ పలకరిస్తుంటే స్పందించని హృదయం, పరవశించని మది ఉండదు. రామసముద్రం మండలంలో 500 ఎకరాల్లో పేపరు వైట్ చామంతి, బటన్ రోజా, చిట్టి గులాబీ వంటి రకాలు సాగవుతున్నాయి. వీటిని నేరుగా బెంగళూరు, హైదరాబాదు, రాజమండ్రి, విజయవాడ, చెన్నై మార్కెట్లకు తరలిస్తున్నారు. - న్యూస్‌టుడే, రామసముద్రం

మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ వైద్యాధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని క్షేత్ర స్థాయి వైద్యులు, వైద్య సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి నెలా కీలక పనితీరు(కీ ఫెర్ఫార్మెన్స్)లో భాగంగా సెప్టెంబర్ మాసంలో రాష్ట్రంలోనే జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిపై సచివాలయ ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఆరా తీసి సూచనలు ఇవ్వాలన్నారు. పోషకాహార లోపం, రక్తహీనతతో ఎవరూ బాధ పడకూడదన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు, డీసీహెచ్ఎస్ డాక్టర్‌హిమదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్.. చిత్రంలో డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు, అధికారులు

ఆడిపాడిన ఆబాలగోపాలం

కడప నగరంలోని ఓ పాఠశాలలో బృంద నృత్యం చేస్తున్న విద్యార్థులు

తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సందడిగా నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యాలయాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు చోట్ల క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. - న్యూస్‌టుడే, జిల్లా బృందం

జానపద గేయానికి విద్యార్థుల ప్రదర్శన

లేఖ రాస్తారా! బహుమతి ఇస్తాం..

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో 'లెటర్ టు మై రోల్ మోడల్' అనే అంశంపై లేఖా రచనా పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రొద్దుటూరు తపాలా సూపరింటెండెంట్ కిరణ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చేతిరాత లేఖలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు సృజనాత్మకత వెలికితీయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్దేశించినట్లు వివరించారు. ఇంగ్లిష్, హిందీ, తెలుగు తదితర భారతీయ భాషలపై తమ రచనా దృక్పథాన్ని చేతిరాత మీదుగా డిసెంబరు 8వ తేదీ వరకు పోస్టు చేసిన లేఖలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. 18 ఏళ్లు, ఆపై వయస్సు కలిగిన రెండు విభాగాలుగా ఎ-4 పేజీలో 500 నుంచి 1000 పదాలు వరకు లేఖా రచన ఉండాలని తెలిపారు. విజేతలకు జాతీయ స్థాయిలో రూ.50 వేలు, రూ.25 వేలు, రూ.10 వేలు... సర్కిల్ స్థాయిలో రూ.25 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, ప్రొద్దుటూరు డివిజన్, ప్రొద్దుటూరు- 516360 చిరునామా పేరిట డిసెంబరు 8 నాటికి నిర్దేశిత తపాలా కార్యాలయానికి దరఖాస్తులు పంపాలన్నారు.

చరవాణి చూస్తుండగా చంపేశారు



వంశీ కృష్ణ (పాత చిత్రం)

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలం చిన్నరంగాపురంలో శుక్రవారం అర్ధరాత్రి ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వంశీకృష్ణ (30) స్థానికంగా ఉన్న ఓ పాఠశాల వద్ద చరవాణి చూసుకుంటూ ఉండగా.. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తిగత కారణాలతో వెనుక నుంచి కొడవలితో మెడ, తలపై విచక్షణా రహితంగా నరికారు. తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు పులివెందులలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలిస్తుండగా మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పులివెందుల పోలీసులు తెలిపారు.

జిల్లాలో చిన్నారుల వివరాలు

మెయిన్ అంగన్‌వాడీలు	మినీ అంగన్‌వాడీలు
2,389	171

- 0 నుంచి 6 నెలల పిల్లల సంఖ్య : 8,765
- ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు : 55,259
- మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారుల సంఖ్య : 41,749

చిన్నారికి ఊపిరి భారం కానీయకు

చలికాలం ప్రారంభమైంది.. పలు ప్రాంతాల్లో మంచు విపరీతంగా కురుస్తోంది. ఈ కాలం వచ్చిందంటే చిన్నారులు జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత జబ్బులతో ఇబ్బంది పడుతూ న్యుమోనియా బారిన పడుతున్నారు. మొదట్లోనే దీన్ని గుర్తించి కట్టడి చేయకుంటే ఈ జబ్బు ప్రాణాంతకం అయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వే చేపట్టాలని వైద్య సిబ్బందికి ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో ఈ సర్వే ప్రారంభించారు.
- న్యూస్‌టుడే, కడప వైద్యం, జిల్లా సచివాలయం



వివరాలు నమోదు చేసుకుంటున్న వైద్య సిబ్బంది

అప్రమత్తత అవసరం

నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి చంటిబిడ్డలు న్యుమోనియా బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు దగ్గు, ఆయాసం ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. చిన్నారులను గుర్తించి న్యుమోనియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేస్తున్నారు.

టీకా వినియోగం తప్పనిసరి

పుట్టిన పిల్లలు మొదలుకుని పెద్దల వరకు న్యుమోనియా బారి నుంచి రక్షణ పొందడానికి తగిన వ్యాక్సిన్ వేయించుకోక తప్పదు. ఏడాది వయసు లోపు పిల్లల వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ న్యుమోనికల్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేస్తుంది. ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 28 వరకు నిమోనియాపై ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నాం. జిల్లావాసులు ఈ సర్వేలో పాల్గొని లక్షణాలు ఉన్న వారిని మెరుగైన చికిత్సకు తగిన వైద్యశాలకు పంపిస్తాం. - డాక్టర్ కె.నాగరాజు, జిల్లా వైద్యాధికారి

బాక్స్ క్రికెట్టు.. సిక్సర్లు కొట్టు

ఒకప్పుడు క్రికెట్ ఆడేందుకు ఇరుకు రోడ్లు.. ఎండిపోయిన పంట పొలాలు.. ఖాళీ ప్లాట్లు మైదానాలుగా మారేవి. ఇప్పుడు పట్టణాల్లో ఖాళీ స్థలాలు కనిపించని పరిస్థితి దీంతో బాక్స్ క్రికెట్ ఇటీవల ప్రాచుర్యంలోకి వచ్చింది. ఒకప్పుడు మెట్రో నగరాలకు పరిమితమైన ఈ విధానం ఇప్పుడు పట్టణాలకూ చేరువైంది. శని, ఆదివారాల్లో యువత ఎక్కువగా వీటిని వినియోగించుకుంటున్నారు. కొందరు కుటుంబ సమేతంగా వచ్చి గంటల పాటు ఆడుతుండటం విశేషం. కడప నగరం, ప్రొద్దుటూరు పట్టణంతో పాటు పలుచోట్ల ఈ తరహా బాక్స్ క్రికెట్ అందుబాటులోకి వచ్చింది. ఖాళీ స్థలాల్లో చుట్టూ బాక్స్ ఆకారంలో నెట్‌లతో ఇవి ఏర్పాటవుతాయి. పిచ్‌పై ఆస్ట్రో టర్ఫ్‌ను అమరుస్తారు. ఇక అవుట్ ఫీల్డ్ కృత్రిమ గడ్డితో నింపుతారు. ఒక్కో నెట్‌లో 8 నుంచి 10 మంది వరకు క్రీడాకారులు ఆడే వెసులుబాటు ఉంటుంది. ఫ్లడ్‌లైట్లు కూడా కొన్నిచోట్ల ఏర్పాటు చేశారు. దీనికి తోడు నిర్వాహకులే బ్యాట్లు.. బంతులు అందిస్తారు. దీంతో యువత నేరుగా బాక్స్ నెట్స్ వద్దకు వెళ్లి సరదాగా ఆడేస్తున్నారు. - న్యూస్‌టుడే, కడప క్రీడలు

రాయితీకి తప్పదు ఏటా ఈకేవైసీ

ప్రొద్దుటూరు, కమలాపురం, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ పొందేందుకు ఏటా ఈకేవైసీ, బయోమెట్రిక్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. గతంలో ఒక్కసారి ఈకేవైసీ చేస్తే సరిపోయేది. ఇకపై ఏటా చేయాల్సి ఉంటుంది. కేంద్రం ఏడాదికి గరిష్ఠంగా తొమ్మిది సిలిండర్ల వరకు రాయితీ ఇస్తోంది. ఏడాది ఆఖరులో 8 లేదా 9వ సిలిండర్ రావడానికి ముందే అప్డేట్ చేయకపోతే లబ్ధి కోల్పోవాల్సి వస్తుంది. ఏటా మార్చి 31లోపు ఐవోసీ, హెచ్‌పీ, భారత పెట్రోలియం కంపెనీల గ్యాస్ వినియోగదారులు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.

ఇంటి వద్ద ఈ-కేవైసీ చేస్తున్న సిబ్బంది

● రెండు జిల్లాల్లో గ్యాస్ ఏజెన్సీలు: 61
● అన్ని రకాల కనెక్షన్లు: 8,12,013

● కేంద్రం ఏడాదికి తొమ్మిది సిలిండర్లకు సంబంధించి వినియోగదారుల బ్యాంకు ఖాతాకు నేరుగా రాయితీ జమ చేస్తోంది. సాధారణ కనెక్షన్లకు రాయితీ తక్కువ ఉండగా.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనకు అధికంగా ఉంటుంది. వినియోగదారులు ఈకేవైసీ, బయోమెట్రిక్ ధ్రువీకరణ తదితర సేవలను ఆయా గ్యాస్ ఏజెన్సీల కార్యాలయాలకు వెళ్లి ఉచితంగా పొందవచ్చు.

17 నుంచి కుష్ఠు బాధితుల గుర్తింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి కుష్ఠు బాధితులను గుర్తించే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. ఇంటింటా సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, డీపీఎం డాక్టర్ శేషు భూషణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి జిత్తులమారి

జమ్మలమడుగు ప్రాంతంలో ఇటీవల నక్కల సంచారం అధికమైంది. అంబవరం సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల పరిసరాల్లో పట్టపగలే నక్కలు సంచరిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో సంచరించాల్సిన జంతువులు జనావాసాల్లోకి వస్తుండటంతో జనం భయాందోళనలకు గురవుతున్నారు. అటవీ అధికారులు నిఘా ఉంచి భద్రతా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

రాచముల్లు గట్టిగానే గుచ్చుకుంది

ప్రొద్దుటూరులో అక్రమానికి వంత పాడారు

ముగ్గురు కమిషనర్లతో పాటు 43 మందిపై చర్యలు

శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వంలో పరిపాలన ఇష్టారాజ్యంగా సాగిందనేందుకు ఇదో నిదర్శనం. ఆ పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు, నేతలు తామంతా నిబంధనలకు అతీతులమైనట్లు వ్యవహరించారు. తమ మాటే శాసనమంటూ చెలరేగిపోయారు. చట్టం ప్రకారం నిబంధనలు అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం ఆ విషయాన్ని విస్మరించింది. వారికి వంత పాడుతూ అక్రమాలకు యథాశక్తి సహకరించింది. ఫలితంగా ఇప్పుడు చర్యలకు లోనవుతోంది.

● **పేరు ఉచితం.. తీరు అనుచితం:** 2019-24 మధ్య గత ప్రభుత్వ హయాంలో కొందరు కమిషనర్లు నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలకు అనుమతులిచ్చారు. కొర్రపాడు రోడ్డులో అప్పటి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఉచిత అన్నదాన కేంద్రానికి స్థలం కేటాయింపులో అక్రమాలకు సహకరించారు. నెలకు రూ. 5 వేలకు విలువైన స్థలాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అనుమతి లేకుండానే కట్టబెట్టేశారు. ఈ తీరుపై ప్రభుత్వం మారిన తర్వాత కూటమి ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రభుత్వం అనంతపురం పురపాలక రీజినల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీని నియమించింది. ఎనిమిది మాసాల కిందట క్షేత్రస్థాయి పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ మేరకు కమిషనర్లు చంద్రమౌళీశ్వర రెడ్డి, రాధా, వెంకట రమణయ్య, పట్టణ ప్రణాళికా విభాగం సహాయక కమిషనర్ మునిరత్నంతో పాటు ఇద్దరు విశ్రాంత అధికారులు, ముగ్గురు ఏఈలు, అకౌంట్ సిబ్బంది ఇద్దరు, సచివాలయం వార్డు కార్యదర్శులు 24 మంది, నలుగురు సీనియర్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పురపాలక చరిత్రలో ఇప్పటి వరకు ఇంతమందిపై అభియోగాల నమోదు, చర్యలకు ఉత్తర్వులు జారీ చేయడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

35 నియోజకవర్గాల్లో రైతుబజార్లు

పీలేరు, న్యూస్‌టుడే: రాయలసీమ పరిధిలో 35 చోట్ల కొత్తగా రైతుబజార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కడప జోన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పసుపులేటి లావణ్య తెలిపారు. పీలేరు వారపు సంత పక్కన మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.27 లక్షలతో నిర్మించనున్న రైతుబజారు స్థలాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. రైతుబజార్ల ఏర్పాటుకు స్థలాలు చేసిన తరవాత నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తారన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా జిల్లాకు రూ. తొమ్మిది కోట్ల లక్ష్యం విధించగా రూ.6.5 కోట్లు వసూలు చేసి ఆదాయంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న మార్కెట్ కమిటీ చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం వస్తోందని మధ్యలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వల్ల అనుకున్నంత ఆదాయం రావడం లేదన్నారు. ఆమె వెంట జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారులున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులతో అధికారులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: కడప నగరంలోని కొండాయపల్లె జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పద్మజ, మండల విద్యాశాఖ అధికారి రఫిక్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. అంతకు ముందు నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఖాళీ సమయాల్లో తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రంథాలయాలకు తీసుకొచ్చి పుస్తకాలు చదివేలా అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పవన్‌కుమార్, షమీర్‌బాషా, మంజుల వాణి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణకు సాంకేతిక పర్యవేక్షణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల రక్షణ, వాతావరణంలో వస్తున్న మార్పుల పర్యవేక్షణకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. శుక్రవారం కడప కలెక్టరేట్‌లో వివిధ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఉద్యాన, వ్యవసాయశాఖాధికారులు ఈ సాంకేతికతను రైతులకు పరిచయం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ, ఏపీఎంఐపీ, ఎన్‌ఎఫ్‌డీ అధికారులు పాల్గొన్నారు.

మూత్ర గండం.. గట్టెక్కని జనం

-న్యూస్‌టుడే, బద్వేలు

యంత్రాల కొరతతో వినియోగంలోకి రాని పడకలు

- డయాలసిస్ కేంద్రాల్లో పెరుగుతున్న రోగుల సంఖ్య
- సిబ్బంది, పరికరాలు తక్కువతో ఇబ్బందులు

పనులు పూర్తిస్థాయిలో కాకముందే ఉమ్మడి కడప జిల్లాలో గత వైకాపా ప్రభుత్వం హడావుడిగా డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించారు. ఆశించిన మేర ఇక్కడ వైద్య సేవలు అందకపోవడంతో కిడ్నీ బాధితుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. మరోవైపు ఏటా రోగుల సంఖ్య పెరుగుతున్నా సేవలందించాల్సిన సిబ్బంది, వ్యాధి తీవ్రత నిర్ధారించాల్సిన పరికరాలు కొరతగా ఉన్నాయి. దీంతో బాధితులు తీరా ఆ కేంద్రాలకు వచ్చాక వైద్యం సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, రాజంపేట, వైఎస్సార్ జిల్లాలో కడప, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు పట్టణాల్లో ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. ప్రతి రోజూ మూడు నుంచి నాలుగు షిఫ్టుల వంతున పరీక్షలు చేస్తున్నారు. బద్వేలు ప్రభుత్వ వైద్యశాలలో 2023లో రాహే కంపెనీ ప్రతినిధులు రూ.2 కోట్లతో కేంద్రాన్ని నిర్మించింది. 25 పడకలు, ఎనిమిది యంత్ర పరికరాలను సమకూర్చారు. డాక్టర్, మేనేజర్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ చెరొకరు, కంటింజెంట్ వర్కర్లు ఇద్దరిని నియమించారు. ఇక్కడికి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల నుంచి 60 మంది పైచిలుకు నిత్యం వస్తున్నారు. వీరి సంఖ్యకు తగ్గట్టు యంత్రాలు, సిబ్బంది లేకపోవడం గమనార్హం. బద్వేలు కేంద్రానికి ప్రత్యేకంగా జనరేటర్, మోటారు బోరు ఏర్పాటు చేయలేదు. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాసుపత్రికి చెందినవాటిని వినియోగిస్తున్నారు.

ఈ సమస్యలపై బద్వేలు డయాలసిస్ కేంద్రం వైద్యాధికారి రామ్‌ప్రసాద్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఇక్కడి సమస్యలను తమపై అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు.

రవాణా సౌకర్యంలేక ఇక్కట్లు

డయాలసిస్ చేయించుకునేందుకు వచ్చే రోగులకు రవాణా సౌకర్యం లేదు. ఆటోలు, బస్సుల్లో రాకపోకలు చేస్తూ వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఒక్కొక్కరు వారానికి మూడు సార్లు సెంటర్‌కు రావాల్సి ఉంది. క్రమం తప్పితే ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. చాలీచాలని వచ్చే రూ.10 వేల పింఛనుతో మందులు, ఆహారం, రవాణా ఖర్చులను భరించాల్సి వస్తోంది. రూ.15 వేలకు పెంచాలని చాలా ఏళ్లుగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాలు (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాలు (All Caste) వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాలు (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబర్ 15న), రేపు (ఆదివారం, నవంబర్ 16న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

కార్యాలయంలో వాసన రాకుండా చర్యలు

స్పందనకు వందనం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ యంత్రాంగం తమ సమావేశ మందిరం ఆవరణలో పెట్టిన రసాయనాల వాసనతో జిల్లా సహకారశాఖ అధికారులు, యంత్రాంగం ఇబ్బంది పడుతున్నారని ఈనాడులో శుక్రవారం 'ముక్కుకు వస్త్రం.. అప్పటికి కదలదు దస్త్రం' శీర్షికన కథనం ప్రచురితమైంది. అందుకు వ్యవసాయశాఖ అధికారులు స్పందించి అక్కడ వాసనకు కారణమైన అట్టపెట్టెల్లో ఉన్న రసాయనాలను తొలగించి శుభ్రం చేశారు.

డిజిటల్ దొంగలు దొరికారు

- రూ.12.58 లక్షల నగదు, 17 సెల్‌ఫోన్లు, ఏటీఎం కార్డులు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, డీఎస్పీ మురళీనాయక్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: విశ్రాంత ఎంఈవోను డిజిటల్ అరెస్టు పేరిట మోసం చేసి విడతల వారీగా రూ.30 లక్షల నగదు దోచుకున్న 12 మంది అంతర్‌రాష్ట్ర ముఠాను వైఎస్సార్ కడప జిల్లా సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.12.58 లక్షలు నగదు, 17 సెల్ ఫోన్లు, 13 బ్యాంకు పుస్తకాలు, ఆరు చెక్కు పుస్తకాలు, 52 ఏటీఎం కార్డులు, 16 సిమ్ కార్డులను పోలీసులు జప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను శుక్రవారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. అరెస్టు అయిన వారందరూ ఉన్నత చదువులు చదివిన వారే. వీరి వయసు 22 నుంచి 35 ఏళ్ల లోపు మాత్రమే ఉండటం గమనార్హం.

★ వేంపల్లెకు చెందిన విశ్రాంత ఎంఈవో వీరారెడ్డికి ఈ ఏడాది ఫిబ్రవరిలో దిల్లీలోని తిలక్‌నగర్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు పెద్ద కేసులో చిక్కుకున్నారని సీబీఐ, ఎన్ఐఏ, ఈడీల పేరిట ఆయన్ను బెదిరించారు. అరెస్టులు, కోర్టులు చుట్టూ తిరగాలని భయపడిన బాధితుడు 2025 ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు వరకు విడతల వారీగా రూ.30 లక్షల డబ్బులు వేయించుకున్నారు. ఇంకా కావాలని అడిగితే ఇక లేదని తనకు ఆత్మహత్యే శరణ్యమని చెప్పారు. చివరకు ఇదీ మోసమని తెలుసుకుని వేంపల్లె పోలీసులను బాధితుడు ఆశ్రయించారు. ఈ మేరకు వేంపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులు బృందంగా ఏర్పడి..

ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, వేంపల్లె సీఐ నరసింహులు, సైబర్ రాణా సీఐ మధుమల్లేశ్వరరెడ్డి, ఎస్సైలు జీవన్‌రెడ్డి, ఎస్సై రంగారావులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బాధితుడు చెప్పిన వివరాల మేరకు పోలీసులు వివిధ ప్రాంతాల్లో ఉన్న వీరిని అదుపులోకి తీసుకుని వేంపల్లె బైపాస్ రోడ్డులోని హనుమాన్ జంక్షన్ వద్ద డిజిటల్ అరెస్టుకు పాల్పడిన 12 మంది అంతర్‌రాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు.

నిందితులు వీరే..

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన ఆర్.నరసింహ అలియాస్ నవీన్, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పీయూష్, ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం గుడిపూడివారి పాలెం గ్రామానికి చెందిన గగ్గెరి రవిచంద్ర అలియాస్ రవీంద్ర, నాగుల ఉప్పలపాడు మండలం మాచవరానికి చెందిన భూపతి ప్రశాంత్, అన్నపురెడ్డి పోతురాజు, పొదలి మండలానికి చెందిన చెన్నపురెడ్డి పెద్దబ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా గురజాల మండలానికి చెందిన ఉడుముల వెంకటరెడ్డి, విజయవాడ భవానీపురానికి చెందిన చిన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, కర్నూలు జిల్లా బెళగల్ ప్రాంతానికి చెందిన ఉప్పరి నాగేంద్ర, కడప జిల్లా రంగసముద్రం ప్రాంతానికి చెందిన తిరువీధి విష్ణువర్ధన్, కొండాపురం మండలానికి చెందిన లిఖిత్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన పాలబిందెల అఖిల్‌లను అరెస్టు చేశారు.

మోసపోవద్దు: ఎస్పీ

రాష్ట్రంలో ఎక్కడా డిజిటల్ అరెస్టులు లేవని మోసపోవద్దని, డబ్బులను దుండగుల ఖాతాలకు జమ చేయవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ముఠాకు సంబంధించి ప్రధాన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వారిని త్వరలో అరెస్టు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

వస్తువుల నాణ్యతలో రాజీపడొద్దు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే వస్తువుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కడప కలెక్టరేట్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే వివిధ రకాల వస్తువులను జేసీ అదితిసింగ్‌తో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

★ చైల్డ్‌కేర్ కేంద్రాలకు లైసెన్సు జారీ చేసే ప్రతిపాదనల కమిటీ సమావేశం కలెక్టర్ శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆరు చిల్డ్రన్స్ హోమ్స్‌కు అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పీడీ రమాదేవి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏడీ కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు. ★ వ్యర్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దే క్రమంలో ప్రత్యేకచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. టూరిజం అధికారి సురేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీపీవో రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ★ కడప నగరంలో నూతనంగా నిర్మిస్తున్న పీ4 స్టార్టప్ కడప హబ్ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా కాత్యాయనీదేవి

మారుతీనగర్, న్యూస్‌టుడే: స్థానిక రవీంద్రనగర్‌లోని రామాంజనేయస్వామి ఆలయంలో వెలసిన కాత్యాయనీదేవి అమ్మవారి ఆలయంలో కార్తిక మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి శాకంబరిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కార్తిక వనభోజన మహోత్సవం రేపు

మారుతీనగర్, న్యూస్‌టుడే: సనాతన ధర్మాన్ని అనుసరిస్తున్న హిందూ బంధువులంతా ఒకే చోట భోజనం చేయాలనే తలంపుతో కార్తిక వన భోజన మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు చిన్మయ మిషన్ కడప అధ్యక్షుడు తురియానంద సరస్వతి, గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు రాంమహేష్‌లు చెప్పారు. స్థానిక లలిత పంచాయతన ఆలయంలో శుక్రవారం హిందూ కార్తిక వనభోజన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కడప చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో లలిత పంచాయతన ఆలయంలో 16వ తేదీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ముందుగా వెంకటేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గోమాత పూజ, శివపార్వతుల కల్యాణం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చిన్మయ మిషన్ కడప అధ్యక్షుడు తురియానంద సరస్వతి, హిందూ కార్తిక వనభోజన కమిటీ సభ్యులు

పిల్లల ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య, న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నియోజకవర్గ స్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఉపకరణాలు ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్, జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త నిత్యానందరాజులు పేర్కొన్నారు. ఈ నెల 18న బద్వేలు, 19న కడప, 20న పులివెందుల, 21న కమలాపురం, 22న జమ్మలమడుగు, 24న ప్రొద్దుటూరు, 25న మైదుకూరులో వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 నుంచి 18 ఏళ్ల గల ప్రత్యేక అవసరాల గల పిల్లలు సదరం, ఆదాయ ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని ఆయా మండల పరిధిలోని సహిత విద్య ఉపాధ్యాయుల వద్ద దరఖాస్తు చేసుకుని శిబిరం నిర్వహించే రోజు హాజరుకావాలన్నారు.

విమానాశ్రయాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, అధికారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడప నగరంలోని విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం కడప కలెక్టరేట్‌లో ఎంపీ అవినాష్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్ష చేసి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.. విమానాశ్రయ విస్తరణకు 75 ఎకరాల భూ సేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. సమావేశంలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, డీజీఎంలు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇన్‌ఛార్జి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల నిర్వహణకు ఆరు దరఖాస్తులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రతి 10 లక్షల జనాభా ఉన్న ప్రాంతానికి మూడు డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయి. ఈ మేరకు జిల్లాలో 28 లక్షల మంది జనాభా ఉంది. మూడు డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల నిర్వహణకు ఆరు దరఖాస్తులు వచ్చాయి.

క్రమశిక్షణతో విద్యనభ్యసించండి

పులివెందుల, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ నాగరాజు అన్నారు. శుక్రవారం పులివెందుల ఏపీకార్ల్‌లో ఉన్న ఉద్యాన కళాశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు?

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రిమ్స్ ఠాణా పరిధిలో గంజాయి విక్రయిస్తున్న తొమ్మిది మంది విక్రేతలు పోలీసుల అదుపులో ఉన్నారు. వారి నుంచి సుమారు 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

రైలు కిందపడి యువకుడి మృతి

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం రైల్వే నిలయం శివారు ప్రాంతంలో ఓ యువకుడు రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు శుక్రవారం తెలిపారు. వారి వివరాల మేరకు.. సుమారు 27 ఏళ్ల యువకుడు రైల్వే ట్రాక్ వద్ద మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

కాపురానికి తీసుకెళ్లలేదని

భర్త ఇంటి ఎదుట భార్య నిరసన

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అత్తింట్లో ఉండాల్సిన నవ వధువు వివాహమైన గంటల వ్యవధిలోనే పుట్టింటికి చేరింది. భర్త తనను తీసుకెళ్తాడని ఆరు నెలుగా ఆమె ఎదురుచూస్తున్నా ప్రయోజనం లేదు. దీంతో న్యాయం చేయాలని కోరుతూ ప్రొద్దుటూరులోని భర్త ఇంటి ముందు ఆమె కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని నిరసనకు దిగారు. ప్రొద్దుటూరు పట్టణం గోపీరైస్ మిల్లు వీధికి చెందిన మధుసూదన్, బద్వేలుకు చెందిన వెంకటదామినికి జూన్ 8న పెద్దలు వివాహం జరిపించారు. పెళ్లి అనంతరం వధువు కుటుంబ సభ్యులు బద్వేలుకు వెళ్లిపోయారు. అనంతరం గంటకే వరుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అతన్ని ఆసుపత్రికి తరలించారు. దీంతో సమాచారం అందుకున్న వధువు తల్లిదండ్రులు హుటాహుటిన ప్రొద్దుటూరుకు చేరుకుని ఆరా తీయగా.. అంతా డ్రామా అని తెలుసుకున్నారు. దీంతో అత్తింట్లో ఒంటరిగా ఉన్న ఆమెను తల్లిదండ్రులు బద్వేలుకు తీసుకెళ్లారు. తర్వాత విచారించుకోగా వరుడు మరో యువతిని ప్రేమిస్తున్నట్లు నిర్ధారించుకున్నారు. ఆ విషయం అతని తల్లిదండ్రులకు తెలిసి కూడా వివాహం జరిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో శుక్రవారం మాట్లాడదామని ఇంటికి పిలవడంతో వధువును తీసుకుని ఆమె తల్లిదండ్రులు వరుడి ఇంటికి వెళ్లారు. దీంతో వరుడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోవడంతో వధువు భర్త ఇంటికి ముందు నిరసనకు దిగారు. తన కుమార్తెకు న్యాయం చేసి కాపురానికి తీసుకెళ్లాలని ఆమె తండ్రి కోరారు.

భర్త ఇంటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న వెంకటదామిని, ఆమె బంధువులు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు

మైదుకూరు, కొండాపురం, న్యూస్‌టుడే : మైదుకూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పి.రామలక్ష్మి పట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సబ్ రిజిస్ట్రార్ డీఎం.బాషాకు సూచనలు చేశారు. అద్దె భవనంలో నడుస్తున్న కార్యాలయాన్ని ప్రొద్దుటూరు రోడ్డులోని పాత మున్సిపల్ కార్యాలయ భవనంలోకి మార్పునకు గతంలో నిర్ణయం తీసుకోవడంతో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ముద్దనూరులో తనిఖీ చేశారు. పలు వివరాలను సబ్ రిజిస్ట్రార్ వెంకటరత్నమ్మను అడిగి తెలుసుకున్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ రామలక్ష్మి, పక్కన సబ్ రిజిస్ట్రార్ డీఎం. బాషా

ఫొటో కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు ఫొటో కంట్రిబ్యూటర్లుగా ఫొటోలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత : ఇంటర్మీడియెట్ / ఏదైనా డిగ్రీ.

వయస్సు : 30 సంవత్సరాల లోపు.

అభిరుచి : ఫొటోల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కలివిడితనం కలిగి ఉండాలి.

ఫొటో కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు :

◆ కడప ◆ ప్రొద్దుటూరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన, సొంతంగా డిజిటల్ కెమెరా (డీఎస్ఎల్ఆర్), ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి. ఆసక్తి గలవారు **15-11-2025 & 16-11-2025** తేదీలలో (శని & ఆదివారం) **ఉదయం 9.30 గం॥ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9154991003** ఫోన్ నంబరులో సంప్రదించగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం
ఆలంఖాన్‌పల్లె, కడప, Cell: 8008551774.

గిరిజన రైతుల సంక్షేమమే ధ్యేయం

పులివెందుల, న్యూస్‌టుడే: గిరిజన రైతుల సంక్షేమం, వారి అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ సాంకేతిక అధికారి లక్ష్మణ్‌కుమార్, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కృష్ణప్రియ పేర్కొన్నారు. పులివెందులలో వివిధ మండలాలకు చెందిన గిరిజన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన జాతి ముద్దుబిడ్డ బిర్సా ముండా పేరుతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గిరిజన ప్రాంత రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో గిరిజన రైతులకు రాయితీపై ఎరువులు, పరికరాలు, పురుగుల మందులు, విత్తనాలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు చెన్నారెడ్డి, శివశంకర్‌రెడ్డి, రమేష్, ఓబులేసు, చంద్రశేఖర్‌రెడ్డి, సాంకేతిక అధికారి సునీల్‌కుమార్‌రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

గిరిజన రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు

వైవీయూలో భవన నిర్మాణ పనులకు భూమి పూజ

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులకు వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు, వారి బంధువులు విశ్వవిద్యాలయానికి వచ్చినప్పుడు వారు ఉండేందుకు అన్ని వసతులతో కూడిన వెయిటింగ్ హాల్ నిర్మిస్తున్నామని, ఇందుకు పీఎం ఉష నిధులు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పీఎం ఉష కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రొద్దుటూరు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వరరెడ్డి, పీఆర్ సెల్ డైరెక్టర్ సరిత, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ అంతర్ జిల్లాల ఛాంపియన్‌గా చిత్తూరు

- రెండో స్థానంలో నిలిచిన కడప

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అంతర్ జిల్లాల టోర్నీ ఛాంపియన్‌గా చిత్తూరు జట్టు నిలిచింది. కడప జట్టు రెండో స్థానానికి పరిమితమైంది. చిత్తూరు జట్టు 12 పాయింట్లు, కడప 8, నెల్లూరు 8, అనంతపురం 8, కర్నూలు 4 పాయింట్లు సాధించాయి. నెల్లూరు, అనంతపురం జట్ల కన్నా కడపకు మెరుగైన నెట్‌రన్‌రేట్ ఉండడంతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ నెల 1న ప్రారంభమైన ఏసీఏ సౌత్ జోన్ అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి.

★ కెవోఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో 3 వికెట్ల నష్టానికి 11 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను ఆరంభించిన చిత్తూరు జట్టు మ్యాచ్ ముగిసే సమయానికి 90 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 347 పరుగులు చేసింది. జట్టులో మణిదీప్ అజేయంగా 127 పరుగులు, రక్షణ్ సాయి అజేయంగా 92 పరుగులు చేశారు. మరో బ్యాటర్ ప్రణవ్ గోవర్ధన్ 59 పరుగులు సాధించారు. కడప బౌలర్లలో రిత్విక్ 4, మునిజ్ఞానేశ్వర్ 2 వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

★ వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో 2 వికెట్ల నష్టానికి 51 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్‌ను రెండోరోజు ప్రారంభించిన కర్నూలు జట్టు 84.4 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. జట్టులో చరణ్ తేజ 108, రిషి 71 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లలో శ్రీరాజ్ 3, సూర్య 2 వికెట్లు తీసుకున్నారు. నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి మ్యాచ్ ముగిసే సమయానికి 25 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. కర్నూలు బౌలర్లలో శరణయ్యరెడ్డి 4, నరసింహ 2 వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్ కూడా డ్రాగా ముగిసింది.



మణిదీప్ (127 పరుగులు, నాటౌట్)



చరణ్‌తేజ (108 పరుగులు)



రక్షణ్ సాయి (92 పరుగులు, నాటౌట్)



రిత్విక్ (4 వికెట్లు)

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our *PRODDATUR* BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT CC	50	60,000	30,00,000
LT C	50	30,000	15,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. G.VIJAYA BHASKAR,** for further details. **Mobile No. 80082-88878, Landline: 08564-256733, 243978.**

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Rampati Hare Kondaiah S/o Kondaiah (Old Name) Employed as School Assistant, Eguvapeta, Sidhout, Sidhout Mandal, YSR Kadapa District-516237 (AP), Residence of H.No.2/224, Chalamareddy Kottalu Village, Ponnavolu (Grama Panchayat), P.Kothapalli Post, Sidhout Mandal, YSR Kadapa District-516237. I have changed my name as Rampati Hari Kondaiah S/o Kondaiah. Hereafater my Name is Known as Rampati Hari Kondaiah S/o Kondaiah (New Name)

REAL ESTATE

LEASE/ RENT

2.75 ACRES Comm Land Suitable for School or College or Warehouse, off NH205, 15 Mits from Tirupati. ✆ 94452 53860.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99690 76007, 90320 76007.

TO LET

COMMERCIAL

కడప పాలెంపాపయ్యవీధిలో మద్రాసు రోడ్డు నుండి 4వ బిల్డింగ్ కార్ పార్కింగ్, 24 గం||లు నీటి సౌకర్యం కల్గిన G+1+2 ఫ్లోర్స్ (ఒక్కో ఫ్లోర్ 2100 Sqft) గల బిల్డింగ్, హాస్పిటల్స్, బ్యాంక్స్, ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్& కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును. ✆ 9133232320

కడప మారుతీనగర్ (నాగార్జున స్కూల్ ప్రక్కన) విద్యాసాగర్ హాస్పిటల్ దగ్గర 4000 Sft బిల్డింగ్‌ను బాడుగకు గాని లేక అమ్మబడును. Cell :7702936190.

JOBS

కడప మరియు చిత్తూరు జిల్లాల్లో పనిచేయుటకు Sales Person (Male) కావలెను. జీతం: 25-30K+TA, DA. సంప్ర: 83286 75684.

ప్రొద్దుటూరులోని శ్రీ సంగమేశ్వర హైస్కూల్ వారి చక్కటి వసతి కలిగిన హాస్టల్‌కు వార్డెన్స్ కావలెను. Cell : 94407 29641, 90595 85727.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులు/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను ఫ్రీవసతి, భోజనం జీ: 18k. ✆ 85209 80099, 85208 74499.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి అక్రమ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

ఈ ప్రయాణం.. ప్రమాదకరం కాదా!

రహదారులపై వెళ్లే సమయంలో కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వాహనాలపై అజాగ్రత్తగా పరిమితికి మించి సామగ్రిని తరలిస్తున్నారు. నిర్లక్ష్య ప్రమాదాలు ప్రాణాలు తీస్తున్నా ప్రజల్లో మార్పు కనిపించడం లేదు. జమ్మలమడుగు - ముద్దనూరు ప్రధాన రహదారిలోని ద్విచక్రవాహనంపై వ్యక్తి రెండు పెద్ద నీటి డ్రమ్ములను తగిలించుకుని దూసుకుపోతుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

లక్ష్యం నిర్దేశించుకుంటేనే ఫలితం

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని యోవేవి కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏజీ.దాము, కడప శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రాయల్‌కౌంటీలో శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ, డైరెక్టర్ పృథ్వీనారాయణ, ప్రిన్సిపల్ శారద భవాని, హెచ్‌వోడీలు రామ్మోహన్, మునయ్య, నరసింహ, సలీం, దావీద్, గౌరీశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య ప్రైవేటీకరణ తగదు

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

కలసపాడు, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శుక్రవారం ఎస్టీయూ అనుబంధ జాతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్ఈటీవో జాతీయ ప్రధాన కార్యదర్శి సుధాకర్ సావంత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. పలు రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మన రాష్ట్రం నుంచి ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. లక్షలాది మంది భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిన టెట్, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలన్నారు.

బరిలోకి దిగితే పతకాల పంటే

-న్యూస్‌టుడే, బద్వేలు, దువ్వూరు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అటు చదువుల్లో రాణించడమే కాకుండా ఇటు క్రీడల్లోనూ తమదైన ప్రతిభచాటుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతి గదుల్లో విద్యాభ్యాసానికి సమయం నిమగ్నం చేసినా ఆపై క్రీడా మైదానాల్లో నిత్యం సాధన చేస్తున్నారు. ఫలితంగా వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో తమ సత్తాను చాటుతున్నారు. బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి సహాయ సహకారాలతో చిన్నారులు పలు ఆటల్లో విజేతలుగా నిలుస్తున్నారు. వీరు ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కొండయ్య, సుబ్బారావు, నాగరాజరెడ్డి, వెంకటరమణ, బాలయ్య కృషి చేస్తున్నారు. బాలల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకశక్తిని వీరు వెలికితీస్తున్నారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నారు.

సత్తా చాటిన విద్యార్థి దాదాపీర్

ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని జాస్మిన్ లాంగ్‌జంప్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచి రజిత పతకాన్ని కూడా సొంతం చేసుకుంది. దీంతో

• జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలు

కడపలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

జాతీయస్థాయి పోటీల్లో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 8వ తరగతి విద్యార్థి దాదాపీర్ డిస్కస్‌త్రోలో రాష్ట్ర స్థాయి పోటీలో నాలుగో స్థానంలో నిలిచాడు. తరుణ్ తేజ్ అండర్-14 వాలీబాల్, జి.హేమంత్‌కుమార్‌రెడ్డి అండర్-17 బాక్సింగ్, రుద్రాయిని రగ్బీ, చిన్న ఓబులేసు అండర్-17 సైక్లింగ్, తేజా అండర్-17, చరణ్ అండర్-14 స్విమ్మింగ్ పోటీల్లో సత్తా చాటారు.

జమ్మలమడుగు ప్రాంతీయ ఆసుపత్రి తనిఖీ

రోగులతో మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, పక్కనే సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్‌పాషా

జమ్మలమడుగు: స్థానిక ప్రాంతీయ వైద్యశాలను తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆసుపత్రిని సందర్శించి రోగులను పరామర్శించారు. మందుల కొరతతోపాటు ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్‌పాషాకు చెప్పారు.

వినతుల స్వీకరణ : స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వినతులను స్వీకరించారు. కొన్ని సమస్యలను ఆయా మండలాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖాజీపేటలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మొయినుద్దీన్, పక్కన అధికారులు

జమ్మలమడుగులోని నెహ్రూనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చాచాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన్నారులు

జమ్మలమడుగులో పద్మావతి హైస్కూల్‌లో విద్యార్థినుల నృత్యాలు

హక్కులు, బాధ్యతలతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు

ఖాజీపేట, చాపాడు, మైదుకూరు, జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, కలసపాడు, పోరుమామిళ్ల, పెద్దముడియం, దువ్వూరు, న్యూస్‌టుడే : హక్కులు తెలుసుకుని బాధ్యతతో మెలిగితే విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు సాధ్యమవుతుందని ఖాజీపేట జూనియర్ సివిల్‌జడ్జి ఖాజా మొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు తదితర ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఖాజీపేటలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మొయినుద్దీన్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్జి విద్యార్థులతో మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి పిల్లవాడికి విద్య, ఆరోగ్యం, రక్షణవంటి హక్కులు ఉన్నాయని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జ్వాలా నరసింహ, పాఠశాల ప్రిన్సిపల్ విజయనరసింహ, సీఐ వంశీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చాపాడులోని గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఐ శివశంకర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో భారత పౌరుడి పాత్ర విద్యార్థి దశ నుంచే నేర్పించాలన్నారు. ఎస్ఐ చిన్నపెద్దయ్య మాట్లాడుతూ క్రీడాపరంగా శ్రీచరణిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎం వెంకటలక్ష్మి, ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయుడు చిత్రాల శ్రీనివాసులు, సంఘ నేతలు శీను, శ్యాంసుందర్‌రెడ్డి ఉపాధ్యాయులు ఖైరూన్, భాస్కర్‌రావు, రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, రమణబాబు, మధుసూదన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. మైదుకూరు మండలం తువ్వపల్లె కూడలిలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు బీకే.సురేష్, సమితి ప్రతినిధులు వాగ్దానం శివశంకర్, సుశీలమ్మ ఛారిటబుల్ సంస్థ నిర్వాహకుడు ఇమ్మిడిశెట్టి సతీష్‌బాబు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శీను తదితరులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల మండలం పెద్దయరసాల అంగన్‌వాడీ కేంద్రంలో టేకూరుపేట అటవీ బీట్ అధికారి కరుణాకర్, పెద్దముడియంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగ అధికారి మహేష్ మాట్లాడారు.

చాపాడులో విజేతలైన బాలలతో గ్రామీణ సీఐ శివశంకర్, ఎస్ఐ చిన్నపెద్దయ్య

కలసపాడులోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పించిన కరస్పాండెంట్ చిత్రా రాజశేఖర్‌రెడ్డి, హెచ్ఎం ప్రభావతి, విద్యార్థులు

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో మైదుకూరులోని కళాశాల అధ్యాపకులు

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఖాజీపేటలోని కరస్పాండెంట్ పి.లక్ష్మీదేవి, పక్కన ఉపాధ్యాయిని సుగుణ

మైదుకూరు, ఖాజీపేట, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం మైదుకూరులోని ఆర్ఈఎస్ జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీ నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఎస్.అమీర్అలీ, బి.వెంకటరమణ, కె.శివజగదీశ్ వరుస విజేతలుగా నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ పి.రాజారెడ్డి, అధ్యాపకులు బి.బాబు, కె.యోహాన్, ఎం.గంగాధర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

• ఖాజీపేట మండలంలోని విజేత ఇంగ్లిష్ మీడియం విద్యాలయంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చూపారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై మాట్లాడారు. ఈ పోటీల్లో వరుసగా పి.వైష్ణవి (9వ తరగతి), ఎం.మహేశ్వరి (9వ తరగతి), ఎం.ఎల్ సహిత (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.లక్ష్మీదేవి, ఉపాధ్యాయిని సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాల్లో కార్తీక మాసం నాల్గో శుక్రవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పోరుమామిళ్ల రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో పురోహితులు అమ్మవారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ

● ముసల్‌రెడ్డిపల్లెలో...

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ముసల్‌రెడ్డిపల్లెలో శుక్రవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురువు శిష్యులు స్వామి ఆనంద్, వేదపండితులు చంద్రశేఖర్ మున్నా శర్మ మహారుద్ర పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తే సర్వ సౌకర్యాలు సమకూరుతాయన్నారు.

● అయ్యప్పస్వామి ఆలయంలో ధర్మశాస్త్ర హోమాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు శివారులోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుంచి డిసెంబరు 26వ తేదీ వరకు మండల దీక్షా పూజా కార్యక్రమాలు భాగంగా రోజువారీగా ధర్మశాస్త్ర హోమాలు, దీక్షాపరులకు అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు కొప్పరపు రమేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 30న లక్షార్చన మహోత్సవం, డిసెంబరు 12న అయ్యప్పస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రాలను విడుదల చేశారు.

మండల దీక్షా పూజలపై గోడపత్రాలను విడుదల చేస్తున్న సేవా సంఘం ప్రతినిధులు

మోదీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం

ప్రొద్దుటూరులో సంబరాలు చేసుకుంటున్న భాజపా పట్టణాధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు

నాలుగురోడ్ల కూడలిలో నినాదాలు చేస్తున్న భాజపా నాయకులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రొద్దుటూరు భాజపా పట్టణ అధ్యక్షుడు పాళెం కిరణ్‌కుమార్ తెలిపారు. బిహార్ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంపై స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన మోదీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. నాయకులు కంబగిరి, విజయలక్ష్మి, వెంకటేష్, నారాయణ, మహేష్, గురు రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు, న్యూస్‌టుడే : బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధిక స్థానాలు కైవసం చేసుకోవడంతో శుక్రవారం మైదుకూరులో భాజపా నాయకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీ నియోజకవర్గ బాధ్యుడు మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని రాయలు కూడలి చేరుకుని బాణసంచా పేల్చారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. మిఠాయిలు పంచుకున్నారు. నాయకులు బీపీ వెంకట ప్రతాపరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, దేవేంద్ర, రామకృష్ణ, రాజగోపాల్ రెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల గణన కోరుతూ ధర్నా 18న

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: దేశంలో జనగణనతో పాటు కులగణన జరగాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం బద్వేలు పట్టణంలోని జేవీ భవన్‌లో సీపీఐ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ సామాజిక న్యాయంపై జరిగే ధర్నా ను జయప్రదం చేయాలన్నారు. నాయకులు రమణ, ఇమ్మానుయేల్, బాలు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్ రద్దు కోరుతూ నిరసన

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఆర్టీసీ డ్రైవర్ సుబ్బిరెడ్డి అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ స్థానిక ఆర్టీసీ డిపో గేటు ఎదుట శుక్రవారం ఎన్ఎంయూ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో ఎర్ర పట్టీలను ధరించి కార్మికులు నిరసనను చాటారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ డ్రైవర్ సుబ్బిరెడ్డిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. స్త్రీశక్తి పథకం కారణంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను పెంచాలని కోరారు.

ముద్దనూరుకు 50 గోకులం షెడ్ల మంజూరు

పశువైద్యశాలలో రికార్డులను పరిశీలిస్తున్న జేడి శ్రీనివాసులు

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండల పరిధి కొత్తపల్లె, వేల్పుచేర్ల, ముద్దనూరులోని పశువైద్యశాలలను శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చిన అధికారులకు ఫేస్ యాప్ ద్వారా హాజరు పట్టిని నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పశువులకు గాలికుంటు, వ్యాధి నిరోధక టీకాల పంపిణీ తీరుపై ఆరా తీశారు. ముద్దనూరు మండలానికి 50 గోకులం షెడ్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వాస శ్రీనివాస పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణానికి శంకుస్థాపన

కాశినాయన, న్యూస్‌టుడే: మిద్దెల గ్రామ పంచాయతీలో రూ.38 లక్షలతో నిర్మించే సచివాలయ భవనానికి శుక్రవారం బద్వేల్ ఏఎంసీ ఉపాధ్యక్షుడు బి.రవీంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో మైథిలి, ఏఈ పుల్లయ్య, తెదేపా నాయకులు బాలయపల్లె కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, పీరా, రామనారాయణరెడ్డి, బాలగురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో బ్యాటరీ దొంగలున్నారు జాగ్రత్త...!

ఆటోలోని బ్యాటరీని దొంగలిస్తూ..

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణంలో నిలిపి ఉంచిన ఆటోలనే లక్ష్యంగా చేసుకుని ఓ దొంగ అందులోని బ్యాటరీలను చోరీ చేస్తున్నాడు. పదుల సంఖ్యలో ఆ తరహా ఘటనలు జరగ్గా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా నాలుగు రోజుల కిందట అర్ధరాత్రి స్థానిక దస్తగిరిపేటలో నిలిపి ఉంచిన నీటి ట్యాంక్ ఆటోలోని బ్యాటరీ కూడా దొంగలించి మరో ఆటోలో దర్జాగా వెళ్లిపోయాడు. ఆ దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదు కాగా వైరల్ అవుతున్నాయి. ఆటో యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడి కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

భాజపా మండల అధ్యక్షుడిగా నారాయణరెడ్డి

కాశినాయన, న్యూస్‌టుడే: కాశినాయన మండల భాజపా అధ్యక్షుడిగా బిజివేముల నారాయణరెడ్డిని జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి శుక్రవారం ఎంపిక చేశారు. గంగనపల్లె గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీను, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, మనోహర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టిలో కలిసిపోతున్న పురాతన సంపద

రూపు కోల్పోతున్న శిలాశాసనాలు, విగ్రహాలు

విజయనగర ప్రభువు పోరుమామిళ్ల చెరువు కట్టపై వేయించిన శిలా శాసనం

భద్రత కొరవడిన అరుదైన దేవతామూర్తుల రాతి విగ్రహం

-న్యూస్‌టుడే, బద్వేలు, పోరుమామిళ్ల

రాజుల కాలంలో నిర్మితమైన చెరువులు ఆలయాలకు సంబంధించిన అరుదైన శిలాశాసనాలు దేవతామూర్తుల విగ్రహాలు నిరాదరణకు గురవుతున్నాయి. ఆలనా పాలనా లేకపోవడంతో మట్టిలో కలిసిపోయి భావితరాలకు విలువైన చరిత్ర అందకుండా పోయే ప్రమాదం నెలకొంది. ఇందుకు పోరుమామిళ్ల పురాతన చెరువు కట్ట నిలువెత్తు సాక్ష్యం. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఉదయగిరి దుర్గానికి క్రీ.శ 1369లో విజయనగర ప్రభువు మొదటి బుక్కరాయలు కుమారుడు భాస్కరుడు భవదూరుడు ప్రభువుగా ఉన్న సమయంలో రెండు కొండలకు ఆనించి పెద్ద చెరువు కట్టను నిర్మించి కాలభైరవ స్వామి, అక్కదేవతల ఆలయాలను నిర్మించి శిలా శాసనం వేయించారు. వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించారు. ఇప్పటికే కొందరు అల్లరిమూకలు ఇక్కడి శిలాశాసనంపై అక్షరాలను కొట్టి చేరిపేశారు. కొద్ది రోజులు ఇలాగే ఉంటే శిలాశాసనంతోపాటు దేవతామూర్తుల విగ్రహాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వీటిని భద్రపరచి గత చరిత్రకు సాక్ష్యాధారంగా ఉన్న వీటిని కాపాడి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది.

పుస్తక పఠనంతో విజ్ఞానం

కొండాపురం, చాపాడు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు విద్య, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కొండాపురం ఎంఈవోలు ఓబులేసు, రామయ్య అన్నారు. శనివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొండాపురం, చాపాడు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, బ్రహ్మంగారిమఠం తదితర మండలాల్లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవోలు సయ్యద్‌ఉన్నీసా, ఎంఈవోలు సావిత్రమ్మ, శోభారాణి, ఆయా గ్రంథాలయాధికారులు వరలక్ష్మి, శివశంకర్‌రెడ్డి, నాదెండ్ల బాబ్జీ, తిరుపతమ్మ, విశ్రాంత హెచ్ఎం గోపీనాథ్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు మునిశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావాల్సిన ప్రతి సమాచారం గ్రంథాలయాల్లో దొరుకుతుందని, తద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చన్నారు. పుస్తకాలు చదవడం అలవాటుగా మారాలని సూచించారు. బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లె సమీపంలోని అంబేడ్కర్ మహాగురుకులంలో అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రిన్సిపల్ ఉమామహేశ్వరుడు, ప్రేమ్‌కుమార్, గురురత్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న ఎంఈవో సావిత్రమ్మ

కొండాపురంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈవోలు ఓబులేసు, రామయ్య, విద్యార్థులు

LEGAL NOTICE

TOSHIBA TRANSMISSION AND DISTRIBUTION SYSTEMS (INDIA) Pvt Ltd, RUDRARAM

Ref: TTDI/HR/U-4/DISY/2025/500256/05

ఉద్యోగం నుండి తొలగింపు మరియు ఫైనల్ సెటిల్‌మెంట్ పత్రాలు స్వీకరించుటకు సూచన

To,

శ్రీ కె.వి. సుబ్బయ్య (ఉద్యోగి సంఖ్య: 500256, యూనిట్-4) గారికి.

మీపై నిర్వహించిన విచారణ అనంతరం, మీరు కంపెనీ సేవల నుండి తొలగించబడ్డారు. తొలగింపు ఉత్తర్వు, ఫుల్ & ఫైనల్ సెటిల్మెంట్ స్టేట్మెంట్ మరియు కోటక్ మహీంద్రా బ్యాంక్ ద్వారా జారీ చేసిన రూ. 9,631 (డీడీ నంబర్: 993185) మరియు గ్రాట్యుటీ రూ. 1,81,962 (డీడీ నంబర్: 993694) డిమాండ్ డ్రాఫ్టులను మీరు నమోదు చేసిన చిరునామాలకు పంపించబడినప్పటికీ, "ఇలాంటి వ్యక్తి లేరు" అనే కారణంతో తిరిగి వచ్చాయి. కాబట్టి, మీరు తక్షణమే రుద్రారం లోని మా ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఉన్న హెచ్ఆర్ విభాగాన్ని సంప్రదించి సంబంధిత పత్రాలను స్వీకరించవలసిందిగా సూచించబడుతున్నది.

SHUICHIRO MARUMOTO, DIRECTOR-HR

Date:15-11-2025

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

గంగమ్మ ఆలయ ఛైర్మన్ ప్రమాణస్వీకారం

కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండలంలోని గంగమ్మ ఆలయ ఛైర్మన్‌గా శుక్రవారం నీలకంఠ గ్రామానికి చెందిన మాధవరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో ఛైర్మన్‌తో పాటు సభ్యులు రామకృష్ణ, మహేశ్వరి, ఈశ్వరమ్మ, సరస్వతి, కాంతమ్మ, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, చెంద్రాయుడు, సుబ్రహ్మణ్యం గంగయ్యలు ప్రమాణస్వీకారం చేశారు.

బధిర విద్యార్థులకు అభినందనలు

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరంలోని ప్రభుత్వ బధిరుల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ సందర్శించారు. దేశభక్తి గీతాల పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం పొందిన నాజియా తబస్సుమ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. నగదు బహుమతి అందజేశారు. కళాఉత్సవంలో ప్రతిభ చాటిన నాజియా, మహమ్మద్ సల్మాన్‌లను అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో షంషుద్దీన్

స్పందనకు వందనం

● పులివెందుల గోపవరం వీధిలోని మ్యాన్‌హోల్ పైకప్పు దెబ్బతినడంపై 'మేమున్నాం.. మీకుతోడుగా' లో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన పురపాలక కమిషనర్ రాముడు మ్యాన్‌హోల్ పైకప్పు ఏర్పాటు చేయించారు.

● పులివెందుల ఇస్లాంపురంలో వీధి దీపం వెలగకపోవడంపై మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన పురపాలక కమిషనర్ రాముడు వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, పులివెందుల**

● కమలాపురం నగర పంచాయతీ కె.అప్పాయపల్లె రోడ్డు పక్కన ఉన్న తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులకు గురై నీరు వృథా అవుతుండటంపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో భాగంగా ప్రచురించారు. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ నీరువృథా కాకుండా చర్యలు తీసుకున్నారు.

● కమలాపురం పడమర వీధి నుంచి చెరువు కట్టకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన చెత్త నిల్వ ఉండటంపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ కార్మికులతో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

● వేంపల్లె మటన్ మార్కెట్ సమీపంలోని కాలువల్లో ఉన్న పూడికను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ఇక్కడున్న సమస్య మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ప్రచురితమైంది. స్పందించినగ్రామపంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, వేంపల్లె**

● కడప నగరంలో దెబ్బతిన్న రోడ్లపై తారు వేసి బాగు చేశారు. ఇక్కడి సమస్యపై కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. కోటిరెడ్డి కూడలి, జడ్పీ వంతెన వద్ద దెబ్బతిన్న రోడ్డుపై తారు వేసి బాగు చేశారు. **- న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు**

నిబంధనలకు పాతర.. ప్రమాదాలకు చేరువ

అధికలోడు, మితిమీరిన వేగంతో వాహనాల రాకపోకలు

● 2025 మే 24న గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులో యూరియా బస్తాలు తరలించే లారీ అదుపు తప్పి కారుపై పడడంతో నలుగురు దుర్మరణం చెందారు. అధిక లోడు బస్తాలు వేసుకోవడంతో లారీ అదుపు తప్పింది.

● 2025 ఏప్రిల్ 14న ఒంటిమిట్ట వద్ద ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు ఢీకొనడంతో మరో వాహనంలో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సు వేగంతోనే ఈ ప్రమాదం జరిగింది.

● తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల అధిక లోడు కంకర వేసుకుని వెళ్తున్న టిప్పర్ బస్సుపై పడడంతో పదుల సంఖ్యలో మృతి చెందారు.

తనిఖీలు శూన్యం ; జాతీయ రహదారులపై అక్కడక్కడ వేగానికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశారు. దాని ప్రకారం వాహనాలు వెళ్లాల్సి ఉన్నా ఏ ఒక్క వాహనదారుడు వేగ నియంత్రణను పాటించడం లేదు. జాతీయ రహదారులపై 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వెళ్లరాదు. కానీ కొంతమంది వాహనదారులు 120 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నారు. వేగాన్ని కట్టడి చేసేందుకు రవాణా శాఖ అధికారులు జాతీయ రహదారులపై స్పీడ్ లేజర్ గన్‌తో తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా చేయడం లేదు. దీంతో వాహనదారులు యథేచ్ఛగా అతివేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నాయి. సిమెంటు లారీలు, ఇనుప చువ్వల లారీలు, వివిధ రకాల సామగ్రిని అధిక లోడు వేసుకుని రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. **- కడప నేరవార్తలు, న్యూస్‌టుడే**

గువ్వలచెరువు ఘాట్‌రోడ్డుపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న లారీ

ప్రత్యేక బృందాలతో దాడులు : జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా అధిక లోడుతో వెళ్లే వాహనాలపై 25 నుంచి 30 వరకు కేసులు నమోదు చేస్తున్నాం. అధిక లోడుతో వెళ్తున్న వాహనాలకు జరిమానా విధిస్తున్నాం. ప్రత్యేక బృందాలతో దాడులు చేస్తున్నాం. **- వీర్రాజు, ఇన్‌ఛార్జి డీటీసీ, కడప**

పుస్తక పఠనంతో మనో వికాసం

వేముల: గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి

కొత్తమాధవరం(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: నేటితరం విద్యార్థులు పుస్తక పఠనం చేస్తే మనో వికాసం పొందవచ్చని కొత్తమాధవరం గ్రంథాలయం అధికారి జయప్రకాష్ తెలిపారు. శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు.

వేముల : గ్రంథాలయాలు విజ్ఞానానికి ప్రతీకలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి గంగాధర్‌యాదవ్, మాజీ సర్పంచి నాగేశ్వరమ్మ, నాయకులు శేషారెడ్డి, ఓబులరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్

కడప విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళానికి గురిచేస్తూ లక్షలాది మంది భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిన టెట్, సీపీఎస్‌లను రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయూ అనుబంధ జాతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్‌ఈటీవో ఆధ్వర్యంలో శుక్రవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా నుంచి హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ పాస్ కావాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూడటం తగదన్నారు.

శివ పార్వతుల కల్యాణ మహోత్సవం

కమలాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతాల సోమేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతులు, పెద్దచెప్పలి అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తిక శుక్రవారం సందర్భంగా పూజలు చేశారు. ఆలయాల కమిటీల ఆహ్వానం మేరకు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి దంపతులు ఉత్సవాలకు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఛైర్మన్‌గా **మహ్మద్ ఉస్మాన్,** వైస్ ఛైర్మన్‌గా వెంకట సుబ్బారెడ్డి, సభ్యులను నియమించారు.

ఒకటో పట్టణ సీఐ బాధ్యతల స్వీకరణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ఒకటో పట్టణ సీఐగా **చిన్నపెద్దయ్య** శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న రామకృష్ణను వీఆర్‌కు బదిలీ చేయగా, తిరుపతి సీసీఎస్‌లో పని చేస్తున్న చిన్నపెద్దయ్యను కడపకు బదిలీ చేశారు.

నవగ్రహ విగ్రహాల ధ్వంసం

చెన్నూరు : కొండపేట ఉమామహేశ్వర స్వామి ఆలయంలోని పురాతన నవగ్రహ విగ్రహాలను గురువారం గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐ కృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని విచారించారు.

దుకాణ సముదాయం ప్రారంభం

వెల్లటూరు(పెండ్లిమర్రి), న్యూస్‌టుడే : వెల్లటూరు చెన్నకేశవ స్వామి దేవస్థానం సన్నిధిలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయాన్ని శుక్రవారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ప్రారంభించారు. చెన్నకేశవ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

కమలాపురం ఎంపీడీవోగా కెజియా

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం ఎంపీడీవోగా కెజియా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న గౌస్‌బాషా వీరబల్లికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న కెజియాకు పూర్తి బాధ్యతలు అప్పగించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : నాగిరెడ్డిపల్లె విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని బోడెద్దులపల్లె నాగిరెడ్డిపల్లె, జె.కొత్తపల్లె, జమాల్‌పల్లె బుగ్గలపల్లె, గూడవాండ్లపల్లె, ఆర్టీపల్లె తదితర గ్రామాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ రామకృష్ణ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలికల విద్యకు ప్రోత్సాహం

వేముల : బాలికల విద్య ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వేంపల్లె సీడీపీవో సునీత తెలిపారు. ఆడపిల్లను రక్షించు-చదివించు కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని వి. కొత్తపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు.

విద్యుత్ భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి

పెండ్లిమర్రి: విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఏపీఎస్పీడీసీఎల్ కడప సర్కిల్ ఎస్ఈ రమణ అన్నారు. శుక్రవారం సాయంత్రం గంగనపల్లె గ్రామ సచివాలయంలో స్థానికులతో సమావేశమయ్యారు. విద్యుత్ భద్రతా చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈఈ హరి సేవ్యానాయక్, అసిస్టెంట్ ఇంజినీర్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా.. బంగాళదుంప-45, క్యాబేజి-30, క్యారెట్-78, బీన్స్-50, బీట్‌రూట్-55, కీర-30, దోస-40, దొండకాయలు-58, ముల్లంగి-50, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-18, 20, మిరపకాయలు 40, వంకాయలు-50, బెండకాయలు-35, బీర-50, కాకర- 55, మటిక్కాయ-50, చిక్కుడు-60, అలసందకాయలు-55, అనపకాయలు-60, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60

మధుమేహంపై అప్రమత్తంగా ఉండండి

కడప విద్య, న్యూస్‌టుడే: మధుమేహం సమస్య ప్రస్తుతం ప్రతి ఇంటి తలుపు తట్టే స్థాయికి చేరుకుందని డాక్టర్ విజయ నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ పురుషుల (ఆర్ట్స్) కళాశాల ఆవరణలో శుక్రవారం వరల్డ్ మధుమేహం దినోత్సవాన్ని నిర్వహించారు. సర్ సీవీ రామన్ సైన్స్ క్లబ్, కళాశాల జంతుశాస్త్ర విభాగం సంయుక్తంగా పోస్టర్ ప్రదర్శన, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద అధ్యాపకులు, సైన్స్‌క్లబ్ సభ్యులు, విద్యార్థులు

పులివెందుల : ప్రతి ఒక్కరూ మధుమేహం వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పులివెందుల హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత అన్నారు. పులివెందులలోని రవీంద్రనాథ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మధుమేహంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మధుమేహంతో ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరూ పోషకాహారం, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు.

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు

ప్రతిభ చాటిన విద్యార్థులతో విష్ణు విద్యామందిర్ కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి, ఎండీ ఫణిభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే : నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ(ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో సయ్యద్ ఫజియా (మొదటి సంవత్సరం), షేక్ రుబీనా (రెండో సంవత్సరం), ఎస్.శహిష్ట (మొదటి సంవత్సరం) నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కడప విద్య : చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లెలోని విష్ణు విద్యామందిర్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో జోషిత (9వ తరగతి), సుహానా (9వ తరగతి), శ్రావణి (9వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ గువ్వల శ్రీనివాసులురెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ గువ్వల ఫణిభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు అబ్దుల్‌ఖాదర్, ఈశ్వర్‌రెడ్డి, నాగరాజరావు, ప్రకాష్‌లు ప్రశంసాపత్రాలు అందజేశారు.

వివిధ వేషధారణల్లో ఆశ్రయ్ ఆకృతి పాఠశాల చిన్నారులు.. వేంపల్లెలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా బాలల దినోత్సవం

దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర కార్యాలయాల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆటలపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కమలాపురం బాలుర అనాథ ఆశ్రయాన్ని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుసూదనరావు సందర్శించి పిల్లల బాగోగులపై ఆరాతీశారు. **- న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం**

కమలాపురం: పిల్లలతో న్యాయమూర్తి మధుసూదనరావు.. ప్రకాష్‌నగర్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

పరిశోధనల్లో పోటీ పడాలి

మాట్లాడుతున్న వీసీ బెల్లంకొండ రాజశేఖర్

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయ స్కాలర్లు పరిశోధనల్లో పోటీ పడాలని వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు. వైవీయూలో పరిశోధక విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని వీసీ ప్రారంభించారు. ప్రతి స్కాలర్ జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో భాగస్వామ్యం వహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీనివాస కుమార్, ఆచార్య చంద్ర ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్డీయే విజయంపై సంబరాలు

పులివెందులలో ర్యాలీ చేస్తున్న భాజపా నాయకులు

వేంపల్లె : బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయం సాధించడంపై శుక్రవారం వేంపల్లెలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి కార్యకర్తలకు మిఠాయిలు తినిపించారు.

పులివెందుల : బిహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయంపై ఏపీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ వంగల శశిభూషణ్‌రెడ్డి, భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి హర్షం వ్యక్తం చేశారు. పులివెందులలో సంబరాలు నిర్వహించారు.

పక్కాగా ఓటర్ల జాబితా సర్వే

జిల్లా సచివాలయం : ఓటర్లకు సంబంధించి సర్వే పక్కాగా ఉండాలని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ సూచించారు. శుక్రవారం కడప కలెక్టరేట్‌లో ఓటర్ల సర్వేకు సంబంధించి బీఎల్‌వోలకు కార్యశాల జరిగింది. ఎన్నికల నోడల్ అధికారి రంగస్వామి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర,పాల్గొన్నారు.

పులివెందుల : ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులపై సమూలంగా అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో చిన్నయ్య అన్నారు. శుక్రవారం పులివెందులలోని పురపాలక కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సుకు హాజరయ్యారు.

విశ్వవిద్యాలయ సమస్యలపై పోరాటం

వైవీయూ, న్యూస్‌టుడే: వైవీయూలో మితిమీరిన రాజకీయ జోక్యం, ఉపకులపతుల నియామకాల్లో వివాదాల కారణంగా విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధన కుంటుపడిందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున ఆరోపించారు. విశ్వవిద్యాలయం సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని డిమాండు చేస్తూ శుక్రవారం వైవీయూలో విద్యార్థి భరోసా యాత్ర నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు.

CHANGE OF NAME

I,**KOLA MAHENDRA**(Old Name), S/o **KALAMOLLA BALAVENKATAIAH**, residing at Door No.39, Harijana vada, Deveragattu Pallli Village, Nesupalle Post, Chkrayapet Mandal, Kadapa District, AP-516259 hereby declare that I have changed my name as **KALAMOLLA MAHENDRA** (New name) for all future purposes

టెట్ నుంచి మినహాయించాలని వినతి

పులివెందుల, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం సవరణ ద్వారా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కలిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు నర్రెడ్డి సంఘమేశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం పులివెందులలో ఎమ్మెల్సీని కలిసి వినతిపత్రం అందించారు.

ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎస్టీయూ నాయకులు

'అవినీతిలో కూరుకుపోయిన వైకాపా'

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి విమర్శించే అర్హత లేదని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుంకరశ్రీనివాస్ విమర్శించారు. స్థానిక జిల్లా అటవీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అటవీ సంపదను తన సొంత ఆస్తిగా దోచుకున్న చరిత్ర పెద్దిరెడ్డి కుటుంబానిదని విమర్శించారు. అక్రమాలు, అవినీతి, దోపిడీ రాజకీయాలు చేసే వారిపై జనసేన పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, నాయకులు విశ్వనాథ్, నాగేంద్ర, రంజిత్‌కుమార్, తుంగ రమణయ్య, శివ, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు జట్ల ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్‌గేమ్స్‌లో భాగంగా అండర్-19 హాకీ జిల్లా జట్ల ఎంపికలు శుక్రవారం వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో జరిగాయి. ఉమ్మడి కడప జిల్లా నుంచి 80 మంది ఎంపికలకు హాజరయ్యారు. బాలబాలికల జట్లను వేర్వేరుగా ఎంపిక చేశారు. వీరు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు అనకాపల్లె జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఆడనున్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 సెక్రటరీ చంద్రమోహన్‌రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్‌బాబు, మురళీకృష్ణారెడ్డి, హాకీ శిక్షకులు అనిల్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు. ● బాలుర జట్టుకు శరణ్‌కుమార్‌రెడ్డి, అమర్‌నాథ్, సుశాంత్, గీతేశ్వర్, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, వెంకట లిఖిత్, అభినవ్, మనోజ్‌కుమార్, వెంకట జగత్, ఇర్ఫాన్ బాష, రాజు, విష్ణువర్ధన్, సాయిమోహన్, అనూప్ కుమార్, మహేశ్‌బాబు, రితిష్ వర్మ, మంజునాథ్‌లు ఎంపికయ్యారు. ● బాలికల జట్టుకు కావ్య, హన్సిక, జాస్మిన్, హర్షిత, శరణ్య, మహాలక్ష్మీ, సునైనా, నాగనందిని, గంగా కావ్య, ప్రశాంతి, అమృతదేవి, మనిషా, స్నేహిత, హరిత, రాణి, ప్రణతీ, సంజన, అమృతలు ఎంపికయ్యారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలబాలికల జట్లతో నిర్వాహకులు

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

manipalhospitals LIFE'S ON

మణిపాల్ హాస్పిటల్స్, మిల్లర్స్ రోడ్, బెంగుళూరు

ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌తో కలిసి ప్రముఖ న్యూరో సర్జన్‌ను ఇప్పుడు మన కడప పట్టణం నందు సంప్రదించగలరు.

మెదడు మరియు వెన్నముక క్లినిక్

Dr Karthik Reddy MNV

Associate Consultant - Neuro Surgery

DrNB-Manipal Hospitals, Bangalore Fellow in Neuroendoscopy

Fellow in Endoscopic Spine Surgery - S Korea

Fellow in Pain Medicine (FIPM) MBBS - Kurnool Medical College, Kurnool

స్థలం: ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,

అంధ పాఠశాల ఎదురుగా, శంకరాపురం, కడప - 516002, ఆంధ్రప్రదేశ్

తేది: 16 నవంబర్ 2025, ఆదివారము సమయం: ఉదయం 11 AM నుండి మధ్యాహ్నం 2 PM వరకు

మీరు క్రింద పేర్కొన్న లక్షణాలతో బాధపడుతున్నారా?

• తీవ్రమైన మెడ మరియు వెన్నునొప్పి • చేతులు మరియు కాళ్ళకు వ్యాపించే నొప్పి • చేతులు మరియు కాళ్ళలో బలహీనత • చేతులు లేదా కాళ్ళలో తిమ్మిరి • నడకలో ఇబ్బంది లేదా అసమతుల్యత • తరచుగా మూత్ర విసర్జన • మూర్ఛ • మెదడులో కణితులు • పక్షవాతం • స్ట్రోక్ • మెదడులో రక్తం గడ్డకట్టడం • మెదడు క్యాన్సర్

అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి: 8019371784 / 8019371785

నృసింహ శేఖర్ ఎ.వి. - 9980527425

(c) eenadu